# శ్రీహర్ష నైషధము

## ఏడవ సంపుటము

తెలుగు వ్యాఖ్యానం

శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రి, ఎం. ఏ.,
రిటైర్డ్ ప్రిన్సిపాల్, వైదిక సంస్కృత కళాశాల, నెల్లూరు




ప్రచురణ

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్ - సైఫా   దు,
హై   బాదు-4

SRI HARSHANAISHADHAM: Volume VII(Containing 20th, 21st and 22nd Sargas) - A Sanskrit Classic by Sri Harsha of 12th Century A.D. with Telugu Commentary by Sri Udali Subbarama Sastry, Retd. Principal, Veda and Sanskrit College, Nellore, Andhra Pradesh.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
హైదరాబాద్-500 004

ప్రచురణ : 354

ప్రథమ ముద్రణ : 1984

ప్రతులు : 1000

వెల : రూ. 23-00

ప్రతులకు :
ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి
కళాభవన్, సైఫాబాద్,
హైదరాబాద్-500 004.

ముద్రణ :
సహజ ప్రింటర్స్,
1-7-166, బాకారం, ముషీరాబాద్,
హైదరాబాద్-500 048.

# తొలి పలుకు

ప్రసిద్ధమైన సంస్కృత గ్రంథాలలోని మూల స్వరూపాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో అకాడమీ ఇంతవరకుకొన్ని పుస్తకాలను ప్రచురించింది. మృచ్ఛకటికము, ఉత్తరరామచరిత్ర, ముద్రారాక్షసం, ఆంధ్రరసగంగాధరం లాంటి పఠనీయగ్రంథాలకు పండితులచే అర్థతాత్పర్యాలు, విశేషాలూ వ్రాయించి అందించింది. సంస్కృతంలో బాగా వ్యాప్తిలోనికివచ్చి తెలుగులో కావ్యాలుగా అవతరించిన గ్రంథాలు అనేకం. జిజ్ఞాసువులకు మూలంలోని ఆంతర్యాన్నీ, అవి వేసుకున్న తెలుగువేషాన్నీ తెలుసుకొని తులనాత్మకంగా పరిశీలించవలసిన అగత్యం ఉంటుంది.

ఈ ప్రణాళికను అనుసరించి నెల్లూరు వైదిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఉడాలి సుబ్బరామ శాస్త్రి గారు శ్రీహర్షుని నైషధానికి తెలుగు అర్థ తాత్పర్యాలు సమకూర్చి అకాడమీకి అందించినారు. ఇంతవరకు శ్రీహర్షి నైషధం ఆరు సంపుటాలుగ వచ్చింది. మొదటిసంపుటంలో 1,2,3 సర్గలకు, రెండవ సంపుటములో 4,5,6 సర్గలకు, మూడవ సంపుటములో 7,8,9 సర్గలకు, నాల్గవ సంపుటములో 10,11,12 సర్గలకు, ఆరవ సంపుటములో 16,17,18,19 సర్గలకు, లఘు వ్యాఖ్యానం (మూల శ్లోకం, పదవిభజన, అర్థము, విశేషము, సమాసములు, భావము) ఉన్నది. ఇప్పుడు 20,21,22 సర్గలతో ఉన్న ఏడవ సంపుటాన్ని అందిస్తున్నాము.

శ్రీనాథుని శృంగారనైషధం వల్ల తెలుగు కవితాప్రపంచంలో విశేష ప్రాచుర్యాన్ని పొందిన శ్రీహర్షుని నైషధం విద్వదౌషధం గానూ, రసకోశం గానూ వాసికెక్కింది. శ్రీహర్షుని నైషధానికి చక్కని వ్యాఖ్యానం తెలుగులో వెలయించిన శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రి గారికి అకాడమీ కృతజ్ఞతలను సమర్పించు కుంటున్నది.

శ్రీ ఉడాలి సుబ్బరామ శాస్త్రి గారు ఇటీవలనే దివంగతులైనారు. ఆయన అపారమైన పాండిత్యానికీ, అమేయమైన ప్రతిభకూ ఈ హర్ష నైషధ వ్యాఖ్యానం అజరామరంగా అమ్లానంగా నిలిచిపోతుంది. ఆయన యశః కాయానికి ప్రతీకగా నిలిచిపోతుంది.

హైదరాబాదు

తేదీ 18-1-84

ఇరివెంటి కృష్ణమూర్తి
కార్యదర్శి

# శ్రీ హర్ష నైషధము

## ఆంధ్ర వ్యాఖ్య

## వింశ సర్గ

శ్లో. సౌధాద్రి కుట్టిమానేక ధాతుకాధిత్యకాతటమ్ ।
స ప్రాప రథపాథోభృద్వాత జాతజవో దివః॥ 1

వ. వి. సౌధాద్రి కుట్టిమానేక ధాతుకాధిత్యకాతటమ్ - సః - ప్రాప - రథపాథోభృత్ - వాత జాత జవః - దివః.

అర్థము: వాతజాతజవః, వాత = గాలివలె, జాత = ఏర్పడిన, జవః = వేగముగల్గిన వశాంతరమున, వాత = గాలినుండి, జాత = కల్గిన, జవః = వేగముగల, సః = పూర్వము చెప్పఁబడిన, అతిపుష్పకమగు రథము అనెడి, పాథోభృత్ = మేఘము, దివః = స్వర్గము నుండియు, ఆకసమునుండియు, సౌధాద్రి కుట్టిమానేక ధాతుకాధిత్యకాతటమ్; సౌధ = మేడయనెడి, అద్రి = పర్వతముయొక్క, కుట్టిమ = వివిధరత్నములచేఁగట్టబడిన, మేడపైని గృహముల యందలి భూమియనెడి, అనేక ధాతుక = పెక్కు గైరికాదిధాతువులు గల్గిన, అధిత్యకా = పై భూమియొక్క, తటమ్ = సమీప భూమిని (శిఖరమును) ప్రాప = పొందెను.

సమాసములు ।

సౌధాద్రి కుట్టిమానేక ధాతుకాధిత్యకాతటమ్: సౌధ ఏవ అద్రిః = సౌధాద్రిః, సౌధాద్రేః కుట్టిమః = సౌధాద్రి కుట్టిమః, అనేక ధాతవః యస్యాః సా = అనేక ధాతుకా, అనేక ధాతుకా చ సా అధిత్యకాచ =

అనేకి ధాతుకాధిత్యకా, అనేక ధాతుకాధిత్యకాయాః తటః = అనేక ధాతుకాధిత్యకాతటః, సౌధాద్రికుట్టిమ ఏవ అనేక ధాతుకాధిత్యకాతటః = సౌధాద్రి కుట్టిమానేక ధాతుకాధిత్య కాతటః,తమ్ = సౌధాద్రి కుట్టిమానేక ధాతుకాధిత్యకాతటమ్.

రథపాథోభృత్ : పాథాంసి బిభర్తీతి = పాథోభృత్, రథఏవ పాథోభృత్ = రథపాథోభృత్.

వాతజాతజవః : వాత ఇవ జాతః = వాతజాతః, వాతజాతః జవః యస్య సః = వాత జాత జవః, పక్షాన్తరమున - వాతాజ్జాతః = వాత జాతః, వాతజాతః జవః యస్యసః = వాతజాతజవః.

భావము :

గాలివలె వేగముగలదియు, గాలినుండి గల్గిన వేగముగలదియు నగు నాయొక్క పుష్పకమైన రథమనెడి మేఘము స్వర్గమునుండియు, నాకసమునుండియు, మేఘమనెడి పర్వతముయొక్క యుపరి గృహముల యందలి రత్నభూమియనెడి పలురకములగు గైరికాది ధాతువులు గల్గిన పైనున్న భూమియొక్కయు సమీప ప్రదేశమును, శిఖరమును, చేరినది. ॥1॥

శ్లో. తతః ప్రత్యుదగాత్ భైమీ కాన్తమాయాన్త మన్తికమ్ ।
ప్రతీచీ సింధు వీచీవ దినోజ్కారే సుధాకరమ్ ॥ 2

ప. వి. తతః - ప్రత్యుదగాత్ - భైమీ - కాన్తం - ఆయాన్తం - అన్తికం - ప్రతీచీ సింధువీచీ - ఇవ - దినోజ్కారే - సుధాకరమ్ ॥

అర్థము: తతః = రథము రత్ననిబద్ధమగు పై ప్రదేశమునుఁజేరినపిదప, భైమీ = దమయన్తి, దినోజ్కారే; దినముయొక్క, ఓజ్కారే = ప్రారంభమునందు, (గాయత్రి ప్రభృతి మన్త్రముల ప్రారంభమునందు ఓజ్కారము ప్రయోగింపఁబడుటవలన నది యిచ్చట ప్రారంభవాచకము) ప్రతీచీ సింధువీచీవ; ప్రతీచీ = పడమట దిక్కునందలి, సింధు = సముద్రముయొక్క, వీచీవ = కెరటమువలె, అన్తికం = సమీపమునుఁగూర్చి,

ఆయాన్తం = వచ్చుచున్న, కాన్తం = రమ్యమైన, సుధాకరమివ = చంద్రునివలె, (వేకువసమయమునందే చంద్రుఁడు, అస్తమింప నున్నందు వలన, పడమటి కడలియందుఁదగఁల్కొనిన విధముగాఁ బెలియుచున్నాడు), కాన్తం = ప్రియుడైన నలుని, ప్రత్యుదగాత్ = ఆదరముతో నెదుర్కొనెను.

**సమాసములు :**

ప్రతీచీ సింధువీచీ: ప్రతీచ్యాం సిన్ధుః = ప్రతీచీసిన్ధుః, ప్రతీచీసిన్ధోః వీచీ = ప్రతీచీసిన్ధు వీచీ.

దినోజ్జాగరే : దినస్య ఓజ్జాగరః = దినోజ్జాగరః, తస్మిన్ = దినోజ్జాగరే.

**భావము ;**

ఆ రథము, నలుని సౌధముయొక్క పై గృహముల యందలి రత్ననిబద్ధ భూమినిఁజేరగనే, పడమటి సముద్రమునందలి యల, దినప్రారంభమునందు, చంద్రునెదుర్కొని యాదరించిన విధముగా నా దమయన్తి నలుని సాదరముగా నెదుర్కొని గౌరవించినది. ॥2॥

శ్లో. స దూర మాదరం తస్యా వదనే మదనైకదృక్ ।
దృష్ట మన్దాకినీ హేమారవిన్ద శ్రీరవిన్దత ॥ 3

ప. వి. సః - దూరం - ఆదరం - తస్యాః - వదనే - మదనైక దృక్ - దృష్ట మన్దాకినీ హేమారవిన్ద శ్రీః - అవిన్దత.

అర్థము: దృష్టమన్దాకినీ హేమారవిన్ద శ్రీః, దృష్ట = చూడఁబడిన, మన్దాకినీ = గంగలోని, హేమారవిన్ద = పసిడి తామరలయొక్క, శ్రీ = శోభగల్గిన, (అనగా దమయన్తీ ముఖారవిన్దమునకును, గంగయందలి తామరలకును నుత్కర్షను, అపకర్షను నిర్ణయింప సమర్థుడైన యని యర్థము). మదనైకదృక్; మదనైక = మన్మథునే, దృక్ = దృష్టియందుగల్గిన

యనగా కామాసక్తమగు చిత్తముగల్గిన, సః = ఆ నలుఁడు, తస్యాః = ఆ దమయన్తియొక్క, వదనే = ముఖమునందు, దూరం = మిక్కిలి, ఆదరం = పట్టుఁదలను, అవిన్దత = పొందెను. గంగయందలి పసిడితమ్మి కంటెను దమయన్తి మోమే మిక్కిలి సుందరముగా నుండుటవలన దాని యందే యధికమగు నాదరమునుఁ జూపెనని యర్థము.

**సమాసములు :**

మదనైకదృక్ : మదనః ఏకః దృశి యస్యసః = మదనైకదృక్.
దృష్టమన్దాకినీ హేమారవిన్ద శ్రీః : హేమమయం చ తత్ అరవిన్దం చ = హేమారవిన్దం, మన్దాకిన్యాః హేమారవిన్దం = మన్దాకినీ హేమారవిన్దం, మన్దాకినీ హేమారవిన్దస్య శ్రీః = మన్దాకినీ హేమార విన్ద శ్రీః, దృష్టా, మన్దాకినీహేమారవిన్ద శ్రీః యేన సః = దృష్టమన్దాకినీ హేమారవిన్ద శ్రీః.

**భావము :**

ఆ నలమహారాజు గంగయందలి పసిడి తామర సొంపునుఁ జూచినందు వలన. దమయన్తియొక్క మోము తమ్మికిని, గంగయందలి పసిడి తామర లకునుఁ దారతమ్యమును గ్రహింపఁగలవాఁడుగను, కామాసక్త చిత్తుఁడుగ నుండుట వలనను, దమయన్తి మోమునందే మిక్కిలి యాదరమునుఁజూపెను. ॥3॥

శ్లో. తేన స్వర్దేశ సన్దేశ మర్పితం సా కరోదరే ।
బభ్రాజ బిభ్రతీ పద్మం పద్మేవోన్నిద్ర పద్మదృక్ ॥ 4

ప. వి. తేన - స్వర్దేశ సన్దేశం - అర్పితం - సా - కరోదరే - బభ్రాజ - బిభ్రతీ - పద్మం - పద్మా - ఇవ - ఉన్నిద్ర పద్మ దృక్.

అర్థము: ఉన్నిద్ర పద్మ దృక్; ఉన్నిద్ర = వికసించిన, పద్మ = తామరపూవుల వంటి, దృక్ = నేత్రములు గల్గిన, సా = ఆ దమయన్తి, తేన = ఆ ప్రియుఁడగు నలునిచే, అర్పితం = సమర్పింపఁబడిన, స్వర్దేశసన్దేశం;

స్వర్దేశ = స్వర్గలోకమునకు, సన్దేశం = సూచకమైన. "అనగా నీవు స్వర్గలోకమునకుఁ బోవుచున్నావు. కాన నా లోకమందున్న యొక పద్మమును నా కొఱకై తెమ్ము" అని దమయన్తి కోరిన విధముగా తెచ్చినట్టి, పద్మం = కమలమును, కరోదరే = చేతిమధ్య, బిభ్రతీ = ధరించుచున్నదై, పద్మా ఇవ = లక్ష్మివలె, బభ్రాజ = శోభించినది.

సమాసములు :

స్వర్దేశసన్దేశం : స్వః దేశః = స్వర్దేశః. స్వర్దేశస్య సన్దేశః = స్వర్దేశ సన్దేశః, తం = స్వర్దేశ సన్దేశం.
కరోదరే : కరస్య ఉదరం = కరోదరం, తస్మిన్ = కరోదరే.
ఉన్నిద్ర పద్మ దృక్ : ఉన్నిద్రే పద్మే దృశౌ యస్యాః స్సా = ఉన్నిద్ర పద్మ దృక్.

భావము :

వికసిత కమలములవంటి కన్నులుగల యా దమయన్తి, నలుఁడు స్వర్గమునకుఁ బోవునపుడ, అక్కడికిఁ జిహ్నముగాఁ దానుఁ దెమ్మనిన స్వర్గ పద్మము నతడీయగా, దానినిఁ జేత మధ్య ధరించినదై లక్ష్మీదేవి వలె శోభించినది. లక్ష్మియు నున్నిద్ర పద్మ నయన కాన నిరువురికి నౌపమ్యము కుదిరినది ॥౮॥

శ్లో. ప్రియేణాల్ప మపి ప్రత్తం బహు మేనేతరామసౌ ।
హ్యేకలక్షతయా దధ్యౌ దత్త మేకవరాటకమ్ ॥ ౯

ప. వి. ప్రియేణ - అల్పం - అపి - ప్రత్తం - బహు - మేనేతరామ్ - అసౌ - హి - ఏకలక్షతయా - దధ్యౌ - దత్తం - ఏకవరాటకమ్.

అర్థము: అసౌ = ఈ దమయన్తి, ప్రియేణ = ప్రియుఁడైన నలుని చేతను ఇష్టజనము చేతను, ప్రత్తం = ఈయఁబడినది, అల్పమపి = కొంచెమైనను, బహు = అధికముగా, మేనేతరాం = మిక్కిలి భావించెను, హి = ఏలయనగా, ఏకవరాటకం; ఏక = ఒకటైన, వరాటకం = పద్మములోని దుద్దును లేదా ఒక గవ్వను, ఏకలక్షతయా = ఒక లక్ష సంఖ్యగలదిగా,

దధ్యౌ = తలంచెను. ఇష్టుడిచ్చిన గవ్వయు రత్నముకంటె నతిశయించిన దగును.

సమాసములు :

మేనేతరాం : అతిశయేన మేనే = మేనేతరాం.

ఏకలక్షతయా : ఏకం చ తత్ లక్షం చ = ఏకలక్షం, ఏక లక్షస్య భావః = ఏకలక్షతా, తయా = ఏకలక్షతయా.

ఏకవరాటకం: ఏకః వరాటకం యస్య తత్ = ఏకవరాటకం, తత్ = ఏకవరాటకం; ఏకశ్చాసౌ వరాటకశ్చ = ఏకవరాటకం, తం = ఏకవరాటకం.

భావము :

ఈ దమయన్తి ప్రియుడొసంగిన (ఇష్ట జనమిచ్చిన) కొద్ది వస్తువును సైతము మెండైనదిగా మిక్కిలి భావించినది. ఏలయనగా ఒక్క బీజకోశము గల్గిన పద్మమును, గవ్వను ఇచ్చినను ఒకలక్ష సంఖ్యగలదిగా (ఒక లక్ష ధనముగా) నామె భావించినది. ॥5॥

శ్లో. ప్రేయసాఽవాది సా తన్వీ త్వదాలిఙ్గన విఘ్నకృత్ ।
సమాప్యతాం విధిః శేషః క్లేశశ్చేతసి చేన్నతే ॥ 6

ప. వి. ప్రేయసా - అవాది - సా - తన్వీ - త్వదాలిఙ్గన విఘ్నకృత్ - సమాప్యతాం - విధిః - శేషః - క్లేశః - చేతసి - చేత్ - న - తే.

అర్థము: ప్రేయసా = మిక్కిలి ప్రియుడైన యా నలునిచే, తన్వీ = కృశించిన దేహము గల, సా = ఆ దమయన్తి, "తే = నీ యొక్క, చేతసి = మనస్సునందు, క్లేశః = కష్టము, న చేత్ = లేనిచో, త్వదాలిఙ్గన విఘ్న కృత్, త్వత్ = నీ యొక్క, ఆలిఙ్గన = కౌగిలింపునకు, విఘ్నకృత్ = విఘ్నమునుఁగల్గించెడి, శేషః = ప్రాతస్సన్ధ్యనుఁ బూర్తి చేసిన పిదప మిగిలిన నిత్యాగ్ని హోత్రాదుల నాచరించుట(మయా = నాచే)సమాప్యతాం =

సమాప్తి యగునట్లు చేయుము. అనగా నీ అగ్ని హోత్రాదులను సమాప్తి జేయుట కనుజ్ఞ నొసంగుమని యర్థము.

సమాసములు :

త్వదాలిఙ్గన విఘ్నకృత్ : తవ ఆలిఙ్గనం = త్వదాలిఙ్గనం, త్వదాలిఙ్గనస్య విఘ్నః = త్వదాలిఙ్గనవిఘ్నః, త్వదాలిఙ్గన విఘ్నం కరోతీతి = త్వదాలిఙ్గన విఘ్నకృత్.

భావము :

ఆ దమయన్తినిఁగూర్చి మిక్కిలి ప్రియుడైన నలుడిట్లు చెప్పెను. ఓ ప్రియురాలా! నీ మనస్సునందు నా రాకలోని యాలస్యమువలనఁ గల్గిన దుఃఖము లేనిచో నిప్పుడు, నిన్నుఁగౌగిలించుకొనుటకు విఘ్నమునుఁ గల్గించెడి నిత్యాగ్నిహోత్రాదికర్మలను సమాప్తి గావించుటకు నా కనుమతి నొసంగుము. ॥6॥

శ్లో. క్వైతావాన్నర్మ మర్మావిద్విద్యతే విధిరద్యతే ।
ఇతి తం మనసా రోషాదవోచద్వచసా న సా ॥ 7

ప. వి. క్వ - ఏతావాన్ - నర్మమర్మావిత్ - విద్యతే - విధిః - అద్యతే - ఇతి - తం - మనసా - రోషాత్ - అవోచత్ - వచసా - న - సా.

అర్థము: అద్య = ఇప్పుడును, (నీ యెడ నాకున్న గాఢానురాగముఁ దెలిసి, లేక, వేకువన లేచి స్నానమునకు వెళ్ళితివి. తర్వాత చాల కాలము గడచిపోయినది. కాన నిప్పటికిని యని యర్థము) తే = నీకు, ఏతావాన్ = ఇంతటి, నర్మమర్మావిత్; నర్మ = క్రీడయందలి సుఖముయొక్క. మర్మ = మర్మము, విత్ = కొట్టెడి యనగా కష్టమొసంగెడి ప్రతిబంధకమైన, విధిః = నిత్యకర్మానుష్ఠానము, క్వ = ఎందులకు, విద్యతే = ఉన్నది. చాలాకాలము నీతో నెడబాపునుఁ బొందితిని. ఇక నిప్పుడు ఆలస్యమును సహింపఁజాలను. నీ నిత్యకర్మానుష్ఠానముండనిమ్ము. నా సమీపమునకు రమ్ము" అని యీ విధముగా, సా = ఆ దమయన్తి, రోషాత్ = కోపము

వలన, తం = ఆ నలుని, అవోచత్ = పలికినది. లజ్జతోడను, మోమోటమి తోడను దమయన్తి యిట్లు పలికినదని యర్థము.

**సమాసములు :**

నర్మమర్మావిత్ : నర్మణః మర్మ = నర్మ మర్మ, నర్మమర్మ ఆవిష్కరోతీతి = నర్మమర్మావిత్.

**భావము ;**

నీ యెడ నాకున్న గాఢానురాగమును తెలిసికొనియు, లేదా వేకువన లేచితివి. స్నానమునకై వెళ్ళితివి. తర్వాత చాలకాలము గడచిపోయినది. ఇట్లు గడచిపోయినను మన క్రీడా సుఖమును భంగపఱచెడి నిత్యక్రియానుష్ఠాన మెందులకు? నీతో చాలకాలము విడువఁబడితిని. ఇఁక నాలస్యమును సహింపఁ జాలను. నీ నిత్యకర్మానుష్ఠానముండనిమ్ము. నా సమీపమునకు రమ్మని యా దమయన్తి కోపముతో గూడినదై తన మనస్సుచేఁజెప్పినది. మాటతో స్పష్టముగాఁ జెప్పలేదు. ఏలయనగా లజ్జయు మోమోటమియు నామెన డ్డగించినవి. ॥7॥

శ్లో. క్షణ విచ్ఛేద కాదేవ విధేర్ముగ్ధే! విరజ్యసి।
విచ్ఛేత్తాహే చిరం ను త్వా హృదాఽఽహస్మ తదా కలిః॥

ప.వి. క్షణ విచ్ఛేదకాత్ - ఏవ - విధేః - ముగ్ధే - విరజ్యసి - విచ్ఛేత్తాహే - చిరం - ను-త్వా - హృదా- ఆహ - స్మ - తదా - కలిః.

అర్థము. హే ముగ్ధే = ఓ మూఢురాలా! క్షణవిచ్ఛేదకాదేవ = క్షణకాలము విరహము గల్గించెడి, విధేః = కర్మానుష్ఠానమువలన; విరజ్యసి = విరక్తు రాలగుచున్నావు, కిన్తు = కాని. ను = ఓ ప్రేయసీ, త్వా = నిన్ను. చిరం = చాలకాలము, విచ్ఛేత్తాహే = విచ్ఛేదనఁజేయబోవుచున్నాను ఇతి = ఇట్లు, తదా = ఆ కాలమందు, అనగా దమయన్తి తన మోమును మలిన పఱచుకొనిన సమయమునందు, కలిః = కలి పురుషుఁడు, హృదా = తన మనస్సుచే, ఆహస్మ = పలికెను. ఇప్పుడు నేనేవిధమైన

యనిష్టమును జేయజాలను. అయినను మీ కనిష్టము జేయుటకై యవకాశమును వెదకుచున్నానని యర్థము. నలునియొక్క పాపమును వెదకుచు ననూయగల్గిన కలిపురుషుడు వారిరువురియొక్క భవన సమీపమందలి తాండ్ర చెట్టునందు నివసించి యుండెనని పూర్వము జెప్పఁబడినది. అందు నివసించుచునే యతడు నల దమయన్తుల సంభాషణను విని, నల వియోగముచే దైన్యము నొందియున్న దమయన్తిఁ జూచి యిట్లు చెప్పెనని తలంపవలసి యున్నది.

శ్లో. సావజ్ఞేవాఽథ సా రాజ్ఞః సఖీం పద్మముఖీమగాత్।
లక్ష్మీః కుముద కేదారాదారాదమ్భోజినీ మివ॥ 9

ప. వి. సావజ్ఞా - ఇవ - అథ - సా-రాజ్ఞః - సఖీం - పద్మముఖీం - అగాత్ లక్ష్మీః - కుముదకేదారాత్ - ఆరాత్ - అమ్భోజినీం - ఇవ.

అర్థము. అథ = నలునిమాటను వినినపిదప, సా = ఆ దమయన్తి, సావజ్ఞా ఇవ = తిరస్కారముతో గూడిన దానివలె ననగా తన్నువదలి నలుడు హోమాదుల ననుష్ఠించుటకై వెళ్ళఁదలపెట్టినందువలన నవమానముతోఁ గూడినదో యనునట్లున్నదై, లక్ష్మీః = శోభ, కుముదకేదారాత్ = కుముద = కలువలయొక్క, కేదారాత్ = క్షేత్రమునుండి యనగాఁ గలువలక్షేత్రమును వదలి, ఆరాత్ = సమీపమందలి, పద్మముఖీం ; పద్మ = పద్మమునే, ముఖీం = మోముగా గల్గిన, అమ్భోజినీమివ = తామరతీగనుఁబోలె. రాజ్ఞః = నలుని సమీపమునుండి యనగా రాజును వదిలి, ఆరాత్ = సమీపమందున్న, పద్మముఖీం = పద్మమువంటి ముఖము గల్గిన, సఖీం = చెలికత్తెను, అగాత్ = పొందెను. అవమానితు లగు వారు, అవమానించిన వారిని వదలి వెళ్ళుదురుగదా! లక్ష్మి తొలగినచో కలువల క్షేత్రమున కెట్లు మాలిన్యమో, ఆ లక్ష్మి సంబంధముచే పద్మములకెట్లు వికాసమేర్పడునో, అట్లే దమయన్తీ విరహమువలన నల ముఖమునకు మాలిన్యము, దమయన్తీ సమాగమ

ముచే చెలికత్తెయొక్క ముఖమునకు నవ్వుచే వికాసమును నీ యుపమ సూచించుచున్నది.

సమాసములు :

సావజ్ఞా: అవజ్ఞయా సహవర్తత ఇతి = సావజ్ఞా।
పద్మముఖీం: పద్మం ముఖం యస్యాస్సా = పద్మముఖీ, తాం = పద్మముఖీం.
పక్షాన్తరమున - పద్మమివ ముఖం యస్యాస్సా = పద్మముఖీ, తాం = పద్మముఖీం.
కుముదకేదారాత్ : కుముదానాం కేదారః = కుముదకేదారః, తస్మాత్ = కుముదకేదారాత్।
అమ్భోజినీమ్: అమ్భోజమస్యాః అస్తీతి = అమ్భోజినీ, తాం = అమ్భోజినీం।.

భావము :

నలుని వాక్యమును వినినవెంటనే, దమయన్తి యానలుఁడు తన్ను వదలి కర్మానుష్ఠానమునకుఁ బోవ నున్నందువలన తన్ను తిరస్కరింపఁ బడినదానినిగా భావించి, లక్ష్మి కలువల క్షేత్రమును వదలి సమీపమందలి పద్మములను ముఖముగా గల్గిన తామర తీగలనుఁ బొందినట్లు, తాను రాజును వదలి సమీపమందున్న పద్మము వంటి మోము గల్గిన చెలికత్తెను జేరెను. అవమానింపఁ బడినవారు, అవమానించినవారిని వదలి వెళ్ళుదురు. లక్ష్మి వెడలిపోయినచో కలువల క్షేత్రమునకు నెట్లు మాలిన్యమో యాలక్ష్మి చేరుటవలన పద్మములకెట్లు వికాసమో, అట్లే దమయన్తీవియోగముచే నలునకు మాలిన్యమును. ఆమెయొక్క సమాగమముచే చెలికత్తె మోమునకు మందహాస శోభయు, గల్గినదని యా యుపమచే సూచితము॥

శ్లో. మమాసావపి మా సమ్భూత్ కలిద్వాపరవత్ పరః।
ఇతీవ నిత్యసక్తే తాం స త్రేతాం పర్యతూతుషత్॥ 10

ప. వి. మమ - అసౌ - అపి - మా-సమ్భూత్ - కలిద్వాపరవత్ - పరః - ఇతి - ఇవ - నిత్యసత్రే - తాం - సః త్రేతాం - పర్యతూతుషత్-

**అర్థము.** అసౌ అపి = ఈ త్రేతయు, కలిద్వాపరవత్ = కలియుగ ద్వాపరయుగ ముల కధీశ్వరులవలె, మమ = నాకు, పరః = శత్రువు, మాసమ్భూత్ = కారాదు. ఇతీవ = ఇట్లు తలంచెనో యనునట్లు, సః = ఆ నలుఁడు, నిత్యసత్రే = ప్రతిదినముసుఁ దాననుష్ఠించెడి యజ్ఞమందు ననగా నగ్ని హోత్రమునందు, తాం = ఆహవనీయమనియు, గార్హపత్యమనియు, దక్షిణాగ్నియనియుఁ ప్రసిద్ధమైన రామరావణాదులయొక్క వివిధ వ్యాపారముల కాశ్రయముగా ప్రసిద్ధమైన. త్రేతాం = మూడగ్నులను, రెండవయుగమును, పర్యతూతుషత్ = హవిస్సుచే సంతోషపఱచెను.

**సమాసములు :**

కలద్వాపరవత్: కలిశ్చ, ద్వాపరశ్చ = కలిద్వాపరౌ, కలిద్వాపరా వివ = కలిద్వాపరవత్।
నిత్యసత్రే: నిత్యం చతత్ సత్రంచ = నిత్యసత్రం; తస్మిన్ = నిత్య సత్రే!

**భావము :**

ద్వితీయ యుగమైన త్రేత కధీశ్వరుడు, కలిద్వాపరయుగముల కధీశ్వరులవలె శత్రువు కారాదని తలంచెనో యనునట్లు. ఆ నలుఁడు, ప్రతిదిన మనుష్ఠింవవలసినందువలన, నిత్యయాగమైన యగ్నిహోత్రమునందు నాత్రేతను ననగా, ఆవహనీయ, గార్హపత్య, దక్షిణాగ్నులనెడి యగ్నిత్రయమును త్రేతా యుగాధీశ్వరుని సంతోషపఱచెను.॥10॥

శ్లో. క్రియాం ప్రాహ్ణేతనీం కృత్వా నిషేధన్ పాణినా సఖీం।
కరాభ్యాం పృష్ఠగస్తస్యాన్యమీ మిలదసౌ దృశౌ॥ 11

శ్లో. దమయన్త్యా వయస్యాభిః సహాస్యాభిః సమీక్షితః।
ప్రసృతిభ్యా మివాఽఽయామం మాపయన్ ప్రేయసీదృశౌః॥

ప. వి. క్రియాం - ప్రాహ్ణేతనీం - కృత్వా - నిషేధన్ - పాణినా - సఖీం - కరాభ్యాం - పృష్ఠగః - తస్యాః - న్యమీమిలత్ - అసౌ - దృశౌ॥

ప. వి. దమయన్త్యాః - వయస్యాభిః - సహాస్యాభిః - సమీక్షితః - ప్రసృతిభ్యామ్ - ఇవ - ఆయామం - మాపయన్ - ప్రేయసీ దృశోః.

అర్థము. అసౌ = ఈ నలుఁడు, ప్రాహ్ణేతనీం = దినపూర్వభాగమందుఁ జేయవలసిన, క్రియాం = క్రియను, కృత్వా = చేసి సఖీం = పూర్వముఁ జెప్పఁబడిన చెలికత్తెను, పాణినా = చేతిసైగచే, నిషేధన్ = వారించుచు, ననగా తన రాకను సూచించుటకో యనునట్లు వారించుచు, తస్యాః = ఆ దమయన్తి యొక్క, పృష్ఠగః = వెనుకనున్నవాఁడై, కరాభ్యాం = చేతులచే, దృశౌ = దమయన్తి యొక్క కన్నుల, న్యమీమిలత్ = మూసెను. ప్రసృతిభ్యాం = అయిదు వ్రేళ్ళను గలిపి గుంతగాఁజేయఁబడిన హస్తములచే, ప్రేయసీ దృశోః, ప్రేయసీ = ప్రియురాలగు దమయన్తి యొక్క, దృశోః = కన్నులయొక్క, ఆయామం = పొడవును, మాపయన్నివ = కొలచుచున్నాడో యనునట్లు (స్థితః = ఉండెను) తథా = అట్లే. సహాస్యాభిః = హాస్యముతోఁగూడిన, దమయన్త్యాః = దమయన్తి యొక్క వయస్యాభిః = చెలికత్తెలచే, సమీక్షితః = చూడఁబడెను.

**సమాసములు :**

ప్రహ్ణేతనీం: ప్రహ్ణేభవా = ప్రహ్ణేతనీ, తాం = ప్రహ్ణేతనీం।
పృష్ఠగః: పృష్ఠేగచ్ఛతీతి = పృష్ఠగః॥
సహాస్యాభిః: హాస్యేన సహ వర్తన్త ఇతి = సహాస్యాః, తాభిః = సహాస్యాభిః.
ప్రేయసీదృశోః : అత్యంతం ప్రియా = ప్రేయసీ, ప్రేయస్యాః దృశౌ = ప్రేయసీదృశౌ, తయోః = ప్రేయసీదృశోః।

**భావము :**

ఈ నలుఁడు దినపూర్వభాగమందు ననగా మధ్యాహ్నమునకు పూర్వము చేయవలసిన కృత్యమును సమాప్తిగావించి పూర్వము చెప్పఁబడిన చెలికత్తెను

చేత సైగచే వారించుచు దమయన్తికి వెనుకనున్నవాడై తన చేతులతో నామె కన్నులను హాస్యమునకై మూసెను.

ఇంతగా ముడిచిన యరచేతులచే ప్రియురాలి కన్నుల పొడవునుఁగొలచు టకో యనునట్లు ఆమె కన్నులను మూయుచున్నవాఁడై, యతని చేతలకు మంద హాసము గావించెడి దమయన్తియొక్క చెలికత్తెలచేఁ జూడఁబడెను. ॥11॥॥12॥

శ్లో. తర్కితాలి। త్వమిత్యర్థ వాణీకా పాణిమోచనాత్।
జ్ఞాతస్పర్శాన్తరా మౌనమానశే మానసేవినే॥. 3

ప. వి. తర్కితా - ఆలి! - త్వమ్ - ఇతి - అర్ధవాణీకా - పాణిమోచనాత్ -
జ్ఞాత స్పర్శాన్తరా - మౌనమ్ - ఆనశే - మానసేవినే।.

అర్థము. హే ఆలి! = ఓ చెలీ, త్వం = నీవు అనగా కన్నులను గట్టినట్టి నీవు, అవధారితా = ఊహతో తెలిసికొనఁబడితివి. ఇతి = ఇట్లు, అర్థవాణీకా, అర్ధ = అసమగ్రమైన, వాణీకా = మాటగలదై, పాణిమోచనాత్ = కన్ను లను మూసిన చేతులను తన చేతులతోఁ దొలగించుటవలన, జ్ఞాతస్పర్శా న్తరా; జ్ఞాత = తెలియఁబడిన, స్పర్శాన్తరా = మఱియొక స్పర్శగలదై, అనగా చెలికత్తెయొక్క స్పర్శమునకంటె విలక్షణమైన నతని స్పర్శ గల్గినదై, మానసేవినీ; మాన = తనకంటె భిన్నమైన స్త్రీతాగ్నులయం దాదరముంచి తన్ను నాదరించనందువలన నభిమానమును ననగా బెట్టును వహించినదై, మౌనం = మాటలాడక యుండుటను, ఆనశే = పొందెను. అనగా కోపముతో నేమియుఁ జెప్పలేదని యర్థము.

సమాసములు :

అర్థవాణీకా : అర్ధా వాణీ యస్యాస్సా = అర్ధవాణీకా!
పాణిమోచనాత్ : పాణ్యోః మోచనం = పాణిమోచనం, తస్మాత్ = పాణి మోచనాత్।

జ్ఞాతస్పర్శాన్తరా : అన్యః స్పర్శః=స్పర్శాన్తరం, జ్ఞాతం స్పర్శాన్తరం యయా సా=జ్ఞాతస్పర్శాన్తరా.
మానసేవినీ : మౌనం సేవత ఇతి=మానసేవినీ.

భావము :

ఓ చెలీ! నీవు నా కన్నులనుఁగప్పితివని యనుమానముచేఁ దెలిసికొంటివి. అని నగముఁజెప్పినదై "కావున నన్ను వదలుము" అని తక్కిన సగమునుఁ జెప్పనందువలన నసమగ్రముగాఁజెప్పినట్టి యా దమయన్తి; తన కన్నులనుఁ గప్పిపట్టిన యా చేతులనుఁదాకి నెట్టివైచిన పిదప నాచేతుల స్పర్శ తనకుఁ దగులుటవలన నాస్పర్శ చెలికత్తెదిగాక మఱియొక్కనిదిగా ననగా నలునిదిగా తెలిసికొనినది. అప్పుడా దమయన్తి, నలుఁడు నన్నాదరింపక త్రేతాగ్నుల నాదరించినందువలన కినుక వహించినదై ఔట్టుగానుండి యేమియు నతనితోఁ బలుకక యుండిపోయినది. ॥13॥

శ్లో. సాఽవాచి సుతనుస్తేన కోపస్తే నాయమౌచితీ।
త్వాం ప్రాపం యత్ప్రసాదేన ప్రియేఽతన్నాద్రియేః తపః॥ 14

ప. వి. సా - అవాచి - సుతనుః - తేన - కోపః - తే - న - అయం - ఔచితీ - త్వాం - ప్రాపం - యత్ - ప్రసాదేన - ప్రియే! - తత్ - న - అద్రియే - తపః.

అర్థము. తేన=ఆ నలునిచే, సుతనుః=చక్కని శరీరము గల్గిన, సా=ఆ దమయన్తి "హేప్రియే=ఓ ప్రియురాలా! తే=నీకు, అయం=ఈ, కోపః=కోపము, ఔచితీ=న్యాయముగాదు. తథాహి=అదియుక్తమే, యత్ప్రసాదేన ; యత్=ఏ తపముయొక్క. ప్రసాదేన=అనుగ్రహముచే, త్వాం=నిన్ను, ప్రాపం=పొందితినో, తత్=ఆ మహోపకారము చేసిన తపమును ననగా నగ్నిహోత్రాది కర్మానుష్ఠానమును, న అద్రియే=ఆదరింపఁగూడదా (అనగాఁదప్పక యాదరింపవలయునని యర్థము) అని అవాచి=చెప్పఁబడినది.

సమాసములు :

ఔచితీ: ఉచితస్య భావః ఔచితీ :
యత్ప్రసాదేన: యస్య ప్రసాదః = యత్ప్రసాదః, తేన = యత్ప్రసాదేన.

భావము ;

ఆ నలమహారాజు, సౌబగైన యొదలు గల్గిన యా దమయన్తినిగూర్చి- "ఓ ప్రియురాలా! ఈ కోపము నీకుఁ దగదు. ఏలయనగా, ఏ యగ్నిహోత్రాది కర్మానుష్ఠానరూపమగు తపమువలని యనుగ్రహముచే నిన్ను నేను బడసితినో యట్టి తపమునాచరించి దాని నాదరించుట ముఖ్యముగదా! కాన నీవు రమ్మని పిలచినను దాని నాదరించితిని. ॥ 14 ॥

శ్లో. నిశి దాస్యం గతోఽపి త్వాం స్నాత్వాయన్నాభ్యభీవదమ్ ।
తం ప్రవృత్తాఽసి మన్తుంచేన్మన్తుం తద్వదవన్ద్యసే॥ 15

ప. వి. నిశి - దాస్యం - గతః - అపి - త్వాం - స్నాత్వా - యత్ - న - అభ్యభీవదం - తం - ప్రవృత్తా - అసి - మన్తుం - చేత్ - మన్తుం తత్ - వద - వన్ద్యసే -

అర్థము. హే ప్రియే = ఓ ప్రియురాలా! నిశి = రాత్రియందు, దాస్యం = నీకు బానిసతనమును, (అనగా, నీ పాదములనుఁబట్టుట, సురతశ్రమనొందిన నీకు విసరుట మున్నగువానిచే) గతః = పొందితిని, స్నాత్వా = స్నానముఁగావించి వచ్చి, త్వాం = నిన్ను, యత్ = ఎందువలన, నాభ్యభీవదం = నేను అభివాదమును ఁగావింపఁబోతినో, తం = ఆ యభివాదము గావింపక పోవుటయను, మన్తుం = అపరాధమును, మన్తుం = ఆలోచించుటకు, ప్రవృత్తా అసిచేత్ = ప్రయత్నించిన దానవై యున్నచో; తత్ = అప్పుడు, వద = చెప్పుము. వన్ద్యసే = నమస్కరింపఁబడుచున్నావు. ప్రణిపాతముచేత నపరాధమును క్షమింపవచ్చును గదా! యని యర్థము.

సమాసములు ;

దాస్యం : దాసస్యభావః = దాస్యం, తల్ = దాస్యం.

భావము :

ఓ ప్రియురాలా ! రాత్రియందు నీ పాదములను బట్టుట. సురతశ్రమ దొలగించుటకు విసనకఱ్ఱచే విసరుట మున్నగు పనులను గావించుటచే నీకు దాసుడనైతిని. స్నానము గావించి వచ్చి నీకభివాదనము చేయనందు వలని యపరాధము గూర్చి నీవు విచేచించినచో నా యపరాధము గూర్చి చెప్పవచ్చును. ఇప్పుడే నీకు వందన మాచరించుచున్నాను. "దాసుని తప్పు దండముతో నరి" యను లోకోక్తి ప్రకారము నా దండముచేతనే నీవు నా యపరాధమును క్షమింపదగును ॥15॥

శ్లో. ఇత్యేతస్యాః పదాసక్త్యై పత్యైవైషా ప్రేరితౌ కరౌ ।
రుద్ధ్వా సకోపం సాతఙ్కం తం కటాక్షైరమూముహమ్॥ 16

ప.వి. ఇతి - ఏతస్యాః - పదాసక్త్యై - పత్యా - ఏషా - ప్రేరితౌ - కరౌ - రుద్ధ్వా - సకోపం - సాతఙ్కం - తం - కటాక్షైః - అమూముహమ్ ।

అర్థము: ఏషా = ఈ దమయన్తి, పత్యా = భర్తయగు నలునిచే, ఇతి = ఇవ్విధముగా (చెప్పి) ఏతస్యాః = ప్రియురాలగ దమయన్తియొక్క, పదాసక్త్యై = పాదములఁబట్టుటకై; ప్రేరితౌ = చాచఁబడిన, కరౌ = హస్తములను రుద్ధ్వా = తన చేతులలో నడ్డగించి, సకోపం = (పాదగ్రహణ మనెడి యనుచిత కార్యమునుఁజేయుటచే) కోపముతోఁగూడినట్లును, సాతఙ్కం = తన పాదములను భర్తతాకుట యనుచితమగుటవలన భయముతోఁగూడినట్లును, కటాక్షైః = కడకన్నులచే, తం = ఆభర్తను, అమూముహత్ = మోహింపఁజేయుచుండెను. అనగా కామపీడితునిఁ గావించెనని యర్థము.

**సమాసములు :**

సకోపం : కోపేన సహితం యథా తథా = సకోపమ్.

సాతఙ్కం : ఆతఙ్కేన సహితం యథాతథా = సాతఙ్కం.

**భావము :**

ఈ దమయన్తి = తన భర్తయిట్లు చెప్పి పాదములకు వందనము గావించుటకై, వానినిఁబట్టుటకుఁ జేతులనుఁజాపగా నా చేతులను వారించి తన భర్త తన పాదములనుఁబట్టుట యను ననుచితకృత్యమునకై కోపించి, బెగడొంది, తన కడకన్నులచే నతనిని మోహింపఁజేసి, యతని యందు కామము నుద్దీపింపఁజేసినది. ॥16॥

శ్లో. అవోచత తత స్తన్వీం నిషధానా మధీశ్వరః ।
తదపాఙ్గ చల త్తారా ఝులత్కార వశీకృతః ॥ 17

ప.వి. అవోచత - తతః - తన్వీం - నిషధానాం - అధీశ్వరః - తదపాఙ్గ చలత్తారా ఝులత్కార వశీకృతః ;

**అర్థము:** తతః = ఆమె కడకన్నులచే మోహమునుఁజెందిన పిదప, తదపాఙ్గ చలత్తారా ఝులత్కార వశీకృతః; తత్ = ఆ దమయన్తియొక్క, అపాఙ్గ = కడకన్నులయందు, చలత్ = కదలుచున్న, తారా = పాపయొక్క, ఝులత్కార = మెఱపుచే, వశీకృతః = స్వాధీనము చేసికొనఁబడినవాడై నఁ నిషధానాం – నిషధదేశములకు, అధీశ్వరః = ప్రభువైన నలుఁడు, తన్వీం = సుందరియగు ప్రియురాలిని, అనగా కృశించిన దేహము గల్గిన దమయన్తిని, అవోచత = పలికెను.

**సమాసములు :**

తదపాఙ్గ చలత్తారా ఝులత్కార వశీకృతః:

తస్యాః అపాఙ్గం = తదపాఙ్గం, తదపాఙ్గే చలన్తీ = తదపాఙ్గ చలన్తీ, తదపాఙ్గ చలన్తీచ సా తారాచ = తదపాఙ్గ చలత్తారా, తదపాఙ్గ చలత్తారాయా,

ఝలత్కారః = తదపాఙ్గ ఝలత్కారః, అతశః వశః సమ్పద్యమానః కృతః వశీకృతః, తదపాఙ్గ చలత్తారా ఝలత్కారేణ వశీకృతః = తదపాఙ్గ చలత్తారా ఝలత్కార వశీకృతః.

**భావము :**

ఇట్లు ప్రియురాలి కడకన్నులచే మోహముఁజెందినపిదప, నా ప్రియురాలి కంటి పాపయొక్క మెఱవుచే వశమైన యా నలమహారాజు, ఆమెతో నిట్లు చెప్పెను. ॥17॥

శ్లో. **కటాక్ష కపటారబ్ధ దూరలంఘన రంహసా.**
**దృశాం భీత్యా నివృత్తం తే కర్ణకూపం నిరూప్య కిమ్॥** 18

ప.వి. కటాక్ష కపటారబ్ధ దూరలంఘనరంహసా - దృశాం - భీత్యా - నివృత్తం - తే - కర్ణకూపం - నిరూప్య - కిమ్.

**అర్థము:** హే ప్రియే = ఓ ప్రియురాలా ! కటాక్ష కపటారబ్ధ దూరలంఘన రంహసా; కటాక్షకపట = కడకన్నులఁ జూపుటయనెడివెపముచే, ఆరబ్ధ = ప్రారంభింపఁబడిన, దూరలంఘనరంహసా - దూరలంఘన = దూరదేశ మందు, పడుటవలని, రంహసా = వేగముగల్గిన, తే = నీయొక్క, దృశా = కంటిచే, కర్ణకూపం = చెలియనుబావిని, నిరూప్య = చూచి, భీత్యా = భయముతో, ననగా పడెదననెడి భయముతో, నివృత్తం కిం = మఱల బడుట యేర్పడినదా యేమి? లోకమునందుఁగూడ దూరము నకు దాటుటకు ఁగోరికగల్గి జనము సమీపమున బావియున్నచోనందుఁ బడెదమను భయముతో నా ప్రయత్నమును విరమించునుగదా ! దమ యన్తియొక్క కన్నులు కర్ణములకు వ్యాపించి సువిశాలములును సుదీ ర్ఘములునై యున్నవని యర్థము.

**సమానములు :**

కటాక్ష కపటారబ్ధ దూరలంఘన రంహసా :

కటాక్షస్య కపటః కటాక్ష కపటః, కటాక్ష కపటేన ఆరబ్ధం = కటాక్ష కపటారబ్ధం, దూరం లంఘనం = దూరలంఘనం. దూరలంఘనస్య రంహః = దూరలంఘన రంహః, కటాక్ష కపటారబ్ధం, దూరలంఘనరహః యస్యాస్సా = కటాక్ష కపటారబ్ధ దూరలంఘనరంహః, తయా = కటాక్ష కపటారబ్ధదూర లంఘన రంహసా.

కర్ణకూపం కర్ణ ఏవ కూపః = కర్ణకూపః; తం = కర్ణకూపమ్.

**భావము :**

ఓ ప్రియురాలా ! నీకన్ను, కడకంటిని జూపుటయను నెపముచేఁ దూరమునకు దూకుటకై యుపక్రమించినదై యెదుట కర్ణరంధ్రమనెడి బావిని, జూచి యందు పడెదననెడి భయముతో మఱలినదా యేమి ? అనగా లోకమున దూరమునకు దూకుటకై సాహసించెడి వ్యక్తి, యెదుట బావియున్నచో నా పని నుండి విరమించును. అట్లే యీ దమయన్తి కన్ను కడకంటినిఁజూపుటకై చెవి వరకునుఁబొడిగించిన తన్ను వింకనుఁబొడిగింపఁబ్రయత్నింపగా నెదుట చెవియనెడి బావి యుండుటవలన నందు పడెదనను భయముతో నా ప్రయత్నమునుండి విరమించినదని యర్థము. ఈ దమయన్తి కన్నులు కర్ణములవరకు వ్యాపించి పొడవై యున్నవని సారాంశము ॥18॥

శ్లో. సరోషాఽపి సరోజాక్షి ! త్వముదేషి ముదే మమ।
తప్తాఽపి శతపత్రస్య సౌరభాయైవ సౌరభా॥ 19

వ.వి. సరోషా - అపి - సరోజాక్షి - త్వమ్ - ఉదేషి - ముదే - మమ - తప్తా- అపి - శతపత్రస్య - సౌరభాయ - ఏవ - సౌరభా -

**అర్థము:** హే సరోజాక్షి = ఓ తమ్మికంటీ ! సరోషాఽపి = నీవు రోషముగల దానివైనను, మమ = నాకు, ముదే = సంతోషమునకే, ఉదేషి = అగుచున్నావు. తాత్కాలికపు సౌందర్యము కన్నులకు మిక్కిలి యానన్దదాయకముగదా ! తథాహి = అదియుక్తమే, తప్తాఽపి = తాపముఁజెంది

నను, సూర్యస్య = సూర్యునియొక్క ఇయం = ఈ, సౌరభా, సౌర = సూర్యసంబంధముగల, భా = కాంతి, శతపత్రస్య = కమలముయొక్క, సౌరభాయ = పరిమళమునకే-యనగా వికసింపఁజేయుటచేఁబరిమళము నొసంగుటకే, (భవతి = కారణమగుచున్నది) కాని ఎండించుటకు కారణముగాదు.

వి. సరోషయగు దమయన్తి నలుని వికాసమునకై హేతువనెడి వాక్యార్థమునకును, సూర్యకాన్తి తాపము కల్గినదైనను కమలమును వికసింపఁజేయుటకు కారణమనెడి వాక్యార్థమునకు బిమ్బ ప్రతిబిమ్బ భావముఁజెప్పుట వలన దృష్టాన్తాలఙ్కారము.

సమాసములు :

సరోషా : రోషేణ సహవర్తత ఇతి = సరోషా.

సరోజాక్షి : సరోజే ఇవ అక్షిణీ యస్యాస్సా = సరోజాక్షీ, తస్యాః సమ్బుద్ధిః. సరోజాక్షి :

సౌరభాయ : సురభిణః భావః = సౌరభం, తస్మై = సౌరభాయ.

సౌరభా : సూర్యస్య ఇయం = సౌరీ, సౌరీచ సా భాశ్చ = సౌరభా.

భావము ;

ఓ తమ్మికంటివగు దమయన్తీ! నీవు రోషపడినను, నాకు నేత్రపర్వమై యానన్దమునే చేకూర్తువు. సూర్యకాన్తి యెంత వేడియైనను కమలములను గమలిపోనీయక వికసింపఁజేసి వాని నెత్తావిని నలుగడల వ్యాపింపఁ జేయునుగదా! ॥19॥

శ్లో. భేత్తుమిందో భవద్వక్త్రే బిమ్బవిభ్రమ విభ్రమమ్।
శక్తే శశాఙ్క మానస్కే భిన్నభిన్న విధిర్విధిః॥ 20

ప.వి. భేత్తుం - ఇందౌ - భవద్వక్త్రబిమ్బవిభ్రమవిభ్రమం - శఙ్కే - శశాఙ్కమ్ - అనఙ్క్తే - భిన్నభిన్న విధిః - విధిః.

అర్థము; హే ప్రియే = ఓ ప్రియురాలా! భిన్నభిన్నవిధిః = భిన్నభిన్న = మిక్కిలి విలక్షణమైన, విధిః = నిర్మాణ ప్రకారముగల్గిన, విధిః = బ్రహ్మ, భవద్వక్త్రబిమ్బ విభ్రమ విభ్రమం; భవత్ = నీయొక్క, వక్త్ర బిమ్బ = ముఖమణ్డలముయొక్క, విభ్రమ = సౌందర్యముయొక్క, విభ్రమం = భ్రమను, భేత్తుం = తొలగించుటకు, శశాఙ్కం; శశ = కుందేటియొక్క, అఙ్కం = చిహ్నమును అనఙ్క్తే = గుఱ్ఱుగాఁజేసెను. ఇతి = అని, శఙ్కే = సందేహించుచున్నాను.

వి. చంద్రునియందు దమయన్తీ ముఖసౌందర్య భ్రాన్తి నిరాకరణము లేకపోయినను నా నిరాకరణమును శంకించుటవలనన్ఉత్ప్రేక్ష, వ్యఞ్జకమగు 'శఙ్కే'యను క్రియ నుపయోగించుటవలన నది వాచ్యము.

సమాసములు :

భవద్వక్త్రబిమ్బ విభ్రమ విభ్రమమ్ : భవత్యాః వక్త్రబిమ్బం = భవద్వక్త్రబిమ్బం - భవద్వక్త్రబిమ్బస్యవిభ్రమః = భవద్వక్త్రబిమ్బ విభ్రమః, భవద్వక్త్రబిమ్బ విభ్రమస్య విభ్రమః = భవద్వక్త్రబిమ్బ విభ్రమవిభ్రమః, తం = భవద్వక్త్ర బిమ్బ విభ్రమమ్.

భిన్నభిన్నవిధి : భిన్నాశ్చ భిన్నాశ్చ = భిన్నభిన్నాః, భిన్నభిన్నానాం విధిః = భిన్నభిన్నవిధిః.

భావము :

ఓ ప్రియురాలా ! విలక్షణములగు నిర్మాణములనుఁజేయునట్టి యాబ్రహ్మ, చన్ద్రునియందు నీ ముఖ సౌందర్యభ్రాన్తి గలుగక యుండుటకై-యనఁగా నట్టి భ్రమను వారించుటకై-యా చంద్రునియందుఁగుందేటిని గుఱ్ఱుగా నుంచెనని నేను శంకింతును. ఈ విధముగా కుందేలును చంద్రునియందుఁగుఱ్ఱుగా యుంచనిచో,

ప్రజలకు చంద్రునియందు నీ ముఖబింబభ్రాన్తి గల్గి యుండెడిది. అనగా దమయన్తియొక్క ముఖసౌందర్యము చంద్రుని సౌందర్యమును మించినదని యాశయము ॥20॥

శ్లో. తామ్రపర్ణీ తటోత్పన్నై ర్మౌక్తికై రిన్దుకుక్షిజైః।
బద్ధస్పర్ధతరావర్ణాః ప్రసన్నాః స్వాదవ స్తవ॥ 21

ప.వి. తామ్రపర్ణీ తటోత్పన్నైః - మౌక్తికైః - ఇందుకుక్షిజైః - బద్ధస్పర్ధ తరాః - వర్ణాః - ప్రసన్నాః - స్వాదవః - తవ.

అర్థము: ప్రసన్నాః = నిర్మలములైన, స్వాదవః = మనోహరములైనవియు, ననగా వినుటకుఁగోరికనుఁబెంచునట్టివియు, (మిక్కిలి మధురములైనవి యును) తవ = నీ యొక్క, వర్ణాః = అక్షరములు, అనగా నీవు ఉచ్ఛరించునట్టి యక్షరములు, తామ్రపర్ణీ తటోత్పన్నైః; తామ్రపర్ణి యనెడి నిర్మల జలములుగల నదియొక్క, తటే = గట్టునందు, ఉత్పన్నైః = ఉద్భవించిన, కావుననే స్వచ్ఛములైన, ఇందుకుక్షిజైః, ఇందు = చంద్రునియొక్క కుక్షిజైః = గర్భమునుండి యుద్భవించినవైనఁ కావుననే యమృత సమ్పన్నముచే మధురములైనవియునగు, మౌక్తికైః = ముత్తియములతో, బద్ధ స్పర్ధతరాః; బద్ధ = కట్టఁబడిన, స్పర్ధతరాః = అధికమగు కలహము గల్గిన అనగా పోటీ గల్గినవిగా (భవన్తి = అగు చున్నవి) ఆ ముత్తెముల కంటెను, నీ పలుకులలోని యక్షరములు మిక్కిలి స్వచ్ఛములును మధురములునై యున్నవి.

సమాసములు :

తామ్రపర్ణీ తటోత్పన్నైః : తామ్రపర్ణ్యాః తటం = తామ్రపర్ణీతటే ఉత్పన్నాని = తామ్రపర్ణీ తటోత్పన్నాని, తైః = తామ్రపర్ణీ తటోత్పన్నైః.

ఇందుకుక్షిజైః : ఇందోః కుక్షిః = ఇందుకుక్షిః; ఇందుకుక్షేః జాయన్తే ఇతి = ఇందు కుక్షిజాని, తైః = ఇందుకుక్షిజైః.

బద్ధస్పర్ధతరాః : బద్ధాస్పర్ధా యేషాం తే—బద్ధస్పర్ధాః, అతిశయేన బద్ధస్పర్ధాః—బద్ధస్పర్ధతరాః.

**భావము ;**

నీవు మాట్లాడెడి యక్షరములు ప్రసాదగుణముతోడఁ గూడినవై, స్వచ్ఛములై రుచియుక్తములై యనగా వినుటకుఁగోరికను వర్ధిల్లఁజేయుచున్నవై ; స్వచ్ఛజలములు గలదిగాఁ బ్రసిద్ధినొందిన తామ్రపర్ణియను నదియొక్క గట్టున నుద్భవించినవియును, చంద్రుని గర్భమునుండి యుద్భవించినవియునగు ముత్తెములతో మిక్కిలి కయ్యమునుఁ గట్టినవై యనగా నైర్మల్యమునందు నా ముత్తెములను సైతము మించినవై యున్నవి. ॥21॥

శ్లో. త్వద్గిరః క్షీరపాథోధేః సుధయైవ సహోత్థితః ।
అద్యయావదహో! ధావద్దుగ్ధలేప లవస్మితాః ॥ 22

వ. వి. త్వద్గిర - క్షీరపాథోధేః - సుధయా - ఏవ - సహ - ఉత్థితః - అద్య- యావత్ - అహో - ధావద్దుగ్ధలేపలవస్మితాః.

అర్థము: హే ప్రియే—ఓ ప్రియురాలా! త్వద్గిరః—నీ మాటలు సుధయాసహ— అమృతముతోడ, క్షీరపాథోధేః—పాలకడలినుండి, ఉత్థితా (ఇవ)— లేచినవోయనునట్లున్నవి. ఇందువలన వాటితో నీ మాటలకు సంపర్క- ముండుటవలన నమృతమువలె నా మాటలకుఁ దియ్యఁదనముఁ దెలియఁ బడుచున్నది. అద్యయావత్—నేటివరకును, ధావద్దుగ్ధ లేపలవస్మితాః— ధావత్—పారుచున్న, దుగ్ధలేప—(పాలకడలియందుండుటవలన) నంటు కొనిన పాలయొక్క, లవ—బిందువులనెడి, స్మితాః—మన్దహాసములు గల్గినవిగా లేదా, ధావత్—స్రవించుచున్న, దుగ్ధ—పాలయొక్క, లేప— లేపమునకునంటిన, లవ—బిందువులనెడి, స్మిత—చిఱునగవులుగలవిగా (పరిలక్ష్యన్తే—చూడఁబడుచున్నవి) అహో—ఆశ్చర్యము, చిఱునగ వనెడి నెపముచేఁ బాలతోఁ బూయఁబడినందువలన నీ మాటలు అమృతము తోఁడను, పాలతోఁడనుఁ, బాల్కడలినుండి యుద్భవించినట్లు ఊహింపఁ బడుచున్నవి. అట్లు కానిచో నవి యా విధముగా నుండనేరవు. ॥22॥

శ్లో. పూర్వపర్వత మాశ్లిష్ట చన్ద్రికశ్చన్ద్రమా ఇవ ।
అలఞ్చక్రే స పర్యఙ్క మఙ్క సఙ్క్రమిత ప్రియః ॥ 23

ప. వి. పూర్వపర్వతం - ఆశ్లిష్టచన్ద్రికః - చన్ద్రమాః - ఇవ - అలఞ్చక్రే - సః - పర్యఙ్కమ్ - అఙ్కసఙ్క్రమితప్రియః -

అర్థము: ఆశ్లిష్ట = స్పృశింపఁబడిన, చన్ద్రికః = వెన్నెలఁగల్గిన, చన్ద్రమాః = చన్ద్రుఁడు, పూర్వ పర్వతమివ = ఉదయాద్రినివలె, అఙ్క సఙ్క్రమిత ప్రియః, అఙ్క = ఒడియందు, సఙ్క్రమిత = కూర్చుండ బెట్టుకొనిన, ప్రియః = ప్రియురాలగు దమయన్తినిఁ గల్గినవాడై, సః = ఆ నలుఁడు. పర్యఙ్కం = మంచమును, అలఞ్చక్రే = అలంకరించెను.

సమాసములు :

పూర్వపర్వతం : పూర్వస్యాం పర్వతః = పూర్వపర్వతః, తం = పూర్వపర్వతం.
ఆశ్లిష్ట చన్ద్రికః : ఆశ్లిష్ట చన్ద్రికా యేన సః = ఆశ్లిష్ట చన్ద్రికః.
అఙ్కసఙ్క్రమితప్రియః : అఙ్కే సఙ్క్రమితా = అఙ్కసఙ్క్రమితా, అఙ్కసఙ్క్రమిత ప్రియా యస్య సః = అఙ్కసఙ్క్రమితప్రియః.

భావము :

వెన్నెలతోఁగూడిన చంద్రుడు, ఉదయ పర్వతము నెట్లలఙ్కరించునో యట్లే యా నలమహారాజు, తన ప్రియురాలగు దమయన్తి నొడియందుఁ జేర్చుకొని మంచము నఙ్కరించెను. ॥23॥

శ్లో. ప్రావృడారమ్భణామ్భోదః స్నిగ్ధోద్యామివ స ప్రియామ్ ।
పరిరభ్య చిరాయాఽస్య విశ్లేషాఽఽయాస ముత్తయే ॥ 24

ప. వి. ప్రావృడారమ్భణామ్భోదః - స్నిగ్ధః - ద్యామ్ - ఇవ - సః - ప్రియామ్ - పరిరభ్య - చిరాయ - అస్య - విశ్లేషాఽఽయాసముత్తయే.

అర్థము: స్నిగ్ధః=దమయన్తిఁగూర్చి ప్రీతిగలవాఁడును (పక్షాన్తరమున - జలమును లోనఁగల్గినందువలన నునుపై నదియును) నగు, సః=ఆ నలుడు. ప్రావృడారమ్భణామ్బోదః; ప్రావృట్ = వర్ష ఋతువు యొక్క, ఆరమ్భ=ప్రారంభమందలి, అమ్బోదః=మేఘము, ద్యామివ=ఆకసమునువలె, విశ్లేషాఽఽయాసముక్తయే; విశ్లేష=వియోగము యొక్క, ఆయాస=కష్టమును, ముక్తయే=వదలుటకై, ప్రియాం=ప్రియురాలగు దమయన్తిని, పరిరభ్య=కౌగలించుకొని, చిరాయ=చాలా కాలమువరకు, ఆస=ఉండెను. చాలకాలము కౌగలించుకొని యుండెనని యర్థము.

సమాసములు :

ప్రావృడారమ్భణామ్బోదః : ప్రావృషః ఆరంభణం = ప్రావృడారంభణం, ప్రావృడారమ్భణే అమ్బోదః=ప్రావృడారమ్భణామ్బోదః. విశ్లేషాయాసముక్తయే : విశ్లేషస్య ఆయాసః=విశ్లేషాయాసః, విశ్లేషాయాసస్య ముక్తిః = విశ్లేషాయాస ముక్తిః, తస్యై = విశ్లేషాయాస ముక్తయే.

భావము :

స్నిగ్ధుడనగా దమయన్తిపై ప్రీతిగలవాడైన యా నలుడు (స్నిగ్ధమైన యనగా నీటినిలోనఁగల్గియున్నందువలన నునుపైన మేఘము వర్షర్తు ప్రారంభమున ఆకాశమునువలె) వియోగకష్టమును దొలగించుటకై ప్రియురాలైన దమయన్తినిఁ గౌగలించుకొని చిరకాలము శోభించెను. అనగా వర్షర్తు ప్రారంభమున, నీటితో నిండిన మేఘమాకాశము నంటియున్నట్లు, నలుడు దమయన్తినిఁ గౌగిలించుకొని యుండెనని యర్థము. ॥24॥

శ్లో. చుచుమ్బాస్యమసౌ తస్య రసమగ్నః శ్రితస్మితమ్ ।
నభోమణిరివామ్భోజం మధుమధ్యానుబిమ్బితః ॥ 25

ప. వి. చుచుమ్బ - ఆస్యమ్ - అసౌ - తస్య - రసమగ్నః - శ్రితస్మితం - నభోమణిః - ఇవ - అమ్బోజం - మధుమధ్యానుబిమ్బితః.

అర్థము. రసమగ్న, రస = అనురాగసాగరమందు, మగ్నః = మునిగిన, అసౌ = ఈ నలమహారాజు, శ్రితస్మితం = నవ్వుతోఁగూడిన (యనగా నాలింగనము చేసుకొనుట వలని యానందముచేఁ గోపము తొలగిన) తస్యాః = ఆ దమయన్తియొక్క, ఆస్యం = ముఖమును, మధుమధ్యానుబిమ్బితః, మధుమధ్య; మధు = పద్మ మకరన్దముయొక్క, మధ్య = మధ్యభాగమున, అనుబిమ్బితః = ప్రతిబింబించిన, నభోమణిః = సూర్యుడు అమ్బోజమివ = పద్మమునువలె, చుచుమ్బ = ముద్దిడుకొనెను. సూర్యునకును కమలమునకును దూరమున్నను ప్రతిబింబరూపమున దగ్గర నుండుటవలన ముద్దిడుకొనుటలో ననుపపత్తి లేదు.

సమాసములు :

రసమగ్నః : రసే మగ్న = రసమగ్నః.

శ్రితస్మితం : శ్రితం స్మితం యేన తత్ = శ్రితస్మితం, తత్ = శ్రితస్మితమ్.

నభోమణిః : నభసః మణిః = నభోమణిః.

మధుమధ్యానుబిమ్బితః : మధునః మధ్యః = మధుమధ్యః, మధుమధ్యే అనుబిమ్బితః = మధుమధ్యానుబిమ్బితః.

భావము :

అనురాగ సాగరమునందు మునిగిన యీ నలుఁడు తాను గట్టిగాఁ గౌగలించుకొనుటవలనఁ గోపము తొలగి మన్దహాసముతోఁ గూడిన యీ దమయన్తి మోమును, పద్మమకరన్దమునందుఁ బ్రతిబిమ్బించిన సూర్యుడు పద్మమునువలె ముద్దిడుకొనెను. సూర్యుడు పద్మమునకు దూరమునందున్నను నాతని ప్రతిబిమ్బము దగ్గర నుండుట వలన ముద్దిడుకొనుట యందనుపపత్తి లేదు. ॥26॥

శ్లో. అథాఽఽహూయ కలాం నామ పాణినా స ప్రియాసఖీమ్ ।
పురస్తాద్వేశితామూచే కర్తుం నర్మణి సాక్షిణీమ్ ॥ 26

ప. వి. అథ - ఆహూయ - కలాం - నామ - పాణినా - సః - ప్రియాసఖీమ్-
పురస్తాత్ - వేశితాం - ఊచే - కర్తుం - నర్మణి - సాక్షిణీమ్.

అర్థము: అథ = అట్లు ముద్దిడుకొనిన పిదప, సః = ఆ నలుఁడు, కలాంనామ = కలయను పేరుగల్గిన, ప్రియాసఖీం; ప్రియా = ప్రియురాలగు దమయన్తి యొక్క, సఖీం = చెలికత్తెను, నర్మణి = పరిహాసకేళియందు, సాక్షిణీం = ప్రత్యక్షముగా దర్శించు దానినిగా; కర్తుం = చేయుటకు, పాణినా = చేతిసంజ్ఞచే, ఆహూయ = పిలచి, పురస్తాత్ = ఎదుట, వేశితాం = కూర్చున్న దానినిగా (కృత్వా = చేసి) ఊచే = పలికెను.

సమాసములు ;

ప్రియాసఖీం: ప్రియాయాః సఖీ = ప్రియాసఖీ, తాం = ప్రియాసఖీమ్.

భావము ;

నలుడు దమయన్తిని ముద్దిడుకొనిన పిదప, కలయను, ప్రియురాలి చెలికత్తెను, పరిహాసకేళినిఁ జూచుదానినిగాఁ జేయుటకుఁ జేతితోఁ బిలచి యెదుటఁ గూర్చుండఁ బెట్టి పలికెను. ॥26॥

శ్లో. కస్మాదస్మాకమబ్జాస్యా వయస్యా దయతే న వః ।
అసక్తా భవతీష్వన్యం మన్యేన బహుమన్యతే ॥ 27

ప. వి. కస్మాత్ - అస్మాకమ్ - అబ్జాస్యా - వయస్యా - దయతే - న -వః-
అసక్తా - భవతీషు - అన్యం - మన్యే - న బహు - మన్యతే-

అర్థము. హే కలే = ఓ కలా! అబ్జాస్యా = పద్మముఖియగు, వః = మీయొక్క, వయస్యా = చెలికత్తె, కస్మాత్ = ఎందువలన. అస్మాకం = నన్ను,

నదయతే = దయపెట్టదు. మన్యే = నేను ఆలోచించుచున్నాను. భవతీషు = మీయెడ, ఆసక్తా = అనురాగము గల్గినదై, అన్యం = మఱియొకని, న బహుమన్యతే = ఆదరించుటలేదు.

సమాసములు ;

అబ్జాస్యా : అబ్జమివ ఆస్యం యస్యాస్సా = అబ్జాస్యా.

భావము ;

ఓ కలా! తమ్మిమోముగల మీ చెలికత్తెయగు నీ దమయన్తి యెందువలన నాయెడ దయఁజూపదు! మీయెడ ననురక్తురాలై మఱియొకని నాదరించుటలేదు.

శ్లో. అన్వగ్రాహి మయా ప్రేయా న్నిశి స్వోపనయాదితి।
న విప్రలభతే తావదాలీ రియమలీకవాక్॥ 28

ప. వి. అన్వగ్రాహి - మయా - ప్రేయాన్ - నిశి - స్వోపనయాత్ - ఇతి - న - విప్రలభతే - తావత్ - ఆలీః - ఇయం - అలీకవాక్.

అర్థము. మయా = నాచే ననగా దమయన్తిచే, నిశి = రాత్రియందు, స్వోపనయాత్; స్వ = తన్ను, ఉపనయాత్ = సమర్పించుటవలన ననగాఁ దన శరీరమును దానము చేయుటవలన, ప్రేయాన్ = మిక్కిలి ప్రియుఁడైన నలుఁడు, అన్వగ్రాహి = అనుగ్రహింపఁబడెను, ఇతి = అని, అలీకవాక్ = అసత్యమునుఁ జెప్పునట్టి, ఇయం = ఈ చెలికత్తె, తావత్ = సకలురైన, ఆలీః = చెలికత్తెలను, న విప్రలభతే (కిం) = మోసగించదా యేమి? తప్పక మోసగించును. అందువలన తాను రాత్రి మిక్కిలి ప్రియుఁడగు నలునకై తన దేహము నర్పించితినని చెప్పెడి మాటను నమ్మకుఁడు.

సమాసములు :

ప్రేయాన్ : అత్యంతం ప్రియః = ప్రేయాన్।

స్వోపనయాత్ : స్వస్యాః ఉపనయం = స్వోపనయం, తస్మాత్ = స్వోపనయాత్.

అలీకవాక్ : అలీకం వాచి యస్యాస్సా = అలీకవాక్।

భావము :

దమయన్తినైన నేను రాత్రియందు నాదేహమును సమర్పించి నాకు మిక్కిలి ప్రియుడైన నలునను గ్రహించితినని చెప్పెడి యీ ప్రేయసి, చెలికత్తె లగు మిమ్ములనందఱిని నసత్య వచనముచే మోసగించుటలేదా యేమి? తప్పక మోసగించుచున్నదని యాశయము. కాన నామె మాటలు నమ్మఁదగినవికావు. 28

శ్లో. ఆహస్మైషానలాదన్యం నజుషే మనసేతి యత్ ।
యౌవనేనానుమితే నాస్యాస్తన్మృషాఽభూన్మనోభువా॥ 29

ప. వి. ఆహ - స్మ - ఏషా - నలాత్ - అన్యం - న - జుషే - మనసా - ఇతి - యత్ - యౌవనేన - అనుమితేన - అస్యాః - తత్ - మృషా అభూత్ - మనోభువా -

అర్థము. ఏషా = ఈ మీ చెలికత్తెయగు దమయన్తి, నలాత్ = నలుని కంటె, అన్యం = మఱియొక పురుషుని, మనసా (అపి) = మనస్సుచేతను, నజుషే = సేవించను. ఇతి యత్ ఆహస్మ = అని దేనిని చెప్పినదో, అస్యాః = ఈ మీ చెలికత్తె యొక్క, తత్ = ఆమాట, యౌవనాను మితేన; యౌవన = యౌవనముచే, అనుమితేన = ఊహింపఁబడిన, మనో భువా = మనస్సునందుద్భవించిన కామునిచేఁ (ననగా- ఏషా మనోభూమతీ- యౌవనవత్త్వాత్; యా యా యౌవనవతీ సా సా మనోభూమతీ = అని యనుమానముచే విషయీకరింపఁబడిన కామునిచేనని యర్థము) మృషా = అసత్యముగా, అభూత్ = ఆయెను.

వి. నాకంటె నితరుని మనస్సుచేతను సేవింపనని చెప్పి నాకంటె నితరుఁడైన మన్మథుని మనస్సునందు సేవించుట వలన నామాట యసత్యమైనదని

యర్థము. ఇట్లు నిందను వెపముగావించి యామె నాయందేయనురక్తురాలని స్తుతించుటచే, నిట వ్యాజస్తుత్యలఙ్కారము.

సమాసములు ;

యౌవనానుమితేన : యౌవనేన అనుమితః = యౌవనానుమితః, తేన = యౌవనానుమితేన।

మనోభువా : మనసి భవతీతి = మనోభూః, తేన = మనోభువా।

భావము ;

మీ చెలికత్తెయగు నీ దమయన్తి నలునికంటె నితరుని మనస్సుచేతను సేవింపనని చెప్పినమాట, యౌవనముచే నామె మన్మథునితోఁ గూడినదని యూహించుటవలన నసత్యమైనది. ఏలయనగా యౌవనమువలన నామె నాకంటె భిన్నుడైన మన్మథుని, సేవించుచున్నదని యనుమాన ప్రమాణముచే సిద్ధించుచున్నది. ఇట్లు నిందించి యామె తనయెడనే యనురక్తురాలని స్తుతిగా నిందను పర్యవసానముఁ జెందునట్లు చెప్పి యామెను నలుడు ప్రశంసించెను.

శ్లో. ఆస్యసౌన్దర్య మేతస్యాః శృణుమో యది భాషసే ।
తద్ధి లజ్జానమన్మౌలేః పరోక్షమధునాఽపి నః ॥ 30

ప వి. ఆస్య సౌన్దర్యమ్ - ఏతస్యాః - శృణుమః - యది - భాషసే - తత్ - హి - లజ్జానమన్మౌలేః - పరోక్షం - అధునా - అపి - నః.

అర్థము: ( హేకలే = ఓకలా! ) ఏతస్యాః = ఈ నీ చెలికత్తెయొక్క, ఆస్యసౌన్దర్యం = ముఖశోభను గూర్చి, యది భాషసే = వర్ణించితివో; (తదా = అప్పుడు) శృణుమః = మేము వినెదము. ఏమనగా - నామె నీ యొడియందే కూర్చొని యున్నది గదా! కాన మా వలన వినుట యెందులకు? మీకు కనబడుట లేదా యేమి? యని అనినచో చెప్పుచము- హి = ఏలయనగా, లజ్జానమన్మౌలేః; లజ్జా = సిగ్గుచే, నమత్ = వంగిన, మౌలేః = శిరముగల్గిన, (ఏతస్యాః = ఈ దమయన్తి యొక్క) తత్ =

అముఖశోభ, అధునా౽పి — ఇప్పటికిని అనగా వివాహమునకు తర్వాతఁ గూడ, నః — మాకు, పరోక్షం — నేత్రములకు దూరమైనది. అనగా కానరాదని యర్థము. కాన నీమె లజ్జను వదలి తన ముఖపద్మమును మాకు చూపునట్లు చేయుమని యర్థము.

సమాసములు ;

ఆస్యసౌన్దర్యం : ఆస్యస్య సౌన్దర్యం — ఆస్యసౌన్దర్యం, తత్ — ఆస్య సౌన్దర్యమ్:
లజ్జానమన్మౌలేః : లజ్జయా నమన్ మౌలిః యస్య సః — లజ్జానమన్మౌలిః, తస్య — లజ్జానమన్మౌలేః:
పరోక్షం: అక్ష్ణోః పరస్తాత్ — పరోక్షమ్:

భావము:

ఓ కలా! ఈమె ముఖ సౌందర్యమును గూర్చి నీవు వర్ణించినచో మేము వినగలము. కాని నా యొడి యందే యున్నప్పుడామెయొక్క ముఖ సౌందర్యమునుఁగూర్చి మావలన వినవలసినయవసర మేమియని ప్రశ్నింపకుము.ఏలయనగా నామె నాయొడి యందున్నను, లజ్జతో ముఖమును వాల్చి యున్నందువలన నిప్పటికిని అనగా వివాహమైన పిమ్మట గూడ నామె ముఖమును మేము చూడజాలక పోవుట వలన నామె ముఖ సౌందర్యము మాకు నేత్రగోచరము కాలేదు. కాన లజ్జ నీమె వదలి తన ముఖపద్మము నెట్లు చూపగలదో యావిధముగా నీవు చేయవలసినదని యాశయము ॥30॥

శ్లో. పూర్ణయైవ ద్విలోచన్యా సైషాలీ రవలోకతే ।
ద్రాగ్దృగన్తాణునా మాన్తు మన్తుమన్తమివేక్షతే ॥ 31

ప.వి. పూర్ణయా - ఏవ - ద్విలోచన్యా - సా - ఏషా - ఆలీః - అవలోకతే - ద్రాక్ - దృగన్తాణునా - మాం - తు - మన్తుమన్తమ్ - ఇవ - ఈక్షతే -

అర్థము: సా = ఆ విధముగా లజ్జచే తలను వాల్చిన, ఏషా = ఈ దమయన్తి, పూర్ణయైవ = సమగ్రమే యైన, ద్విలోచన్యా = రెండు కన్నులచే, ఆలీః = చెలికత్తెలను, అవలోకతే = చూచుచున్నది, మాన్తు = నన్నో, మన్తుమన్తమివ = నేరము గావించిన వానినివలె, ద్రాక్ = క్షణకాలము, దృగన్తాణునా; దృక్ = ఒక నేత్రముయొక్క, అన్త = కటాక్షము యొక్క, అణునా = స్వల్ప భాగముచే, ఈక్షతే = చూచుచున్నది, నేరము చేసిన వానిని జనము అసూయతో కటాక్షలేశముతో నెట్లుచూచునో యట్లు దమయన్తి తన్నుఁజూచుచున్నదని యర్థము.

**సమాసములు :**

ద్విలోచన్యా : ద్వయోః లోచనయోః, సమాహారః = ద్విలోచనీ, తయా = ద్విలోచన్యా :

దృగన్తాణునా : దృశః అన్తః = దృగన్తః, దృగన్తస్య అణుః = దృగన్తాణుః, తేన = దృగన్తాణునా.

మన్తుమన్తమ్ ; మన్తుః అస్య అస్తీతి = మన్తుమాన్, తం = మన్తుమన్తమ్.

**భావము :**

ఆ విధముగా సిగ్గుచే తలవాల్చిన యీ దమయన్తి రెండు కన్నులతో, సమగ్రముగాఁ జెలికత్తెలనుఁ జూచుచున్నది. నన్నో యపరాధునివలె కటాక్ష లేశముతోఁ జూచుచున్నది. లోకమున జనము నేరము చేసినవానిని జుగుప్సచే, కటాక్షలేశముతో, జూచుటగలదు గదా. ॥31॥

శ్లో. నాఽఽలోకతే యథేదానీం మామియం తేన కల్పయే।
యోఽహం దూత్యేఽనయా దృష్టః సోఽపి వ్యస్మారిషీదృశా॥

ప. వి. న - ఆలోకతే - యథా - ఇదానీం - మామ్ - ఇయం - తే - న - కల్పయే - యః - అహం - దూత్యే - అనయా - దృష్టః - సః - అపి - వ్యస్మారిషి - ఈదృశా -

అర్థము. ఇయం = ఈ దమయన్తి, యథా = ఏ విధముగా, ఇదానీం = ఇప్పుడు, మాం = నలుడైన నన్ను, నాఽఽలోకతే = చూచుటలేదో, తేన = అట్లు చూడకపోవుటచే, కల్పయే = ఇట్లు ఊహించుచు. యత్ = ఏమనగా, యః = ఏ, అహం = నేను, అనగా నలుడను, దూత్యే = ఇంద్రాదులకు దూత్యము చేయుకాలమునందు, అనయా = మీ దమయన్తిచే, దృష్టః = (సమగ్ర దృష్టిగల నేత్రముల జంటచే) చూడఁబడితిని. సోఽపి = అటువంటి, అహం = నేను, ఈదృశా = ఇప్పుడిటువంటి వ్యాపారముచే, మాం = నన్ను, అవశ్యన్త్యా = చూడనటువంటి, అనయా = ఈ దమయన్తిచే, వ్యస్మారిషి = మఱువఁబడితిని. మఱువకయున్నచో నీమె నన్ను పూర్వమువలె నాదరముతో చూచెడిది.

సమాసములు ;

దూత్యే : దూతస్యకర్మ = దూత్యం, తస్మిన్ = దూత్యే।

భావము ;

ఈ దమయన్తి యిప్పుడు నన్నుఁ జూడనందువలన - నింద్రాదులకు దూత్యముఁ జేయునపుడు నన్ను సమగ్రదృష్టిగల నేత్రములతోఁ జూచిన యీమె యిప్పుడిట్టి వ్యవహారముచే నన్ను మఱచిపోయినది. అట్లు కానిచో నీమె ముందు వలె నన్ను సాదరముగా స్మరించెడిది. ॥31॥

శ్లో: రాగం దర్శయతే సైషా వయస్యాః సూనృతాఽమృతైః ।
మమ త్వమితి వక్తుం మాం మానినీ మౌనినీ పునః॥ ॥33

ప.వి. రాగం-దర్శయతే-సా-ఏషా-వయస్యాః-సూనృతామృతైః-మమ-త్వమ్-ఇతి-వక్తుం-మాం-మానినీ-మౌనినీ-పునః।

అర్థము: సా = అటువంటి, ఏషా = ఈమె, సూనృతామృతైః = సత్యములును ప్రియములునగు వచనములచే, వయస్యాః = చెలికత్తెలనుద్దేశించి రాగం = మైత్రిని, దర్శయతే = వెల్లడిఁజేయుచున్నది, మానినీ = మానవంతురాలగు నీదమయన్తి, మాం పునః = నన్నో, "త్వం = నీవు, మమ = నాకు సంబంధించిన వాడవు" ఇతి = అని, వక్తుం = చెప్పుటకు, మౌనినీ = మౌనము వహించినదై యున్నది. ఈమె చాల దయ మాలిన దని నిందయు, విడియము గలదని స్తుతియుఁజేయఁబడినది.

**సమాసములు :**

సూనృతామృతైః సూనృతాన్యేవ, అమృతాని = సూనృతామృతాని, తైః = సూనృతామృతైః।
మానినీ : మానః అస్యాః అస్తీతి = మానినీ,
మౌనినీ: మౌనమస్యాః అస్తీతి = మౌనినీ॥

**భావము :**

అట్టి యీ ప్రియురాలు, సత్యప్రియ వచనములచే, చెలికత్తెలకు మైత్రిని, జూపుచున్నది. వారికి తన రహస్యములనుఁ జెప్పుకొనుచున్నది. కాని మానవతి యగు నీ దమయన్తి, నన్ను "నీవు నాకు సంబంధించినవాడవ"ని చెప్పుటకు మౌనము దాల్చియున్నది. అనగా నొకవిధముగ నీమె నిర్దయురాలనియు, మఱి యొక విధముగ నీమె లజ్జాళువనియు నాశయము. ॥33॥

**శ్లో: కాం నా మన్త్రయతే నామ, నామగ్రాహ మియం సఖీ,**
**కలేః నలేతి నాఽస్మాకం స్పృశత్యాహ్వాంతు జిహ్వయా॥ 34**

ప. వి. కాం-న-ఆమన్త్రయతే-నామ-నామగ్రాహమ్-ఇయం-సఖీ-కలే - నల ఏ ఇతి-న-అస్మాకం-స్పృశతి-ఆహ్వాం-తు-జిహ్వయా-

అర్థము: హేకలే = ఓకలా! ఇయం = ఈ, సఖీ = నీ చెలికత్తె, కాంనామ = ఏ చెలికత్తెను, నామగ్రాహం = పేరును గ్రహించిన, ఆమన్త్రయతే = పిలువదు? అనగా చెలికత్తెలందఱిని పిలుచునని యర్థము, తు = కాని,

అస్మాకీం=మనకు సంబంధించిన, 'నల' ఇతి=నల! యనెడి, ఆహ్వాం=పేరును, జిహ్వయా(అపి)=నాలుకచేతను, నస్పృశతి= అంటదు. నన్ను పేరుపెట్టి పిలువనపుడు, రహస్య సంభాషణమున కవకాశమే లేదని నిందయు, భర్తనుఁబేరుపెట్టి పిలువకుండుట యుచిత మని స్తుతియు చేయఁబడినవి.

**సమాసములు :**

**నామగ్రాహమ్:** నామ, గృహీత్వా=నామగ్రాహమ్
**అస్మాకీమ్:** అస్మాకమియమస్మాకీ, తాం=అస్మాకీమ్।

**భావము ;**

ఓ కలా! మీ చెలికత్తెయగు దమయన్తి తన చెలికత్తెలతో నెవ్వతెనుఁ బేరుపెట్టి పిలువదు? అనగా నందఱినిఁ బేరుపెట్టియే పిలుచుచున్నది. కాని 'నల' యను నాపేరును మాత్రము నాలుకతో నంటనేయంటదు. ఇఁక నామె నాతో రహస్య సంభాషణ లేవి చేయును? అనగా వాని కవకాశము లేదని యర్థము. రహస్య సంభాషణములఁ జేయదని చెప్పుటవలన దమయన్తికి నిందయు, భర్తనుఁ బేరుపెట్టి పిలువరాదుకాన నట్లు పిలువనందువలన స్తుతియు నేర్పడినవి.॥84॥

**శ్లో: అస్యాః పీనస్తనవ్యాప్తే హృదయేఽస్మాసు నిర్దయే।**
**అవకాశలవోప్యస్తి నాత్ర కుత్ర బిభర్తు నః॥ 85**

ప. వి. అస్యాః - పీనస్తనవ్యాప్తే - హృదయే - అస్మాసు-నిర్దయే-అవకాశలవః-అపి-అస్తి-న-అత్ర-కుత్ర-బిభర్తు-నః.

అర్థము: పీనస్తనవ్యాప్తే : పీన=బలసిన, స్తన=స్తనములచే, వ్యాప్తే= సమగ్రముగా నాక్రమింప బడినదియు, అస్మాసు=మాయెడ, నిర్దయే =దయలేనట్టి, అనగా వెలుపలను లోపలను నవకాశలేశముగూడా లేనట్టి, అస్యాః=ఈ దమయన్తియొక్క, హృదయే=వక్షఃస్థలము

నందు, అవకాశలవోపి, అవకాశ = నాయకునికిఁ గావలసిన స్థానము నకు, లవోఽపి = లేశముగూడ, నాస్తి = లేదు, (కావుననే) అత్ర = ఈ హృదయమందు, కుత్ర = ఎచ్చట, నః = మమ్ములను ననగా నన్ను, బిభర్తు = ధరించును, ఎచ్చటను ధరింపజాలదని యర్థము. ఎత్తైన స్తనములతో వ్యాపధానమునొందిన హృదయముతోడనే నన్ను ధరించునని యర్థము. నన్ను ధరింపజాలదని చెప్పుటవలన నిందయు, స్తనములు ఎత్తైనవని చెప్పుటవలన స్తుతియుఁజేయఁబడినవి.

**సమాసములు :**

**పీనస్తనవ్యాప్తే :** పీనౌచ తౌ స్తనౌచ = పీనస్తనౌ, పీనస్తనాభ్యాం వ్యాప్తం = పీనస్తనవ్యాప్తం, తస్మిన్ = పీనస్తనవ్యాప్తే।
**నిర్దయే :** నిర్గతా దయా యస్మాత్తత్ = నిర్దయం, తస్మిన్ = నిర్దయే
**అవకాశలవః :** అవకాశస్య లవః = అవకాశలవః।

**భావము :**

బలువ చనుగవచే సందులేక నిండినదియు, మాయెడ దయలేనిదియునగు, ఆ దమయన్తి యొక్క హృదయమందు నాయునికికిఁదగిన స్థానమునకు నవకాశము లేశమైనను లేదు. హృదయమును బయట బలువచనుగవ యాక్రమించి యున్నందువలన నవకాశ లేశముగూడ లేదు. అట్లే తోన దయలేనందు వలన నచ్చటగూడ నవకాశము లేదు. ఇట్లామెయొక్క హృదయమునకు వెలుపల గాని లోపలగాని యుండుటకు నాకవకాశము లేశముగూడ లేదు. అనగా నున్నతములగు స్తనములు వక్షఃస్థలమునకు వెలుపలి ప్రదేశము నాక్రమించుటవలన నామె నాలింగనముఁ జేయు సమయమున నామెయొక్క స్తనములపైననే తానుండవలయునని యర్థము. నాపై నామెకు దయలేనందు వలన లోపలగూడ నాకు స్థానము లేదని యర్థము. ఇట్లు దయలేదని చెప్పుట వలన దమయన్తికి నిందయు, నున్నత స్తనములను వర్ణించుటవలన స్తుతియు నేర్పడినవి॥35॥

శ్లో. అధిగత్యే దృగే తస్యా హృదయం మృదుతాముచోః।
ప్రతీమ ఏవ వైముఖ్యం కుచయోర్యుక్త వృత్తయోః॥ ౩౫

ప. వి. అధిగత్య-ఈదృక్-ఏతస్యాః-హృదయం-మృదుతాముచోః-ప్రతీమః-ఏవ-వైముఖ్యం-కుచయోః-యుక్త వృత్తయోః.

అర్థము: ఏతస్యాః = ఈ దమయన్తియొక్క, హృదయం = హృదయము, ఈదృక్ = ఇట్లు కఠినమైన దానినిగా, అధిగత్య (ఇవ) తెలిసికొన్నట్లు, మృదుతాముచోః = మెత్తదనము వదలుచున్నవి (అనగా సంతతి కఠిన హృదయముయొక్క సంపర్కముతో తామును గాఠిన్యమునుఁ బొందుచున్నవో యనునట్లున్న యనగా కఠినమైన వారి విషయమున కాఠిన్యముఁ జూపడము నీతిగాన కఠినమైన హృదయము ననుసరించి స్తనములు తామును కఠినములుగా నుండ నేర్చినవని యర్థము) కావుననే యుక్త వృత్తయోః, యుక్త = తగినట్టి, వృత్తయోః = వ్యవహారము గల్గిన, (అనగా కఠినుల విషయమున కఠినముగా నుండుట యుక్తముగదా) పక్షాన్తరమున-యుక్తవృత్తయోః, యుక్త = బంధించినవై నొండొంటి నంటుకొనినవియు, వృత్తయోః = గుండ్రములుగా నున్నవియునగు కుచయోః (అపి) = స్తనములకుఁగూడ, వైముఖ్యమేవ = కఠినమైన హృదయమునుండి పెడముఖమును గల్గియుండుటనే లేదా యుపేక్ష గల్గియుండుటనే, ప్రతీమః = తెలిసికొనెదము. ఈమెయొక్క దయలేని హృదయమునుండి తన యవయవములగు స్తనములుగూడ విముఖము లైనవి. అనగా మొగలనుఁ ద్రిప్పియుంచుకొనినవి. ఇట్లు తన యవయవములకే వైముఖ్యమునుఁ గల్గించిన యా హృదయమున, వెలుపలనున్న మనకుఁ బ్రవేశింప నెట్లు సాధ్యమగును? అనగా సాధ్యము కాదని యర్థము. లేదా ఆ స్తనములకు నాయెడ వైముఖ్యమే యనగా వ్యతిరేక భావమే. ఏలయనగా నవి యెత్తుగానుండి కౌగలింపునకు విఘ్నమును కల్గించుచున్నవి. పక్షాన్తరమున క్రొత్తగా నుద్భిన్నమైనందువలన తొడిమెనుఁ గూడఁ దొడగనందువలన మనోహరముగానే యున్నవని యర్థము॥

**సమాసములు :**

**మృదుతాముచోః** : మృదోర్భావః = మృదుతా, మృదుతాముంచతీతి = మృదుతాముచౌ, తయోః = మృదుతాముచోః।
**వైముఖ్యం:** విపరీతం ముఖం యయోస్తౌ = విముఖౌ, విముఖయోర్భావః = వైముఖ్యం, తత్ = వైముఖ్యమ్।
**యుక్తవృత్తయోః** : యుక్తం వృత్తం యయోస్తౌ = యుక్తవృత్తౌ, తయోః = యుక్తవృత్తయోః। పక్షాన్తరమున-యుక్తౌచ తౌ వృత్తౌచ = యుక్తవృత్తౌ, తయోః = యుక్తవృత్తయోః।

**భావము :**

ఈ దమయన్తి హృదయమిట్టి కఠినమైనదా! యని తెలుసుకొనినట్లు, స్తనములు గూడ నట్టి కఠిన హృదయముయొక్క సంపర్కమువలన కఠినములైనవి. అట్లుగాక, కఠినుల విషయమున మెత్తదనమును జూపించినచో "మృదుర్హి పరిభూయతే" యను న్యాయము ననుసరించి చులకన ఏర్పడును గదా! కావుననే యుక్తమైన నడవడిక గల్గినవియైన (యుక్తములును = నొండొంటితోఁ గలసినవై, వృత్తములు = గుండ్రములు నైనవియునగు) స్తనములకును, కఠినమగు నా హృదయము విషయమున వైముఖ్యము- అనగా ముఖములను ననగా కొనలను విపరీతముగా ద్రిప్పుకొని యుండుట. ఏలయనగా స్తనముల కొనలెప్పుడున్హృదయమున కభిముఖములు గాక విపరీతముఖములై యుండునుగదా! అట్టి వైముఖ్యమును హృదయ కాఠిన్యమునుఁబట్టి దానిపై నౌదాసీన్యమును వహించుటనుగా దెలిసికొనుచున్నాము. ఈమెయొక్క దయమాలిన హృదయము విషయమునందెప్పుడు దాని కంగభూతములైన స్తనములే, విముఖములైనవో, ఇఁక దాని కంగములు కాక, వెలుపలనున్న మేము దాని యందెట్లు ప్రవేశింపగలమని భావము. లేదా వైముఖ్యమనగా నిష్టపడక పెదముఖమును గల్గియుండుట. స్తనములెత్తుగా నుండుటవలనఁ గౌగలించుకొనుటకు సౌకర్యము గల్గియుండకపోవుటయే యీ వైముఖ్యము. పక్షాన్తరమున- అప్పుడే యుద్భిన్నమగుటవలన కొనలేర్పడకపోవుట వలనను తొడిమ కట్టనంపువలనను మనోహరమై యుండుట. ॥౩౬॥

శ్లో. ఇతి ముద్రిత కణ్ఠేఽస్మిన్ సోల్లుణ్ఠమభిధాయ తామ్।
దమయన్తీ ముఖాధీత స్మితయాఽసౌ తయా జగే. 37

ప. వి. ఇతి-ముద్రితకణ్ఠే-అస్మిన్-సోల్లుణ్ఠమ్-అభిధాయ-తాం-దమయన్తీ ముఖాధీత స్మితయా-అసౌ-తయా-జగే-

అర్థము: అస్మిన్ = ఈ నలమహారాజు, తాం = ఆ కలను, సోల్లుణ్ఠమ్ = పరిహాసముతో, ఇతి = ఇట్లు, అభిధాయ = చెప్పి, ముద్రితకణ్ఠే = నిరోధింపఁబడిన కణ్ఠము గలవాడు కాగా, అనగా పలుకక యుండగా. తయా = కలయను చెలికత్తెచే, దమయన్తీ ముఖాధీతస్మితయా, దమయన్తీ = దమయన్తియొక్క, ముఖ = ముఖమునుండి, అధీత = నేర్పఁబడిన యనగా గ్రహింపఁబడిన, స్మితయా = మందహాసము గల్గినదై, అనగా దమయన్తి నవ్వుచుండగాఁ దానునుఁ నవ్వఁ దొడగినదై అస్మై = ఈ నలునికై, జగే = చెప్పఁబడెను. "అస్మై" అను పాఠమునకు బదులు "అసౌ"యను పాఠము ననుసరించినచో, అసౌ = ఈ నలుఁడు, జగే = చెప్పబోవుమాట చెప్పఁబడెను.

**సమాసములు :**

**ముద్రితకణ్ఠే:** ముద్రితః కణ్ఠః యస్య సః = ముద్రిదకణ్ఠః, తస్మిన్ = ముద్రితకణ్ఠే।

**దమయన్తీ ముఖాధీత స్మితయా:** దమయన్త్యాః ముఖం = దమయన్తీ ముఖం, దమయన్తీ ముఖాదధీతం = దమయన్తీ ముఖాధీతం = దమయన్తీ ముఖాధీతం స్మితం యస్యాస్సా = దమయన్తీ ముఖాధీతస్మితా తయా = దమయన్తీ ముఖాధీత స్మితయా।

**భావము :**

ప్రియుఁడగు నలుఁడు, ఆ కల యను సఖికి పరిహాసముతో నిట్లు చెప్పి యూరకయుండగా, నా కల యను చెలికత్తె దమయన్తి మందహాసముఁ జేయుటనుఁగాంచి తానును మందహాసము చేయుచు నలునిఁగూర్చి చెప్పినది. ॥37॥

శ్లో. భావితేయం త్వయా సాధు నవరాగా ఖలు త్వయి।
చిరన్తనానురాగార్హం వర్తతే నః సఖీః ప్రతి॥ 38

ప. వి. భావితా-ఇయం-త్వయా-సాధు-నవరాగా- ఖలు - త్వయి - చిరన్తనాను రాగార్హం-వర్తతే-నః-సఖీః-ప్రతి-

అర్థము: (హే మహారాజా = ఓ నలమహారాజా!) త్వయా = నీచే, ఇయం = ఈ, సఖీ = చెలికత్తెయగు దమయన్తి, సాధు = చక్కగా, భావితా ఖలు = ఊహింపఁబడినది, (యతః = ఎందువలన) త్వయి = నీయెడ, నవరాగా = నూతనమగు పరిచయమువలన, నూతనమగు ననురాగము గలదై యున్నది. కాన దాని కనుగుణముగా నామె యున్నది. సఖీః = చెలకత్తెలైన, నః ప్రతి తు = మమ్ముల నుద్దేశించియో, చిరన్తనాను రాగార్హం: చిరన్తన = ప్రాచీనమైన, అనురాగ = అనురాగమునకు, అర్హం = తగినట్లుగా, వర్తతే = ఉన్నది.

**సమాసములు :**

నవరాగా: నవః అనురాగః యస్యాస్సా = నవరాగా।
చిరన్తనాను రాగార్హం: చిరన్తనశ్చాసౌ అనురాగశ్చ = చిరన్తనాను రాగః, చిరన్తనానురాగస్య అర్హం = చిరన్తనానురాగార్హమ్।

**భావము :**

కస్మాదస్మాకమ్-(స.20-శ్లో. 27) శ్లోకమునుండి గావించిన ప్రశ్నకు నుత్తరమిట నొసంగబడుచున్నది. ఓ నలమహారాజా! నీవు దమయన్తిని గూర్చి గావించిన యూహ సరియైనది. ఈమె నీయెడ నూతన పరిచయముచే నూతనానురాగము వహించినది. చెలికత్తెలగు మా విషయమునఁ బాతఁబడిన యనురాగమునకుఁ దగినట్లు వర్తించుచున్నది. మాతో బాల్యమునుండియు స్నేహముండుటవలన మాయెడ సఙ్కోచము లేక యామె వర్తించుచున్నది. నీయెడనో నూతన స్నేహముగాన నట్లు సఙ్కోచముతో వ్యవహరించుచున్నది. కాన నామను నిందించుట తగదని యాశయము. ॥38॥

శ్లో. స్మరశాస్త్రవిదా సేయం నవోఢా న స్త్వయా సఖీ।
కథం సమ్భుజ్యతే బాలా కథమస్మాసు భాషతామ్. 39

ప. వి. స్మరశాస్త్ర విదా-సా-ఇయం-నవోఢా-నః-త్వయా-సఖీ-కథం - సమ్భు జ్యతే-బాలా-కథమ్-అస్మాసు-భాషతామ్.

అర్థము: నవోఢా; నవ=క్రొత్తగా, ఊఢా=పెండ్లి గావించుకొనఁబడిన, బాలా=బాలయును, ననగా క్రొత్తగా పెండ్లియాడఁబడుటవలన, లజ్జా సంకోచము గలదియును, అట్లే బాలయగుటవలన నేర్పరితనము లేనిది యును, నవగా కామశాస్త్రమునుఁ దెలియనదియును, సా=నీచే నింద మోపఁబడిన, ఇయం=నీ ఎదుటనున్న, నః=మాయొక్క, సఖీ= చెలికత్తెయగు దమయన్తి, స్మరశాస్త్రవిదా=కామశాస్త్రమునుఁదెలిసిన, త్వయా=నీచే, కథం=ఎట్లు, సమ్భుజ్యతే=చక్కగా భోగింపఁ బడును? ఏవిధముగను సంభోగింపఁబడదు. ఈమెకున్న లజ్జయే యన్నింటికిని ప్రతిబంధకమైనది. కథం=ఎట్లు, అస్మాసు= మా సమీపమునందు, భాషతాం=మాట్లాడును. అనగా రాత్రి మీమధ్య జరిగిన విషయమునెట్లు చెప్పగలదు? బాలయగుటవలన సిగ్గుచే మాకు తన విషయములనుఁ జెప్పదని యర్థము. కావున నీమె యసత్య వాక్కుగాదు. మఱియు మనలను వంచించుటలేదు. మఱియుఁగ్రొత్తగా పెండ్లియాడిన వారికుండెడి లజ్జ యీమెకున్నది. కాన కామశాస్త్రమును నేర్చిన నీవు ఈమెనిట్లు నిందించుట తగదని యర్థము.

**సమాసములు :**

**స్మరశాస్త్రవిదా:** స్మరస్యశాస్త్రం=స్మరశాస్త్రం,స్మరశాస్త్రం వేత్తీతి= స్మరశాస్త్రవిత్, తేన=స్మరశాస్త్రవిదా।
**నవోఢా:** నవం ఊఢా=నవోఢా।

**భావము :**

''అన్వగ్రాహి'' (20-28) యను శ్లోకముచే చేసిన నిందకు, ఉత్తర మీయఁబడు చున్నది- ఈ దమయన్తి నూతనముగా పెండ్లియాడినదిగాన లజ్జను సంకోచమును వహించినది. అట్లే బాలయగుటవలన కామశాస్త్రము తెలియనిది గాన, కామశాస్త్రవేత్తవగు నీచే నెట్లు చక్కగా సంభోగింపబడును? మఱియు రాత్రి జరిగిన విషయములను మాతో నెట్లు చెప్పును? కాన నీమె యసత్యవచన గాదు. మనలను మోసగింపదు. కామశాస్త్రమును నేర్చిన నీవు బాలయగు నీమె యొక్క లజ్జాస్వభావమునుఁదెలిసియు నిట్లు నిందింపఁదగదని యాశయము. 38

**శ్లో. నాఽసత్యవదనం దేవ। త్వాగాయన్తి జగన్తి యమ్।**
**ప్రియా తస్య సరూపా స్యా దన్యథాలాపనా న తే॥ 40**

ప. వి. న- అసత్యవదం- దేవః-త్వా-గాయన్తి-జగన్తి-యం - ప్రియా-తస్య-సరూపా-స్యాత్-అన్యథాలాపనా-న-తే।

అర్థము: హే దేవ = ఓ మహారాజా! జగన్తి = ప్రపంచములు, యం = ఏ, త్వా = నిన్ను న అసత్యవదనం = అసత్యవచనము లేనివానినిగా ననగా సత్యవాదిగా, గాయన్తి = చెప్పుచున్నవి. తస్య = అట్టి సత్యవాదియగు, తే = నీకు, ప్రియా = ప్రియురాలు, సరూపా = అనురూపమై సత్యవాదిని యేయగుచున్నది, అన్యథాలాపనా = అట్లుకాక అసత్యవాదినియే, నైవ = కానేరదు, పక్షాన్తరమున-యం = ఏ, త్వాం = నిన్ను, అసత్యవదనం = అసత్యముఁ జెప్పువానినిగా, నగాయన్తి = చెప్పరా? కాని తప్పక చెప్పెదరు. తస్య = అట్లు అసత్యవాదిగాఁ జెప్పఁబడిన, తే = నీకు, ప్రియా = ప్రియురాలు, సరూపా = అనురూపయైనదేయగును. అతః = ఇందువలన, అన్యథాలాపనా = అసత్యవాదిని, నస్యాత్? = కాదా! అనగా తప్పక యసత్యవాదినియే యగును. ఇట్లు నీవు ఈమెను సంభోగించియు, సంభోగింపలేదని యెట్లు బొంకుచున్నావో, అట్లే యీమెయు, తన్ను నీకు సమర్పింపకపోయినను సమర్పించినట్లు

మాటలాడినది. కాన నిద్దఱు సమానముగా బొంకుచుండుటవలన నీవు దమయన్తిపైఁ జేసిన ధోషారోపణ తగదని భావము. పక్షాన్తరమున- యం=ఏ, త్వా=నిన్ను, నా సత్యవదనం; నాసత్య=అశ్వినీ కుమారులకు వలె, వదనం=ముఖముగల వానినిగా గాయన్తి=చెప్పుచున్నారో, తస్య=అంతటి అందగాడవైన, తే=నీకు, సరూపా=అనురూపమైన సుందరముఖము గలదియే, ప్రియా=ప్రియురాలుగా నుండును. అన్యథాలపనా; అన్యథా=మఱియొక విధమైన అనగా వికృతమైన, లపనా=ముఖముగలది, ప్రియా=ప్రియురాలుగ, న=కానేరదు, యోగ్యమైనది యోగ్యమైనదానితోడనే కలియునుగదా!

## సమాసములు ;

**నాసత్యవదనం :** నసత్యం = అసత్యం, న అసత్యం=నాసత్యం, నాసత్యం వదనం యస్యసః=నాసత్యవదనః, తం=నాసత్యవదనమ్, పక్షాన్తరమున- నా సత్యయోరివ వదనం యస్య సః=నాసత్యవదనం। తం=నాసత్యవదనం।

**అన్యథాలపనా :** అన్యథాలపనం యస్యాస్సా=అన్యథాలపనా।

## భావము ;

ఓ మహారాజా! నిన్నుఁ బ్రపంచము సత్యవాదిగాఁ జెప్పుచున్నది. అట్టి సత్యవాదివైన నీకు పి్రయురాలుగూడ యనురూపయై సత్యవాదిగనేయుండును. అసత్యవాదినిగా నుండదు. పక్షాన్తరమున- నిన్ను అసత్యవాదిగా జనులు చెప్పరా! తప్పక చెప్పఁగలరు. అట్టి యసత్యవాదివైన నీకుఁ బి్రయురాలును ననురూపయై యసత్యవాదినిగనే యుండఁగలదు. అందువలన నామె యసత్యభాషిణిగాదా? అనగాఁ దప్పకకాఁగలదు. కాన నీవు ఎట్లు ఈమె ననుభవించియు ననుభవింపలేదని బొంకుచున్నావో, అట్లే యీమెయు తన్ను నీకు సమర్పింపక పోయినను సమర్పించినట్లు బొంకుచున్నది. అందువలన నుభయులు సమానముగా నసత్యమునుఁ జెప్పుటవలన నామెపై నీవు నేరమును మోపుట యుచితము గాదని భావము॥

పవా_స్త్రమున ఏ నిన్ను అశ్వినీకుమారులయొక్క ముఖమువంటి సుందర ముఖముగల వానినిగాఁ జెప్పుచున్నారో, అట్టి నీకు ననురూపయగు ప్రియురాలును నట్టి సుందరముఖిగనే యుండును; కాని మఱియొకవిధముగా వికృతమైన ముఖము గలదిగానుండదు. యోగ్యమైనది, యోగ్యమైన దాని తోడనే కూడును. మీ యిరువురియొక్క కూడిక తగినదని భావము. ఇట్లు 'అలీకయపలీకవాక్'' (20-28వ) శ్లోకార్థమునకు ఉత్తరమిచ్చినది. ॥40॥

**శ్లో. మనోభూరస్తి చిత్తేఽస్యాః కిన్తుదేవ! త్వమేవ సః।**
**త్వదవస్థితి భూర్యస్మాన్మనః సఖ్యా దివానిశమ్. 41**

ప. వి. మనోభూః - అస్తి - చిత్తే - అస్యాః - కిం - తు - దేవ - త్వం - ఏవ - సః - త్వదవస్థితిభూః - యస్మాత్ - మనః - సఖ్యాః - దివానిశమ్।

అర్థము: దేవ=ఓ రాజా! అస్యాః=ఈ దమయన్తియొక్క, చిత్తే=మనస్సునందు, మనోభూః=మనస్సునందుఁ బుట్టిన మన్మథుడు, అస్తి=ఉన్నాడు, ఇది సత్యము. కిన్తు=కాని, సః=ఆ మన్మథుడు, త్వమేవ=నీవే, యస్మాత్=ఎందువలన, సఖ్యాః=చెలికత్తెయగు దమయన్తియొక్క, మనః=మనస్సు, దివానిశం=రేయింబవలు, త్వదవస్థితిభూః, త్వత్=నీయొక్క, అవస్థితి=ఉనికికి, భూః=స్థానమైనది, మనః భూః (ఆశ్రయః) యస్యయను వ్యుత్పత్తి ననుసరించి నీవే మనోభవుఁడనియు, "మనసి భవతి" అను వ్యుత్పత్తి ననుసరించి నిన్ను కోరుచున్న యీమెయొక్క కామమునకు నీవే విషయమగుట వలన నీవే యా మన్మథుడవనియుఁ దెలియుటచే రెండు విధములలోను నామెకు, మఱియొక పురుషుని సేవింప నుద్దేశమున్నదని సంశయలేశమునకు నవకాశములేదని యర్థము.

వి. ఇచ్చట నలుఁడు కామార్థమునందుఁ బ్రయోగించిన మనసః భూః (ఉత్పత్తిః) "యస్య"యను వ్యుత్పత్తి లభ్యమైన 'మనో భూ' పదమును కల, "మన ఏవ, భూః=వసతి స్థానం యస్య" యను

వ్యుత్పత్తిచే నలునియందుఁ బ్రియోగించుటవలన, శ్లేష వక్రోక్త్య లంకారము.

**సమాసములు :**

**మనోభూః:** మనః భూః యస్యసః = మనోభూః।
పక్షాన్తరమున-మనసి భవతీతి = మనోభూః లేదా మన ఏవ భూః యస్య సః = మనోభూః।

**త్వదవస్థితి భూః:** తవ అవస్థితిః, త్వదవస్థితేః భూః = త్వదవస్థితిభూః।

**భావము :**

"ఆహస్మ" (20-29) యను శ్లోకమునఁ జెప్పబడిన యంశములకు నిట మూడు శ్లోకములలో నుత్తర మొసంగఁబడుచున్నది. ఓరాజా! ఈ దమయన్తి మనోభవుఁడైన స్మరుఁడున్నాడనుట సత్యమే కాని యాస్మరుఁడు నీవే యగు చున్నావు. ఏలయనగా-నీ చెలికత్తె యగు దమయన్తి యొక్క మనస్సు రేయిం బవలును ననగా నెల్లప్పుడును నీకు నివాసస్థలము. మనఃభూః (ఆశ్రయః) అను వ్యుత్పత్తిచే నీవే మన్మథుడవు. "మనసి భవతీతి" వ్యుత్పత్తి ననుసరించినను, నిన్ను వలచిన యామె యొక్క కామమునకు నీవే విషయముగాన నామెకు మఱి యొక పురుషుని సేవింపఁదలంపును శంకించుటకు స్వల్పమైనయవకాశము గూడ లేదు. ॥41॥

**శ్లో. సతస్తేఽథ సఖీచిత్తే ప్రతిచ్ఛాయా న మన్మథః।**
**త్వయాఽస్య సమరూపత్వ మతనోరన్యథా కథమ్॥** 42

ప. వి. సతః-తే-అథ-సఖీచిత్తే-ప్రతిచ్ఛాయా-సః-మన్మథః-త్వయా - అస్య-సమరూపత్వం-అతనోః-అన్యథా-కథమ్-

అర్థము: అథ = లేదా, సః = నీవు చెప్పిన'మనోభూ' పదమునకర్థమైన మన్మథః = కాముఁడు, సఖీచిత్తే, సఖీ = చెలికత్తె యగు దమయన్తి

యొక్క చిత్తే=మనస్సునందు, సతః=నివసించుచున్న, తే= నీయొక్కయే అనగా నలునియొక్కయే, ప్రతిచ్ఛాయా=ప్రతిబింబము అన్యథా=ఇట్లుకానిచో, అతనోః=శరీరములేని, అస్య=ఈ మన్మథునికి, త్వయా=నీతో, సమరూపత్వం=సమానమగు నాకారమునుఁ గల్గి యుండుట, కథం=ఎట్లు (భవితుం=అగుటకు, అర్హతి= తగును) ధర్మిలేనపుడు ధర్మముగూడ నుండదు, స్వచ్ఛమైన యద్ద మందు ప్రతిబింబించిన ముఖమునకు ధర్మియగు ముఖము లేనిచో నెట్లు స్థితి యుండదో, అట్లే అతి స్వచ్ఛమైన నీ చెలికత్తెయిగు దమయన్తి యొక్క మనస్సునందు, నీవు లేనిచో నీప్రతిబింబముగానున్న కామునకు స్థితిలేదు. ఏలయనగా నా కాముఁడు శరీరము లేనివాడు. కాన నీమెకు మఱియొక పురుషుని సేవింపనవసరము లేదని యర్థము.

**సమాసములు :**

**సఖీచిత్తే :** సఖ్యాః చిత్తం=సఖీచిత్తం, తస్మిన్=సఖీచిత్తే।
**సమరూపత్వాత్ :** సమం రూపం యస్య సః=సమరూపః, సమ రూపస్య భావః=సమరూపత్వం, తస్మాత్=సమరూపత్వాత్।
**అతనోః :** అవిద్యమానా, తనుః యస్య సః=అతనుః, తస్య= అతనోః।

**భావము :**

లేదా నీవు చెప్పిన 'మనోభూ' పదమున కర్థమైన కాముఁడు చెలికత్తె యగు దమయన్తి యొక్క చిత్తమునందు నెలకొనిన నీకు ప్రతిబింబమే. అట్లు కానిచో; శరీరములేని యా మన్మథునకు నీవు సమానరూపమునుఁ గల్గియుండుట యెట్లు సంభవించును? ఏలయనగా శరీరములేని వానికిఁ బ్రతిబింబమెట్లువచ్చును? ధర్మియైన బింబము లేనపుడు ధర్మమగు ప్రతిబింబమెట్లు సంభవించును? స్వచ్ఛమైన యద్దమునఁ గనబడుఁ బ్రతిబిమ్బమైన ముఖమునకు వాస్తవికమైన ముఖమనెడి బింబము లేనిచో నెట్లు సంభవము లేదో; అట్లే యతి స్వచ్ఛమగు

నీచెలికత్తె యైన దమయన్తియొక్క మనస్సునందు నీవులేనిచో నీప్రతిబిమ్బమైన కామునకు శరీరము లేనందువలనఁ బ్రత్యేకముగా స్థితియేలేదు. కాన నీదమయన్తి మఱియొక పురుషుని సేవింపనవసరము లేదని యాశయము ॥42॥

శ్లో. కః స్మరః కస్త్వమత్రేతి సందేహే శోభయోభయోః।
త్వయ్యేవార్థితయా సేయం ధత్తే చిత్తేఽథవా యువామ్॥ 43

ప. వి. కః-స్మరః-కః-త్వమ్-అత్ర-ఇతి-సందేహే - శోభయో - ఉభయోః-త్వయి-ఏవ-అర్థితయా-సా-ఇయం-ధత్తే-చిత్తే-అథవా-యువామ్-

అర్థము: అథవా = లేదా, హేదేవ = ఓప్రభూ, ఉభయోః = ఇరువురైననీకును మన్మథునకును, శోభయా = సమానమగు సౌందర్యముండుటచే, అత్ర = మీయిరువురి మధ్య, స్మరః = మన్మథుఁడు, కః = ఎవ్వఁడు? త్వం = నీవు, కః = ఎవ్వఁడవు? ఇతి = అని, సందేహేసతి = సంశయమురాగా, సేయం = ఆ యీ దమయన్తి, త్వయ్యేవ = నీయందే, అర్థితయా = కోరికగల్గి యుండుటచే, చిత్తే = మనస్సునందు, యువాం = నిన్ను, మన్మథుని, ధత్తే = ధరించుచున్నది. నీవును మన్మథుఁడును నొక్కరూపముతోనే యుండుటవలన మీయిద్దఱిలో నీవెవ్వఁడవు? అని సంశయమురాగా మన్మథుని వదలినచో, నిన్నును వదలవలసి వచ్చుననెడి భయముతో నిన్ను వదలకుండుటకై నిన్నభిలషించుచు నీ దమయన్తి మిమ్ముల నిఱువురినిఁ జిత్తమునందుఁ దాల్చుచున్నది. అదెట్లనగా-రెండు రత్నములలో నేది కృత్రిమము, ఏది వాస్తవికము అని సంశయమురాగా వానిలో దేనిని వదలినను, సత్యరత్నమే వదలిపోవునేమో యను భయముతో, రెంటిని దాల్చినట్లు, నీకొఱకే మన్మథుని చిత్తమున ధరించుచున్నది కాని మన్మథునికై మన్మథుని ధరించుటలేదని యర్థము.

**సమాసములు :**

**అర్థితయా :** అర్థయత ఇతి = అర్థీ, అర్థినః భావః = అర్థితా, తయా = అర్థితయా।

**భావము :**

లేదా ఓనలమహారాజా! నీవును, మన్మథుఁడును సమాన సౌందర్యమునుఁ గల్గియుండుటచే మీ యిరువురి మధ్య నెవ్వడు మన్మథుడు? ఎవ్వడునీవు? అని సందేహమురాగా,నీ దమయన్తి, నిన్నుఁ బడయఁగోరిక గల్గినదిగనుకనే తన మనస్సునందు నిన్ను మన్మథుని వహించి యున్నది. ఏలయనగా మీ యిద్దఱిలో నెవ్వడు నలమహారాజో, యెవ్వడు మన్మథుడో, యామెకుఁ దెలియుటలేదు. మీలో వ్యక్తినిర్ణయములేక యెవ్వనిఁ బరిత్యజించినను ప్రమాదమే యగును. ఏలయనగా-వ్యక్తినిర్ణయము లేనందున ముఖ్యమైన వ్యక్తియే యనగా నలమహారాజువైన నీవే విడువబడవచ్చునుగదా! కావున నిన్ను వీడకుండుటకొఱకే యామె మన్మథుని తన చిత్తమున ధరించుచున్నదిగాని మన్మథుని వలచి వానిని జిత్తమున ధరించుటలేదు ॥43॥

**శ్లో. త్వయి న్యస్తస్య చిత్తస్య దురాకర్షత్వ దర్శనాత్।**
**శఙ్కయా పఙ్కజాక్షీత్వం దృగంశేన స్పృశత్యసౌ॥ 44**

ప. వి. త్వయి-న్యస్తస్య-చిత్తస్య-దురాకర్షత్వదర్శనాత్ - శఙ్కయా - పఙ్కజాక్షీ-త్వం-దృగంశేన-స్పృశతి-అసౌ-

అర్థము: పఙ్కజాక్షీ; పఙ్కజ = పద్మములవంటి, అక్షీ = కన్నులుగల్గిన అసౌ = ఈ దమయన్తి, త్వయి = నీయెడ, న్యస్తస్య = ఉంచఁబడిన, చిత్తస్య = మనస్సునకు, దురాకర్షత్వదర్శనాత్, దురాకర్షత్వ = ఆకర్షింప సాధ్యముగాకయుండుట, దర్శనాత్ = కనఁబడుటవలన, శఙ్కయా = భీతిచే, త్వాం = నిన్ను, దృగంశేన, దృక్ = నేత్రముయొక్క, అంశేన = కొలదిభాగముచే ననగా,కడకంటిచే స్పృశతి = తాకుచున్నది. అనగాఁ జూచుచున్నదని యర్థము. సమగ్రదృష్టితో చూచినచో పద్మమువలె సుందరమగు కనుగవకూడ మనస్సువలె వెనుకకు మఱలింప సాధ్యము కాకపోవుటచే, దానివలె నామెయొక్క కన్నులుగూడ నీయెడ లగ్నమగునను సంశయముచే, కర్ణాన్త విశ్రాన్తమగు నామె యొక్క

నేత్రముయొక్క కొలది భాగము నీయొద్దనుండి వెనుకకులాగ సాధ్యము కాకపోయినను "సర్వనాశే సముత్పన్నే అర్థం త్యజతి పణ్డితః" యను న్యాయము ననుసరించి విశేషమైన హాని యుండదని యాలోచించి నిన్నామె నిండుకన్నులతోఁ జూడక, యా కంటియొక్క కొలది భాగము తోడనే చూచుచున్నది. కాన 'పూర్ణయైవ' (20-31) అను శ్లోకములో చెప్పిన ప్రకారము పూర్ణ దృష్టితో నిన్ను గాంచుటలేదనెడి దూషణము సరికాదు.

**సమాసములు :**

దురాకర్షత్వదర్శనాత్ : దుఃఖేన ఆకృష్టుం శక్యం = దురాకర్షం దురాకర్షస్య భావః = దురాకర్షత్వం, దురాకర్షత్వస్య దర్శనం = దురాకర్షత్వదర్శనం, తస్మాత్ = దురాకర్షత్వ దర్శనాత్।

పఙ్కజాక్షీ : పఙ్కజే ఇవ అక్షిణీ యస్యాః సా = పఙ్కజాక్షీ।

దృగంశేన : దృశోః అంశః = దృగంశః, తేన = దృగంశేన।

**భావము ;**

"పూర్ణయైవ ద్విలోచనస్య" (20-31) యను శ్లోకముచే నామె తన్ను పూర్ణదృష్టిచే చూచుట లేదని నలుఁడు గావించిన నిందారోపణకు సమాధాన మిట నీయఁబడుచున్నది- పద్మములవంటి కన్నులు గల్గిన యా దమయన్తియొక్క చిత్తము నీయందే లగ్నమైనది. దానిని కష్టముతోఁగూడ వెనుకకు రప్పించుట యసాధ్యమని భయపడి, నిన్ను రెండు కన్నులతో చూడక కన్నులయొక్క భాగములతో నవగా కడకన్నులతో చూచుచున్నది.అట్లుకాక రెండుకన్నులతోడను నిన్నుఁజూచినచో నవిగూడ నీయందేమనస్సువలె నతికిపోయి,మఱలిరాక పోవచ్చును గదా! కర్ణాన్త విశ్రాన్తములగు నామెయొక్క నేత్రములలో కడకన్నులనెడి కొలదిభాగములు నీ యెడ నతికిపోయినను తక్కిన నేత్రములు తనకు దక్కును. "సర్వనాశే సముత్పన్నే అర్ధం త్యజతి పణ్డితః" అను శాస్త్రమునను నేత్రములు రెండును నీలో లగ్నముగావించి, రెంటిని నీయెడనుండి మఱలిరాకుండఁ జేసి

కొనుట కంటెను, వానిలో నొకభాగము మాత్రము నీలో నతికిపోయినందువలఁ గొప్ప హాని లేదుగదా! కావున నా దమయన్తి నిన్ను నయనైకదేశములగు కటాక్షములతోఁ జూచినది కాని నిన్ను రెండు కన్నులతోఁ జూడరాదనెడి యుద్దేశముతో నట్లు చేయలేదు. కాన నామె నిందార్హురాలు గానేరదు. ॥44॥

శ్లో. విలోకనాత్ ప్రభృత్యస్యా లగ్న ఏవాసి చక్షుషోః।
స్వేనాఽఽలోకయ శఙ్కా చేత్ ప్రత్యయః పరవాచికః 45

వ. వి. విలోకనాత్ - ప్రభృతి - అస్యాః - లగ్నః - ఏవ - అసి - చక్షుషోః - స్వేన - ఆలోకయ - శఙ్కా - చేత్ - ప్రత్యయః - పరవాచికః।

అర్థము. విలోకనాత్ ప్రభృతి = దూత్యకాలమునందు తొలుత చూచినది మొదలు, అస్యాః = ఈ దమయన్తియొక్క, చక్షుషోః = కన్నులయందు, లగ్న ఏవ = అంటికినవాడవుగనే, అసి = ఉన్నావు. శఙ్కా చేత్ = నా మాట యందు సందేహమున్నచో (తదా = అప్పుడు) స్వేన = స్వయముగా, ఆలోకయ = ఆమె కంట లగ్నుఁడవైతివో లేదో పరీక్షించుకొనుము. పరవాచి = ఇతరుల వచనమునందు, కః ప్రత్యయః = ఏమి శ్రద్ధ! శ్రద్ధఁ జూపరాదని యర్థము. ఎదుటనున్న వస్తువుయొక్క ప్రతిబింబము కంటి పాపయందు నేరుగాఁ గనఁబడును. నలుఁడు పై విధముగాఁ జూచినచో తన ప్రతిబిమ్బమామెయొక్క కంటిపాపయందు ప్రతిఫలితమై యుండుటనుఁ జూచి యందు తాను లగ్నమైయుండుటను నేరుగనే చూచునని ఛలముతో స్వయముగా చూడుమను యర్థమున 'స్వేనాలోకయ' యని చెప్పఁబడినది.

సమాసములు :

పరవాచి : పరస్యవాక్ = పరవాక్, తస్యాం = పరవాచి।

భావము :

దిక్పాలకుల యాదేశము ననుసరించి దూత్యమును నడుపునపుడే నీవు దమయన్తి యొక్క కన్నులలోఁబడియే యున్నావు. నీకు నావంటి యొరులమాట

యందు సందేహమున్నచో నీవు నేరుగా నీ కన్నులతో నామె కన్నులను గాంచినచో నామె కంటిపాపయందు నీ ప్రతిబింబమునుఁ జూచి యామె కన్నులయందు నీవు లగ్నమైనది కానిది తెలిసికొనగలవని ఛలముతో 'నాఽఽలోకతే' ఇత్యాది శ్లోకముతోఁ జేసిన నిందకు నుత్తరమీయఁబడినది. ॥45॥

శ్లో. పరిరమ్భేఽనయాఽఽరభ్య కుచకుఙ్కుమ సఙ్క్రమమ్।
త్వయి మే హృదయస్యైవం రాగ ఇత్యుదితైవవాక్॥ 46

ప. వి. పరిరమ్భే - అనయా - ఆరభ్య - కుచకుఙ్కుమ సఙ్క్రమమ్ - త్వయి. మే - హృదయస్య - ఏవం - రాగః - ఇతి - ఉదితా - ఏవ - వాక్.

అర్థము. హే మహారాజ = ఓ నలమహారాజ! అనయా = ఈ చెలికత్తెచే, పరిరమ్భే = గట్టి కౌగలింపు సమయమునందు, కుచకుఙ్కుమ సఙ్క్రమమ్: కుచ = స్తనములపైని, కుఙ్కుమ = కాశ్మీర పుష్పముయొక్క, సఙ్క్రమమ్ = వ్యాప్తిని, ఆరభ్య = ప్రారంభించి, అనగా తన చనుదోయిపైని కుఙ్కుమ పుష్పముయొక్క ఎఱ్ఱఁదనమును నీ హృదయముపై నలదినది మొదలు, త్వయి = నలుఁడవైన నీ విషయమునందు, హృదయస్య = అంతఃకరణమునకు, రాగః = అనురాగము, ఎఱ్ఱదనము, ఏవం = ఇట్లు, అనగా హృదయముపై సఙ్క్రమింపఁజేయబడిన, చనుదోయిపైని కుంకుమపు పూతచే, ఇతి = ఈ, వాక్ = మాట, ఉదితైవ = చెప్పఁబడినదే యైనది. కాన చెలికత్తెల యందే యనురక్తురాలు కాని నాయెడ ననురక్తురాలు కాదనెడి యారోపణ యుక్తము గాదు.

సమాసములు :

కుచకుఙ్కుమ సఙ్క్రమం : కుచయోః కుఙ్కుమం = కుచకుఙ్కుమం, కుచకుఙ్కుమస్య సఙ్క్రమః = కుచకుఙ్కుమ సఙ్క్రమః, తం = కుచకుఙ్కుమ సఙ్క్రమమ్।

భావము :

"రాగం దర్శయతే" (20-33) యను శ్లోకముచేఁజేయఁబడిన యారోపణ కిట నుత్తర మొసఁగఁబడుచున్నది. ఓ నలమహారాజా! ఈ నీ చెలికత్తెను

గట్టిగాఁ గౌగలించుకొనినవుడు, ఆమె చనుదోయిపైని కుఙ్కుమ లేపము నీ హృదయమున కంటికినది మొదలు, నీ విషయమున నామె హృదయము యొక్క యనురాగము (ఎఱ్ఱఁదనము) ఇట్టిదను మాట నీకుఁ జెప్పఁబడినట్లే యగుచున్నది. కావ నీయెడ ననురాగము జూపక చెలికత్తెల యెడ ననురాగము జూపుచున్న నను నింద యుక్తమైనది కాదు. ॥46॥

శ్లో. మనసాఽయం భవన్నామ కామసూక్త జపవ్రతీ ।
అక్షసూత్రం సఖీ కణ్ఠ శ్చుమ్బత్యేకావలిచ్ఛలాత్ ॥ 47

వ. వి. మనసా - అయం - భవన్నామ కామ సూక్త జపవ్రతీ - అక్షసూత్రం- సఖీకణ్ఠః - చుమ్బతి - ఏకావలిచ్ఛలాత్ :

అర్థము: అయం = ఈ, సఖీకణ్ఠః = చెలికత్తెయొక్క కణ్ఠము, అనగా దమయన్తి యొక్క కణ్ఠము. మనసా = మనస్సుచే, భవన్నామ కామ సూక్త జపవ్రతీ; భవత్ = నీయొక్క, నామ = పేరనెడి, కామసూక్త = కామముగల్గుటకై మన్మథునిఁ బ్రతిపాదించెడి ప్రధాన మన్త్రమును, జప = జపించుటయను, వ్రతీ = వ్రతము గల్గినదై (మనస్సుచేతఁజేయు జపమునకు వేయిమడుగులు ఫలము గలదు. లేదా స్త్రీలు భర్త యొక్క పేరునుఁజెప్పరాదు కాన మనస్సు చేత భర్తయొక్క నామమును ధ్యానించుటయను వ్రతమునుగల్గి నాలుకతో దానినుచ్చరించినదై) ఏకావలిచ్ఛలాత్; ఏకావలి = ఒక్కపేట గల ముత్తెపు సరము యొక్క, ఛలాత్ = మిషవలన, అక్షసూత్రం = జపమాలికను, చుమ్బతి = స్పృశించుచున్నది. ఆమె తన చెలికత్తెలనుఁబేరుబెట్టి పిలుచుట యెప్పుడో యొకప్పుడుండును. కాని నిన్ను పేరుపెట్టి పిలువక పోయినను నీనామమునే యామె మనస్సుతో నిరంతరము జపించుచున్నదని యర్థము.

సమాసములు :

భవన్నామ కామ సూక్త జపవ్రతీ : భవతః నామ = భవన్నామ, కామస్య సూక్తం = కామసూక్తం, భవన్నామైవ కామసూక్తం = భవ

న్నామ కామసూక్తం, భవన్నామ కామసూక్తస్య జపః = భవన్నామ కామసూక్త జపః, భవన్నామ కామసూక్త జపఏవ వ్రతమస్య అస్తీతి =, భవన్నామ కామసూక్త జపవ్రతీ .

అక్షసూత్రం : అక్షాణాం సూత్రం = అక్షసూత్రం, తత్ = అక్ష సూత్రమ్ .

సఖీకణ్ఠః: సఖ్యాః కణ్ఠః=సఖీకణ్ఠః .

ఏకావలిచ్ఛలాత్ : ఏకా ఆవలిః యస్య సః = ఏకావలిః, ఏకావలేః ఛలం=ఏకావలిఛలం, తస్మాత్=ఏకావలిచ్ఛలాత్ .

**భావము :**

"కాం నామ మన్త్రియతే"(20-34) యను శ్లోకములో దమయన్తి తన్నుఁ బేరుపెట్టి పిలుచుట లేదను నారోపణ కిట నుత్తర మీయఁబడుచున్నది- ఈ దమ యన్తి యొక్క కణ్ఠనాలము మనస్సుచే నీపేరనెడి కామమన్త్రమును జపించుట యను వ్రతమునుఁ బూని యున్నది, "సాహస్రీ మనసోజపః" యను స్మృతి ననుసరించి నాలుకతోఁజేయు జపము కంటెను మనస్సుతోఁ జేయు జపము వేయి మడుంగులు ఫల మొసంగు చున్నది. లేదా స్త్రీలు తమ భర్తల పేరునుఁ జెప్ప రాదు గాన దమయన్తి యొక్క కణ్ఠము మనస్సు చేతనే నీ నామమన్త్రమును జపించు చున్నదని యర్థము. అట్లు నీయొక్క నామమన్త్రమును జపించుట యను వ్రతమును వహించినదై జపించునామములను లెక్కించుటకై యామె కణ్ఠమున ఒక్కపేట గల ముత్యాల హారమును ధరించు నెపమున, జపమాలికను ధరించియున్నది. కాన నామె చెలికత్తెలనే పేరుపెట్టి పిలుచుచు నిన్నుఁబేరుపెట్టి పిలుచుట లేదను నీయారోపణ యుక్తముగాదు. ఆమె చెలికత్తెల నెప్పుడో యొకప్పుడు పేరుతోఁ బిలుచును నిన్ను మనస్సుతో ధ్యానించుచు నీ పేరును నిరంతరమును జపించుచున్నది. ॥47॥

శ్లో. **అధ్యాసితే వయస్యాయాః భవతా మహతా హృది ।**
**స్తనా వన్తర సమ్మాన్తౌ నిష్కాన్తౌ బ్రూమహే బహిః॥48**

ప. వి. ఆధ్యాసితే - వయస్యాయాః - భవతా - మహతా - హృది - స్తనౌ - అంతః - అసమ్మాన్తౌ - నిష్క్రాన్తౌ - బ్రూమహే - బహిః ।

అర్థము : హే మహారాజ = ఓ నలమహారాజ!, వయస్యాయాః = చెలికత్తె యొక్క, హృది = ఱొమ్మునైన, మహతా = గొప్పదైన యాకారము గల, భవతా = నీ చేత, ఆధ్యాసితే సతి = అధిష్ఠింపఁబడగా అనగా సమగ్రముగా నాక్రమింపఁబడగా, స్తనౌ = ఆమె యొక్క చనుదోయి, అంతః = వక్షఃస్థల మధ్యభాగమున, అసమ్మాన్తౌ = పట్టనివై, బహిః = హృదయము యొక్క పైభాగమునకు నిష్క్రాన్తౌ = వెల్వడినవని, బ్రూమహే = చెప్పుచున్నాము.

సమాసములు :

అసమ్మాన్తౌ : న సమ్మాన్తౌ = అసమ్మాన్తౌ .

భావము :

"అస్యాః పీనస్తన వ్యాప్తే (20-85) యను శ్లోకముతో నామె వలుద చనుదోయితో నింపిన యామె వక్షఃస్థలమున తనకు తావులేదనెడి యారోపణకు నుత్తరమీయఁబడుచున్నది. ఓ మహారాజా! ఆ దమయన్తి యొక్క వక్షఃస్థలపు మధ్యదేశమును, భారముతోడను, బృహదాకృతి తోఁడను గూడిన నీవు, నందును విడువక యాక్రమించి యధిష్ఠించినవు డామె యొక్క చనుదోయి లోననిముడక, వెలుపలికి వచ్చినవని మేము భావించుచున్నాము. లోకమునందు బలవన్తుడొక స్థానము నాక్రమించు కొని నపుడు బలహీనుడు వెలుపలికి వచ్చుట సహజము గదా! కాన వలుద చనుగవచే న్నాక్రమింపఁబడిన నామె వక్షఃస్థలమున నీకు స్థలము లేదను నారోపణ యుక్తము గాదు. ఏల యనగా నామె వక్షఃస్థలము నీవు ఆక్రమించుకొనుటవలన నామె చనుదోయికే యచ్చట తావు లేదని యాశయము. ॥48॥

శ్లో. కుచౌ దోషోజ్ఝితౌ వస్యాః పీడితౌ వ్రణితౌ త్వయా।
కథం దర్శయతామాస్యం బృహన్తావావృతౌ హ్రియా॥ 49.

వ. వి. కుచౌ - దోషోజ్ఝితౌ అస్యాః - పీడితౌ - వ్రణితౌ - త్వయా - కథం-
దర్శయతాం - ఆస్యం - బృహన్తౌ - ఆవృతౌ - హ్రియా.

అర్థము. బృహన్తౌ = మిక్కిలి బలసినవియు, (మహాశయులును) తథా = అట్లె,
దోషోజ్ఝితౌ: దోష = వదులుతనము మున్నగు దోషములచే, ఉజ్ఝితౌ =
విడువఁబడినవియును, ననగా నతికఠినములును, దోషా = రాత్రియందు
ఉజ్ఝితౌ = వస్త్రముచే విడువఁబడినవియును నగు, అస్యాః = ఈ దమ
యన్తి యొక్క కుచౌ = చనుదోయి, పీడితౌ = పీడింపఁబడినవిగను
ననగాఁజేతితో మర్దింపఁబడినవిగను (నిష్కారణముగా గష్టపెట్టబడినవారై)
తథా = అట్లే, వ్రణితౌ = గోళ్ళచే గాయపఱుపఁబడినవియు (కత్తిచే
గాయఱుపఁబడినవారై) హ్రియా (ఇవ) = సిగ్గుచేతనే యనునట్లు,
ఆవృతౌ = గుడ్డతోఁగప్పఁబడినవై (గుడ్డతోఁగప్పఁబడినవారై) కథం =
ఎట్లు, ఆస్యం = ముఖమును ననగా చన్నుల మొనలను (ముఖమును).
దర్శయతాం = చూపగలరు? చూపఁజాలరని యర్థము. గొప్పవారిని
పరులచే నిష్కారణముగా దూషింపఁబడినను, సిగ్గుఁజెందినవారై ముఖ
మునుఁ జూపరని యర్థము.

సమాసములు ;

దోషోజ్ఝితౌ : దోషైరుజ్ఝితౌ = దోషోజ్ఝితౌ

భావము ;

"అధిగత్యే దృగేతస్యాః" (20-36) యను శ్లోకముచె నామె యొక్క
కఠినములగు స్తనములు తనకు విముఖములై యున్నవని చేసిన యారోపణక్కిది
నుత్తరమీయఁబడుచున్నది. ఓరాజా! ఆ దమయన్తియొక్క స్తనములు చాల
పెద్దవి. వదులుగ నుండుట మున్నగు దోషములు లేనివి. ఇట్టి స్తనములను నీవు
చేతితో మర్దించి గోళ్ళతో గాయపఱచితివి. లోకమున నిర్దోషులైన మహాత్ములు,

నిష్కారణముగా నైనను బాధింపఁబడి, కత్తితో గాయపఱుపఁబడినచో, వారు తమ మోమును గుడ్డతోఁ గప్పుకొని, యెట్లు ఇతరులకుఁ జూపఁజాలరో, అట్లే యాస్తనములును గొప్పతనము గల్గి దోషములు లేనివైనను మర్దనాదులచే సిగ్గు పడినవో యనునట్లు తమ చనుమొనలనెడి ముఖమును గుడ్డతోఁ గప్పుకొని యున్నవి. అవి యెట్లు తమ ముఖములను నీకుఁ జూపగలవు? ఏ విధముగనుఁ జూపలేవు. గొప్పవారు నిష్కారణముగ నైనను నొరులచే దూషింపఁబడినచో సిగ్గుచే తమ ముఖములనుఁ జూపరుగదా! కాన నిచ్చట నీవా స్తనముల నా విధముగా బాధపెట్టినట్టి యపరాధివి. అట్టి నీకుఁ దమ ముఖము నా స్తనములు చూపఁజాలకయున్నవని యాశయము. ॥49॥

శ్లో. ఇత్యసౌ కలయా సూక్తైః సిక్తః పీయూషవర్షిభిః
ఈదృగేవేతి పప్రచ్ఛ ప్రియామున్నమితాననామ్॥ 50

ప. వి. ఇతి - అసౌ - కలయా - సూక్తైః - సిక్తః - పీయూషవర్షిభిః - ఈదృక్ - ఏవ - ఇతి - పప్రచ్ఛ - ప్రియామ్ - ఉన్నమితాననామ్।

అర్థము. ఇతి = ఇట్లు, కలయా = ప్రియురాలి చెలికత్తెయగు కలచే, పీయూషవర్షిభిః = అమృతమును వర్షించెడి, సూక్తైః = ప్రియ వచనములతో, సిక్తః = తడుపఁబడిన యనగా సంతోషపఱుచఁబడిన. అసౌ = ఈ నల మహారాజు, ఉన్నమితాననాం; ఉన్నమిత = తన చేతులతోఁ బైకెత్తఁబడిన, ఆననాం = ముఖముగల్గిన. ప్రియాం = ప్రియురాలైన దమయన్తిని, ఈదృగేవ = కలచే చెప్పబడినది యీ విధమే యగునా? అనగా సత్యమేయగునా? ఇతి = అని, పప్రచ్ఛ = అడిగెను.

సమాసములు ;

పీయూషవర్షిభిః : పీయూషం వర్షతీతి = పీయూష వర్షీ, తైః = పీయూషవర్షిభిః।

ఉన్నమితాననాం : ఉన్నమితమాననం యస్యాః సా = ఉన్నమితాననా, తాం = ఉన్నమితాననాం।

**భావము :**

ఇట్లు దమయన్తికిఁ బ్రియసఖియగు 'కల' చెప్పినట్టి యమృతమును వర్షించు ప్రియవచనములచే, సంతోషపెట్టఁబడిన యా నలమహారాజు; లజ్జచే తలవంచిన దమయన్తి యొక్క ముఖమునుఁ బైకెత్తి; కల చెప్పిన మాటలు, సత్యములగునా! యని ప్రశ్నించెను.

శ్లో. బభౌ చ ప్రేయసీ వక్త్రం పత్యురున్నమయన్ కరః।
చిరేణ లబ్ధ సన్ధాన మరవిన్ద మివేన్దునా॥ 5।

ప. వి. బభౌ - చ - ప్రేయసీవక్త్రం - పత్యుః - ఉన్నమయన్ - కరః- చిరేణ - లబ్ధ సన్ధానం - అరవిన్దం - ఇవ -ఇన్దునా.

అర్థము. ప్రేయసీ వక్త్రం; ప్రేయసీ = మిక్కిలి ప్రియురాలగు దమయన్తి యొక్క, వక్త్రం = ముఖమును, ఉన్నమయన్ = పైకెత్తెడి, పత్యుః = భర్తయొక్క, కరః = చేయి, చిరేణ = చాలకాలము తర్వాత, ఇన్దునా = చంద్రునితో లబ్ధసన్ధానం; లబ్ధ = పొందఁబడిన, సన్ధానం = సహజవైరము శమించుటచే స్నేహముగల్గిన; అరవిన్దమివ = పద్మమువలె; బభౌ = ప్రకాశించినది.

వి. పద్మమునకు చంద్రునకును నసంభవమగు వైరశాంతి ప్రయుక్తమగు మైత్రినిఁ జెప్పుటవలన నభూతోపమయని దండి. మిక్కిలి యసంభవమగు సంబంధమునుఁ జెప్పుటవలన నతిశయోక్తి ప్రభేదమని తదితరులు.

**సమాసములు ;**

ప్రేయసీవక్త్రం : అత్యన్తం ప్రియా = ప్రేయసీ, ప్రేయస్యాః వక్త్రం = ప్రేయసీ వక్త్రం. తత్ = ప్రేయసీవక్త్రం।
లబ్ధసన్ధానం : లబ్ధం సన్ధానం యేనతత్ = లబ్ధసన్ధానం।

భావము :

పై విధముగాఁ బ్రియురాలి ముఖమునుఁ బైకెత్తెడి నలుని హస్తము చంద్రునితో శాశ్వత వైరముగల్గి చిరకాలమున కావైరము శమించుటచే మైత్రినిఁ బడసిన పద్మమువలె శోభించినది. పద్మమునకును చంద్రునకును శాశ్వత వైరముగదా! పద్మమువంటి యా నలుని హస్తము, చంద్రుని వంటి యా దమయన్తి మోమునుఁ బైకెత్తునపుడు పద్మము చంద్రునితోఁ మైత్రినిఁ జేసినట్లు కానవచ్చినదని యాశయము. ॥౫౧॥

శ్లో. హ్రీణా చ స్మయమానా చ నమయన్తీ పునర్ముఖమ్।
దమయన్తీ ముదే పత్యు రత్యుచ్చైరభవత్తదా॥ 52

ప. వి. హ్రీణా - చ - స్మయమానా - చ - నమయన్తీ - పునః - ముఖమ్ - దమయన్తీ - ముదే - పత్యుః - అత్యుచ్చైః - అభవత్ - తదా।

అర్థము. తదా = ఆ కాలమునందు, అనగా నలుడు దమయన్తి మోమును పైఁకెత్తు కాలమునందు, హ్రీణా = సిగ్గువడినదియును, స్మయమానా = మందహాసము గావించునదియును నగు, దమయన్తీ = దమయన్తి, పునః = మఱల, ముఖం = మోమును, నమయన్తీ = వంచుచున్నదై, పత్యుః = భర్తయగు నలునకు, అత్యుచ్చైః = మిక్కిలి గొప్పదగు, ముదే = సంతోషమునకై, అభవత్ = కారణమైనది.

సమాసములు ;

అత్యుచ్చైః : అత్యన్తముచ్చైః = అత్యుచ్చైః।

భావము :

నలుడావిధముగా దమయన్తి మోమునుఁ బైకెత్తిన సమయమందు, సిగ్గుఁజెంది, మందహాసము గావించుచున్న యా దమయన్తి మఱల తనముఖమును వాల్చుచు, తన ప్రియునకు మిక్కుటమగు నానందమునకుఁ గారణముగా నేర్పడినది. ॥౫౨॥

శ్లో. భూయోఽపి భూపతి స్తస్యాః సఖీమాహస్మ సస్మితమ్ ।
పరిహాస విలాసాయ స్పృహయాలుః సహప్రియః ॥ 53

ప. వి. భూయః - అపి - భూపతిః - తస్యాః - సఖీమ్ - ఆహస్మ - సస్మితమ్ - పరిహాస విలాసాయ - స్పృహయాలుః - సహప్రియః.

అర్థము: సహప్రియః = ప్రియురాలితో కూడిన, భూపతి = నలమహారాజు, పరిహాస విలాసాయ = నర్మకేలులకై, స్పృహయాలుః = కోరికగల్గిన వాఁడై, భూయోఽపి = మఱలను, తస్యాః = ఆ ప్రియురాలియొక్క, సఖీం = చెలికత్తెయగు కలను, సస్మితం = చిఱునగవుతో, ఆహస్మ = చెప్పెను.

సమాసములు :

సస్మితం : స్మితేనసహితం యథాతథా = సస్మితం.

పరిహాస విలాసాయ : పరిహాసస్య విలాసః = పరిహాస విలాసః తస్మై = పరిహాస విలాసాయ.

సహప్రియః : సహప్రియా యస్య సః = సహప్రియః

భావము :

ప్రియురాలగు దమయన్తితోఁగూడిన నలమహారాజు, ఆమెతో నర్మకేళి సలిపి, వినోదించుటకై యభిలాష పడినవాడై, మఱల, ప్రియురాలి చెలికత్తె యగు కలకు మందహాస పూర్వకముగాఁ జెప్పఁ దొడగెను. ॥౫౩॥

శ్లో. క్షన్తుం మన్తుం దినస్యాస్య వయస్యేయం వ్యవస్యతాత్ ।
నిశీవ నిషిధాత్వర్థం యదా చరతి నాత్ర నః ॥ 54

ప. వి. క్షన్తుం - మన్తుం - దినస్య - అస్య - వయస్యా - ఇయం - వ్యవస్యతాత్ - నిశి - ఇవ - నిసిధాత్వర్థం - యత్ - ఆచరతి - న - అత్ర - నః.

అర్థము: ఇయం = ఈ, వయస్యా = మీ చెలికత్తె, అన్య = జరుగుచున్న, దినస్య = దినముయొక్క, మన్తుం = అపరాధమును, క్షన్తుం = క్షమించుటకు, వ్యవస్యతాత్ = ప్రవర్తించుచుండుఁగాత, యత్ = ఏలయనగా, నిశీవ = రాత్రియందువలె, అత్ర = ఈ దినమందు, నః = మాయొక్క, నిసిధాత్వర్థం = "నిసి చుమ్బనే" యని నిసిధాతువుయొక్క అర్థమైన చుమ్బనమును (లజ్జయా = సిగ్గుచే), నాచరతి = చేయదు. పగటియందు వెలుతురుండుటవలన చేయదని యర్థము. ఆ పగటియొక్క వెలుతురే దాని యొక్క నేరము. ఆ నేరము నీమె క్షమింప నర్హురాలు.

సమాసములు :

నిసిధాత్వర్థం : నిసీతిధాతుః = నిసిధాతుః, నిసిధాతోరర్థః = నిసిధాత్వర్థః, తం = నిసిధాత్వర్థమ్.

భావము :

ఈ మీ చెలికత్తెయగు దమయన్తి రాత్రియందు చుమ్బనముగావించునట్లు పగలునందు వెలుతురుండుటవలన సిగ్గుచే చుమ్బనము గావింపదు. కాన నా పగటియొక్క యపరాధమైన వెలుతురును క్షమించుట యుచితము. ॥54॥

శ్లో. దినేనాస్యా ముఖస్యేన్దుః సఖా యది తిరస్కృతః ।
తత్కృతాః శతపత్త్రిణాం తన్మిత్రాణామపి శ్రియః ॥ 55

ప. వి. దినేన - అస్యాః - ముఖస్య - ఇన్దుః - సఖా - యది - తిరస్కృతః - తత్కృతాః - శతపత్త్రిణాం - తన్మిత్రాణామ్ - అపి - శ్రియః.

అర్థము: దినేన = పగటిచే, అస్యాః = మీ చెలికత్తెయొక్క, వదనస్య = ముఖమునకు, సఖా = మిత్రుడైన, అనగా సమానుఁడైన, ఇన్దుః = చంద్రుఁడు, యది తిరస్కృతః = సూర్యోదయముచే ప్రకాశము లేనివాడుగాఁజేయఁబడినచో, ననగా పగలు తప్పుచేసినదైనచో, తర్హి = అప్పుడు, తన్మిత్రాణామపి = ఆ ముఖమునకు మిత్రములైన, శతపత్త్రిణాం = పెక్కు పద్మములయొక్క, శ్రియః అపి = శోభలుగూడ ననగా వికాసముచే

నేర్పడిన శోభలుగూడ, తత్కృతాః, తత్ = ఆ పగటిచేతనే, కృతాః = చేయబడినవి. పగలు నీమె ముఖమున కొక్క మిత్రమైన చంద్రునకు అపకారము చేసెనన పెక్కు మిత్రములైన కమలములకు నుపకారము గూడ చేసినది. రాత్రియో, యొక చంద్రునిచే యుపకరించినది. కాన పెక్కండ్ర కుపకరించిన పగటియొక్క యొక యపరాథము లెక్కింపఁ దగినదికాదు. కాన పగటియందును చుమ్బనము యుక్తమే యని యర్థము.

నమాసములు :

తన్మిత్రాణామ్ : తస్య మిత్రాణి = తన్మిత్రాణి, తేషాం = తన్మిత్రాణామ్.

భావము :

పగలు, దమయన్తి మోమునకుఁ జెలికాడైన ననగా సమానమైన చంద్రునిఁ దన కాంతిలో ప్రకాశరహితునిఁగాఁ జేయుటవలన నపరాధియైన దనినచో, నా ముఖమునకే మిత్రములైన యనగా సమానములైన, పెక్కు పద్మములకు నుదయశోభనుఁగల్గించి యుపకారిగూడనగుచున్నది. రాత్రియో యొక చంద్రునికే శోభనుఁగల్గించి యుపకరించుచున్నది. పగలు-అనునది ముఖమునకుఁ బెక్కు మిత్రములైన పద్మములకు నుపకరించినది. ఒక చంద్రునికే యుపకరించి నది కాన నీ యొక యపరాథము లెక్కింపఁదగినది కాదని యాశయము. ॥౫౮॥

శ్లో. లజ్జితాని జితాన్యేవ మయి క్రీడితయాఽనయా ।
ప్రత్యావృత్తాని తత్తాని పృచ్ఛ సమ్ప్రతి కంప్రతి ॥ 59

ప. వి. లజ్జితాని - జితాని - ఏవ - మయి - క్రీడితయా - అనయా - ప్రత్యావృత్తాని - తత్ - తాని - పృచ్ఛ - సమ్ప్రతి - కం - ప్రతి.

అర్థము: క్రీడితయా = రాత్రియందు సంభోగము గావించిన, అనయా = మీ చెలికత్తెయగు దమయన్తిచే, మయి = నా విషయమున, లేదా నా సమీప

మునందు లేదా; మయి = నా వక్షఃస్థలమునందుండి లేచి, క్రీడితయా = విపరీత సంభోగ క్రీడగల్గిన, అనయా = ఈ దమయన్తిచే, లజ్జితాని = సిగ్గులు, జితాన్యేవ = పరిత్యజింపఁబడినవే, స్మ్రత్విపునః = ఇప్పుడో, కం ప్రతి = ఎవని నుద్దేశించి, తాని = ఆ సిగ్గులు, ప్రత్యావృత్తాని = తిరిగి వచ్చినవి, తత్ = అట్లు తిరిగివచ్చుటకు కారణమును, పృచ్ఛ = అడుగుము. నా విషయమున ముందే సిగ్గును వదలినందు వలన, నేను ఈమె యొక్క సిగ్గునకు నిమిత్తము గానేరను. చెలికత్తెలైన మీ సమీపము నందే, యీమెకు సిగ్గుగల్గినందువలన, మీరే యీమెయొక్క సిగ్గునకు కారణ భూతులగుచున్నారు.

భావము :

లజ్జవలన నీ దమయన్తి వగలు చుమ్బనము చేయుట లేదనుట తగదు. ఏలయనగా- స్వయముగనే సంభోగమునకు దిగిన యీ దమయన్తికి నా విషయము నందుగాని, నా సమీపము నందుగాని సిగ్గులేదు. లేదా నా వక్షఃస్థలము నందుండి విపరీత సంభోగము గావించిన యీమెకు, సిగ్గెప్పుడో తొలగి పోయినది. కాన నెవరినిఁజూచి యామె సిగ్గుపడుచున్నదో తెలిసికొనుము. చెలికత్తెలైన మీ యందఱి సమీపమున సిగ్గుపడుటచే మీరే ఈమె సిగ్గునకు కారణభూతులని భావింతును. ॥56॥

శ్లో, విశి దష్టాధరాయాఽపి సైషా మహ్యాం న రుష్యతి ।
క్వ ఫలం దశతే బిమ్బిలతా కీరాయ కుప్యతి ॥ 57

ప. వి. నిశి - దష్టాధరాయ - అపి - సా - ఏషా - మహ్యాం - న - రుష్యతి - క్వ - ఫలం - దశతే - బిమ్బిలతా - కీరాయ - కుప్యతి.

అర్థము: సా = ఆ, ఏషా = ఈ దమయన్తి, నిశి = రాత్రియందు, దష్టాధరాయ; దష్ట = కొఱకఁబడిన, అధరాయ = పెదవిగల్గిన, మహ్యాం = నాకై, న రుష్యతి = రోషపడుట లేదు. తథాహి = అది యుక్తమే, బిమ్బిలతా = దొండతీగె, ఫలం = తనపండును, దశతే = కొఱకుచున్న,

కీరాయ=చిలుకకై, క్వ=ఎక్కడ, కుప్యతి=కోపించును? ఎప్పటికిని కోపింపదు.

వి. దష్టాధరుఁడగు నలునిఁజూచి దమయన్తి కోపింపదు అనెడి వాక్యార్థమునకును తన పండును కొఱుకుచున్న చిలుకనుఁజూచి దొండతీగె కోపింపదనెడి వాక్యార్థమునకును బింబ ప్రతిబింబ భావము చెప్పుటవలన దృష్టాన్తాలఙ్కారము-కొందఱు ఇచ్చట ప్రతివస్తూపమయని చెప్పుదురు.

సమాసములు :

దష్టాధరాయ : దష్టః అధరః యేన సః=దష్టాధరః, తస్మై=దష్టాధరాయ.

బిమ్బలతా : బిమ్బీతి లతా=బిమ్బలతా.

భావము :

ఇది మొదలు నాలుగు శ్లోకములతో, నధరదంశనము మున్నగు తన తప్పులనుఁగడిగి వైచుకొనుచున్నాడు - ఆ యీ దమయన్తి, రాత్రి యధరదంశనము గావించిన నాకై కోపింపదు. ఇది యుక్తమే - ఏల యనగా దొండతీగె తన పండును కొఱుకు చున్న చిలుకకై కోపించదు గదా ॥57॥

శ్లో. శృణీపదసుచిహ్నా శ్రీశ్చోరితా కుమ్భికుమ్భయోః ।
పశ్యైతస్యాః కుచాభ్యాం తన్నృపస్తాః పీడయామి నః ॥ 58

ప. వి. శృణీపదసుచిహ్నా - శ్రీః - చోరితా - కుమ్భికుమ్భయోః - పశ్య - ఏతస్యాః - కుచాభ్యాం - తత్ - నృపః - తాః - పీడయామి - న-

అర్థము : ఏతస్యాః = ఈ దమయన్తి యొక్క, కుచాభ్యాం = స్తనములచే, కుమ్భికుమ్భయోః, కుమ్భి = ఏనుగుయొక్క, కుమ్భయోః = గణ్డస్థలముల యందలి, శృణీపదసుచిహ్నా; శృణీ = అంకుశము యొక్క, పద = గాయపు మచ్చలనెడి, సుచిహ్నా = మంచి గుఱ్ఱులు గల్గిన,

శ్రీః = శోభ (సంపద) చోరితా = అపహరింపఁబడినది. పశ్య = చూడుము (అంకుశము వలని గాయవు మచ్చలవలె నఖక్షతముల వలని మచ్చలు కాన నగును) తత్ = అందువలన ననగా అట్లు దొంగతనమనెడి యపరాధము వలన, నృపః = (దొంగతనమునకుఁదగిన శిక్ష విధించు) రాజునైన నేను, తౌ = ఆ, కుచౌ = స్తనములను, న పీడయామి = మర్దింప కుండెదనా యేమి? తప్పక మర్దింతును. దుష్ట శిక్షణాధికారము రాజులకే గదా!

సమాసములు :

శృణీపదసుచిహ్నౌ : శృణ్యాః పదాని = శృణీపదాని, శోభనాని చతాని చిహ్నానిచ = సుచిహ్నాని; శృణీ పదాన్యేవ సుచిహ్నాని యస్యాస్తౌ = శృణీపదసుచిహ్నౌ ।

కుభ్భి కుమ్భయోః : కుమ్భినః కుమ్భౌ, తయోః = కుమ్భికుమ్భయోః।

భావము :

"కుచౌ దోషోజ్ఝితౌ" (20-49) అను శ్లోకముచే నిరపరాధములగు దమయన్తి యొక్క స్తనములను నీవు మర్దించి గోరులతో గాయపఱచితివనెడి యారోపణ కిఁట సమాధాన మీయఁబడినది. ఆ దమయన్తి యొక్క స్తనములను మర్దించి గాయపఱచుట యుచితమే. ఏల యనగా నవి ఏనుగుల కుమ్భ స్థలముల యందలి యంకుశపు గాయముల యొక్క మచ్చలనెడి రమణీయములగు చిహ్నములతోఁ గూడిన శోభను (సంపదను) అపహరించినవి. ఇట్లు నపహరించుట వలన నవి యపరాధముఁ గావించినవి. ఆ యపరాధమునకు రాజునైన నేను వానిని మర్దించుటచే శిక్షను విధింపవలదా? తప్పక శిక్షను విధింప వలయును. కాన నిర్దోషములైన స్తనములను నేను మర్దించి గాయపఱచితి ననుట యుచితము గాదు. ॥58॥

శ్లో. అధరామృత పానేన మమాऽస్య మపరాధ్యతు ।
మూర్ధ్నా కిమపరాద్ధం యః పదౌ నాప్నోతి చుమ్బితుమ్॥ 59

ప. వి. అధరామృత పానేన - మయా - ఆస్యమ్ - అపరాధ్యతు - మూర్ధ్నా-
కిమ్ - అపరాద్ధం - యః - పాదౌ - న - ఆప్నోతి - చుమ్బితుం.

అర్థము : మమ = నాయొక్క, ఆస్యం = ముఖము, అధరామృత = పెదవి యందలి అమృతమును, పానేన = త్రాగుటచే, అపరాధ్యతు = ఇష్టము కాని పనినిఁజేయుటవలన నేరము చేసినది కానిమ్ము, కావుననే నేరము గావించిన దగుట చేత ఈ ముఖమునకామె శిక్షను విధింప వలయును. కాని, మూర్ధ్నా = నాతలచే, కిమ్ = ఏమి, అపరాద్ధం = నేరము చేయఁ బడినది. యః = ఏ తల, పాదౌ = ఈమె యొక్క పాదములను, చుమ్బితుం = స్పృశించుటకు, నాఽప్నోతి = అవకాశమునుఁ బొందుట లేదు. (తత్ = దానికి కారణము, పృచ్ఛ = అడుగుము)

సమాసములు :

అధరామృతపానేన : అధరస్య అమృతం = అధరామృతం, అధరామృతస్య పానం = అధరామృతపానం, తేన = అధరామృతపానేన।

భావము :

ఓకళా! నా నోరు, ఆ దమయన్తియొక్క పెదవియందలి యమృతమునుఁ ద్రాగుటచే, నేరముచేసినదే కానిమ్ము. కాని, నాతల యేమి నేరము గావించినది. ఎందువలననగా, నది యామె పాదములనుఁ దాకుట కవకాశమునుఁ బొందుటలేదు.

శ్లో. అపరాద్ధం భవద్వాణీ శ్రావిణా పృచ్ఛ కిం మయా।
వీణాఽఽహ పరుషం యన్మాం కలకణ్ఠీ చ నిష్ఠురమ్॥ 60

ప. వి. అపరాద్ధం-భవద్వాణీశ్రావిణా-పృచ్ఛ-కిం-మయా-వీణా-ఆహ-పరుషం-యత్-మాం-కలకణ్ఠీ-చ-నిష్ఠురమ్-

అర్థము: యత్ = ఎందువలన, వీణా = వీణయనెడి వాద్యము, మాం = నలుడనైన నన్ను, పరుషం = కఠినముగను, అప్రియమునునగు వాక్యమును, ఆహ = పలుకుచున్నదో, కలకణ్ఠీ చ = కోయిలయు, మాం = నన్ను,

నిష్ఠురం = కఠినముగా (తిరస్కారముతో) ఆహ = పలుకుచున్నదో, తత్ = అందువలన (హే కళే = ఓకళా!) పృచ్ఛ = నీవు నీ చెలికత్తెయగు దమయన్తి నడుగుము. భవద్వాణీశ్రావిణా, భవత్ = దమయన్తివైన నీ యొక్క, వాణీ = వాక్యమును, శ్రావిణా = వినుచున్న, మయా = నలుడనైన నాచే, కిమ్ = ఏమి, అపరాద్ధం = నేరము గావింపబడినది? ఒక్క నేరముఁగూడఁ జేయఁబడలేదని యర్థము. లోకమున కఠినములును, తిరస్కారముతోఁ గూడినవియునగు మాటలను విన్న పిదప దానివలని విసుగునుఁబోగొట్టు కొనుటకై తియ్యని మాటలను వినఁగోరికయేర్పడుట సహజము. ఇప్పుడు వీణావాద్యము యొక్కయు, కోకిలయొక్కయు వచనములు చాల పరుషములు తిరస్కారిస్వభావములు గలవి. వానిని వినిన నాకు విసుగేర్పడినది. దానినిఁ దొలగించు కొనుటకై నీ చెలికత్తెయగు దమయన్తి యొక్క మధురాలాపములను వినఁగోరుచున్న నేను, ఆమెచే నను గ్రహింపబడఁగోరితినని యర్థము.

**సమాసములు :**

భవద్వాణీశ్రావిణా : భవత్యాః వాణీ = భవద్వాణి, భవద్వాణీం శృణోతీతి భవద్వాణీశ్రావీ, తేన = భవద్వాణీ శ్రావిణా।

**భావము :**

వీణ మ్రోగుచున్నను, కోయిల కూయుచున్నను, వాని శబ్దములు నాకు కర్ణకఠోరములై యున్నవి. లేదా-వీణయు, కోయిలయు నన్నెందులకుఁ గఠినముగాను తిరస్కారయుక్తముగను మాటాడుచున్నవి? కావున నీవు చెలికత్తెను ఈ విషయమును గూర్చి అడుగుము. దమయన్తివైన నీ మాటలను వినుచున్న నేను తప్పేమి గావించితిని? వాస్తవములో నేనేమియు తప్పు చేయలేదు. ॥60॥

**శ్లో. నేయ మాలిజనే స్వాస్య త్వయి విశ్వాస్య భాషతామ్।**
**మమతాఽనుమతాఽస్మాసు పునః ప్రస్మర్యతే కుతః॥ 61**

ప. వి. సా - ఇయం - ఆలిజనే - స్వస్య - త్వయి - విశ్వస్య - భాషతాం- మమతా - అనుమతా - అస్మాసు - పునః - ప్రస్మర్యతే - కుతః.

అర్థము: హే కళే = ఓ కళా! సా = అట్టి, ఇయం = ఈ దమయన్తి, స్వాస్య = తనయొక్క, ఆలిజనే = సఖీజనమైన, త్వయి = నీ యందు, విశ్వాస్య = నమ్మకముంచి, భాషతాం = మాట్లాడునుఁగాత, నిన్ను, ఆమె నమ్మి

తప్పక యీ విషయమునుఁ జెప్పునుగాత. (అదేమనగా) అస్మాసు = మా విషయమునందు, అనుమతా = అంగీకరింపఁబడిన, మమతా = మమకారము, అనగా ఆత్మీయభావము, (రాత్రియందు తన కనుకూల విషయము నాచరించుటవలన) కుతః = ఏల, పునః = మఱలనిప్పుడు ప్రిస్మర్యతే = మఱువఁ బడుచున్నది. రాత్రియంత ఆత్మీయభావముతో మాట్లాడి పగలు మీయెదుట నావంక చూపునుఁ గూడఁ బ్రిసరింపఁ జేయక నన్నెట్లిమె మఱచినదో యడుగుమని యర్థము. నాయెడ నాత్మీయ భావమునుఁ జూపనిచో నేనెట్లు జీవింపఁగలనని భావము.

**సమాసము :**

**ఆలిజనే :** ఆలిరేవజనః = ఆలిజనః, తస్మిన్ = ఆలిజనే।

**భావము :**

ఈ దమయన్తి తన చెలికత్తెయైన నీ యెడ నమ్మకముంచి యీ విషయమునుఁ దప్పక చెప్పునుగాత. అదేమనగా - రాత్రి తన కనుకూలభావమునుఁ జూపుటవలన నామె నాయెడ నెంతయో యాత్మీయభావమును నెరపినది. కాని పగటిపూట మీయెదుట నన్నుఁ గన్నెత్తిఁగూడ జూడక దానినెట్లు మఱచినదో? యడుగుము. ॥61॥

**శ్లో. అథోపవదనే భైమ్యాః స్వకర్ణోపనయచ్ఛలాత్।**
**సన్నిధాప్య శ్రుతౌ తస్యా నిజాస్యం సా జగాద తామ్ ॥ 62**

ప. వి. అథ - ఉపవదనే - భైమ్యాః - స్వకర్ణోపనయచ్ఛలాత్ - సన్నిధాప్య- శ్రుతౌ - తస్యాః - నిజాస్యం - సా - జగాద - తామ్-

అర్థము: అథ = రాజవచనమును వినినపిదప, సా = ఆ కల, భైమ్యాః = దమయన్తియొక్క, ఉపవదనే = ముఖమునకు సమీపమున, స్వకర్ణోప నయచ్ఛలాత్, స్వ = తనయొక్క, కర్ణ = చెవిని, ఉపనయ = సమీపమునకుఁ గొనిపోవుట యనెడి, ఛలాత్ = నెపమువలన, తస్యాః = ఆ దమయన్తియొక్క, శ్రుతౌ = చెవియందు, నిజాస్యం = తన

మోమును, సన్నిధాప్య = దగ్గరకుఁజేర్చి, తాం = ఆ దమయన్తినిఁ గూర్చి, జగాద = పలికెను.

**భావము :**

నలమహారాజా విధముగ చెప్పినపిదప చెలికత్తెయగు కళ, దమయన్తి ముఖమునకు సమీపమున తన చెవినిఁజేర్చు నెపముతో, నామెయొక్క చెవి యందు, తన ముఖమునుఁజేర్చి యామెతోఁబలికినది. ॥62॥

**శ్లో. అహో! మయిరహోవృత్తం ధూర్తే! కిమపినాభ్యధాః ।**
**ఆస్స్వసత్యమిమం తత్తే భూపమేవాభిధాపయే ॥ ౬౩**

ప. వి. అహో - మయి - రహోవృత్తం - ధూర్తే - కిమ్ - అపి - న - అభ్యధాః - ఆస్స్వ - సత్యం - ఇమం - తత్ - తే - భూపం - ఏవ - అభిధాపయే -

అర్థము: హే ధూర్తే = ఓ తుంటరిదానా! లేదా ఓసి మోసగత్తా? మయి = మా యెదుట, రహోవృత్తం = రహస్య చేష్టితములగు చుమ్బనాలిఙ్గనాదిక మును, కిమపి = కొంచెమైనను, నాఽభ్యధాః = చెప్పకయున్నావు, అహో = ఇది ఆశ్చర్యకరము కానిమ్ము, ఆస్స్వ = ఉండుము, ఇమం = ఈ, భూపమేవ = ఈ భూపాలుడైన నలునే, తే = నీయొక్క, తత్ = ఆ, రాత్రి చేష్టితమును, సత్యం = ఉన్నదున్నట్లుగా, అభి ధాపయే = చెప్పించెదను. అని చెలికత్తె దమయన్తి ననుచున్నది.

**సమాసములు :**

రహోవృత్తం : రహసివృత్తం = రహోవృత్తం, తత్ = రహో వృత్తమ్।

**భావము :**

మోసగత్తెవైన యో దమయన్తీ! నీవు చెలికత్తెలమైన మాయొద్ద, రాత్రి నీ ప్రియునితో జరుపుకొనిన, చుమ్బనాలిఙ్గనాదిరూపమైన, విషయము నొక్క

దానిని చెప్పకయున్నావు. ఇది చాల యాశ్చర్యకరము. కానిమ్ము. రాత్రి జరిగిన విషయమునంతటిని, జరిగినదానిని జరిగినట్టుగా నలమహారాజు చేతనే చెప్పింపఁగలను. ॥౬౩॥

శ్లో. **స్మరశాస్త్ర మధీయానా శిక్షితాఽసిమయైవయమ్।**
**అగోపి సోఽపి కృత్వా కిం దామ్పత్యవ్యత్యయ స్త్వయా॥ ౬౪**

ప. వి. స్మరశాస్త్రమ్ - అధీయానా - శిక్షితా - అసి - మయా - ఏవ-యం-
అగోపి - స - అపి - కృత్వా - కిం - దామ్పత్యవ్యత్యయః-త్వయా-

అర్థము: స్మరశాస్త్రం = వాత్స్యాయన మహర్షి రచియించిన కామశాస్త్రమును, అధీయానా = చదువుచు, అనగా నా యొద్ద నభ్యసించుచు (త్వం = నీవు) యం = ఏ దాంపత్యములోని విపరీతస్థితిని, మయైవ = నా చేతనే, శిక్షితా = నేర్పఁబడిన దానవుగా, అసి = అగుచున్నావో, త్వయా = నీచే, సః = నాచే నుపదేశింపఁబడిన, దామ్పత్యవ్యత్యయః, దామ్పత్య = స్వాభావికమగు దాంపత్య వ్యవహారమునకు, వ్యత్యయః = వైపరీత్యము, అనగా విపరీత సంభోగము అనగా పురుషాయితము, కృత్వాఽపి = చేయఁబడియు, కిం = ఏల, అగోపి = దాచఁబడినది. నీకు నుపదేశించిన నాకే నీవిట్లు దాచఁగోరినపుడు నీకు సాధ్యము గాని దేదియును లేదని యర్థము. "లజ్జితాని జితాన్యేవ" ఇత్యాదిగా నలుడు చెప్పిన మాట ననుసరించియే చెలికత్తె చెప్పినదని భావింపవలయును. మిక్కిలి గడుసుతనము నవలంబించి నేను నేర్పిన విపరీత సంభోగమునుఁ గావించియు నా యెదుటనే గావింపలేదని చెప్పుటనుఁ బట్టి నీవు చాల నేర్పరివిగా నున్నావని యర్థము.

**సమాసములు :**

**స్మరశాస్త్రమ్ :** స్మరస్యశాస్త్రం = స్మరశాస్త్రం, తత = స్మరశాస్త్రమ్।
**దామ్పత్య వ్యత్యయః :** జాయాచ పతిశ్చ = దమ్పతీ, దమ్పత్యోః

భావః = దామ్పత్యం, దామ్పత్యస్య వ్యత్యయః = దామ్పత్య వ్యత్యయః।

**భావము :**

ఓ దమయన్తీ! నీవు నాయొద్ద వాత్స్యాయనుని కామశాస్త్రము నభ్యసించుచు నా చేతనే, విపరీత సురతమనెడి విషయమును నేర్పఁబడితివి. అట్టి విపరీత సురతమునుఁ గావించియు నీవు దానినేల నా సమీపమునందే దాచితివి? ఆ విద్యను నేర్పిన నాకే నీవు విషయములను దాచఁగోరినపుడు నీవిక నే పనినిఁ జేయఁజాలవు. ॥64॥

**శ్లో. మౌనిన్యామేవ సా తస్యాం తదుక్తీరివ శృణ్వతీ।**
**వాదం వాదం ముహుశ్చక్రే హుం హు మిత్యన్తరాన్తరా॥ 65**

ప. చ్ఛే. మౌనిన్యాం - ఏవ - సా - తస్యాం - తదుక్తీః - ఇవ - శృణ్వతీ - వాదం వాదం-ముహుః - చక్రే - హుం - హుం - ఇతి - అన్తరా - అన్తరా -

అర్థము: సా = ఆ కల, తస్యాం = ఆ దమయన్తి, మౌనిన్యామేవ = ఊరక యుండగనే, యనగా నేమియుఁజెప్పక యుండగనే, తదుక్తీః, తత్ = ఆ దమయన్తియొక్క, ఉక్తీః = మాటలను, శృణ్వతీవ = వినుచున్నదో యనునట్లు, అన్తరాన్తరా = మధ్యమధ్య, వాదం వాదం = ప్రత్యుత్తరమిచ్చునట్లు, ముహుః = పలుమారులు, హుం హుం ఇతి = అంగీకార సూచకమగు శబ్దమును, చక్రే = చేసినది. పలుమారులు "హుంహుం" అని శబ్దము చేయుటచే, ననగా ఊః గొట్టుటచే నామె యొక్క మాటకు నంగీకారమునుఁ జేసినది. ఇందుచే నీమె చాల పరిహాస ప్రియురాలని సూచితము.

**వమానములు :**

మౌనిన్యాం : మునేః కర్మ = మౌనం, మౌనం అస్యాః అస్తీతి = మౌనినీ, తస్యాం = మౌనిన్యాం।

**భావము :**

ఆ కళ, యా దమయన్తి యేమియు నుత్తరమీయక మౌనము వహించి యుండగా, ఆ దమయన్తి తనతో మాట్లాడుచున్నట్లు నామెయొక్క మాటలను వినుచున్నట్లభినయించుచు, మధ్యమధ్య నామె మాటలకు ప్రత్యుత్తర మిచ్చునట్లు పలుమాఱు "హుంహుం" అని ఆమె మాటల కంగీకారమును గావించునట్లు వ్యవహరించినది. దీనిచే నా కళయొక్క పరిహాస ప్రియత్వము సూచితము॥64

శ్లో. **అథాసావభిసృత్యాస్యా రతిప్రాగల్భ్య శఙ్కినీ।**
**సఖ్యా లీలామ్బుజాఘాత మనుభూయాలపన్నృపమ్॥** 65

ప. వి. అథ-అసౌ-అభిసృత్య-అస్యాః-రతి ప్రాగల్భ్యశఙ్కినీ - సఖ్యాః - లీలామ్బుజా ఘాతమ్-అనుభూయ-ఆలపత్-నృపమ్-

అర్థము: అథ=చెప్పఁబడినవిధముగాకళ, భంగులనుఁజూపిన పిదప, అస్యాః= ఈ దమయన్తి యొక్క, రతి ప్రాగల్భ్య శఙ్కినీ, రతి=సురతమందలి, ప్రాగల్భ్య=నేర్పును, శఙ్కినీ=సందేహించుచున్న, అసౌ=కళ, అభిసృత్య=దమయన్తి యొద్దకుఁబోయి, సఖ్యాః=చెలికత్తెయైన దమయన్తియొక్క, లీలామ్బుజాఘాతం, లీలాంబుజా=హస్తమందలి విలాస పద్మములయొక్క, ఆఘాతం=దెబ్బను, అనుభూయ=అనుభవించి, నృపం=రాజును, ఆలపత్=పలికినది.

**సమాసములు :**

రతిప్రాగల్భ్య శఙ్కినీ : రతౌ ప్రాగల్భ్యం = రతిప్రాగల్భ్యం, రతి ప్రాగల్భ్యం శఙ్కత ఇతి=రతిప్రాగల్భ్య శఙ్కినీ।
**లీలామ్బుజా ఘాతం :** లీలార్థమమ్బుజాని=లీలామ్బుజాని, లీలామ్బుజానాం ఆఘాతః=లీలామ్బుజాఘాతః, తం=లీలామ్బుజాఘాతమ్।

**భావము :**

పై విధముగా చెప్పఁబడిన భంగులను కళ చేసిన పిదప, సురతక్రీడ

యందు దమయన్తి నేర్పరి యైనదని వివేచించుచు దమయన్తి కడకు వచ్చి యామె వలన లీలాకమలముల దెబ్బలను గ్రహించి రాజునుఁ గూర్చి పలికినది॥ 66

**శ్లో. దృష్టం! దృష్టం! మహారాజ! త్వదర్థాభ్యర్థనా క్రుధా।**
**యత్తాడయతి మామేవం యద్వా తర్జయతి భ్రువా॥ 67**

ప. వి. దృష్టం-దృష్టం-మహారాజ-త్వదర్థాభ్యర్థనా క్రుధా - యత్ - తాడయతి-మాం-ఏవం-యత్-వా-తర్జయతి-భ్రువా.

అర్థము: హే మహారాజ! = ఓ మహారాజా! దృష్టం! దృష్టం! = చూడఁబడినది, చూడఁబడినది, అదేదనగా-త్వదర్థాభ్యర్థనా క్రుధా, త్వదర్థ = నీకొఱకైన అభ్యర్థనా = ప్రార్థనమువలని. క్రుధా = కోపముచే, యత్ = ఎందువలన, మాం = నన్ను, ఏవం = ఈ ప్రకారముగా, తాడయతి = కొట్టుచున్నదో యద్వా = ఎందువలన, భ్రువా = కనుబొమ్మచే, తర్జయతి = బెదిరించు చున్నదో, తత్ = ఆరెండును, దృష్టం ఖలు = చూడఁబడినదిగదా, ఇది యంతయు తానురహస్య వాక్యమును వినుటవలన నేర్పడినదని యర్థము.

**సమాసములు :**

**త్వదర్థాభ్యర్థనా క్రుధా :** తుభ్యం = త్వదర్థం, త్వదర్థమభ్యర్థనా = త్వదర్థాభ్యర్థనా, త్వదర్థాభ్యర్థనాయాం క్రుత్ = త్వదర్థాభ్యర్థనా క్రుత్, తయా = త్వదర్థాభ్యర్థనా క్రుధా!

**భావము :**

ఓమహారాజా! నీయభిలాషను దీర్చుటకైన నా ప్రార్థనపైని కోపముతో, నన్నెట్లు కనుబొమ్మలను విఱచి చూచుచున్నదో యారెంటిని నీవు చూచితివా?॥

**శ్లో. వదత్యచిహ్నా చిహ్నేన త్వయా కేనైష నైషధః।**
**శజ్కే శక్రః స్వయం కృత్వా మాయామాయాతవానయమ్॥ 68**

ప. వి. వదతి-అచిహ్నా-చిహ్నేన-త్వయా-కేన-ఏషః-నైషధః-శఙ్కే-శక్రః-స్వయం-కృత్వా-మాయామ్-ఆయాతవాన్-అయమ్-

అర్థము: హేరాజన్ = ఓరాజా! (భైమీ = దమయన్తి, మాం = నన్ను, వదతి = చెప్పుచున్నది) ఏమనగా-హేకలే = ఓకలా! త్వయా = నీచే, ఏషః = ఈ జనము, కేనచిహ్నేన = ఏగుఱ్ఱుచే, నైషధః = నలుఁడు (ఇతి = అని) అచిహ్నా = గుర్తింపఁబడెను, శఙ్కే = ఇట్లు నేను తలంతును-ఎట్లనగా-అయం = ఇతడు, స్వయం = సాక్షాత్తుగా వచ్చిన, శక్రః = ఇంద్రుడే మాయాం = మాయను, అనగా మాయతో నలవేషము, కృత్వా = చేసి, ఆయాతవాన్ = వచ్చెను.

**సమాసములు :**

నైషధః : నిషధానాం రాజా = నైషధః।

**భావము :**

ఓ రాజా! నీతోటి రతికై నేను యాచింపగా నీ దమయన్తి నాకుఁజెప్పుచున్నది. ఏమనగా - ఓకళా! ఏగుఱ్ఱుచే నలుఁడు నీచే తెలిసికొనబడెను? నేనను కొనెదను-ఇతడు మాయచే నలుని వేషమునుఁబూని సాక్షాత్తుగా వచ్చిన యింద్రుడే, కాన నీవీ పరపురుషునితో రమించుటకు నన్నేలకోరెదవు॥ 68

**శ్లో. స్వర్ణదీస్వర్ణ పద్మిన్యాః పద్మదానం నిదానతామ్।**
**నయతీయం త్వదిన్ద్రిత్వే దివశ్చాగమనం చ తే॥ 69**

ప. వి. స్వర్ణదీస్వర్ణ పద్మిన్యాః-పద్మదానం-నిదానతాం-నయతి-ఇయం-త్వత్-ఇన్ద్రిత్వే-దివః-చ-ఆగమనం-చ-తే-

అర్థము: కిఞ్చ = మఱియు, హే మహారాజ = ఓ నలమహారాజా! ఇయం = ఈ దమయన్తి, స్వర్ణదీస్వర్ణపద్మిన్యాః; స్వర్ణదీ = ఆకాశగఙ్గయందలి, స్వర్ణ పద్మిన్యాః = పసిడితామరయొక్క, పద్మదానం = పసిడి తమ్మిని, తన

కొసంగుటను, తథా = అట్లే, దివశ్చ = ఆకాశము నుండియు, తే = నీ యొక్క, అగమనం = భూలోకమునకు వచ్చుటను, త్వదిన్ద్రిత్వే = త్వత్ = నీకు, ఇన్ద్రిత్వే = ఇన్ద్రిత్వసంశయమునందు, నిదానతాం = కారణముగానుండుటను, నయతి = పొందించుచున్నది. మానవునికి నాకాశ గఙ్గనుండి పసిడి పద్మమును దెచ్చియిచ్చుటయు, నందుండి భూలోకము నకు వచ్చుటయు సంభవింపవుగదా!

## సమాసములు :

స్వర్ణదీ స్వర్ణ పద్మిన్యాః : స్వః నదీ = స్వర్ణదీ, స్వర్ణమయీ పద్మినీ = స్వర్ణ పద్మినీ, స్వర్ణద్యాః స్వర్ణ పద్మినీ = స్వర్ణదీ స్వర్ణ పద్మినీ, తస్యాః = స్వర్ణదీ స్వర్ణపద్మిన్యాః।

పద్మదానం : పద్మస్యదానం = పద్మదానం, తత్ = పద్మదానమ్।

నిదానతాం : నిదానయోర్భావః = నిదానతా, తాం = నిదానతామ్।

త్వదిన్ద్రిత్వే : ఇన్ద్రిస్య భావః = ఇన్ద్రిత్వం, తవ ఇన్ద్రిత్వం = తదిన్ద్రిత్వమ్, తస్మిన్ = త్వదిన్ద్రిత్వే.

## భావము :

ఓ మహారాజా! ఆమెకు నీవు ఇంద్రుడవనెడి సందేహము గల్గుటకు నీవు ఆకాశగంగనుండి పసిడి పద్మము నామె కొసంగుటయు, నీవు అంతరిక్షమునుండి దిగివచ్చుటయు మూలకారణములుగా నామె భావించుచున్నది॥ 69 ॥

శ్లో. **భాషతే నైషధచ్ఛాయా మాయాఽమాయిమయా హరేః।**
**ఆహచాహ మహల్యాయాం తస్యాఽఽకర్ణిత దుర్ణయా॥ 70**

ప. వి. భాషతే-నైషధచ్ఛాయా-మాయా-అమాయి-మయా-హరేః-ఆహ-చ-అహం-అహల్యాయాం-తస్య-ఆకర్ణితదుర్ణయా.

అర్థము: హే మహారాజ = ఓ మహారాజా! భాషతే = దమయన్తి యింకనుఁ జెప్పు చున్నది. (ఎందుకనగా) కలే = ఓకళా! మయా = నాచే, నైషధ చ్ఛాయా = నలునిరూపమును ధరించిన, హరేః = ఇంద్రునియొక్క, మాయా = మాయ, అమాయి = ఊహింపఁబడినది. (స్వయంవర కాలము నందాయింద్రుడట్టి పనిని చేసియున్నాడు కావున) ఆహచ = దీనినిఁగూడఁ జెప్పుచున్నది. అహం = దమయన్తినైన నేను, అహల్యాయాం = అహల్య యనెడి గౌతముని భార్యయందు, తస్య = ఆ యింద్రునియొక్క, ఆక ర్ణిత = పురాణాదులయందు వినఁబడిన, దుర్ణయా = అవినీతిని గల్గిన దాననై (మాయతో గౌతమ మహర్షియొక్క యాకారముధరించి యాతని భార్యయగు నహల్యయొక్క సతీత్వమునుఁబాడుచేసిన యవినీతినిఁదెలుసు కొనిన దాననుగా) అస్మి = అగుచున్నాను. ఆ యింద్రునికి పరదారల పొందువలని భయము గూడ లేనందువలన నిప్పుడుగూడ నతడు నల రూపమును ధరించి వచ్చుట యసంభవము గాదు.

**సమాసములు :**

**నైషధచ్ఛాయా** : నిషధానాంరాజా = నైషధః, నైషధస్యఛాయా = నైషధచ్ఛాయా।

**ఆకర్ణిత దుర్ణయా** : ఆకర్ణితః దుర్ణయః యయాసా = ఆకర్ణితదుర్ణయా

**భావము :**

ఓ మహారాజా! దమయన్తి యింకను జెప్పుచున్నది. ఏమనగా-ఓ కళా! ఇతడు నిజమైన నలుడుకాడు. నలరూపము ధరించిన యింద్రునిమాయ. స్వయం వర కాలమందును నాయింద్రుడిట్టి మాయలు పన్నియున్నాడు. స్వయంవర కాలమునందు నేను కన్యను గాబట్టి యతడు మాయనుఁబన్నుట దోషముగాదు. ఇప్పుడు నేను పరస్త్రీనిగాన నతడా మాయనిప్పుడు ప్రదర్శింపడని చెప్పవీలులేదు' పురాణములలో నితడు మాయతో గౌతమ మహర్షి రూపమును దాల్చి యాతని భార్యయగు నహల్యతో సంగమించినట్లు చెప్పబడియున్నది. కాన నితనికిఁబరస్త్రీ

సంగమ భీతిలేదు. కాన నితడు నలరూపమును ధరించి వచ్చుట యసంభవము గాదు॥ 70 ॥

**శ్లో. సంభావయతి వైదర్భీ దర్భాగ్రాభమతి స్తవ।**
**జమ్భారిత్వం కరామ్భోజాద్దమ్భోలి పరిరమ్భిణః॥ 71**

ప. వి. సంభావయతి - వైదర్భీ - దర్భాగ్రాభమతిః - తవ - జమ్భారిత్వం- కరామ్భోజాత్ - దమ్భోలిపరిరమ్భిణః.

అర్థము: (కిఞ్చ=మఱియు) దర్భాగ్రాభమతిః, దర్భాగ్ర=దర్భకొనకు, ఆభ=సమానమైన, మతిః=బుద్ధిగల్గిన అనగా సూక్ష్మబుద్ధియైన, వైదర్భీ=దమయన్తి, దమ్భోలి పరిరమ్భిణః; దమ్భోలి=వజ్రాయుధమును వజ్రరేఖను, పరిరమ్భిణః=ధరించిన, వజ్రాయుధమును ధరించిన, వజ్ర చిహ్నమును ధరించిన, కరామ్భోజాత్=హస్తపద్మము వలన, ననగా హస్తపద్మమును గాంచి, తవ=నీకు, జమ్భారిత్వం= ఇంద్రత్వమును, సంభావయతి = తర్కించుచున్నది. ''వజ్రహస్తః పురన్దరః'' యను శ్రుతి ననుసరించియు, నలుని హస్తమునందు వజ్రము మున్నగు నానావిధములగు చక్రవర్తి చిహ్నములుండుట వలననుఁ బైవిధముగా సంభావన యేర్పడుచున్నది.

**సమాసములు :**

**వైదర్భీ** : విదర్భేషు భవా=వైదర్భీ।

**దర్భాగ్రాభమతిః** : దర్భస్య అగ్రం=దర్భాగ్రం, దర్భాగ్రస్య ఆభేవ యస్యాస్సా=దర్భాగ్రాభా, దర్భాగ్రాభామతిః యస్యాస్సా=దర్భాగ్రాభమతిః।

**జమ్భారిత్వం** : జమ్భస్య అరిః = జమ్భారిః, జమ్భారేః భావః= జమ్భారిత్వం, తత్=జమ్భారిత్వం।

**కరామ్భోజాత్** : కరః అమ్భోజమివ=కరామ్భోజం, తస్మాత్ కరామ్భోజాత్।

దమ్యోర్బలి పరిరమ్భిణః : దమ్యోర్బలిం పరిరమ్భత ఇతి = దమ్యోర్బలి పరిరమ్భి, తస్య = దమ్యోర్బలి పరిరమ్భిణః।

**భావము :**

కుశాగ్రబుద్ధిగల దమయన్తి, వజ్రాయుధమును ధరించిన (వజ్రరేఖను ధరించిన) హస్త పద్మమునుఁజూచి నీయందు ననగా నలుడవైన నీయందు నింద్రత్వమును ఊహించుచున్నది. ''వజ్రహస్తః పురన్దరః'' యను శ్రుతి ననుసరించి యింద్రుడు వజ్రహస్తుడు; చక్రవర్తి చిహ్నమైన వజ్రరేఖను హస్తమునందు ధరించుటవలన నలుడును వజ్రహస్తుఁడు. కాన నలునియందు నింద్రత్వ సంభావన సముచితమని యాశయము. ॥71॥

**శ్లో. అనన్యసాక్షికాః సాక్షాత్తద్వ్యాఖ్యాయ రహః క్రియాః।**
**శఙ్కాతఙ్కం నుదైతస్యా యదిత్వం తత్త్వనైషధః॥ 72**

ప. వి.—అనన్యసాక్షికాః - సాక్షాత్ - తత్ - వ్యాఖ్యాయ - రహః క్రియాః - శఙ్కాతఙ్కం - నుద - ఏతస్యాః - యది - త్వం - తత్త్వనైషధః.

అర్థము: త్వం = నీవు, యది తత్త్వనైషధః = సత్యమైన నలుడవైనచో, తత్ = అప్పుడు, అనన్యసాక్షికాః = ఇతరులెవ్వరునుఁ జూడనటువంటి, రహః క్రియాః = చుమ్బనము ఆలిఙ్గనము మున్నగు రహస్య వ్యాపారములను, సాక్షాత్ = ఆమెయొక్క సమక్షమున, వ్యాఖ్యాయ = వివరించి ఏతస్యాః = ఈమెయొక్క, శఙ్కా తఙ్కం; శఙ్కా = సందేహమునకు సంబంధించిన, ఆతఙ్కం = భయమును, నుద = తొలగింపుము. మీకిద్దఱికే తెలియఁదగిన రహస్య వ్యాపారములనునీవు చెప్పినచో నప్పుడీ దమయన్తి నిన్ను నలుడని నిర్ణయించుకొనును. కానిచో, నీయెడ నలత్వబుద్ధి యీమెకు కలుగదు. ॥72॥

**సమాసములు :**

అనన్యసాక్షికాః : అన్యేసాక్షిణః యాసాస్తాః = అన్యసాక్షికాః, అన్యసాక్షికాః నభవన్తీతి = అనన్యసాక్షికాః।

రహఃక్రియాః : రహసిక్రియాః = రహః క్రియాః।

శఙ్కాతఙ్కమ్ : శఙ్కాయాః ఆతఙ్కః = శఙ్కాతఙ్కః, తం = శఙ్కాతఙ్కమ్।

తత్త్వనైషధః : తత్త్వం నైషధః = తత్త్వనైషధః।

**భావము :**

ఓ రాజా! నీవు నిజమైన నలుడవైనచో, నితరులెవ్వరుఁ జూడని, మీ యిరువురి యొక్క రహస్య వ్యాపారములైన, చుమ్బనాలిఙ్గనాదులను నామె యెదుట వివరించి యా దమయన్తికి నీవు మాయా నలుఁడవనెడి సందేహమునుఁ దొలగింపుము. ॥72॥

**శ్లో. ఇతి తత్సుప్రయుక్తార్థాం నిహ్నుతీ కృతకైతవాత్।**
**వాచమాకర్ణ్య తద్భావే సంశయాలుః శశంససః॥ 73**

ప. వి. ఇతి - తత్సుప్రయుక్తార్థాం - నిహ్నుతీకృతకైతవాత్ - వాచం - ఆకర్ణ్య - తద్భావే - సంశయాలుః - శశంస - సః -

అర్థము: ఇతి = ఇట్లు, తత్సుప్రయుక్తార్థామ్: తత్ = ఆ కలచే, సుప్రయుక్త = స్వర్గమునుండి వచ్చుట, స్వర్ణ పద్మము నొసంగుట, వజ్రమును ధరించుట మున్నగు వానివలనఁ గల్గిన సందేహమునుఁ దొలగించుటకై, సమయమున, చక్కగాఁ జెప్పఁబడిన వృత్తాన్తముగలదై, "సుప్రయుక్తత్వ" మనెడి పాఠమున, సుప్రయుక్తత్వ = యుక్తియుక్తమైన ప్రయోగముచే, నిహ్నుతీకృతః = కప్పిపుచ్చఁబడిన యనగా-నవ్వు మున్నగు వికారములేక కప్పిపుచ్చఁబడిన, కైతవాం = కపటముగల్గిన, యనగా వెల్లడింపఁబడని నిగూఢాశయము గల్గిన, వాచం = మాటను,

ఆకర్ణ్య=విని, సః=ఆ నలుఁడు, తద్భావే, తత్=అ దమయన్తి యొక్క, భావే=అభిప్రాయమందు, సంశయాలుః=ఈమె నిజముగా నన్ను నింద్రుడని సంశయించి, చుమ్బనము మున్నగు వానిని చేయుట లేదా యని శంకించు చున్నవాడై, శశంస=చెప్పెను. సందేహమును నివారించెడి రహస్య విషయములనుఁ జెప్పెనని యర్థము. దీనిచే కళ యొక్క మాటల నేర్పుచే, రాజు పరాజితుడాయెనని సూచితము.

## సమాసములు ;

**తత్సుప్రయుక్తార్థాం :** తయా సుప్రయుక్తః=తత్సుప్రయుక్తః, తత్సుప్రయుక్తః అర్థః యస్యాం సా=తత్సుప్రయుక్తార్థా, తాం=సుప్రయుక్తార్థామ్।

**నిహ్నుతీకృత కైతవాత్ :** అనిహ్నుతం నిహ్నుతం సమ్పద్యమానం కృతమ్=నిహ్నుతీకృతమ్, నిహ్నుతీకృతకైతవం యస్యాం సా=నిహ్నుతీకృత కైతవా, తాం=నిహ్నుతీకృతకైతవామ్।

## భావము ;

ఇట్లు కళ, నలుడు స్వర్గమునుండి వచ్చుట, స్వర్ణపద్మమును దమయన్తి కొసంగుట, వజ్రమును ధరించుట మున్నగు వానిచే నతని యందుఁ గల్గిన మాయేన్ద్రత్వ సంశయమును వారించుటకై సమయమునకుఁ జక్కగా విషయములనుఁ జెప్పినదై, హాస్యములు మున్నగునవి లేక గూఢాభిప్రాయమునుఁ గప్పి పుచ్చుచున్నదై చెప్పుచున్న మాటను నలుడు విని, యీ దమయన్తి సత్యముగనే తన్ను నింద్రుడని సందేహించి చుమ్బనాదుల నిచ్చుట లేదాయని శంకించుచున్న వాడై, దమయన్తియొక్క సందేహమునుఁ దీర్చుటకై తనతో నామె కేర్పడిన రహస్య వ్యాపారములనుఁ జెప్పదొడగెనని యాశయము. ॥73॥

**శ్లో. స్మరసి ఛద్మనిద్రాలుర్మయా నాభౌ శయార్పణాత్।**
**యదానన్దోల్లసల్లోమా పద్మనాభీ భవిష్యసి॥ 74**

ప. వి. స్మరసి - ఛద్మనిద్రాలుః - మయా - నాభౌ - శయార్పణాత్ - యత్ - ఆనన్దోల్లసల్లోమా - పద్మనాభీ భవిష్యసి -

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా!, ఛద్మనిద్రాలుః, ఛద్మ = కపటముతో నిద్రాలుః = నిద్రించిన నీవు, మయా = నాచేతననగా నలుని చేత, నాభౌ = పొక్కిలియందు, శయార్పణాత్, శయ = చేతిని, అర్పణాత్ = ఉంచుట వలన (కోకముడిని విప్పుటకై యని యర్థము) ఆనన్దోల్లసల్లోమా: ఆనన్ద = సంతోషముతో, ఉల్లసత్ = పైకి నిక్కిన, లోమా = రోమములు గలదానవై యనగా పులకములు గలదానవై, యత్ = ఎందువలన, పద్మనాభీ భవిష్యసి = (పద్మమువంటి నాచేయి పొక్కిలిపై నుండుట వలన) పద్మమును బొక్కిలి యందుఁ గల్గిన దానవగుచున్నావో, (పులకములు, పద్మమునకుండెడి ముండ్లవలె నుండుట వలన హస్తమునకు పద్మత్వము సరిపడినదని యర్థము. పద్మనాభుడనగా విష్ణువు. అతడును శేషశయనమునందు కపటనిద్రనుఁ గల్గియుండును) తత్ = దానిని, స్మరసి = స్మరించుచున్నావుగదా!.

**సమాసములు ;**

**ఛద్మనిద్రాలుః :** ఛద్మనా నిద్రాలుః = ఛద్మనిద్రాలుః।

**శయార్పణాత్ :** శయస్య అర్పణం, శయార్పణం, తస్మాత్ = శయార్పణాత్।

**ఆనన్దోల్లసల్లోమా :** ఆనన్దేన ఉల్లసన్తి = ఆనన్దోల్లసన్తి, ఆనన్దోల్లసన్తి లోమాని యస్యాస్సా = ఆనన్దోల్లసల్లోమా।

**పద్మనాభీ భవిష్యసి :** పద్మం నాభౌ యస్యాస్సా = పద్మనాభిః, పద్మనాభిః సమ్పద్యమానా భవిష్యసి = పద్మనాభీ భవిష్యసి।

**భావము ;**

ఇది మొదలియిరువది శ్లోకములతో దమయన్తితో నలుని రహస్య చేష్టితములు వర్ణింపఁబడుచున్నవి.

ఓ ప్రియురాలా! కపటనిద్రనుఁ బూనిన నీవు, నలుఁడనైన నేను నీ కోక ముడిని విప్పుటకై, నా చేతిని నీపొక్కిలిపై నుంచుటవలన నానందముతో నీ శరీరమున పులకములు పొడమినవి. మఱియుఁ బద్మమువంటి నాచేయి నీ నాభిక్రిందికి యుండుటవలనను, పద్మమున కుండెడి కంటకములవలె నీ శరీర మందలి పులకము లుండుటవలనను, నీవు పద్మనాభివి కాఁబోవుచుంటివి. ఆ విషయమును నీవు స్మరించుచున్నావా? మఱియు పద్మనాభుడు విష్ణువు కపట నిద్ర గలవాడు. శయనైకాదశి నుండి యుత్థానైకాదశి వరకును నా విష్ణువు నిద్రించునని పురాణవచనము. ॥74॥

శ్లో. జానాసి హ్రీభయ వ్యగ్రా యన్నవే మన్మథోత్సవే।
సామిభుక్తైవ ముక్తాసి మృద్వి! ఖేద భయాన్మయా॥ 75

ప. వి. జ్ఞానాసి - హ్రీభయవ్యగ్రా - యథో - నవే - మన్మధోత్సవే - సామి
భుక్తా - ఏవ - ముక్తా - అసి - మృద్వి - స్వేదభయాత్ - మయా -

అర్థము: హే మృద్వి = ఓ కోమలాఙ్గీ! నవే = నూతనమైన, మన్మథోత్సవే = కామోత్సవమునందు, అనగా ప్రథమ సంభోగమునందు, హ్రీభయవ్యగ్రా:, హ్రీ = సిగ్గుచేతను, భయ = భయముచేతను, వ్యగ్రా = కలతఁజెందిన దానవైన నీవు, ఖేదభయాత్: ఖేద = సంభోగ శ్రమవలనఁ గల్గిన కష్టమువలని, భయాత్ = భయమువలన ననగా కోమలాఙ్గివగుటవలన నాబాధను సహింపఁజాలవనెడి భయముతో, మయా = నాచే, సామి భుక్తైవ; సామి = అర్ధభాగము, భుక్తైవ = అనుభవింపఁబడిన దానివై ముక్తాऽసి = విడువఁబడిన దానవగుచున్నావు. అట్లు చేయనిచో, నీకు సంభోగమందు రుచియేర్పడి యుండెడిది.

రతిరహస్యమునందు -

సహసావాప్యుపక్రాన్తా। కన్యాఖేదమవిన్దత।
భయాచ్చిత్తసముద్వేగం సద్యద్వేషం చ గచ్ఛతి॥
సా ప్రీతియోగమప్రాప్య బలోద్వేగేన దూషితా।
పురుషద్వేషిణీ వాస్యాత్ సుప్రీతావా తతోऽన్యథా॥

ఆ. సంభోగకాలమున ఖేదపఱుచఁబడిన కన్య పురుషుని ద్వేషింప వచ్చును. కాన నట్టితఱి యా కన్యను వదలిపెట్టవలయునని చెప్పఁబడి నది. కాన, తత్ = దానిని, జానాసి = స్మరింతువా?

**సమాసములు :**

హ్రీభయవ్యగ్రా : హ్రీశ్చ, భయం చ = హ్రీభయే, హ్రీభయోః వ్యగ్రా = హ్రీభయవ్యగ్రా।
మన్మథోత్సవే : మన్మథస్య ఉత్సవః = మన్మథోత్సవః. తస్మిన్ = మన్మథోత్సవే।
సామి భుక్తా : సామి, భుక్తా = సామిభుక్తా।
ఖేదభయాత్ : ఖేదాత్ భయం = ఖేదభయం, తస్మాత్ = ఖేదభయాత్

**భావము :**

సుకుమార శరీరముగల యో దమయన్తీ! ప్రథమ సంభోగమునందు సిగ్గుచేతను, భయము చేతను, కలత జెందిన నిన్ను, సురతమువలని శ్రమ నీకుఁ గల్గుననెడి భయముతో, సగపాలు, సంభోగించి. వదలబెట్టితిని. దానిని నీవు స్మరింతువా! ॥ 75॥

శ్లో. స్మర జిత్వాఽఽజిమేతస్త్వాం కరే మత్పదధావిని।
అఙ్గులీ యుగయోగేన యదాశ్లిష్టం ఘనే - జనే॥ 76

ప. వి. స్మర - జిత్వా - ఆజిమ్ - ఏతః - త్వాం - కరే - మత్పదధావిని - అఙ్గులీయుగయోగేన - యత్ - ఆశ్లిష్టం - ఘనే - జనే॥

అర్థము. హే ప్రియే = ఓ ప్రియురాలా! ఆజిం = యుద్ధమును, జిత్వా = జయించి, త్వాం = నిన్ను, అనగా నీ సమీపమును గుఱించి, ఏతః = వచ్చితిని. కరే = నీయొక్క హస్తము, మత్పదధావిని సతి = నా పాదములనుఁ గడుగుటకు ప్రవర్తింపగా, ననగా నా పాదమునుఁ దాకగనే, ఘనే =

అధికమైన, జనే = జనమునందు, అనగా నన్ను దర్శించుటకై వచ్చిన జనము నందు, అనగా వెక్కుజనులమధ్య, అఙ్గులీయుగ యోగేన, అఙ్గులీయుగ = నా కాలివేళ్ళ జంట యొక్క సంబంధముచే నీ చేతివ్రేళ్ళ జంటను గట్టిగా జోడించుటచే ననగా నా కాలివ్రేళ్ళ జంటచే నీ చేతి వ్రేళ్ళనుగట్టిగా నొక్కుటచే, యత్ = ఎందువలన, ఆశ్లిష్టమ్ = కౌగలించు కొంటినో, తత్ = దానిని, స్మర = జ్ఞప్తి పఱచుకొనుము.

సమాసములు :

మత్పదధావిని : మమపదే = మత్పదే, మత్పదే ధావతీతి = మత్పద ధావీ, తస్మిన్ = మత్పదధావిని।
అఙ్గులీయుగ యోగేన : అఙ్గుల్యోః యుగమ్ = అఙ్గులీయుగమ్, అఙ్గులీ యుగస్య యోగః = అఙ్గులీయుగ యోగః, తేన = అఙ్గులీయుగయోగేన।

భావము :

ఓ ప్రియురాలా! యుద్ధమున జయించి నీ యొద్దకు నేను వచ్చితిని. అప్పుడు నీవు నీ హస్తముతో నా పాదములను గడుగుటకు ప్రవర్తింపగా నన్ను దర్శింప వచ్చిన యధికమైన జనుల మధ్యమున నిన్ను గౌగలించుట యుచితము కాదని భావించి నాకాలి వ్రేళ్ళ జంటచే నీ చేతివ్రేళ్ళను జోడించి గట్టిగా నొత్తుటచే నేను నిన్ను కౌగలించుకొనిన విషయమును స్మరించుము. ॥76॥

శ్లో. వేత్థ మానేఽపి మత్త్యాగదూనా త్వం మాఞ్చ తన్మిథః।
మద్పృష్ఠాఽఽలిఖ్య పశ్యన్తీ వ్యవధారేఖయాన్తరా॥ 77

ప. వి. వేత్థ - మానే - అపి - మత్త్యాగదూనా - త్వం - మాం - చ - తత్-మిథః। మద్పృష్ఠా - ఆలిఖ్య - పశ్యన్తీ - వ్యవధాః - రేఖయా - అన్తరా.

అర్థము. మానేఽపి = ప్రణయకోపము వచ్చినను, మత్త్యాగదూనా; మత్ = నాయొక్క, త్యాగ = విరహముచే, దూనా = పరితపించుచున్న నీవు,

మిథః = రహస్యమున, స్వం = తన్ను. మాం = నన్ను అనగా నలుని, ఆలిఖ్య = చిత్రమందు వ్రాసి, పశ్యన్తీ = చూచుచున్నదానవై, మద్దృష్టా; మత్ = చిత్రమందలి నాచే, దృష్టా = చూడఁబడినదై, అన్తరా = చిత్రమున, వ్రాయఁబడిన మా యిరువురి మధ్య, రేఖయా = కుంచెతో క్రొత్త గీతను గీయుటచే నవగా నా దర్శనమున కవరోధముసు గల్గించుటకని యర్థము. యత్ = ఎందువలన, వ్యవధాః = వ్యవధానమునుఁ గావించితివి. వ్యవధానము గావించి కోపించితివని యర్థము. తత్ = దానిని, వేత్థ = స్మరింతువా!

సమాసములు ;

మత్త్యాగదూనా : మమత్యాగః = మత్త్యాగః, మత్త్యాగేనదూనా = మత్త్యాగదూనా।
మద్దృష్టా : మయాదృష్టా = మద్దృష్టా।

భావము :

ఓ ప్రియురాలా! ప్రణకలహ మందును నా విరహముచే పరితపించుచున్న నీవు రహస్యమున నిన్ను, నలుఁడనగు నన్ను చిత్తరువున వ్రాసి దానినిఁ జూచుచుండగా, నాచేఁ జూడఁబడినదానవై ; మన యిరువురి చిత్తరువుల మధ్య నా దర్శనము నవరోధించుటకై విరహ సూచకముగా నొక రేఖనుఁ గుంచెతో గీచి మన చిత్రముల కెడము గావించి, నీ కోపమునుఁ బ్రకటించుకొంటివి. దానిని నీవు స్మరించుచున్నావా? ॥77॥

శ్లో. ప్రస్మృతం తత్ త్వయా తావత్ యన్మోహన విమోహితః।
అతృప్తోఽధరపానేషు రసనామపిబం తవ॥ 78

ప.వి. ప్రస్మృతం - తత్ - త్వయా - తావత్ - యత్ - మోహన విమోహితః - అతృప్తః - అధరపానేషు - రసనామ్ - అపిబం - తవ-

అర్థము. హే ప్రియే = ఓ ప్రియురాలా!, మోహన విమోహితః. మోహన = సంభోగమందు విమోహితః = మోహముఁ జెందిన మనస్సు గల్గిన,

అహమ్ = నేను, అధరపానేషు = అధరమునుఁ బానము చేయు సమయముల యందును, నవగా చుంబనముల యందును, అతృప్తః = అంతటితోఁ దనివి తీరనివాడనై, యత్ = ఎందువలన, రసనామ్ = నీ నాలుకను, అపిబమ్ = పానము గావించితినో, తత్ = అది, తావత్ = అంతయు, త్వయా = నీచే, ప్రస్మృతమ్ = స్మరింపఁబడినదా!.

**సమాసములు :**

మోహన విమోహితః : మోహనేన విమోహితః = మోహన విమోహితః।

అతృప్తః : న తృప్తః = అతృప్తః।

అధరపానేషు : అధరస్యపానాని, అధరపానాని. తేషు = అధరపానేషు।

**భావము :**

సంభోగమునందు మోహముఁ జెందినను. నీ యధరమునుఁ బానము గావించినను తనివిఁ జెందనిఁవాడనై నీ నాలుకను నాస్వాదించితిని దాని నంతటిని, నీవు స్మరించుచున్నావుగదా. ॥78॥

శ్లో. త్వత్కుచార్ద్రనఖాఙ్కస్య ముద్రామాలిఙ్గనోత్థితామ్।
స్మరేః స్వహృది యత్స్మేరః సఖీం శిల్పం తథా బ్రువమ్॥79॥

ప.వి. త్వత్కుచార్ద్రనఖాఙ్కస్య - ముద్రామ్ - ఆలిఙ్గనోత్థితామ్ - స్మరేః- స్వహృది - యత్ - స్మేరః - సఖీం - శిల్పం - తథా - అబ్రువమ్-

అర్థము. హే ప్రియే = ఓ ప్రియురాలా!, స్వహృదీ; స్వ = నలుడనైన నాయొక్క హృది = హృదయమందు, అనగా వక్షఃస్థలమునందు, ఆలిఙ్గనోత్థితామ్ ఆలిఙ్గన = కౌగలింపుచే, ఉత్థితామ్ = సక్రమించిన, త్వత్కుచార్ద్ర నఖాఙ్కస్య; త్వత్ = నీయొక్క, కుచ = స్తనముల పైన, ఆర్ద్రనఖాఙ్కస్య; ఆర్ద్ర = ఎండని, అనగా నప్పుడే చేసిన, నఖాఙ్కస్య = నఖ

క్షతముయొక్క, ముద్రామ్ = ఎఱ్ఱని గుర్తును, స్మేరః = మందహాసము గావించుచున్న వాఁడవై, సఖీం = నీ చెలికత్తెనుఁగూర్చి, తవ = నీ యొక్క, శిల్పం = చిత్రకారిణియొక్క నైపుణ్యమును, యత్ = దేనిని, అబ్రువమ్ = చెప్పితినో, తత్ = దానిని, స్మరేః = స్మరింతువా ?.

**సమాసము :**

త్వత్కుచార్ద్రనఖాఙ్కస్య: తవకుచౌ = త్వత్కుచౌ, నఖస్యఅఙ్కః = నఖాఙ్కః, ఆర్ద్రశ్చాసౌనఖాఙ్కశ్చ = ఆర్ద్రనఖాఙ్కః, త్వత్కుచయో రార్ద్రనఖాఙ్కః = త్వత్కుచార్ద్రనఖాఙ్కః; తస్య = త్వత్కుచార్ద్ర నఖాఙ్కస్య ।

ఆలిఙ్గనోత్థితామ్ ఆలిఙ్గనేన ఉత్థితా = ఆలిఙ్గనోత్థితా, తాం = ఆలిఙ్గనోత్థితామ్ ।

స్వహృది : స్వస్యహృత్ = స్వహృక్, తస్మిన్ = స్వహృది ।

**భావము :**

ఓ ప్రియురాలా! నా వక్షఃస్థలమును నీవు ఆలిఙ్గనము గావించుటచే సఙ్క్రమించినట్టి నీ స్తనములపై నాటిపోని నఖక్షతముయొక్క ఎఱ్ఱని గుర్తును చిఱునగవుతో నీచెలికత్తెకుఁజూపి, నీ శిల్ప నిర్మాణ చాతురినిఁగూర్చి చెప్పితిని. దానిని నీవు స్మరింతువా ?. ॥79॥

శ్లో. త్వయాఽన్యాః క్రీడయన్మధ్యే మధుగోష్ఠిరుషేషితః ।
వేత్సి తాసాం పురోమూర్ధ్నా త్వత్పాదే యత్కిలాస్థలమ్ 80

ప.వి. త్వయా - అన్యాః - క్రీడయన్ - మధ్యే మధుగోష్ఠిరుషా - ఈషితః - వేత్సి - తాసామ్ - పురః - మూర్ధ్నా - త్వత్పాదే - యత్ - కిల - అస్థలమ్ ॥

అర్థము: మధ్యే మధుగోష్ఠి = మద్యపాన గోష్ఠియొక్క మధ్య, అన్యాః = ఇతరులైన, స్త్రీలను, క్రీడయన్ = పరిహాసములతో వినోదపఱచుచున్న నేను, త్వయం = నీచే, రుషా = రోషముతో, ఈక్షితః = చూడఁబడినవాడనై, తాసాం = వారియొక్క, పురః = ఎదుటనే, మూర్ధ్నా = నాతలంచే, త్వత్పాదే = నీ పాదమునందు, అస్ఖలమితి యత్ = పడితిననునదేది గలదో, తత్ = దానిని, వేత్స = స్మరింతువా ? ॥

సమాసములు:

మధ్యేమధుగోష్ఠి: మధునః గోష్ఠీ = మధుగోష్ఠీ, మధుగోష్ఠ్యాః మధ్యే = మధ్యేమధుగోష్ఠి.

భావము;

మద్యపానగోష్ఠియందు నితరస్త్రీలతో పరిహాసములాడుచున్న నన్ను నీవు రోషముతోఁజూచితివి. అప్పుడా స్త్రీలయెదుట నాతలతో నీ పాదములపైఁబడి నిన్ను ప్రసన్నురాలనుఁగావింపఁబ్రయత్నించితిని. దానిని నీవు స్మరింతువా? ॥80॥

శ్లో. వేత్థ మయ్యాగతే ప్రోష్య యస్యాం పశ్యతి హార్దిని ।
అచుమ్బీరాలి మాలిఙ్గ్య తస్యాం కేలిముదా కిల॥ 81

ప.వి. వేత్థ - మయి - ఆగతె - ప్రోష్య - యస్యాం - పశ్యతి - హార్దిని - అచుమ్బీః - ఆలిమ్ - ఆలిఙ్గ్య - తస్యామ్ - కేలిముదా - కిల -

అర్థము: హే ప్రియే = ఓప్రియురాలా!, హార్దిని ! = ఓ యనురాగముగలదానా! ప్రోష్య = గ్రామాన్తరమునకుఁబోయి, ఆగతే = మఱలివచ్చిన, మయి = నలుడనైన నేను, త్వామ్ = నిన్ను, పశ్యంసతి = చూచుచుండగా, ఆలిమ్ = చెలికత్తెను, ఆలిఙ్గ్య = కౌగలించి, కేలిముదా = ఆటలయందలి సంతోషముచే, తస్యామ్ = ఆ చెలికత్తెయందు, ననగా నామెయొక్క కపోలమునందు, యత్కిం = చెలికత్తె నాలింగనముగావించుట, ముద్దిడుటకొనుట, యనునెపముతో, అచుమ్బీః = నన్ను ముద్దిడుకొంటివి. తత్ = దానిని, వేత్థ = స్మరింతువా ?

**సమాసములు:**

హే హార్దిని: హృదయస్యకర్మ హార్దం = హార్దమస్యాః అస్తీతి = హార్దినీ తస్యాః సంబుద్ధిః = హే హార్దిని !
కేలిముదా: కేలాముత్ = కేలిముత్, తయా = కేలిముదా !

**భావము:**

ఓ ప్రియురాలా ! ఓ అనురాగిణి ! నేను గ్రామాన్తరమునకు వెళ్ళి తిరిగి వచ్చి నిన్నుఁజూడగనే, నీవు చెలికత్తెనుఁగౌగలించుకొని యాటల యందలి సంతోషముతో నీవు ఆ చెలికత్తెయొక్క చెక్కిళ్ళయందు నామెను ముద్దిడు నెపముతో నన్ను ముద్దిడుకొంటివి. దానిని నీవు స్మరింతువా ?. ॥81॥

శ్లో. జాగర్తి తత్ర సంస్కారః స్వముఖాద్భవదాననే ।
నిక్షిప్యాఽయాచిషం యస్త్వాం న్యాయాత్తాంబూలఫాలికాః॥ 82

ప.వి. జాగర్తి - తత్ర - సంస్కారః - స్వముఖాత్ - భవదాననే - నిక్షిప్య- అయాచివం - యః - త్వాం - న్యాయాత్ - తాంబూల ఫాలికాః.

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా ! స్వముఖాత్ = నానోటినుండి, భవదాననే = నీముఖమునందు, తామ్బూల ఫాలికాః; తామ్బూల = తామ్బూలము యొక్క, ఫాలికాః = ఖండములను, అనగా వక్కపొడి మున్నగు వానితోఁగూడినదై, నాచే నమలఁబడిన తామ్బూలపు ఖండములను నిక్షిప్య = ఉంచి, త్వాం = నిన్ను "తాః" అను పాఠమున ,తాః = ఆ తామ్బూలపు ఖండములను, న్యాయాత్ = కుదువఁబెట్టిన ద్రవ్యము మరల నిచ్చుట యను ధర్మము ననుసరించి, యత్ అయాచిషమ్ = యాచించితి ననునదేదిగలదో. తత్ర = ఆ యాచనయందలి, సంస్కారః = భావనా జనితమైన స్మృతి విశేషము, జాగర్తి = ఉత్థితమైయున్నదా ?

**సమాసములు :**

స్వముఖాత్: స్వస్యముఖం = స్వముఖం, తస్మాత్ = స్వముఖాత్ ।

భవదాననే: భవత్యాః ఆననమ్, భవదాననమ్, తస్మిన్ = భవదాననే।
తామ్బూలఫాలికాః : తామ్బూలస్య ఫాలికాః తామ్బూలఫాలికాః,
తాః = తామ్బూలఫాలికాః ।

**భావము :**

ఓ ప్రియురాలా ! నేను నమలిన తామ్బూల ఖండములను నీ నోటనుంచి విదవ కుదువఁబెట్టిన ద్రవ్యమును కుదువఁబెట్టినవాడు, తిరిగి యీయమని యడిగిన ధర్మము ననుసరించి నేను నీ నోటనుంచి తామ్బూల ఖండమును మఱల నాకీయ మని ప్రార్థించిన విషయము నీకు జ్ఞప్తియందున్నదా ?. ॥82॥

శ్లో. చిత్తే తదస్తి కచ్చిత్తే నఖజం మయి యత్ క్రుధా ।
ప్రాగ్భావాధి గమాఽఽగః స్థే త్వయా శమ్బాకృతం క్షతమ్॥ 83

వ.వి. చిత్తే - తత్ - అస్తి - కచ్చిత్ - తే - నఖజమ్ - మయి - యత్ - క్రుధా - ప్రాగ్భావాధిగ మాగఃస్థే - త్వయా - శమ్బాకృతమ్ - క్షతమ్-

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా ! మయి = నలుఁడనైననేను, ప్రాగ్భావాధి గమాఽఽగఃస్థే; ప్రాక్ = నీకంటెముందే, భావ = రేతస్సుపడునప్పటి యానందమును, అధిగమ = పొందుటయనెడి, ఆగః = అపరాధమునందు, స్థే సతి = ఉండగా, నందువలన నీ సుఖలాభమునకు ప్రతిబంధ మేర్పడుట వలన నపరాధమని యర్థము. త్వయా = నీచే, క్రుధా = కోపముతో యత్ = ఏ, నఖజం = గోటివలనఁగల్గించఁబడిన, క్షతం = గాయము, శమ్బాకృతమ్ = రెట్టింపుగాఁజేయఁబడినది. తత్ = ఆ శమ్బాకరణము, తే = నీయొక్క, మనసి = చిత్తమునందు, అస్తి కచ్చిత్ = , ఉన్నదాయేమి ?.

**సమాసము :**

నఖజం: నఖాత్ జాయత ఇతి = నఖజమ్
ప్రాగ్భావాధిగమాగః స్థే: ప్రాక్ భావః = ప్రాగ్భావః, ప్రాగ్భావస్య అధిగమః

ప్రాగ్భావాధిగమః, ప్రాగ్భావాధిగమ ఏవ ఆగః = ప్రాగ్భావాధిగమాగః ప్రాగ్భావాధిగమాగసి తిష్ఠతీతి = ప్రాగ్భావాధి గమాగస్థః, తస్మిన్ = ప్రాగ్భావాధిగమాగః స్థే ।

భావము :

ఓ ప్రియురాలా ! నీ కంటెఁబూర్వమే నాకు రేతస్సు పడిపోవుటవలన నీకు సుఖము లభింపనందువలన నీవు కోపముతో నన్ను గోరుతో గిచ్చి రెండింతలు గాయపఱచితివి. భూమిని నేరుగను, తలక్రిందులుగను దున్నినట్లు నన్ను గోటితో గాయపఱచితివి. ఆ విషయమును నీవు స్మరించుచున్నావా ?. ॥83॥

శ్లో. స్వదిగ్వినిమయేనైవ నిశి పార్శ్వే వివర్తినోః ।
స్వప్నేష్వప్యస్త వైముఖ్యే సఖ్యే సౌఖ్యం స్మరావయోః ॥ 84

ప.వి. స్వదిగ్వి నిమయేన - ఏవ - నిశి - పార్శ్వే వివర్తినోః - స్వప్నేషు - అపి- అస్త వైముఖ్యే - సఖ్యే - సౌఖ్యమ్ - స్మర - ఆవయోః —

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా !, నిశి = రాత్రియందు, స్వదిగ్వినిమయేనైవ; స్వదిక్ = తమ తమ శయన స్థానములయొక్క, వినిమయేనైవ = మార్చుకొనుటచే తనే యనగా నీవు పరుండెడి స్థలమునకు నేను, నేను పరుండెడి స్థలమునకు నీవునుఁబోవుటచే, తమస్థానములను మార్చుకొనక, యెదురెదురుగా పరుండినచో, ప్రక్కకుఁదిరిగినపుడు, ఒకరిముఖము, మఱియొకరికి కానరాక పోవచ్చునని యర్థము. పార్శ్వే వివర్తినోః, పార్శ్వే = ప్రక్కలయందు, అనగా కుడియెడమ ప్రక్కలయందు, వివర్తినోః = పొరలుచున్న, నీకును నాకును, స్వప్నేషు = నిద్రలయందును, అస్త వైముఖ్యే; అస్త = తొలగిన, వైముఖ్యే = వైముఖ్యముగల్గిన, సఖ్యే = చెలిమియందలి, సౌఖ్యం = సుఖమును, స్మర = స్మరింపుము.

**సమాసములు :**

స్వదిగ్వినిమయేన: స్వయోః దిశౌ = స్వదిశౌ, స్వదిశోః వినిమయః = స్వదిగ్వినిమయః, తేన = స్వదిగ్వినిమయేన ।

పార్శ్వవివర్తినోః: పార్శ్వయోః వివర్తేతే ఇతి = పార్శ్వవివర్తినౌ, తయోః = పార్శ్వవివర్తినోః ।

అస్తవైముఖ్యే: అస్తం వైముఖ్యమ్ యస్మిన్‌తత్ = అస్తవైముఖ్యమ్, తస్మిన్ = అస్తవైముఖ్యే ।

సౌఖ్యమ్: సుఖినః భావః సౌఖ్యమ్, తత్ = సౌఖ్యమ్ ।

**భావము :**

ఓ ప్రియురాలా! రాత్రియందు పడకలో నొండొరుల స్థలములను మార్చుకొనుటచేతనే! కుడి ఎడమ ప్రక్కలకుఁ బొరలుచున్న నీకును, నాకును నిద్రలయందును నొండొరులకు వైముఖ్యములేని యనగా సమ్ముఖత్వము గల్గిన మన చెలిమి యందలి సౌఖ్యమును స్మరింపుము. ॥84॥

శ్లో. **క్షణం ప్రాప్య సదస్యేవ నృణాం విమనితేక్షణామ్ ।**
**దర్శితాఽఽధర మద్దంశా స్మరయన్మామ తర్జయః.** ॥85॥

ప. వి. క్షణమ్ - ప్రాప్య - సదసి - ఏవ - నృణామ్ - విమనితేక్షణమ్ - దర్శితాధర మద్దంశా - స్మర - యత్ - మామ్ - అతర్జయః-

**అర్థము :** హే ప్రియే = ఓ ప్రియురాలా! సదస్యేవ = సభయందే, యనగా చెలికత్తె లేర్పఱచిన నాట్య గాన సభలయందే, నృణాం = సఖీజనుల యొక్క, విమనితేక్షణం = విమనిత = నృత్యాదుల యందాసక్త చిత్తులగుటచే, వేఱుచోట నాసక్తి లేని మనస్సుగల, ఈక్షణ = దృష్టిగల, క్షణమ్ = అవసరమును, ప్రాప్య = పొంది, దర్శితాఽధర మద్దంశా, దర్శిత = చూపఁబడిన, అధర = పెదవియందలి, మద్దంశా = నాయొక్క దన్తక్షతము గలదానవై, యత్ = ఎందువలన, మామ్ = నన్ను, అతర్జయః = బెదిరించితివో, తత్ = దానిని, స్మర = స్మరింపుము.

సమాసములు ॥

విమనితేక్షణమ్: విమనితాని, ఈక్షణాని యస్మిన్ సః = విమనితేక్షణః, తమ్ = విమనితేక్షణమ్ ।

దర్శితాఽధర మద్దంశా: మమ దంశః = మద్దంశః, అధరే మద్దంశః = అధర మద్దంశః, దర్శితః, అధర మద్దంశః యయా సా = దర్శితాధర మద్దంశా.

భావము ;

ఓ ప్రియురాలా! చెలికత్తెలేర్పఱచిన నాట్యగాన సభయందు నా చెలికత్తెలు నాట్యాదుల యందాసక్తి గల్గి యితర విషయముల వదలి పరాకుఁజెంది యుండగా నట్టి యవసరమున నీవు, నేను గావించిన యధరక్షతముఁజూపి నన్ను బెదరించితివి. దానిని స్మరింపుము. ॥౮౫॥

శ్లో. తామ్బూలదానం సంన్యస్త కరజం కరపఙ్కజే ।
న మమ స్మరసి ప్రాయ స్తవ నైవ స్మరామి తత్ ॥86॥

ప. వి. తామ్బూల దానమ్ - సంన్యస్త కరజం - కరపఙ్కజే - న - మమ - స్మరసి - ప్రాయః - తవ - న - ఏవ - స్మరామి - తత్ -

అర్థము : హే ప్రియే = ఓ ప్రియురాలా! తవ = నీయొక్క, కరపఙ్కజే = హస్తపద్మము నందు, ప్రాయః = అధికముగా, సంన్యస్తకరజం: సంన్యస్త = చక్కగా సంచఁబడిన, కరజమ్ = గోళ్ళుగల్గిన అనగా రెండు గోళ్ళచేఁజేయఁబడిన మెత్తని గిల్లుడు కల్గిన, మమ = నాయొక్క యనగా నేను గావించిన, తామ్బూల దానం = తామ్బూలము నొసంగుటను, న స్మరసి = స్మరింపవా? తవ = నీకును, అనగా నీవు గావించిన, తత్ = ఆ గోళ్ళ గిల్లుడు గల్గిన తామ్బూలదానమును నైవ స్మరామి = స్మరించనా యేమి? తప్పక యుభయులము స్మరింతుమని యర్థము.

సమాసములు

తామ్బూల దానమ్ : తామ్బూలస్య దానమ్, తత్ = తామ్బూలదానమ్,
సంన్యస్త కరజమ్ : సంన్యస్తః కరజః యస్య తత్ = సంన్యస్తకరజమ్
తత్ = సంన్యస్త కరజమ్ ।
కరపఙ్కజే : కరః పఙ్కజమివ = కరపఙ్కజమ్, తస్మిన్ = కర పఙ్కజే ।

భావము :

ఓ ప్రియురాలా ! నేను పెక్కు మారులు నీ చేతినిఁ గిల్లి తామ్బూలమును నీకిచ్చియున్నాను. నీవును నట్లే నా చేతినిఁగిల్లి పెక్కుమారులు తామ్బూలము నిచ్చియుంటివి. మనముభయులము దీనిని స్మరింపమా ? తప్పక స్మరింతుమని యర్థము. ॥87॥

శ్లో. తదద్యే హిమృష్టోద్యం మాం హిత్వ యచ్చ గతాసఖీః ।
తత్రాఽపి మే గతస్యాగ్రే లీలయైవాచ్ఛిన స్తృణమ్. 88

ప. వి. తత్ - అధ్యేహి - మృష్టోద్యమ్ - మామ్ - హిత్వా - యత్ - చ - గతా - సఖీః - తత్ర - అపి - మే - గతస్య - అగ్రే - లీలయా - ఏవ - అచ్ఛినః - తృణమ్ -

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా ! మృష్టోద్యమ్ = నీకేదో యిష్టముకాని పనినిఁజేసి చేయలేదని చెప్పుచున్న, మామ్ = నన్ను, హిత్వా = వదలి, సఖీః = చెలికత్తెలను, గతా = పొందితివి, తత్రాఽపి = ఆ చెలికత్తెల యొద్దకును, గతస్య = వెళ్ళిన, మే = నాయొక్క, అగ్రే = ఎదుట, లీలయైవ = వినోదము చేతనే, యత్ = ఎందువలన, తృణమ్ = ఎండిన గడ్డిపోచను, అచ్ఛినః = తుంచితివి. బాలురు ఒందారుల స్నేహమునకు విచ్ఛేదమును సూచించుటకై గడ్డిపోచను తుంచెదరు. ఆ రెండు తునుక లెట్లు తెగిపోయినవో, అట్లే మనమును చాలకాలము తెగిపోయి యుంచెద మని యది సూచించును. తత్ = ఆ పనిని, అధ్యేహి = స్మరింపుము.

భావము ;

ఓ ప్రియురాలా! నీకేదియో యిష్టము కాని పనిని గావించి, కావింపలేదని చెప్పుచున్న నన్ను వదలి నీవు చెలికత్తెల యొద్దకు వెళ్ళితివి. అప్పుడా చెలికత్తెల యొద్దకును నేను వచ్చితిని. ఆ సమయమున నీవు నాయెదుట ఎండిన గడ్డిపోచను తుంచి మన యిరువురికి దెగిపోయినట్లు సూచించితివి. దానిని స్మరింపుము. ॥88॥

శ్లో. స్మరసి ప్రేయసి! ప్రాయో తద్ద్వితీయ రతాసహా ।
శుచిరాత్రీ త్యుపాలబ్ధా త్వం మయా పికనాదినీ· ॥89॥

ప. వి. స్మరసి - ప్రేయసి - ప్రాయః - తత్ - ద్వితీయరతాసహా - శుచి రాత్రీ - ఇతి - ఉపాలబ్ధా - త్వమ్ - మయా - పికనాదినీ -

అర్థము: హే ప్రేయసి = మిక్కిలి ప్రియమైన ఓ దమయన్తీ! ద్వితీయరతాఽసహా ద్వితీయ = రెండవదైన, రత = సురతమునకు, అసహా = అసక్తురాలవై, పక్షాన్తరమున - కొలది పరిమితి గలిగి యుండుటచే, వొక తడవ సంభోగము చేయుట చేతనే ముగిసి నందువలన; జాలనిదియు, పికనాదినీ = కోకిలవలె మాట్లాడునదియు, పక్షాన్తరమున - కోకిలధ్వని గల్గినదియునగు, త్వమ్ = నీవు, ప్రాయః = అధికముగా, మయా = నాచేత; శుచిరాత్రీతి = గ్రీష్మ కాలపు రాత్రివని చెప్పఁబడి, ఉపాలబ్ధా = నిందింపఁబడితివి, తత్ = దానిని, స్మరసి = స్మరింతువా?.

సమాసములు ;

హే ప్రేయసి : అత్యన్తమ్ ప్రియా = ప్రేయసీ, తస్యాః సంబుద్ధిః = హే ప్రేయసి !

ద్వితీయ రతాఽసహా : ద్వితీయమ్ చ తత్ రతమ్ చ = ద్వితీయరతమ్, న సహా = అసహా, ద్వితీయ రతే, అసహా = ద్వితీయరతాఽసహా ।

శుచిరాత్రీ : శుచేః రాత్రీ = శుచిరాత్రీ ।

పికనాదినీ : పికవత్ నదతీతి = పికనాదినీ, పక్షాన్తరమున - పికస్య నాదః = పికనాదః, పికనాదః అస్యాః అస్తీతి = పికనాదినీ ।

భావము ;

మిక్కిలి ప్రియురాలివైన యో దమయన్తీ? నేను నీతో నొక తడవ సంభోగించి తృప్తి కలుగనందువలన రెండవతూరి సంభోగమున కుద్యమింపగా నీవు దుర్బలురాలవై దానిని సహింప లేకపోతివి. అప్పుడు నేను నిన్ను శుచి రాత్రివి - యనగా గ్రీష్మర్తువునాటి రాత్రివని నిందించితిని. గ్రీష్మర్తువునాటి రాత్రియొక్క పరిమితి చాల తక్కువ. దాని కాలము ఒక సంభోగమునకే చాలును. రెండవ సంభోగమున కుపక్రమించినచో, దెల్లవారును. అది యెట్లొక సంభోగమునకు సరిపడెడు వ్యవధి గల్గినదో, యట్లే నీవును నొక సంభోగమునకే చాలి రెండవ సంభోగమున కలసిపోతివి. నీవును గ్రీష్మర్తువునందలి కోకిల మధురనాదము గల్గినట్లు మధుర సంభాషణముచే మధుర ధ్వని గల్గినదానవు. ఇట్లు పికనాదము గల్గిన నీవు పైవిధముగా శుచిరాత్రివిగా ననగా గ్రీష్మర్తువునాటి రాత్రివిగా నిందింపఁబడితివి. ఈ విషయమును నీవు స్మరింతువా?.

ఇచ్చట గ్రీష్మర్తువునందు కోకిలధ్వని చెప్పఁబడినది. కోకిల వసంతమునందుఁ గూయునేకాని గ్రీష్మమునందు గూయదుకదా! ఇది యెట్లు సరిపడునని సంశయము రావచ్చును. దానికిట సమాధాన మొసంగఁబడుచున్నది- గ్రీష్మ కాలపు రాత్రియందు వసన్తకాల సమాప్తి యగుటనుఁ బట్టి వసన్త గ్రీష్మ సంధి కాలముగా దీనిని గ్రహింపవచ్చును. లేదా ''మయాపికనాదినీ'' యను మూలమున, మయా-అపికనాదినీ- యని పదవిభాగము గావించి పిక భిన్నములగు సారికాది పక్షులవలె భాషించు దానినిగఁ జెప్పవచ్చును. లేదా గ్రీష్మమునకు తర్వాత వర్షర్తువు సన్నిహితమై యుండుటచే ''మయాపికనాదినీ'' యను మూలమున మయా + అపి + కనాదినీ-యను పదవి విభాగము వలన క శబ్దమునకు జలమర్థము కాన ''కనాదినీ'' యనగా రానున్న వర్షర్తువు నందలి జలము యొక్క ధ్వనివంటి ధ్వని కలదానవని యర్థము జెప్పవలయును. ''పికనాదినీ'' అనునది ''పికనాదిని''గనో, అపికనాదినిగనో, కనాదినిగనో విభజించి గ్రీష్మర్తు రాత్రియని నేర్పడిన యనుపపత్తినిఁ బరిహరించు కొనవలయును. 74

శ్లో. భుఞ్జానస్య నవం నిమ్బం పరివేవిషతీ మధౌ।
సపత్నీష్వపి యే రాగం సమ్భావ్య స్వరుషః స్మరేః॥ 90

ప. వి. భుఞ్జానస్య - నవం - నిమ్బమ్ - పరివేవిషతీ - మధౌ - సపత్నీషు - అపి - యే - రాగమ్ సమ్భావ్య - స్వరుషః - స్మరేః -

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా! పరివేవిషతీ = పరివేషణమును ననగా వడ్డనను జేయుచున్న నీవు, మధౌ = వసంతకాలమునందు, నవమ్ = క్రొత్తదైన యనగా నప్పుడే యుద్భవించుటవలన గోమలమైన, నిమ్బం = వేపాకును, ననగా దానితో జేయబడిన పచ్చడిని, భుఞ్జానస్య = తినుచున్న, మే = నాకు, సపత్నీషు అపి = ఇతర భార్యల యందును ననగా నీ సవతులయందును, లేదా భుఞ్జానస్య = తినుచున్న, మే = నాకు, మధౌసత్యపి = తేనెయున్నను, నవం = నూతనమైన, నిమ్బం = వేప పచ్చడిని, పరివేవిషతీ = వడ్డించుచున్న నీవు, సపత్నీష్వపి = సవతులయందును, మే = నాయొక్క, రాగం = అనురాగమును, సమ్భావ్య = కల్పించి, లేదా యూహించి,

"వసన్తే భ్రమణం పథ్యమథవా నిమ్బభోజనమ్।
అథవా యువతీ భార్యా అథవా వహ్నిసేవనమ్॥"

అను వైద్య శాస్త్రము ననుసరించి వసన్తమున నన్ను వేపపచ్చడిని దినిన వానినిగా జూచి, తక్కిన పడుచు భార్యలయందు దన్నుజేర్చుకొని నట్లుగా భావించియో లేదా చక్కెరతో జేసిన కుడుములు మున్నగు రుచికరములగు పిండివంటలున్నను, చేదైన వేపపచ్చడి యందతని కెప్పుడభిరుచి గల్గినదో, అప్పుడు మంచి యందగత్తెనగు నేనున్నను నన్ను వదలి నాకంటెను హీనలైన సవతులయందు వీనికి ననురక్తి యసంభవము గాదని భావించి యట్లు చేసితివని యర్థము. స్వరుషః = ఆ తరుణమున తనయొక్క కోపములను, స్మరేః = స్మరింతువా?.

**సమాసములు :**

సపత్నీషు : సమానః పతి: యాసాం తాః = సపత్న్యః, తాసు = సపత్నీషు।

స్వరుషః : స్వస్యాః రుషః = స్వరుషః, తాః = స్వరుషః।

**భావము :**

వడ్డించుచున్న నీవు వసన్తకాలమునందు వైద్యశాస్త్రము ననుసరించి వడ్డించిన వేపకూరను, లేదా వేపపచ్చడినిఁ దినుచున్న నాకు తనకంటె నందచందములలో తక్కువ యైన సవతులయందనురాగముండునని నీవు యూహించి నాపైఁ జూపిన కోపములను స్మరింతువా? అనఁగా మధుర పదార్థము లున్నను వానినిఁ బుచ్చుకొనక చేదైన వేపపచ్చడినిఁ దినుచున్న నన్నుఁ గాంచి, నీవు అందగత్తెనగు నేనున్నను మధుర పదార్థమును వదలి చేదైన వేపపచ్చడి నితడు తినుచున్నట్లు నాకంటె నందమున హీనలైన సవతుల యందును నితని కనురాగము గల్గుట యసంభవము గాదని'' యూహించి నాపై రోషములనుఁ జూపితివి. అ రోషముల నిప్పుడు నీవు స్మరింతువా? యని యాశయము.

లేదా వసంతమునందు నూతనముగా నుద్భవించిన యాకులు పూలు గల్గిన వేపకూరనుఁ దినుచున్ననాకు, సవతులపై ననురాగముండునని యూహించి, మాటిమాటికి నా వేపకూరనే నాకు భోజనమునకు వడ్డించుచు, భోజనపాత్రకుఁ జుట్టును దానినిఁ జల్లుచు నీ కోపములనుఁ ప్రకటించితివి. వానిని నీవు స్మరింతువా? మిక్కిలి తియ్యనైనట్టి చక్కెరతోఁజేసిన పిండి వంటలున్నను నితనికి మిక్కిలి చేదైన వేపకూరయందెప్పుడు అభిరుచి యున్నదో, అప్పుడు నాకంటె నందచందములలో హీనలైన సవతుల యందును వీని కనురాగముండునని భావించి పలుమాఱులు వేపకూరనే నాకు వడ్డించి నీ కోపములను నాపైఁ ప్రకటించితివి. వానిని స్మరింతువా? యని యాశయము. ॥90॥

7)

శ్లో. స్మర శార్కర మాస్వాద్య త్వయా రాద్ధమితి స్తువన్।
స్వనిన్దారోష రక్తాత్తు యదభైషం తవాధరాత్॥ 91

ప. వి. స్మర - శార్కరం - ఆస్వాద్య - త్వయా - రాద్ధం - ఇతి - స్తువన్ - స్వనిన్దారోష రక్తాత్ - తు - యత్ - అభైషమ్ - తవ - అధరాత్।

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా! త్వయా = నీచే, రాద్ధం = వండి సిద్ధము చేయఁబడిన, శార్కరమ్ = చక్కెరతోఁ చేయఁబడిన పిండివంటను, ఆస్వాద్య = ఆస్వాదించి, స్తువన్ = ఇది యన్నిటికంటెను అధికమైన రుచిగల్గి యున్నదని మెచ్చుచున్న నేను, స్వనిన్దారోషరక్తాత్; స్వ = పెదవియైన తానుగూడ నన్నింటిలోఁ జేరి యున్నందువలన, నా పెదవి తనకును నింద యేర్పడినదని, రోష = రోషముచే, రక్తాత్ = ఎఱ్ఱనైన, తవ = నీయొక్క, అధరాత్ = పెదవివలన, యత్ = ఎందువలన, అభైషమ్ = భయపడితినో, తు = దానిని, స్మర = స్మరింపుము.

సమాసములు :

శార్కరమ్ : శర్కరాయాః వికారః = శార్కరమ్, తత్ = శార్కరమ్.
స్వనిన్దారోషరక్తాత్ : స్వస్యనిన్దా = స్వనిన్దా, స్వనిన్దయారోషః = స్వనిన్దారోషః. స్వనిన్దారోషేణ రక్తః = స్వనిన్దారోషరక్తః, తస్మాత్ = స్వనిన్దారోషరక్తాత్।

భావము :

ఓ ప్రియురాలా! నీవు చక్కెరతో నిర్మించిన పిండి వంటనుఁదిని యిది యన్నిటికంటెను మిక్కిలి రుచిగా నున్నదని మెచ్చుచుంటిని. అప్పుడు నీ పెదవి దానిని విని తానుగూడ నన్నింటిలోఁ జేరి యున్నందువలన తానును రుచి లేనిదిగాఁ జెప్పఁబడినట్లు భావించి యీ నిందవలని రోషముతో నెఱ్ఱఁబడినట్లు గానవచ్చుచుండినది. దానిని నేనుఁజూచి భయపడితిని. ॥91॥

శ్లో॥ ముఖాదారభ్య నాభ్యన్తం చుమ్బం చుమ్బం న తృప్తవాన్।
న ప్రాపం చుమ్బితుం యత్తే ధన్యా తచ్చుమ్బతు స్మృతిః॥ 92

ప. వి. ముఖాత్ - ఆరభ్య - నాభ్యన్తమ్ - చుమ్బమ్ చుమ్బమ్ - న - తృప్తవాన్ - ప్రాపమ్ - చుమ్బితుమ్ - యత్ - తే - ధన్యా - తత్-చుమ్బతు - స్మృతిః।

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా! ముఖాత్ = ముఖము నారంభించి, నాభ్యన్తమ్ = పొక్కిలి వఱకును, చుమ్బమ్ చుమ్బమ్ = ముద్దిడుకొని, ముద్దిడుకొని, న తృప్తవాన్ సన్ = తృప్తిఁ బొందని వాడనగుచు, తే = నీయొక్క, యత్ = రతిగృహరూపమైన యవయవమును, చుమ్బితుమ్ = ముద్దిడుకొనుటకు, న ప్రాపమ్ = నీవు చేతులతో నడ్డగించుట వలననో, మూయుటవలననో, యవకాశమునుఁ బొందక పోతిని, తత్ = ఆ రతిగృహరూపమైన యంగమును, ధన్యాః = భాగ్యముగల్గిన, స్మృతిః = నీయొక్క స్మృతి, చుమ్బతు = స్పృశించునుగాత. అనగా నా యంగము నీ స్మృతికి విషయమగునుఁగాత. అట్లు ముద్దిడుకొనఁబడని యా యంగమును స్మరించుమని యర్థము. చక్రవర్తినైనను నాకు, ఆ రతిమన్దిరమును ముద్దిడ యోగ్యత లేక పోయినది. కాని భాగ్యము గల్గిన నీ స్మృతి, యెట్టి యవరోధములు లేకుండ దానిని ముద్దిడుకొనఁ గల్గినది. అనగా విషయముఁ జేసికొనగల్గినదని యర్థము.

**సమాసములు :**

**నాభ్యన్తమ్** : నాభిః అన్తే యస్యతత్ = నాభ్యన్తమ్, తత్ = నాభ్యన్తమ్ ।

**భావము :**

ఓ ప్రియురాలా! నీ ముఖము నారంభించి పొక్కిలి వరకును గల యవయవములను పలు మాఱులు ముద్దిడి ముద్దిడి తృప్తిఁబొందనివాడనై, నీ రతిగృహమగు నవయవమును ముద్దిడు కొనుటకుఁ బ్రయత్నించితిని. కాని నీవు

చేతులతో సద్దగించుట వలననో, మూయుట వలననో దానిని ముద్దిడ నవకాశము నాకుఁగలుగలేదు. ఆ యంగమునుఁ జుమ్బనము గావించుట కనగా స్పృశించుట కవకాశము నీ స్మృతి కున్నది. కాన నది భాగ్యముగలది. అట్టి నీ స్మృతి యా రతి మందిరమగు నవయవమునుఁ జుమ్బనముఁ జేయునుగాత. అనగా విషయ ముగఁజేసికొనుగాతయని యర్థము. చక్రవర్తినైనను నాకే యా యజ్ఞము ముద్దిడు కొనుట కవకాశము లేకపోయినది. కాని నీ స్మృతులకా యవకాశము లభించినది. కాననది ధన్యయైనది. అతిరాగముతో నీ రతిమందిరమును ముద్దిడుకొనుటకై యారంభించిన నాకు నీ వవకాశమీయ లేదు. కాన దానిని స్మరింతువా? యని యాశయము. ముఖము - కన్నులు - స్తనములు - బాహుమూలము - నాభిమూలము - స్మరమన్దిరము అను నీ యవయవములు చుమ్బన స్థానములు ॥92॥

శ్లో॥ కమపి స్మరకేళిం తం స్మర యత్ర భవన్నితి ।
మయా విహిత సమ్బుద్ధిర్వ్రీడితా స్మితవత్యసి ॥ ॥93॥

ప. వి. కమ్ - అపి - స్మరకేళిమ్ - తమ్ - స్మర - యత్ర - భవన్ - ఇతి - మయా - విహిత - సమ్బుద్ధిః - వ్రీడితా - స్మితవతీ - అసి .

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా! కమపి = అనిర్వచనీయమైన, తమ్ = అతిశయమగు నానంద మొసంగెడి, స్మరకేళిమ్ = కామకేలిని ననగా విపరీత సురతమును ననగా పురుషాయితమును, స్త్రీ పురుషుని వలె సంభోగమునందు వ్యవహరించు నట్టి వ్యాపారమును, స్మర = స్మరించుము. యత్ర = ఏ కామక్రీడయందు, మయా = నాచేత, "హే భవన్ = ఓ పూజ్యుడా', ఇతి = అని, విహితసమ్బుద్ధిః =, విహిత = చేయఁబడిన, సమ్బుద్ధిః = పిలుపు గల్గిన దానవై యనగా పురుషుని వలె నాచరించుటవలన "భవన్" యని పుంలిఙ్గ నిర్దేశము తోఁగూడిన పిలుపు గల దానవై (త్వం = నీవు) వ్రీడితా = సిగ్గుపడినదానవై, స్మితవతీ = (తన నేర్పునుఁజూపుటవలనఁ గల్గిన సంతోషమువలన) మందహాసము గావించిన దానవుగా, అసి = అగుచున్నావు. పురుషాయితత్వము వలన సిగ్గు, సంతోషము వలన చిరునవ్వు కలిగినవని యర్థము.

**సమాసములు :**

**స్మరకేలిమ్ :** స్మరస్యకేలిః = స్మరకేలిః, తామ్ = స్మరకేలిమ్ ।

**విహిత సమృద్ధిః :** విహితా సమృద్ధిః యస్యాస్సా = విహిత సమృద్ధిః ।

**వ్రీడితా :** వ్రీడా అస్యాః సఞ్జాతేతి = వ్రీడితా ।

**స్మితవతీ :** స్మితమస్యాః అస్తీతి = స్మితవతీ ।

**భావము :**

ఓ ప్రియరాలా! చెప్పశక్యముగాని మహానందము నొసంగునట్టి విపరీత సురతమనెడి కామకేలిని స్మరింపుము. ఆ కామకేలి యందు నేను నిన్ను పుంలిఙ్గ నిర్దేశముతో "హే భవన్" యని పిలిచితిని. నీవు పురుషునివలె నాచరించు చుండుట వలన నట్లు నిన్ను బిలిచితిని. అట్లు కానిచో నిన్ను 'హే భవతి" యని స్త్రీలింగముతో బిలువ వలసి యుండెడిది. అప్పుడు నీవు నీ పురుషాయితత్వము నకు సిగ్గు బడిన దానవై, సంతోషము వలన మందహాసము గావించితివి ॥93॥

**శ్లో. నీలదా చిబుకం యత్ర మదార్ద్రేన శ్రమామ్బునా ।**
**స్మర హారమణౌ దృష్టం స్వమాస్యం తత్క్షణోచితమ్॥ ॥94॥**

ప. వి. నీలత్ - ఆచిబుకం - యత్ర - మదార్ద్రేన - శ్రమామ్బునా - స్మర - హారమణౌ - దృష్టమ్ - స్వమ్ - అస్యమ్ - తత్క్షణోచితమ్ -

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా! యత్ర = ఏ విపరీత సురత కాలము నందు, మదార్ద్రేన = కపోలములయందు వ్రాయబడిన పత్త్రి భంగములయొక్క కస్తూరిచే కాలుష్యము నొందిన; శ్రమామ్బునా = స్వేదజలముచే, ఆచిబుకమ్ = గడ్డము వరకును, నీలత్ = నీలముగా నున్న, అందువలననే, గడ్డము మొలచిన దానివలెగాన వచ్చుచున్న, తత్క్షణోచితమ్, తత్క్షణ = ఆ విపరీతసురత కాలము నందు, ఉచితమ్ = తగిన (ఆ విపరీత సురతమందు, నీవు నాపై నుండుటచే నీ కణతల

నుండి జారెడి, పత్రభంగముల యొక్క, కస్తూరి మున్నగు వానితో మిలితములైన చెమట నీరు ద్రవముగా నుండుటచే దిగువకు స్రవించుట వలన నది నీ చెంపలకును గడ్డమునకు నంటినదై పురుషునికిఁదగిన మీసము వలెను గడ్డము వలెను నుండినదని యర్థము, స్వమ్ = తనదైన, అస్యమ్ = మోము, హారమణౌ = హారమందున్న రత్నమునందు (క్రిందనున్న నాచే) దృష్టమ్ = చూడఁబడినది. స్మర = దీనిని స్మరింపుము.

**సమాసములు :**

**నీలత్** : నీలంభవతీతి = నీలత్, లేదా నీలమివ ఆచరతీతి = నీలత్ ।

**ఆచిబుకమ్** : చిబుకమభివ్యాప్య = ఆ చిబుకమ్ ।

**మదాక్తేన** : మదేన అక్తమ్ = మదాక్తమ్, తేన = మదాక్తేన,

**తత్క్షణోచితమ్** : సచాఽసౌక్షణశ్చ = తత్క్షణః, తత్ క్షణస్య ఉచితమ్ = తత్క్షణోచితమ్ ।

**భావము :**

ఓ ప్రియురాలా! ఆ విపరీత సురతమందు నీ కణతలపై వ్రాయఁబడిన మకరికాది పత్రముల యొక్క కస్తూరి మున్నగు వానితోఁగూడిన చెమట నీరు స్రవించుటచే గడ్డము వరకును నీ ముఖము నల్లఁబడినదై, పురుషాయితము గావించు నీ ముఖమున మొలచిన మీసమువలెను గడ్డము వలెను నుండి యా సమయమునకు తగిన పురుషవేషమును నీ ముఖమున కొసంగినది. నేను దిగువ నుండుటచే, ఆ ముఖమును హారమునందలి రత్నమధ్యమునఁ జూడ గల్గితిని. దీనిని నీవు స్మరింపుము. ॥94॥

**శ్లో. (స్మర తన్నఖమత్రోరౌ కస్తేధా(దా)దితి తేమృషా ।**
**హ్రీ దైవతమలుమ్పం యద్వ్రతం రతపరోక్షణమ్ ॥)**

ప. వి. స్మర - తత్ - నఖమ్ - అత్ర - ఊరౌ - కః - తే - అధాత్ - (అదాత్) - ఇతి - తే - మృషా - హ్రీదైవతమ్ - అలుమ్పమ్ - యత్ - వ్రతమ్ - రతపరోక్షణమ్ -

అర్థము: అహమ్ = నేను, అత్ర = ఈ, తవ = నీయొక్క, ఊరౌ = తొడ యందు, కః = ఎవ్వఁడు, నఖమ్ = గోటిని, అదాత్ = ఇచ్చెను. అనగా నఖక్షతము గావించెను. ఇతి = అని, మృషా = అసత్యమును. (చెప్పు చున్న వాడనై) హ్రీదైవతమ్; హ్రీ = సిగ్గే, దైవతమ్ = అధిదేవతగాఁ గల్గిన, రతపరోక్షణమ్ = సంభోగమును దూరము గావించెడి బ్రహ్మ చర్య రూపమైన సురత ప్రతిబంధకమగు, వ్రతమ్ = వ్రతమును, యత్ = ఎందువలన, అలుమ్పమ్ = లోపింపఁజేసితినో, తత్ = దానిని, స్మర = స్మరింపుము. పరపురుషుని తోఁటి సంబంధ మేర్పడిన దను సందే హముఁగల్గించుటకై యసత్యముఁజెప్పి మఱియొక రసము నుద్భవింపఁ జేసి లజ్జచే నేర్పడిన సురతవైముఖ్యమునెట్లు తొలగించితినో, దానిని స్మరింపుము. వ్రతమెవ్వఁడును, దేవతతోఁగూడినదిగాన నిటు హ్రీదైవత మని చెప్పఁబడినది.

**సమాసములు :**

**హ్రీదైవతమ్ :** హ్రీః దైవతమ్ యస్యతత్ = హ్రీదైవతమ్ ।
**రతపరోక్షణమ్ :** రతమ్ పరోక్షయతీతి = రత పరోక్షణమ్, తత్ = రతపరోక్షణమ్ ।

**భావము :**

నీ తొడపై నెవ్వఁడు గోట గాయపఱచెనని నేనసత్యముఁజెప్పుచు సిగ్గునే దేవతగాఁగల్గిన సురతమును దూరము గావించెడి బ్రహ్మచర్యవ్రతమును లోపింపఁ జేసితిని. పరపురుష సంపర్క సంశయమునుఁగల్గించుటకై యసత్యముఁ జెప్పి దానిచే మఱియొక రసము నుద్భవింపఁజేసి, లజ్జవలన నీయెడ నేర్పడిన సంభోగ వైముఖ్యమునుఁదొలగించితిని. దానిని స్మరింపవా ?

ఈ శ్లోకము ప్రక్షిప్తముగాన మల్లినాథసూరి వ్యాఖ్యానించలేదు. నారాయణభట్టు వ్యాఖ్యానించుట వలన నిందుఁ జేర్పఁబడినది.

శ్లో. వనకేలౌ స్మరాశ్వత్థదలం భూపతితం ప్రతి ।
దేహి మహ్యా ముదస్యేతి మద్గిరా వ్రీడితాసియత్॥ 95

ప.వి. వనకేలౌ - స్మర - అశ్వత్థదలమ్ - భూపతితమ్ - ప్రతి - దేహి - మహ్యమ్ - ఉదస్య - ఇతి - మద్గిరా - వ్రీడితా - అసి - యత్-

అర్థము: కించ = మఱియు, హే చారుశీలే = ఓ మంచినడవడికగలదానా ! వనకేలౌ = ప్రమదవనమునందు విహరించునపుడు, భూపతితమ్ = చెట్టు నుండి భూమిపైఁబడిన, అశ్వత్థదలమ్ ప్రతి = రాగియాకునుఁగూర్చి, ఉదస్య = ఎత్తి, మహ్యమ్ = నాకు (నలునకు) దేహి = ఇమ్ము, ఇతి = అనెడి, మద్గిరా = నా మాటచే, యత్ = ఎందువలన, వ్రీడితా = సిగ్గు పడిన దానవుగా, అసి = అగుచున్నావో, తత్ = దానిని స్మరింపుము. వరాఙ్గము రావియాకువలె నుండుటచే, దానినిమ్మని యడుగుట, రహస్యాఙ్గము నిమ్మనెడి యభిప్రాయమును సూచించును. అందువలన నామె సిగ్గు పడినదని యర్థము. సాముద్రిక శాస్త్రమందు--

"అశ్వత్థ దళసఙ్కాశం గుహ్యం గూఢమనిశ్చితమ్।
య్యస్యాః సా సుభగాకన్యా పూర్వపుణ్యైరవాప్యతే॥"

యని రాగియాకువంటి వరాఙ్గముగల కన్య సౌభాగ్యవన్తురాలు. అట్టి కన్య పూర్వపుణ్యముల చేతనే లభ్యమగునని చెప్పఁబడినది.

**సమాసములు :**

వనకేలౌ : వనేకేలిః = వనకేలిః, తస్మిన్ = వవకేలౌ।

అశ్వత్థదలమ్: అశ్వత్థస్యదలమ్ = అశ్వత్థదలమ్, తత్ = అశ్వత్థదలం।

భూపతితమ్ : భువిపతితమ్ = భూపతితమ్, తత్ = భూపతితమ్।

మద్గిరా : మమ గీః = మద్గీః, తయా = మద్గిరా।

**భావము :**

ఓ సౌశీల్యవతీ! మనము ప్రమదవనమునందు విహరించునపుడు రావి చెట్టు నుండి భూమిపైఁ బడిన రావియాకు నెత్తి యిమ్మని నిన్నడుగగా నీవు

నామాటచే సిగ్గు పడితివి. (ఏలయనగా నా యాకు నీ వరాఙ్గము నాకృతి యందుం డుట వలస దానినిమ్మని యడుగుటను, వరాఙ్గము నిమ్మనెడి యభిప్రాయము గల్గినదిగా భావించి సిగ్గుపడితివి.) దానిని నీవు స్మరింతువా? ॥95॥

శ్లో. **ఇతి తస్యా రహస్యాని ప్రియే శంసతి సాఽన్తరా।**
**పాణిభ్యాం పిదధే తస్యాః శ్రవసీ హ్రీవశీకృతా॥** 96

ప. వి. ఇతి - తస్యాః - రహస్యాని - ప్రియే - శంసతి - సా అన్తరా - పాణిభ్యామ్ - పిదధే - తస్యాః - శ్రవసీ - హ్రీవశీకృతా.

అర్థము: ప్రియే=ప్రియుఁడైన నలుఁడు, తస్యాః=ఆ దమయన్తియొక్క, రహస్యాని=ఏకాంతమందలి చేష్టలను, ఇతి=ఇట్లు, శంసతి సతి=చెప్పగా, సా=ఆ దమయన్తి హ్రీవశీకృతా; హ్రీ=సిగ్గునకు, వశీకృతా=స్వాధీనయై, అన్తరా=మాటలమధ్య, తస్యాః=చెలికత్తెయైన కళయొక్క, శ్రవసీ=చెవులను రెంటినీ, పాణిభ్యామ్=తన చేతులతో, పిదధే=మూసినది, ఇఁక దీనికంటె నధికముగా రహస్యములనుఁ జెప్పినచో వాని నీమె వినరాదనెడి తలంపుతో నట్లు దమయన్తి చేసినదని యర్థము.

**సమాసములు :**

**హ్రీవశీకృతా :** అవశా వశాసమ్పద్య మానాకృతా = వశీకృతా హ్రియః వశీకృతా=హ్రీవశీకృతా।

**భావము :**

ప్రియుఁడైన నలుఁడు ఇట్లు దమయన్తియొక్క రహస్య విషయములనుఁ జెప్పుచుండగా నామె సిగ్గుపడినదై యిఁకనుఁ జెప్పఁబోవు రహస్యములనుఁ వినకుండుటకై తన చెలికత్తెయగు కళయొక్క చెవులను మూసినది. ॥96॥

శ్లో. కర్ణౌ పీడయతీ సఖ్యా వీక్ష్య నేత్రాసితోత్పలే।
అప్యసాదయతాం భైమీకరకోకనదౌ ను తౌ॥ 97

ప. వి. కర్ణౌ - పీడయతీ - సఖ్యాః - వీక్ష్య - నేత్రాసితోత్పలే - అపి -అసా
దయతామ్ - భైమీకరకోకనదౌ - ను - తౌ.

అర్థము: సఖ్యాః = చెలికత్తెయగు కళయొక్క, నేత్రాసితోత్పలే; నేత్ర =
కన్నులనెడి, అసితోత్పలే = నల్లకలువలు, కర్ణౌ = ఆమెయొక్క
రెండు చెవులను, పీడయతీ = పీడించువానినిగా, వీక్ష్య = చూచి, భైమీ
కరకోకనదే, భైమీ = దమయన్తియొక్క, కర = రెండు చేతులనెడి,
కోకనదేః = ఎఱ్ఱకలువలుగూడ, తౌ = ఆ చెవులను, ఆసాదయతాం ను =
అసూయతోఁ గూడినవై పీడింపవాయేమి! తప్పక పీడించును.

**సమాసములు :**

**నేత్రాసితోత్పలే :** అసితేచ తే ఉత్పలేచ = అసితోత్పలే, నేత్రే ఏవ
అసితోత్పలే = నేత్రాసితోత్పలే, తే = నేత్రాసితోత్పలే।
**భైమీకరకోకనదే :** కరావేవ కోకనదే = కరకోకనదే, భైమ్యాః కరకో
కనదే = భైమీకరకోకనదే।

**భావము :**

చెలికత్తెయగు కళయొక్క కన్నులనెడి కలువలు, ఆమె రెండు చెవు
లనుఁ బీడించుటఁగాంచి, దమయన్తి యొక్క రెండు చేతులనెడి యెఱ్ఱకలువలు
గూడ నామె చెవులను పీడింపఁబోయినవా యనునట్లుండెను. దమయన్తి రహస్య
ములను వినకుండఁజేయుటకై పైవిధముగా చెలికత్తెయొక్క చెవులను
మూయగా నప్పటి విషయము నిట కవి వర్ణించుచున్నాడు. చెలికత్తెయొక్క
కన్నులు నల్లకలువలవలె వెడల్పుగనుఁ బొడవుగను నుండి చెవులనంటి
యున్నవి. అందువలన నవి యామెయొక్క చెవులనుఁ బీడించినట్లు భావింపఁ
బడినది. నల్లకలువలామె యొక్క చెవులనుఁ బీడించినపుడు ఎఱ్ఱకలువ లేల

పీడింపరాదను భావముతో నా దమయన్తి యొక్క రెండు చేతులనెడి యెట్టికలు వలు గూడ నామె చెలికత్తెయొక్క చెవులను మూసినపుడు పీడింపఁబోయినవో యనునట్లుండెనని యాశయము. ॥97॥

శ్లో. తత్ప్రవిష్టం సఖీకర్ణౌ పత్యురాలపితం హ్రియా।
పిదధావివ వైదర్భీ స్వరహస్యాభిసన్ధినా॥ 98

ప. వి. తత్ - ప్రవిష్టం - సఖీకర్ణౌ - పత్యుః - ఆలపితం - హ్రియా - పిదధౌ - ఇవ - వైదర్భీ - స్వరహస్యాభిసన్ధినా.

అర్థము: వైదర్భీ = దమయన్తి, సఖీకర్ణౌ; సఖీ = చెలికత్తెయగు కళయొక్క కర్ణౌ = చెవులను, ప్రవిష్టం = ప్రవేశించిన, పత్యుః = భర్తయైన, నలునియొక్క, తత్ = పూర్వముఁ జెప్పఁబడిన, ఆలపితం = తన రహస్య సంభాషణమును, హ్రియా = సిగ్గుచే, స్వరహస్యాభిసంధినా; స్వ = తనదైన, రహస్య = రహస్యపు వ్యాపారమును, అభిసంధినా = దాచవలెననెడి యభిప్రాయముతో, పిదధౌ = మూసెను. ఎవడైనను దాచఁదగిన ద్రవ్యమును పెట్టెయందుంచి దానికి వెలుపలఁ దెలియ కుండుటకై మూతలో భద్రముచేయునో యట్లే యీామెయు గావించెనని యర్థము.

**సమాసములు ;**

**సఖీకర్ణౌ** : సఖ్యాః కర్ణౌ = సఖీకర్ణౌ। తౌ = సఖీకర్ణౌ।
**స్వరహస్యాభిసన్ధినా** : స్వస్యరహస్యం = స్వరహస్యం, స్వరహస్యస్య అభిసంధిః = స్వరహస్యాభిసంధిః, తేన = స్వరహస్యాభిసంధినా।

**భావము ;**

ఆ దమయన్తి చెలికత్తెయైన కళయొక్క చెవులలోఁబడిన, భర్తచెప్పిన తన రహస్య వ్యాపారమునకు సంబంధించిన సంభాషణమును, సిగ్గుచే బయటికి రానీయక యామె చెవులను **మూ**సెనో యనునట్లుండెను. ॥98॥

శ్లో. **సమాలోక్య ప్రియాకేలిం నలే సోల్లుణ్ఠహాసిని।**
**ఆరాత్తత్త్వ మబుద్ధ్వాఽపి సఖ్యః సిస్మియిరేపరాః** 99

ప. వి. సమాలోక్య - ప్రియాకేలిమ్ - నలే - సోల్లుణ్ఠహాసిని - ఆరాత్ - తత్త్వమ్ - అబుద్ధ్వా - అపి - సఖ్యః - సిస్మియిరే - అపరాః -

అర్థము: తమ్ = ముందుఁ జెప్పఁబడిన, ప్రియాకేలిమ్; ప్రియా = ప్రియురాలి యొక్క, కేలిమ్ = ఆటను ననగాఁజెలికత్తెయొక్క చెవులను మూయుట యను వినోద కార్యమును, ఆలోక్య = చూచి, నలే = నలుఁడు, సోల్లుణ్ఠహాసిని సతి = పరిహాసముతో నవ్వగా, ఆరాత్ = దూరమునుండి, అపరాః = కళకంటె భిన్నలైన చెలికత్తెలు, తత్త్వమ్ = యథార్థమైన విషయమును, అబుద్ధ్వాఽపి = తెలియకయు, సిస్మియిరే = నవ్విరి వారికి విషయముఁ దెలియక పోయినను నలుఁడు నవ్వినందువలన నవ్విరని యర్థము.

**సమాసములు ;**

**ప్రియాకేలిమ్:** ప్రియాయాః కేలిః = ప్రియాకేలిః, తమ్ = ప్రియాకేలిమ్।

**సోల్లుణ్ఠహాసిని :** సోల్లుణ్ఠమ్ హసతీతి = సోల్లుణ్ఠహాసీ, తస్మిన్ = సోల్లుణ్ఠహాసిని।

**అబుద్ధ్వా :** న బుద్ధ్వా = అబుద్ధ్వా।

**భావము :**

ముందు చెప్పిన దమయన్తియొక్క యాటలను, అనగా చెలికత్తె యొక్క చెవులను మూయుట మున్నగు వినోదములఁజూచి, నలుడు నవ్వగా, దూరము నందున్న యితర సఖులు గూడ నా విషయమునుఁ దెలుసుకొనకయే నవ్విరి. ॥99॥

శ్లో. దమ్పత్యోరుపరి ప్రీత్యా సాధరాప్సరస స్తయోః।
వవృషుః స్మిత పుష్పాణి సురభీణి ముఖానిలైః॥ 100

ప. వి. దమ్పత్యోః - ఉపరి - ప్రీత్యా - తాః - ధరాప్సరసః - తయో -
వవృషుః - స్మిత పుష్పాణి - సురభీణి - ముఖానిలైః.

అర్థము: తాః = ముందుఁ జెప్పబడిన, ధరాప్సరసః = మాలోకపుటప్సరసలతో సమానులైన చెలికత్తెలు, దమ్పత్యోః = భార్యాభర్తలైన, తయోః = ఆ దమయన్తీ, నలులయొక్క, ఉపరి = పైన, ప్రీత్యా = ప్రేమచే ననగా సంతోషముచే ననగా వారి వ్యాపారమునుఁ జూచుటవలని యానన్దముచే, ముఖానిలైః = నిట్టూర్పు గాలులచే, సురభీణి = పరిమళములు గల్గిన, స్మిత పుష్పాణి = చిఱునగవులనెడి పుష్పములను, వవృషుః = వర్షించిరి. చెలికత్తెలు వారిఱువురిని చిఱునగవులతోఁ జూచిరని యర్థము.

**సమాసములు :**

దమ్పత్యోః : జాయా చ పతిశ్చ = దమ్పతీ, తయోః = దమ్పత్యోః।
స్మితపుష్పాణి: స్మితాన్యేవ పుష్పాణి, స్మిత పుష్పాణి; తాని = స్మిత పుష్పాణి।

**భావము :**

భూలోకపుటప్సరసలైన యా చెలికత్తెలు దమ్పతులగు నా నలదమయన్తుల చేష్టలనుఁజూచుటచే నానందించిన వారలైఁతమ నిట్టూర్పుగాడ్పులచే పరిమళించు చిఱునగవులనెడి పూవులను వర్షించిరి. అనగా చెలికత్తెలు వారిఱువురిని, చిఱునగవుతోఁగాంచిరని యాశయము. ॥100

శ్లో. తదాస్యహసితాజ్జాతం స్మితమాసామభాసత ।
ఆలోకాదివ శీతాంశోః కుముదశ్రేణి జృమ్భణమ్ ॥ 101

ప.వి. తదాస్య హసితాత్ - జాతమ్ - స్మితమ్ - ఆసామ్ - అభాసత - ఆలోకాత్ - ఇవ - శీతాంశోః - కుముదశ్రేణి జృమ్భణమ్ -

అర్థము: తదాస్య హసితాత్; తత్ = నలునియొక్క, ఆస్య = ముఖమునందలి, హసితాత్ = నవ్వువలన, జాతమ్ = ఏర్పడిన, స్మితమ్ = చిఱునగవు, శీతాంశోః = చంద్రునియొక్క, ఆలోకాత్ = వెలుగువలన, జాతమ్ = ఏర్పడిన, కుముదశ్రేణి జృంభణమివ; కుముదశ్రేణి = కలువల పఙ్త్తులయొక్క, జృంభణమివ = వికాసమో యనునట్లు, అభాసత = ప్రకాశించినది.

సమాసములు :

తదాస్యహసితాత్: తస్య ఆస్యమ్ = తదాస్యమ్, తదాస్యస్యహసితమ్ = హసితమ్, తస్మాత్ = తదాస్యహసితాత్ ।
కుముదశ్రేణీ జృంభణమ్: కుముదానామ్ శ్రేణిః = కుముదశ్రేణిః, కుముదశ్రేణేః - జృంభణమ్ = కుముదశ్రేణీ జృంభణమ్ ।

భావము :

నలుని మోమునందలి నవ్వునుఁజూచి చెలికత్తెలు గావించిన చిఱునగవు చంద్రకాన్తిచే కలువలపఙ్త్తుల వికాసమువలె శోభించినది. ॥101॥

శ్లో. ప్రత్యభిజ్ఞాయ విజ్ఞాఽథ స్వరం హాస వికస్వరమ్ ।
నఖ్యాస్తాసు స్వపక్షాయాః కలాజాత బలాఽజని ॥ 102

ప.వి. ప్రత్యభిజ్ఞాయ - విజ్ఞా - అథ - స్వరమ్ - హాసవికస్వరమ్ - సఖ్యాః - తాసు - స్వపక్షాయాః - కలా - జాతబలా - అజని -

అర్థము: అథ = చెలికత్తెలు నవ్విన పిదప, విజ్ఞా = మిక్కిలి చతురురాలైన, కలా = కలయను చెలికత్తె, తాసు = స్మితమును గావించిన చెలికత్తెల మధ్య, స్వపక్షాయాః = తనకు సహాయమైన, అనగా తనకు స్నేహితు

రాలైన, సఖ్యాః = ఒకానొక చెలికత్తెయొక్క, హాసవికస్వరమ్; హాస = నవ్వుతో, వికస్వరమ్ = వికాసము నొందిన, స్వరమ్ = ధ్వనిని, ప్రత్యభిజ్ఞాయ = గుర్తించి, జాతబలా; జాత = ఉత్పన్నమైన, బలా = సామర్థ్యముగల్గినదిగా, అజని = ఏర్పడినది.

**సమాసములు :**

హాసవికస్వరం: హాసేనవికస్వరః, హాసవికస్వరః, తమ్ = హాసవికస్వరమ్।

జాతబలా : జాతం బలం యస్యాస్సా = జాతబలా ।

**భావము :**

ఇట్లు చెలికత్తెలు నవ్విన పిదప మిక్కిలి నేర్పరియైన కళ, నవ్వినట్టి యా చెలికత్తెలమధ్య తనకు చెలికత్తె యగు నొకానొకతెయొక్క నవ్వుచే నామె యొక్క కంఠధ్వనిని గుర్తించి, దమయన్తి మూసినట్టి తన చెవులను విడిపించుకొను విషయమున శక్తిని బొందినదైనది. ॥102॥

శ్లో. సాఽహూయోచ్చైరథో చేతామేహి స్వర్గేణ వఞ్చితే । 103
పిబ వాణీః సుధావేణీర్నృప చన్ద్రాస్య సున్దరీ ॥

ప.వి. సా - ఆహూయ - ఉచ్చైః - అథ - ఊచే - తామ్ - ఏహి - స్వర్గేణ - వఞ్చితే - పిబ - వాణీః - సుధావేణీః - నృపచన్ద్రాస్య - సున్దరీ.

**అర్థము:** అథ = ఇట్లు స్వరమును గుర్తించినపిదప, సా = ఆ కళ, తామ్ = ఆ చెలికత్తెను, ఉచ్చైః = బిగ్గఱగా, ఆహూయ = పిలచి, స్వర్గేణ = స్వర్గసుఖముచే, వఞ్చితే = మోసగింపఁబడిన దానవైన, సుందరి = ఓ యందగత్తా ! ఏహి = రమ్ము, నృపచన్ద్రాస్య = రాజచన్ద్రునియొక్క, వాణీః = వాగ్రూపములైన, సుధావేణీః = అమృత ప్రవాహములను, పిబ = యథేచ్ఛగా పానముఁ జేయుము. ఇతి = అని, ఊచే = చెప్పెను. స్వర్గమందు చన్ద్రునుండి వెల్వడిన యమృతమునకు సాటియైనట్టి, రాజ

చన్ద్రముఖమునుండి వెల్వడిన మాటలనెడి యమృత ప్రవాహమునుఁ బానము గావించి స్వర్గసుఖమనుభవింపుమని యర్థము.

**సమాసములు :**

సుధావేణీః : సుధాయాః వేణ్యః = సుధావేణ్యః, తాః = సుధావేణీః ।
నృపచన్ద్రస్య: నృప ఏవ చన్ద్రః = నృప చన్ద్రః, తస్య నృపచన్ద్రస్య ।

**భావము :**

ఇట్లు చెలికత్తెయొక్క కణ్ఠధ్వనిని గుర్తించిన పిదప, కళ, యాచెలికత్తెను, బిగ్గరగాఁ బిలచి "నీవు స్వర్గసుఖమునుఁ గల్గించెడి నలుని మాటలను వినక పోవుటచే స్వర్గమునుఁ బోగొట్టుకొనిన దానవైతివి. కాననో సుందరీ ! రమ్ము, రాజచన్ద్రుఁడైన నలునియొక్క ముఖమునుండి వెల్వడు వాక్య సుధా ప్రవాహము ననుభవించి స్వర్గసుఖము ననుభవింపుము." అని పలికెను. 108

శ్లో. సాఽశృణోత్తస్య వాగ్భాగమనత్యాసత్తిమత్యపి ।
కల్పగ్రామాల్ప నిర్ఘోషం బదరీవ కృశోదరీ ॥ 104

ప.వి. సా - అశృణోత్ - తస్య - వాగ్భాగమ్ - అనత్యాసత్తిమతీ - అపి - కల్పగ్రామాల్ప నిర్ఘోషమ్ - బదరీ - ఇవ - కృశోదరీ ॥

అర్థము: కృశోదరీ = పలుచని యుదరముగల్గిన, సా = ఆ పిలువఁబడిన, చెలికత్తె, అనత్యాసత్తిమతీ అపి; అనతి = తక్కువైన, ఆసత్తిమత్యపి = సామీప్యముగలదైనను ననగా కొంచెము దూరమువందున్నదైనను, తస్య = ఆ నలునియొక్క, వాగ్భాగమ్ = తర్వాతఁ జెప్పిన వాక్యముల యంశమును, కల్పగ్రామాల్ప నిర్ఘోషమ్; కల్పగ్రామస్య = బదరికాశ్రమమునకు సమీపము నందున్న కల్పమను గ్రామముయొక్క, అల్ప = కొంచెమైన, నిర్ఘోషమ్ = ధ్వనిని, బదరీవ = బదరికాశ్రమ మందలి జనమువలె, అశృణోత్ = వినెను. సమీపమునందున్న గ్రామముల యందలి యొండొరుల సల్లాపములు వినఁబడుచుండును. ఆ విధముగనే చెలికత్తె నలుని వాక్యములను వినినదని యర్థము.

సమాసములు :

వాగ్భాగమ్ :వాచాం భాగః=వాగ్భాగః, తమ్=వాగ్భాగమ్ ।
అనత్యాసత్తిమతీ: అత్యన్తమాసత్తిః=అత్యాసత్తిః, అత్యాసత్తిః అస్యాః అస్తీతి=అత్యాసత్తిమతీ, న అత్యాసత్తిమతీ=అనత్యాసత్తిమతీ ।
కల్పగ్రామాల్ప నిర్ఘోషమ్: కల్ప ఇతి గ్రామః, కల్పగ్రామః, అల్పశ్చాసౌ నిర్ఘోషశ్చ అల్పనిర్ఘోషః, కల్పగ్రామస్య అల్పనిర్ఘోషః = కల్పగ్రామాల్ప నిర్ఘోషః, తమ్=కల్పగ్రామాల్ప నిర్ఘోషమ్ ।
కృశోదరీ : కృశముదరమ్ యస్యాస్సా=కృశోదరీ ।

భావము :

కృశోదరి యగు నా పిలువఁబడిన చెలికత్తె, కొంతదూరమునందున్నను నలుని వాక్యముల యంశమును, బదరికాశ్రమ మందలి జనము, దానికి కొంచెము సమీపమందున్న కల్పమను పేరుగల గ్రామము నందలి మునుల కలకలధ్వనిని వినునట్లు, వినినది. కల్పగ్రామమున మునుల సల్లాపధ్వనిని, బదరికాశ్రమ వాసులకు వినఁబడునని వాడుక యచ్చటఁగలదు. ఏలయనగా నా గ్రామము బదరికాశ్రమమునకుఁగొంచెము దూరమున నుండును. ॥104॥

శ్లో. అథ స్వపృష్ఠనిష్ఠాయాః శృణ్వన్త్యాః నైషధాభిధాః ।
నలమౌళిమణౌ తస్యా భావమాకలయత్ కలా ॥ 105.

ప.వి. అథ - స్వపృష్ఠనిష్ఠాయాః - శృణ్వన్త్యాః - నైషధాభిధాః - నలమౌలి మణౌ - తస్యాః - భావమ్ - ఆకలయత్ - కలా.

అర్థము. అథ=చెలికత్తెను పిలిచిన పిదప, కలా=కళ, స్వపృష్ఠనిష్ఠాయాః; స్వ=తన యొక్క, పృష్ఠ=వెనుక భాగమునందు, నిష్ఠాయాః= నిలిచియున్న అనగా చెవులను మూయుటకై కల యొక్క వెనుక భాగమున నిలఁబడియున్న, నైషధాభిధాః; నైషధ=నలుని యొక్క,

అభిధాః = మాటలను, శృణ్వన్త్యాః = వినుచున్న, తస్యాః = ఆ దమ యన్తి యొక్క, భావమ్ = కోపాది భావమును, నలమౌళిమణౌ:, నల = నలునియొక్క, మౌళి = కిరీటమండలి, మణౌ = రత్నమందు, ఆ కల యత్ = చూచెను. ముందుండుట వలన నా మౌళిరత్నమందు ప్రతిబింబిం చుటచే దమయన్తి యొక్క కోపాదిభావములు కానవచ్చినవని యర్థము.

సమాసములు :

స్వపృష్ఠనిష్ఠాయాః : స్వస్యాః పృష్ఠః = స్వపృష్ఠః, స్వపృష్ఠే నిష్ఠా యస్యాస్సా = స్వపృష్ఠనిష్ఠా, తస్యాః = స్వపృష్ఠనిష్ఠాయాః।

నైషధాభిధాః : నైషధస్య అభిధాః = నైషధాభిధాః, తాః = నైషధా భిధాః।

నలమౌళిమణౌ : నలస్య మౌళిః = నలమౌళిః, నలమౌళౌ మణిః = నలమౌళిమణిః, తస్మిన్ = నలమౌళిమణౌ।

భావము ;

చెలికత్తెను పిలిచిన పిదప, కళ తన వెనుక నిలచి నలుని మాటలను వినుచున్న యా దమయన్తి యొక్క కోపాది భావమును నలుని కిరీటమండలి ప్రతిబింబమునఁ జూచినది. ॥105॥

శ్లో. ప్రతిబింబే క్షితైః సఖ్యా ముఖాకూతైః కృతానుమా।
తద్వ్రీడాద్యను కుర్వాణా శృణ్వతీచాన్వమాయి సా॥ 106.

ప. వి. ప్రతిబిమ్బేక్షితైః - సఖ్యాః - ముఖాకూతైః - కృతానుమా - తద్వ్రీ డాది - అనుకుర్వాణా - శృణ్వతీ - చ - అన్వమాయి - సా।

అర్థము. సా = ఆ కల, ప్రతిబిమ్బేక్షితైః; ప్రతిబిమ్బ = నలుని కిరీటము యొక్క రత్నముల యందలి ప్రతిబింబమునందు, ఈక్షితైః = చూడఁ బడిన; సఖ్యాః = దమయన్తి యొక్క, ముఖాకూతైః; ముఖ = మోము

నందలి, ఆకూతైః = లజ్జా రోషాదులను వెల్లడిఁ జేసెడి యాకృతులనెడి లింగములచే, కృతానుమా; కృత = చేయఁబడిన, అనుమా = "దీనిని దీనిని, ఇతడు చెప్పుచున్నాడ" నెడి యనుమానము గల్గినదై, (అనగా దమయన్తి చెవులను మూయుటవలన వినుటకు శక్తి లేనందు వలననని యర్థము) (కావుననే) తద్వ్రీడాది; తత్ = ఆ దమయన్తి యొక్క, వ్రీదాది = సిగ్గు మున్నగు వానిని, అనుకుర్వాణా = అనుకరించు చున్నదై యనగా దమయన్తి ననుకరించుటచేఁ దానును నట్టి భావములనుఁ బ్రకటించు చున్నదై, శృణ్వతీవ = సాక్షాత్తుగా వినుచున్నదో యనునట్లు, చెవులు మూయఁబడినను నలుని మాటను స్పష్టముగా వినుచున్నదో యనునట్లు, అన్వమాయి = నల దమయన్తులచేత నూహింపఁబడినది.

సమాసములు :

ప్రతిబిమ్బేక్షితైః : ప్రతిబింబే ఈక్షితాని = ప్రతిబిమ్బేక్షితాని, తైః = ప్రతిబిమ్బేక్షితైః।
ముఖాకూతైః : ముఖస్య ఆకూతాని = ముఖాకూతాని, తైః = ముఖాకూతైః।
కృతానుమా : కృతా అనుమాయయా సా = కృతానుమా।
తద్వ్రీడాది : తస్యాః వ్రీడా, తద్వ్రీడా, తద్వ్రీడా ఆదియస్యతత్ = తద్వ్రీడాది.

భావము ;

ఆ కళ నలుని కిరీటపు రత్నమందలి దమయన్తి ప్రతిబింబమునందు, దమయంతియొక్క ముఖమునందలి లజ్జను, రోషము మున్నగు లింగములచే నలుడేమేమి చెప్పుచున్నాడో యా విషయముల నూహింపఁ గల్గినందువలన నామె చెవులను మూసినందువలన నేమియుభంగము కలుగలేదు. అందు వలననే దమయన్తికిఁ గల్గిన లజ్జను చిఱునగవు మున్నగు వాని ననుకరించుచున్నదై నలుడు చెప్పెడి మాటలను సాక్షాత్తుగా వినుచున్నదో యనునట్లు వ్యవహరించు చున్నదిగా నలదమయన్తులచే నూహింపఁబడినది. ॥106॥

శ్లో. కారఙ్కారం తథాఽఽకారమూచే సా శృణవన్తమామ్।
మిథ్యా వేత్థ గిరశ్చే తద్వ్యర్థాః స్యుర్మమ దేవతాః॥ 107

వ.వి. కారఙ్కారమ్ - తథా - ఆకారమ్ - ఊచే - సా - అశృణవన్తమామ్ - మిథ్యా - వేత్థ - గిరః - చేత్ - తత్ - వ్యర్థాః - స్యుః - మమ - దేవతాః -

అర్థము. సా = ఆ కళ, తథాఽఽకారమ్ = ముందు చెప్పఁబడిన యాకారమును, కారమ్ కారమ్ = చేసి చేసి, అశృణవన్తమామ్ = నీవు చెప్పినదానినంతటిని నేను చక్కఁగా వింటిని. ఇతి = అని, ఊచే = చెప్పెను. గిరః = నేను చక్కఁగా వింటినను మాటలను, మిథ్యా = అసత్యముగా. వేత్థచేత్ = తెలిసికొంటివో, తత్ = అప్పుడు, మమ = నాయొక్క, దేవతాః = దేవతలు, నేను కొలిచెడి దేవతలు, వ్యర్థాః స్యుః = నిష్ఫలమైన యుపాసన గలవారగుదురు (విశిష్టార్థ సాధకులయ్యెదరు).

సమాసములు ;

కారఙ్కారమ్ : కృత్వా కృత్వా = కారఙ్కారమ్।
వ్యర్థాః : విగతః అర్థః యాభ్యస్తాః = వ్యర్థాః। పక్షాన్తరమున - విశిష్టః అర్థః యాసామ్ తాః = వ్యర్థాః।

భావము:

ఆ కళ యా విధముగా ననుకరణరూపమైన యాకారమునుఁ జేసి చేసి చివరకు నలుడు చెప్పుచున్న విషయము నంతటినిఁ జక్కఁగా వింటినని చెప్పెను. దమయన్తి చెవులు మూసినను తాను వినఁగల్గితినని యర్థము. నేను చక్కఁగా వింటినను మాటలసత్యములైనచో నేను గావించెడి దేవతోపాసన వ్యర్థములే యగుచున్నవి (విశిష్టార్థ సాధకములగుచున్నవి). ॥107॥

శ్లో. మత్కర్ణ భూషణానాన్తు రాజన్! నిబిడపీడనాత్,
వ్యథిష్యమాణ పాణిస్తే నిషేద్ధుముచితా ప్రియా॥ 108

ప. వి. మత్కర్ణభూషణానామ్ - తు - రాజన్ - నిబిడపీడనాత్ - వ్యథిష్యమాణ పాణిః - తే - నిషేద్ధుమ్ - ఉచితా - ప్రియా.

అర్థము. తు = కాని, రాజన్ = ఓ మహారాజా!, మత్కర్ణభూషణానామ్; మత్ = నాయొక్క, కర్ణ = చెవుల యందలి, భూషణానామ్ = ఆభరణములను, నిబిడ = గట్టిగా, పీడనాత్ = నలువుటవలన ననగాఁ జెవులను మూయుటకై గట్టిగాబట్టుకొనుట వలననని యర్థము; వ్యథిష్యమాణపాణిః వ్యథిష్యమాణ = బాధపడఁబోవుచున్న, పాణిః = హస్తములు గల్గిన, నీకు, ప్రియా = ప్రియురాలగు, దమయన్తి, నిషేద్ధుమ్ = చెవులను మూయుట నుండి నివారించుటకు, ఉచిత = తగినది.

సమాసములు :

మత్కర్ణభూషణానామ్ : మమ కర్ణౌ = మత్కర్ణౌ, మత్కర్ణయోః భూషణాని = మత్కర్ణ భూషణాని, తేషామ్ = మత్కర్ణ భూషణానామ్।

నిబిడ పీడనాత్ : నిబిడమ్ పీడనమ్ = నిబిడపీడనమ్, తస్మాత్ = నిబిడ పీడనాత్।

వ్యథిష్యమానపాణిః : వ్యథిష్యమాణౌ పాణీ యస్యాఃసా = వ్యథిష్యమాణపాణిః।

భావము ;

ఓ రాజా! నన్ను నీవు చెప్పెడి మాటలు వినకుండఁ జేయుటకు నా చెవులను మూయుచు, దాని యందలి భూషణములను గట్టిగా నలువుట వలన నామెకు నొప్పిఁ గలుగకుండఁ జేయుటకై నీవామెను నా చెవులను మూయనీయక నివారించుము. నేను మీ రహస్యము నంతటిని వింటిని కాన నిఁకఁ జెవులను మూయుటచే చేతుల నొప్పియే గాని వేఱు ప్రయోజనము లేదని యాశయము. ॥108॥

శ్లో. ఇతి సా మోచయాఞ్చక్రే కర్ణౌసఖ్యాః కరగ్రహాత్ ।
పత్యురాశ్రవతాం యాన్త్యా ముధాఽఽయాస నిషేధినః ॥109॥

ప. వి. ఇతి - సా - మోచయాఞ్చక్రే - కర్ణౌ - సఖ్యాః - కరగ్రహాత్ - పత్యుః - ఆశ్రవతామ్ - యాన్త్యా - ముధాఽఽయాస నిషేధినః ।

ఆర్థము: సా = ఆ కళ, ఇతి = ఇట్లు, మాటలనేర్పుచే, ముధాఽఽయాస నిషేధినః; ముధా = వ్యర్థమైన, ఆయాస = పరిశ్రమను, నిషేధినః = వారించుచున్న, అనగా విషయము నంతటిని కళ తెలిసికొని నందువలన నిక నామెను వినకుండునట్లు చేయుటకై చెవులను మూయుట వ్యర్థప్రయాసమని, వారించుచున్న, పత్యుః = భర్తయగు నలునకు, ఆశ్రవతామ్ = చెప్పిన మాటను నెరవేర్చునదిగా నుండుటను, యాన్త్యా = పొందుచున్న యనగా భర్తయొక్క యాజ్ఞచే చెవులను వదలు చున్న, సఖ్యాః = చెలికత్తెయగు దమయన్తి యొక్క, కరగ్రహాత్ = చేతుల పట్టునుండి, కర్ణౌ = కళ యొక్క రెండు చెవులును, మోచయాఞ్చక్రే = విడిపింపఁ జేసెను.

సమాసములు :

కరగ్రహాత్ : కరయోః గ్రహః = కరగ్రహః, తస్మాత్ = కరగ్రహాత్ ।
ఆశ్రవతామ్ : ఆశ్రవస్య భావః = ఆశ్రవతా, తామ్ = ఆశ్రవతామ్ ।
ముధాఽఽయాస నిషేధినః : ముధా ఆయాసః = ముధాఽయాసః, ముధాఽఽయాసమ్ నిషేధతీతి = ముధాఽఽయాస నిషేధీ, తస్య = ముధాఽఽయాసనిషేధినః ।

భావము :

ఆ కళ, యివ్విధముగా మాటల చాతుర్యముచే విషయము తెలిసి పోయి నందువలన వ్యర్థముగా చెవులను మూసెడి శ్రమను నిషేధించుచున్న భర్తయగు నలుని మాట నాచరించుచున్న యా దమయన్తి చేతులయందుఁబట్టుఁబడిన తన యొక్క చెవులను విడిపింపఁ జేసికొనినది. ॥109॥

శ్లో. శ్రుతిసంరోధజ ధ్వానసన్తతిచ్ఛేదతాలతామ్ ।
జగామ ఝటితి త్యాగస్వన స్తత్కర్ణయో స్తతః ॥ ॥109

ప. వి. శ్రుతిసంరోధజధ్వానసన్తతిచ్ఛేదతాలతామ్ - జగామ - ఝటితి - త్యాగ స్వనః - తత్కర్ణయోః - తతః.

అర్థము : తతః = చెవులను విడిపించుకొనిన పిదప, తత్కర్ణయోః, తత్ = ఆకళయొక్క, కర్ణయోః = చెవులయందు, ఝటితి = శీఘ్రముగా, త్యాగస్వనః = విడుచుట వలన నేర్పడిన ధ్వని, ప్రవిష్టః = ఆమె చెవులను బ్రవేశించినదై, శ్రుతిసంరోధజధ్వాన సన్తతిచ్ఛేదతాలతామ్; శ్రుతి = చెవులను, సంరోధజ = మూయుటవలననేర్పడిన; ధ్వానసంతతి = శబ్దపరంపరయొక్క, యనగా "ధుం-ధుమి" త్యాది శబ్దపరమ్పరయొక్క, ఛేద = విరామమునందు, తాలతామ్ = పాటలు మున్నగు క్రియలను సమాప్తి చేసెడి కాలమందలి మౌనముగా నుండుటను, జగామ = పొందెను.

సమాసములు :

శ్రుతి సంరోధజ ధ్వానసన్తతిచ్ఛేదతాలతామ్ : శ్రుత్యోః సంరోధః = శ్రుతిసంరోధః, శ్రుతిసంరోధాత్ జాయన్త ఇతి = శ్రుతిసంరోధజాః, శ్రుతి సంరోధజాశ్చతే ధ్వానాశ్చ = శ్రుతి సంరోధజధ్వానాః, శ్రుతిసంరోధ జధ్వానానామ్ సన్తతిః = శ్రుతిసంరోధజధ్వాన సన్తతిః, శ్రుతిసంరోధ జధ్వాన సన్తతేః ఛ్చేదః = శ్రుతిసంరోధజధ్వాన సన్తతిచ్ఛేదః, శ్రుతి సంరోధజధ్వానసన్తతిచ్ఛేదేతాలః = శ్రుతిసంరోధజధ్వాన సన్తతిచ్ఛేద తాల = శ్రుతిసంరోధజధ్వాన సన్తతి చ్ఛేదతాలస్యభావః, తాం = శ్రుతిసంరోధజధ్వాన సన్తతి చ్ఛేద తాలతామ్ ।

త్యాగస్వనః : తాగస్యస్వనః - త్యాగస్వనః ।

తత్కర్ణయోః : తస్యాః కర్ణౌ = తత్కర్ణౌ, తయోః = తత్కర్ణయోః ।

భావము :

ఇట్లు చెలికత్తెయగు కళయొక్క చెవులను విడిపింపఁజేసిన పిదప, నామె యొక్క చెవులయందు వెలుపలి శబ్దము వెంటనేఁబ్రవేశించినది. ఆ శబ్దము చెవు

లను మూయుట వలనఁగల్గిన శబ్దపరమ్పరయొక్క విరామమందలి తాలముగా నేర్పడినది. పాటలు ముగియునపుడు చివర నాగానక్రియకు సమాప్తికాలమునందు దానికి సమాన రూపమైన తాలమెట్లుండునో యట్లే, కర్ణములు మూయుటవలన నేర్పడి యుండిన ధ్వని సన్తతి, కర్ణములనుఁదెఱువగనే వెలుపలి శబ్దముచే విచ్ఛేదముఁబొందుటవలన నా విచ్ఛేదమందలి తాలముగా నది యుండినదని యర్థము. ॥110॥

శ్లో. సాఽపసృత్య కియద్దూరం ముముదే సిష్మియే తతః ।
ఇదఞ్చతాం సఖీమేత్య యయాచే కాకుభిః కలా ॥ 111

ప.వి. సా - అపసృత్య - కియత్ - దూరమ్ - ముముదే - సిష్మియే - తతః - ఇదమ్ - చ - తామ్ - సఖీమ్ - ఏత్య - యయాచే-కాకుభిః - కలా.

అర్థము: తతః = విముక్తి పొందిన పిదప, సా = ఆ, కలా = కళ, కియత్ = కొంచెము, దూరమ్ = దూరమునకు, అపసృత్య = తొలగి, ముముదే = (తన యుక్తి ఫలించినందువలన) సంతోషించినది. (కావుననే) సిష్మియే చ = నవ్వినది. కిఞ్చ = మఱియు, తామ్ = పూర్వము పిలువఁబడిన, సఖీమ్ = చెలికత్తెను, ఏత్య = పొంది, కాకుభిః = ఊరడింపును సూచించెడి వికృత ధ్వనులచే, ఇదమ్ = చెప్పఁబోవు విషయమును, యయాచే = ప్రార్థించెను.

భావము :

విముక్తి నొందిన పిదప నా కళ, కొంతదూరము పోయి, తన నేర్పరితనము ఫలించినందులకు సంతోషించినది. కావుననే మందహాసమును గూడఁ జేసినది. మఱియు తొలుతఁ దాను బిలచిన, తన పక్షమునకుఁజెందిన చెలికత్తెను సమీపించి యనునయమును, దైన్యమును సూచించెడి వికృత స్వరముతోఁ బ్రార్థించినది. ॥111॥

శ్లో. అభిధాస్యే రహస్యం తత్ యదశ్రావి మయాఽనయోః ।
వర్ణయాఽఽకర్ణితం మహ్యమేహ్యాలి వినిమీయతామ్ ॥ 112

ప.వి. అభిధాస్యే - రహస్యమ్ - తత్ - యత్ - అశ్రావి - మయా - అనయోః-
వర్ణయా - ఆకర్ణితమ్ - మహ్యమ్ - ఏహి - ఆలి - వినిమీయతామ్.

అర్థము: హే ఆలి ! = ఓ చెలికత్తె ! ఏహి = రమ్ము, అనయోః = ఈ దమయన్తీ నలులయొక్క, యత్ = ఏ, రహస్యమ్ = గోప్యము చేయఁదగిన విషయము, మయా = నాచే, అశ్రావి = వినఁబడినదో, తత్ = దానిని, అభిధాస్యే = నీకుఁజెప్పఁగలను. ఆకర్ణితమ్ = నీచే వినఁబడిన రహస్యమును, మహ్యమ్ = కళయైన నాకు. వర్ణయ = వర్ణింపుము. వినిమీయతామ్ = ఒండొరుటచే, వినఁబడిన విషయము మార్చుకొనఁబడసిమ్ము, అనగా నీకుఁదెలిసిన విషయమును నాకును, నాకుఁదెలిసిన విషయమును నీకును తెలుపు కొనెదము.

భావము :

ఓసఖీ ! రమ్ము, ఈ దమయన్తీ నలులకు సంబంధించిన రహస్యవిషయమును దేనిని నేను నా చెవులను మూయుటకు ముందు వింటినో, దానిని నీకుఁజెప్పగలను. నీవు వినిన విషయమును వనగా రహస్యమును నాకుఁజెప్పుము. ఒండొరులు వినిన విషయము నొండొరులకుఁజెప్పుకొనెదము. ॥112॥

శ్లో. వయస్యాభ్యర్థనేనాస్యాః ప్రాక్కూటశ్రుతినాటనే ।
విస్మితౌ కురుతః స్మైతౌ దమ్పతీ కమ్పితం శిరః ॥ 113

ప.వి. వయస్యాభ్యర్థనేన-అస్యాః-ప్రాక్-కూటశ్రుతినాటనే-విస్మితౌ-కురుతః-స్మ-ఏతౌ-దమ్పతీ-కమ్పితమ్-శిరః.

అర్థము: వయస్యాభ్యర్థనేన; వయస్యా = తనపక్షమందలి చెలికత్తెయొక్క, అభ్యర్థనేన = ప్రార్థనచేననగా నొండొరులు వినిన సంగతిని నొండొరు

లకుఁజెప్పుకొనెదమను ప్రార్థనచే, అస్యాః = ఈ కళయొక్క, ప్రాక్ = పూర్వము అనగాఁజెవులను మూసిన సమయమునందు, కూటశ్రుతినాటనే; కూట = అసత్యమైన, శ్రుతి = "నేనంటిని వింటి"నను భావమును వ్యక్త పఱచుట యందు, విస్మితౌ = ఆశ్చర్యముతోఁగూడిన, దమ్పతీ = భార్యా భర్తలైన, ఏతౌ = ఈదమయన్తీ నలులు, శిరః = తమ తమ తలను, కమ్పితమ్ = కదలింపఁబడిన దానినిగా, కురుతః స్మ = చేయుచునుండిరి. మెల్లమెల్లగా తలనాడించిరని యర్థము.

**సమాసములు :**

కూటశ్రుతినాటనే: శ్రుతేః నాటనమ్ = శ్రుతినాటనమ్, కూటంచతత్ శ్రుతి నాటనం చ = కూటశ్రుతినాటనమ్, తస్మిన్ = కూటశ్రుతినాటనే ।

దమ్పతీ : జాయాచ పతిశ్చ = దమ్పతీ ।

భావము :

చెలికత్తెతో "నొండొరులు వినిన విషయము నొండొరులకుఁజెప్పుకొనెదమ నెడి" యొప్పందముతోఁగూడిన ప్రార్థనచేఁజెవులు మూయఁబడిన సందర్భమున, కళ తాను వినుట కవకాశము లేక పోయినను నన్నింటి వింటినను నసత్యవు శ్రుతినభి నయించుటచే నాశ్చర్యము బొందిన దమ్పతులైన నలదమయన్తులు, మెల్లమెల్లగాఁ దలలను కదలించుచుండిరి. ॥113॥

శ్లో. తథాఽఽలిమాలపన్తీం తామభ్యధాన్నిషధాధిపః ।
ఆస్స్వ తద్వఞ్చితౌ స్వశ్చేన్మిథ్యాశపథ సాహసాత్॥ 113

ప.వి. తథా - ఆలిమ్ - ఆలపన్తీమ్ - తా - అభ్యధాత్ - నిషధాధిపః - ఆస్స్వ - తద్వఞ్చితౌ - స్వః - చేత్ - మిథ్యాశపథసాహసాత్ ॥

అర్థము: నిషధాధిపః = నిషధదేశపు ప్రభువైన నలమహారాజు, ఆలిమ్ = పిలువఁబడిన తన పక్షపు చెలికత్తెనుఁగూర్చి, తథా = ఆ విధముగా ననగా

నొండురులు వినిన విషయమును నొండొరులకుఁజెప్పు కొనెదమను నొడం బడిక ప్రకారము, ఆలప స్తీమ్ = సంభాషించుచున్న, తామ్ = ఆ కళను, అభ్యధాత్ = పలికినది. ఏమనగా - (హేధూ ర్తే = ఓ దుష్టురాలా) మిథ్యా శపథసాహసాత్ "వ్యర్థాః స్యుః మమదేవతాః" అని యసత్యపు శపథ మనెడి సాహసమున, వఞ్చితా = మోసగింపఁబడినవారలముగా, చేత్ స్వః = ఉంటిమో, తత్ = అప్పుడు, ఆస్స్వ = ఉండుము. దీనికై నిన్నుఁదగిన విధముగా దండింపఁగలను. నీవెక్కడికిఁబోయెదవని యర్థము.

**సమాసములు :**

నిషధాధిపః : నిషధానామధిపః = నిషధాధిపః ।
మిథ్యాశపథ సాహసాత్ : మిథ్యైవ శపథః = మిథ్యాశపథః, మిథ్యాశపథ ఏవ సాహసమ్ = మిథ్యాశపథసాహసమ్; తస్మాత్ = మిథ్యాశపథసాహసాత్ ।

**భావము :**

ఆ నలమహారాజు తొలుతఁగళచేఁబిలువఁబడిన తన పక్షమునకు (కళ యొక్క పక్షమునకు)ఁజెందిన చెలికత్తెనుఁగూర్చి యా ప్రకారముగా ననగా "నొండురులు వినిన విషయము నొండొరులకుఁజెప్పుకొనెదము". అను నొడం బడిక ప్రకారము మాటలాడుచున్న యా కళనుద్దేశించి చెప్పెను. ఏమనగా - ఓ దుష్టురాలా ! "వ్యర్థాః స్యుః మమదేవతాః" యని యసత్యపు శపథములనెడి నీ సాహసమువలన మేము వఞ్చితులమైతిమి. ఉండుము. నీకీ యసత్యమునకుఁ దగిన దండనమును విధింతును. నీవెక్కడికి వెళ్లఁగలవు. ॥115॥

శ్లో. ప్రత్యలాపీత్ కళాపీమం కలఙ్కాః శఙ్కితః కుతః ? ।
ప్రియా పరిజనో క్తస్య త్వయైవాద్య మృషోద్యతా ॥ 115

ప.వి. పత్యలాపీత్ - కళా - అపి - ఇమమ్ - కలఙ్కాః - శఙ్కితః - కుతః - ప్రియా పరిజనో క్తస్య - త్వయా - ఏవ - అద్య - మృషోద్యతా.

అర్థము: కలాఽపి — కళయు, ఇమమ్ — ఈ నలమహారాజు నుద్దేశించి, ప్రత్యులాపీత్ — ఉత్తరమొసగెను. హేరాజన్ — ఓ రాజా!, త్వయా — నీచే, అద్య — నేడే (అనగా నింతకు పూర్వమెప్పుడునుగాదు) ప్రియా పరిజనోక్తస్య; ప్రియా — ప్రియురాలగు దమయన్తియొక్క, పరిజన — చెలికత్తెలు మున్నగువారిచే, ఉక్తస్య — చెప్పఁబడినమాటకు, మృషోద్యతా — అసత్యవాదిత్వమనెడి, కలఙ్కః — అపవాదము, కుతః — ఎందువలన, శఙ్కితః — సందేహింపఁబడినది. నీ ప్రియురాలగు దమయన్తి యెల్లప్పుడు సత్యవాదిని యగుటవలన నామె పరిజనముగూడ నత్యవాదియే యగునుగావ వారిపై నసత్యవాదిత్వము నారోపించుట యుచితముగాదని యర్థము. ఆమెరాత్రి జరిగిన విషయమును జరుగలేదని యపలాపముచేసినట్లు ఆమెకు పరిజనమగు మేమును నా విధముగనే వ్యవహరించుట దోషముగాదని గూఢాభిప్రాయము.

సమాసములు :

ప్రియాపరిజనోక్తస్య: ప్రియాయాః పరిజనః — ప్రియాపరిజనః, ప్రియాపరిజనేన, ఉక్తమ్ — ప్రియాపరిజనోక్తస్య, తస్య — ప్రియాపరిజనోక్తస్య

భావము :

కళయు రాజునుఁగూర్చి యుత్తర మొసగినది. ఓ రాజా ! నీవు ఈ నాడే నీ ప్రియురాలి పరిజనమగు మాపై నసత్యవాదిత్వము నారోపించితివి. ఇది యెట్లు సంభవించును ? నీ ప్రియురాలగు దమయన్తి యెల్లప్పుడును సత్యవాదిని యగుటవలన నామెయొక్క పరిజనమగు మేమసత్య వాదినులమగుట యసంభవము. మీ ప్రియురాలు, రాత్రి జరిగిన మీ విషయమును జరుగనట్లు, అపలాపముచేసినట్లే యామెకు పరిజనమగు మేము గూడ నావిధముగ వ్యవరించుట దోషము కాదని గూఢాభిప్రాయము. ॥115॥

శ్లో. సత్యం ఖలు తదాఽక్రోశం పరం ధుముధుమారవమ్ ।
శృణోమీత్యేవ చావోచం న తు త్వద్వాచమిత్యపి ॥ 116

ప.వి. సత్యమ్ - ఖలు - తదా - అశ్రౌషమ్ - పరమ్ - ధుముధుమారవం - శృణోమి - ఇతి - ఏవ - చ - అవోచమ్ - న - తు - త్వద్వాచమ్ - ఇతి - అపి.

అర్థము: అధవా = లేదా, తదా = పూర్వము చెప్పిన శపథముకంటె పూర్వము చెవులను మూసిన సమయమునందు, పరమ్ = కేవలము, ధుముధుమారవమ్ = "ధుమ్‌ధుమ్" అనెడి లోపలి శబ్దమును, సత్యంఖలు = సత్యముగనే, అశ్రౌషమ్ = వింటిని, చ = మఱియు, "శృణోమీత్యేవ" "అశృణవస్తమామ్" అనుశ్లోక వాక్యముచే ఆ శబ్దమును వినుటను, గుఱించియే, అవోచమ్ = చెప్పితిని, అపి తు = కాని, త్వద్వాచమ్ = నీ మాటను, (చక్కగా వింటినని) ఇతి = అని, న = లేదు, అనగా చెప్ప లేదు. నేనెందువలన "శృణోమి"యని చెప్పితివో. అందువలన నిచ్చట నసత్యదోషము లేదు. శబ్దమును వినుట సత్యమే గదా.

సమాసములు :

ధుముధుమారవమ్ : "ధుమ్‌ధుమ్" ఇతి ఆరవః = ధుముధుమారవః, తం = ధుముధుమారవమ్ ।

భావము :

"వ్యర్థాస్యుర్మమదేవతాః" యని శపథము చేయుటకంటెఁబూర్వమునందుఁ జెవులను మూయుసమయమునందు, నాంతరంగికమైన "ధుముధుమ్" శబ్దమును సత్యముగనే వింటిని. మఱియు "అశృణవస్తమ్" అనెడి శ్లోక భావముచే కేవలము వినుచున్నాననియే చెప్పితిని. నీ మాటను వింటినని చెప్పలేదు. "వినుచున్నా"నని చెప్పితిని కాన నిచ్చట నసత్యమేమున్నది. శబ్దశ్రవణము సత్యమేకదా ! ॥116॥

శ్లో. అమన్త్రి దేవ ! తేన త్వాం తద్ద్వైయర్థ్యం సమర్థయే ।
శపథః కర్కశోదర్కః సత్యం సత్యోఽపి దైవతః ॥ 117

ప.వి. అమన్త్రి-దేవ!-తేన-త్వాం-తద్ద్వైయర్థ్యం-సమర్థయే-శపథః - కర్కశోదర్కః-సత్యమ్-సత్యః-అపి-దైవతః.

అర్థము: దేవ!=ఓ రాజా! తేన = "వ్యర్థాఃస్యుర్మమదేవ!తాః" ఇత్యాదిగ ముందుఁజెప్పఁబడిన వాక్యముచే, "హే దేవ=ఓ ప్రభూ!" అని నిన్ను, ఆమన్త్ర్య=అనునయముతోఁబిలచి "తాః అశ్రృణవన్తమామ్" ఇత్యాది వచనములసత్యములని చెప్పి "అశ్రృణవన్తమామ"ను శపథవాక్యమునకు వ్యర్థత్వమనగా నసత్యత్వమును లేదా నేనువినిన "ధుమ్‌ధుమాది శబ్దములు' వ్యర్థములు, అనగా డిత్థడవిత్థాది శబ్దములవలె నర్థశూన్యములుగా, సమర్థయే=సిద్ధాన్త పఱచుచున్నాను. అనగా "వ్యర్థాఃస్యుర్మమదేవతాః" యనెడి తొలుత "వ్యర్థాఃస్యుఃమమదేవతాః "యను విభాగముతో నా దేవతోపాసనలన్నియు వ్యర్థములగునని శపథముచేసిన కళ, యిప్పుడు "వ్యర్థాఃస్యుఃమమదేవ! తాః"యని విభాగము చేసి, హే దేవ=ఓ నల మహారాజా! అశ్రృణవన్తమాం" అని చెప్పిన, తాః = ఆ మాటలు లేదా ధుముధుమాది ధ్వనులు, వ్యర్థాః = నిరర్థకములని, సమర్థయే=సిద్ధాన్త పఱచుచున్నానని పదవిభాగమున మార్పుచేసి తాను శపథము చేయలేదని చెప్పినది. శపథముగావించినచో మన్వాదులు చెప్పిన ప్రకారము దోషమేర్పడునని నాకుఁదెలుసును. కాని నేను శపథము చేసినట్లు తనకు భ్రాన్తి గలిగినది. తథా=అది యుక్తమే. దైవతః= దేవత నుద్దేశించి, చేయఁబడిన, సత్యోఽపి=యథార్థమైన, శపథః= శపథము, సత్యమ్=నిశ్చయముగా, కర్కశోదర్కః, కర్కశ = కఠినమైన, ఉదర్కః=ఉత్తర ఫలముగల్గినది, శోచనీయమైన పరిణామము గల్గినదని యర్థము.

"సత్యేనాఽపి శపేద్యస్తు దేవాగ్ని గురుసన్నిధౌ।

తస్య వైవస్వతో రాజా ధర్మస్యార్థం నికృన్తతి"యని మనువు వచనము, పైవిషయమునకుఁ బ్రమాణము.

సమాసములు :

తద్వైయర్థ్యమ్: వ్యర్థస్యభావః = వైయర్థ్యమ్, తస్యవైయర్థ్యమ్= తద్వైయర్థ్యమ్, తత్ =తద్వైయర్థ్యం।

కర్కశోదర్కః : కర్కశః ఉదర్కః యస్య సః = కర్కశోదర్కః ।
దైవతః : దేవతాముద్దిశ్య కృతః = దైవతః ।

**భావము :**

ఓ రాజా ! "వ్యర్థాఃస్యుర్మమ దేవ! తాః" యనునెడ హేదేవ! మమ = నాయొక్క, తాః = ఆ మాటలు, వ్యర్థాః, స్యుః = అసత్యములగుచున్నవి. అనగా నిన్ను సంబోధించి "అశృణవన్తమామ్" ఇత్యాదివచనము అసత్యత్వమునుఁ బొందుచున్నది. లేదా తాను వినినట్టి "ధుమ్‌ధుమ్" అది శబ్దములు "డిత్థడవిత్థాది శబ్దములవలె నర్థరహితములైనవి. కాన వానిని వినుట నిరర్థకమని "వ్యర్థాఃస్యుః మమ దేవ! తాః" యను నా వచనమున కర్థముగా నేను స్మరించుచున్నాను. శపథము గావించినచో మన్వాదులు చెప్పిన దోషమేర్పడునని తెలిసిన నేను శపథము చేయలేదు. కాని నేను శపథము గావించినట్లు దేవరవారికి భ్రాన్తిగల్గినది. దేవతలనుద్దేశించిఁ జేసిన శపథము యథార్థమైనను కఠిన ఫలము నొసంగుననుట సత్యము. అట్టి శపథము గావించిన వారి పుణ్యము సగపాలు యముడు ఖండించునని మనువు చెప్పియున్నాడు. ॥117॥

శ్లో. అసమ్భోగ కథారమ్భైర్వఞ్చయేధే కథం ను మామ్ ।
హన్త! నేయ మనర్హాన్తీ యత్తు విప్రలభే యువామ్॥ 118

ప.వి. అసమ్భోగకథారమ్భైః - వఞ్చయేధే - కథం - ను - మాం - హన్త! - న - ఇయం - అనర్హాన్తీ - యత్ - తు - విప్రలభే - యువామ్.

అర్థము: యువామ్ = మీరిఋవురు, అనగా దమయన్తీ నలులు : అసమ్భోగకథారమ్భైః = అసమ్భోగ = సంభోగ చిహ్నములున్నను, "దమయన్తి నన్ను ముట్టలేదని నలుఁడవైన నీవును, నలుడు నన్ను ముట్టుట లేదని దమయన్తి వైన నీవును చెప్పునట్టి సంభోగరహితములైన విషయము లనుఁజెప్పెడి మాటలయొక్క యారంభవశలచేత, మామ్ = కళనైన నన్ను, కథం ను = ఏ విధముగా, వఞ్చయేధే = వంచింతురు?, తు = కాని, యువామ్ = మిమ్ములనిద్దఱిని, విప్రలభే = నేను వంచింతును. ఇతియత్ = అనుట యేది గలదో, సా = ఆ వంచన, అనర్హాన్తీ హన్త! = అయుక్త

మైనదా యేమి ? నన్ను వంచించుట మీ యిరువురికిని తగినది. మిమ్ము
లను నేను వంచించుట యయుక్తము. ఇది యాశ్చర్యకరము.

"యత్తు విప్రలభేయువామ్" అనునెడ 'యత్తు' స్థానమున "యన్న"యను పాఠముననుసరించినచో-అనర్హస్త్రీ = దాసియగుటవలన నయోగ్యురాలైన,సా= ఆ, ఇయమ్ = ఈ కళనైన నేను వంచకులగు మిమ్ములనిద్దఱిని నెందువలన వంచించలేదో, దానినింగూర్చి మీరేమి భావింతురు ? "శఠేశాఠ్యం సమాచరేత్" యనునీతి ననుసరించి వంచకుల విషయమున వంచనయే తగినది గదా !

**సమాసములు ;**

అసంభోగ కథారమ్భైః : అవిద్యమానః, సంభోగః యాసు తాః = అసమ్భోగాః, అసమ్భోగాశ్చతాః కథాశ్చ = అసంభోగకథాః, అసమ్భోగ కథానామారమ్భాః, అసమ్భోగ కథారమ్భాః, తైః = అసమ్భోగ కథారమ్భైః ।

అనర్హస్త్రీ : న అర్హస్త్రీ = అనర్హస్త్రీ ।

**భావము :**

నేను అసత్యపు శపథములచే మిమ్ములవంచించుటయందు దోషములేదు. ఏలయనగా - దమయన్తి నలులగు మీరిరువురు, సంభోగ చిహ్నములను వహించియు, "దమయన్తి నన్ను ముట్టుటలే"దని నలుడవైననీవును, "నలుడు నన్ను ముట్టుటలే"దని దమయన్తివైన నీవును నొండొరులపై, సంభోగరాహిత్యమును వెల్లడిచేయు మాటలచే కళయైననన్నెట్లు వంచింతురు? కాని మిమ్ముల నిరువురిని నేను వంచించుచున్నానని చెప్పుచున్నారు. కాని ఈ నా వంచనయెట్లు అయుక్తము? మీరు నన్ను వంచించుట యుక్తము. నేను మిమ్ములను వంచించుట యుక్తముగాద నుట యాశ్చర్యకరము. లేదా "యత్తు"నకు బదులు"యన్న"యను పాఠము ననుసరించినచో దాసియగుటవలన ననర్హురాలనను కళనైననేను, నన్ను వంచించెడి మిమ్ములనేల వంచింపలేదో దానినింగూర్చియేమి భావింతురు ?" "వంచకుని యందు వంచనయే సముచితమ"ను నీతి ననుసరించి మీయెడ వంచనయే సముచితముగదా. ॥118॥

శ్లో. కర్ణే కర్ణే తతస్సఖ్యౌ శ్రుతమాచఖ్యతుర్మిథః ।
ముహుర్విస్మయమానే చ స్మయమానే చ తే బహు ॥ 119

ప.వి. కర్ణే - కర్ణే - తతః - సఖ్యౌ - శ్రుతమాచఖ్యతుః - మిథః - ముహుః - విస్మయమానే - చ - స్మయమానే - చ - తే - బహు .

అర్థము: తతః = తర్వాత, తే = ఆ, సఖ్యౌ = చెలికత్తెలిఱువురు అనగా కళయుః నామెకు సహాయురాలును, ముహుః = పలుమాఱులు, విస్మయమానే = ఆశ్చర్యపడుచును, తథా = అట్లే, స్మయమానే = చిఱునగవు నవ్వు చును, శ్రుతమ్ = వినఁబడినట్టి, ముందుఁజెప్పఁబడిన రహస్యమును, మిథః = ఒండొరులకు, కర్ణే కర్ణే = ఒండొరుల చెవులయొద్ద ముఖమునుఁ బెట్టి నిశ్శబ్దముగా, బహు = చాలకాలము, ఆచఖ్యతుః = చెప్పు కొను చుండిరి.

భావము:

తర్వాత కళయు నామెకు సహాయురాలైన చెలికత్తెయు పలుమాఱులాశ్చ ర్యముఁజెందుచును, మందహాసములనుఁగావించుచును, ముందుఁజెప్పఁబడిన రహస్యవిషయముల నన్నింటి నొండొరులకుఁజెవులయొద్ద ముఖముంచి నిశ్శబ్ద ముగాఁజాలకాలముఁజెప్పుకొనుచుండిరి. ॥119॥

శ్లో. అథాఽఽఖ్యాయి కలాసఖ్యా కుప్యమే దమయన్తి! మా ।
కర్ణాద్ద్వితీయతోఽప్యస్యాః సజ్గోప్యైవ యదబ్రువమ్ ॥ 120

ప.వి. అథ - ఆఖ్యాయి - కలాసఖ్యా - కుప్య - మే - దమయన్తి - మా - కర్ణాత్ - ద్వితీయతః - అపి - అస్యాః - సజ్గోప్య - ఏవ - యత్ - అబ్రువమ్ ॥

అర్థము: అథ = ఇట్లొండొరులు చెప్పుకొనిన పిదప, కలాసఖ్యా = కళయొక్క చెలికత్తెచే. ఆఖ్యాయి = చెప్పఁబడినది. ఏమనగా- హే దమయన్తి! = ఓ దమయన్తీ ! మే = నాకై మాకుప్య = కోపింపకుము. యత్ = ఏల

యనగా, ద్వితీయాత్ = రెండవదైన, కర్ణాదపి = చెవివలనను, సఙ్గోప్య = దాచి, అస్యా ఏవ = ఈకళకే, అబ్రువమ్ = ఈ రహస్యమును జెప్పితిని ॥

సమాసములు :

కలాసఖ్యా : కలాయాః సఖీ = కలాసఖీ, తయా = కలాసఖ్యా.

భావము :

ఇట్లు చెలికత్తె లిరువురు మాట్లాడినవిదప కళయొక్క చెలికత్తె యిట్లు చెప్పినది. ఓ దమయన్తీ ! నాకై నీవు కోపపడకుము. రెండవ చెవికిఁగూడఁ దెలియనీయక మఱుగుపఱచి ఈ కళకు నేను రహస్యముఁజెప్పితిని. కాన నితరు లెవ్వరికినిది తెలియదు. ॥120॥

శ్లో. మిథః ప్రియామథాచష్ట దృష్టం కపటపాటవమ్ ।
వయస్యయోరిదం తస్మాన్మా సఖీష్వేవ విశ్వసీః ॥ 121

ప.వి. మిథః - ప్రియామ్ - అథ - అచష్ట - దృష్టమ్ - కపటపాటవః - వయస్యయోః - ఇదమ్ - తస్మాత్ - మా సఖీషు - ఏవ - విశ్వసీః.

అర్థము: అథ = కలాసఖుల సంభాషణమైన పిదప, ప్రియః = ప్రియుడైన నల మహారాజు, ప్రియా = ప్రియురాలగు దమయన్తినిఁగూర్చి, అచష్ట = చెప్పెను-ఏమనగా- హే ప్రియే = ఓ ప్రియురాలా ! వయస్యయోః = చెలికత్తెలైన, కళయొక్కయు, నామెయొక్క చెలికత్తెయొక్కయు, ఇదం = నీ యెదుటజరిగిన, కపటపాటవమ్ = మోసమందలి నేర్పు, దృష్టమ్ = చూడఁబడినదిగదా!, తస్మాదేవ = అందువలననే, సఖీషు = చెలికత్తెలయందు, మా విశ్వసీః = విశ్వాసము నుంచుకుము. అనగా నా యెడనే విశ్వాసముంచుమని యర్థము.

సమాసములు ;

కపట పాటవమ్ : పటోర్భావం = పాటవమ్, కపటస్యపాటవమ్ = కపటపాటవమ్ ।

భావము ;

కళయును, నామెకు సహాయురాలగు చెలికత్తెయునుఁ బై విధముగా సంభాషించిన పిదప; ప్రియుడైన నలుఁడు ప్రియురాలైన దమయన్తినిఁగూర్చి యిట్లు చెప్పెను. ఏమనగా-నీ యెదుట కళయు దానియొక్క చెలికత్తెయుఁజేసిన మోసమునందలి నేర్పునుఁజూచితివిదిగదా ! కావున నెప్పుడును చెలికత్తెలయెడ విశ్వాసముంచకుము. ॥121॥

శ్లో. ఆలాపి కలయాఽపీయం పతిర్నాలపతి క్వచిత్ ।
వయస్యోఽసౌ రహస్యం తత్ సభ్యే విస్రభ్యమీదృశీ॥ 122

ప.వి. ఆలాపి - కలయా - అపి - ఇయమ్ - పతిః - న - ఆలపతి - క్వచిత్ - వయస్యః - అసౌ - రహస్యమ్ - తత్ - సభ్యే - విస్రభ్యమ్ - ఈదృశి ‹

అర్థము: కలయాఽపి = కళచేతను, ఇయమ్ = ఈ దమయన్తి ఆలాపి = చెప్పబడినది. ఏమనగా - హే దమయన్తి! = ఓ దమయన్తీ!, అసౌ = ఈ, పతిః = నీయొక్క భర్తయగు నలుఁడు, క్వచిత్ = ఎక్కడను, నాఽలపతి = (దాచఁదగిన రాత్రి విషయమును) చెప్పడు. (కావుననే), ఈదృశీ = ఇటువంటి, సభ్యే = సభ్యత గల్గిన యనగా సజ్జనులైన, వయస్యే = చెలికత్తెలిఱువురికి, తత్ = ముందుఁజెప్పిన, రహస్యమ్ = గోప్యమైన విషయము, విస్రభ్యమ్ = నమ్మి చెప్పఁదగినది. ఇచ్చట విపరీత లక్షణచే-అసౌ = ఈ, తే = నీయొక్క, పతిః = భర్తయగు నలుఁడు అంతటను నీయొక్క రహస్యమునుఁజెప్పును. కావుననే యిట్టి చెలికత్తెలను నమ్మరాదు.

భావము :

కళయు, దమయన్తినిగూర్చిఁజెప్పినది. ఓ దమయన్తీ ! నీ భర్తయగు నలమహారాజు ఎచ్చటను రాత్రియందు జరిగిన నీయొక్క రహస్య విషయమునుఁజెప్పడు. కావుననే సజ్జనులైన యిట్టి చెలికత్తెలనుద్దేశించి రహస్య విషయములను నమ్మి చెప్పవచ్చును. విపరీతలక్షణచే-ఓ దమయన్తీ ! నీ భర్తయంతటను

నీ రహస్యమునుఁజెప్పుచున్నాడు. కావుననే యిట్టి చెలికత్తెలయందు విశ్వాస మించరాదు. ॥122॥

శ్లో. ఇతివ్యత్తిష్ఠమానాయాం తస్యామూచే నలః ప్రియామ్ ।
భణ భైమి ! బహిఃకుర్వే దుర్వినీతే ! గృహాదమూ ॥ 123

ప.వి. ఇతి - వ్యత్తిష్ఠమానాయామ్ - తస్యామ్ - ఊచే - నలః - ప్రియామ్ - భణ - భైమి - బహిః - కుర్వే - దుర్వినీతే - గృహాత్ - అమూ -

అర్థము: తస్యామ్ = ఆ కళ, ఇతి - ఇట్లు, వ్యత్తిష్ఠమానాయామ్ = విరోధమును గల్పించుచుండగా, అనగా - సమానమగు భావముతోడనే విరోధివలె వ్యవహరింపఁదొడఁగగా, నలః = నలమహారాజు, ప్రియామ్ = దమయన్తి, నుద్దేశించి, ఊచే = చెప్పెను. ఏమనగా - హేభైమి = ఓ దమయన్తీ !, దుర్వినీతే = వినయరహితలైన, అమూ = చెలికత్తెలగు వీరిద్దఱిని గృహాత్ = ఇంటినుండి, బహిః = వెలుపలికి, కుర్వే = గెంటుదునా ?, భణ = చెప్పుము. అనగా నాదేశింపుమని యర్థము.

భావము :

ఆ కళ యీ విధముగా నొక్క భావముతోడనే, విరోధము నాచరించు చుండగా అనగా విరోధినివలె వ్యవహరించు చుండగా - నలమహారాజు ప్రియురాలగు దమయన్తి నుద్దేశించి చెప్పెను - ఏమనగా - ఓ దమయన్తీ ! దుర్వినయము గావించెడి యీ చెలికత్తెలనిద్దఱిని నింటినుండి గెంటెదను. అనుమతి నొసంగుము - ॥123॥

శ్లో. శిరః కమ్పానుమత్యాఽథ సుదత్యా ప్రీణితః ప్రియః ।
చులకం తుచ్ఛముత్సర్ప్య తస్యాః సలిలమక్షిపత్ ॥ 124

ప. వి. శిరః - కమ్పానుమత్యా - అథ - సుదత్యా - ప్రీణితః - ప్రియః - చులుకమ్ - తుచ్ఛమ్ - ఉత్సర్ప్య - తస్యాః - సలిలమ్ - అక్షిపత్ -

అర్థము: అథ = నలుఁడు పై విధముగాఁ జెప్పిన పిదప, సుదత్యా = మంచి దన్తములు గల్గిన దమయన్తిచే, శిరకమ్పానుమత్యా; శిరః కమ్ప =

తలను కొంచెమాడించుట యనెడి, యనుమత్యా = అంగీకారముచే ననగాఁ జెలికత్తెలను వెలపలికి గెంటెడి విషయమునందు సమ్మతినిఁ సూచించుటచే, ప్రీణితః = సంతోషపెట్టఁబడిన, ప్రియః = కాన్తుడైన నలుఁడు, తుచ్ఛమ్ = రిక్తమైన యనగా జలశూన్యమైన, చులుకమ్ = అరచేలని, ననగా దోసిలిని, ఉత్క్షిప్య = పైకెత్తి, తస్యాః = ఆ కళకుఁబైన, సలిలం = నీటిని, అక్షిపత్ = చల్లెను.

సమాసములు :

శిరః కమ్పానుమత్యా : శిరసః కమ్పః = శిరఃకమ్పః, శిరః కమ్పఏవ అనుమతిః = శిరః కమ్పానుమతిః తయా = శిరః కమ్పానుమత్యా।
సుదత్యా : శోభనాః దన్తాః యస్యాస్సా = సుదతీ, తయా = సుదత్యా।

భావము :

నలుఁడు మాటలాడిన పిదప, దమయన్తి తన తలనూపి, చెలికత్తెలను వెలుపలికి గెంటివేయుట కనుమతి నొసంగినది. దాని వలన నలుడు సంతోషించిన వాడై, తన శూన్య హస్తములను జోడించి దోసిలిగాఁజేసి దానియందు జలమును రప్పించి యా కళపైఁ జల్లెను. ॥124॥

శ్లో. తచ్ఛిత్రదత్త చిత్తాభ్యాముచ్చైః సిచయసేచనమ్।
తాభ్యామలమ్భి దూరేఽపి నలేచ్ఛాపూరిభిర్జలైః॥ 125

ప. వి. తచ్ఛిత్రదత్తచిత్తాభ్యాం - ఉచ్చైః - సిచయసేచనమ్ - తాభ్యామ్ - అలమ్భి - దూరే - అపి - నలేచ్ఛాపూరిభిః - జలైః.

అర్థము: తచ్ఛిత్రదత్త చిత్తాభ్యామ్, తత్ = ఆ, చిత్ర = (రిక్తహస్తములనుండి జలమును గల్పించి చల్లుటయను) ఆశ్చర్యమునందు, దత్త = ఈయఁబడిన చిత్తాభ్యామ్ = మనస్సులు గల్గిన, (అందువలననే బయటికి వెళ్ళడము మఱచిన) తాభ్యామ్ = ఆ యిరువురి చెలికత్తెలచే, దూరేఽపి = దూరమునందున్నను, నలేచ్ఛా పూరిభిః = నింపుచున్న, జలైః = ఉదకములచే, ఉచ్చైః = అధికముగా, సిచయసేచనమ్; సిచయ = వస్త్రమును, సేచనమ్ = తడుపుట, అలమ్భి = పొందఁబడినది.

సమాసములు :

తచ్చిత్రదత్త చిత్తాభ్యామ్ : తచ్చతత్ చిత్రంచ=తచ్చిత్రమ్, తచ్చిత్రే దత్తమ్. చిత్తం యాభ్యాం తే=తచ్చిత్రదత్తచిత్తే, తాభ్యామ్=తచ్చిత్ర దత్త చిత్తాభ్యామ్।

సిచయసేచనమ్ : సిచయస్య సేచనమ్=సిచయసేచనమ్।

నలేచ్ఛాంమ్పూరిభి : నలస్య ఇచ్ఛా=నలేచ్ఛా. నలేచ్ఛాం పూరయన్తీతి=నలేచ్ఛా పూరిణీ, తైః=నలేచ్ఛాపూరిభిః।

భావము :

శూన్య హస్తములయందు నీటిని గల్పించుట యను నా యద్భుతములచే నాకర్షింపబడిన మనస్సులుగల యా చెలికత్తెలిద్దఱును దూరమందున్నను, వరుణుని వరముచే నా నలుని కోరికను దీర్చెడి యాయుదకములు వారిపైఁబడి వారి వస్త్రములనుఁ దడిపినవి. ॥125॥

శ్లో. వరేణ వరుణస్యాయం సులభై రమ్బసాం భరైః।
ఏతయోః స్తిమితీచక్రే హృదయం విస్మయైరపి॥ 126

వ. వి. వరేణ - వరుణస్య - అయమ్ - సులభైః - అమ్బసామ్ - భరైః - ఏతయోః - స్తిమితీచక్రే - హృదయమ్ - విస్మయైః - అపి.

అర్థము: అయమ్=ఈ నలమహారాజు, వరుణస్య=జలాధిపతియగు వరుణుని యొక్క వరేణ=వరదానముచే, సులభైః=సుఖముగా లభించెడి, అమ్బసామ్=ఉదకముల యొక్క, భరైః = ప్రవాహములచేతను, తథా=అట్లే, విస్మయైరపి=శూన్యహస్తములనుండి నీటిని వెప్పించుట వలని యద్భుత రసములచేతను, ఏతయోః=ఈ చెలికత్తెలయొక్క, హృదయమ్ = వక్షఃస్థలమును (చిత్తమును) స్తిమితీ చక్రే=తడిపెను. (స్థిరపరచెను)

వి. "హృదయమును స్తిమిత పరచెను" అనునెడ స్తిమిత హృదయ శబ్దములు రెండును విశేషణ విశేష్యభావముచే నర్థద్వయమునుఁ జెప్పుటవలన ప్రకృతశ్లేష.

**సమాసములు :**

సులభైః : సుఖేనలబ్ధుం శక్యాః=సులభాః, తైః=సులభైః।
స్తిమితీ చక్రే : అస్తిమితం స్తిమితం సమ్పద్యమానం చక్రే=స్తిమితీ చక్రే।

**భావము :**

ఈ నలమహారాజు జలాధిపతియగు వరుణుఁడొసంగిన వరము యొక్క మహిమచే, సుఖముగా లభించెడి యుదకములచేతను, శూన్య హస్తముల నుండి వెడలిన యుదకముల, జూచుటచేఁ గల్గిన యద్భుత రసములచేతను ఈ చెలి కత్తెల హృదయము ననగా వక్షఃస్థలమును, మనస్సును స్తిమితము గావించెను. అనగా నీటిచే తొమ్మను దడిపెను. ఆశ్చర్యరసముచే మనస్సును నిశ్చలము గావించెను. ॥126॥

(యుగ్మమ్)

శ్లో. తేనాపి నాపసర్పన్త్యా దమయన్తీమయం తతః।
హర్షేణాదర్శయత్ పశ్య నన్విమే తన్వి! మే పురః॥ 127
క్లిన్నీకృత్యాఽమ్భసా వస్త్రం జైన ప్రవ్రజితీ కృతే।
సఖ్యౌ సక్షౌమభావేఽపి నిర్విఘ్నస్తనదర్శనే॥ 128

ప. వి. తేన - అపి - న - అపసర్పన్త్యా - దమయన్తీమ్ - అయమ్ - తతః - హర్షేణ - అదర్శయత్ - పశ్య - నను - ఇమే - తన్వి! - మే - పురః 127

క్లిన్నీకృత్య - అమ్భసా - వస్త్రమ్ - జైనప్రవ్రజితీకృతే - సఖ్యౌ - సక్షౌమభావే - అపి - నిర్విఘ్నస్తనదర్శనే.

అర్థము: తతః=నీటితోఁదడిపినపిదప, అయమ్=ఈ నలుడు, నను తన్వి!=ఓ కృశాంగీ!, అమ్భసా=ఉదకముచే, వస్త్రమ్=వస్త్రమును, క్లిన్నీకృత్య=తడివి, సక్షౌమభావేఽపి=పట్టువస్త్రముతోఁ గప్పఁబడినను, నిర్విఘ్నస్తన దర్శనే; నిర్విఘ్న=అడ్డములేక యనగా కప్పులేక, స్తన

దర్శనే = స్తనములను, గనుపఱచెడి యనగా - శుభ్రమైనట్టి. తడసిన వలువచేఁ గప్పఁబడినను నా వలువ పలుచని దైనందువలన, శరీరమందలి, సకలావయవములు, కానవచ్చుటవలన, (కావుననే) జైన ప్రవ్రజతీ కృతే = దిగంబరలైన జైనసన్యాసినులుగాఁ జేయఁబడినను, న అపసర్పన్త్యౌ = తొలగిపోనటువంటి, మే = నాయొక్క, పురః = ఎదుట నున్నట్టి, ఇమే = ఈచెలికత్తెలను, పశ్య = చూడుము. ఇతి = ఇట్లు, హర్షేణ = స్తనాదులనుఁ జూచుటవలని యానన్దముతో, దమయన్తీమ్ = దమయ నిసిఁ గూర్చి, అదర్శయత్ = వ్రేలితోఁ జూపెను. ఈ ఘటనచే సిగ్గుపడినట్టి యా చెలికత్తెలిద్దఱు నింటినుండి వెడలిపోఁగలరనెడి భావనయు, దానిచే, దమయన్తి ననుభవింపఁగోరికయు. నలునకున్నట్లు సూచితములు.

సమాసములు :

క్లిన్నీకృత్య: అక్లిన్నం క్లిన్నం సమ్పద్యమానం కృత్వా = క్లిన్నీకృత్య

జైనప్రవ్రజతీ కృతే : అప్రవ్రజత్యౌ, ప్రవ్రజత్యౌ, సమ్పద్యమానేకృతే, ప్రవ్రజతీ కృతే, జైనానాం ప్రవ్రజతీకృతే, జైనప్రవ్రజతీకృతే, తే = జైనప్రవ్రజతీ కృతే।

సక్షౌమ భావే : క్షౌమస్యభావః = క్షౌమభావః, క్షౌమభావేన, సహవర్తేతే ఇతి = క్షౌమస్య భావే, తే = సక్షౌమభావే।

నిర్విఘ్నస్తనదర్శనే : స్తనయోః దర్శనమ్ = స్తనదర్శనమ్, నిర్విఘ్నం, స్తన దర్శనం యయోస్తే = నిర్విఘ్నస్తన దర్శనే, తే = నిర్విఘ్నస్తనదర్శనే ।

భావము :

ఇట్లు నీటితోఁదడిపిన నలుడు, దమయన్తిఁ బిలిచి, యో కృశాజ్గీ! నీటిని బొమ్మలపైఁ జల్లుటవలన దానికిఁ గప్పుగానున్న పలుచని పట్టు వలువ తడిపినందువలన, లోన నున్న స్తనములనుఁ జక్కఁగాఁ జూపుచు దిగమ్బర సన్న్యాసినులవలెఁ జేయఁబడినను, తొలగిపోక, నా యెదుటనున్న యీ చెలికత్తెలనుఁ జూడుమని వ్రేలితోఁ జూపెను. ఇట్లుచేయుటచే సిగ్గుపడి యా చెలికత్తెలిరువురును గృహమునుండి వెడలిపోగలరనియు నప్పుడు దమయన్తిని సంభోగింప వచ్చుననియు నలుని గూఢాశయమిట సూచితము. ॥127 - 128॥

శ్లో. అమ్బునః శమ్బరత్వేన మాయైవా విరభూదియమ్।
యత్పటావృత మప్యఙ్గ మనయోః కథయత్యదః॥ 129

ప.వి. అమ్బునః - శమ్బరత్వేన - మాయా - ఏవ - ఆవిరభూత్ - ఇయమ్-
యత్ - పటావృతమ్ - అపి - అఙ్గమ్ - అనయోః - కథయతి - అదః.

అర్థము: అదః = ఈ నలుడు చల్లిన యీ యుదకము, పటావృతమపి, పట = వస్త్రముతో, ఆవృతమపి = కప్పబడినదైనను, అనయోః = ఈ చెలికత్తెల యొక్క, అఙ్గమ్ = స్తనములు మున్నగు రహస్యావయవములను, యత్ = ఎందువలన, కథయతి = ప్రకటించుచున్నదో, ఇయమ్ = వలువతోఁ గప్పఁబడినను యవయవములనుఁ బ్రకటించెడి యీదశ, అమ్బునః = ఉదకమునకు, శమ్బరత్వేన = శమ్బరమను మాఱుపేరుండుట చేతను, (శంబరాసురత్వము చేతను) నేర్పడిన, మాయైవ = మాయయే, శాంబరమాయయే, ఆవిరభూత్ = ప్రకటితమైనది. అట్లుకానిచో, నగ్నులు అనగా వెసమొలలుకాని యీ చెలికత్తెలయొక్క స్తనాదులెట్లు కానవచ్చును.

**సమాసములు :**

శమ్బరత్వేన : శమ్బరస్యభావః = శమ్బరత్వమ్, తేన = శమ్బరత్వేన.
పటావృతమ్ : పటేన ఆవృతమ్ = పటావృతమ్।

**భావము :**

నలుడు వెదజల్లినసిరు వస్త్రాదులతోఁ గప్పఁబడినదైనను, నీచెలికత్తెల స్తనాదులగు నిగూఢావయవములనుఁ గన్పరచుటవలన నిది శమ్బర మాయగా భావింపదగియున్నది. ఏలయనగా జలమునకు శమ్బరమనియు నామముగలదు. అందువలన నిది శమ్బరమనియు శమ్బరాసురుడనియు గ్రహింపఁదగినది. శమ్బరాసురుడు మాయలనుఁ బన్నువాడుగాన, నాతని మాయ శామ్బరిమాయ యని చెప్పఁబడును. కప్పఁబడిన స్తనాద్యవయవములు శమ్బరమనఁబడు జలమును, జల్లుటచేఁ బయట పడుట శామ్బరి మాయగా ననగా జలసంబంధమగు మాయగను, శంబరాసురుని మాయగ నగుచున్నది. ఆ మాయ చేతనే వస్త్రముతోఁ గప్పఁబడిన

స్తనాదులు ప్రకటితములైనవని జలమునకు శమ్బరశబ్ద వాచ్యత్వమునుఁబట్టి కల్పితము. అనగా నుదకములనుఁ జల్లుటవలన పలుచని వలువ తడిసినది. అందువలన లోనున్న స్తనములు కనఁబడఁదొడగినవని యాశయము. ॥129॥

శ్లో. వాససోవాఽమ్బరత్వేన దృశ్యతేయ ముపాగమత్।
చారు హారమణి శ్రేణి తారవీక్షణ లక్షణా॥ 130

ప.వి. వాససః - అమ్బరత్వేన - దృశ్యతా - ఇయమ్ - ఉపాగమత్ - చారు హారమణి శ్రేణితారవీక్షణ లక్షణా.

అర్థము: వా = లేదా, చారుహారమణి శ్రేణి తార వీక్షణ లక్షణా; చారు = మనోహారములైన, హారమణిశ్రేణి = హారములయందలి మణులవరుసలనెడి, తార = నక్షత్రములయొక్క, వీక్షణ = దర్శనమనెడి, లక్షణా = లక్షణముగల్గిన, ఇయం = ఈ, దృశ్యతా = స్తనాదులను దర్శించు యోగ్యతయు, (ఆకాశరూపముతో దర్శించు యోగ్యతయు) వాససః = వస్త్రమునకు, అమ్బరత్వేన = వస్త్రముగ నుండుటచేతను, (ఆకాశముగా నుండుట చేతను) ఉపాగమత్ = సంభవించినది.

సమాసములు :

అమ్బరత్వేన : అమ్బరస్యభావః = అమ్బరత్వమ్, తేన = అమ్బరత్వేన।
దృశ్యతా : ద్రష్టుం యోగ్యం, = దృశ్యం, దృశ్యస్యభావః = దృశ్యతా।
చారుహారమణి శ్రేణి తార వీక్షణ లక్షణా : మణీనాం శ్రేణయః = మణిశ్రేణయః, హారేషు మణిశ్రేణయః = హారమణి శ్రేణయః, చారవశ్చ తే హారమణి శ్రేణయశ్చ = చారుహారమణి శ్రేణయః, చారుహారమణిశ్రేణయ ఏవ తారాః = చారుహారమణి శ్రేణితారాః, చారుహారమణి శ్రేణి తారానామ్, వీక్షణమ్, లక్షణం యస్యాస్సా = చారుహారమణి శ్రేణి తారా వీక్షణ లక్షణా।

భావము :

ముత్తెపు హారములయందలి మనోహరములగు రత్నపు వరుసలనెడి నక్షత్రములను దర్శించుటయే స్వరూపముగాగల్గిన యీ దృశ్యత్వము అనగా స్తనా

ద్యవయవములను చూచెడి యర్హతయు, ఆకాశరూపముతో దర్శన యోగ్యతయు వస్త్రమునకు - అంబరత్వముండుటచేతను (ఆకాశత్వముండుట చేతను) సంభవించినది. అంబరమున - ననగా శరీరమునకుఁ గట్టుకొనిన వక్షః స్థలమునుఁ గప్పిన వస్త్రముపై నుదకములు పడుటవలన వక్షః స్థలము నలంకరించిన ముక్తాహారమునందలి రత్నావళులనెడి నక్షత్రములను దర్శించుటయే స్తనాది దర్శన యోగ్యతయు, ఆకాశరూపముతో, దర్శన విషయత్వము నగుచున్నది. వస్త్రము - అంబరముగను ననగా వస్త్రముగను, నాకసముగను నైనదని యర్థము. అంబరమునందు ననగా నాకసమందు నక్షత్రములు కనబడునట్లు అంబరమునందు ననగా వస్త్రమునందు ననగా వారిపైటలయందు లోననున్న ముక్తాహారమునందలి రత్నరాజములు కనఁబడినవి. ॥130॥

శ్లో. తే నిరీక్ష్య నిజావస్థాం హ్రీణే నిర్యయతుస్తతః।
తయోర్వీక్షారసాత్ సఖ్యః సర్వానిశ్చక్రముః క్రమాత్॥ 131

ప.వి. తే - నిరీక్ష్య - నిజావస్థామ్ - హ్రీణే - నిర్యయతుః-తతః -తయోః- వీక్షారసాత్ - సఖ్యః - సర్వాః - నిశ్చక్రముః - క్రమాత్.

అర్థము: తే=ఆచెలికత్తెలిరువురు,నిజావస్థాం=జలముతోఁదడుపుటవలనగోప్యములగు స్తనాద్యవయవములు బయటఁబడుటయను, తమయొక్క దశను, నిరీక్ష్య=చూచి, హ్రీణే=సిగ్గుచెందినవారై, తతః=ఆ యింటినుండి, నిర్యయతుః = వెడలిపోయిరి. తతః=తర్వాత, తయోః=కళ యొక్కయు, ఆమె చెలికత్తె యొక్కయు, వీక్షారసాత్=దర్శనాభిలాష వలన, సర్వాః = సకలులైన, సఖ్యః=తక్కిన చెలికత్తెలు క్రమాత్= క్రమము ననుసరించి ఒక్కొక్కరుగా, నిశ్చక్రముః = బయలువెడలిరి.

సమాసములు :

నిజావస్థామ్: నిజాచ సా అవస్థా చ = నిజావస్థా తామ్ = నిజావస్థామ్।
వీక్షారసాత్ : వీక్షాయాం రసః = వీక్షారసః, తస్మాత్ = వీక్షారసాత్।

భావము :

ఆ చెలికత్తెలిరువురు నలుఁడు చల్లిన నీటిచే తడిసినవారై యందువలన

తమ రహస్యావయవములు బయటపడుటయను తమదశనుజూచి సిగ్గుజెందిన వారై యా యింటినుండి వెడలిపోయిరి. తర్వాత వారిఋవురినిజూడగోరికతో తక్కిన సఖులందఱు నొక్కొక్కరుగా బయలు వెడలిపోయిరి. ॥ 31॥

శ్లో. తా బహిర్భూయ వైదర్భీ మూచుర్నీతా వధీతిని।
ఉపేక్ష్యే తే పునః సఖ్యౌ మర్మజ్ఞే నాఽధు నాప్యమూ॥ 132

ప.వి. తాః - బహిర్భూయ - వైదర్భీమ్ - ఊచుః - నీతా - అధీతిని - ఉపేక్ష్యే - తే - పునః - సఖ్యౌ - మర్మజ్ఞే - న - అధునా - అపి - అమూ।

అర్థము: తాః = ఆ చెలికత్తెలు, బహిర్భూయ = వెలుపల నుండి, వైదర్భీమ్ = దమయన్తిని ఊచుః = చెప్పిరి. ఏమనగా = హే నీతా అధీతిని! = ఓ నీతి శాస్త్రాధ్యయన పరురాలా!, అమూ = ఈ, మర్మజ్ఞే = మీ మర్మములను తెలిసికొనిన, సఖ్యౌ = చెలికత్తెలగు కళయు, నామెకు సహాయురాలైన మతియొక సఖియు, అధునాఽపి = ఇప్పుడును, తే = నీకు, నైవ ఉపేక్ష్యే = ఉపేక్షింపదగినవారుకారు. "మర్మజ్ఞం నప్రకోపమేత్" అను నీతి ననుసరించి శీఘ్రమే వెళ్ళి ఊరడింపదగినవారు. అట్లుకానిచో నీ యొక్క రహస్య మంతయు బయటబడును.

సమాసములు :

బహిర్భూయ : బహిః భూత్వా = బహిర్భూయ।
అధీతిని : అధీతమస్యాః అస్తీతి = అధీతినీ, తస్యాః సంబుద్ధిః = హే అధీతిని।
ఉపేక్ష్యే : ఉపేక్షితుమ్ యోగ్యే - ఉపేక్ష్యే।
మర్మజ్ఞే : మర్మజానీత ఇతి = మర్మజ్ఞే।

భావము :

ఆ చెలికత్తెలిఋవురు బయటకువచ్చి దమయన్తింగూర్చిచెప్పిరి. ఏమనగా- "ఓ నీతి శాస్త్రమును జదివిన దమయన్తీ! ఈ యిద్దఱును నీ యొక్క రహస్యమును దెలిసిన చెలికత్తెలు కాన వీరినిద్దఱిని - అనగా కళను, ఆమెకు సహాయు

రాలగు పక్షియొక్క చెలికత్తెను ఉపేక్షింపక ముందుపలెనే యుంచుకొనుము. రహస్యమును దెలిసిన చెలికత్తెలను విడువరాదు. కావున శీఘ్రముగా వెళ్ళి వారి నూరడింపుము. అట్లుకానిచో వారు నీ రహస్యమును బయలు బెట్టగల"రని చెప్పిరి 132

శ్లో. ఉచ్చైరూచేఽథ తా రాజా సఖీయ మిదమాహ వః।
శ్రుతం మర్మ మమైతాభ్యాం దృష్టం మర్మమమై తయోః॥133

ప.వి. ఉచ్చైః - ఊచే - అథ - తాః - రాజా - సఖీ - ఇయం - ఇదమ్ - ఆహ - వః - శ్రుతం - మర్మ - మమ - ఏతయోః.

అర్థము: అథ = చెలికత్తెలు చెప్పిన మాటలు వినిన పిదప, రాజా = నలమహారాజు, తాః = ఆ చెలికత్తెలను, ఉచ్చైః = (వారు దూరము వాపోయి యుండుటవలన) బిగ్గరగా, ఊచే = చెప్పెను. కిమితి = ఏమనగా - ఏతాభ్యాం = ఈ కళచేతను, నామెయొక్క చెలికత్తె చేతను, మమ = నాయొక్క, మర్మ = రహస్యము, శ్రుతం = వినఁబడినదేకాని చూడఁబడలేదు. మయా = దమయన్తి నైననాచేత, ఏతయోః = ఈ కళా తత్సఖులయొక్క, మర్మ = రహస్యము, దృష్టం = చూడఁబడినది. అనగా తడిసినవారి వలువలనుండి చూడఁబడినదని యర్థము. వినిన దానికంటె చూచినది చాలనమ్మఁదగినది కాన నేనును చూచినట్టి వారి రహస్యమును వెల్లడి పలుచఁగలనని యర్థము.

భావము :

సఖులు చెప్పిన మాటలను వినిన పిదప, నలుడానఖులనుఁగూర్చి బిగ్గరగాఁ జెప్పెను. ఏమనగా-మీయొక్క చెలికత్తెయగు నీ దమయన్తి యీ విధముగాఁ జెప్పుచున్నది. ఏ విధముగాననగా-"ఈ కళయును నామెయొక్క చెలికత్తెయు నా రహస్య విషయమును వినినవారేగాని చూచినవారుగారు.దమయన్తినైన నేనో వీరి రహస్యమునుఁగంటితోనే చూచితిని. వీరి వస్త్రములు తడిసినప్పుడు వాని నుండి వీరి రహస్యావయవములు బయటఁబడగా నేను గాంచితిని. వినుటకంటెను చూచుటయే బలీయమైనది. కాన నేను చూచిన వారి రహస్యము నంతటిని బయటఁ బెట్టగలన"ని. ॥133॥

శ్లో. మద్విరోధితయోర్వాచి న శ్రద్ధాతవ్యమేతయోః ।
అభ్యషిఞ్చదిమే మాయా మిథ్యా సింహాసనే విధిః ॥ 134

ప.వి. మద్విరోధితయోః-వాచి-న-శ్రద్ధాతవ్యం - ఏతయోః - అభ్యషిఞ్చత్ - ఇమే - మాయా మిథ్యా సింహాసనే - విధిః.

అర్థము: కిఞ్చ=మఱియు, హే సఖ్యః = ఓ చెలికత్తెలారా !, మద్విరోధితయోః, మత్=దమయన్తితోడ, విరోధితయోః = ఏర్పడిన వైరము గల్గిన అనగా బహిష్కరణము ననుమోదించుట మున్నగు వానివలన విరోధము వహించిన, ఏతయోః=ఈ యిఱువురి చెలికత్తెలయొక్క, వాచి= మాటయందు, న శ్రద్ధాతవ్యం = విశ్వసింపరాదు. తథాహి = అది యుక్తమే. ఇమే=వీరినిద్దఱిని, విధిః=బ్రహ్మ, మాయామిథ్యా సింహాసనే; మాయా=కపటము, మిథ్యా=కల్ల అను వీనియొక్క,సింహాసనే= సింహాసనమునందు. అభ్యషిఞ్చత్ = జలవర్షణముచే, నభిషేకము గావించెను. అనగా మిథ్యాకపటములకు నిధులుగా వీరిని బ్రహ్మ కల్పించెనని యర్థము. కాన నా విషయమునందు ననసత్యాచరణమునకు, నన్ని విధములలోను, నవకాశముండుట వలన వీరియొక్క యసత్యప్రలాపము నమ్మఁదగినది కాదని యర్థము.

సమాసములు ।

మద్విరోధితయోః : విరోధినః భావః=విరోధితా, మయా విరోధితా. యయోస్తే=మద్విరోధితే, తయోః=మద్విరోధితయోః ।
శ్రద్ధాతవ్యం : శ్రద్ధాతుం యోగ్యం=శ్రద్ధాతవ్యం ।
మాయామిథ్యాసింహాసనే: మాయామిథ్యా చ=మాయామిథ్యా,మాయామిథ్యా సింహాసనం=మాయామిథ్యా సింహాసనం, తస్మిన్ = మాయామిథ్యాసింహాసనే ।

భావము :

ఓ చెలికత్తెలారా ! దమయన్తితో వైరముఁబెట్టుకొనిన యీ యిఱువురి చెలికత్తెల మాటలయందు మీరు విశ్వాసముంచవలదు. అది యుక్తమే. బ్రహ్మ

యీ యిద్దఱి చెలికత్తెలను, కపటమును, అసత్యముననెడి వానియొక్క సింహాసనములయందు జలమును వర్షించి యభిషేకము గావించెను. అనగా కపటమునకు నసత్యమువకును, నిధులుగా సృజించెను. కాన నా విషయమున వీరి కసత్య ప్రవృత్తి భావింపఁబడుటవలన వీరి యసత్యవచనముల నమ్మవలదు. ॥134॥

శ్లో. ధౌతేఽపి కీర్తిధారాభిశ్చరితే చారుణీ ద్విషః।
మృషామషీల వైర్లక్ష్మ లేఖితుంకే న శిల్పినః॥ 135

ప.వి. ధౌతే - అపి - కీర్తిధారాభిః - చరితే చారుణి - ద్విషః - మృషామషీలవైః - లక్ష్మ - లేఖితుం - న - శిల్పినః.

అర్థము: కీర్తిధారాభిః = కీర్తి ప్రవాహములచే, ధౌతే = పరిశుద్ధమైన, (కావుననే) చారుణ్యపి = మనోహరమైనను, ద్విషః = శత్రువుయొక్క, చరితే = చరిత్రమునందు, మృషామషీలవైః; మృషా = అసత్యమనెడి, మషీ = సిరాయొక్క, లవైః = బిందువులచే, లక్ష్మ = కలంకమును, లేఖితుం = వ్రాయుటకు, కే = ఎవ్వరు, న శిల్పినః = శిల్పమందు నేర్పరులు కారు ? కాని యందఱుచు సమర్థులేయని యర్థము. నా పరిశుద్ధమైన చరిత్రమందును వీరు, అసత్యపు కలఙ్కమునుఁగల్పింతురని యర్థము-

సమాసములు :

కీర్తిధారాభిః: కీర్తయ ఏవ ధారాః = కీర్తిధారాః, తాభిః = కీర్తిధారాభిః। మృషామషీలవైః : మృషైవమషీ = మృషామషీ, మృషామష్యాః లవాః = మృషామషీలవాః, తైః = మృషామషీలవైః
శిల్పినః: శిల్పమేషామస్తీతి = శిల్పినః।

భావము :

కీర్తి ప్రవాహములచేఁ బరిశుద్ధమై మనోహరమైనను, శత్రువుయొక్క స్వభావమునందు నసత్య మనెడి సిరాయొక్క బిన్దువులచేఁగలఙ్కమునుఁగల్పించి వ్రాయుటకెవ్వరు సమర్థులుకారు. అనగా నందఱును సమర్థులే. నాయొక్క పరిశుద్ధ చరిత్రమునందు వీరిఱువురు నసత్యపు కలఙ్కమును దప్పక కల్పింతురని యాశయము.

శ్లో. తే సఖ్యావాచచక్షాతే న కిఞ్చిద్ బ్రూవహే బహు ।
వక్ష్యావ స్తత్పరం యస్మై సర్వా నిర్వాసితా వయమ్ ॥ 136

ప.వి. తే - సఖ్యౌ -ఆచచక్షాతే - న - కిం - చిత్ - బ్రూవహే - బహు - వక్ష్యావః - తత్ - పరం - యస్మై - సర్వాః - నిర్వాసితాః - వయమ్ -

అర్థము: తే = ఆ; సఖ్యౌ = కళయు, నామెయొక్క సఖియు, ఆచచక్షాతే = చెప్పిరి, ఏమనగా-బహు = అధికముగా, కిఞ్చిత్ = ఏమియు, న బ్రూవహే = చెప్పము, పరం = కేవలము, తత్ = ఆ ప్రయోజనమునే, వక్ష్యావః = చెప్పఁగలము. యస్మై = ఏ ప్రయోజనమునకై, వయం = చెలికత్తెలమైనమేము, సర్వాః = అందఱము, నిర్వాసితాః = ఇంటి నుండి తొలగింపఁబడితిమి. సంభోగము కొఱకే, మీరిద్దఱు ననగా దమయన్తీ నలులు మమ్ములనందఱిని యింటినుండి వెడలఁగొట్టిరని యంతటఁజెప్పగలమని యాశయము.

భావము :

ఆ కళయు, నామెయొక్క చెలికత్తెయు నిట్లు చెప్పిరి. ఏమనగా - మేము అధికముగా నేమియుఁజెప్పము. కాని మమ్ములనందఱిని వే ప్రయోజనమునకై యింటినుండి తొలగించితిరో, దానినిఁగూర్చి మాత్రమంతటఁజెప్పఁగలము. అనగా మీరు సురతమునకై మమ్ములనందఱిని వెడలఁగొట్టితిరి. ఆ విషయమునే మేమందఱికిని చెప్పఁగలము. ॥136॥

శ్లో. స్థాపత్యైర్న స్మ విత్తస్తే వర్షీయస్త్వచలత్కరైః ।
కృతామపి తథావాచి కరకమ్పేన వారణమ్ ॥ 137

ప.వి. స్థాపత్యైః - న - స్మ - విత్తః - తే - వర్షీయస్త్వచలత్కరైః - కృతామ్ - అపి - తథావాచి - కరకమ్పేన - వారణమ్ ॥

అర్థము: తే = ఆ కళయు, నామెయొక్క చెలికత్తెయు, వర్షీయస్త్వచలత్కరైః; వర్షీయస్త్వ = ముదుసలితనముచే, చలత్ = వణఁకుచున్న, కరైః = హస్తములు గల్గిన, స్థాపత్యైః = కంచుకులచే, కరకమ్పేన = చేతు

లనుఁగదలించుటచే, కృతామపి = చేయఁబడినను, తథావాచి = అట్టి వాక్య ప్రయోగమందు, వారణామ్ = వలదనెడి నివారణను, న వితృః స్మ = తెలిసికొనలేక పోతిమి. ఏలయనగా-వలదని కంచుకులు చేతినిఁ గదలించినను, ననగా హస్తమును కంపింపఁజేసినను వారు వృద్ధులగుట వలన, వార్థక్యముచే వారికిఁజేతులు కమ్పించియుండునని భ్రాన్తి మాకుఁ గలిగినదని యర్థము.

సమాసములు :

స్థాపత్త్యైః: స్థానాం పతయః = స్థపతయః, స్థపతఏవ స్థాపత్యాః, తైః, = స్థాపత్త్యైః ।
వర్షీయస్త్వచలత్కరైః : వర్షీయసో భావః వర్షీయస్త్వమ్, వర్షీయస్త్వేన చలన్తః కరాః యేషాం తే = వర్షీయస్త్వచలత్కరాః, తైః = వర్షీయస్త్వచలత్కరైః ।
తథావాచి : తథాచసావాక్చ = తథావాక్, తస్యామ్ = తథావాచి ।
కరకమ్పేన = కరయోః కమ్పః = కరకమ్పః, తేన = కరకమ్పేన।

భావము :

ఆ కళయు నామెయొక్క చెలికత్తెయు, వృద్ధులైన కంచుకులు దమయన్తీ నలుల సురతమునకనువుగా చేతుల కంపింపఁజేసి యచ్చట నుండ వలదని వారించినను దానిని గ్రహింపలేక పోయిరి. ఏలయనగా-ఆ కంచుకుల చేతులలోని కదలిక వారు వృద్ధులగుటవలన, వారి వార్ధక్యముచే, నేర్పడిన వణకుగా భ్రమపడిరి. అందువలనఁదెలిసికొనలేక పోయిరి. ॥137॥

శ్లో. అపయాతమితో ధృష్టే ! ధిగ్వామశ్లీల శీలతామ్ ।
ఇత్యుక్తే చోక్తవన్తశ్చ వ్యతిద్రాతే స్మ తే భియా ॥ 138

ప.వి. అపయాతమ్ - ఇతః - ధృష్టే - ధిక్ - వామ్ - అశ్లీలశీలతామ్ - ఇతి - ఉక్తే - చ ఉక్తవన్తః - చ - వ్యతిద్రాతే - స్మ - తే - భియా -

అర్థము: హే ధృష్టే = ఓ గడుసుగత్తెలారా ! ఇతః = ఇక్కడనుండి అపయాతమ్ = తొలగిపొండు, వామ్ = మీయొక్క, అశ్లీలశీలతాం = గ్రామ్య

సంభాషణ స్వభావమునుగూర్చి, ధిక్ = ధిక్కారము అనగా నిందిం తుము. ఇతి = అని, ఉక్తే = కంచుకులచుచేఁజెప్పఁబడిన, యనగా బెదిరింపఁబడిన, తే = ఆ యిరువురు చెలికత్తెలును, భియా = భయముతో, (తథా ఇతి = అట్లేయని) (ఇత్థం = ఇట్లు) ఉక్తవన్తశ్చ = చెప్పిన అనగా బెదరించిన, తే = ఆ కంచుకులును, భియా = రాజదమ్పతుల క్రోధభయముచే, వ్యతిద్రాతే స్మ = పరుగిడుచుండిరి. "తే" యనునది స్త్రీలింగమున ద్వివచనము, పుంలింగమున బహువచనముగా తచ్ఛబ్దమున కగుచున్నది. కాన, తే = ఆ చెలికత్తెలిరువురును, తే = ఆ కంచుకులందఱును, వ్యతిద్రాతే స్మ = పరుగిడు చుండిరి. ఇచ్చట "వ్యతిద్రాతే" యని ప్రథమ పురుషముయొక్క ద్వివచనమునందును బహువచనము నందును సమానరూపము. చెలికత్తెల పక్షమున ద్వివచముగను, కంచుకుల పక్షమున బహువచనముగను భావింపఁదగినది ॥

సమాసములు :

అశ్లీలశీలతామ్: అశ్లీలం శీలం యయో స్తే = అశ్లీలశీలే, అశ్లీలశీలయోః భావః = అశ్లీలశీలతా, తామ్ = అశ్లీలశీలతామ్ ।

భావము :

"ఓ గడుసుగత్తెలారా ! ఇక్కడనుండి మీరు తొలగిపొండు." మీయొక్క యసహ్య సంభాషణమునకు ధిక్కారము" అని కంచుకులచే బెదరింపఁబడిన, యాకళయు, నామెయొక్క చెలికత్తెయు, కంచుకులు కొట్టెదరను భయముతో నట్లేయని మారువలుకక యచ్చటనుండి పరుగిడిపోయిరి. ఆ విధముగా వారిని బెదరించిన కంచుకులును, రాజదమ్పతులకుఁగోపము గలుగునెడిభయము తోడను, రాజభవనముయొక్క రక్షణ కొఱకునుఁబరుగిడి పోయిరి. ॥138॥

శ్లో. ఆహ స్మ తద్గిరా హ్రీణాం ప్రియాం నతముఖీం నలః ।
ఈదృక్ భణ్డసఖీకాఽపి నిస్త్రపా న మనాగపి ॥ 139

ప.వి. ఆహ - స్మ - తద్గిరా - హ్రీణామ్ - ప్రియామ్ - నతముఖీమ్ - నలః - ఈ దృక్భణ్డసఖీకా - అపి - నిస్త్రపా - న - మనాక్ - అపి.

అర్థము: అథ = పిదప, నలః = నలమహారాజు, తద్గిరా, తత్ = ఆ కళ యొక్కయు నామె చెలికత్తె యొక్కయు, గిరా = మాటచే, "వక్ష్యావః తత్పరమ్" అని, వారి రహస్యమును వెల్లడి చేయఁగలమనెడి మాటచే నని యర్థము. హ్రీణామ్ = సిగ్గుపడిన (కావుననే) నతముఖీమ్; నత = వంగిన, ముఖీమ్ = మోముగల్గిన, ప్రియామ్ = ప్రియురాలగు దమయన్తిని, ఆహస్మ = చెప్పెను. "ఏమనగా - ఈదృగ్భణ్డ సఖీకాఽపి ఈదృక్ = ఇటువంటి, భణ్డ = సిగ్గులేని, సఖీకాఽపి = చెలికత్తెలనుఁగల్గియు, త్వమ్ = నీవు, మనాగపి = కొంచెమైనను, నిస్త్రపా = సిగ్గులేని దానవుగా, నఅసి = కావు. ఎవరికి చెలికత్తెలు సిగ్గులేక యుందురో, వారును సిగ్గులేనివారుగా నుండుట సహజము. కాని నీ విషయమునందది వర్తింవలేదు. కాన నీ శీలము గొప్పదని యర్థము.

సమాసములు :

తద్గిరా : తయోః గీః = తద్గీః, తయా = తద్గిరా।

నతముఖీమ్ : నతం ముఖం యస్యాసామ్ = నతముఖీ, తామ్ = నతముఖీమ్।

ఈదృక్ భణ్డసఖికా : ఈదృశౌ భణ్డే సఖ్యౌ యస్యాస్సా = ఈదృగ్భండసఖీకా।

నిస్త్రపా : నిర్గతా త్రపా యస్యాస్సా = నిస్త్రపా।

భావము :

తర్వాత నలుడు "వక్ష్యావస్తత్పరమ్" (20-136) యని మీ రహస్యమును బయటఁబెట్ట గలమనెడి మాటచే సిగ్గుపడి తలను వంచియుండిన, ప్రియురాలగు దమయన్తినిఁ గూర్చి చెప్పెను. ఏమనగా- "ఇట్టి సిగ్గులేని చెలికత్తెలు నీకుండినను, నీవు సిగ్గులేని దానవుగా లేవు. అనగా మిక్కిలి సిగ్గు గల్గియున్నావు. లోకమున సిగ్గులేని చెలికత్తెలుఁ గలవారికిఁ గూడ సిగ్గు ఉండదు. కాని నీ విషయమున నది వర్తింపలేదు. కాన నీ శీలము చాల పరిశుద్ధమైనది." ॥139॥

శ్లో. అహో నాఽపత్రపాకం తే జాతరూప మిదం ముఖమ్।
తానాఽతి పార్శ్వేఽపి స్యాదితో దుర్వర్ణనిర్గమః॥ 140

ప. వి. అహో - న-అపత్రపాకమ్ - తే - జాతరూపమ్ - ఇదమ్ - ముఖమ్-
న - అతితాపార్జనే - అపి - స్యాత్ - ఇతః - దుర్వర్ణ నిర్గమః.

అర్థము. జాతరూపం; జాత = కల్గిన, రూపం = సౌందర్యముతోఁగూడిన, పసిడితో సమానమైన, పక్షాన్తరమున - పసిడియేయైన, ఇదం = ఈ కానఁబడు, తే = నీయొక్క, ముఖం = మోము, నా పత్రపాకం = సిగ్గు లేనిదికాని "లజ్జారూపం కులస్త్రీణాం" అను నీతిశాస్త్రము ననుసరించి సిగ్గుతోఁ గూడిన నీమోము మిక్కిలి సౌందర్యము గలదిగా నేర్పడినదని యర్థము. పక్షాన్తరమున - నా పత్రపాకం = (న-అపత్ర-పాకం); పత్ర = ముల్లుతీయుట కనుగుణముగాఁ గూచిగఁ జేయఁబడిన, లేదా పత్ర = పాత్ర విశేషమునందు, అనగా కఱగించుటకై యుపయోగపడు మట్టిపాత్ర యందు పాక = కఱగించుట యనగా శుద్ధిపఱచుటకై చేసెడి పాకము లేకపోవుటచే అపత్రపాకమైనదిగా (గా) నటువంటి యనగా న - అపత్రపాకమైన, యనగా పత్రపాకముచే పరిశుద్ధమే యైన, అతి తాపార్జనేఽపి; అతి తాప : సఖులు గావించిన పరిహాసాదులవలని లజ్జచే తాపమును (వేడిమిని) పీడను, అర్జనేఽపి = పొందినను, పక్షాన్తర మున - మిక్కిలి దాహకారణమున్నను, ఇతః = ఈ రమ్యమగు వర్ణము (రంగు - అక్షరము) గలముఖము నుండియు (సువర్ణము నుండియు) దుర్వర్ణ నిర్గమః. దుర్వర్ణ = కఠినవచనము యొక్కయు, నల్లదనము యొక్కయు, నిర్గమః = వెలుపలికి వచ్చుట, నస్యాత్ = అగుటలేదు. అహో = ఆశ్చర్యము. చెలికత్తెలు గావించిన ప్రఖల దుఃఖముచేఁ దాపముఁ జెందినను, నోటినుండి, కఠినమైన మాట రాలేదనుట యాశ్చర్యము.

వి. మిక్కిలిఁ దాపముఁ బొందినను సువర్ణమునుండి దుర్వర్ణము (నలుపువన్నె) వెడలిపోలేదనుట విరుద్ధము. దానికి - చెలకత్తెల పరిహాసముచే మిక్కిలి తాపముఁ బొందినను సువర్ణమునుండి యనగా సువర్ణ సదృశమగు దమ యన్తి మోమునుండి యనగా నోటినుండి దుర్వర్ణము - అనగా కఠిన వచనము వెలువడ లేదనెడి యర్థాన్తరముచేఁ బరిహారముగాన విరోధాభాసా లఙ్కారము.

**సమాసములు :**

నాఽపత్రపాకం: ః అపగతా త్రపా యస్య తత్ = అపత్రపాకం, న అపత్రపాకమ్ = నాపత్రపాకం, పక్షాన్తరమున- పత్రేపాకః యస్య తత్ = పత్రపాకం, న పత్రపాకం = అపత్రపాకమ్, అపత్రపాకం సభవతీతి = నాపత్రపాకమ్।

అతితాపార్జనే : **అత్యన్తం తాపః = అతితాపః, అతితాపస్య ఆర్జనం = అతితాపార్జనం, తస్మిన్ = అతి తాపార్జనే।**

దుర్వర్ణనిర్గమః : **దుష్టః వర్ణః = దుర్వర్ణః,** దుర్వర్ణస్యనిర్గమః = దుర్వర్ణనిర్గమః।

**భావము :**

చక్కని సౌందర్యము గల్గినదై సువర్ణమైన యనగా సువర్ణముతో సమానమైన నీముఖము నాపత్రపాకమై యనగా లజ్జతోఁ గూడినదై, "లజ్జారూపం కులస్త్రీణాం" యనునీతి చొప్పున మిక్కిలి సౌందర్యము గలదిగా నేర్పడినది. సువర్ణపక్షమున - సువర్ణము, నాపత్రపాకమై యనగా పత్రమందు ననగా మట్టిపాత్రమునందు శుద్ధినిఁ బొందుటకై పాకము నొందనదైనను; సఖీ పరిహాసములచే నీముఖము మిక్కిలి తాపము నొందినదైనను, శోభనవర్ణముతోడ ననగా చక్కని వన్నెతోఁగూడిన సువర్ణమునుండియు, చక్కని యక్షరములతోఁగూడిన నీ ముఖమునుండియు దుర్వర్ణము- అనగా నల్లని వన్నెయు, కఠినమగు నక్షరములును వెడలక పోవుట యాశ్చర్యకరము. అధికముగాఁ గాల్చిన బంగారునుండి నలువువన్నె యనెడి దోషము తొలగవలయును. అది తొలగక పోవుట యాశ్చర్యము. అట్లే చెలికత్తెలచే పరిహాసవచనములతో మిక్కిలి పీడింపఁబడినను నీయొక్క ముఖమునుండి యనగా నోటినుండి కఠినాక్షరములు రాకపోవుటయు నాశ్చర్యము. అనగా సిగ్గుతోఁగూడిన నీముఖము జాతరూపము- అనగా సౌందర్యవంతము. (సువర్ణము) శుద్ధికై మట్టిపాత్రము నందుఁ బొందింపఁబడినను సువర్ణమునుండి దుర్వర్ణము అనగా నలువుతొలగక పోవుట యాశ్చర్యము. అట్లే చెలికత్తెల పరిహాసముచే పీడింపఁబడిన నీయొక్క ముఖమునుండి దుర్వర్ణము అనగా కఠిన వచనము వెడలకుండుటయు నాశ్చర్యము. ముఖము నాపత్రపాకమై

యనగా లజ్జతోఁ గూడినదై జాతరూపము అనగా సౌందర్యవంతము (సువర్ణము) ముతక బంగారము సాపత్రపాక మై యనగా మట్టిపాత్రమందు పక్వముచేయఁబడినదై జాతరూపము శుద్ధసువర్ణము అనగా నపరంజి - దమయన్తికి, అత్తతాపార్జన మున్నను ననగాఁ జెలిక త్తెలుగావించిన పరిహాసాదులచే మిక్కిలిపీడయున్నను నామె ముఖమునుండి దుర్వర్ణ నిర్గమము అనగా చెడ్డమాట వెడలక యుండుట యాశ్చ ర్యము. పీడింపఁబడిన వ్యక్తి బాధవలన దూషించుట సహజముకదా. కాని యామె కెంత బాధ గల్గినను నామె చెలిక త్తెల నేమియు దూషింపలేదు. అట్లే మట్టి పాత్రమునందుఁ బాకము నొందిన బంగారును మఱల నగ్నియందధికముగాఁ గాల్చినను దానినుండి దుర్వర్ణ నిర్గమము, అనగా దోషము తొలగకపోవుటయు నాశ్చర్యము. చెలులు గావించిన పరిహాసాదులచే నెంత బాధ గల్గినను దమయన్తి తననోటినిఁ దెఱచి యొకమాటనుఁగూడఁ జెప్పలేదని యనగా దూషింపలేదని సారాంశము. ॥140॥

శ్లో. తామథైష హృది న్యస్య దదౌ తల్పతలే తనుమ్।
నిమీల్య చ తదీయాఙ్గ సౌకుమార్య మసిస్వదత్॥ 141

వ. వి. తామ్ - అథ - ఏషః - హృది - న్యస్య - దదౌ - తల్పతలే - తనుమ్ - నిమీల్య - చ - తదీయాఙ్గసౌకుమార్యమ్ - అసిస్వదత్.

అర్థము. అథ = పై విధముగా సంభాషించిన పిదప, ఏషః = ఈ నలుడు, తాం = ప్రియురాలగు దమయన్తిని, హృది = రొమ్మునందు, న్యస్య = ఉంచుకొని, తల్పతలే = పడకపై, తనుం = దేహమును, దదౌ = ఉంచెను. అనగాఁ బరుండెను. తథా = అట్లే, నిమీల్య = ఆనన్దానుభూతిచేఁ గన్నులను మూసి, తదీయాఙ్గ సౌకుమార్యమ్, తదీయ = దమయన్తికి సంబంధించిన, అఙ్గ = శరీరముయొక్క, సౌకుమార్యమ్ = మెత్తఁదనమును, అసిస్వదచ్చ = అనుభవించెను.

సమాసములు :

తల్పతలే : తల్పస్య తలమ్ = తల్పతలమ్, తస్మిన్ = తల్పతలే,
తదీయాఙ్గ సౌకుమార్యమ్ : తస్యాః అఙ్గమ్ = తదీయాఙ్గమ్, సుకుమా

రస్య భావః = సౌకుమార్యమ్, తదీయాఙ్గస్య సౌకుమార్యమ్ = తదీయాఙ్గ సౌకుమార్యమ్।

భావము ;

పై విధముగా సంభాషించిన పిదప, నీ నలుడు ప్రియురాలగు దమయన్తిని దన ఱొమ్ముపైనానించుకొని సెజ్జపై పరుండెను. అట్లే యామెయొక్క సుకుమారి శరీర స్పర్శచేఁ గల్గిన యానందానుభూతి వలనఁ గన్నులను మూసి యామె శరీరమ్ముయొక్క సౌకుమార్యము ననుభవించెను. ॥141॥

శ్లో. న్యస్య తస్యాః కుచద్వంద్వే మధ్యేనీవి నివేశ్య చ।
స పాణిః సఫలం చక్రే తత్కరగ్రహణశ్రమమ్॥ 142

ప. వి. న్యస్య - తస్యాః - కుచద్వన్ద్వే - మధ్యేనీవి - నివేశ్య - చ - సః - పాణిః - సఫలం - చక్రే - తత్కరగ్రహణ శ్రమమ్.

అర్థము: సః = ఆ నలుఁడు, తస్యాః = ఆ దమయన్తియొక్క, కుచద్వన్ద్వే = చనుదోయిపై, న్యస్య = చేతినుంచి, మధ్యేనీవి = కోక ముడి నడుమ, నివేశ్య = హస్తమునుఁ జొనిపి, పాణిః = తన హస్తమునకు, తత్కరగ్రహణ శ్రమమ్; తత్ = ఆ దమయన్తియొక్క, కరగ్రహణ = పాణిగ్రహణము వలని, శ్రమం = ఆయాసమును, సఫలం = సార్థకముగా, చక్రే = చేసెను. ప్రియురాలి స్పర్శ యట్టిదానికంతటి మహాఫలమని యర్థము.

సమాసములు ;

కుచద్వన్ద్వే : కుచయోః ద్వన్ద్వం = కుచద్వన్ద్వం, తస్మిన్ = కుచద్వన్ద్వే।

మధ్యేనీవి : నీవ్యాః మధ్యే = మధ్యేనీవి।

సఫలమ్ : ఫలేన సహ వర్తత ఇతి = సఫలమ్।

తత్కరగ్రహణ శ్రమమ్ : తస్యాః కరః = తత్కరః, తత్కరస్య గ్రహణమ్ = తత్కరగ్రహణమ్, తత్కర గ్రహణే శ్రమః = తత్కర గ్రహణ శ్రమః, తం = తత్కరగ్రహణశ్రమమ్।

భావము ;

ఆ నలుడు దమయన్తి చనుదోయిపై హస్తముంచి విదవ చీరముడిలోనికి హస్తమునుఁ జొనిపి, తన హస్తము దమయన్తి పాణిగ్రహణము చేసిన పరిశ్రమను సఫలపఱచెను. ॥142॥

శ్లో. స్థాపితా ముపరి స్వస్య తాం ముదా మముదే వహన్।
తదుద్వహనకర్తృత్వ మాచష్టే స్పష్టమాత్మనః॥ 143

ప.వి. స్థాపితామ్ - ఉపరి - స్వస్య - తాం - ముదా - ముముదే - వహన్-
తదుద్వహనకర్తృత్వమ్ - ఆచష్టే - స్పష్టమ్ - ఆత్మనః.

అర్థము: ముదా = సంతోషముతో, స్వస్య = తనయొక్క, ఉపరి = ఱొమ్మునందు, స్థాపితామ్ = ఉంచుకొనఁబడిన, తాం = ఆ ప్రియురాలిని, వహన్ = మూయుచు, ముముదే = (నలుడు) సంతోషించెను. తథా = అట్లు, ఆత్మనః = తనకు, తదుద్వహన కర్తృత్వమ్; తత్ = ఆమె యొక్క, ఉద్వహన = (మోయుటయందు) వివాహమునందు, కర్తృత్వమ్ = కర్తగానుండుటను, స్పష్టమ్ = స్ఫుటముగా ఆచష్ట = చెప్పెను. వివాహముఁ జేసికొనని వానికిట్లు, తన ఱొమ్ముపై నామెను మోయుట కర్తృత లేదుగదా-

సమాసములు ;

తదుద్వహన కర్తృత్వమ్ : తస్యాః ఉద్వహనమ్ = తదుద్వహనమ్, తదుద్వహనేకర్తా = తదుద్వహనకర్తా, తదుద్వహనకర్తుః భావః = తదుద్వహన కర్తృత్వమ్, తత్ = తదుద్వహన కర్తృత్వమ్।

భావము ;

ఆ నలుడు సంతోషముతో తన ఱొమ్ముపైఁ బ్రియురాలిని మోయుచు నానన్దము నొందెను. అట్లు తనపై నామెను మోయుచు నామెనుఁ బరిణయ మాడుటలోఁ దన యధికారమును స్పష్టపఱచెను. వివాహముఁ జేసికొనని వానికట్లామెనుఁ దన ఱొమ్ముపై మోయుట కర్తృత లేదుగదా! ॥143॥

శ్లో. స్విద్యత్కరాఙ్గులీలు ప్త కస్తూరీ లేపముద్రయా।
పూత్కార్యపీడితౌ చక్రే స సఖీషు ప్రియా స్తనౌ॥ 144

ప.వి. స్విద్యత్కరాఙ్గులీ లు ప్త కస్తూరీ లేప ముద్రయా - పూత్కార్యపీడితా- చక్రే - సః - సఖీషు - ప్రియా స్తనౌ.

అర్థము: సః = ఆ నలుఁడు, ప్రియా స్తనౌ = ప్రియురాలగు దమయన్తియొక్క చనుదోయిని, స్విద్యత్కరాఙ్గులీలు ప్తకస్తూరీ లేపముద్రయా; స్విద్యత్ = చెమర్చిన, కరాఙ్గులీ = చేతిౘ్రేళ్ళచే, లు ప్త = లోపించిన, కస్తూరీ = కస్తూరియొక్క, లేప = లేపముయొక్క, ముద్రయా = చిహ్నముచే, సఖీషు = చెలికత్తెలమధ్య, పూత్కార్యపీడితా; పూత్కార్య = 'పూ'యను నోటి గాలిచే నవగా "పూ"యని యూదుటచేఁ బోగొట్టఁదగిన, పీడితా = నొప్పిగల వానినిగా, చక్రే = చేసెను.

సమాసములు :

స్విద్యత్కరాఙ్గులీలు ప్తకస్తూరీలేపముద్రయా: స్విద్యన్త్యశ్చతాః కరాఙ్గుల్యశ్చ = స్విద్యత్కరాఙ్గుల్యః, స్విద్యత్కరాఙ్గులీభిః లు ప్తః = స్విద్యత్కరాఙ్గులీ లు ప్తః, కస్తూర్యాః లేపః = కస్తూరీలేపః, స్విద్యత్కరాఙ్గులీలు ప్తశ్చాసౌ కస్తూరీలేపశ్చ = స్విద్యత్కరాఙ్గులీ లు ప్త కస్తూరీ లేపః, స్విద్యత్కరాఙ్గులీలు ప్త కస్తూరీ లేపస్యముద్రా = స్విద్యత్కరాఙ్గులీలు ప్త కస్తూరీ లేపముద్రా, తయా = స్విద్యత్కరాఙ్గులీ లు ప్త కస్తూరీలేప ముద్రయా।

పూత్కార్యపీడితా : పూత్కర్తుం యోగ్యం = పూత్కార్యమ్, పూత్కార్యమ్ పీడితమ్ యయోస్తౌ, పూత్కార్య పీడితా।

ప్రియా స్తనౌ : ప్రియాయాః స్తనౌ = ప్రియా స్తనౌ, తౌ = ప్రియా స్తనౌ।

భావము :

ఆ నలమహారాజు, ప్రియురాలగు దమయన్తి చనుదోయిపైనఁగస్తూరితో వ్రాయఁబడిన మకరికాది పత్రావళిఁ జెమర్చిన తన చేతి ౘ్రేళ్ళతో స్తనములఁ ల్లా

మర్దించుట వలనఁ దడిపిపైచెను. అనగా నలుడు దమయన్తి చనుదోయినిఁదాకగనే యతనియందు సాత్త్విక భావమగు స్వేదముదయించినదని యర్థము. అట్లతడు స్తన మర్దనము చేయుటవలన నామెకు బాధ యేర్పడగా చెలికత్తెలు, ఆ చనుదోయిపై "పూ"యని నోటిగాలిఁ దాకించి యా బాధకువశాన్తినిఁ గల్పించుటకు యత్నించిరి. ॥144॥

శ్లో. తత్కుచే నఖమారోప్య చమత్కుర్వ న్తయేక్షితః।
సోఽవాదీత్తాం హృదిస్థం తే కిం మామభినదేష నః ॥ 145

ప.వి. తత్కుచే - నఖమ్ - ఆరోప్య - చమత్కుర్వన్ - తయా - ఈక్షితః - నః - అవాదత్ - తాం - హృదిస్థం - తే - కిమ్ - మామ్ - అభినత్ - ఏషః - న.

అర్థము: నః = ఆ నలుఁడు. తత్కుచే; తత్ = ఆ దమయన్తియొక్క, కుచే = స్తనమందు, నఖమ్ = గోటిని, ఆరోప్య = నాటి, చమత్కుర్వన్ = తానే యాశ్చర్యములో గగుర్పాటు నొందుచున్నవాడై. తయా = ఆ దమయన్తిచే. ఈక్షితః = చిఱునగవుతోఁ జూడబడిన వాడునునై, ఏషః = ఈ, నఖః = గోరు, తే = నీయొక్క, హృదిస్థం = హృదయము నందున్న, మామ్ = నలుఁడనైన నన్ను, నాఽభినత్కిం? = ఛేదించి గాయపఱచలేదా యేమి? కాని భేదించి గాయపఱచినది. కానిచో, నాశరీరమందు గగుర్పాటెట్లేర్పడినదని, తామ్ = ఆ దమయన్తిని, అవాదీత్ = పలికెను.

వి. ఇచ్చట దమయన్తీ కుచమునందున్న నఖక్షతము, నలుని హృదయము నందు గగుర్పాటును గల్గించుటవలన కార్యకారణములకు సమాన దేశత్వము లేక పోవుటయను లక్షణముగల్గిన అసఙ్గత్యలఙ్కారము.

సమాసములు :

తత్కుచే ; తస్యాః కుచః = తత్కుచః, తస్మిన్ = తత్కుచే ।
హృదిస్థం ; హృదితిష్ఠతీతి = హృదిస్థః, తం = హృదిస్థమ్ ।

భావము :

ఆ నలుడు దమయన్తి యొక్క స్తనముపై గోటిని నాటి, తానే యాశ

ర్యముతో గగుర్పాటు పడుచు దమయన్తి తన్ను మందహాసముతోఁజూడగా- "ఈ గోరు హృదయమందున్న నలుఁడనైన నన్ను గాయపరచదా యేమి? తప్పక గాయపఱచును. కానిచో నాశరీరమునందు గగుర్పాటు వలని రోమాఞ్చము లెట్లేర్పడినవని" యా దమయన్తికిఁజెప్పెను. ॥145॥

శ్లో. అహో! అనౌచితీయం తే హృది శుద్ధేప్యశుద్ధవత్ ।
అఙ్కాః ఖలైరివాఽకల్పి నఖైస్తీక్ష్ణముఖైర్మమ॥ 146

ప. వి. అహో - అనౌచితీ - ఇయం - తే - హృది - శుద్ధే - అపి - అశుద్ధవత్ - అఙ్కాః - ఖలైః - ఇవ - అకల్పి - నఖైః - తీక్ష్ణముఖైః - మమ.

అర్థము : హే ప్రియే = ఓ ప్రియురాలా!, తీక్ష్ణముఖైః, తీక్ష్ణ = వాడిమిగల, ముఖైః = వాక్కులుగల్గిన, ఖలైరివ = దుష్టులవలె, తీక్ష్ణముఖైః, తీక్ష్ణ = వాడిమిగల్గిన, ముఖైః = కొనలుగల్గిన, మమ = నాయొక్క, నఖైః = గోళ్ళచే, శుద్ధేఽపి = దోషములేనిదైనను, తే = నీయొక్క, హృది = హృదయమందు, అనగా తొమ్మువైని స్తనమునందు, అశుద్ధవత్ = శుద్ధముకానిదాని యందువలె, అఙ్కాః = కలఙ్కము (చిహ్నము) అకల్పి = కల్పింపఁబడినది. అహో = కష్టము. ఇయం = ఈ దోషారోపణ, అనౌచితీ = అయుక్తముగా నైనది.

సమాసములు :

అనౌచితీ ; ఉచితస్య భావః = ఔచితీ, న ఔచితీ = అనౌచితీ ।
అశుద్ధవత్ ; నశుద్ధమ్ = అశుద్ధమ్, అశుద్ధే ఇవ = అశుద్ధవత్ ।
తీక్ష్ణముఖైః ; తీక్ష్ణం ముఖం యేషాంతే = తీక్ష్ణముఖాః, తైః = తీక్ష్ణముఖైః ।

భావము :

ఓప్రియురాలా! తీక్ష్ణముఖములుగల అనగా క్రూరవచనములుగల దుష్టులు దోషము లేని వారిపై కళఙ్కము నారోపించునట్లు తీక్ష్ణ ముఖములు గల యనగా వాడిమిగల కొనలుగల్గిన నాగోళ్ళు దోషములేని నీ స్తనములపైఁగలఙ్కమునుఁ గల్పించినవి. ఇట్లు దోషములేని వానిపైఁ గలఙ్కమునుఁ గల్పించుట యాశ్చర్యకరము. కాని యిది తగదు.

శ్లో. యచ్చుమ్బతి నితమ్బోరు యదాలిఙ్గతి చ స్తనౌ।
భుఙ్క్తే గుణమయం తత్తే వాసః శుభదశోచితమ్॥ 147

ప.వి. యత్ - చుమ్బతి - నితమ్బోరు - యత్ - ఆలిఙ్గతి - చ - స్తనౌ - భుఙ్క్తే - గుణమయం - తత్ - తే - వాసః - శుభదశోచితమ్.

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా! గుణమయం = సన్నని నూలుచే నేయబడిన, (సౌశీల్యము మున్నగు గుణములతోఁగూడిన) తే = నీయొక్క, వాసః = వస్త్రముఁ కానొక పురుషుడు) నితమ్బోరు = రెండు కటి పశ్చాద్భాగములను, రెండు తొడలను, యత్ = ఎందువలన, చుమ్బతి = తాకుచున్నదో (రెండు పెదవులతోఁ బట్టుకొనునో) యచ్చ = ఎందువలననో, స్తనౌ = స్తనములను, ఆలిఙ్గతి = ఆవరించుచున్నదో, (కౌగలించుకొనునో) తత్ = అందువలన, శుభదశోచితమ్; శుభ = రమ్యములైన, దశా = అంచులలోని నూలుదారమును, (జ్యోతిశ్శాస్త్ర ప్రసిద్ధములైన శుక్రాది శుభ గ్రహముల దశలను) ఉచితమ్ = తగిన విధముగా, భుఙ్క్తే = అనుభవించుచున్నారు. ఒక పక్షమున స్పర్శరూపమగు భోగమునుఁ జేయును. ఏలయనగా - చక్కటి యంచుగల వస్త్రము నీకిష్టమైనందువలన దానిని ధరించుటచే నని యర్థము. పక్షాన్తరమున - భోగరూపమైన సుఖము ననుభవించుచున్నాడు. శుభగ్రహముల దృష్టి లేనిచో నీయొక్క నితమ్బము మున్నగు నవయవముల స్పృశించు భోగము లభింపదు. శుభ గ్రహదశయందు మానవుడు శుభఫలము ననుభవించునని జ్యోతిశ్శాస్త్రము.

సమాసములు :

నితమ్బోరు : నితమ్బౌ చ ఊరూచ ఏషాః సమాహారః నితమ్బోరు, తత్ = నితమ్బోరు।

గుణమయం : గుణైః ప్రచురః గుణమయం।

శుభదశోచితమ్ : శుభాశ్చతాః దశాశ్చ, శుభదశాః, శుభదశానాముచితమ్ = శుభదశోచితమ్।

భావము :

ఓ ప్రియురాలా! నన్నని నూలుచే చేయబడిన, నీయొక్క వస్త్రము నీ నితంబములను తొడలను నెందువలనఁ దాకుచున్నదో, మఱియు నెందువలన నీ స్తనములను స్పృశించుచున్నదో, అందువలన నందములైన యంచులకుఁదగినట్లు స్పర్శరూపమగు భోగమునుఁ జేయుచున్నదని వస్త్రపక్షమున భావము-

పక్షాంతరమున - సౌశీల్యాది గుణములతోఁ గూడిన యొకానొక పురుషుడు నీ నితంబములను రెంటిని, నీతొడలను రెంటిని నెందువలన ముద్దిడుకొనుచున్నాడో మఱియు నెందువలన నీ స్తనములనుఁ గౌగిలించుకొను చున్నాడో, యందువలన, జ్యోతిశాస్త్రమునందుఁ బ్రసిద్ధములైన శుభగ్రహములగు శుక్రాదుల దశలకుఁదగిన విధముగా సురతరూపమగు భోగముననుభవించును. శుభగ్రహముల దృష్టిలేనిచో నీయొక్క నితమ్బాద్యవయవములగు స్పృశించెడి భోగముననుభవింపదుగదా! శుభగ్రహదశలయందు జనము శుభఫలమునుఁ బొందునని జ్యోతిశ్శాస్త్ర సిద్ధాంతము" అని పురుష పక్షమున భావము. ॥142॥

శ్లో. లీన చీనాంశుకం స్వేది దరాలోక్యం విలోకయన్।
తన్నితమ్బం సనిశ్వస్య నినిన్ద దినదీర్ఘతామ్॥ 148

ప.వి. లీనచీనాంశుకం - స్వేది - దరాలోక్యం - విలోకయన్-తన్నితమ్బం - సః - నిఃశ్వస్య - నినిన్ద - దినదీర్ఘతామ్.

అర్థము: సః = ఆ నలుఁడు, స్వేది = చెమటగల్గిన కావుననే, లీన చీనాంశుకం, లీన = నితమ్బముతోనంటుకొని యొక్కటిగా నేర్పడిన, చీనాంశుకం = చీనదేశపు పట్టు వస్త్రము గల్గిన, (కావుననే) దరాలోక్య, దర = కొంచెము ఆలోక్యం = చూడఁదగిన, తన్నితమ్బం, తత్ = ఆ దమయన్తి యొక్క, నితమ్బం = నితమ్బప్రదేశమును, విలోకయన్ = చూచుచు, దినదీర్ఘతామ్, దిన = పగటియొక్క, దీర్ఘతామ్ = పొడవును, నినింద = నిందించెను. పగలు సురతము నిషిద్ధముకాన దానిని చేయఁ జాలక పోయినందువలనఁ బగలుగడచుట నభిలషించెను.

సమాసములు :

లీనచీనాంశుకం : చీనానామంశుకం = చీనాంశుకమ్, లీనం చీనాంశు

కం యస్మిన్ తత్ = లీన నీనాంశుకం, తత్ = లీన నీనాంశుకమ్।
స్వేది : స్వేదః అస్యాఅస్తీతి = స్వేది. తత్ = స్వేది.
దరాలోక్యం : ఆలోకయతుం యోగ్యం = ఆలోక్యం, దరమాలోక్యం, దరాలోక్యం, తత్ = దరాలోక్యం।

భావము :

ఆ నలుడు, చెమటచేఁ దడిసి, నితంబమున కంటుకొని పోయినదై కొంచెముగాఁ గానవచ్చెడి యా దమయన్తియొక్క నితమ్బమునుఁ జూచుచు నామెను సంభోగింపఁగోరెను. కాని పగలు పొడవుగా నుండిపోవుటవలన, పగటియందు సురతము నిషేధింపఁబడుటచే పగటియొక్క పొడవును నిందించుచు నెప్పుడు పగలు గడచునా యని నిరీక్షించుచుండెను. ॥148॥

శ్లో. దేశమేవ దదంశాసౌ ప్రియాదన్తచ్ఛదాన్తికమ్।
చకారాఽధరపానస్య తత్రైవాలీక చాపలమ్॥ 149

ప. వి. దేశమ్ - ఏవ - దదంశ - అసౌ - ప్రియాదన్తచ్ఛదాన్తికమ్ - చకార - అధరపానస్య - తత్ర - ఏవ - అలీకచాపలమ్.

అర్థము. అసౌ = ఈ నలుఁడు, ప్రియాదన్తచ్ఛదాన్తికమ్; ప్రియా = ప్రియురాలియొక్క, దన్తచ్ఛద = పెదవియొక్క, అంతికమ్ = సమీప మందలి, దేశమేవ = స్థానమునే యనగా గడ్డమునే, దదంశ = కొఱికెను. తథా = అట్లే, తత్రైవ = అచ్చటనే, కొఱికిన ప్రదేశమందే, అధరపానస్య; అధర = పెదవియొక్క, పానస్య = పానమునకు, అలీకచాపలమ్; అలీక = నిరర్థకమైన, చాపలమ్ = చాపల్యమును ననగా నా ప్రదేశము నందే చుమ్బన కాలము నందేర్పడు ధ్వనివంటి ధ్వనిని, చకార = చేసెను. చుమ్బనము రతికి నుద్దీపకమగుట వలనను వది రతికి అంగమగుట వలనను, పగలు సురతక్రీడ నిషిద్ధమగుటవలనను నట్లే "రతి కాలే ముఖంస్త్రీణాం శుద్ధ మాఖేటకే శునామ్" అను స్మృతి ననుసరించి రతికాలమందు స్త్రీలకు నోరు శుద్ధముగనుండుటవలనను, మఱియొక

కాలమునందది లేకపోవుటవలనను పెదవినిఁ జుమ్బనముఁ జేయలేదని యర్థము.

**సమాసములు :**

ప్రియాదన్తచ్ఛదాన్తికం : ప్రియాయాః దన్తచ్ఛదః = ప్రియాదన్తచ్ఛదః, ప్రియాదన్తచ్ఛదస్య అన్తికః = ప్రియాదన్తచ్ఛదాన్తికః, తం = ప్రియాదన్తచ్ఛదాన్తికమ్।

అధరపానస్య : అధరస్యపానం = అధరపానం, తస్య = అధరపానస్య।

అలీకచాపలమ్ : చపలస్య కర్మ = చాపలమ్, అలీకం చ తత్, చాపలం చ = అలీకచాపలమ్, తత్ = అలీక చాపలమ్।

**భావము ;**

ఈ నలుఁడు ప్రియురాలి పెదవికి సమీపమందలి గడ్డముచే కొఱికెను. ఆ ప్రదేశమందే యధరపానమునకై నిరర్థకమైన ప్రయాస ననుభవించెను. పగటియందు సురతము నిషేధించుట వలనను, సురతకాలమందే స్త్రీలకు నోరు పరిశుద్ధమని శాస్త్రముండుట వలనను సురతేతరకాలమందు పరిశుద్ధముకానందు వలనను నలుడు దమయన్తి పెదవినిఁ జుమ్బనము చేయలేదు. ఏలయనగా-నా సమయమునందు నామెయొక్క పెదవి పరిశుద్ధముగాదు. ॥149॥

శ్లో. న క్షమే చపలాపాఙ్గి! సోఢుం స్మరశరవ్యథామ్।
తత్ ప్రసీద ప్రసీదేతి స తాం ప్రీతామకోపయత్॥ 150

ప. వి. న - క్షమే - చపలాపాఙ్గి - సోఢుం - స్మరశరవ్యథామ్ - తత్ - ప్రసీద - ఇతి - సః - తాం - ప్రీతామ్ - అకోపయత్-

అర్థము. హే చపలాపాఙ్గి! = ఓ చంచలాక్షీ! స్మరశరవ్యథామ్; స్మర = మన్మథునియొక్క, శర = బాణములవలని, వ్యథామ్ = దుఃఖమును, సోఢుం = ఓర్చుటకు, నక్షమే = శక్తుఁడనుకాను, తత్ = అందువలన, ప్రసీద, ప్రసీద = ప్రసన్నవు కమ్ము, ప్రసన్నవుకమ్ము, అనగా సురతమునకై దయఁజూపుమని యర్థము - ఇతి = ఇట్లు. ఉక్త్వా = చెప్పఁబడినదై, ప్రీతామపి = సంతోషించిన దైనను, తాం = ఆ ప్రియురాలిని, అకోప

యత్ = కోపింపఁజేసెను. పగలు సంభోగము నిషిద్ధముకాన దానినిఁ గోరుటచే నామెకు కోపము వచ్చినదని యర్థము.

సమాసములు :

చపలాపాఙ్గీ : చపలే అపాఙ్గే యస్యాస్సా = చపలాపాఙ్గీ, తస్యాః సంబుద్ధిః = చపలాపాఙ్గీ!
స్మరశరవ్యథామ్ : స్మరస్యశరాః – స్మరశరాః, స్మరశరైః వ్యథా = స్మరశరవ్యథా, తాం = స్మరశరవ్యథామ్।

భావము :

ఓ చపలాక్షీ! మన్మథ బాణములవలని బాధను సహింపలేకయున్నాను. కావున ప్రసన్నురాలవై సురతమునకు దయనుఁజూపుము. అని చెప్పి యామెనుఁ బరిహాసాదులచే సంతోషపఱచినను, పగలు సురతము నిషిద్ధముకాన నాకోరిక చే, నామెను కోపింపఁజేసెను. ॥150॥

శ్లో. నేత్రే నిషధ నాథస్య ప్రియాయా వదనామ్బుజమ్।
తత స్తనతటౌ తాభ్యాం జఘనం ఘనమీయతుః॥ 151

ప. వి. నేత్రే - నిషధనాథస్య - ప్రియాయాః - వదనామ్బుజమ్ - తతః - స్తనతటౌ - తాభ్యాం - జఘనం - ఘనం - ఈయతుః -

అర్థము: నిషధనాథస్య = నలునియొక్క, నేత్రే = కన్నులు, ప్రియాయాః = ప్రియురాలియొక్క, వదనామ్బుజం = ముఖపద్మమును, ఈయతుః = పొందినవి. తతః = తర్వాత, స్తనతటౌ = స్తనముల పరిసరములను, ఈయతుః = పొందినవి, తాభ్యాం = ఆ స్తనతటములనుండి, ఘనం = గట్టిదైన, జఘనం = నితమ్బమును, ఈయతుః = పొందినవి. అతడు కామపీడితుఁ డగుటవలన నీవిధముగా నేత్రములు పెక్కులగు నవయవములపై బడినవని యర్థము.

వి. నేత్రములు పెక్కుస్థానముల యందు క్రమముగా లగ్నములైనట్లు చెప్పుటవలన పర్యాయాలఙ్కారము.

భావము :

నిషధదేశపు ప్రభువగు నలునియొక్క కన్నులు కామపీడితములై తొలుత ప్రియురాలి ముఖకమలమును, తర్వాత నామెయొక్క స్తనప్రదేశములను తర్వాత నామెకు సంబంధించిన గట్టి నితంబమునుఁ బొందినవి. ॥151॥

శ్లో. ఇత్యధీరతయా తస్య హఠవృత్తి విశఙ్కినీ ।
ఝటిత్యుత్థాయ సోత్కణ్ఠ మసావన్వసరత్ సఖీః॥ 152

వ. వి. ఇతి - అధీరతయా - తస్య - హఠవృత్తి విశఙ్కినీ - ఝటితి - ఉత్థాయ - సోత్కణ్ఠం - అసౌ - అన్వసరత్ - సఖీః -

అర్థము. ఇతి=ఇట్లు చెప్పఁబడిన, తస్య=ఆనలునియొక్క.అధీరతయా=కామ చాంచల్యముచే,హఠవృత్తివిశఙ్కినీ,హఠవృత్తి=అతనియొక్కబలాత్కారపు ప్రవర్తనను, విశంకినీ=సందేహించుచున్న, అసౌ=ఈదమయన్తి, ఝటితి=వెంటనే, ఉత్థాయ=లేచి, యనగా నలుని వక్షఃస్థలమునుండి లేచి, సోత్కణ్ఠమ్=ఆవేశముతోఁ గూడినదై, సఖీః=చెలికత్తెలను, అన్వసరత్=అనుసరించెను.

సమాసములు :

అధీరతయా : ధియం రాతీతి=ధీరః, ధీరస్య భావః=ధీరతా, న ధీరతా=అధీరతా, తయా = అధీరతయా।

హఠవృత్తి విశఙ్కినీ : హఠాచ సావృత్తిశ్చ = హఠవృత్తిః, హఠ వృత్తిమ్ విశఙ్కత ఇతి=హఠవృత్తి విశఙ్కినీ।

సోత్కణ్ఠమ్ : ఉత్కణ్ఠయా సహితమ్ యథాతథా=సోత్కణ్ఠమ్।

భావము :

ఇట్లు తన ప్రియుడగు నలుని కామచాంచల్యము ననునరించి యతడు సురతమునకై తన్ను బలాత్కరించునేమో యని సంశయించుచు, దమయన్తి వెంటనే యాతని వక్షఃస్థలము నుండిలేచి యుత్కణ్ఠతోఁ గూడినదై చెలికత్తెలను వెంబడించినది. ॥152॥

శ్లో. న్యవారీవ యథాశక్తి స్పన్దం మన్దం వితన్వతా।
భైమీ కుచ నితమ్బేన నలసంభోగలోభినా॥ 153

ప. వి. న్యవారి - ఇవ - యథాశక్తి - స్పన్దం - మన్దం - వితన్వతా - భైమీ-
కుచనితమ్బేన - నలసంభోగలోభినా -

అర్థము. భైమీ = దమయన్తి, నల సంభోగలోభినా; నల = నలునియొక్క,
సంభోగ = సంభోగమునకు, లోభినా = కాంక్షగల్గిన, స్పన్దం = నడకను,
మన్దం = కొలదిగా, వితన్వతా = చేయుచున్న - యనగా నడకను ప్రతి
బంధించుచున్న, కుచనితమ్బేన; కుచ = స్తనద్వయముచేతను, నిత
మ్బేన = జఘనద్వయము చేతను. యథాశక్తి = శక్తికొలది, న్యవారీవ =
అడ్డగింపఁబడినదో యనునట్లుండినది.

**సమాసములు :**

యథాశక్తి : శక్తి మనతిక్రమ్య = యథాశక్తి ।

కుచనితమ్బేన: కుచౌచ, నితమ్బౌచ అవయోః సమాహారః = కుచని
తమ్బం, తేన = కుచనితమ్బేన।

నలసంభోగలోభినా : నలస్య సమ్భోగః = నలసమ్భోగః, నలసమ్భోగే
లోభః అస్య అస్తీతి = నలసంభోగలోభీ, తేన = నలసమ్భోగలోభినా ।

**భావము :**

ఆ దమయన్తి, నలుని సమ్భోగము గోరుచున్న యనగా మర్దన స్పర్శన
ములు మున్నగు సంభోగమునుఁగోరుచున్న తన స్తనద్వయముచేతను, నితమ్బ
ద్వయముచేతను, యథాశక్తి మందగింపఁబడిన నడక గల్గిన దాయెనో యనునట్లు
మెల్లగ నడువసాగెను. అనగా సన జఘనములు పెద్దవిగా నుండుటవలన వాని
భారముచే నామె నడువఁజాలక పోవుట యేర్పడినది. కాని మర్దన స్పర్శనాది
రూప సంభోగములపై నామెయొక్క స్తనజఘనముల కాశయుండుటవలననవి
యందులకై యామెయొక్క నడకను మందగింపఁజేసినవో యనునట్లు ఆమె
మెల్లగా నడువ సాగిన దని యాశయము. ॥152॥

శ్లో. అపి శ్రోణిభరస్వైరాం ధర్తుం తామశకన్న సా ।
తదఙ్గసఙ్గజస్తమ్భోః గజస్తమ్భోరుదోరపి ॥ 153

ప.వి. అపి - శ్రోణిభరస్వైరా - ధర్తుం - తామ్ - అశకత్ - న - సా-
తదఙ్గసఙ్గజస్తమ్భః - గజస్తమ్భోరుదోః - అపి.

అర్థము: సః = ఆ నలుఁడు, గజస్తమ్భోరుదోరపి; గజ = ఏనుగులను, (గట్టెడి, స్తమ్భ = స్తంభములవలె, ఉరు = గొప్పవైన, దోరపి = భుజములుగల వాడైనను, తదఙ్గసఙ్గజస్తమ్భః; తత్ = ఆ దమయన్తియొక్క, అఙ్గ = దేహముయొక్క, సఙ్గజ = స్పర్శమువలనఁగల్గిన, స్తమ్భః = కదలిక లేక పోవుటయనెడి సాత్త్వికభావము గల్గిన వాడై, శ్రోణిభరస్వైరాం; శ్రోణిభర = నితమ్బముల భారముచే, స్వైరాం = మందగమనముగల్గిన, తామ్ = ఆ దమయన్తిని, ధర్తుం = పట్టుకొనుటకు, ననగా నడ్డగించుటకు, నాఽశకత్ = సమర్థుఁడుకాలేదు. ఏలయనగా - పనిలేనివానికి, సహకారి నమ్పదయున్నను ప్రయోజనములేదు. అనగా నతని భుజబలాదులతడు పనిలేనివాడగుటవలన దమయన్తిని నిరోధించుటకు సహాయపడ లేదని యర్థము.

సమాసములు :

శ్రోణిభరస్వైరాం : శ్రోణ్యోః భరః = శ్రోణిభరః, శ్రోణిభరేణ స్వైరా = శ్రోణిభరస్వైరా, తాం = శ్రోణిభరస్వైరాం ।

తదఙ్గసఙ్గజస్తమ్భః: తస్యాఃఅఙ్గం = తదఙ్గం, తదఙ్గస్యసఙ్గః = తదఙ్గసఙ్గః, తదఙ్గసఙ్గాత్ జాయత ఇతి = తదఙ్గసఙ్గజః । తదఙ్గసఙ్గజశ్చాసౌ స్తమ్భశ్చ = తదఙ్గసఙ్గజస్తమ్భః ।

గజస్తమ్భోరుదోః: గజస్య స్తమ్భౌ = గజస్తమ్భౌ, గజస్తమ్భావివఉరు దోషౌయస్య సః = గజస్తంభోరుదోః ।

భావము :

ఆ నలుఁడు, ఏనుగులనుఁగట్టెడి స్తంభములవలె గొప్పవైన భుజములు గల్గిన వాడైనను నాదమయన్తియొక్క శరీరస్పర్శచే కదలికలేకపోవుట యనెడి "స్తంభ" మను సాత్త్వికభావము గల్గినవాడై, యనగా కదలలేనివాడై, జఘన భారముచే మందగమనము గల్గినదైనను, నాదమయన్తి నడ్డగింపలేకపోయెను. పనిలేనివానికి బలము మున్నగు సహాయ సంపదయున్నను నవి యుపయోగపడవని యాశయము. ॥153॥

శ్లో. ఆలిఙ్గాలిఙ్గ తన్వంగి! మామిత్యర్థగిరం ప్రియమ్ ।
స్మిత్వా నివృత్య పశ్యన్తీ ద్వారపారమగాదసౌ ॥ 154

ప.వి. ఆలిఙ్గ — ఆలిఙ్గ - తన్వఙ్గి - మామ్ - ఇతి - అర్ధగిరం - ప్రియమ్ - స్మిత్వా - నివృత్య - పశ్యన్తీ - ద్వారపారమ్ - అగాత్ - అసౌ.

అర్థము: అసౌ = ఈ దమయన్తి, తన్వఙ్గి = ఓ కృశాఙ్గీ ! మామ్ = నలుఁడనైన నన్ను, ఆలిఙ్గ = కౌగిలించుకొనుము, ఆలిఙ్గ = కౌగలించుకొనుము, ఇతి = ఇట్లు, అర్ధగిరం = ఇతరులు వినెదరను భయముతో మాటయందు సగపాలే గల్గిన, ప్రియం = ప్రియుఁడగు నలుని, స్మిత్వా = మందహాసము గావించి, నివృత్య = వెనుకకు మఱలి, పశ్యన్తీ = చూచుచున్నదై, ద్వారపారం; ద్వార = ద్వారము యొక్క, పారం = అవలిభాగమును, అగాత్ = పొందెను. ద్వారమును దాటెనని యర్థము.

సమాసములు :

అర్ధగిరం : అర్ధాగీః యస్యసః = అర్ధగీః, తం = అర్ధగిరం।

ద్వారపారం : ద్వారస్యపారం = ద్వారపారం । తత్ = ద్వారపారం ।

భావము :

అట్లు దమయన్తి మందగమనము చేయుచుండగా, నలుఁడామెను సంబోధించి, యోకృశాఙ్గీ ! నన్నుఁగౌగలించుకొనుము. కౌగలించుకొనుము. యని యితరులు విందురనెడి భయముచే సగము స్పష్టముగా వినఁబడునట్లు పలికెను. అప్పుడా దమయన్తి మందహాసము గావించి వెనుకకు మఱలి చూచుచు ద్వారమును దాటి పోయినది. ॥155॥

శ్లో. ప్రియస్యాఽప్రియమారభ్య తమన్తర్దూనయాఽనయా ।
శేకే సాలీనయాఽఽలిభ్యో న గన్తుం న నివర్తితుమ్ ॥ 155

ప.వి. ప్రియస్య - అప్రియం - ఆరభ్య - తమ్ - అన్తః - దూనయా - అనయా - శేకే - శాలీనయా - ఆలిభ్యః - న - గన్తుం - న - నివర్తితుమ్.

అర్థము: ప్రియస్య = ప్రియుఁడగు నలునకు, అప్రియం = అతిక్రమించుటయను ననిష్టకార్యమును, ఆరభ్య = కావించి, తమ్ = ఆ యప్రియమునుఁగూర్చి, అంతః = లోపల, దూనయా = దుఃఖించిన, శాలీనయా = సిగ్గుపడిన, అనయా = ఈ దమయన్తిచే, ఆలిభ్యః = చెలికత్తెలనుండి, గన్తుమపి = వెళ్లుటకును, నశేకే = శక్యమునుగాలేదు. తథా = అట్లే, నివర్తితుం =

మఱలుటకునుఅనగా ప్రియునివద్దకుఁ దిరిగివచ్చుటకునునశేక = శక్యముగా లేదులోవలదుఃఖముసుండుటవలనచెలికత్తెలనుండివెడలిపోవుటకును,సిగ్గువలన ప్రియునియొద్దకు మఱలవచ్చుటకు నామె శక్తురాలుకాలేదని యర్థము.

సమాసములు :

అప్రియం : న ప్రియం = అప్రియం, తత్ = అప్రియం

భావము :

ప్రియుఁడగు నలునకు మాటను వినకపోవుటయను నతిక్రమణ రూపమగు నసిష్టమునుఁ గావించిన దమయన్తి, దానిచే నంతరంగమున దుఃఖించినదై, గడుసుతనములేని యామె చెలికత్తెలనుండి వెడలిపోఁజాలక పోయినది. అట్లే సిగ్గుచే భర్తయొద్దకు మఱలిరాలేక పోయినది. ॥156॥

శ్లో. అకథయదథ వన్దిసున్దరీ ద్వాః
సవిధముపేత్య నలాయ మధ్యమహ్నః ।
జయనృప! దినయౌవనోష్మ తప్తా
ప్లవనజలాని పిపాసతి క్షితిస్తే॥ 157

ప వి. అకథయత్ - అథ - వన్దిసున్దరీ - ద్వాః-సవిధం - ఉపేత్య-నలాయ - మధ్యమ్ - అహ్నః - జయ - నృప! - దినయౌనవనోష్మతప్తా - ప్లవన జలాని - పిపాసతి - క్షితిః - తే.

అర్థము: అథ = దమయన్తి వెడలిపోయిన పిదప, వన్దిసున్దరీ = ఒకానొక వైతాళికురాలు, ద్వాఃసవిధం = ద్వారముయొక్క సమీపమును, ఉపేత్య = పొంది, నృప = ఓ రాజా! జయ = అందఱిని మించి వర్తింపుము. అహ్నః = దినముయొక్క, మధ్యం = మధ్యభాగము, అనగా మధ్యాహ్నము (వచ్చినది) కావుననే, దినయౌవనోష్మతప్తా, దిన = పగటియొక్క, యౌవనం = తారుణ్యముయొక్క, అనగా పూర్ణావస్థయొక్క, ఊష్మ = వేడిమిచే, తప్త = కాల్చఁబడిన, క్షితిః = భూమి, తే = నీయొక్క, ప్లవన జలాని = స్నానజలములను, పిపాసతి = పానముఁజేయఁ గోరుచున్నది తాపము దాహమునకు కారణముగదా! ఇతి = అని, నలాయ = నలునికై, అకథయత్ = చెప్పినది. మధ్యాహ్నవు స్నానమునకు సమయమాసన్నమైనదని యాశయము.

సమాసములు :

వన్దిసున్దరీ : వన్దినాం సున్దరీ = వన్దిసున్దరీ।

ద్వాఃసవిధం : ద్వాఃసవిధః, = ద్వాఃస్సవిధః। తం = ద్వాఃసవిధం॥

దినయౌవనోష్మతప్తా : దినస్య యౌవనం = దినయౌవనం,దినయౌవనస్య ఊష్మా = దినయౌవనోష్మా, దినయౌవనోష్మణా తప్తా = దినయౌవనోష్మతప్తా।

ప్లవనజలాని : ప్లవనస్య జలాని = ప్లవన జలాని, తాని = ప్లవనజలాని।

భావము :

తర్వాత దమయన్తి వెడలిపోగనే, వైతాలికురాలు ఒక్కతె, ద్వారము కడకు వచ్చి ఓ రాజా! జయము. మధ్యాహ్న కాలము సమీపించినది. ఈ మధ్యాహ్నముయొక్క వేడిమిచేత భూమి తాపముఁజెందినదై నీ స్నాన జలములనుఁ ద్రాగఁగోరుచున్నది. అనగా నీవు మధ్యాహ్నస్నానమునుఁ జేయుమని యాశయము. ॥157॥

శ్లో. ఉపహృత మధిగఙ్గమమ్బు కమ్బు
చ్ఛవి తవ వాఞ్ఛతి కేశభఙ్గిసఙ్గాత్ ।
అనుభవితు మనంతరం తరఙ్గాఽ
సమశమన స్వస్నృమిశ్ర భావశోభామ్॥ 158

వ.వి. ఉపహృతమ్ - అధిగఙ్గమ్ - అమ్బు - కమ్బుచ్ఛవి - తవ - వాఞ్ఛతి - కేశభఙ్గిసఙ్గాత్ - అనుభవితుమ్ - అనన్తరం - తరఙ్గాఽసమశమన స్వస్నృమిశ్ర భావశోభామ్.

అర్థము: కిఞ్చ = మఱియు, కమ్బుచ్ఛవి; కమ్బు = శంఖమువంటి, ఛవి = తెల్లని కాంతిగల్గిన, అధిగఙ్గమ్ = గంగనుండి, ఉపహృతమ్ = తేఁబడిన యనగా కలశములతో గంగానదినుండి, తేఁబడిన, అమ్బు = ఉదకము,తవ = నీయొక్క, కేశభఙ్గిసఙ్గాత్, కేశ = కురులయొక్క, భఙ్గి = వంపుతిరిగిన చుట్టలయొక్క, సఙ్గాత్ = స్పర్శనుండి, అనంతరం = పిదప,తరఙ్గాఽసమశమనస్వస్నృమిశ్రభావశోభామ్;తరఙ్గాఽసమ = అలలతోమిట్టపల్లములు

గానైన, శమనస్వస్ర = యముని చెల్లెలగు మిక్కిలి నల్లనైన యమునా నదియొక్క, మిశ్రభావ = కలయిక చేత నేర్పడిన, శోభామ్ = సౌందర్యమును, అనుభవింతుం = పొందుటకు, వాఞ్ఛతి = కోరుచున్నది. శుభ్రములైన గంగాజలముల మధ్య వంపులు తిరిగిన నల్లని కురులను ముంచి స్నానము గావింపుము. మిక్కిలి శుభ్రములైన గంగాజలములకు మిక్కిలి నల్లనైన నీకురులతో సంబంధమేర్పడినచో, ప్రయాగ క్షేత్రమందు గంగాయమునలు కలియుట వలని శోభ యేర్పడునని యర్థము.

వి. స్వచ్ఛములగు గంగాజలములతోఁ గలసిన నీకురులు, స్వచ్ఛములగు గంగాజలములతోఁ గలసిన నల్లని యమునానదియొక్క శోభను వహించునని గంగా యమునల శోభను పైకురుల యందారోపించుట వలన నిదర్శనాలఙ్కారము.

**సమాసములు :**

అధిగఙ్గమ్ : గఙ్గాయామ్ = అధిగఙ్గమ్।
కమ్బుచ్ఛవి : కమ్బునః ఛవిరివ ఛవిః యస్యతత్ = కమ్బుచ్ఛవి।
కేశభఙ్గిసఙ్గాత్ : కేశానాంభఙ్గయః = కేశభఙ్గయః, కేశభఙ్గీనాం సఙ్గం = కేశభఙ్గిసఙ్గః, తస్మాత్ = కేశభఙ్గి సఙ్గాత్।
తరఙ్గాఽసమ శమన స్వస్ర మిశ్ర భావశోభామ్ః : తరఙ్గైరసమా = తరఙ్గాఽసమా, శమనస్య స్వసా = శమనస్వసా, తరఙ్గాఽసమా చ సా శమనస్వసా చ = తరఙ్గాఽసమశమన స్వసా, తరఙ్గాఽసమశమన స్వస్రా మిశ్రభావః = తరఙ్గాఽసమశమనస్వస్ర మిశ్రభావః, తరఙ్గాఽసమశమన స్వస్రమిశ్రభావస్యశోభా, తరఙ్గాఽసమశమన స్వస్రమిశ్రభావ శోభా, తాం = తరఙ్గాఽసమశమనస్వస్ర మిశ్రభావశోభామ్।

**భావము :**

మఱియు శంఖమువంటి తెల్లని కాన్తిగల్గిన గంగనుండి కలశములతో నుదకములు తేఁబడియున్నవి. అవి నీ యొక్క వంపులు తిరిగిన నల్లని వెండ్రుకల సంబంధమునుఁ బొందిన పిదప, అలలతో మిట్టపల్లములైన మిక్కిలి నల్లని యమునా నదియొక్క శోభను వహింప గోరుచున్నవి.

అనగా శుభ్రములైన గంగాజలముల మధ్య వంపులు తిరిగిన నీకురులను ముంచి స్నానము గావింపుము. ఆ తెల్లని గంగాజలములతో, నీ నల్లని కురులకు సంబంధమేర్పడగనే ప్రయాగక్షేత్రమందు గంగాయమునలు కలియుటచే నేర్పడెడి శోభ సంభవించును. ప్రయాగక్షేత్రమందు గంగా యమునలు కలియును. అందు గంగ తెల్లగను, యమున నల్లగను ప్రత్యేకముగా, గానవచ్చును. గంగానది యడుగుననే సరస్వతీ నదియు ప్రవహించును. ఇట్లు మూడునదులు నిచ్చట కలియుటచే నీనదుల కూడలికి 'త్రివేణీ సంగమ'మనియు పేరుగలదు. ॥158॥

శ్లో. తపతి జగత ఏవ మూర్ధ్ని భూత్వా
రవిరధునా త్వ మివాద్భుత ప్రతాపః।
పురమథనముపాస్య పశ్య పుణ్యై
రధరితమేన మనన్తరం త్వదీయైః॥ 159

ప.వి. తపతి - జగతః - ఏవ - మూర్ధ్ని - భూత్వా - రవిః - అధునా - త్వమ్ - ఇవ - అద్భుత ప్రతాపః - పురమథనం - ఉపాస్య - పశ్య - పుణ్యైః - అధరితమ్ - ఏనమ్ - అనన్తరం - త్వదీయైః.

అర్థము: త్వమివ = నీవలె, అద్భుత ప్రతాపః = అబ్బురము గొల్పెడి ప్రతాపము (పరాక్రమము) వేడిమి గల్గిన, రవిః = సూర్యుడు, అధునా = ఇప్పుడు, జగతః = ప్రపఞ్చము యొక్క, మూర్ధ్న్యేవ = తలయందే, (ఆకసము యొక్క పైభాగమునందే) భూత్వా = ఉండి, తపతి = (దుర్జనులను శాసించుచున్నాడు) సంతాపమును గల్గించుచున్నాడు, అనన్తరం = స్నానము గావించిన పిదప, పురమథనం = శివుని, ఉపాస్య = పూజించి, త్వదీయైరేవపుణ్యైః = నీ పూజాపుణ్యముంచేతనో యనునట్లు, అధరితం = తలపైనుండి దిగువకు బడద్రోయబడిన (మధ్యాహ్నము గడచుటచే దిగువకుబోయిన) ఏనం = ఈ సూర్యుని, పశ్య = చూడుము. నమస్కరించుటకై చూడుమని యర్థము. శివుని యనుగ్రహమువలన సూర్యుని మించిన ప్రతాపవంతుడవు కాగలవు.

**సమాసములు :**

అద్భుతప్రతాప ః : అద్భుతః ప్రతాపః యస్యసః = అద్భుతప్రతాపః।
పురమథనం : పురాణాం మథనం యేన సః = పురమథనః, తం = పురమథనం।
త్వదీయై ః: తవ ఇమాని = త్వదీయాని, తైః = త్వదీయైః।

**భావము :**

నీవలె నబ్బురము గొల్పెడి ప్రతాపముతోఁ గూడిన ప్రతాపము గల్గిన అనగా పరాక్రమము గల్గిన వాడును, వేడిమిగల్గిన వాడును, నగు సూర్యుఁడు ఇప్పుడు ప్రపఞ్చముయొక్క తలపైననే - ఆకసముయొక్క పైభాగముననే యుండి సంతాపమును గల్గించుచున్నాడు. అనగాఁ (దుష్టులను శాసించుచున్నాడు) ప్రపఞ్చమునకు వేడి నొసంగుచున్నాడు. కాన నీవు స్నానము గావించిన విదప శివునిఁ బూజించుము. నీ పూజా పుణ్యములచేతనో యనునట్లు తలపై భాగము నుండి పడద్రోయఁబడిన యనగా మధ్యాహ్నము గడచిన విదపఁ గ్రిందికి దిగిన యీ సూర్యునిఁ జూచి ప్రణమిల్లుము. శివుని ప్రతాపముచే సూర్యుని మించిన ప్రభావము గల్గిన వాడవుగా కమ్ము. ॥169॥

శ్లో. అనన్దం హరమాహరన్నివ హరధ్యానార్చనా దిక్షణ
స్యాసత్తావపి భూపతిః ప్రియతమా విచ్ఛేద ఖేదాలసః।
పక్షద్వారదిశం ప్రతి ప్రతిముహూర్ద్రాగ్జిన్నిర్గత ప్రేయసీ
ప్రత్యావృత్తిధియా దిశన్ దృశమసౌ నిర్గన్తుముత్తస్థివాన్ ॥169

ప.వి. అనన్దమ్ - హరమ్ - ఆహరన్ - ఇవ - హరధ్యానార్చనాదిక్షణస్య - ఆసత్తౌ - అపి - భూపతిః - ప్రియతమా విచ్ఛేద ఖేదాలసః - పక్షద్వారదిశం - ప్రతి - ప్రతి ముహుః - ద్రాజ్ నిర్గతప్రేయసీ ప్రత్యావృత్తిధియా - దిశన్ - దృశమ్ - అసౌ - నిర్గన్తుమ్ - ఉత్తస్థివాన్.

అర్థము: హరధ్యానార్చనాదిక్షణస్య; హర = శివునియొక్క, ధ్యాన = చింతన, అర్చనాది = పూజా మున్నగు వానియొక్క, క్షణస్య = సమయమునకు, ఆసత్తావపి = సామీప్యమున్నను ననగా నవి సమీపమునందున్నను, ప్రియతమా విచ్ఛేద ఖేదాలసః; ప్రియతమా = మిక్కిలి ప్రియురాలైన పమ

యన్తి తోటి, విచ్ఛేద = వినియోగమువలని, ఖేద = కష్టముతో, అలసః = జడత్వముఁ బొందిన వాడై యనగా కర్తవ్యజ్ఞానము లేని వాడైన, అసౌ = ఈ, భూపతిః = నలమహారాజు, ద్రాఙ్నిర్గతప్రేయసీ ప్రత్యావృత్తిధియా; ద్రాక్ = వెంటనే, నిర్గత = వెడలిపోయిన, ప్రేయసీ = ప్రియురాలగు, దమయన్తియొక్క, ప్రత్యావృత్తి = మఱల వచ్చువనెడి, ధియా = భావముతో, పక్షద్వారదిశం ప్రతి = ప్రక్కనున్న ద్వారము నుద్దేశించి, ప్రతిముహుః = మాటిమాటికి, దృశం = దృష్టిని, దిశన్ = పెట్టుచు, హఠం = బల పూర్వకముగా, ఆనందం = ప్రియురాలి సమాగమముతోటి సంతోషమును, ఆహరన్నివ = తెచ్చుకొనుచున్నాడో, యనునట్లు, నిర్గన్తుం = ఇంటినుండి వెళ్ళుటకు, ఉత్తస్థివాన్ = పడకనుండి పైకి లేచెను.

హరధ్యానార్చనాదిక్షణస్య : ధ్యానం చ, అర్చనం చ = ధ్యానార్చనే, ధ్యానార్చనే ఆదియస్య సః = ధ్యానార్చనాదిః, ధ్యానార్చనాదేః క్షణః = ధ్యానార్చనాదిక్షణః, హరస్య ధానార్చనాదిక్షణః = హరధ్యానార్చనాదిక్షణః, తస్య = హరధ్యానార్చనాదిక్షణస్య।

ప్రియతమా విచ్ఛేద ఖేదాలసః : అత్యంతం ప్రియా = ప్రియతమా, ప్రియతమాయాః విచ్ఛేదః = ప్రియతమా విచ్ఛేదః, ప్రియతమావిచ్ఛేదేన ఖేదః = ప్రియతమా విచ్ఛేదఖేదః, ప్రియతమా విచ్ఛేద ఖేదేన అలసః = ప్రియతమా విచ్ఛేద ఖేదాలసః।

పక్షద్వారదిశం : పక్షేద్వారం = పక్షద్వారం, పక్షద్వారస్య దిక్, పక్ష ద్వారదిక్, తాం = పక్షద్వారదిశమ్।

ప్రతిముహుః : ముహుః ముహుః = ప్రతిముహుః।

ద్రాఙ్నిర్గతప్రేయసీ ప్రత్యావృత్తిధియా : ద్రాక్‌నిర్గతా = ద్రాఙ్నిర్గతాః, ద్రాఙ్నిర్గతాచసాప్రేయసీచ = ద్రాఙ్నిర్గతప్రేయసీ, ద్రాఙ్నిర్గతప్రేయస్యాః ప్రత్యావృత్తిః = ద్రాఙ్నిర్గతప్రేయసీ ప్రత్యావృత్తిః, ద్రాఙ్నిర్గతప్రేయసీ ప్రత్యావృత్తేః ధీః = ద్రాఙ్నిర్గతప్రేయసీ ప్రత్యావృత్తిధీః, తయా = ద్రాఙ్నిర్గతప్రేయసీ ప్రత్యావృత్తి ధియా।

**భావము :**

శివపూజా సమయ మేతెంచినను ప్రియురాలి వియోగ ఖేదముచే కర్తవ్యము లకు వైముఖ్యమునొందిన నలమహారాజు, అప్పుడే వదలిపోయిన ప్రియురాలిని మఱలివచ్చునను భావముతో, ప్రక్కనున్న ద్వారమువైపు వలుమాఱులు చూచుచు బలవూర్వకముగా ప్రేయసీ సమాగమముపలని యానన్దమునుఁగొని తెచ్చుకొను చున్నాడోయనునట్లు ఇంటినుండి బయలు వెడలుటకు సెజ్జనుండి లేచెను. ॥160॥

శ్లో. శ్రీహర్షం కవిరాజరాజి మకుటాలఙ్కారహీరః సుతం
శ్రీహీరః సుషువే జితేన్ద్రియచయం మామల్లదేవీచ యమ్
అన్యాఽక్షుణ్ణరస ప్రమేయభణితౌ వింశ స్తదీయే మహా
కావ్యేఽయం వ్యగలన్నలస్య చరితేసర్గో నిసర్గోజ్జ్వలః॥ 161

ప.వి. శ్రీహర్షమ్ - కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః - సుతమ్ - శ్రీహీరః - సుషువే - జితేన్ద్రియచయమ్- మామల్లదేవీ - చ - యమ్- అన్యాక్షుణ రస ప్రమేయభణితౌ - వింశః - తదీయే - మహాకావ్యే - అయమ్- వ్యగలత్ - నలస్య - చరితే - సర్గః - నిసర్గోజ్జ్వలః.

అర్థము: కవిరాజరాజిమకుటాలఙ్కారః; కవిరాజ = కవి శ్రేష్ఠులయొక్క; రాజి = పఙ్క్తిలో, మకుట = శ్రేష్ఠమైన వారికి, అలఙ్కార = భూషణ మైన, హీరః = వజ్రమైన, శ్రీహీరః = శ్రీహీరుడు, జితేన్ద్రియచయమ్; జిత = జయింపఁబడిన, ఇన్ద్రియ చయమ్ = ఇన్ద్రియముల సమూహము గల్గిన, శ్రీహర్షమ్ = శ్రీశ్రీ హర్షుఁడను పేరుగల, య = ఏ, సుతమ్ = కుమారుని, సుషువే = ఉత్పత్తిగావించెనో, మామల్లదేవీ చ = మామల్ల దేవి అను తల్లియు, యమ్ = ఏకుమారుని, సుషువే = కనెనో, అన్యాక్షుణ్ణ, రస ప్రమేయభణితౌ; అన్య = ఇతరులచే అక్షుణ్ణ = స్పృశింపఁబడని, రస = శృఙ్గారాది రసములు, ప్రమేయ = విషయములతోఁగూడిన, భణితౌ = వాక్యములు గల్గిన, తదీయే = ఆ శ్రీహర్షునకు సంబంధించిన, మహాకావ్యే = మహాకావ్యమగు, నలస్య = నలునియొక్క. చరితే = చరిత్రయందు, నిసర్గోజ్జ్వలః = స్వభావముతో ప్రకాశించునట్టి, అయమ్ = ఈ, వింశః = ఇఱువదియైన, సర్గః = సర్గ, వ్యగలత్ = కడచినది.

**సమాసములు :**

అన్యాఽక్షుణ్ణ రసప్రమేయ భణితౌ : అన్యైః అక్షుణ్ణాః = అన్యాక్షుణ్ణాః, అక్షుణ్ణాః రసాః ప్రమేయాః యాను తాః = అన్యాఽక్షుణ్ణరసప్రమేయాః, అన్యాఽక్షుణ్ణ రసప్రమేయాః భణితయః యస్మిన్ తత్ = అన్యాక్షుణ్ణ రస ప్రమేయ భణితి, తస్మిన్ = అన్యాఽక్షుణ్ణరసప్రమేయభణితౌ, తక్కిన వానిని వెనుకటి సర్గలయందువలెఁ జూచుకొనవలయును. భావము గూడ పూర్వమువలె గ్రహింపవలయును. ॥161॥

ఇతి

శ్రీమదాత్రేయ గోత్ర శ్రీమదుదాలి నృసింహశాస్త్రి
తనూజ విక్రమ సింహపురీ వేద సంస్కృత కళాశాలా
భూతపూర్వ ప్రధానోపాధ్యాయ
శ్రీ సుబ్బరామశాస్త్రి
విరచితమగు
నైషధాన్వి వాఖ్యాతు
వింశసర్గ
సమాప్తము
శమ్.

# శ్రీ హర్ష నైషధము

## ఆంధ్ర వ్యాఖ్య

## ఏకవింశ సర్గ

శ్లో. తం విదర్భరమణీమణిసౌధా దుజ్జిహాన మనుదర్శిత సేవైః
అర్పణా న్నిజకరస్య నరేన్ద్రై రాత్మనః కరదతా పున రూచే॥ 1

ప. వి. తం - విదర్భరమణీ మణి సౌధాత్ - ఉజ్జిహానం- అనుదర్శిత సేవైః - అర్పణాత్ - నిజకరస్య - నరేన్ద్రైః - ఆత్మనః - కరదతా - పునః - ఊచే.

అర్థము. విదర్భరమణీ మణిసౌధాత్, విదర్భరమణీ = దమయన్తియొక్క, మణి సౌధాత్ = రత్నపుమేడనుండి, ఉజ్జిహానం = వెడలుచున్న, తమ్ = ఆ నలుని,అను = ఉద్దేశించి, దర్శిత సేవైః, దర్శిత = చూపబడిన, సేవైః = సేవలుగల, నరేన్ద్రైః = సామన్తరాజులచేత, నిజకరస్య = తమ కరమును, అర్పణాత్ = ఇచ్చుటవలన, అనగా మెట్లనుండి దిగు సమయమున తమ హస్తములను బట్టుకొనుట కిచ్చుటవలన, ఆత్మనః = తనకు, కరదతా = కప్పము చెల్లించుట (హస్తము నిచ్చుట) పునః = మరల, ఊచే = చెప్పబడినది. కప్పము చెల్లించుటచేతనే వారికి కరదత్వమున్నను, మరల మెట్లనుండి దిగుటకు బట్టుగా కరమును (హస్తమును, కప్పమును) ఇచ్చుటవలన కరదత్వ మేర్పడినదని యర్థము. అనగా కరదానమునందు బునరుక్తి యేర్పడినదని యర్థము. దీనివలన నలునకు చక్రవర్తిత్వము సూచితము.

సమాసములు :

విదర్భరమణీ మణిసౌధాత్ : విదర్భాణాం రమణీ = విదర్భరమణీ, మణిమయ శ్చాసౌ సౌధశ్చ = మణిసౌధః, విదర్భరమణ్యాః మణి సౌధః = విదర్భరమణీమణిసౌధః, తస్మాత్ = విదర్భరమణీమణిసౌధాత్.
దర్శితసేవైః : దర్శితా సేవా యైస్తే = దర్శితసేవాః, తైః = దర్శిత సేవైః.
నిజకరస్య : నిజశ్చాసౌ కరశ్చ = నిజకరః, తస్య = నిజకరస్య.
నరేన్ద్రైః : నరాణా మిన్ద్రాః = నరేన్ద్రాః, తైః = నరేన్ద్రైః.
కరదతా : కరం దదతీతి = కరదాః, కరదానాం భావః = కరదతా.

భావము :

దమయన్తియొక్క రత్నపుమేడనుండి వెడలి వచ్చుచున్న యా నలు నుద్దేశించి, యంతఃపురద్వారమువద్ద సామన్తరాజులు వన్దనాదిసేవలను గావించి, నల మహారాజు మేడనుండి దిగునపుడు, ఆయనకు బట్టుగా తమకరమును (హస్తములను, కప్పమును) అందించినవారై మరల కరదులైరి. అనగా కప్పము గట్టినవారైరి. సాధారణముగా కప్పముకట్టుటచే కరదులైన రాజులు తమకరములను (హస్తములను) నలుని కందించుటవలన మరల కరదులైరని యాశయము. దీనివలన నలునకు చక్రవర్తిత్వము సూచితము.

శ్లో. తస్య చీనసిచయైరపి బద్ధా పద్ధతిః పదయుగాత్ కఠినేతి।
తం వ్యధత్త శిరసాం ఖలు మాల్యై రాజరాజి రభితః
ప్రణమన్తీ॥ 2

ప. వి. తస్య - చీనసిచయైః - అపి - బద్ధా - పద్ధతిః - పదయుగాత్ - కఠినా - ఇతి - తం - వ్యధత్త - శిరసాం - ఖలు - మాల్యైః - రాజరాజిః - అభితః - ప్రణమన్తీ.

అర్థము. రాజరాజిః = సామన్తరాజులవరుస, అభితః = అంతట, ప్రణమన్తీ = భూమిపై శిరస్సును వంచి వన్దనమాచరించుచున్నదై, చీనసిచయైః = చీనాదేశపు వస్త్రములతో, బద్ధాపి = కట్టబడినను, పద్ధతిః = మార్గము,

తస్య = ఆనలునకు, కఠినేతి = కఠినమను కారణమువలన, తాం = ఆ మార్గమును శిరసాం = తలలయొక్క, మాల్యైః = పుష్పమాలికలచేత, వ్యధత్త ఖలు = కప్పినదో యనునట్లుండెను. పాదములకంటెను భూమి కఠినముగా నుండుటవలన నచ్చట పాదము లుంచినచో నలునకు నొప్పి కలుగుననని భావము.

సమాసములు :

చీనసిచయైః : చీనానాం సిచయాః = చీనసిచయాః, తైః = చీనసిచయైః, పదయుగాత్ = పదయోః యుగం = పదయుగం, తస్మాత్ = పద యుగాత్.

రాజరాజిః : రాజ్ఞాం రాజిః = రాజరాజిః.

భావము :

సామంతరాజుల వరున నలునిమార్గమునందు నేలవరకు తలను వంచి నమస్కరించుచున్నపై యామార్గము చీనాదేశపు వస్త్రములతో గప్పబడినను నలుని పాదములకు కఠినముగా నుండునను కారణముచే దమతలలలోని పుష్ప మాలికలచే దానిని గప్పినదో యనునట్లుండెను. నలుని పాదములకంటెను భూమి కఠినముకాన దానిపై పాదము లుంచినచో నొప్పి యేర్పడునని యభిప్రాయము.

శ్లో. ద్రాగుపాహ్రియత తస్య నృపై
స్తద్దృష్టిదాన బహుమానకృతార్థైః
స్వస్వదేశ్య మథ రత్న మపూర్వం
యత్నకల్పితగుణాధికచిత్రమ్. 3

ప. వి. ద్రాక్ - ఉపాహ్రియత - తస్య - నృపైః - తద్దృష్టిదానబహుమాన కృతార్థైః - స్వస్వదేశ్యమ్ - అథ - రత్నం - అపూర్వం - యత్న కల్పిత గుణాధిక చిత్రం.

అర్థము. అథ = నమస్కరించిన పిదప, తస్య = ఆ నలునియొక్క, దృష్టిదాన బహుమానకృతార్థైః, దృష్టిదాన = చూపునిచ్చుట యనగా చూచుట యను,

బహుమాన = గౌరవముచే, కృతార్థైః = కృతకృత్యులైన, నృపైః = రాజులచే, స్వస్వదిశ్యం, స్వస్వ = తమకు తమకు సంబంధించిన, దిశ్యం = దిక్కులయందు గలిగిన యనేక దేశములయందు సంభవించిన, యత్నకల్పితగుణాధికచిత్రం, యత్న = ప్రయత్నముతో, కల్పిత = సానబెట్టుట మున్నగువానిచే చేయబడిన, గుణ = గుణములతో అనగా కాన్తి మున్నగు గుణములతో, అధికవిచిత్రం = శ్రేష్ఠము సద్భుతమునైన, అపూర్వం = మునుపెన్నడును చూడబడని, రత్నం = మణి, తస్య = ఆ నలునికి, ద్రాక్ = వెంటనే యనగా తమ్ము దాటిపోవుననెడి తొందరతో, ఉపాహ్రియత = బహూకరింపబడెను.

సమాసములు :

తద్దృష్టిదానబహుమానకృతార్థైః : తస్య దృష్టిః = తద్దృష్టిః, తద్దృష్టేః దానం = తద్దృష్టిదానం, తద్దృష్టిదానమేవ బహుమానం = తద్దృష్టిదానబహుమానం, తద్దృష్టిదానబహుమానేన కృతార్థాః = తద్దృష్టిదానబహుమానకృతార్థాః, తైః = తద్దృష్టిదానబహుమానకృతార్థైః.

స్వస్వదిశ్యం : స్వే స్వే చ = స్వస్వాః, స్వస్వేషాం దిశః = స్వస్వదిశః, స్వస్వదిక్షు భవం = సస్వదిశ్యం.

అపూర్వం : పూర్వం న భవతీతి = అపూర్వం.

యత్నకల్పితగుణాధికచిత్రం : యత్నేన కల్పితాః = యత్నకల్పితాః, యత్నకల్పితాశ్చ తే గుణాః = యత్నకల్పితగుణాః, యత్నకల్పితగుణైః అధికం చ తత్ చిత్రం చ = యత్నకల్పితగుణాధికచిత్రమ్.

**భావము:**

అట్లు సామన్తరాజులు నమస్కరించినపిదప నానలుని దృష్టి తమయెడ ప్రసరించుటయను బహుమానముచే కృతార్థులైనపిదప నారాజులు, మిక్కిలి యత్నముతో మెరుగుపెట్టుటచే నేర్పడిన తళతళకాంతులచే మిక్కిలిశ్రేష్ఠములును నాశ్చర్యకరములునైన యపూర్వములగు రత్నములను శీఘ్రముగా ననగా నా నలమహారాజు తమ్ము దాటిపోగలడను తొందరతో నానలునకు బహూకరించిరి.

శ్లో. అఙ్గులీచలన లోచనభఙ్గిభ్రూతరఙ్గ వినివేదితదానమ్,
రత్న మన్యనృపఢౌకిత మన్యే తత్ప్రసాద మలభ న్త
నృపా స్తత్॥ 4

ప. వి. అఙ్గులీచలన లోచనభఙ్గి భ్రూతరఙ్గ వినివేదితదానం - రత్నం-అన్యనృప ఢౌకితం - అన్యే - తత్ప్రసాదం - అలభ న్త - నృపాః - తత్.

అర్థము: అన్యే = ఇతరులైన, నృపాః = రాజులు, అఙ్గులీచలనలోచనభఙ్గి భ్రూతరంగ వినివేదితదానం, అఙ్గులీచలన = వ్రేళ్ళను గదిలించుట, లోచన భఙ్గి = కనుసంజ్ఞలు, భ్రూతరఙ్గ = కనుబొమ్మలను కదలించుట, యను వీనిచే, వినివేదిత = తెలుపబడిన, దానం = దానముగలిగిన, అన్యనృపఢౌకితం, అన్యనృప = ఇతరరాజులచే, ఢౌకితం = తేబడిన, తత్ = ముందుచెప్పబడిన, రత్నమ్ = రత్నమును, తత్ప్రసాదమ్, తత్ = ఆ నలునియొక్క, ప్రసాదం = అనుగ్రహముగా, అలభ న్త = పొందిరి. ఒకరొసంగిన రత్నమును మరియొకరికి నలమహారా జొసంగెనే కాని దానిని బొక్కసము నందు ఉంచుకొనలేదు. కాన దీనివలన నతని దాతృత్వము అనుచరులను సంతోషపరచుట యుక్తాయుక్త పరిజ్ఞానము మున్నగు గుణములు సూచితములైనవి.

సమాసములు :

అఙ్గులీచలన లోచనభఙ్గి భ్రూతరఙ్గ వినివేదిత ధానమ్ :
అఙ్గులీనాం చలనం = అఙ్గులీచలనం, లోచనానాం భఙ్గిః = లోచనభఙ్గిః, భ్రువాం తరఙ్గాః = భ్రూతరఙ్గాః. అఙ్గులీచలనం చ, లోచనభఙ్గిశ్చ భ్రూతరఙ్గాశ్చ = అఙ్గులీచలన లోచనభఙ్గి భ్రూతరఙ్గాః, అఙ్గులీచలన లోచనభఙ్గి భ్రూతరఙ్గైః వినివేదితం దానం యస్య తత్ = అఙ్గులీచలన లోచనభఙ్గి భ్రూతరఙ్గ వినివేదితదానం, తత్ = అఙ్గులీచలనలోచనభఙ్గి భ్రూతరఙ్గ వినివేదితదానం.

అన్యనృపఢౌకితం-అన్యే చ తే నృపాశ్చ = అన్యనృపాః. అన్యనృపైః ఢౌకితం = అన్యనృపఢౌకితం.

తత్ప్రసాదం-తస్య ప్రసాదః = తత్ప్రసాదః, తత్ = తత్ప్రసాదం.

**భావము :**

రాజులితరులు సమర్పించిన రత్నములను నలమహారాజు వ్రేలితోడను నేత్రములతోడను కనుబొమలతోడను సైగలు చేయుచు నాశ్రితులగు రాజులకు తన యనుగ్రహరూపముగా నొసంగెను. అనగా నొకళ్ళిచ్చిన రత్నములను మరియొకళ్లకిచ్చెనే గాని తాను స్వీకరించుటకాని బొక్కసమందు దాచుటకాని చేయలేదు. ఇది యానలుని దాతృత్వమునకును నాశ్రితపోషణకును వివేకమునకును నిదర్శనము.

**శ్లో.** **తానసౌ కుశల సూనృత సేకైస్తర్పితా నథ పితేవ విసృజ్య।**
**అస్త్రశస్త్రఖురలీషు వినిన్యే శైష్యకోపనమితా నమితౌజాః॥ 5.**

**ప.వి.** తాన్ - అసౌ - కుశలసూనృతసేకైః - తర్పితాన్ - అథ-పితా-ఇవ - విసృజ్య-అస్త్ర శస్త్ర ఖురలీషు-వినిన్యే-శైష్యకోపనమితాన్-అమితౌజాః.

**అర్థము:** అథ=కానుకలు బుచ్చుకొనుట యిచ్చుట పూర్తియైన పిదప, అమితౌజాః, అమిత=అధికమైన, ఓజాః=ప్రతాపము గల్గిన, అసౌ=ఈ నలుడు, కుశల సూనృత సేకైః, కుశల=క్షేమమును గూర్చి యడుగుట, సూనృత=సత్యములైన ప్రియవచనము లనెడి యమృతములయొక్క; సేకైః=వర్షములచే, తర్పితాన్=తృప్తిబొందింపబడిన, తాన్=ఆ రాజులను, విసృజ్య = వెడల ననుజ్ఞ నొసగి, శైష్యకోపనమితాన్, శైష్యక = శిష్యభావముచే, ఉపనమితాన్ = విచ్చేసిన, యనగా యుద్ధశిక్షకై విచ్చేసిన రాజులను, పితేవ = తండ్రివలె, అస్త్రశస్త్రఖురలీషు, అస్త్ర=ధనుర్విద్యలయందును, శస్త్ర = ఖడ్గవిద్యలయందును, ఖురలీషు = వాని ప్రయోగములయందును వ్యాయామములయందును, వినిన్యే=శిక్షణ నొసంగెను.

**సమాసములు :**

కుశలసూనృతసేకైః-కుశలం చ సూనృతం చ=కుశలసూనృతే, కుశలసూనృతాభ్యాం సేకాః = కుశలసూనృతసేకాః, తైః = కుశలసూనృతసేకైః.

అస్త్రశస్త్రఖురలీషు - అస్త్రం చ శస్త్రం చ ఖురలీ చ = అస్త్రశస్త్ర

ఖురల్యాః, తాసు = అస్త్రశస్త్రఖురలీషు.

శైష్యకోపనమితాన్ - శిష్యాణాం భావః శైష్యకం, శైష్యకేణ ఉపనమితాః = శైష్యకోపనమితాః, తాన్ = శైష్యకోపనమితాన్.

అమితౌజాః : న మితం = అమితం, అమితం ఓజః యస్యసః = అమితౌజాః.

భావము :

ఇట్లు కానుకలను పుచ్చుకొనుట యాప్తుల కిచ్చుకొనుట యను కార్యము పూర్తినొందగనే యపరిమితమగు ప్రతాపముగల నలమహారాజు, కుశల ప్రశ్నల చేతను సత్యములగు ప్రియవచనములచేతను సంతోషపఱపబడిన యారాజుల నందఱిని వీడ్కొలిపి, తనయొద్ద ధనుర్విద్యాదులను నేర్వ, శిష్యభావమును వహించి వచ్చిన రాజులకు తండ్రివలె నా ధనురాది విద్యలయందు శిక్షణ నొసంగెను,

శ్లో. మర్త్యదుష్ప్రచర మస్త్రవిచార శ్చారుశిష్యజనతా మనుశిష్య।
స్వేదబిన్దుకితగోధిరధీరం స శ్వస న్నభవ దాప్లవనేచ్ఛుః ॥ 6.

ప.వి. మర్త్యదుష్ప్రచరమ్ - అస్త్రవిచారం - చారు - శిష్యజనతామ్ - అనుశిష్య - స్వేదబిన్దుకితగోధిః - అధీరం - సః - శ్వసన్ - అభవత్ - ఆప్లవనేచ్ఛుః.

అర్థము: సః = ఆ నలుడు, మర్త్యదుష్ప్రచరమ్, మర్త్య = మానవలోకమునందు, దుష్ప్రచరమ్ = ప్రచారములేని, అస్త్రవిచారం = అస్త్రబోధనను. శిష్యజనతామ్ = శిష్యజన సమూహమునకు, చారు = చక్కగా, అనుశిష్య = బోధించి, స్వేదబిందుకితగోధిః, స్వేద = చెమటచే, బిందుకిత = బిందువులు గలదిగా జేయబడిన, గోధిః = నొసలుగలవాడై, అధీరమ్ = చంచలముగా, శ్వసన్ = శ్రమచే దీర్ఘములగు నిట్టూర్పులను వదలుచు, ఆప్లవనేచ్ఛుః, ఆప్లవన = స్నానమునందు, ఇచ్ఛుః = కోరిక గలవాడుగా, అభవత్ = ఆయెను.

**సమాసములు :**

మర్త్యదుష్ప్రచరమ్: మర్త్యేషు దుష్ప్రచరః = మర్త్యదుష్ప్రచరః, తమ్ = మర్త్యదుష్ప్రచరమ్.

అస్త్రవిచారం : అస్త్రాణాం విచారః — అస్త్రవిచారః, తమ్ — అస్త్రవిచారం.

శిష్యజనతామ్ : శిష్యా ఏవ జనాః — శిష్యజనాః శిష్యజనానాం సమూహః — శిష్యజనతా, తాం — శిష్యజనతామ్.

స్వేదబిన్దుకితగోధిః : స్వేదస్య బిన్దవః అస్య సఞ్జాతా ఇతి — స్వేదబిన్దుకితః, స్వేదబిన్దుకితః గోధిః యస్య సః — స్వేదబిన్దుకితగోధిః.

అధీరం : న ధీరం — అధీరం.

ఆప్లవనేచ్ఛః : ఆప్లవనే ఇచ్ఛా యస్య సః — ఆప్లవనేచ్ఛః.

**భావము :**

ఆ నలుడు మానవ లోకములయందు వ్యాప్తినొందని యస్త్రవిద్యను శిష్యులగు రాజసమూహమునకు చక్కగా నేర్పి దానివలని శ్రమచే చెమట బొట్లతో గూడిన నొసలు గలవాడై యాశ్రమచే నిట్టూర్పులను విడుచుచు స్నానము చేయగోరెను.

శ్లో. యక్షకర్దమమృదూన్మృదితాఙ్గం ప్రాక్కురంగమదమీలితమౌలిమ్
గన్ధవార్భిరనుబన్ధితభృఙ్గై రఙ్గనాః సిషిచురుచ్చకుచాస్తమ్॥ 7.

ప.వి. యక్షకర్దమ మృదూన్మృదితాఙ్గం - ప్రాక్ - కురఙ్గమదమీలితమౌలిం - గన్ధవార్భిః - అనుబన్ధితభృఙ్గైః - అఙ్గనాః - సిషిచుః - ఉచ్చకుచాః - తమ్.

అర్థము: ఉచ్చకుచాః — ఉన్నతములైన స్తనములు గలిగిన, అఙ్గనాః — స్త్రీలు, ప్రాక్ — తొలుత, యక్షకర్దమమృదూన్మృదితాఙ్గం, యక్షకర్దమ — కర్పూరాదుల మిశ్రమమై, సువాసన గల్గిన స్నానచూర్ణముచే, మృదు — మెత్తగా, ఉన్మృదిత — నలుగుబెట్టబడిన, అఙ్గం — దేహము గల్గినవాడును, కురఙ్గమదమీలితమౌలిం, కురఙ్గమద — కస్తూరిచే, మీలిత — సంబంధము నొందింపబడిన, యనగానంటబడిన, మౌలిం — శిరస్సు గల్గిన, తం — ఆ నలుని, అనుబన్ధితభృఙ్గైః, అనుబంధిత — సువాసనకు వెంబడింపబడిన, భృఙ్గైః — తుమ్మెదలుగలిగిన, గన్ధవార్భిః — సువాసన గల యుదకములచే, సిషిచుః — స్నానము గావించిరి.

**సమాసములు :**

యక్షకర్దమ మృదూన్మృదితాఙ్గం : యక్షకర్దమేన మృదు ఉన్మృదితం అఙ్గం యస్య సః = యక్షకర్దమ మృదూన్మృదితాఙ్గః, తం = యక్షకర్దమ మృదూన్మృదితాఙ్గం।

కురఙ్గమదమీలితమౌళిమ్ : కురఙ్గస్య మదః = కురఙ్గమదః, కురఙ్గమదేన మీలితః మౌలిః యస్య సః = కురఙ్గమద మీలితమౌలిః, తం = కురఙ్గమదమీలిత మౌలిమ్.

గన్ధవార్భిః - గన్ధయుక్తాని వారీణి = గన్ధవారిణి.

తైః = గన్ధవార్భిః

అనుబన్ధిత భృఙ్గైః : అనుబన్ధితాః భృఙ్గాః యేషు తాని = అనుబన్ధిత భృఙ్గాని, తైః = అనుబన్ధిత భృఙ్గైః।

ఉచ్చకుచాః : ఉచ్చాః కుచాః యాసాం తాః = ఉచ్చకుచాః.

**భావము ;**

ఉన్నత స్తనములు గల స్త్రీలు తొలుత సువాసనగలిగిన స్నానచూర్ణముతో నా నలుని శరీరమునకు మెత్తగా నలుగుపెట్టి, కస్తూరిచే తలనంటి, పరిమళముచే దుమ్మెదలవలన వెంబడింపబడిన సువాసనగల యుదకములచే నా నలమహారాజును స్నానము చేయించిరి.

శ్లో. భూభృతం పృథుతపోఘన మాప్త
స్తం శుచిః స్నపయంతి స్మ పురోధాః।
సన్దధ జ్జలధరస్ఖలదోఘా
స్తీర్థవారిలహరీ రుపరిష్టాత్॥ 8

ప.వి. భూభృతం - పృథుతపోఘనం - ఆప్తః - తం - శుచిః - స్నపయంతి - స్మ - పురోధాః - సన్దధత్ - జలధరస్ఖల దోఘాః - తీర్థవారిలహరీః - ఉపరిష్టాత్.

అర్థము: ఆప్తః = విశ్వాసముగల, శుచిః = పరిశుద్ధుడైన, పురోధాః = పురోహితుడు, జలధరస్ఖలదోఘాః, జలధర = జలపూరితమైన, కలశమునుండి, స్ఖలత్ = పడుచున్న, ఓఘాః = ప్రవాహము గల్గిన, తీర్థవారిలహరీః, తీర్థ = గంగాది తీర్థములలోని, వారి = ఉదకములయొక్క, లహరీః =

అలలను అనగా ధారలను, ఉపరిష్టాత్ = త పైన, సన్దధత్ సన్ = సంధింపచేయుచు, అనగా వర్షింపచేయుచు, పృథుతపోఘనం, పృథు = అధికమైన, తపః = తపముచే, ఘనం = సంపూర్ణుడైన, తం = ఆ మహారాజును, స్నపయతి స్మ = స్నానము గావించుచుండెను.

పక్షాన్తరమున - ఆప్తః = వచ్చినట్టి, శుచిః = ఆషాఢమాసము, జలధర స్ఖలదోఘాః, జలధర = మేఘములనుండి, స్ఖలత్ = పడుచున్న, ఓఘాః = ప్రవాహము గలిగిన, తీర్థవారి - లహరీః = పవిత్రములగు జల ప్రవాహములను, ఉపరిష్టాత్ = తలపై, సన్దధత్ సన్ = సంధింపచేయుచు అనగా వర్షింపచేయుచు, పృథుతపోఘనం, పృథు = పృథుమహారాజు యొక్క, తపః = తపో మహిమచే, ఘనం = దృఢమైన, తం = ఆ ప్రసిద్ధమైన, భూభృతం = భూమిని ధరించెడి హిమాలయాది పర్వతము లను, స్నపయతి స్మ = తడుపుచుండెను స్త్రీలు సామాన్య జలములతో పురోహితుడు మన్త్రసహిత జలము చేతను నాలమహారాజును స్నానము చేయించిరి. ఇచ్చట రెండవ యర్థము ప్రకృతార్థమునందు బర్యవసానము నొందకుందువలన నుపమాధ్వని.

సమాసములు :

భూభృతం : భువం బిభర్తీతి = భూభృత్, తం = భూభృతం।

పృథుతపోఘనం : పృథు చ తత్ తపశ్చ = పృథుతపః, పృథుతపసా ఘనః = పృథుతపోఘనః, తం = పృథుతపోఘనం, పక్షాన్తరమున, పృథోః తపః = పృథుతపః, పృథుతపసా ఘనః = పృథుతపోఘనః, తం = పృథుతపోఘనం।

జలధరస్ఖలదోఘా : జలధరేభ్యః స్ఖలన్తః = జలధరస్ఖలన్తః, జలధర స్ఖలన్తః ఓఘాః యాసాం తాః = జలధరస్ఖలదోఘాః।

తీర్థవారిలహరీః : తీర్థానాం వారీణి = తీర్థవారీణి, తీర్థవారీణాం లహర్యః = తీర్థవారి లహర్యః, తాః = తీర్థవారిలహరీః।

భావము :

ఆప్తుడును పవిత్రుడును నగు పురోహితుడు జలపూర్ణములగు కలశము

నుండి, పడుచున్న గంగాది తీర్థ జలములను నాసలుని శిరముపై బోయుచు గొప్ప తపముచే ఘనుడైన యా నలమహారాజును స్నానము గావింపఁజేసెను. పక్షాన్తరముః:- ఏతెంచిన యాషాఢమాసము మేఘములనుండి పడుచున్న ప్రవాహముగల పవిత్ర జలధారలచే పృథుమహారాజుయొక్క తపోమహిమచే స్థిరపరచబడిన హిమాలయాది పర్వతములను దడుపుచుండెను. ఈ రెండర్థములకును నౌపమ్యము గమ్యమాన మగుచున్నది.

శ్లో. ప్రేయసీ కుచవియోగ హవిర్భు
గ్జన్మ ధూమవితతీ రివ బిభ్రత్।
స్నాయినః కరసరోరుహయుగ్మం
తస్య గర్భధృతదర్భ మరాజత్॥ 9

ప.వి. ప్రేయసీ కుచ వియోగ హవిర్భుగ్జన్మధూమవితతీః - ఇవ - బిభ్రత్ - స్నాయినః - కరసరోరుహయుగ్మం - తస్య - గర్భధృతదర్భం - అరాజత్.

అర్థము:స్నాయినః = మన్త్రజలముతోస్నానముగావించుచున్న,గర్భధృతదర్భమ్ గర్భ = లోపలఅనగా నరచేతియందు,ధృత = ధరింపబడిన, దర్భమ్ = దర్భలుగలిగిన,(స్నానకాలమునందు దర్భలను ధరించుట శాస్త్రవిహితము) లేదా, స్నాయినః = స్నానము గావించిన, తస్య = ఆ నలునియొక్క, గర్భధృతదర్భమ్, గర్భ = నడిమిప్రేలికిని చిటికెనప్రేలికిని మధ్యనున్న ప్రేలిచే అనగా ననామికచే, ధృత = ధరింపబడిన, దర్భమ్ = దర్భలు గలిగిన, కరసరోరుహయుగ్మం, కరసరోరుహ = పాణిపద్మముల యొక్క, యుగ్మమ్ = జంటను, ప్రేయసీకుచవియోగ హవిర్భుగ్జన్మ ధూమవితతీః, ప్రేయసీ = ప్రియురాలగు దమయన్తియొక్క, కుచ = స్తనములయొక్క, వియోగ = విరహమువలని, హవిర్భుక్ = అగ్నినుండి, జన్మ = ఉద్భవించిన, ధూమవితతీః = ధూమసమూహములను, బిభ్రదివ = ధరించుచున్నదో యనునట్లు, అరాజత్ = ప్రకాశించినది. కొత్తగా తెచ్చిన దర్భలు శ్యామలవర్ణములై యుండుటచే వానికి పొగతో పోలిక సరిపడినది.

సమాసములు :

ప్రేయసీకుచ వియోగహవిర్భుగ్జన్మ ధూమవితతీః : అత్యన్తమ్

ప్రియా = ప్రేయసీ ప్రేయస్యాః కుచౌ = ప్రేయసీకుచౌ. ప్రేయసీ కుచయోః వియోగః = ప్రేయసీకుచవియోగః, ప్రేయసీ చవియోగాత్ హవిర్భుక్ = ప్రేయసీకుచవియోగహవిర్భుక్, ప్రేయసీకుచ వియోగ హవి ర్భుజః జన్మ యేషాం తే = ప్రేయసీకుచవియోగహవిర్భుగ్జన్మానః, ప్రేయసీకుచవియోగహవిర్భుగ్జన్మానశ్చ తే ధూమాశ్చ = ప్రేయసీ కుచ వియోగహవిర్భుగ్జన్మ ధూమాః, ప్రేయసీకుచవియోగ హవిర్భుగ్జన్మ ధూమానామ్ వితతయః = ప్రేయసీ కుచ వియోగహవిర్భుగ్జన్మధూమ వితతయః, తాః = ప్రేయసీ కుచ వియోగహవిర్భుగ్జన్మధూమవితతీః.

కరసరోరుహయుగ్మమ్ : కరావేవ సరోరుహౌ = కరసరోరుహౌ, కర సరోరుహయోః యుగ్మమ్ = కరసరోరుహయుగ్మమ్.

గర్భధృతదర్భం : గర్భే ధృతాః = గర్భధృతాః, గర్భధృతాః దర్భాః యస్య తత్ = గర్భధృతదర్భమ్.

భావము :

స్నానము గావించునపు డానలుడు శాస్త్రముననుసరించి, తన యరచేతి యందు దర్భలనుధరించి యుండెను. లేదా తన యనామిక యనబడు వ్రేలియందు ననగా మధ్యవ్రేలికిని చిటికెన వ్రేలికిని నడుమనున్న వ్రేలియందు దర్భలను ధరించియుండెను. అట్లు దర్భలతో గూడిన యానలుని హస్తయుగ్మము ప్రేయసియగు దమయన్తియొక్క స్తనములతో నేర్పడిన వియోగాగ్ని నుండి యుద్భవించిన ధూమసంతతిని వహించుచున్నదో యనునట్లుండెను. పచ్చిదర్భలు శ్యామవర్ణములు గలిగి యుండుటచే నవి పొగవలె గానవచ్చినవని యర్థము. దమయన్తి వెడలిపోయినందువలన నామెయొక్క స్తనములతో హస్తమునకు వియోగమని భావము.

శ్లో. కల్ప్యమాన మమునాఽఽచమనార్థమ్
గాఙ్గ మమ్బు చులకోదరచుమ్బి ।
నిర్మలత్వమిలితప్రతిబిమ్బామ్
ద్యామయచ్ఛదుపనీయ కరేణ॥ 10

వ.వి. కల్ప్యమానం - అమునా - ఆచమనార్థం - గాఙ్గం - అమ్బు - చులకో

దరచుమ్బి - నిర్మలత్వమిలిత ప్రతిబింబామ్ - ద్యామ్ - ఆయచ్ఛత్ - ఉపనీయ - కరే - ను.

అర్థము: అమునా = ఈ నలునిచే, ఆచమనార్థమ్ = ఆచమనముకై, కల్ప్యమానమ్ = గ్రహింపబడుచున్న (కావుననే) చులకోదరచుమ్బి, చులక = అరచేతియొక్క, ఉదర = మధ్యభాగమును, చుమ్బి = తాకుచున్న, గాఙ్గమ్ = గంగానదికి సంబంధించిన, అమ్బు = ఉదకము, నిర్మలత్వమిలితప్రతిబిమ్బామ్, నిర్మలత్వ = శుద్ధముగా ఉండుటవలన, మిలిత = లగ్నమైన, ప్రతిబిమ్బామ్ = ప్రతిబిమ్బము గలిగిన, ద్యాం = ఆకసమును (స్వర్గమును), కరే = హస్తమునందు, ఉపనీయ = తెచ్చియుంచుకొని, అయచ్ఛత్ ను = ప్రజలకు సమర్పించినదా యేమి?

సమాసములు ;

ఆచమనార్థం : ఆచమనాయ = ఆచమనార్థం.

గాఙ్గమ్ : గంగాయాః ఇదం = గాఙ్గమ్.

చులకోదరచుమ్బి : చులకస్య ఉదరం = చులకోదరం, చులకోదరం చుమ్బతీతి = చులకోదరచుమ్బి.

నిర్మలత్వమిలిత ప్రతిబిమ్బాం : నిర్మలస్య భావః = నిర్మలత్వం. నిర్మలత్వేన మిలితః = నిర్మలత్వమిలితః, నిర్మలత్వమిలితః ప్రతిబిమ్బః యస్యాస్సా = నిర్మలత్వమిలితప్రతిబిమ్బా, తాం = నిర్మలత్వమిలిత ప్రతిబిమ్బామ్.

భావము :

ఈ నలు డాచమనమునకై యరచేతియందుంచుకొనిన గంగాజలమునందు, నిర్మలత్వముచే బ్రతిఫలించిన యాకసమును (స్వర్గమును) హస్తమందుంచుకొని ప్రజల కిచ్చెనేమో యనునట్లు ఉండెను.

శ్లో. ముక్త మాప్య దమనస్య భగిన్యా భూమి
రాత్మదయితమ్ ధృతరాగా।
అఙ్గ మఙ్గమను కిమ్ పరిరేభే తమ్ మృదో
జలమృదు గృహయా శమ్ ॥

ప.వి. ముక్తమ్ - ఆప్య - దమనస్య - భగిన్యా - భూమిః - ఆత్మదయితమ్ - ధృతరాగా - అఙ్గమ్ - అఙ్గమ్ - అను - కిమ్ - పరిరేభే - తమ్ - మృదః - జలమృదు - గృహయాళుమ్.

అర్థము: భూమిః = బొట్టునకై తీసుకొనబడిన ఎఱ్ఱమట్టి. దమనస్య = దమనుని యొక్క, భగిన్యాః = చెల్లెలగు దమయన్తిచే, ముక్తం = స్నానమునకై విడువబడిన, మృదః = తిలకమునకై మృత్తికను, గృహయాళుమ్ = గ్రహించుచున్న, ఆత్మదయితం, ఆత్మ = తనయొక్క, దయితం = భర్తయగు ననగా భూమికి పతియై తనకు భర్తయైన యనగా మృత్తికకు భర్తయగు, తం = అనలమహారాజును, ఆప్య = పొంది, ధృతరాగా, ధృత = ధరింపబడిన, రాగా = స్వభావసిద్ధమైన మంటియొక్క యెఱ్ఱని వన్నెను, అనురాగమును గలిగినదై, జలమృదు; జల = స్నానజలముచే, మృదు = మెత్తనైన, అంగం అంగం = నొనలు మున్నగు నవయవములను, అను = లక్ష్యమునంపుంచుకొని, పరిరేభే కిం = కౌగలించుకొనినదా యేమి ? లోకమున సవతికి దూరముగా నున్న ప్రియుని మరియొక సవతి కౌగలించుకొనునుగదా!

సమాసములు ;

ఆత్మదయితం : ఆత్మనః దయితః = ఆత్మదయితః, తం = ఆత్మదయితమ్।

ధృతరాగా : ధృతః రాగః యయా సా = ధృతరాగా।

జలమృదు : జలేన మృదు = జలమృదు, తత్ = జలమృదు।

భావము :

"విప్రాః గౌరమృదః ప్రోక్తాః క్షత్రా రక్తాః ప్రకీర్తితాః" అను స్మృతి ననుసరించి బ్రాహ్మణులకు తెల్లని మట్టియు,క్షత్రియుల కెఱ్ఱనిమట్టియు తిలకములుగ ధార్యములు. ఆ దమయన్తి నలుని స్నానమునకై విడిచిపెట్టగా, నానలుడు తిలకమునకై శాస్త్రప్రకార మెఱ్ఱని మట్టిని బుచ్చుకొనుచుండెను. అవుడా ఎఱ్ఱని మట్టిరూపముననున్న భూమియను నలునిభార్య, నలుడు సవతికిదూరముగానుండుట

వలన నెఱ్ఱని మట్టిరూపమున తన ప్రియుడును స్నానముచే మెత్తబడిన యవయవములుగలవాడును నగు నానలుని నొసలు మున్నగు నవయవములను గుఱియందుంచుకొని కౌగలించుకొనెను. నలుడు స్నానమునకు బోవుటవలన దమయన్తికి దూరస్థుడాయెను. అతడు భూపతి యగుటవలన భూమియు నతనికి భార్యయైనది. అందువలన భూమి దమయన్తికి సవతియైనది. స్నానకాలమందు సవతియగు దమయన్తి నలునికి దగ్గరలేనందున నలునికి మరోభార్యయైన భూమికి నలునిపై యనురాగ మేర్పడినది. అందువలన నాభూమి యెఱ్ఱని మట్టిరూపమున నుండి, యతడు స్నానముచేసిన పిదప మెత్తబడిన నొసలు మున్నగు నాతని యవయవముల నన్నింటిని, తిలకరూపమున గౌగలించుకొనినదని యర్థము. అనగా నాతడు జలకములాడి యెఱ్ఱని మట్టితో తన శరీరమునందు తిలకముల దిద్దుకొనెననియు నది ఎఱ్ఱనివన్నెగల భూకాన్త భర్తయగు నలుని గౌగలించుకొనిన ట్లుండెననియు భావము.

శ్లో. మూలమధ్య శిఖరక్రమవేధః శౌరి శమ్భుకరకాఙ్ఘ్రిశిరఃస్థైః।
తస్య మూర్ధ్ని చకరే శుచిదర్భైర్వారి వాన్తమివ గాఙ్గతరఙ్గైః॥

ప.వి. మూలమధ్య శిఖరక్రమవేధః శౌరి శమ్భుకరకాఙ్ఘ్రిశిరస్థైః - తస్య - మూర్ధ్ని - చకరే - శుచి - దర్భైః - వారి - వాన్తం - ఇవ - గాఙ్గతరఙ్గైః

అర్థము: మూలమధ్య శిఖరక్రమవేధః శౌరి శమ్భుకరకాఙ్ఘ్రి శిరస్థైః, మూల = దర్భలయొక్క మొదళ్ళయందు, మధ్య = వాని నడిభాగమునందును, శిఖర = కొనలయందును, క్రమ = క్రమముగా నున్న, వేధః = బ్రహ్మయొక్కయు, శౌరి = విష్ణువుయొక్కయు, శమ్భు = శివునియొక్కయు, కరక = కమండలునందును, అఙ్ఘ్రి = పాదములయందును, శిరస్థైః = శిరము నందునున్నట్టి, గాఙ్గ = గంగానదికి సంబంధించిన, తరఙ్గైః = అలలచే, వాన్తమివ స్థితం = వెడలింపబడినదో యనునట్లున్న, శుచి = నిర్మలమైన, వారి = గంగాజలము, దర్భైః = దర్భలచే, తస్య = ఆ నలునియొక్క, మూర్ధ్ని = శిరముపై, చకరే = చల్లబడినది. నలుడు దర్భలకొనల నంటిన జలముచే "ఆపోహిష్ఠామ యోభువః" యను మన్త్రమును పఠించుచు, మన్త్రస్నానమును గావించెనని యర్థము.

సమాససులు :

మూలమధ్యశిఖరస్థితవేధఃశౌరిశమ్భుకరకాఙ్ఘ్రిశిరస్థైః :

మూలశ్చ మధ్యశ్చ శిఖరం చ = మూలమధ్య శిఖరాణి, మూలమధ్య శిఖరేషు స్థితాః = మూలమధ్యశిఖరస్థితాః, వేధాశ్చ శౌరిశ్చ శమ్భుశ్చ = వేధః శౌరిశమ్భవః, మూలమధ్యశిఖరస్థితాశ్చ తే వేధఃశౌరిశమ్భవశ్చ = మూలమధ్యశిఖరస్థితవేధః శౌరిశమ్భవః, కరకా చ అఙ్ఘ్రిశ్చ శిరశ్చ = కరకాఙ్ఘ్రిశిరాంసి, మూలమధ్యశిఖరస్థితవేధః శౌరిశమ్భూనాం కరకాఙ్ఘ్రిశిరాంసి = మూలమధ్య శిఖరస్థితవేధః శౌరిశమ్భుకరకాఙ్ఘ్రిశిరాంసి, మూలమధ్య శిఖరస్థితవేధః శౌరిశమ్భుకరకాఙ్ఘ్రిశిరస్సు తిష్ఠన్తీతి = మూలమధ్య శిఖరస్థితవేధః శౌరిశమ్భుకరకాఙ్ఘ్రిశిరస్థాః, తైః = మూలమధ్య శిఖరస్థితవేధః శౌరిశమ్భుకరకాఙ్ఘ్రిశిరస్థైః.

గాఙ్గతరఙ్గైః : గంగాయాం భవాః = గాఙ్గాః, గాఙ్గాశ్చ తే తరఙ్గాశ్చ = గాఙ్గతరఙ్గాః, తైః = గాఙ్గతరఙ్గైః.

భావము :

దర్భలకు మూలమునందు బ్రహ్మయు, మధ్యభాగమునందు విష్ణువును, కొనలయందు శివుడును నుందురని "కుశమూలే స్థితో బ్రహ్మా కుశమధ్యే తు కేశవః కుశాగ్రే శంకరం విద్యాత్ త్రయో దేవాః కుశస్థితాః" యను స్మృతి ననుసరించి తెలియుచున్నది. బ్రహ్మ కమణ్డలునందును, విష్ణుపాదములయందును శివుని శిరమునందును గఙ్గాజల ముండును. నలుడు "ఆపోహిష్ఠామయో భువః" అను మన్త్రమును జపించుచు పవిత్రమగు గఙ్గోదకమును తలపై దర్భలతో జల్లుకొనుచు మన్త్రస్నానము గావించెనని యర్థము.

శ్లో. ప్రాణ మాయతవతో జలమధ్యే
మజ్జిమాన మభజ న్ముఖమస్య।
ఆపగా పరిబృఢోదరపూరే
పూర్వకాల ముషితస్య సుధాంశోః ॥

ప.వి. ప్రాణం - ఆయతవతః - జలమధ్యే - మజ్జిమానం - అభజత్ - ముఖమ్ - అస్య - ఆపగాపరిబృఢోదరపూరే - పూర్వకాలమ్ - ఉషితస్య - సుధాంశోః.

అర్థము: జలమధ్యే = ఉదకములమధ్య, ప్రాణం = ప్రాణమును, ఆయత వతః = పొడిగించిన, అనగా ప్రాణాయామము గావించిన, అస్య = ఈ నలునియొక్క, ముఖం = మోము, పూర్వకాలం = పూర్వకాలమున, ఆపగా పరిబృఢోదరపూరే, ఆపగా = నదులకు, పరిబృఢ = భర్తయగు సముద్రునియొక్క, ఉదరపూరే = గర్భమందలి ప్రవాహమధ్యమునందు, ఉషితస్య = నివసించిన, సుధాంశోః = చంద్రునియొక్క, మహిమానం = సౌందర్యమును, అభజత = పొందినది. సముద్రమధ్యమందలి చంద్రుని శోభ నతనిముఖము వహించినదని యర్థము.

సమాసములు ;

జలమధ్యే : జలానాం మధ్యః = జలమధ్యః తస్మిన్ = జలమధ్యే।
ఆపగాపరిబృఢోదరమధ్యే : అపాం సమూహః ఆపం. ఆపేన గచ్ఛతీని ఆపగాః, ఆపగానాం పరిబృఢః = ఆపగాపరిబృఢః, ఆపగా పరిబృఢస్య ఉదరం = ఆపగాపరిబృఢోదరం. ఆపగా పరిబృఢోదరస్యమధ్యః = ఆపగాపరిబృఢోదరమధ్యః, తస్మిన్ = ఆపగాపరిబృఢోదరమధ్యే.
పూర్వకాలం : పూర్వశ్చాసౌ కాలశ్చ = పూర్వకాలః, తం = పూర్వకాలమ్.

భావము :

నీటిలోపల ప్రాణాయామమును గావించిన యానలుని ముఖము పూర్వకాలము సముద్రము లోపలనున్న చంద్రుని సౌందర్యమును వహించినది.

శ్లో. మర్త్యలోకమదనః సదృశత్వం బిభ్రదభ్రవిశదద్యుతితారమ్।
అమ్బరం పరిదధే విధుమౌలేః స్పర్ధయేవ దశదిగ్వసనస్య॥14

ప.వి. మర్త్యలోకమదనః - సదృశత్వం - బిభ్రత్ - అభ్రవిశదద్యుతితారం - అమ్బరం - పరిదధే - విధుమౌలేః - స్పర్ధయా - ఇవ - దశదిగ్వసనస్య.

అర్థము: మర్త్యలోకమదనః, భూలోకమునకు మన్మథుడైన నలుడు, దశదిగ్వసనస్య, దశ = పదియైన, దిక్ = దిక్కులనే, వసనస్య = వస్త్రముగా

గలిగిన, అనగా దిగంబరుడైన, విధుమౌలేః = చన్ద్రశేఖరుడైన శివుని యొక్క, స్పర్ధయేవ = సామ్యము నొందుటకైన కయ్యము చేతనో యనునట్లు, (అనగా మదనునకు మదనారితో కయ్యము యుక్తముకదా!), సదశత్వం = బద్దెలతో గూడియుండుటను, ఆకాశపక్షమున, సదశత్వం = పదిదిక్కులతో గూడియుండుటను, బిభ్రత్ = ధరించుచు, (తథా = అట్లే), అభ్రవిశదద్యుతి; అభ్ర = శరన్మేఘమువలె, విశద = నిర్మలమైన, ద్యుతి = కాంతి గలిగిన, లేదా, అభ్ర = అభ్రమనెడి తెల్లని దాతువువంటి, విశద = నిర్మలమైన, ద్యుతి = కాంతిగలిగిన, తారం = పెద్దదియు లేదా మిక్కిలి సూక్ష్మమైనదియును, పక్షాంతరమున అభ్రవిశదద్యుతితారం- అభ్ర = మేఘములయందు, విశత్ = ప్రవేశించినవియు, (కావుననే) అద్యుతి = కాంతిలేనివినగు, తారం = నక్షత్రములు గలిగిన, అమ్బరం = వస్త్రమును, (ఆకాశమును) పరిదధే = ధరించెను.

సమాసములు ॥

మర్త్యలోకమదనః : మర్త్యానాం లోకః = మర్త్యలోకః, మర్త్యలోకస్య మదనః = మర్త్యలోక మదనః।

సదశత్వం : దశాభిః సహ వర్తత ఇతి = సదశం, సదశస్య భావః = సదశత్వం, తత్ = సదశత్వం, పక్షాంతరమున దశభి స్సహ వర్తత ఇతి = సదశం, సదశస్య భావః = సదశత్వం, తత్ = సదశత్వమ్

అభ్రవిశదద్యుతి : విశదా చ సా ద్యుతిశ్చ = విశదద్యుతిః, అభ్రస్యేవ విశదాద్యుతిః యస్య తత్ = అభ్రవిశదద్యుతి. తత్ = అభ్రవిశదద్యుతి.

అభ్రవిశదద్యుతితారం : అభ్రం విశన్తీతి = అభ్రవిశన్త్యః, అవిద్యమానాః ద్యుతయః యాసాం తాః = అద్యుతయః, అద్యుతయశ్చ తాః తారాశ్చ = అద్యుతితారాః అభ్రవిశన్త్యః అద్యుతితారాః యస్మిన్ తత్ = అభ్రవిశదద్యుతితారం, తత్ = అభ్రవిశదద్యుతితారం,

విధుమౌలేః : విధుః మౌలౌ యస్య సః = విధుమౌలిః, తస్య = విధుమౌలేః।

దశదిగ్వసనస్య : దశ చ తే దశశ్చ = దిశదిశః, దశదిశః ఏవ వసనం యస్య సః = దశదిగ్వసనః, తస్య = దశదిగ్వసనస్య.

**భావము :**

మానవలోకమునకు మన్మథుడైన యానలమహారాజు పదిదిక్కులనే వస్త్రముగా గలిగిన యనగా దిగంబరుడైన శివునితో సామ్యమునందలి కయ్యముచేతనో యనునట్లు (అనగా తాను భూలోకమున మన్మథుడగుటవలన మన్మథారి యనగా మన్మథునకు శత్రువైనట్టి శివునితో కయ్యముచేతనో యనునట్లు) నవశమైన యనగా బద్దెలతో గూడినదియు పదిదిగ్విభాగములతో గూడినదియును, అట్లే శరన్మేఘమువంటి నిర్మలకాంతిని గలిగినదియు, గొప్పది యును, లేదా సూక్ష్మమైనదియును పక్షాంతరమున - మేఘములయందు ప్రవేశిం చుటవలన కాంతిలేని నక్షత్రములు గలదియగు వస్త్రమును (ఆకసమును) ధరించెను. అనగా శివుడు దిగంబరుడగుటవలన నతనివస్త్రము పది దిగ్విభాగ ములతో గూడిన యాకాశమగుచున్నది. కాన శివునివస్త్రమగు నాకసమునందు కాంతిరహితములగు నక్షత్రము లున్నవి. ఈనలునివస్త్రము దశలతో ననగా బద్దెలతోగూడి శారదమేఘములవలె పలుచనై ప్రకాశించుచుండునని సారాంశము;

**శ్లో. భీమజామనుచలత్ప్రతివేలం సంయియత్సు రివ రాజనరేన్ద్రః**
**ప్రావవార హృదయం స సమన్తాదుత్తరీయ పరివేషమిషేణ ॥**

ప.వి. భీమజాం - అనుచలత్ - ప్రతివేలం - సంయియత్సుః - ఇవ - రాజ నరేన్ద్రః - ప్రావవార - హృదయం - సః - సమన్తాత్ - ఉత్తరీయ - పరివేషమిషేణ.

అర్థము: రాజనరేన్ద్రః = రాజులలో శ్రేష్ఠుడైన, సః = ఆ నలమహారాజు, ప్రతివేలం ప్రతిక్షణమునందును, భీమజాం = తనప్రియురాలగు దమయన్తిని. అను చలత్ = అనుసరించి నడచుచున్న, హృదయం = వక్షమును(మనస్సును). సంయియత్సు రివ = బంధింపగోరెనో యనునట్లున్నవాడై (అనగా తన హృదయము తనను వదలిపోవుట తగదుగదా), ఉత్తరీయపరివేషమిషేణ, ఉత్తరీయ = పై వస్త్రమును, పరివేష = ఒమ్ముపై చుట్టుట యను, మిషేణ = నెపముచే, సమంతాత్ = అంతట, ప్రావవార = కప్పెను.

**సమాసములు :**

భీమజామ్ : భీమాత్ జాయత ఇతి = భీమజా, తాం = భీమజామ్।

ప్రతివేలం ; వేలాయాం వేలాయాం = ప్రతివేలం।
సంయియత్సుః : సంయన్తు మిచ్ఛుః = సంయియత్సుః।
రాజనరేన్ద్రః : నరాణాం ఇన్ద్రః = నరేన్ద్రః, రాజ్ఞాం నరేన్ద్రః = రాజ నరేన్ద్రః।
ఉత్తరీయ పరివేషమిషేణ : ఉత్తరీయస్య పరివేషః = ఉత్తరీయ పరివేషః, ఉత్తరీయ పరివేషస్య మిషః = ఉత్తరీయ పరివేష మిషః తేన = ఉత్తరీయ పరివేష మిషేణ.

**భావము :**

రాజులలో శ్రేష్ఠుడైన యానలుడు, ప్రతిక్షణమునందును ప్రియురాలగు దమయన్తిని వెంబడించుచున్న తన హృదయమును (తన మనస్సును) బంధింప గోరికగలవాడో యనునట్లు తన యుత్తరీయముయొక్క పరివేషమను నెపముతో బంధించెను. తన హృదయము తన్ను వదలిపోవుట యుక్తము కాదుగదా!

శ్లో. స్నానవారి ఘటరాజదురోజా గౌరమృత్తిలక బిన్దుముఖేన్దుః ।
కేశశేషజలమౌక్తికదన్తా తం బభాజ సుభగాఽప్లవనశ్రీః ॥ 16

వి. స్నానవారిఘటరాజదురోజా - గౌరమృత్తిలక బిన్దుముఖేన్దుః - కేశశేష జలమౌక్తికదన్తా - తం - బభాజ - సుభగా - ఆప్లవనశ్రీః.

అర్థము: స్నానవారి ఘటరాజదురోజా, స్నాన = స్నానమునకు సంబంధించిన, వారిఘట = నీటికుండలచే. రాజత్ = శోభించు, ఉరోజా = చనుదోయి గలదియు, గౌరమృత్తిలక బిన్దుముఖేన్దుః, గౌర = తెల్లని, మృత్ = మట్టిచే రచింపబడిన, తిలకబిందు = బొట్టనెడి, ముఖేన్దుః = ముఖచంద్రుని గలిగిన, కేశశేషజలమౌక్తిక దన్తా, కేశ = కురులయందు, శేష = మిగిలిన, జలమౌక్తిక, నీటిబొట్టులనెడి, దన్తా = దన్తములుగలిగిన సుభగా = నలుని శరీరస్పర్శచే, రమ్యమైన, ఆప్లవనశ్రీః, ఆప్లవన = స్నానముయొక్క, శ్రీః — శోభ, తం = ఆనలుని, బభాజ = పొందినది.

**సమాసములు :**

స్నానవారిఘటరాజదురోజా : వారిణః ఘటౌ = వారిఘటౌ, స్నానస్య వారిఘటౌ = స్నానవారిఘటౌ, స్నానవారిఘటావేవ రాజన్తౌ ఉరోజౌ యస్యాస్సా = స్నానవారిఘటరాజదురోజా.

గౌరమృత్తిలకబిన్దుముఖేన్దు : గౌరా చ సా మృచ్చ = గౌరమృత్, గౌరమృదా తిలకబిన్దుః = గౌరమృత్తిలకబిన్దుః, గౌరమృత్తిలకబిన్దురేవ ముఖేన్దుః యస్యాస్సా = గౌరమృత్తిలకబిన్దుముఖేన్దుః.

కేశశేషజలమౌ క్తికదన్తా : కేశేషు శేషాణి = కేశశేషాణి, జలాన్యేవ మౌ క్తికాని = జలమౌ క్తికాని, కేశశేషాణి చ తాని జలమౌ క్తికాని చ = కేశశేషజలమౌ క్తికాని, కేశశేషజలమౌ క్తికాన్యేవ దన్తాః యస్యాః సా = కేశశేషజలమౌ క్తికదన్తా।

ఆప్లవనశ్రీః : ఆప్లవనస్య శ్రీః = ఆప్లవనశ్రీః।

**భావము :**

స్నాన కలశము లనెడి శోభించు స్తనములు గలదియు, తెల్లని మట్టితో దిద్దబడిన బొట్టనెడి ముఖచంద్రుని గలదియు, స్నానము చేయునపుడు కురుల యందు నిలిచిన నీటిబొట్టు లనెడి దన్తములు గలదియు నలుని శరీరస్పర్శచే సౌభాగ్యముతో గూడినదియు, నగుస్నానలక్ష్మియనుస్త్రీ యానలుని సేవించెను.॥16॥

శ్లో. శ్వైత్యశైత్య జలదైవతమన్త్ర
స్వాదుతాప్రముదితాం చతురక్షీమ్।
వీక్ష్య మోఘధృత సౌరభలోభం
ఘ్రాణమస్య సలిలఘ్రమివాభూత్ ॥ 17

ప. వి. శ్వైత్య శైత్య జలదైవత మన్త్ర స్వాదుతా ప్రముదితాం - చతురక్షీం - వీక్ష్య - మోఘధృతసౌరభలోభం - ఘ్రాణం - అస్య - సలిలఘ్రమ్ - ఇవ - అభూత్.

అర్థము: అస్య = ఈ నలునియొక్క, ఘ్రాణం = ముక్కు, చతురక్షీం = కన్ను, చర్మము, చెవి, నాలుక యను నాలుగింద్రియముల సమూహమును, శ్వైత్యశైత్యజలదైవతమన్త్ర స్వాదుతాప్రముదితాం శ్వైత్య = జలము తెల్లదగుటవలన నందలి తెల్లదనముచేతను, శైత్య = జలమునందలి శీత స్పర్శచేతను, జలదైవత మన్త్ర = జలమును దేవతగా గలిగిన "ఋతఞ్చ చ సత్యఞ్చాభిధ్యాయ త్తపసః" యను మన్త్రమును వినుటచేతను స్వాదుతా = జలమందలి తియ్యదనముచేతను, ప్రముదితాం = సంతోషము చెందినదానినిగా. వీక్ష్య = చూచి, అనగా కన్ను జలమునందలి తెల్లదనము చేతను, చర్మము జలమందలి చల్లదనముచేతను, కర్ణము స్నానకాల మందలి జలదేవతాకమన్త్రము వినుటచేతను, నాలుక జలమందలి మాధు ర్యముచేతను దనివి చెందినవిగా జూచియో యనునట్లు, మోఘధృత సౌరభలోభం, మోఘ = వ్యర్థముగా ధృత = వహించబడిన, సౌరభ లోభం = పరిమళమందలి యాశగలిగినదై, సలిలఘ్రమివ = నీటిని మూర్కొనుచున్నదో యనునట్లు, అభూత్ = అయినది. అఘమర్షణసూక్తము లను బఠించుచు నానలమహారాజు నీటిని మూర్కొనుచుండెనని యర్థము.

**సమాసములు :**

శ్వైత్యశైత్య జలదైవతమన్త్రస్వాదుతాప్రముదితాం: శ్వేతస్య భావః = శ్వైత్యం, శీతస్య భావః = శైత్యం, జలం దైవతం యేషాం తే = జలదేవతాః, జలదేవతాశ్చ తే మన్త్రాశ్చ = జలదేవతమన్త్రాః, జలదేవత మన్త్రాణాంస్వాదుతా = జలదేవతమన్త్రస్వాదుతా, శ్వైత్యం చ శైత్యంచ జల దేవతమన్త్రస్వాదుతా చ = శ్వైత్యశైత్యజలదేవత మన్త్రస్వాదుతాః, శ్వైత్యశైత్య జలదేవతమన్త్రస్వాదుతాభిః ప్రముదితా = శ్వైత్యశైత్య జలదేవతమన్త్రస్వామతా ప్రముదితా, తాం = శైత్యశైత్య జలదేవత మన్త్రస్వాదుతా ప్రముదితాం.

చతురక్షీం : చతుర్ణాం అక్షాణాం సమాహారః = చతురక్షీ, తాం = చతురక్షీం।

మోఘధృతసౌరభలోభం : సురభేః భావః = సౌరభం, సౌరభేః లోభః = సౌరభలోభః, మోఘం ధృతః = మోఘధృతః, మోఘధృతః సౌరభలోభః యస్య తత్ = మోఘధృతసౌరభలోభమ్.

సలిలఘ్రమ్ : సలిలం జిఘ్రతీతి = సలిలఘ్రమ్.

**భావము :**

ఆనలుని ఘ్రాణేంద్రియము అనగా ముక్కు, తక్కిన కన్ను, చర్మము, చెవి, నాలుకయను నాలుగింద్రియములును వరుసగా నీటియందలి తెల్లదనముచేతను, నీటి యందలి చల్లదనముచేతను, జలదేవతాక మన్త్ర శ్రవణముచేతను, జలమందలి మాధుర్యముచేతను, తనివినొంది యుండుటను అనగా కన్ను నీటియందలి తెల్లదనమును చూచుటచేతను, చర్మము జలమందలి చల్లదనముచేతను, చెవి జలదేవతాకమగు మన్త్రములను వినుటచేతను, నాలుక జలమందలి మధుర రసముచేతను తనివి నొందియుండుటను గాంచియో యనునట్లు, తానుగూడా వ్యర్థముగా మరియొక వస్తువుయొక్క పరిమళమును మూర్కొనవలయునను లోభము గల్గినదై, నలుడు అఘమర్షణమన్త్రము జపించుచు స్నానమాడునపుడు ఆస్నానజలములను నాఘ్రాణించుచున్నది. ఘ్రాణము గంధము నాఘ్రాణించవలయునేకాని జలరూప మగు ద్రవ్యము నాఘ్రాణింప సమర్థముగాదు. తక్కిన చక్షురాదీంద్రియము లెట్లు జలమందలి శుక్లరూపమును, జలమందలి శీతస్పర్శను, జలదేవతాకమగు మన్త్రశ్రవణమును, జలమందలి మధుర రసమును గ్రహించునో యట్లే ఘ్రాణేం ద్రియము గంధమును గ్రహింపవలయును. కాని యాగన్ధగ్రహణమున కిట నవకాశము లేనందువలన ఘ్రాణము కేవలజలమునే యాఘ్రాణించు చుండినదని యాశయము.

శ్లో. రాజ్ఞి భానుమదుపస్థితయేఽస్మి న్నాత్త మమ్బు కిరతి స్వకరేణ।
భ్రాన్తయః స్ఫురతి తేజసి చక్రు స్త్వష్టృతర్కు చలదర్క
వితర్కమ్॥ 18

ప. వి. రాజ్ఞి - భానుమదుపస్థితయే - అస్మిన్ - ఆత్తం - అమ్బు - కిరతి - స్వకరేణ - భ్రాన్తయః - స్ఫురతి - తేజసి - చక్రుః - త్వష్టృతర్కు చలదర్క వితర్కరమ్.

అర్థము: అస్మిన్ = ఈనలమహారాజు, భానుమదుపస్థితయే; భానుమత్ = సూర్యునియొక్క, ఉపస్థితయే = ఉపాసనకై, ఆత్తం = గ్రహించ బడిన, అర్ఘ్యమునకు సంబంధించిన, లేదా అర్ఘ్యముతర్వాతి క్రియకు సంబంధించిన అనగా "అసా వాదిత్యో బ్రహ్మ" యను మన్త్రముతో గూడిన, అంబు = ఉదకమును, తలచుట్టు తనచేతితో ప్రకాశించెడి సూర్యకాంతి యందు బొట్లుగా పడునటు చల్లుకొనగా, భ్రాన్తయః = వెదచల్లిన నీటియొక్క ప్రదక్షిణపు పరిభ్రమణములు, త్వష్టృతర్కు చలదర్కవితర్కమ్, త్వష్టృ= లోకమును సృజించెడి బ్రహ్మయొక్క, తర్కు = సానబెట్టెడి చక్రమునందు, చలత్ = కదలుచున్న, అర్క = సూర్యుని విషయమైన, యనగా సానబెట్టునపుడు తిరుగు చున్నవాడును నంతట నిప్పురవ్వలను వెదజల్లు చున్నవాడునునగు సూర్యు డనెడి, వితర్కం = సందేహమును లేదా ఊహను, చక్రుః = కలిగించినవి.

వి. సూర్యోపాసనకై తీసుకొనిన జలమును తలచుట్టు ప్రకాశించెడి సూర్య ప్రభకు మధ్య బొట్టులు పడునట్లుగా చల్లగా నాయుదకముతో గూడిన ప్రదక్షిణ ప్రభ్రమణములు విశ్వకర్మ సానబెట్టెడి చక్రమునందు కదలుచును తిరుగుచును, నంతట కాంతికిరణములను విరజిమ్ముచున్న సూర్యు డనెడి భావమును గల్గించినందు వలన నిట నుత్ప్రేక్ష.

సమాసములు :

భానుమదుపస్థితయే : భానవః అస్య అస్తీతి = భానుమత్, భానుమతః ఉపస్థితిః = భానుమదుపస్థితిః, తస్యై = భానుమదుపస్థితయే.

త్వష్టృతర్కుచలదర్క వితర్కమ్ : త్వష్టుః తర్కుః = త్వష్టృతర్కుః, త్వష్టృతర్కౌ చలన్ = త్వష్టృతర్కు చలన్, త్వష్టృతర్కు

చలం శ్చాసౌ అర్కశ్చ = త్వష్ట్రుతర్కుచందర్కః. త్వష్ట్రుతర్కు చలదర్కస్య వితర్కః = త్వష్ట్రుతర్కుచలదర్కవితర్కః. తం = త్వష్ట్రుతర్కుచలదర్కవితర్కమ్.

**భావము :**

ఈ నలమహారాజు సూర్యోపాసనకై గ్రహించిన యర్ఘ్యజలమును తల చుట్టు ప్రకాశించు సూర్యకాంతి మధ్య బిందుక్రమముగా పడునట్లు తన చేతితో "అసావాదిత్యోబ్రహ్మ అహం బ్రహ్మాస్మి" అను మంత్రమును జపించుచు చల్లుకొనెను. అప్పుడా యుదకముయొక్క ప్రదక్షిణపు భ్రమణములు, విశ్వకర్మ సూర్యునికి సానబెట్టెడి చక్రమునందు నొరివిడి చేయుటవలన భ్రమించుచు నంతట పడుచున్న కాన్తికణములు గల్గిన యాసూర్యుడనెడి సందేహమును గల్గించినవి. తలచుట్టును ప్రకాశించెడి సూర్యప్రభలో పడునట్లు ప్రదక్షిణముగా నా నలుడు, చల్లుకొనిన నీటి బిందువుల భ్రమణమును చూచుట వలన విశ్వకర్మ సూర్యుని మరల సానబెట్టెడి చక్రమందుంచి పదనుబెట్టుచున్నదా యేమి? కావుననే యణు రూపములైన కణములు పడుచున్నవని జనమునకు భావ మేర్పడినది. లేదా సూర్యోపాసనకై యానలుడు జలమును దీసికొని తన తలచుట్టును వెదజల్లు కొనుచు తన శరీరపు కాంతిప్రవాహ మధ్యమునందున్న యానలుడు సానబెట్టెడి చక్రమున భ్రమించెడి సూర్యు డనెడి భావనను కలిగించెను. రాజు తాను గైకొనిన జలమును బైకి చల్లగా దానియందు ప్రతిఫలించిన సూర్యకాన్తియందు కల్గిన భ్రమణములు విశ్వకర్మయొక్క శాణచక్రము నందు కదలుచున్న సూర్యుడనెడి భావనను కల్గించినవని యర్థము. పైకి వెదచల్లిన యుదకములు భ్రమించుచు దిగువ పడుచున్నవి. ఆ యుదకముల యందు ప్రతిఫలించిన తేజస్సునందును భ్రమణములు గలుగుచున్నవి. కాన నావిధముగా నిట నుత్ప్రేక్ష. అర్ఘ్య ప్రదానమును సూర్యోపాసనమును జేసెనని సారాంశము. "స్ఫురితతేజసి" యని సమస్త పద్యములతో గూడిన పాఠమునందు నది నలునికి విశేషణముగా నుండును. ప్రకాశించెడి తేజస్సుగల్గిన రాజునందు నని యర్థము.

గమనిక: ఈ శ్లోకమును ప్రకాశవ్యాఖ్యాకారుడగు నారాయణభట్టు పరిగ్రహించి నందువలన నాతని వ్యాఖ్య ననుసరించి టీక వ్రాయబడినది.

శ్లో. సమ్యగస్య జపతః శ్రుతిమన్త్రాః సన్నిధాన మభజన్త కరాబ్జే,
శుద్ధబీజ విశదస్ఫుటవర్ణాః స్ఫాటికాక్ష వలయచ్ఛలభాజః 1॥

ప. వి. సమ్యక్ - అస్య - జపతః - శ్రుతిమన్త్రాః - సన్నిధానం - అభజన్త - కరాబ్జే - శుద్ధబీజవిశదస్ఫుటవర్ణాః - స్ఫాటికాక్షవలయచ్ఛలభాజః.

అర్థము: శుద్ధబీజవిశదస్ఫుటవర్ణాః, శుద్ధ = ఆగమములయందు చెప్పబడినట్లు ఉచ్చరించుటవలన దోషములు లేని, బీజ = వహ్నివరుణులు మొదలగు దేవతలకు సంబంధించిన మూలమన్త్రములు గల విశద = నిర్మలము లైన, స్ఫుట = స్పష్టములైన, వర్ణాః = అక్షరములుగల, శ్రుతి మన్త్రాః = గాయత్రి మున్నగు వైదిక మన్త్రములు, శుద్ధబీజ = దోషములేని బీజములు గల్గినదియు, వనగా పూసలుగలదియు, స్ఫుటవర్ణ = ఉజ్జ్వలమగు కాంతి విశేషము గలదియునగు, స్ఫాటికాక్ష వలయచ్ఛలభాజః, స్ఫాటిక = స్ఫటికమయమైన, అక్షవలయ = జపమాలికయొక్క ఛల = నెపమును, భాజః = పొందినవియునై, సమ్యక్ = చక్కగా జపతః = జపము చేయుచున్న, అస్య = ఈ నలునియొక్క, కరాబ్జే, కర = హస్తమనెడి, అబ్జే = పద్మమునందు, సన్నిధానం = సాన్నిధ్యమును, అభజన్త (ఇవ) = పొందినవో యనున ట్లుండినవి.

సమాసములు:

శ్రుతిమన్త్రాః: శ్రుతేః మన్త్రాః = శ్రుతమన్త్రాః, కరాబ్జే - కర ఏవ అబ్జం = కరాబ్జం, తస్మిన్ = కరాబ్జే.

శుద్ధ బీజ విశదస్ఫుట వర్ణాః: శుద్ధాని బీజాని యేషు తే = శుద్ధబీజాః, విశదాః స్ఫుటాః వర్ణాః యేషుతే = విశదస్ఫుట వర్ణాః, శుద్ధబీజాశ్చ తే విశదస్ఫుట వర్ణాశ్చ = శుద్ధబీజవిశదస్ఫుట వర్ణాః;

స్ఫాటికాక్ష వలయచ్ఛలభాజః: స్ఫటికస్య వికారః = స్ఫాటికం, అక్షాణాం వలయం = అక్షవలయం, స్ఫాటికం చ తత్ అక్షవలయం

చ = స్ఫాటికాక్షవలయం, స్ఫాటికాక్షవలయస్య ఛలః = స్ఫాటికాక్ష వలయచ్ఛలః, స్ఫాటికాక్ష వలయచ్ఛలం భజన్తీతి = స్ఫాటితక్షవలయ చ్ఛచభాజః.

భావము :

ఆగమముల యందు చెప్పిన ప్రకార ముచ్చరించుట వలన నిర్దోషములైన వహ్నివరుణాది దేవతాకములగు మూలమన్త్రములు గల్గి, విశదములును స్పష్టములును నగు నక్షరములను గల్గిన వేదోక్తములగు గాయత్ర్యాది మన్త్రములు, శుద్ధములగు బీజములను గల్గినవై విశదములును నుజ్జ్వలములు నగు కాంతిగల్గిన స్ఫటిక జపమాలయొక్క నెపమును పొందినవై చక్కగా జపము చేయుచున్న నలుని పాణిపద్మమును బొందినవని భావము.

శ్లో. పాణిపర్వణి యవః పునరాఖ్య
ద్దేవ తర్పణ యవార్పణ మస్య।
న్యుప్యమాన జలయోగితిలౌఘైః
స ద్విరుక్త కర కాలతిలోఽభూత్॥ 19

వ. వి. పాణిపర్వణి - యవః - పునః - ఆఖ్యత్ - దేవతర్పణ యవార్పణం - అస్య - న్యుప్యమానజలయోగితిలౌఘైః - సః - ద్విరుక్తకరకాల తిలః - అభూత్.

అర్థము: అస్య = ఈ నలునియొక్క, పాణిపర్వణి, పాణి = హస్తముయొక్క, పర్వణి = కణుపునందు, యవః = యవధాన్యపుటాకారముగల రేఖ, దేవతర్పణ యవార్పణం, దేవ = దేవతలకు సంబంధించిన, తర్పణ = తర్పణక్రియయందు, యవార్పణం = యవధాన్యము నర్పించుటను, పునరాఖ్యత్ = పునరుక్తము గావించినది. అనగా మాటి మాటి కర్పించి నదని యర్థము. అనగా హస్తమునందలి యవరేఖచేతనే యవధాన్య మర్పింపబడగా, మరల యవధాన్య మర్పించుటవలన పునరుక్తి యేర్పడిన దని యర్థము. తథా = అట్లే, సః = ఆనలుడు, న్యుప్యమానజలయోగి తిలౌఘైః, న్యుప్యమాన = పితృదేవతల కొసంగబడిన, జల = ఉదక ముతో, యోగి = కలసిన; తిల = నువ్వులయొక్క, ఓఘైః = సమూహ

ములతో, ద్విరుక్తకరకాల తిలః, ద్విరుక్త = పునరుక్తమైన, యనగా, రెట్టింపు గావింపబడిన, కర = చేతియందలి, కాలతిలః = నల్లనినువ్వువంటి రేఖగలదిగా, అభూదివ = ఆయెనో యనునట్లుండెను. నలుడు దేవతలకును పితరులకును తర్పణము గావించెనని యర్థము. భాగ్యవంతుల హస్తమునందు యవాకారపు రేఖలును తిలాకారపు రేఖలునుండునని సాముద్రికశాస్త్రము చెప్పుచున్నది.

**సమాసములు :**

పాణిపర్వణి : పాణేః పర్వ = పాణిపర్వ, తస్మిన్ = పాణిపర్వణి।

దేవతర్పణ యవార్పణం : దేవేభ్యః తర్పణం = దేవతర్పణం, దేవతర్పణస్య యవాః = దేవతర్పణయవాః, దేవతర్పణయవానాంఅర్పణం = దేవతర్పణయవార్పణం, తత్ = దేవతర్పణ యవార్పణం.

న్యుప్యమాన జలయోగి తిలౌఘైః: న్యుప్యమానాని చ తాని జలాని చ = న్యుప్యమాన జలాని, న్యుప్యమానజలైః యుజ్యన్త ఇతి = న్యుప్యమాన జలయోగినః, తిలానాం ఓఘాః = తిలౌఘాః, న్యుప్యమాన జలయోగినశ్చ తే తిలౌఘాశ్చ = న్యుప్యమాన జలయోగితిలౌఘాః, తైః = న్యుప్యమాన జలయోగితిలౌఘైః.

ద్విరుక్తకరకాలతిలః: కాలశ్చాసౌ తిలశ్చ = కాలతిలః, కరేకాలతిలః = కరకాలతిలః, ద్విరుక్తః కరకాల తిలః యస్య సః = ద్విరుక్తకరకాలతిలః.

**భావము :**

ఈ నలుని హస్తముయొక్క కణుపునందున్న యవరేఖ దేవతలకు చేసెడి యవతర్పణమును పునరుక్తము గావించినది. చేతియందలి యవరేఖచే యవతర్పణము చేసెను. పిదప యవధాన్యముచేతను యవతర్పణము గావించెను. కాన రెండువిధములుగా యవతర్పణము గావించుటవలన పునరుక్తియైనది. అట్లే యానలుడు పితరుల కొసంగెడు తిలతర్పణముచే హస్తమునందలి తిలరేఖచే పునరుక్తి యేర్పడినది. అనగా నతడు స్వయముగా జేసిన తిలల తర్పణముతో హస్తమునందలి తిలరేఖకు పునరుక్తి యేర్పడినదని భావము. హస్తమందు యవరేఖయు తిలరేఖయు భాగ్య సూచకములని సాముద్రికశాస్త్రవేత్తలు చెప్పుదురు.

శ్లో. పూతపాణి చరణః శుచినోచ్చై రధ్వనాఽనితర పాదహతేన।
బ్రహ్మచారి పరిచారి సురార్చావేశ్మ రాజఋషి రేష వివేశ॥20

ప. వి. పూతపాణి చరణః - శుచినా - ఉచ్చైః - అధ్వనా - అనితరపాదహతేన - బ్రహ్మచారి పరిచారి సురార్చావేశ్మ - రాజఋషిః - ఏషః వివేశ.

అర్థము: ఏషః = ఈ, రాజఋషిః = ఋషితుల్యుడగు రాజు, పూతపాణి చరణః, పూత = కడుగుటచే పరిశుద్ధమైన, పాణిచరణః = హస్తములు పాదములు గలిగిన వాడగుచు, అనితరపాదహతేన = బ్రహ్మచారికంటె భిన్నులగువారి పాదములతో త్రొక్కబడని, కావుననే, శుచినా = శుద్ధమైన, అధ్వనా = మార్గముతో ననగా సాధనముతో, బ్రహ్మచారి పరిచారి సురార్చావేశ్మ; బ్రహ్మచారి = బ్రహ్మచారిని, పరిచారి = పరిచారకుడుగా గలిగిన సురార్చావేశ్మ = దేవతార్చన గృహమును, వివేశ = ప్రవేశించెను.

**సమాసములు :**

పూతపాణిచరణః : పాణీ చ చరణౌ చ = పాణిచరణం, పూత పాణిచరణం యస్య సః = పూతపాణిచరణః.

అనితరపాదహతేన : ఇతరేషాం పాదాః = ఇతరపాదాః, ఇతరపాదైః హతః = ఇతర పాదహతః, ఇతరపాదహతో న భవతీతి = అనితర పాదహతః, తేన = అనితర పాదహతేన.

బ్రహ్మచారి పరిచారి సురార్చావేశ్మ : బ్రహ్మ చరతీతి = బ్రహ్మచారీ. బ్రహ్మచార్యేవ పరిచారీ యస్మిన్ తత్ = బ్రహ్మచారి పరిచారి. సురేభ్యః అర్చా = సురార్చా, సురార్చాయాః వేశ్మ = సురార్చావేశ్మ, బ్రహ్మచారి పరిచారి చ తత్ సురార్చావేశ్మ చ = బ్రహ్మచారిపరిచారి సురార్చావేశ్మ, తత్ = బ్రహ్మచారి పరిచారి సురార్చావేశ్మ.

రాజఋషిః : రాజా చాసౌ ఋషిశ్చ = రాజఋషిః.

**భావము ;**

రాజర్షియైన నలుడు కడుగుకొనుటచే పవిత్రములైన కాలుసేతులు గలవాడై బ్రహ్మచారులకంటె నితరులు నడువని పరిశుద్ధమైన మార్గముతో బ్రహ్మ

చర్మము నవలంబించిన వారినే పరిచారకులుగా గలిగిన యున్నతమైన దేవపూజా మందిరమును ప్రవేశించెను.

శ్లో. క్వాఽపి యన్నభసి ధూపజధూమై
ర్మేచకాగురుభవై ర్భ్రమరాణాం,
ధూయతే స్మ సుమనస్సు మన
స్రగ్దామధామ పటలే పటలేన॥ 21

ప. వి. క్వ - అపి - యన్నభసి - ధూపజధూమైః - మేచకాగురుభవైః - భ్రమరాణాం - ధూయతే - స్మ - సుమనస్సుమన స్రగ్దామధామపటలే - పటలేన.

అర్థము: యన్నభసి, యత్ = ఏ దేవపూజామందిరముయొక్క, నభసి = మధ్యనున్న శూన్య స్థలమునందు, క్వాఽపి = ఒకచోట, సుమనస్సుమనస్రగ్దామధామ పటలే, సుమనః = మాలతు లనెడి, సుమనః = పుష్పముల యొక్క, స్రగ్దామ = మాలికా సమూహములచే నిర్మింపబడిన, ధామ = గృహాకారపు రచనావిశేషముయొక్క, పటలే = ప్రాంతమునందు, మేచకాగురుభవైః, మేచకాగురు = కాలాగురునుండి, భవైః = ఉత్పన్నములైన, ధూపజధూమైః, ధూపజ = ధూపమునుండి యేర్పడిన, ధూమైః = పొగలచేత, భ్రమరాణాం = తుమ్మెదలయొక్క, పటలేన = సమూహముచే, ధూయతే స్మ = ఉండును (యేర్పడినది). అనగా పూలపందిరులపై తుమ్మెద లుండవలయును కావున ధూపము వలన కలిగిన పొగలే తుమ్మెదల సమూహములుగా నేర్పడినవని యర్థము.

సమాసములు :

యన్నభసి : యస్మిన్ నభః = యన్నభః, తస్మిన్ = యన్నభసి.

ధూపజధూమైః : ధూపాత్ జాయన్త ఇతి = ధూపజాః, ధూపజాశ్చ ధూమాశ్చ = ధూపజధూమాః, తైః = ధూపజధూమైః.

మేచకాగురుభవైః : మేచకాశ్చాసౌ అగురుశ్చ = మేచకాగురుః, మేచకాగురోః, సంభవః యేషాం తే = మేచకాగురుభవాః, తైః = మేచకాగురుభవైః.

సుమనస్సుమనస్రగ్దామధామ పటలే : సుమనసాం సుమనాంసి = సుమనస్సుమనాంసి, సుమనస్సుమనసాం స్రక్ = సుమనస్సుమనస్రక్. సుమనస్సుమనస్రజః దామాని = సుమనస్సుమనస్రగ్దామాని. సుమనస్సుమనస్రగ్దామ్నాంధామ = సుమనస్సుమనస్రగ్దామధామః సుమనస్సుమనస్రగ్దామధామ్నాం పటలం = సుమనస్సుమనస్రగ్దామధామ పటలం, తస్మిన్ = సుమనస్సుమనస్రగ్దామధామ పటలే.

**భావము :**

ఆ దేవ పూజమందిరములోని మధ్య దేశమందలి శూన్యభాగమున నొక శోట జాతిపూలతో నిర్మితమగు గృహమువంటి కట్టడము గలదు. దాని సమీప ప్రదేశమున దేవుని కొనంగెడి కృష్ణాగురు ధూపము వలని పొగలు తుమ్మెదల పిండుగా నేర్పడినది. పూలపైన తుమ్మెదలుండుట సహజము. ఇట ధూపము వలని పొగయే యాతుమ్మెదల పిండుగా నేర్పడినదని భావము.

శ్లో. సాఙ్కురేవ రుచిపీతతమా యైర్యైః
పురాస్తి రజనీ రజనీవ।
తే ధృతాని తరితుం త్రిదశేభ్యః
యత్ర హోమలతికా ఇవ దీపాః॥ 22

ప. వి. సాఙ్కురా - ఇవ - రుచిపీతతమా - యైః - యైః - పురా - అస్తి - రజనీ - రజనీ - ఇవ - తే - ధృతాని - తరితుం - త్రిదశేభ్యః - యత్ర- హోమలతికాః - ఇవ - దీపాః.

అర్థము: రజనీ = రాత్రి, యైః = ఏ దీపములచే, రుచిపీతతమా, రుచి = కాంతులచే, పీత = పానము చేయబడిన, అనగా నాశము చేయబడిన, తమా = చీకటి గల్గినదై, సాఙ్కురా, ఇవ = తేజస్సుయొక్క అఙ్కురముతో గూడినదో యనునట్లు, పురా = పూర్వము, అస్తి = ఉండెనో, రజనీ = రాత్రియే, యైశ్చ = యేదీపములతో, రుచిభిః = కాంతులచే, పీతతమా = మిక్కిలి పసుపువన్నె గల్గినదై, సాఙ్కురా = దీపములనెడి యఙ్కురము లతో కూడినదై, రజనీవ = పసుపువలె, పురా = పూర్వము, అస్తి =

ఉండెనో, హేమలతికా ఇవ = బంగారుతీగవలె నున్న, తే = పూర్వము చెప్పబడిన, దీపాః = వెలుగువత్తులు, యత్ర = ఏ దేవపూజాగృహ మందు, త్రిదశేభ్యః = దేవతలకు, వితరితుం = ఇచ్చుటకు, భృతాః = పరిచారకులచే స్థాపింపబడినవి.

సమాసములు :

సాఙ్కురా : అఙ్కురైః సహ వర్తత ఇతి = సాఙ్కురా.

రుచిపీతతమా : రుచ్యా పీతం = రుచిపీతం, రుచిపీతం తమః యస్యాః స్సా = రుచిపీత తమా.

హేమలతికాః : హేమమయ్యః లతికాః = హేమలతికాః.

భావము:

రాత్రి యేదీపములచే నాశము గావింపబడిన చీకటిని గలిగియుండినదై తేజస్సుయొక్క మొలకలతో గూడినదిగా తొలుత నుండినదో ఆ రాత్రియే దీపములకాంతులచే మిక్కిలి పసుపువన్నెగలదై దీపాఙ్కురములతో గూడినదై పసుపువలె పూర్వముండినదో తరువాత బంగరుతీగలవలె నున్న యాదీపపు వత్తులు ఆదేవ పూజామందిరమందు దేవతల కర్పించుటకై పరిచారకులచే స్థాపింపబడినవి. దీపములు రాత్రిప్రారంభమునం దుంచబడగా కేవలము తేజస్సు యొక్క మొలకలుగను, తర్వాత కొంతకాలమునకు పసుపువన్నెను బొంది పసుపువలెను, తర్వాత నింకను ప్రొద్దు గడవగా బంగరు తీగలు వలెను ప్రకాశించుచుండినవి. అట్టిదీపములను పరిచారకులు దేవపూజామందిరమునందు స్థాపించిరని యాశయము.

శ్లో. యత్ర మౌక్తికమణే ర్విరహేణ
ప్రీతికామధృతవహ్నిపదేన ।
కుఙ్కుమేన పరిపూరితమన్తః
శుక్తయః శుశుభిరేఽనుభవన్త్యః ॥ 23

ప.వి. యత్ర - మౌక్తికమణేః - విరహేణ - ప్రీతికామ ధృతవహ్నిపదేన - కుఙ్కుమేన - పరిపూరితం - అన్తః - శుక్రయః - శుశుభిరే - అనుభవన్త్యః.

అర్థము: యత్ర = ఏదేవమందిరమునందు, మౌక్తికమణేః = ముత్తెముయొక్క, విరహేణ = విరహముచే, ప్రీతికామధృత వహ్నిపదేన; ప్రీతి = ప్రీతిచే,

కామ = అధికముగా, ధృత = కల్పింపబడిన, వహ్ని = అగ్నియొక్క, పదేన = దహింపజేయుట యను నధికారము గల్గిన, లేదా చిహ్నము గల్గిన, కుఙ్కుమేన = కుంకుమపూవుచే, పరిపూరితం = నింపబడిన, అన్తః = మధ్యభాగమును, అనుభవన్త్య = వహించెడి, శుక్తయః = ముత్తెపు చిప్పలు, శుశుభిరే = శోభించినవి. వియోగినులగు స్త్రీలు విరహాగ్నిచే దహింపబడిన హృదయము ననుభవింతురు. కుంకుమపూలతో గూడిన ముత్తెపుచిప్పలు వియోగినులుగా వర్ణింపబడుచున్నవి. లేదా, మౌక్తిక మణేః = ముత్తెపుమణియొక్క, విరహేణ = లేమిచే, ఉపలక్షితాః = సూచితములగు ముత్తెపుచిప్పలు (కుంకుమము కామోద్దీపమునకు కారణ మగుటచే నే ప్రీతిగలదో అట్టి), ప్రీతికామ ధృతవహ్నిపదేన; ప్రీతి = ప్రీతితో కూడిన, కామ = మన్మథునిచే, ధృత = ఒసంగబడిన, వహ్ని పదేన = దాహకత్వాదిరూపమగు నగ్నిచిహ్నమును గలిగిన, కుఙ్కుమేన = కుఙ్కుమపూవుతో, పరిపూరితం = నింపబడిన, అన్తః = లోపలి భాగమును, అనుభవన్త్యః = వహించెడి, శుక్తయః = ముత్తెపుచిప్పలు, శుశుభిరే = శోభించినవి. ప్రీతిగలవాడు కొంచెము స్థానము నొసంగును. ముత్తెపుచిప్పలు పరిశుద్ధమైన కుంకుమపూవుతో నుపలక్షితములై, మౌక్తికమణి విరహముచే నిండిన మధ్యభాగమును వహించుచున్నవో యనునట్లు శోభించినవి. "ప్రీతికామధృత వహ్నిపదేన" యను పాఠమున తనకుద్దీపకమగుటవలన ప్రీతిచెందిన కామునిచే చేతిలో పొందబడిన యగ్నియొక్క చిహ్నమగు దాహకత్వము గల్గిన యని కుంకుమమునకు విశేషణముగా నర్థము చెప్పవలయును. ముక్తాఫలము పుట్టుటకు కారణము లైన ముత్తెపుచిప్పలు పుత్రులు లేనిచో తల్లులెట్లు హృదయమున దాహమునొందుదురో అట్లే కుంకుమరూపమైన యంతర్దాహమును వహించిశోభించినవనికాని యర్థము.

**సమాసములు :**

మౌక్తికమణేః : మౌక్తికమితి మణిః = మౌక్తికమణిః, తస్య = మౌక్తిక మణేః.

ప్రీతికామధృతవహ్నిపదేన : కామం ధృతం=కామధృతం, ప్రీత్యా కామధృతం=ప్రీతికామధృతం,వహ్నేః పదం=వహ్నిపదం, ప్రీతికామ ధృతం వహ్నిపదం యేన తత్=ప్రీతికామధృతవహ్నిపదం, తేన= ప్రీతికామధృతవహ్నిపదేన.

భావము :

దేవపూజాగృహమందు, మిక్కిలి ప్రియుడైన ముత్తెమనెడి పుత్రుడు లేనందువలన, అనగా పుత్రవిరహముచే ప్రేమతో చక్కగా (లేదా మన్మథుని ద్వారా, ఈయబడిన యగ్నివంటి కుంకుమతో నిండిన హృదయము - మధ్య భాగము గల్గి) ముత్తెపుచిప్పలు శోభించుచుండినవి. లేదా మౌక్తికమణియను ప్రియమైన పుత్రుని వియోగముచే గూడిన ముత్తెపుచిప్పలు వహ్నిరూపమైన కుంకుమపూవుతో లోన నలదబడినవై వియోగదుఃఖాగ్నిని ప్రకటించుచుండినవి. తల్లులు మిక్కిలి ప్రియమైన పుత్రునియొక్క విరహముచే నాపుత్రునియందలి ప్రేమవలన నాతని వియోగ వహ్నితో హృదయమున మండుచు, నెట్లు బాధ నొందుదురో అట్లే తనయం దుద్భవించిన పుత్రునివంటి ముత్తెము లేనందువలన నిప్పువంటి కుంకుమతో నిండిన మధ్యభాగము గల్గిన ముత్తెపుచిప్పలు లోన దాహమును వహించినవై శోభించుచుండినవి. పూజాగృహమునం దలంకారముగా ముత్తెపుచిప్పల కుంకుమము నలదు నాచారము కొన్నిదేశముల యం దున్నది.

గమనిక : ఈ శ్లోకమును ప్రకాశకారుడు గ్రహించుటవలన నాతని వాఖ్య ననుసరించి యిట టీక వ్రాయబడినది.

శ్లో. అఙ్కచుమ్బిఘనచన్దనపఙ్కం యత్ర గారుడశిలాజమమత్రం।
ప్రాప కేలికవలీభవదిన్దోః సింహికాసుతముఖస్య సుఖాని॥ 23

ప. వి. అఙ్కచుమ్బి ఘనచన్దనపఙ్కం - యత్ర - గారుడశిలాజం - అమత్రం - ప్రాప - కేలికవలీభవదిన్దోః - సింహికాసుతముఖస్య - సుఖాని.

అర్థము: యత్ర=ఏదేవ పూజాగృహమందు, గారుడశిలాజం=మరకతమణితో నిర్మితమైన, అమత్రం=పాత్రము, అఙ్కచుమ్బిఘనచన్దనపఙ్కం, అఙ్క=ఒడిని - దేవమందిర మధ్యను, చుమ్బి=స్పృశించు, ఘన=

దట్టమైన, చన్దనపఙ్కం = చన్దనలేపమును గల్గినదై, కేలికవలీభవదిందోః, కేలి = ఆటచే, కవలీభవత్ = కబలితమగుచున్నయనగా మ్రింగబడుచున్న ఇందోః = చంద్రుడు గలిగిన, సింహికాసుతముఖస్య, సింహికాసుత = రాహువుయొక్క, ముఖస్య = నోటియొక్క, సుఖాని = ఆనందములను, ప్రావ = పొందెను. అనగా రాహువుముఖముతో పోలికను వహించెనని యర్థము. చంద్రుడును చన్దనలేపమును తెల్లదనమును చల్లదనమును గలిగియుండుటవలనను రాహువును గారుడమణిపాత్రమును గుండ్రము గను నలుపుగను నుండుటవలనను వీనికి సామ్యము ఈదేవగృహము నందు చన్దనముతో నిండిన మరకతమణిమయపాత్రములు గలవని యర్థము.

**సమాసములు :**

అఙ్కచుమ్బి : అఙ్కం చుమ్బతీతి = అఙ్కచుమ్బి.

ఘనచన్దనపఙ్కం : చన్దనస్య పఙ్కః = చందనపఙ్కః, ఘనః చన్దన పఙ్కః యస్మిన్ తత్ = ఘనచన్దనపఙ్కం.

గారుడశిలాజమ్ : గరుడస్య ఇయం = గారుడీ, గారుడీ చ సా శిలా చ = గారుడశిలా. గారుడ శిలాయాః జాయత ఇతి = గారుడశిలాజం.

కేలికవలీభవదిన్దోః : అకవలిః కవలి స్సమ్పద్యమానఃభవన్ = కవలీ భవన్, కేలేః కవలీభవన్ = కేలికవలీభవన్, కేలికవలీభవన్ ఇన్దుః యస్య తత్ = కేలికవలీభవదిన్దుః, తస్య = కేలికవలీభవదిన్దోః.

సింహికాసుతముఖస్య ; సింహికాయాః సుతః = సింహికాసుతః, సింహికాసుతస్య ముఖం = సింహికాసుతముఖం. తస్య = సింహికాసుత ముఖస్య.

**భావము :**

ఆ దేవపూజామందిరమందు నొక గిన్నె దట్టమైన చన్దనలేపముతో గూడినదై మధ్యభాగమునం దుండినది. అది లీలతో చన్ద్రుని మ్రింగెడి రాహువు ముఖముయొక్క సామ్యమును బొందినది. చన్దనము తెల్లగ నుండుటవలన చన్ద్రునివలెను, మరకతమణిపాత్రము నల్లగ నుండుటవలన రాహువువలెను నుండినదని యాశయము.

శ్లో. గర్భ మైణమదకర్దమసాన్ద్రం
భాజనాని రజతస్య భజన్తి।
యత్ర సామ్య మగమ న్నమృతాంశో
రఙ్కరఙ్క కలుషీకృత కుక్షేః॥ 24

ప. వి. గర్భం - ఐణమదకర్దమ సాన్ద్రం - భాజనాని - రజతస్య - భజన్తి - యత్ర - సామ్యం - అగమత్ - అమృతాంశోః - అఙ్కరఙ్క కలుషీకృతకుక్షేః.

అర్థము: యత్ర = ఏ దేవతా పూజాగృహమందు, రజతస్య = వెండియొక్క, భాజనాని = పాత్రములు, ఐణమద కర్దమసాన్ద్రం, ఐణమద = కస్తూరి యొక్క, కర్దమ = లేపముతో, సాన్ద్రం = నిండిన, గర్భం = మధ్య భాగమును, భజన్తి = పొందుచున్న, అఙ్కరఙ్కకలుషీకృతకుక్షేః, అఙ్క = వడియందలి, రఙ్క = జింకచే, కలుషీకృత = మలినము గావించబడిన, కుక్షేః = ఉదరము కలిగిన. అమృతాంశోః = చంద్రుని యొక్క, సామ్యం = పోలికను, అగమన్ = పొందినవి, వెండిగిన్నెలు తెల్లగను గుండ్రముగ నుండుటవలన చంద్రుని బోలుచున్నవి. కస్తూరి లేపము నల్లగా నుండుటవలన నొడియందలి జింకను బోలుచున్నవి. దేవ పూజామందిరమునందు, వెండిపాత్రలు నూరిన చందనముతో గూడి యున్నవని యర్థము.

**సమాసములు :**

ఐణమదకర్దమ సాన్ద్రం : ఏణస్య అయం = ఐణః, ఐణశ్చాసౌ మదశ్చ = ఐణమదః ఐణమదస్య కర్దమః = ఐణమద కర్దమః, ఐణ మద కర్దమేన సాన్ద్రః = ఐణమదకర్దమ సాన్ద్రః, తం = ఐణమదకర్దమ సాన్ద్రమ్.

అఙ్కరఙ్క కలుషీకృతకుక్షేః : అఙ్కే రఙ్కః = అఙ్కరఙ్కః, అకలుషం కలుషం సమ్పద్యమానం కృతం = కలుషీకృతం, అఙ్కరఙ్కనా కలుషీకృతం = అఙ్కరఙ్కకలుషీకృతం, అఙ్కరఙ్క కలుషీకృతం కుక్షి యస్య సః = అఙ్కరఙ్కకలుషీకృత కుక్షిః, తస్య = అఙ్కరఙ్కకలుషీకృత కుక్షేః.

**భావము :**

ఆ దేవపూజాగృహమందు వెండిగిన్నెలు కస్తూరీలేపములతో గూడినవై యొడియందు జింకచే మాలిన్యము బొందిన యుదరము గలిగిన చంద్రుని పోలికను వహించినవి. వెండిగిన్నెలు తెల్లగా గంద్రముగా నుండుటవలన చంద్రునివలె, నందలి కస్తూరీలేపము నల్లగా నుండుటవలన నొడియందలి జింకవలె నుండిసవని యర్థము.

శ్లో. **ఉజ్జిహాన సుకృతాఙ్కురశఙ్కా**
**యత్రధర్మగహనే కిల తేనే ।**
**భూరిశర్కర కరమ్భవలీనా**
**మాలిభిః సుగతసౌధసఖానామ్ ॥** 25

ప. వి. ఉజ్జిహాన సుకృతాఙ్కుర శఙ్కా - యత్ర - ధర్మగహనే - కిల - తేనే - భూరిశర్కర కరమ్భవలీనాం - ఆలిభిః - సుగతసౌధసఖానామ్.

అర్థము: ధర్మగహనే, ధర్మ = పుణ్యముచే, గహనే = నిండినట్టి, యనగా పెక్కు విధములగు ధర్మముల యనుష్ఠానములతో నిండిన, వక్షాన్తరమున ధర్మగహనే = ధర్మారణ్యమైన యేదేవ పూజామందిరమునందు, సుగతసౌధసఖానాం, సుగత = బుద్ధునియొక్క, సౌధ = భవనమునకు, ననగా తెల్లని చైత్యములకు, సఖానాం = సమానములైన, భూరిశర్కర కరమ్భబలానాం, భూరి = అధికములైన, శర్కర = పంచదారగలిగిన, కరమ్భ = పెరుగుతో కలిసిన పేలాలనెడి, బలీనాం = నైవేద్యముల యొక్క, ఆలిభిః = వరుసలచే, ఉజ్జిహాన సుకృతాఙ్కురశఙ్కా, ఉజ్జిహాన = పైకి వచ్చుచున్న, సుకృతాఙ్కుర = పుణ్యపు మొలకలయందు, శఙ్కా = సందేహము, తేనే = విస్తరింప జేయబడినది. కిల = నిశ్చయము.

**సమాసములు :**

ఉజ్జిహాన సుకృతాఙ్కురశఙ్కా : సుకృతస్య అఙ్కురాః = సుకృతాఙ్కురాః, ఉజ్జిహానాశ్చ తే సుకృతాఙ్కురాశ్చ = ఉజ్జిహాన సుకృతాఙ్కురాః, ఉజ్జిహాన సుకృతాఙ్కురాణాం, శఙ్కా = ఉజ్జిహాన సుకృతాఙ్కురశఙ్కా.

ధర్మగహనే : ధర్మేణ గహనం = ధర్మగహనం, తస్మిన్ ధర్మగహనే, పక్షాంతరమున, ధర్మస్య గహనం = ధర్మగహనం, తస్మిన్ = ధర్మగహనే.

భూరిశర్కరకరమ్భబలీనాం : భూరయః శర్కరాః యేషు తే = భూరిశర్కరాః, భూరిశర్కరాశ్చ తే కరమ్భాశ్చ = భూరిశర్కరకరమ్భాః, భూరిశర్కరకరమ్భా ఏవ బలయః = భూరిశర్కరకరమ్భబలయః. తేషాం = భూరి శర్కరకరమ్భబలీనాం.

సుగతసౌధసఖానాం : సుగతానాం సౌధాః = సుగతసౌధాః, సుగతసౌధానాం సఖాయః = సుగతసౌధ సఖాః, తేషాం = సుగతసౌధ సఖానాం.

భావము :

పెక్కు విధములగు ధర్మముల యనుష్ఠానములతో నిండినదియు, లేదా ధర్మారణ్యమే అయిన యాదేవ పూజామందిరమునందు బౌద్ధచైత్యములకు సమానములైనట్టి మెండువంచదారతో మిశ్రితములైన పెరుగుతోగూడిన పేలపిండి బలుల వరుసలు, పైకి పెరుగుచున్న పుణ్యాఙ్కురములనెడి సంశయమును వర్ధిల్లజేసినవి. మామిడిచెట్ల యడవియందు మామిడి మొలకలు పెరుగునట్లు ధర్మారణ్యమునందు ధర్మాఙ్కురములు పెరిగినవని యర్థము. అనగా నాదేవ పూజామందిరమునందు ఖంచదారతో గూడిన పెరుగుతో గలిపిన పేలపిండి యొక్క బలులు దేవతల కొసంగబడినవని యాశయము.

శ్లో. ఖర్వ మాఖ్య దమరౌఘ నివాసం
పర్వతం క్వచన చమ్పక సమ్పత్ ।
మల్లికాకుసుమరాశి రకార్షీత్
యత్ర చ స్ఫటికసాను మనుచ్చమ్ ॥ 26

ప. వి. ఖర్వమ్ - ఆఖ్యత్ - అమరౌఘ నివాసం - పర్వతం - క్వచన - చమ్పక సమ్పత్ - మల్లికా కుసుమరాశిః - అకార్షీత్ - యత్ర - స్ఫటిక సానుం - అనుచ్చమ్.

అరము: యత్ర = ఏ దేవ పూజామందిరమునందు, క్వచన = ఒక ప్రదేశమున, చమ్పక సమ్పత్, చమ్పక = బంగారువన్నెగల చంపక పుష్పముల యొక్క, సమ్పత్ = సమృద్ధి, లేదా రాశి, అమరౌఘనివాసం, అమరౌఘ = దేవతా సమూహముయొక్క, నివాసం = ఉనికిపట్టైన, పర్వతం = సుమేరుపర్వతమును, ఖర్వం = కురుచనిదిగ, ఆఖ్యత్ = చెప్పినది, తథా = అట్లే, మల్లికాకుసుమరాశిః, మల్లికాకుసుమ = మల్లెపూల యొక్క, రాశిః = రాశి, స్ఫటికసానుం = కైలాసపర్వతమును. అనుచ్చం = ఎత్తులేనిదానినిగ, అకార్షీత్ = చేసెను

సమాసములు :

అమరౌఘనివాసం : అమరాణాం ఓఘః = అమరౌఘః. అమరౌఘస్య నివాసః = అమరౌఘనివాసః, తం = అమరౌఘనివాసం.

చమ్పకసమ్పత్ : చమ్పకానాం సమ్పత్ = చమ్పక సమ్పత్.

మల్లికాకుసుమరాశిః : మల్లికా ఇతి కుసుమాని = మల్లికాకుసుమాని. మల్లికాకుసుమానాం రాశిః = మల్లికాకుసుమరాశిః.

స్ఫటికసానుం : స్ఫటికాః సానౌ యస్య సః = స్ఫటికసానుః, తం = స్ఫటికసానుః.

అనుచ్చం : న ఉచ్చః = అనుచ్చః తం = అనుచ్చమ్.

భావము :

ఆ దేవపూజాగృహమందొకవైపు చమ్పకపుష్పముల రాశి యున్నది. అది దేవతల కునికిపట్టైన మేరుపర్వతమును కురుచపరిచినది. అనగా నది మేరుపర్వతమును మించి యెత్తుగానున్నది. చంపకపుష్పములు బంగారువంటి పసుపు వన్నెను గలిగినవి గాన మేరుపర్వతము స్వర్ణమయముగాన నాపర్వతమును నీపూలరాశి మించియున్నదని చెప్పబడినది. అట్లే యాపూజామందిరమునందు మరియొకవైపున మల్లెపూలరాశి యున్నది. అది తెల్లని కైలాస పర్వతమునకు నెత్తును తగ్గించినది. అనగా నాపర్వతమును మించి యౌన్నత్యమును గలిగియున్నదని యర్థము. ॥26॥

శ్లో. స్వాత్మనః ప్రియమపి ప్రతి గుప్తిం
కుర్వతీ కులవధూమవజజ్ఞే ।
హృద్యదైవతనివేద్యనివేశాత్
యత్ర భూమి రవకాశదరిద్రా ॥ 27

ప. వి: స్వాత్మనః - ప్రియమ్ - అపి - ప్రతి - గుప్తిం - కుర్వతీ-కులవధూం- అవజజ్ఞే - హృద్యదైవతనివేద్యనివేశాత్ - యత్ర - భూమిః - అవ కాశదరిద్రా.

అర్థము: యత్ర = ఏ దేవపూజాగృహమందు, . భూమిః = భూమి, అనగా దేవ పూజామందిరమందలి స్థలము, హృద్యదైవత నివేద్యనివేశాత్; హృద్య = మనోహరములగు, దైవత = దేవతలకు సంబంధించిన, నివేద్య = బలులను, నివేశాత్ = ఉంచుటవలన, అవకాశదరిద్రా = స్థలము లేనిదై యనగా నెవ్విధముగను దృష్టికి గోచరించని దగుచు, స్వాత్మనః = తనకు (భూమికి), ప్రియం ప్రత్యపి = భర్తయగు నలు మద్దేశించియు, గుప్తిం = తన శరీరమును మరుగుపరుచుకొనుటను, కుర్వతీ = చేయుచు, కులవధూం = మంచి వంశమున జన్మించిన వధు వును, అవజజ్ఞే = తిరస్కరించినది - అనగా మించినదని యర్థము. కుల స్త్రీ తన భర్త నుద్దేశించియు లజ్జాతిశయమువలన తన శరీరమును దాచుకొనును. అట్లే యా భూమియు కులస్త్రీకి సమానముగా నుండినదని యర్థము. పెక్కు నైవేద్యము లాపూజామందిరమునందు పరుచబడినవి, అందువలన, నేల కానరాలే దని సారాంశము.

సమాసములు :

కులవధూం : కులే వధూః = కులవధూః, తాం = కులవధూం.

హృద్యదైవత నివేద్య నివేశాత్ : దేవతానాం ఇమాని దైవతాని, నివే దయితుం అర్హాణి = నివేద్యాని, దైవతాని చ తాని నివేద్యాని = దైవత నివేద్యాని. హృద్యాని చ తాని దైవతనివేద్యాని చ = హృద్యదైవత నివేద్యాని. హృద్యదైవత నివేద్యానాం నివేశః = హృద్యదైవత నివేద్య నివేశః, తస్మాత్ = హృద్యదైవత నివేద్యనివేశాత్.

అవకాశదరిద్రా : అవకాశే దరిద్రా = అవకాశదరిద్రా.

భావము :

ఆ దేవపూజామందిరమందలి భూమిపై దేవతలకై మనోజ్ఞములగు పెక్కు నైవేద్యము లుంచబడుటవలన నందలి స్థలము ఆ నైవేద్యములకు సరిపోయి యుంచుకైనను కానరాక పోయినది. అందువలన భూమి యనెడి పడతి తనకు భర్తయగు నలు నుద్దేశించియు తన శరీరమును గప్పివుచ్చుకొని కానరాకుండ జేయుచు కులస్త్రీని సైతము తిరస్కరించినదో యను నట్లుండినది. కులస్త్రీ తన భర్త నుద్దేశించియు లజ్జావశమువలన తన శరీరమును మరుగువరుచుకొనును. అవ్విధముగనే భూమియు కులవధువునకు సాటిగా నుండినది. అనగా నా పూజా మందిరమంతయు దేవతానైవేద్యములతో నిండిపోయినదని యాశయము. ॥27॥

శ్లో. యత్ర కాన్తకరపీడిత నీలగ్రావరశ్మిచికురాసు విరేజుః ।
గాత్రమూర్ధ విధుతే రనుబిమ్బాత్ కుట్టిమక్షితిషు కుట్టమితాని॥28

ప. వి. యత్ర - కాన్తకరపీడితనీలగ్రావరశ్మిచికురాసు - విరేజుః - గాత్రమూర్ధవిధుతేః - అనుబిమ్బాత్ - కుట్టిమక్షితిషు - కుట్టమితాని.

అర్థము: యత్ర = ఏ దేవపూజాగృహమందు, కాన్తకరపీడితనీలగ్రావరశ్మి చికురాసు; కాన్త = ప్రియునియొక్కయు, చన్ద్రకాన్తమణియొక్కయు. కర = హస్తముచేతను, కిరణముచేతను, పీడిత = గట్టిగా లాగి నలువుట వలనను, స్పర్శముచే వికారము బొందింపబడినవియును ననగా మరియొక వర్ణమును బొందింప బడినవియనునగు, నీలగ్రావ = ఇంద్ర నీలమణులయొక్క, రశ్మి = కిరణములనెడి, చికురాసు = కురులు గల్గిన, కుట్టిమక్షితిషు = మణి బద్ధభూములయందు, గాత్రమూర్ధవిధుతేః, గాత్ర = గాయకుని యొక్క, మూర్ధ = తలయొక్క, విధుతేః = విదిలింపుయొక్క, అనుబింబాత్ = ప్రతిబింబమువలన, కుట్టమితాని = తలను కదిలించుట మున్నగు శృఙ్గార చేష్టలు, విరేజిరే = ప్రకాశించినవి. "సమ్మర్దేఽపి సుఖాధిక్యం రతా కుట్టమితం మతం" అని చెప్పిన చొప్పున రతియందు జరుగు స్తనాద్యవయవసమ్మర్దము మున్నగు దానివలన కలిగెడి సుఖాతిశయమే కుట్టమితమని చెప్పబడును. భరతమునియు "కేశస్తనాధరాది గ్రహణేఽపి హర్షసంభ్రమోత్పన్నం కమ్పనం కుట్టమితం ఇతి విజ్ఞేయం

విశేషం సుఖం విదుః." అని, కురులను, చనుగవను, అధరము మున్నగు వానిని బట్టినను దానివలన కల్గు హర్షసంభ్రమముంచే నుద్భవిల్లు విశేషసుఖ రూపమైన శిరఃకంపనము కుట్టమితమని చెప్పెను. అనగా పూజాగృహ మందలి నేలయందు మణులు పొదగబడి నవనియు నందు గాయకు లున్నారనియు నర్థము.

సమాసములు :

కాన్తకరపీడితనీలగ్రావరశ్మిచికురాసు : కాన్తస్య కరః = కాన్తకరః, కాన్తకరేణ పీడితాః = కాన్తకరపీడితాః, నీలాశ్చ తే గ్రావాణశ్చ = నీలగ్రావాణః, కాన్తకరపీడితాశ్చ తే నీలగ్రావాణశ్చ= కాన్తకరపీడిత నీలగ్రావాణః, కాన్తకరపీడితనీలగ్రావ్ణాం రశ్మయః = కాన్తకరపీడితనీలగ్రావరశ్మయః, కాన్తకరపీడిత నీలగ్రావరశ్మయ ఏవ చికురాః యాసాం తాః = కాన్తకరపీడిత నీలగ్రావరశ్మి చికురాః, తాసు = కాన్తకరపీడిత నీలగ్రావరశ్మి చికురాసు.

గాత్సృమూర్ధ విధుతేః : గాతుః మూర్ధా = గాతృమూర్ధా, గాతృ మూర్ధ్న విధుతిః = గాతృమూర్ధ విధుతిః, తస్యాః = గాతృమూర్ధ విధుతేః.

కుట్టిమక్షితిషు : కుట్టిమాశ్చ తాః క్షితయశ్చ = కుట్టిమక్షితయః, తాసు = కుట్టిమక్షితిషు.

భావము;

ఆ దేవ పూజామందిరము నందు ప్రియుని యొక్కయు (చన్ద్రకాంత మణి యొక్కయు) హస్తముచేతను, (కిరణముచేతను) గట్టిగా లాగుటచే పీడింపబడిన వియు, స్పర్శచే వికారమును (అనగా మరియొక వన్నెను) బొందింపబడినవియును నగు ఇన్ద్రనీలమణులయొక్క కిరణములనెడి కురులుగల మణినిబద్ధ భూముల యందు గాయకుడు పాడుచుండుటచేత నేర్పడు శిరఃకంపములు ప్రతిబింబించుట వలన నవి భూదేవియొక్క కుట్టమితము లనబడు శృఙ్గార చేష్టలుగా శోభించినవి. అనగా గాయకులు గానముచేయుచు తలల నాడించుచుండిరి. అపుడు వారి ప్రతిబింబములు మణిభూములపై బడి, ప్రియుడు దన్తక్షతనఖక్షతములను గాని

చుమ్బనమునుకాని చేయుట కుపక్రమించునపుడు ప్రేయసి తలను విదిలించి యెట్లు వలదని వారించుచున్నదో అట్లే చన్ద్రకాన్తాది మణులతో గప్పబడిన భూమి యనెడి ప్రియురాలు ఇన్ద్రనీలమణుల కిరణములనెడి కురులతో తలను విదిలించుచు వారించు చుండినది. దేవపూజా గృహమందు గాయకులు తలల నూపుచు గానము చేయుచుండిరి. అచటినేల మణులతో బొదుగబడి యుండినదని భావము.॥28॥

శ్లో. నైకవర్ణమణిభూషణపూర్ణే
స క్షితీన్దు రనవద్యనివేద్యే
అధ్యతిష్ఠ దమలం మణిపీఠం
తత్ర చిత్రసిచయోచ్చయచారౌ॥ 29

ప. వి. నైకవర్ణమణిభూషణపూర్ణే - సః - క్షితీన్దుః - అనవద్యనివేద్యే - అధ్యతిష్ఠత్ - అమలం - మణిపీఠం - తత్ర - చిత్రసిచయోచ్చయ చారౌ.

అర్థము: క్షితీన్దుః = భూలోకచన్ద్రుడగు, సః = ఆ నలుడు, నైకవర్ణమణి భూషణపూర్ణే, నైకవర్ణ = పెక్కువర్ణములు గల, మణిభూషణ = రత్న భూషణములతో, పూర్ణే = నిండిన, అనవద్యనివేద్యే, అనవద్య = నిర్దోషములైన, నివేద్యే = నైవేద్యముగల్గిన, తథా = అట్లే, చిత్రసిచయోచ్చయ చారౌ, చిత్ర = నానావిధములైన, సిచయ = వస్త్రముల యొక్క, ఉచ్చయ = సమూహముచే, చారౌ = మనోహరమగు, తత్ర = ఆ దేవపూజా గృహమందు, అమలం = నిర్మలమగు, మణి పీఠం = రత్నమయమగు నాసనమును, అధ్యతిష్ఠత్ = అధిష్ఠించెను. అనగా దేవపూజకై కూర్చుండెనని యాశయము.

సమాసములు :

నైకవర్ణమణి భూషణపూర్ణే : న ఏకః = నైకః, నైకః వర్ణః యేషాం తే = నైకవర్ణాః, నైకవర్ణాశ్చ తే మణయశ్చ = నైకవర్ణమణయః, నైకవర్ణమణీనాం భూషణాని = నైకవర్ణమణి భూషణాని, నైకవర్ణ మణి భూషణైః పూర్ణం = నైకవర్ణమణి భూషణపూర్ణం, తస్మిన్ = నైకవర్ణ మణి భూషణపూర్ణే.

క్షితీన్దుః : క్షితేః ఇన్దుః = క్షితీన్దుః.

అనవద్యనివేద్యే : న అవద్యం = అనవద్యం, అనవద్యం నివేద్యం యస్మిన్ తత్ = అనవద్య నివేద్యం, తస్మిన్ = అనవద్యనివేద్యే.

మణిపీఠం : మణేః పీఠం = మణిపీఠం, తం = మణిపీఠం.
చిత్రనిచయోచ్చయచారౌ : చిత్రాశ్చ తే నిచయాశ్చ = చిత్ర నిచయాః, చిత్రనిచయానాముచ్చయః = చిత్రనిచయోచ్చయః చిత్రని. చయోచ్చయేన చారు = చిత్రని చయోచ్చయ చారు. తస్మిన్ = చిత్రని చయోచ్చయ చారౌ.

భావము :

భూలోకచన్ద్రుడగు నలమహారాజు వివిధవర్ణములుగల మణులతో నిర్మితమగు నాభరణములతో నిండినదియు, నిర్దోషములగు నైవేద్యములు గలదియు నానావిధములగు వస్త్రసమూహములతో మనోజ్ఞమైనదియు నగు నాపూజాగృహ మందు నిర్మలమగు రత్నపీఠము నధిష్ఠించెను. ॥29॥

శ్లో. సమ్య గర్చతి నలే ర్క మతూర్ణం
భక్తిగన్ధి రమునాఽకలి కర్ణః
శ్రద్దధాన హృదయం ప్రతి చాన్తః
సామ్బమమ్బరమణి ర్నిరచైషీత్ ॥ 30

ప. వి. సమ్యక్ - అర్చతి - నలే - అర్కమ్ - అతూర్ణం - భక్తిగన్ధిః - అమునా - అకలి - కర్ణః - శ్రద్దధానహృదయం - ప్రతి - చ - అన్తః - సామ్బం - అమ్బరమణిః - నిరచైషిత్.

అర్థము: నలే = నలుడు, అతూర్ణం = మెల్లిగా ననగా నేకాగ్రముగా, సమ్యక్ = చక్కగా, అర్కం = సూర్యుని, అర్చతి సతి = పూజింపగా, అమునా = ఈ సూర్యునిచే, కర్ణః = రాధేయుడు, భక్తిగంధిః, భక్తి = భక్తియొక్క, గన్ధిః = లేశముగలవాడుగా, అకలి = నిశ్చయింపబడెను. అమ్బర మణిః = ఆకాశమునకు రత్నమైన సూర్యుడు, సామ్బం = సామ్బుడను కృష్ణుని పుత్రుని, ప్రతి చ = ఉద్దేశించియు, అంతః = హృదయమునందు, శ్రద్దధానహృదయం, శ్రద్దధాన = భక్తిగలిగిన, హృదయం = మనస్సు గలవానిగా, నిరచైషిత్ = నిశ్చయించెను. సామ్బుడు కేవలము భక్తుడే గాని యారాధకుడు కాదు. కర్ణుని కంటెను సామ్బుని కంటెను నలుడే మిక్కిలి భక్తుడని నిశ్చయించెను. "యావ న్న దీయతే చార్ఘ్యం

భాస్కరాయ మహాత్మనే" యని చెప్పిన చొప్పున సూర్యుని కర్ఘ్య మీయక ఇతర దేవతలపూజ నిషిద్ధము గాన నలుడు తొలుత సూర్యుని పూజించెనని యర్థము.

**సమాసములు :**

అతూర్ణం : న తూర్ణం = అతూర్ణం.
భక్తిగన్ధిః : భక్తేః గన్ధః అస్యాస్తీతి = భక్తిగన్ధిః.
శ్రద్ధధాన హృదయం : శ్రద్ధధానం హృదయం యస్య సః = శ్రద్ధ ధానహృదయః, తం = శ్రద్ధధానహృదయం.
అమ్బరమణిః : అమ్బరస్య మణిః = అమ్బరమణిః.

**భావము :**

నలుడు మెల్లగా నేకాగ్రచిత్తముతో చక్కగా సూర్యుని పూజింపగా, సూర్య పుత్రుడగు కర్ణుడు అల్పభక్తి గలవా డాయెను. సూర్యుని పుత్రుడగు కర్ణునికంటెను నలునిపూజ యతిశయించెనని యర్థము. అట్లే యాసూర్యుడు కృష్ణపుత్రుడగు సాంబుని గూర్చియు నతడు భక్తుడే కాని యర్చకుడు కాడని నిశ్చయించెను. కర్ణునికంటెను సాంబునికంటెను నలుడే పరమభక్తుడనినిశ్చయించెను. ॥30॥

శ్లో. తత్తదర్యమ రహస్య జపేషు
ప్రజ్ఞయ శ్శయ మముష్య బభాజ
రక్తిమానమివ శిక్షితు ముచ్చై
రక్తచన్దన జబీజ సమాజః ॥ 31

ప. వి. తత్తదర్యమరహస్యజపేషు - ప్రజ్ఞయః - అముష్య - బభాజ - రక్తిమానం - ఇవ - శిక్షితుం - ఉచ్చైః - రక్తచన్దన జ బీజ సమాజః.

అర్థము: తత్తదర్యమరహస్యజపేషు, తత్తత్ = ఆయాశౌతస్మార్తములగు, అర్యమ = సూర్యునియొక్క, రహస్య = మన్త్రములయొక్క, జపేషు = జపములయందు, ప్రజ్ఞయః = జపమాలాస్వరూపముగల్గిన, రక్తచన్దనజ బీజ సమాజః, రక్తచన్దనజ = ఎఱ్ఱచందన వృక్షమున బుట్టిన, బీజ = పూసలయొక్క, సమాజః = సమూహము, ఉచ్చైః = అధికముగా, రక్తిమానం = ఎఱ్ఱదనమును, శిక్షితుమివౌ = నేర్చుటకోయనునట్లు, అముష = ఈ నలునియొక్క, శయం = హస్తమును, బభాజ = పొందినది. నలుని హస్తము నైసర్గికముగానే ఎఱ్ఱగనుండుట వలన దానినుండి యెఱ్ఱదనమును నేర్చుటకో యనునట్లు చన్దనపు పూసలతో చేయబడిన జపమాల యాతని హస్తమును సేవించిన దని యర్థము.

**సమాసములు :**

తత్తదర్యమరహస్యజపేషు : అర్యమ్ణః రహస్యాని = అర్యమ రహస్యాని, తాని చ తాని చ ఆర్యమ రహస్యాని, తత్తదర్యమరహస్యానాం జపాః = తత్తదర్యమరహస్య జపాః, తేషు = తత్తదర్యమ రహస్య జపేషు.

రక్తచన్దనజ బీజ సమాజః : రక్తచన్దనాత్ జాయన్తే ఇతి = రక్తచన్దన జాని. రక్తచన్దన జాని చ తాని బీజాని చ = రక్తచన్దనజబీజాని. రక్తచన్దనజ బీజానాం సమాజః = రక్తచన్దజబీజసమాజః.

**భావము:**

శ్రౌతస్మార్తములగు సూర్యమంత్రములయందు జపమాలికారూపమున నెఱ్ఱబెందనపు పూసల సమాజము శిష్యసమాజమువలె నధికముగా నెఱ్ఱదనమును నేర్చుకొనుటకో యనునట్లు ఎఱ్ఱని యానలుని హస్తమును జేరినది.

శ్లో. హేమనామకతరుప్రసవేన త్ర్యమ్బక స్తదుపకల్పితపూజః ।
ఆత్తయా యుధి విజిత్య రతీశం రాజితః కుసుమకాహలయేవ ॥

వ.వి. హేమనామకతరుప్రసవేన - త్ర్యమ్బకః - తదుపకల్పితపూజః - ఆత్తయా - యుధి - విజిత్య - రతీశం - రాజితః - కుసుమకాహలయా - ఇవ.

అర్థము: హేమనామక తరుప్రసవేన, హేమనామకతరు = ఉమ్మెత్తచెట్టు యొక్క, ప్రసవేన = పుష్పముచే, తదుపకల్పిత పూజః, తత్ = ఆనలునిచే, ఉపకల్పిత = చేయబడిన, పూజః = పూజగల్గిన, త్ర్యంబకః = ముక్కంటి, రతీశం = రతిపతియగు కాముని, యుధి = యుద్ధమునందు, విజిత్య = జయించి, ఆత్తయా = బలవంతముగా దీసికొనబడిన, కుసుమకాహలయా ఇవ, కుసుమ = ఉమ్మెత్తపూ వనెడి, కాహలయా ఇవ = కాహలవాద్యముచేతనో యనునట్లు, రాజితః = శోభించెను. స్మరునకు బాణములు పుష్పము లగుటవలన వాద్యములు నైతము పుష్పమయముగా నుండుట యుచితము. ఓడిపోయిన మన్మథుని నుండి బలవంతముగా గైకొనబడిన పుష్పరూప మగు కాహలవాద్యముచే శివుడు శోభించెనని యర్థము. లోకమునం దెవ్వరైనను శత్రువును

జయించి బలవన్తముగా నతని శస్త్రములను వాద్యములను గైకొని యెట్లు శోభించునో యట్లే శివుడును శోభించెనని యర్థము. సౌందర్యమునందు తనకుపోటీ యగుటచేతను, తాను శివభక్తు డగుటచేతను, మన్మథుడు శివునికివిరోధి యగుటవలనను తనకును తనస్వామియగు శివునికిని విరోధి యగు కాముని యుద్ధమునందు జయించి, యాతని యొద్దనుండి నలునిచేత బలవంతముగా గైకొనబడిన కుసుమకాహలమువలె నుండు నుమ్మెత్త పూవుచే బహూకృతుడైన తరువాత దానిచేతనే పూజింపబడినవాడై, యా శివుడు శోభించెనని యర్థము. సేవకుడు తనకును తనయజమానునకును, విరోధియగువానిని యుద్ధమునందు జయించి యాతని శస్త్రమును వాదిత్రములను బలవంతముగా లాగికొని తన యజమానునకు బహూక రించును. వానిచేత నాయజమానుడు శోభించును. శివునికి మిక్కిలి యిష్టమైన నుమ్మెత్తపూవుచే నలుడు శివుని పూజించెనని యర్థము.

గమనిక: ఈశ్లోకమును ప్రకాశకారుడు వ్యాఖ్యానించినందువలన దానిననుసరించి దీనికి టీక వ్రాయబడినది.

సమాసములు :

హేమనామకతరుప్రసవేన : హేమ ఇతి నామ యస్య సః = హేమ నామకః, హేమనామక శ్చాసౌ తరుశ్చ = హేమనామకతరుః; హేమ నామకతరోః ప్రసవః = హేమనామకతరుప్రసవః; తేన = హేమనామక తరుప్రసవేన.

త్ర్యమ్బకః : త్రీణి అమ్బకాని యస్య సః = త్ర్యమ్బకః.

తదుపకల్పితపూజః : తేన కల్పితా = తదుపకల్పితా పూజా యస్య సః = తదుపకల్పితపూజః.

కుసుమకాహలయా : కుసుమేవ కాహలా = కుసుమకాహలా, తయా = కుసుమకాహలయా.

భావము :

ఉమ్మెత్తపూవులచే పూజింపబడిన శివుడు మన్మథుని యుద్ధమునం దోడించి యతనివద్దనుండి, బలవన్తముగా లాగికొనబడిన, యుమ్మెత్తపూ వనెడి కాహల

వాద్యముతో శోభించెను. పుష్పములే యాయుధముగా గల్గిన మన్మథునికి కాహలాదివాద్యములు సైతము పుష్పమయములుగా నుండుట యుచితమేగదా! శత్రువునోడించిన వ్యక్తి యాశత్రువునకు జెందిన వాద్యాదులతో నెట్లుశోభించునో యట్లే నతడు సౌందర్యమున తనకెదురైన మన్మథుని యుద్ధమున జయించి యాతనియొద్దనుండి బలవన్తముగా లాగికొనిన యుమ్మెత్తపూ వనెడి కాహల వాద్యము నాశివునకు బహూకరించి దానితో నాతనికి పూజ గావింపగా నాపరమ శివుడు మిక్కిలి శోభించెనని యర్థము. సేవకుడు తనకు తన యజమానునకును శత్రువైనవానిని యుద్ధమున జయించి, యాశత్రువుకు జెందిన శస్త్రవాద్యాదులను బలవంతముగా లాగికొని తన యజమానునకు బహూకరించును. దానిచే యజమానుడు శోభించును. అట్లే యిట శివుడును నలు డొసంగిన ఉమ్మెత్త పూవుతో శోభించెనని యాశయము.

శ్లో. అర్చయన్ హరకరం స్మితభాజా నాగకేసరతరోః ప్రసవేన ।
సోఽయ మాపయ దతిర్యగవాగ్దిక్పాలపాణ్డురకపాలవిభూషామ్॥

ప.వి. అర్చయన్ - హరకరం - స్మితభాజా - నాగకేసరతరోః - ప్రసవేన - సః - అయం - ఆపయత్ - అతిర్యగవాగ్దిక్పాలపాణ్డురకపాల విభూషామ్.

అర్థము: సః = ఆ, అయం = పూజానిరతిగల నలుడు, స్మితభాజా = చిరునగవును ననగా వికాసమును వహించిన, నాగకేసరతరోః = నాగకేసర వృక్షముయొక్క, ప్రసవేన = పుష్పములతో, హరకరం = శివునియొక్క హస్తమును, అర్చయన్ = పూజించుచు, అతిర్యగవాగ్దిక్పాలపాణ్డురక పాలవిభూషాం, అతిర్యగవాగ్దిక్పాల = అడ్డముగానున్న తూర్పు మున్నగు నెనిమిది దిక్కులకును, నట్లే దిగువనున్న యవాగ్దిక్కునకును, భిన్నమైన యూర్ధ్వదిక్కునకును పాలకుడగు బ్రహ్మయొక్క, పాణ్డుర = తెల్లని, కపాల = చర్మరహితమగు కపాలముయొక్క, విభూషాం = శోభను, ఆపయత్ = పొందించెను. తన పుత్రికయగు సంధ్యను కామించి వెంట పడిన బ్రహ్మయొక్క ఐదవశిరమును ఖండించెను. తర్వాత బ్రహ్మవధ వదలని పాపమునకు ప్రాయశ్చిత్తమునకు జేయగోరిన శివుడు భిక్షకై

యాకపాలమును హస్తమున ధరించెను. నాగకేశరపుష్పముకూడ యా కపాలమువలె తెల్లగా నుండుటవలన నది నలుడు గావించెడి శివపూజ యందు బ్రహ్మకపాలముతో సమానముగా ప్రకాశించినది.

**సమాసములు :**

హరకరం : హరస్య కరః = హరకరః, తం = హరకరం.
స్మితభాజా : స్మితం భజతీతి = స్మితభాక్, తేన = స్మితభాజా;
నాగకేసరతరోః : నాగకేసర ఇతి తరుః = నాగకేసరతరుః, తస్య = నాగకేసరతరోః.

అతిర్యగవాగ్దిక్పాలపాణ్డురకపాలవిభూషాం : తిర్యక్చ అవాక్చ = తిర్యగవాచౌ, తిర్యగవాచౌన భవతీతి = అతిర్యగవాగ్దిక్, అతిర్యగవాగ్దిశః పాలః = అతిర్యగవాగ్దిక్పాలః, పాణ్డుర శ్చాసౌ కపాలశ్చ = పాణ్డుర కపాలః, అతిర్యగవాగ్దిక్పాలస్య పాణ్డురకపాలః = అతిర్యగవాగ్దిక్పాల పాణ్డురకపాలః, అతిర్యగవాగ్దిక్పాల పాణ్డురకపాలః విభూషా, = అతిర్యగవాగ్దిక్పాల పాణ్డుర కపాల విభూషా, తాం = అతిర్యగవాగ్దిక్పాల పాణ్డుర కపాల విభూషాం.

**భావము :**

ఆ విధముగా పూజాసక్తుడగు నలుడు వికసించిన నాగకేసరపుష్పముతో శివుని హస్తమును పూజించుచు నడ్డముగానున్న ఎనిమిది దిక్కులకంటెను దిగువనున్న పాతాళదిశకంటెను భిన్నమైన యూర్ధ్వదిశకు పాలకుడైన బ్రహ్మ యొక్క తెల్లని కపాలముయొక్క శోభను నా పుష్పమును పొందించెను. తూర్పు మున్నగు నెనిమిది దిక్కులకును పాతాళదిక్కునకును పాలకులు వేరు. ఊర్ధ్వదిశకు పాలకుడు బ్రహ్మయని ప్రసిద్ధి. కావున నతడు అతిర్యగవాగ్దిక్పాలు డని ఇట చెప్పబడెను.

శ్లో. నీలనీరరుహ మాల్యమయీం స
న్న్యస్య తస్య గలనాల విభూషాం ।
స్ఫాటికీమపి తనూం నిరమాసీ
న్నీలకణ్ఠ పదసాన్వయతాయై ॥ 33

ప. వి. నీలనీరరుహమాల్యమయీం - సః - న్యస్య - తస్య - గలనాల విభూషాం - స్ఫాటికీం - అపి - తనూం - నిరమాసీత్ - నీలకణ్ఠపద సాన్వయతాయై.

అర్థము: సః = ఆ నలుడు, తస్య = ఆ శివునికి, నీలనీరరుహ మాల్యమయీం; నీలనీరరుహ = నల్లకలువలయొక్క, మాల్యమయీం = మాలారూప మైన, గలనాల విభూషాం, గలనాల = కంఠనాలమునకు, విభూషాం = భూషణమును, న్యస్య = సమర్పించి, స్ఫాటికీమపి = స్ఫటికమైన దయ్యును, తనూం = ఆ శివుని శరీరమును, నీలకణ్ఠ పదసాన్వయతాయై, నీలకణ్ఠపద = శివునికి ప్రసిద్ధమైన "నీలకణ్ఠ"యను సంజ్ఞను చెప్పెడి పదమునకు, సాన్వయతాయై = అన్వయము కుదురుటకు, అనగా నల్లని కంఠము గలవాడను నర్థ మేర్పడుటకు, నిరమాసీత్ = కల్పించెను.

**సమాసములు :**

నీలనీరరుహమాల్యమయీం : నీరే రోహ న్తీతి = నీరరుహాణి, నీలాని చ తాని నీరరుహాణి చ = నీల నీరరుహాణి. నీలనీరరుహాణాం మాల్యం = నీలనీరరుహమాల్యం, నీలనీరరుహమాల్యస్య వికారః = నీలనీరరుహ మాల్యమయీ, తాం = నీలనీరరుహమాల్యమయీమ్.

గలనాలవిభూషాం : గలస్య నాలః = గలనాలః, గలనాలస్య విభూషేవ విభూషా = గలనాల విభూషా. తాం = గలనాల విభూషాం.

స్ఫాటికీం : స్ఫటికస్య వికారః = స్ఫాటికీ, తాం = స్ఫాటికీం.

నీలకణ్ఠపద సాన్వయతాయై : నీలః కణ్ఠః యస్య సః = నీలకణ్ఠః నీలకణ్ఠ ఇతి పదం = నీలకణ్ఠ పదం, అన్వయేన సహ వర్తత ఇతి = సాన్వయః, సాన్వయస్య భావః = సాన్వయతా, నీలకణ్ఠ పదస్య సాన్వయతా = నీలకణ్ఠ పదసాన్వయతా, తస్యై = నీలకణ్ఠ పదసాన్వయ తాయై.

**భావము :**

ఆ నలమహారాజు ఆ శివునికి నల్లకలువలమాలికను కణ్ఠదేశమునకు భూషణముగా నుంచి యాతని స్ఫటికకాన్తి గలిగిన శరీరమున నీలకణ్ఠయను

నంజ్ఞకు నన్వయ మేర్పడునట్లు గావించెను. నీలములైన కలువలమాల యాతని కంఠము నం దుంచుటవలన నతనికి నీలకంఠత్వ మేర్పడి యాతని కాపేరు సార్థకమైనదని యాశయము.

శ్లో. ప్రీతి మేష్యతి కృతేన మమేదృ
క్కర్మణా పురరిపు ర్మదనారిః ।
తత్పురః పురమతోఽయ మధాక్షీత్
ధూపరూపమథ కామశరఞ్చ ॥ 34

ప. వి. ప్రీతిం - ఏష్యతి - కృతేన - మమ - ఈదృక్కర్మణా - పురరిపుః - మదనారిః - తత్పురః - పురం - అతః - అయం - అధాక్షీత్ - ధూప రూపమ్ - అథ - కామశరం - చ.

అర్థము: పురరిపుః = త్రిపురములకు శత్రువైన, మదనారిః = మన్మథుని శత్రువైన శివుడు, కృతేన = చేయబడిన, మమ = నాయొక్క, ఈదృక్కర్మణా = ఇటువంటి సాంబ్రాణిని నిప్పున పడవేయుట యను త్రిపుర దాహముచేతను, కర్పూరమును వెలిగించుట యను మన్మథదహనము చేతను, ప్రీతిం = సంతోషమును, ఏష్యతి = పొందగలడు. అతః = ఇందు వలననే, అయం = ఈనలుడు, తత్పురః, తత్ = ఆ పురారియొక్కయు, మన్మథారియొక్కయు, పురః = ఎదుట క్రమముగా, ధూపరూపం = ధూపమను నెపముగలిగిన, పురం = సాంబ్రాణిని (రాక్షసుల పట్టణమును) అథ = పిదప, కామశరం చ = కర్పూరమును (మన్మథబాణమును) అధాక్షీత్ = కాల్చెను. నలుడు ధూపమును వేసెనని, కర్పూరమును వెలిగించెనని యర్థము.

**సమాసములు :**

ఈదృక్కర్మణా : ఈదృక్ చ తత్ కర్మ చ = ఈదృక్కర్మ, తేన = ఈదృక్కర్మణా.

పురరిపుః : పురాణాం రిపుః = పురరిపుః.

మదనారిః : మదనస్య అరిః = మదనారిః.

తత్పురః : తస్య పురః = తత్పురః.

ధూపరూపం : ధూపస్య రూపం యస్య సః — ధూపరూపః, తం— ధూపరూపమ్.

కామశరం : కామస్య శరః, తం—కామశరమ్.

**భావము :**

త్రిపురారియు మదనారియు నగు శివుడు తాజేసిన సాంబ్రాణియొక్క పొగవేత యను త్రిపురదాహముచేతను, కర్పూరము వెలిగించుట యను మన్మథ దాహముచేతను ప్రీతిజెందునను కారణమువలన నీనలుడు పొగయను నెపముగల సాంబ్రాణిని (త్రిపురములను), తర్వాత కర్పూరమను నెపముగల మన్మథ బాణమును తగులబెట్టెను. అనగా నలమహారాజు శివునకు ధూపమువైచి కర్పూరమును వెలిగించెనని యాశయము. ॥34॥

శ్లో. తన్ముహూర్తమపి భీమతనూజావిప్రయోగ మసహిష్ణు రివాయం
శూలిమౌలిశశిభీతతయాఽభూత్ ధ్యానమూర్ఛననిమీలితనేత్రః॥

ప.వి. తన్ముహూర్తం - అపి - భీమతనూజావిప్రయోగమ్ - అసహిష్ణుః - ఇవ - అయం - శూలమౌలిశశిభీతతయా - అభూత్ - ధ్యానమూర్ఛన నిమీలితనేత్రః.

అర్థము: అయం— ఈనలుడు, తన్ముహూర్తమపి — ఆముహూర్తమునందును, శూలిమౌలిశశిభీతతయా, శూలి — పూజింపబడు శివునియొక్క, మౌలిశశి— శిరోభూషణమగు చన్ద్రునియొద్దనుండి, భీతతయా— భయపడుటచే అనగా విరహబాధను కలిగించునని భయపడుటచే, భీమతనూజా విప్రయోగం, భీమతనూజా— దమయన్తియొక్క, విప్రయోగం— వియోగమును, అసహిష్ణురివ—సహింపలేనివాడో యనునట్లు, ధ్యాన మూర్ఛన నిమీలితనేత్రః; ధ్యాన—హృదయమున దేవతామూర్తిని జంతించుటయను, మూర్ఛన—సమస్తములగు నింద్రియార్థము లుపరమించుట యను మూర్ఛనచే, నిమీలిత— మూయబడిన, నేత్రః— కన్నులుగలవాడుగా, అభూత్ —ఆయెను. ధూపమును వైచిన పిదప శివుని ధ్యానించెనని యర్థము.

సమాసములు :

తన్ముహూర్తమ్ : స చాసౌ ముహూర్తశ్చ=తన్ముహూర్తః, తం= తన్ముహూర్తమ్.

భీమతనూజావిప్రయోగమ్ : భీమస్య తనూజా=భీమతనూజా, భీమ తనూజాయాః విప్రయోగః=భీమతనూజావిప్రయోగః, తం=భీమ తనూజావిప్రయోగమ్.

శూలిమౌలిశశిభీతతయా : శూలినః మౌలిః=శూలిమౌలిః, శూలిమౌలౌ శశీ=శూలిమౌలిశశీ, శూలిమౌలిశశినః భీతః=శూలిమౌలిశశిభీతః, శూలిమౌలిశశిభీతస్యభావః=శూలిమౌలిశశిభీతతా, తయా=శూలిమౌలి శశిభీతతా, తయా.

ధ్యానమూర్ఛననిమీలితనేత్రః : ధ్యానమేవ మూర్ఛనం = ధ్యాన మూర్ఛనేన నిమీలితే నేత్రే యస్య సః=ధ్యానమూర్ఛననిమీలితనేత్రః.

భావము ;

ఈ నలుడు పూజచేసెడి కొలదికాలమునందును శివునిశిరమందలి చంద్రుని వలన భయమునంది దమయన్తితో వియోగమును సహింపలేడో యనునట్లు దేవతామూర్తిని చింతించుటయనెడి ధ్యానరూపమగు మూర్ఛతో కన్నులు మూసు కొనినవాడై యుండెను. మూర్ఛయందు నింద్రియము లన్నియు తమతమ వ్యాపా రముల నుడిగి యుండును. అట్లే ధ్యానమునందు నట్టిస్థితి యుండును. అనగా దేవునికి ధూపమును సమర్పించినపిదప శివుని ధ్యానింపమొదలిడెనని యాశయము.

శ్లో. దణ్డవత్ భువి లుఠన్ స ననామ
త్ర్యమ్బకం శరణభాగివ కామః।
ఆత్మశస్త్ర విశిఖాసన బాణాన్
న్యస్య తత్పదయుగే కుసుమాని॥

ప.వి. దణ్డవత్ - భువి - లుఠన్ - సః - ననామ - త్ర్యమ్బకం - శరణ భాక్ - ఇవ - కామః - ఆత్మశస్త్రవిశిఖాసనబాణాన్ - న్యస్య - తత్పదయుగే - కుసుమాని.

అర్థము: ఆత్మశస్త్రవిశిఖాసన బాణాన్, ఆత్మ=తనయొక్క, శస్త్ర=ఆయుధము లగు, విశిఖాసన=ధనస్సును, బాణాన్=బాణములగు, కుసుమాని=

పుష్పములను, తత్పదయుగే, తత్ — ఆ శివునియొక్క, పదయుగే — పాదములజంటయందు, న్యస్య — ఉంచి. శరణభాక్ — ఆశ్రయమును కోరిన, కామ ఇవ — మన్మథునివలె, సః — ఆనలుడు, దణ్డవత్ — కొయ్యవలె, భువి — భూమియందు, లుఠన్ — పొరలుచు, త్ర్యమ్బకం — శివుని, ననామ — నమస్కరించెను.

**సమాసములు :**

దండవత్ : దణ్డ ఇవ — దణ్డవత్.
శరణభాక్ : శరణం భజతీతి — శరణభాక్.
ఆత్మశస్త్రవిశిఖాసనబాణాన్ : ఆత్మనః శస్త్రాణి — ఆత్మశస్త్రాణి, విశిఖానాం ఆసనం — విశిఖాసనం, విశిఖాసనం చ బాణాశ్చ — విశిఖాసన బాణాః, ఆత్మశస్త్రాణ్యేవ విశిఖాసనబాణాః — ఆత్మశస్త్రవిశిఖాసనబాణాః, తాన్ — ఆత్మశస్త్రవిశిఖాసనబాణాన్.
తత్పదయుగే : పదయోః యుగం పదయుగం, తస్య పదయుగం — తత్పదయుగం, తస్మిన్ — తత్పదయుగే.

**భావము:**

ఆ నలుడు తనకు సంబంధించిన యాయుధములైన ధనుర్బాణరూపములగు పూలను శివుని పాదముల యందుంచి శరణుజొచ్చిన మన్మథునివలె దండాకారముగ భూమిపైబడి శివునికి ప్రణతిన మాచరించెను.

శ్లో. త్ర్యమ్బకస్య పదయోః కుసుమాని
న్యస్యసైష నిజశస్త్రనిభాని
దణ్డవద్భువి లుఠన్ కిముకామ
స్తం శరణ్య ముపగమ్య ననామ ॥ 37

ప. వి. త్ర్యమ్బకస్య - పదయోః - కుసుమాని - న్యస్య - సః - ఏషః - నిజశస్త్రనిభాని - దణ్డవత్ - భువి - లుఠన్ - కిము - కామః - తః - శరణ్యం - ఉపగమ్య - ననామ.

అర్థము: సః — ఆ ప్రసిద్ధుడైన, ఏషః — ఈ, కామః — మన్మథుడు, నిజశస్త్రనిభాని, నిజ — తనవైన, శస్త్ర — ఆయుధములతో, నిభాని — సమానములైన, కుసుమాని — పుష్పములను, త్ర్యమ్బకస్య — ముక్కంటియొక్క,

పదయోః = పాదములయందు, న్యస్య = సమర్పించి, భువి = భూమి యందు, దణ్డవత్ = దణ్డమువలె, లుఠన్ = పడుచు, శరణ్యం = రక్షకు డైన, త్ర్యమ్బకం = ముక్కంటిని, ఉపగమ్య = పొంది, ననామ కిము = నమస్కరించెనా యేమి ?

**సమాసములు :**

త్ర్యమ్బకస్య : = త్రీణి అమ్బకాని యస్య సః = త్ర్యమ్బకః, తస్య = త్ర్యమ్బకస్య.
నిజశస్త్రనిభాని : నిజాని చ తాని శస్త్రాణి చ = నిజశస్త్రాణి నిజశస్త్రైః సదృశాని = నిజశస్త్రనిభాని. తాని = నిజశస్త్రనిభాని.
దణ్డవత్ : దణ్డ ఇవ = దణ్డవత్.
శరణ్యం : శరణే సాధుః = శరణ్యః, తం = శరణ్యం.

:

ప్రసిద్ధుడైన కాముడు తన యాయుధములతో సమానములైన పుష్పములను ... టి యొక్క పాదములయందు సమర్పించి భూమియందు దండముతో ... గా తన శరీరమును బడవైచుచు రక్షకుడైన శివుని బొంది నమస్క... మేమి ?

**వ్యాపృతస్య శతరుద్రియ జప్తౌ పాణిమస్య నవపల్లవలీలం ।**
**భృఙ్గ భఙ్గిరివ రుద్రపరాక్షశ్రేణి రాశ్రయత రుద్రపరస్య ॥ 38**

వ్యాపృతస్య - శతరుద్రియజప్తౌ - పాణిం - అస్య - నవపల్లవలీలం - భృఙ్గ భఙ్గిః - ఇవ - రుద్రపరాక్షశ్రేణిః - ఆశ్రయత - రుద్రపరస్య.

రుద్రపరస్య = శివునియందు నాసక్తి కలిగిన (కావుననే) శతరుద్రియ జప్తౌ; శతరుద్రియ = శతరుద్రులను దేవతలుగా గలిగిన మన్త్రవిశేషమును, జప్తౌ = జపించుట యందు, వ్యాపృతస్య = ఆసక్తి కలిగిన, అస్య = నలుని యొక్క, నవపల్లవలీలం; నవపల్లవ = క్రొంజిగురువంటి, లీలం = విలాసము గల్గిన, పాణిం = హస్తమును, రుద్రపరాక్షశ్రేణిః; రుద్ర = రుద్రశబ్దమునుండి, పర = పైనున్న, పైనుచ్చరించ బడుచున్న, అక్ష = అ మొదలు క్షవరకు నున్న యక్షరములకు, ననగా రుద్రాక్షము లకు, లేదా, రుద్రపర = శివ భక్తులయొక్క, అక్ష = రుద్రాక్షమాలల

యొక్క, శ్రేణిః = పంక్తి, భృఙ్గ భఙ్గీ రివ, భృఙ్గ = తుమ్మెదలయొక్క, భఙ్గీ రివ = పంక్తివలె, ఆశ్రయత = ఆశ్రయించినది.

సమాసములు :

శతరుద్రియ జప్తౌ : శతం రుద్రాః దేవతా అస్య = శతరుద్రియః, శతరుద్రియస్య జప్తిః = శతరుద్రియ జప్తిః, తస్యాం = శతరుద్రియజప్తౌ.
నవపల్లవలీలాం : నవ శ్చాసౌ పల్లవశ్చ = నవపల్లవః, నవపల్లవస్య లీలా = నవపల్లవలీలా. తాం = నవపల్లవలీలాం.
భృఙ్గభఙ్గీః: భృఙ్గాణాం భఙ్గీః = భృఙ్గభఙ్గీః.
రుద్రపరాక్షశ్రేణిః : రుద్రాత్ పరే = రుద్రపరే, రుద్రపరే తే అక్షాశ్చ = రుద్రపరాక్షాః, రుద్రపరాక్షాణాం శ్రేణిః = రుద్రపరాక్షశ్రేణిః.
రుద్రపరస్య : రుద్రే పరః = రుద్రపరః, తస్య = రుద్రపరస్య.

భావము :

ఈ నలమహారాజు శివపరాయణుడు. అందువలననే శతరుద్రియ జపమునందు ఆసక్తి కలిగిన యానలుని యొక్క క్రొంజిగురు వంటి విలాసము గల హస్తమును రుద్రిశబ్దము తరువాత యక్షరముల యొక్క యనగా రుద్రాక్షముల యొక్క, పంక్తి లేదా శివభక్తులయొక్క జపమాల పఙ్క్తి తుమ్మెదల పఙ్క్తివలె నాశ్రయించినది. అనగా నతడు రుద్రాక్షమాలను గైకొని శతరుద్రియ మంత్రమును జపింప దొడంగెనని యర్థము.

శ్లో. ఉత్తమం స మహతి స్మ మహీభృత్
పూరుషం పురుష సూక్తవిధానైః।
ద్వాదశాఽపి చ స కేశవ మూర్తీ
ర్ద్వాదశాక్షర ముదీర్య వవన్దే ॥ 39

ప.వి. ఉత్తమం-సః-మహతి-స్మ-మహీభృత్-పూరుషం-పురుషసూక్తవిధానైః-ద్వాదశ-అపి-చ-సః-కేశవమూర్తీః-ద్వాదశాక్షరం-ఉదీర్య-వవన్దే.

అర్థము: సః = పూజాసక్తిగలయా, మహీభృత్ = నలమహారాజు, ఉత్తమం = ఉత్తముడైన, పూరుషం = పురుషుని అనగా పురుషోత్తముని, అనగా విష్ణువును, పురుషసూక్త విధానైః = సహస్రశీర్షాపురుషః ఇత్యాదిపురుష సూక్తమన్త్రవిధులచే, మహతి స్మ = పూజించు చుండెను. తథా =

అర్థే, సః = ఆ నలుడు, ద్వాదశాక్షరం = "ఓం నమో భగవతే వాసుదేవాయ" అను పండ్రెండు అక్షరములు గల మన్త్రమును, ఉదీర్య = పలికి, ఉచ్చరించి, కేశవస్య = నారాయణుని యొక్క, ద్వాదశాఽపి చ = పండ్రెండైన, మూర్తీః = కేశవనారాయణాదులగు పండ్రెండు దేహములను, వవన్దే = స్తుతించెను.

**సమాసములు :**

మహీభృత్ : మహీం బిభర్తీతి = మహీభృత్.

పురుషసూక్తవిధానైః ; పురుషసూక్తస్య విధానాని = పురుషసూక్త విధానాని, తైః = పురుషసూక్త విధానైః.

కేశవమూర్తీః : కేశవస్య మూర్తయః = కేశవమూర్తయః, తాః = కేశవమూర్తీః.

ద్వాదశాక్షరం : ద్వాదశ అక్షరాణి యస్య సః = ద్వాదశాక్షరాణి, తం = ద్వాదశాక్షరం.

**భావము :**

పూజాసిరతుడగు నలమహారాజు పురుషోత్తముడగు విష్ణుని పురుషసూక్తవిధులతో గొలిచెను. అట్లే యా నలమహారాజు "ఓం నమో భగవతే వాసుదేవాయ" యని పండ్రెండక్షరములుగల ద్వాదశాక్షరమన్త్రము నుచ్చరించి నారాయణుని యొక్క కేశవాది ద్వాదశ శరీరములను స్తుతించెను.

శ్లో. మల్లికా కుసుమ డుణ్డుభకేన
స్రభమీవలయితేన కృతే తమ్
ఆసనే నిహిత మైక్షత సాక్షాత్
కుణ్డలీన్ద్ర తను కుణ్డల భాజమ్ ॥ 40

ప. వి. మల్లికా కుసుమ డుణ్డుభకేన - సః - భ్రమీవలయితేన - కృతే - ఆసనే - నిహితం - ఐక్షత - సాక్షాత్ - కుణ్డలీన్ద్రతనుకుణ్డల భాజమ్,

అర్థము. సః = ఆ నలుడు. భ్రమీవలయితేన, భ్రమీ = చక్రాకారముగా, వలయితేన = చుట్టబడిన, మల్లికా కుసుమడుణ్డుభకేన, మల్లికాకుసుమ = మల్లెపూలచే కట్టబడిన, డుణ్డుభకేన = నీటిపాము వంటి మాలచే, కృతే = చేయబడిన, ఆసనే = పీఠమునందు, నిహితం = ఉంచబడిన, కుణ్డలీన్ద్ర తను కుణ్డలభాజం; కుణ్డలీన్ద్ర = శేషసర్పము యొక్క, తను = శరీరము యొక్క, కుణ్డల = వలయమును, యః = ఎవ్వడు, భాజం = ఆశ్రయించుచున్నాడో, అనగా పాలకడలి యందు శేషశాయి రూపముతో నధిష్ఠించుచున్నాడో, తం = ఆనారాయణుని, సాక్షాత్ = ధ్యానయోగముతో ప్రత్యక్షముగా, ఐక్షత = చూచెను.

సమాసములు :

మల్లికాకుసుమదుణ్డుభకేన : మల్లికాయాః కుసుమాని = మల్లికాకుసుమాని, మల్లికాకుసుమానాం దుణ్డుభకః = మల్లికాకుసుమదుణ్డుభకః, తేన = మల్లికాకుసుమదుణ్డుభకేన.
భ్రమీవలయితేన : భ్రమ్యా వలయితః = భ్రమీవలయితః, తేన = భ్రమీవలయితేన.
కుణ్డలీన్ద్రితనుకుణ్డలభాజం : కుణ్డలీన్ద్రస్య తనుః = కుణ్డలీన్ద్రతనుః, కుణ్డలీన్ద్రతనోః కుణ్డలం = కుణ్డలీన్ద్రతనుకుణ్డలం, కుణ్డలీన్ద్రతనుకుణ్డలం భజతీతి = కుణ్డలీన్ద్రతనుకుణ్డలీభాక్, తం = కుణ్డలీన్ద్రతనుకుణ్డలభాజం.

**భావము :**

ఆ నలమహారాజు చక్రాకారముతో చుట్టబడిన, మల్లెపూలతో కట్టబడిన నీటిపాము వంటి యాకారముగల మాలచే, నిర్మించబడిన పీఠమునందు స్థాపించబడిన శేషసర్పముయొక్క శరీరపు వలయమును పాలకడలియందు శేషశాయి రూపముచే నధిష్ఠించెనో, అట్టి నారాయణుని ప్రత్యక్షముగా ధ్యానయోగముతోఁ జూచెను.

శ్లో. మేచకోత్పలమయీ బలిబన్ధో స్తద్బలిస్రగురసి స్ఫురతి స్మ।
కౌస్తుభాఖ్యమణికుట్టిమవాస్తుశ్రీకటాక్షవికటాయితకోటిః॥ 41

ప.వి. మేచకోత్పలమయీ - బలిబన్ధోః - తద్బలిస్రక్ - ఉరసి - స్ఫురతి - స్మ - కౌస్తుభాఖ్యమణికుట్టిమవాస్తుశ్రీకటాక్షవికటాయితకోటిః.

అర్థము. బలిబన్ధోః = బలి యను రాక్షసుని బంధించిన విష్ణువుయొక్క, ఉరసి = వక్షఃస్థలమునందు, కౌస్తుభాఖ్యమణికుట్టిమవాస్తు శ్రీకటాక్షవికటాయితకోటిః: కౌస్తుభాఖ్య = కౌస్తుభమను పేరుగల, మణికుట్టిమ = రత్ననిబద్ధభూమిని, వాస్తు = నివాసముగాగల్గిన; శ్రీ = లక్ష్మియొక్క. కటాక్ష = కడగంటిచూపుచే, వికటాయిత = వృద్ధినొందిన, కోటిః = ప్రాంతముగల్గిన, మేచకోత్పలమయీ; మేచకోత్పల = నల్లకలువయొక్క, మయీ = రూపముగల్గిన యనగా నల్లగలువలచే గూర్పబడిన తద్బలిస్రక్, తత్ = ఆనలునియొక్క, బలిస్రక్ = పూజామాల యనగా నలు డొసంగిన పూజామాల, స్ఫురతి స్మ = శోభించినది.

సమాసములు :

మేచకోత్పలమయీ : మేచకాని చ తాని ఉత్పలాని = మేచకోత్పలాని, మేచకోత్పలానాం వికారః = మేచకోత్పలమయీ, తాం = మేచకోత్పలమయీం.

బలిబన్ధుః : బలేః బన్ధుః = బలిబన్ధుః
తద్బలిస్రక్ : బలేః స్రక్ = బలిస్రక్, తస్య బలిస్రక్ = తద్బలిస్రక్.
కౌస్తుభాఖ్యమణికుట్టిమ వాస్తుశ్రీకటాక్షవికటాయితకోటిః : కౌస్తుభ ఇతి ఆఖ్యా యస్య సః = కౌస్తుభాఖ్యః, కౌస్తుభాఖ్య శ్చాసౌ మణిశ్చ = కౌస్తుభాఖ్యమణిః, కౌస్తుభాఖ్యమణేః కుట్టిమః = కౌస్తుభాఖ్యమణికుట్టిమః, కౌస్తుభాఖ్యమణికుట్టిమం వాస్తు యస్యా స్సా = కౌస్తుభాఖ్యమణి కుట్టిమవాస్తు, కౌస్తుభాఖ్యమణికుట్టిమవాస్తు శ్చాసౌ శ్రీశ్చ = కౌస్తుభాఖ్య మణికుట్టిమవాస్తుశ్రీః, కౌస్తుభాఖ్యమణికుట్టిమవాస్తుశ్రియః కటాక్షః = కౌస్తుభాఖ్యమణికుట్టిమవాస్తుశ్రీకటాక్షః, కౌస్తుభాఖ్యమణికుట్టిమవాస్తుశ్రీ కటాక్షేణ వికటాయితాః కోటయః యస్య సః = కౌస్తుభాఖ్య మణికుట్టిమ వాస్తుశ్రీ కటాక్షవికటాయితకోటిః.

భావము :

బలి యను రాక్షసుని బంధించిన విష్ణువుయొక్క వక్షఃస్థలమునందు కౌస్తుభమనెడి మణినిబద్ధభూమియందు నివసించు లక్ష్మియొక్క కడకంటిచూపులచే వైశాల్యము నొందింపబడిన యంచులుగల్గిన నల్లకలువలచే గూర్చబడినట్టి యా నలునియొక్క పూజామాల శోభించినది. యనగా నావిష్ణువు వక్షఃస్థలమునందలి కౌస్తుభమణిపై లక్ష్మి యధిష్ఠించియున్నది. ఆమెయొక్క నేత్రములు నల్ల కలువలకాంతిని కల్గినవి. కాన నట్టి యామెయొక్క కటాక్షకాంతులు విష్ణువక్షః స్థలముపై నుంచబడిన నల్లకలువలమాలపై బడగా వానియంచులు విస్తరించినవని యర్థము.

శ్లో. స్వర్ణకేతకశతాని చ హేమ్నః
పుణ్డరీకఘటనాం రజతస్య ।
మాలయాఽరుణమణేః కరవీరం
తస్య మూర్ధ్ని పునరుక్త మకార్షీత్ ॥ 42

ప.వి. స్వర్ణకేతకశతాని - చ - హేమ్నః - పుణ్డరీకఘటనాం - రజతస్య - మాలయా - అరుణమణేః - కరవీరం - తస్య - మూర్ధ్ని - పునరుక్తం - అకార్షీత్.

అర్థము. సః = ఆ నలుడు, తస్య = ఆవిష్ణువుయొక్క, మూర్ధ్ని = శిరముపై, హేమ్నః = బంగారుయొక్క, మాలయా = మాల్యముచే, ననగా

స్వర్ణముచే నిర్మించిన పుష్పమాల నర్పించుటచే నని యర్థము. స్వర్ణకేతక శతాని; స్వర్ణ = బంగారుచాయ గల్గిన, కేతక = మొగలిపూలయొక్క, శతాని = వందలను, రజతస్య = వెండియొక్క, మాలయా = మాలచే, వెండిచే చేయబడిన మాల నర్పించుటచే నని యర్థము. పుణ్డరీక ఘటనాం, పుణ్డరీక = తెల్లదామరలయొక్క, ఘటనాం = కూర్పును, అనగా శ్వేతపద్మముల మాల నర్పించుట యనియర్థము. అరుణమణేః = పద్మరాగములయొక్క, మాలయా = మాలచే, కరవీరం = ఎఱ్ఱగన్నేరు పూలమాల నర్పించుట యని యర్థము. పునరుక్తం = రెట్టింపును, అకార్షీత్ = చేసెను.

సమాసములు :

స్వర్ణకేతకశతాని : స్వర్ణవర్ణాని చ తాని కేతకాని = స్వర్ణకేతకాని, స్వర్ణకేతకానాం శతాని = స్వర్ణకేతకశతాని.

పుణ్డరీకఘటనాం : పుణ్డరీకాణాం ఘటనా = పుణ్డరీకఘటనా, తాం = పుణ్డరీకఘటనాం.

అరుణమణేః: అరుణశ్చాసౌ మణిశ్చ = అరుణమణిః, తస్య = అరుణమణేః.

పునరుక్తం : పునరుక్తాని చ పునరుక్తా చ పునరుక్తం చ = పునరుక్తం, తత్ = పునరుక్తం.

భావము :

ఆ నలమహారాజు విష్ణువుశిరముపై బంగారుతోగూర్చిన మాలనువైచుటచే బంగారుచాయగలిగిన మొగలిపూలమాలను పునరుక్తము గావించెను. బంగారుతో గూర్చిన మాలను వైచుటచేతనే కార్యము పూర్తియైనపుడు మరల బంగారు వన్నెగల మొగలిపూలమాలను వైచుట వ్యర్థముగదా? అందువలన నది పునరుక్త మైనది. అట్లే వెండితో గూర్చిన మాల నావిష్ణుని శిరమునవైచి మరల తెల్లదామర పూలమాలను గూడ వైచెను. అదియు పునరుక్తమైనది. అట్లే పద్మరాగమణుల మాలను వైచి మరల నెఱ్ఱగన్నేరు పూలమాలను వైచుటయు పునరుక్తమైనది. కాని ఈపునరుక్తి దోషజనకము గాదు. మఱేమనగా దానికి సాద్గుణ్యమునే

కలిగించును. అచ్చపు బంగారుమాలతోడను వెండిమాలతోడను అచ్చపు పద్మరాగములమాలతోడను పూజించుటయేగాక నానావర్ణములుగల పుష్పమాలల తోడను బూజించెనని యాశయము.

శ్లో. నాల్పభక్తబలి రన్ననివేద్యై
స్తస్యహారిణమదేన స కృష్ణః।
శఙ్ఖచక్రజలజాతవదర్చః
శఙ్ఖచక్రజల పూజనయాఽభూత్॥ 43

ప. వి. నాల్పభక్తబలిః-అన్ననివేద్యైః - తస్య - హారిణమదేన - సః-కృష్ణః - శఙ్ఖచక్రజలజాతవదర్చః - శఙ్ఖచక్రజలపూజనయా - అభూత్ -

అర్థము: సః = ఆ భగవంతుడగు నారాయణుడు, తస్య = ఆ నలునియొక్క, అన్ననివేద్యైః = అన్నములనెడి నైవేద్యములతో, నాల్పభక్తబలిః, నాల్ప = అధికమైన, భక్తబలిః = అన్ననివేదనము గలవాడై, పక్షాన్తరమున నాల్పభక్తబలిః, నాల్పభక్త = అధికభక్తి గలిగిన, బలిః = బలి యను రాక్షసుడుగా, అభూత్ = ఆయెను. తస్య = అతనికి, హారిణమదేన = కస్తూరి నర్పించుటచే, కృష్ణః = నలుపువన్నెగలవాడు గను, పాపముల నాకర్షించువాడుగను, అభూత్ = ఆయెను. తథా = ఆట్లే, శఙ్ఖ చక్రజలపూజనయా; శఙ్ఖ = దక్షిణావర్తము మున్నగు పెక్కుశఙ్ఖముల యొక్క, చక్ర = సమూహమందలి, జల = ఉదకము లతో, పూజనయా (ఇవ) = పూజించుట చేతనో యనునట్లు, శఙ్ఖచక్రజల జాతవదర్చః, శఙ్ఖ = పాంచజన్య మనెడి శఙ్ఖము, చక్ర = సుదర్శన మనెడి చక్రము, జలజాతవత్ = పద్మము అను నివి గల్గిన, అర్చః = ప్రతిమయు పూజయు గలవాడుగా, అభూత్ = ఆయెను.

సమాసములు :

నాల్పభక్తబలిః : న అల్పం = నాల్పం, నాల్పం చ తత్ భక్తం చ = నాల్పభక్తం, నాల్పభక్తమేవ బలిః = నాల్పభక్తబలిః, పక్షాంతరమున, న అల్పః = నాల్పః. నాల్ప శ్చాసౌ భక్తశ్చ = నాల్పభక్తః, నాల్పభక్తః బలిః యస్య సః = నాల్పభక్తబలిః.

అన్ననివేద్యైః : నివేదితుం యోగ్యాని=నివేద్యాని, అన్నస్య నివేద్యాని అన్ననివేద్యాని, తైః – అన్ననివేద్యైః.
హారిణమదేన : హరిణస్య అయం = హారిణః, హారిణ శ్చాసౌ మదశ్చ=హారిణమదః, తేన=హారిణమదేన.
శఙ్ఖచక్ర జలజాతవదర్చః: శఙ్ఖశ్చ చక్రంచ జలజాతంచ=శఙ్ఖ చక్ర జలజాతాని, శఙ్ఖచక్రజలజాతాని అస్యాఃసన్తీతి= శఙ్ఖచక్రజలజాతవతీ, శఙ్ఖచక్రజలజాతవతీ అర్చా యస్య సః=శఙ్ఖజలజాతవదర్చః.
శఙ్ఖచక్రజల పూజనయా : శఙ్ఖానాం చక్రం = శఙ్ఖచక్రః, శఙ్ఖచక్రే జలం = శఙ్ఖ చక్రజలం, శఙ్ఖ చక్రజలేన పూజనా = శఙ్ఖ చక్రజల పూజనా, తయా=శఙ్ఖ చక్రజలపూజనయా.

**భావము :**

పూజ్యుడగు నారాయణుడు, అన్నములనెడి నైవేద్యముల చేతనో యనునట్లు, నధికమగు నన్నబలిని గలవాడుగను (నధిక భక్తి సంపన్నుడైన బలియను రాక్షసుని గలవాడుగను) నాయెను. అట్లే దక్షిణావర్తాది వివిధ శఙ్ఖ సమూహములయందలి జలముచే బూజచేయుటచేతనో యనునట్లు పాంచజన్యమనుశంఖమును సుదర్శనమను చక్రమును, పద్మమును వహించిన ప్రతిమగలవాడుగను, వాని పూజగల వాడుగను నానలు దుండెను.

శ్లో. రాజ్ఞి కృష్ణలఘు ధూపజధూమాః
పూజయత్యహిరిపుధ్వజ మస్మిన్।
నిర్యయు ర్భవధృతా భుజగాభీ
దుర్యశోమలినతా ఇవ జాలైః ॥ 44

ప. వి. రాజ్ఞి – కృష్ణలఘుధూపజధూమాః – పూజయతి – అహిరిపుధ్వజం – అస్మిన్ – నిర్యయుః – భవధృతాః –భుజగాః – భీదుర్యశోమలినతాః – ఇవ – జాలైః.

అర్థము: అస్మిన్ – ఈ, రాజ్ఞి=నలమహారాజు, అహిరిపుధ్వజం; అహిరిపు = సర్పశత్రువగు గరుడుని, ధ్వజం = చిహ్నముగా గలిగిన విష్ణువును, పూజయతి సతి = పూజింపగా, భీదుర్యశోమలినతాః, భీ = గరుడుని

వలన భయముచే నేర్పడిన, దుర్యశః = పిరికితనమువలని యపకీర్తిచే, మలినతాః = మాలిన్యము బొందింపబడి, భవధృతాః = శివునిచే ధరింపబడిన, భుజగా ఇవ = వాసుకి మొదలగు సర్పములో యనునట్లు, కృష్ణలఘుధూపజధూమాః, కృష్ణ = నల్లనైన, లఘు = అగురుల యొక్క, ధూపజధూమాః, ధూపజ = ధూపమునుండి యుద్భవించిన, ధూమాః = పొగలు, జాలైః = రంధ్రములచే, నిర్యయుః = వెల్వడినవి. శివుని శరీరమునందు భూషణములుగా ధరింపబడినవై శుభ్రములుగా నున్న సర్పములు, నలునిచే పూజింపబడు నారాయణుని ధ్వజమందలి గరుడుని జూచుటవలన భయముచే మలినతను వహించినవై, ధూపముల వలన నుద్భవించు నల్లనిపొగగా వెలుపలికి వచ్చినవని యర్థము.

సమాసములు :

కృష్ణలఘు ధూపజధూమాః : కృష్ణాశ్చ తే లఘవశ్చ = కృష్ణలఘవః, ధూపాత్ జాయన్తే ఇతి ధూపజాః, కృష్ణలఘూనాం ధూపజాః = కృష్ణలఘుధూపజాః, కృష్ణలఘుధూపజాశ్చ తే ధూమాశ్చ = కృష్ణలఘు ధూపజధూమాః.

అహిరిపుధ్వజం: అహీనాం రిపుః = అహిరిపుః, అహిరిపుః ధ్వజే యస్య సః = అహిరిపు ధ్వజః, తం = అహిరిపు ధ్వజం.

భవధృతాః : భవేన ధృతాః = భవధృతాః.

భీర్యశోమలినతాః : దుష్టం చ తత్ యశశ్చ = దుర్యశః, భీరేవ దుర్యశః = భీదుర్యశః, భీదుర్యశసా మలినతాః = భీదుర్యశోమలినతాః.

భావము :

ఈ నలమహారాజు విష్ణువును బూజించుచుండగా అతని ధ్వజమందలి గరుడుని వలని భయమనెడి యపవాదముచే నల్లబడినవియు శివునిచే నాభరణములుగా గ్రహించబడినవియు నగువాసుకి ప్రభృతులు శుభ్రసర్పములవలె కాలాగురు ధూపములచే నుద్భవిల్లిన ధూమములచే గవాక్షరన్ధ్రముల నుండి వెలువడినవి. శివుని శరీరమందు భూషణములుగా దొడుగబడి సర్పములు స్వభావముచే

గల్గిన భయముచే మాలిన్యము నొందినవో యనునట్లు ధూపములవలన నుద్భవిల్లిన నల్లని ధూమములుగా వెలుపలికి వెడలినవి.

శ్లో. అర్ఘనిఃస్వ మణిమాల్యవిమిశ్రైః
స్మేరజాతి మయదామ సహస్రైః
తం పిధాయ విదధే బహురత్న
క్షీర నీరనిధి మగ్న మివైషః ॥ 45

ప. వి. అర్ఘ్యనిఃస్వమణిమాల్యై విమిశ్రైః - స్మేరజాతిమయదామసహస్రైః, - తం - పిధాయ - విదధే - బహురత్నక్షీరనీరనిధిమగ్నం - ఇవ - ఏషః.

అర్థము: ఏషః = ఈ నలుడు, అర్ఘనిఃస్వమణిమాల్య విమిశ్రైః; అర్ఘ = వెలచే, నిఃస్వ = దరిద్రములైన యనగా నమూల్యములైన, మణి = రత్నములయొక్క, మాల్య = హారములతో, విమిశ్రైః = కూడినట్టి, స్మేరజాతిమయదామసహస్రైః, స్మేర = వికసించిన, జాతిమయ = మాలతీపూలయొక్క, దామ = మాలలయొక్క, సహస్రైః = వేలచే, తం = ఆశ్రీమహావిష్ణువును, పిధాయ = కప్పి, బహురత్నక్షీరనీరనిధిమగ్నం; బహు = పెక్కులైన, రత్న = రత్నములయొక్క, క్షీరనీరనిధి = పాలకడలియందు, మగ్నమివ = మునిగినవానివలె, విదధే = చేసెను. ఇచట పాలయొక్క స్థానమున తెల్లని మాలతీ కుసుమమాలికలు, రత్న స్థానమున మణి మాలలను గ్రహింపవలయును.

సమాసములు :

అర్ఘనిఃస్వమణిమాల్యవిమిశ్రైః: నిర్గతం స్వం యేభ్య స్తాని = నిఃస్వాని, అర్ఘేణ నిఃస్వాని = అర్ఘనిఃస్వాని, మణి మయాని చ తాని మాల్యాని = మణిమాల్యాని, అర్ఘనిఃస్వాని చ తాని మణిమాల్యాని చ = అర్ఘనిఃస్వ మణిమాల్యాని; అర్ఘనిఃస్వ మణిమాల్యైః విమిశ్రాణి = అర్ఘనిఃస్వమణిమాల్యవిమిశ్రాణి, తైః = అర్ఘనిఃస్వ మణిమాల్య విమిశ్రైః.

స్మేరజాతిమయదామ సహస్రైః - జాతిభిః ప్రచురాణి = జాతిమయాని,

స్మేరాణి చ తాని జాతిమయాని చ = స్మేరజాతిమయాని, స్మేరజాతిమయాని చ తాని దామాని చ = స్మేరజాతి మయదామాని, స్మేరజాతిమయదామ్నాం సహస్రాణి = స్మేరజాతి మయ దామసహస్రాణి, తైః = స్మేరజాతిమయ దామ సహస్రైః.
బహురత్నక్షీరనీరనిధిమగ్నం: నీరాణాం నిధిః = నీరనిధిః క్షీరాణాం నీరనిధిః = క్షీరనీరనిధిః, బహూని చ తాని రత్నాని చ = బహురత్నాని, బహురత్నానాం క్షీరనీరనిధిః = బహురత్నక్షీరనీరనిధిః, బహురత్నక్షీర నీరనిధౌ మగ్నః = బహురత్నక్షీరనీరనిధి మగ్నః, తం = బహురత్న క్షీరనీరనిధిమగ్నం.

**భావము :**

ఈ నలమహారాజు వెలలేని రత్నములతో గూడిన, వికసించిన మాలతీ కుసుమ మాలికల వేలచే ఆ మహావిష్ణువును కప్పి బహురత్నములు గల క్షీర సాగరమందు ముంచెనో యనునట్లుండెను.

శ్లో. అక్షసూత్రగతపుష్కరబీజ
    శ్రేణి రస్యకరసఙ్కర మేత్య,
శౌరి సూక్తజపితుః పునరాపత్
    పద్మ సద్మ చరవాసవిలాసమ్॥ 46

ప. వి. అక్షసూత్రగతపుష్కర బీజశ్రేణిః - అస్య - కరసఙ్కరం - ఏత్య - శౌరిసూక్తజపితుః - పునః - ఆపత్ - పద్మసద్మచిరవాస విలాసమ్.

అర్థము: అక్షసూత్రగతపుష్కరబీజశ్రేణిః, అక్షసూత్ర = జపమాల యందు, గత = పొందిన, పుష్కరబీజ = పద్మబీజములయొక్క, శ్రేణిః = పఙ్క్తి, శౌరిసూక్త జపితుః; శౌరిసూక్త = పురుష సూక్తమును, జపితుః = జపించెడు, అస్య = ఈ నలుని యొక్క, కరసఙ్కరం, కర = హస్తముతో, సఙ్కరం = సంబన్ధమును, ఏత్య = పొంది, పునః = మరల, పద్మసద్మ చిరవాస విలాసం; పద్మ = పద్మమనెడి, సద్మ = ఇంట, చిరవాస = చాలాకాలము వసించుటయొక్క, విలాసం =

శోభను, ఆపత్ = పొందెను. నలుని హస్తము పద్మముతో సమానము గాన నా హస్తమును పొందుట వలన జిరకాలవాసపు విలాసమును బొందెనని యర్థము.

సమాసములు :

అక్షసూత్రగతపుష్కరబీజశ్రేణిః : అక్షాణాం సూత్రం = అక్షసూత్రం, అక్షసూత్రం గతాని = అక్షసూత్ర గతాని, పుష్కరాణాం బీజాని = పుష్కరబీజాని, అక్షసూత్ర గతాని చ తాని పుష్కరబీజాని చ = అక్షసూత్ర గతపుష్కరబీజాని, అక్షసూత్రగతపుష్కర బీజానాం శ్రేణిః = అక్షసూత్ర గత పుష్కర బీజశ్రేణిః.

కరసజ్కారం : కరేణ సజ్కారః = కర సజ్కారః, తం = కరసజ్కారం.

శౌరిసూక్త జపితుః : శౌరేః సూక్తం = శౌరిసూక్తం, శౌరిసూక్తస్య జపితా = శౌరిసూక్త జపితా. తస్య శౌరిసూక్త జపితుః.

పద్మ సద్మ చిరవాస విలాసం : పద్మమేవ సద్మ = పద్మ సద్మ పద్మసద్మని చిరం వాసః = పద్మసద్మచిరవాసః, పద్మ, సద్మ చిరవాసస్య విలాసః = పద్మసద్మచిరవాసవిలాసః, తం = పద్మసద్మచిరవాస విలాసం.

భావము :

ఆనలుని జపమాలయందు గూర్చబడిన, పద్మబీజముల పఙ్క్తి, పురుష సూక్తమును జపించెడి యానలుని హస్తమును బొందినదై, మరల పద్మమనెడి గృహమునందు నివసించెడి శోభను బొందినది. పద్మబీజములు పద్మమునం దుండుట సహజము. ఇవు రవి జపమాలయందు గూర్చబడినవై నలుని హస్త పద్మమును జేరినవి. కాన మరల నలుని హస్తమనెడి పద్మమునందు వానికి వాసమేర్పడినదని యాశయము.

శ్లో. కైటభారిపదయో ర్నతమూర్ధ్నా
సఙ్జితా విచికిల స్రగనేన ।
జహ్నుజేవ భువనప్రభుణాఽభూత్
సేవితానునయతాఽఽయతమానా ॥ 47

ప.వి. కైటాభారిపదయోః - నత మూర్ధ్నా. సఙ్జితా - విచికిలస్రక్ - అనేన - జహ్నుజా - ఇవ - భువనప్రభుణా - అభూత్ - సేవితా - అనునయతా - ఆయతమానా.

అర్థము: నతమూర్ధ్నా, నత = వంగిన, మూర్ధ్నా = తలగల్గిన, అనునయతా = స్తుతులచే భగవంతుని ప్రసన్నపరచుచున్న, భువనప్రభుణా =

భూలోకమున ప్రభువైన, అనేన = ఈనలునిచే, (భగీరథునిచేతను, లేదా జలమునకు ప్రభువైన వరుణునిచేతను, కైటభారిపదయోః, కైటభారి = విష్ణువుయొక్క, పదయోః = పాదములయందు, సక్జితా = సమర్పింపబడిన, (ఆసక్జితా = ఆసక్తినిపొందింపబడిన అనగా విష్ణుపాదములయందు జన్మించుటవలన భక్తి గలిగిన), ఆయతమానా; ఆయత = పొడవైన, మానా = కొలతగల, (భూమియందు వెడలుటకు ప్రయత్నము గల్గిన) (లేదా ఆయత = పొడవైన, మానా = అసూయను క్రోధమును గలిగిన) సేవితా = సుగంధద్రవ్యములతో నారాధింపబడిన (మూడులోకముల యందలి జనులచే పూజింపబడిన) విచికిలస్రక్ = మల్లెపూలమాల. జహ్నుజేవ = గఙ్గవలె, అభూత్ = అయ్యెను.

**సమాసములు :**

కైటభారిపదయోః : కైటభస్య అరిః = కైటభారిః, కైటభారేః పదే = కైటభారిపదే, తయోః = కైటభారిపదయోః.
నతమూర్ధ్నా : నతం మూర్ధ యస్య సః = నతమూర్ధా, తేన = నతమూర్ధ్నా.
విచికిలస్రక్ : విచికిలానాం స్రక్ = విచికిలస్రక్.
జహ్నుజా : జహ్నోః జాయత ఇతి = జహ్నుజా.
భువనప్రభుణా : భువనానాం ప్రభుః = భువనప్రభుః, తేన = భువనప్రభుణా.
ఆయతమానా : ఆయతః మానః యస్యాః సా = ఆయతమానా.

**భావము :**

భగవంతుని ప్రణామము గావించుటకై తలను వంచి స్తోత్రములతో భగవంతుని ప్రసన్నపరచుచున్న భువనప్రభువు అనగా భూలోకనాథుడగునలునిచే మల్లెపూలమాల దేవతాగృహమందలి విష్ణువుయొక్క పాదములయందు సమర్పించబడినది. గంగయొక్క పక్షమున. భువనప్రభువుచే అనగా భూలోక ప్రభువైన భగీరథునిచే యాగంగ విష్ణుపాదమును పొందింపబడినది. మరియు నాగంగ భువనప్రభువుచే ననగా నుదకములకు రాజైన వరుణునిచే విష్ణుపాదమును పొందింపబడినది.

ఆయతమానమైన అనగా పొడవైన కొలతగలిగిన యనగా సుదీర్ఘమైన లేదా భూమికి వెడలుటకు యత్నముచేయుచున్న, లేదా ఆయతమగు మానము గలిగిన అనగా దీర్ఘమైన యీర్ష్యను క్రోధమును వహించిన; సేవితమైన యనగా

నారాధింపబడిన, మరియొకవక్షమున సుగన్ధములచే నాదరింపబడిన, పశ్చాత్తరమున మూడులోకములయందలి జనులచే బూజింపబడిన యాదేవగృహమునందు మల్లెపూలమాల గంగవలె శోభించినది.

యుగ్మము

శ్లో. స్వానురాగ మనఘః కమలాయాం
సూచయన్నపి హృదిన్యసనేన
గౌరవం వ్యధితవాగధిదేవ్యాః
శ్రీగృహోర్ధ్వ నిజకణ్ఠనివేశాత్ ॥ 48

శ్లో. ఇత్యవేత్య వసునా బహునాఽపి
ప్రాప్నువన్నముద మర్చనయా సః ।
సూక్తిమౌక్తిక మయైరథ హారై
ర్భక్తిమైహత హరేరుపహారైః ॥ 49

ప.వి. స్వానురాగం - అనఘః - కమలాయాం -సూచయన్ - అపి - హృది- న్యసనేన - గౌరవం - వ్యధిత - వాగధిదేవ్యాః - శ్రీగృహోర్ధ్వ నిజకణ్ఠనివేశాత్ - ఇతి - అవేత్య - వసునా - బహునా - అపి - ప్రాప్నువన్ - న ముదం - అర్చనయా - సః - సూక్తిమౌక్తిక మయైః - అథ - హారైః - భక్తిం - ఐహత - హరేః - ఉపహారైః.

అర్థము. అనఘః = పాపములేని విష్ణువు, హృది = వక్షఃస్థలమునందు, న్యసనేన = ఉంచుటచే, అనగా లక్ష్మినుంచుటచే, కమలాయాం = లక్ష్మియందు, స్వానురాగం = తనయొక్క ప్రేమను, సూచయన్నపి = ప్రకటించుచున్నను, శ్రీగృహోర్ధ్వనిజకణ్ఠనివేశాత్, శ్రీ = లక్ష్మికి. గృహ = నివాసభూతమగు తనవక్షఃస్థలమునకంటెను, ఊర్ధ్వ = పైనున్న, నిజ = తనదగు, కణ్ఠ = కణ్ఠమునందు, నివేశాత్ = ఉంచుటవలన, వాగధిదేవ్యాః, వాక్ = విద్యలకు, అధిదేవ్యాః = అధిదేవతయగు సరస్వతికి, గౌరవం = పూజను అనగా లక్ష్మికంటె నధికముగా నాదరమును, వ్యధిత = ఉంచెను.

సః = ఆనలుడు, ఇతి = ముందు చెప్పిన విధముగా విష్ణువుయొక్క అభిప్రాయమును, అవేత్య = తెలిసికొని, బహునా = అధికమైనట్టి,

వసునా = ధనముచే అనగా లక్ష్మీరూపములగు రత్నాదులచే (లక్ష్మిచే); విహితయా = చేయబడిన, అర్చనయా (అపి) = పూజచేతను, ముదం = సంతోషమును, న ప్రాప్నువన్ = పొందనివాడై, అథ = పిదప, సూక్తి మౌక్తిక మయైః; సూక్తి = రసవన్తములైన పదములచే గూర్చబడిన, స్తోత్రములనెడి, మౌక్తికమయైః = ముత్తెముల సమూహరూపములగు, హారైః = (సరస్వతికి) హారరూపములైన కానుకలచే, హరేః = విష్ణువునకు, భక్తిం = ఐకాన్తికమగు సేవను, ఐహత = కోరెను. విష్ణువు లక్ష్మికంటెను సరస్వతికి నధికమగు గౌరవమును జూపెను. ఇందువలన సరస్వతిని అనగా స్తోత్రములను సాధనముగా నుంచుకొని చేసెడి యర్చన చేతనే యధికమగు భక్తి ప్రదర్శితమగునని తలంచి నలుడు సరస్వతీ మయములగు సూక్తములచే విష్ణువును బూజించెనని యర్థము.

సమాసములు :

స్వానురాగం : స్వస్య అనురాగః = స్వానురాగః. తం = స్వానురాగం.

వాగధిదేవ్యాః : వాచాం అధిదేవీ = వాగధిదేవీ, తస్యాః = వాగధిదేవ్యాః.

శ్రీగృహోర్ధ్వనిజకణ్ఠనివేశాత్ : శ్రియః గృహం = శ్రీగృహం, శ్రీగృహాత్ ఊర్ధ్వః = శ్రీగృహోర్ధ్వః, నిజశ్చాసౌ కణ్ఠశ్చ = నిజకణ్ఠః, శ్రీ గృహశ్చాసౌ నిజకణ్ఠశ్చ = శ్రీగృహోర్ధ్వనిజకణ్ఠః, శ్రీగృహోర్ధ్వనిజకణ్ఠే నివేశః = శ్రీగృహోర్ధ్వనిజకణ్ఠనివేశః తస్మాత్ = శ్రీగృహోర్ధ్వనిజకణ్ఠనివేశాత్.

సూక్తిమౌక్తికమయైః : సూక్తయ ఏవ మౌక్తికాని = సూక్తి మౌక్తికాని, సూక్తిమౌక్తికానాం వికారాః = సూక్తిమౌక్తిక మయాః, తైః = సూక్తిమౌక్తిక మయైః.

భావము :

విష్ణువు లక్ష్మిని తన వక్షఃస్థలము నందుంచుకొనుటచే నామెయందు దనురాగము జూపుచున్నను, ఆలక్ష్మీదేవికి నివాసస్థలమైన తన వక్షఃస్థనమునకంటెను పైనున్న తనకణ్ఠభూమియందు సరస్వతిని (వాక్కును) ఉంచుకొనుటవలన నా

సరస్వతీదేవికే గౌరవాధిక్యమును ప్రదర్శించెను. అనలుడు వైవిధముగా విష్ణువు యొక్క యాశయమును గ్రహించి యధికమైన రత్నాదిరూపమగు ధనముతో (లక్ష్మితో) చేయబడినపూజచేతను ప్రీతినిబొందక పిదప రసవన్తములగుపదము లచేగూర్చబడిన స్తోత్రము లనెడి ముత్తెంపు హారరూపములగు కానుకలచే నారాయణున కైకాన్తిక సేవను జేయుటకు గోరెను. అనగా నాస్తోత్రముల విష్ణువు నందు భక్తిని దర్శింపగోరెనని యర్థము విష్ణువు లక్ష్మికంటెను సరస్వతికే యధికమగు గౌరవము నిచ్చుటచే నాసరస్వతీరూపములగు స్తోత్రములనెడి సాధనములతో నావిష్ణువునర్చించినచో నధికభక్తి ప్రదర్శితమగునని భావించి, ఆ సరస్వతీమయములగు స్తుతులచే నావిష్ణువు నర్చించెనని యాశయము.

శ్లో. దూరతస్స్తుతి రవాగ్విషయ స్తే
రూప మస్మదభిధా స్తవ నిన్దా ।
తత్ క్షమస్వ యదహో ప్రలపా
మీత్యుక్తపూర్వమయ మేత దవోచత్ ॥ 58

ప.వి. దూరతః - స్తుతిః - అవాగ్విషయః - తే - రూపం - అస్మదభిధాః - తవ - నిన్దా - తత్ - క్షమస్వ - యత్ - అహం - ప్రలపామి - ఇతి - ఉక్తపూర్వం - అయం - ఏతత్ - అవోచత్.

అర్థము: హేభగవన్! = ఓభగవంతుడా! తే = నీయొక్క, రూపం = స్వరూపము, అవాగ్విషయః = మాటలకు విషయముకాదు. "యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ" యను శ్రుతి ననుసరించి యాభగవన్తుని స్వరూపము వాక్కులకు గోచరము గాదు. స్తుతిః = ఆభగవన్తుని కొనియాడుట, దూరతః = అసాధ్యము. నీస్వరూపము వాక్కుల కతీతమైనపుడు నీస్తుతి ఎట్లు సాధ్య మగును. కాన,అస్మదభిధాః = మామాటలు అనగా మేముచేసెడి స్తుతులు,తవ = నీకు, నిన్దా = దూషణ మగుచున్నది. పెక్కుగుణములుగల నిన్ను కొలదిపాటి గుణములను వెల్లడిచేయు మాటలతో నుతించుట, వాక్కులకు గోచరముకాని నిన్ను వాక్కులతో వర్ణించుట దూషణమే యగునని యర్థము. కావుననే, అహం = నేను, అనగా నలుడను, యత్ = దేనిని, ప్రలపామి = వదరుచున్నానో,

తత్ = దానిని, క్షమస్వ = క్షమించుము. ఇత్యుక్తి పూర్వం = అను నీ మాటను పూర్వ ముందునట్లుగా, అయం = ఈ నలుడు, ఏతత్ = చెప్పబోవు విషయమును, అవోచత్ = పలికెను.

సమాసములు :

అవాగ్విషయః వాచాం విషయః = వాగ్విషయః, వాగ్విషయో న భవతీతి = అవాగ్విషయః,
అస్మదభిధాః అస్మాకం అభిధాః = అస్మదభిధాః.
ఇత్యుక్తిపూర్వః : ఇతి ఉక్తిః పూర్వం యస్మిన్ కర్మణి యద్యథా భవతి తథా = ఇత్యుక్తి పూర్వం.

భావము :

ఓభగవంతుడా! నీస్వరూపము "యతో వాచో నివర్తన్తే" ఇత్యాది శ్రుతి ననుసరించి మాటలకందనిది. ఇక నిన్ను గొనియాడుట యెట్లు సాధ్యము. కావున మాస్తుతివచనము లన్నియు నీకు నిందయే యగుచున్నవి అనన్తగుణసంపన్నుడ వైన నిన్ను స్వల్పగుణములను మాత్రమే ప్రకటించెడి మామాటలతో నుతించుట దూషణమే యగును. కావున నేను చాపల్యముతో చెప్పిన నా వదరుబోతు మాటలను మన్నింపుము. అని చెప్పుచు నలుడు చెప్పబోవుచున్నాడు.

శ్లో. స్వప్రకాశ జడ ఏష జనస్తే
వర్ణనం యదభిలష్యతి కర్తుం ।
నన్వహర్పతిమహః ప్రతి స స్యా
న్న ప్రకాశనరసస్తమసః కిమ్ ॥ 51

ప.వి. స్వప్రకాశ! జడఃఏషః - జనః - తే - వర్ణనం - యత్ - అభిలష్యతి - కర్తుం - నను - అహర్పతిమహః - ప్రతి - సః - స్యాత్ - న - ప్రకాశనరసః - తమసః - కిమ్.

అర్థము: హే స్వప్రకాశ! = స్వయముగా ప్రకాశించునట్టి ఓ భగవంతుడా! "ఏష ఆత్మా స్వప్రకాశః" యను వేదాన్త వచనము ననుసరించి భగవన్తుడు స్వయం ప్రకాశుడని తెలియుచున్నది. జడః = మూఢమైన యనగా నవిద్యతో నావరింపబడిన, ఏష జనః = ఈజనము, తే = జ్ఞాన స్వరూపుడవైన నీ యొక్క, వర్ణనం = వర్ణించుటను, కర్తుం = చేయుటకు, యత్ = ఎందువలన

అభిలష్యతి = కోరుచున్నదో, నను = ఓమహావిష్ణూ! సః = ఆ యభిలాష, అహర్పతిమహః ప్రతి,అహర్పతి = సూర్యునియొక్క, మహః ప్రతి = వెలుతురునుద్దేశించి, తమసః = చీకటికి, ప్రకాశనరసః = తానువెలుగొందవలయు ననెడి కోరిక, న స్యాత్ కిం? = కాదా యేమి? తప్పక యగునని యర్థము. స్వయంప్రకాశకుడవైన నిన్ను వర్ణించెడి జడుడనగు నాయొక్క కోరిక, బహిరంగ ప్రకాశము గల్గిన సూర్యుని ప్రకాశపరచుటకై చీకటియొక్క కోరికవలె రాణింపదు. తేజస్సుచే నశింపదగిన చీకటి తేజోమయుడగు సూర్యునకెట్లు ప్రకాశమును కలిగింప జాలదో యట్లే నీ యొక్క స్వయం ప్రకాశముచే నశింపదగు జడత్వముగల్గిన నేను నావర్ణనములతో నిన్ను ప్రకాశింప జేయజాలనని యర్థము.

సమాసములు :

స్వప్రకాశ!-స్వేన్య ప్రకాశః యస్య సః = స్వప్రకాశః. తస్య సంబుద్ధి స్వప్రకాశ!
అహర్పతిమహః- అహ్నః పతిః = అహర్పతిః, అహర్పతేః మహః = అహర్పతి మహః.
ప్రకాశనరసః ప్రకాశనే రసః = ప్రకాశనరసః

భావము :

స్వప్రకాశ శీలుడవగు భగవంతుడా! అవిద్యారూపమగు నావరణముతో గూడి జడుడైన యీతడు నీగుణవర్ణనము చేయగోరుట సూర్యు నుద్దేశించి యంధకారము తాను ప్రకాశింపగోరుట వంటిది. లేదా సూర్యునకు దివిటీపట్టుట వంటిది. అనగా తేజస్సుతో నశించెడి చీకటి తేజోరాశియగు సూర్యునెదుట ప్రకాశింపఁగోరుట వ్యర్థముగదా! అవిధముగనే భగవంతుని స్వప్రకాశముచే నశింపదగిన జడత్వముగల వ్యక్తి ఆ స్వయంప్రకాశుని గూర్చి ప్రకాశనాత్మకమగు వర్ణనము చేయుట పోలియున్నది.

శ్లో. మైవ వాఙ్మనసయో ర్విషయోఽభూ
స్త్వాం పునర్న కథ ముద్దిశతాం తే ।
ఉత్క_చాతకయుగస్య ఘన స్స్యాత్
తృప్తయే ఘనమనాప్నువతోఽపి॥ 52

ప వి మా - ఏవ - వాఙ్మనసయోః - విషయః - భూః - త్వాం - పునః - స - కథం-ఉద్దిశతాం - తే-ఉత్క-చాతకయుగస్య - ఘనః - స్యాత్ - తృప్తయే - ఘనం - అనాప్నువతః - అపి.

అర్థము: హేవిష్ణో! = ఓవిష్ణూ! వాఙ్మనసయోః, వాక్ = వచనమునకు, మనసయోః = చిత్తమునకు, విషయః = గోచరుడవుగా, మైవ భూః = కావలదు, పునః = కాని, త్వాం = నిన్ను, కథం = ఎట్లు, నఉద్దిశతాం = చూడము. అనగా నిన్ను గురించి ఎట్లు ప్రవర్తింపమని యర్థము. తథాహి = అది యుక్తమే. ఘనం = మేఘమును, అనాప్నువతోఽపి = దూరమునం దుండుటవలన పొందక పోయినను, ఉత్క-చాతకయుగస్య, ఉత్క = మేఘమునకై యుత్కంఠగల్గిన, చాతకయుగస్య = చాతక పక్షులజంటకు, తృప్తయే = తృప్తికై, యనగా జలమొసంగి ప్రీతి కలిగించుటకు, ఘనః = మేఘము స్యాత్ = స్వయముగనే ప్రవర్తించును. చాతకముల జంటకు గోచరముగాని మేఘ మెట్లు స్వయముగనే వాని తృప్తికై ప్రవర్తించునో, అట్లే అవాఙ్మనస గోచరుడవగు నీవు నా తృప్తికై ప్రవర్తింతువు. కావున నేను నిన్ను వర్ణించుటనుండి విరమించను.

సమాసములు :

వాఙ్మనసయోః -వాక్ చ మనశ్చ = వాఙ్మనసే, తయోః = వాఙ్మనసయోః.

ఉత్క-చాతకయుగస్య - ఉత్కౌ చ తౌ చాతకౌ = ఉత్క-చాతకౌ, ఉత్క-చాతకయోః యుగం = ఉత్క-చాతకయుగం, తస్య = ఉత్క-చాతకయుగస్య

అనాప్నువతః -న అప్నువన్ = అనాప్నువన్,తస్య = అనాప్నువతః.

భావము :

ఓవిష్ణూ! వాక్కునకును మనస్సునకును నీవు గోచరము గావలదు. కాని వాఙ్మనస్సులు రెండును నిన్నేల యుద్దేశించి ప్రవర్తింపవు. అది యుక్తమే. దూరమునం దుండుటవలన మేఘమును పొందలేక పోయినను ఆమేఘమునకై యుత్కంఠగలిగిన చాతకపక్షుల జంటకు జలమొసంగి తృప్తికలిగించుటకై

మేఘమే తనంతటతానే వానితృప్తికై ప్రవర్తించును. కాన నాచాతకముల జంటకు గోచరము కాకపోయినను మేఘమెట్లు తనంతట తానే వాని తృప్తికై ప్రవర్తించునో, అట్లు సాజ్జనసులకు గోచరము కాకపోయినను నీవు స్వయముగనే నాతృప్తికై ప్రవర్తింతువు. కాన నిన్ను వర్ణించునట్టి ప్రయత్నమును నేను మానను.

శ్లో. ఛద్మమత్స్యవపుష స్తవ
పుచ్ఛాస్ఫాలనా జ్జల మివోద్ధుతమబ్ధేః
శ్వైత్య మేత్య గగనాఙ్గణసఙ్గా
దావిర స్తి విబుధాలయ గఙ్గా॥ 53

ప. వి. ఛద్మమత్స్యవపుషః - తవ - పుచ్ఛాస్ఫాలనాత్ - జలం - ఇవ - ఉద్ధుతం - అబ్ధేః - శ్వైత్యం - ఏత్య - గగనాఙ్గణసఙ్గాత్ - ఆవిః - అస్తి - విబుధాలయ గఙ్గా.

అర్థము: హేవిష్ణో! = ఓవిష్ణూ! ఛద్మమత్స్యవపుష, ఛద్మ = కపటముతో, మత్స్య = చేపయొక్క, వపుషః = శరీరముగల, తవ = నీయొక్క, పుచ్ఛ = తోకయొక్క, ఆస్ఫాలనాత్ = దెబ్బవలన, అబ్ధేః = సముద్రమునుండి, ఉద్ధుతం = పైకివిసరబడిన, జలం = జలము, గగనాఙ్గణ సఙ్గాత్, గగన = ఆకసముయొక్క, అఙ్గణ = ముంగిలి తోటి, సఙ్గాత్ = సంబంధమువలన, శ్వైత్యం = తెల్లదనమును, ఏత్య = పొంది, విబుధాలయగఙ్గా, విబుధాలయ = స్వర్గమందలి, గఙ్గా = గఙ్గ, ఆవిరస్తీవ = ఉద్భవించుచున్నదో యనునట్లున్నది. నీలవర్ణములు గల సముద్రజలములు ఆకసమందలి వెలుగును దాకినందు వలననో యనునట్లు తెల్లనివిగా గావవచ్చుచున్నవని యర్థము.

సమాసములు :

ఛద్మమత్స్యవపుషః :- మత్స్యస్య వపుః = మత్స్యవపుః, ఛద్మనా మత్స్యవపుః యస్య సః = ఛద్మ మత్స్య వపుః, తస్య = ఛద్మమత్స్య వపుషః.

పుచ్ఛాస్ఫాలనాత్ : పుచ్ఛస్య ఆస్ఫాలనం = పుచ్ఛాస్ఫాలనం, తస్మాత్ = పుచ్ఛాస్ఫాలనాత్.

శైవ్యత్యం : శ్వేతస్య భావః = శైవ్యత్యం, తత్ = శైవ్యత్యం.

గగనాఙ్గణ సఙ్గాత్ : గగనస్య అఙ్గణం = గగనాఙ్గణం, గగనాఙ్గణస్య సఙ్గః = గగనాఙ్గణసఙ్గః, తస్మాత్ = గగనాఙ్గణ సఙ్గాత్.

విబుధాలయగఙ్గా : విబుధానాం ఆలయః = విబుధాలయః, విబుధాలయే గఙ్గా = విబుధాలయ గఙ్గా.

**భావము :**

ఓ విష్ణూ ! వేదముల నపహరించిన సోమకాసురుని సంహరించుట యను వ్యాజముతో మత్స్య దేహము నెత్తి తోకతో గొట్టగనే సాగరమునుండి పైకి వెదజల్లబడిన నీరు ఆకసమునంటి తెల్లదనము నొంది స్వర్గలోకమందలి గంగా నదిగా నుద్భవించినదో యను నట్లున్నది.

శ్లో. భూరి సృష్టి ధృత భూవలయానాం
పృష్ఠసీమని కిణై రివ చక్రైః।
చుమ్బితాఽవతు జగత్ క్షితి రక్షా
కర్మఠస్య కమఠ స్తవ మూర్తిః॥ 54

ప. వి. భూరిసృష్టి ధృత భూవలయానాం - పృష్ఠసీమని - కిణైః - ఇవ - చక్రైః - చుమ్బితా - అవతు - జగత్ - క్షితిరక్షాకర్మఠస్య - కమఠః - తవ - మూర్తిః.

అర్థము: హే భగవన్ = ఓ భగవన్తుడా ! పృష్ఠసీమని = వీపుమీద, భూరిసృష్టి ధృత భూవలయానాం, భూరి = (ప్రతి కల్పమునందు కొత్తసృష్టిని జేయుట వలన) పెక్కులగు, సృష్టి = సృజించు కార్యముల యందు, ధృత = వహింప బడిన, భూవలయానాం = భూమణ్డలముల యొక్క, కిణై రివ = మాటి మాటికి మోయుటచే నేర్పడిన యొరిపిడి వలని మచ్చలో యనునట్లున్న, చక్రైః = చక్రాకారపు గుర్తులచే, చుమ్బితా = ఆ యా స్థానముల యందుదాక బడినదై, క్షితిరక్షా కర్మఠస్య, క్షితి = భూమిని, రక్షా = రక్షించు విషయమున, కర్మఠస్య = సమర్థుడైన,

తవ = నీకు సంబంధించిన, కమఠస్య = కూర్మము యొక్క, మూర్తిః = శరీరము, జగత్ = లోకమును, అవతు = రక్షించుగాత.

సమాసములు :

భూరిసృష్టి ధృత భూవలయానాం : భూరయశ్చ తాః సృష్టయశ్చ = భూరిసృష్టయః, భువాం వలయాః = భూవలయాః, భూరిసృష్టిషు ధృతాః = భూరిసృష్టి ధృతాః, భూరిసృష్టి ధృతాశ్చ తే భూవలయాశ్చ = భూరిసృష్టి ధృతభూవలయాః, తేషాం = భూరిసృష్టిధృత భూవలయానాం.
పృష్ఠసీమని : పృష్ఠస్య సీమ = పృష్ఠసీమ, తస్మిన్ = పృష్ఠసీమని.
క్షితిరక్షా కర్మఠస్య : క్షితేః రక్షా = క్షితిరక్షా, క్షితిరక్షాయాం కర్మఠః = క్షితిరక్షా కర్మఠః, తస్య క్షితిరక్షా కర్మఠస్య.

భావము :

ఓ భగవన్తుడా ! ప్రతికల్పమునందు పెక్కు నూతన సృష్టులు చేయుట వలన నాయా సృష్టులయందు నిర్మింపబడిన భూవలయములను వీపున మోయుటచే వాని యొరిపిడి వలని గాయపు మచ్చలనెడి చక్రాకారపు చిహ్నములచే నందందు దాకబడినదియు భూరక్షణయందు సమర్థత గలదియు నగు నీ కూర్మావతార మందలి శరీరము భూమిని రక్షించుగాత.

శ్లో. దిక్షు యత్ఖుర చతుష్టయ ముద్రా
మభ్యవైమిచతురోఽపి సముద్రాన్।
తస్య పౌత్రివపుష స్తవ దంష్ట్రా
తుష్టయేఽస్తు మమవాస్తు జగత్యాః॥ 55

ప. వి. దిక్షు - యత్ఖుర చతుష్టయముద్రామ్ - అభ్యవైమి - చతురః - అపి - సముద్రాన్ - తస్య - పౌత్రివపుషః - తవ - దంష్ట్రా - తుష్టయే - మమ - వాస్తు - జగత్యాః.

అర్థము: హే విష్ణో ! - ఓ విష్ణూ !, దిక్షు = నాలుగు దిక్కులయందు, చతురః నాలుగు, సముద్రానపి = సముద్రములను సైతము, యత్ఖుర చతుష్టయ ముద్రాం, యత్ = ఏ వరాహమూర్తి యొక్క, ఖురచతుష్టయ =

నాలుగు గిట్టలయొక్క, ముద్రాం = గుర్తులుగా అనగా గిట్టలవలన నేర్పడిన గుంటలుగా, అభ్యవైమి = తెలుసుకొనుచున్నానో; తస్య = ఆ, పౌత్రివపుషః = వరాహమూర్తి గల్గిన, తవ = నీ యొక్క, జగత్యాః = భూమికి సంబంధించిన, వాస్తు = నివాసస్థలము, రసాతలమునుండి పైకెత్తి కోరపై భూమిని స్థాపించుకొనుటచే నివాసస్థలమైన, దంష్ట్రా = నీ విశాల మైన దంతము, మమ = నాకు, తుష్టయే = కోరిక తీరుట వలన కలిగిన సంతోషమునకై, అస్తు = అగునుగాత.

సమాసములు :

యత్ఖుర చతుష్టయముద్రాం : ఖురాణాం చతుష్టయం = ఖురచతుష్టయం, యస్య ఖుర చతుష్టయం = యత్ఖుర చతుష్టయం, యత్ఖుర చతుష్టయస్య ముద్రా = యత్ఖుర చతుష్టయ ముద్రా, తాం = యత్ఖుర చతుష్టయ ముద్రాం.

పౌత్రివపుషః : పౌత్రిణః ఇదం = పౌత్రి; పౌత్రి వపుః యస్య సః = పౌత్రివపుః, తస్య = పౌత్రివపుషః.

భావము :

ఓ విష్ణూ ! నాలుగు దిక్కుల యందు నున్న నాలుగు సముద్రములు వరాహమూర్తివైన నీ నాలుగు పాదములలోని గిట్టల త్రొక్కిడిచే నేర్పడినవని నాకు తెలియును. అట్టి వరాహమా ! నీ యొక్క కోర భూదేవి నివాస స్థలము. ఏలయనగా నా భూమిని రసాతలము నుండి పైకి దీసి నీ కోరపై నుంచుకొంటివి. అట్లుంచుకొనుట వలన నీ కోర భూదేవతకు నెలవైనది. అట్టి నీ కోర యనబడు విశాలదంతము నా కోరికలను తీర్చి నన్ను ప్రీతుని చేయుగాత.

శ్లో. ఉద్ధృతిస్థల దిలాపరిరమ్భా
ల్లోమభిర్బహిరితై ర్బహుధృష్టైః ।
బ్రాహ్మ మణ్డ మభవ ద్భలినీపం
కేలికోల తవ తత్ర న మాతుః. 56

ప. వి. ఉద్ధృతి స్ఖలదిలా పరిరమ్భాత్ - లోమభిః - బహిరితైః - బహుదృష్టైః - బ్రాహ్మం - అణ్డం - అభవత్ - బలినీపం - కేలికోల - తవ - తత్ర - న- మాతుః.

అర్థము: హే కేలికోల ! = లీలకై వరాహముగా నవతరించిన ఓ భగవన్తుడా ! తత్ర = ఆ బ్రహ్మాణ్డ మందు, న మాతుః = పట్టనటువంటి, తవ = నీ యొక్క, ఉద్ధృతి స్ఖలదిలా పరిరమ్భాత్, ఉద్ధృతి = జలము నుండి పైకెత్తిన సమయము నందు, స్ఖలత్ = జారుచున్న, ఇలా = భూమి యొక్క, పరిరమ్భాత్ = ఆలింగనము వలన, బహుహృష్టైః, బహు = అధికముగా, హృష్టైః = నిక్కపొడుచుకొని, బహిః = బ్రహ్మాణ్డమునకు వెలుపలి ప్రదేశమునకు, ఇతైః = పొందిన, లోమభిః = వెంట్రుకలచే, బ్రాహ్మం = బ్రహ్మకు సంబంధించిన, అణ్డం = అణ్డము, అనగా బ్రహ్మాణ్డము, బలినీపం (ఇవ) = పూజకై యవసరమగు కడిమిపూవో యనునట్లు, అభవత్ = అయెను.

సమాసములు :

ఉద్ధృతి స్ఖలదిలా పరిరమ్భాత్ : ఉద్ధృతా చ సా స్ఖలన్తీ చ = ఉద్ధృత స్ఖలన్తీ, ఉద్ధృతస్ఖలన్తీచ సా ఇలా = ఉద్ధృతిస్ఖలదిలా, ఉద్ధృతిస్ఖల దిలాయాః పరిరమ్భః = ఉద్ధృతిస్ఖలదిలా పరిరమ్భః, తస్మాత్ = ఉద్ధృతిస్ఖలదిలా పరిరమ్భాత్.

బహుహృష్టైః : బహు హృష్టాని = బహుహృష్టాని, తైః = బహుహృష్టైః.

బ్రాహ్మమ్ : బ్రహ్మణః ఇదం = బ్రాహ్మమ్.

బలినీపం : బలేః నీపం = బలినీపం.

కేలికోలః : కేలేఃకోలం = కేలి కోలః, తస్య సంబుద్ధిః = హే కేలికోల.

భావము :

విలాసముగా వరాహావతారమెత్తిన ఓ భగవన్తుడా ! నీ శరీరము చాలా పెద్దదిగా నుండుటవలన నా బ్రహ్మాండ మందు పట్టనటువంటిదై నీవు గావించిన యుద్ధరణక్రియ యందు అనగా భూదేవిని పాతాళము నుండి పైకి తెచ్చెడి క్రియ

యందు జారిపోవుచున్న యా భూదేవిని జారిపోనీయక గట్టిగా కౌగిలించుకొనుట వలన (పట్టుకొనుట వలన) మిక్కుటముగా నుప్పవించినవై బ్రహ్మాండమునకును వెలుపలికిని చొచ్చుకొని వచ్చినట్టి పులకములచే నాబ్రహ్మాణ్డము నీ యొక్క పూజార్థమైన కడిమి పూవువలె నైనది.

శ్లో. దానవౌఘ గహనప్రభవ స్త్వం
సింహ! మామవ రవై ర్ఘనఘోరైః।
వైరిదారిదివిషత్సుకృతాస్త్ర
గ్రామసమ్భవ భవన్మనుజార్థః॥ 57

ప. వి. దానవౌఘ గహనప్రభవః - త్వం - సింహ! - అవ - రవైః - ఘన ఘోరైః - వైరిదారి దివిషత్సుకృతాస్త్ర గ్రామసమ్భవ భవన్మనుజార్థః.

అర్థము. హేసింహ! = ఓ నారసింహమూర్తిని ధరించిన విష్ణూ! దానవౌఘ గహనప్రభవః, దానవ = రాక్షసులయొక్క, ఓఘ = సమూహమనెడి, గహన = అరణ్యమందు, అనగా వెక్కుదానవులకు అధిపతియగు హిరణ్యకశిపు వంటి వారనెడి యరణ్యమునందు అనగా హింసా స్వభావము గలిగిన రాక్షసుల సమూహముచే నధిష్ఠింపబడుట వలన చొరరాని యరణ్యమందు, ప్రభవః = ఉత్పత్తి గల్గిన, (దీనిచే సింహ శరీరధారణమున కౌచిత్యము తెలుపబడితది. ఏలయనగా సింహము వనమందు జన్మించునుకదా) తథా = అట్లే, వైరిదారిదివిషత్సుకృతాస్త్ర గ్రామసంభవభవన్మనుజార్థః, వైరి = శత్రువులను, దారి = నాశము చేసెడి, దివిషత్ = దేవతలయొక్క, సుకృత = పుణ్యము లనెడి, అస్త్ర = ఆయుధములయొక్క, గ్రామ = సమూహమనెడి, గ్రామ = గ్రామమునందు, సంభవ = ఉత్పత్తి కలిగినదై, భవన్ = అగుచున్న, మనుజ = నరాకారమనెడి, అర్ధః = సగపాలుగలిగిన, (ఇట్లు చెప్పుటచే దేవతల కుపకరించెడి నరుడుగా జన్మించుట కౌచిత్యము చెప్పబడి నట్లాయెను. ఏలయనగా నరుడు గ్రామమునందు జన్మించునుగదా!) త్వం = నీవు, ఘనఘోరైః, ఘన = నిరంతరములును, ఘోరైః = భయఙ్కరములునగు, రవైః = గర్జనధ్వనులచే, మాం = నన్ను, అవ = రక్షింపుము.

**సమాసములు :**

దానవౌఘగహనప్రభవః : దానవానాం ఓఘః = దానవౌఘః, దానవౌఘ ఏవ గహనం = దానవౌఘగహనం, దానవౌఘగహనం ప్రభవః యస్య సః = దానవౌఘగహనప్రభవః.

వైరిదారి దివిషత్సుకృతాస్త్ర గ్రామసంభవ భవన్మనుజార్ధః : వైరిణః దారయన్తీతి = వైరిదారీణి, దివిషతాం సుకృతాని = దివిషత్సుకృతాని, వైరిదారీణి చ తాని దివిషత్సుకృతాని చ = వైరిదారి దివిషత్సుకృతాని, వైరిదారి దివిషత్సుకృతాన్యేవ అస్త్రాణి = వైరిదారి దివిషత్సుకృతాస్త్రాణి, వైరిదారి దివిషత్సుకృతాస్త్రాణాం గ్రామ ఏవ గ్రామః వైరిదారి దివిషత్సుకృతాస్త్ర గ్రామః, వైరిదారి దివిషత్సుకృతాస్త్ర గ్రామాత్ సంభవః యస్య సః = వైరిదారి దివిషత్సుకృతాస్త్ర గ్రామసమ్భవః, వైరిదారి దివిషత్సుకృతాస్త్ర గ్రామ సంభవ శ్చాసౌ భవంశ్చ = వైరిదారి దివిషత్సుకృతాస్త్ర గ్రామసంభవ భవన్, మనుజ ఏవ అర్ధం యస్య సః = మనుజార్ధః, వైరిదారి దివిషత్సుకృతాస్త్ర గ్రామసంభవం శ్చాసౌ మనుజార్ధశ్చ = వైరిదారి దివిషత్సుకృతాస్త్ర గ్రామసంభవ భవన్ మనుజార్ధః.

**భావము :**

ఓ నృసింహమూర్తివగు విష్ణూ! రాక్షసుల మూకయనెడి చొరరాని యడవి యందు జన్మించిన సింహమా! శత్రువులను సంహరింపగల దేవతల షణ్యము లనెడి యాయుధగ్రామము లనెడి గ్రామమునందు జన్మించిన మానవ శరీరము నందలి యర్ధభాగమును ధరించిన నీవు నిరన్తరములును భయఙ్కరములునగు గర్జనధ్వనులచే నన్ను కావుము.

శ్లో. దైత్యభర్తు రుదరాన్ధు నివిష్టాం
శక్రసమ్పద మివోద్ధరత స్తే।
పాతు పాణి సృణిపంచకమస్మాం
శ్ఛిన్నరజ్జువి భలగ్నతద న్త్రిమ్॥ 58

ప. వి. దైత్యభర్తుః - ఉదరాన్ధునివిష్టాం - శక్రసమ్పదం - ఇవ-ఉద్ధరతః - తే - పాతు - పాణిసృణిపంచకం - అస్మాన్ - ఛిన్నరజ్జునిభలగ్నతదస్త్రిమ్.

అర్థము: హే నరసింహ = ఓ నరసింహా! దైత్యభర్తుః = రాక్షసుల పాలించెడి హిరణ్యకశిపునియొక్క, ఉదరాన్ధునివిష్టాం, ఉదర = బొజ్జ యనెడి అన్ధు = బావియన్దు, నివిష్టాం = మునిగియున్న, శక్రసమ్పదం = ఇన్ద్రుని సమ్పదను, ఉద్ధరతః = వెలికి దీయుచున్న, తే = నీయొక్క, ఛిన్నరజ్జునిభలగ్న తదస్త్రిం, ఛిన్న = తెగిన, రజ్జు = దారముతో, నిభ = సమానములైన, లగ్న = తగిలిన, తత్ = ఆ హిరణ్యకశిపునియొక్క, అస్త్రిం = పేగులుగల్గిన, పాణిసృణి పంచకం, పాణి = హస్తముయొక్క, సృణి = గోరులయొక్క, పంచకం = ఐదు, అస్మాన్ = మమ్ములను, పాతు = కాచునుగాత.

సమాసములు :

దైత్యభర్తుః : దైత్యానాం భర్తా = దైత్యభర్తా, తస్య = దైత్యభర్తుః.
ఉదరాన్ధునివిష్టాం : ఉదరమేవ అన్ధుః = ఉదరాన్ధుః, ఉదరాన్ధౌ నివిష్టా = ఉదరాన్ధునివిష్టా, తాం = ఉదరాన్ధునివిష్టాం.
శక్రసమ్పదం : శక్రస్య సమ్పత్ = శక్రసమ్పత్, తాం = శక్రసమ్పదం.
పాణిసృణిపంచకం: పాణేః సృణయః = పాణిసృణయః, పాణిసృణీనాం పంచకం = పాణిసృణిపంచకం.
ఛిన్నరజ్జునిభలగ్నతదస్త్రిం : ఛిన్నా చాసౌ రజ్జుశ్చ = ఛిన్నరజ్జుః ఛిన్నరజ్జునా సదృశం = ఛిన్నరజ్జునిభం, తస్య అస్త్రిం = తదస్త్రిం, లగ్నం చ తత్ తదస్త్రిం చ = లగ్నతదస్త్రిం. ఛిన్నరజ్జునిభం లగ్నతదస్త్రిం యస్మిన్ తత్ = ఛిన్నరజ్జునిభలగ్నతదస్త్రిం.

భావము :

ఓనరసింహా! రాక్షసరాజగు హిరణ్యకశివుని యుదర మనెడి బావియందు మునిగియున్న ఇంద్రునిసంపదను వెలికి దీయుచున్నట్లున్న నీయొక్క హస్తము

లోని యంకుశములతో సమానములైనవై తెగిన దారములవలె దగుల్కొనిన పేగులతో కూడినట్టి నీచేతిగోళ్ళయొక్క యైదనెడి సంఖ్య నన్ను కాచును గాత. బావిలో చేం(త్రాటితో వెగిపడిన పాత్ర.. మున్నగువానిని నంకుశమువలె వంపులు తిరిగిన పాతాళభేది మున్నగు సాధనములతో వెలికిదీయునట్లు, హిరణ్యకశిపుని యుదరమనెడి బావియందు మునిగియున్న యింద్రసంపదను పేగులనెడి దారములతో నృసింహస్వామి తనగోరులనెడి పాతాళభేదిసాధనములతో వెలికితీసెనని యర్థము.

శ్లో. స్వేన పూర్యత ఇయం సకలాశా

భో! బలే! న మమ కిం భవతేతి।

త్వం వటుః కపట వాచి పటీయాన్

దేహి వామన! మనః ప్రమదం నః॥ 59

ప.వి. స్వేన - పూర్యతే - ఇయం - సకలాశా - భోః - బలే - న - మమ - కిం - భవతా - ఇతి - త్వం - వటుః - కపటవాచి - పటీయాన్ - దేహి - వామన - మనః ప్రమదం - నః.

అర్థము: భోః = ఓ, బలే! = బలియను రాక్షసరాజా! భవతా = నీచే, ఇయం = ఈ, సకలాశా = సకల = సమస్త లోకముల యొక్క, ఆశా = కోరిక, స్వేన, ధనముచే. ననగా ధనము నొసంగుటచే. పూర్యతే = నింప బడుచున్నది. మమ = నాయొక్క, ఆశా = కోరిక, కిం న పూర్యతే = నింపబడదా యేమి? పక్షాన్తరమున. భో బలే! = ఓ బలి చక్రవర్తీ! భవతా = నీచే, ఇయం = ఈ. సకలా = సమస్తమైన, ఆశా = దిక్కు, స్వేన = తనదగు. బలేన = శక్తిచే, పూర్యతే = వ్యాపింపబడుచున్నది. మమ = నాయొక్క, ఆశా = దిక్కు, కిం పూర్యతే = పూరింప బడు చున్నదా యేమి? పూరింపబడదని యర్థము, నాయొక్క వైకుంఠలోకమును వ్యాపించుటయందు నీకు సామర్థ్యము లేదని యర్థము లేదా! మమ కిం = నాకేమి పయోజనము. అంతటితో నాకు ప్రయోజన మేమున్నది? కావున నీకు సర్వదిక్కులయందు నధికార మేర్పడినచో నాకు లాభము కాని హానికాని లేదు. హే వామన! = పరుగుజ్జు శరీరముగల వామన స్వామీ! ఇతి = ఇటువంటి, కపటవాచి = కపటవచనమునందు, పటీ

యాన్ = సమర్థుడైనటువంటి, వటుః = బాలబ్రహ్మచారియగు, త్వం = నీవు, నః = మాయొక్క, మనసః = మనసునకు, ప్రమదం = సంతోషమును, అనగా ఇష్ట సంపాదనముతో సంతోషమును. దేహి = కల్పింపుము.

సమాసములు :

సకలాశా : సకలానాం ఆశా = సకలాశా

కపటవాచి : కపటయుక్తావాక్ = కపటవాక్, తస్యాం = కపటవాచి,

భావము :

ఓ బలిచక్రవర్తీ! నీవు సకలజనులయొక్క మనోరథముల ధనము నొసంగి తీర్చుచున్నావు. నామనోరథమును తీర్చవా యేమి. అనగా తప్పక తీర్చగలవని యర్థము. పక్షాన్తరమున ఓ రాజా! నీవు నీసామర్థ్యముచే దిక్కుల నన్నింటిని నింపుచున్నావు. కాని నాయొక్క దిక్కగు వైకుంఠమును నింపగలవా? నింపలేవు. దానిని వ్యాపించుటకు దగిన సామర్థ్యము నీకు లేదు. లేదా ఆవిషయమువలన నాకేమి ప్రయోజనము. నేను మూడడుగుల భూమినే కోరుచున్నాను. దానికంటె నధికమగు భూమితో నాకేమి ప్రయోజనము! కావున నీకు సకల దిక్కులయందు నధికారమున్నచో నాకు లాభముకాని నష్టముకాని లేదు. ఇట్లే విధమగు కోరికలేక పోయినను కపటపుకోరికను వెలిబుచ్చుటయందు సమర్థుడవగు బాలబ్రహ్మచారియైన నీవు మాకోరికలను నెరవేర్చి మామనస్సునకు సంతోషమును చేకూర్చుము.

శ్లో. దానవారిరసికాయ విభూతేః
వశ్మి తేఽస్మి సుతరాం ప్రతిపత్తిమ్।
ఇత్యుదగ్ర పులకం బలినోక్తం
త్వాంనమామి కృతవామనమాయమ్. 60

ప. వి. దానవారిరసికాయ - విభూతేః - వశ్మి - తే - అస్మి - సుతరాం - ప్రతిపత్తుం - ఇతి - ఉదగ్రపులకం - బలినా - ఉక్తం - త్వాం - నమామి - కృతవామన మాయమ్.

అర్థము: హే వామన! — ఓ వామనస్వామీ! అస్మి — నేను, దానవారిరసికాయ. దాన — త్యాగమునకు సంబంధించిన, వారి — నీటికి. అనగా దాన సఙ్కల్పమునకు సంబంధించిన యుదకముపై, రసికాయ — అనురాగము గలిగిన అనగా ప్రతిగ్రహమును గోరునట్టి తే — నీ యొక్క, విభూతేః — సంపదకు, సుతరాం — అధికమైన, ప్రతిపత్తిం — దానమును వశ్మి — కోరుచున్నాను. పక్షాన్తరమున, హే వామన! — ఓవామనస్వామీ! దానవారిః, దానవ — రాక్షసులకు, అరిః — శత్రువుగా, అసి — అగు చున్నావు. అనగా సాక్షాత్ విష్ణువుగా నున్నావు. (కావుననే)అస్మి — నేను, తే — నీయొక్క, కాయవిభూతేః — శరీరవైభవమునకు, అనగా త్రివిక్రమమూర్తిని గ్రహించుటవలన నేర్పడిన శరీరవైభవముయొక్క, సుతరాం — మిక్కిలి, ప్రతిపత్తిం — జ్ఞానమును, వశ్మి — కోరుచున్నాను. లేదా నీస్వరూపమును తెలియ కోరికను దర్శింతును. ఇతి — ఇట్లు, ఉదగ్రపులకం, ఉదగ్ర — భక్త్యతిశయముచే నధికముగా నిక్కపొడుచు కొనిన, పులకం — రోమాంచములు గలిగినట్లుగా, బలినా — బలిచక్రవర్తి చేత, ఉక్తం — చెప్పబడిన, కృతవామన మాయం, కృత — చేయబడిన వామన — వామనాకారమును ధరించుటయనెడి, మాయం — కపటముగల. త్వాం — నిన్ను, నమామి — నమస్కరింతును.

సమాసములు :

దానవారిరసికాయ : దానార్థం వారి — దానవారి, దానవారిణః రసికః — దానవారి రసికః, తస్మై — దానవారి రసికాయ, పక్షాన్తరమున

దానవారిః : దానవానాం అరిః — దానవారిః.

కాయవిభూతేః : కాయస్య విభూతిః — కాయవిభూతిః, తస్యాః — కాయ విభూతేః.

ఉదగ్రపులకం : ఉదగ్రాః పులకాః యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా — ఉదగ్రపులకం.

కృతవామన మాయం : వామన ఇతి మాయా — వామనమాయా, కృతా వామనమాయా యేన సః — కృతవామనమాయః, తం — కృతవామన మాయం.

భావము :

ఓ వామనా! నేను దానోదకమును గోరునట్టి నీకు నాసంపద నెక్కువగా నీయగోరుచున్నాను. పక్షాన్తరమున:- ఓ వామనా! నీవు దానవులకు శత్రువైన శ్రీమహావిష్ణువుగా నున్నావు. కావున నేను విక్రమావతారము నెత్తుటచే గలుగు నీ శరీర వైభవమును గూర్చిన జ్ఞానమును ఎక్కువగా గోరుదును. ఇట్లు పులకములు నిక్కబొడుచుకొనునట్లు. బలిచక్రవర్తిచే చెప్పబడిన మరుగుజ్జు మాయను వహించిన నిన్ను నమస్కరింతును.

శ్లో. భోగిభిః క్షితితలే దివి వాసం
బన్ధ మేష్యసి చిరం ధ్రియమాణః
పాణి రేష భువనం వితరేతి
ఛద్మ వాగ్భి రవ వామన విశ్వమ్॥ 61

ప. వి. భోగిభిః - క్షితితలే - దివి - వాసం - బన్ధం - ఏష్యసి - చిరం - ధ్రియమాణః - పాణిః - ఏషః - భువనః - వితర - ఇతి - ఛద్మ - వాగ్భిః - అవ - వామన - విశ్వమ్.

అర్థము:- హే బలే! = ఓ బలిచక్రవర్తీ! క్షితితలే! భూలోకమునందుగాని, దివి వా = స్వర్గమునందుకాని చిరం = చాలాకాలము, ధ్రియమాణః = ఉంటున్న, (త్వం = నీవు) భోగిభిః = సుఖముగల్గిన, (జనులతో) వసం = ఉనికిని, తథా = అట్లే, బంధం = స్నేహబంధమును, ఏష్యసి = పొందగలవు. ఏలయనగా నా హస్తమున దానోదకమును విడిచితివి. (కావునసే) ఏషః = ఈ, పాణిః = హస్తము, (మయా = నాచేత, ప్రసారితః = చాప బడినది.) భువనం = దానజలమును, వితర = ఇమ్ము, పక్షాన్తరమున, హే బలే = ఓబలిచక్రవర్తీ! దివి = స్వర్గమునందు, అనగా స్వర్గసమానమగు మిక్కిలి రమణీయ ప్రదేశమైన, క్షితితలే = రసాతలమునందు, చిరం = చాలాకాలము, (వ్యాపించి) ధ్రియమాణః = ఉన్నటువంటి, త్వం = నీవు, భోగిభిః = సర్పములతో, వాసం = నివాసమును, బంధం = బంధనమును, ఏష్యసి = పొందగలవు,

ఏషః = ఈ, పాణిః = హస్తము, (మయా = నాచేత, ప్రసారితః = చాపబడినది) భువనం = (ఇంద్రునినుండి బలవన్తముగా గ్రహింపబడిన) లోకమును (కావుననే యతనికి జెందవలసిన దానిని) వితర = ఇమ్ము. హే వామన = ఓ వామనస్వామీ!, ఇతి = ఇట్లు, ఛద్మవాగ్భిః = కపట వచనములతో, విశ్వం = ప్రపంచమును, అవ = కావుము.

సమాసములు :

భోగిభిః : భోగః ఏషా మస్తీతి = భోగినః, తైః = భోగిభిః.

క్షితితలే : క్షితేః తలం = క్షితితలం, తస్మిన్ = క్షితితలే.

ఛద్మవాగ్భిః : ఛద్మ యుక్తాః వాచః = ఛద్మవాచః, తాభిః = ఛద్మవాగిః.

భావము :

ఓ బలి చక్రవర్తీ! భూలోకము నందు కాని స్వర్గలోకము నందు కాని చాలాకాలముండి నీవు సుఖము ననుభవించెడి జనులతోడ నివాసమును, స్నేహ బంధమును బొందగలవు. ఏలయనగా నీవు నా చేత దానోదకమును వదలితివి గదా! కావున ఈ నాహస్తమును జాచితిని. దానోదకమును వదలుము. మఱియు ఓ బలి చక్రవర్తీ! స్వర్గముతో సమానమైన రసాతలమందు చిరకాల మున్న నీవు సర్పములతోడ వాసమును బంధమును బొందగలవు. ఈ హస్తము చాప బడినది. ఇంద్రుని నుండి బలవంతముగా గైకొనబడినందువలన మరల నతనికే చెందవలసిన లోకమును సమర్పింపుము. అని యివ్విధముగా కపట వచనములతో ప్రపంచమును రక్షింపుము.

శ్లో. ఆశయస్య వివృతిః క్రియతే కిమ్
దిత్సురస్మి హి భవచ్చరణేభ్యః।
విశ్వమి త్యభిహితో బలినాఽస్మాన్
వామన! ప్రణత పావన! పాయాః॥ 62

ప. వి. ఆశయస్య - వివృతిః - క్రియతే - కిం ? దిత్సుః - అస్మి - హి - భవచ్చరణేభ్యః -

విశ్వం - ఇతి - అభిహితః - బలినా - అస్మాన్ - వామన ! ప్రణత పావన ! పాయాః.

**అర్థము:** హే వామన !—ఓ వామన స్వామీ !, **ఆశయస్య** = పుచ్చుకొనెదనని చెప్పు నీ యభిప్రాయమునకు, **వివృతిః**—వివరణము, **కిం** = ఏల? **క్రియతే** = చేయబడును. **హి** = ఏలయనగా? **భవచ్చరణేభ్యః** = నీ పాదములకై, యనగా మిక్కిలి పూజ్యుడవైన నీకై, **విశ్వం** = సర్వమును, **దిత్సుః**—నేనుగనే ఈయగోరిన వాడనుగా, **అస్మి** = అగు చున్నాను. మరియు, హే వామన !—ఓ వామనస్వామీ !, **శయస్య** = హస్తమునకు, **ఆ** = చక్కని, **వివృతిః** = చాచుట, **కిం ?** = ఎట్లు, **క్రియతే**—దానమును పుచ్చుకొనుటకు నీచే చేయబడు చున్నది. **హి** = ఏలయనగా ? **భవతః**—నీ యొక్క, **చరణేభ్య ఏవ**—మూడు పాదముల కొఱకే, **విశ్వం** = ప్రపంచమును, **దిత్సుః** = ఈయగోరిన వాడనుగా, **అస్మి**—అగుచున్నాను. హే ప్రణతపావన !—ఓ భక్తజనుల చిత్తమును శోధించువాడా ! **వామన !** = వామన బ్రహ్మచారీ ! **ఇతి** = ఇట్లు, **బలినా** = బలి చక్రవర్తిచే, **అభిహితః** = చెప్పబడిన, **త్వం**— నీవు **అస్మాన్** = మమ్ములను, **పాయాః** = రక్షింపుము.

**సమాసములు ;**

దిత్సుః : దాతుం ఇచ్ఛుః = దిత్సుః.

భవచ్చరణేభ్యః : భవతః చరణాః = భవచ్చరణాః, తేభ్యః = భవచ్చరణేభ్యః.

ప్రణతపావన : ప్రణతాన్ పావయతీతి = ప్రణతపావనః, తస్య సంబుద్ధిః = హే ప్రణతపావన.

**భావము ;**

ఓ వామన స్వామీ ! నేనిచ్చిన దానిని తాము పుచ్చుకొను విషయమున నభిలాషకు వివరణము చెప్పనవసరము లేదు. ఏలయనగా పూజ్యులైన తమకు నా సమస్తైశ్వర్యముల నొసంగ గోరితిని. మరియు నో వామనప్రభూ ! నేనిచ్చిన

వాటిని గ్రహించుటకు మీరెట్లు చేతులు చాచెదరు ! ఏలయనగా నేను మీ మూడు పాదములకై సర్వము నీయగోరితిని. కాని చేతులకు గాదు. ఓ భక్తజన చిత్త శోధకా ! వామనా ! యని యీ విధముగా బలిచే చెప్పబడిన నీవు మమ్ములను రక్షింపుము.

శ్లో. క్షత్ర జాతిరుదియాయ భుజాభ్యాం
యా తవైవభువనం సృజతః ప్రాక్।
జామదగ్న్య వపుష స్తవ తస్యా
స్తౌలయార్థ ముచితౌ విజయేతామ్.॥ 63

ప. వి. క్షత్ర జాతిః - ఉదియాయ - భుజాభ్యాం - యా - తవ - ఏవ - భువనం - సృజతః - ప్రాక్ - జామదగ్న్యవపుషః - తవ - తస్యాః - తౌ - లయార్థం - ఉచితౌ - విజయేతామ్.

అర్థము: హే విష్ణో ! = ఓ విష్ణూ !, ప్రాక్ = పూర్వము, భువనం = ప్రపంచమును, సృజతః = సృజించుచున్న, తవైవ = నీ యొక్కయే, బాహుభ్యాం = బాహువుల నుండి, యా = ఏ, క్షత్ర జాతిః = క్షత్రియ సమూహము, ఉదియాయ = ("బాహూ రాజన్యః కృతః" యను శ్రుతి ననుసరించి) ఉద్భవించెనో, తస్యాః = ఆ క్షత్రియ జాతికి, లయార్థం = నాశము కొఱకు, జామదగ్న్యవపుషః, జామదగ్న్య = పరశురాముడే, వపుషః = దేహముగా గల్గిన, తవ = నీ యొక్క, భుజౌ = బాహువులు, విజయేతాం = అన్నింటిని మించి యుండునుగాత.

సమాసములు;

క్షత్ర జాతిః : క్షత్రాణాం జాతిః = క్షత్రజాతిః.
జామదగ్న్య వపుషః : జామదగ్న్యః వపుః యస్యసః = జామదగ్న్య వపుః, తస్య = జామదగ్న్య వపుషః.
లయార్థం : లయాయ = లయార్థం.

భావము :

ఓ విష్ణూ ! లోకమును సృజించెడి నీ యొక్క భుజములనుండియే క్షత్రియ జాతి యుద్భవించినది. "బాహూ రాజన్యః కృతః" యను శ్రుతి దానికి

ప్రమాణము. అట్టి క్షత్రియ జాతి వినాశమునకును భుజములే తగిన స్థానములు. కార్యము కారణమునందే లయించును. ఇట్లు కారణలయమే కార్యనాశ మనబడును. "నాశః కారణలయః" యను సాంఖ్య సిద్ధాన్తము ననుసరించి కార్యము తన కారణము నందే లీనమగునని తెలియుట వలన కార్యమైన క్షత్రియ జాతికి నీ భుజములే కారణములగుట వలన నాక్షత్రియ జాతి నీ భుజములయందే లీనమగుట యుచితమని భావము. కావున నట్టి భుజములు సర్వము నతిశయించి యుండును గాత.

శ్లో. పాంసులా బహుపతి ర్నియతం యా
వేధసాఽరచి రుషా నవఖణ్డా।
తాం భువం కృతవతో ద్విజభుక్తాం
యుక్తకారితరతా తవ జీయాత్॥ 64

ప. వి. పాంసులా - బహుపతిః - నియతం - యా - వేధసా - అరచి - రుషా - నవఖణ్డా - తాం - భువం - కృతవతః - ద్విజభుక్తాం - యుక్తకారితరతా - తవ - జీయాత్.

అర్థము: హే జామదగ్న్య ! = ఓ విష్ణూ !, పాంసులాం = ధూళితో గూడినదియు, స్వేచ్ఛాచారిణియును, బహుపతిః = పెక్కుమందిని భర్తగా గలదియును, యా = ఏ భూమి, వేధసా = బ్రహ్మచే, నియతం = నిశ్చయముగనే, రుషా = కోపముతో, నవఖణ్డా = తొమ్మిదితునుకలు గలది గాను, తొమ్మిది ద్వీపములు గలదిగను, అరచి = చేయబడినదో, భారతాది ద్వీపభేదముతో తొమ్మిది ద్వీపములు గలదిగను, రోషముచే భేధించుటచే తొమ్మిదిగా విభజింప బడినదిగను భూమి చేయబడినదో యని యర్థము, తాం = ఆ భూమిని (ఒకస్త్రీని) ద్విజైః = కశ్యపుడు మున్నగు బ్రాహ్మణులచే, మాంసమును దినెడి పక్షులచేత, భుక్తాం = భోగింప బడిన దానిని గను, (తినబడిన దానిని గను) కృతవతః = చేసిన, తే = నీ యొక్క, యుక్తకారితరతా = మిక్కిలి యుక్తము చేయు స్వభావము, జీయాత్ = జయించును గాత.

సమాసములు :

పాంసులా : పాంసుం లాతీతి = పాంసులా.

బహుపతిః : బహవః పతయః యస్యాః సా = బహుపతిః.

నవఖణ్డా : నవ ఖణ్డాని యస్యాః సా = నవఖణ్డా

ద్విజభుక్తాం : ద్విజైః భుక్తా = ద్విజభుక్తా, తాం = ద్విజభుక్తాం.

యుక్తకారితరతా : యుక్తం కరోతి ఇతి = యుక్తకారీ, అత్యన్తం యుక్తకారీ = యుక్తకారితరః, యుక్తకారితరస్య భావః = యుక్తకారితరతా.

భావము :

ఓ పరశురామ స్వరూపుడవైన విష్ణూ! ధూలితో గూడినదియు స్వేచ్ఛాచారిణియునై పెక్కండ్రు భర్తలు గల్గినదై యున్న యీ భూమిని బ్రహ్మ రోషముతో భారతాది నవఖండములు గలదిగా విభజించెను. అనగా తెగగొట్టి తొమ్మిది ముక్కలు గలదిగా గావించెను. ఆ భూమిని (ఒకానొక స్త్రీని) ద్విజులచే ననగా కశ్యపాది బ్రాహ్మణుల చేతను మాంసమును దినెడు పక్షులచే క్రమముగా భోగింపబడిన దానినిగను, తినబడిన దానినిగను, చేసినట్టి, నీయతిశయితమగు యుచిత క్రియాకారిత్వము జయించును గాత. సకల క్షత్రియులను నాశము గావించి జయించిన భూమిని బ్రాహ్మణులకు స్వాధీనపరుచుట యుక్తమగుటవలన, పెక్కండ్రు జారులచే ననుభవించబడిన స్త్రీని భర్త ముక్కలుముక్కలుగా గోసి పక్షులచే దినిపించుటయు యుక్తము గాన బైవిధముగా చెప్పబడినదని యర్థము

శ్లో. కార్తవీర్యభిదురేణ దశాస్యే
రైణుకేయ భవతా సుఖనాశ్యే ।
కాలభేదవిరహా దసమాధిం
నౌమి రామ పునరుక్తమహం తే ॥ 65

ప. వి. కార్తవీర్యభిదురేణ - దశాస్యే - రైణుకేయ - భవతా - సుఖనాశ్యే - కాలభేదవిరహాత్ - అసమాధిం - నౌమి - రామపునరుక్తం - అహం - తే.

అర్థము: హేరైణుకేయ = ఓ రేణుకాపుత్ర! పరశురామా! కార్తవీర్యభిదురేణ, కార్తవీర్య = కార్తవీర్యార్జునకు, భిదురేణ = నాశకుడైన, భవతా =

నీచేత, దశాస్యేఽపి = రావణుడును, సుఖనాశ్యే సతి = సుఖముగా చంపదగినవాడుగా నుండగా, అనగా రావణుని జయించిన కార్తవీర్యుని జయించినవానికి రావణుని జయించుటలో కష్ట మేమున్నది.? కష్టము లేదని యర్థము. శ్రీరామచంద్రుడును, పరశురాముడును నొక్క త్రేతా యుగమునందే యవతరించుటవలన వారిరువురును సమకాలికులగుటవలన నా పరశురామునికిని రావణ సంహారావకాశము కలదని యర్థము. అసమాధిం = సమాధానములేని అనగా సిద్ధాన్తములేని, తే = నీకు, కాలభేద విరహాత్ = కాలభేదము లేమి చేత, రామేణ = దశరథపుత్రుడగు రామునిచే నేర్పడిన, పునరుక్తిం = రామనామమును మరల చెప్పుటను, నౌమి = నమస్కరింతును. పునరుక్తికి యుగభేదముకాని కార్యభేదముకాని పరిహారము. కాని యిచ్చట నొక్క త్రేతాయుగమునందే, రావణవధ రూపమగు కార్యము నొక్కడే చేయగలిగినను మరం దశరథపుత్రుడగు రాముడుగా నవతరించుటవలన నతనితో నీకు పునరుక్తి వారింప శక్యము కాదు. అట్లు అవతారమునందు పునరుక్తికారణము తర్కింపశక్యము కాదు. అట్టి మహిమాన్వితమగు రామపునరుక్తికి వందనము లర్పింతునని యర్థము.

సమాసములు :

కార్తవీర్యభిదురేణ : కార్తవీర్యస్య భిదురః = కార్తవీర్యభిదురః, తేన = కార్తవీర్యభిదురేణ.

దశాస్యే : దశ ఆస్యాని యస్య సః = దశాస్యః = తస్మిన్ దశాస్యే.

సుఖనాశ్యే : నాశయితుం యోగ్యః = నాశ్యః, సుఖం నాశ్యః = సుఖనాశ్యః, తస్మిన్ = సుఖనాశ్యే.

కాలభేదవిరహాత్ : కాలస్య భేదః కాలభేదః, కాలభేదస్య విరహః = కాలభేదవిరహః, తస్మాత్ = కాలభేదవిరహాత్.

అసమాధిం : అవిద్యమానః సమాధిః యస్యాః సా = అసమాధిః తాం = అసమాధిం,

రామపునరుక్తిం : పునః ఉక్తిః = పునరుక్తిః = రామపునరుక్తిః, తాం రామపునరుక్తిమ్.

**భావము ;**

ఓ పరశురామా! కార్తవీర్యార్జునుని నాశము చేసిన నీకు ఆ కార్తవీర్యార్జునునిచే ఓడింపబడిన రావణాసురుని సంహరించుటలో కష్టము లేదు. ఏలయనగా ఒక్క త్రేతాయుగమునందే, కార్తవీర్యార్జునుని సంహరించిన పరశురాముడవగు నీవును, రావణుని సంహరించిన దశరథపుత్రుడగు శ్రీరామచంద్రుడును నవతరించితిరి. మీయిరువురియందు నొక్క రాముడే యనగా పరశురాముడవైన నీవే రావణుని సంహరింపగలిగి యుండగా మరియొక రాముడు అనగా దశరథ రాము డవతరించి యారావణాసురుని సంహరించెను. కాన నొక రామునితో నెరవేర్ప సాధ్యమైన కార్యమున కిద్దరురాములు అవతరించుటవలన నిట రామ పునరుక్తి యేర్పడినది. ఈ పునరుక్తికి సమాధానమే లేదు. కాన నట్టి రామ పునరుక్తికి వందనము. పై పునరుక్తికి కాలభేదము చేతను కార్యభేదము చేతను సమాధాన మొసంగవచ్చును. కాని ఇట వీరిరువురును త్రేతాయుగమునందే యవతరించుటవలన కాలభేదము దుష్టసంహారమను కార్యమును జేయుటవలన కార్యమునందును భేదములేదు. రెండును అనగా పరశురామ రామావతారములు రెండును రామావతారములుగనే యున్నవి. కావున పునరుక్తికి సమాధానము లేక యున్నది. స్వతంత్రేచ్ఛ గలిగిన భగవన్తునిగూర్చి మీరేల రెండుమారులు రాముడుగా నవతరించితిరని ప్రశ్నించుటకు మన కర్హత లేదు. భగవంతునికి దన యిచ్చవచ్చినట్లు చేసికొనుటకు సర్వాధికారములు కలవు. కాని పరశురాముని యందు మానవత్వముతోబాటు దేవత్వముగూడ నున్నది. కాన దేవతలచేత వధింప బడనివిధముగా బ్రహ్మవలన వరమును బొందిన రావణాసురుని దేవత్వముగల పరశురాముడు సంహరింపశక్తుడు కాలేడు. దశరథపుత్రుడగు శ్రీరామచంద్రు నందు మానవత్వముండుటవలన నతడు రావణుని సంహరింప గలిగెను. అందు వలన నిరువురు నొక్క యుగమం దవతరించినను దేవత్వధర్మముగల పరశు రామునికి సాధ్యముకాని రావణవధ, కేవల మానవత్వమే గలిగిన శ్రీరామచంద్రు నికి సాధ్యమైనది. అందువలన రామపునరుక్తి లేదని చెప్పవచ్చును. ఈశ్లోకము ప్రకాశకారుని మతము ననుసరించి పరశురామ స్తుతిపరముగను సుధావబోధాకారుని మతము ననుసరించి శ్రీదశరథరాముని స్తుతిపరముగను తెలియుచున్నది.

శ్లో. హస్తలేఖ మసృజత్ ఖలు జన్మ
స్థానరేణుక మసౌ భవదర్థమ్ ।
రామః రామ మధరీకృతత త్త
ల్లేఖకః ప్రథమమేవ విధాతా॥

ప. వి. హస్తలేఖం - అసృజత్ - ఖలు - జన్మస్థానరేణుకం - అసౌ - భవదర్థం - రామ! రామం - అధరీకృతతత్తల్లేఖకః - ప్రథమం - ఏవ - విధాతా.

అర్థము: రామ!= ఓ దశరథరామా! అధరీకృత తత్తల్లేఖకః, అధరీకృత = తిరస్కరింపబడిన, తత్తల్లేఖకః, తత్తత్ = ఆయా, లేఖకః = లిపికర్తలు గలిగిన, ఇంద్రాది దేవతలు గలిగిన, అసౌ = ఈ, విధాతా = బ్రహ్మ, భవదర్థం= నీవంటి ఉత్తమశిల్పమును నిర్మించుటకు, ప్రథమమేవ=తొలుతనే, జన్మస్థాన రేణుకం, జన్మస్థాన= పుట్టుకకు స్థానమైన రేణుకం= జమదగ్ని భార్యయైన రేణుకను గలిగిన, రామం =పరశురాముని, హస్తలేఖం = అభ్యాసమునకైన నమూనా శిల్పమును, అసృజత్ = సృజించెను. ఖలు = నిశ్చయము. ఉత్తమశిల్పరచనకు నైపుణ్యమును సంపాదించుటకై తొలుత నిర్మించెడి నమూనా శిల్పమును హస్తలేఖ మందురు. దీనిచే పరశురాముని కంటె దశరథరాముని కుత్కర్ష మేర్పడుచున్నది.

సమాసములు:

హస్తలేఖం: హస్తస్య లేఖః= హస్తలేఖః, తం= హస్తలేఖం.

జన్మస్థానరేణుకం : జన్మనః స్థానం =జన్మస్థానం, జన్మస్థానం రేణుకా యస్య సః= జన్మస్థాన రేణుకః, తం= జన్మస్థానరేణుకం

భవదర్థం : భవతే= భవదర్థం.

అధరీకృతతత్తల్లేఖకం : అనధరః అధర స్సమ్పద్యమానః కృతః= అధరీకృతః, తే చ తే లేఖకాః =తత్తల్లేఖకాః.అధరీ కృతాః తత్తల్లేఖకాః యేన సః= అధరీకృతతత్తల్లేఖకాః

**భావము :**

ఓ దశరథరామా! బ్రహ్మ సుగ్రీవాది రూపములతో యాయాప్రసిద్ధులగు లిపి కర్తలను నింద్రాది దేవతలను భూమియం దవతరింపజేసినవాడై నీ యొక్క లోక కళ్యాణ కరమగు నుత్తమ రూపశిల్పమును నిర్మించుటకై తొట్టతొలుత రేణుకాగర్భ సంజాతుడగు పరశురాముని హస్తలేఖముగా ననగా నీరూపశిల్పము నలవరుచు కొనుటకై యవసరమగు నమూనాగా నిర్మించి పిదప నీ దివ్యమంగళ రూపమును సృజించెను. ఇట్లు చెప్పుటచే పరశురాముని కంటెను శ్రీరామచంద్రుని కుత్కర్ష మేర్పడినది.

శ్లో. ఉద్భవాజతనుజాదజ! కామం
విశ్వభూషణ! న దూషణ మత్ర
దూషణప్రశమనాయ సమర్థం
యేన దేవ తవ వైభవమేవ. 67

ప. వి. ఉద్భవ! అజతనుజాత్ - అజ! కామం - విశ్వభూషణ - న - దూషణం - అత్ర - దూషణ ప్రశమనాయ - సమర్థం - యేన - దేవ - తవ - వైభవం - ఏవ.

అర్థము: అజ! పుట్టుకలేని యో విష్ణూ! అజ తనుజాత్, అజ = అజుడను రఘు పుత్రునికి, తనుజాత్ = పుత్రుడైన దశరథునుండి, కామం = స్వేచ్ఛతో, ఉద్భవ = పుట్టుము, హే విశ్వభూషణ! = ఓ ప్రపంచమున కలంకార భూతుడా!. అత్ర = ఈ విషయమున, అనగా జన్మములేని నీవు అజుని పుత్రుడగు దశరథునకు జన్మించు విషయమున, దూషణం = అనంగతి రూప దోషము, న = లేదు, ఏలయనగా, యేన = ఏ కారణముచేత, హేదేవ! = ఓ స్వామీ! తవ = నీయొక్క, వైభవమేవ = ఐశ్వర్యమే యనగా ప్రభావమే, దూషణప్రశమనాయ, దూషణ = అసాంగత్య దోషముయొక్క ప్రశమనాయ, శాన్తికై, పక్షాన్తరమున, దూషణుడను రాక్షసుని వినాశనమునకై, సమర్థం = శక్తిగలదిగా, (భరతి = అగు చున్నది) నీవు స్వయముగనే జన్మము లేనందువలన నజుడవు. అజ పుత్రుడగు దశరథునకు జన్మించితివి. ఇందు నజుడెవ్వడో యతడెట్లు

జన్మించును? ఎవ్వని తాత యనగా పితామహుడు అజుడగుట వలన జన్మరహితుడై యున్నాడో అతనికి పుత్రు డెట్లుద్భవించును? అట్టిపుత్రుని నుండి నీకు జన్మ మెట్లేర్పడును? ఇవి మున్నగు దోషములు నీకు లేవు. ఏల యనగా నీవు దూషణనాశమునకే జన్మించితివి. మరియు, నజుడను పితామహునినుండి అజపౌత్రుడు పుట్టుటలోను దోషము లేదు. ఏల యనగా? ఉభయులును అజుడను రాజునకు జన్మించిరి.

**సమాసములు :**

అజతనుజాత్ : తనోః జాయత ఇతి తనుజః, అజస్య తనుజః = అజ తనుజః, తస్మాత్ = అజతనుజాత్.

విశ్వ భూషణ : విశ్వస్య భూషణం = విశ్వభూషణం, తస్య సం బుద్ధిః = విశ్వ భూషణ !

దూషణ ప్రశమనాయ : దూషణస్య ప్రశమనం = దూషణప్రశమనం, తస్మై = దూషణప్రశమనాయ.

వైభవం : విభోర్భావః = వైభవం.

**భావము :**

జన్మ రహితుడవైన యో విష్ణూ ! అజమహారాజునకు పుత్రుడైన దశరథునకు నీవు స్వేచ్ఛతో జన్మింపుము. ఓ జగద్భూషణా ! (ఇట్లు జన్మము లేనందు వలన) అజుడవైన నీవు అజుని పుత్రుడగు దశరథునికి బుట్టుట యందు నసంగతి రూపమగు దోషము లేదు. ఏలయనగా ? నో స్వామీ ! నీ ప్రభావమే యీ యసఙ్గతి దోషమును హరించును. దూషణుడను రాక్షసుని నాశము గావించును. నీవు స్వయముగా నజుడవై యజుని పుత్రునకు బుట్టుచున్నావు. ఎవ్వ డజుడో యనగా జన్మరహితుడో అతడెట్లు జన్మించును ! ఎవ్వని పితామహుడు కూడా నజుడో యనగా జన్మరహితుడో, యతనికెట్లు పుత్రు డుదయించును ? అట్టి పుత్రునుండి నీ కెట్లు జన్మము ? ఇవి మున్నగు దోషములు లేవు. ఏల యనగా ? నీవు దూషణ నాశము కొఱకే జన్మించితివి. మఱియు నజుడను పితామహు నుండి అజపౌత్రు డుదయించుటలో దూషణము లేదు. ఏలయనగా ? నుభయులును అజుడను రాజునకు జన్మించిన వారు గదా !

శ్లో. నో దదాసి యది తత్వధియం మే
యచ్ఛమోహమపి తం రఘువత్స।
యేన రావణ చమూ ర్యుధి మూఢా
త్వన్మయంజగ దపశ్య దశేషమ్॥ 68

ప. వి. నో - దదాసి – యది - తత్వ ధియం - మే -యచ్ఛ - మోహం - అపి-
తం - రఘువత్స - యేన - రావణచమూః - యుధి - మూఢా -
త్వన్మయం - జగత్ - అపశ్యత్ - అశేషమ్.

అర్థము: హే రఘువత్స! = ఓ శ్రీరామ చన్ద్రా! ఓ విష్ణూ!, మే = నాకు, తత్వధియం, తత్వ=బ్రహ్మ మందలి, ధియం = జ్ఞానమును, అనగా, మోక్ష సాధనమగు జ్ఞానమును, నో దదాసి యది = (అజ్ఞానముచే నావృతుడగుట వలన) ఈయనిచో, (తర్హి = అవుడు) యేన = ఏ మోహముచే, యుధి=యుద్ధము నందు, రావణ చమూః = రావణాసురుని సేన, మూఢా=భ్రాన్తి నొందినదై, అశేషం = సకలమైన, జగత్ = ప్రపంచమును, త్వన్మయం=నీ స్వరూపముగా అనగా రామమయముగా, అపశ్యత్ = చూచెనో, తం = ఆ, మోహమపి = భ్రమ జ్ఞానము నైనను, మే=నాకు, యచ్ఛ=ఇమ్ము, దాని చేతనే నేను కృతార్థుడను కాగలను.

సమాసములు :

తత్వధియం : తస్య భావః = తత్త్వం, తత్త్వస్య - ధీః = తత్త్వధీః, తాం=తత్త్వధియం.

రఘువత్స : రఘూణాం వత్సః = రఘువత్సః, తస్యసంబుద్ధిః = రఘువత్స!

రావణ చమూః : రావణస్య చమూః = రావణ చమూః.

అశేషం : అవిద్యమానః శేషః యస్య తత్ = అశేషమ్.

భావము:

ఓ రఘునందనా! విష్ణుస్వరూపా! ముక్తికి సాధనమగు తత్త్వ జ్ఞానమును నీవు నా కొసంగక పోయినచో యుద్ధమునందు రావణుని సేన

భ్రాన్తిచెంది సమస్త ప్రపంచమును నీ యొక్క స్వరూపముగా ననగా రామ మయముగా జూచినదో యట్టి భ్రాన్తినైనను నాకొసంగుము. దానిచేతనే నేను కృతార్థుడను కాగలను.

శ్లో. ఆజ్ఞయా చ పితు రజ్ఞభియా చ
శ్రీ రహీయత మహీప్రభవా ద్వి:
లఙ్ఘితశ్చ భవతా కిము న ద్వి
ర్వారి రాశి రుదకాఙ్కగలఙ్క:. 69

ప. వి. ఆజ్ఞయా - చ - పితు: - అజ్ఞభియా - చ - శ్రీ: - అహీయత - మహీప్రభవా - ద్వి:, లఙ్ఘిత: - చ - భవతా - కిం - ఉ - న - ద్వి: - వారి రాశి: - ఉదకాఙ్కగలఙ్క:.

అర్థము: హే రామ ! = ఓ రామా !, భవతా = నీచే, పితు: = తండ్రియైన దశరథుని యొక్క, ఆజ్ఞయా = ఆదేశముచే, అనగా "అడవికి పొమ్ము" నెడి యాదేశముచే, అజ్ఞభియా, అజ్ఞ = అసత్యములను నపవాదముల నారోపించెడి మూర్ఖుల నుండి, భియా చ = భయము చేతను, మహీ ప్రభవా, మహీ = భూమియే, ప్రభవా = ఉత్పత్తి స్థానముగా గలిగిన, శ్రీ: = రాజ్యలక్ష్మియు, లక్ష్మియొక్క యంశమం దుద్భవించిన భూ పుత్రికయగు సీతయు, ద్వి: = రెండు మాఱులు, అహీయత = విడుపబడినవి. తండ్రి యాజ్ఞను పరిపాలించుటకై యడవికి వెళ్ళుట వలన రాజ్యలక్ష్మి విడువ బడినది. మూర్ఖ జనుల యపవాద భయముచే సీత విడువబడినదని యర్థము; తథా = అట్లే, ఉదకాఙ్కగలఙ్క:, ఉదక = నీటి యొక్క, అఙ్క = సమీపమును, గ = పొందిన, లఙ్క: = లఙ్కానగరము గలిగిన, వారిరాశి: = సముద్రము, అరి రాశిర్వా = రావణాది శత్రు సమూహమును, ద్వి: = రెండుమాఱులు, నలఙ్ఘితశ్చకిము = లంఘింప బడలేదా యేమి? ఓడింప బడలేదా యేమి? కాని లంఘింప బడినది. ఓడింప బడినదని యర్థము. కావుననే సత్య సంధుడవును జితేన్ద్రియుడవును గొప్ప ప్రభావము గలవాడవగు నిన్ను నమస్కరింతునని యర్థము.

**సమాసములు :**

అజ్ఞభియా : అజ్ఞేభ్యః భీః = అజ్ఞభీః, తయా = అజ్ఞభియా.
మహీప్రభవా : మహీ ప్రభవః యస్యాః సా = మహీప్రభవా.
వారి రాశిః : వారిణాం రాశిః = వారి రాశిః.
అరి రాశిః : అరీణాం రాశిః = అరిరాశిః.
ఉదకాఙ్కగలఙ్కః : ఉదకస్య అఙ్కః = ఉదకాఙ్కః, ఉదకాఙ్కం గచ్ఛతి ఇతి = ఉదకాఙ్కగా, ఉదకాఙ్కగా లఙ్కా యస్య సః = ఉదకాఙ్కగలఙ్కః.

**భావము :**

ఓ విష్ణూ ! ఓ శ్రీరామా ! నీవు వనమునకు పొమ్మనెడి తండ్రి యాజ్ఞ చేతను మూర్ఖుల వలని యపవాద భయము చేతను, రెండు మారులు రాజ్య లక్ష్మిని, లక్ష్మియొక్క యంశమునం దుద్భవించిన భూ పుత్రికయగు సీతను గొల్పోతివి. అట్లే, జలమునకు సమీపము నందున్న లంకా నగరముతో గూడిన వారిరాశిని అనగా సముద్రమును రావణాది శత్రు సమూహమును క్రమముగా దాటితివి. ఓడించితివి. అట్టి సత్యసంధుడవును ఇంద్రియ నిగ్రహమును గావించిన వాడవును మహా ప్రభావశాలివియు నగు నీకు వన్దనములు.

శ్లో. కామదేవ విశిఖైః ఖలు నేశం
మార్పయ జ్జనక జామితి రక్షః।
దైవతా దమరణే వరవాక్యం తథ్యయత్
స్వ మపునా ద్భవ దస్త్రైః ॥

ప. వి. కామదేవ విశిఖైః - ఖలు - నేశం - మా - అర్పయత్ - జనకజాం - ఇతి - రక్షః - దైవతాత్ - అమరణే - వరవాక్యం - తథ్యయత్ - స్వం - అపునాత్ - భవదస్త్రైః.

అర్థము: హే రామ ! = ఓ శ్రీరామచన్ద్ర! జనకజాం = సీతను, అర్పయత్ = ఇచ్చుచున్న అనగా రామునకు దిరిగి యిచ్చుచున్న, రక్షః = రాక్షసుడను, అహం = నేను, కామదేవవిశిఖైః, కామదేవ = దేవతా స్వరూపుడగు మన్మథుని యొక్క, విశిఖైః = బాణములచే, మా ఖలు నేశం = నాశము

జెందును. అట్లు నశించినచో బ్రహ్మవరము అసత్యమగును. ఇతి = ఇట్లు, (విచిన్త్య=ఆలోచించి) దైవతాత్ = దేవతవలన, అమరణే = మరణించనిచో, అనగా మరణాభావ విషయమున, వరవాక్యం="నీకు దేవతనుండి మరణము గలుగద"ని బ్రహ్మ పూర్వము రావణున కొసంగిన వరమునకు సంబంధించిన మాటను, తథ్యయత్ = సత్యము గావించు చున్న, రక్షః=రాక్షసుడగు రావణుడు, భవదస్త్రైః,భవత్ = మానవదేహమును ధరించిన నీయొక్క, అస్త్రైః = బాణములచే, స్వం = తన్ను, అపునాత్ = పవిత్రము గావించెను. నీ బాణముచే తన్ను చంపించు కొని పవిత్రత చెందెనని యర్థము. పవిత్రపరచుకొనెనని చెప్పుట వలన కామ బాణము వలన మరణించినచో తనకు అపవిత్రత యేర్పడు నని సూచింపబడినది. కామబాణము వలన మరణమొక్కటే యేర్పడును. నీ బాణము వలననో పాపము నశించి సంసార విముక్తియు గలుగునని యర్థము.

**సమాసములు :**

కామదేవ విశిఖైః : కామ ఇతిదేవః=కామదేవః, కామదేవస్యవిశిఖాః= కామదేవవిశిఖాః, తైః=కామదేవవిశిఖైః,

జనకజాం : జనకాత్ జాయత ఇతి=జనకజా. తాం=జనకజాం.

అమరణే : మరణస్య అభావః=అమరణం, తస్మిన్=అమరణే,

వరవాక్యం : వరస్య వాక్యం=వరవాక్యం.

తథ్యయత్ : తథ్యం కుర్వత్=తథ్యయత్.

భవదస్త్రైః : భవతః అస్త్రాణి=భవదస్త్రాణి, తైః=భవదస్త్రైః.

**భావము :**

ఓ రామా! ఓ విష్ణూ! సీతను రామునికై తిరిగి యిచ్చుచున్న రాక్షసుడనగు నేను దేవతాస్వరూపుడగు మన్మథుని బాణములచే మరణింపరాదు. అట్లు నేను మరణించినచో దేవతల వలన నాకు మరణము కలగదని బ్రహ్మయొక్క వరప్రదానవచనము అసత్యము కాగలదు.కావన బ్రహ్మవరమును సత్యముగావించు చున్న నేను మానవదేహమును ధరించిన నీయొక్క బాణములచేతనే మరణమును

బొంది పవిత్రతను బొందితిని. అట్లుగాక మన్మథ బాణములవలన మరణించి యున్నచో నపవిత్రత యేర్పడెడిది. కామబాణముల వలన కేవలము మరణమే కలుగును. నీబాణముచే మరణించినచో నాపాపములు నశించి సంసారమునుండి విముక్తి యేర్పడునని యాశయము.

శ్లో. తద్యశో హసతి కమ్బుకదమ్బం
శమ్బుకస్య న కిమమ్బుధిచుమ్బి ।
నామశేషిత ససైన్యదశాస్యా
దస్తమాప యదసౌ తవ హస్తాత్. 71

ప. వి. తత్ - యశః - హసతి - కమ్బు కదమ్బ - శమ్బుకస్య - న - కిం - అమ్బుధి చుమ్బి - నామశేషితససైన్యదశాస్యాత్ - అస్తమ్ - ఆప - యత్ - అసౌ - తవ - హస్తాత్.

అర్థము : హే రామ! = ఓ శ్రీరామచన్ద్రా! ఓ విష్ణూ!, నామశేషితససైన్యదశాస్యాత్, నామ = పేరుమాత్రమే, శేషిత = శేషముగా గలిగినవాడుగా జేయబడిన, ససైన్య = సేనతో గూడిన, దశాస్యాత్ = రావణుడు గలిగిన, తవ = నీయొక్క, హస్తాత్ = చేతినుండి, అసౌ = ఈ శమ్బుకుడు, యత్ = ఎందువలన, అస్తం = నాశమును (బొందెనో) శమ్బుకస్య = శమ్బుకుడను పేరుకలిగిన శూద్రమునికి, అమ్బుధి చుమ్బి = సాగర పర్యంతము వ్యాపించు, తత్ = ముందుచెప్పబడిన, యశః = కీర్తి, కమ్బు కదమ్బం, కమ్బు = శంఖములయొక్క, కదమ్బం = సమూహమును, న హసతి కిం = పరిహసింపదా యేమి? తప్పక పరిహసించునని యర్థము. అనగా కీర్తియొక్క తెల్లదనము శంఖముల తెల్లదనము నతిశయించి యున్నదని యర్థము. ఎవ్వని హస్తము వలన బ్రహ్మవంశమునబుట్టినట్టి, మూడులోకములను జయించినట్టి రావణుడు వినాశము నొందెనో అతని హస్తమువలన శూద్రకులమున బుట్టిన శమ్బుకముని వినాశము జెందుట యాతనికి గొప్ప సౌభాగ్యమని యర్థము.

**సమాసములు :**

కమ్బుకదమ్బం : కమ్బూనాం కదమ్బః = కమ్బు కదమ్బః, తం = కమ్బు కదమ్బం.

అమ్బుధి చుమ్బి : అమ్బుధిం చుమ్బతీతి = అమ్బుధిచుమ్బి

నామశేషిత ససైన్య దశాస్యాత్ : నామ శేషః యస్య సః = నామ శేషః, నామశేషః కృతః = నామశేషితః, సైన్యేన సహ వర్తత ఇతి = ససైన్యః, ససైన్యశ్చాసౌ దశాస్యశ్చ = ససైన్య దశాస్యః, నామ శేషితః ససైన్య దశాస్యః యేన సః = నామశేషిత ససైన్య దశాస్యః, తస్మాత్ = నామశేషిత ససైన్య దశాస్యాత్.

**భావము :**

ఓ రామా ! విష్ణుస్వరూపా ! రావణాసురుని సైన్యముతో గూడ నామావశేషము దేనిచే గావించితివో అట్టి నీ హస్తమువలన నాశము గావింపబడిన శమ్బుకుడు అను శూద్రముని యొక్క తెల్లని కీర్తి సముద్రము పర్యంతము వ్యాపించినదై యందలి శంఖసమూహముల తెల్లదనమును పరిహసింపదా? తప్పక పరిహసించును. ఏ నీ హస్తము వలన బ్రహ్మకులము నందు జన్మించినట్టి మూడు లోకములను జయించిన రావణాసురుడు నాశము చేయబడెనో, అట్టి హస్తము వలన శూద్ర కులమునందు జన్మించిన శమ్బుకముని నాశము చేయబడుట యాతని మహాభాగ్య విశేషమే కదా !

శ్లో. మృత్యు భీతికర పుణ్య జనేన్ద్రి
 త్రాసదానజ ముపార్జ్య యశ స్తత్
 హీణవానసి కథన్న విహాయ
 క్షుద్రదుర్జన ధియా నిజదారాః ॥

ప. వి. మృత్యు భీతికర పుణ్య జనేన్ద్రి త్రాస దానజం - ఉపార్జ్య - యశః - తత్ - హ్రీణవాన్ - అసి - కథం - న - విహాయ - క్షుద్ర దుర్జన ధియా - నిజ దారాన్.

అర్థము: మృత్యు భీతికర పుణ్య జనేన్ద్రి త్రాసదానజం, మృత్యు = మృత్యువునకు, అనగా యమునకు, భీతి = భయమును, కర = చేయునట్టి, పుణ్యజన = రాక్షసులకు, ఇంద్ర = ప్రభువైన రావణాసురునకు, త్రాస = మరణము వరకును భయమును, దానజం = కల్పించుట వలన ఏర్పడినట్టి, తత్ = ఆ మిక్కిలి ప్రసిద్ధి నొందినయనగా మూడు లోకముల యందును గానము చేయబడునట్టి, యశః = కీర్తిని, ఉపార్జ్య = సంపాదించి, క్షుద్ర దుర్జన భియా, క్షుద్ర = అల్పులైన, దుర్జన = దుష్టుల వలని, భియా = భయముచే, అనగా పామర జనము వలని అపవాద భయముచే, నిజ దారాన్, నిజ = తనయగు, దారాన్ = భార్యను, అనగా ప్రియురాలైన సీతను, విహాయ = వదలి, కథం = ఎట్లు, నత్రపీణవానసి = సిగ్గుపడవు. తప్పక సిగ్గుపడ వలసినది.

సమాసములు :

మృత్యుభీతికర పుణ్య జనేన్ద్రి త్రాసదానజం : మృత్యోః భీతిః = మృత్యుభీతిః, మృత్యుభీతిం కరోతీతి = మృత్యుభీతి కరః, పుణ్య జనానాం ఇన్ద్రిః = పుణ్యజనేన్ద్రిః, మృత్యుభీతికర శ్చాసౌ పుణ్య జనేన్ద్రిశ్చ = మృత్యుభీతికర పుణ్యజనేన్ద్రిః, మృత్యుభీతికర పుణ్య జనేన్ద్రిస్య త్రాసః = మృత్యుభీతికర పుణ్యజనేన్ద్రిత్రాసః, మృత్యు భీతికర పుణ్యజనేన్ద్రి త్రాసస్య దానం = మృత్యుభీతికర పుణ్యజనేన్ద్రి త్రాసదానం, మృత్యుభీతికర పుణ్యజనేన్ద్రి త్రాసదానాత్ జాయత ఇతి = మృత్యుభీతికర పుణ్యజనేన్ద్రి త్రాసదానజం, తత్ = మృత్యుభీతికర పుణ్యజనేన్ద్రి త్రాసదానజం.

క్షుద్ర దుర్జనభియా : క్షుద్రాశ్చ తే దుర్జనాశ్చ = క్షుద్రదుర్జనాః, క్షుద్రదుర్జనేభ్యః భీః = క్షుద్రదుర్జనభీః, తయా క్షుద్రదుర్జనభియా.

నిజదారాన్ : నిజాశ్చ తే దారాశ్చ = నిజదారాః, తాన్ = నిజదారాన్.

భావము :

యమునివలన లోకములన్నియు భయము జెందును. అట్టి యమునకును

భయము గలిగించునట్టి రాక్షసరాజగు రావణాసురునకును భయము గల్పించుట వలన గొప్పకీర్తిని గడించితివి. మూడులోకముల చేతను పొగడబడుచున్న యట్టి కీర్తిని గడించిన నీవు అల్పులైన జనులవలని యపవాదమునుండి భయపడి ప్రియమైన భార్యయగు సీతను బరిత్యజించి ఎట్లు సిగ్గుపడక యున్నావు? తప్పక యీ పనికి నీవు సిగ్గుపడవలయును. అధిక మానవతి యగు సీతను అపహరించిన రావణుని సంహరించితివి. లోకాపవాద భయమువలన నామెను పరిత్యజించితివి. ఇటువంటి శూరుడును అభిమానియు, లోకాపవాద భీరువును లోకమునం దెవ్వడును లేడని యాశయము.

గమనిక :- ఈ శ్లోకమును నారాయణ పండితుడు వ్యాఖ్యానించుట వలన దానిని అనుసరించి యిది వ్యాఖ్యాతమై యిట చేర్చబడినది.

శ్లో. ఇష్టదార విరహౌర్వ పయోధి
స్త్వం శరణ్య శరణం స మమైధి
లక్ష్మణ క్షణ వియోగ కృశానౌ
య స్స్వజీవిత తృణాహుతియజ్వా॥ 72

ప. వి. ఇష్టదారవిరహౌర్వపయోధిః - త్వం - శరణ్య - శరణం - సమం - ఏధి - లక్ష్మణక్షణవియోగ కృశానౌ - యః - స్వజీవితతృణాహుతి యజ్వా.

అర్థము: శరణ్య = ఓ ఆశ్రిత రక్షకా! రామా!, యః = ఏ, త్వం = నీవు, లక్ష్మణక్షణవియోగకృశానౌ, లక్ష్మణ = సోదరుడగు లక్ష్మణుని యొక్క, క్షణవియోగ = అత్యల్పకాలపు విరహమనెడి, కృశానౌ = అగ్ని యందు; స్వజీవిత తృణాహుతి యజ్వా, స్వ = తనదగు, జీవిత = జీవిత మనెడి, తృణ = గడ్డిపోచను, ఆహుతిదాన = ఆహుతిగా నొసంగుటచే అనగా హోమము చేయుటచే, యజ్వా = యాగము చేసినవాడవుగా (ఆసీః = అయితివి) సరయూ నది జలముల యందు మునిగి దేహత్యాగము గావించిన లక్ష్మణునియొక్క క్షణకాల వియోగమును గూడ సహింప జాలక నీవు నీ జీవితమును బరిత్యజించి

తివి. అట్టి, ఇష్టదార విరహౌర్వ పయోధిః, ఇష్టదార = ప్రియురాలగు భార్యయొక్క, విరహౌర్వ = వియోగమనెడి బడబాగ్నికి, పయోధిః = సముద్రమైన, త్వం = నీవు, మమ = నాకు, శరణం = రక్షకుడవుగా, ఏధి = ఉండుము. ప్రియురాలి స్నేహము కంటెను సోదరస్నేహమే గొప్పదని యర్థము.

**సమాసములు :**

ఇష్టదార విరహౌర్వ పయోధిః : ఇష్టాశ్చ తే దారాశ్చ = ఇష్టదారాః, ఇష్టదారాణాం విరహః = ఇష్టదార విరహః, ఇష్టదార విరహ ఏవ ఔర్వః = ఇష్టదార విరహౌర్వః, ఇష్టదార విరహౌర్వస్య పయోధిః = ఇష్టదార విరహౌర్వ పయోధిః.

హే శరణ్య : శరణే సాధుః = శరణ్యః, తస్య సంబుద్ధిః = హే శరణ్య !

లక్ష్మణ క్షణ వియోగ కృశానౌ : క్షణం వియోగః = క్షణవియోగః, లక్ష్మణస్య క్షణవియోగః = లక్ష్మణ క్షణ వియోగః, లక్ష్మణ క్షణ వియోగ ఏవ కృశానుః = లక్ష్మణ క్షణ వియోగ కృశానుః, తస్మిన్ = లక్ష్మణ క్షణ వియోగ కృశానౌ.

స్వజీవిత తృణాహుతి యజ్వా : స్వస్య జీవితం = స్వజీవితం, స్వ జీవితమేవ తృణం = స్వ జీవిత తృణం, స్వ జీవిత తృణస్య ఆహుతిః = స్వజీవిత తృణాహుతిః, స్వ జీవిత తృణాహుతేః యజ్వా = స్వ జీవిత తృణాహుతి యజ్వా.

**భావము :**

ఓ ఆశ్రిత రక్షకా ! శ్రీరామా ! సోదరుడైన లక్ష్మణుని యొక్క క్షణకాల వియోగమును భరింపలేక పోతివి. అతని వియోగాగ్ని యందు నీ యొక్క జీవితమను గడ్డిపోచను హోమము గావించి యాజ్ఞికుడ వైతివి. సరయూ నది యందు మునిగి లక్ష్మణుడు దేహమును బరిత్యజించెను. అపుడు శ్రీరామచంద్రుడు సోదరుడగు నా లక్ష్మణుని క్షణిక వియోగమును కూడా దాళజాలక తన జీవితమును కూడా పరిత్యజించెను. ఆ గాథ యిట యనుసంధేయము.

ప్రియురాలి విరహమను బడబాగ్నికి సముద్రమైన నీవు అనగా ప్రియురాలి విరహమునకు కుమిలెడి నీవు నాకు రక్షకుడవై యుందుము. ప్రియురాలి స్నేహము కంటెను సోదర స్నేహము గొప్పదని భావము.

ఇచ్చట పురాణ గాధలు.

1. రావణుడు సీతనపహరించిన పిదప లంకయందు యుద్ధముజరుగు సమయమున, మేఘనాథుని బాణముతో లక్ష్మణుడు మూర్ఛజెందెను. మూర్ఛజెందిన లక్ష్మణుని గాంచి రాముడును నాతనివిరహమును సహింపజాలక మూర్ఛ నొందెను. ఇది వాల్మీకి రామాయణమునందు యుద్ధకాండమున గలదు.

2. లేదా రామావతారము ముగియు సమయమునందు నారామునియొద్దకుకి కాలపురుషుడు ఋషివేషమును ధరించివచ్చి యాతనితో నేకాన్తమునందు సంభాషింపగోరెను. దానికి రాము డంగీకరించి ద్వారమునందు లక్ష్మణునుంచి తమ యేకాన్త సంభాషణకాలమం దెవ్వరు వచ్చినను లక్ష్మణునికి మరణదండన విధింపబడునని చెప్పెను. ఇవ్విధముగా శ్రీరాముడు శాసించి ఋషిరూపమును ధరించిన కాలునితో నేకాన్త భవనమునందు సల్లాపము జేయుచుండగా దుర్వాస మహర్షి వచ్చి రాముని గలియ గోరెను. రాముని గలియనీయనిచో రఘువంశ మంతయు నశించునట్లు శాపమిత్తు ననెను. అపుడు లక్ష్మణుడు దాని నాలోచించి దుర్వాసుని లోపలికి పంపనిచో రఘువంశమంతయు నశించును. అతనిని నాలోపలి బంపిన నేనొక్కడే నశించును. తక్కిన రఘువంశస్థు లందరును జీవింపగలరని భావించి యాతనిని లోపలికి బంపి తాను శ్రీరామచంద్రుడు విధించిన శాసనమును బరిపాలించుటకై సరయూనదియందు మునిగి ప్రాణత్యాగము గావించుకొనెను. అపు డతని విరహమును దాళజాలక శ్రీరామచంద్రుడు పరమధామమునకు బయనించెను. ఈకథ వాల్మీకిరామాయణమునందలి యుత్తరకాండయందు లభించుచున్నది.

శ్లో. క్రౌఞ్చ దుఃఖమపి వీక్ష్య శుచా యః
శ్లోకమేక మసృజత్ కవి రాద్యః।
స త్వదుత్థకరుణః ఖలు కావ్యం
శ్లోకసింధు ముచితం ప్రబబంధ॥ 73

ప. వి. క్రౌఞ్చదుఃఖం - అపి - వీక్ష్య - శుచా - యః - శ్లోకం - ఏకం - అసృజత్ - కవిః-ఆద్యః - సః - త్వదుత్థకరుణః - ఖలు - కావ్యం - శ్లోకసింధుం - ఉచితం - ప్రబబంధ.

అర్థము: హేరామ! = ఓరామా!, విష్ణో! = ఓవిష్ణుస్వరూపా!, యః = ఏ, ఆద్యః = మొట్టమొదటి, కవిః = కవియైన వాల్మీకి మహర్షి, క్రౌంచ దుఃఖం, క్రౌఞ్చ = కామపరవశములగు క్రౌంచపక్షుల జంటలో నొక్క దానిని వేటగాడు జంపగా జీవించియున్న మరియొక పక్షియొక్క, దుఃఖం = శోకమును, వీక్ష్యాఽపి = చూచియు, శుచా = శోకముచే, ఏకం = ఒక్కటైన, (అముం = ఈ) శ్లోకం = శోకమునుండి యుద్భవించుటవలన శ్లోకమైనట్టి పద్యమును, అసృజత్ = రచించెనో, సః = ఆ యాదికవి, త్వదుత్థకరుణః, త్వత్ = నీవలన, ఉత్థ = ఉద్భవించిన, కరుణః = దయగలిగినవాడగుచు, ఉచితం ఖలు = యోగ్యమే అయిన, శ్లోకసింధుం = శ్లోకములకు సముద్రమే అయిన అనగా నిరువదినాలుగు వేలు శ్లోకములు గల్గిన, కావ్యం = రామాయణకావ్యమును, ప్రబబంధ = రచించెను.

**సమాసములు :**

క్రౌఞ్చదుఃఖం : క్రౌఞ్చస్య దుఃఖం = క్రౌఞ్చదుఃఖం, తత్ = క్రౌఞ్చదుఃఖం.

త్వదుత్థకరుణః : త్వత్ ఉత్థా కరుణా యస్య సః = త్వదుత్థకరుణః

శ్లోకసింధుం : శ్లోకానాం సిన్ధుః = శ్లోకసింధుః, తం = శ్లోకసింధుం.

**భావము :**

ఓరామా! ఓ విష్ణూ! ఆదికవి యగు వాల్మీకిమహర్షి, క్రౌఞ్చపక్షుల జంటలో నొకపక్షిని బోయవాడు జంపగా శేషించిన మరియొకపక్షియొక్క దుఃఖమును జూచి శోకముతో.

"మా నిషాద ప్రతిష్ఠాం త్వ మగమ శ్శాశ్వతీ స్సమాః ।
యత్క్రౌఞ్చమిథునా దేక మవధీః కామమోహితమ్ ॥

అను, శోకమునుండి యుద్భవించుటచే, శ్లోకమైన యొకపద్యమును రచించెను. ఆ యాదికవి సీతావియోగ దుఃఖపీడితుడవైన నీవలన నుద్భవించిన కరుణరసము గల్గినవాడై, దానికి తగినట్టి శ్లోకసముద్రమగు రామాయణకావ్యమును రచించెను. మిక్కిలి క్షుద్రమగు పక్షికై యొకశ్లోకమును రచించినపుడు పురుషోత్తముడవైన నీవలనిశోకముచే నరువదినాలుగువేల శ్లోకములచే గూడుట వలన సముద్రముతో సమానమైన రామాయణమహాకావ్యమును రచించుట సముచితమని, భావించి దానిని రచించెను.

వాల్మీకిమహర్షి స్నానార్థమై తమసానదికి బోగా నానదిగట్టున చెట్టుపై క్రౌంచపక్షుల జంట కామపరవశమై యుండినది. అపుడు బోయవాడొకడు ఆపక్షులలో మగపక్షిని జంపెను. అందువలన జీవించియున్న యాడపక్షి విలపింప దొడగెను. ఆదృశ్యమును జూచిన వాల్మీకిమహర్షియు శోకపరవశు డాయెను. అపు డాతనినోట నప్రయత్నముగా "మానిషాద" యిత్యాదిగా నైశ్లోకము ఒకటి వెలువడినది. దాని యర్థములు.

1. హే నిషాద! = ఓ బోయవాడా! త్వం = నీవు, శాశ్వతీః = శాశ్వతములైన, సమాః = సంవత్సరములు, ప్రతిష్ఠాం = ప్రతిష్ఠను, మా గమః = పొందవు. యత్ = ఏల యనగా, క్రౌఞ్చమిథునాత్ = క్రౌంచపక్షుల జంటనుండి, కామమోహితం = కామపరవశమైన మగపక్షిని, ఏకం = ఒకదానిని, అవధీః = చంపితివో.

2. మానిషాద!, మా = లక్ష్మికి, నిషాద = నివాసస్థానుడా, ఓ రామా! = త్వం = నీవు, శాశ్వతః = శాశ్వతములైన, సమాః = సంవత్సరములు, ప్రతిష్ఠాం = ప్రతిష్ఠను, అగమః = పొందితివి. యత్ = ఏలయనగా, క్రౌంచమిథునాత్ = రాక్షసుల జంటనుండి యనగా మండోదరీ రావణుల జంటనుండి, కామమోహితం = కామముతో మోహమునెందిన ఏకం = ఒకడగురావణుని, అవధీః = పరిమార్చితివో.

ఇది రామాయణ మహాకావ్యమునకే యాదిమశ్లోకము. దీనికి పూర్వము వేదములలోని యనుష్టుప్ ఛందములోని బంధములో యుండినవి. ఈ శ్లోకము తోడనే లౌకికఛందములలో గ్రన్థనిర్మాణము ప్రారంభమైనది. కావుననే రామాయణ మాదికావ్య మనియు దాని కర్తయగు వాల్మీకి ఆదికవి యనియు

చెప్పబడుచున్నవి. కావుననే "నిషాద విద్ధాణ్డజ దర్శనోత్థః శ్లోకత్వ మాపద్యత యస్య శోకః" యని బోయవాడు కొట్టిన పక్షిని జూచుట వలన కలిగిన శోకమే శ్లోకమైనదనియు, "క్రౌఞ్చద్వన్ద్వ వియోగోత్థః శోకః శ్లోకత్వమాగతః" అనియు చెప్పుదురు.

శ్లో. విశ్రవః పితృకయాప్త మనర్హం
సశ్రవస్త్వ మనయే త్యుచితజ్ఞః ।
త్వం చకర్తిథ న శూర్పణఖాయా
లక్ష్మణేన వపుషా శ్రవసీ వా ॥ 74

వ. వి. విశ్రవః-పితృకయా - ఆప్తుం - అనర్హం - సశ్రవస్త్వం - అనయా - ఇతి - ఉచితజ్ఞః - త్వం - చకర్తిథ - న-శూర్పణఖాయాః -లక్ష్మణేన - వపుషా - శ్రవసీ - వా.

అర్థము: హేరామ! = ఓరామా!, విష్ణో! = ఓ విష్ణూ!, విశ్రవః, పితృకయా, విశ్రవః = విశ్రవుడను ముని, (చెవులు లేని వానిని) పితృకయా = తండ్రిగా గల్గిన, అనయా = ఈ శూర్పణఖచే, సశ్రవస్త్వం = చెవులతోగూడియుండుటను, ఆప్తుం = పొందుటకు; అనర్హం = తగదు, ఇతి = అని, ఉచితజ్ఞః = ఉచితజ్ఞుడవైన, త్వం = నీవు, లక్ష్మణేన = లక్ష్మణరూపమైన, వపుషా = తన శరీరముచే, ననగా, నొక్క విష్ణువే తన్ను నాలుగు విధములుగా విభజించి రామలక్ష్మణ భరత శత్రుఘ్నుల రూపముతో నవతరించెనని యర్థము, శూర్పణఖాయాః = శూర్పణఖ యను రావణుని చెల్లెలగు రాక్షసియొక్క, శ్రవసీ = చెవులను, కిం వా న చకర్తిథ = ఏల కోయవు? అనగా తప్పక కోసితివని యర్థము.

**సమాసములు :**

విశ్రవః పితృకయాః: విశ్రవాః పితా యస్యాః సా = విశ్రవః పితృకా, తయా = విశ్రవఃపితృకయా, పక్షాన్తరమున, విగతే శ్రవసీ యస్య సః విశ్రవః, విశ్రవాః పితా యస్యాః సా = విశ్రవః పితృకా, తయా = విశ్రవః పితృకయా.

అనర్హం : న అర్హం = అనర్హం.

సశ్రవస్త్వం : సహ శ్రవసీ యస్యాః సా = సశ్రవాః, సశ్రవసః భావః = సశ్రవస్త్వం.

ఉచితజ్ఞః : ఉచితం జానాతీతి = ఉచితజ్ఞః.

**భావము :**

ఓ రామా! విశ్రవుడను మహర్షికి పుత్రికయు (చెవులులేనివాని పుత్రికయు) అగు శూర్పణఖకు సశ్రవస్త్వము అనగా చెవులుండుట తగదని భావించి యుచితజ్ఞుడైన నీవు లక్ష్మణరూపమగు నీదేహముతో రావణుని చెల్లెలగు శూర్పణఖయొక్క చెవులను గోసితివి గదా! ఒక్క విష్ణువే తన్ను నాలుగు భాగములు గావించుకొని రామలక్ష్మణభరత శత్రుఘ్న రూపములతో నవతరించి నందువలన లక్ష్మణుని దేహముగూడ రాముని దేహమే యగుచున్నది.

శ్లో. తే హరన్తు నిర్ఋతి వ్రతతిం మే
యైస్సకల్ప విటపీ తవ దోర్భిః ।
ఛద్మ యాదవతనో రుదపాటి
స్పర్ధమాన ఇవ దానమదేన॥ 75

ప. వి. తే - హరన్తు - నిర్ఋతివ్రతతిం - మే - యైః - సః - కల్పవిటపీ - తవ - దోర్భిః - ఛద్మ యాదవతనోః - ఉదపాటి - స్పర్ధమానః - ఇవ - దానమదేన.

అర్థము: హే విష్ణో! = ఓవిష్ణూ, కృష్ణా!, ఛద్మయాదవతనోః, ఛద్మ = కపటముతో, యాదవ = యదువంశమునం దుద్భవించిన కృష్ణరూపమైన, తనోః = శరీరముగల (స్వభావముగా భగవన్తుడు నిరాకారుడు గాన లీలచే యాదవ శరీరమును స్వీకరించెనని యర్థము), తవ = నీయొక్క, యైః = ఏ, దోర్భిః = నాలుగు భుజములతో, దానమదేన = లోకముల యిష్టముల నొసంగుటవలన గల్గిన గర్వముచే, స్పర్ధమానఇవ = కలహించుచున్నదో యనునట్లున్న, సః = అప్రసిద్ధమైన, కకల్పవిటపీ = కల్పవృక్షము, ఉదపాటి = (నీబాహువులతో కలహించుటవలని యహజ్కారమును తొలగించుటకై) పెకలింపబడినది. తే = అటువంటి

నీబాహువులు, మే = నాకుసంబంధించిన, నిర్‌ఋతివ్రతతిం, నిర్‌ఋతి = అలక్ష్మియనెడి, వ్రతతిం = తీగెను, హరన్తు = తొలగించునుగాత, "దురితవ్రతతిం" అనుపాఠముకూడ కలదు. ఇదియే సరియైనది. దురిత వ్రతతిం, దురిత = పాపమనెడి, వ్రతతిం = తీగెను, హరంతు = నాశము చేయునుగాత. గొప్పవృక్షమునే నశింపచేయు శక్తిగలిగిన నీబాహువులకు దీగెను త్రుంచుట యొక లెక్కలోనిదిగాదు గదా! కృష్ణుడు కల్ప వృక్షమును పెకలించిన కథ హరివంశము నందున్నది.

సమాసములు :

నిర్‌ఋతి వ్రతతిం : నిర్‌ఋతి రేవ వ్రతతిః = నిర్‌ఋతివ్రతతిః, తాం = నిర్‌ ఋతి వ్రతతిం.
కల్పవిటపీ : కల్ప ఇతి విటపీ = కల్పవిటపీ,
దానమదేన : దానస్య మదః = దానమదః, తేన = దానమదేన,

భావము:

ఓ విష్ణుస్వరూపుడవైన శ్రీకృష్ణా! స్వభావముగా నిరాకారుడవైనను లీలకై యదువంశమందలి శ్రీకృష్ణదేహమును ధరించిన నీ నాలుగు భుజములతో లోకముల యభీష్టములను తీర్చుటవలని యహంకారముచే గలహించుచున్నదో యనునట్లున్న యాప్రసిద్ధమగు కల్పవృక్షమునట్టి బాహువుతో పెకలించివైచితివి. అట్టి నీ భుజములు నాపాపమనెడి తీగెను నశింపచేయునుగాత. వృక్షమునే పెకలించిన నీకు తీగెను పెకలించి వేయుట మిక్కిలి సులభమేకదా!

శ్లో. బాలకేలిషు తదా యదలావీః
కర్పరీభి రభిహత్య తరఙ్గాన్
భావి బాణభుజ భేదనలీలా
సూత్రపాత ఇవ పాతు తదస్మాన్. 76

ప. వి. బాలకేలిషు - తదా - యత్ - అలావీః - కర్పరీభిః - అభిహత్య - తరఙ్గాన్ - భావి బాణ భుజ భేదన లీలా సూత్రపాతః - ఇవ - పాతు - తత్ - అస్మాన్.

అర్థము : హేవిష్ణో!=ఓవిష్ణూ, హేకృష్ణ!=ఓశ్రీకృష్ణా!, తదా=ఆ చిన్ననాటి, బాలకేలిషు= శిశువుగా నీవు ఆడిన యాటలయందు, కర్పరీభిః= కుండ పెంకులచే, అభిహత్య= కొట్టి,తరఙ్గాన్= (యమునయందు) అలలను, యత్ =ఎందువలన, అలావీః=త్రుంచితివో, అనగా యమునా జలము లలో పెంకులు పరపైచి వానిని అలలుగా త్రుంచితివో (ఈవిధముగా పిల్లలు చేయుట ప్రసిద్ధము). భావిబాణభుజభేదన లీలాసూత్రపాత ఇవ, భావి =జరుగగల, బాణ= బాణాసురుడనెడి రాక్షసరాజుయొక్క, భుజ= వేయి భుజములను, భేదన= త్రుంచుటయను, లీలా=ఆటకు, సూత్రపాత ఇవ= మొదటి సూచనవలె నున్న, తత్ =ఆతరఙ్గఖణ్డనము, అస్మాన్= ప్రకృతి వర్గముతో గూడిన నన్ను, పాతు = రక్షించుగాత, లోకమున బండి వగైరాలను జేసెడి వడ్రంగులు కొయ్యలను బడవేయు టకు ముందు వానిపై నల్లదారముతో గీతలు వేసుకొనెదరు. ఆ విధముగా నట నాటలకు గీతలు వేయబడినవని యర్థము.

సమాసములు :

బాలకేలిషు : బాలస్య కేలయః = బాలకేలయః, తాసు=బాలకేలిషు.

భావి బాణ భుజభేదన లీలాసూత్రపాతః : బాణస్య భుజాః = బాణ భుజాః, బాణభుజానాం భేదనం=బాణభుజభేదనం; బాణభుజభేదన మేవ లీలా=బాణభుజభేదనలీలా, భావినీ చ సా బాణభుజభేదనలీలా చ = భావిబాణభుజ భేదనలీలా, సూత్రస్య పాతః= సూత్రపాతః, భావిబాణ భుజభేదనలీలాయాః సూత్రపాతః=భావి బాణ భుజభేదన లీలాసూత్ర పాతః.

భావము :

ఓ కృష్ణా! చిన్ననాటి యాటలయందు, కుండ పెంకులచే, యమునలోని యలలను గొట్టి వానిని చిన్న చిన్న ముక్కలు గావించితివి. అది భవిష్యత్తునందు నీవు బాణాసురుడను రాక్షసరాజుయొక్క వేయిభుజములను తెగనరుకుట యను నాటకు మొదటి సూచనము. అట్లు నీవు అలలను ద్రుంచుట ప్రజలతో గూడిన నన్ను గాచునుగాత.

శ్లో. కర్ణశక్తి మఫలాం ఖలు కర్తుం
సజ్జితార్జున రథాయ నమస్తే ।
కేతనేన కపినోరసి శక్తిం
లక్ష్మణంకృతవతా హ్యృతశల్యమ్॥ 77

ప. వి. కర్ణశక్తిం - అఫలాం - ఖలు - కర్తుం - సజ్జితార్జునరథాయ - నమః - తే - కేతనేన - కపినా - ఉరసి - శక్తిం - లక్ష్మణం - కృతవతా - కృతశల్యం.

అర్థము : హేవిష్ణో! కృష్ణ! = విష్ణువైన శ్రీకృష్ణభగవానుడా!; ఉరసిశక్తిం, ఉరసి = రొమ్మునందు, రావణుడు ప్రయోగించిన, శక్తిం = శక్త్యాయుధము గల్గిన, లక్ష్మణం = లక్ష్మణుని. హృతశల్యం = గంధమాదనపర్వతముతో బాటు తెచ్చిన విశల్యకరణి యను నోషధిచే తొలగింపబడిన, శక్తిశేలమను నస్త్రము గలిగిన వానినిగా, కృతవతా = చేసిన. కపినా = వానరుడగు హనుమన్తుడను, కేతనేన = ధ్వజముచే అనగారధ్వజమగు హనుమన్తునిచే ఖలు = నిశ్చితముగా, కర్ణశక్తిం = కర్ణుని యొక్క సామర్థ్యమనెడి కాసూనామకమగు నస్త్రవిశేషమును, అఫలాం = వ్యర్థమైన దానినిగా కర్తుం = చేయుటకు. సజ్జితార్జున రథాయ, సజ్జిత = జోడింపబడిన అర్జున రథాయ = అర్జునుని రథము గల్గిన, తే = అర్జునసారథివైన నీ కొఱకు, నమః = వన్దనము.

సమాసములు :

కర్ణశక్తిం : కర్ణస్య శక్తిః = కర్ణశక్తిః, తాం = కర్ణశక్తిం.
అఫలాం : అవిద్యమానం ఫలం యస్యాః సా = అఫలా, తాం = అఫలాం.
సజ్జితార్జునరథాయ : అర్జునస్య రథః = అర్జునరథః, సజ్జితః అర్జున రథః యేనసః = సజ్జితార్జునరథః, తస్మై = సజ్జితార్జునరథాయ.
ఉరసిశక్తిం : ఉరసి శక్తిః యస్య సః = ఉరసిశక్తిః, తం = ఉరసి శక్తిం.

హృతశల్యం: హృతం శల్యం యస్మాత్ సః = హృతశల్యః, తం = హృతశల్యం.

**భావము :**

ఓ కృష్ణా! లక్ష్మణుని రొమ్మున శక్తిశేలమను నాయుధమును రావణుడు ప్రయోగించగా దానిని గంధమాదన పర్వతము తోడ తెచ్చిన విశల్య కరణి యను నోషధిచే హనుమన్తుడు తొలగించెను. అట్టి హనుమన్తుడను ధ్వజముతో నిశ్చయముగనే కర్ణుని కానూ నామకమగు నస్త్రమును విఫలము గావించుటకై యర్జునుని రథమును సిద్ధపరచిన పార్థసారథివైన నీకు వన్దనము. రామావతార మందు రావణుడు ప్రయోగించిన శక్తిశేల మను నాయుధముచే మృత ప్రాయుడైన లక్ష్మణ స్వామిని హనుమన్తుడు జీవింప జేసెను. అట్టి హనుమన్తుని సామర్థ్యమును అనగా శక్తిశేలాయుధమును తొలగించుట యందలి సామర్థ్యము మును నీ వెఱింగితివి. ఇపుడు కృష్ణావతారమందును దానిని స్మరించి, కర్ణుడు ప్రయోగించిన శక్త్యాయుధమును విఫలము గావించుటకు ఆ హనుమన్తునే నీవు అర్జునుని ధ్వజమందు నెలకొల్పితివి. అట్టి యుద్ధ కుశలుడవైన నీకు వన్దనమని యాశయము.

శ్లో. నాపగేయ మనయ స్సశరీరం
క్ష్యాంవరేణ నితరామపి భక్తం
మా స్మ భూత్ సురవధూ సురతజ్ఞో
దివ్యపి వ్రతవిలోపభియేతి ॥ 78

ప. వి. న - ఆపగేయం - అనయః - సశరీరం - ద్యాం - వరేణ - నితరాం - అపి - భక్తం - మా - స్మ - భూత్ - సురవధూసురతజ్ఞః - దివి - అపి - వ్రతవిలోపభియా - ఇతి.

అర్థము: హే విష్ణో! కృష్ణ! = విష్ణు స్వరూపుడవైన ఓ కృష్ణా!, వ్రతవిలోప భియా, వ్రత = అజన్మ బ్రహ్మచర్య నియమమునకు, విలోప = భంగము వలని, భియా = భయముచే, భీష్ముడు యావజ్జీవము బ్రహ్మ చారిగ నుండ సంకల్పించెను. అందువలన దేవతాస్త్రీలచే తన బ్రహ్మ

చర్యమునకు భంగము కలుగునను భయముతో, దివ్యపి = స్వర్గము నందును, సురవధూసురతజ్ఞః, సురవధూ = దేవతాస్త్రీల యొక్క, సురత = సంభోగమును, జ్ఞః = తెలిసినవాడుగా, మా స్మ భూత్ = కారాదు, ఇతి = అని, (ఇట్లు) (విచార్య = విచారించి) నితరాం = మిక్కిలి, భక్తం = అనురాగము గలవాడును, సేవకుడును అగు, ఆపగేయం = గంగాపుత్రుడైన భీష్ముని, వరేణ = "శరీరము తోడనే స్వర్గమునకు పొమ్ము" అని వరమొసంగుటచే, సశరీరం = దేహ సహితుని గనే, ద్యాం = స్వర్గమును, నాఽనయ = పొందింప లేదా? కాని స్వర్గమున కంటెను శ్రేష్ఠమైన మోక్షమునే పొందించితివి. కాన నీకు భక్తుల యెడ నభిమాన మపూర్వమైనది.

సమాసములు :

ఆపగేయం : అపాం సమూహః = ఆపం, ఆపేన గచ్ఛతీతి = ఆపగా, అపగాయాః అపత్యం పుమాన్ = ఆపగేయః, తం = ఆపగేయం.

స శరీరం : శరీరేణ సహవర్తత ఇతి = స శరీరః, తం = సశరీరం.

సురవధూసురతజ్ఞ : సురాణాం వధ్వః = సురవధ్వః. సురవధూనాం సురతం = సురవధూసురతం, సురవధూసురతం జానాతీతి = సురవధూ సురతజ్ఞః.

వ్రత విలోపభియా : వ్రతస్య విలోపః = వ్రతవిలోపః, వ్రత విలోపాత్ భీః = వ్రత విలోపభీః, తయా = వ్రత విలోపభియా.

భావము :

ఓ కృష్ణా! ఆ జన్మ బ్రహ్మచర్య నియమమునకు భంగము గలుగునను భయముతో స్వర్గమునందును దేవతాస్త్రీల సంభోగమును భీష్ముడు చేయరాదని యాలోచించి తన యెడ మిక్కిలి భక్తుడు తనకు సేవకుడును నగు నాగంగా పుత్రుడైన భీష్ముని సశరీరముగా స్వర్గము నేగుటకై వర మొసంగి యాతని నావిధముగనే స్వర్గమునే గాదు స్వర్గమున కంటెను శ్రేష్ఠమైన మోక్షధామమునే పొందించితివి. కాన నీ భక్తవాత్సల్య మెనలేనిది.

శ్లో. ఘాతితార్కసుత కర్ణదయాలు
జైత్రితేన్దు కుల పార్థ కృతార్థః
అర్ధ దుఃఖ సుఖ మభ్యనయ స్త్వం
సాశ్రు భాను విహస ద్విధునేత్రః ॥ 79

ప. వి. ఘాతితార్కసుతకర్ణదయాలుః - జైత్రితేన్దుకులపార్థకృతార్థః - అర్ధ దుఃఖ సుఖం - అభ్యనయః - త్వం - సాశ్రుభాను విహసద్విధునేత్రః.

అర్థము: ఘాతితార్క సుత కర్ణదయాలుః, ఘాతిత = అర్జునునిచే చంపబడిన, అర్కసుత = సూర్యపుత్రుడగు కర్ణుని యందు, దయాలుః = దయగల వాడవును, కావుననే, (సూర్యరూపమగు దక్షిణ నేత్రమున బాష్పము గలవాడవును) తథా = అట్లే, జైత్రితేన్దుకృతపార్థకృతార్థః, జైత్రితః = జయశీలుడుగా చేయబడిన, ఇందుకుల = చంద్రవంశజుడైన. పార్థ = అర్జునునిచే, కృతార్థః = సఫలమైన కోరిక కలవాడవును, అనగా తన యవతారమునకు ప్రయోజనమైన భూభార విమోచనము గలవాడవు నని యర్థము, (కావుననే చన్ద్ర రూపమగు వామ నేత్రమున విహసితత్వము గలవాడవు నని యర్థము.) కాన క్రమముగా, సాశ్రుభాను విహసద్విధునేత్రః. సాశ్రు = కన్నీటితో గూడిన, భాను = సూర్యుని, విహసత్ = నవ్వుచున్న, విధు = చంద్రుని, నేత్ర = నేత్రములుగా గలిగిన, (సూర్య చంద్రులు విష్ణువునకు నేత్రములని చెప్పబడినవి.) త్వం = నీవు, అర్ధ దుఃఖ సుఖం = అర్ధ దుఃఖమును, అర్ధసుఖమును, అభ్యనయః = అభినయించితివి.

సమాసములు :

ఘాతితార్కసుత కర్ణదయాలుః : అర్కస్య సుతః = అర్కసుతః, అర్కసుత శ్చాసౌ కర్ణశ్చ = అర్కసుత కర్ణః, ఘాతితః అర్కసుత కర్ణః యేన సః = ఘాతితార్కసుతకర్ణః, ఘాతితార్కసుతకర్ణే దయాలుః = ఘాతితార్కసుత కర్ణదయాలుః.

జైత్రితేన్దుకుల పార్థకృతార్థః : జేతా కృతః = జైత్రితః, ఇందోః

కులం యస్య సః = ఇందుకులః, జైత్రిత శ్చాసౌ ఇన్దుకులశ్చ=జైత్రితేన్దుకులః, పృథాయాః అపత్యం పుమాన్ పార్థః. జైత్రితేన్దుకులశ్చాసౌ పార్థశ్చ=జైత్రితేన్దుకుల పార్థః, జైత్రితేన్దుకుల పార్థేన కృతః అర్థః =యస్య సః=జైత్రితేన్దుకుల పార్థ కృతార్థః.

అర్ధ దుఃఖ సుఖం : దుఃఖం చ సుఖం చ = దుఃఖ సుఖం, దుఃఖ సుఖస్య అర్ధం=అర్ధ దుఃఖ సుఖం.

సాశ్రుభానువిహసద్విధు నేత్రః : అశ్రుభిః సహ వర్తత ఇతి = సాశ్రుః, సాశ్రుశ్చాసౌ భానుశ్చ = సాశ్రుభానుః, విహసంశ్చాసౌ విధుశ్చ=విహసద్విధుః, సాశ్రుభానుశ్చ విహసద్విధుశ్చ = సాశ్రుభాను విహసద్విధూ, సాశ్రుభాను విహసద్విధూ నేత్రే యస్య సః = సాశ్రుభాను విహసద్విధు నేత్రః.

**భావము :**

శ్రీమహావిష్ణువునకు సూర్య చంద్రులు నేత్రములు. అందు సూర్యుడు కుడినేత్రము. ఎడమ కన్ను చంద్రుడు. సూర్యుని పుత్రుడగు కర్ణుని అర్జునుడు వధించుట వలన నతనియందు దయకలిగిన శ్రీకృష్ణునకు కుడికంట బాష్ప మేర్పడినది. కుడికన్ను సూర్యుడగుట వలన సూర్యుని పుత్రునిపై గలిగిన దయచే గన్నీరు ఆ కంటనే యేర్పడుట సముచితమైనది. చన్ద్రవంశస్థుడగు నర్జునుడు తన యవతారమునకు ప్రయోజనమైన భూభారవిముక్తికై శ్రీకృష్ణునకు దుష్టవధ యందు దోడ్పడుట వలన చన్ద్రరూపమగు నెడమకంట నవ్వు కల్గినది. ఇట్లు కుడికంట దుఃఖమును నెడమకంట సుఖమును గలిగిన నీ వొక్కడవే సగపాలు దుఃఖమును సగపాలు సుఖమును నభినయించితివి. వాస్తవములో నీవు క్రియారహితుడవు. కాన నీకు నేలాంటి క్రియలును లేవు. నీ యెడ గానవచ్చెడి క్రియలన్నియు నభినయాత్మకములని సూచితము.

శ్లో. ప్రాణవ త్ప్రణయిరాధః నరాధా
పుత్రశత్రుసఖతా సదృశీ తే ।
శ్రీప్రియస్య సదృశేవ తవ శ్రీ
వత్సమాత్మహృది ధర్తు మజస్రమ్ ॥

ప. వి. ప్రాణవత్ప్రణయిరాధ! న - రాధాపుత్రశత్రుసఖతా - సదృశీ - తే - శ్రీప్రియస్య - సదృక్ - ఏవ - తవ - శ్రీవత్సం - ఆత్మహృది - ధర్తుం - అజస్రమ్.

అర్థము: ప్రాణవత్ప్రణయిరాధ!, ప్రాణవత్ = ప్రాణముతో సమానమైన, ప్రణయి = ప్రియురాలగు, రాధ! = రాధనుగల యోకృష్ణా!, తే = నీకు, రాధాపుత్రశత్రుసఖతా. రాధా = అతిరథుడను సూతుని భార్యయనెడి వృన్దావనేశ్వరియైన శ్రీరాధకు, పుత్ర = పుత్రుడైన కర్ణుడును (మరి యొకడును) నగువానికి, శత్రు = శత్రువైన యర్జునునికి, సఖతా = మిత్రుడుగా నుండుట, న సదృశీ = యుక్తముకాదు. పుత్రశత్రువునకు శత్రువుగా నుండుటయే సముచితము. (కాని) శ్రీప్రియస్య, శ్రీ = లక్ష్మిని, ప్రియస్య = భార్యగా గలిగిన, తవ = నీకు, ఆత్మహృది = తనవక్షఃస్థలమునందు, అజస్రం = ఎల్లపుడు, శ్రీవత్సం = వెంట్రుకల సుడియొక్క రూపముననుండెడి గుర్తును, పక్షాన్తరమున, శ్రీవత్సం, శ్రీ = లక్ష్మియొక్క వత్సం = పుత్రుని, ధర్తుం = గ్రహించుట, సదృక్ = తగినదే. రాధా ప్రియునకు రాధాసుతశత్రువునందు చెలిమి యనుచితము. శ్రీప్రియునకు హృదయమున శ్రీవత్సమును అనగా శ్రీవత్సమను చిహ్నమును శ్రీయొక్క పుత్రుని ధరించుట సముచితము.

సమాసములు :

ప్రాణవత్ప్రణయిరాధ : ప్రాణతుల్యా ప్రణయినీ రాధా యస్య సః = ప్రాణవత్ప్రణయి రాధః, తస్య సంబుద్ధిః = ప్రాణవత్ప్రణయిరాధ!

రాధాపుత్రశత్రుసఖతా: రాధాయాః పుత్రః = రాధాపుత్రః, రాధాపుత్రస్య శత్రుః = రాధాపుత్రశత్రుః, రాధాపుత్ర శత్రోఃసఖా = రాధాపుత్రశత్రు సఖా, రాధాపుత్ర శత్రుసఖస్య భావః = రాధాపుత్రశత్రుసఖతా.

శ్రీప్రియస్య : శ్రియః ప్రియః = శ్రీప్రియః, తస్య = శ్రీప్రియస్య.

ఆత్మహృది : ఆత్మనః హృత్ = ఆత్మహృత్, తస్మిన్ = ఆత్మహృది.

భావము :

హే కృష్ణా! ప్రాణతుల్యమగు రాధను ప్రేయసిగా గలవాడా! నీకు, ఆ రాధకు పుత్రుడైన కర్ణునికి శత్రువగు నర్జునునితో జెలిమి చేయుట తగదు. రాధ

నీకు ప్రేయసిగాన నామె పుత్రునికి శత్రువైనవానితో చెలిమి తగదని యర్థము. పుత్రశత్రునితో వైరమే యుక్తము. కాని యిట నిద్దరు రాధలు గలరు. అందు శ్రీకృష్ణుని ప్రాణేశ్వరి గోపికయగు రాధ. కర్ణుని పెంచినది దాశజాతికి చెందిన రాధయని గ్రహింపవలయును. లక్ష్మికి ప్రియుడవైన నీవు నీహృదయముపై నెల్లప్పుడు శ్రీవత్సమును అనగా శ్రీవత్సమనెడి రోమములసుడిని శ్రీకి పుత్రుని ధరించుట యుక్తము.

శ్లో. తావకాపరతనోః సితకేశ స్త్వం
హలీ కిల స ఏవ చ శేషః ।
సాధ్వసావవతర స్తవ ధత్తే
తజ్జర చ్చికుర నాల విలాసః ॥ 81

ప. వి. తావకాపరతనోః సితకేశః,-త్వం - హలీ - కిల - సః - ఏవ - చ - శేషః - సాధు - అసౌ - అవతరః - తవ - ధత్తే - తజ్జరచ్చికురనాల విలాసః.

అర్థము: హే కృష్ణ! = ఓ కృష్ణా!, హలీ = నాగలిని ధరించెడి బలభద్రుడు, స ఏవ చ = అతడే, శేషః = అనంతుడైన (నీవే) అనగా శేషావతార రూపమైన బలరాముడు నీవే. నీకంటె అతడు భిన్నుడుకాడు. నీవు బలభద్రుడు అతడే శేషుడు. లేదా నీకంటే బలభద్రుడు భిన్నుడు కాడు. బలరామునకంటె శేషుడును భిన్నుడు కాడు. ఏల యనగా శరీర సంబన్ధమువలన ముదుసలితనముచే తెల్లబడిన వెంట్రుకల నతడు కలిగి యున్నాడని యాగమమందు చెప్పబడుచున్నది. "ఉజ్జహారాఽఽత్మనః కేశౌ సితకృష్ణౌ తతః ప్రభుః" అని విష్ణుపురాణవచనము. తావకాపరతనోః, తావక = నీదైన, అపర = సాటిలేని, యనగా సర్వశ్రేష్ఠమైన, తనోః = నీకు సంబంధించిన సాత్వికమూర్తికి సంబంధించిన, సితకేశః = తెల్లని కేశములుగలిగిన, హలీ = బలభద్రుడు, నీ యంశావతారరూపమైనవాడు. అసౌ = ఈబలరాముడు, త్వం కిల = నీవే, ఏలయనగా నీయవయవమైన ధవళకేశముగల శరీరముయొక్క రూపమే యా బలరాముడు. లేదా,

స ఏవ చ = ఆబలరాముడే, శేషః = శేషనాగుడు, అసౌ = ఈశేషనాగ రూపమగు, అవతరః = శరీరము, తజ్జరచ్ఛికురనాలవిలాసం, తత్ = నీదగు మరియొక శరీరముయొక్క, జరత్ = వార్ధకముచే తెల్లగా చేయబడిన, చికుర = వెంట్రుకలయొక్క, నాల = కాడయొక్క, విలాసం = పోలికను, సాధు = చక్కగా, ధత్తే = ధరించుచున్నది. మిక్కిలి తెల్లనైన బలరాముడు, నీదగు మరియొక శరీరముయొక్క తెల్లనివెంట్రుకల మూర్తిగానున్నాడు. శేషనాగుడుకూడా పొడవును తెలుపును గలిగియుండుటవలన వార్ధకముచే తెల్లనివై పొడవైన వెంట్రుకలుగల మూర్తియొక్క పోలికను ధరించుట యుక్తమే. కారణ గుణములు కార్యమందు గుణముల నుత్పత్తిజేయును గదా! మరియు బలరాముడు అంశావతారమనియు చెప్పబడెను. లేదా ఇచ్చట తెల్లని వెంట్రుక సహజమే కావచ్చును. వార్ధకమువలన కలుగదు. నిత్య యువకుడైన హరికి వార్ధకము లేదని పురాణప్రసిద్ధి.

వాస్తవములో విష్ణుపురాణవచనమగు "ఉజ్జహా రాత్మనః కేశౌ సితకృష్ణౌ తతః ప్రభుః" అనునెడ కేశౌ, క = బ్రహ్మ సుఖమునకు, ఈశౌ = సుఖరూపులని యర్థము. సితకృష్ణౌ యనునెడ ప్రకాశశీలమగుటవలన సత్త్వము సితశబ్దమునకర్థము; మోహకారణ మగుటవలన తమస్సు కృష్ణశబ్దమున కర్థము. సత్త్వతమోగుణాత్మక ములగు నీయవతారములు రెండును భూభారమును తొలగించుటకై ప్రభువగు నాడినారాయణుడు తననుండి యావిర్భవింపచేసెనని విష్ణు పురాణవచనమునకర్థము. "కృష్ణస్తు భగవాన్ స్వయం" అను భగవ ద్వచనముచే శ్రీకృష్ణుడు లీలాశరీరమును ధరించిన పరబ్రహ్మయే. "సమోఽహం సర్వభూతేషు న మే ద్వేష్యోఽస్తి న ప్రియః" యను వచనము ననుసరించి యాకృష్ణభగవానున కందరును సమానులే. అతనికి శత్రువులు కాని మిత్రులు కాని లేరు. బలభద్రుడుగూడ నవతారమే. "రామో రామశ్చ రామశ్చ" యని ముగ్గురు రాములలో నత డొక్కడు. అట్లుకానిచో బలభద్రుడు తెల్లగా నుండుటవలన సత్త్వమూర్తిగను కృష్ణుడు నల్లగానుండుటవలన తమోమూర్తిగను పరిగణింపబడవలని

వచ్చును. కాని యట్లులేదు. ఏలయనగా బలభద్రుడు తమః ప్రధానుడుగను కృష్ణభగవానుడు సత్త్వప్రధానుడుగను పరిగణింపబడుచున్నారు. కాన హే కృష్ణ! = ఓకృష్ణా, హలీ = నాగలినిధరించిన బలరాముడు, న ఏవ = శేషుడును ననన్తుడునని చెప్పబడునట్టి నీవే యగుచున్నావు. యతః = ఏలయనగా, తావకాపరతనోః, నీదగు మరియొక శరీరము యొక్క సంబంధమునుబట్టి (జరసా = ముదుసలితనముచే) సితకేశః = తెల్లనివెండ్రుకలు గలవాడని పురాణవచనము. కావుననే తజ్జరచ్చికురనాల విలాసః, తత్ = నీకుసంబంధించిన మరియొక శరీరమునకు, జరత్ = ముదుసలితనముచే తెల్లబరచబడిన, చికురనాల = కేశదండముయొక్క, విలాసః = వర్ణసామ్యమును, సాధు = చక్కగా, ధత్తే = ధరించు చున్నాడు. మిక్కిలి తెల్లనైన బలభద్రుడు నీకు మరియొకదేహమై తెల్లని వెండ్రుకలుగలవాడుగా ప్రకాశించుచున్నాడని యర్థము. (కాన) అసౌ = ఇతడు, తవ = నీయొక్క, అవతరః = అవతారము.

**సమాసము :**

తావకాపరతనోః : తవ ఇయం = తావకీ, అపరా చ సా తనుశ్చ = అపరతనుః, తావకీ చ సా అపర తనుశ్చ = తావకాపరతనుః, తస్యాః = తావకాపరతనోః.

సితకేశః : సితాః కేశాః యస్య సః = సితకేశః

హలీ: హలః అస్యాస్తీతి = హలీ.

తజ్జరచ్చికురనాలవిలాసః : జరం శ్చాసౌ చికుర నాలశ్చ = జరచ్చికుర నాలః, తస్య జరచ్చికురనాలః = తజ్జరచ్చికురనాలః, తజ్జరచ్చికురనాలస్య విలాసః = తజ్జరచ్చికురనాలవిలాసః, తం = తజ్జరచ్చికురనాల విలాసః.

గమనికః- ఈశ్లోకమును నారాయణభట్టు ఆదరించుటవలన నాతని వ్యాఖ్య నను సరించి వివరించబడినది. కాన ప్రక్షేపకము.

**భావము :**

ఓ కృష్ణా! శేషావతారుడగు బలభద్రుడును నీవును భిన్నులుకారు. ఒక్కరే యగుదురు. అతడు నీకు వేరు శరీరము. నీకు మరియొక యవతారము. కాని

ముదుసలి తనముతో తెల్లబడిన వెండ్రుక లాతని శరీరమున కేర్పడినవి. తక్కిన యంశములు అర్థమునందే వివరించబడినవి.

శ్లో. హృద్య గన్ధవహ భోగవతీశః
శేషరూపమపి బిభ్ర దశేషః ।
భోగభూతి మదిరారుచిరశ్రీ
రుల్లస త్కుముద బన్ధురుచి స్త్వమ్ ॥ 81

ప.వి. హృద్య గన్ధవహ! - భోగవతీశః - శేషరూపం - అపి - బిభ్రత్ - అశేషః - భోగభూతిమదిరారుచిరశ్రీః, ఉల్లసత్కుముదబన్ధురుచిః - త్వం.

అర్థము: హృద్యగన్ధవహ! హృద్య = మనోజ్ఞమైన, గంధ = పరిమళమును, వహ! = వహించువాడా! భోగవతీశః, భోగవతీ = సుఖభోగములు, గలిగిన రేవతికి, ఈశః = భర్తయు, భోగభూతి మదిరారుచిరశ్రీః, భోగ = పుష్పమాలలను, చందనము మున్నగువానిని ధరించుట, భూతి = ఐశ్వర్యము అనగా నాభరణాదిధారణరూపమగు సమృద్ధి, మదిరా = మద్యపానము అనువానిచే. రుచిర = మనోహరమగు, శ్రీః = శోభగలిగిన. లేదా, భోగ = సంభోగముయొక్క, భూతి = సమృద్ధిని గలిగించెడి, మదిరా = మద్యముచే. రుచిర = మనోజ్ఞమైన, శ్రీః = శరీరశోభ గలిగిన (అనగా మద్యపానముచే కన్నులెఱ్ఱబడుట మున్నగునవి గలుగునని యర్థము), ఉల్లసత్కుముదబన్ధురుచిః, ఉల్లసత్ = శోభించు, కుముద బన్ధు = చన్ద్రునియొక్క, రుచిః = కాంతి గలిగిన, అనగా చన్ద్రునివంటి తెల్లనికాన్తి గలిగిన, త్వం = నీవు, శేషరూపం = శేషనాగుని శరీరమును, బిభ్రదపి = ధరించియు, అశేషః = శేషుడవుగావు. శేషనాగునికంటె భిన్నుడవు. శేషుడు శేషనాగునికంటె భిన్నుడెట్లగునని విరోధము. కాన, అశేషః = సమస్తమైన వాడవు. అనగా సర్వస్వరూపుడవు. అని విరోధ పరిహారము.

మరియు, హేవిష్ణో! = ఓవిష్ణు స్వరూపుడవైన బలరామస్వామీ, హృద్యగంధవహ!, హృద్య = (ఆహారముగా) హృదయము లోపల నున్న, గంధవహ! = గాలిగలవాడా! (సర్పములకు గాలియే యాహారము

గదా) భోగవతీశ!, భోగవతీ = పడగగలిగిన నాగయువతికి, ఈశ = భర్తయగు శేషుడా!, లేదా భోగవతీ = పాతాళగంగకు, ఈశః = అధిపతియగు శేషుడు, పాతాళమునకు శేషనాగు డధిపతి కాన పాతాళగంగకు నధిపతియని యర్థము. లేదా "హృద్యగన్ధవహ భోగవతీశః" అని సమస్త పదముగ గ్రహించినచో, హృద్యగన్ధవహ = హృదయదేశమున నాహారముగా నుంచుకొనిన గాలిగలిగిన, భోగవతీశః = నాగస్త్రీలకు భర్తయైన వాడును, భోగభూతి మదిరారుచిరశ్రీః, భోగ = పడగలయొక్క, భూతిమత్ = ఆధిక్యముగల (వేయి పడగలు గలిగియుండుటచేనని యర్థము.) ఇరా = భూమిచే, వనగా దలలపైనున్న భూమిచే, రుచిర = మనోహరమగు. శ్రీః = శోభగలవాడును, ఉల్లసత్కుముద బంధురుచిః, ఉల్లసత్ = విలసిల్లు, కుముద = కుముదుడను సర్పమునందును, బంధు = చుట్టమునందు, రుచిః = ప్రీతిగలిగిన, త్వం = నీవు శేష = అనంతునియొక్క, రూపం = శరీరమును, బిభ్రదపి = ధరించియు, అశేషః = ఎల్లలేని వాడవుగా (అసి = అగుచున్నావు). అనన్తనాగస్వరూపుడగు బలరామస్వామియు దశావతారములయందు జేరినందున వతడును నీవే, ఏలయనగా విష్ణువు సర్వాత్మకుడు గదా!

**సమాసములు :**

హృద్యగన్ధవహ : హృద్యశ్చాసౌ గన్ధశ్చ = హృద్యగన్ధః, హృద్యగన్ధం వహతీతి = హృద్య గన్ధవహః, తస్య సంబుద్ధిః = హృద్యగన్ధవహ !, పక్షాన్తరమున హృద్యః గన్ధవహః యస్య సః = హృద్యగన్ధవహః, తస్య సంబుద్ధిః = హే హృద్యగన్ధవహ!

భోగవతీశః : భోగః అస్యాస్తీతి = భోగవతీ, భోగవత్యాః ఈశః = భోగవతీశః.

శేషరూపం : శేషస్య రూపం = శేషరూపం తత్ = శేషరూపం..

అశేషః : నశేషః = అశేషః.

భోగభూతి మదిరా రుచిర శ్రీః : భోగశ్చ భూతిశ్చ మదిరా చ = భోగభూతి మదిరాః, భోగభూతి మదిరాభిః రుచిరా శ్రీః యస్య సః = భోగభూతిమదిరా రుచిర శ్రీః. పక్షాన్తరమున, భోగస్య భూతిః =

భోగ భూతిః, భోగ భూతేః మదిరా = భోగభూతిమదిరా, భోగ భూతి మదిరాయా రుచిరా శ్రీః యస్య సః = భోగ భూతి మదిరారు చిరశ్రీః.

పక్షాన్తరమున : భోగానాం భూతిః = భోగభూతిః, భోగభూతిః అస్యాస్తీతి = భోగభూతిమాన్, ఇరయా రుచిరా శ్రీ యస్య సః = ఇరా రుచిరశ్రీః, భోగభూతిమాం శ్చాసౌ ఇరారుచిర శ్రీశ్చ భోగభూతి మదిరా రుచిర శ్రీః.

ఉల్లసత్కుముద బన్ధురుచిః : కుముదానాం బన్ధుః = కుముదబన్ధుః, రుచిః = కుముద బన్ధురుచిః, ఉల్లసన్తీ కుముద బన్ధురుచిరివ రుచిః యస్య సః = ఉల్లసత్కుముదబన్ధురుచిః, పక్షాన్తరమున, కుముదశ్చ బన్ధుశ్చ = కుముద బన్ధూ. కుముద బన్ధ్వోః రుచిః = కుముదబన్ధురుచిః. ఉల్లసన్తీ కుముద బన్ధురుచిః యస్య సః = ఉల్లసత్కుముద బన్ధురుచిః.

భావము :

మనోజ్ఞమగు చన్దన పరిమళమును ధరించువాడా! ఓ బలరామస్వామీ! సుఖభోగములకు పరిచితురాలగు రేవతికి భర్తగను స్రక్చన్దనాదుల చేతను నాభరణాది ధారణరూపమగు నైశ్వర్యము చేతను మద్యపానముచేతను రమ్యమగు సౌందర్యము గలవాడుగను, లేదా సంభోగసమృద్ధికి కారణమగు మద్యపానముచే నెఱ్ఱబారిన కనులు మున్నగువాని శోభగలవాడుగను చంద్రునివంటి కాన్తిగలవాడు గను నున్న నీవు శేషనాగుని దేహమును ధరించుచున్నను నీవు శేషనాగుడవుకావు. కాని అశేషుడవు. సర్వస్వరూపుడవు. అని బలరామపక్షమున భావము.

మరియు ఓ విష్ణూ! సర్పములు గాలిమేతలు గాన నాగాలిని నాహారముగా లోన నుంచుకొనిన వాడా! నాగవనితకు భర్తయైన వాడా! లేదా పాతాళమున కధిపతి యగుటచే పాతాలగంగకు నధిపతియైనవాడా! పడగల యొక్క నాధిక్యమున ననగా వేయి పడగలను గలిగి వానిక్రిందనున్న భూమిచే శోభించు మనోహరమగు గాంతి గలిగిన వాడవును కుముదుడను సర్పమందును చుట్టమునందును ప్రీతిగలిగిన నీవు శేషుని రూపమును ధరించుచున్నను నశేషుడ వగుచున్నావు. అనగా నెల్లలేనివాడ వగుచున్నావు. శేషనాగుని యవతారమని

చెప్పబడు బలరామస్వామి దశావతారముల యందు చేరుటచే నతడును నీవే. ఏలయనగా విష్ణువు సర్వాత్మకుడు గదా!

శ్లో. రేవతీశ! సుషమా కిలనీల
స్యామ్బరస్య రుచిరా తనుభాసా ।
కామపాల! భవతః కుముదావి
ర్భావభావిత రుచే రుచితైవ॥ 82

ప. వి. రేవతీశ! సుషమా - కిల - నీలస్య - అమ్బరస్య - రుచిరా - తనుభాసా - కామపాల - భవతః - కుముదావిర్భావభావితరుచేః - ఉచితా - ఏవ -

అర్థము : రేవతీశ!, రేవతీ - రేవతీ దేవికి, ఈశ! = భర్తయైనవాడా!, కామపాల! = కామపాలు డనబడు బలరామస్వామీ!, కుముదావిర్భావ భావితరుచేః, కు = భూమికి, ముత్ = ప్రీతిని, అవిర్భావ = ఉత్పత్తి గావించుటకు, అనగా భూ భారమును తొలగించి యా భూమికి సంతోష మును గలిగించుటకని యర్థము. లేదా, కుముద = కుముదుడను పేరు గల నాగునకు, ఆవిర్భావ = ఆవిర్భవించుటకై, భావిత = చేయబడిన, రుచేః = కోరికగలిగిన, బలరామస్వామి అనంత నాగరూపుడగుటచే కుముదుడును ననంతునకు సజాతీయు డగుటచే, మైత్రీ సంబన్ధము వలనసని యర్థము. భవతః = నీయొక్క, తనుభాసా = శుభ్రమైన శరీర కాంతిచే నీలస్య = నల్లని, అమ్బరస్య = వస్త్రముయొక్క, రుచిరా = అందమైన సుషమా = శోభ, ఉచితైవ = తగినదిగనే, (జాతా = ఏర్పడినది.) తెలుపు నలుపు వన్నెలు కలిసినచో శోభాధిక్యమేర్పడుట వలన శరీరము యొక్క తెల్లని కాన్తిచే నల్లని కలుపకు శోభ మిక్కిలి తగియున్నది.

మఱియు, రేవతీశ! = రేవతీ నక్షత్రమునకు భర్తయైనట్టి, కామ పాల! = మన్మథోద్దీపకుడగు చంద్రా!, కుముదావిర్భావ భావిత రుచేః, కుముద = కలువల యొక్క, ఆవిర్భావ = వికాసమునకై, భావిత = ఏర్పడిన, రుచేః = కాన్తిగలిగిన, భవతః = నీయొక్క, తనుభాసా =

దేహకాన్తిచే, ననగా వెన్నెలచే, నీలస్య = నీలమైన, అమ్బరస్య = ఆకసముయొక్క, రుచిరా = అందమైన, సుషమా = శోభ, ఉచితైవ = యుక్తముగనే (జాతా = ఏర్పడినది), నీలమైన యాకసము నందు తెల్లని కాంతిగల చన్ద్రుడు చక్కగా గానవచ్చునని యర్థము.

సమాసములు :

రేవతీశ : రేవత్యాః ఈశః = రేవతీశః, తస్య సంబుద్ధిః = హే రేవతీశ!,

తనుభాసా : తనోః భాః = తను భాః, తేన = తనుభాసా.

కుముదావిర్భావ భావిత రుచేః : కోః ముత్ = కుముత్, కుముదః ఆవిర్భావః = కుముదావిర్భావః, కుముదావిర్భావేన భావితా రుచిః యస్య సః = కుముదావిర్భావ భావిత రుచిః, తస్య = కుముదావిర్భావ భావిత రుచేః. పక్షాన్తరమున, కుముదానాం ఆవిర్భావః = కుముదా విర్భావః, కుముదావిర్భావాయ భావితా రుచిః యస్య సః = కుముదా విర్భావ భావిత రుచిః, తస్య = కుముదావిర్భావ భావిత రుచేః.

భావము :

ఓ రేవతీకాంతుడైన బలరామస్వామీ! కామపాలుడ వను నామాన్తరము గలవాడా! భూ భారమును దొలగించి భూమికి సంతోషమును సమకూర్చుటకై లేదా కుముదుడను నాగు డావిర్భవించుటకై వాంఛించిన బలరామస్వామి యనన్త నాగ స్వరూపుడగుట వలనను కుముదుడు అనంతునకు సజాతీయుడగుట వలన మైత్రీ సంబంధము వలన శరీరకాంతిచే ననగా తెల్లని కాంతిచే నీల వర్ణము గల వస్త్రము యొక్క మనోజ్ఞమగు శోభయను గుణముగా నేర్పడినదని యర్థము. తెలుపు నలుపు వన్నెల కలయికచే శోభాతిశయ మేర్పడుట వలన బలరామ స్వామి యొక్క తెల్లని శరీరకాంతిచే నల్లని వలువ యొక్క శోభ మిక్కిలి యానుగుణ్యము నొందినదని యర్థము.

చన్ద్రపక్షమున - రేవతీ నక్షత్రమునకు భర్తవైన చన్ద్రా! ముత్ప్రబోధోద్దీపకా! కలువలను వికసింప చేయుటకై కాంతిని గలిగిన నీదేహకాంతితో ననగా నీ వెన్నెలతో నల్లని యాకసమున శుభ్రకాంతికల చంద్రుడు రమ్యముగా గాన వచ్చును.

ఏక చిత్తతతి రద్వయవాది
న్నత్రయీ పరిచితోఽథ బుధస్త్వమ్ ।
పాహి మాం విధుత కోటి చతుష్కః
పంచబాణ విజయీ షడభిజ్ఞః ॥ 83

తత్ర మారజయిని త్వయి సాక్షా
త్కుర్వతి క్షణికతాత్మనిషేధౌ ।
పుష్పవృష్టి రపత త్సురహస్తా
త్పుష్పశస్త్ర శరస న్తతి రేవ ॥ 84

తావకే హృది నిపాత్య కృతేయం
మన్మథేన దృఢధైర్యతనుత్రే ।
కుణ్ఠనా దతి తమాం కుసుమానాం
ఛత్రమిత్ర ముఖతైవ శరాణామ్ ॥ 85

య త్తవ త్తవ విధౌ విధిరాస్తే
చాతురీం చరతి తచ్చతురాస్యః ।
త్వయ్యశేషవిధి జాగ్రతి శర్వః
సర్వ విద్భువతయా శితికణ్ఠః ॥ 86

ధూమవ త్కలయతా యుధి కాలం
మ్లేచ్ఛ కల్పశిఖినా కరవాలం ।
కల్కినా దశతయం మమ కల్కం
త్వం వ్యదన్య దశమావతరేణ ॥ 87

దేహినేవ యశసా భ్రమతోర్వ్యాం
పాణ్డురేణ రణరేణుభి రుచ్చైః ।
విష్ణునా జనయితు ర్భవతా భూ
న్నామ విష్ణు యశస శ్చ పదర్థమ్ ॥ 88

సన్త మద్వయమయేఽధ్వని దత్తా
త్రేయ మర్జున యశోఽర్జున నీరమ్ ।
నౌమి యోగజనితానఘసంజ్ఞం
త్వామలర్క భవమోహ తమోఽర్కమ్ ॥ 89

భానుసూను మనుగృహ్య జయ త్వం
రామమూర్తిహతవృత్రహపుత్రః ।
ఇన్ద్రినన్దనసపక్షమపి త్వాం
నౌమి కృష్ణనిహతార్కతనూజమ్ ॥ 90

వామనాదణుతమా దనుజీయా
స్త్వం త్రివిక్రమ తనూభృతదిక్కః ।
పీతహింసనకథా దథ బుద్ధాత్
కల్కినా హతసమస్తః నమస్తే ॥ 91

మాం త్రివిక్రమ పునీహి పదే తే
కిం అగన్నజని రాహు రుపానత్ ।
కిం ప్రదక్షిణనకృద్ భ్రమపాశం
జాంబవా నదిత తే బలిబన్ధే ॥ 92

ప. వి. ఏకచిత్తతతిః - అద్వయవాదిన్ - న - త్రయీపరిచితః - అథ - బుధః - త్వమ్ - పాహి - మాం - విధుతకోటిచతుష్కః - పంచబాణ విజయీ - షడభిజ్ఞః.

అర్థము: నాలుగు శ్లోకములతో బుద్ధుని వర్ణించుచున్నాడు. హేఅద్వయవాదిన్ = ఘటపటాదిభేదములకు అసత్యత్వమును ప్రతిపాదించుటచే నొక్క జ్ఞానాకారతకే సత్యత్వము నంగీకరించుటవలన నద్వైతమును వాదించువాడా!, ఏకచిత్తతతిః =, ఏక = ఒక్కటేయైన, చిత్తతతిః = (దీప జ్వాలలు క్షణక్షణము పుట్టి నశించుచు పెక్కులుగా నున్నను జూచెడివారికి అవి యొక్కదీపజ్వాలగా నెట్లు కానవచ్చునో, అట్లే, ప్రతిక్షణము

జ్ఞానములు పుట్టుచు నశించుచున్నను నవి దీపకలికవలె నొక్కటిగా గానవచ్చుచున్నది) జ్ఞానసంతతి గల్గినవాడా!, తథా = అట్లే, న త్రయీ పరిచితః = వేదప్రామాణ్యము నంగీకరించనందువలన మూడువేదములతో పరిచయము లేనివాడా! అనగా సర్వము క్షణికమైనందువలన ధర్మాఽధర్మవ్యవస్థ తొలగిపోయినది. అందువలన వేదములతో బనిలేదని యర్థము. కావుననే, బుధః = పండితుడు, పండితుడు కానివానికి వేదాదులను దూషింపగల బుద్ధి గలుగదుగదా! అత్రయీ పరిచితుడైనను బుధుడని చెప్పుట విరుద్ధము. మూడువేదములను తెలియనివాడు పండితుడు కాజాలడుగదా! కాన విరోధాభాసము. మఱియు నెవ్వడు పండితుడై "ఏకమేవాఽద్వితీయం బ్రహ్మ" యని తలంచుచు వేదత్రయితో పరిచయములేనివా డనుటయు విరుద్ధము. వేదాన్తులు వేదప్రామాణ్యము నంగీకరించిరికదా! మరియు అద్వయవాదమువలన "ద్విత్వసంఖ్య"ను సైతము నంగీకరింపడు. అది యుక్తమే అట్లే మాధ్యమికు లనెడివారును కొంచెపాటి భేదముచే బౌద్ధసిద్ధాన్తమునే యనుసరింతురు. "నసత్ - నాఽసత్ - నసదసత్, నచాప్యనుభయమ్" అనుకోటిచతుష్టయము నుండి విడుపబడివతత్త్వమునే మాధ్యమికు లంగీకరింతురు. కాన, విధుతకోటిచతుష్కః, విధుత = (అనిర్వచనీయ ప్రపంచ వాదిత్వమునుండి) నిరాకరింపబడిన సదసద్వైలక్షణ్యరూపమగు, కోటిచతుష్కః = పైన చెప్పబడిన నాలుగు కోటులుగల్గిన, మరియు నద్వయవాదియగుట ద్విత్వము నిషేధింపబడినట్లు, త్రిత్వచతుష్టములును నిషిద్ధములే. పంచబాణవిజయీ, పంచబాణ = మన్మథుని, విజయీ = జయించినవాడును, అనగా విరక్తుడగుటవలనను, దిగమ్బరుడగుటవలనను మన్మథుని జయించినవాడై మారజిత్తని వ్యవహరింపబడుచున్నాడు. లేదా, పంచబాణ = "పంచ" యనుసంఖ్యను జెప్పెడి శబ్దమును, విజయీ = జయించినవాడు, అనగా సహించనివాడును ఏలయనగా నెవ్వడు పైన జెప్పబడిన కోటిచతుష్టయములోని చతుష్ట్వమును సహింపడో, యతడు పంచత్వమును సహింపడని యర్థము. షడభిజ్ఞః = ఆరింటిని తెలిసినవాడును, అనగా 1. దివ్యచక్షుఃశ్రోత్ర, 2. పరిచితజ్ఞాన, 3. పూర్వ

నివాసానుసరణ, 4. ఆత్మజ్ఞాన, 5. ఆకాశగమన, 6. కాయవ్యూహ సిద్ధులను నాఱని యర్థము. లేదా 1. జ్ఞాన, 2. శీల, 3. క్షమా, 4. వీర్య 5. ధ్యాన, 6. ప్రజ్ఞలనెడి యర్థము. లేదా 1. దేశాదివ్యవహిత వస్తు దర్శన, 2. దేశాదివ్యవహితశబ్దశ్రవణ, 3. అతీతజన్మస్థితిస్మరణ, 4. పరిచితజ్ఞాన, 5. అవిద్యాఽస్మితాఽరాగద్వేషాభినివేశరూపపంచక్లేశ. 6. అణిమాదిసిద్ధు లనెడి యారని యర్థము. అనగా ఈయారింటియొక్క యభిజ్ఞలు గలవాడని యర్థము. వేదము ననుసరించెడి దైత్యులచే తిరస్కరింపబడిన దేవతలు బ్రహ్మను శరణుబొందిరి. బ్రహ్మచే బ్రసన్నత నొందింపబడిన నారాయణుడు బుద్ధనిరూపముతో నవతరించి యాదైత్యుల బుద్ధిని వేదార్థములనుండి తొలగించి బౌద్ధమతము నుపదేశించెను. అందువలన వారు దేవతలచే జయింప శక్యులైరి. కావుననే వీరిమతముయొక్క పరిభాషతోడనే స్తుతి చేయబడినది. "పరిచితాధ బుధస్త్వం" అను పాఠమునందు "న" యను పదమును వేఱుగావించి "త్వయా వేదత్రయీ న పరిచితా" నీచే వేదత్రయ మభ్యసింపబడలేదు. కావ నీచే వేదత్రయమందును ప్రామాణ్య మంగీకరింపబడలేదు. కాని నీవు పండితుడవు. వేదప్రామాణ్య మంగీకరించనివాడు పండితుడెట్లగునని విరోధము.

"పరిచితాధ్వబుధః" యను పాఠమున త్రయీపరిచితులగు వైదికులమార్గమునందు నీవు పండితుడవు కావు. అవైదికమార్గమునే తెలిసినవాడవని యర్థము. అటువంటి త్వం = నీవు మాం = నన్ను. పాహి = కావుము.

సమాసములు :

ఏకచిత్త తతిః : చిత్తానాం తతిః = చిత్తతతిః, ఏకైవచిత్తతతిః యస్య సః = ఏకచిత్త తతిః.

అద్వయ వాదిన్ : న ద్వయం అద్వయం, అద్వయం వదతీతి = అద్వయవాదీ, తస్య సంబుద్ధిః = అద్వయ వాదిన్.

త్రయీ పరిచితః : త్రయ్యా పరిచితః = త్రయీ పరిచితః.

విధుత కోటి చతుష్కః : కోటీనాం చతుష్కం = కోటిచతుష్కం, విధుతం కోటిచతుష్కం యేన సః = విధుత కోటి చతుష్కః.

పంచ బాణ విజయీ : పంచ బాణాః యస్య సః = పంచబాణః, పంచ బాణస్య విజయః అస్య అస్తీతి = పంచ బాణ విజయీ.

షడభిజ్ఞః : షట్ అభిజ్ఞాః యస్య సః = షడభిజ్ఞః.

**భావము :**

లోకమున ఘటపటాదిభేదము లసత్యములు. లోకమంతయు విజ్ఞాన స్వరూపము. అది క్షణికము కాన పూర్వ పూర్వ విజ్ఞానములు ఉత్తరోత్తర విజ్ఞానములను గల్గించుచు నశించు చుండును. అట్టి విజ్ఞాన సంతతియే సత్యమైనది. ఆ విజ్ఞాన మాలయవిజ్ఞానమని ప్రవృత్తివిజ్ఞానమని ఇరు తెఱంగులు గల్గి యున్నది. అన్తరంగమునకు సంబంధించినది ఆలయవిజ్ఞానమనియు బహి రంగములగు ఘటాపటాదులకు సంబంధించినది ప్రవృత్తి విజ్ఞాన మనియు చెప్ప బడును. ఇట్లు సర్వము నొక్క విజ్ఞాన సన్తతి స్వరూప మగుటవలన నద్వయ వాదియగు నో బుద్ధా! నీవు పండితుడవైనను వేదముతో పరిచయము లేని వాడవు. అనగా వేదప్రామాణ్య మంగీకరించని వాడవు. " సత్ - నాసత్ - న సదసత్ - న చాప్యనుభయాత్మకం -'' అను కోటిచతుష్టయమును నిరసించిన వాడవు. విరక్తుడును దిగమ్బరుడునై యుండుటవలన పంచబాణుడైన మన్మథుని జయించి మారజిత్తు వైతివి. పైన చెప్పబడిన వివిధములగు నారు నభిజ్ఞలను గలిగిన వాడవగుట వలన షడభిజ్ఞుడ వగుచున్నావు. అట్టి నీవు నన్ను రక్షింపుము.

ప. వి. తత్ర - మారజయిని - త్వయి - సాక్షాత్కుర్వతి - క్షణికతాత్మ నిషేధౌ - పుష్పవృష్టిః - అపతత్ - సురహస్తాత్ - పుష్పశస్త్రశరస న్తతిః - ఏవ -

అర్థము: తత్ర = ఆ బుద్ధావతారమున. మారజయిని = సౌందర్యము చేతను, జితేన్ద్రియత్వము చేతను మన్మథుని జయించిన, త్వయి-నీ యెడ, క్షణిక తాత్మ నిషేధే, క్షణికతా = "సర్వం క్షణికం సత్త్వాత్'' అని సర్వ వస్తువులకు క్షణికత్వము, ఆత్మనిషేధే = సమనస్కములగు నిన్ద్రియము

లచే గలిగిన నీలము పీతము మున్నగు నాకారములు గలిగినట్టి సవికల్ప నిర్వికల్పకవాసనలచే నుపబృంహితములగు చిత్తులయొక్క యనగా విజ్ఞానములయొక్క సంతతియే యాత్మ. భూతములే చేతనత్వము నొందును. నిత్యమైనది మరొక్క టేదియును లేదనియెడు నాత్మ నిషేధమును అనగా తన దర్శనము ననుసరించి సర్వ భావములకును క్షణికత్వమును నైరాత్మ్యమును, సాక్షాత్కుర్వతి సతి = సమాధిచే ప్రత్యక్షము చేసుకొనగా, పుష్పశస్త్రశరసంతతిః. పుష్పశస్త్ర = పూవిలు తుని యొక్క, శరసంతతిః = బాణ పరమ్పర, సురహస్తాత్ = దేవతల హస్తమునుండి, పుష్పవృష్టిః = పూల వానగా, అపతత్ = పడినది. బలవన్తుడగు శత్రునిపై నాయుధములు పడును. మన్మథుడు గూడ బుద్ధుడవును మారజిత్తువునైన నీవలన భయము చెందినవాడు. అతని హస్తము నుండి భయముచే పుష్పరూపబాణపరంపర పడినది. అది దేవతల హస్తము నుండి పుష్పవృష్టి వలె నున్నది. మన్మథుడు దేవత్వము గల వాడుగాన అతని పుష్పవృష్టియు దేవతల పుష్పవృష్టిగా లెక్కింపదగినది. ఇచట బుద్ధుడు లోకోత్తరమగు విషయమును సమాధియన్డు ప్రత్యక్ష గోచరము గావించుకొని నందువలన నతనిపై అభినందనముతో దేవతలు పుష్పవృష్టిని కురిపించుట సముచితము.

సమాసములు :

మారజయిని : మారం జయతీతి = మారజయీ, తస్మిన్ = మార జయిని.

క్షణికతాత్మనిషేధౌ: క్షణికస్య భావః = క్షణికతా, ఆత్మనః నిషేధః = ఆత్మనిషేధః, క్షణికతా చ ఆత్మనిషేధశ్చ = క్షణికతాత్మ నిషేధౌ.

పుష్పవృష్టిః : పుష్పాణాం వృష్టిః = పుష్పవృష్టిః.

సురహస్తాత్ : సురాణాం హస్తః = సురహస్తః, = తస్మాత్ సుర హస్తాత్.

పుష్పశస్త్రశరసంతతిః : పుష్పాణి శస్త్రాణి యస్య సః = పుష్ప

శస్త్రః, పుష్పశస్త్రస్య శరాః = పుష్పశస్త్రశరాః, పుష్పశస్త్ర శరాణాం సన్తతిః = పుష్పశస్త్రశర సన్తతిః.

**భావము :**

బుద్ధావతారమున నీవు సౌందర్యము చేతను జితేన్ద్రియత్వము చేతను మన్మథుని జయించితివి. అట్టి నీవు సత్తైన యీ ప్రపంచము నంతటిని క్షణికము గను నాత్మరహితముగను ప్రత్యక్షము గావించు కొంటివి. అట్టి లోకోత్తర కార్యమును సాధించుట వలన నిన్ను గాంచి మన్మథుడు భయపడి యుండెను. అతడు విడుచునట్టి పూలవానను దేవతలే నిన్ను అభినందించుచు నీపై వదిలిరి.

ప. వి. తావకే - హృది - నిపాత్య - కృతా - ఇయం - మన్మథేన - దృఢ ధైర్య తనుత్రే - కుంఠనాత్ - అతితమాం - కుసుమానాం - ఛత్ర మిత్రముఖతా - ఏవ - శరాణామ్.

అర్థము: మన్మథేన = మన్మథునిచే, దృఢధైర్య తనుత్రే, దృఢ = భేదింప సాధ్యము కాని, ధైర్య = ధైర్యమనెడి, తనుత్రే = కవచము గలిగిన, తావకే = నీకు సంబంధించిన, హృది = హృదయమందు, వక్షస్సునందు, నిపాత్య = బాణములను పడవైచి, అనగా గట్టిదెబ్బ తగులునట్లుగా బడవైచి, కవచము గట్టిదగుట వలననే మిక్కిలి మొక్కవోవుటవలన వానికొనలు తునిగి పోవుటచే, కుసుమానాం శరాణాం = పుష్పరూపము లగు తన బాణములకు, ఇయం = ఈ, ఛత్ర మిత్రముఖతా, ఛత్ర = గొడుగుతో, మిత్ర = తుల్యములైన, ముఖతా = కొనలు గలిగియుండుట యనగా సూదివంటి కొనలనువ దలింప చేయుటచే, గొడుగుతో సమానమైన గుండ్రనిముఖములు గలిగియుండుట, కృతా = చేయబడినది. గట్టి కవచముపై ప్రయోగింపబడిన బాణము మొక్కవోయినదై గొడుగు వంటి గుండ్రనికొనను కలిగినదగును. మన్మథుని బాణములు బాణము లగుట వలన పూర్వము సూదివంటి కూచిమొనలు గలిగి యుండినవి. ఇపుడో నీధైర్యకవచము పైబడి మిక్కిలి మొక్కవోవుటవలన యాపుష్పరూపములగు బాణముల కొనలు గొడుగువలె గుండ్రములైనవి. వికసించిన పుష్పములు గొడుగువలె కానబడును గదా ! అవి ఛత్రాకార

ముగా నుండుట వలన సుఖప్రదములే కాని దుఃఖప్రదములు కావు. అట్లే కామ బాణములు కూడా నీ హృదయమునకు సనిర్వాపకములే యైనవి. కాని వానిని జయింప శక్తములు గాలేవు. ఇట్టి జితేన్ద్రియు దెవ్వడును లేడు. అని యర్థము.

**సమాసములు :**

తావకే : తవ ఇదం = తావకం, తస్మిన్ = తావకే.

దృఢధైర్యతనుత్రే : దృఢం చ తత్ ధైర్యం చ = దృఢధైర్యం, దృఢధైర్యమేవ తనుత్రం = దృఢధైర్యతనుత్రం, తస్మిన్ = దృఢధైర్య తనుత్రే.

ఛత్రమిత్ర ముఖతా : ఛత్రేణ మిత్రం ముఖం యస్య సః = ఛత్ర మిత్ర ముఖం, ఛత్రమిత్ర ముఖస్య భావః = ఛత్రమిత్ర ముఖతా.

**భావము :**

ఓ బుద్ధభగవానుడా! మన్మథుడు భేదింప శక్యముగాని గట్టి కవచముతో నీహృదయమున. (వక్షఃస్థలముపైన) బాణములను గట్టిదెబ్బతగులునట్టు ప్రయోగించి కవచముయొక్క గట్టితనముచే నవి మొక్కవోవుటవలన నా పుష్ప బాణములకు గొడుగుతో సమానమైన గుండ్రని కొనలు ఏర్పడినవి. పూర్వ మీ పుష్పబాణములు గూడా నితర బాణములవలె కూచికొనలు గలిగియుండినవి. ఇప్పు డవి నీధైర్యకంచుకముపై బడి మొనలు పోగొట్టుకొనినవై గొడుగువలె గుండ్రని మొనలు గలిగినవిగా నేర్పడినవి. పూచినపూలు గుండ్రములైన మొనలు గలిగినవై గొడుగలు వలె నుండును. మఱియు గొడుగువలె నవి నీడనొసంగుట వలన నీకు సుఖప్రదములేకాని దుఃఖప్రదములు గావనియు నర్థము. అట్లే ఆ యామన్మథబాణములు గూడ నీహృదయమును జయింపలేక పోయినవనియు నర్థము. ఇటువంటి జితేన్ద్రియుడెవ్వడును లేడని యర్థము. అట్టి నీకు వందనములని భావము.

ప. వి. యత్ - తవ - నవవిధా - విధిః - ఆస్యే - చాతురీం - చరతి - తత్ - చతురాస్యః - త్వయి - అశేషవిధి, జాగరి - శర్వః - సర్వవిద్భు వతయా - శితికణ్ఠః.

అర్థము: విధిః = బ్రహ్మ, తవ = నీయొక్క, స్తుతివిధౌ = స్తోత్రముచేయు విషయమున, చాతురీం = నేర్పును, యత్ = ఎందువలన, చరతి = పొందునో, తత్ = అందువలననే, చతురాస్యః = చాతుర్యముతో, గూడిన ముఖములు గలవాడుగ నున్నాడు. కాని నాలుగు ముఖములు గలిగియుండుటవలన జతురాస్యుడు కాడు. తథా = అట్లే, శర్వః = శివుడు, త్వయి = బుద్ధుడవగు నీవు, అశేషవిది = సర్వజ్ఞుడవుగా, జాగ్రతి సతి = వెలసియుండగా, సర్వవిద్ధ్రువతయా = (బుద్ధుని గుణమైన సర్వజ్ఞత్వమును తనయెడ నారోపించుకొనుట యను కళఙ్కముచే) సర్వజ్ఞుడగుటవలన, శితికణ్ఠః = నీలకణ్ఠుడుగా యనగా కాలకూట విషభక్షణముచే గాక పైకళఙ్కముచే నీలకణ్ఠుడుగా (జాతః = ఏర్పడెను); సర్వజ్ఞత్వ విషయమున నీతో బోటీని బెట్టుకొనుటవలన మూడులోకముల యందును శివున కపకీర్తియేర్పడినదని యర్థము. బ్రహ్మకంటెను శివునికంటెను నీవే సర్వజ్ఞుడవును పరమ పురుషుడవునునై యున్నావు.

సమాసములు :

స్తవవిధౌ : స్తవస్య విధిః = స్తవవిధిః, తస్మిన్ = స్తవవిధౌ.

చాతురీం : చతురస్య భావః = చాతురీ, తాం = చాతురీం.

చతురాస్యః : చతురాణి ఆస్యాని యస్య సః = చతురాస్యః.

అశేషవిది : అశేషం వేత్తీతి = అశేషవిత్, తస్మిన్ = అశేషవిది.

సర్వవిద్ధ్రువతయా : సర్వం వేత్తీతి = సర్వవిత్, సర్వవిత్ ఇత్యుచత ఇతి = సర్వవిద్ధ్రువః, సర్వవిద్ధ్రువస్య భావః = సర్వవిద్ధ్రువతా, తయా = సర్వవిద్ధ్రువతయా.

భావము :

ఓ బుద్ధభగవానుడా! బ్రహ్మనిన్ను స్తుతి జేయుటయందు చాతుర్యమును జూపుటవలననే చతురములగు నాస్యములు గలవాడాయెను. అనగా నేర్పుగల ముఖములు గలవాడయెను అని యర్థము. కాని చతుర్ముఖములు గల్గియుండుట వలన జతురాస్యుడు కాలేదు. అట్లే సర్వజ్ఞుడవైన నీవు వెలసి యుండగా శివుడు నీతో సర్వజ్ఞతావిషయమునందు బోటిపడుటవలన నీలకణ్ఠుడై యనగా కాలకూట

విషమును దినుటచే నీలకణ్ఠుడుగాక యీ పోటీపడుటవలని కలఙ్కముచే నీలకణ్ఠుడై సర్వజ్ఞుడుగా జెప్పబడుచు శితికణ్ఠుడుగా నేర్పడెను.

ప. వి. ధూమవత్ - కలయతా - యుధి - కాలం - మ్లేచ్ఛకల్పశిఖినా - కరవాలం - కల్కినా - దశతయం - మమ - కల్కం - త్వం - వ్యుదస్య - దశమావతరేణ.

అర్థము: ఈరెండు శ్లోకములతో గల్కిని స్తుతి చేయుచున్నాడు.

త్వం = నీవు. ధూమవత్ = పొగవలె, కాలః = నల్లని, కరవాలం = కత్తిని, యుధి = మ్లేచ్ఛులతో నేర్పడిన యుద్ధమునందు, కలయతా = ధరించెడి లేదా మృత్యురూపమైన ఖడ్గమును పొగవలె ధరించెడి. కావుననే, మ్లేచ్ఛకల్పశిఖినా, మ్లేచ్ఛ = పాపులవంటిమ్లేచ్ఛులకు, లేదా మ్లేచ్ఛులతో సమానులైనవారికి, కల్పశిఖినా = ప్రలయకాలాగ్నియైన, కల్కినా = పదియవ యవతారమైన కల్కిచే, మమ = నాయొక్క, దశతయం = పది యవయవములుగలిగిన, కల్కం = పాపమును (పంచ జ్ఞానేన్ద్రియములవలనను పంచకర్మేన్ద్రియములవలనను గల్గుటవలన పాపమునకు పదియవయవములని యర్థము) వ్యుదస్య = తొలగింపుము. మరియు ఎవ్వడు తానే కల్కియో యనగా పాపము గలవాడో అత డెట్లు ఇతరుల పాపమును దొలగించును? కల్కి యనగా విష్ణువుగాన పరిహారము. "మ్లేచ్ఛకల్పశిఖినా" యని యవతారప్రయోజనము చెప్ప బడినది.

సమాసములు :

ధూమవత్ : ధూమ ఇవ = ధూమవత్.

మ్లేచ్ఛ కల్ప శిఖినా : మ్లేచ్ఛానాం కల్పశిఖ = మ్లేచ్ఛకల్పశిఖీ, తేన = మ్లేచ్ఛకల్పశిఖినా.

కల్కినా : కల్క మస్యాస్తీతి = కల్కీ, తేన = కల్కినా

దశతయం : దశ అవయవాః యస్య తత్ = దశతయం, తమ్ = దశతయం.

దశమావతరేణ : దశమశ్చాసౌ అవతరశ్చ = దశమావతరః, తేన = దశమావతరేణ

భావము :

ఓ భగవానుడా! నీవు పొగవంటి ఖడ్గమునుగాని, మృత్యువు వంటి ఖడ్గమును కాని మ్లేచ్ఛుల తోటి యుద్ధమున ధరించినవాడవై యామ్లేచ్ఛులను గాని, యామ్లేచ్ఛులవంటి పాపులకు గాని, లేదా యామ్లేచ్ఛులకంటె నీచులైన వారికి గాని ప్రళయకాలవహ్నివై కల్కి యనెడి పదియవ యవతారము నెత్తితివి. అట్టి యవతారము నెత్తిన నీవు నాదశవిధ పాపములను సమూలముగా తొలగింపుము. ఆదశవిధములగు పాపము లేవనగా అందు మూడు కాయికములు: 1. దానము చేయబడిన వస్తువును స్వీకరించుట, 2. యాగేయ పశుహింసకంటె భిన్నమైన హింస, 3. పరస్త్రీగమనము; అందు వాచికములు నాలుగు విధములు: 1. కాఠిన్యము, 2. అసత్యము, 3. పైశున్యము, 4. అసంబద్ధ ప్రలాపము; అందుమానసములు మూడు విధములు గల్గియున్నవి: 1. పరద్రవ్య గ్రహణేచ్ఛ, 2. పరానిష్టచిన్త, 3. వ్యర్థముగా ఇతరులపై దోషారోపణ, ఇవి యన్నియు గలసి పది విధములు.

లేదా ఐదు జ్ఞానేంద్రియముల చేతను, నైదు కర్మేన్ద్రియముల చేతను నేర్పడు పది పాపములు. లేదా! పదిమాసములు గర్భమునందుండుటవలన ప్రతి మాసమునం దేర్పడినట్టి పాపముల సమూహము.

ప. వి. దేహినా - ఇవ - యశసా - భ్రమతా - ఉర్వ్యాం - పాణ్డురేణ - రణ రేణుభిః - ఉచ్చైః - విష్ణునా - జనయితుః - భవతా - అభూత్ - నామ - విష్ణుయశసః - చ - సదర్థమ్.

అర్థము : విష్ణుయశసః = ఆ పేరు గల్గిన, జనయితుః = తండ్రికి, నామ = విష్ణువనెడి పేరు, రణరేణుభిః = యుద్ధమందలి ధూళులచే, ఉచ్చైః = అధికముగా, పాణ్డురేణ = తెల్లనైన, తథా = అట్లే, ఉర్వ్యాం = భూమి యందు, భ్రమతా = దుష్ట శిక్షణకై తిరుగుచున్న, విష్ణునా = వ్యాపకత్వము గల విష్ణువను పేరుగల, దేహినా = శరీరమును ధరించిన, యశసేవ = కీర్తిరూపముగల నీచే, విష్ణుయశసః = విష్ణుయశుడను నీతండ్రియొక్క, నామ = పేరు, సదర్థం = చక్కని, అన్వయము గలిగినదిగా ననగా సార్థకముగా నైనది.

**సమాసములు :**

దేహినా : దేహః అస్య అస్తీతి దేహీ, తేన = దేహినా.

విష్ణుయశసః : విష్ణుయశః యస్య సః = విష్ణుయశాః. తస్య = విష్ణుయశసః.

రణరేణుభిః : రణస్య రేణవః = రణరేణవః, తైః = రణరేణుభిః.

సదర్థం : సన్ అర్థం యస్య తత్ = సదర్థం.

**భావము :**

ఓకల్కి భగవానుడా! నీవు విష్ణుయశుడను వాని పుత్రుడవు. నీవలన నతనిపేరు సార్థకమైనది. ఏలయనగా నీవు యుద్ధరేణువులచే తెల్లబడినవాడై దేహమును దాల్చినవిష్ణువైన యనగా వ్యాపకమైన కీర్తియొక్క రూపమును గల్గినవాడవు. మరియు దుష్టశిక్షణకై భూమియందు గ్రుమ్మరుటచేతను విష్ణువై యనగా వ్యాపకుడవైతివి. అట్టి నీచే విష్ణుయశుడను నీతండ్రియొక్క పేరు నీచే వ్యాపకమగు కీర్తిగలవాడను నర్థ మేర్పడుటచే నన్వర్థమైనది.

ప. వి. సన్తమ్ - అద్వయమయే - అధ్వని - దత్తాత్రేయమ్ - అర్జునయశోఽర్జనబీజం - నౌమి - యోగజనితానఘసంజ్ఞం - త్వాం - అలర్కభవమోహతమోర్కం.

అర్థము: అద్వయమయే = అద్వైతరూపమైన, అధ్వని = మార్గమునందు, అనగా ఐకాత్మ్యవాదమునందు, సన్తం = ఉన్నటువంటి, (తథా = అట్లే) అర్జునయశోఽర్జనబీజం, అర్జున = కార్తవీర్యార్జునునకు, యశః = కీర్తిని అర్జన = సంపాదించుటకు, బీజం = మూలమైన, (కార్తవీర్యునిచే నుపాసింపబడిన దత్తాత్రేయస్వామి అతనికి లోకవ్యాపకమగు కీర్తి కలుగునని వర మిచ్చెను), యోగజనితానఘసంజ్ఞం, యోగ = అష్టాంగ యోగముచే, జనిత = ఏర్పడిన, అనఘ = పాపములేనివాడను, సంజ్ఞం = పేరుగలిగిన, అలర్కభవమోహతమోఽర్కం, అలర్క = శత్రుధ్వజ మదాలసాపుత్రుడైన అలర్కుడను రాజునకు, భవమోహ = సంసారమోహమనెడి, తమః = చీకటికి, అర్కం = సూర్యుడునైన,

దత్తాత్రేయం = దత్తాత్రేయుడవైన, త్వాం = నిన్ను, నౌమి = నమస్కరింతును.

**సమాసములు :**

అద్వయమయే : అవిద్యమానం ద్వయం యస్మిన్ సః = అద్వయః, అద్వయస్య వికారః = అద్వయమయః. తస్మిన్ = అద్వయమయే.

అర్జునయశోఽర్జనబీజం : అర్జునస్య యశః = అర్జునయశః. అర్జునయశసః = అర్జనం = అర్జునయశోఽర్జనం, అర్జునయశోఽర్జనస్య బీజం = అర్జునయశోఽర్జనబీజం, తత్ = అర్జునయశోఽర్జనబీజం.

యోగజనితానఘసంజ్ఞం : యోగేన జనితా = యోగజనితా. అనఘ ఇతి సంజ్ఞా = అనఘసంజ్ఞా, యోగజనితా అనఘసంజ్ఞా యస్య సః = యోగజనితానఘసంజ్ఞః, తం = యోగజనితానఘసంజ్ఞమ్.

అలర్కభవమోహతమోఽర్కమ్ : భవే మోహః, = భవమోహః, అలర్కస్య భవ మోహః = అలర్కభవమోహః, అలర్కభవమోహ ఏవ తమః = అలర్క భవమోహతమః, అలర్కభవమోహతమసః అర్కః = అలర్కభవమోహ తమోఽర్కః, తం = అలర్కభవమోహతమోఽర్కం.

**భావము :**

జీవాత్మ పరమాత్మల కభేదము జెప్పెడి యద్వైత మార్గము నందున్నవాడును కార్తవీర్యార్జునకు జగద్వ్యాపకమగు కీర్తి గలుగునట్లు వరమొసంగినవాడును నష్టాంగయోగాభ్యాసముచే బాపములు దొలగుట వలన దేవతలచే "అనఘు" డను పేరు పొందినవాడును శత్రుధ్వజ మదాలసాపుత్రుడగు నలర్కునకు సంసార మోహాన్ధకారమును దొలగించుటకు సూర్యునివంటి వాడును నగు దత్తాత్రేయుడవైన నీకు వందనము. పై దత్తాత్రేయ స్వామికథ పురాణ ప్రసిద్ధము.

ప. వి. భాను సూనుమ్ - అనుగృహ్య - జయ - త్వం - రామమూర్తిహత వృత్రహ పుత్రః, ఇన్ద్రనన్దన సమక్షమ్-అపి - త్వాం - నౌమి -కృష్ణ-నిహతార్క తనూజమ్.

అర్థము: హే విష్ణో ! = ఓ విష్ణూ !, భాను సూనుం = సూర్యుని పుత్రుడగు సుగ్రీవుని, అనుగృహ్య = అనుగ్రహించి, యనగా వాని యపహరించిన యతని భార్యయగు తారను మరల నతని కొసంగి రాజ్యాభిషేకము ద్వారా, కృతార్థుని గావించి, రామమూర్తిహత వృత్రహ పుత్రః, రామ మూర్తి = రామావతారముచే, హత = చంపబడిన, వృత్రహ పుత్రః = ఇన్ద్రపుత్రుడగు వాలిని గల్గిన, త్వం = రాముడవైన నీవు, జయ = అంతటిని మించి వర్ధిల్లుము. కాన నీవు వన్దనీయుండవు. తథా = అట్లే, కృష్ణ ! = కృష్ణావతారమెత్తిన యో భగవానుడా !, ఇన్ద్రినన్దన సపక్షం, ఇన్ద్రినన్దన = ఇంద్రుని పుత్రుడైన యర్జునునికి, సపక్షం = మిత్రుడును, (కావుననే) నిహతార్కతనూజం, నిహత = చంపబడిన, అర్క తనూజం = సూర్యపుత్రుని గల్గిన, త్వాం = నిన్ను, నౌమి = నమస్కరింతును. ఎవ్వడు భానుపుత్రుని అనుగ్రహించునో అత డెట్లు భాను పుత్రునికి మారకు డగును ? గాన విరోధము. ఇంద్ర పుత్రుని జంపినవాడు ఇంద్ర పుత్రునికి మిత్రు డెట్లగును ? ఇందును విరోధము. కాని యింద్రుని పుత్రులలో నొక్కడు అనగా నర్జునుడు యనుగ్రహింపదగినవాడు. మరియొకడు అనగా వాలి శిక్షింపదగినవాడు. అట్లే సూర్యపుత్రులలో నొక్కడగు సుగ్రీవుడు అనుగ్రహింపదగినవాడు, మరియొకడగు కర్ణుడు శిక్షింపదగినవాడు. కాన నీ విధముగా నతని పుత్రులలో నొక్కడు నిగ్రహింప దగిన వాడుగను మరియొక డనుగ్రహింప దగిన వాడుగ నుండుట వలన అందులో నొక్కరి సంహారము రామావతార మందును, మరియొకరి సంహారము కృష్ణావతారము నందును జరుగుట చేతను విరోధ పరిహారము. ఇట్టి విరుద్ధ చరిత్రమును గలిగియుండుట వలన నీవు తెలియ శక్యము కాని పరమ పురుషుడవై యున్నావు.

సమాసములు :

భాను సూనుం : భానోః సూనుః = భాను సూనుః, తం = భాను సూనుం.

రామ మూర్తిహత వృత్రహ పుత్రః : రామస్య మూర్తిః = రామ మూర్తిః, రామమూర్త్యా హతః = రామ మూర్తిహతః, వృత్రం

హస్తీతి = వృత్రహా, తస్య పుత్రః = వృత్రహ పుత్రః, రామమూర్తిహతః వృత్రహ పుత్రః యేన సః = రామ మూర్తిహత వృత్రహపుత్రః.

ఇన్ద్రినన్దన సపక్షం : ఇన్ద్రిస్య నన్దనః = ఇన్ద్రినన్దనః, ఇన్ద్రి నన్దనస్య సపక్షం = ఇన్ద్రి నన్దనస్య సపక్షః = ఇన్ద్రినన్దన సపక్షః, తం = ఇన్ద్రి నన్దన సపక్షం.

నిహతార్క తనూజం : అర్కస్య తనూజః = అర్కతనూజః, నిహతః అర్కతనూజః యేన సః = నిహతార్క తనూజః, తం = నిహతార్క తనూజం.

**భావము :**

పై విధముగా దశావతారములను వర్ణించినపిదప భక్త్యతిశయముచే మరల త్రివిక్రమ హరిహర బాలముకున్దాదులను నిరువదినాలుగు శ్లోకములచే వర్ణించు చున్నాడు. ఓ విష్ణూ! సూర్యుని పుత్రుడైన సుగ్రీవునికై వాలిని వధించి యత డపహరించిన సుగ్రీవుని భార్యయగు తారను మరల నొసంగి యాతనికి రాజ్యా భిషేకము గావించి యనుగ్రహించితివి. ఈవిధముగా నీవు రామావతారమందు గావించితివి. ఈవిధముగా శిష్టరక్షణమును దుష్టశిక్షణమును గావించి యందరిని మించిన యోరామా! నీవు వర్ధిల్లుము, నీకు వన్దనము.

ఓ కృష్ణా! నీవు ఇంద్రునిపుత్రునకు మిత్రుడవై యుండియు నా యింద్ర పుత్రునే వధించితివి. ఇట్లే సూర్యునిపుత్రుని అనుగ్రహించియు నాసూర్యపుత్రునే నిగ్రహించితివి. ఇవి నీయెడ విరుద్ధములు. కాని యింద్రుని పుత్రుడైన యర్జును నకును నీవుమిత్రుడవుగా నుండినను దీనికి పూర్వమైన రామావతారమునందునింద్రుని పుత్రుడైన వాలిని వధించితివి. కాన యుగభేదము చేతను నవతారభేదముచేతను విరోధపరిహారము. అట్లే సూర్యపుత్రుడైన సుగ్రీవు ననుగ్రహించియు నాసూర్య పుత్రుడైన కర్ణుని నిగ్రహించితివి. కాన నీవిరోధము సైతము అవతారభేదముచే పరిహృతము. ఇట్టి విరుద్ధచరితములు గలిగియుండుటవలన నీవెవ్వరికిని తెలియ శక్యముకాని పరమపురుషుడవు. కాన నీకు వన్దనములు.

ప. వి. వామనాత్ - అణుతమాత్ - అనుజీయాః - త్వం - త్రివిక్రమతనూభృత దిక్కః, - వీతహింసన కథాత్ - అథ - యుద్ధాత్ - కల్కినా - హత సమస్త - నమః - తే.

అర్థము: హేవిష్ణో! = ఓవిష్ణూ!, అణుతమాత్ = మిక్కిలి కురుచనైన, వామనాత్ = వామనావతారమునకంటె, అను = వెనుక, త్రివిక్రమతనూభృతదిక్కః, త్రివిక్రమ = త్రివిక్రమావతారము యొక్క, తనూ = శరీరముచే, భృత = నింపబడిన, దిక్కః = దిక్కులు గలిగిన, త్వం = నీవు, జీయాః = అందరిని మించి వర్ధిల్లుము. (తథా = అట్లే,) వీతహింసనకథాత్, వీత = తొలగిన, హింసనకథాత్ = జంతుహింసకు సంబంధించిన వార్త గలిగిన, బుద్ధాత్ = బుద్ధుని వలనను, కల్కినా = పదియవ యవతారమగు కల్కి చేతను, హతసమస్త, హత = చంపబడిన, సమస్త = కలిమలముచే దూషింపబడిన సమస్త ప్రాణి సమూహము గల్గిన విష్ణూ !, తే = నీకు, నమః = వందనము.

సమాసములు :

అణుతమాత్ : అత్యన్తం అణుః = అణుతమః, తస్మాత్ = అణుతమాత్.

త్రివిక్రమతనుభృతదిక్కః : త్రయః విక్రమాః యస్య సః = త్రివిక్రమః, త్రివిక్రమస్య తనూః = త్రివిక్రమతనూః, త్రివిక్రమ తన్వా భృతాః దిశః యస్య సః = త్రివిక్రమతనూభృతదిక్కః.

వీతహింసనకథాత్ : హింసనస్య కథా = హింసనకథా, వీతా హింసనకథా యస్మాత్సః = వీతాహింసనకథః, తస్మాత్ = వీతహింసనకథాత్.

హతసమస్త : హతం సమస్తం యేన సః = హతసమస్తః, తస్య సంబుద్ధిః = హతసమస్త!

భావము :

మిక్కిలి కురుచనైన శరీరము గల వామనావతారమునకు తర్వాత త్రివిక్రమావతారమెత్తి యా శరీరముచే సమస్త దిక్కులను వ్యాపించిన వాడవై యందరిని యతిశయించిన నీవు వర్ధిల్లుము. అట్లే జంతుహింసకు సంబంధించిన వార్తయేలేని బుద్ధావతారము వలనను, తర్వాతి దశమావతారమగు కల్కిచేతను కలిమలముచే దూషింపబడిన సమస్త ప్రాణికూటమును హింసించిన వాడవైన నీకు వందనము. ఎవడు చాలా కుఱుచని శరీరము

గలవాడో యతడెట్లు దిక్కులనన్నింటిని తన శరీరముతో వ్యాపించును? అట్లే ఎవ్వడు హింసాకథ లేనివాడో యతడెట్లు కలిమలదోషగ్రస్తమగు ప్రాణి సంఘమును వధింపగలడు? అని విరోధము. కాని యవతార భేదముచే పరిహారము. ఎవరికిని తెలియ సాధ్యము కాని చరిత్ర కలవాడవు నీవని యర్థము. ఇచట వామనావతారము త్రివిక్రమావతారము వర్ణింప బడినవి.

వ. వి. మాం - త్రివిక్రమ - పునీహి - పదే - తే - కిం - లగన్ - అజని-రాహుః - ఉపాసత్ - కిం-ప్రదక్షిణనకృత్-భ్రమపాశం - జామ్బవాన్-అదిత - తే-బలిబంధే.

అర్థము: హే త్రివిక్రమ! = ఓ త్రివిక్రమా!, (త్వం = నీవు) మాం = నన్ను, పునీహి = పవిత్రపఱుచుము. తథా = అట్లే, తే = నీయొక్క, పదే = (గగనమును వ్యాపించిన పైకెత్తబడిన) పాదమునందు, లగన్ = తగుల్కొనినవాడుగా, రాహుః = నక్షత్రమాలకు మధ్యనున్న నల్ల రాహువు, ఉపాసత్ = పాదరక్షగా, అజని కిం = ఏర్పడెనా యేమి? ఇంతటిగొప్ప శరీరమును ధరించెను. ఏలయనగా దానిపాదముయొక్క స్థానమునందు ఆకాశమందున్న యంతటి రాహువుపాదరక్ష యాయెను. (తథా = అట్లే) ప్రదక్షిణనకృత్, ప్రదక్షిణన = (భగవన్తునికి గావించెడి షోడశోపచారములలో పదునైదవదగు) నుపచారమును, కృత్ = కావించెడి, జామ్బవాన్ = ఎలుగుబంట్లరాజును బ్రహ్మావతారమునగు జాంబవతుడు, బలిబంధే = బలిబంధనమును నిమిత్తము గావించుకొని, తే = నీకు, భ్రమపాశం, భ్రమ = పరిభ్రమణరూపమైన, పాశం = వలయాకారపు కట్టుత్రాటిని, అదిత కిం = ఇచ్చెనా యేమి? ఒకరిని మరియొకడు బంధింపబూనినప్పుడు మరియొక డతనికి కట్టు త్రాటి నిచ్చును. ఇచ్చట భగవన్తుడు, బలికి వాగ్బంధమునే గావించెను. కాని రజ్జుబంధనము గావింపలేదు. అయినను లోకమునందు "బద్ధ" డనెడి ప్రసిద్ధివలన బన్ధనశబ్దభలమువలన కవి పాశశబ్దమును ప్రయోగించెను. జామ్బవన్తు డవుడు త్రివిక్రమునకు షోడశోపచారపూజను గావించెను అని ప్రసిద్ధి. అందులో ప్రదక్షిణము పదునైదవ

యుపచారము. అది వర్తులముగా భ్రమణాకారవు రజ్జువునిచ్చెనా యని భావింపబడినది.

సమాసములు :

త్రివిక్రమ : త్రయః విక్రమాః యస్య సః = త్రివిక్రమః, తస్య సంబుద్ధిః = హే త్రివిక్రమ.

ప్రదక్షిణనకృత్ : ప్రదక్షిణనం కరోతీతి = ప్రదక్షిణనకృత్.

బలిబన్ధే : బలేః బన్ధః = బలిబన్ధః, తస్మిన్ = బలిబన్ధే.

భావము:

ఓ త్రివిక్రమా! నన్ను పవిత్రుని గావింపుము. నీపాదము పైకెత్తబడినదై యాకాశమునంతయు వ్యాపించగా నక్షత్రమండలమునందు తమోగ్రహమైనందు వలన, నల్లగనున్న రాహువు నల్లని నీపాదుకగా నేర్పడెనా యేమి? స్వామీ! నీవెంతటి గొప్పశరీరము నెత్తితివో! కానిచో రాహువంతటివాడు నీకు పాదరక్షగా నేర్పడునా? రాహువెట్లు నలుపో పాదరక్షయు నలుపుగదా! మఱియు నాసమయమునందు బ్రహ్మావతారమై నెలుగుబంట్లకురాజైన జాంబవన్తుడు నీకు షోడశోపచార పూజ చేయుటకు మొదలిడి పదునైదవ యుపచారమైన యాత్మ ప్రదక్షిణమును చేయగా దొడంగెను. వర్తులముగా దనచుట్టు తాను తిరుగుట యను నాప్రదక్షిణము బంధనపాశము వలె నుండగా నాప్రదక్షిణమునే నీకు బలిని బంధింప పాశము నొసంగెనా ? యని భావింప బడినది. త్రివిక్రమావతారకాలమునందు జాంబవన్తుడు త్రివిక్రమునికి షోడశోపచార పూజను సల్పెనని ప్రసిద్ధి.

గమనిక: 83 మొదలు 92 వరకును గల శ్లోకములు నారాయణభట్టుచే వ్యాఖ్యాతములు. అందువలన నవి యిట చేర్పబడి యాతని వ్యాఖ్యననుసరించి వివరింప బడినవి.

శ్లో. అర్ధచక్రవపుషార్జున బాహూన్
యోఽలునాత్ పరశునాఽథ సహస్రమ్।
తేన కిం సకల చక్ర వితానే
బాణబాహు విచయేఽఇచ్ఛతి చిత్రమ్. 93

ప. వి. అర్ధచక్రవపుషా - అర్జున బాహూన్ - యః - అలునాత్ - పరశునా - అథ - సహస్రమ్ - తేన - కిం - సకలచక్రవిలూనే - బాణబాహునిచయే - అశ్నుతి - చిత్రమ్.

అర్థము : హే విష్ణో!—! ఓ విష్ణూ! యః — ఎవడు, నీయొక్క యవతారమో, సః — ఆ పరశురాముడు, అర్ధచక్ర వపుషా — అర్ధ చక్రము వంటి యాకారము గలిగిన, పరశునా — గొడ్డలిచే, సహస్రం — వేయి సంఖ్యలు గల, అర్జున బాహూన్, అర్జున — కార్తవీర్యార్జునుని యొక్క, కడిమి చెట్టుయొక్క, బాహూన్ — భుజములను, అథ — సమగ్రముగా. అలునాత్ — నరికెను, అథ — పిదప, తేన — ఆ, భవతా — కృష్ణావతారమెత్తిన నీచేత, సకల చక్ర విలూనే, సకల — పూర్ణమైన, చక్ర — చక్రాయుధముచే, విలూనే — తెగగొట్టబడిన, బాణబాహునిచయే, బాణ — బాణాసురునియొక్క, బాహు — భుజములయొక్క, నిచయే — సమూహమునందు, (బాణ గోరంటచెట్టుయొక్క) బాహు — భుజముల వంటి కొమ్మలయొక్క, నిచయే — సమూహమునందు, చిత్తం — జనుల చిత్తము, కిం — ఏమి? చిత్రం — ఆశ్చర్యమును, అశ్నుతి — పొందును. ఇందు ఆశ్చర్యము లేదు. కడిమి చెట్టు కొమ్మలు తెగగొట్టినవాడు గోరింట కొమ్మల తెగగొట్టినచో నాశ్చర్యము లేదు. కడిమి కొమ్మలు పెద్దవి, గోరంట కొమ్మలు చిన్నవి; గాన పెద్దవానివే తెగగొట్టిన వాడు చిన్నవానిని తెగగొట్టలేడా? యని యర్థము.

సమాసములు :

అర్ధచక్రవపుషా : చక్రస్య అర్ధం — అర్ధచక్రం, అర్ధచక్రం — వపుః యస్య సః — అర్ధ చక్ర వపుః, తేన — అర్ధ చక్రవపుషా.

అర్జున బాహూన్ : అర్జునస్య బాహవః — అర్జునబాహవః, తాన్ — అర్జున బాహూన్.

సకలచక్ర విలూనే : సకలం చ తత్ చక్రం చ — సకలచక్రమ్. సకలచక్రేణ విలూనః — సకలచక్ర విలూనః, తస్మిన్ — సకలచక్ర విలూనే.

బాణ బాహు నిచయే : బాణస్య బాహవః = బాణబాహవః, బాణబాహూ నాం నిచయః, బాణబాహునిచయః, తస్మిన్ = బాణబాహునిచయే.

**భావము :**

ఓ విష్ణూ! నీవే మతియొక యవతారమైన పరశురామస్వామివై అర్ధ చక్రాకారవు గండ్రగొడ్డలిచే కార్తవీర్యార్జునునియొక్క వేయిభుజములను దెగగొట్టగా పూర్ణమైన, చక్రాయుధము బాణాసురుని భుజసమూహమును నరకుట యందు ఆశ్చర్య మేమున్నది? పరశురాముడు అర్ధచక్రముతో కార్తవీర్యార్జు నుని వేయి భుజములను దెగగొట్టెను. మరియు కడిమిచెట్టుయొక్క వేయి కొమ్మలను దెగగొట్టెను. కృష్ణభగవానుడు పూర్ణచక్రముతో బాణాసురుని భుజ సమూహము ననగా కొన్ని భుజములను దెగగొట్టెను. మరియు గోరంట చెట్టు యొక్క కొమ్మల సమూహము ననగా గొన్ని కొమ్మలను దెగగొట్టెను. కాన నిట నేమి యాశ్చర్యము లేదని యాశయము.

శ్లో. పాఞ్చజన్య మధిగత్య కరేణా
పాం చ జన్య మసురానివ వక్షి
చేతనాః స్థ కిల పశ్యత కిం నా౽
చేతనో౽పి మయి ముక్తవిరోధః 94

ప. వి. పాఞ్చజన్యం - అధిగత్య - కరేణ - అపాం - చ - జన్యం - అసురాన్ - ఇవ - వక్షి - చేతనాః - స్థ - కిం - పశ్యత - కిం-న- అచేతనః - అపి - మయి - ముక్తవిరోధః.

అర్థము : హే విష్ణో! = ఓ విష్ణూ!, కరేణ = ఎడమ చేతితో, పాఞ్చజన్యం = పాంచజన్యమనెడి శంఖమును, (దక్షిణేన)కరేణ = కుడిచేతితో, అపాం = ఉదకములకు, జన్యం = ఉత్పన్నమైన పద్మమును, అధిగత్య = పొంది, అనగా ధరించి, అసురాన్ = రాక్షసుల నుద్దేశించి, వక్షీవ = చెప్పుచు న్నావో యనునట్లున్నావు. ఏమి యనగా, హే అసురాః = ఓ రాక్షసు లారా!, చేతనాః = చైతన్య వస్తువులుగా, స్థ = ఉన్నారు, (కావుననే) పశ్యత = చూడుడు, అచేతనో౽పి = జడమైనను పాఞ్చజన్యః =

పాఞ్చజన్యమను శంఖము, అపాంచజన్యః = ఉదకముల కుత్పన్నమైన పద్మము. మయి = నాయెడ, ముక్తవిరోధః, ముక్త = విడువబడిన, విరోధః = వైరము గల్గినదిగా, న కిం = ఉండలేదా యేమి? కావున నచేతనములగు పాంచజన్యములు మున్నగునవి విరోధము లేక యుండగా మీరును ననగా చైతన్యము గల్గిన మీరును నాయెడ వైరము లేక యుండుడు. అట్లు కానిచో చేతనుడగు శంఖాసురునికి వలె మీకును మరణ మేర్పడ గలదు.

సమాసములు ;

పాఞ్చజన్యం : పఞ్చజనే భవః = పాఞ్చజన్యః, తమ్ = పాఞ్చజన్యం.
అచేతనః : న చేతనః = అచేతనః.
ముక్తవిరోధః : ముక్తః విరోధః యేన సః = ముక్తవిరోధః.

భావము :

ఓ విష్ణూ ! ఎడమచేత పాంచజన్యమను శంఖమును, కుడిచేత నుదకముల యందు ఉద్భవించిన పద్మమును నీవు ధరించి, రాక్షసులను గూర్చి యిట్లు చెప్పబోవుచున్నట్లున్నావు. ఎట్లనగా - ఓ రాక్షసులారా ! మీరు చైతన్య వస్తులుగా నున్నారు. కావుననే చూడుడు. చైతన్యము లేని పాంచజన్య మనెడి శంఖము ఉదకముల యందు బుట్టినందు వలన అపాంచజన్యమైన పద్మము నావిషయమున వైరము లేక యున్నవి. ఇక చైతన్యము గల మీరును వానివలె విరోధములేక యుండుడు. అట్లు లేక విరోధమును వహించినచో చేతనులగు శంఖాసురుడు మున్నగు వారికి బట్టిన గతియే మీకును బట్టును. అనగా మరణము గలుగునని యాశయము.

శ్లో. తావకోరసి లసద్వనమాలే
   శ్రీఫలద్వీఫల శాఖిక యేవ
స్థీయతే కమలయా త్వదజస్ర
   స్పర్శకణ్టకితయోత్కుచయా చ 95

వ. వి. తావకోరసి - లసద్వనమాలే - శ్రీఫల ద్విఫల శాఖికయా - ఇవ - స్థీయతే-కమలయా - త్వదజస్ర స్పర్శ కణ్టకితయా- ఉత్కుచయా-చ.

అర్థము: హే నారాయణ = ఓ నారాయణా!, త్వదజస్రస్పర్శకణ్టకితయా, త్వత్ = నీయొక్క, అజస్ర = నిరంతరపు, స్పర్శ = స్పర్శచే, కణ్టకితయా = సాత్విక భావముచే పులకలు గల్గినదియు (కణ్టకములతో గూడినదియును) తథా = అట్లే, ఉత్కుచయా, ఉత్ = ఉన్నతములైన కుచయా = చనుగవగలిగిన, కమలయా = లక్ష్మిచే, లసద్వనమాలే, లసత్ = శోభించెడి, వనమాలే = అరణ్య కుసుమమాలయును (వన పంక్తియును) కలిగిన, తావకోరసి, తావక = నీకు సంధించిన, ఉరసి = వక్షఃస్థలము నందు, శ్రీఫల ద్విఫల శాఖికయా ఇవ, శ్రీఫల = బిల్వ వృక్షము యొక్క, ద్విఫల = రెండు పండ్లు కల్గిన, శాఖికయా ఇవ = కొమ్మచేతనో యనునట్లు, స్థీయతే = ఉండబడుట (ఏర్పడు చున్నది.)

సమాసములు :

తావకోరసి : తవ ఇదం = తావకం, తావకం చ తత్ ఉరశ్చ = తావకోరః, తస్మిన్ = తావకోరసి.

లసద్వనమాలే : వనస్య మాలా = వనమాలా, లసన్తీ వనమాలా యస్మిన్ తత్ = లసద్వనమాలం, తస్మిన్ = లసద్వనమాలే.

శ్రీఫల ద్విఫలశాఖికయా : ద్వే చ తే ఫలే చ = ద్విఫలే, శ్రీఫలస్య ద్విఫలే యస్యాం సా = శ్రీఫల ద్విఫలా, శ్రీఫలద్విఫలా చ సా శాఖికా చ = శ్రీఫలద్విఫలశాఖికా, తయా = శ్రీఫల ద్విఫల శాఖికయా.

త్వదజస్ర స్పర్శ కణ్టకితయా : అజస్రం స్పర్శః = అజస్ర స్పర్శః, తవ అజస్ర స్పర్శః = త్వదజస్ర స్పర్శః, త్వదజస్రన స్పర్శేన కణ్టకా అస్య సఞ్జాతా ఇతి = త్వదజస్ర స్పర్శ కణ్టకితా, తయా = త్వదజస్ర స్పర్శ కణ్టకితయా.

భావము :

ఓ నారాయణా! నీవు నిరంతరము తాకుటవలన పులకములతో గూడిన దియు (కణ్టకములతో గూడినదియు) నగు లక్ష్మి యున్నత స్తనములు గలదై

వనమాలతో గూడిన నీ వక్షఃస్థలముపై నుండుట గాంచినచో రెండు ఫలములతో గూడినదై వనమాల మధ్యనున్న బిల్వపు కొమ్మవలె శోభించుచున్నది. ఉన్నత స్తనములతో గూడిన యామెయొక్క శరీరము రెండు ఫలములతో గూడిన బిల్వపు కొమ్మగను, నీ కణ్ఠములోని వనమాల వనపంక్తిగను భావింప బడినవి. శరీరమందలి రోమాంచములు బిల్వశాఖ యందలి కణ్టకములుగను భావింప బడినవి.

శ్లో. త్యజ్యతే న జలజేన కరస్తే
శిక్షితుంసుభగ భూయ మివోచ్చైః।
ఆననఞ్చ నయనాయిత బిమ్బః
సేవతే కుముదహాసకరాంశుః ॥ 96

ప. వి. త్యజ్యతే - న - జలజేన - కరః - తే - శిక్షితుం - సుభగభూయం- ఇవ - ఉచ్చైః, - ఆననం - చ - నయనాయిత బిమ్బః, - సేవతే - కుముదహాస కరాంశుః.

అర్థము: హేవిష్ణో!= ఓ విష్ణూ!, జలజేన= పద్మముచే, ఉచ్చైః= గొప్పదైన సుభగభూయం = సౌభాగ్యమును అనగా కోమలత్వరక్తత్వాది రూపమగు సౌభాగ్యమును, శిక్షితుమివ= నేర్చుకొనుటనో యనునట్లు, తే= నీయొక్క, కరః = హస్తము, నత్యజ్యతే= విడువబడుటలేదు. (తథా = అట్లే) నయనాయితబిమ్బః, నయన= నీయొక్క, ఎడమనేత్ర ముగా, ఆయిత= ఆచరించెడి, బిమ్బః= మండలము గలిగిన, కుముద హాస కరాంశుః, కుముద= కలువలకు, హాస= నవ్వును, అనగా వికాస మును, కర = చేయునట్టి, అంశుః= కిరణములు గల్గిన చంద్రుడు, ఉచ్చైః= గొప్పదైన, సుభగభూయం= సౌభాగ్యమును, శిక్షితుమివ= నేర్చుటకో యనునట్లు, ఆననఞ్చ= ముఖమును, సేవతే= ఆశ్రయించు చున్నాడు. పద్మము సౌకుమార్యము మున్నుగ సౌభాగ్యమును, చంద్రుడు కళఙ్కరాహిత్యము మున్నుగ సౌభాగ్యమును నేర్చుటకో యనునట్లు నీహస్తమును, నీముఖమును సేవించుచున్నారు. గురుసేవ వలననే విద్య లభించును గదా!

సమాసములు :

సుభగభూయం : సుభగస్య భావః = సుభగ భూయం, తత్ = సుభగ భూయం.

నయనాయిత బిమ్బః : నయన మివ ఆచరితః = నయనాయితః, నయనాయితః బిమ్బః యస్యసః = నయనాయిత బిమ్బః,

కుముదహాస కరాంశుః : కుముదానాం హాసః = కుముదహాసః, కుముదహాసం కుర్వన్తీతి = కుముద హాస కరాః, కుముదహాసంకరాః అంశవః యస్య సః = కుముదహాసకరాంశుః,

భావము ;

ఓ విష్ణూ! పద్మము కోమలత్వము రక్తత్వము మున్నగు సౌభాగ్యమును నేర్చుటకు నీచేతిని విడచుటలేదు. నీయెడమకన్నుగా నాచరించునట్టి మండలము గల్గిన చంద్రుడు నిష్కలంకత్వము మున్నగు సౌభాగ్యమును నేర్చుటకై నీముఖమును సేవించుచున్నాడు.

శ్లో. యే హిరణ్య కశిపుం రిపు ముచ్చైః
రావణం చ కురువీర చయం చ ।
హ న్త హన్తు మభవం స్తవ యోగా
స్తే నరస్య చ హరేశ్చ జయ న్తి ॥ 97

ప.వి. తే - హిరణ్యకశిపుం - రిపుం-ఉచ్చైః - రావణం -చ- కురువీరచయం - చ - హన్త హన్తుం - అభవన్ - తవ - యోగాః - తే - నరస్య-చ - హరేః - చ - జయన్తి.

అర్థము: హేవిష్ణూ! = ఓవిష్ణూ!, ఉచ్చైః = గొప్పవాడైన, రిపుం- శత్రువైన, హిరణ్యకశిపుం = హిరణ్యకశిపుడను రాక్షసరాజును, రావణంచ = రావణాసురుని, కురువీరచయం చ, = దుర్యోధనుడు మున్నగు కౌరవులసంఘమును. హన్తుం = చంపుటకు, (క్రమేణ) = వరుసగా, నరస్య చ = మనుష్యునియొక్కయు, హరేశ్చ = సింహముయొక్కయు, మనుష్యాకార సింహాకారముల యొక్కయని యర్థము. నరస్య చ = మనుష్యాకారము

గల రామునియొక్కయు, హరేశ్చ = వానరరాజగు సుగ్రీవుని యొక్కయు, నరవానరులయొక్క యని యర్థము. (తథా = అట్లే) నరస్య చ = అర్జునునియొక్కయు, హరేశ్చ = కృష్ణునియొక్కయు. నర నారాయణులయొక్క యని యర్థము. యే = ఏ, యోగాః = సంబంధ విశేషములు గలవో, దేహముతోడను, వ్యక్తిత్వముతోడను, నేర్పడిన కలయికలేవి, అభూవన్ = కలవో, హన్త = సంతోషము, తవ = నీ యొక్క, తే = అవి, జయన్తి = అన్నింట నతిశయించి యున్నవి. కాన వానికి వన్దనములు. అందు హిరణ్యకశిపుని వధించినపుడు నరసింహులకు శరీరసంయోగము. రావణ సంహారమందు రామ సుగ్రీవులనెడి నరవానర వ్యక్తులకు సంయోగము; కురువీరసంఘమును సంహరించుటయందు నర నారాయణులను వ్యక్తులకు సంయోగము.

**సమాసములు :**

కురువీరచయం : కురవశ్చ తే వీరాశ్చ = కురువీరాః, కురువీరాణాం చయః = కురువీర చయః, తం = కురువీర చయం.

**భావము :**

ఓ విష్ణూ! గొప్పశత్రువైన హిరణ్యకశిపుని, రావణాసురుని, దుర్యోధనాది కురువీరసంఘమును చంపుటకు క్రమముగా మనుష్యునియొక్కయు సింహము యొక్కయు నరవానరుల యొక్కయు అనగా రామునియొక్కయు సుగ్రీవుని యొక్కయు నరనారాయణులయొక్కయు, ననగా నర్జునకృష్ణులయొక్క దైహికములును వైయక్తికములునగు సంయోగము లేవి యేర్పడినవో ఆ నీ యొక్కసంయోగములు అన్నింటిని అతిశయించి జయించుచున్నవి. అట్టి సంయోగ ములకు వందనము.

శ్లో. కేయ మర్థభవతా భవతో౽హో
మాయినా నను భవః సకల స్త్వమ్ ।
శేషతా మపి భజన్త మశేషం
వేదవేదనయనో హి జనస్త్వామ్ ॥ 98

ప. వి కా - ఇయం - అర్ధభవతా - భవతా - ఊహే - మాయినా - నను - భవః - సకలః - త్వమ్ - శేషతాం - అపి - భజన్తం - అశేషం - వేద - వేదనయనః - హి - జనః - త్వాం.

అర్థము: హే విష్ణో! = ఓవిష్ణూ!, మాయినా = మాయ గలిగిన, భవతా = నీచే, కా = ఎటువంటి, అనగా విచిత్రమైన, ఇయం = ఈ. అర్ధభవతా = భవుని యొక్కయు భవముయొక్కయు అనగా శివునియొక్కయు సంసారము యొక్కయు నర్ధభాగముగా నుండుట, లేదా, అర్ధ = అర్ధభాగము, భవతా = శివుని గలిగియుండుట అనగా హరిహరత్వము, అర్ధ సంసారత్వము, ఊహే = వహింపబడినది. (ఇది యుక్తముగాదని యర్థము) హి = ఏల యనగా, నను = ఓయీ! సకలః = సంపూర్ణుడైన, భవః = శివుడు, సంసారము, త్వం = నీవే, (తథా = అట్లే), వేద నయనః = వేదములనే నేత్రములుగా కల్గిన అనగా వేదమును నేర్చినట్టి జనః = జనము, శేషతామపి = అనన్తనాగత్వమును, ఉపయుక్తమైన దానికి మిగులుగా నుండుటను, భజన్తమపి = పొందుచున్నను, త్వాం = నిన్ను, అశేషం = శేషనాగునికంటె భిన్నునిగను, సర్వమునైనవానినిగను. వేద = తెలియుచున్నది. "పురుష ఏవేదగ్ం సర్వం" మున్నగు శ్రుతులే దీనికి ప్రమాణము.

## సమాసములు :

అర్ధభవతా: భవస్య అర్ధం = అర్ధభవః, అర్ధ భవస్య భావః = అర్ధభవతా, లేదా అర్ధః భవః యస్యసః = అర్ధభవః, అర్ధభవస్య భావః = అర్ధభవతా.

శేషతాం : శేషస్య భావః = శేషతా, తాం = శేషతామ్.

అశేషం : న శేషః = అశేషః, తం = అశేషం

వేదనయనః : వేదః నయనం యస్య సః = వేదనయనః

## భావము :

ఓ విష్ణూ! మాయావి యగు నీవు ఎంత విచిత్రమైన అర్ధభవతను వహించితివి? అనగా శివుని సగపాలును సంసారపు సగపాలును లేదా సగము శివుని కలిగియుండుటను ననగా హరి హరుడుగా నుండుటను సగము సంసారము గల్గి

యుండుటను వహించితివి. ఇది యుక్తముగాదు. ఏలయనగా ఓ విష్ణూ! సంపూర్ణమైన శివుడును సంపూర్ణమైన సంసారమును నీవే! అట్టే వేదమునే నేత్రముగా గలిగిన జనము అనగా వేదమును నేర్చిన జనము నిన్ను శేషునిగను ననగా ననన్త నాగునిగను (శేషమైన వానినిగను)నున్న నిన్నునశేషునిగను ననగా సర్వస్వరూపునిగను (శేషముకాని వానినిగను) తెలిసికొను చున్నది. "పురుష ఏ వేదగ్ం సర్వం'' అను శ్రుతియు నీ సర్వమంతయు పురుష స్వరూపముగా జెప్పుచున్నది.

శ్లో. ప్రాగ్భవై రుదగుదగ్భవగుమ్ఫా
న్ముక్తియుక్తి విహతా విహతావత్ ।
నాఽపరః స్ఫురతి కస్యచనాఽపి
త్వత్సమాధి మవధూయ సమాధిః । 11

ప. వి. ప్రాగ్భవైః, ఉదగుదగ్భవగుమ్ఫాత్, ముక్తి యుక్తివిహతౌ, ఇహ - తావత్ - న-అపరః - స్ఫురతి - కస్యచన - అపి - త్వత్సమాధిం - అవధూయ - సమాధిః.

అర్థము : హే విష్ణో? = ఓ విష్ణూ, ప్రాగ్భవైః = పూర్వ పూర్వ జన్మములయందార్జించిన కర్మములచే, ఉదగుదగ్భవగుమ్ఫాత్, ఉదగుదక్ = ఉత్తరోత్తములగు, భవ = జన్మములయొక్క, గుమ్ఫాత్ = సమ్పాదనము వలన, అనగా జన్మ పరంపరల నెత్తుట వలన నని యర్థము. ఇహ = ఈ సంసారమునందు, ముక్తి యుక్తి విహతౌ, ముక్తి = మోక్షముయొక్క, యుక్తి = ప్రాప్తికి, విహతౌ = విఘ్న విషయము నందు, అనగా కర్మ క్షీణించి నందువలన నాత్యంతిక దుఃఖనివృత్తి యన బడునట్టిదియు లేదా యవిద్యానాశరూపమగు మోక్షమునకు ప్రతిబన్ధ మేర్పడినచో నని యర్థము. త్వత్సమాధిం, త్వత్ = నీ యొక్క, సమాధిం = ధ్యానమును, అవధూయ = వదలి, కస్య చనఅపి = ఏయా చార్యునకును, అపరః = మరియొక, సమాధిః = సమాధానము, న స్ఫురతి = తోచదు. పూర్వ పూర్వ జన్మముల యందు సంపాదించిన కర్మలచే నుత్తరోత్తర జన్మములు గలుగుట వలన మోక్షమునకు భంగము గలుగుచున్నది. ఆ జన్మల యందు, నిన్ను ధ్యానించినచో నీ దర్శనము గలిగి దానిచే

పూర్వ కర్మలు నశింపగా జీవుడు మోక్షము బడయునని తత్త్వవేత్తల సిద్ధాన్తము. "ఛిద్యతే హృదయ గ్రన్థిః" యని శాస్త్రము గూడా నట్లే చెప్పుచున్నది.

సమాసములు :

ప్రాగ్భవైః : ప్రాగ్ భవన్తీతి = ప్రాగ్భవాః

ఉదగుదగ్భవ గుమ్ఫాత్ : ఉదఙ్చశ్చ ఉదఙ్చశ్చ = ఉదగుదఞ్చః, ఉదగుదక్షు భవాః = ఉదగుదగ్భవాః. ఉదగుదగ్భవానాం గుమ్ఫః = ఉదగుదగ్భవ గుమ్ఫః, తస్మాత్ = ఉదగుదగ్భవగుమ్ఫాత్.

ముక్తి యుక్తి విహతౌ : ముక్తేః యుక్తిః = ముక్తి యుక్తిః, ముక్తి యుక్తేః విహతిః = ముక్తియుక్తి విహతిః, తస్యాం = ముక్తియుక్తి విహతౌ.

త్వత్సమాధిం : తవ సమాధిః = త్వత్సమాధిః, తం = త్వత్సమాధిం.

భావము :

ఓ విష్ణూ ! పూర్వ పూర్వ జన్మముల యం దార్జించిన కర్మములచే నుత్తరోత్తర జన్మము లేర్పడు చున్నవి. కాన నీ సంసారము నందు ముక్తి ప్రాప్తికి భంగ మేర్పడినపుడు, నిన్ను ధ్యానించుట తప్ప మరియొక మార్గ మెవనికిని లేదు. మోక్ష మనునది సకల దుఃఖముల వినాశ మనియు లేదా అజ్ఞాన వినాశమనియు చెప్పబడుచున్నది. పూర్వ పూర్వ జన్మముల యందలి కర్మములచే నుత్తరోత్తర జన్మము లేర్పడునపుడు ముక్తికి భంగము కలుగును. కాన నట్టి సందర్భమున నిన్ను ధ్యానించి నీ సాక్షాత్కారము బడసినచో నాకర్మ యంతయు క్షీణమై జీవుడు ముక్తిని బొందునని తత్త్వజ్ఞుల సిద్ధాన్తము. కావుననే "ఛిద్యతే హృదయ గ్రన్థిః" యని శాస్త్రము చెప్పుచున్నది.

శ్లో. ఊర్ధ్వదిక్కదలనాత్ ద్విరకార్షీః
కిం తనుం హరి హరీ భవనాయ।
కించ తిర్యగభినో నృహరిత్వే
క స్తవాత్ర త్రి మను నన్వనుయోగః ॥ 100

ప. వి. ఊర్ధ్వదిక్క - దలనాత్ - ద్విః - అకార్షీః - కిం - తనుం - హరి హరీ భవనాయ - కిం - చ - తిర్యక్ - అభినః - నృహరిత్వే - కః - స్వతన్త్రిం - అను - సను - అనుయోగః.

అర్థము: హే విష్ణో ! = ఓ విష్ణూ !, హరి హరీ భవనాయ, విష్ణు శంకరుల మిళిత మగు శరీరమును బరిగ్రహించుటకై, ఊర్ధ్వదిక్క = పైదిక్కు గలిగిన, యనగా పై భాగము గలిగిన, అనగా కాలినుండి తలవరకును నెడమ ప్రక్కకును కుడిప్రక్కకును, దలనాత్ = నగము సగముగా విభాగము వలన ననగా నొక్కదేహమునే పైనుండి క్రిందివరకును విభజించుట వలన, కిం = ఏల, తనుం = శరీరమును, ద్విః = రెండుగా, అనగా సంపూర్ణ దక్షిణ భాగమందు హరి రూపము గలదిగను, సంపూర్ణ వామ భాగమునందు హరరూపము గలదిగను, అకార్షీః = చేసితివి. అనగా హరిహర రూపమును ధరించుటకు ఎట్లు పాదముల నుండి తలవరకును శరీరమును విభజించితివని యర్థము. మరియు నెందులకు, నృహరిత్వే = నరసింహభావమునందు, తనుం = శరీరమును, తిర్యక్ యథా తథా = అడ్డముగా, అభినః = భాగించితివి, కంఠమునకు దిగువభాగమును నరరూపముగను పైభాగమును, సింహరూపమును, విభజించితివి. సను = ఓ విష్ణూ ! స్వతన్త్రుడైన పురుష శ్రేష్ఠుడవైన నిన్ను, అను = ఉద్దేశించి. కః = (ముందు చెప్పినట్టి) ఏమి ?, అనుయోగః = ప్రశ్న, స్వతన్త్రిచ్ఛ గలిగిన పరమేశ్వరుని విషయమున ఏల యిట్లు చేసితివి ? ఏల యట్లు చేయకపోతివి ? అని ప్రశ్న తగదు. అతడు స్వేచ్ఛతో తాను కోరిన దానిని జేసికొనగలడు. కాన నతని విషయమున నెవ్వనికిని నెటువంటి ప్రశ్నకును నవకాశము లేదని యర్థము.

సమాసములు :

ఊర్ధ్వదిక్కదలనాత్ : ఊర్ధ్వా దిక్ యస్య తత్ = ఊర్ధ్వదిక్కం, ఊర్ధ్వ దిక్కం చ తత్ దలనం చ = ఊర్ధ్వ, దిక్కదలనం, తస్మాత్ = ఊర్ధ్వదిక్కదలనాత్.

హరి హరీ భవనాయ : హరిశ్చ హరశ్చ = హరి హరౌ. హరిహరయోః భవనం = హరిహరీ భవనం, తస్మై = హరి హరీ భవనాయ.

నృహరిత్వే : నా చాసౌ హరిశ్చ = నృహరిః, నృహరేః భావః = నృహరిత్వం, తస్మిన్ = నృహరిత్వే.

భావము :

ఓ విష్ణూ! హరి హరుడవగుటకై నీ శరీరమును పాదములనుండి తల వరకును నిలువుగా కుడియెడమ భాగము లేర్పడునట్లు, రెండుగా విభజించితివి. ఇట్లేల విభజించితివి? నీవు నరసింహరూపమును ధరించునపుడు అడ్డముగా శరీరమును విభజించి కంఠమునకు దిగువ నరరూపమును, కంఠమునకు పైన సింహరూపమును ధరించితివి. అట్లే యిచ్చటను చేయరాదా? ఓ విష్ణూ! స్వతంత్రుడవైన పురుషోత్తముడవగు నిన్ను గూర్చి యిట్లెవ్వరు ప్రశ్నింప గలరు? స్వతంత్రేచ్ఛగల పరమేశ్వరుడవగు నీవిషయమున నిట్టి ప్రశ్నలు తగవు. నీవు స్వేచ్ఛతో నిష్టమైన పనిని జేసికొనగలవు. కాన నీ విషయమున నెవ్వనికిని నెట్టి ప్రశ్నను జేయుటకు నవకాశము లేదని యాశయము.

శ్లో. ఆప్తకామ! సృజసి త్రిజగత్ కిం?
కిం భినత్సి యది నిర్మితమేవ
పాసి చేద మవతీర్య ముహుః కిం?
స్వాత్మనాఽపి యదవశ్యవినాశ్యం ॥ 101

ప. వి. ఆప్తకామ! - సృజసి - త్రిజగత్ - కిం? - భినత్సి - యది - నిర్మితం - ఏవ - పాసి - చ - ఇదం - అవతీర్య - ముహుః - కిం - స్వాత్మనా - అపి - యత్ - అవశ్య వినాశ్యం.

అర్థము : ఆప్తకామ! = కోరికలను దీర్చుకొనినవాడా!, విష్ణో = ఓ విష్ణూ!, (అత ఏవ = కావుననే నీకు కార్యముల వలని ప్రయోజన మేమియును లేదు) కిం = ఏల, త్రిజగత్ = మూడు లోకములను, సృజసి = సృజింతువు. ఆప్తకామునకు నేలాటి ప్రయోజనము లేనందువలన నిది వ్యర్థమని యర్థము. యది నిర్మితమేవ = ఒకవేళ సృజింప బడినదే యైనను, కిం = ఏల, భినత్సి = నాశము చేయుదువు? యత్ = ఎందు

వలన, నా మూడు లోకములు, స్వాత్మనాపి = స్వయముగను, అవశ్య వినాశ్యమేవ = తప్పక నశింప దగినదేనా?, ఇదం = ఈ మూడులోకములను, ముహుః = పలుమాఱులు, అవతీర్య = మత్స్యాది రూపములతో నవతరించిన వాడవై, కిం = ఏల, పాసి చ = రక్షింతువు. అవశ్యము నాశము చేయవలసిన దానిని రక్షించుట యెందులకు? నీవే బ్రహ్మ విష్ణు రుద్రాది రూపములతో ప్రపంచమును సృజింతువు, పాలింతువు, సంహరించెదవని యర్థము. నీవు స్వతంత్రేచ్ఛుడవు గాన నిన్ను ప్రశ్నింప దగదని యర్థము.

సమాసములు :

ఆప్తకామ : ఆప్తాః కామాః యేన సః = ఆప్తకామః, తస్యసంబుద్ధిః = ఆప్తకామ!,

అవశ్య వినాశ్యం : వినాశయితుం యోగ్యం = వినాశ్యం, అవశ్యం వినాశ్యం = అవశ్యవినాశ్యం.

భావము

సమస్త వాంఛలను దీర్చుకొన్న ఓ భగవానుడా! నీకే కార్యముల చేతను నేలాంటి ప్రయోజనము లేదు. కాని నీవేల మూడు లోకములను సృజింతువు. ఒకవేళ నీవు అవిధముగా సృజించినను వానినేల నాశము గావింతువు? ఏమీ? ఈ మూడు లోకములు గూడా నావిధముగనే నశింపదగినవేనా? అట్లైనచో నీవు మాటిమాటికి మత్స్యాద్యవతారములనెత్తి యేలదీనిని రక్షించుచున్నావు? అవశ్యము నశింపవలసిన లోకములను సృజించుట వ్యర్థముకదా! అయిననూ నీవు స్వతంత్రేచ్ఛ గలవాడవు గాన నిన్ను ప్రశ్నింప మాకర్హత లేదు.

శ్లో. జాహ్నవీ జలజ కౌస్తుభ చన్ద్రాన్
పాదపాణి హృదయేక్షణ వృత్తీన్ ।
ఉత్థితాబ్ధి సలిలాత్ త్వయి లోలా
శ్రీః స్థితా పరిచితాన్ పరిచిన్త్య॥ 102

ప. వి. జాహ్నవీ జలజ కౌస్తుభ చన్ద్రాన్ - పాదపాణి హృదయేక్షణ వృత్తీన్ - ఉత్థితా - అబ్ధి సలిలాత్ - త్వయి - లోలా - శ్రీః - స్థితా - పరిచితాన్ - పరిచిన్త్య.

అర్థము : హే విష్ణో! = ఓ విష్ణూ!, అబ్ధి సలిలాత్ = సముద్ర జలమునుండి, ఉత్థితా = ఉద్భవించిన, లోలా = చపలురాలైన, శ్రీః = లక్ష్మి, పాదపాణి హృదయేక్షణ వృత్తీన్, పాద = పాదములయందు, పాణి = హస్తములయందును. హృదయ = వక్షఃస్థలము నందును, ఈక్షణ = కన్నులయందును, వృత్తీన్ = క్రమముగా ఉనికి గలిగిన, జాహ్నవీ జలజ కౌస్తుభ చన్ద్రాన్, జాహ్నవీ = గంగయు, జలజ = పద్మమును, కౌస్తుభ = కౌస్తుభ మణియు, చన్ద్రాన్ = చన్ద్రుడు ననెడి, పరిచితాన్ = పరిచయము గలిగినవారిని అనగా సముద్రమునందు నందఱు నివాసము చేసి యుండుట వలన బరిచయము ప్రణయము గలిగినట్టివారి నని యర్థము. పరిచిన్త్య (ఇవ) పర్యాలోచించియో యనునట్లు, త్వయి = నీయెడ స్థితాకిం = ఉన్నదా యేమి? అనగా స్థిరముగా నున్నదా యని యర్థము. గంగ మున్నగువారికి నెలవైన నీకు వందనమని యర్థము.

సమాసములు:

జాహ్నవీజలజ కౌస్తుభచన్ద్రాన్ : జాహ్నవీ చ, జలజం చ, కౌస్తుభంచ, చన్ద్రశ్చ = జాహ్నవీ జలజ కౌస్తుభ చన్ద్రాః, తాన్ = జాహ్నవీ జలజ కౌస్తుభ చన్ద్రాన్.

పాదపాణి హృదయేక్షణ వృత్తీన్ : పాదశ్చ పాణిశ్చ హృదయం చ ఈక్షణం చ = పాదపాణి హృదయేక్షణం, పాదపాణి హృదయేక్షణే వృత్తిః యేషాం తే = పాదపాణి హృదయేక్షణ వృత్తయః, తాన్ = పాదపాణి హృదయేక్షణ వృత్తీన్.

అబ్ధిసలిలాత్ : అబ్ధేః సలిలం = అబ్ధిసలిలం, తస్మాత్ = అబ్ధిసలిలాత్.

భావము :

ఓ విష్ణూ! సముద్ర జలము నుండి యుద్భవించినట్టి లక్ష్మి యెచ్చటను నిలకడలేనట్టి చపలురాలైనను నీపాదమునందు నెలకొనిన గంగను, హస్తము

నందు నెలకొనిన పద్మమును, వక్షఃస్థలమునందు నెలకొనిన కౌస్తుభమణిని, కన్నులయందు నెలకొనిన చంద్రుని బర్యాలోచించి వారందఱు సముద్రమునందు తనతో నొకచోట వాసము గలిగి యుండుట వలన నేర్పడిన పరిచయమును ప్రణయమును బురస్కరించుకొని నీయెడ వింకర గలిగి స్థిరముగా నిలచినది. అట్టి గంగాదులకు ఆశ్రయమైన నీకు నమస్కారము.

శ్లో. వస్తు వాస్తు ఘటతే న భిదానాం
యౌక్తనైక విధ బాధ విరోధైః ।
త త్త్వ దీహిత విజృమ్భిత త త్త
ద్భేద మేత దితి త త్త్వనిరుక్తిః॥ 103

ప. వి. వస్తు - వాస్తు - ఘటతే - న - భిదానాం - యౌక్తనైకవిధబాధ విరోధైః - తత్ - త్వదీహితవిజృమ్భిత తత్తద్భేదం - ఏతత్ - ఇతి- త త్త్వ నిరుక్తిః.

అర్థము : హే విష్ణో! = ఓ విష్ణూ!, యౌక్తనైక విధబాధ విరోధైః-యౌక్త = యుక్తిచే నేర్పడునవియును, నైకవిధ = పెక్కువిధములగు, బాధ = ప్రతిబంధములు, విరోధైః = విరోధములనెడి కారణములచే. వస్తు = ఘటపటాది రూపమగు పదార్థ జాతము, భిదానాం = భేదములకు, వాస్తు = ఆశ్రయముగా, న ఘటతే = కుదురదు. తత్ = అందువలన, ఏతత్ = ఈ ఘటపటాది రూపమైన పదార్థసమూహము, త్వదీహిత విజృమ్భిత తత్తద్భేదం, త్వత్ = నీయొక్క, ఈహిత = కోరిక యొక్క, విజృమ్భిత = వెల్లడి బొందిన, త త్తత్ = ఆయా, భేదం = తారతమ్యము గలిగినది యనగా ఘటపటాది రూపమైన విశేషమును గలిగినది. ఇతి = ఇవ్విధముగా, త త్త్వనిరుక్తిః, త త్త్వ = యథార్థమునకు, నిరుక్తిః = నిర్వచనము.

సమాసములు :

యౌక్తనైకవిధ బాధవిరోధైః: యుక్త్యా సిద్ధాః = యౌక్తాః, న ఏక విధాః = నైకవిధాః, యౌక్తాశ్చనైకవిధాశ్చ = యౌక్తనైకవిధాః, యౌక్త

నైకవిధాశ్చ బాధాశ్చ విరోధాశ్చ = యౌక్తనైకవిధ బాధవిరోధాః, తైః = యౌక్తనైకవిధ బాధవిరోధైః.

త్వదీహిత విజృమ్భిత తత్తద్భేదం : తవ ఈహితం = త్వదీహితం, త్వదీహితేన విజృమ్భితః = త్వదీహిత విజృమ్భితః, స చ స చ భేదః = తత్తద్భేదః, త్వదీహిత విజృమ్భితః తత్తత్ భేదః యస్యతత్ = త్వదీహిత విజృమ్భిత తత్తద్భేదమ్.

తత్త్వనిరుక్తిః : తస్య భావః = తత్త్వం, తత్త్వస్య నిరుక్తిః = తత్త్వ నిరుక్తిః.

**భావము :**

లోకమున ఘటము పటము మున్నగు వస్తువులన్నియు నొక్కమూల పదార్థమునుండి యుద్భవించినను పెక్కువిధములగు భేదముల కాశ్రయములుగా నున్నవి. ఇది తగదు ఇట్లగుచుచో వీనికి యుక్తులతో పెక్కురకములగు బాధలు విరోధములు సంభవించుచున్నవి. కాన నవి యన్నియు నీకోరికచే నుద్భవించిన యాయాభేదములతో గూడియున్నవి. ఇదియే దీనికి నిజమైన నిర్వచనము. మట్టితో చేయబడిన కుండ మట్టిగనే యున్నట్లు ఒక్క మూలపదార్థము నుండి యుద్భవించినది యొక్కవిధముగనే యుండదగును. కాని యట్లుండక భిన్నముగ నున్నచో యుక్తులతో జెప్పబడు బాధలు విరోధములు పెక్కులేర్పడును. అట్లే యొక్క మూలకారణమునుండి భిన్నములగు వస్తువు లుద్భవించినచో నపుడు తేజస్సునుండి వేడిగల్గునట్లు చల్లదనము గూడా గలుగవలయును గదా! కాన నీ విధములగు యుక్తిసిద్ధములగు విరోధము లేర్పడును. కాన ఘట పటాదులకు గానవచ్చెడి పరస్పర భేదములు సత్యములు గావు. అవి నీయిచ్ఛచే ప్రేరితమగు మాయతో భాసించుచున్నవి. కాన నీవు ఒక్కడవే యీసమస్తమైన వస్తుజాతమనునదియే తత్త్వనిర్వచనమని యర్థము.

శ్లో. వస్తు విశ్వముదరే తవ దృష్ట్వా
బాహ్యవత్ కిం మృకణ్డతనూజః ।
స్వం విమిశ్రముభయం న వివిఞ్చన్
నిర్యయౌ స కతర స్త్వమవైషి॥ 104

ప. వి. వస్తు - విశ్వం - ఉదరే - తవ - దృష్ట్వా - బాహ్యవత్ - కిం - మృకణ్డతనూజః - స్వం - విమిశ్రం - ఉభయం - న వివిఞ్చన్ = నిర్యయౌ - సః - కతరః - త్వం - అవైషి.

అర్థము: హేవిష్ణో! = ఓవిష్ణూ!, మృకణ్డతనూజః = మృకణ్డ మహర్షిపుత్రుడగు మార్కండేయమహర్షి, తవ = నీయొక్క, ఉదరే = బొజ్జయందు, బాహ్య వత్ = వెలుపలి ప్రపంచమందున్న వస్తుసమూహమువలె, విశ్వం = సమస్తమైన, వస్తు = పదార్థమును, దృష్ట్వా = చూచి, ఉభయం = వెలుపలి వస్తుసమూహము లోపలి వస్తుసమూహమునను రెంటిని, విమిశ్రం = విశేషముతో గూడిన దానినిగా ననగా నొక్కప్రకారముగా గూడినదానినిగా నని యర్థము. అనగా నొక్క యుదరమునందు వెలుపలి పదార్థములును లోపలి పదార్థములును నుండునట్లు తెలియుటవలన విభిన్నముగా గానరాని, స్వం = తనను. నవివిఞ్చన్ = వివేచించుట కశక్తుడై, అనగా వెలుపల నున్న నేనెవ్వడు లోపలనున్న నేనెవ్వడు అని అవి భిన్నముగా తెలియ నశక్తుడై, నిర్యయౌ కిల = ఉదరమునుండి వెలుపలికి వచ్చెను. సః = అట్టి మార్కండేయుడు, కతరః = ఎవ్వడు? అనగా వెలుపల నున్నచో వాడెవ్వడు? లోపలనున్నచో వాడెవ్వడు? ఇతి = అని, త్వం = నీవే, అవైషి = తెలుసుకొనుచున్నావు, ఏల యనగా. నీవు సర్వజ్ఞుడవు. మరి యొక్కడు దానిని తెలిసికొనజాలడని యర్థము.

**సమాసములు :**

బాహ్యవత్ : బహిర్భవం = బాహ్యమ్, బాహ్యమివ = బాహ్యవత్.
మృకణ్డుతనూజః : మృకణ్డోః తనూజః = మృకణ్డు తనూజః.

**భావము :**

ఓ విష్ణూ ! మార్కండేయుడు నీయుదరమును ప్రవేశించి ఇచ్చట గూడ వెలుపల గానవచ్చెడి మూడు లోకములను గాంచి యావెలుపలి ప్రపంచము లోపలి ప్రపంచము రెండును నొక్కచోట నుండుట వలన ననగా నొక్క యుదరము నం దుండుట వలన, నారెంటికిని వ్యత్యాసమును గ్రహింపజాలక పోయెను. అపుడు వెలుపల సంచరించుచు నుదరమును ప్రవేశించిన నేనెవ్వడను? పూర్వమే యుదరమందున్న నేనెవ్వడను అని భేదమును నీమాయ తన్ను గమ్ముటచే నరయ జాలక వెలుపలికి వచ్చెను. నీవు మాయా జాలకుడవై

నిట్టూర్పుచే మార్కండేయమునిని నీ యుదరము లోనికి ప్రవేశపెట్టి యతని యుదరమునందు మూడులోకములను జూపి నోటి నుండి మెల్లగా వానిని వెలుపలికి రప్పించితివి. ఆ మార్కండేయుడు వెలుపలి వాడా ? లేక లోపలివాడా ? యను విషయమును నీవే యరయ గలవు. ఈ కథ హరివంశమునం దున్నది.

శ్లో. బ్రహ్మణోఽస్తు తవ శక్తి లతాయాం
మూర్ధ్ని విశ్వ మథ పత్యురహీనాం
బాలతాం కలయతో జఠరే వా
సర్వథాఽపి జగతా మవలమ్బః ॥ 105

ప. వి. బ్రహ్మణః - అస్తు - తవ - శక్తిలతాయాం - మూర్ధ్ని - విశ్వం - అథ - పత్యుః - అహీనాం - బాలతాం - కలయతః - జఠరే - వా - సర్వథా - అపి - జగతాం - అవలమ్బః.

అర్థము: హే విష్ణో ! = ఓ విష్ణూ !, విశ్వం = ప్రపంచము, బ్రహ్మణః = పరబ్రహ్మ రూపుడైన, తవ = నీయొక్క, శక్తిలతాయాం, శక్తి = మాయ యనెడు, లతాయాం = తీగెయందు, అస్తు = ఫలరూపముగా నుండుగాత, అథ = లేదా, అహీనాం = సర్పములకు, పత్యుః = ప్రభుడవైన, అనన్త నాగరూపుడవైన, తవ = నీయొక్క, మూర్ధ్ని = శిరస్సునందు, అస్తు = ఉండును గాత, వా = లేదా, బాలతాం = శిశుత్వమును, కలయతః = వహించిన యనగా, వటపత్రశాయిగా బాలకుడవైన, తవ = నీయొక్క, జఠరే = ఉదరము నందు, అస్తు = ఉండును గాత, జగతాం = లోకములకు, సర్వథా = అన్ని విధములుగా, అవలమ్బః = ఆశ్రయముగా త్వం = నీవు, అసి = అగుచున్నావు. (కావున) తుభ్యం = నీకై, నమః = వందనము.

**సమాసములు :**

శక్తిలతాయాం : శక్తి రేవ లతా = శక్తిలతా, తస్యాం = శక్తిలతాయాం.

బాలతాం : బాలస్య భావః = బాలతా, తాం = బాలతాం.

**భావము :**

ఓ విష్ణూ! ప్రపంచము పరబ్రహ్మ స్వరూపుడవైన నీయొక్క మాయ యనెడి తీగెయందు బంతుగా నుండును గాత. లేదా సర్పములకు పాలకుడవైన యనన్త నాగరూపుడవైన నీశరీరముపై నుండును గాత, లేదా వటపత్రశాయివై బాల్యమును వహించిన నీయొక్క యుదరము నందు నెలకొనును గాత. అన్ని విధములుగా ప్రపంచమునకు నీవే యేడుగడవు.

శ్లో. ధర్మబీజ సలిలా సరిదఙ్ఘ్రి
వర్థమూల మురసి స్ఫురతి శ్రీః ।
కామదైవత మపి ప్రసవ స్తే
బ్రహ్మ ముక్తిదమపి స్వయమేవ ॥ 106

ప. వి. ధర్మబీజ సలిలా - సరిత్ - అఙ్ఘ్రి - అర్థమూలం - ఉరసి - స్ఫురతి - శ్రీః - కామదైవతం - అపి - ప్రసవః - తే - బ్రహ్మ - ముక్తిదం - అపి - స్వయమ్ - ఏవ.

అర్థము: హే విష్ణో! = ఓ విష్ణూ!, ధర్మబీజ సలిలా, ధర్మ = చతుర్వర్గముల యందు మొదటిదైన ధర్మమునకు, బీజ = కారణమగు, సలిలా = ఉదకము గలిగిన, సరిత్ = గంగానది, తే = నీయొక్క, అఙ్ఘ్రి = పాదమునందు, స్ఫురతి = విలసిల్లు చున్నది. అర్థమూలం, అర్థ = అర్థమైన రెండవ చతుర్వర్గమునకు, మూలం = కారణమైన, శ్రీః = లక్ష్మి, (తవ = నీయొక్క) ఉరసి = వక్షఃస్థలము నందు, స్ఫురతి = ప్రకాశించు చున్నది. కామదైవతమపి, కామ = కామమనెడి మూడవ చతుర్వర్గమునకు, దైవతం = అధిష్ఠాన దేవతయగు మన్మథుడును, తే = (యదువంశము నందు అవతరించిన శ్రీకృష్ణుడవైన) నీకు, ప్రసవః = పుత్రుడైన ప్రద్యుమ్నుడు, ముక్తిదం = ముక్తియనెడు నాల్గవ పురుషార్థము నిచ్చెడి, బ్రహ్మ = పరమాత్మయు, స్వయమేవ = తానే, అసి = అగుచున్నావు.

సమాసములు :

ధర్మబీజసలిలా : ధర్మ ఏవ బీజం = ధర్మబీజం, ధర్మబీజం సలిలం యస్యాస్సా = ధర్మబీజసలిలా.

అర్థమూలం : అర్థస్య మూలం = అర్థమూలం

కామదైవతం : కామస్య దైవతం = కామదైవతం.

ముక్తిదం : ముక్తిం దదాతీతి = ముక్తిదం.

**భావము :**

ఓ విష్ణూ! ధర్మార్థకామమోక్షము లనెడి చతుర్వర్గములలో మొదటిది ధర్మము. దానికి మూలభూతములగు నుదకములు గల గంగానది నీపాదమునం దున్నది. ఆ చతుర్వర్గములో రెండవది యర్థము. అనగా ధనము. దానికి మూలభూతమగు లక్ష్మి నీ వక్షఃస్థలమునం దున్నది. ఆ చతుర్వర్గమునందు మూడవది కామము. దాని కధిష్ఠానదేవతయగు మన్మథుడు నీ పుత్రుడు. ఆ చతుర్వర్గములో నాలుగవది మోక్షము. దాని నొసంగెడి పరబ్రహ్మము నీవే యగుచున్నావు. కాన ధర్మార్థ కామమోక్షము లనెడి నాలుగు పురుషార్థములు నీయందే విరోధము లేక నెలకొని యున్నవి. కాన పురుషార్థములను నాల్గింటిని కోరువానికి నీవే సేవింప దగినవాడవు.

శ్లో. లీలయాఽపి తవ నామ జనా యే
గృహ్ణతే నరకనాశకరస్య ।
తేభ్య ఏవ నరకైరుచితా భీ
స్తైతు బిభ్యతు కథం నరకేభ్యః ॥ 107

ప. వి. లీలయా - అపి - తవ - నామ - జనాః - యే - గృహ్ణతే - నరకనాశకరస్య - తేభ్యః - ఏవ - నరకైః - ఉచితా - భీః - తే - తు - బిభ్యతు - కథం - నరకేభ్యః.

అర్థము: హే విష్ణో! = ఓ విష్ణూ!, యే = ఏ, జనాః = జనులు, నరకనాశకరస్య, నరక = రౌరవాది నరకమునకు (నరకాసురునకు) నాశ = వినాశమును, (మరణమును) కరస్య = చేయునట్టి, తవ = నీయొక్క,

నామ = పేరును, లీలయాఽపి = లీలతో నైనను, గృహ్ణతే = గ్రహించు చున్నారో, అనగా అప్రయత్నముగా బలుకు చున్నారో యని యర్థము. తేభ్య ఏవ = వారి నుండియే, నరకైః = నరకములచే, భీః = భయము. ఉచితా = తగినది. ఏల యనగా వారు నరకనాశకరుని నామమును బేర్కొనిరి కదా!, తేతు = అటువంటి జనులు, నరకేభ్యః = నరకముల నుండి, కథం = ఎట్లు, బిభ్యత = భయపడెదరు? భయపడ నవసరము లేదని యుర్థము.

శ్లో. "సాఙ్కేత్యం పారిహాస్యం వా స్తోభం హేలనమేవ వా ।
వైకుణ్ఠనామగ్రహణం అశేషాఘహరం విదుః"

అని శ్రీమద్భాగవతవచనము.

సమాసములు :

నరకనాశకరస్య : నరకస్య నాశః = నరకనాశః, నరకనాశం కరోతీతి = నరకనాశకరః, తస్య నరకనాశకరస్య.

భావము :

ఓ విష్ణూ ! ఏ జనులు రౌరవాది నరకములను (నరకాసురుని) నాశము గావించిన నీపేరును నప్రయత్నముగ నైనను గ్రహింతురో అట్టివారి నుండియే నరకమునకు భయము తగినది. ఏలయనగా వారు నరకనాశకరుని నామమును గ్రహించిరి. అట్టివారు నరకముల నుండి యేల భయపడవలెను. అనగా భయపడ నవసరము లేదని యర్థము.

శ్లో. మృత్యుహేతుషు న వజ్ర నిపాతాత్
భీతి మర్హతి జన స్త్వయి భక్తః ।
య త్తదోచ్చరతి వైష్ణవకణ్ఠా
న్నిష్ప్రయత్నమపి నామ తవ ద్రాక్ ॥ 108

ప. వి. మృత్యుహేతుషు - న - వజ్రనిపాతాత్ - భీతిం - అర్హతి - జనః - త్వయి - భక్తః - యత్ - తదా - ఉచ్చరతి - వైష్ణవకణ్ఠాత్ - నిష్ప్రయత్నం - అపి - నామ - తవ - ద్రాక్.

అర్థము: హే విష్ణో !— ఓ విష్ణూ !, త్వయి— నీయెడ, భక్తః = సేవానురక్తిగల, జనః— జనము, మృత్యుహేతుష = మృత్యువునకు కారణములైనవాని మధ్య ప్రధానమగు, వజ్రనిపాతాదపి = వజ్ర నిపాతనమునుండియు భీతిం = భయమును, లబ్ధుం = పొందుటకు, నార్హతి = తగడు. (ఏల యనగా) యత్ = ఏకారణము వలన, తదా = వజ్రమును పడవేయు సమయము నందు, వైష్ణవకణ్ఠాత్, వైష్ణవ = విష్ణుభక్తునియొక్క, కంఠాత్ — కంఠము నుండి, తవ— నీయొక్క, నామ— పేరు, నిష్ప్రియత్నమపి = ప్రయత్నము లేకయు, ఎల్లపుడును నామోచ్చారణము జేయ గలిగిన యభ్యాసముచే ప్రయత్నము లేకయే, ద్రాక్ = శీఘ్రముగనే, ఉచ్చరతి— వెలువడును. అదియే వజ్రపాతము వలని భయమును వారించును. అభిప్రాయము లేక విష్ణు నామోచ్చారణము గావించినను మృత్యు భయము దొలగునని యర్థము

సమాసములు ;

మృత్యుహేతుషు : మృత్యోః హేతవః — మృత్యుహేతవః, తేషు = మృత్యుహేతుషు.

వజ్రనిపాతాత్ : వజ్రస్య నిపాతః — వజ్రనిపాతః, తస్మాత్ — వజ్ర నిపాతాత్.

వైష్ణవకణ్ఠాత్ : విష్ణోః అయం — వైష్ణవః, వైష్ణవస్య కణ్ఠః— వైష్ణవ కణ్ఠః, తస్మాత్ — వైష్ణవకణ్ఠాత్.

నిష్ప్రియత్నం : నిర్గతః ప్రయత్నః యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా — నిష్ప్రయత్నమ్.

భావము :

ఓ విష్ణూ ! నీ భక్తుడు మృత్యు కారణముల యందు ముఖ్యమైన వజ్ర పాతము వలనను భయపడ నవసరము లేదు. ఏలయనగా ఆ వజ్రపాత సమయము నందు విష్ణుభక్తుడైన యతనియొక్క కణ్ఠమునుండి నీ నామ మెల్లపుడు నుచ్చరించుట వలని యభ్యాసముచే ప్రయత్నములేకయే శీఘ్రముగా వెల్వడును. అదియే వజ్రపాతమును వారించును. అబుద్ధిపూర్వకముగను విష్ణునామము నుచ్చరించినను నదియు మృత్యుభయమును తొలగించునని యాశయము.

శ్లో. సర్వథాఽపి శుచిని క్రియమాణే
మన్దిరోదరే ఇవాఽవకరా యే ।
ఉద్భవన్తి భవిచేతసి తేషాం
శోధనీ భవదనుస్మృతిధారా ॥ 109

ప. వి. సర్వథా - అపి - శుచిని - క్రియమాణే - మన్దిరోదరే - ఇవ - అవకరాః - యే - ఉద్భవన్తి - భవిచేతసి - తేషాం - శోధనీ - భవదను స్మృతిధారా.

అర్థము : హే విష్ణో! = ఓవిష్ణూ!, సర్వథాఽపి = అన్నివిధములుగను చీపురుకట్ట వలన నూడ్చుట మున్నగు వానిచేతను, నలఙ్కారణాది పరిష్కారముచేతను, (కామాద్యరి షడ్వర్గము చేతను), రుచిని = నిర్మలమైనదిగను (శుద్ధమైనదిగను) క్రియమాణేఽపి = చేయబడుచున్నను. భవిచేతసి, భవి = సంసారుల యొక్క, చేతసి = మనస్సునందు, మన్దిరోదరే ఇవ = గృహమధ్యమునందు వలె, అవకరాః = సఙ్కరములు అనగా చీపురుకట్ట యందలి ధూళిపాతములు,(రాగాదులు, మాలిన్యములు) ఉద్భవన్తి = పుట్టుచున్నవి. భవదనుస్మృతిధారా, భవత్ = నీయొక్క, అనుస్మృతి = చింతన యొక్క, ధారా = పరమ్పర, శోధనీ = ఊడ్చెడి చీపురువలె పరిశుద్ధి గావించినది.

**సమాసములు :**

మన్దిరోదరే : మన్దిరస్య ఉదరం = మన్దిరోదరం, తస్మిన్ = మన్దిరోదరే.
భవిచేతసి : భవః ఏషా మస్తీతి = భవినః, భవినాం చేతః = భవిచేతః, తస్మిన్ = భవిచేతసి.
భవదనుస్మృతిధారా : భవతః అనుస్మృతిః = భవదనుస్మృతిః, భవదనుస్మృతేః ధారా = భవదనుస్మృతిధారా.

**భావము :**

ఓ విష్ణూ! అన్ని విధములలోను ఊడ్చెడి చీపురుకట్టల చేతను కడుగుట,

యలుకుట మున్నగు పరిష్కారములతోడను (కామాద్యరి షడ్వర్గజయముచే) నిర్మలము గావింపబడినదియు, (శుద్ధముగావింపబడినదియు)నైనను సంసారుల మనస్సునందు గృహమధ్యమందువలె చీపురుకట్ట మున్నగువానినుండి రాలిన దుమ్ము మున్నగు మాలిన్యములు (రాగద్వేషాదులు) కలుగుచునే యుండును. కావున నీస్మృతి పరమ్పరయే వానిని శోధించునట్టిది.

శ్లో. అస్మదాద్యవిషయేఽపి విశేషే
రామనామ తవ ధామ గుణానామ్ ।
అన్వబంధి భవతైవ తు కస్మా
దన్యథా నను జనుస్త్రితయేఽపి ॥ 110

ప. వి. అస్మదాద్యవిషయే - అపి - విశేషే - రామనామ - తవ - ధామ - గుణానాం - అన్వబంధి - భవతా - ఏవతు - కస్మాత్ - అన్యథా - నను - జనుః - త్రితయే - అపి.

అర్థము : హే విష్ణో = ఓ విష్ణూ!, విశేషే = తారతమ్యము అనగా నీ నామముల యందు దేనికి ఉత్కర్ష మున్నగు విషయము, అస్మదాద్య విషయేఽపి అస్మదాది = మావంటివారలకు, అవిషయేఽపి = గోచరము కాకపోయినను, తవ = నీయొక్క, రామనామ = రామ యను నామధేయము. గుణానాం = ఉత్కర్షాది గుణములకు, ధామ = స్థానము, (ఇతి మన్యతే = అని తలంపబడుచున్నది) అన్యథా తు = అట్లు కానిచో అనగా నీరామ నామము గుణధామము కానిచో, నను = ఓ నారాయణా!, జనుస్త్రితయేఽపి = మూడు జన్మల యందును, అనగా పరశురాము దాశరథి బలరాము లనెడి మూడుజన్మలయందును, భవతైవ = నీచేతనే, కస్మాత్ = ఎందువలన అన్వబంధి = రామ యనెడి పేరే ఆవృత్తి చేయబడినది. మూడు అవతారములయందును రామ యను నామము గ్రహింపబడుటవలన నదియే నీకు మిక్కిలి ప్రియమని యజ్ఞానులమగు మేమును తెలిసికొనుచున్నాము. కాన నీ నామములలో రామనామమే శ్రేష్ఠమని యర్థము.

**సమాసములు :**

ఆస్మదాద్యవిషయే : వయం ఆదిః యేషాం తే = అస్మదాదయః, న విషయః = అవిషయః, అస్మదాదీనాం అవిషయః, = అస్మదాద్యవిషయః. తస్మిన్ = అస్మదాద్యవిషయే.

రామనామ : రామ ఇతి నామ = రామనామ.

జనుస్త్రితయే : త్రయః అవయవాః యస్య తత్ = త్రితయం. జనుషాం త్రితయం = జనుస్త్రితయం, తస్మిన్ = జనుస్త్రితయే.

**భావము :**

ఓ విష్ణూ! నీ నామములోని తారతమ్యము నావంటి మూఢులకు గోచరము కాకపోయినను, ఆ వేలకొలది నామముల మధ్య రామనామమే యుత్కృష్టకు స్థానమని తలంపబడుచున్నది. అట్లు కానిచో నో నారాయణా! పరశురామ రఘురామ బలరామావతారములలో మూడింటియందును రామ యను నామమే మాటి మాటికి నావృత్తిచేయ్యబడినది. మూడవతారమునందు నీవు రామనామమునే గ్రహించుటవలన నిదియే నీకు మిక్కిలి ప్రియమని నావంటి మూఢులము నైతము గ్రహించుచున్నాము. కాన నీ నామములలో రామనామమే శ్రేష్ఠమనుట నిశ్చయము.

శ్లో. భక్తిభాజ మనుగృహ్య దృశా మాం
భాస్కరేణ కురు వీత తమస్కమ్।
అర్పితేన మమ నాథ! న తాపం
లోచనేన విధునా విధునాఽసి ॥ 111

ప. వి. భక్తిభాజం - అనుగృహ్య - దృశా - మాం - భాస్కరేణ - కురు - వీతతమస్కం - అర్పితేన - మమ - నాథ - న - తాపం - లోచనేన - విధునా - విధునాసి.

అర్థము : నాథ! = ఓ ప్రభూ!, హే విష్ణో! = ఓ విష్ణూ!, భక్తిభాజం = భక్తి గలిగిన సేవకుడనగు, మాం = నలుడైన నన్ను, అనుగృహ్య = అనుగ్రహించి, భాస్కరేణ = సూర్యుడనెడి, దృశా = కంటిచేత, అనగా సూర్యుడనెడి

దక్షిణనేత్రముచేత, వీతతమస్కం. వీత = తొలగిపోయిన, తమస్కం = తమోగుణరూపమైన మూఢత్వము గలిగిన వానినిగను (చీకటి గలిగిన వానినిగను), కురు = చేయుము. తథా = అట్లే, అర్పితేన = నాపై నుంచిన, విధునా = చంద్రుడనెడి, లోచనేన = వామ నేత్రముచే, మమ = నాయొక్క, తాపం = ఆధ్యాత్మికాది తాపత్రయమును, విధునాని = తొలగింపవా యేమి? తప్పక తొలగింతువని యర్థము. సూర్యునిచే చీకటిని, చంద్రునిచే తాపమును తొలగించుట సులభమే కదా?

సమాసములు :

భక్తిభాజం : భక్తిం భజతీతి = భక్తిభాక్, తం = భక్తిభాజం.
వీతతమస్కం : వీతం తమః యస్య సః = వీతతమాః, తం = వీత తమస్కమ్.

భావము :

ఓ ప్రభూ! ఓ హరీ! భక్తిగలిగిన సేవకుడనైన నన్ను అనుగ్రహించి సూర్యుడనెడి దక్షిణనేత్రముచే నా తమోగుణమును (చీకటిని) తొలగింపుము. అట్లే చంద్రుడనెడి వామనేత్రమును నాపై నుంచి నాయొక్క ఆధ్యాత్మికమును, నాధిదైవికమును, నాధిభౌతికమునగు సంతాపమును తొలగింపుము.

శ్లో. లజ్జయ న్నహరహ ర్భవదాజ్ఞా
మస్మి హే! విధినిషేధమయీం యః।
దుర్లభం స తపసాఽపి గిరైవ
త్వత్ప్రసాదమహ మిచ్ఛు రలజ్జః ॥ 112

వ. వి. లజ్జయన్ - అహరహః - భవదాజ్ఞాం - అస్మి - హే - విధినిషేధ మయీం - యః - దుర్లభం - సః - తపసా - అపి - గిరా - ఏవ - త్వత్ప్రసాదం - అహం - ఇచ్ఛుః - అలజ్జః.

అర్థము : హే విష్ణూ! = ఓ విష్ణూ, యః = ఏ, అహం = నేను అనగా, నలుడను అహరహః = ప్రతిదినము, విధి నిషేధమయీం, విధిః = "వసన్తే వసన్తే జ్యోతిష్టోమేన యజేత" ఇత్యాదిగా విధింపబడిన జ్యోతిష్టోమాది యాగ ములను, నిషేధ = "న సురాం పిబేత్, న కలఞ్జమ్ భక్షయేత్" ఇత్యాదిగా నిషేధింపబడిన, సురాపానము కలఞ్జ భక్షణము అనెడి,

మయీం = తద్రూపమైన, భవదాజ్ఞాం = నీయొక్క యాజ్ఞను (శ్రుతి స్మృతీ మమైవాజ్ఞే యను వచనము ననుసరించి యారెండును భగవంతుని యాజ్ఞలు), ఉజ్ఝయన్ = అతిక్రమించుచు, అస్మి = ఉన్నాను. హా = కష్టము, సః = ఆవిధముగా నీ యాజ్ఞ నుల్లంఘించిన, అహం = నేను, అనగా నలుడను, అలజ్జః = సిగ్గులేనివాడనై, గిరైవ = మాటచేతనే, అనగా "నన్ననుగ్రహింపుము, నన్ననుగ్రహింపుము" అనెడి మాట చేతనే, తపసాఽపి = తపము చేతనే, దుర్లభం = పొందశక్యముకాని, త్వత్ప్రసాదం = నీ యనుగ్రహమును, ఇచ్ఛుః = కోరుచున్నవాడనుగా, అస్మి = అగుచున్నాను.

సమాసము :

భవదాజ్ఞాం : భవతః ఆజ్ఞా = భవదాజ్ఞా, తాం = భవదాజ్ఞాం.
విధి నిషేధ మయీం : విధిశ్చ, నిషేధశ్చ = విధినిషేధౌ, విధినిషేధయోః రూపం యస్యాః స్సావిధి నిషేధ మయీ, తాం = విధినిషేధ మయీం.
దుర్లభం : దుఃఖేన లబ్ధుం శక్యః = దుర్లభః, తం = దుర్లభం.
త్వత్ప్రసాదం : తవ ప్రసాదః = త్వత్ప్రసాదః, తం = త్వత్ప్రసాదం.
అలజ్జః ; అవిద్యమానా లజ్జా యస్య సః = అలజ్జః.

భావము :

నేను ప్రతిదినము "ప్రతిదినము జ్యోతిష్టోమము జేయవలయును" అను విధాన రూపమైనదియు "సురాపానము చేయరాదు. కలఙ్జ భక్షణము చేయరాదు "అనెడి నిషేధ రూపమైనదియు నగు నీ యాజ్ఞ నుల్లంఘించి యున్నాను. అది మిక్కిలి కష్టమైన విషయము. అట్టి నేను సిగ్గులేని వాడనై "నన్ననుగ్రహింపుము, నన్ననుగ్రహింపుము" అనెడి మాటచేతనే, తపస్సు మున్నగువానిచేత సైతముదుర్లభమైన నీయనుగ్రహమునుకోరుచున్నాను.కావున నన్ననుగ్రహింపుము.

శ్లో. విశ్వరూప ! కృతవిశ్వ ! కియత్తే
వైభవాద్భుతమణౌ హృది కుర్వే
హేమ నహ్యతి కియన్నిజచీరే
కాఞ్చనాద్రి మధిగత్య దరిద్రః ॥ 113

ప. వి. విశ్వరూప ! - కృతవిశ్వ ! - కియత్ - తే - వైభవాద్భుతం - అణౌ - హృది - కుర్వే - హేమ - నహ్యతి - కియత్ - నిజచీరే - కాఞ్చనాద్రిం - అధిగత్య - దరిద్రః.

అర్థము: విశ్వరూప ! "సర్వం ఖల్విదం బ్రహ్మ" యను శ్రుతి ననుసరించి సర్వస్వరూపుడా ! కృతవిశ్వ = "యతో వా ఇమాని భూతాని జాయన్తే" ఇత్యాది శ్రుతి ననుసరించి, కృత = చేయబడిన, యనగా సృజింప బడిన, విశ్వ = ప్రపంచము గలవాడా! అణౌ = మిక్కిలి సూక్ష్మమైన, హృది = నాయొక్క హృదయమునందు, తే = నీ యొక్క, వైభవాద్భుతం, వైభవ = సామర్థ్యము యొక్క, అద్భుతం = ఆశ్చర్యస్వరూపమును, కియత్ = ఎంత, కుర్వే = ఉంచగలను. నాహృదయము చాలా చిన్నది. గాన దాని యందింకను స్వల్ప పరిమితి గలదానినే భరించ గలనని యర్థము. తథాహి = అదియుక్తమే కదా ! దర్శిదః = ధనములేనివాడు (మిక్కిలి యాశతో), కాంచనాద్రిం = బంగారు కొండను, అధిగత్య = పొంది, నిజచీరే, నిజ = తనదైన, చీరే = వస్త్రమందు, కియత్ = ఎంత పరిమితి గల, హేమ = బంగారమును, నహ్యతి = ముడివేయగలడు అనగా కొలది పరిమితిగల బంగారునే ముడి వైచుకొనగలడు. చిన్న వస్త్రమందు మిక్కుటముగా బంగారునే గట్టుట యెంత శక్యము గాదో యట్లే సకలగుణవర్ణనాభిలాషయుండియు శక్తి లేనందువలన నీ గుణముల నెంత వర్ణింప గలనని యర్థము.

సమాసములు :

విశ్వరూప : విశ్వం రూపం యస్య సః = విశ్వరూపః, తస్య సంబుద్ధిః = హే విశ్వరూప !

కృతవిశ్వ : కృతం విశ్వం యేన సః = కృతవిశ్వః, తస్య సంబుద్ధిః = హే కృతవిశ్వ!

వైభవాద్భుతం : విభో ర్భావః = వైభవం, వైభవస్య అద్భుతం = వైభవాద్భుతం.

నిజచీరే : నిజం చ తత్ చీరం చ = నిజచీరం, తస్మిన్ = నిజచీరే.

కాఞ్చనాద్రిం : కాఞ్చన మయః అద్రిః = కాఞ్చనాద్రిః, తం = కాఞ్చనాద్రిం.

**భావము :**

ఓ సర్వస్వరూపా! ప్రపంచమును సృజించిన వాడా! అణురూపమైన నాహృదయము నందు నీ సామర్థ్యము యొక్క యద్భుతస్వరూపము నెంత ఇట్టింప గలను! స్వల్పపరిమితిగల నా హృదయమున పరిమితియేలేని శక్తికి సంబంధించిన యాశ్చర్యరూపమును నేను వట్టింప సమర్థుడను గాను. అది యుక్తమే. దరిద్రుడు గొప్పకోరికతో బంగారు కొండకు పోయినను నెంత బంగారమును తన వస్త్రము నందు గట్టుకొని తేగలడు! ఆ వస్త్రమందు గొంది బంగారునే కట్టి తేగలడు. ఆ వస్త్రమందు కొండంతబంగారు నెట్లు తేలేడో అట్లే నాకు నీ సకల గుణములను వర్ణింపగోరిక యున్ననూ నంతటి సామర్థ్యము లేనందువలన నెంత వర్ణింప గలను. కొంచిగనే వర్ణింపగలనని యర్థము.

శ్లో. ఇత్యుదీర్య స హరిం ప్రతి సమ్ప్ర
జ్ఞాతవాసితతమః సమపాది।
భావనా వశ విలోకిత విష్ణౌ
ప్రీతిభక్తిసదృశాని చరిష్ణుః ॥ 114

ప. వి. ఇతి - ఉదీర్య - సః - హరిం - ప్రతి - సమ్ప్రజ్ఞాతవాసితతమః - సమపాది - భావనావశవిలోకితవిష్ణౌ - ప్రీతి భక్తి సదృశాని - చరిష్ణుః.

**అర్థము:** సః = ఆ నలుడు, ఇతి = ముందు వర్ణించిన విధముగా, హరిం ప్రతి = విష్ణువు నుద్దేశించి, ఉదీర్య = చెప్పి, యనగా స్తుతి జేసి, సమ్ప్రజ్ఞాత వాసిత తమః, సమ్ప్రజ్ఞాత = సాకార ధ్యానముచే, వాసితతమః,

మిక్కిలి యుద్భవించిన భావన గల్గినవాడై, అనగా అధికముగా తన్మయత్వము పొందినవాడై, భావనావశవిలోకిత విష్ణౌ, భావనావశ = సంస్కారపాటవము చేతగాని, ధ్యానప్రభావము చేతగాని, విలోకిత = చూడబడిన. విష్ణౌ = నారాయణుని యందు, ప్రీతిభక్తి సదృశాని, ప్రీతి = అనురాగమునకును. భక్తి = భక్తికిని, సదృశాని = తగినట్టి యానంద బాష్పములను విడుచుట నాట్యము చేయుట, పాట బాడుట మున్నగువానిని, చరిష్ణుః = చేయునట్టి స్వభావము గలవాడుగా, సముపాది = చేయబడెను.

**సమాసములు :**

సప్రజ్ఞాతవాసిత తమః : సప్రజ్ఞాతేన అత్యన్తం వాసితః = సప్రజ్ఞాతవాసిత తమః.

భావనావశవిలోకితవిష్ణౌ : భావనాయాః వశః = భావనావశః, భావనా వశేన విలోకితః = భావనా వశవిలోకితః, భావనావశవిలోకిత శ్చాసౌ విష్ణుశ్చ = భావనావిలోకితవిష్ణుః, తస్మిన్ = భావనావశవిలోకిత విష్ణౌ.

ప్రీతిభక్తి సదృశాని : ప్రీతిశ్చ భక్తిశ్చ = ప్రీతి భక్తీ, ప్రీతిభక్త్యోః సదృశాని = ప్రీతిభక్తి సదృశాని, తాని = ప్రీతిభక్తిసదృశాని.

**భావము :**

ఆ నలుడీవిధముగా విష్ణువును నుతించి సప్రజ్ఞాతమను సాకారధ్యానముచే ననగా నాకృతితో గూడిన దేవతామూర్తిని ధ్యానించుటచే మిక్కిలి తన్మయత్వము నొందినవాడై సంస్కారపాటవముచేతను ధ్యానప్రభావముచేతను విష్ణువును సాక్షాత్కరించుకొనెను. పిదప నావిష్ణువువిషయమున ప్రేమానురాగాలకు తగిన విధముగా నానందబాష్పములను విడుచుట నాట్యము చేయుట పాటపాడుట మున్నగువానిని జేయ నుపక్రమించెను.

శ్లో. విప్రపాణిషు భృశం వసువర్షీ
పాత్ర సాత్కృత పితృక్రతు కవ్యః ।
శ్రేయసా హరిహరౌ ప్రతిపూజ్య
ప్రహ్వ ఏష శరణం ప్రవివేశ । 115

ప. వి. విప్రపాణిషు - భృశం - వసువర్షీ - పాత్రసాత్కృత పితృక్రతు కవ్యః- శ్రేయసా - హరిహరౌ - ప్రతిపూజ్య - ప్రహ్వః - ఏషః - శరణం- ప్రవివేశ.

అర్థము: ఏషః = ఈనలుడు, విప్రపాణిషు = బ్రాహ్మణహస్తముల యందు, భృశం = మిక్కిలి, వసువర్షీసన్, వసు = ధనమును, వర్షీసన్ = వర్షించినవాడై, పాత్రసాత్కృత పితృక్రతు కవ్యః, పాత్ర = అర్హతగల సత్పాత్రయందు, సాత్కృత = ఈయబడిన, పితృక్రతు = శ్రాద్ధము యొక్క, కవ్యః = అన్నము గలిగినవాడై, యనగా నిత్యశ్రాద్ధము ననుష్ఠించినవాడై, శ్రేయసా = శ్రేష్ఠమైనపదార్థముతో, హరిహరౌ = హరిహరులను అనగా విష్ణువును శివుని, ప్రతిపూజ్య = ఆరాధించి. ప్రహ్వః = ఆ యిరువురిపాదములపై వంగినవాడై, శరణం = ఇంటిని, ప్రవివేశ = ప్రవేశించెను- అనగా భోజనగృహమును ప్రవేశించెను.

**సమాసములు :**

విప్రపాణిషు : విప్రాణాం పాణయః = విప్రపాణయః, తేషు = విప్రపాణిషు.

వసువర్షీ : వసూని వర్షతీతి = వసువర్షీ.

పాత్రసాత్కృత పితృక్రతుక్రవ్యః : పాత్రే సాత్కృతం = పాత్రసాత్కృతం, పిత్రే క్రతుః పితృక్రతుః, పితృక్రతోః కవ్యం = పితృక్రతుకవ్యం. పాత్ర సాత్కృతం పితృక్రతు కవ్యం యేన సః = పాత్రసాత్కృత పితృక్రతు కవ్యః.

హరిహరౌ : హరిశ్చ హరశ్చ = హరిహరౌ, తౌ = హరిహరౌ.

**భావము :**

ఈ నలమహారాజు బ్రాహ్మణుల హస్తములం దధికముగా ధన మొసంగినవాడై సత్పాత్రకొసంగిన నిత్యశ్రాద్ధాన్నము గలవాడై శ్రేష్ఠమైన వస్తువులతో హరిహరులను పూజించి వినయముతో వారిపాదములకు మ్రొక్కి పిదప భోజన గృహమును ప్రవేశించెను.

శ్లో. మాధ్యందినా దనువిధే ర్వసుధా వివస్వా
నాస్వాదితామృతమయౌదన మోదమాన ।
ప్రాఞ్చం స చిత్ర మవిదూరితవైజయన్తం
వేశ్మాచలం నిజరుచీభి రలఞ్చకార ॥ 116

ప. వి. మాధ్యందినాత్ - అను - విధేః - వసుధావివస్వాన్ - ఆస్వాదితామృతమయౌదనమోదమానః - ప్రాఞ్చం - సః - చిత్రం - అవిదూరితవైజయన్తం - వేశ్మాచలం - నిజరుచీభిః - అలఞ్చకార.

అర్థము: వసుధా వివస్వాన్, వసుధా = భూలోకమునకు, వివస్వాన్ = సూర్యుడైన, సః = ఆ నలుడు, మాధ్యందినాత్ = మధ్యాహ్నకాలమందు చేయదగిన, విధేః = దేవతార్చనాది నిత్య కార్యమున కంటె, అను = వెనుక, పంచమహాయజ్ఞముల ననుష్ఠించిన పిదప, ఆస్వాదితామృతమయౌదనమోదమానః. ఆస్వాదిత = భుజింపబడిన, అమృతమయ = అమృత స్వరూపమైన, ఓదన = అన్నముచే, మోదమానః = సంతోషించుచున్నవాడై, ప్రాఞ్చం = తూర్పు నందున్న, అనగా ప్రధానభవనమునకు తూర్పుభాగము నందున్న (శయన గృహము ప్రధానభవనమునకు తూర్పున నుండవలయునని శాస్త్రము). చిత్రం = ఆశ్చర్యకరమైన, అవిదూరిత వైజయన్తం, అవిదూరిత = సమీపముగా నున్నట్లు చేయబడిన, వైజయన్తం = ఇన్ద్రభవనము కలిగిన, అనగా మిక్కిలి యున్నతమైన యని యర్థము. వేశ్మాచలం, వేశ్మ = భవనమనెడి, అచలం = పర్వతమును, నిజరుచీభిః, నిజ = తనదైన, రుచీభిః = కాంతులచే, అలఞ్చకార = అలంకరించెను. సూర్యుడో మధ్యాహ్నమునకు, తరువాత పడమట దిక్కు నందున్న అస్తాచలమునే అలంకరించును. ఈ భూలోక సూర్యుడగు నలుడు మధ్యాహ్నము తరువాతను పూర్వాచలమునే యలంకరించు చున్నా డనుట యాశ్చర్యము.

**సమాసములు :**

మాధ్యందినాత్ : మధ్యం దినస్య అయం = మాధ్యందినః, తస్మాత్ = మాధ్యందినాత్.

వసుధా వివస్వాన్ : వసుధాయాః వివస్వాన్ = వసుధావివస్వాన్.

ఆస్వాదితామృత మయౌదన మోదమానః : అమృతస్య వికారః = అమృతమయం. అమృతమయం చ తత్ ఓదనఞ్చ = అమృతమయౌదనం, ఆస్వాదితం చ తత్ అమృతమయౌదనంచ = ఆస్వాదితామృత మయౌదనం, ఆస్వాదితామృత మయౌదనేన మోదమానః = ఆస్వాదితామృత మయౌదనమోదమానః.

అవిదూరితవైజయన్తం : న విదూరితః = అవిదూరితః, అవిదూరితః వైజయన్తః యేన సః = అవిదూరిత వైజయన్తః, తం = అవిదూరిత వైజయన్తం.

వేశ్మాచలం : వేశ్మైవ అచలః = వేశ్మాచలః, తం = వేశ్మాచలం.

నిజరుచీభిః : నిజాశ్చ తాః రుచ్యశ్చ = నిజరుచ్యః, తాభిః = నిజరుచీభిః.

**భావము :**

భూలోకసూర్యుడగు నలమహారాజు మధ్యాహ్నకాలమందు నెరవేర్చదగిన దేవార్చనాది నిత్యకృత్యములు చేసినపిదప ననగా పంచమహాయజ్ఞముల నాచరించిన పిదప నమృతముతో సమానమగు నన్నమును భుజించి సంతుష్ట చిత్తుడై ప్రధానభవనమునకు తూర్పువైపున నున్నదియు నాశ్చర్యము గొల్పునది యునై మిక్కిలి యెత్తుగా నుండుటవలన సమీపమునకు దేబడిన వైజయన్తమనెడి ఇంద్రభవనము గలిగిన శయనభవన మనెడి పర్వతమును తనకాంతులచే నలంకరించెను. సూర్యుడు మధ్యాహ్నమునకు పిదప పడమటనున్న యస్తాచలమునే యలఙ్కరించును. ఈ భూలోకసూర్యుడో మధ్యాహ్నమునకు తరువాత తూర్పు యందలి యుదయాచలమునే యలఙ్కరించుచున్నా డనుట యాశ్చర్యకరము. అనగా నిత డెల్లప్పుడు నుదయదశయందే యున్నాడని యాశయము.

శ్లో. భీమాత్మజాఽపి కృతదైవత భక్తిపూజా
పత్యౌ చ భుక్తవతి భుక్తవతీ తతోఽను ।
తస్యాఙ్క మఙ్కురిత తత్పరిరిప్సమధ్య
మధ్యాస్త భూషణ భరాతితరాలసాఙ్గీ ॥ 117

ప. వి. భీమాత్మజా - అపి - కృతదైవతభక్తిపూజా - పత్యౌ - చ-భుక్తవతి-భుక్తవతీ - తతః - అను - తస్య - అఙ్కం - అఙ్కురితతత్పరిరిప్స మధ్యం - అధ్యాస్త - భూషణభరాతితరాలసాఙ్గీ.

అర్థము: తతః అను = భర్తయగు నలుడు భుజించినపిదప, లేదా భర్త శయన గృహము నలఙ్కరించినపిదప, భూషణభరాతితరాలసాఙ్గీ భూషణభర = ఆభరణభారముచే, అతితర = మిక్కిలి, అలస = మందమైన, అఙ్గీ = దేహముగల్గిన, భీమాత్మజా అపి = దమయన్తియు, కృతదైవతభక్తిపూజా, కృత = చేయబడిన, దైవత = దేవతలకు, భక్తి = భక్తితోకూడిన, పూజా = పూజగలిగినదై, పత్యౌ = భర్తయగు నలుడు. భుక్తవతి సతి = భుజింపగా, భుక్తవతీ = భుజించినదై, అఙ్కురితతత్పరిరిప్సమధ్యం, అఙ్కురిత = ఉద్భవించిన, తత్ = ఆదమయన్తియొక్క, పరిరిప్స = ఆలింగనమునకై గోరిక కలిగిన, మధ్యం = నడుము గలిగిన, తస్య = ఆనలునియొక్క, అఙ్కం = ఒడిపై, కూర్చుండెను.

సమాసములు :

భీమాత్మజా : భీమస్య ఆత్మజా = భీమాత్మజా.

కృతదైవతభక్తిపూజా : భక్త్యా పూజా = భక్తిపూజా, దైవతేభ్యః భక్తిపూజా = దైవతభక్తిపూజా, కృతా దైవతభక్తిపూజా యయా సా = కృతదైవత భక్తిపూజా.

అఙ్కురిత తత్పరిరిప్సమధ్యం: పరిరబ్ధు మిచ్ఛా = పరిరిప్సా, తస్యాః పరిరిప్సా = తత్పరిరిప్సా, అఙ్కురితా తత్పరిరిప్సా యస్య సః = అఙ్కురితతత్పరిరిప్సమధ్యః, తం = అఙ్కురిత తత్పరిరిప్సమధ్యమ్.

భూషణభరాతితరాలసాఙ్గీ : భూషణానాం భరః = భూషణభరః, భూషణభరేణ అతితరాం అలసం అఙ్గం యస్యాః స్సా = భూషణభరాతితరాలసాఙ్గీ.

భావము :

భర్తయగు నలుడు భుజించిన పిదప, లేదా శయనమందిరము నలఙ్కరించినపిదప నాభరణముల భారముచే మిక్కిలి మాంద్యమునొందిన దేహముగల

దమయన్తియు తాను దేవతలకు భక్తితో బూజసలిపినపై గౌగిలింపగోరిక గల్గిన నడుముగల యానలుని యొడియందు గూర్చుండినది.

శ్లో. తామన్వగా దశితబిమ్బవిపాకచఞ్చోః
స్పష్టం శలాటుపరిణ త్యుచితచ్ఛదస్య।
కీరస్య కాపి కరవారిరుహే వహన్తీ
సౌన్దర్యపుఞ్జమివ పఞ్జరమేక మాలీ ॥ 118

ప. వి. తాం - అన్వగాత్ - అశితబిమ్బవిపాక చఞ్చోః - స్పష్టం - శలాటు పరిణత్యుచితచ్ఛదస్య - కీరస్య - కా-అపి - కరవారిరుహే - వహన్తీ- సౌన్దర్యపుఞ్జమ్ - ఇవ - పఞ్జరం - ఏకం - ఆలీ.

అర్థము : అశిత బిమ్బ విపాకచఞ్చోః, అశిత = తినబడిన, బిమ్బ = దొండ పండుయొక్క విపాక = పరిణామమువలె నెఱ్ఱనైన, చఞ్చోః = ముక్కుకల్గినట్టి యనగా నెఱ్ఱనిముక్కు గల్గిన, తథా = అట్లే, స్పష్టం = స్పష్టముగా, శలాటుపరిణత్యుచితచ్ఛదస్య, శలాటు = కాయయొక్క, పరిణతి = పండుటకు, ఉచిత = తగినట్టి, ఛదస్య = ఱెక్కలు గల్గిన, కీరస్య = చిలుకయొక్క, సౌన్దర్యపుఞ్జమివ = సౌందర్యరాసివలెనున్న, ఏకం = ఒక, పఞ్జరం = పఞ్జరమును, కరవారిరుహే, కర = హస్త మనెడి, వారిరుహే = పద్మమునందు, వహన్తీ = వహించుచున్న, కాఽపి = ఒకానొక, ఆలీ = చెలికత్తె, తాం = ఆదమయన్తిని, అన్వగాత్ = వెంబడించినది.

సమాసములు :

అశితబిమ్బ విపాకచఞ్చోః : అశితం చ తత్ బిమ్బం చ = అశిత బిమ్బం, అశితబిమ్బస్య విపాకః, అశితబిమ్బవిపాకః, అశితబిమ్బ విపాక ఇవ చఞ్చుః = అశితబిమ్బవిపాక ఇవచఞ్చుః. తస్య = అశితబిమ్బ విపాక చఞ్చోః.

శలాటు పరిణత్యు చితచ్ఛదస్య : శలాటునః పరిణతిః = శలాటు పరిణతిః, శలాటుపరిణతేః ఉచితౌ ఛదౌ యస్య సః = శలాటు పరిణత్యుచితచ్ఛదః, తస్య = శలాటుపరిణత్యుచితచ్ఛదస్య.

కరవారిరుహే : కర ఏవ వారిరుహం = కరవారిరుహం, తస్మిన్ = కరవారిరుహే.

సౌన్దర్యపుఞ్జమ్ : సౌన్దర్యస్య పుఞ్జః = సౌన్దర్య పుఞ్జః, తం = సౌన్దర్యపుఞ్జం.

**భావము :**

పండుబారి తినబడిన దొండపండువలె నెఱ్ఱని ముక్కును, పండనికాయ వంటి ఆకుపచ్చని వన్నెగల రెక్కలను గలిగిన చిలుకతో గూడినట్టి సౌందర్య పుఞ్జమో యనదగియున్న పఞ్జరము కేలుదమ్మియందు బూనిన చెలికత్తె యొక్కతె యాదమయన్తిని వెంబడించినది.

శ్లో. **కూజా యుజా బహులపక్షశితిమ్ని సీమ్నా**
**స్పష్టం కుహూపదపదార్థమిథోఽన్వయేన ।**
**తిర్యగ్ధృత స్ఫటికదణ్డక వర్తినైకా**
**తా మన్వవర్తత పికేన మదాధికేన ॥** 119

ప. వి. కూజాయుజా - బహులపక్షశితిమ్ని - సీమ్నా - స్పష్టం - కుహూపద పదార్థమిథోఽన్వయేన - తిర్యగ్ధృతస్ఫటికదణ్డకవర్తినా - ఏకా - తాం - అన్వవర్తత - పికేన - మదాధికేన.

**అర్థము :** కూజాయుజా, కూజా = కూతతో, **యుజా** = కూడినట్టి, బహుల పక్షశితిమ్ని; బహులపక్ష = కృష్ణపక్షముయొక్క శితిమ్ని = నలుపునందు, సీమ్నా = ఎల్లయైనట్టి అనగా మిక్కిలి నల్లనైన యని యర్థము. (కావుననే) కుహూ పద పదార్థ మిథోన్వయేన, కుహూపద = కోకిలయొక్క కూతయైన కుహూ పదమునకును, పదార్థ = కుహూ పదమునకర్థమైన యమావాస్యకును, మిథః = పరస్పరము, అన్వయేన = అన్వయము గలిగిన యనగా కుహూకుహూయని ధ్వని చేయునదియును అమావాస్యవలెనట్టి నలుపువన్నె గలదియును, తిర్యగ్ధృత స్ఫటిక దణ్డక వర్తినా, తిర్యక్ = అడ్డముగా, ధృత = ధరింపబడిన. స్ఫటికదణ్డక = స్ఫటికపు చిన్న దండమునందు, వర్తినా = ఉన్నట్టి,

మదాధికేన = మిక్కిలి మదము కగిన, పికేన = కోకిలచే, (ఉపలక్షితా = గుర్తింపబడిన) కోకిల హస్తమునందు కలిగిన, ఏకా = ఒక, (ఆలీ = చెలికత్తె) తాం = ఆ దమయన్తిని, అన్వవర్తత = వెంబడించినది.

**సమాసములు :**

కూజాయుజా : కూజయా యుజ్యత ఇతి = కూజాయుక్, తయా = కూజాయుజా.

బహులపక్షశితిమ్ని: బహులశ్చాసౌ పక్షశ్చ = బహుల పక్షః, బహుల పక్షస్య శితిమా, = బహులపక్ష శితిమా, తస్మిన్ = బహులపక్షశితిమ్ని.

కుహూ పద పదార్థ మిథోఽన్వయేన : పదం చ పదార్థశ్చ = పద పదార్థౌ. 'కుహూ' ఇతి పద పదార్థౌ = కుహూ పద పదార్థౌ, కుహూ పద పదార్థయోః మిథః అన్వయః యస్మిన్ సః = కుహూ పద పదార్థ మిథోఽన్వయః, తేన = కుహూ పద పదార్థ మిథోఽన్వయేన.

తిర్యగ్ధృత స్ఫటిక దణ్డక వర్తినా : అల్పో దణ్డః దణ్డకః, స్ఫటిక మయ శ్చాసౌ దణ్డకశ్చ = స్ఫటికదణ్డకః, తిర్యక్ ధృతశ్చాసౌ స్ఫటికదణ్డకశ్చ = తిర్యగ్ధృతస్ఫటికదణ్డకః, తిర్యగ్ధృతస్ఫటిక దణ్డకే వర్తత ఇతి = తిర్యగ్ధృతస్ఫటికదణ్డకవర్తీ. తేన = తిర్యగ్ధృత స్ఫటిక దణ్డక వర్తినా.

మదాధికేన : మదః అధికః యస్య సః = మదాధికః. తేన = మదాధికేన.

**భావము :**

తరువాత దమయన్తిని కోకిల నెత్తుకొనిన చెలికత్తె వెంబడించినది. ఆ కోకిల కుహూ కుహూ అని కూయునదియు, కృష్ణ పక్షపు నలుపునకు పరమావధియు నవగా మిక్కిలి నల్లనైనదియు, స్పష్టముగా కుహూ పదములకును అనగా కుహూ ధ్వనులకును, కుహూ పదార్థమైన యమావాస్యకును పరస్పరాన్వయము గలదియునై యున్నది. అనగా తాదాత్మ్యము గలదియును అనగా నొక్క కుహూ పదమే కోకిల ధ్వనిని జెప్పుచున్నది, ఆ కుహూ పదమే యమావాస్యను చెప్పుచున్నది. ఇట్లా రెంటి కొక్కటే పదము వాచకమగుట వలన తాదాత్మ్య

మేర్పడినది. కోకిలయందు కుహూధ్వని యున్నది. దానితోపాటు కుహూ పదార్థమగు నమావాస్యవంటి నలుపు వన్నె యున్నది. అమావాస్యయు కృష్ణ పక్షమునకు కడపటి యెల్లి యగుచున్నది. కాన కుహూ కుహూయని ధ్వని చేయుచున్నదై యమావాస్యవలె దట్టమైన నలుపువన్నె వహించి, యున్నది. మరియు నాకోకిల యడ్డముగా నుంచబడిన స్ఫటికదండముపై యున్నది. ఇంకను నది మిక్కిలి నుడించి యున్నది. అట్టి కోకిలను హస్తమున బట్టుకొనిన చెలికత్తె యా దమయన్తిని వెంబడించినది.

శ్లో. శిష్యాః కలావిధిషు భీమభువో వయస్యా
వీణామృదు క్వణన కర్మణి యాః ప్రవీణాః ।
ఆసీన మేన ముపవీణయితుం యయు స్తా
గన్ధర్వ రాజతనుజా మనుజాధిరాజమ్ ॥ 120

ప. వి. శిష్యాః - కలావిధిషు - భీమభువః - వయస్యాః - వీణామృదుక్వణన కర్మణి - యాః - ప్రవీణాః - ఆసీనం - ఏనం - ఉపవీణయితుం - యయుః - తాః - గన్ధర్వరాజతనుజాః - మనుజాధిరాజమ్.

అర్థము: వీణామృదు క్వణన కర్మణి, వీణా = వీణను, మృదు = కోమలముగా, క్వణన = వాదించుటయను, కర్మణి = కార్యమందు, ప్రవీణాః = నిపుణులైన, గన్ధర్వరాజు తనుజాః = గన్ధర్వరాజ కన్యకలు, కలావిధిషు = నృత్యగీతాదికలా విద్యలయందు, భీమభువః = దమయన్తికి, శిష్యాః = శిష్యురాండ్రునై, వయస్యాః = చెలికత్తెలుగా, అభవన్ = ఉండిరి. తాః = అట్టి, గన్ధర్వరాజ తనుజాః = గన్ధర్వరాజుయొక్క కన్యకలు, ఆసీనం = కూర్చుండిన, ఏనం = ఈ, మనుజాధిరాజం = నరులకు రాజైన నలుని, ఉపవీణయితుం = వీణచే గానము చేయుటకు, యయుః = వెళ్ళిరి.

**సమాసములు :**

కలావిధిషు : కలాయాః విధయః = కలావిధయః, తేషు = కలావిధిషు.

వీణామృదు క్వణన కర్మణి : మృదు యథా తథా క్వణనం = మృదు క్వణనం, వీణాయాః మృదు క్వణనం = వీణామృదు క్వణనం, వీణామృదు క్వణనమేవ కర్మ = వీణామృదు క్వణన కర్మ, తస్మిన్ = వీణామృదు క్వణన కర్మణి.

గన్ధర్వ రాజ తనుజాః : గన్ధర్వాణాం రాజా = గన్ధర్వ రాజః, గన్ధర్వ రాజస్య తనుజాః = గన్ధర్వ రాజ తనుజాః.

మనుజాధిరాజః మనుజానాం అధిరాజః = మనుజాధి రాజః. తం = మనుజాధిరాజం.

**భావము :**

వీణను కోమలముగా వాదించెడు కార్యమందు నిపుణలైన గన్ధర్వరాజ పుత్రికలు నాట్య గాన కలా విద్యాభ్యాసమందు దమయన్తికి శిష్యురాండ్రుగా నుండి చెలికత్తెలైరి. అట్టిగన్ధర్వరాజ పుత్రికలు ఆసీనుడైయున్న నలమహారాజు నొద్ద వీణతో గానము చేయుటకై వెడలిరి.

శ్లో. తాసా మభాసత కురఙ్గదృశాం విపఞ్చీ
కించిత్ పురః కలిత నిష్కల కాకలీకా ।
భైమీ తథా మధుర కణ్ఠలతోపకణ్ఠే
శబ్దాయితుం ప్రథమ మప్రతిభావతీవ ॥ 121

ప. వి. తాసాం - అభాసత - కురఙ్గదృశాం - విపఞ్చీ - కించిత్ - పురఃకలిత నిష్కల కాకలీకా - భైమీ తథామధురకణ్ఠలతోపకణ్ఠే - శబ్దాయితుం - ప్రథమం - అప్రతిభావతీ - ఇవ.

**అర్థము:** కురఙ్గదృశాం = మృగాక్షులగు, తాసాం = ఆ గన్ధర్వరాజ పుత్రికల యొక్క, విపఞ్చీ = వీణ, కించిత్ = కొంచెము, పురఃకలిత నిష్కల కాకలీకా, పురః = తొలుత, కలిత = స్వీకరింప బడిన, నిష్కల = విశేషములేని యనగా సామాన్యమైన, కాకలీకా = మధురమును

నస్ఫుటమునగు ధ్వని గలిగినదై, భైమీ తథామధురకణ్ఠలతోపకణ్ఠే.

భైమీ = దమయన్తియొక్క, తథా = అటువంటి, మధుర = మనోహర మైన, కణ్ఠలతా = కణ్ఠస్వర సంతతియొక్క, ఉపకణ్ఠే = సమీపమందు, శబ్దాయితుం = సంగీతరూపమగు శబ్దమును జేయుటకు, ప్రథమం = మొదటి, అప్రతిభావతీవ = ప్రతిభలేనిదానివలె, అభాసత = భాసించినది.

**సమాసములు :**

కురఙ్గదృశాం : కురఙ్గస్య దృశావివ దృశౌ యాసాం తాః = కురఙ్గ దృశాః, తాసాం = కురఙ్గదృశాం.

పురః కలిత నిష్కల కాకలీకా : పురః కలితా = పురః కలితా, నిష్కలా చ సా కాకలీచ = నిష్కల కాకలీ, పురః కలితా నిష్కల కాకలీ యస్యాస్సా = పురః కలిత నిష్కల కాకలీకా.

భైమీతథా మధుర కణ్ఠలతోపకణ్ఠే : తథా మధురా చ సా కణ్ఠలతా చ = తథామధుర కణ్ఠలతా, భైమ్యాః తథామధుర కణ్ఠలతా = భైమీ తథామధురకణ్ఠలతా, భైమీతథామధుర కణ్ఠలతాయాః ఉపకణ్ఠః = భైమీతథామధురకణ్ఠలతోపకణ్ఠః, తస్మిన్ = భైమీ తథామధుర కణ్ఠలతోపకణ్ఠే.

అప్రతిభావతీ : ప్రతిభా అస్యాః అస్తీతి = ప్రతిభావతీ, న ప్రతి భావతీ = అప్రతిభావతీ.

**భావము :**

ఆ లేడికన్నులుగల గన్ధర్వరాజపుత్రికల వీణ కొంచెము తొలుత సాధారణమైన మధురస్వరము కలిగినదై దమయన్తియొక్క యంతటి మధుర మగు కణ్ఠస్వరసన్తతి యెదుట సఙ్గీతరూపమగు శబ్దమును జేయుటకు, తొలుత ప్రతిభలేనిదిగా నుండినది. విద్యాధికుల సమక్షము నందు అల్పవిద్యులయొక్క కణ్ఠము స్ఫురించదు. కావున నిది యుచితమనియే యాశయము.

శ్లో. సా యద్ధృతాఽఖిల కలాగుణ భూమ భూమీ
భై మీతులాధిగతయే స్వరసఙ్గతాఽఽసీత్।
తం ప్రాగసా వవినయం పరివాద మేత్య
లోకేఽధునాఽపి విహితా పరివాదినీతి ॥ 122

ప. వి. సా - యత్ - ధృతాఖిలకలాగుణభూమభూమీభైమీతులాధిగతయే - స్వరసఙ్గతా - ఆసీత్ - తం - ప్రాక్ - అసౌ - అవినయం-పరివాదం- ఏత్య - లోకే - అధునా - అపి - విహితా - పరివాదినీ - ఇతి.

అర్థము: సా = ఆ గన్ధర్వ రాజ పుత్రికల వీణ, ధృతాఖిల కలాగుణభూమభూమీ భై మీతులాధి గతయే, ధృతా = వహింపబడిన, అఖిల = సమస్తములగు, కలా = నృత్యగీతాది విద్యల యొక్క, గుణ = సౌశీల్య సౌందర్యాది గుణముల యొక్కయు, భూమ = ఆధిక్యమునకు, భూమీ = స్థానమైన భై మీ = దమయన్తి యొక్క, తులా = సామ్యమును, అధిగతయే =, పొందుటకై, యత్ = ఎందువలన, స్వరసఙ్గతా, స్వర = ధ్వనితో, సఙ్గతా = కూడినదగును. మరియు, స్వరసం = స్వయముగా ననురాగ మును, గతా = పొందినదిగా, ఆసీత్ = ఆయెనో, అసౌ = ఈ వీణ, ప్రాక్ = పూర్వము, తం = అటువంటి దమయన్తీ సామ్యమును బొంద గోరిక యనెడి, అవినయం = వినయ రాహిత్యమును, అనగా అహంకార మనెడి, పరివాదం = నిందను,ఏత్య = పొంది, అధునాఽపి = ఇప్పుడును, లోకే = ప్రపంచమునందు. పరివాదినీతి = పరివాదము గలదనియు, "పరివాదిని" యనియు పిలువబడినదిగను విహితా = చేయబడినది.

**సమాసములు :**

ధృతాఖిలకలాగుణభూమభూమీభై మీతులాధిగతయే : గుణానాం భూమా = గుణభూమా, కలాశ్చ గుణభూమా చ = కలాగుణ భూమానః, అఖిలాశ్చ తే కలాగుణ భూమానశ్చ = అఖిల కలాగుణ భూమానః, ధృతాశ్చ తే అఖిలకలాగుణభూమానశ్చ = ధృతాఖిల కలాగుణ భూమానః, ధృతాఖిల కలాగుణభూమ్నాం భూమీ = ధృతాఖిల కలా

గుణ భూమ భూమీ, ధృతాఖిల కలాగుణ భూమ భూమీ చ సా భైమీ చ = ధృతాఖిల కలాగుణభూమభూమీభైమీ, ధృతాఖిలకలా గుణ భూమభూమీభైమ్యా తులా = ధృతాఖిలకలాగుణభూమభూమీ భైమీతులా, ధృతాఖిలకలాగుణభూమభూమీ భైమీతులాయాః అధిగతిః = ధృతాఖిలకలాగుణభూమభూమీభైమీతులాధిగతిః, తస్యై = ధృతాఖిల కలాగుణభూమభూమీభైమీతులాధిగతయే.

స్వరసంగతా : స్వరేణ సంగతా = స్వరసంగతా. పక్షాన్తరమున, స్వరసం గతా = స్వరసంగతా.

అవినయం : న వినయః = అవినయః, తం = అవినయం.

పరివాదినీ : పరివాదః అస్యాః అస్తీతి = పరివాదినీ.

భావము :

ఆ గన్ధర్వరాజపుత్రికల వీణ సకల కళలకు గుణాతిశయములకు స్థానమైన దమయన్తితోటి సామ్యమును బొందుటకై యనగా దమయన్తీకణ్ఠస్వరముతో సమానమైన స్వరమును బొందుటకై స్వరములతో గలిసినదిగ నైనది. మరియు తానే యనురాగమును వహించినది. కాన నీవీణ పూర్వము దమయన్తితోటి సామ్యమును గోరుటయను నవినయమును అనగా నహంకారమును వహించినందు వలని పరివాదమును అనగా నిందను పొంది యిప్పటికిని (పరివాదః అస్యాః అస్తీతి) (నింద దీనికి గలదని) వ్యుత్పత్తిచే పరివాదిని యని చెప్పబడుచున్నది. మరియు వీణకు పరివాదిని యను పేరు గలదు. అట్టి పేరుండుట వలన నైవర్ణణకవకాశము కలిగినదని యాశయము.

శ్లో. నాదం నిషాదమధురం తత ముజ్జగార
సాఽభ్యాస భా గవనిభృత్కులకుఞ్జరస్య ।
స్తమ్బేరమీవ కృతసశ్రుతిమూర్ధకమ్పా
వీణావిచిత్రకరచాపల మాభజన్తీ ॥ 123

ప. వి. నాదం - నిషాదమధురం - తతం - ఉజ్జగార - సా - అభ్యాసభాక్ - అవనిభృత్కుల కుఞ్జరస్య - స్తమ్బేరమీ - ఇవ - కృతసశ్రుతి మూర్ధకమ్పా - వీణావిచిత్రకర చాపలమ్- ఆభజన్తీ.

అర్థము: సా = ఆ (గన్ధర్వ రాజపుత్రికలచే స్వరసమ్మేళనము బొందింపబడిన) పీణ, అవనిభృత్కుల కుఞ్జరస్య, అవనిభృత్కుల = రాజవంశమునకు, కుఞ్జరస్య = శ్రేష్ఠుడైన నలునియొక్క, పక్షాన్తరమున, అవనిభృత్కుల = పర్వతసమూహమునందు, కుఞ్జరస్య = ఏనుగుయొక్క, అభ్యాసభాక్, అభ్యాస = సమీపమును, భాక్ = పొందిన, సా = అటువంటి, కృత సశ్రుతిమూర్ధకమ్పా, కృత = చేయబడిన, సశ్రుతి = ఇరువదిరెండు శ్రుతులతోగూడిన, షడ్జములయొక్క, మూర్ధ = నాదప్రాంతమందలి, కమ్పా = కమ్పితస్వరముగల్గిన, లేదా సశ్రుతి = ఆధ్వనిని శ్రవణము గావించెడి జనులయొక్క, మూర్ధ = శిరస్సుయొక్క, కమ్పా = కదలిక గలిగిన, పక్షాన్తరమునందు, కృత = చేయబడిన, సశ్రుతి = రెండుచెవులతో గూడిన, మూర్ధ = శిరస్సుయొక్క, కమ్పా = కదలిక గలిగిన, (తథా = అట్లే) విచిత్రకరచాపలం, విచిత్ర = నానావిధములు కలిగిన, కర = హస్తముయొక్క, చాపల్యం = చాంచల్యమును, అనగా చేతివ్రేళ్ళను కదలించుటచే ద్రుతవాదనరూపమగు చాంచల్యమును, పక్షాన్తరమున, విచిత్ర = మనోహరమైన, కర = తొండముయొక్క, చాపలం = ఇటునటు కదిలించెడి చాంచల్యమును, ఆభజన్తీ = చక్కగ బొందుచున్న, స్తమ్బేరమీవ = ఆడఏనుగువలె, నిషాదమధురం, నిషాద = నిషాదమను స్వరవిశేషముచే, (ఈస్వరము గజమునుండి యేర్పడినది.) మధురం = రమ్యమును, తతం = బిగ్గరగను, నాదం = ధ్వనిని(బృంహణమును) ఉజ్జగార = ప్రకటించినది. ఒకపక్షమున సంవాదమందలి నేర్పుచేతను, మరియొక పక్షమున గజము నిషాదమును పలుకుటవలన నని యర్థము.

**సమాసములు :**

నిషాదమధురం : నిషాదేన మధురః = నిషాదమధురః, తం = నిషాదమధురం.

అభ్యాసభాక్ : అభ్యాసం భజతీతి = అభ్యాసభాక్.

అవనిభృత్కుల కుఞ్జరస్య : అవనిం బిభర్తీతి = అవనిభృతః, అవనిభృతాం కులం = అవనిభృత్కులం, అవనిభృత్కులే కుఞ్జరః = అవనిభృత్కులకుఞ్జరః, తస్య = అవనిభృత్కులకుఞ్జరస్య.

కృత స(శ్రుతిమూర్ధకమ్పా : శ్రుతిభిః సహితాః = సశ్రుతయః, సశ్రుతీనాం మూర్ధా = సశ్రుతిమూర్ధా, సశ్రుతి మూర్ధని కమ్పః = సశ్రుతి మూర్ధ కమ్పః, కృతః సశ్రుతి మూర్ధ కమ్పః యయా సా = కృత సశ్రుతి మూర్ధకమ్పా, యద్వా, - శ్రుతిభ్యాం సహితః = సశ్రుతిః, సశ్రుతి శ్చాసౌ మూర్ధా చ = సశ్రుతిమూర్ధా, సశ్రుతి మూర్ధ్నః కమ్పః = సశ్రుతి మూర్ధకమ్పః, కృతః సశ్రుతి మూర్ధకమ్పః యయా సా = కృత సశ్రుతి మూర్ధ కమ్పా.

విచిత్రకరచాపలం : కరస్య చాపలం = కరచాపలం, విచిత్రం చ తత్ కరచాపలం చ = విచిత్ర కరచాపలం. తత్ = విచిత్ర కర చాపలమ్.

భావము :

ఆ వీణ గంధర్వరాజపుత్రికలచే స్వరములతో గూర్చబడి రాజవంశము నందు శ్రేష్ఠుడైన నలునియొక్కయు పర్వత సమూహమందలి యేనుగు యొక్కయు సమీపమును బొందియున్నది. పిదప నిరువదిరెండు శ్రుతులతో గూడిన షడ్జముల యొక్క నాద ప్రాన్తమునందు కమ్పము జేసినదై, లేదా దాని ధ్వనిని వినెడి శ్రోతల శిరములను గమ్పము కలిగించినదై, లేదా రెండు చెవులతో గూడిన తలను కంపమును అనగా నూచుటను, అనగా నీ వీణా ధ్వనిని రెండు చెవులతోడను శ్రోతలు వినుచు తలలు నూచునట్లు చేసినది. మఱియు వీణా వాదనకాలమందు హస్తములయందు నానా విధములగు చలనములవలన అనగా చేతి వ్రేళ్ళను గదలించుటవలన ద్రుతవాదనరూపమగు చలన మేర్పడుచున్నది. మఱియు గజపక్షమున మనోహరమగు తొండపు కదలికలు గలుగుచున్నవి. వానితో గూడిన యాడయేనుగు వలె నావీణ మధురముగను బిగ్గరగను ధ్వనిని (బృంహణమును) నావిష్కరించినది. అనగా నా గన్ధర్వరాజ పుత్రికలు నిషాద స్వరమున వీణాలాపము గావించిరని యాశయము.

మఱియు షడ్జాది స్వరములకు మిక్కిలి సూక్ష్మాంశములు శ్రుతులని చెప్పబడును. అందు షడ్జమందు 4, ఋషభమందు 3, గాంధారమందు 2, మధ్యమమునందు 4, పంచమమునందు 4, ధైవతమందు 3, నిషాధమందు 2, అని

శ్రుతుల సంఖ్య. ఇవి యన్నియు కలిసి (4 + 3 + 2 + 4 + 4 + 3 + 2 = 22) యిరువదిరెండు శ్రుతులేర్పడినవి.

మరియు

షడ్జం మయూరో వదతి గావ స్త్వృషభ భాషిణః,
అజావికం తు గాన్ధారం క్రౌఞ్చః క్వణతి మధ్యమమ్
పుష్పసాధారణే కాలే పికః కూజతి పఞ్చమమ్
ధైవతం హ్రేషతే వాజీ నిషాదం బృంహతే గజః"

అని షడ్జస్వరమును నెమళ్ళు, ఋషభస్వరమును గోవులును, గాన్ధారస్వరమును మేకలు గొఱ్ఱెలు, మధ్యమ స్వరమును క్రౌఞ్చ పక్షులును, పఞ్చమ స్వరమును వసన్తఋతువునందు కోకిలయు, ధైవత స్వరమును గుఱ్ఱములును, నిషాద స్వరము నేనుగులును పలుకునని చెప్పబడియున్నది.

శ్లో. ఆకృష్య సార మఖిలం కిము వల్లకీనాం
తస్యామృదుస్వర మసర్జి నకణ్ఠనాలమ్
తేనాన్తరం తరలభావ మవాప్య వీణా
హ్రీణా న కోణ మముచత్ కిము వా లయేషు ॥ 124

ప. వి. ఆకృష్య – సారం - అఖిలం - కిము - వల్లకీనాం - తస్యాః - మృదుస్వరం - అసర్జి - న - కణ్ఠనాలమ్ - తేన - ఆన్తరం - తరల భావం - అవాప్య - వీణా - హ్రీణా - న - కోణం - అముచత్ - కిమ్ - ఉ - వా - లయేషు.

అర్థము : వల్లకీనాం = వీణెలయొక్క, అఖిలం = సమగ్రమైన, సారం = ముఖ్యమైన యంశమును, ఆకృష్య = సంగ్రహించి, మృదుస్వరం = కోమలమగు స్వరముగల, ఆదమయన్తియొక్క, కణ్ఠనాలం = కణ్ఠము యొక్క కాడను,, నాసర్జి కిము = సృజింప లేదా యేమి? కాని యట్టి దానినే సృజించెను. అట్లుకానిచో వీణాధ్వని కంటెను దమయంతియొక్క కణ్ఠధ్వని కంతటి మాధుర్య మెట్లుకలుగును. తేన = ఆ కారణము చేత,

ఆన్తరం = లోపలనున్న, తరలభావం = ధ్వనియొక్క చాంచల్యమును అనగా సర్వసారమును లాగివేయుటచే శూన్యమైన లోపలిభాగమును కలిగియుండుటను, పక్షాన్తరమున, ఆన్తరం = మనస్సునకు సంబంధించిన, తరల భావం = చాంచల్యమును, అవాప్య = పొంది, వీణా = వీణ, హ్రీణా = సిగ్గుపడినదై, లయేషు = సామ్యమునందు. అనగా లయకాలమందు, పక్షాన్తరమున, ఆలయేషు = గృహములయందు, కోణం = వీణను వాదించెడి నక్కిని, ఇంటియొక్క మూలను, నాము చత్ కిమ్ = విడువ లేదా యేమి? సారము లేని మనుష్యుడు గూడా మనస్సునందు చాంచల్యము నొంది సిగ్గుపడినవాడై బయటకి రాక యింటియం దొక మూల యెట్లుండునో యట్లే వీణెయు నుండినదని యర్థము.

**సమాసములు :**

మృదుస్వరం : మృదు శ్చాసౌ స్వరశ్చ = మృదుస్వరః, తం = మృదుస్వరమ్.
కణ్ఠనాలం : కణ్ఠస్య నాలం = కణ్ఠనాలం, తత్ = కణ్ఠనాలమ్.
ఆన్తరం : అన్తః భవః = ఆన్తరః, తమ్ = ఆన్తరమ్.
తరలభావమ్ : తరలస్య భావః = తరలభావః, తం = తరలభావమ్.

**భావము :**

బ్రహ్మ వీణె లన్నింటియొక్క సారమును గ్రహించి యీ దమయన్తి కణ్ఠనాలమును సృజించెనా యేమి? అట్లు కానిచో వీణాధ్వనికంటెను నామెయొక్క కణ్ఠధ్వనికంతటి మాధుర్య మెట్లు కలిగినది? దానిచేతనే లోపలిసారము తొలగినందువలన నావీణెధ్వని చాంచల్యమును (మనుష్యుడు లోన సారము లేనందువలన చిత్తచాంచల్యమును బొంది సిగ్గుపడినవాడై, సామ్యమునందు అనగా లయకాలము నందు నిండ్లయందు కోణము ననగా వీణను వాదించెడి నక్కిని (ఇంటనొక మూలను) విడుచుటలేదు. వీణె సిగ్గువడినదై కోణము నాశ్రయించినది. అనగా వీణెను వాదించెడి నక్కిని ఆశ్రయించినదని యర్థము. లోన సారము లేనివాడు

చాంచల్యము నొంది సిగ్గుపడి కోణము నాశ్రయించె ననగా నింట నొక మూలనుండి బయటకి రాకయుండెననియు నాశయము.

శ్లో. తద్దమ్పతిశ్రుతిమధూ న్యథ చాటుగాథాః
వీణా స్తథా జగు రతిస్ఫుటవర్ణ బన్ధమ్ ।
ఇత్థం యథా వసుమతీ రతిగృహ్యా కస్తాః
కీరః కిరన్ ముద ముదీరయతి స్మ విశ్వాః ॥ 125

ప. వి. తద్దమ్పతిశ్రుతిమధూని - అథ - చాటుగాథాః - వీణాః - తథా - జగుః - అతిస్ఫుటవర్ణబన్ధమ్ - ఇత్థం - యథా - వసుమతీరతిగృహ్యాకః - తాః - కీరః - కిరన్ - ముదం - ఉదీరయతి - స్మ-విశ్వాః.

అర్థము : అథ = తర్వాత, అనగా ముందు వర్ణింపబడిన మధురధ్వని వెల్వడిన పిదప. వీణాః = వీణెలు, తద్దమ్పతిశ్రుతిమధూని, తద్దమ్పతి = ఆ భార్యాభర్తలగు దమయన్తీనలులయొక్క, శ్రుతి = చెవులకు, మధూని = తేనెవంటి, చాటుగాథాః = ప్రియగీతములను, అతిస్ఫుటవర్ణబంధం, అతిస్ఫుట = మిక్కిలి స్పష్టములైన, వర్ణబన్ధం = అక్షరవిన్యాసములు గలుగునట్లు, తథా = అట్లు, జగుః = పాడినవి. యథా = ఏ విధముగా, వసుమతీరతిగృహ్యాకః, వసుమతీరతి = భూలోకరతీదేవి యగు దమయన్తికి, గృహ్యాకః = పఞ్జరము నందుంచబడినదైన, కీరః = చిలుక, ముదం = అచ్చటి జనులకు ప్రీతిని, కిరన్ = కలిగించుచు, ఇత్థం = చెప్పబోవునట్లు, విశ్వాః = సమస్తములగు, చాటుగాథాః = వర్ణనాగీతములను, ఉదీరయతి స్మ = ఉచ్చరించుచుండినది.

**సమాసములు :**

తద్దమ్పతి శ్రుతి మధూని : జాయా చ పతిశ్చ = దమ్పతీ, తౌ చ దమ్పతీ చ = తద్దమ్పతీ, తద్దమ్పత్యోః శ్రుతీ = తద్దమ్పతీశ్రుతీ, తద్దమ్పతిశ్రుత్యోః మధూని = తద్దమ్పతిశ్రుతి మధూని.

చాటుగాథాః : చాటవశ్చ తాః గాథాశ్చ = చాటుగాథాః, తాః = చాటుగాథాః.

అతిస్ఫుటవర్ణబన్ధమ్ : అత్యన్తం స్ఫుటః = అతిస్ఫుటః. వర్ణానాం బంధః = వర్ణబన్ధః, అతిస్ఫుటః వర్ణబన్ధః యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = అతిస్ఫుటవర్ణబన్ధమ్.

వసుమతీరతిగృహ్యాకః : వసుమత్యాం రతిః = వసుమతీరతిః, వసుమతీ రతేః గృహ్యాకః = వసుమతీగృహ్యాకః.

భావము :

పూర్వము చెప్పినవిధముగా వీణనుండి మధురధ్వని వెలువడినపిదప, నచ్చటి వీణలు దంపతులగు నా దమయన్తీనలుల చెవులకింపు గూర్చునట్టి ప్రియ గీతములను స్పష్టములగు వర్ణవిన్యాసములు గలుగునట్లు చక్కగా పాడెరి. అందు వలన భూలోకమునకు రతీదేవియగు దమయన్తిచే నింట బంజరమందుంచబడిన చిలుక యచ్చటి జనులకు ప్రీతిగొల్పుచు, చెప్పబోవునట్లు సమస్తములగు ప్రియ గీతముల నుచ్చరించుచుండెనది.

శ్లో. అస్మాక ముక్తిభి రవైష్యథ ఏవ బుద్ధే
ర్గాధం యువా మతిమతీ! స్తుమహే తథాఽపి ।
జ్ఞానం హి వాగవసరా వచనా ద్భవద్భ్యా
మేతావద ప్యనవధారితమేవ న స్యాత్ ॥ 126

ప. వి. అస్మాకం - ఉక్తిభిః - అవైష్యథః - ఏవ - బుద్ధేః - గాధం-యువాం- మతీ - స్తుమహే - తథాఅతి - అపి - జ్ఞానం - హి - వాగవసరాఽ వచనాత్ - భవద్భ్యామ్ - ఏతావత్ - అపి-అనవధారితమ్ - ఏవ -న- స్యాత్.

అర్థము : అతిమతీ, అతి = అధికమైన, మతీ = బుద్ధిగల్గిన దమయన్తీ నలులారా! (కావుననే) అవైష్యథః = తెలుసుకొనగలరని యర్థము, యువాం = మీరిరువురు, అస్మాకం = మాయొక్క, ఉక్తిభిరేవ = మాటలచేతనే, మేముగా గావించిన మీయొక్క స్తుతులచేతనే యని యర్థము, బుద్ధేః = మాజ్ఞానముయొక్క, గాధం = లోతులేని తనమును, అనగా నగమ్భీరత్వ మును ననగా స్థూలబుద్ధిత్వమును, అవైష్యథ = అరయగలరు.

తథాఽపి = అయినను, స్తుమహే = స్తుతిజేసెదము. హి = ఏలయనగా, భవద్భ్యామ్ = మీరిరువురిచే, వాగవసరాఽవచనాత్, వాగవసర = మాట చెప్పుటకు తగినసమయమందు ననగా మీగుణాతిశయమును దగినవిధము గా వర్ణించుట కవసరిమున్నను, అవచనాత్ = ఆవిధముగా వర్ణనము జేయనందువలన, ఏతావదపి = ఇంత స్వల్పమైనను, జ్ఞానం = మా యొక్క బుద్ధి, అనవధారితమేవ = మీకు తెలియబడనిదిగానే, న స్యాత్ = కారాదు. మఱేమనగా తెలియబడినదిగానే కావలయును యని యర్థము. మీయొక్క గుణాతిశయమే బుద్ధిహీనులమైనను మమ్ములను స్తుతిజేయప్రోత్స హించుచున్నది కాన లోతులేని మతి గల్గిన మేము మిమ్ములను స్తుతించు చున్నాము. ఇందువలనను ఈ స్తుతిచేతనే మాతెలివి యెంతటిదైనదియు మీరుగ్రహింపగలరని యాశయము.

**సమాసములు :**

అగాధం : న గాధః = అగాధః, తం = అగాధం.

అతిమతీ : అత్యధికా మతిః యయో స్తౌ = అతిమతీ.

వాగవసరాఽవచనాత్ : వాచః అవసరః = వాగవసరః, వాగవసరే అవచనం = వాగవసరాఽవచనం, తస్మాత్ = వాగవసరాఽవచనాత్.

అనవధారితం : న అవధారితం = అనవధారితం.

**భావము :**

గొప్ప బుద్ధి గలిగిన దమయన్తీ నలులారా ! మీరు మేము గావించిన స్తుతుల చేతనే మా బుద్ధియొక్క లోతులేని తనమును ననగా నగమ్భీరత్వమును తెలిసికొనగలరు. అయినను మేము మిమ్ములను స్తుతించెదము. ఏల యనగా, మీ గుణాతిశయమును వర్ణించుటకు దగిన సమయమున్నను వర్ణింపకుండుటవలన మా బుద్ధియొక్క కొలదిపాటితనము నిశ్చితము కాకపోదు. కాని తప్పక నిశ్చితమే యగును. మీ యిరువురి గుణాతిశయమే బుద్ధిహీనుల మగు మమ్ములను ప్రోత్సహించుచున్నది. కాన లోతులేని బుద్ధిగలవారమైనను మేము మిమ్ములను స్తుతి జేయుదుము. ఈ స్తుతి చేతనే మా జ్ఞాన మెంతయని తెలిసికొనుటకు మీకు అవకాశ మేర్పడును.

శ్లో. భూభృద్భవా జ్కభువి రాజశిఖామణేః సా
త్వఞ్చాస్య భోగసుభగస్య సమః క్రమోఽయం
యన్నాకపాలకలనాకలితస్య భర్తు
రత్రాపి జన్మని సతీ భవతీ స భేదః ॥ 127

ప. వి. భూభృద్భవా - అఙ్కభువి - రాజశిఖామణేః - సా - త్వం - చ - అస్య - భోగసుభగస్య - సమః - క్రమః - అయమ్ - యత్ - నాకపాల కలనాకలితస్య - భర్తుః - అత్ర - అపి - జన్మని - సతీ - భవతీ - సః - భేదః.

అర్థము: హేదమయన్తి! = ఓదమయన్తీ! భూభృత్ = హిమాలయ పర్వతము నుండియు (భీమరాజునుండియు) భవా = ఉద్భవించిన, సా = ఆపార్వతియు, త్వం చ = నీవును, భోగసుభగస్య, భోగ = సర్పశరీరములచే, పుష్ప మాలలు చన్దనము మున్నగువానిచే, సుభగస్య = సున్దరుడైన రాజశిఖా మణేః, రాజ = చన్ద్రుడు, శిఖామణేః = శిరోభూషణముగా గల్గినశివుని యొక్కయు, రాజ = రాజులకు, శిఖామణేః = చూడామణియైన యనగా రాజశ్రేష్ఠుడైన, అస్య = ఈశివునకు, ఈ నలునకు, అఙ్కభువి = ఒడి యందు, (వర్తతే = ఉన్నది, వర్తసే = ఉన్నావు) అయం = ఈ, క్రమః = పద్ధతి, సమః = నీకు పార్వతితోడి సమానము, పరన్తు = కాని భవతీ = నీవు, అత్రాపి = పూర్వజన్మమందేగాక యీజన్మమందును, నాకపాలకలనాకలితస్య, నాకపాల = స్వర్గపాలకుడగు నింద్రునియొక్క, కలనా = సాదృశ్యముతో లేదా అంశముగా నున్నవాడుగా, కలితస్య = తెలియబడిన యనగా నింద్రునకు సమానుడైన, భర్తుః = భర్తయగు నలు నకు, సతీ = సంబంధించిన దాన వగుచు, యత్ = ఎందువలన, సతీ = పతివ్రతగనే, వర్తసే = ఉన్నావో, (పార్వతియో) అత్ర = ఈ, జన్మని = జన్మమునందు, నాకపాలకలనాకలితస్య = కపాల ధారణచే గూడనివాడుగా తెలియబడని యనగా కపాలధారణచే గూడినవాడుగా తెలియబడిన - (న-అకపాల కలనా కలితస్య, యనునెడ న కపాలః = అకపాలః, న అకపాలః = నాకపాలః యని నఞ్ద్వయముతో విగ్రహ

మును జెప్పకొనవలయును.) అనగా బ్రహ్మకపాలమును జేపట్టినవాడుగా బ్రసిద్ధుడైన, భర్తుః = భర్తయగు శివునకు, (సమ్బన్ధినీ) సతీ = సంబంధించి నదగుచు, యత్ = ఎందువలన, అసతీ = సతికంటె భిన్నురాలుగా (వర్తతే = ఉన్నది) సః = ఆ విధముగా జెప్పబడినదే, భేదః = పార్వతికిని నీకును గల భేదము. దుర్గపూర్వజన్మమందు దక్షకన్యయై సతీనామముతో బ్రసిద్ధురాలై యుండినది. ఇపుడు హిమాలయుని కన్యయై పార్వతి యను పేర తెలియబడినదై (అసతియై) సతీనామములేనిదై యున్నది. నీవో ఈ జన్మమందును పాతివ్రత్యముతో సతిగా (పతివ్రతగా) బ్రసిద్ధి నొందితివి. ఇదియే నీకును పార్వతికిని గల భేదము.

సమాసములు ;

భూభృద్భువా ; భువం బిభర్తీతి = భూభృత్, భూభృతః భవతీతి = భూభృద్భువా.

అజ్కభువి : అజ్క ఏవ భూః = అజ్కభూః, తస్యాం = అజ్కభువి.

రాజశిఖామణేః : శిఖాయాం మణిః = శిఖామణిః, రాజా శిఖామణిః యస్యసః = రాజశిఖామణిః, తస్య = రాజశిఖామణేః పక్షాన్తరమున, రాజ్ఞాం శిఖామణిః = రాజశిఖామణిః, తస్య = రాజశిఖామణేః,

భోగసుభగస్య;భోగేన సుభగః = భోగసుభగః, తస్య = భోగసుభగస్య.

నాకపాలకలనాకలితస్య ; నాకస్య పాలః = నాకపాలః, నాకపాలస్య కలనా = నాకపాలకలనా, నాకపాలకలనయా కలితః = నాకపాలకలనాకలితః, తస్య = నాకపాలకలనాకలితస్య. పక్షాన్తరమున, న + అ + కపాలకలనాకలితస్య, కపాలస్య కలనా = కపాలకలనా, కపాలకలనయా కలితః = కపాలకలనాకలితః, న కపాల కలనా కలితః = అకపాలకలనాకలితః, న అకపాల కలనా కలితః = నాకపాల కలనా కలితః, తస్య నాకపాల కలనా కలితస్య.

భావము ;

ఓ దమయన్తీ! హిమాలయపుత్రికయగు నాపార్వతియు భీమ నృపాలుని పుత్రికయగునీవును, నాభరణమగు సత్పుశరీరములచేతను, పుష్పమాలాది

భోగములచేతను సుందరుడును, చంద్రుని శిరోభూషణముగా దాల్చినవాడును రాజులలో శ్రేష్ఠుడైనవాడునగు శివునకును నలునకును నొడియం దున్నారు. అనగా పార్వతి శివుని వడియం దున్నది. నీవు నలుని యొడియం దున్నావని యర్థము. ఈ విధముగా తమతమ భర్తల యొడియం దుండుట మీయిరువురికిని సమానమే. కాని నీవు పూర్వజన్మమందేగాక ఈజన్మమందును వింద్రునితో సమానుడగు భర్తయైన నలునకు సంబంధించిన దానవై సతిగనే యనగా పతివ్రతగనే యున్నావు. పార్వతియూ బ్రహ్మకపాలమును చేపట్టినవాడుగా ప్రసిద్ధినొందిన భర్తయగు శివునకు సంబంధించినదై యుండుచు అసతిగనే అనగా పతివ్రత గాకయే (సతీదేవి గాకయే) యున్నది. ఇదియే నీకును పార్వతికిని గల భేదము. దుర్గ పూర్వజన్మమందు దక్షకన్యయై 'సతీ' నామముతో ప్రసిద్ధినొందియుండినది. ఆమె హిమాలయ పుత్రికయై యిపుడు పార్వతియను నామముచే తెలియబడినదై 'యసతి' యైనది, అనగా అపతివ్రత యైనది. అనగా సతీనామమును పరిత్యజించినది. నీవో ఈజన్మమందును పాతివ్రత్యముచే సతిగనే యున్నావు. ఇదియే నీకును పార్వతికిని గల భేదము.

శ్లో. ఏషా రతిః స్ఫురతి చేతసి కస్య యస్యాః
సూతే రతిం ద్యుతి రథ త్వయి వాఽఽతనోతి।
త్రైయక్ష వీక్షణఖిలీకృత నిర్జరత్వ
సిద్ధాయురధ్వ మకరధ్వజ సంశయం కః॥ 128.

ప. వి. ఏషా - రతిః - స్ఫురతి - చేతసి - కస్య - యస్యాః - సూతే - రతిం - ద్యుతిః - అథ - త్వయి - వా - ఆతనోతి - త్రైయక్ష వీక్షణ ఖిలీకృత నిర్జరత్వ సిద్ధాయురధ్వమకరధ్వజసంశయం - కః.

అర్థము; హే నల!— ఓ నలమహారాజా!, ఏషా— ఈ దమయన్తి, కస్య— ఎవనియొక్క, మనసి— మనస్సునందు, రతిః— మన్మథుని భార్యయగు రతీదేవి యని, స్ఫురతి— ప్రకాశించును? కాని ఎవని మనసువందును ప్రకాశింపదు. (ఏలయనగా) యస్యాః — ఏదమయన్తియొక్క, ద్యుతి రేవ — శరీరకాన్తియే, రతిం— అనురాగమును, (మన్మథుని భార్యయగు రతీదేవిని) సూతే— కలిగించును. ఎవతె యొక్క దేహకాంతి రతిని

గల్గించునో యామె ఏవిధముగనూ రతి కానేరదని భావము, కః = ఎవ్వడు, త్వయి = నలుడవైన నీవిషయమునందు, త్రైయక్ష వీక్షణ ఖిలీకృత నిర్జరత్వ సిద్ధాయురధ్వమకరధ్వజ సంశయం, త్రైయక్ష = ముక్కంటికి సంబంధించిన, వీక్షణ = దృష్టిచే, ఖిలీకృత = నాశముచేయబడిన, నిర్జరత్వ = దేవత్వముచే. సిద్ధ = ప్రసిద్ధమైన, ఆయుః = జీవించుకాలమునకు, అనగా నమరత్వరూపమైన దీర్ఘ జీవమునకు సంబంధించిన, అధ్వ = మార్గముగల, మకరధ్వజ = మన్మథునియొక్క, సంశయం = సందేహమును, అనగా మన్మథుడనెడి భ్రాన్తిని, ఆతనోతి = కలిగించును అనగా విస్తరింపచేయును. ఎవ్వడును విస్తరింప జేయడని యర్థము. మన్మథుడు దేవతాత్వము గలిగియున్నందువలన నమరుడైనను శివుని నేత్రాగ్నిచే దగ్ధుడై మృతినొందెను. కాన నతడు జీవించునను విషయమున సందేహము లేనందువలన నితడు మన్మథుడా కాడా యను సంశయము గలుగు నవకాశము లేదు. కాన మీరిరువును రతికాములకంటెను మనోహరమగు శోభను కల్గిన వారని తాత్పర్యము.

## సమాసములు :

త్రైయక్ష వీక్షణఖిలీకృతనిర్జరత్వసిద్ధాయురధ్వమకరధ్వజ సంశయం : త్రీణి అక్షిణి యస్య సః = త్ర్యక్షం, త్ర్యక్షస్య ఇదం = త్రైయక్షం, త్రైయక్షంచ తత్ వీక్షణం చ = త్రైయక్షవీక్షణం, నిర్జరస్య భావః = నిర్జరత్వం, అఖిలీకృతః ఖిలీకృత స్సమ్పద్యమానః కృతః = ఖిలీకృతః, త్రైయక్షవీక్షణేన ఖిలీకృతః = త్రైయక్ష వీక్షణ ఖిలీకృతః ఆయుషః అధ్వా = ఆయురధ్వా, నిర్జరత్వేన సిద్ధః = నిర్జరత్వసిద్ధః, నిర్జరత్వ సిద్ధశ్చాసౌ ఆయురధ్వా చ = నిర్జరత్వ సిద్ధాయురధ్వా, త్రైయక్ష వీక్షణ ఖిలీకృతః నిర్జరత్వ సిద్ధాయురధ్వా యస్య సః = త్రైయక్ష వీక్షణ ఖిలీకృత నిర్జరత్వ సిద్ధాయురధ్వా, త్రైయక్షవీక్షణ ఖిలీ కృత నిర్జరత్వ సిద్ధాయురధ్వా చాసౌ మకరధ్వజశ్చ = త్రైయక్ష వీక్షణ ఖిలీకృత నిర్జరత్వ సిద్ధాయురధ్వ మకరధ్వజః, త్రైయక్షవీక్షణఖిలీకృత నిర్జరత్వ సిద్ధాయురధ్వ మకరధ్వజస్య సంశయః = త్రైయక్షవీక్షణ ఖిలీ

కృత నిర్జరత్వ సిద్ధాయుర్ధ్వ మకరధ్వజ సంశయః, తం = త్ర్యక్ష వీక్షణ ఖిలీకృత నిర్జరత్వ సిద్ధాయురధ్వ మకరధ్వజసంశయం.

భావము:

నలమహారాజా! ఈదమయన్తి యెవరి హృదయమున రతీదేవిగా స్ఫురించును. కాని యెవరి హృదయమందును స్ఫురింపదు. ఏలయనగాఏదమయన్తియొక్క శరీరకాంతి రతిని-అనగా ననురాగమును గల్గించునో యామె యేవిధముగా రతి కాగలదు? ఏవిధముగను రతి కాజాలదు. అట్లే, ఎవరు నీవిషయమున ముక్కంటి మూడవకంటితో భస్మమైన మన్మథుని భ్రాన్తిని కల్గియుండును? అమరుడైనను మన్మథుడు ముక్కంటియొక్క మూడవ కంటిలోని చిచ్చుచే దగ్ధుడై మరణించెను. మృతుడు బ్రతకజాలడు కాన నీయెడ నెవ్వరికిని మన్మథుడను సంశయమేర్పడదు. దమయన్తియొక్క శరీరకాంతి యనెడి యామె పుత్రిక రతిని గల్గించినందువలన నారతీదేవి దమయన్తికి దౌహిత్రురా లగును గాని దమయన్తి కానేరదని యర్థము. మన్మథు డమరుడైనందున దానిచే నేర్పడిన దీర్ఘజీవన కాలమున్నను నాతడు ముక్కంటి మూడవకంటిచే దగ్ధుడై మృతుడైనందువలన నిన్ను ఆమన్మథుడని యెవ్వడును భ్రాన్తిపడడు. కాన దమయన్తియు నీవును రతి మన్మథులకంటెను మిక్కిలి సౌందర్యవంతులని యాశయము.

శ్లో. ఏతాం ధరామివ సరిచ్ఛవిహారి హారా
ముల్లాసిత స్త్వమిద మానన చన్ద్రభాసా।
బిభ్ర ద్విభాసి పయసామివ రాశి ర న్త
ర్వేది శ్రియం జనమనః ప్రియమధ్యదేశామ్ ॥ 129

ప. వి. ఏతాం - ధరాం - ఇవ - సరిచ్ఛవిహారిహారామ్ - ఉల్లాసితః - త్వమ్- ఇదం - ఆనన చన్ద్రభాసా-బిభ్రత్ - విభాసి - పయసామ్- ఇవ-రాశిః- అన్తర్వేదిశ్రియం - జనమనః ప్రియమధ్యదేశామ్.

అర్థము: హే రాజన్! = ఓ రాజా! త్వం = నీవు, సరిచ్ఛవిహారిహారాం, సరిత్ = నదివంటి, ఛవి = తెల్లనికాన్తిచే, హారి = మనోహరమగు, హారాం = ముక్తాహారము గలిగిన, పక్షాంతరమున, సరిత్ = నదులనే, ఛవి =

కాన్తిచే, హారి = మనోహరములగు, హారాం = ముత్తెంపు సరములుగా గల్గిన, అన్తర్వేదిశ్రియం, అన్తర్వేది = వేదికయొక్క మధ్యభాగమువలె మిక్కిలి కృశించిన, శ్రియం = శోభ కలిగిన, లేదా-అన్తః = శరీర మధ్య మందు, వేది = ఒకానొక పురుషయొక్క, శ్రియం = శోభవంటి శోభ కలిగిన (కుమార సంభవమందును - "మధ్యేన సా వేది విలగ్న మధ్యా" యని ప్రయోగింపబడినది.) పక్షాన్తరమునందు - అన్తర్వేది శ్రియం, అన్తర్వేది = గంగా యమునా సఙ్గమ స్థానముతోటి, శ్రియం = శోభగలిగిన. తథా = అట్లే, జనమనః ప్రియమధ్య దేశాం, జన = జనుల యొక్క, మనః = మనస్సునకు, ప్రియ = ఇష్టమైన. మధ్యదేశాం = నితంబప్రదేశము గలిగిన, పక్షాన్తరమున-జనమనఃప్రియమధ్యదేశాం, జన = జనులయొక్క మనః = మనస్సునకు, ప్రియ = హర్షమును గొల్పు, మధ్యదేశాం = విన్ధ్య హిమాచలముల మధ్యనున్న భూభాగము గల్గిన, (విన్ధ్య హిమాచలములకు మధ్యనున్నదియు, కనఖలక్షేత్రమునకు దూర్పున నున్నదియు, ప్రయాగకు బడమట నున్నదియు నగు ప్రదేశము మధ్యదేశ మనబడును.) ఏతాం = ఈ దమయన్తిని, ధరామివ = భూమిని వలె, బిభ్రత్ = ఒడియందుంచుకొనిన, యస్యాః = ఏ దమయన్తి యొక్కయు, ధరాయాశ్చ = భూమి యొక్కయు, ఆననచన్ద్రభాసా = ఆననచన్ద్ర = చన్ద్రుని వంటి ముఖము యొక్కయు, ముఖమనెడి చన్ద్రుని యొక్కయు, భాసా = కాన్తిచే, ఉల్లాసితః = హర్షమును బొందింపబడిన (వృద్ధిని బొందింప బడిన) పయసాం = ఉదకముల యొక్క, రాశిరివ = రాశియైన సముద్రునివలె, విభాసి = ప్రకాశించి చున్నావు. సముద్రుడు చన్ద్రికాన్తితో వర్ధిల్లుననుట ప్రసిద్ధము గదా!

**సమాసములు :**

సరిచ్ఛవిహారిహారామ్ : సరిత ఇవ చ్ఛవిః = సరిచ్ఛవిః, సరిచ్ఛవ్యా హారీ = సరిచ్ఛవిహారీ, సరిచ్ఛవిహారీ హారః యస్యా స్సా = సరిచ్ఛ విహారి హారా, తాం = సరిచ్ఛవిహారి హారాం లేదా, సరిత ఏవ చ్ఛవిహా

రిణః = సరిచ్ఛవిహారిణః, సరిచ్ఛవిహారిణః హారాః యస్యాస్సా = సరిచ్ఛవిహారిహారా, తామ్ = సరిచ్ఛవిహారిహారామ్.

అన్తర్వేదిశ్రియమ్ : వేద్యామన్తః = అన్తర్వేది, అన్తర్వేదివత్ శ్రీః యస్యాస్సా = అన్తర్వేది శ్రీః, తాం = అన్తర్వేదిశ్రియం. లేదా, అంతః వేదే శ్రీ రివ శ్రీః యస్యా స్సా = అన్తర్వేది శ్రీః, తాం = అన్తర్వేది శ్రియం.

జనమనః ప్రియమధ్యదేశాం : జనానాం మనాంసి = జనమనాంసి, జనమనసాం ప్రియః = జనమనః ప్రియః, మధ్యశ్చాసౌ దేశశ్చ = మధ్యదేశః, జనమనః ప్రియః మధ్యదేశః యస్యా స్సా = జనమనః ప్రియమధ్యదేశా. తాం = జనమనః ప్రియమధ్య దేశామ్.

ఆనన చన్ద్రిభాసా : ఆననం చన్ద్రి ఇవ = ఆనన చన్ద్రిః, యద్వా, ఆననమేవ చన్ద్రిః = ఆనన చన్ద్రిః, ఆనన చన్ద్రిస్య భాః = ఆనన చన్ద్రిభాః, తయా = ఆననచన్ద్రిభాసా.

భావము :

ఓ రాజా! నీవు నదివంటి తెల్లనికాంతిచే మనోహరమగు హారముగలదియు లేదా నదులనెడి మనోజ్ఞములగు ముత్తెపు సరములు గలదియు, వేదిమధ్యవలె మిక్కిలి కృశించిన శోభ గలదియు లేదా శరీర మధ్యమందు వేదియనెడి పురుషుని యొక్క సౌందర్యము వంటి సౌందర్యము గలదియు, లేదా అన్తర్వేదియను పేరుగల గంగాయమునలసంగమస్థానముతోటి శోభ గలదియు, జనుల మనస్సులకు హర్షము చేకూర్చు వింధ్య హిమాచలమధ్యభూమిగలదియు నగు దమయన్తిని, భూమినివలె నొడియం దుంచుకొనుచు దమయన్తి యొక్క చంద్రుని వంటి ముఖమునకు సంబంధించిన కాంతిచేతను, భూమికి సంబంధించినట్టి చన్ద్రిడనెడి ముఖముయొక్క కాన్తిచేతను సంతోషమును (పొంగును) పొందింప బడినవాడవై సముద్రమువలె శోభించుచున్నావు. చన్ద్రినికాంతిచే సముద్రము పొంగుట ప్రసిద్ధము గదా! ఇచ్చట దమయన్తివరమగునట్టి భూమిపరమగునట్టి యర్థములతో తగురీతిగా నన్వయింప బడినది.

శ్లో. దత్తే జయం జనితపత్ర నివేశనేయం
సాక్షీకృతేన్దు వదనా మదనాయ తన్వీ
మధ్యస్థ దుర్బల తమత్వ ఫలం కిమేతత్
భుక్తి ర్యదత్ర తవ భర్త్సిత మత్స్యకేతోః ॥ 130

ప. వి దత్తే - జయం - జనితపత్రనివేశనా - ఇయం - సాక్షీకృతేన్దువదనా - మదనాయ - తన్వీ - మధ్యస్థ దుర్బలతమత్వ ఫలం - కిం - ఏతత్ - భుక్తిః - యత్ - అత్ర - తవ - భర్త్సితమత్స్యకేతోః.

అర్థము ; హే మహారాజ! = ఓమహారాజా!, జనితపత్రనివేశనా, జనిత = (చెలికత్తెలచే) వ్రాయబడిన, పత్ర = కస్తూరి మున్నగువానిచే కల్పింపబడిన మకరపత్రపు తీగెలవంటి తిలకములయొక్కయు, జయసూచకములగు పత్రములయొక్కయు, నివేశనా = రచనగలదియు, తథా = అట్లే, సాక్షీకృతేన్దువదనా సాక్షీకృత = కన్నులతో గూడినదిగా జేయబడిన, ఇందు = చంద్రుడనెడి, వదనా = ముఖముగలదియు, చన్ద్రుని నేత్రములు గలవానినిగా జేయనిచో ముఖమున నేత్రములయునికి తగదుగదా! పశ్చాన్తరమున, సాక్షీకృత = సాక్షాత్తుగా ద్రష్టలుగా ననగా జూచెడివారుగా జేయబడిన, ఇందువదనా = చంద్రముఖులగు చెలికత్తెలను గలదియు (మన్మథుని జయవిషయమునందు దమయన్తికి చెలికత్తెలే సాక్షులై యున్నారు. దమయన్తియందు నలుడు కామముచే వశ్యుడగుట వారిచేత నే చూడబడినదని యర్థము.) లేదా-సాక్షీకృత = ద్రష్టగా జేయబడిన, ఇన్దువదనా = చంద్రునివలె సుందరమగు తన ముఖము గల్గినదియు (నలుని మన్మథుడుజయించు విషయమున దమయన్తియొక్క ముఖచంద్రుడే సాక్షి)నగు ఇయం = ఈయెదుటనున్న, తన్వీ = కృశాంగియగు, (దమయన్తి)పశ్చాన్తరమున-ఇయం = ఈ, తన్వీ = సూక్ష్మమైన విచారప్రణాలియు,మదనాయ = మన్మథునికై, జయం = విజయమును,దత్తే = ఇచ్చుచున్నది, మన్మథునిచే నిన్ను జయింపబడినవానిని గావించుచున్నదని యర్థము. పశ్చాన్తరమున - నలునికిని మన్మథునికిని వివాదమేర్పడినపుడు కామునికే విజయము నొసంగుచున్నది. అనగా దమయన్తి విష

యమున మన్మథుడు నలుని జయించెనని యర్థము. తథాఽపి = అయినను, భర్త్సిత మత్స్యకేతోః, (సౌందర్యముచే,) భర్త్సిత = బెదిరింపబడిన మత్స్యకేతోః = మన్మథుని గలిగిన, పక్షాన్తరమున - భర్త్సిత = బల ముతో బెదిరింప బడిన, మత్స్యకేతోః = మన్మథుని గలిగిన, తవ = నీకు, అత్ర = ఈ దమయన్తి యందును, భూమి - యందును, యత్ = ఎందు వలన, భుక్తిః = సురతభోగము, పక్షాన్తరమున, బలమువలన శత్రువునుండి బట్టుకొని తాను ఉపభోగించుట, తదేతత్ = అట్టిదైన యిది, మధ్యస్థ దుర్బల తమత్వఫలం, మధ్యస్థ = నడుమనున్నవాని, దుర్బలతమత్వ = మిక్కిలి బలహీనత్వముయొక్కయు, పక్షాన్తరమున - మధ్యస్థ = విచా రించెడివారికి, దుర్బలతమత్వ = (బాధనొసంగుటయందు శక్తిలేక యుండుటచే) మనోదౌర్బల్యమునకు. ఫలంకిం? = పరిణామమేమి? దమయన్తియొక్క నడుము మిక్కిలిసన్నముగ నుండుటయే మిగుల సుందరుడవైన నీకు భోగమున నుపయోగపడును. అట్లుకానిచో నోడింప బడిన నీవు వివాదగ్రస్తమైన ఈస్థలము నెట్లనుభవింపగలరని యర్థము. పక్షాంతరమున జయపత్రమునందు సాక్షులున్నను మరియొకడు బల ముతో విజయవంతుని దిరస్కరించి యనుభవించుటలో సభ్యుల మనో దౌర్బల్యమే కారణమగుచున్నదని యర్థము.

భావము :

ఓ మహారాజా! ఆదమయన్తి నిన్ను జయించునట్లు మన్మథుని జేయుచున్నది. ఎట్లనగా నామె చెలికత్తెలు కస్తూరి మున్నగువానిచే వ్రాసిన మకరికాది పత్రము లనెడి జయసూచకములగు పత్రములను (కాగితములను) గల్గియున్నది. అందు చన్ద్రిముఖులగు చెలికత్తెలను సాక్షులుగా చేసినది. మన్మథ విజయము విషయ మున చెలికత్తెలే సాక్షులై యున్నారని యర్థము. ఏలయనగా! దమయన్తి యందు నలుడు కామపారవశ్యము నొందిన విషయమును నాచెలికత్తెలే చూచి యున్నారు. మఱియు నాదమయన్తియొక్క ముఖచంద్రుడు కూడా నీవిషయమున సాక్ష్యము వహించియున్నాడు. ఈకృశాంగియైన దమయన్తియు ఈసూక్ష్మమైన విచారణప్రణాళియు మన్మథునకు నిన్నుద్దేశించి జయము నొసంగుచున్నవి. కాని నీవు ఆమన్మథుని సౌందర్యముచే తిరస్కరించినవాడవై (బలపరాక్రమములచే

బెదిరించినవాడవై) ఆదమయన్తియందు సురతసంభోగమును గావించుట మధ్యస్థ దుర్బలతమత్వమునకు ఫలము. అనగా నడుమునందున్న కృశత్వమనెడి దౌర్బల్యమునకు ఫలము. "కృశాంగీ మైథునప్రియా"యని చెప్పిన చొప్పున కృశించిన నడుముగల యాదమయన్తి యానలునకు సంభోగమునందు సుఖము నొసంగుచున్నది.

పక్షాన్తరమున బలముచే శత్రువునుండి లాగికొనిన భూమి ననుభవించుటయు మధ్యస్థ దుర్బలతమత్వఫలమే. అనగా మధ్యస్థులైనవారు భూమి నక్రమముగా నాక్రమించినవారిని శిక్షింప సమర్థులు కానందువలన వారి దౌర్బల్యమున కది ఫలమగుచున్నది. అనగా భూమి నాక్రమించి యుపయోగించుకొనుట మధ్యస్థుల దౌర్బల్యముచేతనే యేర్పడుచున్నది. అనగా దమయన్తినడుము మిక్కిలి కృశించి రమ్యముగా నుండుటయే యతిసుందరుడవైన నీకు భోగమునకు సాధనమైనది. అట్లుకానిచో నోడిపోయిన నీవు వివాదగ్రస్తభూమివంటి యాదమయన్తి నెట్లు భోగింపగలవు. మఱియు జయపత్రమునందు సాక్షులున్నను విజయము నొందిన వానిని దిరస్కరించి భూమిని లాగికొని యనుభవించుటలో మధ్యస్థులగు సభ్యుల మనోదౌర్బల్యమే కారణము,

శ్లో. చేతోభవస్య భవతీ కుచపత్రరాజ
ధానీయ కేతు మకరానను రాజధానీ
అస్యాం మహోదయమహస్పృశి మీనకేతోః
కే తోరణం తరుణి న బ్రువతే భ్రువౌ తే॥ 131

ప. వి. చేతోభవస్య - భవతీ - కుచపత్రరాజధానీయకేతుమకరా - నను - రాజధానీ - అస్యాం - మహోదయ మహస్పృశి - మీనకేతోః - కే - తోరణం - తరుణి! - న - బ్రువతే - భ్రువౌ - తే.

అర్థము! నను = ఓదమయన్తీ! కుచపత్ర రాజధానీయ కేతుమకరా, కుచ = స్తనముల యందు, పత్ర = తిలకములను వ్రాయుటయే, రాజధానీయ = రాజునకు నివాసమైన నగరమునకు సంబంధించిన, కేతుః = ధ్వజమైన, మకరః = మకరము గల్గిన, భవతీ = నీవు, చేతోభవస్య = మన్మథునకు, రాజధానీ = రాజునకు ప్రధాననగరివి. (రాజధానీనగరమందే రాజులు

తమకు తమకు సంబంధించిన యసాధారణ చిహ్నములతో గూడిన ధ్వజములను స్థాపింపవలయును గాన మన్మథుడను రాజుయొక్క ముఖ్యచిహ్నమగు మకరము అతని రాజధానులగు నీ స్తనములయందు చిత్రింపబడినదై ప్రకాశించుచున్నదని యర్థము)

తరుణి! = ఓయువతీ!. కే జనాః = ఏ జనులు, మీనకేతోః = మన్మథుని యొక్క, మహోదయ మహస్పృశి, మహోదయ = రాజ్యప్రాప్తి యనెడి, మహ = ఉత్సవమును, స్పృశి = తాకునట్టి, అస్యాం = రాజధానివైన నీయందు, తే = నీయొక్క, భ్రువౌ = కనుబొమ్మలను రెండిని, తోరణం = నగరమునకు వెలుపలి ద్వారమునకు సగవు నెలవంకవలె వంపుగా నమర్చెడి కొయ్యగా, న బ్రువతే = చెప్పరు. కాని అందఱును చెప్పెదరు.

సమాసములు :

చేతోభవస్య : చేతసః భవతీతి = చేతోభవః, తస్య = చేతోభవస్య.

కుచపత్రరాజధానీయ కేతుమకరా: కుచయోః పత్రం = కుచపత్రం, కుచపత్రమేవ రాజధానీ యః కేతుః = కుచపత్రరాజధానీయకేతుః, కుచపత్రరాజధానీయ కేతుః మకరః యస్యాః స్సా = కుచపత్రరాజధానీయ కేతుమకరా.

రాజధానీ : రాజానః ధీయన్తే అస్మిన్నితి = రాజధానీ.

మహోదయమహస్పృశి : మహాం శ్చాసౌ ఉదయశ్చ = మహోదయః, మహోదయ ఏవ మహః = మహోదయమహః, మహోదయ మహం స్పృశతీతి = మహోదయమహస్పృక్, తస్యాం = మహోదయ మహస్పృశి.

మీనకేతోః : మీనః కేతౌ యస్య సః = మీనకేతుః, తస్య = మీనకేతోః.

భావము :

ఓదమయన్తీ! నీచనుకొయిపైన మకరికాపత్రరచనయే రాజధానిమగు నగరమునందుంచదగిన ధ్వజస్థానమందలి మకరముగా గల్గిన నీవు మన్మథునకు రాజధానియైన నగరివి. ఓ తరుణీ! మన్మథునకు రాజ్యప్రాప్తి యనెడి యౌన్నత్యమునకు సంబంధించిన యుత్సవమును దాకెడి యనగా నాయుత్సవమునకు సంబం

ధించిన రాజధానివైన నీయొక్క కనుబొమలను నగరపు వెలుపలి ద్వారమునం దుంచెడి యర్ధచంద్రాకారముగ వంపుగల కొయ్యగా నెవ్వరు చెప్పరు? అందరును చెప్పగలరని యాశయము.

శ్లో. అస్యా భవన్త మనిశం భవత స్తథైనాం
కామశ్శ్రమం న కథ మృచ్ఛతు నామ గచ్ఛన్,
ఛాయైవ వా మథ గతాఽఽగత మాచరిష్ణో
స్తస్యాధ్వజశ్రమహరా మకరధ్వజస్య॥ 132

ప, వి. అస్యాః - భవన్తం - అనిశం - భవతః - తథా - ఏనాం - కామః - శ్రమం - న - కథం - ఋచ్ఛతు - నామ - గచ్ఛన్ - ఛాయా - ఏవ వామ్ - అథ - గతాఽఽగతమ్ - ఆచరిష్ణోః - తస్య - అధ్వజశ్రమ హరా - మకరధ్వజస్య.

అర్థము; హే మహారాజ! = ఓ మహారాజా, కామః = మన్మథుడు, అస్యాః = ఈ దమయన్తి యొక్క, (సకాశాత్ = సమీపమునుండి) భవన్తం = నిన్ను, తథా = అట్లే, భవతః = నీయొక్క, (సకాశాత్ = సమీపము నుండి) ఏనాం = ఈ దమయన్తిని, అనిశం = ఎల్లప్పుడు, గచ్ఛన్ = గమనాగమనములు గావించుచు, కథం = ఎట్లు, శ్రమం = అయాసమును, న ఋచ్ఛతునామ = పొందదు? తప్పక పొందు ననియే యర్థము. అథ = లేదా, గతాఽఽగతం = గమనా గమనములను, ఆచరిష్ణోః = చేయుచున్న, తస్య = ఆ, మకరధ్వజస్య = మన్మథునకు, వాం = మీయిరువురియొక్క, ఛాయైవ = నీడయే, అధ్వజశ్రమహరా, అధ్వజ = మార్గమందు గలిగిన, శ్రమ = పరిశ్రమను, హరా = హరించునదిగా, భవతి = ఉండును. నీడ నిండుగా నున్న మార్గమునందు తాకపోకలు గావించెడి బాటసారులకు మార్గాయాసముండ దని యర్థము. దమయన్తి యొక్క కామము నలునియందును నలుని కామము దమయన్తి యందున్నది గాని మరియొకచోట లేదని భావము.

సమాసములు :

గతాఽఽగతం : గతేన యుక్తం ఆగతం = గతాఽఽగతం.

అధ్వజశ్రమహరా : అధ్వని జాయత ఇతి = అధ్వజః, అధ్వజ శ్చాసౌ

శ్రమశ్చ = అధ్వజశ్రమః, అధ్వజశ్రమం హరతీతి = అధ్వజశ్రమహరా. మకరధ్వజస్య : మకరః ధ్వజః యస్య సః = మకరధ్వజః, తస్య = మకరధ్వజస్య.

**భావము :**

ఓ నలమహారాజా! మన్మథుడు (కామము) దమయన్తియొద్దనుండి నీ యొద్దకు ను నీయొద్దనుండి దమయన్తి యొద్దకును రాకపోకలు గావించుటవలన నేల బడలికనుపొందడు? తప్పక పొందుననియే యర్థము. ఆవిధముగా మీ యిరువురి మధ్య రాకపోకలు గావించెడి యామన్మథునకు మీయిరువురి నీడ యాబడలికను హరింపగలదిగా నున్నది. అనగా దమయన్తికి కామము నీపైనను నీకు కామము దమయన్తిపైనను నున్నదేగాని మరియొండు చోట లేదని భావము.

శ్లో. స్వేదప్లవప్రణయినీ తవ రోమరాజీ
రత్యై యదాచరతి జాగరితవ్రతాని
అభాసి తేన నరనాథ మధూత్థసాన్ద్ర
మగ్నాసమేషు శరకేశరదన్తురాఙ్గః॥ 133

ప. వి. స్వేదప్లవప్రణయినీ - తవ - రోమరాజః - రత్యై - యత్ - ఆచరతి - జాగరితవ్రతాని - అభాసి - తేన - నరనాథ - మధూత్థసాన్ద్రమగ్నాసమేషుశరకేశరదన్తురాఙ్గః.

అర్థము: నరనాథ! = ఓనలమహారాజా!, స్వేదప్లవప్రణయినీ, స్వేద = చెమటయందు, ప్లవ = స్నానము గావించుటలో, ప్రణయినీ = ఆసక్తిగలిగిన, తవ = నీయొక్క, రోమరాజిః = రోమములసమూహము, రత్యై = సురతమునకై, జాగరితవ్రతాని, జాగరిత = జాగరణములనెడి (మైకినిక్క పొడుచుకొనుట యనెడి) వ్రతాని = వ్రతములను, యత్ = ఎందువలన, ఆచరతి = ఆచరించుచున్నదో, (పుష్పవతియగు స్త్రీ యెట్లు శుద్ధస్నానము గావించినదై భర్తను సంతోషపరచుటకు జాగరితములనెట్లు చేయునో అట్లని యర్థము) తేన = ఆ వ్రతాచరణముచే, మధూత్థసాన్ద్రమగ్నసమేషు శరకేశరదన్తురాఙ్గః, మధు = తేనెయొక్క, అనగా బాణములనెడి పుష్పముల సారముయొక్క, ఉత్థ = ఉద్గమముచే, సాన్ద్ర = గాఢము

లైవ, మగ్న = నీశరీరము నందు లోపల ప్రవేశించిన, అసమేషు = మన్మ థునియొక్క, శర = కుసుమరూపములగు బాణములయొక్క, కేశర = కేసరములచే, దన్తుర = వ్యాప్తమైన, లేదా మిట్టపల్లములుగల, అఙ్గః = దేహముగల్గిన వాడవువలె, ఆభాసి = ప్రకాశించుచున్నావు.

**సమాసములు :**

స్వేదప్లవప్రణయినీ : స్వేదే ప్లవః = స్వేదప్లవః, ప్రణయః అస్యాః అస్తీతి = ప్రణయినీ, స్వేదప్లవే ప్రణయినీ = స్వేదప్లవ ప్రణయినీ.

రోమరాజిః : రోమ్ణాం రాజిః = రోమరాజిః.

జాగరితవ్రతాని : జాగరితాన్యేవ వ్రతాని = జాగరితవ్రతాని, తాని = జాగరితవ్రతాని.

నరనాథ : నరాణాం నాథః = నరనాథః, తస్య సంబుద్ధిః = హేనరనాథ.

మధూత్థసాన్ద్రమగ్నాసమేషుశరకేశరదన్తురాఙ్గః : మధునః ఉత్థః = మధూత్థః, మధూత్థేన సాన్ద్రాః = మధూత్థసాన్ద్రాః. మధూత్థ సాన్ద్రాశ్చ తే మగ్నాశ్చ = మధూత్థ సాన్ద్రమగ్నాః, అసమాః ఇషవః యస్య సః = అసమేషుః, అసమేషోః శరాః = అసమేషుశరాః, మధూత్థ సాన్ద్రమగ్నాశ్చ తే అసమేషుశరాశ్చ = మధూత్థ సాన్ద్రమగ్నాసమేషుశరాః, మధూత్థసాన్ద్ర మగ్నాసమేషు శరాణాం కేశరాః = మధూత్థసాన్ద్ర మగ్నా సమేషు శరకేశరాః, మధూత్థసాన్ద్ర మగ్నాసమేషు శరకేశరైః దన్తురాణి అఙ్గాని యస్య సః = మధూత్థసాన్ద్ర మగ్నాసమేషు శరకేశర దన్తురాఙ్గః.

**భావము :**

ఓ రాజా! స్వేదజలమునందు జలకములాడ ప్రీతిగలిగిన నీరోమపఙ్క్తి, సురతమునకై జాగరణములు(నిక్కబొడుచుకొనువిధముగా జేయుట)యనెడివ్రతము లను జేయుచున్నది. పుష్పవతియగు స్త్రీ యేవిధముగా శుద్ధస్నానముగావించినదై భర్తను సంతోషపెట్టుటకై జాగరితములను వ్రతములను జేయునో ఆ విధముగా వ్రతాచరణముచే బాణములనెడి పుష్పసారమునకు సంబంధించిన, బైబైకి నిక్కినవై గాఢములును నీదేహమున లోనికి జొరబడినవియును పుష్పసారము దిగుటచే గట్టిగ గుచ్చుకొనినవియునగు పుష్పబాణములయొక్క కేసరములచే మిట్టపల్ల

ములను బొందిన యవయవములు గలవాడుగా ప్రకాశించుచున్నావు. దమయన్తి యొక్క సమ్పర్కమువలన సాత్త్వికభావ ముదయించుటచే రోమాంచములతో గూడిన దేహముగలవాడవై చెమర్చిన దేహముగలవాడుగా నున్నావు. అనగా ఓరాజా! నీచెమటనీట జలకములాడుటకు ప్రీతిగలిగిన నీరోమరాజి నుత్తమునకై జాగరణము అనెడివ్రతమును, పుష్పవతియగు స్త్రీ శుద్ధస్నానము గావించినదై భర్తను సంతోషపరచుటకై యెట్లు ఆచరించునో అట్లు, ఆచరించుచున్నది. ఆ వ్రతము నాచరించుటచే మన్మథుడు ప్రయోగించిన పుష్పబాణములు పైనబడుట వలన పుష్పరూపమగు నాశరములనుండి వెలుపలికి వచ్చిన తేనెచే దట్టములును లోనికి గాఢముగా జొచ్చుకొనిపోయిన యా బాణములనెడి పుష్పముల కేసరములచే నీయవయవములు మిట్టపల్లములైనవి. అట్టి అవయవములు గలవాడుగా నీవు శోభించుచున్నావు. దమయన్తీ సమ్పర్కముచే నీదేహమున పులకములు స్వేదాది సాత్త్వికభావము లుదయించినవని యాశయము.

శ్లో. ప్రాప్తా తవాఽపి నృప జీవితదేవతేయం
ఘర్మామ్బుశీకరకరమ్బన మమ్బుజాక్షీ ।
తే తే యథా రతిపతేః కుసుమాని బాణాః
స్వేద స్తథైవ కిము తస్య శరక్షతాస్రమ్ ॥ 134

ప. వి. ప్రాప్తా - తవ - అపి - నృపజీవితదేవతా - ఇయం - ఘర్మామ్బుశీకర కరమ్బనమ్-అమ్బుజాక్షీ - తే-తే - యథా - రతిపతేః - కుసుమాని- బాణాః - స్వేదః - తథా-ఏవ - కిమ్ - ఉ - తస్య -శరక్షతాస్రమ్.

అర్థము : హే నృప! = ఓ నలమహారాజా! తవ = నీయొక్క, జీవిత దేవతా, జీవిత = జీవనమునకు, దేవతా = అధిదేవతయగు, అమ్బుజాక్షీ = తమ్మికంటియైన, ఇయ మపి = ఈదమయన్తియు, ఘర్మామ్బుశీకరకరమ్బ నం, ఘర్మామ్బు = వేడినీటియొక్క అనగా చెమటయొక్క, శీకర = తుంపురులచే, కరమ్బనం = కలయికను, ప్రాప్తా = పొందినది. అనగా సాత్త్వికభావ ముదయించుటవలన స్వేదముచే దడిసిన నొడలు గలిగినదాయెనని యర్థము, రతిపతేః = మన్మథునియొక్క, తే తే =

అయాప్రసిద్ధములగు, బాణాః యథా = శోషణములనియు సమ్మోహనము లనియు నేబాణములుగ నవో వానివలె, కుసుమాని = పద్మములుమున్నగు పుష్పములు(అ)భవన్ = అయినవి) తథైవ = అవిధముగనే, స్వేదః = చెమట నీరు, తస్య = ఆ కామునియొక్క, శరక్షతాస్రం కిం?, శర = బాణములయొక్క, క్షత = గాయములనుండి వెల్వడిన, అస్రం కిము = నెత్తురా యేమి! అది యుక్తమే. సుకుమారములగు పుష్పములు మన్మథుని వాడి బాణములుగా గలిగినపుడు, రక్తవర్ణముకాని స్వేదజలముగూడా ఆమన్మథుని బాణములవలన దెబ్బలనుండి వెల్వడు నెత్తురుగాదగినదే. ఏలయనగా దైవప్రభావ మంతటను సమానమేగదా.

**సమాసములు :**

జీవిత దేవతా : జీవితస్య దేవతా = జీవిత దేవతా.
ఘర్మాంబుశీకరకరంబనం : ఘర్మస్య అంబు = ఘర్మాంబు, ఘర్మాంబునః శీకరాః = ఘర్మాంబు శీకరాః, ఘర్మాంబు శీకరైః కరంబనం = ఘర్మాంబుశీకరకరంబనం, తత్ = ఘర్మాంబు శీకర కరంబనం.
రతిపతేః : రతేః పతిః = రతిపతిః, తస్య రతిపతేః.
శరక్షతాస్రమ్ : శరాణాం క్షతాని = శరక్షతాని. శరక్షతానాం అస్రమ్ = శరక్షతాస్రమ్.

**భావము :**

ఓ నలమహారాజా ! నీ జీవితేశ్వరి యైన తమ్మికంటి యైన యీ దమయన్తియు స్వేదోదకముల మిశ్రణమును బొందినది. అనగా సాత్త్వికభావ ముదయించుట వలన స్వేద జలమునందు తడిసినదై యున్నదని యర్థము. మన్మథునికి సంబంధించిన శోషణములు సమ్మోహనములవి చెప్పబడు బాణములుగా కమలములు మున్నగు పుష్పము లెట్లాయెనో అట్లే స్వేదజలము గూడా బాణముల వలని గాయముల నుండి స్రవించు రక్తముగ గూడా గాదగును. రెండు విధములలోను దైవప్రభావము సమానమే గదా.

శ్లో. రాగం ప్రతీత్య యువయో స్తమిమం ప్రతీచీ
భానుశ్చ కిం ద్వయ మజాయత ర క్త మేతత్।
తద్వీక్ష్య వాం కిమిహ కేలిసరిత్సరోజైః
కామేషుతోచితముఖత్వ మధీయమానమ్ ॥ 135

వ. వి. రాగం - ప్రతీత్య - యువయోః - తమ్-ఇమం - ప్రతీచీ - భానుః - చ - కిం - ద్వయం - అజాయత - ర క్తం - ఏతత్ - తత్ - వీక్ష్య - వాం - కిం - ఇహ - కేలిసరిత్సరోజైః - కామేషుతోచిత ముఖత్వమ్ - అధీయమానమ్.

అర్థము: హే రాజన్ ! = ఓ రాజా, ! ప్రతీచీ = పడమటి దిక్కు, భానుశ్చ = సూర్యుడును. ఏతత్ ద్వయం = ఈ రెండును, యువయోః = మీ యిరువురి యొక్క, తం = ముందు చెప్పబడిన స్వేదాది సాత్త్వక భావములచే సూచింప బడిన, ఇమం = ఈ కానవచ్చెడి, రాగం = అనురాగమును, ప్రతీత్య = ప్రత్యక్షముగా తెలుసుకొని, ర క్తం = ర క్తవర్ణము గలవి గాను, (అనురాగము గలవిగను) అజాయత కిం = ఏర్పడెనా యేమి ? ఒకనొకరగు స్త్రీ పురుషుల సంభోగానురాగమును జూచి మరియొక స్త్రీ పురుషులకు నట్టి యనురాగము తలచు కలుగుట యనుభవ సిద్ధము కదా. దివా సంభోగము శాస్త్ర నిషిద్ధముగాన దమయ న్తీ నలుల యత్యధిక సంభోగాభిలాషను జూచుట వలన దయతో తాన స్తమించుట ద్వారా రాత్రినిదేవలయు నను నభిప్రాయముచే సూర్యుడు ర క్తవర్ణు డాయెను అని యర్థము. (తథా = అట్లు) ఇహ = ఈ సమయము నందు, కేలి సరిత్స రోజైః, కేలి సరిత్ = నీ క్రీడానది యొక్క, సరోజైః = కమలముల చేత, తత్ = ఆ, ద్వయం = పడమటి దిక్కును సూర్యుడు నను నారెంటిని, వాం = మీ ఇద్దరిని, వీక్ష్య = చూచి, అనగా పడమట నున్న సూర్యు న స్తమింప నున్నవానిని గాను, మీ యిద్దరిని సంభోగాభిలాషగల వారిగను జూచి, కామేషుతోచితముఖత్వం, కామ = మన్మథుని యొక్క, ఇషుతా = బాణముగా నుండుటకు, ఉచిత = తగిన, ముఖత్వం = ముఖమును అనగా కొనను గలిగియుండుటను, అధీయమానం = అభ్యయనము

చేయఁబడుచున్నదిగా, వర్తతే కిం? = ఉన్నవా యేమి? కమలములు ముకుళించినచో నవు తవి కూడియైన కొనలు గలిగిన మొగ్గలు నేర్పడి మన్మథునకు పదునైన బాణములుగా నుండుటకు తగియుండునని యర్థము. అనగా దమయన్తీనలుల సంభోగకాలమందు మన్మథునకి బాణము లాయత్తపరుచబడుచుండినవని యర్థము. సాయంకాల మేర్పడగనే పడమటి దిక్కును సూర్యుడును నెఱ్ఱబారిరి. కమలములు ముకుళించినవి. ఇక రాత్రి శీఘ్రముగనే యేతెంచుచున్నది. ఇకమీరు బాధపడవలసిన యవసరము లేదని యర్థము.

**సమాసములు ;**

కేలిసరిత్సరోజైః: కేలేః సరిత్ = కేలిసరిత్, కేలిసరితః సరోజాని= కేలిసరిత్సరోజాని. తైః = కేలిసరిత్సరోజైః.

కామేషుతోచితముఖత్వం : కామస్య ఇషవః = కామేషవః, కామేషూ ణాం భావః = కామేషుతా, కామేషుతాయాః ఉచితం = కామేషు తోచితం, కామేషుతోచితం ముఖం యేషాం తాని = కామేషుతోచిత ముఖాని, కామేషుతోచితముఖానాం భావః = కామేషుతోచితముఖత్వం.

**భావము ;**

ఓ రాజా! పడమటిదిక్కును సూర్యుడును అను నీరెండును పూర్వము చెప్పబడిన స్వేదాదులచే సూచితమగు మీయిరువురి అనురాగమును ప్రత్యక్షముగా జూచి రక్తవర్ణము గలవిగను అనురాగముగలవిగను నైనవాయేమి? ఒరుల యనురాగమును జూచిన స్త్రీ పురుషులు తామును అనురక్తులగుట సహజము. కాన నిట ప్రతీచి (పడమట)యను స్త్రీకిని సూర్యుడను పురుషునకును దమయన్తీనలుల యనురాగదర్శనముచే ననురాగమేర్పడినదా యని భావింపబడినది. ఇచ్చట ననురాగ మనగా సాయంకాలపు టరుణవర్ణమని యర్థము. అందువలన పగలు సంభోగము నిషిద్ధముగాన దమయన్తీనలులయొక్క మిక్కుటమగు సంభోగాభి లాషను జూచి సూర్యుడు దయతో తానస్తమించుటచే రాత్రిని దేవలయునని యభిప్రాయము జెంది రక్తవర్ణుడాయెనా యని యర్థము. ఈ విధమగు నభిప్రాయముతో సూర్యుడస్తమించుటను గ్రహించిన నీక్రీడానదియందలి కమలములు ముకుళించుచు, వారి యిరువురి సంభోగకాలమునకు చక్కగా

మన్మథుని కుపయోగపడుటకై కూచియైన కొనలు గలిగిన మొగ్గలుగా నేర్పడి పదునైన బాణములుగా నైయున్నవా- అనిభావింపదగియున్నవి. సాయంకాల మేర్పడుటవలన పతిచియు సూర్యుడును నెట్లుబారిరి. కమలములు ముకుళించు కొనినవి. రాత్రి త్వరలో వచ్చుచున్నది. కాన మీరు బాధపడనవసరములేదని యాశయము.

శ్లో. అన్యోన్యరాగవశయో ర్యువయో ర్విలాస
స్వచ్ఛన్దతాచ్ఛి దపయాతు తదాలివర్గః ।
అత్యాజయన్ సిచయ మాజి మకారయన్
వా దన్తైర్నఖైశ్చ మదనో మదనః కథం స్యాత్ ॥

ప. వి. అన్యోన్యరాగవశయోః-యువయోః-విలాసస్వచ్ఛన్దతాచ్ఛిత్-అపయాతు-తత్-ఆలివర్గః,-అత్యాజయన్-సిచయం-ఆజిం-అకారయన్-వా-దన్తైః-నఖైః-చ-మదనః-మదనః-కథం-స్యాత్.

అర్థము : హేదమయన్తీ నలౌ = ఓదమయన్తీనలులారా!, తత్ = అందువలన, అనగా మీకిద్దరికిని నుత్కటమగు సంభోగాభిలాష యుండుటవలన, అన్యోన్యరాగవశయోః, అన్యోన్య = ఒండొరులయందు, రాగ = సురతాభిలాషకు, వశయోః = ఆధీనులైన, యువయోః = మీయిరువురి యొక్క, విలాసస్వచ్ఛన్దతాచ్ఛిత్, విలాస = సురతక్రీడయొక్క, స్వచ్ఛన్దతా = స్వేచ్ఛను, ఛిత్ = హరించెడి, ఆలివర్గః = చెలికత్తెలసంఘము, అపయాతు = తొలగిపోవునుగాత. తథాహి = అది యుక్తమే, మదనః = మన్మథుడు, సిచయం = (దమ్పతులగు మీ యిరువురి యొక్క) వస్త్రమును, అత్యాజయన్ = (మీ చేతనే యొకరి వస్త్రమును ఒకరిచే)విప్పింపక, వా = లేదా, దన్తైః = దన్తములచేతను, నఖైశ్చ = గోరుల చేతను, ఆజిం = ఒండొరులను గాయపఱచు కొనుట మున్నగు యుద్ధమును, అకారయన్ = చేయింపక, మదనః = సురత వ్యాపారము నందు మదమును (మోహమును) గల్గించు వాడుగా, కథం = ఎట్లు, స్యాత్ = అగును. ఏ విధముగను గానేరడని యర్థము.

**సమాసములు :**

అన్యోన్యరాగవశయోః : అన్యోన్యయోః రాగౌ = అన్యోన్యరాగౌ, అన్యోన్య రాగయోః వశౌ = అన్యోన్య రాగవశౌ, తయోః = అన్యోన్య రాగవశయోః.

విలాస స్వచ్ఛన్దతాఛిత్ : విలాసే స్వచ్ఛన్దతా = విలాసస్వచ్ఛన్దతా, విలాస స్వచ్ఛన్దతాం ఛినత్తీతి = విలాస స్వచ్ఛన్దతాఛిత్.

ఆలివర్గః : ఆలీనాం వర్గః = ఆలివర్గః.

అత్యాజయన్ : న త్యాజయన్ = అత్యాజయన్.

అకారయన్ : న కారయన్ = అకారయన్

మదనః : మదయతీతి = మదనః.

**భావము :**

ఓ దమయన్తీ నలులారా ! మీకిరువురికిని మిక్కుటముగా సురతాభిలాష యుండుటవలననే మీసురత క్రీడ యొక్క స్వేచ్ఛకు భంగము కలిగించెడి యీ మీ చెలికత్తెల సంఘము ఇటనుండి తొలగవలయును. మదనుడు దమ్పతుల యొక్క పలువలను వారిచేతనే విప్పింపక వారి మధ్య దంతములతోడను నఖములతోడను యుద్ధము కల్పింపకయే మదను డెట్లగును ? మదనుడనగా "మదయతీతి" నిర్వచనముచే మదమును గల్గించు వాడు అని యర్థము. కాన మదనుడట్లు మీకు మోహము గల్పించియే సార్థకనామము గలవాడగునని యాశయము.

శ్లో. ఇతి పఠతి శుకే మృషా యయుస్తా
బహు నృపకృత్య మవేత్య సాన్ధివేలం ।
కుపిత నిజసఖీ దృశాఽర్ధ దృష్టాః
కమలతయేవ తదా నికోచవత్యః ॥ 137

వ. వి ఇతి-పఠతి-శుకే - మృషా - యయుః-తాః-బహునృపకృత్యం-అవేత్య-సాన్ధివేలం - కుపితనిజసఖీదృశా - అర్ధదృష్టః - కమలతయా - ఇవ - తదా - నికోచవత్యః.

అర్థము: ఇతి = ఈ విధముగా, శుకే = చిలుక, పఠతి సతి = పలుకగా, గంధర్వ రాజపుత్రికల వీణాగానానువాదము ననుసరించి స్పష్టముగా నుచ్చరింపగా, తదా = ఆ సంధ్యాకాలమందు, కమలతయా ఇవ = తమ ముఖములు పద్మములుగా నుండుట చేతనో యనునట్లు, నికోచవత్యః = సంధ్యాకాల మాసన్నమగుటచే ముడుచుకొనుటయు సంభోగ ప్రసక్తముచే లజ్జవలసి సంకోచము గలవో యనునట్లున్న. తాః = ఆ చెలికత్తెలును, ఆ గన్ధర్వ రాజ పుత్రికలును, మృషా = అసత్యముగా, కుపిత నిజ సఖీదృశా, కుపిత = కోపించిన, నిజ తమయొక్క, సఖీ = చెలికత్తెయైన దమయన్తియొక్క. దృశా = నేత్రముతో, అర్ధదృష్టాః = కొంచెము చూడబడినవారై, కోపమనెడి నెపముచే కొద్దిగా జూడబడినవారై, సాన్ధ్యవేలం = సంధ్యాకాలమందు గలిగిన, బహునృపకృత్యం, బహు = పెక్కైన, నృప = రాజుయొక్క, కృత్యం = కార్యమును, అనగా సంధ్యోపాసనాది కార్యములను, అవేత్య = తెలిసికొని. యయుః = (అచ్చటినుండి) వెడలిరి

## సమాసములు :

బహునృపకృత్యం : నృపస్య కృత్యం = నృపకృత్యం, బహు చ తత్ నృపకృత్యం చ = బహునృపకృత్యం, తత్ = బహునృపకృత్యం.

కుపితనిజసఖీదృశా : నిజా చ సా సఖీ చ = నిజసఖీ, కుపితా చ సా నిజసఖీ చ = కుపితనిజసఖీ, కుపితనిజసఖ్యాః దృక్ = కుపితనిజసఖీదృక్, తయా = కుపితనిజసఖీదృశా.

అర్ధదృష్టాః : అర్ధం దృష్టాః = అర్ధదృష్టాః.

కమలతయా : కమలస్య భావః = కమలతా, తయా = కమలతయా.

నికోచవత్యః: నికోచః ఆసా మస్తీతి = నికోచవత్యః.

## భావము :

ఈ విధముగా చిలుక గన్ధర్వరాజపుత్రికలయొక్క వీణానాదము ననుసరించి క్రమముగా నుచ్చరించినది. అపుడు సంధ్యాకాల మేర్పడుటవలన, పద్మములగుట

జేతనో యనునట్లు, చెలికత్తెలమోములు సంకోచముల జెందినవి. ఒక పక్షము నందవి పద్మములగుటవలన సూర్యకాంతి లేనందువలన ముడుచు కొనినవి. మరియొకపక్షమున దమయన్తీ నల సంభోగప్రసక్తివలన వారి ముఖములు సిగ్గుచే సంకోచము నొందినవి. ఆతరుణమునం దాచెలికత్తెల్చు దమయన్తిని నలునియొద్ద నొక్కతెగా వదలిపోవుచుండిరి. అందువలన నామె తన సిగ్గును గప్పిపుచ్చుకొనుటకై చెలికత్తెల మున్నగు వారిపై మిథ్యాకోపము ననగా కృత్రిమకోపమును వహించి యర్థదృష్టితో వారిని అనగా నాగన్ధర్వరాజ పుత్రిక లగు చెలికత్తెలను జూచుచుండినది. అది సంధ్యాకాల మగుటవలన నలమహారాజు నకు సంధ్యోపాసనాది కార్యము లుండునని తెలిసికొని యా చెలికత్తెలు మున్నగు వా రా ప్రదేశము నుండి నిర్గమించిరి.

శ్లో. అకృత పరభృతః స్తుహి స్తుహీతి

శ్రుతవచనస్రగనూక్తి చుఞ్చు చఞ్చుమ్

పఠితనలనుతిం ప్రతీవ కీరం

తమివ నృపం ప్రతి జాతనేత్రరాగః ॥ 138

వ. వి. అకృత - పరభృతః - స్తుహి-స్తుహి- ఇతి-శ్రుతవచనస్రగనూక్తి చుఞ్చు చఞ్చుమ్ - పఠితనలనుతిం - ప్రతి - ఇవ - కీరం - తం - ఇవ నృపం - ప్రతి - జాతనేత్రరాగః

అర్థము: పరభృతః = చెలికత్తెలు తెచ్చిన కోకిల, నృపం = రాజైన, తం = ఆ నలుని, ప్రతి = ఉద్దేశించి, జాతనేత్రరాగః, జాత = ఉత్పన్నమైన, నేత్ర = కన్నులయందలి, రాగఇవ = రక్తవర్ణము (అనురాగము) కలిగి నదో యనునట్లున్నదై, శ్రుతవచనస్రగనూక్తి చుఞ్చుచఞ్చుం, శ్రుత = తనచే వినబడిన, వచనస్రక్ = వాక్యపరమ్పరయొక్క, అనూక్తి = అను వాదముతో, చుఞ్చు = ప్రసిద్ధిగలిగిన, చఞ్చుం = ముక్కుల పుటములు గలిగినదియు, తథా = అట్లే, పఠితనలనుతిం, పఠిత = ఉచ్చరించబడిన, నలనుతిం = నలునిస్తుతి గలిగిన, కీరంప్రతీవ = చిలుక నుద్దేశించియో యనునట్లు, "స్తుహిస్తుహి" = నుతింపుము నుతింపుము, ఇతి = అని,

ధ్వనిని, అకృత = చేసినది. కోకిల రాజుకై, మిక్కిలి యనురాగమును వహించినందువలన, నలుని నుతించు విషయమున విరమించిన చిలుక నుద్దేశించి "స్తుతింపుము స్తుతింపుము" అని సహజధ్వనితో బలికి ప్రోత్స హించె నని యర్థము.

సమాసములు :

శ్రుతవచనస్రగనూక్తి చుఞ్చుచఞ్చుం: వచనానాం స్రజః = వచనస్రజః, శ్రుతాశ్చ తాః వచనస్రజశ్చ = శ్రుతవచనస్రజః. శ్రుతవచనస్రజాం అనూక్తిః శ్రుతవచనస్రగనూక్తిః, శ్రుతవచనస్రగనూక్త్యా విత్తే = శ్రుత వచనస్రగనూక్తిచుఞ్చు, శ్రుతవచనస్రగనూక్తి విత్తే చఞ్చూ యస్య సః = శ్రుతవచనస్రగనూక్తిచుఞ్చుచఞ్చుః, తం = శ్రుత వచనస్రగనూక్తి చుఞ్చుచఞ్చుం.

పఠితనలనుతిం : నలస్య నుతిః = నలనుతిః, పఠితా నలనుతిః యేన సః = పఠితనలనుతిః, తం = పఠితనలనుతిమ్.

జాతనేత్రరాగః : నేత్రయోః రాగః = నేత్రరాగః, జాతః నేత్రరాగః యస్య సః = జాతనేత్రరాగః.

భావము :

చెలికత్తె తెచ్చిన కోకిల, రాజుయొక్క పరమసున్దరాకృతిని జూచి నేత్ర ములయందు తనకు సహజమగు నెఱ్ఱతనమును (అనురాగమును) వహించినదై, రాజును స్తుతించుటయందు చిలుకను ప్రేరేపింప దలచినది. దానికి పూర్వ మా చిలుక యితరులవలన దా వినిన వాక్యపరమ్పరల ననువదించుటచే ఖ్యాతినొందిన ముక్కుపుటములుగల దానియొక్క సామర్థ్యమును గ్రహించినదై, తత్పూర్వము రాజస్తుతినిబఠించి విరమించిన యాచిలుకను "స్తుహి స్తుహి" (నుతింపుము నుతింపుము)అని మరల ప్రేరేపించెనని యాశయము.

శ్లో. తుఙ్గప్రాసాదవాసా దథ భృశకృశతా మాయతీం కేళికుల్యా
మద్రాక్షీ దర్కబిమ్బప్రతికృతిమణినా భీమజా రాజమానామ్।
వక్రం వక్రం వ్రజన్తీం ఫణియువతిరితి త్రస్నుభి ర్వ్యక్తముక్తా
న్యోన్యం విద్రుత్య తీరే రథపదమిథునైః సూచితా
మార్తిరుత్యా॥ 139

వ. వి, తుఙ్గప్రాసాదవాసాత్ - అథ - భృశకృశతాం - ఆయతీం - కేలి కుల్యాం - అద్రాక్షీత్ - అర్కబిమ్బప్రతికృతి మణినా - భీమజా - రాజమానామ్ - వక్రం - వక్రం - ప్రవజన్తీం - ఫణియువతిః - ఇతి - త్రస్నుభిః - వ్యక్తముక్తాన్యోన్యం - విద్రుత్య - తీరే - రథపదమిథునైః - సూచితాం - ఆర్తిరుత్యా.

అర్థము: అథ = కోకిల పలికిన పిదప, భీమజా = దమయన్తి, తుఙ్గప్రాసాదవాసాత్, తుఙ్గ = ఎత్తైన, ప్రాసాద = మేడయందు, వాసాత్ = నివాసము వలన, భృశకృశతాం, భృశ = మిక్కిలి, కృశతాం = క్షీణత్వమును, ఆయతీం = పొందుచున్న, (విశాలమైన వస్తువుగూడా ఎత్తైన మేడనుండి చూచెడి దమయన్తి దృష్టికి మిక్కిలి సన్నమైనదిగనే కన్పించుచున్నదని యర్థము) తథా = అట్లే, అర్కబిమ్బ ప్రతికృతిమణినా, అర్కబింబ = అస్తమింపనున్నదై కొంచెది యెఱ్ఱదనము గలిగిన సూర్యబిమ్బము యొక్క, ప్రతికృతి = ప్రతిబిమ్బమనెడి యనగా చెప్పబోవు కాలువనీటి యందలి ప్రతిబింబ మనెడి, మణినా = రత్నముచే ననగా, పెద్దదైన పద్మరాగమణిచే, రాజమానాం = ప్రకాశించుచున్నదియు, వక్రం వక్రం = వంకరవంకరగా, ప్రవజన్తీం = ప్రవహించుచున్నదియు (కావుననే) ఫణియువతి రితి = ఒకానొక నాగయువతి యని, త్రస్నుభిః = భయపడు చున్న, రథపదమిథునైః, రథపద = చక్రవాకములయొక్క, మిథునైః = జంటలచే, వ్యక్తముక్తాన్యోన్యం, వ్యక్త = స్ఫుటముగా, ముక్త = విడువబడిన, అన్యోన్యం = ఒండొరులు గలుగునట్లుగా, తీరే = ఆకాలువ యొక్క యొక్కొక్కగట్టునందు, విద్రుత్య = పరుగిడి, ఆర్తిరుత్యా, ఆర్తి = పీడవలని, రుత్యా = దుఃఖధ్వనిచే, ననగా రాత్రివచ్చుటవలని విరహచింతచే నేర్పడిన దీనస్వరముతో, సూచితాం = సూచింపబడిన, కొంచెది చీకటి వచ్చుటచే స్పష్టముగా గానరాక పోయినను, చక్రవాకముల దీనారావములచే దెలియబడిన, కేలికుల్యాం = క్రీడానదిని, అద్రాక్షీత్ = చూచెను.

సమాసములు :

తుఙ్గప్రాసాదవాసాత్: తుఙ్గశ్చాసౌ ప్రాసాదశ్చ = తుఙ్గప్రాసాదః, తుఙ్గ ప్రాసాదేవాసః = తుఙ్గప్రాసాదవాసః, తస్మాత్ = తుఙ్గప్రాసాదవాసాత్,

భృశకృశతాం: భృశం కృశతా = భృశకృశతా, తాం = భృశకృశతామ్
కేలికుల్యాం ; కేలేః కుల్యా = కేలికుల్యా, తామ్ = కేలికుల్యామ్.
అర్కబిమ్బప్రతికృతిమణినా : అర్కస్య బిమ్బః = అర్కబిమ్బః, అర్కబిమ్బస్య ప్రతికృతిః = అర్కబిమ్బప్రతికృతిః, అర్కబిమ్బ ప్రతికృతిరేవమణిః = అర్కబిమ్బప్రతికృతిమణిః, తేన = అర్కబిమ్బ ప్రతికృతిమణినా.

ఫణియువతిః : ఫణినాం యువతిః = ఫణియువతిః.
వ్యక్తముక్తాన్యోన్యం ; వ్యక్తం ముక్తం అన్యోన్యం యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = వ్యక్తముక్తాన్యోన్యమ్.
రథపదమిథునైః: రథపదానాం మిథునాని = రథపదమిథునాని, తైః = రథపదమిథునైః.
ఆర్తిరుత్యా ; ఆర్తేః రుతిః = ఆర్తిరుతిః, తయా = ఆర్తిరుత్యా.

**భావము :**

కోకిల పలికిన పిదప దమయన్తి మేడపైభాగమునుండి యొకక్రీడానదిని చూచినది. ఆనది మిక్కిలి విశాలముగ నున్నను, చాల యెత్తైన మేడపైనుండి చూచుటవలన. దమయన్తి కన్నులకు చాలా సన్ననైనదిగా గానబడుచున్నది; స్థూలమైన దేదైనను దూరమునుండి చూచినచో సన్నగనే కనబడును కదా. మరియు నాక్రీడానదియందు, సూర్యబింబము ప్రతిబింబించినదై గొప్ప పద్మరాగ మణివలె శోభించుచున్నది. ఆనది వంకరవంకరగా పారుటవలన నొకానొక నాగ యువతివలె నున్నదై దానినిచూచు చక్రవాకముల జంటలు కట భయము గల్గించు చున్నది. అట్టి చక్రవాకములు రాత్రి సమీపించుటవలన నొండొంటిని వీడి ఆక్రీడా నదియొక్క యిరుగట్టులలో నొక్కొక్కగట్టున నొక్కొక్కటిగ వసించుచు రాత్రి సమీపించు కొలది ప్రబలమగుచున్న వియోగదుఃఖమునొంది పరుగిడుచు దీనస్వరమున కేకలు వేయుచున్నవి. చీకటి మసకలయందు ఆక్రీడానది చక్కగా గానరాకపోయినను, ఆచక్రవాకపు దీననాదముచే తెలియతగియున్నది. అట్టి క్రీడా నదిని దమయన్తి గాంచెనని యాశయము.

శ్లో. అథ రథచరణౌ విలోక్య రక్తా
వతివిరహాసహతాఽహతా వివాస్రైః।
అప త మకృత పద్మసుప్తికాలం
శ్వసనవికీర్ణసరోజసౌరభం సా॥ 140

ప. వి. అథ - రథచరణౌ - విలోక్య - రక్తౌ -అతివిరహా సహతాఽఽహతౌ- ఇవ - అస్రైః - అపి - తమ్ - అకృత - పద్మసుప్తికాలం - శ్వసన వికీర్ణసరోజసౌరభం - సా.

అర్థము, అథ = క్రీడానదిని చూచిన పిదప, సా = ఆదమయన్తి, రథచరణౌ = చక్రవాకముల జంటలు, అతివిరహాసహతాఽఽహతావివ, అతివిరహ = మిక్కిలివిరహమును, అసహతా = సహింపజాలక పోవుటచే, ఆహతా వివ = దెబ్బతినినవో యనునట్లున్నవియు, ననగా కామబాణములచే, గొట్ట బడినందువలన భయము జెందినవో యనునట్లున్నవియు రెండుగా వీడి పోయినవియును కావుననే, అస్రైరివ = నెత్తురులచే, రక్తౌ = ఎఱ్ఱనివన్నెను బొందినవియు, సనురాగము జెందినవిగ నున్నవానినిగా, విలోక్య = చూచి, తం = ఆసమీపించుచున్న, పద్మసుప్తికాలం, పద్మ = కమలముల యొక్క, సుప్తికాలం = నిద్రించుసమయమును అనగా ముకుళించు సమయమగు సాయంకాలమును, శ్వసనవికీర్ణసరోజసౌరభం, శ్వసన = గాలి చే, వికీర్ణ = వెదజల్లబడిన, సౌరభం = పరిమళము గలదానినిగా, అకృత = చేసినది. ఆసంధ్యాకాలమునందు పద్మములు ముకుళించుకొని పోవుటవలన, వానిపరిమళము లభింపకపోయినను, దమయన్తి తాను పద్మినీజాతికి చెందినదగుటవలన నామె నిఃశ్వాసములు పద్మసుగంధము లుగా నుండుటవలన నామెనిట్టూర్పుచే యాపద్మపరిమళమును విస్తరింప చేయుచుండినదని యర్థము.

సమాసములు :

అతివిరహాసహతాహతౌ : అత్యన్తం విరహః = అతివిరహః, సహేతే ఇతి = సహౌ, సహయోః భావః = సహతా, న సహతా = అసహతా, అతివిరహస్య అసహతా = అతివిరహాసహతా, అతివిరహాసహతయా

ఆహతౌ = అతివిరహా సహతావతౌ, తౌ = అతివిరహాసహతాహతౌ.

పద్మసుప్తికాలం : పద్మానాం సుప్తిః = పద్మసుప్తిః, పద్మసుప్తేః కాలః = పద్మసుప్తికాలః. తం = పద్మసుప్తికాలం.

శ్వసనవికీర్ణసరోజసౌరభమ్ : శ్వసనేన వికీర్ణం = శ్వసనవికీర్ణం, సరోజానాంసౌరభం = సరోజసౌరభం. శ్వసనవికీర్ణం సరోజసౌరభం యస్మిన్ సః = శ్వసన వికీర్ణసరోజ సౌరభః, తం = శ్వసన వికీర్ణసరోజ సౌరభమ్.

**భావము :**

ఆ క్రీడానదిని జూచిన పిదప దానిగట్టున రాత్రియంతయు నొండొరుల వియోగమును నోర్వజాలనివై, మన్మథ బాణముల దెబ్బలచే రెండుగా విడిపోయి నవై ఆ దెబ్బలవలని రక్తముచేతనో యనునట్లు, రక్తవర్ణములును, నొండొంటిపై ననురక్తములును నై యున్న చక్రవాకముల జంటను గాంచి దమయన్తియావత్తు లపై దయతో తాను విషణ్ణురాలై దీర్ఘములగు నిఃశ్వాసములను విడిచినది. అది సాయంకాలమగుట వలన పద్మములు ముకుళించుటచే వాని పరిమళములు ఆగి పోయినను పద్మినీజాతికి చెందిన దమయన్తి విడిచిన నిట్టూర్పులనుండి పద్మగంధ ములు చుట్టును వ్యాపింప దొడగినవి.

శ్లో. అఖిలపతి పతిం ప్రతి స్మ భైమీ
సదయ విలోకయ కోకయో రవస్థామ్ ।
మమ హృదయ మిమౌ చ భిన్దతీ హా
క ఇవ విలోక్య నరో న రోది తీమామ్ ॥ 141

వ. వి. అఖిలపతి - పతిం - ప్రతి - స్మ - భైమీ - సదయ - విలోకయ - కోకయోః - అవస్థామ్ - మమ - హృదయం - ఇమౌ - చ - భిన్దతీ- హా - కః - ఇవ - విలోక్య - నరః - న - రోదితి - ఇమామ్.

అర్థము: భైమీ = దమయన్తి - పతింప్రతి = భర్తయగు నలు నుద్దేశించి, అఖిల పతి స్మ = పలుకుచుండెను. ఏమనగా, హే సదయ = ఓదయగలవాడా!, కోకయోః = చక్రవాకముల యొక్క, అవస్థాం = కష్టదశను, విలోకయ = చూడుము, మమ = నాయొక్క, హృదయం = వక్షఃస్థల

మును, ఇమౌ = ఈ చక్రవాకములు, భిన్దన్తి = వగులగొట్టుచున్నవియు (వియుక్తము గావించునవియు) నగు ననగా వీనిదుఃఖమును చూచుటవలన నాహృదయము పగులుచున్నట్లున్నది. మఱియు నాకును వియోగమును గల్పించుచున్నట్లున్నదని యర్థము. ఇమాం = ఇట్టి వియోగదశను, విలోక్య = చూచి, హా = కష్టము. క ఇవ నరః = ఏమనుష్యుడు, నరోదితి = దుఃఖించడు. తప్పక దుఃఖించునని యర్థము. నీవు దయాలువుగాన నీకును దుఃఖము గలుగునని నేను తలంతును.

**సమాసములు :**

హే సదయ: దయయా సహ వర్తత ఇతి = సదయః, తస్య సంబుద్ధిః = హే సదయ!.

**భావము :**

దమయన్తి భర్తయగు నలు నుద్దేశించి యిట్లు పలుకుచున్నది. ఓ దయాలూ! చక్రవాకములకు వియోగము వలన గలిగిన యీ దుర్దశను గాంచుము. నావక్షఃస్థలమును పగులగొట్టుచున్నదియును (వియుక్తము గావించునదియును) నగు వీని దుర్దశను గాంచి అయ్యో! ఏ మనుష్యుడు దుఃఖింప కుండును? అనగా మనుష్యు లందరును దుఃఖింతురు. నీవు దయాలువు గాన నీవును దుఃఖింతు వని నేను తలంతును.

శ్లో. కుముద ముదేష్యతీ మసోఢా రవి
రవిలమ్బితు కామతా మతానీత్।
ప్రతితరు విరువన్తి కిం శకున్తాః
స్వహృది నివేశిత కోకకాకు కున్తాః ॥ 132

ప. వి. కుముదం - ఉదేష్యతీమ్- అసోఢా - రవిః - అవిలమ్బితుకామతాం - అతానీత్ - ప్రతితరు - విరువన్తి - కిం - శకున్తాః స్వహృది - నివేశిత కోకకామకున్తాః.

అర్థము: రవిః = సూర్యుడు, ఉదేష్యతీం - ఉదయింపనున్న - కుముదముదం, కుముద = కలువల యొక్క, ముదం = వికాసరూపమైన సంతోషమును,

అసోఢా = సహింపని వాడగుచు, అవిలమ్బితు కామతాం, అవిలమ్బితు = శీఘ్రముగా నస్తమించుటకు, కామతాం = కోరికకలిగి యుండుటను, అతానీత్ = కావించు కొనెను. లోకమునం దొరుల యభ్యుదయమును జూచి యోర్వజాలనివారు ఆస్థానమునుండి శీఘ్రముగా వెడలగోరెదరు గదా! తథా = అట్లే, ప్రతితరు = ప్రతివృక్షము నందును, శకున్తాః = పక్షులు, స్వహృది = తమ తమ గుండెల యందు, నివేశితకోక కాకు కున్తాః, నివేశిత = ప్రవేశ పెట్టబడిన, కోక = చక్రవాకముల యొక్క, కాకు = వియోగము వలన గలిగిన దీనాలాపము లనెడి, కున్తాః = బల్లెములు గలవై, విరువన్తి కిం? = శబ్దించు చున్నవా యేమి ?

**సమాసములు :**

కుముదముదం : కుముదానాం ముత్ = కుముదముత్, తాం = కుముదముదం.

అసోఢా : సహత ఇతి = సోఢా, న సోఢా = అసోఢా.

అవిలమ్బితుకామతాం : అవిలమ్బితుం కామః యస్య సః = అవిలమ్బితుకామః, అవిలమ్బితు కామస్య భావః = అవిలమ్బితుకామతా, తాం = అవిలమ్బితుకామతాం.

ప్రతితరు : తరుం తరుం ప్రతి = ప్రతితరు.

స్వహృది : స్వస్య హృత్ = స్వహృత్, తస్మిన్ = స్వహృది.

నివేశితకోకకాకుకున్తాః : కోకానాం కాకవః = కోకకాకవః, కోకకాకవ ఏవ కున్తాః = కోకకాకుకున్తాః, నివేశితాః కోకకాకుకున్తాః యేషాం తే = నివేశితకోకకాకు కున్తాః.

**భావము :**

సాయంకాలము కాగనే కలువలు వికాసమనెడి యానందమును అనుభవింప బోవుచున్నవి. సూర్యుడు వాని యానందమును సహింప జాలక పోయెనో యను నట్లు శీఘ్రముగ నస్తమింపగోరికను ప్రదర్శించెను. లోకమునం దొరుల యానందమును సహింపలేనివాడు శీఘ్రముగా నాస్థలమును వదలి వెడలిపోవ తొందర పడుచుండుట ప్రసిద్ధమే కదా! అట్లే చెట్టు చెట్టున నివసించు పక్షులు

చక్రవాకముల వికారధ్వనులనెడి బల్లెములచే గుండెల యందు బొడువబడినవో యనునట్లు శబ్దించుచున్నవా యేమి ?

శ్లో. అపి విరహ మనిష్ట మాచరన్తౌ
వధిగమ పూర్వక పూర్వ సర్వచేష్టౌ।
ఇద మహహ ! నిదర్శనం విహఙ్గౌ
విధివశచేతన చేష్టితానుమానే ॥ 143

ప. వి. అపి - విరహామ్- అనిష్టమ్ - ఆచరన్తౌ - అధిగమపూర్వక పూర్వ సర్వచేష్టౌ - ఇదమ్- అహహ ! నిదర్శనం - విహఙ్గౌ - విధివశచేతన చేష్టితానుమానే.

అర్థము: (హే నాథ ! = ఓ నాథుడా !) అధిగమపూర్వక పూర్వసర్వచేష్టౌ, అధిగమ = వియోగ దుఃఖము యొక్క జ్ఞానము, పూర్వక = ఆదియందు గల్గిన, పూర్వ = ముండటి, సర్వచేష్టౌ = సమస్తదుఃఖము గలిగిన, అనిష్టం = ఇష్టముకాని, విరహం = వియోగమును, ఆచరన్తౌ = ఆచరించుచున్న, బ్రహ్మకల్పిత నియమమునను సరించి చిరకాల మాచరించు చున్నట్టి, యని యర్థము. విహఙ్గౌ = చక్రవాక పక్షులు, విధివశచే తన చేష్టితానుమానే, విధివశ = దైవాధీనమైన, చేతన = జన్తువులయొక్క, చేష్టిత = ఆచరణను గూర్చిన, అనగా ప్రాణులుచేయు పనులు దైవాధీనము లనెడి, అనుమానే = కార్యము వలన కారణ మూహింపబడుట యను విషయమునందు, ఇదమ్ = ఇదియే, నిదర్శనం = దృష్టాన్తము, అహహ ! = కష్టము. లేదా ఆశ్చర్యము. ఇది యుక్తమే. లోకమునందు ప్రాణులన్నియు దైవాధీనములుగనే హితమైనను లేదా హితము గాకపోయినను సమస్తకార్యవర్గమును కోరియో కోరకయో చేయుటకు ప్రేరేపించబడుచున్నవి. అందువలన విరహాలు తమ కహితమని తెలిసియు చక్రవాకముల జంట తాముగనే దాని నాచరించుచున్నవి గాన నవియే ఈ విషయమునకు దృష్టాన్తమని యర్థము.

**సమాసములు :**

అనిష్టం : న ఇష్టః = అనిష్టః, తం = అనిష్టం.

అధిగమపూర్వకపూర్వసర్వ చేష్టౌ : అధిగమః పూర్వం యాసాం తాః = అధిగమ పూర్వకాః, సర్వాశ్చ తాః చేష్టాశ్చ = సర్వచేష్టాః, పూర్వాశ్చ తాః సర్వచేష్టాః = పూర్వసర్వచేష్టాః, అధిగమపూర్వకాః పూర్వసర్వచేష్టాః యయోఃతౌ = అధిగమపూర్వక పూర్వసర్వచేష్టౌ.

విధివశచేతనచేష్టితానుమానే : చేతనానాం చేష్టితాని = చేతనచేష్టితాని, విధేః వశాని = విధివశాని, విధివశాని చ తాని చేతనచేష్టితాని = విధివశ చేతనచేష్టితాని. విధివశచేతన చేష్టితానాం అనుమానం = విధివశచేతన చేష్టితానుమానం, తస్మిన్ = విధివశచేతనచేష్టితానుమానే.

**భావము :**

వియోగమువలని కష్టములను తొలుత తెలుసుకొనియు తాము విరహము నకు సంబంధించిన సకల చేష్టలను నాచరించుచు, తమకు ప్రియముకాని విరహమును విధియొక్క నియమముననుసరించిచిరకాలము పాలించుచున్నవి ఈ చక్రవాకములు. ప్రాణుల కార్యములన్నియు దైవాధీనములు, వారి కిష్టమైనను ఇష్టము కాకపోయి నను పూర్వజన్మమందలి కర్మములలననే వారికి విషయములయందలి ప్రయత్నము కలుగుచున్నది. వీరికిట్లు కలుగుచున్న ప్రవృత్తియనెడి కార్యములచే దానికి కారణ. ములైన పూర్వజన్మకర్మలు ఊహింపబడును. కాన నీ సిద్ధాన్తవిషయమునందు నీ చక్రవాకముల జంటయే నిదర్శనము. విరహము తమ కనిష్టమని తెలిసియు నవి యా విరహమును తాముగనే యాచరించు కొనుచున్నవి. అది యనిష్టమని తెలిసి నవుడవి దానిని పరిహరించుకొనవచ్చునుగదా! కాని యవి యావిధముగా జేయలేకపోవుటకు కారణము వాని పూర్వజన్మమందలి కర్మయే యగుచున్నది ఆకర్మకు వశమై యవి యావిరహబాధ ననుభవింపవలసినవే యగుచున్నవి.

శ్లో. అఙ్క్షిస్థారుణిమేష్టకావినరజైః శోణే కృపాణః స్ఫుటం
కాలోఽయం విధినా రథాఙ్గమిథునం విచ్ఛేత్తు మన్విచ్ఛతా ।
రశ్మిగ్రాహి గరుత్మదగ్రజ సమారబ్ధావిరామ భ్రమౌ
దణ్డభ్రాజిని భానుశాణవలయే సంసజ్య కిం తిజ్యతే. ॥ 144

ప. వి. అఙ్ఘ్రిస్థారుణిమేష్టకావిసరణైః - శోణే - కృపాణః - స్ఫుటం - కాలః- అయం - విధినా-రథాఙ్గమిథునం - విచ్ఛేత్తుం - అన్విచ్ఛతా - రశ్మిగ్రాహిగరుత్మదగ్రజసమారబ్ధావిరామభ్రమౌ - దణ్డభ్రాజిని - భానుశాణవలయే - సంసజ్య - కిం - తిజ్యతే.

అర్థము: (హే ప్రియతమ! = ఓ ప్రియతమా!) రథాఙ్గమిథునం = చక్రవాకముల జంటను, విచ్ఛేత్తుం = విడదీయుటకును, విశేషముగా చీల్చుటకును, అన్విచ్ఛతా = కోరుచున్న, విధినా = బ్రహ్మచే, అయం = ఈ, కాలః = సాయంకాలస్వరూపము గలదియు నల్లనివన్నె గలదియునగు, కృపాణః = కత్తి, అఙ్ఘ్రిస్థారుణిమేష్టకావిసరణైః, అఙ్ఘ్రిస్థ = పాదములయందున్న, కిరణములయందున్న, అరుణిమ = ఎఱ్ఱదనము అనెడి, ఇష్టకా = ఇటుకల చూర్ణముయొక్క, విసరణైః = విసరడముచే, శోణే = ఎఱ్ఱనైన, రశ్మిగ్రాహి గరుత్మదగ్రజ సమారబ్ధావిరామ భ్రమౌ, రశ్మి = గుఱ్ఱపుపగ్గములను, గ్రాహి = పట్టునట్టి, గరుత్మదగ్రజ = గరుడుని యన్నయైన యరుణునిచే, సమారబ్ధ = ప్రారంభింపడిన, అవిరామ = విశ్రాన్తిలేని, భ్రమౌ = భ్రమణము గలిగిన (తథా = అట్లే) దణ్డభ్రాజిని, దణ్డ = సూర్యునిపారిపార్శ్వకునిచేతను, (సానయందలి గుండ్రవు కొయ్యచేతను) భ్రాజిని = శోభించెడి, భానుశాణవలయే, భాను = సూర్యుడనెడి, శాణవలయే = సానబెట్టు చక్రమందు, సంసజ్య = ఎక్కించి, స్ఫుటం = స్పష్టముగా, తిజ్యతే కిం? = పదునుబెట్టబడుచున్నదా యేమి? సానబెట్టెడివాడు, యిటుకల పొడిని తడవతడవకు జల్లి కత్తులను బదునుపెట్టుట లోకప్రసిద్ధము.

సమాసములు :

అఙ్ఘ్రిస్థారుణిమేష్టకావిసరణైః : అఙ్ఘ్రి తిష్ఠన్తీతి = అఙ్ఘ్రిస్థాః, అఙ్ఘ్రిస్థాశ్చ తే అరుణిమానశ్చ = అఙ్ఘ్రిస్థారుణిమానః, అఙ్ఘ్రిస్థారుణిమాన ఏవ ఇష్టకానాం విసరణాని = అఙ్ఘ్రిస్థారుణిమేష్టకావిసరణాని, తైః = అఙ్ఘ్రిస్థారుణిమేష్టకావిసరణైః.

రథాఙ్గమిథునం ; రథాఙ్గయోః మిథునం = రథాఙ్గమిథునం, తత్ = రథాఙ్గమిథునం.

రశ్మిగ్రాహిగరుత్మదగ్రజసమారబ్ధావిరామభ్రమౌ : రశ్మీన్ గృహ్ణాతీతి = రశ్మిగ్రాహీ, గరుత్మతః అగ్రజః = గరుత్మదగ్రజః, రశ్మిగ్రాహీ చాసౌ గరుత్మదగ్రజశ్చ = రశ్మిగ్రాహిగరుత్మదగ్రజః, రశ్మిగ్రాహిగరుత్మదగ్రజేనసమారబ్ధా = రశ్మిగ్రాహిగరుత్మదగ్రజసమారబ్ధా, అవిద్యమానః విరామః యస్యాః సా = అవిరామా, అవిరామా చ సా భ్రమిః = అవిరామభ్రమిః, రశ్మిగ్రాహిగరుత్మదగ్రజసమారబ్ధాఅవిరామభ్రమి, యస్యాఃసా = రశ్మిగ్రాహిగరుత్మదగ్రజసమారబ్ధావిరామభ్రమిః తస్మిన్ = రశ్మిగ్రాహిగరుత్మదగ్రజసమారబ్ధావిరామభ్రమౌ.

దణ్డభ్రాజిని : దణ్డేన భ్రాజతీతి = దణ్డభ్రాజీ, తస్మిన్ = దణ్డభ్రాజిని.

భానుశాణవలయే : శాణ ఏవ వలయః = శాణవలయః, భానురేవ శాణవలయః = భానుశాణవలయః, తస్మిన్ = భానుశాణవలయే.

**భావము :**

ఓ ప్రియతమా! చక్రవాకములజంటను వియుక్తములను గావించుటకును (తెగగొట్టుటకును) ఈసాయంకాలరూపము కలిగినదియు (నల్లనైనదియు) నగు కత్తి పాదములయందును (కిరణములయందును) నున్నట్టి యెఱుపువన్నెలనెడి యిటుకలపొడిని జల్లుటచే నెఱ్ఱనైనట్టివాడును, (వనగా పదనుపెట్టుటకై సానపైన నిటుకలపొడిని చల్లుట (పసిద్ధము) గాన సారథియై పగ్గము పట్టుచున్న ఘరుణుచే ప్రారంభింపబడిన, విరామము లేని సంచారము (భ్రమణము-చుట్టుట) గల్గినవాడును నాయరుణుని పారిపార్శ్వకుడుగా గల్గినవాడును (సానకు సంబంధించిన గుండ్రవుకొయ్యతోగూడినవాడును) నగు సూర్యుడనెడి శాణచక్రమునందు నెక్కించి వదును పెట్టబడుచున్నదా యేమి? సాయంకాలమను కాలఖడ్గము కిరణములనెడి పాదముల యెఱ్ఱదనమను నిటుకలపొడిని చల్లి సూర్యుడనెడి సానయందు బదను బెట్టబడుచున్నదా యేమియని సారాంశము.

శ్లో॥ ఇతి స విధుముఖీ ముఖేన ముగ్ధా
లపితసుధాసవమర్పితం నిపీయ
స్మితశబలవలన్ముఖోఽవదత్తాం
స్ఫుట మిద మీదృశ మీదృశం యథాత్థ॥ 146

ప. వి. ఇతి - సః - విధుముఖీముఖేన - ముగ్ధాలపిత సుధాసవం - అర్పితం - నిపీయ - స్మితశబలవలన్ముఖః. - అవదత్ - తాం - స్ఫుటం - ఇదం - ఈదృశం-ఈదృశం - యథా - ఆత్థ.

అర్థము; సః=ఆ నలుడు, ఇతి=ఇవ్విధముగా, విధుముఖీముఖేన, విధుముఖీ = చంద్రముఖియగుదమయన్తియొక్క, ముఖేన=ముఖముచే, అర్పితం=సమర్పించబడిన, ముగ్ధాలపితసుధాసవం, ముగ్ధ = మనోహరములగు, ఆలపిత=మాటలనెడి, సుధా=అమృతమువలె రుచి గలిగిన, ఆసవం=మద్యమును, నిపీయ=చక్కగాత్రావిని, స్మితశబలవలన్ముఖః, స్మిత=చిరునగవుతో, శబల=చిత్రవర్ణముగలిగిన, వలత్=ఉత్తరము చెప్పుటకై కదిలెడి, ముఖః=మోముగలవాడై, తాం =ఆ దమయన్తినిగూర్చి, అవదత్=పలికెను. ఏమనగా, (హే ప్రియే!=ఓ ప్రియురాలా) యథా=ఎట్లు, ఆత్థ=చెప్పుచున్నావో. ఈదృశం = ఇటువంటి, ఇదం= ఈమాట, ఈదృశం=ఇటువంటిదే, స్ఫుటం= స్పష్టము.

**సమాసములు :**

విధుముఖీముఖేన ; విధోః ముఖమివ ముఖం యస్యాః సా=విధుముఖీ, విధుముఖ్యాః ముఖం=విధుముఖీముఖం, తేన=విధుముఖీముఖేన.

ముగ్ధాలపిత సుధాసవం : ముగ్ధాని చ తాని ఆలపితాని చ=ముగ్ధాలపితాని, ముగ్ధాలపితాన్యేవ సుధా = ముగ్ధాలపితసుధా, ముగ్ధాలపితసుధైవ ఆసవః = ముగ్ధాలపిత సుధాసవః, తం=ముగ్ధాలపిత సుధాసవం.

స్మితశబలవలన్ముఖః : స్మితేన శబలం=స్మితశబలం, స్మితశబలం చ తత్ వలచ్చ=స్మితశబలవలత్, స్మితశబలవలత్ ముఖం యస్య సః= స్మితశబల వలన్ముఖః.

**భావము :**

ఆ నలమహారాజు చన్ద్రవదనయగు దమయన్తి చెప్పిన రమ్యమైనయమృతమువంటిమాటలనెడి మద్యమును పానము గావించి, చిరునగవుచే రంజితమైన మోము గలవాడై ఇట్లు మాట్లాడెను. కాముకులు కామినులు తమనోటినుండి యొసంగిన

మద్యమును శ్రద్ధతో బానముచేసి, ముఖమును తిప్పినవారై, నవ్వుచు కొంచెముగా నెట్లు మాట్లాడెదరో ఆవిధముగా నితడు మాట్లాడెనని యర్థము. అదేమనగా ఓ ప్రియురాలా! ఏవిధముగా నీవు చెప్పితివో యది యావిధముగనే యున్నది. ఇదిస్పష్టము. అని యామె వచనము నామోదించెను.

శ్లో. స్త్రీపుంసౌ ప్రవిభజ్య జేతు మఖిలా వాలోచితౌచిత్యయోః
నమ్రాం వేద్మి రతిప్రసూన శరయో శ్చాపద్వయీం త్వద్భ్రువౌ।
త్వన్నాసాచ్ఛలనిహ్నుతాం ద్వినలికీం నాలీకముక్త్యైషిణోః
త్వన్నిశ్వాసలతే మధుశ్వస నజం వాయవ్యమస్త్రం తయోః॥

ప. వి. స్త్రీపుంసౌ - ప్రవిభజ్య - జేతుం - అఖిలౌ - ఆలోచితౌచిత్యయోః - నమ్రాం - వేద్మి - రతిప్రసూనశరయోః - చాపద్వయీం-త్వద్భ్రువౌ- త్వన్నాసాచ్ఛలనిహ్నుతాం - ద్వినలికీం - నాలీకముక్త్యైషిణోః - త్వన్నిశ్వాసలతే - మధుశ్వసనజం - వాయవ్యం - అస్త్రం - తయోః.

అర్థము: (హేప్రియే = ఓ ప్రియురాలా!) త్వద్భ్రువౌ = నీవంకర తిరిగిన కనుబొమ్మలు రెండును, అఖిలౌ = సమస్తమైన, స్త్రీపుంసౌ = స్త్రీజాతిని పురుషజాతిని, ప్రవిభజ్య = చక్కగా విభజించి, అనగా రతియొక్క యంశమునకు స్త్రీలనియు, మన్మథుని యంశమునకు పురుషులనియు, విభజించి యని యర్థము. జేతుం = (ఆస్త్రీపురుషులను) స్వాధీనులను గావించు కొనుటకు, ఆలోచితౌచిత్యయోః, ఆలోచిత = ఆలోచింపబడిన, ఔచిత్యయోః = యుక్తియుక్తత్వము గలిగిన, రతిప్రసూనశరయోః, రతి = రతీదేవికిని, ప్రసూన శరయోః = పుష్పబాణుడగు మన్మథునకును, నమ్రాం = గురిపెట్టి లాగుటచే వంకరయైన, చాపద్వయీం = విండ్లజంటనుగా, వేద్మి = తెలిసికొను చున్నాను. నాలీకముక్త్యైషిణోః, నాలీక = తుపాకులను లేదా = తుపాకి గుండ్లను, ముక్తి = విడుచుటను, ఏషిణోః = కోరుచున్న, తయోః = ఆ రతీమన్మథులకు, త్వన్నాసాచ్ఛల నిహ్నుతాం, త్వత్ = నీయొక్క, నాసా = ముక్కుల జంటయొక్క, ఛల = నెపముతో, నిహ్నుతాం = కప్పిపుచ్చబడిన

దానిని, ద్వినలికీం = రెండు గుండ్లను వదిలెడి తుపాకిగా, వేద్మి = తెలుసుకొందును, తథా = అట్లే, త్వన్నిశ్శ్వాసలతే, త్వత్ = నీయొక్క, నిశ్శ్వాస = నిట్టూర్పులజంట యనెడి, లతే = తీగెలు, అనగా నిట్టూర్పుల ప్రవాహము యొక్క జంట, తయోః = ఆ రతీమన్మథులకు, మధుశ్వసనజం, మధు = వసంతకాలమందలి, శ్వసన = గాలివలన అనగా మలయ మారుతము వలన, జం = కలిగిన, వాయవ్యం = వాయుదేవతాకమగు, అస్త్రం = ఆయుధముగా, వేద్మి = తెలుసుకొనుచున్నాను. కామము నుద్దీపింప చేయుటలో నీవు చాలా సమర్థురాలవని యర్థము.

సమాసములు :

స్త్రీపుంసౌ : స్త్రీ చ పుమాంశ్చ = స్త్రీ పుంసౌ.
ఆలోచితౌచిత్యయోః : ఉచితస్య భావః = ఔచిత్యం, ఆలోచితం ఔచిత్యం యయో స్తౌ = ఆలోచితౌచిత్యౌ, తయోః = ఆలోచితౌచిత్యయోః.
రతిప్రసూనశరయోః : ప్రసూనం శరః యస్య సః = ప్రసూనశరః, రతిశ్చ ప్రసూనశరశ్చ = రతిప్రసూనశరౌ, తయోః = రతిప్రసూనశరయోః.

చాపద్వయీం : చాపయోః ద్వయీ = చాపద్వయీ, తాం = చాపద్వయీమ్.
త్వద్భ్రువౌ : తవ భ్రువౌ = త్వద్భ్రువౌ, తౌ = త్వద్భ్రువౌ.
త్వన్నాసాచ్ఛలనిష్పన్నతాం : తవ నాసా = త్వన్నాసా, త్వన్నాసయోః ఛలం = త్వన్నాసాచ్ఛలం, త్వన్నాసాచ్ఛలేన నిష్పన్నతా = త్వన్నాసాచ్ఛలనిష్పన్నతా, తాం = త్వన్నాసాచ్ఛలనిష్పన్నతాం.
ద్వినలికీం : ద్వయోః నలకయోః సమాహారః = ద్వినలికీ, తాం = ద్వినలికీం.
నాలీకముక్త్యేషిణోః : నాలీకస్య ముక్తిః = నాలీకముక్తిః, నాలీకముక్తేః ఈషిణే = నాలీకముక్త్యేషిణే, తయోః = నాలీకముక్త్యేషిణోః.
త్వన్నిశ్శ్వాసలతే : తవ నిశ్శ్వాసౌ = త్వన్నిశ్శ్వాసౌ, త్వన్నిశ్శ్వాసావేవ లతే = త్వన్నిశ్శ్వాలతే, తే = త్వన్నిశ్శ్వాసలతే.

మధుశ్వసనజం : మధోః శ్వసనః = మధుశ్వసనః, మధుశ్వసనాత్ జాయత ఇతి = మధుశ్వసనజః, తత్ = మధుశ్వసనజమ్.

వాయవ్యమ్ : వాయుః దేవతా అస్య ఇతి = వాయవ్యం, తత్ = వాయవ్యమ్.

భావము :

ఓ ప్రియురాలా! లోకమునందు సకలురగు స్త్రీలను సకలురగు పురుషులను రతియొక్క యంశమందు స్త్రీలను, మన్మథాంశమందు పురుషులను విభజించి స్వాధీనపరుచుకొనుటకు యుక్తి నాలోచించి గురిపెట్టి వంకరగా జేయబడిన విల్లులుగా నీరెండు కనుబొమ్మలను గ్రహించుచున్నాను. తుపాకిగుండ్లను విడువ గోరిన యీరతీమన్మథుం కిఱువురికిని నీరెండు ముక్కులను రెండు గుండ్లు పారెడు తుపాకిగా భావింతును. ఆ విధముగనే నీయొక్క రెండు నిట్టూర్పులనెడు తీగెలు అనగా నిట్టూర్పుల ప్రవాహములు ఆ రతీమన్మథులకు వసంతకాలపు మలయమారుతమువలన గల్గిన వాయవ్యాస్త్రములుగను భావింతును. కామోద్దీపన మునందు నీవు మిక్కిలి నిపుణురాలవని యాశయము.

శ్లో. పీతో వర్ణగుణ స్తవాతిమధురః కాయోఽపి సోఽయం యథా
యం బిభ్రత్ కనకం సువర్ణ మితి కై రాదృత్య నోత్కీర్త్యతే
కా వర్ణాన్తర వర్ణనా ధవలిమా రాజైవ రూపేషు యః
తద్యోగాదపి యావదేతి రజతం దుర్వర్ణతా దుర్యశః ॥ 147

ప. వి. పీతః - వర్ణగుణః - తవ - అతిమధురః - కాయః - అపి - సః - అయం - యథా - యం - బిభ్రత్ - కనకం - సువర్ణం - ఇతి - కైః - ఆదృత్య - న - ఉత్కీర్త్యతే - కా - వర్ణాన్తరవర్ణనా - ధవలిమా - రాజా - ఏవ - రూపేషు - యః - తద్యోగాత్ - అపి - యావత్ - ఏతి - రజతం - దుర్వర్ణతాదుర్యశః.

అర్థము: (హే ప్రియే! = ఓ ప్రియురాలా!) సః = ప్రసిద్ధుడైన, అయం = ఈ, పీతః = పసుపుపచ్చని, వర్ణ = రంగుయొక్క, గుణః = స్వభావము, అతిమధురః = మిక్కిలిరమణీయము, యథా = ఎట్లనగా, యం = ఏ పసుపువన్నెను, బిభ్రత్ = ధరించిన, కనకం = బంగారు, కైః = ఎవ్వరిచే,

సువర్ణమితి = శోభనమగు వర్ణముగలదియని. ఆదృత్య = ఆదరించి, పట్టుదలచే, సోత్కీర్త్యతే = గట్టిగా మెచ్చబడడు అనగా యందరి చేతను మెచ్చబడునని యర్థము. (తథా = అట్లే) తవ = నీయొక్క, కాయేఽపి = దేహమందును, (అస్తి = ఉన్నది) కావుననే మిక్కిలి రమణీయమని భావింతును. వర్ణాన్తర = పీత శుక్లవర్ణములకంటె భిన్నములైన. నీలాదివర్ణములయొక్క, వర్ణనా = ప్రశంస, కా? = ఎట్టిది? అనగా దూరమునందు ఉంచదగినదని యర్థము. యః = ఏ, ధవలిమా = తెలుపు వన్నె, రూపేషు = రంగులయందు, రాజైవ = రాజుగనే, యనగా శ్రేష్ఠమైనదిగనే యేర్పడినదై, యనగా మరియొక వర్ణముతో గలయిక లేనందు వలనను వర్ణములలో తొలుత జెప్పబడినందువలనను శ్రేష్ఠముగా నేర్పడినదై, తద్యోగాదపి, తత్ = తెల్లదనముయొక్క, యోగాదపి = సంబంధమువలనను, రజతం = వెండి, యావత్ = పూర్తిగా, దుర్వర్ణతా దుర్యశః. దుర్వర్ణతా = దోషయుక్తమైన రంగును గలిగియుండుటవలన, దుర్యశః = అపకీర్తిని (దుర్వర్ణమను పేరుగలని యపకీర్తిని) ఏతి = పొందుచున్నది.

## సమాసములు :

వర్ణగుణః : వర్ణస్య గుణః = వర్ణగుణః.

అతిమధురః : అత్యన్తం మధురః = అతిమధురః.

సువర్ణమ్ : శోభనః వర్ణః యస్య తత్ = సువర్ణం.

వర్ణాన్తరవర్ణనా : అన్యే వర్ణాః = వర్ణాన్తరాణి, వర్ణాన్తరాణాం వర్ణనా = వర్ణాన్తరవర్ణనా.

తద్యోగాత్ : తస్య యోగః = తద్యోగః, తస్మాత్ = తద్యోగాత్.

దుర్వర్ణతాదుర్యశః : దుష్ట వర్ణః యస్య తత్ = దుర్వర్ణమ్, దుర్వర్ణస్య భావః = దుర్వర్ణతా, దుర్వర్ణతాయాః దుర్యశః = దుర్వర్ణతా దుర్యశః, తత్ = దుర్వర్ణతా దుర్యశః.

భావము :

ఓ ప్రియురాలా! ఆ ప్రసిద్ధమగు పసుపువన్నె చాల మనోహరమైనది. ఆ పసుపువన్నెను ధరించినందు వలననే బంగారు జనులందరిచేతను సువర్ణమని పొగడబడుచున్నది. ఆవన్నె నీ దేహమందున్నది. గాన నీదేహము సైతము మిక్కిలి మధురమైనది. పసుపువన్నెను తెలుపువన్నెను వదలి తక్కిన కలుపు మున్నగు వన్నెలను వర్ణింప నవసరములేదు. తెలుపువన్నె వన్నెలయందంతట శ్రేష్ఠమైనది. ఇది యే వన్నెతోడను మిశ్రణమును బొందదు. మరియు వర్ణములలో దొలుత పేర్కొనబడియున్నది అట్టి తెలుపువన్నెను వహించియు వెండి దుర్వర్ణ మను నపఖ్యాతిని ననగా హీనమైన వన్నెగలదని యపయశమును బొందినది. అందువలన తెలుపువన్నెయు హీనమైనది. ఒక్క పసుపువన్నెయే శ్రేష్ఠమైనది. ఏలయనగా నది బంగారునందున్నదై దానికి సువర్ణమను పేరు నేర్పరచినది. ఆ పసుపువన్నెయే నీదేహమునందుండుటవలన. నీదేహముగూడ సువర్ణమువంటిదై మిక్కిలిమధురమైయున్నదని యాశయము. ఆ తెలుపువన్నె రంగులలో శ్రేష్ఠమై నను దానిని గలిగియుండుటవలన వెండి దుర్వర్ణమను నపకీర్తిని బొందుట వలన నావర్ణము పసుపువన్నెకంటెను హీనమని సారాంశము.

శ్లో. ఖణ్డక్షోద మృదిస్థలే మధుపయః కాదంబినీ తర్పణాత్
కృష్టే రోహతి దోహదేన పయసా పిణ్డేన చేత్ పుణ్డ్రికః ।
స ద్రాక్షాద్రవసేచనై ర్యది ఫలం ధత్తే తదా త్వద్గిరా
ముద్దేశాయ తతోఽప్యుదేతి మధురాధార స్తమప్రత్యయః ॥148

ప. వి. ఖణ్డక్షోదమృది - స్థలే - మధుపయః కాదమ్బినీ తర్పణాత్ - కృష్టే - రోహతి - దోహదేన - పయసా - పిణ్డేన - చేత్ - పుణ్డ్రకః - సః - ద్రాక్షాసవసేచనైః - యది - ఫలం - ధత్తే - తదా - త్వద్గిరాం - ఉద్దేశాయ - తతః - అపి - ఉదేతి - మధురాధారః - తమప్రత్యయః.

అర్థము: మధుపయః కాదమ్బినీతర్పణాత్, మధు = తేనెలనెడి, పయః = ఉదక ములుగల, కాదమ్బినీ = మేఘపఙ్క్తియొక్క, తర్పణాత్ = ఆప్యాయన ముగా నుదకమును వర్షించిన పిదప, కృష్టే = మరల నాగలిచే దున్నగా,

(ముందు దున్నినను వర్షము వచ్చిన పిదప మరల దున్నుట ప్రసిద్ధము) ఖణ్డక్షోదమృది, ఖణ్డ = మట్టిపెళ్ళలయొక్క, క్షోద = చూర్ణమనెడి, మృది = మట్టిగలిగిన, స్థలే = పొలమునందు, పిండేన = పాకవిశేషముచే, ముద్దయై గట్టిపడిన, పయసా = పాలనెడి, దోహదేన = అకాలమున చెట్లు వగైరాలను గాయునట్లు చేసెడి సంస్కారముచే, పుణ్డ్రకః = చెఱుకు, రోహతి యది = మొలచినచో, తదా = అప్పుడు, తతోఽపి = ఆచెఱుకు పండుకంటెను, త్వద్గిరాం = నీమాటలకు, ఉద్దేశాయ = అతిశయమును, జూపుటకై, మధురాధారః, మధుర = మధురమను శబ్దమును, ఆధారః = ప్రకృతిగా గలిగిన, తమప్ప్రత్యయః = అతిశయార్థమగు తమప్ప్రత్యయము, ఉదేతి = ఏర్పడుచున్నది, ఊహింపబడెడి యట్టి చెఱకు పండు కంటెను నీవాక్కు మధురతమము. అనగా మిక్కిలి తియ్యనైనదని యర్థము.

సమాసములు :

ఖణ్డక్షోదమృది : ఖణ్డస్య క్షోదః = ఖణ్డక్షోదః, ఖణ్డక్షోద ఏవ మృత్ యస్మిన్ తత్ = ఖణ్డక్షోదమృత్, తస్మిన్ = ఖణ్డమృది.

మధుపయః కాదమ్బినీ తర్పణాత్ : మధూన్యేవ పయాంసి యస్యాః సా = మధుపయసీ, మధుపయస్యేవ కాదమ్బినీ = మధుపయః కాదమ్బినీ, మధుపయః కాదమ్బిన్యాః తర్పణం = మధుపయః కాదమ్బినీ తర్పణం, తస్మాత్ = మధుపయఃకాదమ్బినీతర్పణాత్.

ద్రాక్షాద్రవసేచనైః : ద్రాక్షాయాః ద్రవాః = ద్రాక్షాద్రవాః, ద్రాక్షాద్రవైః సేచనాని = ద్రాక్షాద్రవసేచనాని, తైః = ద్రాక్షాద్రవసేచనైః.

త్వద్గిరామ్ : తవ గిరః = త్వద్గిరః, తాసాం = త్వద్గిరాం.

మధురాధారః : మధురః (ఇతి శబ్దః) ఆధారః యస్య సః = మధురాఽధారః.

తమప్ప్రత్యయః : తమప్ ఇతి ప్రత్యయః = తమప్ప్రత్యయః.

భావము :

తేనె యనెడి యుదకములతో గూడిన మేఘపఙ్క్తి వర్షించిన విదప నాగలిచే మరల దున్ని యందలి మట్టిగడ్డలను బొడి గావించి, యాపొలమందు కాచుటచే ముద్దయై గట్టిపడిన పాలనెడి సత్తువ నొసగెడిదియు సకాలమునందు వృక్షములను గాచునట్లు చేసెడిదియు నగు దోహద ద్రవ్యముచే చెఱుకును మొలపించి దానిని ద్రాక్షారసముంతో దడిపినచో నేర్పడిన దానిపండుకంటెను నీమాటల యాధిక్యమును జెప్పుటకు మధురతమశబ్దము తగినదిగా సంభవించును. పై విధముగా నూహింపబడిన చెఱకుపండుకంటెను నీవాక్కు మిక్కిలి తియ్యనైనదని యాశయము.

శ్లో. ఉన్మీలద్గుడపాకతన్తులతయా రజ్జ్వా భ్రమీ రర్జయన్
దానాన్త్రశ్శ్రుతశర్కరాచల మథ స్స్వేనామృతాన్ధా స్స్మరః।
నవ్యా మిక్షురసోదధే ర్యది సుధా ముత్థాపయేత్ సా భవ
జ్జిహ్వాయాః కృతి మాహ్వయేత పరమాం మత్కర్ణయోః
పారణామ్॥ 149

ప. చి. ఉన్మీలద్గుడపాకతన్తులతయా - రజ్జ్వా - భ్రమీః - అర్జయన్ - దానాన్త్రశ్శ్రుతశర్కరాచలమథః - స్వేన - అమృతాన్ధాః - స్మరః - నవ్యాం - ఇక్షురసోదధేః - యది - సుధాం - ఉత్థాపయేత్ - సా - భవజ్జిహ్వాయాః - కృతిం - ఆహ్వయేత - పరమాం - మత్కర్ణయోః - పారణామ్.

అర్థము: హే ప్రియతమే! = ఓ మిక్కిలిప్రియమైనదానా! అమృతాన్ధాః, అమృత = అమృతమే, అన్ధాః = అన్నముగా గలిగిన, స్మరః = మన్మథుడు, స్వేన = స్వయముగనే, (అనగా నితరసాహాయ్యములేక, అట్లగుచో సంతోషహేతువుగాదని యర్థము) ఉన్మీలద్గుడపాకతన్తులతయా, ఉన్మీలత్ = ప్రకటమగుచు నేర్పడుచున్న, గుడ = చెరుకురస వికారముయొక్క, పాక = నిప్పుపై బెట్టి యుడికించుటవలన, నేర్పడిన, తన్తులతయా = దారములుగలిగియుండుట యనెడి, రజ్జ్వా = పగ్గముచే, ననగా చెరుకురసమును వండుట వలన నేర్పడిన దారము లనెడి పగ్గములచే, దీనీన్త్రశ్శ్రుతశర్కరాచలమథః, దాన = తులాపురుషాదిదానములయొక్క,

అంతః = మధ్యే, శ్రుత = శాస్త్రములయందు వినబడిన, శర్కరాచల = చక్కెరకొండ యనెడి, మథః = కవ్వముయొక్క, భ్రమీః = చుట్లను, అర్జయన్ = లాగుటచే గలిగించుచు, ఇక్షురసోదధేః, ఇక్షురస = చెరుకు రసపు, ఉదధేః = కడలినుండి, నవ్యాం = (దేవాసురులు సంపాదించిన యమృతముకంటెను) క్రొత్తదైన, సుధాం = అమృతమును, యది ఉత్తాపయేత్ = పైకితెచ్చినచో, తదా = అప్పుడు, సా = ఆయమృతము, మత్కర్ణయోః = నా చెవులకు, పరమాం = శ్రేష్ఠమైన, పారణాం = తృప్తి హేతువైన, భవజ్జిహ్వాయాః = నీ నాలుకయొక్క, కృతిం = కార్యమైన వాక్కును, ఆహ్వయేత = పోటీగా పిలుచును గాత.

**సమాసములు :**

ఉన్మీలద్గుడపాకతన్తులతయా : గుడస్య పాకః = గుడపాకః, తన్తూన్ లాతీతి = తన్తులం, తన్తులస్య భావః = తన్తులతా, గుడపాకస్యతన్తులతా = గుడపాకతన్తులతా. ఉన్మీలన్తి చ సా గుడపాకతన్తులతా చ = ఉన్మీలద్గుడ పాకతన్తులతా, తయా = ఉన్మీలద్గుడపాకతన్తులతయా.

దానాన్తః శ్రుతశర్కరాచలమథః: దానానాం అన్తః = దానాన్తః, దానాన్తః శ్రుతః = దానాన్తః శ్రుతః, శర్కరాణాం అచలః = శర్కరాచలః, దానాన్తః శ్రుతశ్చాసౌ శర్కరాచలశ్చ = దానాన్తః శ్రుతశర్కరాచలః, దానాన్తః శ్రుతశర్కరాచల ఏవ మన్థాః = దానాన్తః శ్రుతశర్కరాచల మన్థాః, తస్మాత్ = దానాన్తః శ్రుతశర్కరాచలమథః.

అమృతాన్థాః : అమృత మన్ధః యస్య సః = అమృతాన్థాః.

ఇక్షురసోదధేః : ఇక్షోః రసః = ఇక్షురసః, ఇక్షురసస్య ఉదధిః = ఇక్షుర సోదధిః, తస్మాత్ = ఇక్షురసోదధేః.

భవజ్జిహ్వాయాః : భవత్యాః జిహ్వా = భవజ్జిహ్వా. తస్యాః = భవజ్జిహ్వా యాః.

మత్కర్ణయోః : మమ కర్ణౌ = మత్కర్ణౌ, తయోః = మత్కర్ణయోః.

భావము :

ఓ ప్రేయసీ! అమృతమునే యాహారముగా గల్గిన మన్మథుడు స్వయముగా చెఱకుపాలనుండి యుద్భవించిన బెల్లమును వండుటచే నేర్పడిన దాని దారములనెడి కవ్వపుత్రాడుచే, మహాదానములమధ్య ప్రసిద్ధినొందినదై దానము జేయుటకై కొండంతరాశిగా జేయబడిన చక్కెరయను కవ్వముయొక్క చుట్లను, అనగా చుట్టుచుట్టు తిరగడములను చేయుచు ననగా నాచక్కెరకొండయను కవ్వముచే చిలకడమును చేయుచు, దేవాసురులు చిలికితెచ్చిన యమృతమునకం టెను, భిన్నమైన నూతనమగు నమృతము తెచ్చినచో నపుడాయమృతము నాచెవులకింపైన నీనాలుకనుండి వెల్వడువాణిని బోటికి బిలువగలదు. అమృతమును త్రావిన మన్మథుడు చిలుకువాడు, బెల్లపుపాకరసమునుండి వెల్వడిన దారముతో నేర్పడినవే కవ్వపుదారములు; శాస్త్రములయందు మహాదానములలో నొక్కటిగా ప్రసిద్ధి బొందిన చక్కెరకొండయే కవ్వము. వీనిచే నేర్పడిన అమృతము అనగా నూతనమగు నమృతము నాచెవులకు హాయినిగూర్చు నీపలుకులను కయ్యమునకు బిలుచును. మధురద్రవ్యములచే నేర్పరచబడిన వస్తువు మిక్కిలి మధురముగా నుండును. కాన నీవిధముగా మధురద్రవ్యములనెడు సాధనములచే గల్పింపబడిన యమృతము నీమాటలతో పోలికను వహించును కాని మరి యింకొకటేదియు నీమాటలతో బోలికను వహింపదని యాశయము.

శ్లో. ఆస్యే యా తవ భారతీ వసతి తల్లీలారవిన్దోల్లస
ద్వాసే తత్కలవైణనిక్వణ మిలద్వాణీ విలాసామృతే ।
తత్కేలి భ్రమణార్హ గైరికసుధా నిర్మాణ హర్మ్యోదరే
తన్ముక్తామణిహార ఏవ కిమయం దన్తస్రజా రాజతః॥ 150

ప. వి. ఆస్యే - యా - తవ - భారతీ - వసతి - తల్లీలారవిన్దోల్లసద్వాసే - తత్కలవైణనిక్వణమిలద్వాణీవిలాసామృతే - తత్కేలిభ్రమణార్హ గైరిక సుధానిర్మాణ హర్మ్యోదరే - తన్ముక్తామణిహారః - ఏవ - కిమ్- అయం - దన్తస్రజా - రాజతః.

అర్థము; హేప్రియే! = ఓప్రియురాలా!, తల్లీలారవిన్దోల్లసద్వాసే, తత్ = ఆ భారతియొక్క, లీలారవిన్ద = చేతియందున్న కేలిపద్మముయొక్క, ఉల్లి

సత్ = ప్రసరించెడి, వాసే = పరిమళముగల్గిన, ఆమె పద్మినీజాతికి చెందినదగుటవలన పద్మగంధము గల్గిన యని యర్థము. (తథా = అట్లే) తత్కలవైణనిక్వణమిలద్వాణీవిలాసామృతే, తత్ = ఆభారతియొక్క, కల = మధురమును నస్ఫుటమునైన, వైణ = వీణకుసంబంధించిన, నిక్వణ = నాదరూపముగా, మిలత్ = సంబంధించిన, వాణీ = సరస్వతి యొక్క, విలాస = వక్రోక్తిమున్నగు పలువిధములైన వాగ్వైచిత్ర్యమనెడి, అమృతే = అమృతముగలిగిన. తత్కేలి భ్రమణార్హగైరికసుధా నిర్మాణహర్మ్యాధరే, తత్ = ఆభారతియొక్క, కేళిభ్రమణ = విలాస గమనమునకు, అర్హ = తగిన, గైరిక = ఎఱ్ఱనిధాతువుచే రంజింపబడిన, సుధా = తెల్లదనమునకు సాధనమగు ద్రవ్యముచే, నిర్మాణ = చిత్రాది రచన గలిగిన, హర్మ్య = మేడ యనెడి, అధరే = పెదవిగలిగిన, తవ = నీయొక్క, ఆస్యే = ముఖమునందు, యా = ఏభారతి, వసతి = ఉన్నదో, దన్తస్రజౌ = నీనోట రెండుదంతపు పఙ్క్తులు, రాజతః = శోభించుచున్నవో, అయం = ఈ, తన్ముక్తామణిహారః, తత్ = ఆభారతి యొక్క, ముక్తామణిహార ఏవ = ముత్తెములహారమే. కిం = ఏమి? అగునా యేమి? యని యర్థము.

సమాసములు ;

తల్లీలారవిన్దోల్లసద్వాసే : లీలాయాః అరవిన్దం = లీలారవిన్దం, తస్యాః లీలారవిన్దం = తల్లీలారవిన్దం, తల్లీలారవిన్దే ఉల్లసన్ వాసః యస్మిన్ సః = తల్లీలారవిందోల్లసద్వాసః, తస్మిన్ = తల్లీలారవిందోల్లసద్వాసే.

తత్కలవైణ నిక్వణ మిలద్వాణీవిలాసామృతే: వీణాయాః అయం = వైణః, వైణశ్చాసౌ నిక్వణశ్చ = వైణనిక్వణః, కలశ్చాసౌ వైణనిక్వణశ్చ = కలవైణనిక్వణః, తస్యాః కలవైణనిక్వణః = తత్కలవైణ నిక్వణః, వాణ్యాః విలాసః = వాణీవిలాసః. వాణీవిలాస ఏవ అమృతం = వాణీవిలాసామృతం, తత్కలవైణ నిక్వణ ఏవ మిలద్వాణీవిలాసామృతం యస్మిన్ సః = తత్కలవైణ నిక్వణమిలద్వాణీవిలాసామృతః, తస్మిన్ = తత్కలవైణ నిక్వణమిలద్వాణీ విలాసామృతే.

తత్కేలి భ్రమణార్హగైరికసుధానిర్మాణహర్మ్యాధరే : కేల్యాః భ్రమణం = కేలిభ్రమణం, తస్యాః కేలిభ్రమణం = తత్కేలిభ్రమణం, తత్కేలిభ్రమణస్య అర్హం = తత్కేలిభ్రమణార్హం, గైరికేణ రఞ్జితా సుధా = గైరికసుధా, గైరికసుధయా నిర్మాణం యస్మిన్ తత్ = గైరికసుధానిర్మాణం. గైరికసుధానిర్మాణం చ తత్ హర్మ్యం చ = గైరికసుధానిర్మాణహర్మ్యం, తత్కేలి భ్రమణార్హం చ తత్ గైరికసుధానిర్మాణహర్మ్యం చ = తత్కేలిభ్రమణార్హగైరికసుధానిర్మాణహర్మ్యం, తత్కేలిభ్రమణార్హగైరికసుధానిర్మాణహర్మ్యమేవ అధరః = తత్కేలి భ్రమణార్హగైరిక సుధానిర్మాణహర్మ్యాధరః, తస్మిన్ = తత్కేలిభ్రమణార్హగైరిక సుధానిర్మాణహర్మ్యాధరే.

తన్ముక్తామణిహారః : ముక్తామణీనాం హారః = ముక్తామణిహారః, తస్యాః ముక్తామణిహారః = తన్ముక్తామణిహారః

దన్తస్రజౌ : దన్తనాం స్రజౌ = దన్తస్రజౌ.

**భావము :**

ఓ ప్రియురాలా! భారతియొక్క హస్తమందలి విలాసపద్మమునుండి వెల్వడు గంధమువంటి గంధము గలవియు, నట్టి భారతియొక్క, యవ్యక్త మధురమగు వీణానాదముతో గూడిన వక్రోక్తి మున్నగు వివిధవాగ్వైచిత్ర్యము లనెడి యమృతముల కిరవును, గైరికమను నెఱ్ఱని ధాతువుచే రంజింపబడిన సుధ యను సున్నమువంటి తెల్లనిపదార్థముచే రంజింపబడిన చిత్తరువులతో శోభించు భవనమనెడి యధరముగలిగిన నీముఖమునందు భారతి వసించుచున్నది. నీనోట శోభించు దన్తమాలికలు రెండును నాభారతికి ముక్తామణులతో గట్టబడిన హారములు గాదా యేమి? తప్పక ముక్తామణిహారమే కాదగును. అనగా నాదన్తముల వరుస ముక్తామణిహారమువలె ప్రకాశించుచున్నదని యర్థము. సరస్వతీ వీణానాదముతో సమానముగా నీవాణియున్నదని యర్థము. ఇచ్చట వాణీవర్ణనము ప్రకృతము. దమయన్తి పెదవులయందలి పద్మగంధములతో నామెముఖమునందు భారతీనివాసము ఊహింపబడుచున్నది.

శ్లో. వాణీమన్మథ తీర్థముజ్జ్వల రసస్రోతస్వతీ కాపి తే
ఖణ్డః ఖణ్డ ఇతీదమీయపులినస్యాలప్యతే వాలుకా
ఏతత్తీరమృదైవ కిం విరచితాః పూతాసితా శ్చక్రికాః ?
కిం పీయూష మిద మ్పయాంసి? కిమిదం తీరే తవైవాధరౌ॥ 151

వ. వి. వాణీ - మన్మథతీర్థం - ఉజ్జ్వలరసస్రోతస్వతీ - కా - అపి - తే - ఖణ్డః - ఖణ్డః - ఇతి - ఇదమీయపులినస్య - ఆలప్యతే - వాలుకా - ఏతత్తీరమృదా - ఏవ - కిం - విరచితాః - పూతాః - సితాః - చక్రికాః - కిం - పీయూషం - ఇదమ్పయాంసి - కిం - ఇదం తీరే - తవ - ఏవ - అధరౌ.

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా !, తే = నీయొక్క, వాణీ = వాక్కు, కాఽపి = వర్ణింప శక్యము కానందువలన లోకోత్తరమైనది. (మఱియు) ఉజ్జ్వల రసస్రోతస్వతీ, ఉజ్జ్వలరస = శృంగారరసమునకు సంబంధించిన, స్రోతస్వతీ = నదియు నగుచున్నది. మఱియు (నిర్మలోదకములు గల్గినదియు నగుచున్నది) (కావుననే) మన్మథతీర్థం, మన్మథ = కామమునకు, తీర్థం = కారణము, అనగా కామోద్దీపనము చేయునది. మఱియు, మన్మథ = మన్మథుడు దిగుటకు, తీర్థం = మెట్లపరుస, తథా = అట్లే, ఖణ్డః ఖణ్డః = చెఱకురసము నుండి యుత్పన్నించిన ఖణ్డశర్కర, ఇదమీయ పులినస్య, నదికి సంబంధించిన ఇసుకదిబ్బ యొక్క, వాలుకా = ఇసుక, ఇతి = అని, ఆలప్యతే = చెప్పబడుచున్నది, తథా = అట్లే, పూతాః = పవిత్రములైన, సితాః = తెల్లనైన, చక్రికాః = చక్కెరతో చేయబడిన చక్రములు, ఏతత్తీరమృదైవ, ఏతత్ = ఈ నదియొక్క, తీర మృదైవ = గట్టునందలి మట్టిచేతనే, విరచితాః కిం? = చేయబడినవా యేమి ? (తథా = అట్లే) పీయూషం = అమృతము, ఇదమ్పయాంసి కిం ? = ఈ నదియొక్క యుదకములా ?, తథా = అట్లే, తవ = నీ యొక్క, అధరౌ = పెదవులు, ఇదం తీరే కిం? = ఈ నదియొక్క రెండు గట్టులా యేమి ? శృఙ్గార రసప్రధానమైన కామోద్దీపనము గావించెడి నీవాణి మిక్కిలి మధురమైనదని యర్థము.

సమాసములు :

మన్మథతీర్థం : మన్మథస్య తీర్థం = మన్మథతీర్థమ్.

ఉజ్జ్వలరసస్రోతస్వతీ : ఉజ్జ్వల ఇతి రసః = ఉజ్జ్వలరసః, ఉజ్జ్వల రసస్య స్రోతస్వతీ = ఉజ్జ్వలరసస్రోతస్వతీ. ఉజ్జ్వల శ్చాసౌ రసశ్చ = ఉజ్జ్వలరసః, ఉజ్జ్వలరసస్య స్రోతస్వతీ = ఉజ్జ్వల రసస్రోతస్వతీ.

ఇదమీయపులినస్య : అస్యాః ఇదం = ఇదమీయం, ఇదమీయం చ తత్ పులినం చ = ఇదమీయ పులినం, తస్య = ఇదమీయ పులినస్య.

ఏతత్తీరమృదా : ఏతస్యాః తీరం = ఏతత్తీరం, ఏతత్తీరస్య మృత్ = ఏతత్తీరమృత్, తయా = ఏతత్తీరమృదా.

ఇదంపయాంసి : అస్యాః పయాంసి = ఇదంపయాంసి.

ఇదంతీరే : అస్యాః తీరం = ఇదంతీరం, తస్మిన్ = ఇదంతీరే.

భావము :

ఓ ప్రియురాలా ! నీ వాక్కు వర్ణింప శక్యముకాని లోకోత్తరమైనదియు వర్ణింప శక్యము కానిదియు నగు శృఙ్గార రస సమ్బన్ధము గలదిగను, నిర్మల జలములు గల్గినదిగను నున్నది. కావుననే యీ నది మన్మథుని మూలమైనది (కామోద్దీపనము గలది). మఱియు మన్మథుడు వెగుటకై యేర్పడిన మెట్లవరుస గలిగినది. చెరకుపాలతో జేయబడిన ఖండశర్కర యీ నది యొక్క యినుక దిబ్బలకు జెందిన యిసుకయని చెప్పబడును. అట్లే నిర్మలములైన తెల్లనివన్నె గలిగిన చక్కెరతో జేసిన చక్రములు ఈ నది గట్టునందలి తెల్లని మట్టితో చేయబడినవా యేమి ? అట్లే నీ యొక్క రెండుపెదవులును నీ నది యొక్క రెండు గట్టులా యేమి ? అనగా శృఙ్గార రస ప్రధానమై, కామోద్దీపనము గావించెడి నీ వాణి మిక్కిలి మధురమైనదని యర్థము.

శ్లో. పరభృత యువతీనాం సమ్యగాయాతి గాతుం
న తవ తరుణి! వాణీయం సుధాసిన్ధువేణీ ।
కతి న రసికకణ్ఠే కర్తు మభ్యస్యతేఽసౌ
భవదుపవిపినామ్రే తాభి రామ్రేడితేన ॥ 152

ప. వి. పరభృతయువతీనాం - సమ్యక్ - ఆయాతి - గాతుం - న - తవ - **తరుణి!** - వాణీ-ఇయం - **సుధాసింధు**వేణీ - కతి - న - రసికకణ్ఠే - కర్తుం - అభ్యస్యతే - అసౌ - భవదుపవిపినామ్రే - తాభిః-ఆమ్రేడితేన.

**అర్థము:** తరుణి! = ఓపడతీ!, సుధాసింధువేణీ, సుధాసింధు = పాలకడలి యొక్క, వేణీ = ప్రవాహరూపమైన, తవ = నీయొక్క, **ఇయం** = ఈ, యుచ్చరించబడుచున్న, వాణీ = వాక్కు, పరభృతయువతీనాం, కోకిల తరుణులకు, సమ్యక్ = చక్కగా, గాతుం = పాడుటకు, (భాషించుటకు) **న ఆయాతి** = రాదు, కోకిలయు ఇటువంటి మధురస్వరము లేనందువలన, నీయెదుట **పాడుటకు** సిగ్గుపడునని యర్థము. అతః = ఇందువలన, తాభిః = ఆకోకిలచే, భవదుపవిపినామ్రే, భవత్ = నీయొక్క, **ఉపవిపిన** = ఉపవనమందలి, ఆమ్రే = మామిడిచెట్టునందు (ఉండి) అసౌ = **నీవాక్కు**, రసికకణ్ఠే, రసిక = రసాంకురములచే, నతిమధుర మైన నాకును నిట్టి**వాక్కు** గలుగవలయునని యభిలాషతో గూడిన, కణ్ఠే = కణ్ఠమునందు, (కణ్ఠధ్వనియందు) కర్తుం = చేయుటకు, ఆమ్రేడితేన = రెండు**మూ**డుమాఱులు ఘోషించుటచే, కతి = ఎన్నిమారులు, **నాభ్యస్యతే** = నేర్వబడుటలేదు? అనగా పెక్కుమాఱులు నేర్వబడుచునే యున్నది. అయినను ఇప్పటికిని ఆకోకిలలకు నీవాక్కు **పట్టుబడలేదు.** **కోకిలధ్వని** కంటెను నీవాక్కు మిక్కిలి మధురమని యర్థము. గురు గృహమునందు బ్రహ్మచర్యము నవలంబించి విద్యనభ్యసించుట శాస్త్రీయ మని సూచించుటకు "పరభృత" పదము. పురుషులకంటెను స్త్రీలకు నందులో**ను** విశేషించి యువతులకు కణ్ఠస్వరము మధురమని సూచించు టకును "యువతి" పదము ప్రయోగింపబడినవి.

**సమాసములు :**

పరభృతయువతీనాం : పరేణ భృతాః = పరభృతాః, పరభృతానాం యువతయః = పరభృతయువతయః, తాసాం = పరభృతయువతీనాం.

**సుధాసింధువేణీ : సుధాయాః సిన్ధుః = సుధాసిన్ధుః, సుధాసిన్ధోః వేణీ = సుధాసిన్ధువేణీ.**

రసికకణ్ఠే : రసికాశ్చాసౌ కణ్ఠశ్చ = రసికకణ్ఠః, తస్మిన్ = రసికకణ్ఠే.
భవదుపవిపినామ్రే : భవత్యాః ఉపవిపినం = భవదుపవిపినం, భవదుప
విపినస్య ఆమ్రం = భవదుపవిపినామ్రం, తస్మిన్ = భవదుపవిపినామ్రే.

**భావము :**

ఓ యువతీ! అమృతసాగరముయొక్క ప్రవాహరూపమైన నీయీవాక్కు కోకిలయువతులకు చక్కగా బట్టుపడలేదు. అవి నీయెదుట పాడుటకు సిగ్గుపడు చున్నవి. ఆకోకిలలు నీయుద్యానపు మామిడిచెట్టునందుండి తమకు నీవంటివాణి సిద్ధింపవలయునని యభిలాషతో గూడిన తమతమ కణ్ఠముతో రెండుమూడు మాఱులు పలుకుచు పెక్కుమారులు నీవాణిని నేర్చుకొనుచున్నవి. అయినను ఇప్పటికిని ఆకోకిలలకు నీవాక్కు పట్టుపడలేదు.

శ్లో. ఊర్ధ్వస్తే రదనచ్ఛదః స్మరధను ర్బంధూకమాలామయం
మౌర్వీ తత్ర తవాధరాధర తటాఽధః సీమరేఖాలతా ।
ఏషా వాగపి తావకీ నను ధనుర్వేదః ప్రియే మాన్మథః
సోఽయం కోణధనుష్మతీభి రుచితం వీణాభి రారభ్యతే ॥ 153

ప. వి. ఊర్ధ్వః - తే - రదనచ్ఛదః - స్మరధనుర్బంధూకమాలామయం-
మౌర్వీ - తత్ర - తవ - అధరాధరతటాఽధస్సీమ రేఖాలతా - ఏషా-
వాక్ - అపి - తావకీ - నను - ధనుర్వేదః - ప్రియే - మాన్మథః -
సః - అయం - కోణధనుష్మతీభిః - ఉచితం - వీణాభిః-ఆరభ్యతే.

అర్థము : హేప్రియే = ఓ ప్రియురాలా! తే = నీ యొక్క, ఊర్ధ్వః = పైనున్న, రదన చ్ఛదః = పెదవి, బంధూకమాలామయం, బంధూకమాలా = దాసానిపూవురూపముననున్న - అనగా కొంచెము వంకరగానున్న దాసానిపూవువంటి, స్మరధనుః = మన్మథుని విల్లు. (తథా = అట్లే,) తత్ర = ఆ మన్మథుని ధనుస్సునందు, తవ = నీయొక్క, అధరాధరతటాఽధస్సీమరేఖాలతా, అధరాధర = క్రిందిపెదవియొక్క తట = ప్రదేశమునకు, అధః = దిగువనున్న యెల్లయందలి, రేఖాలతా = తీగెవంటి గీత, మౌర్వీ = అల్లెత్రాడు; ఏషా = ఈ వినబడుచున్న, తావకీ = నీకు సంబ

ధించిన, వాగపి = వాణియు, ను = నిశ్చయముగా, మాన్మథః = మన్మథునకు సమ్బన్ధించిన యనగా కామాద్వైతమును బోధించెడి, ధనుర్వేదః = ధనుర్వేదము, అయం = ఈ ధనుర్వేదము, కోణధనుష్మతీభిః = వీణను వాయించెడి నక్కి అనబడు వింటివంటిదానితో కూడిన, వీణాభిః = వీణెలతో, ఆరభ్యతే = అభ్యసింపబడుచున్నది. ఇతి = ఇది, ఉచితం = యుక్తము.

**సమాసములు :**

రదనచ్ఛదః : రదనయోః ఛదః = రదనచ్ఛదః

స్మరధనుః: స్మరస్య ధనుః = స్మరధనుః.

బంధూకమాలామయం : బంధూకానాం మాలా = బంధూకమాలా, బంధూకమాలాయాః వికారః = బంధూకమాలామయం.

అధరాధరతటాధస్సీమరేఖాలతా : అధరశ్చాసౌ అధరశ్చ = అధరాధరః, అధరాధరస్య తటః = అధరాధరతటః, అధరాధరతటస్య అధస్సీమా = అధరాధరతటాధస్సీమా, అధరాధరతటాధస్సీమాయాః రేఖా = అధరాధరతటాధస్సీమారేఖా. అధరాధరతటాధస్సీమారేఖైవ లతా = అధరాధరతటాధస్సీమారేఖాలతా.

తావకీ : తవ ఇయం = తావకీ.

మన్మథః : మన్మథస్య అయం = మాన్మథః.

కోణధనుష్మతీభిః : కోణశ్చ ధనుశ్చ = కోణధనుషీ. కోణధనుషీ ఆసాం అస్తీతి = కోణధనుష్మత్యః, తాభిః = కోణధనుష్మతీభిః.

**భావము :**

ఓ ప్రియురాలా ! నీ పై పెదవి దాసాని పూలమాలయగు మన్మథచాపము దాసానిపూవు వంకరగా నుండుటవలన మన్మథుని విల్లువలె నుండునని యర్థము. ఆ మన్మథుని విల్లునందు నీ క్రిందిపెదవికి దిగువనున్న ప్రదేశమున తీగవంటి యొక్క రేఖయే యల్లెత్రాడు, నీవాణి నిశ్చయముగా కామాద్వైతమును ప్రతిపాదించెడి ధనుర్వేదము. అధనుర్వేదము వీణెను వాదించెడి నక్కి యనబడు విల్లువలెనుండుదాని వలన నేర్పబడుట యుక్తమే కాని యిప్పటికిని యాధనుర్వేద

మా వీణెలకలవడలేదు. నీవాణి వీణానాదము కంటెను మిక్కిలి మధురమైనది. ధను ర్వేదము ధనుస్సును ధరించినవారిచేత నేయభ్యసింపబడుచుండుటయనునదియుక్తము కానియది స్వయముగా బట్టుబడనిచో దాని నభ్యసించుట యుక్తమని భావము.

శ్లో. స గ్రామ్యః స విదగ్ధ సంసది సదా గచ్ఛ త్యపాఙ్క్తేయతాం
తచ్చ స్పృష్టమపి స్మరస్య విశిఖా ముగ్ధే విగానోన్ముఖాః
యః కిం మధ్వితి నాధరం తవ కథం హేమేతి న త్వద్వపుః
కీదృఙ్ నామ సుధేతి పృచ్ఛతి న తే దత్తే గిరం చోత్తరమ్॥154

ప. వి. సః - గ్రామ్యః - సః - విదగ్ధసంసది - సదా - గచ్ఛతి - అపాఙ్క్తేయతాం - తత్ - చ - స్పృష్టం - అపి - స్మరస్య - విశిఖా - ముగ్ధే - విగానోన్ముఖాః - యః - కిం - మధు - ఇతి - న - అధరం - తవ - కథం - హేమ - ఇతి - న - త్వద్వపుః - కీదృక్ - నామ - సుధా - ఇతి - పృచ్ఛతి - న - తే - దత్తే - గిరం - చ - ఉత్తరం.

అర్థము: ముగ్ధే = ఓ సుందరీ !, యః = ఏ పురుషుడు, మధు = తేనె లేక మద్యము అనునది, కిం = ఎట్టిది, అని, పృచ్ఛతి = అడుగుచున్నవాని విషయమున, తవ = నీయొక్క, అధరం = క్రిందిపెదవియే మధువని, ఉత్తరం = సమాధానమును, న దత్తే = ఇయ్యడో, సః = ఆ పురుషుడు, గ్రామ్యః = పామరుడైనవాడు, అనగా చాతుర్యము లేనివాడు, (నీ నగరమున నివసింపదగినవాడు కాడు) (తథా = అట్లే) హేమ = బంగారు, కథం = ఎట్టిది, ఇతి = అని, పృచ్ఛతి = అడుగుచున్న జనము విషయమునందు, యః = ఎవడు, త్వద్వపుః = నీ శరీరమే బంగారు, ఇతి = అని ఉత్తరం = సమాధానమును, న దత్తే = ఈయడో, సః = ఆ జనము విదగ్ధ సంసది = పండితుల సభయందు, సదా = ఎల్లపుడు, అపాఙ్క్తేయతాం = పంక్తినుండి వెలివేయదగియుండుటను, యాతి = పొందుచున్నాడు. పండితుల పంక్తియందు గూర్చొనుట కతడు దగడని యర్థము. (తథా = అట్లే) సుధా నామ = ప్రసిద్ధమగు నమృతము, కీదృక్ = ఎట్టిది, ఇతి = అని, పృచ్ఛతి = ప్రశ్నించువాని విషయమునందు, యశ్చ = ఎవడు, తే = నీయొక్క, గిరం = వాణిని, ఉత్తరం =

శ్లో. మధ్యే బద్ధాణిమా యత్ సగరిమమహిమ శ్రోణి వక్షోజయుగ్మా
జాగ్రచ్చేతో వశిత్వా స్మితధృత లఘిమా మాం ప్రతీశిత్వ మేషి
సూక్తౌ ప్రాకామ్య రమ్యా దిశి విదిశి యశోలబ్ధకామావసాయా
భూతీ రష్టావపీశ స్తదదితముదితః స్వస్య శిల్పాయ తుభ్యమ్ 155

ప. వి. మధ్యే - బద్ధాణిమా - యత్ - సగరిమమహిమశ్రోణి వక్షోజయుగ్మా -
జాగ్రచ్చేతో వశిత్వా - స్మితధృత లఘిమా - మాం - ప్రతి -
ఈశిత్వం - ఏషి - సూక్తౌ - ప్రాకామ్య రమ్యా - దిశి - విదిశి -
యశోలబ్ధకామావసాయా - భూతీః - అష్టౌ - అపి - ఈశః - తత్ -
అదిత - ముదితః - స్వస్య - శిల్పాయ - తుభ్యం.

అర్థము : హే ప్రియే! = ఓ ప్రియురాలా!, త్వం = నీవు, యత్ = ఎందువలన, మధ్యే = ఉదరముపైన, బద్ధాణిమా, బద్ధ = ధరింపబడిన, అణిమా = అధికమైన సూక్ష్మత్వము గలిగిన యనగా కృశోదరీత్వము గల్గిన దానవు. (తథా = అట్లే) సగరిమ మహిమ శ్రోణి వక్షోజయుగ్మా, సగరిమ మహిమ = గురుత్వముతోడను అనగా భారము తోడను, గొప్పతనము తోడను గూడిన, శ్రోణి = నితమ్బ ప్రదేశము, వక్షోజ యుగ్మం = చనుదోయి గలదానవు, తథా = అట్లే, జాగ్రచ్చేతోవశిత్వా, జాగ్రత్ = స్ఫురించెడి, చేతః = మనస్సునందలి, వశిత్వా = ఇంద్రియ వశిత్వము, అనగా జితేన్ద్రియత్వము గల్గినదానవు అనగా పతివ్రతవు. తథా = అట్లే, స్మితధృత లఘిమా, స్మిత = చిరునగవునందు, ధృత = ధరింపబడిన, లఘిమా = అల్పత్వము గలదానవు, తథా = అట్లే, మాం = నలుడనైన నన్ను, ప్రతి = ఉద్దేశించి, ఈశిత్వం = ప్రభుత్వమును, అనగా ప్రాణేశ్వరీత్వమును, ఏషి = పొందుచున్నావు. తథా = అట్లే, సూక్తౌ = మాటల నేర్పరితనమునందు, ప్రాకామ్యరమ్యా; ప్రాకామ్య = ఆధిక్యముచే, రమ్యా = రమ్యతగలదానవు, అనగా వక్రోక్తిమున్నగు పలువిధములగు మాటలను వాడుటలో నేర్పరివని యర్థము. తథా = అట్లే, దిశి = తూర్పు మున్నగు దిక్కుల యందును, విదిశి = ఆగ్నేయము మున్నగు విదిక్కుల

యంపను. యశోలబ్ధకామావసాయా, యశః = సౌందర్యము మున్నగు వానివలని కీర్తిచే, లబ్ధ = పొందబడిన, కామ = యథేచ్ఛగల, అవసాయా = వ్యాప్తిగలదానవు, తత్ = అందువలన, ముదితః = నిన్ను సృజించి నీ సౌందర్యాదులచే హర్షించిన, ఈశః = శివుడు, అష్టౌఅపి = ఎనిమిదైన, భూతీః = తనయణిమాద్యైశ్వర్యములను, స్వస్య = తనయొక్క, శిల్పాయ = నిర్మాణమైన, తుభ్యం = నీకై, అదిత = ఇచ్చెను.

సమాసములు :

బద్ధాణిమా : బద్ధః అణిమా యయా సా = బద్ధాణిమా.
సగరిమ మహిమ శ్రోణివక్షోజ యుగ్మా : గరిమా చ మహిమా చ = గరిమమహిమానౌ, గరిమ మహిమభ్యాం సహ వర్తేతే ఇతి = సగరిమ మహిమనీ, వక్షోజయోః యుగ్మం = వక్షోజ యుగ్మం, శ్రోణిశ్చ వక్షోజ యుగ్మం చ = శ్రోణి వక్షోజ యుగ్మే, సగరిమమహిమనీ శ్రోణి వక్షోజ యుగ్మే యస్యాః సా = సగరిమమహిమ శ్రోణి వక్షోజ యుగ్మా.
జాగ్రచ్చేతోవశిత్వా : చేతసి వశిత్వం = చేతోవశిత్వం, జాగ్రత్ చేతో వశిత్వం యస్యాః సా = జాగ్రచ్చేతోవశిత్వా.
స్మిత ధృత లఘిమా : స్మితే ధృతః = స్మితధృతః, స్మితధృతః లఘిమా యస్యాః సా = స్మితధృత లఘిమా.
ఈశిత్వం : ఈశః అస్యాః అస్తీతి = ఈశీ, ఈశినః భావః = ఈశిత్వం, తత్ = ఈశిత్వం,
సూక్త్యా : శోభనా ఉక్తిః = సూక్తిః, తస్యాం = సూక్త్యా,
ప్రాకామ్యరమ్యా : ప్రకామస్య భావః = ప్రాకామ్యం, ప్రాకామ్యేన రమ్యా = ప్రాకామ్యరమ్యా.
యశోలబ్ధ కామావసాయా : యశసా లబ్ధః = యశోలబ్ధః, కామం అవసాయః = కామావసాయః, యశోలబ్ధః కామావసాయః యస్యాః సా = యశోలబ్ధ కామావసాయా.

**భావము :**

ఓ ప్రేయసీ! నీవు ఉదరప్రదేశమున కృశత్వమును ధరించి కృశోదరివి. పిఱుదులయందు భారమును, చనుదోయియందు వలుదతనమును వహించితివి. అట్లే మనస్సునందు నింద్రియనిగ్రహమును వహించిన పతివ్రతవు. అట్లే చిరునగవునందు చురుకుతనమును వహించితివి. మరియు నాయెడ స్వామిత్వమును వహించితివి. అట్లే మాటలనేర్పరితనము నందు అనగా వక్రోక్తి మున్నగు నానా విధములగు వచనచాతురిని ప్రయోగించుటలో మిక్కిలి నేర్పైనదానవు. తూర్పు మున్నగు దిక్కులయందును ఆగ్నేయము మున్నగు మూలలయందును నీయందలి సౌందర్యము మున్నగువానికి సంబంధించిన కీర్తి ప్రసరించుటచే యథేచ్ఛమైన వ్యాప్తిగలదానవు. అందువలన నిన్ను సృజించి నీసౌందర్యాదులను గాంచి హర్షించిన యీశ్వరుడు, తనవగు నణిమాద్యష్టైశ్వర్యములను తనశిల్పమైన నీకై యొసంగెను. కామావసాయమను నదియు నొకసిద్ధి యని చెప్పెదరు.

శ్లో. త్వద్వాచః స్తుతయే వయం న పటవః పీయూషమేవ స్తుమః
తస్యార్థే గరుడామరేన్ద్రసమరః స్థానే స జానేఽజని ।
ద్రాక్షాపానకమాన మర్దన సృజా క్షీరే దృథావజ్ఞయా
యస్మిన్నామ ధృతోఽనయా నిజపదప్రక్షాలనానుగ్రహః ॥156

ప. వి. త్వద్వాచః - స్తుతయే - వయం - న - పటవః - పీయూషమ్ - ఏవ - స్తుమః - తస్య - అర్థే - గరుడామరేన్ద్రసమరః - స్థానే - సః - జానే - అజని - ద్రాక్షాపానకమాన మర్దనసృజా - క్షీరే - దృథా వజ్ఞయా - యస్మిన్ - నామ - ధృతః - అనయా - నిజపదప్రక్షాలనానుగ్రహః.

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా!, వయం = నలుడుమున్నగు వారలము, త్వద్వాచః = నీమధురమైన వాక్కులను, స్తుతయే = పొగడుటకు, న పటవః = సమర్థులముకాము. (అందువలన) పీయూషమేవ = అమృతమునే,

స్తుమః = శ్లాఘింతుము, తస్య = ఆ యమృతముయొక్క, అర్థే = నిమిత్తమునందు, గరుడామరేన్ద్రసమరః, గరుడ = గరుడునికిని, అమరేన్ద్ర = ఇంద్రునకును, సమరః = యుద్ధము, అజని = ఏర్పడినది. (తత్ = అది) స్థానే = యుక్తము, (అని) జానే = తెలుసుకొనుచున్నాను. ద్రాక్షాపానకమానమర్దనసృజా, ద్రాక్షాపానక = పండినద్రాక్షపండ్లతో జేసిన పానకముయొక్క, మాన = మాధుర్యాధిక్యము లనెడి యహంకారమును, మర్దన = మర్దించుటను ననగా ఖండించుటను, సృజా = చేసెడి, క్షీరే = పాలయందు, దృఢావజ్ఞయా, దృఢ = దృఢమైన, అవజ్ఞయా = అనాదరము గలిగిన, అనయా = ఈ నీవాక్కుచే. యస్మిన్ = ఏ యమృతమునందు, నిజపదప్రక్షాలనానుగ్రహః, నిజపద = తనపాదములను, ప్రక్షాలన = కడుగుటచే, అనుగ్రహః = ప్రసాదము, ధృతో నామ = వహింపబడినదని భావింతును. మఱియు, యస్మిన్ = ఏ యమృతమునందు, అనయా = నీవాక్కుచే, నిజపదప్రక్షాళనానుగ్రహః, నిజ = తనదగు, పద = సుప్తిఙన్త రూపపదములను, ప్రక్షాలన = కడుగుటకు, అను = విదప, గ్రహః = గ్రహణము, ధృతో నామ = చేయబడినదై యున్నది. అమృతమునందు గడుగుటచేతనే దోషము లేకయు మధురముగను మాట్లాడుచున్నావని యర్థము. ద్రాక్షాపానకమునకంటెను, పాలకంటెను, నీవాణి మిక్కిలి తియ్యనిదని యర్థము. ప్రభువున కెవ్వనియెడ ననుగ్రహ మధికముగ నుండునో యతడే ప్రభువుయొక్క పాదముల నెట్లుకడుగునో యావిధముగ నమృతమునందు నీవాణి పదములను గడుగుకొనినదని యర్థము.

**సమాసములు :**

త్వద్వాచః : తవ వాక్ = త్వద్వాక్, తస్యాః = త్వద్వాచః.

గరుడామరేన్ద్రసమరః : అమరాణాం ఇన్ద్రః = అమరేన్ద్రః, గరుడశ్చ అమరేన్ద్రశ్చ = గరుడామరేన్ద్రౌ, గరుడామరేన్ద్రయోః సమరః = గరుడామరేన్ద్రసమరః.

ద్రాక్షాపానకమానమర్దనసృజా : ద్రాక్షాయాః పానకం = ద్రాక్షాపానకం, ద్రాక్షాపానకస్య మానః = ద్రాక్షాపానకమానః, ద్రాక్షాపానకమానస్య మర్దనం = ద్రాక్షాపానకమానమర్దనం, ద్రాక్షాపానకమానమర్దనం సృజతీతి = ద్రాక్షాపానకమానమర్దనసృక్, తయా = ద్రాక్షాపానకమానమర్దనసృజా.

దృఢావజ్ఞయా : దృఢా చ సా అవజ్ఞా చ = దృఢావజ్ఞా, తయా = దృఢావజ్ఞయా.

నిజపదప్రక్షాలనానుగ్రహః : నిజే చ తే పదే చ = నిజపదే, నిజాని చ తాని పదాని చ = నిజపదాని, నిజపదానాం ప్రక్షాలనం = నిజపదప్రక్షాలనం, నిజపదప్రక్షాలనమేవ అనుగ్రహః = నిజపదప్రక్షాలనానుగ్రహః, నిజపదప్రక్షాలనాత్ అనుగ్రహః = నిజపదప్రక్షాలనానుగ్రహః.

భావము;

ఓ ప్రేయసీ ! నలుడు మున్నగు మేమందరము నీ వాక్కును ప్రశంసింప సమర్థులము కాము, కాన నమృతమునే ప్రశంసించెదము. ఆ యమృతము కొఱకు గరుడునకును దేవేంద్రునికిని యుద్ధము జరిగినది. అది యుక్తమే ననియే మేము తెలుసుకొనుచున్నాము. నీ వాక్కు ద్రాక్షాపానకము యొక్క యహంకారమును మర్దించునది. దానికి పాలయందు ననాదరము దృఢమైనది. అనగా నది పాలను లెక్కింపదు. అట్టి నీవాక్కు తన పదములను అనగా తన పాదములను (తన శబ్దములను) ఆ యమృతమునందు కడిగి యనుగ్రహము నొసంగినది. అనగా తన పాదములను గడిగి ప్రసాద మొసంగినది. అట్లే యా యమృతము నందు తన సుబన్తతిఙన్త పదములను కడిగిన విదప వానిని గ్రహించినది. ఎవడు ప్రభువుయొక్క యనుగ్రహపాత్రుడో యతడే యాప్రభుని పదములను గడుగును గదా !

శ్లో. శోకశ్చేత్కోకయోస్త్వాం సుదతి!రుదతి తద్వ్యాహ రాజ్ఞాకరస్తే
గత్వా కుల్యా మనస్తం వ్రజతు మనునయే భానుమేత జ్జలస్థమ్।
బద్ధేయద్వ్యఞ్జలా వప్యనునయవిముఖఃస్యాన్మయైకగ్రహోఽయం
దత్త్వైవాభ్యాం తదమ్భోఽఞ్జలిమివహ భవతీంపశ్య మామేష్యమాణమ్॥ 157

ప. వి. శోకః - చేత్ - కోకయోః - త్వాం - సుదతి! - తుదతి - తత్ - వ్యాహర - ఆజ్ఞాకరః - తే - గత్వా - కుల్యాం - అనస్తం - వ్రజితుం - అనునయే - భానుం - ఏతజ్జలస్థం - బద్ధే - యది - అఞ్జలౌ - అపి - అనునయ విముఖః - స్యాత్ - మయా - ఏక గ్రహః - అయం దత్వా - ఏవ-ఆభ్యాం - తత్ - అమ్భోఽఞ్జలిం - ఇహ - భవతీం - పశ్య - మాం - ఏష్యమాణం.

అర్థము: హే సుదతి!=ఓ యందములైన దన్తములు గలదానా!, కోకయోః= చక్రవాకముల యొక్క, శోకః=విరహము వలని దుఃఖము, త్వాం= నిన్ను, తుదతి చేత్=పీడించు చున్నచో, తత్=అవుడు, వ్యాహర= చెప్పుము, ఏమనగా, తే=నీ యొక్క, ఆజ్ఞాకరః=ఆదేశమును చేసెడి (అహం=నేను) కుల్యాం = కాలువను గూర్చి, గత్వా = పోయి, ఏత జ్జలస్థం = ఈ కాలువ నీట ప్రతిబింబించిన, భానుం = సూర్యుని, అనస్తం=అస్త భిన్నమును, వ్రజితుం=పొందుటకు, అనగా నస్తాద్రిని బొందకుండుటకు, అనునయే = వినయముతో ప్రార్థింతును. నీవు అస్త మించినచో=చక్రవాకములకు పరస్పర వియోగము తప్పక కలుగును. కాన నస్తమింపవలదని వినయముతో ప్రార్థింతునని యర్థము. యది= ఒకవేళ, మయా = నలుడనను నాచే, అఞ్జలౌ= ప్రార్థనకు, దోసిలి, బద్ధేఽపి = బంధింపబడినను. ఏకగ్రహః = ఒక విషయమునందే పట్టుదల గల్గిన యనగా తన పట్టుదలను వదలని వాడును, ఏకగ్రహః= చన్దురిడు మున్నగు గ్రహములయందు ముఖ్యుడైనవాడునగు, అయం = ఈ సూర్యుడు, అనునయవిముఖః = నాప్రార్థనకు పెడ ముఖము గలవాడుగా, స్యాత్ యది=అయినచో, అనగా నాప్రార్థనను లెక్కింపక యస్తాచలమునకు వెడలినచో, ఇహ=ఈసాయంకాలమందు, అమ్భోఞ్జలిం, అమ్భః = ఉదకముయొక్క, అఞ్జలిం = దోసిలిని, ఆభ్యాం=ఈ చక్రవాకములకై, దత్వా = ఇచ్చి. (ప్రార్థనను దిరస్క రించిన సూర్యునకీయక) భవతీం=నిన్నుగూర్చి, ప్రత్యేష్యమాణం= తిరిగివచ్చుచున్న, మాం = నలుడనైన నన్ను, పశ్య = చూడుము,

సాయంసంధ్య నుపాసించుటకై మఱియొక విధముగా వెలుపలికి వెడలుట కనుమతి నభ్యర్థించెనని యర్థము.

సమాసములు:

కోకయోః : కోకశ్చ కోకీ చ = కోకౌ, తయోః = కోకయోః.

ఆజ్ఞాకరః : ఆజ్ఞాం కరోతీతి = ఆజ్ఞాకరః.

అనస్తం : న అస్తః = అనస్తః, తం అనస్తమ్.

ఏతజ్జలస్థమ్ : ఏతచ్చ తత్ జలం చ = ఏతజ్జలం, ఏతజ్జలే తిష్ఠతీతి = ఏతజ్జలస్థః, తం = ఏతజ్జలస్థమ్.

అనునయవిముఖః : అనునయే విముఖః = అనునయవిముఖః.

ఏకగ్రహః : ఏకః గ్రహః యస్య సః = ఏకగ్రహః, ఏకశ్చాసౌ గ్రహశ్చ = ఏకగ్రహః.

భావము :

ఓ సుదతీ! సూర్యాస్తమయముచే నేర్పడు చక్రవాకముల విరహదుఃఖము నిన్ను బీడించినచో నప్పుడు చెప్పుము. నీయాదేశమును బాలించెడి నేను కాలువను అనగా కృత్రిమనదిని గూర్చి పోయి, యా నదియందు బ్రతిబింబించిన సూర్యుని అస్తమింపకుండుటకై వినయముతో బ్రార్థింతును. ఒకవేళ నేనట్లు ప్రార్థించినను నతడు ఏకగ్రహుడై యనగా నొక్కపట్టుదలను వహించిన (ముఖ్యగ్రహుడైన) ఈ సూర్యుడు నా ప్రార్థనకు విముఖుడై యస్తాద్రిని బొందినచో నప్పుడు, ఈ సాయంకాలమునందు జలాఞ్జలిని నా ప్రార్థనను విననిసూర్యునకై యొసంగక, యీ చక్రవాకములకే యొసంగి నీ యొద్దకు మఱలి వచ్చెడి నన్ను గాంచుము. అని నలుడు దమయన్తికి జెప్పి సాయంసంధ్య నుపాసించుటకు భంగ్యంతరముతో వెలుపలికి బోవుట కనుమతికై దమయన్తిని గోరెనని యాశయము.

శ్లో. తదానన్దాయ త్వత్పరిహసితకన్దాయ భవతీ
నిజాలీనాం లీనాం స్థితిమిహ ముహూర్తం మృగయతామ్
ఇతి వ్యాజాత్ కృత్వాఽఽలిషవలిత చిత్తాం సహచరీం
స్వయం సోఽయం సాయన్తనవిధి విధిత్సుర్బహి రభూత్ ॥ 58

ప. వి. తత్ - ఆనన్దాయ - త్వత్పరిహసితకన్దాయ - భవతీ - నిజాలీనాం - లీనాం - స్థితిం - ఇహ - ముహూర్తం - మృగయతాం - ఇతి - వ్యాజాత్ - కృత్వా - ఆలిషు - వలిత చిత్తాం - సహచరీం - స్వయం - సః - అయం - సాయన్తన విధి విధిత్సుః - బహిః - అభూత్ -

**అర్థము :** హే దమయన్తి! = ఓ దమయన్తీ!, తత్ = అందువలన, ననగా నావిధముగా నూర్యోనునయము గావింపవలసియుండుటవలన, **భవతీ** = నీవు, త్వత్పరిహసితకన్దాయ, త్వత్ = నీయొక్క, పరిహసిత = పరిహాసమే, కందాయ = మూలముగాగల, ఆనందాయ = సంతోషమునకై, ఇహ = ఈ మేడయందే, నిజాఽఽలీనాం, నిజ = తన, ఆలీనాం = చెలికత్తెలకు, లీనాం = గూఢమైన, స్థితిం = ఉనికిని, ముహూర్తం = కొలదికాలము, మృగయతాం = వెదకవలసినది, ఇతి = ఇట్లు, వ్యాజాత్ = నెపమువలన, సహచరీం = దమయన్తిని, ఆలిషు = చెలికత్తెలవిషయమునందు, వలితచిత్తాం, వలిత = ఆసక్తమైన, చిత్తాం = మనస్సు గలదానినిగా, కృత్వా = చేసి, సః = ఆ, అయం = ఈ నలుడు, స్వయం = తాను, సాయన్తనవిధివిధిత్సుః, సాయన్తన = సాయంకాలపు, విధి = సంధ్యోపాసనాదికమును, విధిత్సుః = చేయగోరినవాడై, బహిః = వెలుపలికి, అనగా నాభవనమునుండి వెడలిన వాడుగా అభూత్ = ఆయెను.

**సమాసములు :**

త్వత్పరిహసితకన్దాయ : తవ పరిహసితం = త్వత్పరిహసితం, త్వత్పరిహసితం కన్దః యస్య సః = త్వత్పరిహాతకన్దః, తస్మై = త్వత్పరిహసితకన్దాయ.

నిజాఽఽలీనాం : నిజాశ్చ తాః ఆల్యశ్చ = నిజాఽఽల్యః. తాసాం = జాలీనాం.

వలితచిత్తాం : వలితాం చిత్తం యస్యాః సా = వలిత చిత్తా, తాం = వలితచిత్తాం.

సాయన్తన విధి విధిత్సుః : సాయం భవః = సాయన్తనః, సాయన్తన

శ్చాసౌ విధిశ్చ = సాయన్తన విధిః, విధాతు మిచ్ఛుః = విధిత్సుః, సాయన్తన విధేః విధిత్సుః=సాయన్తన విధి విధిత్సుః.

**భావము :**

ఓ దమయన్తీ! ఆ విధముగా సూర్యప్రార్థనను జేయవలసియుండుట వలన నీవు నీ పరిహాసము వలని యానందమునకై, యీ మేడయందే యొకచోట నీ చెలికత్తెలకు గానరాక దాగియుండుటకు స్థలము నన్వేషింపుము. అని ఆనెపముతో దమయన్తిని, చెలికత్తెల విషయము నందాసక్తురాలిని గావించి యా నలుడు సాయంకాలపు సంధ్యోపాసనాదివిధులను నిర్వహించుటకై యా మేడ నుండి వెలుపలికి వెడలెను.

శ్లో. శ్రీహర్షం కవిరాజ రాజి ముకుటాలఙ్కార హారస్సుతం
శ్రీహారః సుషువే జితేన్ద్రియ చయం మామల్లదేవీ చ యం
తస్యాఽగా దయమేక వింశ గణనః కావ్యేతి నవ్యే కృతౌ
భైమీ భర్తృచరిత్ర వర్ణనమయే సర్గో నిసర్గోజ్జ్వలః॥ 159

వ. వి. శ్రీహర్షం - కవిరాజరాజి ముకుటాలఙ్కార హారః - సుతం - శ్రీహారః - సుషువే - జితేన్ద్రియ చయం - మామల్లదేవీ - చ - యం - తస్య - అగాత్ - అయం - ఏకవింశగణనః - కావ్యే - అతినవ్యే - కృతౌ - భైమీభర్తృ చరిత్ర వర్ణన మయే - సర్గః - నిసర్గోజ్జ్వలః.

అర్థము : కవిరాజరాజిముకుటాలఙ్కారహారః, కవిరాజ = కవిశ్రేష్ఠుల యొక్క, రాజి=పఙ్క్తిలో, ముకుట=శ్రేష్ఠులైన వారికి, అలఙ్కార= భూషణమైన, హారః = వజ్రమణియైన, శ్రీహారః = శ్రీహారుడు, జితేన్ద్రియ చయం = జయింపబడిన యింద్రియ సమూహము గల్గిన, శ్రీహర్షం=శ్రీహర్షుడను పేరుగల, యం=ఏ, సుతం = కుమారుని, సుషువే = ఉత్పత్తి గావించెనో, మామల్లదేవీ చ = మామల్లదేవియను తల్లి, యంచ=ఏ, సుతం=కుమారుని, సుషువే=కనెనో, తస్య = ఆ శ్రీహర్షునికి సంబంధించిన, భైమీభర్తృచరిత్రవర్ణనమయే, భైమీభర్తృ = దమయన్తి భర్తయగు నలుని యొక్క, చరిత్ర =

చరిత్రమునకు, వర్ణనమయే = వర్ణనరూపమైన, అతినవ్యే = మిక్కిలి నూతనమైన, కావ్యే = కావ్యరూపమైన, కృతౌ = కృతియందు, ఏకవింశ గణనః, ఏకవింశ = ఇరువదొకటియని, గణనః = లెక్కగలిగిన, నిసర్గోజ్జ్వలః = స్వాభావరమ్యమైన, సర్గః = సర్గము, అగాత్ = గడచినది.

**సమాసములు :**

ఏకవింశగణనః : ఏకవింశతిః గణనా యస్య సః = ఏకవింశగణనః.

భైమీభర్తృచరిత్రవర్ణనమయే : భైమ్యాః భర్తా = భైమీభర్తా, భైమీభర్తుః చరిత్రం = భైమీభర్తృ చరిత్రం, భైమీభర్తృ చరిత్రస్య వర్ణనం = భైమీభర్తృచరిత్ర వర్ణనం, భైమీభర్తృచరిత్ర వర్ణనం రూపం యస్య తత్ = భైమీభర్తృచరిత్రవర్ణనమయం, తస్మిన్ = భైమీభర్తృ చరిత్రవర్ణనమయే.

తక్కిన విగ్రహ భావాదులు పూర్వసర్గాంత్య శ్లోకములకువలె జూచుకొన వలయును.

ఇతి

శ్రీ మదాత్రేయగోత్ర శ్రీ మదుదాలినృసింహశాస్త్రితనూజ

విక్రమసింహపురీ వేద సంస్కృత కళాశాలా

భూత పూర్వ ప్రధానోపాధ్యాయ

శ్రీ సుబ్బరామశాస్త్రివిరచితమగు

నైషధాంధ్ర వ్యాఖ్యకు

ఏకవింశ సర్గ

సమాప్తమ్

# శ్రీహర్ష నైషధము

## ఆంధ్ర వ్యాఖ్య

## ద్వావింశ సర్గ

శ్లో. ఉపాస్య సాన్ధ్యం విధి మన్తిమాశా
రాగేణకాన్తాధర చుమ్బిచేతాః।
అవాప్తవాన్ సప్తమభూమిభాగే
భైమీధరం సౌధ మసౌ నరేన్ద్రః ॥ 1

ప. వి. ఉపాస్య - సాన్ధ్యం - విధిం - అన్తిమాశారాగేణ - కాన్తాధరచుమ్బిచేతాః - అవాప్తవాన్ - సప్తమభూమిభాగే - భైమీధరం - సౌధం - అసౌ - నరేన్ద్రః.

అర్థము: అసౌ = ఈ, నరేన్ద్రః = నలమహారాజు, అన్తిమాశారాగేణ, అన్తిమాశా = సాయంసంధ్యకు సంబంధించినందువలన కడపటిదికైన పడమటిదిక్కుయొక్క, రాగేణ = ఎఱ్ఱనివన్నె యనెడు కారణముచే, కాన్తాధరచుమ్బిచేతాః, కాన్తా = ప్రియురాలియొక్క, అధర = క్రిందిపెదవిని, చుమ్బి = స్మరించు, చేతాః = మనసు గలవాడై, యనగా సంధ్యారాగముతో సమానవర్ణముగల దమయన్తియొక్క క్రిందిపెదవిని స్మరించుచున్నవాడై, యామెయొక్క వియోగమునకు దాలజాలనందువలన బయట నుండుట కసమర్థుడై యామె యున్నటువంటి, సప్తమభూమిభాగే = ఏడవ కక్ష్యయందున్న, భైమీధరం, భైమీ = దమయన్తియొక్క, ధరం = పర్వతరూపమైన, సౌధం = మేడను, సాంధ్యం = సంధ్యాకాలమునకు సంబంధించిన, విధిం = క్రియను, ఉపాస్య = ఉపాసించి, అవాప్తవాన్ = పొందెను.

**సమాసములు :**

సాన్ధ్యం : సంధ్యాయాం భవః = సాన్ధ్యః, తం = సాన్ధ్యం.
అ న్తిమాశారాగేణ : అన్తిమా చ సా ఆశా చ = అన్తిమాశా, అన్తిమా శాయాః రాగః = అన్తిమాశారాగః, తేన = అన్తిమాశారాగేణ.
కాన్తాధరచుమ్బిచేతాః : కాన్తాయాఃఅధరః = కాన్తాధరః, కాన్తాధరంచుమ్బతీతి = కాన్తాధరచుమ్బి, కాన్తాధరచుమ్బి చేతః యస్య సః = కాన్తాధరచుమ్బిచేతాః.
స ప్తమభూమిభాగే : భూమేః భాగః = భూమిభాగః, స ప్తమ శ్చాసౌ భూమిభాగశ్చ = స ప్తమభూమిభాగః, తస్మిన్ = స ప్తమభూమిభాగే.
భై మీధరం : భైమ్యాః ధరః = భైమీధరః, తం = భైమీధరమ్.
నరేన్ద్రః : నరాణా మిన్ద్రః = నరేన్ద్రః, తం = నరేన్ద్రమ్.

**భావము :**

ఈ నలమహారాజు పడమటిదిక్కునందలి సంజకెంజాయను జూచుటవలన నట్టి కెంజాయగలిగిన ప్రియురాలియొక్క పెదవిని స్మరించుచు దానిని పానము చేయగోరి, తొలుత సాయంకాలపుసంధ్యను నెరవేర్చినవాడై యాదమయన్తి యొక్క యెడబాటును సైప నశక్తుడై యేదవయంతస్తునం దామె నివసించుచున్న మేడను ప్రవేశించెను.

శ్లో. ప్రత్యుద్వ్రజన్త్యా ప్రియయా విము క్తం
పర్యఙ్క మఙ్కస్థిత సజ్జశయ్యమ్ ।
అధ్యాస్యతా మప్యధివాస్య సోఽయం
సన్ధ్యా ముపశ్లోకయతి స్మ సాయమ్ ॥ 2

ప. వి. ప్రత్యుద్వ్రజన్త్యా - ప్రియయా - విము క్తం - పర్యఙ్కం - అఙ్కస్థిత సజ్జశయ్యమ్ - అధ్యాస్యతామ్ - అపి - అధివాస్య - సః - అయం - సన్ధామ్ - ఉపశ్లోకయతి - స్మ - సాయమ్.

అర్థము: సః = ఆ, అయం = ఈనలుడు, ప్రత్యుద్వ్రజన్త్యా = తన నెదుర్కొను చున్న, ప్రియయా = ప్రియురాలగు దమయన్తిచే, విము క్తం = విడువబడి

నదియు, అఙ్కస్థితసజ్జశయ్యం, అఙ్క = మధ్యభాగమునందు, స్థిత = ఉంచబడి,సజ్జ = సిద్ధమైన, శయ్యం = పడక గలిగిన, పర్యఙ్కం = మంచమును, అధ్యాస్య = ఎక్కి, అనగా అధిష్ఠించి, తామపి = ఆదమయన్తినిసైతము, అధివాస్య = కూర్చుండబెట్టి,సాయం = సాయంకాలమునకుసంబంధించిన, సంధ్యాం = రేయింబవళ్ళకు సంబంధించిన సంధిముహూర్తమును, ఉపశ్లోక యతి స్మ = స్తుతించుచుండెను.

**సమాసములు :**

అఙ్కస్థితసజ్జశయ్యం : అఙ్కే స్థితా = అఙ్కస్థితా, అఙ్కస్థితా చ సా సజ్జా చ = అఙ్కస్థితసజ్జా, అఙ్కస్థితసజ్జా శయ్యా యస్య సః = అఙ్కస్థితసజ్జశయ్యః, తమ్ = అఙ్కస్థితసజ్జశయ్యమ్.

**భావము :**

ఈ నలమహారాజు తనకు మర్యాద జేయుటకై ఎదురువచ్చుచున్న ప్రియురాలగు దమయన్తిచే విడువబడినదియును, మధ్యభాగమునందు పరచిన పడక గలదియునగుమంచమున తాను గూర్చొని తనప్రక్క ప్రియురాలగు దమయన్తిని సైతము కూర్చుండ బెట్టుకొని సాయంకాలపు రేయింబవళ్ళ సంధిముహూర్తమును స్తుతి జేయుచుండెను.

శ్లో. విలోకనేనానుగృహాణ తావ
ద్దిశం జలానా మధిపస్య దారాన్ ।
అఙ్ఖాలి లాక్షాపయసేవ యేయ
మపూరి పఙ్క్త్రైరివ కుఙ్కుమస్య. ॥ 3

ప. వి. విలోకనేన - అనుగృహాణ - తావత్ - దిశం - జలానాం - అధిపస్య- దారాన్ - అఙ్ఖాలి - లాక్షాపయసా - ఇవ - యా - ఇయం -అపూరి - పఙ్క్త్రైః - ఇవ - కుఙ్కుమస్య.

అర్థము: హేప్రియే! = ఓప్రియురాలా!త్వం = నీవు,జలానామ్ = ఉదకములకు, అధిపస్య = ప్రభువైన వరుణునియొక్క, దారాన్ = భార్యయైన, దిశం = పడమటిదెసను, విలోకనేన = చూచుటచే, అనుగృహాణ

తావత్ = ముందు అనుగ్రహించుము, తొలుత జూచి యనుగ్రహించుము. తరువాత వర్ణనతో యనుగ్రహింపుము. లేదా ఎంతకాలములోపల జంద్రోదయాదులచే తూర్పునందు సౌందర్య మేర్పడునో, అంతలోపల సంధ్యారాగముచే సౌందర్యమును వహించిన పడమటిదిక్కును జూడుమని గాని తావత్ శబ్దార్థము. "లడయో రభేదః" యను న్యాయము ననుసరించి "జలానాం" అనునది "జడానాం" యను మార్పు పొందగా జడుల కధిపతి యైన వరుణుని భార్య దుఃఖించుచున్నది. అట్టి దుఃఖితురాలగు నామెను గాంచి యోదార్చుమని యర్థము. యా = ఏ, ఇయం = ఈపడమటిదెస, లాక్షాపయసా = లత్తుకరసముచే, అక్తాఽఽవ = కడుగబడినదో, యనునట్లున్నది. (తథా = అట్లే) కుఙ్కుమస్య = కుఙ్కుమ పువ్వుయొక్క, పఙ్కైః = అడుసులచే, అపూరీవ = నింపబడినదో యనునట్లున్నది. ఈ విధముగా నెఱ్ఱనివన్నెగలదిగా గనబడుచున్నది. కాన రమ్యమైన యీ పడమటిదిక్కును జూడుమని యర్థము.

**సమాసములు :**

లాక్షాపయసా : లాక్షాయాః పయః = లాక్షాపయః, తేన = లాక్షాపయసా.

**భావము :**

ఓ ప్రేయసీ! నీవు జలాధిపతియగు (జడాధిపతియగు) వరుణునిభార్యయైన పడమటిదిక్కును దొలుత జూచి యనుగ్రహింపుము. పిదప దానిని వర్ణించి యనుగ్రహింపుము. (జడుల కధిపతియగు వానికి భార్యయై దుఃఖించుచున్న యామెను జూచి యోదార్చుమనియు నర్థము) ఈపడమటిదిక్కు సంధ్యారాగముచే నెఱ్ఱనైనదై లత్తుకరసముచే గడుగబడినదిగను, కుఙ్కుమపఙ్కముచే నింపబడినదిగను, గాన వచ్చుచున్నది. కాన నది మిక్కిలి రమణీయమై యున్నది. అందువలన తొలుత దీనిని జూడుము. తర్వాత చంద్రోదయాదులచే శోభనొందెడి తూర్పుదెసను జూడ వచ్చునని యాశయము.

శ్లో. ఉచ్చైస్తరా దమ్బరశైలమౌలే
శ్చ్యుతోరవి ర్గైరికగణ్డశైలః ।
తస్యైవ పాతేన విచూర్ణితస్య
సన్ధ్యారజోరాజి రిహోజ్జిహీతే. ॥ 4

ప. వి. ఉచ్చైస్తరాత్ - అమ్బరశైలమౌలేః -చ్యుతః -రవిః - గైరికగణ్డశైలః- తస్య - ఏవ - పాతేన- విచూర్ణితస్య-సన్ధ్యారజోరాజిః - ఇహ-ఉజ్జిహీతే.

అర్థము: హేప్రియే!= ఓ ప్రియురాలా! రవిః = సూర్యుడనెడి, గైరికగణ్డశైలః. గైరిక = గైరికమనెడి ధాతువునకు సంబంధించిన, గణ్డశైలః = కేవల శిలాపర్వతము లేదా పెద్దబండ, ఉచ్చైస్తరాత్ = మిక్కిలి యెత్తైనట్టి, అమ్బరశైలమౌలేః, అమ్బరశైల = ఆకాశమనెడి పర్వతముయొక్క, మౌలేః = శిఖరమునుండి, చ్యుతః = విడువబడినది, పాతేన = అట్లు పడుటచే, విచూర్ణితస్య = పొడిగా జేయబడిన, తస్యైవ = ఆపెద్దబండకు సంబంధించిన, సంధ్యారజోరాజిః, సంధ్యా = సంధ్యయనెడి, రజోరాజిః, రజ = పొడియొక్క, రాజిః = వర్కి, ఇహ = ఈసాయంకాలమందు. లేదా పడమటివైపునయందు, ఉజ్జిహీతే = పైకి ప్రసరించుచున్నది. అస్తమయ కాలమందు సూర్యుడెఱ్ఱగా నుండుటవలనను, సతడు ఆకాశమనెడి పర్వతము నుండి పడుటవలనను నతనికి గణ్డశైలత్వ మేర్పడినది. ఎత్తైన ప్రదేశము నుండి క్రిందపడిన పెద్దశిల చూర్ణమగుచున్నది. చూర్ణమైన దానిధూలి పైకి ప్రసరించుచున్నది. ఆధూలియే సంధ్యారాగమై పైకి ప్రసరించుచున్నదని యర్థము.

**సమాసములు :**

ఉచ్చైస్తరాత్ : అత్యన్త ముచ్చైః = ఉచ్చైస్తరః, తస్మాత్ = ఉచ్చైస్తరాత్.

అమ్బరశైలమౌలేః : అమ్బరమేవ శైలః = అమ్బరశైలః, అమ్బరశైలస్య మౌలిః = అమ్బరశైలమౌలిః, తస్మాత్ = అమ్బరశైలమౌలేః.

గైరికగణ్డశైలః : గైరికస్య గణ్డశైలః = గైరికగణ్డశైలః.

సంధ్యారజోరాజిః : రజసాం రాజిః = రజోరాజిః, సంధ్యైవ రజో రాజిః = సంధ్యారజోరాజిః.

**భావము :**

ఓ ప్రియురాలా! సూర్యుడనెడి గైరిక ధాతువునకు జెందిన యొక పెద్దశిల యాకసమనెడి పర్వతశిఖరమునుండి దిగుసబడినదై చూర్ణమై పోయినది. ఆ చూర్ణమే పడమటిదెసయందు సంధ్యారాగమై పైకి ప్రసరించుచున్నది.

శ్లో. అస్తాద్రిచూడాలయ పక్కణాలి
చ్ఛేకస్య కిం కుక్కుట పేటకస్య ।
యామాన్తకూజోల్లసితైః శిఖౌఘైః
దిగ్వారుణీ ద్రాగరుణీ కృతేయమ్ ॥ 5

ప. వి. అస్తాద్రిచూడాలయ పక్కణాలిచ్ఛేకస్య - కిం - కుక్కుటపేటకస్య - యామాన్త కూజోల్లసితైః-శిఖౌఘైః - దిక్-వారుణీ - ద్రాక్-అరుణీ కృతా - ఇయమ్.

అర్థము: హేప్రియే = ఓ ప్రియురాలా!, అస్తాద్రి చూడాలయ పక్కణాలిచ్ఛేకస్య = అస్తపర్వతపు శిఖరమందలి శబరవాటికలయందు ఆసక్తిగల; కుక్కుట పేటకస్య, కుక్కుట = కోళ్ళయొక్క, పేటకస్య = సమూహముయొక్క, యామాన్తకూజోల్లసితైః, యామాన్త = జాముముగియునప్పటి, కూజా = కూతవలన, ఉల్లసితైః = ప్రకాశించెడి యనగా కొంచె మెత్తైనవై దాసాని పూవులతో సమానముగా ప్రకాశించెడి, శిఖౌఘైః, శిఖా = తలయందున్న యెఱ్ఱని కేసరములయొక్క, ఓఘైః = సమూహములచే, ఇయం = ఈ, వారుణీ = వరుణునికి సంబంధించిన, దిక్ = దెస, ద్రాక్ = వెంటనే, అరుణీకృతా కిం? = ఎఱ్ఱనిదిగా జేయబడినదా యేమి?

**సమాసములు :**

అస్తాద్రిచూడాలయపక్కణాలిచ్ఛేకస్య : అస్తాద్రేః చూడా = అస్తాద్రి చూడా, అస్తాద్రిచూడా ఆలయః యస్య సః = అస్తాద్రిచూడాలయః, అస్తాద్రిచూడాలయశ్చాసౌ పక్కణశ్చ = అస్తాద్రిచూడాలయపక్కణః,

అస్తాద్రిచూడాలయపక్కణస్య ఆలిః = అస్తాద్రిచూడాలయపక్కణాలిః, అస్తాద్రిచూడాలయపక్కణాలౌ ఛేకః = అస్తాద్రిచూడాలయపక్కణాలిచ్ఛేకః, తస్య = అస్తాద్రిచూడాలయపక్కణాలిచ్ఛేకస్య.

కుక్కుటపేటకస్య : కుక్కుటానాం పేటకం = కుక్కుటపేటకం, తస్య = కుక్కుటపేటకస్య.

యామాన్తకూజోల్లసితైః : యామస్య అన్తః = యామాన్తః, యామాన్తస్య కూజాః = యామాన్తకూజాః, యామాన్తకూజయా ఉల్లసితాః = యామాన్తకూజోల్లసితాః, తైః = యామాన్తకూజోల్లసితైః.

శిఖౌఘైః : శిఖానాం ఓఘాః = శిఖౌఘాః, తైః = శిఖౌఘైః.

వారుణీ : వరుణస్య ఇయం = వారుణీ.

అరుణీకృతా : అనరుణా అరుణా సమ్పద్యమానా కృతా = అరుణీకృతా.

భావము :

ఓ ప్రియురాలా! అస్తపర్వతశిఖరమున నెలకొనిన శబరవాటికలయందు ఆసక్తిగల కోళ్ళు జాముముగియునపుడు ప్రకృతము సాయంకాలమునందు కూయునపుడు నిక్కబెట్టబడిన నెత్తిపైని యెఱ్ఱనిజాలుచే పడమటిదిక్కును వెంటనే యెఱ్ఱబరుచుచున్నవి. సూర్యుడస్తమించు సమయమునందు అస్త్రాదియందు నెలకొనిన శబరవాటికయందున్న కోళ్ళగుంపు నాలవజాము ముగియుటవలన తమతలల పైని యెఱ్ఱనిజుట్టును నిక్కించి కూయుచుండగా వాని యెఱ్ఱనిజాలుచే పడమటివైస యెఱ్ఱబారుటయే సంధ్యారాగముగా భావింపబడినది.

శ్లో. పశ్య ద్రుతాస్తంగత సూర్యనిర్య
త్కరావలీహైఙ్గుల వేత్రయాఽత్ర ।
నిషిధ్యమానాఽహని సంధ్యయాఽపి
రాత్రిప్రతీహార పదేఽధికారమ్ ॥ 6

ప. వి. పశ్య - ద్రుతాస్తంగతసూర్యనిర్యత్కరావలీహైఙ్గులవేత్రయా - అత్ర - నిషిధ్యమానాఽహని - సన్ధ్యయా-అపి, రాత్రి ప్రతీహారపదే - అధికారమ్.

అర్థము: ద్రుతాస్తంగత సూర్యనిర్యత్కరావలీ హైఙ్గులవేత్రయా, ద్రుత = శీఘ్రముగా, అస్తంగత = అస్తమించిన, సూర్య = సూర్యునినుండి, నిర్యత్ = వెల్వడు, కరావలీ = కిరణపరమ్పరయనెడి. హైఙ్గుల = హింగులమనెడి వస్తువుచే రంగువేయబడిన, వేత్రయా = బెత్తముగల్గిన, సంధ్యయా = సంధ్యచే, అత్ర = ఈ సాయంకాలమందు, నిషిధ్యమానాహని; నిషిధ్యమాన = నిషేధింపబడుచున్న, అహని = పగలు గలిగిన. రాత్రిప్రతీహారపదే, రాత్రి = చంద్రుని భార్యయైన రాత్రియనెడి నాయికకు సంబంధించిన, ప్రతీహార = ద్వారపాలకునియొక్క, పదే = స్థానమందు, అధికారమపి = అధికారమును సైతము, పశ్య = చూడుము.

**సమాసములు :**

ద్రుతాస్తంగతసూర్యనిర్యత్కరావలీహైఙ్గులవేత్రయా : ద్రుతం = అస్తంగతః = ద్రుతాస్తంగతః, ద్రుతాస్తంగతశ్చాసౌసూర్యశ్చ = ద్రుతాస్తంగతసూర్యః. ద్రుతాస్తంగతసూర్యాత్ నిర్యన్తః = ద్రుతాస్తంగతసూర్యనిర్యన్తః, ద్రుతాస్తంగతసూర్యనిర్యన్తశ్చ తే కరాశ్చ = ద్రుతాస్తంగతసూర్యనిర్యత్కరాః, ద్రుతాస్తంగత సూర్యనిర్యత్కరాణాం ఆవలీ = ద్రుతాస్తంగతసూర్యనిర్యత్కరావలీ, హింగులయారక్తం = హైఙ్గులం, హైంగులం చ తత్ వేత్రం చ = హైఙ్గులవేత్రం, ద్రుతాస్తంగతసూర్యనిర్యత్కరావల్యేవ హైఙ్గులవేత్రం యస్యాః సా = ద్రుతాస్తంగతసూర్యనిర్యత్కరావలీ హైఙ్గులవేత్రా, తయా = ద్రుతాస్తంగతసూర్యనిర్యత్కరావలీహైఙ్గులవేత్రయా.

నిషిధ్యమానాహని : నిషిధ్యమానః అహః యస్మిన్ తత్ = నిషిధ్యమానాహః, తస్మిన్ = నిషిధ్యమానాహని.

రాత్రిప్రతీహారపదే : రాత్రేః ప్రతీహారః = రాత్రిప్రతీహారః, రాత్రిప్రతీహారస్య పదం = రాత్రిప్రతీహారపదం, తస్మిన్ = రాత్రిప్రతీహారపదే.

**భావము :**

సూర్యుడస్తమించగనే వెల్వడునట్టి కెంజాయగల కిరణములు హింగుళమను ద్రవ్యముచే రంగువేయబడిన బెత్తములవలె నున్నవి. అట్టి బెత్తములను

చేయూనిన సంధ్య, చంద్రుని భార్యయగు రాత్రియనెడి నాయికకు పగటిని ప్రవేశింపనీయక నిషేధించెడి ద్వారపాలకురాలుగా నియమింపబడినది. స్త్రీలకు స్త్రీయే ద్వారపాలికగా నియమింపబడుట యుక్తముగదా! ద్వారపాలికకు చేత బెత్తముండునుకదా? కాన సంధ్యయను స్త్రీ రాత్రినాయికకు ద్వారపాలికయొక్క యధికారమును వహించి సూర్యకిరణ మనెడి యెఱ్ఱనిబెత్తము చేబూని తన నియోగమును నిర్వహించుచున్నదని యర్థము. "తిర్యక్కర" యను పాఠాన్తరము ననునరించినచో అడ్డముగానున్న కిరణములని యర్థము. సూర్యకిరణములు సాయంకాలమున నడ్డముగానుండుట ప్రసిద్ధము. బెత్తముకూడా నెవరినిలోనికి రానీయక యడ్డముగా బెట్టబడును. అనగా సూర్యు డస్తమించెను. పగలు గడచినది. రాత్రి యేతెంచినది అని సూచితము.

శ్లో. మహానటః కిం ను పభానురాగే
సంధ్యాయ సంధ్యాం కునటీమపీశాం ।
తనోతి తన్వా వియతాఽపి తార
శ్రేణిస్రజా సాంప్రత మజ్గహారమ్॥ 7

ప. వి. మహానటః - కిం - ను - సభానురాగే - సంధ్యాయ - సంధ్యాం - కునటీం - అపి - ఈశాం - తనోతి - తన్వా - వియతా - అపి - తారశ్రేణిస్రజా - సాంప్రతం - అజ్గ - హారమ్.

అర్థము: అజ్గ = ఓ ప్రియమైన దమయన్తీ! మహాన్ = సంధ్యోపాసనాదులయందు మిక్కిలి శ్రేష్ఠమును, అటః = నడచుచున్న సాయంకాలము, లేదా, మహానటః, మహా = గొప్పవాడగు పరమేశ్వరుడే, నటః = నటుడుగా గలిగిన, (సాయంకాలమువందు శివుడు నృత్యము చేయునుగదా!) సః = ప్రకృతమైన సాయన్తనసంధ్యాకాలము, భానురాగే, భాను = సూర్యునికి, రాగే సతి = ఎఱ్ఱదన మేర్పడగా (అస్తమయమైన పిదప సూర్యుని ఎఱ్ఱదనము మాత్రమే మిగిలియుండగా కొంచెము పసుపువన్నెయు నెఱుపువన్నెయు గలిగిన) సంధ్యాకాల మనెడి, కునటీం = మనశ్శిలారూపము గలిగిన, (తథా = అట్లే) ఈశా మపి = తన కాలునికి(కాలమునకు) స్వామినియును

మరియును పితృదేవతలకు దల్లిగను బ్రహ్మకు దేహముగను నుండుట వలన దేవతారూపముగలదియును (సమృద్ధిగలదియును) నగు నా సంధ్యను, సంధ్యాయ = చక్కగా ధ్యానించి లేదా ఆలోచించి, సాంప్రతమ్ = ఇపుడు, తన్వా = కృశించిన, (కొంచెము వెలికివచ్చుట చేతగాని సంధ్యారాగముచే గప్పబడిన కాంతిగలిగియుండుటచేతకాని) వియతాపి = గగనరూపముగలదియును ననగా గగనము నంతటిని వ్యాపించినదియును లేదా, అవియతా, అ = సమగ్రముగా వ్యాపింపబడిన, వియతా = ఆకసము గలదియుననగు, తారశ్రేణిస్రజా, తారశ్రేణి = నక్షత్రపంక్తి యనెడి, స్రజా = పుష్పమాలచే, హారం = హారమును, తనోతి కిం ను = రచించుచున్నదా యేమి? లేదా, తారశ్రేణిస్రజా, తార = శుద్ధములగు మౌక్తికములయొక్క, శ్రేణి = పఙ్క్తిగలిగిన, స్రజా = మాలచే, సంధ్యా = సంధ్యాకాలము, సంధ్యాయ = హారము చేయుట యుక్తమని ఆలోచించి, నక్షత్రపరంపరనే, హారం = హారముగా, తనోతి కిం ను = చేయుచున్నదా యేమి? అనగా సంధ్యా రాగము కొంచెము మిగిలియున్నదని యర్థము. ముత్తెములతో సమానము లగు నక్షత్రములు కొంచెము కనబడజొచ్చిన వని యర్థము. సన్నని నక్షత్రములచే గూడిన గగనముచే హారము చేయునట్లున్నదని గాని యర్థము. ఇటువంటి సంధ్యను గాంచి యూరక యుండలేదు. మఱేమనగా నౌచిత్యము ననుసరించి విశిష్టమగు నక్షత్రపఙ్క్తియనెడి మాలచే హార మునుగూడ జేయుచున్నదని గాని "అపి" శబ్దార్థము. మఱియు, సః = ఆప్రసిద్ధుడగు, మహానటః = తాండవనృత్తమును చేయునట్టి శివుడు, భానురాగే సతి = సూర్యునికి నెఱ్ఱదన మేర్పడగా ననగాసూర్యునియొక్క, నర్ధభాగ మస్తమింపగా నా సంధ్యాసమయమందు మనశ్శిలతో సమానమగు రంగుగలదియు కొలదికాలమే యుండుటవలన, కునటీం = కుత్సిత నర్తకీ రూపముగల, ఈశాం = దేవియగు, సంధ్యాం = సంధ్యను, సంధ్యాయ = చక్కగా ధ్యానము గావించి, యనగా సాయంసంధ్యావందనమును గావించి యెనిమిది విధములగు మూర్తులందు తారాపంక్తియే మాలగా గలిగిన యా మూర్తమైన గగనరూపమైన మూర్తితో నిపుడు సంధ్యా

వందనము గావించి విదప, అఙ్గహారం = ముఖము, హస్తములు, ప్రక్కలు మున్నగు నవయవములను తాలమునకు సమానముగా, తనోతి కిం ను = విసురుచున్నాడాయేమి? యని యర్థము. అమూర్తమగు నాకసము నఙ్గహారముగా జేయుట చిత్రముకాన నీవిరోధమును 'అపి' శబ్దము సూచించుచున్నది. కేవలము చంద్రుడు సర్పములు మున్నగువానితో భూషింపబడిన శరీరముతో యఙ్గహారము చేయుటలేదు. మరేమనగా నష్ట మూర్తులలో నొక్కటైన గగనమూర్తితోడను నఙ్గహారము చేయుచున్నా డనెడి సముచ్చయార్థము కాని అపిశబ్దమునకు చెప్పవలయును. ఈశ్వరుడు సాయంకాలమునందు నృత్యము చేయును. భానురాగే = సూర్యునికెంజాయ వ్యాపింపగా మనశ్శిలతో సమానమగు రంగుగల, సంధ్యామపి = సంధ్యా రూపమును గలిగిన, ఈశాం = తన సహచరియగు పార్వతిని, సంధ్యాయ = ఆలోచించి విశిష్టమైన గగనరూపమగు దేహముతోడనే నఙ్గ హారముగను గావించుచున్నాడు. పార్వతియెదుట కూడా శివుడు నాట్యము చేయును. మఱియు, మహాన్ = మిక్కిలి ప్రవీణత గలిగిన, నటః = నటుడు, కునటీం = అసమర్థురాలగు నటిని, సంధ్యాం = వయస్సంధి యందున్న దానిని లేదా రసభావములసంధి యందున్నదానిని లేదా రసభా వముల నెఱింగినదానిని, సభానురాగే = సభయొక్క, యనురాగమందు ననగా సభారంజనమునందు, ఈశాం = సమర్థమైనదానినిగా సంధ్యాయ = ఆలోచించి, వియతా = ఆకసముతో సమానముగా నతివిశాలమైన, తార శ్రేణిస్రజా = మిక్కిలిశుద్ధములగు ముత్తెముల పరమ్పరయొక్క, రూపము గలిగిన మాలతో గూడిన, తన్వా = శరీరముతో నఙ్గహారమును, తనోతి = చేయుచున్నాడు. (ఇది) అసాంప్రతం కిం? = అయుక్తమా యేమి? కాని యది యుక్తమే. ఏలయనగా రసభావములను గల్గించెది యామెచే సభా రంజన మేర్పడినను నాట్యమందలి నేర్పుచేతను చక్కగా రంజన మేర్పడుటకు స్వయముగా నఙ్గహారమును జేయుట యుక్తమేగదా! మఱియు మహానర్తకుడు, సంధ్యాం = వయస్సంధియందుగాని రసభావసంధియందు గాని, యున్నదియును నష్టే సమృద్ధిగలదియును నగు స్త్రీని, కునటీం = నాట్యముతెలియనిదానినిగా, సంధ్యాయ = తెలిసికొని, సభానురాగే =

సభారంజనమును నిమిత్తముగావించుకొని విశిష్టమగు, తన్వా = దేహముతో తాను, అఙ్గహారం = అఙ్గవిన్యాసమును, తనోతి = చేయుట యనువది, అపాంప్రతం కిం ను = అయుక్తమా యేమి? కాని అయుక్తము గాదు. కాని యామెకు నాట్యకౌశలము లేనందువలన సభను రంజింపజేయుట యందు సామర్థ్యములేదు గాన సభను రంజింపచేయుటకై స్వయముగనే నేర్పుతో నాట్యము గావించుట యుక్తమే గదా!

మఱియు

మహాన్ = అతిసమృద్ధిగల మరియొకడు, అటః = అంతట దిరుగుచున్న, చపలుడగు విటుడై, కునటీమపి = నృత్యవిద్యయందు నేర్పులేనిదైనను, భానురాగే, భా = శరీరకాంతిచే, అనురాగే = అనురంజన విషయమందు, ఈశాం = సౌందర్యాతిశయము చేతనే రంజింపజేయుటయందు సమర్థురాలైన దానినిగను, సంధ్యాం = బాల్యయౌవనవయస్సుల సంధియందున్న దానివిగను లేదా రసభావసంధియందున్న దానినిగను, లేదా రసభావములను తెలిసిన దానినిగను, సంధ్యాయ = దేహకాంతిచే రంజింపచేయగలిగినపుడు కునటిని సైతము రసభావములను తెలిసిన దానినిగను నప్పున్నరాలుగను నాలోచించి, యామె శరీరము గగనమువలె విస్తీర్ణముగా నుండుటవలన, తారశ్రేణిస్రజా = శుద్ధములగు ముత్తెముల మాంచే, హారం = హారమును, తనోతి = ఆమెయందనురక్తుడై యిచ్చుచున్నాడని యర్థము. ఈవిధముగా పెక్కు విధములగు నన్వయములున్నవి. వానిని పండితు లూహించుకొన వలయును.

సమాసములు :

మహానటః : మహాం శ్చాసౌ నటశ్చ = మహానటః.

అటః : అటతీతి = అటః.

సభానురాగే: సభాయాః అనురాగః = సభానురాగః. తస్మిన్ = సభానురాగే

భానురాగే : భానోః రాగః = భానురాగః, తస్మిన్ = భానురాగే. లేదా భయా అనురాగః = భానురాగః, తస్మిన్ = భానురాగే.

సంధ్యామ్ : సంధౌ భవా = సంధ్యా, తాం = సంధ్యామ్.

కునటీం : కుత్సితా చ సా నటీ చ = కునటీ, తాం = కునటీమ్.

తారశ్రేణిస్రజా : తారాణాం శ్రేణిః = తారశ్రేణిరేవ స్రక్ = తారశ్రేణి స్రక్, తయా = తారశ్రేణిస్రజా.
అసాంప్రతం : న సాంప్రతం = అసాంప్రతం.
అఙ్గహారం : అఙ్గానాం హారః = అఙ్గహారః, తం = అఙ్గహారం.

**భావము :**

ఇపుడు సంధ్యయొక్కయు నక్షత్రములయొక్కయు సంయోగమును కవి వర్ణించుచున్నాడు. ఓ ప్రేయసీ! సంధ్యోపాసనాదులకు ప్రశస్తమై గమన శీలముగల యీసాయంకాలము లేదా మహానటుడగు శివునితో గూడిన యీసాయం సంధ్యాకాలము, అస్తమయముకాగనే సూర్యునియెఱ్ఱదనము శేషించి యుండగనే నించుక యెఱ్ఱదనము నించుక పసుపువన్నెగలిగిన మనశ్శిలారూపమును వహించిన దానినిగను తనకాలునకు యజమానురాలుగను "సాయం సంధ్యా పితృప్రసూః" అనిచెప్పిన చొప్పున పితృదేవతలకు తల్లిగను బ్రహ్మకుదేహముగను నైనదానిని గను మరియు నైశ్వర్యసమ్పన్నమైనదానినిగను సంధ్యాకాన్తిని జక్కగా నాలోచించి యిప్పుడు కొంచెము వెలికివచ్చుట చేతగాని లేదా సంధ్యారాగముచే మరుగుపడిన కాంతిని గల్గియుండుటచేతగాని కొంచెము కొంచెము గానవచ్చెడిదియు నాకసము నంతటిని వ్యాపించినదియు నగు నక్షత్రపరమ్పరయనెడి పుష్పమాలచే హారము చేయుచున్నదా యేమి? అనగా సాయంకాలము హారమును జేయుచున్నదా యేమి? సాయంకాలమున శివుడు తాండవము చేయుట ప్రసిద్ధముగదా, సాయంసంధ్య, యస్తమించు సూర్యరాగముచే నించుక పసుపు నించుక యెఱుపునగు వన్నెల నలదుకొని కాలమునకు నీశ్వరియు పితృదేవతలకు తల్లియు నగుటచేతను, బ్రహ్మకు దేహమగుటచేతను దేవతాస్వరూపయై మహానటుడగు శివుని కర్ధాంగియై శివునితోడ నృత్యము చేయుచుండగా నావిషయమును గ్రహించి, సమయపురుషు డామెకు నాకసమున విస్తరించిన నక్షత్రపఙ్క్తి యనెడి పుష్పమాలచే హారమును చేయుచున్నాడా యేమి యనునట్లు సంధ్యాకాలనక్షత్రసంబంధము కానవచ్చుచున్న దని యాశయము. లేదా శుద్ధపుముత్తెముల మాలచే హారమును జేయుట యుచితమని భావించి సంధ్యాసమయము పైవిధముగా సంధ్యాదేవినిగూర్చి యాలోచించి నక్షత్ర పఙ్క్తియనెడి మాలచే గూడిన యాకసముతో హారమును జేయుచున్నదా యేమి? యనిగాని యర్థము. అనగా సంజకెంజాయకొంత శేషించి యున్నది. ముత్తెముల వంటి నక్షత్రములు కొంచెముగా గానవచ్చుచున్నవనియు నర్థము.

మఱియు ప్రసిద్ధుడును నటరాజునునగు తాండవనృత్యము చేసెడి శివుడు సూర్యుని యర్ధభాగము నస్తమింపగనే యాసంధ్యాసమయమందు మనశ్శిలతో సమానమగు వర్ణముగల్గినదియు సంధ్యయగుట వలన కొలదికాలమే యుండుటచే, కుత్సితమగు నర్తకియొక్క రూపమును గలిగినదియునగు సంధ్యాదేవిని చక్కగా ధ్యానించి యనగా సంధ్యావన్దనము గావించి పృథివ్యాద్యష్టమూర్తులయందు తారా పఙ్క్తనే మాలగా గలిగిన యాకాశమనెడి యమూర్తమగు దేహముతో నివుడు సంధ్యావన్దనము గావించిన తరువాత నఙ్గహారము ననగా హస్తములు పాదములు ప్రక్కలు మున్నగు నవయవములను నాట్యావశమున తాలమునకు సమానముగా విసురుచున్నాడా యేమి! యని యుత్ప్రేక్ష. అమూర్తమగు నాకసమును నఙ్గహార ముగా జేసికొనుట విరుద్ధమని "అపి" శబ్దము సూచించుచున్నది. లేదా కేవలము చంద్రుడును సత్పశరీరములు మున్నగు వానితో భూషింపబడిన శివుడు అఙ్గహార మును జేయుటలేదు. మఱేమనగా ఆకాశరూపమగు శరీరముతోడను నంగహారమును జేయుచున్నాడని సముచ్చయార్థముగాని చెప్పవలయును. ఈశ్వరుడు సాయంకాల మున నాట్యమును జేయును. సూర్యుని యెఱ్ఱదనమునందు మనశ్శిలతో సమాన మగు వర్ణముగలిగిన సంధ్యనుసైతము ఈశ్వరియును తనకు సహచరియగు పార్వతిగా భావించి విశిష్టమగు నాకాశరూపమగు మూర్తితోడను నఙ్గహారమును చేయుచున్నాడు. పార్వతియొక్క యెదుటను శివుడు నృత్యము చేయును.

మఱియు మిక్కిలి ప్రావీణ్యముగల నటుడు కునటిని అనగా- నాట్య మందు చాతుర్యములేనిదైనను వయస్సంధియందున్న యువతిని లేదా రసభావసంధి యందున్న దానిని లేదారసభావముల నెరిగినదానిని కావుననే సభారంజనమందు సమర్థురాలుగా భావించి యాకాశమనెడి మిక్కిలి విశాలమగు శుద్ధములగు ముత్తెములవరుస యనెడి మాలతో గూడిన శరీరముతో నఙ్గహారమును జేయుట యనగా కాలు సేతులు మున్నగు నవయవముల నాట్యావశమున విసురుట యయుక్తమా యేమి? కాని యయుక్తము కానేరదు. ఏలయనగా రసభావాదులను గల్గించెడి యామె సభ్యులను రంజింపచేసినను నాట్య క్రియయందలి చాతుర్యముచేతను సభ్యులను రంజింపజేయుటకు తాను అఙ్గ హారముజేయుట యుక్తమనియే యర్థము.

మరియు గొప్పనటుడు వయస్సంధియందు కాని, రసభావసంధియందు కాని యున్నదియు, నైశ్వర్యవతియు నగుస్త్రీని నాట్యము తెలియనిదని తెలిసికొని

సభను రంజింపజేయుటకై విశిష్టమగు శరీరముతో స్వయముగా నంగహారము చేయుట యయుక్తమా యేమి? కాని యామెకు నాట్యచాతుర్యము లేనందువలన నాట్యముచే సభారంజనము గావించుటయందు శక్తి లేకపోవుటచే సభారంజనము నకై తానే చక్కగా నాట్యము చేయట యుక్తమనియే యర్థము.

మరియు గొప్పయైశ్వర్యమును కలిగి యతిప్రసిద్ధినొందిన ఒక విటుడు అంతట తిరుగుచు నతిచపలుడై నాట్యమందు నేర్పులేనిదైనను శరీర కాంతితో ననగా సౌందర్యాతిశయముచే ననురంజనము చేయుచు బాల్య యౌవన వయస్సులసంధియం దున్నదై, యౌవనవతియును, రసభావసంధియం దుండుట వలన రసభావముల నరసినదియునగు దానినిగా భావించి యామె తన శరీర కాంతిచేతనే యనురంజనము గావించుటవలన కునటియైనను రసభావముల నెరిం గిన దగుటవలనను సమ్పన్నురాలగుటవలనను విశాలమగు నామెయొక్క శరీ రముపై ననురక్తుడై శుద్ధములగు ముత్తెములమాలచే నామెకు హారమును గూర్చు నుగదా!

ఇట్లు పెక్కువిథములగు నన్వయములను పండితులు ఊహింపవలయును.

శ్లో॥ భూషాస్థిదామ్న స్త్రుటితస్య నాట్యాత్
పశ్యోడుకోటీకపటం వహద్భిః ।
దిజ్మణ్ణలం మణ్డయతీహ ఖణ్డైః
సాయంనట స్తారకరాట్కిరీటః॥ 8

ప. వి. భూషాస్థిదామ్నః - త్రుటితస్య - నాట్యాత్ - పశ్య- ఉడుకోటీకపటం- వహద్భిః - దిజ్మణ్డలం - మణ్డయతి - ఇహ - ఖణ్డైః - సాయంనటః - తారకరాట్కిరీటః.

అర్థము: హే భైమి? = ఓదమయన్తీ, తారకరాట్కిరీటః, తారకరాట్ = చంద్రుడే, కిరీటః = కిరీటముగా గలిగిన శివుడు, సాయంనటః = సాయంకాలపు నర్తకుడై, నాట్యాత్ = ఉద్ధతమగు నాట్యమువలన, త్రుటితస్య = తెగిన, భూషాస్థిదామ్నః, భూషా = భూషణమైన, అస్థిదామ్నః = బొమికల

మాలకు సంబంధించిన, ఖణ్డైః = తునుక లనెడి, ఉడుకోటీక పటం, ఉడు కోటీ = నక్షత్రముల కోటిసంఖ్య యనెడి, కపటం = నెపమును, వహద్భిః = వహించుచున్నవానిచే, ఇహ = ఈసాయంకాలమందు, దిఙ్మణ్డలం = దిక్చక్రమును, మణ్డయతి = అలంకరించుచున్నాడు, పశ్య = చూడుము, ఇవి నక్షత్రములు కావు. ఇవి తాణ్డవముచే తెగిన బొమికలమాల నుండి యెగిరిపోయిన ముక్కలే దిక్కులయందు శోభించుచున్నవనియర్థము. చన్ద్రునితో సమానమగు కిరీటముగల యొకనటుడు నాట్యకాలమునందు తెగిపోయిన హారమందలి ఖండములచే స్త్రీసమూహమును అలంకరించును కదా! ఇచ్చట "మణ్డయతీహ" యను పాఠమునకు బదులు "మణ్డయతీవ" అనుపాఠము ననుసరించినచో నుత్ప్రేక్షాలంకార మగును. దిక్కుల నలంకరింపక పోయినను దిక్కుల నలంకరించినట్లే చెప్పుటవలన నది యుత్ప్రేక్ష యగుచున్నది.

**సమాసములు :**

భూషాస్థిదామ్నః : అస్థ్నాం ధామ = అస్థిదామ, భూషైవ అస్థిదామ = భూషాస్థిదామ, తస్య = భూషాస్థిదామ్నః.

ఉడుకోటీకపటం : ఉడూనాం కోటీ = ఉడుకోటీ, ఉడుకోట్యాః కపటః = ఉడుకోటీకపటః. తం = ఉడుకోటీకపటమ్.

దిఙ్మణ్డలం : దిశాం మణ్డలం = దిఙ్మణ్డలం, తత్ = దిఙ్మణ్డలం.

సాయంనటః : సాయం నటః = సాయంనటః.

తారకరాట్కిరీటః : తారకాణాం రాట్ = తారకరాట్, తారకరాట్ కిరీటం యస్య సః = తారకరాట్కిరీటః.

**భావము :**

ఓదమయన్తీ! చంద్రుని కిరీటముగా వహించిన శివుడు సాయంకాలవు నటుడై తన తాణ్డవమందు తెగిన యెముకలమాలనుండి యెగిరిపడినవియు, నక్షత్రముల కోటిసంఖ్య యనెడి నెపమును వహించిన ముక్కలచే దిక్కులను స్త్రీల

సమూహము నలంకరించుచున్నాడు. సాధారణనటుడుకూడా నాట్యసమయమందు తెగిన తనహారమునుండి యెగిరిపడిన ముత్తెములు మున్నగువాని ఖండములచే దవ సహచరులగు స్త్రీల నలఙ్కరించును గదా!.

శ్లో. కాలః కిరాతః స్ఫుటపద్మకస్య
వధం వ్యధా ద్యస్య దినద్విపస్య।
తస్యైవ సన్ధ్యారుచిరాస్రధారా
తారాశ్చ కుమ్భస్థలమౌక్తికాని॥ 9

వ. వి. కాలః - కిరాతః - స్ఫుట పద్మకస్య - వధం - వ్యధాత్ - యస్య - దినద్విపస్య - తస్య - ఏవ - సన్ధ్యా - రుచిరా - అస్రధారా - తారాః - చ - కుమ్భస్థలమౌక్తికాని.

అర్థము: హే ప్రియే! = ఓ ప్రియురాలా, కాలః = సంధ్యాకాల మనెడి, కిరాతః = బోయవాడు, మరియు, కాలః = నల్లనివాడును, లేదా మృత్యురూపమైన యముడనెడి, కిరాతః = పర్వతములయందును గొప్పయడవులయందును సంచరించెడి బోయవాడు, స్ఫుటపద్మకస్య, స్ఫుట = వికసించిన, పద్మ = కమలములు, కం = జలములు గలిగిన, మరియు, స్ఫుటపద్మకస్య స్ఫుట = ప్రకటితములగు, పద్మక = (తొండముల కొనలలోని) ఎర్రని బిందువులు కలిగిన, దినద్విపస్య, దిన = పగలనెడి, ద్విపస్య = ఏనుగు యొక్క, వధం = వధను, వ్యధాత్ = చేసెను, రుచిరా = రమ్యమైన. సంధ్యా = సంధ్య, తస్యైవ = ఆయేనుగుయొక్కయే, అస్రధారా = రక్తధార, తారాశ్చ = నక్షత్రములును, తస్యైవ = ఆయేనుగుయొక్కయే, కుమ్భస్థలమౌక్తికాని, కుమ్భస్థల = కుమ్భస్థలమునందలి, మౌక్తికాని = ముత్తెములు.

సమాసములు :

స్ఫుటపద్మకస్య : స్ఫుటాని పద్మాని యస్మిన్ సః = స్ఫుటపద్మకః, తస్య = స్ఫుటపద్మకస్య, లేదా, స్ఫుటాని పద్మాని యస్మిన్ తత్ = స్ఫుటపద్మం, స్ఫుట పద్మం జలం యస్మిన్ సః = స్ఫుటపద్మకః.

తస్య = స్ఫుటపద్మకస్య, లేదా, స్ఫుటాని పద్మకాని యస్మిన్ సః = స్ఫుటపద్మకః, తస్య = స్ఫుటపద్మకస్య.
దినద్విపస్య : దినమేవ ద్విపః = దినద్విపః, తస్య = దినద్విపస్య.
అస్రధారా ; అస్రాణాం ధారా = అస్రధారా.
కుమ్భస్థలమౌక్తికాని : కుమ్భ ఇతి స్థలం = కుమ్భస్థలం. కుమ్భస్థలే మౌక్తికాని = కుమ్భస్థల మౌక్తికాని.

**భావము :**

సంధ్యాకాల మనెడి కిరాతుడు లేదా నల్లని మృత్యుస్వరూపుడై కొండల యందును గొప్ప యరణ్యములయందును సంచరించెడి బోయవాడు వికసిత పద్మములతో కూడిన యుదకములుగల పగ లనెడి యేనుగును జంపగా సంధ్యారాగము దాని రక్తధారగను, నక్షత్రములు దాని కుంభస్థలమువందలి ముత్తెములుగను నేర్పడినవి.

శ్లో. సంధ్యాసరాగః కకుభో విభాగః
శివావివాహే విభునాఽయమేవ ।
దిగ్వాససా పూర్వ మవైమి పుష్ప
సిన్దూరికాపర్వణి పర్యధాయి. ॥ 10.

ప. వి. సంధ్యాసరాగః - కకుభః - విభాగః - శివావివాహే - విభునా - అయమ్ - ఏవ - దిగ్వాససా - పూర్వమ్ - అవైమి - పుష్పసిన్దూరికాపర్వణి - పర్యధాయి.

**అర్థము :** విభునా = ప్రభువైన శివునిచే, పూర్వం = పార్వతీవివాహకాలమందు, సంధ్యాసరాగః, సంధ్యా = సంధ్యచే, సరాగః = రక్తవర్ణము నొందిన, అయమేవ = ఈ, కకుభః = పశ్చిమదిక్కుయొక్క, విభాగః = ప్రదేశము, పుష్పసిన్దూరికాపర్వణి, పుష్ప = పుష్పవర్ణముతో కూడిన, సిన్దూరికా = ఎఱ్ఱనివలువకు సంబంధించిన, పర్వణి = ఉత్సవమునందు, అనగా వివాహచతుర్థదివసమందలి పుష్పసిందూరిక యనెడి యుత్సవమునందు. పర్యధాయి = ధరింపబడినది.

యతః = ఏలయనగా, దిగ్వాససా, దిక్ = దిక్కులను, వాససా = వస్త్రముగా గలిగినశివునిచే, రక్తవస్త్రమును ధరింపవలసిన యవసరమందు ఔచిత్యము ననుసరించి రక్తవర్ణము గల దిక్ప్రదేశమే ధరింపబడినది. ఇతి = అని, అవైమి = తెలుసుకొనుచున్నాను.

సమాసములు :

సంధ్యాసరాగః: రాగేణ సహ వర్తత ఇతి = సరాగః, సంధ్యాయా సరాగః = సంధ్యాసరాగః.

శివావివాహే : శివాయాః వివాహః = శివావివాహః, తస్మిన్ = శివావివాహే.

దిగ్వాససా : దిశః వాసః యస్య సః = దిగ్వాసాః, తేన = దిగ్వాససా.

పుష్పసిన్దూరికాపర్వణి : పుష్పవర్ణయుక్తా సిన్దూరికా = పుష్పసిన్దూరికా, పుష్పసిన్దూరికా ఇతి పర్వ = పుష్పసిన్దూరికాపర్వ, తస్మిన్ = పుష్పసిన్దూరికాపర్వణి.

భావము :

శివునితో పార్వతి వివాహము జరుగుచున్న సమయమునందు, ఆవివాహమునకు నాల్గవ దినమునందు జరుపవలసిన పుష్పసిన్దూరికామహోత్సవమునందు వరుడు మొదటిదినమునందు ధరించిన వలువలను ఉతుకుటకై వదిలివేసి కౌసుమ్భవర్ణము గల వస్త్రములను ధరింపవలసివచ్చినపుడు, దిగమ్బరుడు అనగా దిక్కులనే వస్త్రముగా గల్గిన శివుడు, సంధ్యారాగముచే ఎఱ్ఱనైన పడమటిదిక్కునే వస్త్రముగా ధరించెనని నేను తలంతును. పుష్పసిందూరికలోని పుష్పములస్థానమున నక్షత్రములును, సిందూరికాస్థానమున సంధ్యారాగముతో గూడిన పశ్చిమదిశయు గ్రహింపబడినవని భావము.

శ్లో. సతీ ముమా ముద్వహతా చ పుష్ప
సిందూరికార్థం వసనే సునేత్రే ।
దిశౌ ద్విసంధీ మభిరాగశోభే
దిగ్వాససోభే కిమలమ్భిషాతామ్ ॥ 11

ప. వి. సతీం - ఉమాం - ఉద్వహతా - చ - పుష్పసిందూరికార్థం - వసనే - సునేత్రే - దిశౌ - ద్విసంధిం - అభిరాగశోభే - దిగ్వాససా - ఉభే - కిం - అలమ్భిషాతామ్.

అర్థము: హే సునేత్రే = ఓ సునయనా!, సతీం = దాక్షాయనియైన సతిని, ఉమాం చ = పార్వతిని, ఉద్వహతా = వివాహమాడుచున్న, దిగ్వాససా = దిగమ్బరుడైన శివునిచే, ముందు చెప్పిన పుష్పసిందూరికకై, ద్విసంధీమభి = రెండైన ప్రాతస్సాయంసంధ్యల నుద్దేశించి, దిశౌ = రెండైన తూర్పుపడమరదిక్కులు, రాగశోభే, రాగ = వర్ణముచే, శోభే = శోభ గల్గిన, ఉభే = రెండైన, వసనే = వస్త్రములుగా, అలమ్భిషాతాం, కిం? = పొందబడినవా యేమి? శివునకు పార్వతి యొక్క రెండుజన్మలయందును, రెండువివాహములు జరిగినవి. ఆరెండు వివాహములయందును ప్రాతస్సాయంసంధ్యలచే రంగువేయబడిన ప్రాక్పశ్చిమదిక్కులు రెండును దిగమ్బరుడగు శివునకు రెండువస్త్రములుగా నేర్పడినవని నేను తలంతునని యర్థము.

సమాసములు :

పుష్పసిన్దూరికార్థం : పుష్పయుక్తాసిన్దూరికా = పుష్పసిన్దూరికా, పుష్పసిన్దూరికాయై = పుష్పసిన్దూరికార్థం.

సునేత్రే : శోభనే నేత్రే యస్యాః సా = సునేత్రా, తస్యాః సంబుద్ధిః = హే సునేత్రే.

ద్విసన్ధీం : ద్వయోః సన్ధ్యోః సమాహారః = ద్విసన్ధీ, తాం = ద్విసన్ధీం.

రాగశోభే : రాగేణ శోభా యయోస్తే = రాగశోభే.

దిగ్వాససా : దిశః వాసః యస్య సః = దిగ్వాసాః, తేన = దిగ్వాససా.

భావము :

ఓ సునయనా! దమయన్తీ! శివుడు దక్షపుత్రికయగు సతిని, తర్వాత పార్వతిని పరిణయమాడునపుడు రక్తసిందూరికామహోత్సవములయందు ధరింప వలసిన వస్త్రములకై ప్రాతస్సాయంసంధ్యలను రెంటి నుద్దేశించి యాదిక్కులను రెంటిని దిగమ్బరుడైన తనకు రక్తవర్ణపు శోభగలిగిన రెండువస్త్రములుగా నుండ

గోరినవాడై యారెంటిని వలువలుగా సంపాదించుకొనెనా యేమి? అనగా సతీవివాహమం దొకదిక్కును పార్వతీవివాహమునందు మతియొకదిక్కును దిగ్వసనుడైన శివుడు పుష్పసిందూరికామహోత్సవములయందు ధరింపవలసిన వలువలుగా దొంటెనా యేమి? యని యర్థము. శివుడు తొలుత సతిని బరిణయమాడెను. ఆమె, తండ్రియగు దక్షుడు గావించిన యజ్ఞమందు దేహత్యాగము గావించెను. తర్వాత పర్వతరాజగు హిమవస్తునకు బుత్రికగా జన్మించి శివుని మరల పరిణయమాడిన దను పురాణగాథ యిట అనుసంధేయము. ప్రాతస్సంధ్యయందు తూర్పుదిక్కు, సాయంసంధ్యయందు పడమటిదిక్కు అను నీరెండు సమానవర్ణమును గలిగి యుండుటవలన ప్రాతస్సంధ్యయందలి తూర్పువెసను వదలి కేవలము సాయంసంధ్యయందలి పడమటిదిశను పుష్పసిందూరికగనెట్లు చెప్పెనను నాక్షేపమునకుసమాధానముగా నీశ్లోకము చెప్పబడినది. కాన శివునకు పార్వతియొక్క రెండుజన్మముల యందగు రెండువివాహములయందు జరిగిన పుష్పసిందూరికా మహోత్సవములకు రెంటికిని రెండుదిక్కులు అనగా తూర్పుపడమరలు వలువలుగా బరిగృహీతములని యాశయము.

శ్లో. ఆదాయ దణ్డం సకలాసు దిక్షు
 సో౽యం పరిభ్రామ్యతి భానుభిక్షుః।
అబ్ధౌ నిమజ్జన్నివ తాపసో౽యం
 సన్ధ్యాభ్రకాషాయ మధత్త సాయమ్ ॥ 12

ప. వి. ఆదాయ - దణ్డం - సకలాసు - దిక్షు - సః - అయం - పరిభ్రామ్యతి - భానుభిక్షుః - అబ్ధౌ - నిమజ్జన్ - ఇవ - తాపసః - అయం - సంధ్యాభ్రకాషాయం - అధత్త - సాయం.

అర్థము: యః = ఏ, అయం = ఈ, భానుభిక్షుః; భాను = సూర్యు డనెడి, భిక్షుః = సన్న్యాసి, దణ్డం = పారిపార్శ్వకు డనెడివెదురు కఱ్ఱను, ఆదాయ = తీసికొని, సకలాసు = సమస్తములగు, దిక్షు = దిక్కులయందు, పరిభ్రామ్యతి = తిరుగుచున్నాడో, సః = అటువంటి, అయం = ఈ, తాపసః = సన్న్యాసి, సాయం = సాయంకాలమందు, అబ్ధౌ = సముద్రమునందు, అనగా పాతాలమందు; నిమజ్జన్ = మునుగుచు అనగా ప్రవేశించుచు మతియు

భూరిజలములుగల మడుగునందు స్నానము గావించుచు, సన్ధ్యాభ్రకాషాయం, సన్ధ్యాభ్ర=సన్ధ్యాకాలపు మేఘ మనెడి, లేదా ఆకసమనెడి, కాషాయం=కషాయ వర్ణముగల వస్త్రమును, అధత్తేవ=ధరించెనో యను నట్లున్నాడు.

**సమాసములు :**

భానుభిక్షుః : భానురేవ భిక్షుః = భానుభిక్షుః.

సన్ధ్యాభ్రకాషాయం : సంధ్యాయాం అభ్రం=సన్ధ్యాభ్రం, కషాయేణ రక్తం=కాషాయం, సన్ధ్యాభ్రమివ కాషాయం = సన్ధ్యాభ్రకాషాయం, తత్ = సన్ధ్యాభ్రకాషాయమ్.

**భావము :**

సూర్యు డనెడి సన్యాసి దండుడని చెప్పబడు తనపారిపార్శ్వకుని యెదురు కట్టిగా ధరించి యన్నిదిక్కులయందును సంచరించుచు సాయంకాలమందు పడమటికడలి యను జలాశయమందు స్నానము గావించి సంధ్యారాగముచే నెఱ్ఱబారిన యాకాశమనెడి కాషాయవస్త్రమును ధరించెనో యను నట్లున్నాడు.

శ్లో. అస్తాచలే స్మి న్నికషోపలాభే
సంధ్యాకషోల్లేఖపరీక్షితో యః ।
విక్రీయ తం హేలిహిరణ్యపిణ్డం
తారావరాటా నియమాదిత ద్యౌః॥ 13

ప. వి. అస్తాచలే - అస్మిన్ - నికషోపలాభే - సంధ్యాకషోల్లేఖపరీక్షితః - యః - విక్రీయ - తం - హేలిహిరణ్యపిణ్డం - తారావరాటాన్ - ఇయం - ఆదిత - ద్యౌః.

అర్థము: యః=ఏసూర్యుడు, అస్మిన్=ఈపడమటనున్న, నికషోపలాభే, నికషోపలం=బంగారమును పరీక్షించెడి యొరపిడిరాతితో, ఆభే=సమానమైన. అస్తాచలే=అస్తపర్వతమునందు, సంధ్యాకషోల్లేఖపరీక్షితః, సంధ్యా=సంధ్యారాగ మనెడి, కషోల్లేఖ=ఒరిపిడిగీతచే, పరీక్షితః=పరీక్ష.

పబడెను. ఇయం = ఈ, ద్యౌః = ఆకసము, తం = ఆ, హేలిహిరణ్య పిణ్డం, హేలి = సూర్యు డనెడి, హిరణ్యపిండం = బంగారుముద్దను, విక్రీయ = అమ్మి యనగా మార్చి, తారావరాటాన్, తారా = నక్షత్రము లనెడి, వరాటాన్ = గవ్వలను. ఆదిత = పుచ్చుకొనెను. ఎరువు పసుపు వన్నెలు గల్గిన బంగారుముద్దను ఒరివిడిరాతితో పరీక్షించుటవలన నేర్పడిన రేఖవలె సంధ్య కనబడుచున్నది. నక్షత్రములు గవ్వలవలె గానబడు చున్నది. లోకవ్యవహారము తెలియని వ్యక్తియని సూచించుటకై "ద్యౌః" యని స్త్రీలింగనిర్దేశము. సాధారణముగా స్త్రీయమాయకత్వముచే బంగారు నిచ్చి గవ్వలను పుచ్చుకొని ధూర్తునిచే వంచింపపడుచుండును. గవ్వలతో ద్రవ్యవ్యవహారము గావించెడి దేశమునందు బంగారును నైతమిచ్చి గవ్వలు పుచ్చుకొనబడుచుండును.

సమాసములు :

అస్తాచలే ; అస్త ఇతి అచలః = అస్తాచలః, తస్మిన్ = అస్తాచలే.

నికషోపలాభే : నికషస్య ఉపలః = నికషోపలః, నికషోపలస్య ఆభేవ ఆభా యస్య సః = నికషోపలాభః, తస్మిన్ = నికషోపలాభే.

సంధ్యాకషోల్లేఖపరీక్షితః: కషస్య ఉల్లేఖః = కషోల్లేఖః, సంధ్యైవ కషోల్లేఖః సంధ్యాకషోల్లేఖః సంధ్యాకషోల్లేఖేన పరీక్షితః = సంధ్యాకషోల్లేఖ పరీక్షితః

హేలిహిరణ్యపిణ్డం : హిరణస్య పిణ్డః = హిరణ్యపిణ్డః, హేలి రేవ హిరణ్యపిణ్డః = హేలిహిరణ్యపిణ్డః, తం = హేలిహిరణ్యపిణ్డం.

తారావరాటాన్ : తారా ఏవ వరాటాః = తారావరాటాః, తాన్ = తారావరాటాన్.

భావము :

ఈసూర్యుడు అస్తాచలమనెడి ఒరివిడి రాతియందు సంధ్యాకాల మనెడి యొరివిడివలనిగీతచే పరీక్షింపబడెను. ఈ ఆకాశము అట్టి సూర్యుడనెడి బంగారు ముద్దను మార్చి దానితో నక్షత్రములనెడి గవ్వలను బుచ్చుకొనెను. మేలైన బంగారు ఎరువు పసుపుగ నుండును. అట్టి ఎరుపు పసువు వన్నెగల బంగారు

ముద్దను పరీక్షించుటవలన నేర్పడిన యెరిపిడిగీటువలె సంధ్య కనబడుచున్నది. నక్షత్రములు గవ్వలవలె గానబడుచున్నవని యాశయము.

శ్లో. పచేలిమం దాడిమ మర్కబింబ
ముత్తార్య సంధ్యా త్వగివోజ్ఝితాఽస్య ।
తారామయం బీజభుజాఽదసీయం
కాలేన నిష్ఠ్యూత మివాస్థియూథమ్॥ 14

ప. వి. పచేలిమం - దాడిమం-అర్కబింబం - ఉత్తార్య - సంధ్యా - త్వక్ - ఇవ - ఉజ్ఝితా - అస్య - తారామయం - బీజభుజా - అదసీయం - కాలేన - నిష్ఠ్యూతమ్ - ఇవ - అస్థియూథమ్.

అర్థము: దాడిమబీజభుజా. దాడిమబీజ = దాడిమవిత్తనములను. భుజా = తినుచున్న, కాలేన = సమయముచే. అర్కబింబం = ఎఱ్ఱని సూర్యబింబమనెడి, పచేలిమం = చెట్టునందే పండిన దాడిమం = దాడిమపండును, ఉత్తార్య = గగనమనెడి చెట్టునుండి విత్తనమును గ్రహించుటకై కోసి, అస్య = ఈపండుయొక్క, త్వగివ = చర్మమువలె, సంధ్యా = సంధ్య, ఉజ్ఝితా = విడువబడినది. తథా = అట్లే, యనగా విత్తనములను దినిన పిదప, తారామయం = తారారూపమైన, అదసీయం = ఈ పండునకు సంబంధించిన, లేదా ఈ విత్తనములకు సంబంధించిన, అస్థియూథం = ఎముకలరాశి, నిష్ఠ్యూతమివ = వెడలగ్రక్కబడినదో యనునట్లున్నది.

సమాసములు :

అర్కబింబం : అర్కస్య బిమ్బః = అర్కబిమ్బః, తం = అర్కబింబం.
తారామయం : తారాణాం వికారః = తారామయః, తం = తారామయం.
బీజభుజా : బీజం భునక్తీతి = బీజభుక్, తేన = బీజభుజా.
అదసీయం : అముష్యఅయం = అదసీయః, తం = అదసీయం.
అస్థియూథమ్: అస్థ్నాం యూథః = అస్థియూథః, తం = అస్థియూథం

భావము :

దాడిమపండుయొక్క విత్తనములను దినెడి కాలుడు, ఎఱ్ఱని సూర్యబింబమనెడి చెట్టున పండిన దాడిమపండును గగనవృక్షమున కోసి ఎత్తిని దాని

తొక్కను వదలివేయగా దానివలె సంధ్య యున్నది. మఱియు దానివిత్తనములను దినిన పిదప, నక్షత్రరూపములుగా నున్న యావిత్తనముల పలుకులు వెదలగ్రక్కబడినవో యనునట్లున్నవి.

శ్లో. తారాతతి ర్బీజ మివాద మాద
మియం నిరష్ఠేవి యదస్థియూథం।
తన్నిష్కలాకృత్య రవిం త్వగేషా
సంధ్యోజ్ఝితా పాకిమదాడిమం వా॥ 15

ప. వి. తారాతతిః - బీజం - ఇవ - ఆదమాదం - ఇయం - నిరష్ఠేవి - యదస్థియూథం - తత్ - నిష్కలాకృత్య - రవిం - త్వక్ - ఏషా - సంధ్యా - ఉజ్ఝితా - పాకిమదాడిమం - వా.

అర్థము: (కాలేన = కాలుడనెడి, కర్త్రా = కర్త చే), రవిం = సూర్యు డనెడి, పాకిమదాడిమం = పండిన దాడిమపండును, నిష్కలాకృత్య = విత్తనములు లేనివిగా జేయబడి, యందలి విత్తనము లనెడి సారమును గ్రహించి, త్వక్ = దానికి సంబంధించిన తొక్క, ఏషా = ఈ, సంధ్యా = సంధ్యగా, ఉజ్ఝితా వా = విడువబడినదా!, బీజాని = విత్తనములను, ఆదమాదం = తిని తిని, యదస్థియూథం యత్ = ఏసూర్యు డనెడి, పండిన దాడిమకు సంబంధించిన, అస్థియూథం = ఎముకల సమూహముగా, తారాతతిః = నక్షత్రముల సమూహము, నిరష్ఠేవి వా = ఊయబడినదా యేమి?

సమాసములు :

తారాతతిః : తారాణాం తతిః = తారాతతిః

ఆదమాదం : అత్త్వా అత్త్వా = ఆదమాదం.

యదస్థియూథం : అస్థ్నాం యూథం = అస్థియూథం, యస్య అస్థి యూథం = యదస్థియూథం.

నిష్కలాకృత్య : అనిష్కలం నిష్కలం సమ్పద్యమానం కృత్వా = నిష్కలాకృత్య.

పాకిమదాడిమం: పాకిమయుక్తం దాడిమం = పాకిమదాడిమం, తత్ = పాకిమదాడిమం.

**భావము :**

కాలుడు సూర్యుడనెడి దాడిమపండును వి త్తనములను లేనిదానిని గావించి యనగా దాని విత్తనము లనెడి సారమును గ్రహించి దానితొక్కనే సంధ్యగా విడిచెనా యేమి? అట్లే యందలి విత్తనములను దిని తిని యా సూర్యుడనెడి దాడిమ పండుయొక్క యెముకల సమూహమునే నక్షత్రసమూహముగా వదలిపెట్టెనా యేమి?.

గమనిక ; ఈశ్లోకము పైనిశ్లోకముయొక్క యర్థమునే గలిగియున్నదిగాన నిది ప్రక్షేపము;-

శ్లో. సంధ్యావశేషే ధృతతాణ్డవస్య
చణ్డీపతేః పత్పతనాభిఘాతాత్ ।
కైలాసశైలస్ఫటికాశ్మఖణ్డై
రమణ్డి పశ్యోత్పతయాలుభి ర్ద్యౌః ॥ 15

ప. వి. సంధ్యావశేషే - ధృతతాణ్డవస్య - చణ్డీపతేః - పత్పతనాభిఘాతాత్- కైలాసశైలస్ఫటికాశ్మఖణ్డైః - అమణ్డి - పశ్య-ఉత్పతయాలుభిః - ద్యౌః.

అర్థము: హేప్రియే = ఓప్రియురాలా!, సంధ్యావశేషే, సంధ్యా = సంధ్యా వందనమునకు, అవశేషే = చివర, ధృత తాణ్డవస్య, ధృత = ధరింప బడిన, తాణ్డవస్య = తాణ్డవముగల్గిన, చణ్డీపతేః = పార్వతీపతియగు శివునియొక్క, పత్పతనాభిఘాతాత్, పత్ = పాదముయొక్క, పతన = పతనముచే నేర్పడిన, అభిఘాతాత్ = దెబ్బవలన, ఉత్పతయాలుభిః = పైకెగురునట్టి, కైలాసశైలస్ఫటికాశ్మఖణ్డైః, కైలాసశైల = కైలాస పర్వతము యొక్క, స్ఫటిక = స్ఫటికము లనెడి, అశ్మ = శిలల యొక్క, ఖణ్డైః = ముక్కలచే, ద్యౌః = ఆకసము, అమణ్డి = అలంకరింపబడినది, పశ్య = చూడుము.

**సమాసములు :**

సంధ్యావశేషే : సంధ్యాయాః అవశేషః = సంధ్యావశేషః, తస్మిన్ = సంధ్యావశేషే.

ధృతతాణ్డవస్య : ధృతం తాణ్డవం యేన సః = ధృతతాణ్డవః, తస్య = ధృతతాణ్డవస్య.

చణ్డీపతేః : చణ్డ్యాః పతిః = చణ్డీపతిః. తస్య = చణ్డీపతేః.

పత్పతనాభిఘాతాత్ : పదోః పతనం = పత్పతనం, పత్పతనేన అభిఘాతః = పత్పతనాభిఘాతః, తస్మాత్ = పత్పతనాభిఘాతాత్.

కైలాసశైలస్ఫటికాశ్మఖణ్డైః : కైలాస ఇతి శైలః = కైలాసశైలః కైలాసశైలస్య స్ఫటికాః = కైలాసశైలస్ఫటికాః, కైలాసశైలస్ఫటికా ఏవ అశ్మానః = కైలాసశై స్ఫటికాశ్మానః, కైలాసశైలస్ఫటికాశ్మనాం ఖణ్డాః = కైలాసశైలస్ఫటికాశ్మఖణ్డాః. తైః = కైలాసశైలస్ఫటికాశ్మఖణ్డైః.

ఉత్పతయాలుభిః : ఉత్పతనం శీలం యేషాం తే = ఉత్పతయాలవః, తైః = ఉత్పతయాలుభిః.

భావము :

ఓ ప్రియురాలా! సంధ్యావందనమైన పిదప తాణ్డవము చేసెడి శివుని యొక్క పాదముల దెబ్బలచే కైలాసపర్వతమందలి స్ఫటికశిలలు ముక్కలై పైకెగురు చున్నవి. వానిచే నాకసము పులంకరింపబడినది. చూడుము.

శ్లో. ఇత్థం హ్రియా వర్ణనజన్మనేవ
సన్ధ్యామపక్రాన్తవతీం ప్రతీత్య ।
తారాతమోదన్తురమన్తరిక్షం
నిరీక్షమాణః స పునర్బభాషే ॥ 16

ప. వి: ఇత్థం - హ్రియా - వర్ణనజన్మనా - ఇవ - సన్ధ్యాం - అపక్రాన్తవతీం - ప్రతీత్య - తారాతమోదన్తురం - అన్తరిక్షం - నిరీక్షమాణః - సః - పునః - బభాషే.

అర్థము: ఇత్థం = ఈ విధముగా, వర్ణనజన్మనా = వర్ణించుటచే నుత్పన్నమైన, హ్రియేవ = సిగ్గుచేతనో యనునట్లు, అపక్రాన్తవతీం = దాటిపోయినదిగా, సంధ్యాం = సంధ్యను, ప్రతీత్య = నిశ్చయించుకొని, అన్తరిక్షం = ఆకసమును, తారాతమోదన్తురం, తారా = నక్షత్రముల తోడను,

తమః = చీకటితోడను, దస్తురం = కలసియున్నదానినిగా, నిరీక్ష మాణః = చూచుచున్నవాడై, సః = ఆ నలుడు. పునః = మరల, భైమీం = దమయన్తిని గూర్చి, బభాషే = పలికెను.

**సమాసములు :**

వర్ణనజన్మనా : వర్ణనాత్ జన్మ యస్యాః స్సా = వర్ణనజన్మా, తయా = వర్ణనజన్మనా.

తారాతమోదస్తురం : తారాశ్చ తమశ్చ = తారాతమసీ, తారాత మోభ్యాందస్తురం తారాతమోదస్తురం, తత్ = తారాతమోదస్తురం.

**భావము :**

ఇవ్విధముగా వర్ణనవలన సిగ్గుపడినదో యనునట్లు సాయంసంధ్య గడిచి పోయినదని, నిశ్చయించుకొని, నక్షత్రముల తోడను చీకటితోడను గూడిన యాకసమును జూచుచున్నవాడై దమయన్తిని గూర్చి నలుడు మరల జెప్పదొడగెను.

శ్లో. రామేషు మర్మవ్రణనార్తివేగాత్
రత్నాకరః ప్రాగయ ముత్పపాత।
గ్రహౌఘకిర్మీరిత మీనకమ్బు
నభో న భోః కామశరాసనభ్రు ॥ 17

ప. వి. రామేషు మర్మవ్రణనార్తివేగాత్ - రత్నాకరః - ప్రాక్ - అయం - ఉత్పపాత - గ్రహౌఘకిర్మీరితమీనకమ్బు - నభః - న - భోః - కామశరాసనభ్రు.

అర్థము : భోః కామశరాసనభ్రు ! = మన్మథుని విల్లువంటి కనుబొమ్మలు గల యో దమయన్తీ !, రామ = శ్రీరాముని యొక్కయు, పరశురాముని యొక్కయు, ఇషు = బాణముచే, మర్మ = మర్మస్థానమును, వ్రణన = గాయపరచుట వలని, ఆర్తి = బాధయొక్క, వేగాత్ = అతిశయము వలన, (తనచోట నిలువలేక భయముచే), రత్నాకరఏవ = సముద్రుడే, అయం = ఇతడు, ప్రాక్ = పూర్వము, ఉత్పపాత = పైకెగరెను.(కాని) ఇదం = ఈ కనబడునట్టి, నభః = ఆకసము, న = కానేరదు, నీంజలము లతో గూడిన రత్నగర్భుడైన సముద్రుడే ఇది. మరియు నీ సముద్రుడు

గ్రహౌఘ కిర్మీరిత మీనకమ్బు, గ్రహ = జలచరములగు జంతువుల యొక్క, ఓఘ = సమూహముచే, కిర్మీరిత = మిశ్రితమైన, మీన = చేపలు, కమ్బు = శంఖములు గల్గినది. ఆకసమో, గ్రహ = శుక్ర బృహస్పత్యాది గ్రహముల యొక్క, ఓఘ = సమూహముచే, కిర్మీరిత = మిశ్రితమైన, మీన = మీనరాశియు, కమ్బు = శంఖాకారముగా నుండెడి విశాఖా నక్షత్రమును గల్గినది.

**భావము ;**

శ్రీరామచన్ద్రుడు సేతుబన్ధ సమయమునందు బాణముచే సముద్రమును భేదింప సమకట్టెను. దాని బాధచేతనే సముద్రుడు పైకెగరెను. మఱియు పరశు రాముడును తననివాసమును కల్పించుకొనుటకై సముద్రునిపై బాణమును ప్రయోగింపగా నతడు భయపడి పైకెగరెను. కాన పైన కనబడు నలుపువన్నె సముద్రునిదే కాని యాకసమునకు సంబంధించినది కాదు. సముద్రుడు పైవిధముగా పైకెగిరిపోగా నతని యడుగుననున్న రత్నములు మొసళ్ళు మున్నగునవి దిగువ భూమిపై నున్న జనులచే చూడశక్యము లగుచున్నవి. మొసళ్ళు ఎండ్రకాయలు మున్నగునవి సముద్ర జంతువులే కాని మకరాదిరాసులు కానేరవు. పైన ప్రకాశించెడి తారలు నక్షత్రములు కావు. అవి సముద్రమందలి ముత్తెములు మున్నగునవిగా నూహ్యములు.

"కామశరాసనభ్రూః" యని దీర్ఘయుక్త భ్రూశబ్దపాఠమే సాధువు. ఏల యనగా నిది ఉవజ్ స్థానీయమైనందు వలన దీనికి నదీసంజ్ఞలేదు. కాన హ్రస్వము వచ్చుట కవకాశము లేదు. కాని "కామశరాసనభ్రు" యని హ్రస్వయుక్త పాఠము "సహైకవంశభవభ్రు" మున్నగువానితో బాటు సమర్థనీయము. లేదా శిష్టకవి ప్రయోగముగా భావింపవలయును.

**సమాసములు :**

రామేషుమర్మవ్రణనాతివేగాత్ : రామయోః ఇషూ = రామేషూ, రామేషుభ్యాం మర్మణి వ్రణనం = రామేషుమర్మవ్రణనం, రామేషు మర్మవ్రణనస్య అతివేగః = రామేషుమర్మవ్రణనాతివేగః, తస్మాత్ = రామేషుమర్మవ్రణనాతివేగాత్.

రత్నాకరః : రత్నానాం ఆకరః = రత్నాకరః.

గ్రహౌఘకిర్మీరితమీనకమ్బు : గ్రహాణాం ఓఘః = గ్రహౌఘః, మీనాశ్చ కమ్బూని చ = మీనకమ్బూని, గ్రహౌఘేన కిర్మీరితాని = గ్రహౌఘకిర్మీరితాని, గ్రహౌఘకిర్మీరితాని మీనకమ్బూని యస్మిన్ తత్ = గ్రహౌఘకిర్మీరితమీనకమ్బు.

కామశరాసనభ్రు : కామస్య శరాశనం = కామశరాసనం, కామశరాశసనమివ భ్రువౌ యస్యాః సా = కామశరాసనభ్రూః, తస్యాః సమ్బుద్ధిః = కామశరాసనభ్రు.

**భావము :**

మన్మథుని విల్లువలె వంపులు తిరిగిన కనుబొమ్మలు గల ఓ దమయన్తీ! శ్రీరామచన్ద్రుని యొక్కయో, పరశురాముని యొక్కయో బాణముచే మర్మస్థలముల యందు దెబ్బ తిని దానివలన బాధతో సముద్రుడు పైకెగిరిపోయి యాకసమాయెను. నీకగబడు నీలమైన ప్రదేశము ఆకసము కాదు. మరేమనగా సముద్రుడే. కావుననే యితడు గ్రహౌఘకిర్మీరిత మీనకమ్బుడుగా నున్నాడు. అనగా జలచరసమూహముతో గలసిన చేపలు శంఖమును గలిగి యున్నాడు. ఆకసమైనను గ్రహౌఘకిర్మీరిత మీనకమ్బుత్వ ధర్మమునకు భంగము లేదు. ఎట్లనగా - శుక్రబృహస్పత్యాది గ్రహసమూహముచే మిశ్రితమైన మీనరాశియు, శంఖాకారపు విశాఖానక్షత్రమును కల్గియున్నది. కాన పైన కానవచ్చునది సముద్రమే. అనల్పదనము సముద్ర జలమునందలి నల్లదనము. సముద్రముపై కెగిరిపోయినందువలన నందలి రత్నగ్రహాదులు దిగువభూమిపై నున్న జనులచే సుఖముగా జూడశక్యములై యున్నవి. పైన గానవచ్చెడి మకరకర్కటకాది రాసులు సముద్రమందలి మొసళ్ళు మున్నగు జంతువులే గాని రాసులు గావు. మరియు పైన గానవచ్చెడి తారలు సముద్రమందలి ముత్తెములే గాని నక్షత్రములు గానేరవు.

రావణుడు సీత నపహరింపగా నతనితో యుద్ధము గావించుటకై లంకకు బోనున్న శ్రీరామచంద్రుడు త్రోవనిచ్చుటకై సముద్రముపై బాణమును ప్రయోగించె ననెడి రామాయణగాథ యనుసంధేయము. అట్లే పరశురాముడు తాను

నివానము గల్పించుకొనుటకై సముద్రమును బాణముతో కొట్టి తటిమిపైచేసను పురాణగాథయు నిట ననుసంధేయము.

కృతయుగమునందలి నలుడు, త్రేతాయుగమునందలి శ్రీరామచంద్రుడును పరశురాముడును గావించిన, సముద్రభంగవిషయమును వర్ణించుట యసజ్గతము కాని కల్పాన్తరమందలి శ్రీహర్షుడే దీనిని వర్ణించుటవలన నిది సజ్గత మందురు.

శ్లో. మోహాయ దేవాప్సరసాం విముక్తా
స్తారాః శరాః పుష్పశరేణ శజ్కే ।
పఞ్చాస్యవత్పఞ్చశరస్య నామ్ని
ప్రపఞ్చవాచీ ఖలు పఞ్చశబ్దః ॥ 18

ప. వి. మోహాయ - దేవాప్సరసాం - విముక్తాః - తారాః - శరాః - పుష్పశరేణ - శజ్కే - పంచాస్యవత్ - పఞ్చశరస్య-నామ్ని - ప్రపంచవాచీ - ఖలు - పఞ్చశబ్దః.

అర్థము: హే భైమి! = ఓదమయన్తీ!, పుష్పశరేణ = పుష్పబాణునిచే, దేవాప్సరసాం = దేవతలకును నప్సరసలకును, మోహాయ = పరస్పరప్రేమగలుగుటకై, విముక్తాః = (దేవతల పైననుండుటవలన) పైకి విడువబడిన, శుభ్ర పుష్పములైన, శరాః = బాణములు, తారాః = నక్షత్రములుగా (అహం = నేను) శజ్కే = నందేహింతును. మన్మథుడు పుష్పబాణుడై నను, నతడు పఞ్చబాణుడగుటవలన నతనికి బాణములై దేగదా. మింట తారలు అసంఖ్యాకములు గదా! కాన నతని బాణములే తారలని చెప్ప నెట్లు శంకింపరాదు. ఖలు = ఏలయనగా, పఞ్చశరస్య = మన్మథుని యొక్క, నామ్ని = పేరునందలి, పంచశబ్దః = "పఞ్చ" యను శబ్దము, పంచాస్యవత్ = సింహమును చెప్పెడి పంచాస్యశబ్దమునందలి పఞ్చశబ్దమువలె "పచి విస్తారవచనే" యనెడి పచిధాత్వర్థము ననుసరించి, ప్రపఞ్చవాచీ, ప్రపఞ్చ = విస్తారమును, వాచీ = చెప్పునది యగుచున్నది.

**సమాసములు :**

దేవాప్సరసాం : దేవాశ్చ అప్సరసశ్చ = దేవాప్సరసః. తాసాం = దేవాప్సరసాం.

పుష్పశరేణ : పుష్పాణి శరాః యస్య సః = పుష్పశరః. తేన = పుష్పశరేణ.

పఞ్చాస్యవత్ : పఞ్చ ఆస్యం యస్య సః = పఞ్చాస్యః, పఞ్చాస్య ఇవ = పఞ్చాస్యవత్.

పఞ్చశరస్య : పఞ్చ శరాః యస్య సః = పఞ్చశరః, తస్య = పఞ్చశరస్య.

ప్రపఞ్చవాచీ: ప్రపఞ్చం వక్తీతి = ప్రపఞ్చవాచీ.

పఞ్చశబ్దః : పఞ్చ ఇతి శబ్దః = పఞ్చశబ్దః.

**భావము :**

ఓరమయస్త్రీ! మన్మథుడు దేవతలకును నప్సరలకును పరస్పరప్రేమను గలుగజేయుటకై తనపుష్పము లనెడి బాణములను పైనున్న యాదేవాప్సరలపై ప్రయోగింపగా,నవి తారలుగా నున్నవని భావింతును. కాని మన్మథునికి బఞ్చబాణు డనిపేరు గదా! పఞ్చబాణు డనగా నైదుబాణములు కలవాడని యర్థము. పైనున్న తారలన్నియు నతని బాణములైనచో నతని బాణములు అయిదే గాన బైననైదే తార లుండవలయును. కాని పైనున్న తారలు లసంఖ్యాకములుగాన నాతని బాణము లని తారలనెట్లు చెప్పవీలగునని ప్రశ్నతగదు. ఏలయనగా మన్మథునిచెప్పెడి పఞ్చబాణమునందలి పఞ్చశబ్దమునకు నైదని యర్థముగాదు. మఱేమనగా - "పచి (విస్తారవచనే) యను ధాతువునననుసరించి పఞ్చశబ్దమునకు విస్తారమని యర్థము. సింహమును జెప్పెడి పఞ్చాస్యశబ్దమునందలి "పఞ్చ" శబ్దము "ఐదు" అను సంఖ్యను జెప్పుటలేదు. అట్లు చెప్పినచో "పఞ్చాస్య'' మనగా నైదుముఖములు గలదిగా జెప్పవలయును. అప్పుడు సింహము నైదుముఖములు గలదిగా జెప్పవలయును. కాని యదిలోకవిరుద్ధముగదా! కాన పఞ్చశబమునకు విస్తారము లేదా విశాలమని యరమును జెప్పవలయును. అట్లు చెప్పినచో, "పఞ్చాస్య'' మనగా విశాలముఖము గలదని యర్థ మేర్పడును. అది సింహమునకును సరిపడును. కాన దానిననుసరించి ప్రకృతము "పఞ్చబాణ'' శబ్దము నందలి పఞ్చశబ్దమునకును విస్తారమను నర్థము

జెప్పినచో "పఞ్చబాణః" అనగా విస్తారములైన బాణములుగల మన్మథుని బాణములే యాకసమున విస్తారములు. అనగా ననంఖ్యాకములగు తారలైనవను నర్థము సరిపడి పూర్వ మేర్పడిన యనుపపత్తి పరిహృతమగునని యాశయము.

శ్లో. నభోనదీకూలకులాయచక్రీ
కులస్య నక్తం విరహాకులస్య
దృశో రపాం సన్తి పృషన్తి తారాః
పతన్తి తత్స్రక్క్రమణాని ధారాః ॥ 19

ప. వి. నభోనదీకూలకులాయచక్రీకులస్య - నక్తం - విరహాకులస్య - దృశోః - అపాం - సన్తి - పృషన్తి - తారాః - పతన్తి - తత్స్రక్క్రమణాని - ధారాః.

అర్థము: నక్తం = రాత్రియందు, విరహాకులస్య = ఎడబాటుచే కలత పొందిన, నభోననదీకూలకులాయచక్రీకులస్య, నభోనదీ = ఆకాశగంగ యొక్క, కూల = గట్టనెడి, కులాయ = గూడునందున్న, చక్రీ = చక్రవాకస్త్రీలయొక్క, కులస్య = సమూహముయొక్క, దృశోః = నేత్రములయందలి, అపాం = జలముయొక్క, పృషన్తి = బిందువులే, తారాః = నక్షత్రములు, తత్స్రక్క్రమణాని; తత్ = ఆతారలయొక్క స్రక్క్రమణాని = పుణ్యము క్షీణించుటవలన, భూమికి మరలివచ్చునట్టి క్రియలు, అనగా బ్రత్యాగమనములు, ఆకన్నీళ్ళయొక్క, ధారాః = ధారలై, పతన్తి = భూమిపై బడుచున్నవి. లేదా, తత్ = ఆతారల యొక్క. స్రక్క్రమణాని = మేషాదిరాసులయందలి, స్రక్క్రమణములు, ధారాః = అశ్రుధారలనిగాని యర్థము.

సమాసములు :

నభోనదీకూల కులాయ చక్రీకులస్య : నభ ఏవ నదీ = నభోనదీ, నభోనద్యాః కూలం = నభోనదీకూలం, నభోనదీకూలమేవ కులాయః యస్య తత్ = నభోనదీకూలకులాయం, చక్రీణాం కులం = చక్రీకులం, నభోనదీకూల కులాయం చ తత్ చక్రీకులంచ, నభోనదీకూల కులాయ చక్రీకులం. తస్య = నభోనదీకూల కులాయ చక్రీకులస్య.

విరహాకులస్య : విరహేణ ఆకులం = విరహాకులం, తస్య = విరహాకులస్య.

తత్సంక్రమణాని : తాసాం సంక్రమణాని = తత్సంక్రమణాని.

**భావము :**

రాత్రి విరహముచే బీడితమై నాకాశగంగయొక్క తీరమునే స్థానముగా గల్గిన చక్రవాక స్త్రీలసమూహముయొక్క కన్నీటిబిందువులే భూలోకవాసులచే నక్షత్రములుగా జూడబడుచున్నవి. ఆ తారలు పుణ్యము క్షీణించుటచే భూలోకమును గూర్చి తిరిగి రావడముతే యా చక్రవాకస్త్రీల కన్నీటిధార లగుచున్నవి, లేదా యాతారలు మేషాదిరాసులయందు జేయు ప్రవేశము లనెడి సంక్రమణములే యాపక్షుల కన్నీటిధార లగుచున్నవి. సూర్యాదిగ్రహములు, మేషాదిద్వాదశ రాశులలో ప్రవేశించుట ప్రసిద్ధము. ఆ ప్రవేశమే సంక్రమణ మని చెప్పబడుచున్నది. అట్లే "క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి" యను స్మృతి ననుసరించి పుణ్యబలముతో స్వర్గమున వికసించినవారలు పుణ్యము క్షీణింపగనే మరల భూలోకమునకు వత్తురు. అట్టివారే నక్షత్రరూపములను వహించి కాన్తి రేఖతో నాకసమునుండి భూమిపై బడుచుండుటను రాత్రులందు మనము గాంచుచుందుము.

శ్లో. అమూని మన్యే మరనిర్ఝరిణ్యా
యాదాంసి గోధా మకరః కుళీరః ।
తత్పూరఖేలత్సురభీతిదూర
మగ్నా న్యధః స్పష్ట మితః ప్రతీమః ॥ 20

ప. వి. అమూని - మన్యే - అమరనిర్ఝరిణ్యాః - యాదాంసి - గోధా - మకరః - కుళీరః - తత్పూరఖేలత్సురభీతిదూరమగ్నాని - అధః - స్పష్టం - ఇతః - ప్రతీమః.

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా!, గోధా = ఉడుమని పేరుగల నక్షత్ర సమూహమగు గోధ, మకరః = మకరరాశికి సంబంధించిన తారా సమూహమగు మకరము, కుళీరః = కర్కాటకరాశికి సంబంధించిన తారా సమూహమగు కర్కటము అను, అమూని = ప్రత్యక్షముగా గనబడునవి,

అమరనిర్ఝరిణ్యాః = దేవతానదియగు గంగకు సంబంధించిన. యాదాంసి = జలజంతువులుగా. మన్యే = తలంతును. తత్పూరఖేలత్సురభీతి దూరమగ్నాని, తత్ = దేవగంగయొక్క, పూర = ప్రవాహమునందు, ఖేలత్ ఆడుచున్న, సుర = దేవతలవలని, భీతి = భయముచే, దూర = అడుగువరకు, మగ్నాని = మునిగిన యాజన్తువులను, అధః = దిగువ భాగమున, ఇతః = ఈ భూమినుండి, స్పష్టం = స్ఫుటముగా, ప్రతీమః = తెలిసికొనెదము. మనము భూభాగమందున్నను నదియొక్క యడుగు భాగమునందున్న యుడుము మొసలి మున్నగు జంతువులను జూడగలము. గోధాశబ్దముచే గోధాకారముగ నున్న ధ్రువమణ్డలముగాని, జ్యేష్ఠా నక్షత్రముగాని గ్రాహ్యము.

సమాసములు :

అమరనిర్ఝరిణ్యాః : అమరాణాం నిర్ఝరిణీ = అమరనిర్ఝరిణీ, తస్యాః = అమరనిర్ఝరిణ్యాః.

తత్పూరఖేలత్సురభీతిదూరమగ్నాని : తస్యాః పూరః = తత్పూరః, తత్పూరే ఖేలన్తః = తత్పూరఖేలన్తః. తత్పూరఖేలన్తశ్చ తే సురాశ్చ = తత్పూరఖేలత్సురాః, తత్పూరఖేలత్సురేభ్యః భీతిః = తత్పూరఖేలత్సురభీతిః, తత్పూరఖేలత్సురభీత్యా దూరం మగ్నాని = తత్పూరఖేలత్సురభీతిదూరమగ్నాని, తాని = తత్పూరఖేలత్సురభీతిదూరమగ్నాని.

భావము :

ఓ ప్రియురాలా! గోధ యని పేరుగల తారలను, మకరకర్కాట రాసులకు సంబంధించిన తారలను, ప్రత్యక్షదృశ్యములైన దేవగంగలోని జలజంతువులని నేను తలంతును. గోధాదిజంతువులు నీటినడుమ నుండును. నీటిపైన నుండును. ఇవి దేవగంగయందు క్రీడించు దేవతలవలన భయపడి, చాలలోతుగల నదియొక్క, యడుగుభాగమునందు మునిగి యున్నందువలన భూమిపైనున్న మనకు చక్కగా గానబడును.

శ్లో. స్మరస్య కమ్బుః కిమయం చకాస్తి
దివి త్రిలోకీజయవాదనీయః ।
కస్యాపరస్యోడుమయైః ప్రసూనై
ర్వాదిత్రశక్తి ర్ఘటతే భటస్య॥

ప. వి. స్మరస్య - కమ్బుః - కిం - అయం - చకాస్తి - దివి - త్రిలోకీజయ వాదనీయః - కస్య - అపరస్య - ఉడుమయైః - ప్రసూనైః - వాదిత్ర శక్తిః - ఘటతే - భటస్య.

అర్థము: త్రిలోకీ జయవాదనీయః, త్రిలోకీ = మూడులోకముల సమూహము యొక్క, జయ = విజయమును, వాదనీయః = ప్రయోగింపదగిన, స్మరస్య = మన్మథునకు సంబంధించిన, అయం = ఈ ప్రత్యక్షముగా గానవచ్చెడి విశాఖానక్షత్రరూపమైన, కమ్బుః = శంఖము, దివి = ఆకసమునందు, చకాస్తి కిమ్ = ప్రకాశించుచున్నదా యేమి? మిక్కిలి యెత్తైన ప్రదేశమునం దుంచబడిన వాద్య మంతట వినబడునని, యాకసమునందు స్థాపితమై, మూడులోకముల విజయమునకై వాదింపదగిన మన్మథునికి సంబంధించిన శంఖమా యేమి యని యర్థము. (ఏలయనగా) అపరస్య = మరియొక, కస్య = ఏ, భటస్య = భటునకు, ఉడుమయైః = నక్షత్ర రూపములగు, ప్రసూనైః = పుష్పములచే, వాదిత్రశక్తిః = వాద్య నిర్మాణము, ఘటతే = కుదురును. కుదరదు. ఏల యనగా మన్మథుని యొక్క, ధనుర్బాణములే పుష్పరూపములుగా నుండుటవలన, నతని వాద్యమే, పుష్పరూపముగా నుండునని భావించుట యుక్తముగాన తారా పుష్పరూపమైన కాముని శంఖమే గగనమందు శోభించుచున్నది. కాని యితరుని దేదియు నావిధముగా శోభించుటలేదని యర్థము.

సమాసములు :

త్రిలోకీజయవాదనీయః: త్రయాణాం లోకానాం సమాహారః = త్రిలోకీ, త్రిలోక్యాః జయః = త్రిలోకీజయః, త్రిలోకీజయేన వాదనీయః = త్రిలోకీ జయవాదనీయః.

ఉడుమయైః ఉడునాం వికారాః = ఉడుమయాని, తైః = ఉడుమయైః.
వాదిత్రశక్తిః : వాదిత్రే శక్తిః = వాదిత్రశక్తిః.

**భావము :**

మూడులోకములను మన్మథుడు జయించుటచే, నాజయమును సూచించుటకై యాతనికి సంబంధించినదియు ప్రత్యక్షదృశ్యమునగు నీ విశాఖానక్షత్ర రూపము గల్గిన, జయశఙ్ఖము మింట ప్రకాశించుచున్నదా యేమి? ఎత్తైన ప్రదేశమం దుంచబడి వాదింపబడిన, వాద్య మందఱికిని వినబడునని యాకసమందు ఉంచబడి, లోకత్రయవిజయమునకై వాదింపదగిన శంఖమే యావిశాఖా నక్షత్రము; విశాఖానక్షత్రము గూడ నాకసమునందు శంఖాకారముగా నుండును. మఱియు మన్మథునికంటె భిన్నుడైన మఱియొకనికి, నక్షత్రరూపములగు పుష్పములతో శంఖాదివాద్యనిర్మాణము సాధ్యముగాదు గదా! ఏలయనగా? మన్మథుని ధనుర్బాణములు పుష్పములై యుండుటవలన నతనికి సంబంధించిన వాద్యములను పుష్పరూపముగాభావించుట యుక్తముగాన, నాకసమునందు, తారాపుష్ప రూపమగు మన్మథునిశంఖమే శోభించుచున్నదని యాశయము.

శ్లో. కిం యోగినీయం రజనీ రతీశం
యాఽజీజన త్పద్మమమూముహచ్చ ।
యోగర్ద్ధిమస్యా మహతీమలగ్న
మిదం వదత్యమ్బరచుమ్బి శఙ్ఖమ్. ॥ 22

ప. వి. కిం - యోగినీ - ఇయం - రజనీ - రతీశం - యా - అజీజనత్ - పద్మం - అమూముహత్ - చ - యోగర్ద్ధిం - అస్యాః - మహతీం - అలగ్నం - ఇదం - వదతి - అమ్బరచుమ్బి - శఙ్ఖం.

అర్థము: యా = ఏ, ఇయం = ఈ, రజనీ = రాత్రి, యోగినీ కిం = స్త్రీ పురుష యోగము గలదా యేమి? మఱియు, మరణోచ్చాటనములను తెలిసిన స్త్రీయా యేమి?, యా = ఎవ్వతె, రతీశం = పగలు నిర్జీవుడై యున్న మన్మథుని, అజీజనత్ = జన్మింపచేసెను. పద్మం = పద్మముల సమూహమును, అమూముహత్ = మోహముగలవిగా జేసినది. మఱియు ముదుచు

కొనిపోవునట్లు గావించినది. రాత్రి పద్మములు ముకుళించుట ప్రసిద్ధము గదా! అలగ్నం = నిరాధారమైనదియు, అమ్బరచుమ్బి = ఆకసమునంటి నదియును, కేవలము తారయే యగుటవలన, లేదా, అలగ్నం = మేషాది రాశిరూపము నొందనదియును నగు, ఇదం = ఈప్రత్యక్షదృశ్యమగు, కమ్బు = విశాఖారూపమగు శంఖము, అస్యాః = ఈరాత్రియొక్క, మహతీం = గొప్పదైన, యోగర్ద్ధిం = యోగమందలి యాధిక్యమును, వదతి = చెప్పుచున్నది.

సమాసములు :

యోగినీ : యోగః అస్యాః అస్తీతి = యోగినీ.

రతీశం : రతేః ఈశః = రతీశః. తం = రతీశం.

యోగర్ద్ధిం : యోగస్య ఋద్ధిః = యోగర్ద్ధిః, తాం = యోగర్ద్ధిమ్.

అలగ్నం : న లగ్నం = అలగ్నమ్.

అమ్బరచుమ్బి : అమ్బరం చుమ్బతీతి = అమ్బరచుమ్బి.

భావము :

ఈరాత్రి స్త్రీపురుషయోగము గల్గినందువలన యోగిని యగుచున్నది. రాత్రికాలమందే స్త్రీ పురుషయోగ మేర్పడును కాన నిది యుక్తము. మఱియు నీరాత్రి శాక్త మన్త్రసిద్ధిని బొందినదై మరణమును, భూతప్రేత పిశాచము లను నుచ్చాటనచేసెడి యోగమహిమగల స్త్రీయా యేమి? వీలయనగా, నీమె పగలు జీవరహితుడైన మన్మథుని బ్రతికింపజేసినది. పద్మములకు మోహమును గల్గించినది మన్మథుని విజృంభణము, పద్మముల మోడ్పు రాత్రియందే గదా యేర్పడును. మఱియు నెట్టి యాధారములేక యాకాశమున నెలకొనినదై, కేవ లము తారగా నున్నందున రాశిరూపమగు వ్యవహారము లేనిదై యీప్రత్యక్ష దృశ్యముగా నున్న శంఖాకృతిగల విశాఖయనెడి తారయే ఈయోగినియొక్క గొప్పయోగశక్తిని జెప్పుచున్నది. యోగశక్తి లేనిచో నిరాధారమగు శంఖము ఆకస మం దెట్లు నిలువగలదు? మరియు యోగశక్తి లేనిచో మృతుడెట్లు జీవించగలడు? మఱియు యోగశక్తి లేనియెడల పద్మములెట్లు మూర్ఛను బొందును. కాన నీ రాత్రి యోగినియని భావింపబడుచున్నదని యాశయము.

శ్లో. ప్రబోధకాలేఽహని బాధితాని
తారాః ఖపుష్పాణి నిదర్శయన్తీ ।
నిశాహ శూన్యాఽధ్వని యోగినీయం
మృషా జగద్దృష్టమపి స్ఫుటాభమ్ ॥ 23

ప. వి. ప్రబోధకాలే - అహని - బాధితాని - తారాః - ఖపుష్పాణి - నిదర్శయన్తీ - నిశా-ఆహ - శూన్యాఽధ్వని - యోగినీ - ఇయం-మృషా - జగత్ - దృష్టమ్ - అపి - స్ఫుటాభమ్.

అర్థము: హే ప్రియే ! = ఓ ప్రియురాలా !, ప్రబోధకాలే = జాగ్రదవస్థయందు, మఱియు సమ్యక్ జ్ఞానోత్పత్తి సమయమునందు, అహని = పగలునందు, బాధితాని = సూర్యకాన్తిచే దొలగిపోయిన కాన్తిగల, మఱియు భ్రాన్తి కారణము నశించుట వలన నుపపత్తిలేనివియును నగు, తారాః = నక్షత్ర రూపములగు, ఖపుష్పాణి = ఆకాశపుష్పములను, నిదర్శయన్తీ = చక్కగా జూపించుచు, మరియు దృష్టాన్తపరచుచు, శూన్యాఽధ్వని = బౌద్ధాదుల శూన్యవాది దర్శనవిషయము నందు, యోగినీ = దాని రహస్య ముము తెలిసినదై, యొకానొక సన్యాసిని వలె, ఇయం = ఈ, నిశా = రాత్రి, స్ఫుటాభం = స్పష్టమైన కాంతిగల్గిన యనగా స్పష్టముగా ప్రకాశించెడి, దృష్టమపి జగత్ = ప్రత్యక్షముతో తెలియబడునట్టి స్థావరజంగమ రూపమగు ప్రపంచమును, మృషా = అసత్యముగా, ఆహ = చెప్పు చున్నది. బౌద్ధాదిదర్శనమందు జ్ఞానమే బాహ్యములగు ఘటాదులగు యాకారమును వహించుననియు, జ్ఞానమున కంటె భిన్నమైనదంతయు మిథ్యయనియు చెప్పబడు చున్నది. ఆ విధముగనే ఈరాత్రియు పగలు నందు గనబడనట్టివై నను పూలతో సమానములగు నక్షత్రములను తన యోగము వలన నాకసమునందు జూపుచున్నదని భావము.

సమాసములు :

ప్రబోధకాలే : ప్రబోధస్య కాలః = ప్రబోధకాలః, తస్మిన్ ప్రబోధకాలే.
ఖపుష్పాణి : ఖస్య పుష్పాణి = ఖపుష్పాణి.

శూన్యాఽధ్వని : శూన్య శ్చాసౌ అధ్వా చ = శూన్యాఽధ్వా, తస్మిన్ = శూన్యాఽధ్వని.

స్ఫుటాభం : స్ఫుటా ఆభా యస్య తత్ = స్ఫుటాభం, తత్ = స్ఫుటాభం.

**భావము :**

ఓ ప్రియురాలా ! జాగ్రద్దశయందును, సమ్యక్ జ్ఞానోత్పత్తిసమయము నందు, అనగా పగటియందు సూర్యకాంతిచే బాధింపబడినవియు ననగా కాంతి బోగొట్టుకొనినవియును, మఱియును భ్రాంతికారణము నశించుట వలన నుపపత్తి రహితములగు నక్షత్రరూపములగు గగనపుష్పములను జక్కగా చూపుచున్నదియు, దృష్టాన్తపరచుచున్నదియును, బౌద్ధాదుల శూన్యవాదిదర్శనమునకు సంబంధించిన రహస్యములను తెలిసికొనిన యొకనొక సన్న్యాసినియగు నీరాత్రి చక్కగా గానవచ్చుచున్న స్థావరజంగమరూపమగు సకలప్రపంచమును నసత్యమని చెప్పుచున్నది. బౌద్ధాదిదర్శనమందు జ్ఞానమే బాహ్యములగు ఘటపటాద్యాకారములను గల్గియుండుననియు, జ్ఞానమునకంటె భిన్నమైన దంతయు మిథ్య యనియు చెప్పబడుచున్నది. అట్లే యీరాత్రి యోగినియు పగలునందు కానబడనివైనను పుష్పతుల్యములగు నక్షత్రములను తనయోగమువలన నాకసమునందు జూపుచున్నదని యాశయము.

శ్లో॥ ఏణః స్మరేణాఙ్కమయః సపత్రా
కృతో భవద్భ్రూయుగధన్వనా యః ।
ముఖం తవేన్దౌ లసతా స తారా
పుష్పాలి బాణానుగతో గతోఽయమ్ ॥ 24

ప. వి. ఏణః - స్మరేణ - అఙ్కమయః - సపత్రాకృతః - భవద్భ్రూయుగ ధన్వనా - యః - ముఖం - తవ - ఇన్దౌ - లసతా - సః - తారా పుష్పాలి బాణానుగతః - గతః - అయమ్.

అర్థము: హే భైమి ! = ఓ దమయన్తీ !, తవ = నీయొక్క, ముఖే = ముఖ మనెడి, ఇన్దౌ = (ఆహ్లాదకత్వము మున్నగు గుణములు గల్గియున్నందు వలన) చంద్రుని యందు, లసతా = ప్రకాశించెడిదియు, తథా = అట్లే, భవద్భ్రూయుగధన్వనా, భవత్ = నీయొక్క, భ్రూయుగ = కను బొమ్మల జంటయే, ధన్వనా = ధనుస్సుగా గలిగిన, స్మరేణ = మన్మథునిచే యః = ఏ, అఙ్కమయః = నీ ముఖచంద్రుని యందలి కలఙ్కరూపమైన, ఏణః = జింక, సపత్రాకృతః = ఉదరమందే నిలచిన ఱెక్కలు గలదిగను, శరీరముయొక్క మఱియొక భాగమునుండి, వెలుపలికి గానవచ్చునదిగను, (గొట్టబడినదో) సోఽయమేవ = ఆ ఈ జింకయే, తారాపుష్పాలి బాణానుగతః, తారా = నక్షత్రరూపమైన, పుష్పాలి = పుష్పపఙ్క్తి యనెడి బాణ = బాణముతో, అనుగతః = కూడినదై, గతః = పరుగెత్తి వెడలినదై, (గగనే = ఆకసమునందు, దృశ్యతే కిం ? = చూడబడుచున్నదా యేమి ?) చంద్రుని యందు జింక యుండ వలయును. నీ ముఖము చంద్రుడుగాన దానియందును మృగము ఉండ వలయును గదా! కాని ముఖచంద్రుని యందా మృగము లేదు. విల్లుతో గూడిన మన్మథుడు ముఖమునందు ప్రకాశించుచున్నాడు. ఆకసమందు మృగశిరయను నక్షత్రము మృగమను పేరుగలదై, బాణాకారముగు పుష్పముతో సమానమైన నక్షత్రముతో కూడి కానవచ్చుచున్నది. తొలుత నీ ముఖము నందున్న యామృగము మన్మథునిచే కొట్టబడినదై, శరీరము తొలచిపోయిన రెక్కలుగలదై, శరీరముయొక్క మరియొక పార్శ్వము నుండి వెలువడిన బాణముతో గొట్టబడినదై పరుగెత్తి పోయినది. అదియే ఈమృగముగా అనగా మృగశిరా నక్షత్రముగా గానవచ్చు చున్నదా యని భావింపబడుచున్నది.

**సమాసములు :**

అఙ్కమయః : అఙ్కస్య వికారః = అఙ్కమయః.

సపత్రాకృతః : పత్త్రైః సహితః = సపత్రః, సపత్రః వ్యథితః = సపత్రాకృతః.

భవద్భ్రూయుగధన్వనా : భ్రువోః యుగం = భ్రూయుగం, భవత్యాః భ్రూయుగం = భవద్భ్రూయుగం, భవద్భ్రూయుగం ధనుః యస్య సః = భవద్భ్రూయుగధన్వా, తేన = భవద్భ్రూయుగధన్వనా.

తారాపుష్పాలిబాణానుగతః : పుష్పాణాం ఆలిః = పుష్పాలిః, తారా ఏవ పుష్పాలిః = తారాపుష్పాలిః, తారాపుష్పాలిరేవ బాణః = తారాపుష్పాలి బాణః, తారాపుష్పాలిబాణేన అనుగతః = తారాపుష్పాలిబాణానుగతః.

**భావము :**

ఓదమయన్తీ! అహ్లాదకత్వాదిగుణము లుండుటవలన నీముఖ మనెడి చంద్రుని యందు, కలఙ్కరూపమైన మృగము, ఆముఖచంద్రునందే యున్న కనుబొమ్మల జంటయను విల్లును ధరించిన మన్మథుడను విలుకానిచే దాని యుదర మందు తెక్కలుండి మఱియొక శరీరపార్శ్వమునుండి వెలువడునట్టి బాణముచే గొట్టబడినది. పిదప నామృగము నక్షత్రరూపమైన పుష్పపఙ్క్తియనెడి బాణముతో గూడినదై పరుగిడిపోయి యాకసమునందు మృగశిరయనెడి నక్షత్రముగా గానబడు చున్నదా యేమి? అట్లుకానిచో నీముఖమునందు అనగా ముఖచంద్రుని యందు కలఙ్కరూపమగు మృగము గానబడవలయును గదా!.

**శ్లో.** లోకాశ్రయో మణ్డప మాదిసృష్టి
బ్రహ్మాణ్డమాభా త్యనుకాష్ఠ మస్య
స్వకాన్తిరేణూత్కరవాన్తిమన్తి
ఘుణవ్రణద్వారనిభాని భాని ॥ 25

ప. వి. లోకాశ్రయః - మణ్డపం - ఆదిసృష్టి - బ్రహ్మాణ్డమ్ - ఆభాతి - అనుకాష్ఠం - అస్య - స్వకాన్తిరేణూత్కరవాన్తిమన్తి - ఘుణవ్రణద్వార నిభాని - భాని.

అర్థము: హేభైమి! = ఓదమయన్తీ!, బ్రహ్మాణ్డం = బ్రహ్మాణ్డము, ఆదిసృష్టి' ఆది = తొలుతనవగా, నన్నిటికంటెను పూర్వము, సృష్టి = నిర్మాణము గల్గినది, మఱియు, ఆదిసృష్టి = చిరకాలమునందు సృజింపబడినట్టి, మణ్డపం = మణ్డపముగా, ఆభాతి = ప్రకాశించుచున్నది, (యతః =

ఏలయనగా) లోకాశ్రయః, లోక = మూడులోకములకును, ఆశ్రయః = ఆశ్రయమైనది. మణ్డపమును, లోకాశ్రయః, లోక = దానిసీడయందుండెడి జనులకు, ఆశ్రయః = ఆశ్రయమైనది. (కావుననే) అస్య = ఈ బ్రహ్మాణ్డమణ్డపమునకు, అనుకాష్ఠం = దీనికి సంబంధించిన యన్నిదిక్కులయందును, మఱియు దీనికి సంబంధించిన కఱ్ఱల యందు, అనగా నాకఱ్ఱలను గురిగావించుకొని, భాని = నక్షత్రములు, స్వకాన్తిరేణూత్కరవాన్తిమన్తి, స్వ = తనకు సంబంధించిన, కాన్తి రేణు = తేజః పరాగములయొక్క, ఉత్కర = సమూహముయొక్క, వాన్తి = వాన్తిని అనగా నుద్గారమును, మన్తి = కలిగిన, ఘుణవ్రణ ద్వారనిభాని, ఘుణ = ఘుణములనెడి పురుగులచే, దొలుచబడిన, వ్రణ = రంధ్రములయొక్క, ద్వారా = ముఖములతో, నిభాని = సమానములుగా (దృశ్యన్తే = కనబడుచున్నవి.)

సమాసములు :

లోకాశ్రయః : లోకానాం ఆశ్రయః = లోకాశ్రయః.

ఆదిసృష్టి : ఆదౌ సృష్టిః = ఆదిసృష్టిః

అనుకాష్ఠమ్ : కాష్ఠాను కాష్ఠాసు = అనుకాష్ఠమ్. పక్షాన్తరము:

కాష్ఠే కాష్ఠే = అనుకాష్ఠమ్.

స్వకాన్తిరేణూత్కరవాన్తిమన్తి : స్వస్య కాన్తిః = స్వకాన్తిః, స్వకాన్తేః రేణవః = స్వకాన్తిరేణవః, స్వకాన్తిరేణూనాం ఉత్కరః = స్వకాన్తిరేణూత్కరః, స్వకాన్తిరేణూత్కరస్య వాన్తిః = స్వకాన్తి రేణూత్కరవాన్తిః, స్వకాన్తిరేణూత్కరవాన్తిః ఏషా మస్తీతి = స్వకాన్తి రేణూత్కరవాన్తిమన్తి.

ఘుణవ్రణద్వారనిభాని : ఘుణస్య వ్రణః = ఘుణవ్రణః. ఘుణ వ్రణస్యద్వారం = ఘుణవ్రణద్వారం, ఘుణవ్రణద్వారేణ సదృశాని = ఘుణవ్రణద్వారనిభాని.

భావము :

ఓ దమయన్తీ ! బ్రహ్మాణ్డ మన్నిటికంటె తొలుత నిర్మింపబడినదై

చిరకాలమునకు పూర్వము నిర్మింపబడిన మణ్డపమువలె శోభించుచున్నది. బ్రహ్మాణ్డము మూడులోకములకును ఆశ్రయము. మణ్డపము లోకములకు అనగా జనుల కాశ్రయము, దానినీడయందు తలదాచుకొనువారి కది యాశ్రయమే యగుచున్నది. కావుననే యీబ్రహ్మాణ్డమణ్డపమునకు సంబంధించి యన్నిదిక్కులయందును, అన్నికఱ్ఱలయందును నక్షత్రములు స్వకాన్తిరేణువులును వెడల్రగక్కినవై, ఘుణములనెడి పురుగులు గావించిన రంధ్రములయొక్క ముఖములతో సమానములుగా గనబడుచున్నవి. అనగా నక్షత్రములు పురుగులు తొలచిన కొయ్యల చూర్ణముతో గూడిన కొయ్యల రంధ్రముల యగ్రభాగములవలె శోభించుచున్నవని యర్థము. జనులకు దలదాచుకొనుటకు ఎడమిచ్చెడి మణ్డపములు చాల బాతపడగా, వాని కొయ్యలయందు బురుగులు పడును. అవి తొలచిన రంధ్రముల ముఖములు, అందుండి రాలెడు కొయ్యల పొడులతో గూడినవై గుండ్రములుగను తెల్లనివిగను నుండును. వానివలె నక్షత్రములు ప్రకాశించుచున్నవని భావము.

శ్లో. శచీ సపత్న్యాం దిశి పశ్య భైమి!
శక్రేభదానద్రవనిర్ఝరస్య ।
ప్రోప్లాయతే వాసరసేతునాశా
దుచ్ఛృఙ్ఖలః పూర ఇవాన్ధకారః ॥ 26

ప. వి. శచీసపత్న్యాం - దిశి - పశ్య - భైమి - శక్రేభదానద్రవనిర్ఝరస్య - ప్రోప్లాయతే - వాసరసేతునాశాత్ - ఉచ్ఛృఙ్ఖలః - పూరః - ఇవ - అన్ధకారః,

అర్థము: హేభైమి! = ఓదమయన్తీ!. అన్ధకారః = చీకటి, శచీసపత్న్యాం. శచీ = శచీదేవికి, సపత్న్యాం = సపత్నియైన, దిశి = తూర్పువైపునయందు, వాసరసేతునాశాత్, వాసర = పగలనెడు, సేతు = అట్టెడ, లేదా ఆనకట్ట, నాశాత్ = నశించుటవలన, ఉచ్ఛృఙ్ఖలః = అడ్డములేని, శక్రేభదానద్రవనిర్ఝరస్య, శక్ర = ఇంద్రునియొక్క, ఇభ = ఏనుగైన యైరావతమునకు సంబంధించిన, దానద్రవ = మదజలమునకు సంబంధించిన, నిర్ఝరస్య = ప్రవాహముయొక్క, పూర ఇవ = వెల్లువవలె, ప్రోప్లాయతే = మిక్కిలిపొంగుచున్నది. త్వం = నీవు, పశ్య = చూడుము.

**సమాసములు :**

శచీసపత్న్యాం : సమానః పతిః యస్యాః సా = సపత్నీ, శచ్యాః సపత్నీ = శచీసపత్నీ, తస్యాం = శచీసపత్న్యాం.

శక్రేభదానద్రవనిర్ఝరస్య: శక్రస్య ఇభః = శక్రేభః, దానమేవ ద్రవః = దానద్రవః. శక్రేభస్య దానద్రవః = శక్రేభదానద్రవః, శక్రేభదాన ద్రవస్య నిర్ఝరః = శక్రేభదానద్రవనిర్ఝరః, తస్య = శక్రేభదాన ద్రవనిర్ఝరస్య.

వాసరసేతునాశాత్ : వాసర ఏవ సేతుః = వాసరసేతుః, వాసరసేతోః నాశః = వాసరసేతునాశః, తస్మాత్ = వాసరసేతునాశాత్.

ఉచ్ఛృఙ్ఖలః : ఉద్గతా శృఙ్ఖలా యస్మాత్ సః = ఉచ్ఛృఙ్ఖలః.

**భావము :**

ఓదమయన్తీ! చీకటి, తూర్పుదిక్కునందలి పగలనెడి యానకట్ట తొలగి పోగా ననగా సూర్యకాన్తియనెడి యవధి తొలగిపోగా, నడ్డములేనిదై, యింద్రుని యైరావతమనెడి యేనుగునకు సంబంధించిన మదజలప్రవాహముయొక్క వెల్లువ వలె తూర్పున పొంగుచున్నది. నీవు చూడుము.

శ్లో. రామాలిరోమావలిదిగ్విగాహి
ధ్వాన్తాయతే వాహన మన్తకస్య ।
యద్వీక్ష్య దూరాదివ బిభ్యతః స్వా
నశ్వాన్ గృహీత్వా పసృతో వివస్వాన్॥ 27

ప. వి. రామాలిరోమావలిదిగ్విగాహి - ధ్వాన్తాయతే - వాహనం - అన్తకస్య - యత్ - వీక్ష్య - దూరాత్ - ఇవ - బిభ్యతః - స్వాన్ - అశ్వాన్ - గృహీత్వా-అపసృతః - వివస్వాన్.

అర్థము: రామాలిరోమావలిదిగ్విగాహి, రామ = శ్రీరామునియొక్క, ఆలి = సేతువును, రోమావలి = నూగారుగా గల్గిన, దిక్ = దక్షిణదిక్కును, విగాహి = వ్యాపించిన, అన్తకస్య = యమునియొక్క, వాహనం = వాహనమైనమహిషమే. ధ్వాన్తాయతే = చీకటిగా నాచరించుచున్నది. వివస్వాన్ = సూర్యుడు, యత్ = ఏ యముని వాహనమును, దూరాత్ =

దూరమునుండి, వీక్ష్య = చూచి, బిభ్యతః = (మహిషముతోటి సహజ వైరము వలన) భయపడుచున్న, స్వాన్ = తనవియైన అశ్వాన్ = గుఱ్ఱములను, గృహీత్వా = తీసుకొని, అపసృత ఇవ = తొలగి పరుగిడి పోయెనో యనునట్లున్నాడు. అనగా దక్షిణదిక్కునందలి చీకటి యము వాహనమగు మహిషమువలె శోభించుచున్నదని యర్థము.

సమాసములు :

రామాలిరోమావలిదిగ్విగాహి : రామస్య ఆలిః = రామాలిః, రోమ్ణాం అవలిః = రోమావలిః, రామాలిరేవ రోమావలిః యస్యాస్సా = రామాలిరోమావలిః, రామాలిరోమావలిశ్చాసౌ దిక్చ = రామాలిరోమావలి దిక్, రామాలిరోమావలిదిశః విగాహత ఇతి = రామాలిరోమావలిదిగ్విగాహి.

ధ్వాన్తాయతే : ధ్వాన్తమివ ఆచరతి = ధ్వాన్తాయతే.

భావము :

శ్రీరామచంద్రుని సేతువునే రోమావళిగా గల్గిన దక్షిణదిక్కును జొచ్చి కానిన యముని వాహనమగు మహిషమే చీకటిగా నాచరించుచున్నది. సూర్యుడా మహిషవాహనమును జూచి దానితో సహజవైరము గలిగియుండుటచే భయపడుచున్న తనవాహనములగు గుఱ్ఱములను తొలగించుకొని పరుగిడి పోవుచున్నాడని యాశయము.

శ్లో. ఏకం మహాకాలఫలం కిలాసీ
   త్ప్రత్యగ్గిరేః సానుని భానుబిమ్బమ్ ।
భిన్నస్య తస్యైవ దృషన్నిపాతా
   ద్బీజాని జానామితమాం తమాంసి ॥ 28

ప. వి. ఏకం - మహాకాలఫలం - కిల - ఆసీత్ - ప్రత్యగ్గిరేః - సానుని - భానుబిమ్బమ్ - భిన్నస్య - తస్య - ఏవ - దృషన్నిపాతాత్ - బీజాని - జానామితమాం - తమాంసి.

అర్థము: భానుబిమ్బం = సూర్యబింబమును, ప్రత్యగ్గిరేః = పడమటిపర్వతము యొక్క, సానుని = చరియయందలి, ఏకం = ఒకటైన, మహాకాల

ఫలం = మహాకాలముయొక్క ఫలమగు, కింపాకఫలముగా, మన్యే = తలంతును, తథా = అట్లే, అది మిక్కిలి పండినందువలన దొడిమ వీడి యెత్తైన ప్రదేశము నుండి, దృషన్నిపాతాత్ = పడమటిపర్వతపుశిలపై బడుటవలన, భిన్నస్య = పగిలిన, తస్యైవ = ఆపండుయొక్కయే, బీజాని = నల్లనివి త్తనములను, తమాంసి = చీకట్లుగా, జానామితమాం = మిక్కిలి తెలిసికొందును.

**సమాసములు :**

మహాకాలఫలం : మహాంశ్చాసౌ కాలశ్చ = మహాకాలః, మహాకాలస్య ఫలం = మహాకాలఫలమ్. పక్షాన్తరమున - మహాకాల ఇతి ఫలం = మహాకాలఫలం.

ప్రత్యగ్గిరేః: ప్రతీచః గిరిః = ప్రత్యగ్గిరిః, తస్య = ప్రత్యగ్గిరేః.

భానుబిమ్బం : భానోః బిమ్బం = భానుబిమ్బం.

దృషన్నిపాతాత్ : దృషతి నిపాతః = దృషన్నిపాతః, తస్మాత్ = దృషన్నిపాతాత్.

జానామితమాం ; అతిశయేన జానామి = జానామితమాం.

**భావము :**

సూర్యబింబమును, పడమటనున్న యస్తపర్వతముయొక్క చరియయందు కాలవశముచే బండినట్టి యసంఖ్యాకములగు మన్వన్తరాదులచే విపులమైనట్టి మహాకాలముయొక్క ఫలమని తలంతును. యుగమన్వన్తరాద్యవాన్తరకాలములు సూర్యచలనములచే నేర్పడి గణింపబడుచున్నవి. కాన నామహాకాలమునకు ఫలము సూర్యుడగుచున్నాడు. మఱియు మహాకాలమని వృక్షమునకును బేరు. దీనినే కింపాకమనియు జెప్పుదురు. ఇది కొండలు మున్నగు రాతినేలపై మొలచి నిమ్మపండువలె గుండ్రముగా నుండును. దీనికి విత్తనములు నల్లగ నుండును. గ్రహబాధలు తొలగుటకై యీఫలమును గృహద్వారములకు గట్టుకొనెదరు. మఱియు సూర్యబింబ మనెడి యీపండు చక్కగా బండి తొడిమ వీడి, పడమటి కొండయందలి శిలపై బడుటవలన బగిలినది. దాని నల్లనివిత్తనములనే చీకట్లుగా తలంతును. ఇతరదిక్కులకంటె పడమటిదిక్కునందు చీకట్లు తక్కువ. ఏల

యనగా నాదిక్కునందు సంధ్యాకాంతు లుండును. కాన దానిని సూచించుటకై మహాకాలఫలముయొక్క నల్లని వి త్తనములుగా చీకట్లు చెప్పబడినవి. అవి త్తనములనే చీకట్లుగా జెప్పుటవలన ఐదమటి వైపునం దల్పాన్ధకారము వ్యాపించినదని సూచితము. అవి తమోబీజములు గాన తమః ప్రారంభమును సూచించును. ఆతమస్సు నకంటెను బీజరూపములగు తమస్సులు తక్కువ యని సూచితము.

శ్లో. పత్యు ర్గిరీణా మయశః సుమేరు
ప్రదక్షిణా ద్భాస్వదనాదృతస్య ।
దిశ స్తమ శ్చైత్రరథాన్యనామ
పత్రచ్ఛటాయా మృగనాభిశోభి ॥ 29

ప. వి. పత్యుః - గిరీణాం - అయశః - సుమేరుప్రదక్షిణాత్ - భాస్వదనాదృతస్య - దిశః - తమః - చైత్రరథాన్యనామపత్రచ్ఛటాయాః - మృగనాభిశోభి.

అర్థము: చైత్రరథాన్యనామ పత్రచ్ఛటాయాః, చైత్రరథ = కుబేరుని వనమనెడి, అన్యనామ = వేరొక పేరుగల, పత్రచ్ఛటా = పత్రావళి గలిగిన, దిశః = ఉత్తరదిక్కుయొక్క, మృగనాభిశోభి, మృగనాభి = (మకరికాది పత్రావళులను రచించుటకు సాధనమైన (కస్తూరివలె, శోభి = శోభించు, తమః = నల్లని చీకటి, సుమేరుప్రదక్షిణాత్, సుమేరు = మేరుపర్వతమును, ప్రదక్షిణాత్ = ప్రదక్షిణము చేయుటవలన, భాస్వతా = సూర్యునిచే, అనాదృతస్య = అవమానింపబడిన, గిరీణాం = పర్వతములకు, పత్యుః = పాలకుడగు హిమగిరియొక్క, అయశః = అపకీర్తియే, హిమగిరి పర్వతరాజైనను నతనిని వదలి సూర్యుడు మేరుపర్వతమును ప్రదక్షిణము చేయుటవలన నాయవమానమువలని యపకీర్తియే యిచ్చట చీకటి యని యర్థము.

**సమాసములు :**

అయశః : న యశః = అయశః.
సుమేరుప్రదక్షిణాత్ : సుమేరోః ప్రదక్షిణః = సుమేరుప్రదక్షిణః. తస్మాత్ = సుమేరుప్రదక్షిణాత్.

భాస్వదనాదృతస్య : న ఆదృతః = అనాదృతః. భాస్వతా అనాదృతః = భాస్వదనాదృతః తస్య = భాస్వదనాదృతస్య.
చైత్రరథాన్యనామపత్రచ్ఛటాయాః : చైత్రరథమితి అన్యం నామ యస్యాః సా = చైత్రరథాన్యనామా, పత్రాణాం ఛటా = పత్రచ్ఛటా. చైత్రరథాన్యనామా చ సా పత్రచ్ఛటా చ = చైత్రరథాన్యనామ పత్రచ్ఛటా, తస్యాః = చైత్రరథాన్యనామపత్రచ్ఛటాయాః.
మృగనాభిశోభి : మృగనాభివత్ శోభత ఇతి = మృగనాభిశోభి.

**భావము :**

కుబేరుని వనమునకు చైత్రరథమని పేరు. చైత్రరథమునకే పత్రావలియను మరియొక పేరు గలదు. ఆ పత్రావలికి సంబంధించిన దిక్కు ఉత్తరము. పత్రావలి యనగా స్తనములు మున్నగు నవయవములపై వ్రాయబడు మకరికాది పత్రావలియే, ఆ పత్రావలిరచనకు సాధనమైన కస్తూరి యాదిక్కునందలి హిమాలయపర్వతము నందలి కస్తూరిమృగములనుండి లభించును. కాన నాకస్తూరి యుత్తరదిక్కునకు సంబంధించినదిగా భావించబడినది. ఆకస్తూరివలె మిక్కుటమగు దిక్కునందలి చీకటి, పర్వతరాజగు హిమాచలమును దిరస్కరించి మేరుపర్వతమును సూర్యుడు ప్రదక్షిణము గావించుటవలన హిమగిరి కేర్పడిన యపయశస్సు. హిమగిరి గొప్ప దైనచో సూర్యుడు దానిని దిరస్కరించి మేరుపర్వతమునకు ప్రదక్షిణ మేల చేయును. కావున మేరుపర్వతమే గొప్పది. హిమగిరి దానికంటెను హీనమైనది. కాన దీనివలన యపయశస్సే హిమగిరి కేర్పడి యదియే యాదిక్కునందలి తమస్సుగా వ్యవహరింపబడుచున్నదని యాశయము.

శ్లో. ఊర్ధ్వం ధృతం వ్యోమ సహస్రరశ్మే
ర్దివా సహస్రేణ కరై రివాసీత్ ।
ఏత త్తదేవాంశుమతా వినేదం
నేదిష్ఠతామేతి కుత స్తమిస్రమ్ ॥ 30

ప. వి. ఊర్ధ్వం - ధృతం - వ్యోమ - సహస్రరశ్మేః - దివా - సహస్రేణ - కరైః - ఇవ - ఆసీత్ - ఏతత్ - తత్ - ఏవ - అంశుమతా - వినా - ఇదం - నేదిష్ఠతాం - ఏతి - కుతః - తమిస్రమ్.

**అర్థము:** యత్ = ఏ. వ్యోమ = నల్లని యాకసము, దివా = పగలు. సహస్ర రశ్మేః = వేయి కిరణములు గలిగిన సూర్యునియొక్క, సహస్రేణ = వేయియైన. కరైః = కిరణముల చేతను, హస్తముల చేతను, ఊర్ధ్వం = పైని యున్నతమగు దేశమునందు, ధృతమివ = ధరింపబడినదో యనునట్లు, తదేవ = అదియే. ఇదం = ఈ నల్లని యాకసము, అంశుమతా వినా = సూర్యుడులేక సాయంకాలమునందు, పతత్ = పడును. నేదిష్ఠ తాం = మిక్కిలి దగ్గరగ నుండుటను, ఏతి = పొందుచున్నది. తమిస్రం = చీకటి, కుతః = ఎక్కడిది. చీకటి యనునదేదియు లేదు. సాయంకాలము ఆకసమును మోయునట్టి సూర్యుడు లేనందువలన నాయాకసమే క్రిందికి జారి మనకు దగ్గరకు వచ్చినదని యర్థము.

**సమాసములు :**

సహస్రరశ్మే : సహస్రం రశ్మయః యస్య సః = సహస్రరశ్మిః, తస్య = సహస్రరశ్మేః.

అంశుమతా : అంశవః అస్య సన్తీతి = అంశుమాన్. తేన = అంశుమతా.

నేదిష్ఠతాం : అతిశయేన అంతికం = నేదిష్ఠం, నేదిష్ఠస్య భావః = నేదిష్ఠతా, తాం = నేదిష్ఠతామ్.

**భావము :**

నల్లని యాకసము పగలు వేయికిరణములు (వేయిచేతులు) గల సూర్యునిచే పైకి బట్టబడి యుండినది. ఆ సూర్యుడస్తమించుట వలన సాయంకాలమందు దానిని పైకి బట్టువాడు లేనందువలన నది దిగువకు జారుచు మనకు చాల దగ్గరయైనది. కాన మనకు సమీపమున జారిపడిన యాకసమే చీకటి కాని చీకటి యని మఱియొకటి లేదు.

శ్లో. ఊర్ధ్వార్పితన్యుబ్జకటాహకల్పే
యద్వ్యోమ్ని దీపేన దినాధిపేన ।
న్యధాయి త ద్భూమమిలద్గురుత్వం
భూమౌ తమః కజ్జల మస్థలత్కిమ్ ॥ 31

**ప. వి.** ఊర్ధ్వార్పితన్యుబ్జకటాహకల్పే - యత్ - వ్యోమ్ని - దీపేన - దినాధిపేన - న్యధాయి - తత్ - ధూమమిలద్గురుత్వం - భూమౌ - తమః - కజ్జలం - అస్ఖలత్ - కిమ్.

**అర్థము:** (విధినా = దైవముచేత) ఊర్ధ్వార్పితన్యుబ్జ కటాహకల్పే, **ఊర్ధ్వ** = (సూర్యు డనెడి దీపమునకు) పైన, **అర్పిత** = ఉంచబడిన, **న్యుబ్జ** = క్రింది ముఖముగా నున్న, కటాహ = గంగాళముతో, కల్పే = సమానమైన, వ్యోమ్ని = ఆకసమందు, దినాధిపేన = పగటికి ప్రభువైనట్టి సూర్యుడనెడి దీపముచే, యత్ = ఏ,కజ్జలం = దీపపుమసి, న్యధాయి = ఉంచబడినదో, తత్ = ఆ దీపపుమసియే, తమః = చీకటిగా, ధూమ మిలద్గురుత్వం, ధూమ = క్రమముగా నుత్పన్నమగు బాహుళ్యముచే. మిలత్ = పొందిన, గురుత్వం = (పడుటకు కారణమైన) భారమును గలిగినదై, భూమౌ = భూమిపై, అస్ఖలత్ కిం = జారిపడినదాయేమి ?

**సమాసములు :**

ఊర్ధ్వార్పితన్యుబ్జకటాహకల్పే : ఊర్ధ్వం అర్పితః = ఊర్ధ్వార్పితః, న్యుబ్జ శ్చాసౌ కటాహశ్చ = న్యుబ్జకటాహః, ఊర్ధ్వార్పిత శ్చాసౌ న్యుబ్జ కటాహశ్చ = ఊర్ధ్వార్పితన్యుబ్జకటాహః, ఊర్ధ్వార్పితన్యుబ్జకటాహేన తుల్యః = ఊర్ధ్వార్పితన్యుబ్జకటాహకల్పః, తస్మిన్ = ఊర్ధ్వార్పితన్యుబ్జ కటాహకల్పే.

దినాధిపేన : దినస్య అధిపః = దినాధిపః, తేన = దినాధిపేన.

ధూమమిలద్గురుత్వం : బహో ర్భావః = భూమా, భూమ్నా మిలత్ = భూమమిలత్, గురోః భావః = గురుత్వం, భూమ మిలత్ గురుత్వం యస్య తత్ = భూమమిలద్గురుత్వమ్.

**భావము :**

సూర్యు డనెడి దీపమునకు పై భాగమున బోరగిల నుంచిన పెద్దగంగాళము వంటి పాత్రతో నసగా సూర్య దీపమునుండి యేర్పడు మసిని బట్టుటకై యుంచిన పెద్దగంగాళము వంటి పాత్రతో సమానమైన నల్లని యాకసమునందు సూర్యునిచే నే మసి యుంచబడినదో ఆ మసి ప్రతిదినము పెరుగుటవలన

భారమును బొందినదై భూమిపై బడినదా యేమి ? ఆ దీపపుమసియే చీకటి. కాని చీకటి యని మఱియొకటి యేదియును లేదు.

శ్లో. ధ్వాన్తైణనాభ్యా శితినామ్బరేణ
దిశః శరైః సూనశరస్య తారైః ।
మన్దాక్షలక్ష్యా నిశి మామనిన్దో
సేర్ష్యా భవాయాన్త్యభిసారికాభాః ॥ 32

ప. వి. ధ్వాన్తైణనాభ్యా - శితినా - అమ్బరేణ - దిశః - శరైః - సూనశరస్య - తారైః - మన్దాక్షలక్ష్యాః - నిశి - మామ్ - అనిన్దో - సేర్ష్యా - భవ - ఆయాన్తి - అభిసారికాభాః.

అర్థము: ధ్వాన్తైణనాభ్యా, ధ్వాన్త = చీకటి యనెడి, ఏణనాభ్యా = కస్తూరిచే, తథా = అట్లే, శితినా = నల్లనైన, అమ్బరేణ = ఆకసముచే (వస్త్రముచే), లేదా, ధ్వాన్తైణనాభ్యా = చీకటియను కస్తూరిచేతను, శితినా = నల్లని, అమ్బరేణ = ఆకసముతోడను, గూడిన, అట్లే, తారైః = నక్షత్రము లనెడి, సూనశరస్య = పుష్పబాణుడైన మన్మథుని యొక్క, శరైః = బాణములతో గూడినవియు, మఱియు, తారైః = ఉజ్జ్వలములైన పుష్పములతో గూడినవియు, (తథా = అట్లే) ప్రకాశము లేనందువలన, మందాక్షలక్ష్యాః, మన్దాక్ష = మన్దములైన నేత్రములచే, లక్ష్యాః = చూడదగినవియును, మఱియు, మన్దాక్ష = సిగ్గునకు, లక్ష్యాః = విషయములైనవియును (కావుననే) అభిసారికాభాః, అభిసారికాః = అభిసారికలతో, ఆభాః = సమానములైనవియును, నగు, దిశః = దిక్కులు, అనిన్దో = చన్ద్రుడులేని, నిశి = రాత్రియందు, మాం = నన్నుగూర్చి. ఆయాన్తి = వచ్చుచున్నవి కావున, నీవుసపత్ని యనెడి భ్రాన్తితో, సేర్ష్యా = ఈర్ష్యతో గూడిన దానవుగా, భవ = కమ్ము.

సమాసములు :

ధ్వాన్తైణనాభ్యా : ధ్వాన్తమేవ ఏణనాభిః = ధ్వాన్తైణనాభిః, తయా = ధ్వాన్తైణనాభ్యా.

సూనశరస్య : సూనం శరః యస్య సః = సూనశరః, తస్య = సూనశరస్య.

మన్దాక్షలక్ష్యా : మన్దాక్షైః లక్షయితుం యోగ్యా = మన్దాక్షలక్ష్యా. పక్షాన్తరమున మన్దాక్షేణ లక్ష్యా = మన్దాక్షలక్ష్యా.

అనిన్దౌ : అవిద్యమానః ఇన్దుః యస్యాం సా = అనిన్దుః, తస్యాం = అనిన్దౌ.

సేర్ష్యా : ఈర్ష్యయా సహితా = సేర్ష్యా.

అభిసారికాభాః : అభిసారికాయాః ఆభేవ ఆభా యాసాం తాః = అభిసారికాభాః.

భావము :

దిక్కులు చన్ద్రుడులేని రాత్రులయందు నభిసారికలవలె నన్ను అనగా నలుడునైన నన్ను నభిసరించుచున్నవి. వెన్నెల లేనపుడు స్త్రీలు అభిసరింతురు గదా! అట్లే యిచ్చట దిక్కులు వెలుగు నిచ్చెడు చంద్రుడు లేనపుడు చీకటి యేర్పడగా నా చీకటి యందు అభిసరించుచున్నవని యర్థము. దిక్కులనెడి యాయభిసారికలు తమ శరీరమునకు పరిమళమునకై చీకటియను కస్తూరి నలదుకొనుచున్నవి. ఎవ్వరికిని కానరాకుండుటకై నల్లనియాకసమను వస్త్రమును ధరించుచున్నవి. కాన్తివన్తములగు నక్షత్రము లనెడి మన్మథుని బాణములతో గొట్టబడి యున్నవి. అన్ని దిక్కులయందును నక్షత్రము లుదయించి యున్నవని యర్థము. ఆ యభిసారికలు నక్షత్రములనెడి పుష్పములను ధరించినవి. వెలుతురు లేకుండు వలన నాదిక్కులనెడి యభిసారికలు మందపు దృష్టులతో చూడదగియున్నవి. మఱియు సిగ్గుతో కూడియున్నవి. ఈ యభిసారికలనెడి దిక్కులు స్వైరిణులతో సమానములై యెవ్వరికిని కానరాకుండుటకై చంద్రుడు లేనట్టి రాత్రులయందు నన్నుగూర్చి యభిసరించుచున్నవి. కాన నీవు ఆ యభిసారికలను సపత్నులనెడి భ్రాన్తితో నీర్ష్యను వహింపుము. అభిసారికయు శుక్లపక్షపు రాత్రియందు తెల్లని వలువను, కృష్ణపక్షపు రాత్రియందు నల్లని వలువను ధరించును. మరియు కస్తూరి మున్నగు పరిమళవన్తములగు ద్రవ్యముల నఙ్గరాగములను గావించుకొనును. నల్లనివలువను, గూఢముగా పుష్పములను ధరించును. కామబాణపీడితయు

నగును. పై విధముగా నేర్పడి యభిసారిక కాముకు నభిసరించును అపుడు నాయిక యా యభిసారిక పై నీర్ష్యను వహించును. ఆ విధముగనే యిప్పుడు దిక్కులు అభిసారికలై నలుని అభిసరించుచున్నవి. అందువలన దమయన్తిని ఈర్ష్య వహింపుమని యా నలుడు చెప్పుచున్నాడు.

"కాన్తార్థినీ యయా యాతి సఙ్కేతం సాఽభిసారికా" యని యభిసారికా లక్షణము. "మన్దాక్షమన్దాః" యను పాఠమున నీకటి యెక్కువగా నుండుట వలన మన్దదృష్టితో ననగా కొంచెపాటి దృష్టితో మెల్లగా నడచుచున్న మన్దగమన లని యర్థము.

శ్లో. భాస్వన్మయీం మీలయతో దృశం ద్రా
జ్మిథోమిలద్వ్యఞ్చల మాదిపుంసః।
ఆచక్ష్మహే! తన్వి! తమాంసి పక్ష్మ
శ్యామత్వలక్ష్మివిజితేన్దులక్ష్మ॥ 33

ప. వి. భాస్వన్మయీం - మీలయతః - దృశం - ద్రాక్ - మిథోమిల ద్వ్యఞ్చలం - ఆదిపుంసః - ఆచక్ష్మహే-తన్వి - తమాంసి - పక్ష్మశ్యామత్వలక్ష్మివిజితేన్దులక్ష్మ.

అర్థము: హే తన్వి ! = ఓ కృశాఙ్గి !, భాస్వన్మయీం = సూర్యరూపముగల, దృశం = నేత్రమును, (అస్తమయ వ్యాజముతో) ద్రాక్ = శీఘ్రముగా, మీలయతః = మూయుచున్న, ఆదిపుంసః = ఆదిపురుషుడగు శ్రీవిష్ణువు యొక్క, మిథోమిలద్వ్యఞ్చలం, మిథః = పరస్పరమును, మిలత్ = కలియుచున్న, ద్వ్యఞ్చలం, ద్వి = రెండైన, అఞ్చలం = పైపుటమును క్రింది పుటమును గలిగిన, అనగా కన్నును మూయుటవలన రెండు రెప్పలు నొండొంటితో గలియుటచే దట్టమైన ఱెప్పల వెంట్రుకలుగల్గిన కావుననే, శ్యామత్వలక్ష్మివిజితేన్దులక్ష్మ, శ్యామత్వ = నలుపనెడి, లక్ష్మి = కాంతితో, విజిత = జయింపబడిన, ఇందులక్ష్మ = చన్ద్రుని కలఙ్కము గల్గిన, పక్ష్మ = కన్నులయొక్క, పైఱెప్పకును క్రిందిరెప్పకును సంబంధించిన రోమములనే, తమాంసి = చీకట్లుగా, ఆచక్ష్మహే = చెప్పుచున్నాము.

సమాసములు :

భాస్వన్మయీం : భాస్వతః రూపం యస్యాః సా = భాస్వన్మయీ, తాం = భాస్వన్మయీం.

మిథోమిలద్వ్యక్షిపక్ష్మలం : మిథః మిలన్తౌ = మిథోమిలన్తౌ, ద్వౌ చ తౌ అక్ష్ణోః పక్ష్మలౌ చ = వ్యక్షిపక్ష్మలౌ; మిథోమిలన్తౌ ద్వ్యక్షిపక్ష్మలౌ యస్య తత్ = మిథోమిలద్వ్యక్షిపక్ష్మలం.

ఆదిపుంసః : ఆదౌ పుమాన్ = ఆదిపుమాన్, తస్య = ఆదిపుంసః

శ్యామత్వలక్ష్మీవిజితేన్దులక్ష్మ ; శ్యామస్య భావః = శ్యామత్వం, శ్యామత్వమేవ లక్ష్మీః = శ్యామత్వలక్ష్మీః, శ్యామత్వలక్ష్మ్యా విజితం = శ్యామత్వలక్ష్మీవిజితం, ఇన్దోః లక్ష్మ = ఇందులక్ష్మ, శ్యామత్వలక్ష్మీవిజితం ఇన్దులక్ష్మ యేన తత్ = శ్యామత్వలక్ష్మీవిజితేన్దులక్ష్మ, తత్ = శ్యామత్వలక్ష్మీవిజితేన్దులక్ష్మ.

భావము:

ఓ కృశాఙ్గీ! సూర్యు డనెడి దక్షిణనేత్రమును, అస్తమయవ్యాజమున శీఘ్రముగా మూయుచున్న యాదిపురుషుడగు శ్రీ మహావిష్ణువునకు సంబంధించిన యా దక్షిణనేత్రముయొక్క పైఱెప్పయు క్రిందిఱెప్పయు నొండింటితో నతుకు కొనుటవలన నాయతికిన వెంట్రుకలే నల్లదనమునందు, చన్ద్రికలఙ్కమును జయించినవై చీకట్లుగా నేర్పడినవని మేము చెప్పుచున్నాము. సూర్యుడనెడి దక్షిణ నేత్రమును మూయుటయే సూర్యాస్తమయము. అట్లు ఆకన్ను మూయబడినప్పుడు ఆకన్నుయొక్క పై ఱెప్పలకును క్రింది ఱెప్పలకును సంబంధించిన నల్లని రోమములే చీకట్లైనవని భావము. శ్రీమహావిష్ణువునకు సూర్యుడు దక్షిణ నేత్రమనుట ప్రసిద్ధము.

శ్లో. వివస్వతాఽనాయిషతేవ మిశ్రాః
స్వగోసహస్రేణ సమం జనానాం।
గావోఽపి నేత్రాపరనామధేయా
స్తేనేద మాన్ధ్యం ఖలు నాన్ధకారైః॥ 34

ప. వి. వివస్వతా - అనాయిషత- ఇవ - మిశ్రాః -స్వగోసహస్రేణ - సమం - జనానాం - గావః - అపి - నేత్రాపరనామధేయాః - తేన - ఇదం - ఆన్ధ్యం - ఖలు - న - అన్ధకారైః.

అర్థము; వివస్వతా = సూర్యునిచే, నేత్రాపరనామధేయాః, నేత్ర = నేత్రమను, అపర = మరియొక, నామధేయాః = పేరులు గలిగిన, నేత్రరూపములగు, జనానాం = జనులయొక్క, గావోఽపి = గోవులును, స్వగోసహస్రేణ; స్వ = తనకు సంబంధించిన, గోసహస్రేణ సమం, గో = కిరణముల యొక్క, సహస్రేణ = వేయితో, సమం = కూడా, మిశ్రాః = కలసినవై, అనాయిషతేవ = కొనిపోబడినవో యనునట్లున్నవి. యస్మాత్ = ఎందు వలన, తేన ఖలు = దానిచేతనే, ఇదం = ఈ, ఆన్ధ్యం = అంధత్వము అనగా గ్రుడ్డితనము, కింతు = కాని, అన్ధకారైః = చీకట్లతో, న ఆన్ధ్యం = గ్రుడ్డితనము ఏర్పడలేదు. గోవులను మేపువా డెట్లు తనగోవులతో నితరుల గోవులనుగూడ గొనిపోవునో, అట్లే సూర్యుడు తన కిరణ సమూహము అనెడి గోవులతో నేత్రములనెడి జనులగోవులను గొనిపోవుటవలన నేదియు కానరాక యుండుటయను నన్ధత్వ మేర్పడినది గాని చీకటిచేత నంధత్వ మేర్పడలేదని భావము.

సమాసములు :

స్వగోసహస్రేణ : గవాం సహస్రం = గోసహస్రం, స్వస్య గోసహస్రం = స్వగోసహస్రం, తేన = స్వగోసహస్రేణ.

నేత్రాపరనామధేయాః : నేత్ర మితి అపరం నామధేయం యాసాం తాః = నేత్రాపరనామధేయాః.

ఆన్ధ్యం : ఆన్ధస్య భావః = ఆన్ధ్యం.

భావము :

గోశబ్దమునకు నేత్రము లనియు కిరణములనియు రెండర్థములు గలవు. కావున సూర్యుడునేత్రము లనెడి మరియొక నామము గలిగిన జనుల గోవులను కిరణములనెడి తన వేయిగోవులతో కలుపుకొని కొనిపోయెనో యనునట్లున్నది.

కావుననే ప్రజలనేత్రములు పోయినందువలన సూర్యుఁ డస్తమింపగనే యేదియు గానరాక పోవుటయను నన్ధత్వ మేర్పడినది. కాని చీకటి యలముకొనుటచే నన్ధత్వము గలుగలేదని యాశయము.

శ్లో. ధ్వాన్తస్య వామోరు! విచారణాయాం
వైశేషికం చారు మతం మతం మే
ఔలూకమాహుః ఖలు దర్శనం తత్
క్షమం తమస్తత్త్వనిరూపణాయ ॥ 35

ప. వి. ధ్వాన్తస్య - వామోరు - విచారణాయాం - వైశేషికం - చారుమతం - మతం - మే - ఔలూకం - ఆహుః - ఖలు - దర్శనం - తత్ - క్షమం - తమస్తత్త్వనిరూపణాయ.

అర్థము; హే వామోరు! = ఓయందములైన యూరువులుగల దమయన్తీ! ధ్వాన్తస్య = చీకటియొక్క, విచారణాయాం = తత్త్వమునుగూర్చి నిరూపించు విషయమునందు (సాధర్మ్యవైధర్మ్యములతో పదార్థముల తత్త్వనిరూపణము గావించెడి) వైశేషికం = కణాదమహర్షిప్రోక్తమగు వైశేషిక దర్శనము, చారుమతం = మంచియుపపత్తులు గల దర్శనముగా, మే = నాకు, మతం = సమ్మతమైనది. ఖలు = ఏలయనగా, (సంప్రదాయవేత్తలు) తద్దర్శనం = ఆవైశేషిక దర్శనమును, ఔలూకం = ఉలూకునకు, అనగా గుడ్లగూబకు సంబంధించిన దానినిగా, ఆహుః = చెప్పుదురు. కణాద మహర్షికి ఉలూకుడనియు పేరు గలదు, (కావుననే) తమస్తత్త్వ నిరూపణాయ, తమః = చీకటియొక్క, తత్త్వ = వాస్తవికస్థితిని, నిరూపణాయ = నిరూపించుటకు, క్షమం = ఆవైశేషికదర్శనము సామర్థ్యము గలిగినది. చీకటియందు గుడ్లగూబ సంచరించి వస్తువులను చూడగలదు. కాన నా యులూకదర్శనము తమస్తత్త్వమును నిరూపింపగలదని యాశయము. ఔలూకం = ఉలూకమునకు అనగా గుడ్లగూబకు సంబంధించిన, దర్శనం = నేత్రము, తమస్తత్త్వనిరూపణాయ, తమః = చీకటియందున్న, ఘటపటాదుల, తత్త్వ = వాస్తవస్థితిని, నిరూపణాయ = నిరూపించుటకు, క్షమం = సమర్థమనియు నర్థము. వైశేషికమతము గూడ, ఉలూకుడను

మతియొక పేరుగల కణాదమహర్షిచే చెప్పబడినది గాన, ఔలూకదర్శన మనియు జెప్పబడుచున్నది. కాన నిది తమస్తత్త్వము నిరూపింపగల్గినట్టి దర్శనము అనిచెప్పుటవలన, "శబ్దచ్ఛల" మేర్పడినది.

వైశేషికదర్శనమందు తమస్సు భావరూపమా?లేక యభావరూపమా యని సందేహించి"భాసా మభావ ఏవ తమః"యను సూత్రమునకు విరోధము లేకుండా, వ్యోమశివాచార్యాదులు షట్పదార్థముల వైధర్మ్యమునననుసరించి అభావరూపముగ తమస్సును నిరూపించిరి. శ్రీధరాచార్యులు - "ఆరోపింపబడిన భూరూపమే తమస్స" చెప్పి తేజస్సులు లేనవుడే తమోవ్యవహార ముండుటవలన అన్ధకారజ్ఞాన మేర్పడినచో తేజోఽభావమే తమస్సని పైసూత్రవిరోధమును పరిహరించిరి. దీనిని సహించని యుదయనాచార్యులు తేజస్సుల యభావమే తమస్సని నిర్ణయించిరి. కావుననే యా యౌలూకదర్శనమైన వైశేషికశాస్త్రము తమస్తత్త్వమును నిరూపించుటకు సమర్థమని గాని యన్వయము. కటిక చీకటియున్నను ఘటాది పదార్థసమూహము నెవ్వడు చూచునని తమస్సును నిరూపించువిషయమున గ్రుడ్లగూబకన్నే యన్నిటికంటె నధికమని, మమ = నాయొక్క, మతం మతం = పలుమాఱులు సమ్మతమని యర్థము. గ్రుడ్లగూబకన్నే యట్టి చీకటియందు ఘటాదులను జూడగల్గినది. ఇతరనేత్రము అట్టి చీకటియందు నన్ధత్వమునే పొందును, లేదా ఘటాదివిశేషములను చీకటియందు తెలిసికొనగలిగినది గాన వైశేషిక మగుచున్నది. గాఢాంధకారమందు ఉలూకనేత్రమే ఘటాదిభేదములను తెలుసుకొనగలదు. కాన నదియే చారుమతము, అనగా చక్కని మతము. వృద్ధులసమ్మతిని తెలుపుటకే శ్లోకమునం దుత్తరార్ధ మేర్పడినది. ఈ మహర్షి గుడ్లగూబవలె ధాన్యకణములను దిని జీవించుటవలన ఉలూకుడనియు కణాదుడనియు జెప్పబడుచున్నాడు.

**సమాసములు :**

హే వామోరు! : వామౌ ఊరూ యస్యాః స్సా = వామోరూః, తస్యాః స్సంబుద్ధిః = హే వామోరు.

ఔలూకం : ఉలూకేన ప్రోక్తం = ఔలూకమ్ లేదా, ఉలూకస్య ఇదం = ఔలూకం.

తమస్తత్త్వనిరూపణాయ : తమసః తత్త్వం = తమస్తత్త్వం, తమస్తత్త్వస్య నిరూపణం = తమస్తత్త్వనిరూపణం, తస్మై = తమస్తత్త్వనిరూపణాయ.

**భావము :**

ఓ సున్దరోరూ! తమస్స్వరూపమును నిరూపించువిషయమున వైశేషిక మతమే నాకు సమ్మతము. ఏలయనగా ఆ వైశేషికదర్శనము ఔలూకదర్శనమనియు చెప్పబడును. అనగా ఉలూకుడను మఱియొక పేరుగల కణాదమహర్షిచే ప్రోక్తమైన దర్శనమనియు, ఉలూకమునకు అనగా గ్రుడ్లగూబకు సంబంధించిన దర్శనమనియు ననగా నేత్రమనియు జెప్పబడును. కాన నది తమస్సుయొక్క తత్త్వమును నిరూపించుటకు సమర్థమైనదని యర్థము. గ్రుడ్లగూబ పగలు సూర్యకిరణముల జూడజాలక దాగి రాత్రియందు చీకటిలో సంచరించి తనకువలసిన వస్తువులను జూడగలిగియుండును గదా! కాన నా గ్రుడ్లగూబకు బేరైన ఉలూకశబ్దమును నామముగా గల మహర్షి రచించిన శాస్త్రము తమస్తత్వమును నిరూపించుటలో శక్తివంతమైనదని "శబ్దచ్ఛలము" నాశ్రయించి చెప్పబడుచున్నది.

శ్లో. గ్లానిస్స్పృశః స్పర్శనిషేధభూమేః
సేయం త్రిశఙ్కో రివ సమ్పదస్య ।
న కించి దన్యత్ప్రతికౌశికీయే
దృశౌ విహాయ ప్రియ మాతనోతి ॥ 36

ప. వి. గ్లానిస్స్పృశః - స్పర్శనిషేధభూమేః - సా - ఇయం - త్రిశఙ్కోః - ఇవ - సమ్పత్ - అస్య - న కించిత్ - అన్యత్ - ప్రతి - కౌశికీయే - దృశౌ - విహాయ - ప్రియం - ఆతనోతి.

అర్థము: గ్లానిస్స్పృశః; గ్లాని = శ్రమవలని నల్లదనమును, స్పృశః = అంటునదియు, నల్లనైనదియు, మరియు చణ్డాలత్వమువలన మాలిన్యముతో గూడినదియును, మఱియు స్పర్శనిషేధభూమేః, స్పర్శనిషేధ = అభావరూపమగుటవలన, = స్పర్శాభావమునకు, భూమేః = స్థానమైనదియును, మఱియు చణ్డాలత్వముచే నస్పృశ్యమైనదియువగు, అస్య = ఈతమస్సునకు, త్రిశఙ్కోరివ = త్రిశఙ్కువునకువలె, సేయం = ఆఈ

ప్రత్యక్షముతో గ్రహింపదగిన, సమ్పత్ = ఆధిక్యముతో గూడిన స్వరూప లాభము, మఱియు, రాజ్యసమృద్ధి, కౌశికీయే = ఉలూకమునకు సంబంధించినవియును విశ్వామిత్రునికి సంబంధించినవియు నగు, దృశౌ = నేత్రములను, విహాయ = వదలి, అన్యత్ కించిత్ ప్రతి = మఱియొకదానిని దేనినిగూర్చి, ప్రియం = హితమును, నాతనోతి = చేయదు.కాని యానేత్రముల నుద్దేశించి హితమును జేయునని యర్థము. ఇంకొకదానిని దేనిని గూర్చియు హితము చేయదు. చీకటియందు గ్రుడ్లగూబయొక్క కన్నులే ఘటపటాదులను జూచునుగాన నాసంపద యానేత్రములకే హితమైనది. త్రిశంకువుయొక్క సంపద విశ్వామిత్రుని నేత్రములకే ప్రియమైనది ఇంకొకరికి ప్రియము గాదు.

సమాసములు :

గ్లానిస్పృశః : గ్లానిం స్పృశతీతి = గ్లానిస్పృక్, తస్య = గ్లానిస్పృశః.
స్పర్శనిషేధభూమేః : స్పర్శస్య నిషేధః = స్పర్శనిషేధః, స్పర్శనిషేధస్య భూమిః = స్పర్శనిషేధభూమిః, తస్య = స్పర్శనిషేధభూమేః.
కౌశికియే : కౌశికస్య ఇమే = కౌశికీయే, తే = కౌశికీయే.

భావము :

ఈ తమస్సుయొక్క సంపద యనగా స్వరూపలాభము త్రిశఙ్కు మహారాజుయొక్క రాజ్యసమృద్ధివలె కౌశిక నేత్రములకే యనగా విశ్వామిత్రుని నేత్రములకు ప్రియము గూర్చుచున్నది. కాని మరిదేనికిని ప్రియమును గూర్చుటలేదు. తమస్సు నల్లదనమును బొందుటవలన గ్లానిస్పృక్కగుచున్నది. అట్లే త్రిశంకు మహారాజు చండాలు డగుటచే మాలిన్యముతో గూడి శోభారహితుడగుటవలన, గ్లానిస్పృక్ అగుచున్నాడు. అట్లే తమస్సు స్పర్శగుణము లేనందువలన స్పర్శనిషేధ భూమి యగుచున్నది. త్రిశంకువు చణ్డాలత్వముచే నస్పృశ్యు డగుటవలన స్పర్శనిషేధభూమి యగుచున్నాడు. తమస్సుయొక్క స్వరూపలాభరూపమగు సంపద కౌశిక నేత్రములకే అనగా గ్రుడ్లగూబకన్నులకే ప్రియమును గూర్చుచున్నది. ఏలయనగా నంధకారమునందలి వస్తువులను అదియే చూడగలుగును. అవ్విధముగనే త్రిశఙ్కురాజ్యసమ్పద కౌశిక నేత్రములకు అనగా విశ్వామిత్రుని కన్నులకే

ప్రియమును గూర్చుచున్నది. కాన తమస్సంపదకాని త్రిశంకుని నమ్మదగాని యితరమైనదానికి దేనికని ప్రియమును గూర్చదని యాశయము.

త్రిశఙ్కుకథ: వసిష్ఠమహర్షి శాపమువలన త్రిశఙ్కువు చణ్డాలుడాయెను. అప్పుడతడు యాగము గావించి సశరీరముగా స్వర్గమును బొందగోరెను. అపుడు ఋత్విక్కు లెవ్వరును ఆయజ్ఞము చేయించుటకు లభించలేదు. అందువలన నతడు వసిష్ఠునకు పరమవైరియగు విశ్వామిత్రునియొద్దకు బోయి తన కోరికను ప్రకటించెను. విశ్వామిత్రుడును నాతని గోర్కెను తీర్చెదనని ప్రతిజ్ఞగావించి యాతనిచే యాగము గావింపజేసి యతనిని స్వర్గమునకు బంపగా నతడు చణ్డాలుడగుటవలన దేవతలతనిని తలక్రిందులుగా నెట్టివేయగా నచ్చటినుండి భూమిపై బడుచున్న యాత్రిశంకుని విశ్వామిత్రుడు గాంచి స్వర్గమునకు భూమికిని మధ్య నొక నూతన స్వర్గమును సృజించుచు మధ్య బ్రహ్మచే వారింపబడినవాడై యా సృజించిన స్వర్గమందు త్రిశంకువును నెలకొనునట్లు గావించెను. దానినే ప్రజలు త్రిశఙ్కుస్వర్గ మనెదరు. అది యిప్పటికిని దక్షిణదిశయందు నాలుగునక్షత్రములతో గాలిపటమువలె కానవచ్చుచుండును.

శ్లో. మూర్ధాభిషిక్తః ఖలు యో గ్రహాణాం
తద్భాస మాస్కన్దితఋక్షశోభమ్ ।
దివాన్ధకారం స్ఫుటలబ్ధరూప
మాలోక తాలోక ములూకలోకః ॥ 37

వ. వి. మూర్ధాభిషిక్తః - ఖలు - యః - గ్రహాణాం - తద్భాసమాస్కన్దిత ఋక్షశోభం — దివా - అన్ధకారం - స్ఫుటలబ్ధరూపం - ఆలోకత-ఆలోకమ్ - ఉలూకలోకః.

అర్థము: యః = ఏసూర్యుడు, గ్రహాణాం = తనతోటి తొమ్మిది గ్రహములకు మధ్య, ఖలు = నిశ్చయముగా, మూర్ధాభిషిక్తః = పట్టాభిషిక్తుడైన రాజు, ఉలూకలోకః = గ్రుడ్లగూబల సంఘము. తద్భాసమాస్కన్దితఋక్షశోభం, తత్ = ఆసూర్యునియొక్క, భా = కాంతిచే, సమాస్కన్దిత = తిరస్కరింపబడిన, ఋక్ష = నక్షత్రములయొక్క, శోభం = కాంతిగల్గినదియును, స్ఫుటలబ్ధరూపం, స్ఫుట = స్పష్టముగా, లబ్ధ =

చూడబడిన, రూపం = శోభగలిగినదైనను, దివా = పగటిని, అంధ కారం = చీకటిగా, ఆలోకత = చూచినది. దినమునం దాసంఘము జూడజాలదు గాన దినమునే యంధకారముగా భావించి చూచినదని యర్థము. మఱియు, స్ఫుటలబ్ధరూపం, స్ఫుట = రాత్రియందు వ్యక్తముగా లబ్ధ = కనబడిన, రూపం = ఘటాదిరూపములుగలిగిన, అంధకార మేవ = చీకటినే, ఆలోకం = చాక్షుష ప్రత్యక్షమునకు సహకారి యగు వెలుతురుగా, ఆలోకత = చూచినది; ఇటువంటి అన్ధకారమును, స్ఫుటలబ్ధరూపం, స్ఫుట = మిక్కిలి ప్రసిద్ధమైన, శుక్లభాస్వరాత్మకము గా, లబ్ధ = పొందబడిన, రూపం = స్వరూపముగల, ఆలోకమేవ = వెలుతురుగనే, ఆలోకిత = చూచెను. అనగా నల్లని రూపముగల తమస్సును, శుక్లభాస్వరరూపముగల వెలుతురుగాజూచుట విరుద్ధమని యర్థము. మఱియు యః = ఏ, గ్రహరాజః = గ్రహములకు రాజైన సూర్యుడు, ఆస్కన్దితఋక్షశోభాం, ఆస్కన్దిత = ఆక్రమింపబడిన, ఋక్ష = నక్షత్రములయొక్క, శోభాం = శోభ కలిగిన, తద్భాసం, తత్ = అతనియొక్క (సూర్యునియొక్క), భాసం = కాన్తిని, ఉలూకలోకః = గ్రుడ్లగూబల సంఘము, దివా = పగలు, అన్ధకారం = చీకటిగా, అపశ్యత్ = చూచినది. పగలునందు సూర్యునికాంతియే తమస్సని, రాత్రియందు తమస్సే సూర్యకాంతియని చూచెనని యర్థము. సూర్యకాంతి, స్ఫుటలబ్ధరూపము అనగా స్పష్టముగా గనబడునట్టి ఘటపటాదిరూపము గలది. మఱియు నాయన్ధకారము స్ఫుటలబ్ధరూపము అనగా స్పష్టముగా నేర్పడిన స్వరూపలాభము గల్గినది. లేదా తద్భాసమాస్కన్దితఋక్షశోభం, తత్ = ఆ సూర్యునియొక్క, భా = కాంతితో, అసమాస్కన్దిత = తిరస్కరింపబడని, ఋక్ష = నక్షత్రములయొక్క, శోభం = శోభ గల్గిన, అన్ధకారం = అన్ధకారము ననిగాని యన్వయము; రాత్రియందు సూర్య కాంతి యుండదు. కాన నాసూర్యకాంతిచే దిరస్కరింపబడని నక్షత్రకాన్తి గల్గిన యంధకార ముండునని యర్థము. ఇవి మున్నగు నన్వయములు పెక్కులు ఊహ్యములు.

**సమాసములు :**

మూర్ధాభిషిక్తః : మూర్ధని అభిషిక్తః = మూర్ధాభిషిక్తః.
తద్భాసమాస్కన్దితఋక్షశోభం : తస్య భా = తద్భా, తద్భయా సమాస్కన్దితా = తద్భాసమాస్కన్దితా, ఋక్షణాం శోభా = ఋక్షశోభా, తద్భాసమాస్కన్దితా ఋక్షశోభా యస్మిన్ తత్ = తద్భాసమాస్కన్దితఋక్షశోభ.
స్ఫుటలబ్ధరూపం : లబ్ధం చ తత్ రూపం చ = లబ్ధరూపం, స్ఫుటం లబ్ధరూపం యస్మిన్ తత్ = స్ఫుటలబ్ధరూపం, తత్ = స్ఫుటలబ్ధరూపం.
ఉతాకలోకః : ఉతాకానాం లోకః = ఉతాకలోకః.

**భావము :**

నవగ్రహములకును సూర్యగ్రహము నిశ్చయముగా పట్టాభిషిక్తుడు - అనగా నాగ్రహములకు రాజని యర్థము. ఆసూర్యుని కాంతివలన నక్షత్రకాంతులు తిరస్కరింపబడినవై యుండును. ఆపగలునందు ఇతరజనులచే స్పష్టముగా ఘటాదిరూపములు చూడబడినను అట్టి పగటిని గ్రుడ్లగూబల సంఘము అంధకారముగనే భావించినది. ఆ పగటియందు వాని కేమియు కానరావు గాన నట్టిపగలు వాని కంథకారమైనదని యర్థము. రాత్రియందు చక్కగా గనబడు ఘటాది రూపములు గలిగిన యన్ధకారమునే దర్శనమునకు సహకారియగు వెలుతురుగా భావించినది. ఇటువంటి యన్ధకారమును శుక్లభాస్వరరూపముగా స్వరూపమును బొందినదానినిగా నానంఘము చూచినది. ఆయన్ధకారము నల్లనిదైనను శుక్లభాస్వర రూపము గలదానినిగా భావించుట విరుద్ధము. సూర్యునిచే తిరస్కరింపబడిన నక్షత్రశోభగల యాతనికాన్తిని యాయులూకసంఘము పగలు అన్ధకారముగా జూచినది. రాత్రియన్దు అన్ధకారమును వెలుతురుగను, పగటియందు సూర్యకాంతిని నంధకారముగను చూచెనని యర్థము. ఆసూర్యకాన్తి స్పష్టముగా గనబడు ఘటాది రూపములను గలిగినది. ఆ యన్ధకారము స్పష్టముగా స్వరూపలాభమును బొందిన దని యర్థము. లేదా యా యన్ధకారము రాత్రి సూర్యకాంతిచే నక్షత్రకాన్తి తిరస్కరింపబడనందువలన చక్కగా ప్రకాశించు నక్షత్రకాంతి గలిగియున్నది. లేదా రాత్రి సూర్యకాంతిచే నక్షత్రకాంతికి దిరస్కరణము లేనందువలన తమస్సుచేత నా

నక్షత్రకాంతి వర్ధిల్లినదనిగాని యర్థము చెప్పవచ్చును. ఇట్లు పలువిధములగు నన్వయములచే నర్థవిశేషము లూహ్యములని యాశయము.

శ్లో. దినే మమ ద్వేషిణి కీదృగేషాం
ప్రచార ఇత్యాకలనాయ చారీః ।
ఛాయా విధాయ ప్రతివస్తులగ్నాః
ప్రావేశయ త్ప్రష్టుమివాన్ధకారః ॥ 38

ప. వి. దినే - మమ - ద్వేషిణి - కీదృక్ - ఏషాం - ప్రచారః - ఇతి-ఆకలనాయ - చారీః - ఛాయాః - విధాయ - ప్రతివస్తులగ్నాః-ప్రావేశయత్-ప్రష్టుం - ఇవ - అన్ధకారః.

అర్థము: అన్ధకారః = చీకటి, మమ = నాకు.ద్వేషిణి = శత్రువైన, దినే = పగటియందు, ఏషాం = ఈవస్తువులకు, ప్రచారః = విహారము, స్నేహాది వ్యవహారము, కీదృక్ = ఎట్టిది, ఇతి = అని, ఆకలనాయ = చక్కగా తెలుసుకొనుటకై, ప్రతివస్తులగ్నాః = సమస్త పదార్థములయందు సంబద్ధములైన, ఛాయా ఏవ = నీడలనే, చారీః = గూఢార్థములను తెలుసుకొనునట్టి వారినిగా, విధాయ = చేసి(సమాగతాః = తిరిగివచ్చిన యాగూఢచారిణులను) ప్రష్టు మివ = ఆవిషయముల నడుగుటకో యనునట్లు, పునః = మరల ప్రావేశయత్ = ప్రవేశపరచెనా యేమి? అనగా తన యొద్దకు రప్పించెనా యేమి యనియర్థము. పగటియందు ప్రతివస్తువునందును లగ్నములైన నీడలే రాత్రియందు వచ్చికలిసి, తమ ప్రభువైన యన్ధకారమును బొందినవి. రాత్రియందు వెలుతురు లేనందువలన వస్తువులనీడ యన్ధకారముతో గలసిపోవుచున్నది. దానిసమ్బన్ధమువలన గొప్ప చీకటి యేర్పడునని భావము. ఇందువలన వస్తువులనీడగూడ తమస్సనియే తెలియవలయును. ఎవడైన నొక్కడు రాత్రియందు జనులస్థితిని తెలియ గోరికగలవాడై స్త్రీలకంతటను ప్రవేశముండుటవలన వారిని చారిణులుగా బంపి అచ్చటివిషయమును విచారించి తిరిగివచ్చిన యాస్త్రీలను ప్రశ్నించుటకు తనయొద్దకు ప్రవేశపెట్టుకొనువిధముగా నంధకారము చేసినదని యర్థము.

**సమానములు :**

ప్రతివస్తులగ్నాః : వస్తుని వస్తుని = ప్రతివస్తు, ప్రతివస్తు లగ్నాః = ప్రతి వస్తులగ్నాః, తాః = ప్రతివస్తులగ్నాః.

**భావము;**

అన్ధకారము తనకు శత్రువైన పగటియందు వస్తువులకును జనులకును నెట్టివ్యవహారము? ఎట్టిమైత్రి మున్నగు సమ్బన్ధములుండునో? తెలిసికొని వచ్చుటకై, సమస్తపదార్థములయందును సంబన్ధములై యున్న నీడలను గూఢచారిణులను గావించి పగటిని గూర్చి పంపి వృత్తాన్తములనరసి తిరిగి వచ్చినవారిని ప్రశ్నించుటకు తనయొద్దకు ప్రవేశపెట్టుకొనెనో యనునట్లున్నది. రాత్రియందు ప్రకాశము లేనందువలన వస్తువులనీడలే రాత్రియందు వచ్చి కలసి యన్ధకారముతో నేకమగును. అందువలన మహాన్ధకార మేర్పడునని యర్థము. మరియొకడును రాత్రియందు జనులస్థితిని తెలియగోరినవాడై స్త్రీలకంతట ప్రవేశముండుటవలన వారిని గూఢచారిణులు గావించి పంపి అచ్చటివిషయములను తెలిసికొని మరల వచ్చినవారిని విషయములను ప్రశ్నించుటకు తనయొద్దకు రప్పించునట్లు అన్ధకారముగూడ చేయుచున్నదని యాశయము.

శ్లో. ధ్వాన్తస్య తేన క్రియమాణ యేత్థం
  ద్విషః శశీవర్ణనయాథ రుష్టః ।
ఉద్యన్నుపాశ్లోకి జపారుణశ్రీ
  ర్నరాధిపే నానునయేచ్ఛయేవ. ॥ 39

ప. వి. ధ్వాన్తస్య - తేన - క్రియమాణయా - ఇత్థం - ద్విషః - శశీ - వర్ణనయా - అథ - రుష్టః - ఉద్యన్ - ఉపాశ్లోకి - జపారుణశ్రీః - నరాధిపేన - అనునయేచ్ఛయా - ఇవ.

అర్థము: తేన = ఆనలమహారాజుచే, ఇత్థం = ఈవిధముగా, క్రియమాణయా = చేయబడుచున్న, ద్విషః = శత్రువగు, ధ్వాన్తస్య = చీకటియొక్క, వర్ణనయా = వర్ణనచే, రుష్ట ఇవ = రోషమునొందెనో యనునట్లు, జపారుణ

శ్రీః. జపా = దాసానిపూవువంటి, అరుణ = ఎఱ్ఱని, శ్రీః = శోభగలిగిన వాడై, ఉద్యన్ = ఉదయించుచున్న, శశీ = చన్ద్రుడు, తేనైవ = ఆరాజు చేతనే, అథ = పిమ్మట, అనునయేచ్ఛయా ఇవ = ఊరడింపగోరికచేతనో యనునట్లు, ఉపాశ్లోకి = శ్లోకములచే స్తుతింప బ్రారంభింపబడెను.

**సమాసములు :**

జపారుణశ్రీః : అరుణా చ సా శ్రీశ్చ = అరుణశ్రీః జపాయా ఇవ అరుణశ్రీః యస్యసః = జపారుణశ్రీః.

అనునయేచ్ఛయా : అనునయే ఇచ్ఛా = అనునయేచ్ఛా, తయా = అనునయేచ్ఛయా

**భావము :**

ఆ నలమహారాజు శత్రువగు చీకటిని ఈవిధముగా వర్ణించుటచే కోపము జెందెనో యనునట్లు దాసాని పూవువంటి యెఱ్ఱనివన్నె గలవాడై ఉదయించుచున్న చంద్రుని ఊరడించుటకో యనునట్లు శ్లోకములచే చంద్రుని స్తుతింపదొడగెను.

శ్లో. పశ్యావృతోఽప్యేష నిమేషమద్రే
రధిత్యకాభూమితిరస్కరిణ్యా ।
ప్రవర్షతి ప్రేయసి చన్ద్రికాభి
శ్చకోరచఞ్చూచులుకప్రమిన్దుః ॥ 40

ప. వి. పశ్య - అవృతః - అపి - ఏష - నిమేషం - అద్రేః - అధిత్యకా భూమి తిరస్కరిణ్యా - ప్రవర్షతి - ప్రేయసి - చన్ద్రికాభిః - చకోర చఞ్చూచులుకప్రమ్ - ఇన్దుః.

అర్థము: హే ప్రేయసి = ఓ ప్రేయసీ, ఏషః = ఈ, ఇన్దుః = చన్ద్రుడు, చన్ద్రికాభిః = వెన్నెలలచే, చకోరచఞ్చూచులుకప్రమ్, చకోర = చకోరముల యొక్క, చఞ్చూం = ముక్కులనెడి, చులుక = అరచేతి మట్టము గలవానిని, ప్రమ్ = నింపి, ప్రవర్షతి = చక్కగా వర్షించుచున్నాడు. ఎంత టితో చకోరముల ముక్కులవుటములు నిండునో, అంతటివెన్నెలను వర్షించుచున్నాడని యర్థము. ఎటువంటివాడనగా, అద్రేః = ఉదయాద్రి

యొక్క, అధిత్యకాభూమి = ఊర్ధ్వశిఖర మనెడి, తిరస్కారిణ్యా = తెరచే, నిమేషం = ఱెప్పపాటుకాలము, ఆవృతోఽపిసన్ = మఱుగుపరచబడినవా డైనను, ప్రవర్షతి = అధికముగా వర్షించుచున్నాడు అను క్రియతో అన్వయము. పశ్య = చూడుము.

సమాసములు :

అధిత్యకాభూమితిరస్కారిణ్యా : అధిత్యకైవ భూమిః = అధిత్యకాభూమిః, అధిత్యకాభూమిరేవ తిరస్కారిణీ = అధిత్యకాభూమితిరస్కారిణీ, తయా = అధిత్యకాభూమితిరస్కారిణ్యా.

చకోరచఞ్చూచులుకప్రమ్ : చకోరాణాం చఞ్చ్వః = చకోరచఞ్చ్వః, చకోరచఞ్చ్వ ఏవ చులుకం = చకోరచఞ్చూచులుకం, చకోరచఞ్చూచులుకం పూరయిత్వా = చకోరచఞ్చూచులుకప్రమ్.

భావము :

ఓ ప్రేయసీ! ఈచంద్రుడు ఉదయాచలముయొక్క, పైశిఖరమనెడి తెఱచే ఱెప్పపాటుకాలము మఱుగుపడియున్నను తనవెన్నెలచే చకోరపక్షుల ముక్కులనెడి యరచేతి మట్టములు నిండునట్లు చక్కగా వర్షించుచున్నాడు చూడుము.

శ్లో. ధ్వాన్తే ద్రుమాన్తానభిసారికా స్త్వం
శఙ్కస్వ సఙ్కేతనికేతమాప్తాః ।
ఛాయాచ్ఛలా దుజ్ఝితనీలచేలా
జ్యోత్స్నానుకూలైశ్చలితా దుకూలైః ॥ 41

ప. వి. ధ్వాన్తే - ద్రుమాన్తాన్ - అభిసారికాః - త్వం - శఙ్కస్వసఙ్కేతనికేతం - ఆప్తాః - ఛాయాచ్ఛలాత్ - ఉజ్ఝితనీలచేలాః - జ్యోత్స్నానుకూలైః - చలితాః - దుకూలైః.

అర్థము: హేప్రియే = ఓ ప్రియురాలా, త్వం = నీవు, (చంద్రోదయముకంటె పూర్వము), ధ్వాన్తేసతి = చీకటి యేర్పడగా, ద్రుమాన్తాన్ = చెట్లయొక్క సమీపప్రదేశము లనెడి, లేదా వృక్షముల దిగువభాగము లనెడి. సఙ్కేత

నికేతం = సంభోగమునకై కాముకు డొసంగిన సఙ్కేత ప్రదేశముగా, ఆప్తాః = పొందిన, అభిసారికాః = అభిసారికలను, శఙ్కస్వ = భావింపుము. లేదా సందేహింపుము. తథా = అట్లే, ఇదానీం = ఇప్పుడు, అనగా చన్ద్రోదయముగా, ఛాయాచ్ఛలాత్, ఛాయా = చెట్లక్రిందనుండెడి నీడయను, ఛలాత్ = వ్యాజమువలన, ఉజ్ఝితనీలచేలాః, ఉజ్ఝిత = విడువబడిన, నీల = నల్లని, చేలాః = చీరలుగలవారును, అనగా చీకటియందెవ్వరికిని కనపడకుండుటకై దానికనుకూలముగ కట్టిన నల్లనిచీరలను విడిచినవారును తరువాత వెన్నెల వచ్చుటచే నెవ్వరికిని కానరాకుండుటకై, జ్యోత్స్నానుకూలైః = వెన్నెల కనుకూలములైన తెల్లనివన్నెగల, దుకూలైః = వలువలతో గూడిన వారునునై; చలితాః = సంభోగము గావించి యింటికి బయలుదేరిరి. త్వం = నీవు, శఙ్కస్వ = సందేహింపుము. చీకటి యుండగనే యెవ్వరికిని తెలియకుండుటకై, నల్లనివలువను ధరించి సఙ్కేత స్థానమునకు వచ్చిరి. చన్ద్రోదయము కాగనే నల్లనివలువను ధరించినచో ఎవరికంటనైనను బడెదమను భయముతో నానల్లనివలువల నక్కడనే విడిచి పెట్టి వెన్నెలతో సమానవర్ణముగల తెల్లనివలువలను ధరించి యెవ్వరికిని తెలియక మఱల వెళ్లిరని యర్థము.

సమాసములు :

ద్రుమాన్తాన్ : ద్రుమాణాం అన్తాః = ద్రుమాన్తాః, తాన్ = ద్రుమాన్తాన్.

సఙ్కేతనికేతం : సఙ్కేతస్య నికేతః = సఙ్కేతనికేతః, తం = సఙ్కేతనికేతం.

ఛాయాచ్ఛలాత్ : ఛాయాయాః ఛలం = ఛాయాచ్ఛలం. తస్మాత్ = ఛాయాఛలాత్.

ఉజ్ఝితనీలచేలాః : నీలం చ తత్ చేలం చ = నీలచేలం, ఉజ్ఝితం నీలచేలం యాభిస్తాః = ఉజ్ఝితనీలచేలాః, తాః = ఉజ్ఝితనీలచేలాః,

జ్యోత్స్నానుకూలైః : జ్యోత్స్నాయాః అనుకూలాః = జ్యోత్స్నానుకూలాః. తైః = జ్యోత్స్నానుకూలైః.

**భావము :**

ఓ ప్రియురాలా ! చంద్రోదయమునకు పూర్వము చీకడి యుండగా చెట్ల క్రింది భాగమునందే సంభోగమునకై కాముకు లొసంగిన సంకేత స్థలముగా పొందిన యభిసారికలను శంకింపుము. ఇప్పుడు చంద్రోదయము కాగానే యాచెట్ల దిగువ భాగమందలి నీడలనెపముతో ముందు చీకటిలో నెవ్వరికిని కానరాకుండుటకై గట్టిన నల్లని వలువలను వదలినవారై వెన్నెలయం దెవ్వరికిని కనబడకుండుటకై వెన్నెలతో సమానవర్ణము గల్గిన తెల్లని వలువలను ధరించినవారై సంభోగమైన పిదప గృహములకు మరలుచున్నారు. దానిని భావింపుము.

శ్లో. త్వదాస్య లక్ష్మీముకురం చకోరైః
స్వకౌముదీ మాదయమాన మిన్దుం ।
దృశౌ నిశేన్దీవర చారుభాసా
పిబోరు రమ్భాతరుపీవరోరు ॥ 42

ప. వి. త్వదాస్య లక్ష్మీ ముకురం - చకోరైః - స్వకౌముదీం - ఆదయమానం - ఇన్దుం - దృశౌ - నిశేన్దీవరచారుభాసా - పిబ - ఉరు - రమ్భాతరు పీవరోరు.

**అర్థము:** హేరమ్భాతరు పీవరోరు !. రమ్భాతరు = అరటిచెట్టువలె, పీవర = బలిసిన, ఊరు = తొడలుగల దమయన్తీ !, (త్వం = నీవు) నిశేన్దీవర చారుభాసా. నిశా = రాత్రియందు, ఇన్దీవర = కలువలవంటి, చారు = రమ్యమైన. భాసా = కాంతి గలిగిన, దృశౌ = నేత్రములతో, ఉరు = ఆదరయుక్తముగా, త్వదాస్య లక్ష్మీముకురం, త్వత్ = నీయొక్క, ఆస్యలక్ష్మీ = ముఖలక్ష్మికి. ముకురం = అద్దమైనవాడై, చకోరైః = చకోరములచే, స్వకౌముదీం = తన వెన్నెలను, ఆదయమానం = త్రాగించు చున్న, ఇందుం = చంద్రుని, పిబ = ఆదరముతో చూడుము.

**సమాసములు :**

త్వదాస్యలక్ష్మీముకురం : తవ ఆస్యం = త్వదాస్యం, త్వదాస్యస్య లక్ష్మీః = త్వదాస్యలక్ష్మీః, త్వదాస్యలక్ష్మ్యాః ముకురః = త్వదాస్య లక్ష్మీముకురః. తం = త్వదాస్యలక్ష్మీముకురం.

స్వకౌముదీం : స్వస్య కౌముదీ = స్వకౌముదీ, తాం = స్వకౌముదీం.

నిశేన్దీవరచారుభాసా : నిశాయాం ఇన్దీవరం = నిశేన్దీవరం, చారుశ్చాసౌ భాశ్చ = చారుభాః, నిశేన్దీవరమివ చారు భాః యస్యాః స్సా = నిశేన్దీవర చారుభాః, తయా = నిశేన్దీవరచారుభాసా.

రమ్భాతరుపీవరోరు : రమ్భా ఇతి తరుః = రమ్భాతరుః, రమ్భా తరురివ పీవరౌ ఊరూ యస్యాః స్సా = రమ్భాతరు పీవరోరుః, తస్యాః స్సమ్బుద్ధిః = హేరమ్భాతరుపీవరోరు.

**భావము :**

అరటిచెట్లవంటి లావైన తొడలుగల యో దమయన్తీ! నీవు రాత్రియందు వికసించిన కలువ పూవువంటి కన్నులతో, నీ ముఖంబునకు అద్దమైనవాడును చకోర పక్షులకు తన వెన్నెలను త్రాగించువాడును నగు చంద్రుని సాదరముగా జూడుము. చన్ద్రోదయము కాగనే కలువలు వికసించును గదా! దమయన్తి కన్నులు కలువల వంటివిగాన నవియు నాసమయము నందు వికసించిన కలువల శోభనంది జనుల కాహ్లాదకరములై యుండుననియు, రాత్రియందలి కలువలతో సమానకాంతి గలవి యని వానిని జెప్పుటవలన బగలునందు కలువలు ముకుళించి వికాసరహితములై యుండుననియు సూచితము.

శ్లో. అసంశయం సాగరభాగుదస్థాత్
పృథ్వీధరాదేవ మథః పురాఽయమ్।
అముష్య యస్మాదధునాఽపి సిన్ధౌ
స్థితస్య శైలాదుదయం ప్రతీమః ॥ 43

ప. వి. అసంశయం - సాగరభాక్ - ఉదస్థాత్ - పృథ్వీధరాత్ - ఏవ - మథః - పురా - అయం - అముష్య - యస్మాత్ - అధునా - అపి - సిన్ధౌ - స్థితస్య - శైలాత్ - ఉదయం - ప్రతీమః.

అర్థము: పురా = పూర్వము, సాగరభాక్ = సముద్రము నందున్న, అయం = ఈ చంద్రుడు, మథః = కవ్వమైన, పృథ్వీధరాదేవ = మందర పర్వతము నుండియే, ఉదస్థాత్ = ఉద్భవించెననుట, అసంశయం =

నిశ్చితము. అనగా నీ పౌరాణిక విషయము సత్యమైనదని యర్థము. యస్మాత్ = ఏలయనగా, అధునాఽపి = ఇప్పుడును అనగా అట్లు పుట్టిన పిదప గూడ, సిందౌ = సముద్రము నందున్న, తస్య = ఆ చంద్రునికి, శైలాత్ = పర్వతము నుండియే, ఉదయం = ఆవిర్భావమును, ప్రతీమః = తెలుసుకొను చున్నాము. ఈ చంద్రుడు, ప్రతిదినము సముద్రమునం దున్నను, పర్వతము నుండి యుద్భవించు స్వభావమనెడి లింగముచే సముద్ర మథనకాలము నందు దొలుత పుట్టునపుడును నితడు పర్వతము నుండియే యుద్భవించెనని నిశ్చయమని యర్థము. అనగా నుదయ పర్వత శిఖరము నితడు దాటెనని యర్థము.

**సమాసములు :**

అసంశయం : అవిద్యమానః సంశయః యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = అసంశయం.

సాగరభాక్ : సాగరం భజతీతి = సాగరభాక్.

**భావము :**

పూర్వము సముద్ర గర్భమందున్న యీ చంద్రుడు తరిగొంపయగు మందర పర్వతము నుండియే యుదయించెనని నిశ్చయముగా చెప్పగలము. ఏల యనగా-ఇప్పటికిని అనగా నావిధముగా సంభవించిన తర్వాతను సముద్రగర్భ మందున్న యీ చంద్రుడు ఉదయాచలము నుండియే ఉద్భవించు చున్నాడని తెలిసికొనుచున్నాము. అనగా ప్రతిదినము సముద్రము నందున్నను నీ చంద్రు నికి ఉదయ పర్వతము నుండి యుదయించు స్వభావమనెడి లింగము ననుసరించి మొదట నుత్పత్తియైనపుడును నితడు పర్వతము నుండియే జన్మించి యుండునని యూహింతుమని భావము.

శ్లో. నిజానుజే నాతిథితా ముపేతః
ప్రాచీపతే ర్వాహనవారణేన
సిన్దూరసాన్ద్రే కిమకారి మూర్ధ్ని
తేనారుణశ్రీ రయముజ్జిహానే ॥ 44

ప. వి. నిజానుజేన - అతిథితాం - ఉపేతః - ప్రాచీపతేః - వాహనవారణేన - సిన్దూరసాన్ద్రే - కిం - అకారి - మూర్ధ్ని - తేన - అరుణశ్రీః-అయం - ఉజ్జిహీతే.

**అర్థము:** నిజానుజేన, (ఒక సముద్రమందే యిద్దరు నుద్భవించుట వలన) నిజ = తనకు అనగా చన్ద్రునకు, అనుజేన = తమ్ముడైన, ప్రాచీపతేః = ఇంద్రునికి సంబంధించిన, వాహనవారణేన, వాహన = వాహనమగు; వారణేన = గజముచే, ననగా తూర్పు నందున్న ఐరావతముచే, అతిథితాం = (తూర్పున నుదయించుటచేత,) సన్నిహితుడుగ నుండుటను, ఉపేతః = పొందిన, అయం = ఈ చంద్రుడు, సిన్దూర సాన్ద్రే, సిన్దూర = సిన్దూరముచే, సాన్ద్రే = దట్టమైన, మూర్ధ్ని = శిరస్సునందు, అకారి కిం = (అన్నయనెడి గౌరవముచే) ఎక్కించు కొనబడెనా యేమి? తేన = అందుచేత, అరుణశ్రీః = ఎఱ్ఱని కాంతి గలవాడై, అయం = ఈ చంద్రుడు, ఉజ్జిహీతే కిం = ఉదయించు చున్నాడా యేమి?

**సమాసములు :**

నిజానుజేన : నిజశ్చాసౌ అనుజశ్చ = నిజానుజః, తేన = నిజానుజేన.

అతిథితాం : అతిథే ర్భావః = అతిథితా తాం = అతిథితాం.

ప్రాచీపతేః : ప్రాచ్యాః పతిః = ప్రాచీపతిః, తస్య = ప్రాచీపతేః.

వాహనవారణేన : వాహన ఏవ వారణః = వాహనవారణః, తేన = వాహనవారణేన.

సిన్దూరసాన్ద్రే : సిన్దూరేణ సాన్ద్రః = సిన్దూరసాన్ద్రః, తస్మిన్ = సిన్దూరసాన్ద్రే.

అరుణశ్రీః : అరుణా శ్రీః యస్య సః = అరుణశ్రీః.

**భావము :**

ఒక్క సముద్రమునందే చంద్రుడును నైరావతమును బుట్టిరి. అందు తొలుత చంద్రుడు పుట్టుట వలన నతనికి నైరావతము కనిష్ఠసోదరత్వమును

వహించినది. అట్లు అన్నయగు చంద్రుడు తూర్పునం దుదయించి, తన యొద్దకు వచ్చుటవలన తమ్ముడైన యైరావతము యన్నపైని భక్తితో నతనిని సిందూర మలదిన తన నెత్తిపైన నెక్కించుకొనగా నాసిందూర మంటుటవలన నాయుదయ కాలమందు చంద్రుడు దెఱ్ఱబడి యుండెనా యేమి ? యని భావింపబడు చున్నది.

శ్లో. య త్ప్రీతిమద్భి ర్వదనైః స్వసామ్యా
దచుమ్బి నాకాధిపనాయికానాం ।
తత స్తదీయాధర యావయోగా
దుదేతి బిమ్బారుణబిమ్బ ఏషః ॥ 45

ప. వి. యత్ - ప్రీతిమద్భిః - వదనైః - స్వసామ్యాత్ - అచుమ్బి - నాకాధిపనాయికానాం - తతః - తదీయాధరయావయోగాత్ - ఉదేతి - బిమ్బారుణబిమ్బః - ఏషః.

అర్థము: (గుండ్రముగా నుండుట మున్నగువానిచే) స్వసామ్యాత్ = తమతో బోలిక యుండుటవలన, ప్రీతిమద్భిః = ప్రీతిని బొందిన, నాకాధిపనాయికానాం, నాకాధిప = స్వర్గమునకు పాలకుడగు నింద్రునియొక్క, నాయికానాం = నాయికలగు నచ్చరలయొక్క, వదనైః = ముఖములచే, యత్ = ఎందువలన, అచుమ్బి = దగ్గరకు వచ్చుటవలన ముద్దిడబడెనో, తతః = అందువలన, తదీయాధరయావయోగాత్, తదీయ = ఆస్త్రీలకు సంబంధించిన, అధర = పెదవులయందలి, యావ = లత్తుక యొక్క, యోగాత్ = సమ్బన్ధమువలన, బిమ్బారుణబిమ్బః, బిమ్బ = దొండపండువంటి, అరుణ = ఎఱ్ఱని, బిమ్బః = మణ్డలము గలవాడై, ఉదేతి = ఉదయించుచున్నాడు.

సమాసములు :

ప్రీతిమద్భిః : ప్రీతిః ఏషాం అస్తీతి = ప్రీతిమన్తి, తైః = ప్రీతిమద్భిః
స్వసామ్యాత్ : స్వైః సామ్యం = స్వసామ్యం, తస్మాత్ = స్వసామ్యాత్.
నాకాధిపనాయికానాం : నాకస్య అధిపః = నాకాధిపః, నాకాధిపస్య నాయికాః = నాకాధిపనాయికాః, తాసాం = నాకాధిపనాయికానామ్.

త్వదీయాధరయావయోగాత్ : తాసా మిమే = తదీయాః, తదీయాశ్చ తే అధరాశ్చ = తదీయాధరాః, తదీయాధరాణాం యావః = తదీయాధరయావః, తదీయాధరయావేన యోగః = తదీయాధరయావయోగః, తస్మాత్ = తదీయాధరయావయోగాత్.

బిమ్బారుణబిమ్బః : బిమ్బ మివ అరుణం = బిమ్బారుణం, బిమ్బారుణం బిమ్బం యస్య సః = బిమ్బారుణబిమ్బః.

**భావము** :

చన్ద్రబిమ్బము గుండ్రనితనము మున్నగు విషయములయందు ఇంద్రుని శృఙ్గారనాయికలగు నచ్చరలముఖములతో సామ్యము వహించి యున్నందువలన నాయచ్చరలముఖములు, ఆచంద్రునియందు ప్రీతివహించినవై, యాతడు తమ యొద్దకురాగనే యాతనిని ముద్దిడుకొనినవి. అందువలన వారిపెదవులకు బూయ బడిన యెఱ్ఱని లత్తుక యాచంద్రుని కంటుకొనుటవలన, నతని మణ్డలము ఉదయ కాలమునందు దొండపండువలె నెఱ్ఱనిదై శోభించుచున్నది. "వదనైః" యను బహువచనము ననుసరించి పెక్కుముఖము లొక్కకాలమునందే యాతనిని ముద్దిడుకొనినట్లు సూచితము. కాన నతని మణ్డలమునం దంతట మెండుగా లత్తుక యంటి చక్కగా నది యెఱ్ఱబారినదనియు సూచితము.

శ్లో. విలోమితాఙ్కోత్కిరణా ద్దురూహ
　　　దృగాదినా దృశ్యవిలోచనాది ।
విధి ర్విధత్తే విధునా వధూనాం
　　　కిమాననం కాఞ్చనసఞ్చకేన ॥ 46

ప. వి. విలోమితాఙ్కోత్కిరణాత్ - దురూహదృగాదినా - దృశ్యవిలోచనాది - విధిః - విధత్తే - విధునా - వధూనాం - కిం - ఆననం - కాఞ్చనసఞ్చకేన.

**అర్థము**: విధిః = బ్రహ్మ, విలోమితాఙ్కోత్కిరణాత్, విలోమిత = తనకాంతిచే తిరుగ గొట్టబడిన, అఙ్క = కలఙ్కము గలిగిన, ఉత్కిరణాత్ = శ్రేష్ఠమైన కిరణము వలనను, విలోమిత = తలక్రిందులుగా, లేక విపరీత

ముగా చేయబడిన, అఙ్క = నేత్రాదులను నిర్మించుటకు మిట్టపల్లము లైన, చిహ్నస్థానములను, ఉత్కిరణాత్ = చెక్కుటవలన, దురూహ దృగాదినా, దురూహ = ఊహింపశక్యములు గాని, దృగాదినా = కన్నుముక్కు మున్నగు నవయములు గల్గిన, విధునా = చన్ద్రుడనెడి, కాఞ్చనసఞ్చకేన = పసిడిఅచ్చుచే, దృశ్యవిలోచనాది = దృశ్యము లైన కన్నులు మున్నగు నవయవములు గల్గిన, (అదృశ్యవిలోచనాది = (అచ్చుగానున్న దశలో) కానరాని కన్నులు మున్నగు నవయవములు గల్గిన) వధూనాం = స్త్రీలయొక్క, ఆననం = ముఖమును, విధత్తే కిం = చేయుచున్నాడా యేమి? బొమ్మలను జేసెడి యచ్చునందు బొమ్మకు సంబంధించిన మిట్టపల్లములు తలక్రిందులుగానే చెక్కబడును. దాని కన్నులు మున్నగు నవయవములు స్పష్టముగా గానరావు. దానిచే బొమ్మలు చేయబడినపుడు ఆయవయవములు చక్కగా గానబడును. ఉద యించిన చంద్రుడు బంగారు అచ్చువలె నెఱ్ఱగా గనబడును. మంచి బంగారు ఎఱ్ఱనై యుండును,

సమాసములు :

విలోమితాఙ్కోత్కిరణాత్ : విలోమః కృతః = విలోమితః, విలోమితః అఙ్కః యేన సః = విలోమితాఙ్కః, విలోమితశ్చాసౌ ఉత్కిరణశ్చ = విలోమితాఙ్కోత్కిరణః, తస్మాత్ = విలోమితాఙ్కోత్కిరణాత్, పక్షాన్తరమున, విలోమితాశ్చతే అఙ్కాశ్చ = విలోమితాఙ్కాః, విలోమితాఙ్కానాం ఉత్కిరణం = విలోమితాఙ్కోత్కిరణం, తస్మాత్ = విలోమితాఙ్కోత్కిరణాత్.

దురూహదృగాదినా : దుఃఖేన ఊహితుం శక్యాః = దురూహాః, దృక్ ఆదిః యేషాం తే = దృగాదయః, దురూహాః దృగాదయః యస్మిన్ సః = దురూహదృగాదిః, తేన = దురూహదృగాదినా.

దృశ్యవిలోచనాది : విలోచనం ఆదిః యేషాం తే = విలోచనాదయః, ద్రష్టుంశక్యాః = దృశ్యాః, దృశ్యావిలోచనాదయః యస్మిన్ తత్ = దృశ్యవిలోచనాది.

కాఞ్చనసఞ్చకేన : కాఞ్చనమయ శ్చాసౌ సఞ్చకశ్చ = కాఞ్చన సఞ్చకః, తేన = కాఞ్చనసఞ్చకేన.

భావము :

బ్రహ్మ చన్ద్రిదనెడి బంగారు అచ్చుతో స్త్రీలముఖములను జేయుచున్నాడు. అతని యందలి శ్రేష్ఠమగు కిరణములవలన నందలి కలఙ్కము పరాభూతమైనది. ఆ కిరణముల వలననే యచ్చుగానున్న యాతని యందలి కన్నుముక్కు మున్నగు నవయవము లగుపడుటలేదు. మఱియు బొమ్మలు మున్నగు వానిని జేసెడి యచ్చునందు దొలుత గన్ను ముక్కు మున్నగు మిట్టపల్లములు తల్లక్రిందులుగా జెక్కబడును. కాన నప్పుడవి చక్కగా గనపడవు. బొమ్మయేర్పడిన పిదప, దానియందవి చక్కగా గనపడును. కాన నాచన్ద్రిదనెడి యచ్చుచే స్త్రీల ముఖమును బ్రహ్మ నిర్మించు చున్నాడని భావము. ఉదయించు చన్ద్రిడు మేలైన బంగారువలె నెఱ్ఱగా నుండును, కాన నతడు బంగారు అచ్చుతో సమానముగా నిల వర్ణింపబడెను.

శ్లో. అనేన వేధా విపరీతరూప
విని ర్మితాఙ్కోత్కిరణాఙ్గకేన
త్వదాననం దృశ్యదృగా ద్యలక్ష్య ।
దృగాది నై వాకృత సఞ్చకేన ॥ 47

ప. వి. అనేన - వేధాః - విపరీతరూపవినిర్మితాఙ్కోత్కిరణాఙ్గకేన - త్వదాననం - దృశ్యదృగాది - అలక్ష్యదృగాదినా - ఏవ - అకృత - సఞ్చకేన.

అర్థము: వేధాః = బ్రహ్మ, విపరీతరూప వినిర్మితాఙ్కోత్కిరణాఙ్గకేన, విపరీత రూప = తల్లక్రిందులైన యాకారము గల్గునట్లు, వినిర్మిత = నిర్మింప బడిన, అఙ్కోత్కిరణ = చిహ్నములను చెక్కుట గల్గిన, అఙ్గకేన = అవయవములు గల్గిన, అలక్ష్యదృగాదినా, అలక్ష్య = కానరాని, దృగాదినా = కన్నుముక్కు మున్నగునవిగలిగిన, సఞ్చకేన = చంద్రుడ నెడి యచ్చుచే, దృశ్యదృగాది, దృశ్య = కనబడునట్టి, దృగాది =

కన్నులు మున్నగునవి గల్గిన, త్వదాననమేవ = నీముఖమునే, అకృత = నిర్మించెను. ఇతరుల ముఖములను జేయలేదని యర్థము.

**సమాసములు :**

విపరీతరూపవినిర్మితాజ్ఞోత్కిరణాఙ్గకేన : విపరీతం రూపం యస్మిన్ కర్మణి తద్యథా భవతి తథా = విపరీతరూపం, అజ్ఞానాం ఉత్కిరణం = అజ్ఞోత్కిరణం, విపరీతరూపం వినిర్మితం అజ్ఞోత్కిరణం యస్మిన్ తత్ = విపరీతరూప వినిర్మితాజ్ఞోత్కిరణం, విపరీతరూప వినిర్మితాజ్ఞోత్కిరణం అఙ్గం యస్య సః = విపరీతరూపవినిర్మితాజ్ఞోత్కిరణాఙ్గకః, తేన = విపరీతరూప వినిర్మితాజ్ఞోత్కిరణాఙ్గకేన.

త్వదాననం : తవ ఆననం = త్వదాననం, తత్ = త్వదాననం.

దృశ్యదృగాది : దృక్ ఆదిః యేషాం తాని = దృగాదీని, దృశ్యాని దృగాదీని యస్మిన్ తత్ = దృశ్యదృగాది.

అలక్ష్యదృగాదినా : దృక్ ఆదిః యేషాం తే = దృగాదయః, న లక్ష్యాః = అలక్ష్యా, అలక్ష్యాః దృగాదయః యస్మిన్ సః అలక్ష్యదృగాదిః, తేన = అలక్ష్యదృగాదినా.

**భావము :**

బ్రహ్మ తలక్రిందులుగా చెక్కబడిన కన్ను ముక్కు మున్నగు నవయవములు గల్గినట్టిదియును, కావుననే, కానరాని కన్ను ముక్కు మున్నగు నవయవములు గల్గిన చంద్రుడనెడి యచ్చుచే కానబడెడి కన్ను, ముక్కు మున్నగు నవయవములు గలిగిన నీముఖమునే నిర్మించెను; కాని యితరులముఖములను నిర్మించలేదని యాశయము.

గమనిక. వెనుకటి శ్లోకమునందు చంద్రుడనెడి యచ్చుచే స్త్రీల ముఖమును నిర్మించెనని చెప్పగా నీశ్లోకమునందు దమయన్తి ముఖమునే నిర్మించెనని చెప్పెను. కాన నిదియే దానికిని దీనికిని యర్థభేతము. కాన నీశ్లోకము ప్రక్షేపము.

శ్లో. అస్యాః సురాధీశదిశః పురాఽఽసీత్
యదమ్బరం పీత మిదం రజన్యా।
చన్ద్రాంశుచూర్ణ వ్యతి చుమ్బితేన
తేనాఽధునా నూన మలోహితాయి॥ 47

ప. వి. అస్యాః - సురాధీశదిశః - పురా - ఆసీత్ - యత్ - అమ్బరం - పీతం - ఇదం - రజన్యా - చన్ద్రాంశుర్ణవ్యతిచుమ్బితేన - తేన - అధునా - నూనం - అలోహితాయి.

అర్థము: హే భైమి! = ఓ దమయన్తీ!, అస్యాః, = ఈ, సురాధీశదిశః, సురాధీశ = సురపతియగు నిన్ద్రునియొక్క, దిశః = దిక్కునకు, యత్ = ఏ, ఇదం = ఈ, అమ్బరం = ఆకసము (వస్త్రము), పురా = పూర్వము అనగా చంద్రోదయమునకు పూర్వము, రజన్యా = రాత్రి చేతను, (పసుపుచేతను) పీతం = (నీకటి వ్యాపించుటవలన) పానము చేయబడినదిగను, పసుపువన్నె గలదిగను. ఆసీత్ = ఆయెనో చన్ద్రాంశుచూర్ణవ్యతిచుమ్బితేన, చంద్రాంశు = చన్ద్రకిరణములనెడి చూర్ణ = ఎఱ్ఱని చూర్ణములతో, వ్యతిచుమ్బితేన = స్పృశింపబడిన తేన = ఆయాకసముచే, (వస్త్రముచే) అధునా = ఇపుడు, అలోహితాయి = ఎఱుపువన్నెగలదిగా నగుట యేర్పడినది. నూనం = నిశ్చయము.

సమాసములు :

సురాధీశదిశః : సురాణాం అధీశః = సురాధీశః, సురాధీశస్య దిక్ = సురాధీశదిక్, తస్యాః = సురాధీశదిశః.
చన్ద్రాంశుచూర్ణవ్యతిచుమ్బితేన : చన్ద్రస్య అంశవః = చన్ద్రాంశవః, చన్ద్రాంశవః ఏవ చూర్ణాః = చన్ద్రాంశుచూర్ణాః, చన్ద్రాంశుచూర్ణైః వ్యతిచుమ్బితం = చన్ద్రాంశుచూర్ణవ్యతిచుమ్బితం, తేన = చన్ద్రాంశుచూర్ణవ్యతిచుమ్బితేన.

**భావము :**

ఓ దమయన్తీ! ఈ యిన్ద్రునికి సంబంధించిన తూర్పుదిక్కునందలి యాకసము (వస్త్రము) చన్ద్రు డుదయించుటకు పూర్వము రాత్రిచేత (పసుపు చేతను) చీకటి వ్యాపించుటవలన నదృశ్యముగను (పసుపువన్నె గలదిగను) ఉండెను. చంద్రోదయముకాగనే యా యాకసము (వస్త్రము) చన్ద్రకిరణములనెడి యెఱుపుధూళి పడుటవలన నించుక యెఱ్ఱనైనది. ఉదయచన్ద్రుని కిరణములు ఎఱ్ఱగా నుండును. కాన నాకిరణములు తగులుటచే నెఱ్ఱబారినదని యర్థము. చన్ద్రోదయమునకు పూర్వము పీతవర్ణముగనున్న యాకసము (వస్త్రము) చన్ద్రోదయమైన పిదప నెఱ్ఱబారినదని యర్థము. ఇంద్రుని స్త్రీకి పలువన్నెలుగల వలువలుండునుగదా!.

శ్లో. తానీవ గత్వా పితృలోకమేన
మరఞ్జయన్ యాని స జామదగ్న్యః ।
ఛిత్వా శిరోఽస్త్రాణి సహస్రబాహో
ర్విస్రాణి విశ్రాణితవాన్ పితృభ్యః ॥ 48

ప. వి. తాని - ఇవ - గత్వా - పితృలోకం - ఏనం - అరఞ్జయన్ - యాని - సః - జామదగ్న్యః - ఛిత్వా - శిరః - అస్త్రాణి - సహస్రబాహోః - విస్రాణి - విశ్రాణితవాన్ - పితృభ్యః.

**అర్థము:** సః = ఆ ప్రసిద్ధవీరుడైన, జామదగ్న్యః = పరశురాముడు, సహస్రబాహోః = వేయిభుజములుగల యర్జునునియొక్క, శిరః = తలను, ఛిత్వా = త్రుంచి, విస్రాణి = ఆమగంధముగల్గిన, రక్తాని = రక్తములను, పితృభ్యః = జమదగ్ని మున్నగు పితృదేవతలకై, విశ్రాణితవాన్ = ఇచ్చెను. అనగా నారక్తములచే పితృతర్పణము గావించెను. తాన్యేవ = ఆరక్తములే, పితృలోకం = పితృదేవతలలోకమైన, ఏనం = ఈ చంద్రుని, గత్వా = మన్త్రబలముతోబొంది, అరఞ్జయన్ = ఈచంద్రునికి అలదినవి. "చన్ద్రో వై పితృలోకః" యను శ్రుతి ననుసరించి చన్ద్రుడే పితృలోకమని తెలియుచున్నది. అట్లు రక్తమును బూయుటవలన నీచంద్రుడెఱ్ఱగా గనబడుచున్నాడని యర్థము.

**సమాసములు :**

పితృలోకం : పితౄణాం లోకః = పితృలోకః, తం = పితృలోకమ్.

జామదగ్న్యః : జమదగ్నేః అపత్యం పుమాన్ = జామదగ్న్యః.

సహస్రబాహోః : సహస్రం బాహవః యస్య సః = సహస్రబాహుః, తస్య = సహస్రబాహోః.

**భావము :**

గొప్పవీరుడగు పరశురాముడు వేయిబాహువులుగల కార్తవీర్యార్జునుని తలను త్రుంచి యామగంథముగల యాతనిరక్తముతో తనతండ్రియగు జమదగ్నిమున్నగు పితృదేవతలకు దర్పణము గావించి తనప్రతిజ్ఞను తీర్చుకొనెను. ఆ రక్తములే పితృలోకములకు మన్త్రబలముతో బోయి పితృలోకమైన చంద్రుని కంటినవి. అందువలన చంద్రు డెఱ్ఱబారి యుదయించుచున్నాడు. పరశురాముడు తనయాశ్రమమును వదలి వెలుపలికి బోగా కార్తవీర్యార్జునుడు అతని తండ్రియగు జమదగ్నిమహర్షియొక్క తలను ఖండించెను. అతడు మరలివచ్చి తన తండ్రిని సహస్రబాహువు చంపిన విషయమును తెలిసికొని యాసహస్రబాహువును, నాతని వంశమునకు జెందిన తక్కిన క్షత్రియులను వధించి వారిరక్తముతో పితృ తర్పణము చేయుటకు ప్రతిజ్ఞగావించెను. అవ్విధముగనే అతడు ఇరువదియొక్క మారులు క్షత్రియులను వధించి, వారిరక్తముతో పితృతర్పణము గావించుకొనె ననెడి పురాణగాథ యిట ననుసంధేయము.

శ్లో. అకర్ణనాసస్త్రపతే ముఖం తే
పశ్యన్న సీతాస్య మివాభిరామమ్ ।
రక్తోస్రవర్షీ బత లక్ష్మణాభి
భూతః శశీ శూర్పణఖాముఖాభః ॥ 49

ప. వి. అకర్ణనాసః - త్రపతే - ముఖం - తే - పశ్యన్ - న - సీతాస్యం - ఇవ - అభిరామం - రక్తోస్రవర్షీ - బత - లక్ష్మణాభిభూతః - శశీ - శూర్పణఖాముఖాభః.

**అర్థము:** హేప్రియే! = ఓప్రియురాలా?, అకర్ణనాసః = చెవులు ముక్కులు లేనట్టివాడును, అనగా స్వాభావికముగనే చెవులు ముక్కులు లేకయుండెడి

వాడును, రక్తోస్రవర్షీ, రక్త = ఎఱ్ఱనైన, ఉస్ర = కిరణములను, వర్షీ = వర్షించువాడును, తథా = అట్లే, లక్ష్మణా = మధ్యనున్న కళంకముచే, అభిభూతః = తిరస్కరింపబడినవాడును, ననగా కళంకముచే మధ్యభాగమునం దాక్రమింపబడినవాడును (కావుననే) శూర్పణఖాముఖాభః, శూర్పణఖా = రావణుని సోదరియగు శూర్పణఖయొక్క, ముఖ = మోమువంటి, ఆభః = కాన్తిగలవాడును నగు, శశీ = చంద్రుడు, సీతాస్యమివ = సీతాదేవియొక్క ముఖమువలె, అభిరామం =, అందమైన, తే = నీయొక్క, ముఖం = మోమును, పశ్యన్నపి = చూచుచును, న త్రపతే = సిగ్గు జెందుటలేదు. సిగ్గుజెందుటకు తగిన కారణమున్నను సిగ్గుజెందుట లేదనుట చిత్రము. నీముఖమును జూచుచును ఉదయించుచునేయున్నాడు. తన్ను ప్రకాశపరుచుచున్నాడు. కావుననే, సిగ్గుపడుటలేదని తెలియుచున్నది. చెవులు ముక్కులు లేనివాడెవ్వడైనను, సిగ్గుచెందునుగదా? వీడు అట్టివాడైనను సిగ్గుజెందకపోవుట యాశ్చర్యకరమే, మరియును, శూర్పణఖాముఖాభః, శూర్పణఖా = శూర్పణఖయొక్క. ముఖ = ముఖముయొక్క, ఆభః = కాన్తివంటికాన్తి గలవాడై, కావుననే, లక్ష్మణాభిభూతః = లక్ష్మణునిచే, తిరస్కరించబడినవాడును రక్తోస్రవర్షీ = రక్తమనెడి కిరణమును వర్షించుచున్నవాడై, రామమభి = శ్రీరాము నుద్దేశించి, ఉన్నటువంటిదియు, అభి = భయరహితమైనదియు నగు, సీతాస్యమివ, సీతా = సీతయొక్క, ఆస్యమివ = ముఖమువంటిదైన, తే = నీయొక్క, ముఖం = ముఖమును, పశ్యన్నపి = చూచుచును, నత్రపతే = సిగ్గుపడుటలేదు. బత = అయ్యో.

సమాసములు :

అకర్ణనాసః : కర్ణౌ చ నాసా చ = కర్ణనాసం, అవిద్యమానం కర్ణనాసం యస్య సః = అకర్ణనాసః.

సీతాస్యం : సీతాయాః ఆస్యం = సీతాస్యం.

రక్తోస్రవర్షీ : రక్తాశ్చ తే ఉస్రాః = రక్తోస్రాః, రక్తోస్రాన్ వర్షతీతి = రక్తోస్రవర్షీ.

లక్ష్మణాభిభూతః ; లక్ష్మణేన అభిభూతః = లక్ష్మణాభిభూతః.

శూర్పణఖాముఖాభః : శూర్పణఖాయాః ముఖం = శూర్పణఖాముఖం, శూర్పణఖాముఖస్య ఆభేవ ఆభా యస్య సః = శూర్పణఖాముఖాభః.

**భావము :**

ఓ ప్రియురాలా! ఈ చన్ద్రుడు చెవులు ముక్కు మున్నగు నవయవములులేని వాడై రక్తోన్నముల ననగా నెఱ్ఱనికిరణములను వర్షించుచు (రక్తమనెడి కిరణములను వర్షించుచు) లక్ష్మచే నభిభూతుడై యనగా కళంకముచే న్నాకమింపబడిన మధ్యభాగము గల్గినవాడై (లక్ష్మణునిచే దిరస్కరింపబడినవాడై) కావుననే శూర్పణఖాముఖమువంటి కాంతికలవాడై యనగా లక్ష్మణుడు ముక్కుచెవులు కోయుటవలన నవిలేని శూర్పణఖమోమును బోలినవాడై, సీతయొక్క ముఖము వలె నందమైన నీముఖమునుచూచుచు సిగ్గుపడక యుదయించుచున్నాడు. తన్ను బహిరంగము గావించుకొనుచున్నాడు. ముక్కు చెవులు లేనివారు బయటగనబడుటకు సాధారణముగా సిగ్గుపడుదురు గదా! కాని చంద్రుడు ముక్కుచెవులు లేక పోయినను సిగ్గువడక యందరికిని కనపడుచున్నాడని భావము.

శ్లో. ఆదత్త దీప్రం మణి మమ్బరస్య
దత్వా యదస్మై ఖలు సాయధూర్తః ।
రజ్యత్తుషారద్యుతికూటహేమ
తత్పాణ్డు జాతం రజతం క్షణేన. ॥ 50

ప, వి. ఆదత్త - దీప్రం - మణిం - అమ్బరస్య - దత్వా - యత్ - అస్మై - ఖలు - సాయధూర్తః - రజ్యత్తుషార ద్యుతికుటహేమ - తత్ - పాణ్డు- జాతం - రజతం - క్షణేన.

అర్థము: హే భైమి! = ఓదమయస్త్రీ!, సాయధూర్తః, సాయం = సాయంకాలమనెడి ధూర్తః = దుష్టుడు, యత్ = ఏ, రజ్యత్తుషారద్యుతికూట హేమ, రజ్యత్ = ఉదయకాలమున ఎఱ్ఱనైన, తుషారద్యుతి = చంద్రుడనెడి, కూటహేమ = (రంగుపూయుటవలన నెఱ్ఱగా ప్రకాశించెడి) కృత్రిమమైన బంగారును, అస్మై = ఈయాకసమునకై, (మూల్యముగా), దత్వా = ఇచ్చి, దీప్రం = ప్రకాశించెడి, అమ్బరస్య = ఆకసముయొక్క, మణిం = రత్నమైన,

సూర్యుని, ఆదత్త = తీసుకొనెను. తత్ = ఆయసత్యమైన బంగారు, క్షణేన = క్షణకాలమున, పాణ్డు = తెల్లనైన, రజతం = వెండిగా, జాతం = ఏర్పడినది. దుష్టుడు వెండికి గొన్నిరసములను బట్టించి బంగారువలె గావించియిచ్చును. దానికి బదులుగా వస్త్రమందున్నను గాంతిని జిమ్మెడి రత్నమును గ్రహించును. ఉదయించిన పిదప గొన్నిక్షణములకే చంద్రుడు తనయుదయరాగమును వదలి వెండివలె దెల్లబడెనని యర్థము.

**సమాసములు :**

సాయధూర్తః : సాయ ఏవ ధూర్తః = సాయధూర్తః,
రజ్యత్తుషారద్యుతికూటహేమ : తుషారమయీ ద్యుతిః యస్య సః = తుషారద్యుతిః, రజ్యంశ్చాసౌ తుషారద్యుతిశ్చ = రజ్యత్తుషారద్యుతిః, కూటం చ తత్ హేమ చ = కూటహేమ, రజ్యత్తుషారద్యుతిరేవ కూటహేమ = రజ్యత్తుషారద్యుతికూటహేమ, తత్ = రజ్యత్తుషారద్యుతికూటహేమ.

**భావము :**

ఓ దమయన్తీ ! సాయంకాల మనెడి వంచకుడు ఉదయరాగముచే నెఱ్ఱగా గానవచ్చుచున్న యనగా బంగారువలె నెఱ్ఱగా గానవచ్చుచున్న మంచువెలుగుగల చంద్రుడనెడి కృత్రిమపుబంగారును నాకసమునకు వెలగా నిచ్చి దానినుండి కాంతుల జిమ్మెడి యమ్బరరత్నమైన సూర్యుని బుచ్చుకొనెను. ఆయసత్యమైన బంగారు క్షణమాత్రమున తెల్లనివెండిగా నేర్పడినది. వంచకుడు కొన్ని రసాయనములను వెండికి బూసి దానిని బంగారుగా జేసి రత్నమును బుచ్చుకొనును. ఉదయమైన పిదప కొద్దిక్షణములు గడువగనే యీయుదయరాగమును వదలి చంద్రుడు వెండి వలె తెల్లబడెనని భావము.

శ్లో. అనేన నక్తం సమయేన ముక్తం
రౌప్యం లసద్బిమ్బమివేన్దుబిమ్బమ్ ।
భ్రమిక్రమా దుజ్ఝితపట్టపూత్ర
నేత్రావృతిం ముఞ్చతి శోణిమానమ్.॥ 51

ప. వి. అనేన - నక్తం - సమయేన - ముక్తం - రౌప్యం - లసద్బిమ్బం - ఇవ - ఇన్దుబిమ్బం - భ్రమిక్రమాత్ - ఉజ్ఝితపట్టసూత్రనేత్రావృతిం - ముఞ్చతి - శోణిమానం.

అర్థము: హేప్రియే = ఓప్రియురాలా! రౌప్యం = వెండితో చేయబడిన, లసద్బిమ్బం, లసత్ = ప్రకాశించెడి, బిమ్బం = మణ్డలము గలిగిన, యనగా పిల్లలఆటకు సాధనమైన చెండువంటి యాకారము గలిగిన, ఇన్దుబిమ్బం = చన్ద్రబిమ్బము, భ్రమిక్రమాత్, భ్రమి = దొరలుచు పోవుటయందలి, క్రమాత్ = వరిపాటివలన, మఱియు పై ప్రదేశమునకు వెళ్ళుటవలని క్రమమువలన, ఉజ్ఝితపట్టసూత్రనేత్రావృతిం, ఉజ్ఝిత = విడువబడిన, పట్టసూత్ర = పట్టునూలునకు సంబంధించిన, నేత్ర = త్రాడిచే, ఆవృతిం = చుట్టడమనెడి రూపముగలదియు, మఱియు పట్టునూలుతో చేయబడిన వలవంటి చన్ద్రావరణము గలదియు, నక్తం సమయేన = రాత్రికాలమనెడి, బాలేన = బాలునిచే, మఱియు బాలేన = లేతదైన యనగా ప్రదోషరూపమైన నక్తంసమయేన = రాత్రిసమయముచే, ముక్తం = తిరుగుటకై చేతినుండి, విడువబడినదియును, ఉదయించినది యునై, శోణిమానం = ఎఱ్ఱదనమును, ముఞ్చతి = విడుచుచున్నది.

సమాసములు :

నక్తంసమయేన : నక్తమితి సమయః = నక్తంసమయః. తేన = నక్తం సమయేన.

లసద్బిమ్బం : లసత్ బిమ్బం యస్య తత్ = లసద్బిమ్బమ్.

ఇన్దుబిమ్బం : ఇన్దోః బిమ్బం = ఇన్దుబిమ్బం.

భ్రమిక్రమాత్ : భ్రమేః క్రమః = భ్రమిక్రమః, తస్మాత్ = భ్రమి క్రమాత్.

ఉజ్ఝితపట్టసూత్రనేత్రావృతిం : పట్టమయం చ తత్ సూత్రం చ = పట్ట సూత్రం. ఉజ్ఝితం చ తత్ పట్టసూత్రం చ = ఉజ్ఝితపట్టసూత్రం, ఉజ్ఝిత పట్టసూత్రమయంచ తత్ నేత్రం చ = ఉజ్ఝిత పట్టసూత్రనేత్రం, ఉజ్ఝిత పట్టసూత్రనేత్రమేవ ఆవృతిః = ఉజ్ఝితపట్టసూత్రనేత్రావృతిః, తాం = ఉజ్ఝితపట్టసూత్రనేత్రావృతిం.

భావము :

ఓ ప్రియురాలా? రాత్రియనెడి బాలుడును, బాల్యముగల రాత్రియుననగా ప్రదోషము, బాలురాడెడి చెండువంటిదియును, పట్టునూలుతో చుట్టబడినదియును పట్టునూలువలవంటి యాభరణము గలదియునగు వెండితో జేయబడిన చన్ద్రబిమ్బమును విసరగా నాచన్ద్రబిమ్బ మనెడి చెండు దొరలుటచే దానికి ఆవరణముగా నున్న పట్టునూలు వీడిపోయి, లోపలనున్న వెండిచెండు బయటపడినట్లు యాచన్ద్రబిమ్బము పైకిపోవుటవలన, దానిచుట్టు పట్టునూలువంటి యావరణముగా నున్న యెఱ్ఱదనమును నది వదలుచున్నది. సామాన్యుల గృహములయందు బాలురచే కొయ్యతో జేసినచెండు వాడబడును. ధనికుల గృహములయందు వెండితో జేయబడినచెండు, పట్టునూలుతొడుగు గలిగినదై బాలురచే నాడబడుచుండును. కాన వైవిధముగా నావరణముగా నున్న యెఱ్ఱదనము తొలగిపోగా చన్ద్రబిమ్బము తెల్లబడియున్నదని భావము.

శ్లో. తారాక్షరైర్యా మసితైః కఠిన్యా
నిశాఽలిఖద్వ్యోమ్ని తమఃప్రశస్తిమ్ ।
విలుప్య తామల్పయతోఽరుణేఽపి
జాతః కరే పాణ్డురిమా హిమాంశోః ॥ 52

ప. వి. తారాక్షరైః - యాం - అసితైః - కఠిన్యాః -నిశా-అలిఖత్-వ్యోమ్ని-తమః - ప్రశస్తిం - విలుప్య - తాం - అల్పయతః-అరుణే - అపి - జాతః - కరే - పాణ్డురిమా - హిమాంశోః.

అర్థము: నిశా = రాత్రి, అసితే = నల్లని, వ్యోమ్ని = ఆకసమనెడి కాటుకతో బూయబడిన నల్లని చెక్కపై, కఠిన్యాః = తెల్లని బలపమునకు సంబంధించిన, తారాక్షరైః = నక్షత్రములనెడి యక్షరములతో గూడిన, యాం = ఏ, తమః ప్రశస్తిం = చీకటినిగూర్చిన ప్రశంసాత్మకమగు కృతిని, అలిఖత్ = వ్రాసెను, తాం = అప్రశస్తికి సంబంధించిన లిపిని, విలుప్య = తుడిచి, అల్పయతః = తగ్గించుచున్న, హిమాంశోః = చంద్రుని యొక్క, అరుణేఽపి = ఎఱ్ఱనిదై యున్న, కరే = కిరణమునందును, హస్తమునందును, పాణ్డురిమా = తెల్లదనము, జాతః = ఏర్పడినది.

**సమాసములు**

తారాక్షరైః : తారా ఏవ అక్షరాణి = తారాక్షరాణి, తైః = తారాక్షరైః.
అసితే : న సితం = అసితం, తస్మిన్ = అసితే.
తమఃప్రశస్తిం : తమసః ప్రశస్తిః = తమః ప్రశస్తిః, తాం = తమః ప్రశస్తిం.
అల్పయతః : అల్పం కరోతీతి = అల్పయన్, తస్య = అల్పయతః.

**భావము :**

రాత్రి, నల్లనియాకాశ మనెడి తెల్లనిబలపమునకు సంబన్ధించిన యక్షరములో యనునట్లున్న నక్షత్రములచే, చీకటిని గూర్చిన ప్రశస్తిరూపమగు కావ్యమును వ్రాసెను. ఆ లిపిని దుడిపివైచి, దానిని తగ్గించుచున్న చన్ద్రుని యెఱ్ఱని కిరణమందును హస్తమందును తెల్లదనమేర్పడినది, చంద్రునికి కిరణములు పెరగగనే నక్షత్రములు తగ్గిపోవుచుండును, కాన బలపముతో వ్రాయబడిన యక్షరములను దుడుపుచున్న హస్తము, ఎఱ్ఱనిదైనను బలపపురంగువలన దెల్లబడును. చీకటి యందు నక్షత్రములు పెక్కులై ప్రకాశవన్తములుగా గానబడును. చన్ద్రుడు ఉదయించినచో నవి యల్పములై కాంతిరహితము లగును. చన్ద్రుడు తెల్లబడునని భావము.

శ్లో. సితో యదాఽత్రైవ తదాన్యదేశే
చకాస్తి రజ్యచ్ఛవి రుజ్జిహానః ।
తదిత్థ మేతస్య నిధేః కలానాం
కో వేద వా రాగవిరాగతత్త్వమ్. ॥ 53

ప. వి. సితః - యదా - అత్ర - ఏవ - తదా - అన్యదేశే - చకాస్తి - రజ్యచ్ఛవిః - ఉజ్జిహానః - తత్ - ఇత్థం - ఏతస్య - నిధేః - కలానాం - కః - వేద - వా - రాగవిరాగతత్త్వమ్.

అర్థము: (ఏషః = ఈచన్ద్రుడు) అత్ర = ఈదేశమందు, సితః = తెల్లనికాంతిగలవాడై, యదా = ఎప్పుడు, చకాస్తి = ప్రకాశించునో, తదైవ = అప్పుడే, అన్యదేశే = మఱియొకదేశమందు, రజ్యచ్ఛవిః, రజ్యత్ = రక్తమైన,

ఛవిః = కాన్తి గల్గినవాడై, ఉజ్జిహానః = ఉదయించుచు, (చకాస్తి = శోభించుచున్నాడు) ఇట్లే యిచ్చట నుదయించుచు, నెఱ్ఱనైనవాడు మఱియొక చోట తెల్లనై యుండుననియు సామర్థ్యమువలన, లభించుచున్నది. ఈదేశ మందున్నవారిని గూర్చి యిప్పుడే తెల్లనివాడై కనబడును. మఱియొక ద్వీపమందున్నవాని కిప్పుడే యుదయించుచు గానబడును, తత్ = అందువలన, ఏతస్య = ఈ, కలానిధేః = కలలకునిధియగు చంద్రునియొక్క, రాగవిరాగతత్త్వం, రాగ = ఎఱ్ఱదనముయొక్కయు, విరాగ = తెల్లదనముయొక్కయు, తత్త్వం = వాస్తవికస్థితిని, ఇత్థం = ఇవ్విధముగా, కోవా వేద = ఎవ్వడు తెలుసుకొనును, అనగా నెవ్వడును తెలుసుకొనజాలడని యర్థము. ఉదయాస్తమయముల సత్యములగుటవలన దూరమందున్న వానికి నెచ్చట నెప్పుడు తొలుత నతని దర్శనమగునో, యప్పుడే యచ్చట నుదయమనియు, కావున నచ్చట రక్తత్వప్రతీతియు, మఱియొకనికి ననగా నంతకంటెను దూరమందున్నవానికి ధవళత్వప్రతీతియు గల్గుచున్నది.

సమాసములు :

అన్యదేశే : అన్యశ్చాసౌ దేశశ్చ = అన్యదేశః, తస్మిన్ = అన్యదేశే.
రజ్యచ్ఛవిః : రజ్యన్తీ ఛవిః యస్య సః = రజ్యచ్ఛవిః.
రాగవిరాగతత్త్వం : రాగశ్చ విరాగశ్చ = రాగవిరాగౌ, రాగవిరాగయోః తత్త్వం = రాగవిరాగతత్త్వమ్.

భావము :

ఈ చన్ద్రుని దే సమయమునందు తెల్లనికాన్తిగలవాడై, యుండునో, ఆ సమయమునందే మఱియొక దేశమునందు రక్తవర్ణముగల్గి యుదయించుచుండును. ఇట్లే యీ దేశమునందు రక్తవర్ణముకల్గి ఏసమయమునందుదయించుచుండునో అప్పుడే మఱియొక దేశమందు తెల్లనివర్ణము గలిగియుండును. కావున కలానిధియగు చన్ద్రునికి నంబంధించిన రాగవిరాగముల యంచలి యథార్థము నెవ్వడు తెలుసుకొనగల్గి యున్నాడు? ఎవ్వడును తెలుసుకొనలేడని యర్థము. ఉదయాస్తమయము లసత్యములు గాన నెప్పుడీ దేశమునందు తెల్లగనుండునో, అప్పుడు మఱియొక దేశమునం దుదయించుటచే నెఱ్ఱగా

నుండును. అట్లే యెప్పుడీదేశమునం దుదయించుటచే నెల్లబడి యుండునో యప్పుడే మఱియొకదేశము నందు వెల్లబడి యుండును. అట్లే చతుష్షష్టికలాకోవిదుని యొక్క యనురాగాఽననురాగముల యందలి రహస్యము ననగా నతడెచ్చట నమరక్తుడు? ఎచ్చట ననురక్తుడను రహస్యము నెవ్వడెట్లుతెలుసుకొనును? ఎవ్వడును తెలుసుకొన జాలడని యర్థము.

శ్లో. కాశ్మీరజై రశ్మిభి రౌపసంధ్యై
ర్మృష్టం ధృతధ్వాన్తకురఙ్గనాభి ।
చన్ద్రాంశునా చన్దనచారుణాఽఙ్గం
క్రమాత్ సమాలమ్భి దిగఙ్గనాభిః ॥ 54

ప. వి. కాశ్మీరజైః - రశ్మిభిః - ఔపసంధ్యైః - మృష్టం - ధృతధ్వాన్తకురఙ్గనాభి - చన్ద్రాంశునా-చన్దనచారుణా-అఙ్గం - క్రమాత్ - సమాలమ్భి-దిగఙ్గనాభిః.

అర్థము: దిగఙ్గనాభిః, దిక్ = దిక్కులనెడి, అఙ్గనాభిః = స్త్రీలచే, ఔపసన్ధ్యైః = సంధ్యాకాలము సమీపమునం దుద్భవించినట్టి ఎఱ్ఱవి, రశ్మిభిః = కిరణములనెడి, కాశ్మీరజైః = కుంకుమ పుష్పములచే, మృష్టం = తొలుత నలుగు బెట్టబడినదియును, (తర్వాత) ధృతధ్వాన్తకురఙ్గనాభి, ధృత = ధరింపబడిన, ధ్వాన్త = చీకటి యనియెడి, కురఙ్గనాభి = కస్తూరిగలదియునగు, అఙ్గం = శరీరమును, చన్ద్రాంశునా = చన్ద్రకిరణ మనెడి, చన్దనచారుణా, చన్దన = చన్దనముల మధ్య, చారుణా = శ్రేష్ఠమైన చన్దనముతో, సమాలమ్భి = చక్కగా బట్టింపబడినది.

సమాసములు :

కాశ్మీరజైః : కాశ్మీరేషు జాయన్తఇతి = కాశ్మీరజాని, తైః = కాశ్మీరజైః.

ఔపసంధ్యైః: సన్ధ్యాయాః సమీపే = ఉపసన్ధ్యం, ఉపసన్ధ్యం భవన్తీతి = ఔపసన్ధ్యాని, తైః = ఔపసన్ధ్యైః

ధృతధ్వాన్తకురఙ్గనాభి : ధ్వాన్తమేవ కురఙ్గనాభిః = ధ్వాన్తకురఙ్గనాభిః, ధృతః ధ్వాన్తకురఙ్గనాభిః యేన తత్ = ధృతధ్వాన్తకురఙ్గనాభి.
చన్ద్రాంశునా : చన్ద్రస్య అంశుః = చన్ద్రాంశుః. తేన = చన్ద్రాంశునా.
చన్దనచారుణా : చన్దనేషు చారుః = చన్దనచారుః, తేన = చన్దనచారుణా.
దిగఙ్గనాభిః : దిశ ఏవ అఙ్గనాః = దిగఙ్గనాః, తాభిః = దిగఙ్గనాభిః.

భావము :

దిక్కులనెడి స్త్రీలు సంధ్యాకాలం సమీపమునం దుద్భవించిన యెఱ్ఱని కిరణములనెడి కుంకుమపూలతో నలుగుపెట్టబడినదియును. తర్వాత నేర్పడిన చీకటి యనియెడు కస్తూరిని వహించినవియు నగు తమ దేహములను చన్ద్రకిరణములనెడి మేలైన చందనముతో చక్కగా బట్టించుకొనినవి.

శ్లో. విధి స్తుషార ర్తుదినాని కర్తం
కర్తం వినిర్మాతి తద న్తభిత్తైః ।
జ్యోత్స్నైర్న చే త్తత్ప్రతిమా ఇమా వా
కథం కథం తాని చ వామనాని ॥ 55

ప. వి. విధిః - తుషారర్తుదినాని - కర్తం కర్తం - వినిర్మాతి - తదన్తభిత్తైః - జ్యోత్స్నైః - న - చేత్ - తత్ప్రతిమాః - ఇమాః - వా - కథం - కథం - తాని - చ - వామనాని.

అర్థము: విధిః - బ్రహ్మ. తుషారర్తుదినాని, తుషారర్తు = శిశిరఋతువు యొక్క, దినాని = దినములను, కర్తం కర్తం = కోసికోసి, తదన్తభిత్తైః, తత్ = ఆ దినముల యొక్క, అన్త = మధ్యమునున్న, భిత్తైః = ముక్కలతో, అనగా సారవన్తములగు ఖణ్డములతో, జ్యోత్స్నైః = వెన్నెలతో గూడిన, రాత్రులను, వినిర్మాతి = నిర్మించు చున్నాడు. న చేత్ = ఇట్లుకానిచో, ఇమాః = ఈ రాత్రులు. అనగా వెన్నెలతో గూడిన రాత్రులు, తత్ప్రతిమాః, తత్ = ఆ దినములతో, ప్రతిమాః = సమానములుగా నుండుట, అనగా చల్లదనముచేతను ప్రకాశముచేతను సమానములుగా నుండుట. కథం = ఎట్లు, తాని = ఆ, దినాని = పగళ్ళును, వామనాని = కుఱుచని

విగా అనగా కొంచెం పరిమితి గలిగినవిగా నుండుట, కథం వా ?=ఎట్లు సరిపడును ? కాన పగళ్ళు తక్కువ పరిమితిని రాత్రులు అధిక పరిమితిని గలిగియుండుటచే శిశిరర్తుదినముల కంటెను వెన్నెలరాత్రులు మిక్కిలి ప్రకాశము గలిగియుండుట వలనను బ్రహ్మ శిశిరఋతుదినములను కోసియే వాని సారములగు ముక్కలతో, వెన్నెల రాత్రులను నిర్మించెనని యర్థము. చంద్రుని వెన్నెలచే రాత్రి చల్లగను తెల్లగనున్నది యని యర్థము.

**సమాసములు :**

తుషారర్తుదినాని : తుషారస్య ఋతుః = తుషారర్తుః, తుషారర్తోః దినాని=తుషారర్తుదినాని, తాని = తుషారర్తుదినాని.

కర్తంకర్తం : కర్త్వా కర్త్వా=కర్తంకర్తం.

తదన్తఖిత్తైః : తేషా మన్తః=తదన్తః. తదన్తే ఖిత్తాని=తదన్తఖిత్తాని, తైః=తదన్తఖిత్తైః.

జ్యౌత్స్నైః : జ్యోత్స్నయా అన్వితాః = జ్యౌత్స్నాః, తాః = జ్యౌత్స్నైః.

తత్ప్రతిమాః : తైః ప్రతిమాః=తత్ప్రతిమాః.

**భావము :**

చలికాలమునందు ముఖ్యముగా శిశిరఋతువునందు రాత్రులు చల్లగాను పొడవుగాను, పగళ్ళు కుఱుచగాను నుండును. దానిని కవి చమత్కరించు చున్నాడు. బ్రహ్మ శిశిరఋతువునందలి పగళ్ళను కోసి కోసి ముక్కలు గావించి వానిలో సారవన్తములగు ముక్కలచే వెన్నెల రాత్రులను నిర్మించు చున్నాడు. అట్లు పగళ్ళను ముక్కలు గావించుట వలన నాఋతువునందలి పగళ్ళపరిమితి తగ్గి యవి కుఱుచనైనవి. ఆ ముక్కలను రాత్రులకు గలుపుట వలన, నావెన్నెల రాత్రులు పొడవైనవి. మఱియు నవి యా ముక్కల యందలి చల్లదనమును వహించి మిక్కిలి చల్లబడినవి. ఆ పగటి భాగముల యందలి తునుకల యందు వెలుగును వెలువును నధికముగా నుండుటవలన వానితో నిర్మితములైన రాత్రులయందు తెల్లతనము కూడా నతిశయించి ప్రకాశ మెక్కువ యైనది.

అట్లుకానిచో శిశిరఋతువు నందలి పగళ్ళు తగ్గుచుండగా ననగా తక్కువకాలపరిమితి గల్గినవిగాను, వెన్నెలరాత్రులు నిడివిగా ననగా నెక్కువ కాలపరిమితిని గలిగినవిగను నెక్కువ చలిగలిగినవిగను నెక్కువ ధావల్యమును గలిగినవిగ నుండుట సరిపడదు గదా! యని భావము.

శ్లో. ఇత్యుక్తిశేషే స వధూం బభాషే
సూక్తిశ్రుతాసక్తినిబద్ధమౌనాం ।
ముఖాభ్యసూయానుశయాదివేన్దౌ
కేయం తవ ప్రేయసి! మూకముద్రా॥ 56

ప. వి. ఇతి - ఉక్తిశేషే - సః - వధూం - బభాషే - సూక్తిశ్రుతాసక్తినిబద్ధమౌనాం - ముఖాభ్యసూయానుశయాత్ - ఇవ - ఇన్దౌ - కా - ఇయం - తవ - ప్రేయసి - మూకముద్రా.

అర్థము: సః = ఆ నలుడు, ఇతి = ఇట్లు, ఉక్తశేషే = చన్ద్రవర్ణన శేషించి యుండగా, సూక్తిశ్రుతాసక్తినిబద్ధమౌనాం, సూక్తి = ప్రసాదిగుణమున్నగు గుణములతో గూడిన మాటలను, శ్రుత = వినుట విషయమున. ఆసక్తి = ఆదరముచే, నిబద్ధ = స్వీకరింపబడిన, మౌనాం = మౌనముగల్గిన, వధూం = దమయన్తి నుద్దేశించి బభాషే = పలికెను, ఏమనగా, హే ప్రేయసి! = ఓ మిక్కలి ప్రియురాలా!, ఇన్దౌ = చన్ద్రుని విషయమున, ముఖాభ్యసూయానుశయాదివ, ముఖ = చన్ద్రునితో తనముఖమున నేర్పడిన సామ్యమునకు, అభ్యసూయా = ఈసువలన గలిగిన, అనుశయాత్ = మానసద్వేషమువలననో యనునట్లు, తవ = నీకు, ఇయం = ఈ, మూకముద్రా = మూగవానికివలె వాగ్బన్ధనము, కా = ఏమి? నీముఖముతో సామ్యమునకై కలహించునట్టి యా చన్ద్రునిపై గినుక వహించితివో యనునట్లు ఆ చన్ద్రుని నీవు వర్ణించుటలేదు. నేనుచేయు వర్ణనను సైతమంగీకరించుట లేదు. ఇది ఎందులకు? నలుని వర్ణనలను వినుటవలన యాదరముచే నేర్పడిన మౌనము, చన్ద్రునిపై గోపముతో నేర్పడినట్లు భావింపబడినది.

**సమాసములు :**

ఉక్తిశేషే : ఉక్తేః శేషః = ఉక్తిశేషః, తస్మిన్ = ఉక్తిశేషే.

సూక్తిశ్రుతాసక్తినిబద్ధమౌనాం : సూక్తీనాం శ్రుతం = సూక్తిశ్రుతం, సూక్తిశ్రుతే ఆసక్తిః = సూక్తిశ్రుతాసక్తిః, సూక్తిశ్రుతాసక్త్యా నిబద్ధం మౌనం యయా సా = సూక్తిశ్రుతాసక్తినిబద్ధమౌనా, తాం = సూక్తిశ్రుతాసక్తినిబద్ధమౌనాం,

ముఖాభ్యసూయనుశయాత్ : ముఖస్య అభ్యసూయా = ముఖాభ్యసూయా, ముఖాభ్యసూయాయాః అనుశయః = ముఖాభ్యసూయానుశయః, తస్మాత్ = ముఖాభ్యసూయానుశయాత్.

మూకముద్రా : మూకస్య ముద్రా = మూకముద్రా.

**భావము :**

ఆ నలుడు తాను గావించెడి చన్ద్రవర్ణన మిగిలియుండగా, తన మధురవర్ణనలు వినుటయందలి యాసక్తిచే మౌనము వహించిన దమయన్తి నిగూర్చి, - "ఓ ప్రేయసీ! చన్ద్రునివిషయమున నీవు వర్ణించుటగాని, నావర్ణనను ఆమోదించుట గాని లేక కేవలము మూగదానివలె మౌనమునేల వహించితివి? నీముఖముతో నతని సామ్యముపై నసూయచే లోన సంతాపపడుచు నిట్లు మౌనము వహించితివా?యని ప్రశ్నించెను.

శ్లో. శృఙ్గారభృఙ్గారసుధాకరేణ
వర్ణస్రజాఽనూపయ కర్ణకూపౌ।
త్వచ్చారువాణీరసవేణీతీర
తృణానుకారః కిల కోషకారః॥ 57

ప. వి. శృఙ్గారభృఙ్గారసుధాకరేణ - వర్ణస్రజా - అనూపయ - కర్ణకూపౌ - త్వచ్చారువాణీరసవేణీతీరతృణానుకారః - కిల - కోషకారః.

అర్థము : హేప్రియే = ఓప్రియురాలా ! (త్వం = నీవు) శృఙ్గారభృఙ్గారసుధాకరేణ, శృఙ్గార = శృఙ్గారరసమునకు సంబంధించిన, భృఙ్గార = పనిడిచెప్పునెడి, సుధాకరేణ = చంద్రునిచే, వర్ణస్రజా = వర్ణమాలతో, కర్ణకూపౌ = నాకర్ణరంధ్రములను, అనూపయ = జలముతో

నింపుము, వర్ణమాల తడిగలిగియుండుటవలన కర్ణరన్ధ్రములను జలముతో నింపగలం వనుట యుచితము. మరియు = శృఙ్గారభృఙ్గారసుధాకరేణ, శృఙ్గార = శృఙ్గారరసమునకు సంబంధించిన. భృఙ్గార = కనకకలశ మనెడి నీముఖమునందలి, సుధా = అమృతమునకు, ఆకరేణ = గనియైన, వర్ణస్రజా = తడిసిన వర్ణమాలచే, కర్ణకూపౌ = నాకర్ణ రన్ధ్రములను, అనూపయ = జలపూర్ణములు గావింపుము. ఖలు = ఏల యనగా?. కోకిలకారః = చెఱకుల జాతిలో నొక రకమైన చెఱకు, త్వచ్చారు వాణీరసవేణితీరతృణానుకారః, త్వత్ = నీయొక్క, చారు = మధుర మైన, వాణీ = వక్రోక్త్యాదిరూపమైన వాక్కునకు సంబంధించిన, రస = శృఙ్గారాదిరసములయొక్క, వేణి = ప్రవాహముయొక్క, తీర = గట్టునందలి, తృణ = గడ్డికి, అనుకారః = సమానము. అటువంటి వాణిని వినిపింపుము అని యర్థము.

**సమాసములు :**

శృఙ్గారభృఙ్గారసుధాకరేణ : శృఙ్గారస్య భృఙ్గారః = శృఙ్గార భృఙ్గారః, శృఙ్గారభృఙ్గార ఏవ సుధాకరః = శృఙ్గారభృఙ్గారసుధాకరః, తేన = శృఙ్గారభృఙ్గారసుధాకరేణ.

వర్ణస్రజా : వర్ణానాం స్రక్ = వర్ణస్రక్, తయా = వర్ణస్రజా.

కర్ణకూపౌ : కర్ణయోః కూపౌ = కర్ణకూపౌ, తౌ = కర్ణకూపౌ.

త్వచ్చారువాణీరసవేణితీరతృణానుకారః : చారు శ్చాసౌ వాణీ చ = చారువాణీ, రసానాం వేణిః = రసవేణిః, తవ చారువాణీ, త్వచ్చారువాణీ, త్వచ్చారువాణ్యేవ రసవేణిః = త్వచ్చారువాణీరసవేణిః, త్వచ్చారువాణీ రసవేణేః తీరం = త్వచ్చారువాణీరసవేణితీరం, త్వచ్చారువాణీరసవేణితీరే తృణం = త్వచ్చారువాణీరసవేణితీరతృణం, త్వచ్చారువాణీరసవేణితీర తృణస్య అనుకారః = త్వచ్చారువాణీరసవేణితీరతృణానుకారః.

**భావము :**

ఓ ప్రియురాలా! నీవు శృఙ్గారరసమునకు సంబంధించిన బంగారుచెంబు గానున్న చంద్రునిచే వర్ణమాలికతో నాకర్ణరన్ధ్రములను జలపూర్ణము గావింపుము.

మఱియు శృఙ్గారరసమున్కు సంబంధించిన బంగారుచెంబువంటి నీముఖము నందలి యమృతమున తడిసిన వర్ణమాలచే నాకర్ణరంధ్రములను నింపుము. ఏల యనగా? కోషకార మనెడి చెఱకు నీమధురవచనములకు సంబంధించిన శృఙ్గారరస ప్రవాహపు గట్టునందలి, గడ్డిపోచను బోలినది. అతిమధురమగు కోషకారమనెడి చెఱకుకూడ నీమధురవాణీరసప్రవాహపు తీరమందలి గడ్డినే యనుకరించుచున్నది గాని యారస ప్రవాహమును బోలుటలేదని యర్థము. అట్టిమాటను వినిపింపుము. అనగా చన్ద్రుని వర్ణింపుమని యాశయము.

శ్లో. అత్రైవ వాణీ మధునా తవాఽపి
శ్రోతుం సమీహే మధునః సనాభిమ్ ।
ఇతి ప్రియప్రేరితయా తయాఽథ
ప్రస్తోతు మారంభి శశిప్రశస్తిః ॥ 58

ప. వి. అత్ర - ఏవ - వాణీం-అధునా - తవ - అపి - శ్రోతుం - సమీహే - మధునః - - సనాభిమ్ - ఇతి - ప్రియప్రేరితయా - తయా - అథ - ప్రస్తోతుం - ఆరంభి - శశిప్రశస్తిః.

అర్థము: ఇతి = ఇట్లు, ప్రియప్రేరితయా, ప్రియ = ప్రియుడగు నలునిచే, ప్రేరితయా = ప్రేరేపించబడిన, తయా = ఆదమయన్తిచే, అథ = పిదప, శశిప్రశస్తిః, శశి = చన్ద్రునియొక్క, ప్రశస్తిః = మాహాత్మ్యము, ప్రస్తోతుం = వర్ణించుటకు, ఆరంభి కిం = ఆరంభింపబడినదా తమి! (హే భైమి! = ఓదమయన్తీ!) అహం = నేను, అత్రైవ = ఈ చంద్రునివర్ణనవిషయమందే, మధునః = తేనెకు లేదా అమృతమునకు, సనాభి = సమానమైన, తవాఽపి = నీయొక్కయు, వాణీం = వాక్కును, శ్రోతుం = వినుటకు, సమీహే = కోరుచున్నాను.

సమాసములు :

ప్రియప్రేరితయా : ప్రియేణ ప్రేరితా = ప్రియప్రేరితా, తయా = ప్రియప్రేరితయా.

శశిప్రశస్తిః : శశినః ప్రశస్తిః = శశిప్రశస్తిః.

**భావము :**

ఈ విధముగా ప్రియుడగు నలునిచే, ప్రేరేపింపబడిన దమయన్తి తర్వాత చంద్రుని మహిమను వర్ణింప నారంభించినది. అపుడతడు 'ఓదమయన్తీ! నేసీ చంద్రవర్ణనవిషయమందు అమృతమునకు సమానమగు నీవాణిని వినగోరుచున్నాను' అని అనెను.

శ్లో. పూర్వం విధు ర్వర్ధయితుం పయోధేః
శఙ్కేఽయ మేణాఙ్కమణిం కియన్తి।
పయాంసి దోగ్ధి ప్రియవిప్రయోగ
సశోక కోకీనయనే కియన్తి ॥ 59

ప. వి. పూరం - విధుః - వర్ధయితుం - పయోధేః - శఙ్కే - అయం - ఏణాఙ్కమణిం - కియన్తి - పయాంసి - దోగ్ధి - ప్రియవిప్రయోగసశోకకోకీనయనే - కియన్తి.

అర్థము: హే ప్రియ ! = ఓ ప్రియుడా !, అయం = ఈ, విధుః = చన్ద్రుడు, పయోధేః = సముద్రము యొక్క, పూరం = ప్రవాహమును, వర్ధయితుం = పెంచుటకు, ఏణాఙ్కమణిం = చన్ద్రికాన్తమణిని, కియన్తి = ఎంత ?, పయాంసి = ఉదకమును, దోగ్ధి = పిదుకును, తథా = అట్లే, ప్రియవిప్రయోగసశోక కోకీనయనే, ప్రియ = ప్రియుడగుపురుషచక్రవాకము యొక్క, విప్రయోగ = వియోగముచే, సశోక = దుఃఖముతో గూడిన, కోకీ = చక్రవాకియొక్క, నయనే = కన్నులను, కియన్తి = ఎంత, పయాంసి = జలములను, దోగ్ధి = పిదుకును, ఇతి = అని, అహం = నేను, శఙ్కే = తలంతును. (ఇతి = అని, ప్రియం = ప్రియుని, అవదత్ = పలికెను).

**సమాసములు :**

ఏణాఙ్కమణిం : ఏణః అఙ్కః యస్య సః = ఏణాఙ్కః, ఏణాఙ్కశ్చాసౌ మణిశ్చ, = ఏణాఙ్కమణిః, తం = ఏణాఙ్కమణిం.

ప్రియవిప్రయోగసశోకకోకినయనే : ప్రియస్య విప్రయోగః = ప్రియ విప్రయోగః, శోకేన వర్తత ఇతి = సశోకా, ప్రియ విప్రయోగేణ సశోకా = ప్రియవిప్రయోగసశోకా, ప్రియవిప్రయోగసశోకా చ సా కోకీ చ = ప్రియవిప్రయోగసశోకకోకీ, ప్రియవిప్రయోగసశోకకోక్యాః నయనే = ప్రియవిప్రయోగసశోకకోకినయనే, తే = ప్రియవిప్రయోగ సశోకకోకినయనే.

**భావము :**

ఓ ప్రియుడా ! ఈ చంద్రుడు సముద్రప్రవాహమును బెంచుటకు, చన్ద్రకాన్తమణి నుండి ఎంత ఉదకమును విడుకును ? అట్లే ప్రియుని విరహముచే దురపిల్లు చక్రవాకి యొక్క కన్నులనుండి ఎంత కన్నీళ్ళను విడుకును ? అని తలంతును. ఇట్లు ప్రియుని గూర్చి యామె పలికినది.

శ్లో. జ్యోత్స్నామయం రాత్రికలిన్దకన్యా
పూరానుకారేఽపసృతేఽన్ధకారే ।
పరిస్ఫురన్నిర్మలదీప్తి దీపం
వ్యక్తాయతే సైకతమన్తరీపమ్ ॥ 60

ప. వి. జ్యోత్స్నామయం - రాత్రికలిన్దకన్యాపూరానుకారే-అపసృతే - అన్ధకారే- పరిస్ఫురన్నిర్మలదీప్తిదీపం - వ్యక్తాయతే - సైకతం - అన్తరీపం.

**అర్థము:** హే ప్రియే ! = ఓ ప్రియురాలా ! రాత్రికలిన్దకన్యా పూరానుకారే రాత్రి = రాత్రియనెడి, కలిన్దకన్యా = యమునానదియొక్క, పూర = ఆగన్తుకమగు నతినీలప్రవాహమునకు, అనుకారే = సమానమైన యనగా నావిధముగా నల్లనైన, అన్ధకారే = చీకటి, అపసృతే సతి = తొలగిపోగా, పరిస్ఫురన్నిర్మలదీప్తిదీపం, పరిస్ఫురత్ = ప్రకాశించుచున్న, నిర్మల = నిర్మలమైన, దీప్తి = ప్రకాశముగల చంద్రుడనెడి దీపం = దీపము గలిగిన, జ్యోత్స్నామయం = వెన్నెలరూపము గలిగిన, సైకతం = తెల్లని యిసుకను గలిగిన. రాత్రియనెడి యమునయొక్క జలమధ్యమందున్న, అన్తరీపం = ద్వీపముగా, వ్యక్తాయతే = స్పష్టమగుచున్నది.

ప్రవాహమున్నపుడు కనపడకపోయినను నిపుడు కనపడుచున్నదని, (శఙ్కే = భావింతును.) చంద్రుని వెన్నెలచే సకలము తెలువుగా జేయబడినదని యర్థము.

**సమాసములు :**

జ్యోత్స్నామయం : జ్యోత్స్నాయాః వికారః = జ్యోత్స్నామయః.
రాత్రికలిన్దకన్యాపూరానుకారే : కలిన్దానాం కన్యా = కలిన్దకన్యా, రాత్రిరేవ కలిన్దకన్యా = రాత్రికలిన్దకన్యా, రాత్రికలిన్దకన్యాయాః పూరః = రాత్రికలిన్దకన్యాపూరః, రాత్రికలిన్దకన్యాపూరస్య అనుకారః = రాత్రికలిన్దకన్యాపూరానుకారః, తస్మిన్ = రాత్రికలిన్దకన్యాపూరానుకారే.
పరిస్ఫురన్నిర్మలదీప్తిదీపం : నిర్మలా చ సా దీప్తిశ్చ = నిర్మలదీప్తిః, పరిస్ఫురన్తీ నిర్మలదీప్తిః యస్య సః = పరిస్ఫురన్నిర్మలదీప్తిః, పరిస్ఫురన్నిర్మలదీప్తిరేవ దీపః యస్మిన్ తత్ = పరిస్ఫురన్నిర్మలదీప్తిదీపం.
సైకతం : సికతాః అస్మిన్ సన్తీతి = సైకతం.
వ్యక్తాయతే : వ్యక్తమివ భవతి = వ్యక్తాయతే.

**భావము :**

ఓ ప్రియురాలా! రాత్రియనెడి యమునయొక్క మిక్కిలి నల్లని ప్రవాహముతో సమానమగు నన్ధకారము తొలంగిపోగా నిర్మలకాంతిగల చన్ద్రుడే దీపముగాగల్గిన వెన్నెలయొక్కరూపముగలిగిన యిసుకతో గూడిన ద్వీపము ప్రకట మగుచున్నది. అనగా బయటపడుచున్నది. చీకటి తొలంగిపోగనే, యేర్పడిన వెన్నెల నల్లని ప్రవాహము పోగనే బయటపడెడి ద్వీపమువలె గాన వచ్చుచున్నదని యాశయము.

శ్లో. హాసత్విషేవాఖిల కైరవాణాం
విశ్వం విశఙ్కేఽజని దుగ్ధముగ్ధం ।
యతో దివా బద్ధముఖేషు తేషు
స్థితేఽపి చన్ద్రే న తథా చకాస్తి ॥ 61

ప. వి. హాసత్విషా - ఏవ - అఖిలకైరవాణాం - విశ్వం - విశఙ్కే - అజని - దుగ్ధముగ్ధం - యతః - దివా - బద్ధముఖేషు - తేషు - స్థితే - అపి - చన్ద్రే - న - తథా - చకాస్తి.

అర్థము: అఖిలకైరవాణాం = సమస్తములగు కలువలయొక్క, హాసత్విషైవ, హాస = వికాసమునకు సంబంధించిన, త్విషైవ = కాన్తిచేతనే, విశ్వం = సమస్తప్రపంచము, దుగ్ధముగ్ధం, దుగ్ధ = పాలవలె, ముగ్ధం = తెల్లగను, చల్లగను, అజని = ఏర్పడినది. కాని చంద్రుని చేతనే తెల్లగను చల్లగను నైనదని నేను, న విశఙ్కే = భావింపను. యతః = ఏలయనగా? దివా = పగటియందు, తేషు = ఆ కలువలు, బద్ధముఖేషు సత్సు = ముడుచుకొనిపోయివికాసములేక యుండగా, చన్ద్రే = చన్ద్రుడు, స్థితేఽపి = ఉన్నను, విశ్వం = సమస్తప్రపఞ్చము. తథా = రాత్రియం దెట్లో యట్లు, న చకాస్తి = ప్రకాశించుటలేదు. కావున నీప్రపంచము కలువల వికాసకాంతి చేతనే చల్లనై తెల్లనై యున్నది. కాని చంద్రుని కాంతివలన గాదని యర్థము.

సమాసములు :

హాసత్విషా : హాసస్య త్విట్ = హాసత్విట్, తయా = హాసత్విషా.
అఖిలకైరవాణాం : అఖిలాని చ తాని కైరవాణి చ = అఖిలకైరవాణి, తేషాం = అఖిలకైరవాణాం.
దుగ్ధముగ్ధం : దుగ్ధమివ ముగ్ధం = దుగ్ధముగ్ధం.
బద్ధముఖేషు : బద్ధాని ముఖాని యేషాం తాని = బద్ధముఖాని, తేషు = బద్ధముఖేషు.

భావము :

సమస్తములగు కలువపూల వికాసకాంతిచేతనే సకలప్రపఞ్చము పాలవలె తెల్లగను చల్లగనున్నది. కాని చన్ద్రునిచేతనే యావిధముగ నుండదని నేను తలంతును. ఏలయనగా పగటియందు కలువలు ముడుచుకొని వికాసరహితములై యుండగా చంద్రుడున్నను సమస్తప్రపంచము రాత్రియందువలె చల్లగను తెల్లగను నుండుటలేదు. కాన నీప్రపంచము కలువల వికాసకాంతిచేతనే చల్లదనమును

తెల్లదనమును బొందియున్నది. కాని చంద్రునిచేత బొందియుండలేదు. అనగా కలువలవలెను పాలవలెను జల్లనిదిగను తెల్లనిదిగను వెన్నెల యున్నదని భావము.

శ్లో. మృత్యుఞ్జయస్యైష వసఞ్జటాయాం
న క్షీయతే తద్భయదూరమృత్యుః ।
నా వర్ధతే చ స్వసుధాప్తజీవ
స్రగ్ముణ్డరాహూద్భవభీ రతీవ ॥ 82

ప. వి. మృత్యుఞ్జయస్య - ఏష - వసన్ - జటాయాం - న - క్షీయతే - తద్భయదూరమృత్యుః - న - వర్ధతే - చ - స్వసుధాప్తజీవస్రగ్ముణ్డరాహూద్భవభీః - అతి - ఇవ.

అర్థము: మృత్యుఞ్జయస్య = మృత్యువును జయించిన శివునియొక్క జటాయాం = జటయందు, వసన్నేవ = వసించుచునేయున్న, ఏషః = ఈ చంద్రుడు, న క్షీయతే = క్షీణించుటలేదు. అనగా గొలది పరిమాణము గలవాడుగ నగుటలేదు. ఒక్క కలతోడనే యచ్చట నెల్లపుడు వసించుచు నాకలకంటెను దగ్గుటలేదు. మఱియు, న క్షీయతే = మరణించుటలేదు. తత్ = అందువలన ననగా మృత్యుఞ్జయునకు దగ్గరగా నుండుటవలన, భయదూరమృత్యుః, భయ = భయముచే, దూర = దూరమైన, మృత్యుః = మరణాధిదేవత గలవాడుగా నాయెను. (కాని యచ్చట నున్నను) అతీవ = మిక్కిలి, స్వసుధాప్తజీవస్రగ్ముణ్డరాహూద్భవభీః; స్వ = తన యందలి, యనగా చంద్రునందలి, సుధా = అమృతముచే, ఆప్త = పొందబడిన, జీవ = చైతన్యము గల్గిన, స్రగ్ముణ్డ = శివుని శిరము నందున్న కపాలమాల యందలి కపాలములనెడి, రాహు = రాహువు వలన, ఉద్భవ = కలిగిన, భీః = భయముగలవాడై, వర్ధతే చ న = వర్ధిల్లుటయు లేదు. శివుని శిరమందలి సజీవములగు కపాలములను జూచి రాహువులనెడి బుద్ధితో చంద్రుడు భయపడి దిగులు జెంది వర్ధిల్లుటలేదని యర్థము.

**సమానములు :**

మృత్యుఞ్జయస్య : మృత్యుం జయతీతి = మృత్యుఞ్జయః, తస్య = మృత్యుఞ్జయస్య.

తద్భయదూరమృత్యుః : తస్మాత్ భయం = తద్భయం, తద్భయేన దూరః మృత్యుః యస్య సః = తద్భయదూరమృత్యుః.

స్వసుధాప్తజీవస్రగుణ్ణరాహూద్భవభీః : స్వస్మిన్ సుధా = స్వసుధా, స్వసుధయా ఆప్తః, జీవః యేషాం తాని = స్వసుధాప్తజీవాని. స్రజి ముణ్డాని = స్రగ్ముణ్డాని, స్వసుధాప్తజీవాని చ తాని స్రగ్ముణ్డాని చ = స్వసుధాప్తజీవస్రగ్ముణ్డాని, స్వసుధాప్తజీవస్రగ్ముణ్డాన్యేవ రాహవః = స్వసుధాప్తజీవస్రగ్ముణ్డరాహవః, స్వసుధాప్తజీవస్రగ్ముణ్డరాహుభ్యః ఉద్భవా భీః యస్య సః = స్వసుధాప్తజీవస్రగ్ముణ్డరాహూద్భవభీః.

**భావము :**

మృత్యువును జయించిన శివుని జటయందు వసించుచున్న చంద్రుడు పదునారవ కళగనే యుండి క్షీణించుటలేదు. అనగా నాశివుని జటయందు నిరంతరము నొక్క కళగనే యాచంద్రుడుండియు దానికంటె క్షీణింపలేదు, (మఱియు నతడు మరణించుటలేదు) ఏలయనగా నామృత్యుఞ్జయుని సమీపస్థితివలన భయముచే మృత్యుదేవత దూరమగుటవలన నది యా చంద్రుని తాకుటకును సమర్థముగాదు. కాన నాచంద్రుడు మరణించుటలేదు. కాని యతడు వర్ధిల్లుట గూడలేదు. ఏలయనగా నాచంద్రునియందలి యమృతముచే, జైతన్యము బొందిన శివుని తలయందలి కపాలమాలలోని కపాలములను గాంచి యవియన్నియు రాహువులనెడి భయముచే దిగులొందినవాడై పెరుగక ఏకకలామాత్రుడై యున్నాడు. భయము జెందినవాడు సౌఖ్యము లేనందువలన మిక్కిలి కృశించియుండును గదా!

శ్లో, త్రివిషం చకోరాయ సుధాం సురాయ
కలామపి స్వావయవం హరాయ ।
దదజ్జయత్యేవ సమస్తమస్య
కల్పద్రుమభ్రాతురఖాల్ప మేతత్ ॥

ప. వి. త్విషం - చకోరాయ - సుధాం - సురాయ - కలాం - అపి - స్వావయవం - హరాయ - దదత్ - జయతి - ఏవ - సమస్తమ్ - అస్య - కల్పద్రుమభ్రాతుః - అథ - అల్పమ్ - ఏతత్.

అర్థము: చకోరాయ = చకోరపక్షులకై; స్వావయవం = తనయంశమగు, త్విషం = కాన్తిని, అనగా వెన్నెలను, సురాయ = దేవతలకై, స్వావయవం = తన యంశమగు, సుధాం = అమృతమును, హరాయ = శివునికై, స్వావయవం = తనయంశమైన. కలామపి = పదునాఱవకలను, దదత్ = ఇచ్చుచు, ఏషః = ఈచంద్రుడు, జయతి = జయించుచున్నాడు. అథాఽపి = అయినను, కల్పద్రుమభ్రాతుః, కల్పద్రుమ = కల్పవృక్షమునకు, భ్రాతుః = (దానితో నొక్కసముద్రమునందే పుట్టుటవలన,) సోదరుడగు, అస్య = ఈచంద్రునియొక్క, ఏతత్ సమస్తం = పైనచెప్పిన పరోపకారత్వమంతయు, అల్పం = స్వల్పమే. కల్పవృక్షము వస్తువులను కల్పించి యందరికి నొసంగును. కాని యితని కాశక్తి లేనందువలన నితడు స్వల్పముగనే యిచ్చును. కాని యిట్టి పరోపకారి మరియొకడు లేడని యర్థము.

సమాసములు :

స్వావయవం : స్వస్య అవయవః = స్వావయవః, తం = స్వావయవం.
కల్పద్రుమభ్రాతుః : కల్పద్రుమస్య భ్రాతా = కల్పద్రుమభ్రాతా, తస్య = కల్పద్రుమభ్రాతుః.

భావము :

ఈచంద్రుడు తన యంశమగు వెన్నెలను చకోరపక్షులకును, తనయంశమగు నమృతమును దేవతలకును, నట్లే తనయంశమగు పదునాఱవకలను శివునకు నొసంగి యందరిని మించి వెలుగుచున్నాడు. కాని యిది యంత యధికముగాదు. ఏలయనగా నొక్క సముద్రమున పుట్టుటచే కల్పవృక్షమునకు సోదరుడైన యీ చంద్రుని కిది స్వల్పమే. కల్పవృక్షము అన్నివస్తువులను గల్పించి యందఱికి నొసంగగలదు. చంద్రున కట్టిసామర్థ్యము లేనందువలన నిత డీయగలిగినది. స్వల్పమే యగుచున్నది. అయినను నితనివంటి పరోపకారి మఱియొకడు లేడు.

శ్లో. అజైˌకˌణనాభే ర్విషకృష్ణకణ్ఠః
సుధాప్త శుద్ధేః కటభస్మపాణ్డుః ।
అర్హాన్నపీన్దో ర్నిజమౌలిధానా
న్మృడఃకలా మర్హతి షోడశీం న ॥ 64

ప. వి. అజైˌకˌణనాభేః - విషకృష్ణకణ్ఠః - సుధాప్త శుద్ధేః - కటభస్మపాణ్డుః - అర్హః - అపి - ఇన్దోః - నిజమౌలిధానాత్ - మృడః - కలాం - అర్హతి - షోడశీం - న.

అర్థము: అజైˌకˌణనాభేః, అజ్క = కల్కజమైన, ఏణ = జింకను, నాభేః = మధ్యభాగమునందు వహించిన, మఱియు, అజ్క = కలఙ్కరూపమైన, ఏణనాభిః = కస్తూరిగలిగిన, సుధాప్త శుద్ధేః, సుధా = అమృతముచే, ఆప్త పొందఁబడిన, శుద్ధేః = శుద్ధి లేదా తెలుపును గలిగిన, ఇన్దోః = చన్ద్రుని, విషకృష్ణకణ్ఠః, విష = విషముచే, కృష్ణ = నల్లని, కణ్ఠః = కణ్ఠముగల్గిన వాడును, కటభస్మపాణ్డుః, కటభస్మ = చితాభస్మముతో, పాణ్డుః = తెల్లనైన, మృడః = శివుడు, నిజమౌలిధానాత్, నిజ = తనదైన, మౌలి = శిరమునందు, ధానాత్ = ధరించుటవలనను, (పూజించుట వలనను) షోడశీం, కలాం = ఆచంద్రుని పదునాఱవకలను సైతము, నార్హతి = పొంద నర్హుడు కాడు.(పూజింపదు)తనశిరమునందు ధరించుట వలననే, యతనికి ప్రాప్తియు, పూజయు సంభవింపగినవే. ఎవ్వడు అధికముగా బూజింపబడునో అతడు శిరమున ధరింపబడును. కాన నీచంద్రుని పదునాఱవకలను శివుడు పొందుచు దానిని పూజించుచు, దానిని యనగా నాపదునాఱవకలను పొందుచున్నాడని యర్థము. కాన దానిని పొందక పోవుటకాని, పూజింపక పోవుటగాని లేదని విరోధపరిహారము.

పైనఁ జెప్పిన విధముగా విషకంఠత్వము, కటభస్మత్వమున శివుడు అజైˌకˌణనాభిత్వ సుధాత్వశుద్ధిగల చంద్రునియొక్క పదునాఱవకలను సయితము పొందనర్హుడుకాడు. ఒకవేళ అనగా జంద్రునితోడి స్వల్పసామ్యమును సయితము పొందనర్హుడుకాడు. ఒకవేళ శివుడు చంద్రునికంటె నధికుడైనచో నవుడు అతని కలను తన శిరమున ధరింపడు, కాని దానిని ధరించెను. కాన చంద్రుడే శివునికంటె నధికుడు. శుభమునకు నశుభమునకు భేదము గొప్పదికదా. శివునికి అపకర్షకు కారణము విషము, చితా

భసముచందునికి ఉత్కర్షకు కారణము కస్తూరియు, నమృతము, కాన నిట శివునికంటె చంద్రుడే యధికుడని యేర్పడినది.

**సమాసములు :**

అఙ్కైణనాభేః : అఙ్కః ఏణః నాభౌయస్య సః - అఙ్కైణనాభిః. పక్షాంతరమున అఙ్కః ఏణనాభిః యస్య సః - అఙ్కైణనాభిః.

విషకృష్ణకంఠః : విషేణ కృష్ణః కంఠః యస్యసః — విషకృష్ణకంఠః.

సుధాప్తశుద్ధేః : సుధయా ఆప్తా శుద్ధిః యేన సః — సుధాప్తశుద్ధిః. తస్మాత్ — సుధాప్తశుద్ధేః.

కటుభస్మపాండుః : కటస్యభస్మ — కటుభస్మ, కటభస్మనా పాండుః — కటుభస్మపాండుః.

నిజమౌళిధానాత్ , నిజా చ సా మౌళిశ్చ — నిజమౌళిః. నిజమౌళౌ ధానం — నిజమౌళిధానం. తస్మాత్ — నిజమౌళిధానాత్.

**భావము :**

విషపానముచే నల్లకంఠము కలవాడును, చితాభస్మముతో తెల్లనివన్నె కల వాడును నగు శివుడు, తన శిరమునందు చంద్రుని ధరించుటవలన కలంకమైన హరిణమును మధ్య ధరించినవాడును, కళంకమైన కస్తూరిని ధరించినవాడును. నట్లే యమృతముచే నిర్మలత్వమును (తెల్లదనమును) పొందినవాడును నగు చంద్రునియొక్క పదునాఱవకళకును నర్హుడుకాడు. చంద్రుడు కస్తూరిని శరీర మధ్యమున ధరించియుండగా శివుడు హాలాహలవిషముతో నల్లని కంఠము ధరించి యున్నాడు. అట్లే చంద్రుడమృతముతో శుద్ధుడైయుండగా, శివుడు చితాభస్మముచే శుద్ధుడై యనగా తెల్లనై యున్నాడు. కావుననే చంద్రునియొక్క పదునాఱవకళను తలపై ధరించి (తన యున్నతమగు స్థానమునం దుంచుకొని, పూజచేయుచుండుట వలన చంద్రుని షోడశకలకుకూడ యోగ్యుడుకాడు.ఏలయనగా. తొలుత చెప్పిన హేతువులవలన. చంద్రుడు శుభుడైయుండగా, శివుడు అశుభుడైయున్నాడు. ఎప్పు డతడు చంద్రుని పదునాఱవ భాగమునకు నర్హుడుకాడో అప్పుడతడు పూర్ణచంద్రు నికి సమానముగా నుండుట కర్హు డెట్లగునని యాశయము.

శ్లో. పుష్పాయుధ స్యాస్థిభి రర్ధదగ్ధైః
సితాసితశ్రీ రఘటి ద్విజేన్ద్రైః ।
స్మరారిణా మూర్ధని యద్ధృతోఽపి
తనోతి తత్తాష్టిక పౌష్టికాని. ॥ 65

ప. వి. పుష్పాయుధస్య - అస్థిభిః - అర్ధదగ్ధైః - సితాసితశ్రీః - అఘటి-ద్విజేన్ద్రైః - స్మరారిణా - మూర్ధని - యత్ - ధృతః - అపి - తనోతి - తత్తాష్టికపౌష్టికాని.

అర్థము: ద్విజేన్ద్రైః = చంద్రుడు, బ్రహ్మణా = బ్రహ్మచే, పుష్పాయుధస్య = పూవిల్తునియొక్క, అర్ధదగ్ధైః = సగముకాలిన. అస్థిభిః = ఎముకలచే, సితాసితశ్రీః = కాలనందువలన తెలుపువన్నెయు, కాలినందువలన నలుపు వన్నెయు గలిగినవాడుగా, అఘటి = నిర్మింపబడెను. యత్ = ఏలయనగా, స్మరారిణా = శివునిచే, మూర్ధని = తలపై, ధృతోఽపి = ధరింపబడినను, (సమ్మానము చేయబడినను) తత్తాష్టికపౌష్టికాని, తత్ = ఆ మన్మథునికే, తౌష్టిక = సంతోషమును కల్గించుననియును, పౌష్టికాని = అభివృద్ధిని కల్గించుననియును వానిని, తనోతి = చేయుచున్నాడా.

సమాసములు :

అర్ధదగ్ధైః : అర్ధందగ్ధాని = అర్ధదగ్ధాని, తైః = అర్ధదగ్ధైః.
సితాసితైః : సితాని చ తాని అసితానిచ = సితాసితాని, తైః = సితాసితైః,
ద్విజేన్ద్రైః : ద్విజానా మింద్రః = ద్విజేన్ద్రైః.
స్మరారిణా : స్మరస్య అరిః = స్మరారిః, తేన = స్మరారిణా.
తత్తౌష్టికపౌష్టికాని : తుష్టిః ప్రయోజనం యేషాం తాని = తౌష్టికాని, పుష్టిః ప్రయోజనం యేషాం తాని = తౌష్టికాని, పౌష్టికాని చ పౌష్టికాని చ = తౌష్టికపౌష్టికాని, తస్య తౌష్టికపౌష్టికాని = తత్తౌష్టికపౌష్టికాని తాని తత్తౌష్టికపౌష్టికాని.

**భావము :**

బ్రహ్మ, మన్మథునియొక్క సగముకాలిన ఎముకలచే, సగము కాలని ఎముకలచే చంద్రుని నిర్మించెను. కావుననే, యతడు సగముకాలిన ఎముకలవలన నలుపువన్నెను, సగముకాలని ఎముకలవలన తెలుపువన్నెను కలిగియున్నాడు. ఏలయనగా శివుడా చంద్రుని తలపై ధరించినను, సమ్మానము గావించినను, అతనికి మన్మథునికివలె హర్షమును గూర్చునవియును, నభివృద్ధిని గూర్చునవియును కార్యములను చేయుచున్నాడు. కామారియగు శివుడు వైవిధముగా మన్మథునికే హితమును గావించుటవలన నతని యస్థులచేత నీ చంద్రుడు నిర్మింపబడెనని యర్థము. చంద్రునివలె కామోద్దీపకము మఱియొకటి లేదని యర్థము. చంద్రుడు శివునాశ్రయించియున్నను నాశివునికి శత్రువైన మన్మథునకు హితము జేయుటవలన నాచంద్రుడా మన్మథుని యెముకలచే నిర్మింపబడుట యుక్తము.

శ్లో. మృగస్య లోభాత్ఖలు సింహికాయా
స్సూను ర్మృగాఙ్కం కబలీకరోతి।
స్వస్యాఽపి దానా దము మఙ్కసుప్తం
నోఙ్ఝన్ముదా తేన చ ముచ్యతేఽయమ్ ॥ 86

ప. వి. మృగస్య - లోభాత్ - ఖలు - సింహికాయాః - సూనుః - మృగాఙ్కం - కబలీకరోతి - స్వస్య - అపి - దానాత్ - అముమ్ - అఙ్కసుప్తం - న - ఉజ్ఝన్ - ముదా - తేన - చ - ముచ్యతే - అయమ్.

అర్థము: సింహికాయాః = సింహికయొక్క. సూనుః = కుమారుడగురాహువు, మృగాఙ్కం = చంద్రుని, యత్ = ఎందువలన, కబలీకరోతి = మ్రింగుచున్నాడో, తత్ = అది, అఙ్కమృగస్య = అఙ్కమృగముయొక్క లోభాత్ఖలు = తినగోరికచేతనో యనునట్లున్నదికాని, అయం = ఈ చంద్రుడు, అఙ్కసుప్తం, అఙ్క = ఒడియందు, సుప్తం = నిదురించిన మృగమును, నోఙ్ఝన్ = విడువక, స్వస్యాపి = తన్నుగూడ, దానాత్ = రాహువునకిచ్చుటవలన, ముదా = ఇట్టి పుణ్యమువలని సంతోషముచే, వనగా, తనయందలి మృగమునే తినుటకు రాహువురాగా, చంద్రుడు తనయొడియం దుండుటచే తన్ను శరణము నొందినట్లున్న

మృగమును రక్షించుటకై తన్నుగూడ రాహువున కొసంగుట వలన నా రాహు వాచంద్రుని త్యాగమునకు సంతసించి, యాసంతోషముచే, తేన = ఆరాహువుచే, ముచ్యతే = ఆమృగముతోడనే విడువబడుచున్నాడు. నోజ్ఝిత్ అనుపాఠమున, తన యొడియందున్న మృగము నితడెందువలన నోజ్ఝిత్ = విడువలేదో అందువలన, అయం = ఈచంద్రుడు, ముచ్యతే = (రాహువుచే) విడువబడుచున్నాడని యర్థము.

**సమాసములు :**

మృగాఙ్కం : మృగః అఙ్కేయస్య సః = మృగాఙ్కః, తం = మృగాఙ్కం.

అఙ్కసుప్తం : అఙ్కేసుప్తః =అఙ్కసుప్తః, తం=అఙ్కసుప్తం.

**భావము :**

సింహికయొక్క కుమారుడగు రాహువు మృగాంకుడగు చంద్రుని కబళించుట, చంద్రునియందలి మృగమును తినుటకేగాని చంద్రుని తినుటకుగాదు. రాహువు సింహికాసుతుడై నందువలన సింహమగుచున్నాడు. సింహము మృగములను భక్షింపగోరును. కాన నామృగములున్న స్థలమును స్వాధీనము గావించుకొనును. ఇచట నామృగమున్న స్థలము చంద్రుడు గాన నాచంద్రునిగూడ స్వాధీనము గావించుకొని మ్రింగుచున్నది. కాని యావిధముగా చంద్రుని మ్రింగిన పిదప మఱల నాతనినేల విడుచుచున్నా డనగా తనయొడియందు విశ్వసించి నిద్రించుచున్న మృగమును రక్షించుటకై తన్నుగూడ దానము గావించి యొసంగి (దాప్ లవనే యను ధాతువు ననుసరించి)దంతములచే ఖండనము చేసినను నామృగమును విడువక త్యాగము చూపిన చంద్రునిపైని సంతోషముతో నాతడు మృగముతోడ రాహువుచే విడువబడెను. శరణాగతమగు మృగమును జంపగోరిన సింహాదిక్రూరమృగములకు మృగరక్షణకై తమ శరీరము లర్పించువారి నభినందించి యాత్యాగమువలని పుణ్యముచే సింహాదు లామృగములను జంపక వదలిపెట్టుట గలదుగదా.

శ్లో. సుధాభుజో యత్పరిపీయ తుచ్ఛ
మేతం వితన్వన్తి తదర్హ మేవ ।
పురా నిపీయాఽస్య పితాఽపి సిన్ధు
రకారి తుచ్ఛః కలశోద్భవేన ॥ 67

ప. వి. సుధాభుజః - యత్ - పరిపీయ - తుచ్ఛమ్ - ఏతం - వితన్వన్తి - తదర్హమ్ - ఏవ - పురా - నిపీయ - అస్య - పితా - అపి-సిన్ధుః - అకారి - తుచ్ఛః - కలశోద్భవేన.

అర్థము: సుధాభుజః = అమృతమును భుజించెడి దేవతలు, ఏనం = చంద్రుని, పరిపీయ = పూర్తిగా పానముగావించి, తుచ్ఛం = విప్పిగా, వితన్వన్తి = చేయుచున్నారు. తత్ = అది, అర్హమేవ = తగినదే, యతః = ఏలయనగా, అస్య = ఈచంద్రునికి, పితా = తండ్రియైన, సిన్ధురపి = సముద్రుడును, కలశోద్భవేన = కలశమునందు జన్మించిన యగస్త్యమహర్షిచే, పురా = పూర్వము, నిపీయ = పానముచేయబడి, తుచ్ఛః = విప్పిగా, అకారి = చేయబడెను, కాన నీతని తుచ్ఛత్వము కులక్రమముగా వచ్చినదే. కలశమునుండి పుట్టినవాడు, అంతటిగొప్ప సముద్రమును దాటుట యాశ్చర్యకరము.

**సమాసములు :**

సుధాభుజః : సుధాం భుఞ్జత ఇతి = సుధాభుజః.
కలశోద్భవేన : కలశా దుద్భవః యస్య సః = కలశోద్భవః, తేన = కలశోద్భవేన.

**భావము :**

అమృతము నాస్వాదించునట్టి దేవత లీ చంద్రుని పూర్తిగా బానము గావించి విప్పిగా జేయుట యుక్తమే. ఏల యనగా? నితని తండ్రియగు సముద్రమును పూర్వము కలశమందు బుట్టిన యగస్త్యుడు పానముగావించి విప్పి గావించెను. కాన నీవిధముగా జేయబడుట కులక్రమాగతము. ఇట్లు ఇతనిపూర్వులు నైతము పరోపకారపరాయణులు కాన నితడు నట్టివాడుగనే యున్నాడు.

పూర్వము దేవాసురులకు యుద్ధ మేర్పడగా నాయుద్ధమందు రాక్షసులు దేవతల నోడించి సముద్రమున దాగిరి. సముద్రజలములలోనికి దేవతలు ప్రవేశింపలేక పోయిరి. ఈవిధముగా పెక్కుమారులు జరిగినది. దేవతలు రాక్షసుల దుష్కృత్యములకు బాధపడి యగస్త్యమహర్షికి విజ్ఞప్తిచేయగా నామహర్షి సముద్రజల మంతటిని పుక్కిటిలో నింపుకొనగా నందు దాగిన రాక్షసులు బయటపడిరి. అప్పుడు వారిని దేవతలు యుద్ధమున జంపగల్గిరి. తర్వాత నగస్త్యమహర్షి తన పుక్కిటినున్న జలముతో సముద్రమును నింపి సముద్రమును యథాప్రకారము గావించె ననెడి పురాణగాథ యిట ననుసంధేయము.

శ్లో. చతుర్దిగన్తం పరిపూరయన్తీ
జ్యోత్స్నైవ కృత్స్నా సురసింధుబన్ధుః ।
క్షీరోదపూరోదరవాసహీన
వైరస్య మేతస్య నిరస్యతీయమ్. ॥ 68

ప. వి. చతుర్దిగన్తం - పరిపూరయన్తీ - జ్యోత్స్నా - ఏవ - కృత్స్నా - సురసింధుబన్ధుః - క్షీరోదపూరోదరవాసహీనవైరస్యమ్ - ఏతస్య - నిరస్యతి - ఇయం.

అర్థము: చతుర్దిగన్తం = నాలుగుదిక్కుల చెరగులను, పరిపూరయన్తీ = సాకల్యముగా వ్యాపించుచున్న, తథా = అట్లే. (తెల్లదనమువలన) సురసింధుబన్ధుః. సురసింధు = గంగానదికి, బన్ధుః = సమానమైన, కృత్స్నా = పూర్ణమైన, ఇయం = ఈ, జ్యోత్స్నైవ = వెన్నెల యొక్కటియే, క్షీరోదపూరోదరవాసహీనవైరస్యం, క్షీరోద = పాలకడలియొక్క, పూర = ప్రవాహముయొక్క, ఉదర = మధ్యభాగమునందలి, వాస = నివాసమును, హీన = విడుచుటచే నేర్పడిన, (ఏతస్య = ఈచంద్రునియొక్క,) వైరస్యం = దుఃఖమును, నిరస్యతి = పోగొట్టుచున్నది. ఈచంద్రుడు వెన్నెలయందే పాలకడలి యను బుద్ధిని వహించి తండ్రియగు సముద్రముతోటి యెడబాటువలని దుఃఖమును విడుచుచున్నాడని యర్థము. అన్నిదిశల చెరగులకు వ్యాపించిన తెల్లని వెన్నెలమధ్యనున్న చంద్రుడు పాలకడలి నడుమనున్న వానివలె శోభించుచున్నాడని యర్థము.

సమాసములు :

చతుర్దిగన్తీం : దిశా మన్తాః = దిగన్తాః, చతుర్ణాం దిగన్తానాం సమాహారః చతుర్దిగన్తీ, తాం = చతుర్దిగన్తీం.

సురసిన్ధుబన్ధుః : సురాణాం సిన్ధుః = సురసిన్ధుః, సురసింధోః బన్ధుః = సురసిన్ధుబన్ధుః.

క్షీరోదపూరోదరవాసహానవైరస్యమ్ : క్షీరోదస్య పూరః = క్షీరోదపూరః, క్షీరోదపూరస్య ఉదరం = క్షీరోదపూరోదరః, క్షీరోదపూరోదరే వాసః = క్షీరోదపూరోదరవాసః, క్షీరోదపూరోదరవాసస్య హానం = క్షీరోదపూరోదరేవాసహానం, క్షీరోదపూరోదరవాసహానస్య వైరస్యం = క్షీరోదపూరోదరవాసహానవైరస్యం, తత్ = క్షీరోదపూరోదరవాసహానవైరస్యం.

భావము :

నాలుగుదిక్కుల యంచులను నిండుగా వ్యాపించినదియును, తెల్లదనమునందు పాలకడలిచుట్టమునగు నీవెన్నెల యొక్కటియే, చంద్రుని పాలకడలి నడుమ నివాసము దొలగినందుల కేర్పడిన దుఃఖమును తొలగింపగలదు. ఈ వెన్నెలయందే యతడు పాలకడలి యను బుద్ధిని వహించి యాపాలకడలి నడుమ నున్నవానివలె శోభించుచున్నాడని యాశయము.

శ్లో. పుత్రీ విధో స్తాణ్డవికాస్తు సిన్ధో

రశ్యా చకోరస్య దృశో ర్వయస్యా ।

తయాఽపి సేయం కుముదస్య కాపి

బ్రవీతి నామైవ హి కౌముదీతి. ॥ 69

ప. వి. పుత్రీ - విధోః - తాణ్డవికా - అస్తు - సిన్ధోః - ఆశ్యా - చకోరస్య - దృశోః - వయస్యా - తయా - అపి - సా - ఇయం - కుముదస్య - కా - అపి - బ్రవీతి - నామ - ఏవ - వా - కౌముదీ-ఇతి.

అర్థము: ఇయం = ఈవెన్నెల, విధోః = చంద్రునికి, పుత్రీ = పుత్రిక, అస్తు = అగుమగాత. ఏలయనగా వెన్నెల చంద్రునికి బుట్టినదిగదా! మఱియు నీ వెన్నెల, సింధోః = సముద్రమునకు, తాణ్డవికా = నాట్యకత్తె, లేదా

నాట్యము నుపదేశించునదిగా లేదా నటింపజేయునదిగా, అస్తు = అగును గాత. వెన్నెలచే సముద్రు డుల్లాసము జెంది యలలతో బొంగుచుండును గదా. కాన సముద్రునకే వెన్నెల మనుమరాలు అగునుగాత. లేదా, ఇయం = ఈ చంద్రునిపుత్రిక, సింధోః = సముద్రునకు, తాణ్డవికా = నర్తకిగా, అస్తు = అగునుగాత. తథా = అట్లే, చకోరస్య = చక్రవాకమునకు, అశ్యా = పానీయము, భవతు = అవునుగాత. తథా = అట్లే, దృశోః = సకలజనులకన్నులకు ప్రేమపాత్రముగా నుండుటచే, వయస్యా = చెలి కత్తెగా, భవతు = అగునుగాత. తథాఽపి = అయినను, సా = ఆ, ఇయం = ఈవెన్నెల, కుముదస్య = కలువకు, కాఽపి = చెప్పసాధ్యముకాని సంబంధినిగా, భవతు = అగునుగాత, తొలుత చెప్పిన వానికన్నిటికంటెను కలువకే గొప్ప యానందమును జేకూర్చుటవలనను చెప్పసాధ్యముగాని సంబంధియగును గాత యని యర్థము. హి = ఏలయనగా? కౌముదీతి = కౌముది యనెడి, నామైవ = పేరే, "కుముదానామియం" కౌముదీ యని కలువల సంబంధమును, ప్రబ్రవీతి = చెప్పుచున్నది. ఇతరములైన వాని కంటె కౌముదికి కుముదములతో విశేషసంబంధము గలదని యర్థము. ఏలయనగా కౌముదియందు కుముదములకే ప్రీతివిశేషము గూడ గల దనియు నర్థము.

**సమాసములు :**

తాణ్డవికా : తాణ్డవం కరోతి ఇతి = తాణ్డవికా.

**భావము :**

ఈవెన్నెల చంద్రునివలన బుట్టినందున నాచంద్రునికి కూతురు. సముద్రమునకు నర్తకి. నాట్యోపదేశిక. ఏలయనగా చంద్రికను జూచియె సముద్రు డుల్లాసము జెంది పొంగి నాట్యము చేయుచుండును. మఱియు నీవెన్నెల సముద్రునకు మనుమరాలు. చకోరములకు నీవెన్నెల పానీయము. సకలజనుల నేత్రములకీ వెన్నెల చెలికత్తె. అయినను నీవెన్నెలకు పూర్వము జెప్పబడినవాని కన్నిటి కంటెను కలువతో ననిర్వచనీయమగు సంబన్ధము గలదు. ఏలయనగా కౌముదీ (కుముదానామియం) యను నిర్వచనమే యీవెన్నెలకు కలువలతోటి విశేషసంబంధమును జెప్పుచున్నది.

శ్లో. జ్యోత్స్నా పయః క్ష్మాతటవాస్తువస్తు
చ్ఛాయా చ్ఛల చ్ఛిద్రధరా ధరాయామ్।
అభ్రాంశు శుభ్రాంశకరాః కలఙ్క
నీల ప్రభామిశ్రవిభా విభాన్తి. ॥ 70

ప. వి. జ్యోత్స్నాపయః క్ష్మాతట వాస్తువస్తుచ్ఛాయాచ్ఛలచ్ఛిద్రధరాః - ధరాయాం - అభ్రాంశు శుభ్రాంశకరాః - కలఙ్క నీలప్రభా మిశ్రవిభాః - విభాన్తి.

అర్థము; జ్యోత్స్నాపయఃక్ష్మాతట వాస్తువస్తుచ్ఛాయాచ్ఛల చ్ఛిద్రధరాః. జ్యోత్స్నా = వెన్నెలయనెడి, పయః = ఉదకము లేదా పాలు గల్గిన, క్ష్మాతట = భూతల మనెడి, వాస్తు = వసతిగృహము గలిగిన, వస్తు = వృక్షాది పదార్థములయొక్క, ఛాయా = నీడ యనెడి, ఛల = వ్యాజము గలిగిన, ఛిద్ర = ప్రకాశములేని పదార్థముల ప్రతిచ్ఛాయల రూపములను, ధరాః = ధరించుచున్న, అభ్రాంశు శుభ్రాంశకరాః, అభ్రాంశు = చంద్రుని యొక్క, శుభ్రాంశ = తెల్లని భాగములనెడి, కరాః = కిరణములు, ధరాయాం = భూమియందు, కలఙ్కనీలప్రభామిశ్రవిభాః, కలఙ్క = చన్ద్రకలంకముయొక్క, నీలప్రభా = నల్లనికాంతులతో, మిశ్ర = కలసిన. విభాః = వెలుగుగలవై, ధరాయాం = భూమియందు, విభాన్తి = ప్రకాశించుచున్నవి. వెన్నెలచే తెల్లబడిన వస్తువులు చన్ద్రకిరణములతోనే తెల్లబడినవి. చెట్లు మున్నగువాని నీడలు చన్ద్రకలఙ్కములోని నీలకిరణములతో నల్లబడినవి. కాని యవి చెట్లు మున్నగువానివలన నేర్పడిన నీడలు కావు. కావున భూమిపై పడిన చన్ద్రకిరణములు నీలధవలములుగా శోభించుచున్నవని యర్థము.

సమాసములు :

జ్యోత్స్నాపయఃక్ష్మాతటవాస్తువస్తుచ్ఛాయాచ్ఛలచ్ఛిద్రధరాః : జ్యోత్స్నైవ పయః యస్మిన్ తత్ = జ్యోత్స్నాపయః, క్ష్మాయాః తటం = క్ష్మాతటం, జ్యోత్స్నాపయశ్చ తత్ క్ష్మాతటం = జ్యోత్స్నాపయఃక్ష్మాతటం, జ్యోత్స్నాపయఃక్ష్మాతటమేవ వాస్తు యేషాం తాని = జ్యోత్స్నాపయఃక్ష్మా

తటవాస్తూని, జ్యోత్స్నాపయఃక్షాళితటవాస్తూని చ తాని వస్తూని చ = జ్యోత్స్నాపయఃక్షాళితటవాస్తువస్తూని, జ్యోత్స్నాపయఃక్షాళితటవాస్తువస్తూనాం ఛాయా = జ్యోత్స్నాపయఃక్షాళితటవాస్తువస్తుచ్ఛాయా. జ్యోత్స్నాపయఃక్షాళితటవాస్తువస్తుచ్ఛాయైవ ఛలం యేషాం తాని = జ్యోత్స్నాపయఃక్షాళితటవాస్తువస్తుచ్ఛాయాచ్ఛలాని, జ్యోత్స్నాపయఃక్షాళితటవాస్తువస్తుచ్ఛాయాచ్ఛలాని చ తాని ఛిద్రాణి చ = జ్యోత్స్నాపయఃక్షాళితటవాస్తువస్తుచ్ఛాయాచ్ఛలచ్ఛిద్రాణి, జ్యోత్స్నాపయఃక్షాళితటవాస్తు వస్తుచ్ఛాయాచ్ఛలచ్ఛిద్రాణి ధరన్తీతి = జ్యోత్స్నాపయఃక్షాళితటవాస్తువస్తుచ్ఛాయాచ్ఛలచ్ఛిద్రధరాః,

శుభ్రాంశు శుభ్రాంశకరాః : శుభ్రాః అంశవః యస్య సః = శుభ్రాంశుః, శుభ్రాశ్చ తే అంశాశ్చ = శుభ్రాంశాః, శుభ్రాంశాశ్చ తే కరాశ్చ = శుభ్రాంశకరాః, శుభ్రాంశోః శుభ్రాంశకరాః = శుభ్రాంశు శుభ్రాంశకరాః.

కలఙ్కనీలప్రభామిశ్రవిభాః : నీలాశ్చ తాః ప్రభాశ్చ = నీలప్రభాః, కలఙ్కస్య నీలప్రభాః కలఙ్కనీలప్రభాః, కలఙ్కనీల ప్రభాభిః మిశ్రాః కలఙ్కనీలప్రభామిశ్రాః, కలఙ్కనీలప్రభామిశ్రాః విభాః యేషాం తే = కలఙ్కనీలప్రభామిశ్రవిభాః.

**భావము :**

తెల్లని కాంతిగల చంద్రునియొక్క తెల్లనిభాగపు కిరణములు, కళఙ్కము నుండి ప్రసరించు, నీలకాంతులతో మిశ్రములైన కాంతులుగలవై, వెన్నెలయనెడి యుదకముతోనో లేదా పాలతోడనో గూడి తెల్లబడిన భూతలము నందలి చెట్లు మున్నగువాని నీడలనే నెపముగా గలిగిన ప్రకాశరహితములగు రంధ్రములను ననగా నాచెట్లు మున్నగు వాని నీడలను ధరించుచున్నవై తెల్లగను నల్లగను ప్రకాశించుచున్నవి. వెన్నెల కాయునపుడు చెట్ల కిందలి నీడలు నల్లగా నుండును. చెట్లు మున్నగునవి లేని భూతలము నందు అట్టినీడలు లేనందువలన దానిపై వెన్నెల పడుటవలన నట్టి స్థలములు తెల్లనివై ప్రకాశించును. ఇచ్చట కవి, నల్లగా నున్న చెట్లనీడలను చెట్లనీడలుగా జెప్పక, మఱియొక విధముగా జెప్పుచున్నాడు. చన్ద్రుని నుండి రెండువిధములైన కాంతులు భూతలముపై బడుచున్నవి. అందు గొన్ని తెల్లనివి. మఱికొన్ని నల్లనివి. తెల్లనికిరణములు కేవలము చంద్రుని నుండియే వచ్చుచున్నవి. కాని నల్లని కిరణములు ఆ చంద్రుని కళఙ్కము

నుండి వచ్చుచున్నవి. పాలవలె వెన్నెలయందు తెల్లగా గనబడు భూతల మా చంద్రుని కాంతివలన నట్లు కనబడును. ఇక చెట్ల నీడలు మున్నగువానిచే నల్లగా గనబడు భూతలము చంద్రుని కలంకమునుండి వచ్చు నల్లని కాంతులవలన నట్లు కనబడును. ఆ చెట్లనీడలనునవి ప్రకాశములేని రంధ్రములు; నీడలనునది నెపమేకాని వాస్తవము గాదు. ఆ నీడలు వెలుగుపడని రంధ్రములు. అవి చంద్రుని కలంకపు నీలకాంతులను వహించుచున్నవని యాశయము. అనగా చెట్ల నీడలని మనము చెప్పునట్టి యానలుపు గుర్తులు చన్ద్రికళంకపు నీలకాంతులని సారాంశము.

శ్లో. కియాన్ యథాఽనేన వియద్విభాగ
స్తమోనిరాసా ద్విశదీకృతోఽయమ్ ।
అద్భి స్తథా లావణసైన్ధవీభి రుల్లా
సితాభి శ్శితిరప్యకారి ॥ 71

ప. వి. కియాన్ - యథా - అనేన - వియద్విభాగః - తమోనిరాసాత్ - విశదీకృతః - అయం - అద్భిః - తథా - లావణసైన్ధవీభిః - ఉల్లాసితాభిః - శితిః - అపి - అకారి.

అర్థము: అనేన = ఈ ఉదయించిన చంద్రునిచే, తమోనిరాసాత్ = చీకటితొలగుట వలన, కియాన్ = కొంచెమైన, అయం = ఈ, వియద్విభాగః = ఆకాశ ప్రదేశము, యథా = ఎట్లు, విశదీకృతః = నిర్మలము గావింపబడినదో, తథా = అట్లు, ఉల్లాసితాభిః = చన్ద్రికిరణములచే నుల్లానము పొందింపబడిన, లావణసైన్ధవీభిః = లవణసముద్రమునకు సంబన్ధించిన, అద్భిః = ఉదకములచే, కియాన్ = కొంచెమైన, అయం = ఈప్రదేశము, శితిరపి = నల్లనిగాను, అకారి = చేయబడినది. లేతవెన్నెలగల చంద్రుడు పూర్వాకాశమునందు వెలుగుచుండగా, నచ్చటినీకటి తొలగుటవలన నాయాకాశప్రదేశము తెల్లనగును. ఆ తూర్పునుండి తొలగిన చీకటి పశ్చిమదిక్కునందు, దట్టముగా నేర్పడుటవలన, నాపడమటనున్న యాకాశము నల్లగా నుండును. లేదా సముద్రజలము నీలముగా నుండుట వలన పూర్వాకాశ మొకతడవ చన్ద్రికాంతులతో తెల్లగా జేయబడినన్ను

నాచన్ద్రుఁడు పైభాగమునకు పోవుటవలన నాపూర్వాకాశము నాసము ద్రపు నీలజలములతో మఱల నలుపుగా జేయఁబడినదేమో యని యర్థము.

**సమాసములు :**

వియద్విభాగః : వియతః విభాగః = వియద్విభాగః.

తమోనిరాసాత్ : తమసః నిరాసః = తమోనిరాసః, తస్మాత్ = తమోనిరాసాత్.

విశదీకృతః : అవిశదః విశదః సమ్పద్యమానః కృతః = విశదీకృతః.

లావణసైన్ధవీభిః : లవణసింధో రిమాః లావణసైన్ధవ్యః, తాభిః = లావణసైన్ధవీభిః.

**భావము :**

చంద్రు డుదయింపగనే చీకటి తొలగుటవలన పూర్వాకాశమునందలి కొలది భాగము తెల్లబఱుపబడినది. అట్లే చన్ద్రకిరణములచే వృద్ధిని బొందిన లవణసముద్రపు జలముచే నాయాకాశము నందలి కొంతభాగము నలుపుగా జేయబడినది. చంద్రుని లేత వెన్నెలలో పూర్వాకాశమందలి చీకటి తొలగుటచే నది తెల్లగా జేయబడినది. తర్వాత తొలగిపోయిన చీకటి, పదమట దట్టముగా నేర్పడుటవలన నాదిక్కునందలి యాకసము నల్లబడినది. లేదా తొలుత చన్ద్రకిరణములచే వెల్లబడిన పూర్వాకాశదేశము తర్వాత నల్లని సముద్ర జలముచే నల్లగా జేయబడినదనియు భావము.

శ్లో. గుణౌ పయోధే ర్నిజకారణస్య
న హానివృద్ధీ కథ మేతు చన్ద్రః।
చిరేణ సోఽయం భజతే తు యత్ తే
న నిత్య మమ్భోధిరివాఽత్ర చిత్రమ్॥ 72

ప. వి. గుణౌ - పయోధేః - నిజకారణస్య - న - హానివృద్ధీ - కథమ్ - ఏతు - చన్ద్రః - చిరేణ - సః - అయం - భజతే - తు - యత్ - తేన - నిత్యం - అమ్భోధిః - ఇవ - అత్ర - చిత్రమ్.

అర్థము: చన్ద్రః = చంద్రుడు, నిజకారణస్య = తనకు మూలమైన, పయోధేః = సముద్రముయొక్క, హానివృద్ధీ = హానివృద్ధు లనెడి, గుణౌ = గుణము లను, కథం = ఎట్లు, నైతు = పొందడు, కాని కార్యగుణములు కారణ గుణములచే నేర్పడుటవలన తప్పక సముద్రముయొక్క వృద్ధినాశములు చన్ద్రుని బొందుననుట యుక్తమే కాన నిట జిత్రమేమియును లేదు. కాని సోఽయం = ఆ యీచన్ద్రుడే, తే = ఆహానివృద్ధులనెడి గుణములను, యత్ = ఎందువలన, చిరేణ = చాలాకాలమునకు, భజతే = పొందు చున్నాడో, నిత్యం = ఎల్లప్పుడును, అమ్భోధిరివ = సముద్రునివలె, న భజతే = పొందక యున్నాడో, అత్ర = ఈ విషయమున, చిత్రం = ఆశ్చర్యము. తండ్రియగు సముద్రుడు ప్రతిదినము హానివృద్ధులను బొందినను పుత్రుడగు చంద్రుడు పొందక యుండుట ఆశ్చర్యము.

**సమాసములు :**

నిజకారణస్య : నిజం చ తత్ కారణం చ = నిజకారణం, తస్య = నిజకారణస్య.

హానివృద్ధీ : హానిశ్చ వృద్ధిశ్చ = హానివృద్ధీ, తే = హానివృద్ధీ.

**భావము :**

చంద్రుడు తనకు గారణభూతుడగు సముద్రునియొక్క గుణములగు హానివృద్ధుల నెట్లు పొందక యుండును? తప్పక పొందియుండవలయును. ఏల యనగా కారణగుణములు కార్యమునందు సంక్రమింపవలయును గదా! కాన చంద్రుడు తన తండ్రియొక్క హానివృద్ధుల బొందుటలో ఆశ్చర్యము లేదు. కాని చంద్రుడు హానివృద్ధులను పక్షాన్తములగు పూర్ణిమతోడను, అమావాస్యతోడను, పరిమితములగు బహుకాలములతో బొందుచుండగా సముద్రుడు ప్రతిదినమును హానివృద్ధులను బొందుచుండును. ఇదియే యాశ్చర్యకరము.

శ్లో. ఆదర్శదృశ్యత్వమపి శ్రితోఽయ
మాదర్శదృశ్యాం న బిభర్తి మూర్తిం ।
త్రినేత్రభూ రప్యయ మత్రినేత్రా
దుత్పాద మాసాదయతి స్మ చిత్రమ్ ॥ 73

ప. వి. ఆదర్శదృశ్యత్వమ్- అపి - శ్రితః - అయమ్ - ఆదర్శదృశ్యాం - న-
బిభర్తి - మూర్తిం - త్రినేత్రభూః - అపి - అయమ్- అత్రినేత్రాత్ -
ఉత్పాదం - ఆసాదయతి - స్మ-చిత్రం.

అర్థము: అయం = ఈ చంద్రుడు, ఆదర్శదృశ్యత్వం, ఆదర్శ = అద్దమువలె, దృశ్యత్వం = చూడదగియుండుటను, అనగా రమ్యముగా నుండుటను, శ్రితోఽపి = పొందినను, ఆదర్శదృశ్యాం, ఆదర్శ = అద్దమువలె, దృశ్యాం = రమ్యమైన, మూర్తిం = శరీరమును, న బిభర్తి = ధరించుట లేదు. అనగా నావిధముగా దృశ్యుడగుటలేదని విరోధము. కాని యద్దము వలె దృశ్యుడైనను, ఆదర్శ = దర్శతిథివరకును, అమావాస్యవరకును, అనగా నమావాస్యను వ్యాపించి, దృశ్యాం = చూడదగిన; మూర్తిం = శరీరమును, బిభర్తి = ధరించుటలేదు. అనగా నిప్పుడు, ఆదర్శ దృశ్యత్వం, ఆ = పూర్ణముగా, అదర్శ = అద్దమునందు. దృశ్యత్వం = కనపడియుండుటను, శ్రితోఽపి = పొందినను, దర్శమునందు (అమావాస్య యందు) కొంచెముగా కూడా కానదగియుండుటను వహింపడని చెప్పుట వలన, విరోధపరిహారము. లేదా అద్దమువలె రమణీయుడుగా నున్నను, ఆదర్శదృశ్యాం, ఆదర్శ = దర్శతిథిని అనగా నమావాస్యను అవధిగా జేసుకొని. కృష్ణచతుర్దశిని వ్యాపించి, దృశ్యాం = దృశ్యమైన, యనగా గనబడదగిన, మూర్తిం = శరీరమును, న బిభర్తి = ధరించడా యేమి? తప్పక ధరించుననియే యర్థము. చంద్రుడు కృష్ణపక్షచతుర్దశివఱకును కనపడును కదా!, తథా = అట్లే, అయం = ఈ చంద్రుడు. త్రినేత్రభూః అపి, త్రినేత్ర = త్రినేత్రునుండి, భూరపి = ఉత్పన్నుడైనను, అత్రి నేత్రాత్ = త్రినేత్రుని కంటే భిన్నుడైనవానినుండి, ఉత్పాదం = ఉత్పత్తిని, ఆసాదయతి స్మ = పొందించుకొనెను. (ఇత్యేతదపి = ఇదియు) చిత్రం = ఆశ్చర్యము, త్రినేత్రునుండి పుట్టియు త్రినేత్రునుండి పుట్టలేదనుట యాశ్చర్యకరము గదా! మఱియు, త్రినేత్రభూరపి, త్రినేత్ర = ముక్కంటిని, భూఃఅపి = నివాసస్థానముగా గలవాడైనను, అత్రినేత్రాత్ = అత్రిమహర్షియొక్క నేత్రమునుండి, ఉత్పత్తిం =

జన్మమును. ఆసాదయతి స్మ = పొందెను. అని చెప్పుటవలన విరోధము నకు పరిహారము. చంద్రుడు అత్రిమహర్షినేత్రము నుండి యుత్పన్నుడని పురాణప్రసిద్ధి.

**సమాసములు :**

ఆదర్శదృశ్యత్వం : ద్రష్టుం యోగ్యః = దృశ్యః, ఆదర్శవత్ దృశ్యః = ఆదర్శదృశ్యః, ఆదర్శదృశ్యస్య భావః = ఆదర్శదృశ్యత్వం. తత్ = ఆదర్శదృశ్యత్వం.
ఆదర్శదృశ్యాం : దర్శ మభివ్యాప్య = ఆదర్శం, ఆదర్శం దృశ్యా = ఆదర్శదృశ్యా, తాం = ఆదర్శదృశ్యాం.
త్రినేత్రభూః : త్రీణి నేత్రాణి యస్య సః = త్రినేత్రః, త్రినేత్రాత్ భవతీతి = త్రినేత్రభూః, లేదా త్రినేత్రః భూః యస్య సః = త్రినేత్రభూః.
అత్రినేత్రాత్ : న త్రినేత్రం = అత్రినేత్రః, తస్మాత్ = అత్రినేత్రాత్. లేదా అత్రేః నేత్రం = అత్రినేత్రం, తస్మాత్ = అత్రినేత్రాత్.

**భావము :**

ఈ చంద్రుడు ఆదర్శమువలె (అద్దమువలె) దృశ్యుడైనను (రమ్యుడైనను) ఆదర్శదృశ్యమైనట్టి యనగా దర్శతిథికి ననగా నమావాస్యకు వ్యాపించినట్టి దృశ్యమగు శరీరమును ధరించుటలేదు. అనగా నమావాస్యయం దితడు దృశ్యుడు కాడు గదా! లేదా యద్దమువలె దృశ్యుడైనను దర్శము నవధిగావించుకొనిన కృష్ణపక్షచతుర్దశి నభివ్యాపించిన తిథులలో దర్శనీయమైన యనగా జూడదగిన మూర్తి నీతడు వహించుటలేదా! అనగా తప్పక వహించుచునేయున్నాడు. చన్ద్రుడు కృష్ణపక్షచతుర్దశివరకును కానబడునుగదా! ఈ చంద్రుడు త్రినేత్రుని వలన బుట్టి త్రినేత్రునివలన బుట్టలేదనుట విరుద్ధము. మఱియు త్రినేత్రునివలన బుట్టియు నత్రినేత్రునివలన బుట్టెననుటయు విరుద్ధము. కాన త్రినేత్రుని అనగా శివుని నివాసస్థానముగా గల్గినను అత్రినేత్రమునుండి యనగా నత్రిమహర్షినేత్రము నుండి యుద్భవించెనని చెప్పుటవలన నావిరోధములకు పరిహారము. ఈచంద్రునకు సహజసౌందర్యము, నివాసస్థానము శివుడగుటవలన మహిమ, అత్రినేత్రమునుండి పుట్టుటవలన వంశమునకు బవిత్రత యేర్పడుచున్నవి.

శ్లో. ఇజ్యేవ దేవవ్రజభోజ్యబుద్ధిః
శుద్ధా సుధాదీధితిమణ్డలీయమ్ ।
దిశాం యథా సైవ తదఙ్గ మేషా
కలఙ్క మేకం మలినం బిభర్తి ॥ 74

ప వి. ఇజ్యా - ఇవ - దేవవ్రజభోజ్యబుద్ధిః - శుద్ధా - సుధాదీధితిమణ్డలీ - ఇయం - దిశాం - యథా - సా - ఏవ-తదఙ్గం - కలఙ్కం - ఏకం- ఏషా - మలినం-బిభర్తి.

అర్థము: దేవవ్రజభోజ్యబుద్ధిః, దేవవ్రజ = దేవతలసంఘముచే, భోజ్య = భుజింపదగిన, బుద్ధిః = సమృద్ధిగలిగిన, శుద్ధా = తెల్లనైన, ఇయం = ఈ, సుధాదీధితిమణ్డలీ, సుధా = అమృతమే, దీధితి = కాంతిగా గలిగిన చంద్రునియొక్క, మణ్డలీ = మణ్డలము, ఇజ్యేవ = యాగము వలె, (శోభించును) యాగముగూడ దేవసంఘముచే భుజింపదగిన, పురోడాశాది సమృద్ధిని గలిగియుండును. తథా = అట్లే, ఏషా = ఈ చంద్రమణ్డలి, యథా = ఎట్లు, సైవ = ఆయిజ్యయే అనగా యాగమే. పూర్వోక్తములగు గుణములతో గూడినను, పశుహింసారూప మైన, అఙ్గం = కర్మసాధనమగు, మలినం = పాపహేతువును, బిభర్తి = వహించునో, తథా = అట్లే, కలఙ్కం = కలఙ్కరూప మైన, ఏకం = ఒక, మలినం = మలినాకారమును, బిభర్తి = ధరించు చున్నది. "ముధాఙ్గం" అనుపాఠమునందు, కలఙ్కం = కలఙ్కరూప మైన, ఏకం = ఒక, అఙ్గం = అఙ్గరూపమగు, మలినం = మలినమును, ముధైవ = వ్యర్థముగనే; బిభర్తి = ధరించుచున్నదని యర్థము. శుద్ధమైన చన్ద్రమణ్డలికి మాలిన్యసంబన్ధము తగదు గదా! శుద్ధమైన శ్రౌత ధర్మమునకు సాంఖ్యులు దోషము నారోపించుటవలని మాలిన్యముకూడా వ్యర్థమే.

సమాసములు :

దేవవ్రజభోజ్యబుద్ధిః: దేవానాం వ్రజః = దేవవ్రజః, దేవవ్రజేన భోజ్యా బుద్ధిః యస్యాః సా = దేవవ్రజభోజ్యబుద్ధిః.

సుధాదీధితిమణ్డలీ : సుధామయా దీధితిః యస్య సః = సుధాదీధితిః, సుధాదీధితేః మణ్డలీ = సుధాదీధితిమణ్డలీ.

**భావము :**

దేవసంఘమునకు భోజ్యమైన సమృద్ధిగల్గిన యాచన్ద్రమణ్డలి యాగమువలె శోభించుచున్నది. అనగా దేవతలు చన్ద్రు నాహారము గావించుకొందురు. కాన చన్ద్రమణ్డలి దేవతాహారం సమృద్ధిగలది. అట్లే యాగము దేవతాహారములగు పురోడాశము మున్నగు హవ్యద్రవ్యములసమృద్ధి గలిగియుండును. కాని యాగము పూర్వము చెప్పబడిన గుణములతో గూడినను కర్మసాధనమగు పశు హింస యనెడి మలినమును ధరించుచున్నది. అట్లే చన్ద్రమణ్డలియు నన్నివిధము లలోను పరోపకారపరాయణమైనదై శుద్ధమైనదైనను శరీరమధ్యమునందు కలఙ్కమనెడి మలినమును వహించుచున్నది.

శ్లో. ఏకః పిపాసుః ప్రవహానిలస్య
చ్యుతో రథా ద్వాహనరఙ్కు రేషః ।
అస్త్యమ్బరేఽనమ్బుని లేలిహాస్యః
పిబన్నముష్యామృత బిన్దువృన్దమ్. ॥ 75

ప. వి. ఏకః - పిపాసుః - ప్రవహానిలస్య - చ్యుతః - రథాత్ - వాహన రఙ్కుః - ఏషః - అస్తి - అమ్బరే - అనమ్బుని - లేలిహాస్యః - పిబన్ - అముష్య - అమృతబిన్దువృన్దమ్.

అర్థము: ఏషః = ఈ చంద్రునియందు గానవచ్చెడిది, ప్రవహానిలస్య = ప్రవహ మనెడి వాయువునకు వాహనమైన, పిపాసుః = దాహముతో గూడిన, ఏకః = ఒక, వాహనరఙ్కుః = వాయుదేవుని రథమును లాగెడి జింక, రథాత్ = అతనిరథమునుండి, చ్యుత = జారిపడినదై, అనంబుని = ఉదకములేని, అమ్బరే = ఆకసమునందు, లేలిహాస్యః = మాటిమాటికి నాస్వాదించెడి ముఖముగలదై, అముష్య = ఈ చంద్రునియొక్క, అమృతబిన్దువృన్దం, అమృతబిన్దు = అమృతబిన్దువులయొక్క, వృన్దం = సమూహమును, పిబన్ = త్రాగుచు, అస్తి = ఉన్నది.

సమాసములు :

పిపాసుః : పాతుమిచ్ఛుః = పిపాసుః,

ప్రవహానిలస్య : ప్రవహ ఇతి అనిలః = ప్రవహానిలః, తస్య = ప్రవహానిలస్య.

వాహనరజ్జ్వాః : వాహనభూతః రజ్జ్వాః = వాహనరజ్జ్వాః.

అనమ్బుని : అవిద్యమానం అమ్బు యస్మిన్ తత్ = అనమ్బు, తస్మిన్ = అనమ్బుని.

లేలిహాస్యః : లేలిహం ఆస్యం యస్య సః = లేలిహాస్యః.

అమృతబిన్దువృన్దం : అమృతస్య బిన్దవః = అమృతబిన్దవః, అమృతబిన్దూనాం వృన్దః = అమృతబిన్దువృన్దః, తం = అమృతబిన్దువృన్దం.

భావము :

ఈ చన్ద్రునియందు గానవచ్చెడి జింక యందలిదిగాదు. అది పురాణ ప్రసిద్ధములైన సప్తవాయుస్కన్ధములలో నొక్కటైన ప్రవహమనెడి వాయుస్కన్ధములోని వాయువునకు సంబన్ధించిన రథమును లాగెడి జింక; దాహము జెంది యారథమునుండి జారిపోయినదై నీరులేని యాకసమునందు తనమూతితో మాటి మాటికి నాకుచున్నదై యీచంద్రునియొక్క, యమృతబిన్దువులను పానముచేయుచు నిప్పటికి చంద్రునియందే యున్నది.కాన చన్ద్రునియందు జింక ప్రవహమను వాయువునకు వాహనమైన జింక; పైవిధముగా రథమునుండి పడిపోయి చన్ద్రమణ్డలమును జేరి యందలి యమృతబిన్దువుల ద్రాగుచున్నది. అస్తి యని వర్తమానకాలిక క్రియను జెప్పుటవలన చిరకాలమునుండి రథమునుండి పడిపోయి చన్ద్రునందు నిప్పటికి నున్నదని యర్థము సూచితము. ఆకసమునందు సప్తవాయుస్కన్ధములును, అందలి ప్రవహమనెడి వాయుస్కన్ధమందు మేషాదిరాశులును ఆరాశుల యందు చన్ద్రుని యునికియు పురాణములయందు జెప్పబడినవి.

శ్లో. అస్మిఞ్ఛిశౌ న స్థిత ఏవ రఙ్కు-
ర్యూని ప్రియాభి ర్విహితోపదాఽయమ్ ।
ఆరణ్యసందేశ ఇవౌషధీభి
రఙ్కే స శఙ్కే విధునా న్యధాయి. ॥ 76

ప. వి. అస్మిన్ - శిశౌ - న స్థితః - ఏవ - రఙ్కుః - యూని - ప్రియాభిః - విహితోపదా - అయమ్ - ఆరణ్యసన్దేశః - ఇవ - ఓషధిభిః - అఙ్కే - సః - శఙ్కే - విధునా - న్యధాయి.

అర్థము: శిశౌ = బాలుడైన, యొకకళగానున్న, అస్మిన్ = ఈచంద్రునియందు, రఙ్కుః = మృగము, (ఆదశయందు) న స్థిత ఏవ = ఉండనేలేదు, ఏల యనగా బాల్యదశయందు కలామాత్రుడైన చంద్రునియం దామృగము కనబడలేదు. (కింతు = కాని) ప్రియాభిః = ప్రియురాండ్రైన, ఓషధీభిః = ఓషధులచే, యూని = యువకుడైన, అస్మిన్ = ఈచంద్రునియందు, ఆరణ్యసందేశ ఇవ = అరణ్యమం దేర్పడి పంపబడినదో యనునట్లు అనగా నీప్రియురాండ్రమగు మేము నిర్జనారణ్యమునందు మృగములతోడ వసింతుము, నీవు స్వర్గమునందు సుఖముగా నుందుము, అని గూఢమగు నర్థముగల నిందాసూచకముగా పంపబడిన, రఙ్కుః = మృగము, ఉపదేవ = కానుకయో యనునట్లు, విహితా = పంపబడినదై, విధునా = చంద్రునిచే, సః = ప్రేయసీసందేశరూపముగా, అఙ్కే = ఒడియందు, న్యధాయి = ఉంచబడినది. ఇతి = అని, శఙ్కే = తలంతును, ఓషధులు వనమందు నెలవుగలవి. కాన దానికి అనుగుణముగనే, సందేశరూపమైన మృగమును తమప్రియుడగు చన్ద్రునికి గానుకగా బంపినవి.

సమాసములు :

ఆరణ్యసందేశః : అరణ్యే భవాః = ఆరణ్యాః, ఆరణ్యానాం సందేశః, ఆరణ్యసందేశః.

భావము :

చంద్రుడు బాల్యదశయందు నేకకలామాత్రుడై యుండగా నతనియందు కలఙ్కరూపమైన మృగము లేదు. ఏలయనగా నొక్క కళగల చంద్రునియం

పది కానరాదుగదా! ఆ చంద్రుడు కొన్నికలలతో పెరిగినవాడై యౌవనమును పొందగా నప్పుడు అరణ్యమందున్న యతని ప్రియురాండ్రగు నోషధు లతనికి కానుకగా మృగమును బంపినవి. అనగ నవి యరణ్యవాసమే చేయుచు చంద్రుని గూర్చి "ఓప్రియుడా! నీప్రియురాండ్రమైన మేము నిర్జనవనమున మృగములతో వాసము చేయుచున్నాము. నీవు స్వర్గమందు విజయమంది సుఖముగా నున్నావు". అని నిందాగర్భమగు సందేశముగ నీమృగమును కానుకగా నంపినవి. తర్వాత నా చంద్రు డామృగమును తన శరీరమధ్యమందు అనగా నొడియందు నుంచుకొనెనని నేను తలంతును. చంద్రుడు "ఓషధీశో నిశాంపతిః"అని చెప్పినట్లు ఓషధులకు భర్త యని ప్రసిద్ధి. కాన నా యోషధులు ప్రియుడగు చంద్రునకు బై కానుకను బంపినవని యర్థము. ఓషధులు వనవాసులుగాన తమ వనవాసమున కనుగుణముగా తమసందేశరూపమగు కానుకగా మృగమునే పంపించినవని యాశయము.

శ్లో. అస్యైవ సేవార్థ ముపాగతానా
మాస్వాదయన్ పల్లవ మోషధీనాం,
ధయ న్నముష్యైవ సుధాజలాని
సుఖం వసత్యేష కలఙ్కరఙ్కుః. ॥ 77

ప. వి. అస్య - ఏవ - సేవార్థం - ఉపాగతానాం - ఆస్వాదయన్ - పల్లవం - ఓషధీనాం - ధయన్ - అముష్య - ఏవ - సుధాజలాని - సుఖం - వసతి - ఏషః - కలఙ్కరఙ్కుః.

అర్థము; ఏషః = ఈ, కలఙ్కరఙ్కుః: కలఙ్క = కలఙ్కమనెడి, రఙ్కుః = మృగము, అస్యైవ = (విరహపీడితుడైన) ఈ చంద్రునియొక్కయే, సేవార్థం = సేవకై, ఉపాగతానాం = వచ్చినట్టి, ఓషధీనాం = ఓషధుల యొక్క, పల్లవం = చిగురుటాకులను, ఆస్వాదయన్ = తినుచు, అముష్యైవ = ఈచంద్రునియొక్కయే, సుధాజలాని = అమృతజలములను ధయన్ = పానముచేయుచు, సుఖం = సుఖముగా, వసతి = వసించు చున్నది.

**సమాసములు :**

సుధాజలాని : సుధా ఏవ జలాని = సుధాజలాని, తాని = సుధాజలాని.

కలఙ్కరజ్జుః ; కలఙ్క ఏవ రజ్జుః = కలఙ్కరజ్జుః.

**భావము :**

ఈచంద్రునియందలి కలఙ్కమనెడి మృగము చంద్రుని యెడబాటుచే పీడింపబడి యాతని సేవకై వచ్చిన ప్రియురాండ్రైన యోషధులయొక్క చిగుళ్ళను తిని యాచంద్రునందలి యమృతమును పానముగావించి యాసుఖమున కలవాటుపడి యచ్చటనే యుండిపోయినది.

శ్లో. రుద్రేషు విద్రావిత మార్తమారా
త్తారామృగం వ్యోమని వీక్ష్య బిభ్యత్ ।
మన్యేఽయ మన్యః శరణం వివేశ
మత్వేశచూడామణి మిన్దు మేణః. ॥ 78

ప. వి. రుద్రేషువిద్రావితమ్ - ఆర్తం - ఆరాత్ - తారామృగం - వ్యోమని - వీక్ష్య - బిభ్యత్ - మన్యే - అయం - అన్యః - శరణం - వివేశ - మత్వా - ఈశచూడామణిం - ఇన్దుం - ఏణః.

అర్థము; రుద్రేషు విద్రావితం, రుద్ర = దక్షయజ్ఞమందు వీరభద్రావతార మెత్తిన రుద్రునియొక్క, ఇషు = బాణముచే, విద్రావితం = తరుమబడిన, (కావుననే) ఆర్తం = పీడనుపొందిన, తారామృగం, తారా = నక్షత్రరూపమైన మృగం = మృగమును, వ్యోమని = ఆకాశమునందు, ఆరాత్ = సమీపమున, వీక్ష్య = చూచి, బిభ్యత్ = భయపడుచున్న, అయం = ఈ, అన్యః = మరియొక, ఏణః = మృగము, ఇందుం = చంద్రుని, ఈశచూడామణిం, ఈశ = శివునియొక్క, చూడామణిం = శిరోరత్నముగా, మత్వా = తెలిసికొని, శరణం = శరణమును, వివేశ = ప్రవేశించినది. శివుడు శిరమునందు ఉంచుకొనుటవలన నితడు పూజ్యుడుకాన వీరభద్రుని నుండి రక్షింపగలడని యాశయముతో మరియొకమృగము చంద్రుని శరణము పొందినదని, మన్యే = తలంతును.

సమాసములు :

రుద్రేషువిద్రావితమ్ : రుద్రస్య ఇషుః = రుద్రేషుః, రుద్రేషుణా విద్రావితః రుద్రేషువిద్రావితః, తం = రుద్రేషువిద్రావితమ్.

తారామృగం : తారైవ మృగః = తారామృగః, తం = తారామృగం.

ఈశచూడామణిం : ఈశస్య చూడామణిః = ఈశచూడామణిః, తం = ఈశచూడామణిమ్.

భావము :

దక్షయజ్ఞమున వీరభద్రావతారమెత్తిన రుద్రుని బాణముచే గొట్టబడినదై పరుగిడిపోయినట్లు బాధజెందిన నక్షత్రరూపమైన మృగమును ఆకసమున సమీపమందు జూచి భయపడుచున్న యీమరియొక మృగము రుద్రుని శిరోభూషణముగా జంద్రుని గాంచి యితడు తప్పక వీరభద్రునుండి రక్షింపగలడని యా చంద్రుని శరణు బొందెననియు నదియే నతనియందు కలఙ్కముగా నున్నదనియు నాశయము. తారామృగమును రుద్రబాణముచే తఱుమగొట్టిన విషయము కాశీఖండము మున్నగువాని యందు ప్రసిద్ధము. ఇచ్చట నీకథ మరియొక విధముగా చెప్పబడుచున్నది.

కామపీడితుడైన బ్రహ్మ తన పుత్రికయగు సరస్వతిని సంభోగింపగోరగా నామె మృగరూపమును ధరించి పరుగిడిపోయినది. అవుడు బ్రహ్మయు మృగరూపమును ధరించి యామెవెంట బడెను. ఈ బ్రహ్మయొక్క యనుచిత కార్యమునకు శివుడు గొప్పక్రోధము నొంది మృగరూపమును ధరించిన బ్రహ్మయొక్క తలను దునిమెను. అవుడాతల మృగశీర్షయను నక్షత్రముగను నతని బాణమార్ద్రయను నక్షత్రముగను నేర్పడియున్నవి. శివుడా బ్రహ్మయొక్క కపాలమును బుచ్చుకొని తాను గావించిన బ్రహ్మహత్యాపాతకము దొలగుటకై యా కపాలమును భిక్షాపాత్రను గావించుకొనెను. ఈ కథయు కాశీఖండమందున్నది. శ్రీ శంకరాచార్యుల శివమహిమ్నస్తోత్రమందు నిది వర్ణితము.

ప్రజానాథం నాథప్రసభ మధికం స్వాం దుహితరం
గతం రోహిద్భూతాం రిరమయిషుమృగ్యస్య వపుషః
ధనుష్పాణే ర్యాతం దివమపి న పత్రాకృత మముం
త్రసన్తం తేఽద్యాఽపి త్యజతి న మృగవ్యాధరభసః ॥ శి. స్తో.

శ్లో. పృష్ఠేఽపి కిం తిష్ఠతి నాథ! నాథ!
రఙ్కు ర్విధో రఙ్కు ఇవేతి శఙ్కా ।
తత్త్వాయ తిష్ఠస్వ ముఖే స్వ ఏవం
యత్ ద్వైరథే పృష్ఠమపశ్య దస్య ॥ 79

ప. వి. పృష్ఠే - అపి - కిం - తిష్ఠతి - నాథ - నాథ! - రఙ్కుః - విధోః - అఙ్కః - ఇవ - ఇతి - శఙ్కా - తత్త్వాయ - తిష్ఠస్వ - ముఖే - స్వే - ఏవం - యత్ - ద్వైరథే - పృష్ఠం - అపశ్యత్ - అస్య.

అర్థము: హే నాథ ! = ఓ నాథా !, విధోః = చంద్రుని యొక్క, అఙ్కః ఇవ = కళఙ్కమృగమెట్లు ఒడియందుండునో అట్లే, రఙ్కుః = ఆ మృగము, పృష్ఠేఽపి = వీపునందును, వెనుక భాగమునందును, కిం తిష్ఠతి = ఉన్నదా యేమి ? ఒకవేళ యది యుండదని నీకు సంశయమున్నచో, తత్త్వాయ = యథార్థమునకై, స్వే = తనదైన, ముఖే = ముఖవిషయమందు, తిష్ఠస్వ = (ప్రశ్నకై) లెమ్ము. యత్ = ఏ నీముఖము, ద్వైరథే = సమానమగు శోభనభిలషించుటవలన ద్విరథ సంబంధము గల ద్వన్ద్వ యుద్ధమునందు, నీముఖమువలన భంగము బొంది పరుగిడి పోవునట్టి, అస్య = ఈ చంద్రునియొక్క, పృష్ఠం = పృష్ఠభాగమును, అపశ్యత్ = చూచెను. కాన నీముఖమునే నిర్ణేతగా ప్రశ్నించుము. నలునిముఖము చంద్రుని కంటె నధికమని వేఱొక భంగితో జెప్పఁదమైనది.

సమాసములు :

ద్వైరథే : ద్వౌ రథౌ యస్మిన్ తత్ = ద్విరథం, ద్విరథస్య ఇదం = ద్వైరథం, తస్మిన్ = ద్వైరథే.

భావము :

ఓ నాథా ! చంద్రునియొడియందు కళఙ్కమను మృగ మెట్లున్నదో అట్లే యా చంద్రుని పృష్ఠమందును మృగ మున్నదా యేమి ? ఒకవేళ లేదని

నీకు సంశయము గల్గినచో నప్పుడు నిజము తెలిసికొనుటకు నీ ముఖమునే ప్రశ్నించుము. ఏలయనగా నీ ముఖసౌందర్యముచే భంగము బొంది పరుగిడి పోవుచున్న చంద్రుని పృష్ఠభాగమును నీముఖమే చూచినది. కాన చంద్రుని వెనుక భాగమునందు మృగ మున్నదిలేనిది నీముఖమే చెప్పగలదు. నలముఖము చంద్రుని కంటె నధికమని చెప్పుట మఱియొక భంగి ననుసరించి వర్ణనజేయ బడినది. చంద్రుడు నలుని ముఖముచే నోడిపోయినప్పుడు గదా పరుగిడిపోవును. అపుడే నలముఖమునకు చన్ద్రపృష్ఠభాగమును జూచుట కవకాశ మేర్పడును. చంద్రుని పృష్ఠభాగమును నలముఖ మెప్పుడు జూడగల్గినదో యప్పుడతడు నల ముఖముచే నోడిపోయినట్లు సిద్ధమగుచున్నదని యాశయము.

శ్లో. ఉత్తానమేవాస్య వలక్షకుక్షిం
దేవస్య యుక్తిః శశ మఙ్క మాహ ।
తేనాధికం దేవ గవేష్వపి స్యాం
శ్రద్ధాలు రుత్తానగతౌ శ్రుతాయామ్ ॥ 80

ప. వి. ఉత్తానమ్ - ఏవ - అస్య - వలక్షకుక్షిం - దేవస్య - యుక్తిః-శశమ్- అఙ్కమ్ - ఆహ - తేన - అధికం - దేవగవేషు - అపి - స్యాం - శ్రద్ధాలుః - ఉత్తానగతౌ - శ్రుతాయామ్.

అర్థము: యుక్తిః = అర్థాపత్తి ప్రమాణము లేదా అనుమానప్రమాణము, దేవస్య = చంద్రభగవానునియొక్క, అఙ్కం = మధ్యనున్న కలంక రూపమగు, శశం = కుందేటిని, ఉత్తానం = వెల్లకిల నున్నదానినిగా, నవగా స్వర్గమున కెదురుగానుండి మనకు పృష్ఠభాగము జూపుదానినిగాను, వలక్షకుక్షిం = తెల్లని యుదరము గలదానినిగాను, ఆహ = చెప్పుచున్నది. ఒకవేళ ఈ కుందేలు మనవైపు తిరిగినదై వెల్లకిల పడక బోర్ల పడి యున్నచో, నప్పుడు మధ్యనున్న కుందేటిపొట్ట తెల్లగా నుండుటవలన చంద్రుని మధ్యభాగము గూడా తెల్లగా నుండెడిది. కాని అది యట్లు లేక నల్లగా నున్నది. కాన నాకుందేలు చంద్రుని యందు వెల్లకిల పడియున్న దని పై ప్రమాణములు చెప్పుచున్నవని యర్థము. తేన = పై విధముగా చంద్రుని యందలి శశము వెల్లకిల పడియున్నదని నిశ్చయించుటచే

(అహం = నేను) దేవగవేష్వపి = దేవతల గోవులగు కామధేనువు మున్నగువాని విషయమందును, శ్రుతాయాం = వేదముల యందు వినబడుచున్న, ఉత్తానగతౌ = వెల్లకిలపడి నడుచు విషయమునందు అధికం = పూర్వము కంటె నధికముగా, శ్రద్ధాలుః = నమ్మిక కలిగిన వానినిగా, స్యాం = కాగలను.

సమాసములు :

వలక్షకుక్షిం : వలక్షః కుక్షిః యస్య సః = వలక్షకుక్షిః, తం = వలక్షకుక్షిం.

దేవగవేషు : దేవానాం గావః = దేవగవాః, తేషు = దేవగవేషు.

ఉత్తానగతౌ : ఉత్తానా చ సా గతిశ్చ = ఉత్తానగతిః, తస్యాం = ఉత్తానగతౌ.

భావము :

అర్థాపత్తి లేదా యనుమాన మనెడి ప్రమాణము చంద్రునిమధ్య మున్న కుందేటిని వెల్లకిలపడి యున్నదానినిగా ననగా స్వర్గమున కభిముఖమైన యుదరము గలదానినిగాను, మన కగపడు వెనుకభాగముగల దానినిగాను చెప్పుచున్నది. అట్లుగాక యా కుందేలు మన కభిముఖముగా నుదరమును గల్గి వెల్లకిల పడక బోరల పడియున్నచో చన్ద్రమధ్య మందున్న దానియొక్క యుదరము తెల్లగా నుండవలయును. కాని యది నల్లగా యున్నది. అందువలన నాకుందేలు వెల్లకిల పడియున్నదే కాని బోరలపడి యుండలేదు. కాన పైని యర్థాపత్త్యాది ప్రమాణములు చెప్పువిషయము యుక్తమైనది. చంద్రునియందలి శశమెట్లు వెల్లకిల పడియున్నదో అట్లే దేవతల గోవులైన కామధేనువు మున్నగునవి గూడా స్వర్గమునందు వెల్లకిల పడియుండునని చెప్పెడి "ఉత్తానా వై దేవగవ శ్చరన్తి" యను శ్రుతియందును పూర్వముకంటె నెక్కువ నమ్మకము గల్గుచున్నదని యాశయము.

శ్లో. దూరస్థితై ర్వస్తుని రక్తనీలే
విలోక్య తే కేవలనీలిమా యత్ ।
శశస్య తిష్ఠన్నపి పృష్ఠలోమ్నాం
తన్నః పరోక్షః ఖలు రాగభాగః ॥ 81

ప. వి. దూరస్థితైః-వస్తుని - రక్తనీలే - విలోక్యతే - కేవలనీలిమా - యత్ - శశస్య - తిష్ఠన్ - అపి - పృష్ఠలోమ్నాం - తత్ - నః - పరోక్షః - ఖలు - రాగభాగః.

అర్థము: దూరస్థితైః = దూరమందున్న ప్రేక్షకులచే, రక్తనీలే = రక్తనీలవర్ణములతో గలిసిన వస్తువునందు, కేవలనీలిమా, కేవల = రక్తభాగమును వదిలిన, నీలిమా = నలుపు. యత్ = ఎందువలన, విలోక్యతే = చూడబడుచున్నదో, తత్ = అందువలన, శశస్య = కుందేలుయొక్క, పృష్ఠలోమ్నాం = వెనుకనున్న వెంట్రుకలకు, రాగభాగః = ఎఱ్ఱని యంశము, తిష్ఠన్నపి = ఉన్నను, నః = మిక్కిలిదూరమందున్న మనకు, ఖలు = నిశ్చితముగా, పరోక్షః = కంటికి గోచరము కాదు. కాని నల్లదన మొక్కటియే కానబడును.

సమాసములు :

దూరస్థితైః: దూరే స్థితాః = దూరస్థితాః, తైః = దూరస్థితైః.
రక్తనీలే : రక్తం చ తత్ నీలం చ = రక్తనీలం, తస్మిన్ = రక్తనీలే.
కేవలనీలిమా : కేవల శ్చాసౌ నీలిమా చ = కేవలనీలిమా.
పృష్ఠలోమ్నాం : పృష్ఠే లోమాని = పృష్ఠలోమాని, తేషాం = పృష్ఠలోమ్నాం.
పరోక్షః : అక్ష్ణః పరస్తాత్ = పరోక్షః.
రాగభాగః : రాగస్య భాగః = రాగభాగః.

భావము :

దూరమందున్న ప్రేక్షకులు రక్తనీలవర్ణములుగల వస్తువును చూచునపుడు ఆవస్తువునందలి రక్తభాగమును వదిలి నీలభాగమునే చూడగలిగి యుందురు. కాన కుందేటియొక్క వెనుకభాగమునందలి వెంట్రుకలు ఎఱ్ఱనివై యున్నను దూరత్వదోషమువలన నాయెఱ్ఱదనము కనబడక యావెంట్రుకలయందలి నల్లదనమే కనబడుచుండును. కాన కుందేలు ఎఱ్ఱని పృష్ఠభాగము గలిగియున్నను నది యెఱ్ఱగా గానరాక నల్లగనే కనబడునని యర్థము. అందువలన చన్ద్రశశము నందు రక్తనీలవర్ణములు రెండున్నను నీలవర్ణమే కానబడును కాని రక్తనీలవర్ణము కానరాదు గాన నదియేల కానబడదని ప్రశ్నింపరాదని యాశయము.

శ్లో. భఙ్క్తుం ప్రభుర్వ్యాకరణస్య దర్పం
పదప్రయోగాధ్వని లోక ఏషః ।
శశో యదస్యాస్తి శశీ తతోఽయ
మేవం మృగోఽస్యాస్తి మృగీతి నోక్తః ॥ 82

ప. వి. భఙ్క్తుం - ప్రభుః - వ్యాకరణస్య - దర్పం - పదప్రయోగాధ్వని - లోకః - ఏషః - శశః - యత్ - అస్య - అస్తి - శశీ - తతః - అయం - ఏవం - మృగః - అస్య - అస్తి - మృగీ - ఇతి - న - ఉక్తః.

అర్థము: ఏషః = ఈకవిలోకము, పదప్రయోగాధ్వని, పద = సుబన్తపదముల యొక్కయు, తిఙన్తపదములయొక్క, ప్రయోగ = ప్రయోగమునకు సంబంధించిన, అధ్వని = మార్గమునందు, వ్యాకరణస్య = ప్రకృతి ప్రత్యయముల విభాగపూర్వకముగా శబ్దముల వ్యుత్పాదనము గావించెడి శాస్త్రముయొక్క, దర్పం = సకలశబ్దప్రయోగములు నాయధీనములు అనెడి గర్వమును, లేదా, వ్యాకరణస్య = (లక్షణచే) వైయాకరణుని యొక్క, అనగా సకలశబ్దప్రయోగములు వ్యాకరణాధీనము లనెడి, దర్పం = గర్వమును, భఙ్క్తుం = భంగపరుచుటకు, ప్రభుః = సామర్థ్యముగలిగినది, యత్ = ఏలయనగా! అయం = ఈచంద్రుడు, శశః = కుందేలు, అస్య = ఇతనికి, అస్తి = ఉన్నది యనెడి కారణము వలన, "శశీ" యని యెట్లు లోకముచే జెప్పపడునో, ఏవం = ఈవిధము గనే, మృగః = మృగము, అస్య = ఇతనికి, అస్తి = యున్నదను వ్యుత్పత్తి ననుసరించి, అయం = ఈచంద్రుడు "మృగీతి" "మృగీ" యని, నోక్తః = చెప్పబడలేదు. అనగా, శశః అస్య అస్తీతి వ్యుత్పత్తి యందు మతుబర్థమున "ఇని" ప్రత్యయము వచ్చి. "శశీ" యను రూప మెట్లేర్పడినదో, అట్లే యా "ఇని" ప్రత్యయమును విధించు సూత్రముచే "మృగః అస్య అస్తీతి" వ్యుత్పత్తియందు మతుబర్థమున "ఇని" ప్రత్యయము వచ్చి, "మృగీ" యను రూపమేల యేర్పడరాదు? కాని యట్లేర్పడ నందున నతివ్యాప్త్యాది దోషములుండుటవలన లోకప్రయోగము వ్యాకరణ

మూలమనుట యుక్తము గాదు. మతేమనగా కృత్తద్ధితసమాసముల జెప్పుటయు నియామకము. అందువలన లక్ష్యము నుద్దేశించి లక్షణము ప్రవర్తించునే కాని లక్షణము నుద్దేశించి లక్ష్యము ప్రవర్తించదు. కాన "ప్రయోగమూలం వ్యాకరణం" అను వాక్యము ననుసరించి వ్యాకరణము కంటె లోకమే శబ్దప్రయోగమునందు ప్రబలమైనదని యర్థము.

**సమాసములు :**

పదప్రయోగాధ్వని : పదానాం ప్రయోగః = పదప్రయోగః;, పదప్రయోగస్య అధ్వా = పదప్రయోగాధ్వా, తస్మిన్ = పదప్రయోగాధ్వని.

**భావము :**

ఈ కవిలోకమే సుప్తిఙన్తాది పదముల ప్రయోగవిషయమునందు "నాయధీనమే సకలశబ్దప్రయోగ'' మనెడి వ్యాకరణశాస్త్రముయొక్క గర్వము నణచుటకు సమర్థమైనది. అట్లు లోకము సమర్థము కానిచో "శశః అస్యాస్తీతి = శశీ" యని శబ్ద మేర్పడినట్లు "మృగః అస్యాస్తీతి = మృగీ" అనియు శబ్దము వ్యాకరణశాస్త్రము ననుసరించి యేర్పడవలయునుగదా! కాని లోకప్రయోగము లేనందువలన "మృగీ" యను శబ్ద మేర్పడలేదు. కాన ప్రయోగమూలమే వ్యాకరణశాస్త్రాధీనమే శబ్దప్రయోగమనెడి మాట యుక్తము గాదని యాశయము.

శ్లో. యావన్త మిన్దుం ప్రతిపత్ ప్రసూతే
ప్రాసావి తావా నయ మబ్ధినాఽపి ।
తత్కాల మీశేన ధృతస్య మూర్ధ్ని
విధే రణీయ స్త్వ మిహాస్తి లిఙ్గమ్ ॥ 83

ప. వి. యావన్తమ్- ఇన్దుం - ప్రతిపత్ - ప్రసూతే - ప్రాసావి - తావాన్ - అయమ్- అబ్ధినా - అపి - తత్కాలమ్-ఈశేన - ధృతస్య - మూర్ధ్ని- విధేః - అణీయస్త్వమ్- ఇహ - అస్తి - లిఙ్గమ్.

అర్థము: ప్రతిపత్ = శుక్లపాడ్యమి, యావన్తం = ఎంత పరిమితిగల, ఇందుం = చంద్రుని, ప్రసూతే = కనుచున్నదో, యనగా నుత్పత్తి చేయుచున్నదో, అబ్ధినాఽపి = సముద్రముచేతను, తావాన్ = అంత పరిమితిగల్గిన యనగా నొక కలయే గల్గిన, అయం = ఈ చన్ద్రుడు, ప్రాసావి = ఉత్పత్తి చేయబడెను. ఏలయనగా?, తత్కాలం = సముద్రమునుండి యుత్పత్తినొందు సమయమునందే, ఈశేన = శివునిచే, మూర్ధ్ని = శిరముపై, ధృతస్య = ధరింపబడిన, విధోః = చన్ద్రునకు, అణీయస్త్వం = మిక్కిలి కృశించియుండుట, ఇహ = ఒకకలను వహించువిషయమున, లిఙ్గం = జ్ఞాపకమగు హేతువుగా, అస్తి = ఉన్నది.

**సమాసములు :**

తత్కాలం : స చాసౌ కాలశ్చ = తత్కాలః, తం = తత్కాలం.

**భావము:**

శుక్లపాడ్యమి యెంత పరిమితిగల చంద్రు నుత్పత్తి జేయుచున్నదో సముద్రముగూడ నంతపరిమితిగల చంద్రునే కనియుండును. శుక్లపాడ్యమినాడు చంద్రుడొక్కకల గల్గియే యుద్భవించును. కాన సముద్రముగూడ నొక్కకల గలచంద్రునే కనియుండును. ఏలయనగా సముద్రమునుండి చంద్రు డుద్భవించు సమయమునందు శివుడు తనతలపై ధరించిన చంద్రు డొక్కకల గల్గియుండుట యే దీనికి తార్కాణము. ఒకవేళ సముద్రుడు పూర్ణచంద్రునే కనియున్నచో శివుడా పూర్ణచంద్రునే తన తలపై ధరించియుండును. కాని యావిధముగా జరుగ నందువలన పాడ్యమి యొకకలగల చంద్రునే యుత్పత్తి గావించినది. కాన సముద్రుడును నొక కలగల చంద్రునే కనెను. కాన పాడ్యమినాడు చంద్రు డుద్భవించినను వతడొక్కకలనే గలిగి యుండుటవలన కనబడడని యాశయము.

శ్లో. ఆరోప్యతే చేదిహ కేతకత్వ
మిన్దౌ దలాకారకలాకలాపే ।
తత్సంవద త్యఙ్కమృగస్య నాభి
కస్తూరికాసౌరభవాసనాభిః॥ 84

ప. వి. ఆరోప్యతే - చేత్ - ఇహ - కేతకత్వం - ఇన్దౌ - దలాకారకలా కలాపే - తత్ - సంవదతి - అఙ్కమృగస్య - నాభికస్తూరికాసౌరభ వాసనాభిః.

అర్థము : కేతకత్వం = మొగలిపూవుయొక్క ధర్మము, దలాకారకలా కలాపే = మొగలిరేకుల ఆకారముగల కలాసమూహముగల, ఇహ = ఈ, ఇన్దౌ = చంద్రుసియందు, ఆరోప్యతే చేత్ = ఆరోపింపబడినచో, తత్ = అప్పుడు, అఙ్కమృగస్య = కలఙ్కముగా నున్నమృగము యొక్క, నాభికస్తూరికా = బొక్కిలియందలి కస్తూరియొక్క, సౌరభ = పరిమలరూపములగు వాసనాభిః = తావులతో, సంవదతి = సరిపడుచున్నది.

**సమాసములు :**

కేతకత్వం : కేతకస్య భావః = కేతకత్వం.

దలాకారకలాకలాపే : దలస్య ఆకార ఇవ ఆకారః యస్య సః = దలాకారః, కలానాం కలాపః = కలాకలాపః, దలాకారః కలాకలాపః యస్య సః = దలాకారకలాకలాపః, తస్మిన్ = దలాకారకలాకలాపే.

అఙ్కమృగస్య : అఙ్కః శ్చాసౌ మృగశ్చ = అఙ్కమృగః, తస్య = అఙ్కమృగస్య.

నాభికస్తూరికాసౌరభవాసనాభిః : నాభేః కస్తూరికా = నాభికస్తూరికా, నాభికస్తూరికాయాః సౌరభాణి = నాభికస్తూరికాసౌరభాణి. నాభికస్తూరికా సౌరభాణ్యేవ వాసనాః = నాభికస్తూరికాసౌరభవాసనాః, తాభిః = నాభికస్తూరికాసౌరభవాసనాభిః.

**భావము :**

మొగలిరేకుల యాకారమువంటి యాకారముగల కలలసమూహముతో గూడిన చంద్రునియందు కేతకత్వమును అనగా మొగలిపూవుయొక్క ధర్మమును ఆరోపించినచో నప్పుడు చంద్రునియందలి కలఙ్కరూపముగా నున్న మృగము యొక్క బొక్కిలియందలి కస్తూరియొక్క పరిమళములతో నాయారోపణ సరిపడియుండును. మొగలిపూవునందు కస్తూరియొక్క పరిమళముండును.

చంద్రుడు మొగలిపూవుగా నున్నచో చంద్రునియందలి కళంకమృగముయొక్క పొక్కిలియందలి కస్తూరీపరిమళములు అతనికి తావులను గూర్చుటవలన నది యుక్తమగునని యాశయము.

శ్లో. ఆసీ ద్యథా జ్యౌతిషమేవ గోలః
శశీ సమక్షం చిపట స్తతోఽభూత్ ।
స్వర్భానుదంష్ట్రాయుగయన్త్రకృష్ట
పీయూషపిణ్యాకదశావశేషః ॥ 85

ప. వి. ఆసీత్ - యథా - జ్యౌతిషమ్- ఏవ - గోలః - శశీ - సమక్షం - చిపటః - తతః - అభూత్-స్వర్భానుదంష్ట్రాయుగయన్త్రకృష్టపీయూష పిణ్యాకదశావశేషః.

అర్థము : ఏషః = ఈ, శశీ = చంద్రుడు, యథాజ్యౌతిషం = జ్యోతిష శాస్త్రమునననుసరించి, యనగా గర్గాదిమునులు రచించిన గ్రహగణితశాస్త్ర మునననుసరించి, గోలః = వెలగపండువంటి గుండ్రవు వైభాగము గల వాడుగనే, ఆసీత్ = ఉండెను. (కాని) తతః = ఆ తర్వాత, కాలక్రమ ముగ, స్వర్భానుదంష్ట్రాయుగయన్త్రకృష్టపీయూషపిణ్యాకదశావశేషః, స్వర్భాను = రాహువుయొక్క, దంష్ట్రాయుగ = కోరలజంట యనెడి, యన్త్ర = గానుగవంటియన్త్రముచే, కృష్ట = లాగివేయబడిన, పీయూష = అమృతము గలిగిన, పిణ్యాక = పిప్పియైన తెలకపిండియొక్క, దశావశేషః = దశ చేమిగిలినవాడై, చిపటః = రసరహితపర్పటముగా, అభూత్ = అయెను. (ఇది) సమక్షం = ప్రత్యక్షమైన విషయము.

సమాసములు :

యథాజ్యౌతిషం : జ్యోతి రధికృత్య కృతో గ్రన్థః = జ్యౌతిషమ్, జ్యోతిష మనతిక్రమ్య = యథాజ్యౌతిషం.
సమక్షం : అక్ష్ణోః సమీపే = సమక్షం.
స్వర్భానుదంష్ట్రాయుగయన్త్రకృష్టపీయూషపిణ్యాకదశావశేషః : దంష్ట్రయోః యుగం = దంష్ట్రాయుగం, స్వర్భానోః దంష్ట్రాయుగం = స్వర్భానుదంష్ట్రాయుగ మేవ యన్త్రం = స్వర్భానుదంష్ట్రాయుగయన్త్రం,

స్వర్భానుదంష్ట్రాయుగయన్త్రేణ కృష్టం పీయూషం యస్మాత్ సః = స్వర్భానుదంష్ట్రాయుగయన్త్రకృష్టపీయూషః, స్వర్భానుదంష్ట్రాయుగయన్త్రకృష్టపీయూష శ్చాసౌ పిణ్యాకశ్చ = స్వర్భానుదంష్ట్రాయుగయన్త్రకృష్టపీయూష పిణ్యాకః. స్వర్భానుదంష్ట్రాయుగయన్త్రకృష్టపీయూషపిణ్యాకస్య దశా=స్వర్భానుదంష్ట్రాయుగయన్త్రకృష్టపీయూష పిణ్యాకదశా. స్వర్భానుదంష్ట్రాయుగ యన్త్రకృష్టపీయూష పిణ్యాక దశాయాం **అవశేషః** = స్వర్భానుదంష్ట్రాయుగయన్త్రకృష్టపీయూష పిణ్యాకదశావశేషః.

**భావము :**

ఈ చంద్రుడు గర్గాదిమునులు రచించిన జ్యోతిషశాస్త్రము ననుసరించి వెలగపండువంటి గుండ్రపు పై భాగముగలిగి పూర్వ ముండెను. కాని తర్వాత కాలక్రమముగా రాహువుయొక్క కోరలజంట యనెడి గానుగచే లాగివేయబడిన యమృతమనెడి సారము గలవాడై పిప్పిగా మిగిలినవాడై యిప్పు డున్నాడు. ఇది ప్రత్యక్షమైన విషయము.

శ్లో. **అసౌ వసామ్యా ద్వితనోః సఖా నో**
**కర్పూర మిన్దుః ఖలు తస్య మిత్రమ్ ।**
**దగ్ధౌ హి తౌ ద్వావపి పూర్వరూపా**
**ద్యద్వీర్యవత్తా మధికాం దధాతే ॥** 86

ప. వి. అసౌ - అసామ్యాత్ - **వితనోః** - సఖా - నః - కర్పూరమ్ - ఇన్దుః - **ఖలు** - తస్య - మిత్రం - దగ్ధౌ - హి - తౌ - ద్వౌ - **అపి** - పూర్వ రూపాత్ - యత్ - వీర్యవత్తామ్ - అధికాం - దధాతే.

**అర్థము:** అసామ్యాత్ = పోలిక లేనందువలన, అసౌ = ఈ చంద్రుడు, వితనోః = శరీరములేని మన్మథునకు, సఖా = మిత్రుడు, నో (భవతి) కాదు, ఏలయనగా "విహాహమైత్రీవైరాణి భవన్తి సమశీలయోః" అని చెప్పిన విధముగా సమానశీలురకే చెలిమితగును. ఇట మన్మథుడు అనంగుడు. చంద్రుడు సాంగుడు. కాన శరీరములేని మన్మథునకు శరీరముగల చంద్రునితో, చెలిమి పొసగదని యర్థము. కాన, ఖలు =

నిశ్చితముగా, కర్పూరం = కర్పూరమను పేరుగల, ఇందుః = చంద్రుడు, తస్య = ఆ మన్మథునకు, మిత్రం = చెలికాడు. యత్ = ఏలయనగా ? తౌ = ఆ, ద్వావపి = ఇద్దరును అనగా మన్మథుడును కర్పూరమును, దగ్ధౌ = దగ్ధులై, పూర్వరూపాత్ = పూర్వరూపము కంటెను, అనగా దగ్ధముకాని రూపముకంటెను, అధికాం = అధికమైన, వీర్యవత్తాం = శక్తిని, హి = స్పష్టముగా, దధాతే = ధరించుచున్నారు. పాకముబొందిన కర్పూరము మిక్కిలి బలముగలిగి యుండును. మన్మథుడును దాహమైన పిదప మిక్కిలి బలముగలవాడై యున్నాడు. కాన మన్మథునికిని కర్పూరమునకును మైత్రి యుక్తమే.

**సమాసములు :**

అసామ్యాత్ : సమయో ర్భావః = సామ్యం, న సామ్యం = అసామ్యం, తస్మాత్ = అసామ్యాత్.
వితనోః : విగతా తనుః యస్మా త్సః = వితనుః, తస్య = వితనోః.
పూర్వరూపాత్ : పూర్వం చ తత్ రూపం చ = పూర్వరూపం, తస్మాత్ = పూర్వరూపాత్.
వీర్యవత్తాం : వీర్య మనయో రస్తీతి = వీరవన్తౌ, వీర్యవతో ర్భావః = వీర్యవత్తా, తాం = వీర్యవత్తాం.

**భావము :**

లోకమున చంద్రుడు అనఙ్గునకు మిత్రుడని చెప్పెదరు. కాని యిది సరి కాదు. అఙ్గములులేని మన్మథునకు అఙ్గములు కల్గిన చంద్రు డెట్లు మిత్రు డగును? కాలేదని యర్థము. కాని వారిరువురికిని లోకప్రసిద్ధమగు మైత్రియో చన్ద్రశబ్దమునకు "ఘనసార శ్చన్ద్రసంజ్ఞః" యను నిఘంటువు ననుసరించి కర్పూరమని యర్థము చెప్పుటచే సరిపడును. కాన చంద్రుడనగా కర్పూరము, అనంగునకు మిత్రమని గ్రహింపవలయును. కర్పూరమును దగ్ధము గావించినచో మిక్కిలి శక్తివన్త మగును. అట్లే మన్మథుడును శివుని మూడవకంటిచే దగ్ధమైనపిదప మిక్కిలి శక్తివన్తుడుగా నున్నాడు. కాన కాలినపిదప కర్పూరమును మన్మథుడును మిక్కిలి శక్తిగలిగియుండుటచే నాసమానధర్మమును బురస్కరించుకొని వానికి

మైత్రి చెప్పబడినది. కాని చంద్రునకును మన్మథునికిని మైత్రియనుట తగదని యాశయము. అనగా చన్ద్రశబ్దమునకు కర్పూరమని యర్థమును తెలిసికొనక చంద్రుడనెడి యర్థమున భ్రమపడినవారై చంద్రునితో మన్మథునకు మైత్రి చెప్పుచుండిరి. కాని వస్తుస్థితిలో చన్ద్రశబ్దమునకు మరియొక యర్థమైన కర్పూరమునకును మన్మథునికి మైత్రిని జెప్పవలయునని సారాంశము.

శ్లో. స్థానే విధేర్వా మదనస్య సఖ్యం
స శమ్భునేత్రే జ్వలతి ప్రలీనః ।
అయం లయం గచ్ఛతి దర్శభాజి
భాస్వన్మయే చక్షుషి చాదిపుంసః ॥ 87

ప. వి. స్థానే - విధేః - వా - మదనస్య - సఖ్యం - సః - శమ్భునేత్రే - జ్వలతి - ప్రలీనః - అయం - లయం - గచ్ఛతి - దర్శభాజి - భాస్వన్మయే - చక్షుషి - చ - ఆదిపుంసః.

అర్థము: వా = లేదా, విధోః = చంద్రునికిని, మదనస్య = మన్మథునకును, సఖ్యం = చెలిమి, స్థానే = యుక్తమే, ఏలయనగా, సః = ఆ మన్మథుడు, జ్వలతి = మిక్కిలి ప్రకాశించుచున్న, శంభునేత్రే = శివునికంట, ప్రలీనః = మిక్కిలి లయించుటచే నేకత్వమునుబొంది నష్టుడాయెను. అయం = ఈచంద్రుడును, దర్శభాజి = దర్శనమును బొందిన, మఱియు, దర్శ = అమావాస్యను, భాజి = పొందిన, భాస్వన్మయే = సూర్యరూపమైన, ఆదిపుంసః = మొదటిపురుషుడైన విష్ణువుయొక్క, చక్షుషి = కంట, లయం = ఏకత్వరూపమైన వినాశమును, గచ్ఛతి = పొందుచున్నాడు. అమావాస్యయందు చంద్రుడు సూర్యుని ప్రవేశించును. కావుననే యమావాస్యకు "దర్శస్సూర్యేన్దుసఙ్గమః" యను నిఘంటువు ననుసరించి సూర్యేన్దుసఙ్గమమనియు బేరు గలదు. సూర్యుడు విష్ణుని దక్షిణనేత్రమని పురాణప్రసిద్ధి. కాన సమానులగు హరిహరుల రెండునేత్రములయందును చన్ద్రమన్మథులు లయము

బొందుటవలన నమావాస్యయందు చంద్రుడును శరీరములేనందున వన్నా దగుటవలన మన్మథునితో సమానధర్మము గలిగియుండుటచే చన్ద్రమన్మథులకు మైత్రి యుక్తమే.

**సమాసములు :**

దర్శభాజి : దర్శం భజతీతి = దర్శభాక్, తస్మిన్ = దర్శభాజి.
భాస్వన్మయే : భాస్వతః వికారః = భాస్వన్మయః, తస్మిన్ = భాస్వన్మయే.
ఆదిపుంసః : ఆదేః పుమాన్ = ఆదిపుమాన్, తస్య = ఆదిపుంసః.

**భావము :**

లేదా చంద్రునకును మన్మథునకును మైత్రి యుక్తమే. ఎలయనగా మన్మథుడు మిక్కిలి జ్వలించు శివునికంట లయించెను. అట్లే యీచంద్రుడును నమావాస్యయందలి సూర్యరూపమగు విష్ణుని దక్షిణనేత్రమున లయించుచున్నాడు. సూర్యుడు చంద్రునితో గలియుటయే యమావాస్య యనబడును. కాన నీవిధముగా హరిహరుల నేత్రములయందు లయముపొందిన చంద్రమన్మథులకు సమశీలత్వ ముండుటవలన వారికి మైత్రి యుక్తమని యాశయము.

శ్లో. నేత్రారవిన్దత్వ మగాత్ మృగాఙ్కః
పురా పురాణస్య యదైష పుంసః ।
అస్యాఙ్క ఏవాఽయ మగా త్తదానీం
కనీనికేన్దిన్దిరసున్దరత్వమ్ ॥ 88

ప. వి. నేత్రారవిన్దత్వమ్ - అగాత్ - మృగాఙ్కః - పురా - పురాణస్య-యదా-ఏషః - పుంసః - అస్య-అఙ్కః - ఏవ - అయమ్ - అగాత్-తదానీం-కనీనికేన్దిన్దిరసున్దరత్వమ్.

అర్థము: పురా = పూర్వము, యదా = ఎప్పుడు, ఏషః = ఈ, మృగాఙ్కః = చంద్రుడు, పురాణస్య = ప్రాచీనుడగు, పుంసః = పురుషుడైన శ్రీవిష్ణువుయొక్క, నేత్రారవిన్దత్వం = నయనకమలముగా

నుండుటను, అగాత్ = పొందెనో, తదానీం = అపుడు, విష్ణువు నేత్రారవిందమగు, అస్య = ఈచంద్రునియొక్క, అయం = ఈ, అఙ్కఏవ = కలఙ్కమే, కనీనికేన్దిన్దిరసున్దరత్వం, కనీనికా = కంటి పాప యనెడి, ఇన్దిన్దిర = తుమ్మెదయొక్క, సున్దరత్వం = సొబగును, అగాత్ = పొందినది. "అదాత్" అను పాఠమునందు, అయం = ఈశ్రీవిష్ణువు, అస్య = ఈచంద్రునియొక్క, అఙ్కే = కలఙ్క విషయమున, కనీనికేన్దిన్దిరసున్దరత్వం, కనీనికా = కంటి పాపయనెడి, ఇన్దిన్దిర = తుమ్మెదయొక్క, సున్దరత్వం = సౌన్దర్యమును, అదాత్ = ఇచ్చెను. కంటియందు పాప యుంతవలయును. అరవిందమునందు తుమ్మెద యుండవలయును. కాన నీవిష్ణువు తన నేత్రారవిందమగుటవలన నాకలఙ్కమునే కంటిపాపగను తుమ్మెదగను జేసెనన యర్థము.

సమాసములు :

నేత్రారవిన్దత్వం : నేత్రమేవ అరవిన్దం = నేత్రారవిన్దం. నేత్రారవిన్దస్య భావః = నేత్రారవిన్దత్వం. తత్ నేత్రారవిన్దత్వం.
కనీనికేన్దిన్దిరసున్దరత్వం : కనీనికైవ ఇన్దిన్దిరం = కనీనికేన్దిన్దిరం, కనీనికేన్దిన్దిరస్య సున్దరత్వం = కనీనికేన్దిన్దిరసున్దరత్వం, తత్ = కనీనికేన్దిన్దిరసున్దరత్వం.

భావము :

పూర్వకాలమున మృగాఙ్కుడగు చంద్రు డెప్పుడు పురాణపురుషుడగు శ్రీవిష్ణువునకు నయనకమలముగా నేర్పడెనో యపుడే యీనేత్రారవిందమగు నీ చంద్రుని కలఙ్కమే యతని కంటిపాపయనెడి తుమ్మెదయొక్క పోలికను వహించినది. చంద్రుడు విష్ణువునకు నేత్రపద్మముకాగనే యతనియందలి కలఙ్కము ఆనేత్రమునకు కంటిపాపయనెడి తుమ్మెదగా నేర్పడినదని యర్థము. చంద్రుడు నయనకమలమైనప్పుడే ఆ నయనమున కవసరమైన పాపగాను ఆ కమల మున కవశ్యమైన తుమ్మెదగను నతని కళంక మేర్పడినదని యర్థము. కమల మున్నప్పుడు తుమ్మెదయుండును గదా.

శ్లో. దేవేన తేనైష చ కాశ్యపిశ్చ
సామ్యం సమీక్ష్యోభయపక్షభాజౌ ।
ద్విజాధిరాజౌ హరిణా శ్రితౌ చ
యుక్తం నియుక్తౌ నయనక్రియాయామ్ ॥ 89

ప. వి. దేవేన - తేన - ఏషః - చ - కాశ్యపిః - చ - సామ్యం - సమీక్ష్య - ఉభయపక్షభాజౌ - ద్విజాధిరాజౌ - హరిణాశ్రితౌ - చ - యుక్తం - నియుక్తౌ - నయనక్రియాయామ్.

**అర్థము:** తేన = ఆ, దేవేన = శ్రీవిష్ణువుచే, ఏషః చ = ఈచంద్రుడును, కాశ్యపిశ్చ = గరుడుడును నీఇద్దరును. సామ్యం = సమానధర్మమును, సమీక్ష్య = చూచి. నయనక్రియాయామ్ = క్రమముగా సమానమగు నేత్రక్రియయందును వాహనవ్యాపారమునందును, యత్ = ఎందువలన, నియుక్తౌ = నియమింపబడిరో, తత్ = అది, యుక్తం = తగినది. ఏలయనగా, వారిద్దరును. ఉభయపక్షభాజౌ, ఉభయపక్ష (చంద్రపక్షమున) శుక్లకృష్ణపక్షములను, భాజౌ = పొందినవారు, (గరుడపక్షమున) ఉభయపక్ష = రెండుఱెక్కలను. భాజౌ = పొందినవారు, మరియు, ద్విజాధిరాజౌ = (చంద్రపక్షమున) ద్విజ = బ్రాహ్మణులకు, అధిరాజౌ = రాజులు, (గరుడపక్షమున) ద్విజ = పక్షులకును, అధిరాజౌ = రాజులు, హరిణాశ్రితౌ, హరిణ = (చంద్రపక్షమున) కలఙ్కమైన మృగముచే, ఆశ్రితౌ = ఆశ్రయింపబడినవారు, (గరుడపక్షమున) హరిణా = విష్ణువుచే, ఆశ్రితౌ = ఆశ్రయింపబడినవారలు, ఇట్లు చన్ద్రునికిని గరుడునికిని, నయనవ్యాపారమునందు ననగా చంద్రపక్షమున విష్ణువునకు నెడమకంటియొక్క కార్యమునందును, గరుడపక్షమున మోయుట యనెడి కార్యమునందును, నేర్పాటును గల్పించుటవలన నుభయులకును శబ్దసామ్యమువలన సమానవ్యాపారకల్పన సిద్ధించినదిగాన నిది యుచితమని యర్థము.

సమాసములు :

కాశ్యపిః : కశ్యపస్య అపత్యం పుమాన్ = కాశ్యపిః.

ఉభయపక్షభాజౌ : ఉభయశ్చాసౌ పక్షశ్చ = ఉభయపక్షః, ఉభయ పక్షం భజత ఇతి = ఉభయపక్షభాజౌ.

ద్విజాధిరాజౌ : ద్విః జాయన్త ఇతి = ద్విజాః, ద్విజానాం అధిరాజౌ = ద్విజాధిరాజౌ.

హరిణాశ్రితౌ : హరిణేన ఆశ్రితౌ = హరిణాశ్రితౌ.

నయనక్రియాయాం : నయనమేవ క్రియా = నయనక్రియా, తస్యాం = నయనక్రియాయాం.

భావము :

శ్రీ మహావిష్ణువు చంద్రుని గరుడుని సమానమైన నయనక్రియ యం దుంచుట యుక్తమైనది. అందు చంద్రుడు విష్ణువునకు నెడమకన్ను చేయునట్టి కార్యమును జేయుటవలన నయనక్రియ యందుంచబడిన వాడాయెను. నయన మనగా నేత్రమని యర్థము గదా! అట్లే గరుడుడును విష్ణువునకు వాహనమై యాతనిని గొనిపోవుటవలన నయనక్రియయం దుంచబడిన వా డాయెను. నయన మనగా గొనిపోవుట యని యర్థము కదా! కాన నీవిధముగా నాచంద్రగరుడులను సమానవ్యాపారము నందు నియమించెను. మఱియు వారిఱువురను నుభయపక్ష ములను ననగా శుక్లకృష్ణపక్షములను రెండుఱెక్కలను గల్గియుండుట యనెడిదియు ద్విజరాజ్యత్వమును ననగా బ్రాహ్మణరాజత్వమును పక్షిరాజత్వము ననెడి దియునగు సామ్యమును వహించియున్నారు. అంతియగాక వారిరువురును హరిణా శ్రితులగుటవలన ననగా కలఙ్కమైన హరిణముచేతను ననగా జింకచేతను, హరి చేతను ననగా విష్ణువుచేతను నాశ్రయింప బడుటవలనను సామ్యమును గల్గి యున్నారు.

శ్లో. యై రన్వమాయి జ్వలన స్తుషారే
సరోజినీదాహవికారహేతోః ।
తదీయధూమౌఘతయా హిమాంశౌ
శఙ్కే కలఙ్కోఽపి సమర్థిత స్తైః ॥ 90

ప. వి. యైః - అన్వమాయి - జ్వలనః - తుషారే - సరోజినీదాహవికారహేతోః - తదీయధూమౌఘతయా - హిమాంశౌ - శఙ్కే - కలఙ్కః - అపి - సమర్థితః - తైః.

అర్థము: యైః = ఏ పండితులచే, సరోజినీదాహవికారహేతోః, సరోజినీ = తామరలకు, దాహ వికార = కమిలిపోవుటయనెడి వికారరూపమైన, హేతోః = హేతువువలన, తుషారే = మంచునందు, జ్వలనః = అగ్ని, మంచు అగ్నితోగూడినది, అది తగిలినచో దాహ మేర్పడుచున్నది. కాన అగ్నితో గూడిన ప్రదేశమువలెనని పక్షసాధ్య హేతుదృష్టాంతములతో, అన్వమాయి = ఊహింపబడినదో, తైః = ఆ పండితులచే, హిమాంశౌ = చంద్రుని యందున్న, కలఙ్కోఽపి = కలఙ్కముగూడా, తదీయధూమౌఘతయా, తదీయ = మంచునందలి యగ్నికి సంబంధించిన, ధూమౌఘతయా = పొగలసమూహముగా, సమర్థితః = ఊహింపబడినది. అగ్నియున్నచో పొగయుండవలయునుగదా! చంద్రుడు మంచుముద్దగాన నతనియందు ముందు చెప్పబడినవిధముగా నగ్ని యుండవలయును. అతనియందలి కలఙ్క మాయగ్నివలన నేర్పడిన పొగయేయని పండితులు ఊహించిరని నేను భావింతును.

**సమాసములు :**

సరోజినీదాహవికారహేతోః : సరోజిన్యాః దాహః = సరోజినీదాహః, సరోజినీదాహేన వికారః = సరోజినీదాహవికారః, సరోజినీదాహవికార ఏవ హేతుః = సరోజినీదాహవికారహేతుః, తస్మాత్ = సరోజినీదాహవికారహేతోః.

తదీయధూమౌఘతయా : ధూమానాం ఓఘః = ధూమౌఘః తస్య అయం = తదీయః, తదీయశ్చాసౌ ధూమౌఘశ్చ = తదీయధూమౌఘః, తదీయధూమౌఘస్య భావః = తదీయధూమౌఘతా, తయా = తదీయధూమౌఘతయా.

హిమాంశౌ : హిమః అంశుః యస్య సః = హిమాంశుః, తస్మిన్ = హిమాంశౌ.

**భావము :**

మంచునకు కమలములు కమిలిపోవుటవలన, మంచువం దగ్ని యుండునని పండితు లూహించిరి. ఆపండితులే చంద్రుడును మంచుముద్ద యగుటవలన నతని

కలంకమును వతనియందున్న యగ్నివలన నుద్భవించిన ధూమసమూహముగా నూహించిరని నేను భావింతును.

శ్లో. స్వేదస్య ధారాభి రివాపగాభి
ర్వ్యాప్తా జగద్భారపరిశ్రమార్తా ।
ఛాయాపదేశా ద్వసుధా విభజ్య
సుధామ్బుధా వుజ్ఝతి స్వేదమత్ర. ॥ 91

ప. వి. స్వేదస్య - ధారాభిః - ఇవ - ఆపగాభిః-వ్యాప్తా-జగద్భారపరిశ్రమార్తా - ఛాయాపదేశాత్ - వసుధా - విభజ్య - సుధామ్బుధౌ - ఉజ్ఝతి - స్వేదం - అత్ర.

అర్థము: వసుధా = భూమి, ఛాయాపదేశాత్, ఛాయా = తనప్రతిబిమ్బము. అప దేశాత్ = నెపమువలన, జగద్భారపరిశ్రమార్తా. జగద్భార = భూభార వలని, పరిశ్రమ = కష్టముచే, ఆర్తా = పీడింపబడినదై, స్వేదస్య = చెమటనీటియొక్క, ధారాభిరివ = ధార లనెడి, ఆపగాభిః = నదులచే, వ్యాప్తా = నిండినదై సుధామ్బుధౌ,సుధా = అమృతములకు, అమ్బుధౌ = సాగరమైన, అత్ర = ఈచంద్రునియందు, నిమజ్జ్య = మునిగి, స్వేదం = ప్రపంచభారమువలని పరిశ్రమచే నేర్పడినబాధను, ఉజ్ఝతీవ = విడుచు చున్నదో యనునట్లున్నది. అమృతసాగరమున మునిగినచో బడలిక తొలగును గదా.

సమాసములు :

ఆపగాభిః : అపాం సమూహః = ఆపం, ఆపేన గచ్ఛన్తీతి = ఆపగాః, తాభిః = ఆపగాభిః.

జగద్భారపరిశ్రమార్తా : జగతాం భారః = జగద్భారః, జగద్భారేణ పరిశ్రమః = జగద్భారపరిశ్రమః, జగద్భారపరిశ్రమేణ ఆర్తా = జగ ద్భారపరిశ్రమార్తా.

ఛాయాపదేశాత్ : ఛాయాయాః అపదేశః = ఛాయాపదేశః, తస్మాత్ = ఛాయాపదేశాత్.

సుధాంబుధౌ : సుధానా మంబుధిః = సుధాంబుధిః, తస్మిన్ = సుధాంబుధౌ.

**భావము :**

చంద్రునియందు కానబడెడి నల్లని మచ్చను పెక్కురు పెక్కుభంగులుగాఁ జెప్పుచున్నారు. కొందరు దానిని మృగమనియు, కొందఱు శశమనియు, కొందరు దిగువనున్నభూమియొక్క ప్రతిబింబమనియు భావించుచున్నారు. ఇచ్చట నది భూమియొక్క ప్రతిబింబమని భావింపబడి వర్ణింపబడుచున్నది. ఈ భూమి ప్రపంచభారములను మోయుటవలని యలసటచేఁ బీడింపబడినదై, యా యలనట వలన చెమర్చినదై, యా బాధనుఁ దొలగించుకొనుటకై చంద్రుడనెడి యమృత సాగరమునందు, అకలఙ్కమను నెపముచే మునిగి తన బడలికనుఁ బోగొట్టుకొను చున్నదో యనునట్లున్నది. అమృతసాగరమున మునిగినచో బడలిక తొలగును కదా. కాన చంద్రునియందలి కలంకము భూమియొక్క నీడయనియు, నా నీడ యొక్క నెపముచే, భూమియే వాస్తవముగ నాచంద్రుడనెడి యమృతంపు కడలి యందు మునిగినదనియు నాశయము.

శ్లో. మమానుమైవం బహుకాలనీలీ
 నిపాతనీలః ఖలు హేమశైలః ।
 ఇన్దోర్జగచ్ఛాయమయే ప్రతీకే
 పీతోఽపి భాగః ప్రతిబింబితః స్యాత్ ॥ 92

వ. వి. మమ - అనుమా - ఏవం - బహుకాలనీలీనిపాతనీలః - ఖలు - హేమశైలః - ఇన్దోః - జగచ్ఛాయమయే - ప్రతీకే - పీతః - అపి-భాగః- ప్రతిబింబితః - స్యాత్.

అర్థము: హేమశైలః = పసిడికొండయైన మేరువు, ఖలు = నిశ్చయముగా, బహుకాలనీలీనిపాతనీలః—బహుకాల = సృష్టినుండి నేటివఱకును గడచిన పెక్కుకాలములందలి, నీలీ = నల్లఁదనము, నిపాత = సోకుటవలన, నీలః = నల్లనివన్నెగలదియై యున్నదని, ఏవం = ఈవిధముగా, మమ = నాకు, అనుమా = ఊహ. అనగా నీవిధముగా నేను భావింతును. అట్లు

కానిచో, ఇన్దోః = చంద్రునియొక్క, జగచ్ఛాయమయే—జగత్ = ప్రపంచముయొక్క, ఛాయమయే = ప్రతిబింబరూపమైన, ప్రతీకే = అవయవమైన కలంకమునందు, పీతః = పసుపుపచ్చని వన్నెగల పసిడికొండయొక్క, భాగః = అంశము, ప్రతిబింబితః = ప్రతిఫలించినదిగా, స్యాత్ = ఉండును. కాన నావిధముగా చంద్రునియందు మేరుపర్వతముయొక్క పసిమివన్నె కానరానందువలన నా పర్వతము, బహుకాలవశమున నల్లబడినదని యర్థము. కాన నా మేరుపర్వతము మున్నుగువానితోఁ గూడిన భూమి నీలవర్ణము కాన దాని ప్రతిబింబమైన కలంకముగూడ నల్లగనే యున్నదని యర్థము.

## సమాసములు :

బహుకాలనీలీనిపాతనీలః : బహుశ్చాసౌ కాలశ్చ = బహుకాలః, బహుకాలస్యనీలీ = బహుకాలనీలీ, బహుకాలనీల్యాః నిపాతః = బహుకాలనీలీనిపాతః, బహుకాలనీలీనిపాతేన నీలః = బహుకాలనీలీనిపాతనీలః.

హేమశైలః : హేమమయః శైలః = హేమశైలః.

జగచ్ఛాయమయే : జగతాం ఛాయా = జగచ్ఛాయం, జగచ్ఛాయస్య వికారః = జగచ్ఛాయమయః, తస్మిన్ = జగచ్ఛాయమయే.

## భావము :

పసిడికొండ, నిశ్చయముగా సృష్టినుండి నేటివఱకునుఁ గడచిపోయిన సుదీర్ఘమగు కాలమునందలి మాలిన్యముచే నల్లబడిపోయినదని నాయూహ. అట్లు కానిచో, నా పసిడికొండయందలి పసిమితనము భూచ్ఛాయారూపమైన చంద్రకలంకమందు గానఁబడియెడిది. ఏలయనగా చంద్రునియందు కానబడు కలఙ్కము, సమస్త ప్రపంచములతోఁ గూడిన భూమియొక్క ప్రతిబింబమైయున్నది. అట్లగుచో నా సమస్తప్రపంచములలో పసిడికొండగూడ చేరియున్నది. పసిడికొండ యెల్లప్పుడును పసిమివన్నెతో ప్రకాశించుచుండునుగదా. అట్టి పసిడికొండ, పసిమివన్నెను గల్గియున్నచో, దానియొక్క పసిమివన్నె భూచ్ఛాయయనెడి చంద్రకలంకమునందు కనబడవలసియుండెడిది. కాని యది యావిధముగా, గనబడనందువలన నాకొండ, బహుకాలవశముచే నేర్పడిన మాలిన్యమువలన నల్లబడి

యుండవలయును. అందువలన దాని పసిమివన్నె చంద్రకలంకమునందుఁ గన పడుటలేదని యాశయము.

శ్లో. మాఽవాప దున్నిద్రసరోజపూజా
శ్రియం శశీ పద్మనిమీలితేజాః ।
అక్షిద్వయేనైవ నిజాఙ్కరఙ్కో-
రలఙ్కృతస్తా మయమేతి మన్యే. ॥ 83

ప. వి. మా - అవాపత్ - ఉన్నిద్రసరోజపూజాశ్రియః - శశీ - పద్మనిమీలితేజాః - అక్షిద్వయేన - ఏవ - నిజాఙ్కరఙ్కోః - అలఙ్కృతః - తాం - అయం - ఏతి - మన్యే.

అర్థము: శశీ = చంద్రుడు, ఉన్నిద్రసరోజపూజాశ్రియం. ఉన్నిద్ర = వికసించిన, సరోజ = పద్మములవలని, పూజా = పూజచే నేర్పడు, శ్రియం = శోభను, మా అవాపత్ = పొందదు, (యతః = ఏలయనగా?) (ఆ చంద్రుడు) పద్మనిమీలితేజా, పద్మ = పద్మములను, నిమీలి = ముడుచుకొనునట్లు చేసెడి, తేజాః = కాన్తిగలవాడు, వికసించిన కమలముల నతనిపూజకై యుపయోగించినచో నతనివెన్నెల సోకుటవలన నవి ముకుళించిపోవును. నాపూలచే బూజించుటవలని శోభ నతడు పొందజాలడని యర్థము. (కాని) నిజాఙ్కరఙ్కోః, నిజ = తనదగు, అఙ్క = ఒడియందలి, రఙ్కోః = జింకయొక్క, అక్షిద్వయేనైవ = కమలములవంటి కన్నులజంటచేతనే, అలఙ్కృతః = అలఙ్కరింపబడినవాడై, తాం = ఆశోభను, అయం = ఈ చంద్రుడు, ఏతి = పొందును. (ఇతి = అని, అహం = నేను) మన్యే = తలచెదను,

**సమాసములు :**

ఉన్నిద్రసరోజపూజాశ్రియం : ఉన్నిద్రాణి చ తాని సరోజాని చ = ఉన్నిద్రసరోజాని, ఉన్నిద్రసరోజైః పూజా = ఉన్నిద్రసరోజపూజా, ఉన్నిద్రసరోజపూజాయాః శ్రీః = ఉన్నిద్రసరోజపూజాశ్రీః, తాం = ఉన్నిద్రసరోజపూజాశ్రియం.

పద్మనిమీలితేజాః : పద్మాని నిమీలయతీతి = పద్మనిమీలి, పద్మనిమీలి తేజః యస్య సః = పద్మనిమీలితేజాః.

అక్షిద్వయేన : అక్ష్ణోః ద్వయం = అక్షిద్వయం, తేన = అక్షిద్వయేన.

నిజాఙ్కరఙ్కోః : నిజశ్చాసౌ అఙ్కశ్చ = నిజాఙ్కః, నిజాఙ్కే = రఙ్కుః = నిజాఙ్కరఙ్కుః, తస్య = నిజాఙ్కరఙ్కోః.

భావము :

చంద్రుడు, వికసితములగు పద్మములవలన నెప్పుడు పూజాశోభను బడయడు, ఏలయనగా నతనికాన్తి సోకినచో వికసితములగు పద్మములు ముకుళించి పోవునుగదా! కాని యాచంద్రుడు తనయొడియందలి జింకయొక్క కన్నులచేతనే యాశోభను బొందగలడు. ఏలయనగా యాజింకకన్నులు పద్మములను బోలి యుండునుగదా!.

శ్లో. య ఏష జాగర్తి శశః శశాఙ్కే
బుధో విధత్తే క ఇవాత్రచిత్రమ్ ।
అన్తః కిలైతత్పితు రమ్బురాశే
రాసీ త్తురఙ్గోఽపి మతఙ్గజోఽపి. ॥ 94

ప. వి. యః - ఏషః - జాగర్తి - శశః - శశాఙ్కే - బుధః - విధత్తే - కః - ఇవ - అత్ర - చిత్రమ్ - అన్తః - కిల - ఏతత్పితుః - అమ్బురాశేః - ఆసీత్ - తురఙ్గః - అపి - మతఙ్గజః - అపి.

అర్థము: యః = ఏ, ఏషః = ఈప్రత్యక్షదృశ్యమైన, శశః = కుందేలు, శశాఙ్కే = చంద్రునియందు, జాగర్తి = ప్రకాశించుచున్నదో, అత్ర = ఈ విషయమున, క ఇవ బుధః = ఏ పండితుడు, చిత్రం = ఆశ్చర్యమును, విధత్తే = చేయును. అనగా నెవ్వడును నాశ్చర్యము నొందడని యర్థము. కిం = ఏల యనగా? ఏతత్పితుః = ఈచంద్రునికి తండ్రియైన, అమ్బురాశేః = సముద్రముయొక్క, అన్తః = మధ్యభాగమునందు, తురఙ్గోఽపి = ఉచ్చైశ్శ్రవ మనెడి గుఱ్ఱము, మతఙ్గజోఽపి = ఐరావత మనెడి

యేనుగును, ఆసీత్ = ఉండెను. ఎవనితండ్రియందు గుఱ్ఱము గజము మున్నగునవి యుండెనో అతని పుత్రునియందు కుందే లొక్కటి యుండు టలో వింతలేదని యర్థము.

**సమాసములు :**

ఏతత్పితుః : ఏతస్య పితా = ఏతత్పితా, తస్య = ఏతత్పితుః.

**భావము :**

చంద్రునియందు కుందేటియునికిని గూర్చి బుద్ధిమంతు డెవ్వడును నాశ్చర్య పడడు. ఏలయనగా నాచంద్రునికి దండ్రియగు సముద్రునియందు నుచ్చైఃశ్రవ మనెడి గుఱ్ఱము, ఐరావతమను నేనుగయు యున్నవిగదా! తండ్రియందు గొప్ప మృగములగు గుఱ్ఱము ఏనుగ యున్నప్పుడు పుత్రునియందు స్వల్పమైన కుందే లుండుటలో వింత యేమున్నదని యర్థము.

శ్లో. గౌరే ప్రియే భాతితమాం తమిస్రా
జ్యోత్స్నా చ నీలే దయితా యదస్మిన్ ।
శోభాఽఽప్తిలోభా దుభయో స్తయోర్వా
సితాసితాం మూర్తిమయం బిభర్తి ॥ 95

ప. వి. గౌరే - ప్రియే - భాతితమాం - తమిస్రా - జ్యోత్స్నా-చ-నీలే-దయితా-యత్ - అస్మిన్ - శోభాఽఽప్తిలోభాత్ - ఉభయోః - తయోః - వాఅ సితాసితాం - మూర్తిం - అయం - బిభర్తి.

అర్థము : తమిస్రా = చీకటితో నిండిన, అస్య = ఈచంద్రునియొక్క, దయితా = ప్రియురాలగు రాత్రి, గౌరే = తెల్లని, ప్రియే = ప్రియుడగు చంద్రునివిషయమందు, భాతితమాం = మిక్కిలి ప్రకాశించు చున్నది; తథా = అట్లే, జ్యోత్స్నా = వెన్నెలతోగూడిన తెల్లనైన, అస్య = ఈచంద్రునియొక్క, దయితా = ప్రియురాలగు రాత్రి, నీలే = నల్లనైన, అస్మిన్ = ఈ, ప్రియ = ప్రియుడగు చంద్రుని యందు, భాతితమాం = మిక్కిలి ప్రకాశించుచున్నది. వేరువేరుశోభ

లున్నప్పుడు శోభ మెండగునని యర్థము. (తస్మాత్ = అందువలన) తయోః ఉభయోః = నీకటితో గూడినదియును, వెన్నెలతో గూడినదియు నగు రాత్రుల విషయమున, (స్వస్య = తనకు) శోభాఽప్తిలోభాత్, శోభాఽప్తి = శోభను బొందించుటయందలి, లోభాఽత్ = అభిలాష వలనను, (లేదా) తయోర్వా = ఆ భార్య లిరువురికి గాని, శోభాఽప్తి హేతోః = శోభను బొందించుట యనెడి కారణము వలన, అయం = ఈ చంద్రుడు. సితాసితాం = తెలుపును నలుపును గలిగిన, మూర్తిం = శరీరమును, బిభర్తి = ధరించుచున్నాడు. నీలభాగమున వెన్నెలతో గూడిన ప్రియురాలిని, శుక్లభాగమున చీకటితోగూడిన ప్రియురాలిని ధరించుటకు నావిధమగుమూర్తిని ధరించుచున్నాడని యర్థము.

సమాసములు :

శోభాఽప్తిలోభాత్ : శోభాయాః ఆప్తిః = శోభాప్తిః, శోభాప్తౌ లోభః = శోభాప్తిలోభః, తస్మాత్ = శోభాఽప్తిలోభాత్.

భావము :

నిండుచీకటి కలిగిన రాత్రి యను ప్రియురాలు తెల్లని ప్రియుడగు చంద్రునివిషయమున మెండుగా శోభించుచున్నది. అట్లే నిండువెన్నెల గలిగిన రాత్రియను ప్రియురాలు నల్లనిప్రియుడగు చంద్రునివిషయమున మిక్కిలి ప్రకాశించుచున్నది. వన్నెలు మారినవుడు శోభ వర్ధిల్లునని యాశయము. తన ప్రియురాండ్రకు—నిండువెన్నెల గలిగినదియు, నిండుచీకటి గలిగినది యును అగు రాత్రులను ప్రియురాండ్రకు—శోభను కల్పించు విషయమున నీచంద్రుడు, తెల్లనిదియు నల్లనిదియు నగు శరీరములను ధరించుచున్నాడు. తెలుపువన్నెగల చంద్రుని వలన, నిండుచీకటి గల్గిన రాత్రికిని. నలుపువన్నె గలిగిన చంద్రునివలన నిండువెన్నెలగల రాత్రికిని శోభ యేర్పడుచున్నది. అనగా నీ చన్ద్రుడు కృష్ణపక్షపు తనతెల్లని యంశమున "తమిస్ర" యనబడు నిండు చీకటి గలిగిన రాత్రిని, శుక్లపక్షపు తన నల్లని యంశమున "జ్యోత్స్న" యనబడు నిండువెన్నెల గల రాత్రిని వహించునని యర్థము. అనగా వెన్నెలలేని రాత్రి

యందు చంద్రునకు ధావల్య మెక్కువ. వెన్నెలగల్గిన రాత్రియందా చంద్రునకు ధావల్యము తక్కువ కావ చంద్రునిలో శుక్లనీలభాగములు వర్ణితములు.

శ్లో. వర్షాతపానావరణం చిరాయ
కాష్ఠౌఘమాలమ్బ్య సముత్థితేషు ।
బాలేషు తారాకవకేష్విహైకం
వికస్వరీభూత మవైమి చన్ద్రమ్ ॥ 96

ప. వి. వర్షాతపానావరణం - చిరాయ - కాష్ఠౌఘమ్ - ఆలమ్బ్య - సముత్థితేషు - బాలేషు - తారాకవకేషు - ఇహ - ఏకం - వికస్వరీభూతం - అవైమి - చన్ద్రమ్.

అర్థము: (అహం = నేను) బాలేషు = సూక్ష్మములైన, యనగా వికసించునట్టి. ఇహ = ఈ ప్రత్యక్షముగా గానవచ్చెడివియు, చిరాయ = చాలాకాలము. వర్షాతపానావరణం, వర్షా = వర్షర్తువునందు, తప = గ్రీష్మర్తువునందు. వర్షా = జలవర్షములు, ఆతప = ఎండలు నుండగా, అనావరణం = ఆచ్ఛాదింపబడని, కాష్ఠౌఘం = దిక్కుల సమూహమనెడి కట్టెల సమూహమును (ఆలమ్బ్య = ఆధారము గావించుకొని) సముత్థితేషు = ఉద్భవించినట్టి, తారాకవకేషు, తారా = నక్షత్రములనెడి, కవకేషు = ఛత్రాకములయందు ననగా చిన్నవుట్టగొడుగులయందు అనగా నక్షత్రములయందు, వికస్వరీభూతం = వికసించిన, ఏకం = ఒక పెద్దదైన ఛత్రాకమును అనగా పుట్టగొడుగును, చంద్రం = చంద్రునిగా, అవైమి = తెలుసుకొనుచున్నాను. వర్షాకాలమందు కప్పబడనట్టివియు, నీటనిశ్చలములైనట్టివియు పిదప నెండవలన నెండినట్టి కొయ్యలపై సూక్ష్మములును స్థూలములునగు ఛత్రాకములు అనగా పుట్టగొడుగు లేర్పడుచున్నవని యర్థము. అందు నక్షత్రములు సూక్ష్మఛత్రాకములు. చంద్రుడు స్థూలఛత్రాకమని యర్థము.

**సమాసములు :**

వర్షాతపానావరణం : వర్షాశ్చ తపశ్చ = వర్షాతపౌ, అవిద్యమానం ఆవరణం యస్య సః = అనావరణః, వర్షాతపేషు అనావరణః = వర్షాతపానావరణః, తం = వర్షాతపానావరణం.

కాష్ఠౌఘం : కాష్ఠానాం ఓఘః = కాష్ఠౌఘః, తం = కాష్ఠౌఘం.
తారాకవకేషు : తారా ఏవ కవకాః = తారాకవకాః, తేషు = తారాకవకేషు.

**భావము :**

సూక్ష్మములైనందువలన వికసించనటువంటివియు, వర్షములయందును నెండలయందును పైకప్పులేని దిక్సమూహ మనెడి కట్టెలపై నుద్భవించినట్టి నక్షత్రములనెడి చిన్నఛత్రాకములయందు ననగా పుట్టగొడుగులయందు చిరకాల మునకుముం దుద్భవించినందువలన వికసించిన యొకస్థూలమైన ఛత్రాకముగా ననగా పుట్టగొడుగుగా చంద్రుని భావింతును.

శ్లో. దినావసానే తరణే రకస్మా
న్నిమజ్జనా ద్విశ్వవిలోచనాని ।
అస్య ప్రసాదా దుడుపస్య నక్తం
తమోవిపద్ద్వీపవతీం తరన్తి ॥ 97

ప. వి. దినావసానే - తరణేః - అకస్మాత్ - నిమజ్జనాత్ - విశ్వవిలోచనాని - అస్య - ప్రసాదాత్ - ఉడుపస్య - నక్తం - తమోవిపద్ద్వీపవతీం - తరన్తి,

అర్థము: విశ్వవిలోచనాని, విశ్వ = ప్రపంచముయొక్క, విలోచనాని = నేత్రములు, దినావసానే = సాయంకాలమునందు, తరణేః = సూర్యునకు (ఓడకు) అకస్మాత్ = కారణములేనట్టి, నిమజ్జనాత్ = మునుకవలన, ననగా పడమటి సముద్రపునీట గ్రుంకుటవలన, నక్తం = రాత్రియందు, తమోవిపద్ద్వీపవతీం, తమః = చీకటిని నిమిత్తము గావించుకొనిన తడబడుట మున్నగు, విపత్ = ఆపదయనెడి, ద్వీపవతీం = మహానదిని, అస్య = ఈ, ఉడుపస్య = నక్షత్రరాజైన చంద్రుడనెడి పడవయొక్క, ప్రసాదాత్ = వెలుతురనెడి యనుగ్రహమువలన, తరన్తి = దాటుచున్నారు. చంద్రుడు చీకటిని బారదోలి వెలుతురు నొసంగెనని యర్థము. రాత్రియందు ఓడ మునిగిపోయినచో పడవవలన నాయాపదనుండి మనుష్యుడు దాటి రక్షణము నొందునుగదా!

**సమాసములు ;**

దినావసానే : దినస్య అవసానం = దినావసానం, తస్మిన్ = దినావసానే.
ఉడుపస్య : ఉడూని పాతీతి = ఉడుపః, తస్య = ఉడుపస్య.
విశ్వవిలోచనాని : విశ్వేషాం విలోచనాని = విశ్వవిలోచనాని.
తమోవిపద్ద్వీపవతీం : తమ ఏవ విపత్ = తమోవిపత్, ద్వీపాః అస్యాం సన్తీతి = ద్వీపవతీ, తమోవిపదేవ ద్వీపవతీ = తమోవిపద్ద్వీపవతీ, తాం = తమోవిపద్ద్వీపవతీం.

**భావము :**

ప్రపంచముయొక్క కన్నులు సూర్యునియస్తమయమునందు (ఓడమునిగినపుడు) అనగా సూర్యుడనెడి యోడమునిగినపుడు చీకటివలని తడబాటనెడి యాపదయనెడి మహానదిని, చంద్రుడనెడి వడవయొక్క వెలుతురును ప్రసరింపచేయుట యను ననుగ్రహముచే దాటుచున్నవి. అనగా సూర్యుడనెడి నౌక మునిగిపోగనే యనగా నస్తమింపగనే సేర్పడిన చీకట్లవలన తొట్రుపాటులు మున్నగు నాపదల మహానదిని చంద్రుడనెడి వడవవలన ననగా చంద్రుని ప్రకాశమువలన ప్రపంచనయనములు దాటుచున్నవని యర్థము.

శ్లో. కిం నాక్ష్ణి నోఽపి క్షణికోఽణుకోఽయం
భాన స్తి తేజోమయబిన్దు రిన్దుః ।
అత్రేస్తు నేత్రే ఘటతే యదాసీ
న్మాసేన నాశీ మహతో మహీయాన్ ॥ 98

వ. వి. కిం - న - అక్ష్ణి - నః - అపి - క్షణికః - అణుకః - అయం - భాన్ - అస్తి - తేజోమయబిన్దుః - ఇన్దుః - అత్రేః - తు - నేత్రే - ఘటతే - యత్ - ఆసీత్ - మాసేన - నాశీ - మహతః - మహీయాన్.

అర్థము: నః = మనవంటి పామరులయొక్క, అక్ష్ణి = కంటియొక్కవిషయమున, తేజోమయబిన్దుః = తేజోరూపమైన బిన్దువేయైన, అయం = ఈ, ఇన్దుః = చన్ద్రుడు, భాన్ = (వ్రేలితో కంటియంచును మడిచినచో తెల్లనిగుండ్రవు టాకారముతో) ప్రకాశించుచు, కిం = ఏల, నాస్తి =

లేదు?, కాని మనవంటివారి కన్నులయందును చన్ద్రుడున్నాడు. (పరం = కాని) ఆచన్ద్రుడు, అణుకః = సూక్ష్మమైనవాడు, క్షణికః = క్షణకాల ముండెడివాడు. అనగా నెంతకాలము కంటిని మడిచి యుంచెదమో అంత వరకే కనబడునని యర్థము; అట్లయిచో నీచంద్రునికంటె నతనికి భేద మేమనగా, అత్రేః = అత్రిమహర్షియొక్క, నేత్రే తు = నేత్రమందో, తేజోమయబిన్దుః, తేజోమయ = తేజోరూపములు గల, బిన్దుః = బిన్దువైన, అయం = ఈచంద్రుడు, మహీయాన్ = ఇతరులకంటెను గొప్పవాడు. తథా = అట్లే, నాశీ ఇతి యత్ = మాసముచే నశించెడివాడుగా నుండుటననునది యేది గలదో, తత్ = అది, ఘటతే = సరిపడుచున్నది. యతః = ఏలయనగా!, మహతః = మహానుభావుడగు అత్రియొక్క, తేజోమయబిన్దురపి = తేజోరూపమైన బిన్దువైనను నీచన్ద్రుడు, మహీయాన్ = మహాపరిణామము గలవాడుగను, చిరకాలస్థాయియు నగుచున్నాడు, కాన మననేత్రమందలి తేజోబిన్దువునకంటెను చన్ద్రునకు వైలక్షణ్యము యుక్తమే.

సమాసములు :

తేజోమయబిన్దుః : తేజసః వికారః = తేజోమయః, తేజోమయశ్చాసౌ బిన్దుశ్చ = తేజోమయబిన్దుః.

మహీయాన్ : అతిశయేన మహాన్ = మహీయాన్.

భావము :

మహత్త్వములేని మనవంటి పామరుల నేత్రమునందు తేజోరూపమగు బిన్దువుగా నీ చన్ద్రుడు కన్నులయంచులను మడిచినచో తెల్లనిగుండ్రపుటాకారముతో ప్రకాశించుచునే యున్నాడు. కాని మనవంటి పామరులకన్నులయందు గనబడు నీ చంద్రుడు చాలాసూక్ష్మపరిమాణమును నల్పకాలస్థితిని గల్గినవాడు. అనగా కనులయంచులను మడిచి చూచినప్పుడే యతడు కనబడును. అట్లు కన్నుల యంచులను మడువనిచో గనబడడు. కాన నీ చంద్రునికిని ప్రసిద్ధచంద్రునికి ననగా నత్రిమహర్షియొక్క కన్నులయందు దుద్భవించిన చంద్రునకును భేదము

న్నది. అత్రిమునియొక్క నేత్రమందు తేజోరూపమగు బిన్దువైన యీ చంద్రుడు చాలా గొప్పవాడు. అనగా నితరచంద్రులకంటెను నెక్కువ పరిమాణమును గల్గిన వాడు. ఆ విధముగనే యీ చంద్రుడు మాసకాలమునకు ననగా శుక్లపాడ్యమి నుండి కృష్ణచతుర్దశి వరకుండి యమావాస్యతో నశించెడివాడు. కాన నిది యుక్తము. ఏలయనగా "సర్వం హి మహతాం మహత్" అను న్యాయము నను సరించి గొప్పవారికి సంబంధించినదంతయు మిక్కిలి గొప్పగనే యుండును. కాన గొప్పవాడగు నత్రిమహామునియొక్క తేజోరూపమగు బిందువైనను నీ చంద్రుడు గొప్పవానికి సంబంధించినందువలన మహాపరిమాణము గలవాడుగను, చిరకాల స్థాయిగ నుండువాడుగను మననేత్రములలోని తేజోబిన్దురూపమగు చంద్రునికంటె నితనికి భేదము యుక్తమే యని భావము.

శ్లో. త్రాతుం పతిం నౌషధయః స్వశక్త్యా
మన్త్రేణ విప్రాః క్షయిణం న శేకుః ।
ఏనం పయోధి ర్మణిభిర్న పుత్రం
సుధాప్రభావై ర్న నిజాశ్రయం వా ॥ 99

వ. వి. త్రాతుం - పతిం - న - ఓషధయః - స్వశక్త్యా - మన్త్రేణ - విప్రాః - క్షయిణం - న - శేకుః - ఏనం - పయోధిః - మణిభిః - న - పుత్రం - సుధాప్రభావైః - న - నిజాశ్రయం - వా.

అర్థము: ఓషధయః = మృతసంజీవిని మున్నగు నోషధులు, స్వశక్త్యా = తమ శక్తిచే, పతిం = ఓషధులకు భర్తయైన, క్షయిణం = ప్రతిదినము కలా క్షయముగల్గిన, (క్షయరోగియైన) ఏనం = ఈ చంద్రుని, త్రాతుం = రక్షించుటకు, న శేకుః = సమర్థములు కాకపోయినవి. తథా = అట్లే, విప్రాః = బ్రాహ్మణులు, ఏనం = ద్విజరాజైన యీ చంద్రుని, మన్త్రేణ = మన్త్రములశక్తిచే, త్రాతుం = రక్షించుటకు, న శేకుః = సమర్థులు కాకపోయిరి. తథా = అట్లే, పయోధిః = సముద్రుడుగూడ, పుత్రం = పుత్రుడైన, ఏనం = ఈ చంద్రుని, మణిభిః = రోగనివారక ములగు తనయందలి రత్నములచే, త్రాతుం = రక్షించుటకు, న

(శశాక)=సమర్థుడు కాలేదు. తథా=అట్లే,సుధా=అమృతము గూడ, ప్రభావైర్వా = ముదుసలితనమును మరణమును దొలగింపగల తన మహిమలచేతగూడ, నిజాశ్రయం = తనకు నాధారమగు, ఏనం = ఈచంద్రుని, త్రాతుం=రక్షించుటకు, న (శశాక)=సమర్థము కాలేదు. ఓషధులు మున్నగునవి యేవియు చంద్రుని క్షయరోగమునుండి రక్షింప జాలక పోయినవని చెప్పుటచే పూర్వకర్మవలన గల్గిన వ్యాధి మహానుభావుల చే సైతము పరిహరింప సాధ్యముకాదనియు "ప్రారబ్ధం భోగతో నశ్యేత్" యను న్యాయముననుసరించి దానిననుభవించుట చేతనే నశింప జేయవలయుననియు సూచితము,

**సమాసములు :**

స్వశక్త్యా : స్వాసాంశక్తిః = స్వశక్తిః, తయా = స్వశక్త్యా.
క్షయిణం . క్షయః అస్య అస్తీతి=క్షయీ, తం = క్షయిణమ్.
నిజాశ్రయం : నిజశ్చాసౌఆశ్రయశ్చ = నిజాశ్రయః, తం = నిజాశ్రయం.

**భావము :**

తమకు భర్తయగు నీ చంద్రుని మృతసంజీవిని మున్నగు నోషధులు క్షయరోగమునుండి రక్షింపజాలక పోయినవి.'ఓషధీశో నిశాంపతిః' యని చెప్పుటచే చంద్రుడు ఓషధులకు భర్తయని తెలియుచున్నది. అట్లే బ్రాహ్మణులు తమకు రాజైన యీ చంద్రుని వేదమంత్రములచే, క్షయరోగమునుండి రక్షింపజాలరైరి. 'ద్విజరాజ శ్శశధరః' యని చెప్పుటచే చంద్రుడు బ్రాహ్మణులకు రాజని తెలియు చున్నది. అట్లే సముద్రుడు తన యందలి ప్రభావవంతములగు రత్నములచే, తన పుత్రుడైన యీ చంద్రునా క్షయరోగమునుండి రక్షింపజాలక పోయెను. పయోధి గర్భమున చంద్రుడుద్భవించుటవలన, చంద్రుడు సముద్రునకుఁ బుత్రుడని తెలియుచున్నది. అట్లే జరామరణములను నివారింప శక్తిగల్గిన యమృతము గూడ తన శక్తులచే, తన కాధారమైన యీ చంద్రుని రక్షింపజాలక పోయినది. కాన పూర్వకర్మజన్యమగు వ్యాధి నెంతటి మహాత్ములునుఁ దప్పించుకొనఁజాలరని భావము.

శ్లో. మృషా నిశానాథమహః సుధా వా
హరే దసౌ వా న జరావినాశౌ ।
పీత్వా కథం నాపరధా చకోరా
విధోర్మరీచీ నజరామరాః స్యుః ॥ 100

ప. వి. మృషా - నిశానాథమహః - సుధా - వా - హరేత్ - అసౌ-వా - న-జరావినాశౌ - పీత్వా - కథం - న-అపరధా - చకోరాః - విధోః - మరీచీన్ - అజరామరాః-స్యుః.

అర్థము : నిశానాథమహః; నిశానాథ = చంద్రునియొక్క, మహః = కాంతి సుధా వా = అమృతమే యను లోకవాదము, మృషా = అసత్యమే యగును. వా = లేదా, అది సత్యమే యైనచో నప్పుడు, అసౌ = చంద్రుని తేజస్సనెడి యమృతము. జరావినాశౌ, జరా = ముసలితనమును, వినాశౌ = మరణమును. న హరేత్ = పోగొట్టదని యంగీకరింప వలెను. అపరధా = అట్లుకానిచో, ననగా చంద్రతేజస్సు, అమృత మనెడి ప్రవాదము సత్యమేయని అది జరామరణములను హరించునని యొప్పుకొనినచో నప్పుడు. చకోరాః = చక్రవాక పక్షులు, విధోః = చంద్రునియొక్క, మరీచీన్ = కిరణములను, పీత్వాఽపి = త్రాగి యు, కథం = ఎట్లు, అజరామరాః = జరామరణములు లేనివి, న స్యుః = కావు.

సమాసములు :

నిశానాథమహః : నిశాయాః నాథః = నిశానాథః, నిశానాథస్య మహః = నిశానాథమహః.

జరావినాశౌ : జరా చ వినాశశ్చ = జరావినాశౌ, తౌ = జరావినాశౌ.

అజరామరాః : అవిద్యమానా జరా యేషాంతే = అజరాః. న మ్రియన్తే ఇత్యమరాః, అజరాశ్చతే అమరాశ్చ = అజరామరాః.

భావము :

చంద్రుని కాంతి యమృతమనెడి ప్రవాద మసత్యముగనైన నుండవచ్చును. లేదా అది సత్యమేయైనచో అది జరామరణముల బోగొట్టదను విషయము నంగీక

రింపవలసియుండును. లేదా చంద్రుని తేజస్సు అమృతముకాదని గాని యంగీకరింపవలసియుండును. లేదా యిటువంటి అమృతముగూడ జరామరణములను హరించదని గాని యంగీకరింపవలసియుండును. అట్లుగాక, చంద్రుని తేజస్సు అమృతమే యను ప్రవాదము సత్యమే, అది జరామరణములను హరించునని చెప్పినచో నప్పుడు చకోరపక్షులు చంద్రకిరణములను ద్రాగియు నేల జరామరణవర్జితములై యుండుటలేదు? కాన చంద్రతేజస్సు అమృతమనుట యసత్యమేయగును. ఒకవేళ, అది యమృతమే యైనచో దానికి జరామరణములను దొలగించుట యందు సామర్థ్యము లేదని కాని యంగీకరింపవలసియుండును. ఇది "సుధాప్రభావై ర్న నిశాశ్రయం వా" అను పూర్వశ్లోకార్థమునకు సమాధానమని గ్రహించవలెను. అనగా, నాశ్లోకమునం దమృతము తన ప్రభావములచే తనకాశ్రయమైన చంద్రుని రక్షింపజాలక పోయినదని చెప్పబడినది. అట్లు రక్షింపజాలక పోవుటకు కారణముగా నమృతము జరామరణములను దొలగించుటయందు సామర్థ్యమిట సందేహింపబడినది. కాన నిది దానికి సమాధానమగును.

శ్లో. వాణీభి రాభిః పరిపక్త్రిమాభి
ర్నరేన్ద్ర మానన్ద జడఞ్చకార ।
ముహూర్త మాశ్చర్యరసేన భైమీ
హైమీవ వృష్టిస్తిమితఞ్చ తం సా ॥ 101

ప. వి. వాణీభిః - ఆభిః - - పరిపక్త్రిమాభిః - నరేన్ద్రమ్ - ఆనన్దజడం - చకార - ముహూర్తమ్ - ఆశ్చర్యరసేన - భైమీ - హైమీ - ఇవ - వృష్టిస్తిమితం - చ - తం - సా.

అర్థము: సా = ఆ, భైమీ = దమయంతి, ఆభిః = ముందు జెప్పబడిన, పరిపక్త్రిమాభిః = పరిపాకముతోగూడి ప్రసాదాది గుణములతో నొప్పుచున్న, వాణీభిః = వాక్కులతో, ననగా పరిణత కావ్యవచనములతో, తం = ఆ నలమహారాజును, ఆనందజడం = ఆనందపరవశునిగా, చకార = కావించెను. తథా = అట్లే, ముహూర్తం = స్వల్పకాలము, ఆశ్చర్యరసేన = అద్భుతరసముతో మఱియు, ఆశ్చర్య = అద్భుతమనెడి, రసేన = నీటితో హైమీ = మంచునకు సంబంధించిన, వృష్టిరివ = వర్షమువలె, భైమీ =

దమయంతి, స్తిమితం = మిక్కిలి ప్రేమవలన స్తంభమనెడి సాత్త్విక భావమునుం బొందినవానినిగా, చకార = చేసెను, మఱియు, తడిసిన వానినిగను, చకారం = చేసెను.

**సమాసములు :**

పరిపక్త్రిమాభిః : పరిపాకేన నిర్వృత్తాః = పరిపక్త్రిమాః, తాభిః = పరిపక్త్రిమాభిః.

ఆనందజడం : ఆనందేన జడః = ఆనన్దజడః, తమ్ = ఆనన్దజడమ్.

ఆశ్చర్యరసేన : ఆశ్చర్యమేవ రసః = ఆశ్చర్యరసః, తేన = ఆశ్చర్యరసేన.

హైమీ : హిమస్య ఇయం = హైమీ.

**భావము :**

ఆ దమయంతి పరిణతమగు కవనశక్తి గల్గిన దగుటచే ప్రసాదాది గుణయుక్తములగు తన కావ్యవచనములచే నలమహారాజును హర్షపరవశునిం గావించి, స్వల్పకాల మద్భుతరసముచేతను, అద్భుతరసమనెడి జలముచేతను, మంచువానవలె దమయంతి యా నలుని మిక్కిలి స్నేహమువలన స్తంభీభావము బొందినవానినిగను, తడిసినవానినిగను నెట్లుచేయునో, యట్లే యీమెయు నానలుని ఆనందజడునిగను నతిస్నేహము గలవానినిగనుం గావించినదని యాశయము.

శ్లో. ఇతో ముఖాద్వాగియ మావిరాసీత్
పీయూషధారామధురేతి జల్పన్ ।
అచుమ్బదస్యాః స ముఖేన్దుబింబం
సంవావదూక శ్రియ మమ్బుజానామ్ ॥ 102

ప. వి. ఇతః - ముఖాత్ - వాక్ - ఇయమ్ - ఆవిరాసీత్ - పీయూషధారా మధురా - ఇతి - జల్పన్ - అచుమ్బత్ - అస్యాః - సః - ముఖేన్దు బింబం - సంవావదూకశ్రియమ్ - అమ్బుజానామ్.

**అర్థము:** హే భైమి = ఓ దమయంతీ!, ఇతః = ఈ,ముఖాత్ = నీ ముఖమునుండి, పీయూషధారామధురా, పీయూషధారా = అమృతధారవలె, మధురా =

శ్లో. ప్రియేణ సాఽథ ప్రియమేవ ముక్తా
విదర్భభూమీ పతి వంశముక్తా ।
స్మితాంశుజాలం వితతార తారా
దివః స్ఫురన్తీవ కృతావతారా॥ 103

ప. వి. ప్రియేణ - సా - అథ - ప్రియం-ఏవమ్ - ఉక్తా - విదర్భభూమీపతి వంశముక్తా - స్మితాంశుజాలం - వితతార - తారా - దివః - స్ఫురన్తీ ఇవ - కృతావతారా.

అర్థము: ప్రియేణ = ప్రియుడైన నలునిచే, ఏవం = "ఇతో ముఖాది" త్యాదిరీతితో, ప్రియం = ప్రియమును, ఉక్తా = చెప్పబడిన, విదర్భభూమీపతివంశ ముక్తా, విదర్భ భూమీపతి = విదర్భరాజగు భీమునియొక్క, వంశ = వంశ మునుండి, ముక్తా = జన్మించిన, స్ఫురన్తీ = ప్రకాశించుచున్న కాంతిగల, సా = ఆదమయన్తి, అథ = నలుడుసంభాషించినపిదప, దివః = ఆకసము యొక్క, సకాశాత్ = సమీపమునుండి పుణ్యము క్షీణించుటవలననో, లేదా స్వేచ్ఛతో కాని, కృతావతారా, కృత = చేయబడిన, అవతారా = భూమికి దిగుటగలిగిన, తారేవ = నక్షత్రమువలె, స్మితాంశుజాలం, స్మిత = చిరునగవనెడి, అంశుజాలం = కిరణసమూహమును, వితతార = ఇచ్చినది, "విదర్భభూమీపతి వంశముక్తా". విదర్భభూమీపతి = విదర్భ రాజగు భీమునియొక్క, వంశ = వంశమనెడి వెదురునం దుద్భవించిన, ముక్తా = దేవతలు ధరించెడి ముత్యమైనదని యర్థము సూచితము.

సమాసములు :

విదర్భభూమీపతి వంశముక్తా : విదర్భాణాం భూమీపతిః = విదర్భ భూమీపతిః, విదర్భభూమీపతేః వంశ ఏవ వంశః = విదర్భభూమిపతి వంశః, విదర్భభూమిపతివంశస్య ముక్తా ఇవముక్తా = విదర్భభూమీపతి వంశముక్తా.

స్మితాంశుజాలం : అంశూనాం జాలః = అంశుజాలః, స్మితమేవ అంశుజాలః = స్మితాంశుజాలః, తం = స్మితాంశుజాలం.

కృతావతారా : కృతః అవతారః యయా సా = కృతావతారా.

భావము :

ప్రియునిచే నీవిధముగా జెప్పబడిన పవర్భరాజును భీముని వంశమనెడి వెదురునందు దుద్భవించిన ముత్తెమైనదియు నగు నాదమయన్తి దేదీప్యమానమగు కాంతిగలదై పుణ్యక్షయాదులచే నాకసమునుండి భూమికి దిగినతారవలె చిరునగ వనెడి కిరణజాలము నతని కొసంగినది. అనగా నలుని మాటలకు మందహాసము గావించినదని యర్థము.

శ్లో. స్వవర్ణనా న స్వయ మర్హతీతి
నియుజ్య మాం త్వన్ముఖ మిన్దురూపమ్ ।
స్థానేఽత్యుదాస్తే శశినః ప్రశస్తౌ
ధరాతురాసాఽహామితి స్మ సాఽఽహ ॥ 104

ప. వి. స్వవర్ణనా-న-స్వయం-అర్హతి - ఇతి - నియుజ్య-మాం - త్వన్ముఖమ్ - ఇన్దురూపం - స్థానే - అత్యుదాస్తే - శశినః - ప్రశస్తౌ - ధరాతురా సాహం - ఇతి - స్మ - సా - ఆహ.

అర్థము: సా = ఆదమయన్తి, ధరాతురాసాహం = భూమికి ఇంద్రుడైన నలునిగూర్చి, ఇతి = ఈవిధముగా, ఆహ స్మ = చెప్పుచుండినది. (ఏమనగా) హే ప్రియ = ఓప్రియుడా!, ఇన్దురూపం = చంద్రరూపమైన, త్వన్ముఖం = నీముఖము, స్వయం = నవయముగా, స్వవర్ణనా = తన్ను వర్ణించుకొనుట, నార్హతీతి = తగదని, మాం = నన్ను, నియుజ్య = చంద్రస్తుతియందు నియమించి, శశినః = చంద్రునియొక్క, ప్రశస్తౌ = ప్రశంసయందు, అత్యుదాస్తే = మిక్కిలి యుదాసీనముగా, నున్నది. ఏతత్ = ఇది, స్థానే = యుక్తము, "సతా మేత దకర్తవ్యం పరనిన్దాత్మనః స్తుతిః" యను వచనము ననుసరించి తన్నుదానే స్తుతిజేసికొనుట యుక్తముగాదు. ఇంతవరకును నేను చంద్రుని వర్ణించితిని. ఇపుడు నీవు వర్ణింపుము. లేదా యూరకయుండుము అని దమయన్తి చంద్రస్తుతి యందు నలమహారాజును పరిహాసగర్భముగా ప్రేరేపించినది.

సమాసములు :

స్వవర్ణనా : స్వస్య వర్ణనా = స్వవర్ణనా.

త్వన్ముఖం : తవ ముఖం = త్వన్ముఖం.
ఇన్దురూపం : ఇందోః రూప మివ రూపం యస్య తత్ = ఇన్దురూపమ్.
ధరాతురాసాహం : ధరాయాః తురాసాట్ = ధరాతురాసాట్, తం = ధరాతురాసాహం.

భావము :

ఆదమయన్తి భూలోకమున కింద్రుడైన నలమహారాజునుగూర్చి యిట్లు చెప్పినది. ఓ ప్రియుడా! నీముఖచంద్రరూపమైనందువలన, చంద్రస్తుతిని నీవు గావించుట యాత్మస్తుతి యగునని భావించి చంద్రస్తుతియందు నన్ను నియమించి నీవు యూరకయుండుట యుక్తమే యగుచున్నది. ఏలయనగా సత్పురుషులు పరనిందను ఆత్మస్తుతిని చేయరని చెప్పుదురు. ఇంతవఱకును నేను చంద్రుని వర్ణించితిని. ఇప్పుడు నీవు వర్ణించుటయో లేక యూరకయుండుటయో యుక్తము. అనెడి యాశయముతో దమయంతి చంద్రస్తుతియం దానలమహారాజును నర్మ గర్భముగాఁ బ్రేరేపించినది.

శ్లో. తయేరితః ప్రాణసమః సుముఖ్యా
గిరం పరీహాసరసోత్కిరాం సః।
భూలోకసారః స్మితవాక్ తుషార
భానుం భణిష్యన్ సుభగాం బభాణ ॥ 105

ప. వి. తయా - ఈరితః - ప్రాణసమః - సుముఖ్యా - గిరం - పరీహాసరసోత్కిరాం - సః - భూలోకసారః - స్మితవాక్ - తుషారభానుం - భణిష్యన్ - సుభగాం - బభాణ.

అర్థము: భూలోకసారః, భూలోక = భూలోకమునందు, సారః = శ్రేష్ఠుడైన నలమహారాజు, స్మితవాక్ = మందహాసపూర్వకమగు వచనము గలవాడై, తుషారభానుం = మంచుతోగూడిన కిరణములుగల చంద్రుని, భణిష్యన్ = వర్ణింపఁబోవుచు, తయా = ఆ, సుముఖ్యా = సుందర ముఖముగల దమయంతిచే, పరీహాసరసోత్కిరాం, పరీహాసరస = పరిహాసరసమును, ఉత్కిరాం = ప్రకటించెడి, గిరం = వాక్కును,

ఉక్తః = చెప్పబడినవాడును, ప్రాణసమః = మిక్కిలి ప్రియుడునునై, ఈరితః = చంద్రవర్ణనయందుఁ ప్రేరితుడునై, పరీహాసరసోత్కిరాం = పరిహాసరసమును వెదజల్లెడి, గిరం = వాక్కును, సుభగాం = సౌభాగ్యవతియగు దమయంతినిగూర్చి, బభాణ = పలికెను.

**సమాసములు :**

ప్రాణసమః : ప్రాణేన సమః = ప్రాణసమః.
సుముఖ్యా : శోభనం ముఖం యస్యాస్సా = సుముఖీ, తయా = సుముఖ్యా.
పరీహాసరసోత్కిరాం : పరీహాస ఏవ రసః = పరీహాసరసః, పరీహాస రసముత్కిరతీతి = పరీహాసరసోత్కిరా, తాం = పరీహాసరసోత్కిరాం.
భూలోకసారః : భూరితి లోకః = భూలోకః, భూలోకస్యసారః భూలోకసారః.

స్మితవాక్ : స్మితపూర్వా వాక్ యస్య సః = స్మితవాక్.
తుషారభానుం : తుషారా భానవః యస్య సః = తుషారభానుః, తం = తుషారభానుం.

**భావము :**

భూలోకమునందు శ్రేష్ఠుడగు నానలమహారాజు చిరునగవుగల మాటలు గలవాడై చంద్రుని వర్ణింపబోవుచు ఆ దమయన్తిచే పరిహాసరసమును వెదజల్లునట్టి మాటను జెప్పబడినవాడై, యామె కెక్కువప్రీతిని గల్పించుచు, చంద్రవర్ణనయందు నామెవలన ప్రేరితుడై పరిహాసరసమును వెదజల్లెడి మాటలతో నామెను గూర్చి చెప్పదొడగెను.

శ్లో. తవాననే జాతచరీం నిపీయ
గీతిం తదాకర్ణనలోలుపోఽయమ్ ।
హాతుం న జాతు స్పృహయ త్యవైమి
విధుం మృగ స్త్వద్వదనభ్రమేణ ॥

వ. వి. తవ - ఆననే - జాతచరీం - నిపీయ - గీతిం - తదాకర్ణనలోలుపః - అయమ్ - హాతుం - న - జాతు - స్పృహయతి - అవైమి - విధుం - మృగః - త్వద్వదనభ్రమేణ.

అర్థము: హే ప్రియే ! = ఓ ప్రియురాలా ! అయం = ఈ, మృగః = చంద్రునందలి జింక, తవ = నీయొక్క, ఆననే = ముఖమునందు, జాతచరీం = పూర్వ ముత్పన్నమైన, గీతిం = పాటను, నిపీయ = ఆదరముతో విని, (ఇదానీమపి = ఇప్పుడును) తదాకర్ణనలోలుపః, తత్ = ఆ పాటను, ఆకర్ణన = వినుటయందు, లోలుపః = ఆసక్తిగలిగినదై, త్వద్వదన భ్రమేణ, త్వత్ = నీయొక్క, వదన = ముఖమనెడి, భ్రమేణ = భ్రమతో, విధుం = చంద్రుని, జాతు = ఒకప్పుడును, హాతుం = వదిలిపెట్టుటకు, న స్పృహయతి = కోరుటలేదు. (ఇతి = అని) అవైమి = తెలుసుకొనుచున్నాను.

సమాసములు :

జాతచరీం : పూర్వం జాతా = జాతచరీ, తాం = జాతచరీమ్.
తదాకర్ణనలోలుపః : తస్యాః ఆకర్ణనం = తదాకర్ణనం, తదాకర్ణనే లోలుపః = తదాకర్ణనలోలుపః.
త్వద్వదనభ్రమేణ : తవ వదనం = త్వద్వదనం, త్వద్వదనస్య భ్రమః = త్వద్వదనభ్రమః, తేన = త్వద్వదనభ్రమేణ.

భావము :

చంద్రునియందున్న యీ జింక నీనోట బూర్వ ముద్భవించిన పాటను అనగా నీవు పాడిన పాటను విని యా పాటను మరల వినుటకు ఆసక్తికలిగినదై నీముఖముతో చంద్రునికి మిక్కిలి పోలికయుండుటవలన చంద్రుని నీముఖముగా భ్రాంతి చెంది, దానిని విడిచిపెట్ట నెప్పుడు నిష్టపడుటలేదు. అనగా నీముఖము చంద్రునిమించి యున్నదని యాశయము.

శ్లో. ఇందోర్భ్రమేణోపగమాయ యోగ్యే
జిహ్వే తవాఽఽస్యే విధువాస్తుమన్తం।
గీత్యా మృగం కర్షతి బన్ధ్స్యతా కిం
పాశీబభూవే శ్రవణద్వయేన ॥ 107

ప. వి. ఇందోః - భ్రమేణ - ఉపగమాయ - యోగ్యే - జిహ్వే - తవ-ఆస్యే-విధువాస్తుమన్తం - గీత్యా - మృగం కర్షతి - బన్ధ్స్యతా - కిం-పాశీబభూవే - శ్రవణద్వయేన.

అర్థము: ఇందోః = చంద్రునియొక్క, భ్రమేణ = మిక్కిలి సామ్యముండుటచే, చంద్రుడే యిదియనెడి భ్రమతో, ఉపగమాయ = మృగమును పొందుటకై, యోగ్యే = తగినట్టి, తవ = నీయొక్క, ఆస్యే = ముఖమునందు, జిహ్వే = నాలుక, గీత్యా = పాటచే, విధువాస్తుమన్తం, విధు = చంద్రుడనెడి, వాస్తుమన్తం = వసతిగృహము గలిగిన, మృగం = జింకను, కర్షతి = లాగుచున్నది, బన్ధ్స్యతాం = (వచ్చెడి యా మృగమును నిచ్చట నివసింపుటకు) బంధింపబోవు, శ్రవణద్వయేన = నీరెండుచెవుల చేతను. పాశీబభూవే కిం ? = పాశములుగా ననగా త్రాళ్ళుగా నేర్పడుట యైనది. నీచెవులనెడి త్రాళ్ళచే నామృగము నాకర్షింప వలయునని యర్థము. బోయెతయరణ్యమున వ్యాధగీతిచే మృగము నాకర్షించి బంధించును గదా! నీ ముఖము కళంకరహితమై యమృతమునకంటెను నధికమగు మాధుర్యముగల గీతితో గూడినది. చంద్రుడో కళంకము గలవాడు. చంద్రవర్ణన సమయమునందును మధ్యమధ్య ప్రియురాలి ముఖమును వర్ణించుట యామెయందలి యనురాగాతిశయమును సూచించుచున్నది.

సమాసములు :

విధువాస్తుమన్తం : విధుః వాస్తు అస్య అస్తీతి = విధువాస్తుమాన్, తం = విధువాస్తుమన్తం.

పాశీబభూవే : అపాశేన పాశేన సమ్పద్యమానేన బభూవే = పాశీబభూవే.

శ్రవణద్వయేన : శ్రవణయోః ద్వయం = శ్రవణద్వయం, తేన = శ్రవణద్వయేన.

**భావము :**

చంద్రునితో మిక్కుటమగు సామ్యముండుటవలన భ్రమతో నీముఖము చంద్రునిమృగమును బొందనర్హమై యున్నది. అట్టి మృగమును నీనాలుక మధుర గీతముచే నాకర్షించుగాత. మృగము గానప్రియము గాన తప్పక రాగలదు. అట్లు వచ్చెడి యామృగమును మరలిపోనీయక బంధించుటకు నీచెవులు రెండును పాశములుగా ననగా త్రాళ్ళుగా నేర్పడినవి.

గమనిక : ఈ శ్లోకము ప్రక్షిప్తమని కొంద అందురు.

శ్లో. ఆప్యాయనాద్వా రుచిభి స్సుధాంశోః
శైత్యాత్తమః కాననజన్మనో వా ।
యావన్నిశాయా మథ ఘర్మదుఃస్థ
స్తావద్వ్రజ త్యహ్ని న శబ్దపాన్థః ॥ 108

వ. వి. ఆప్యాయనాత్ - వా - రుచిభిః - సుధాంశోః - శైత్యాత్ - తమః - కానన జన్మనః - వా - యావత్ - నిశాయాం - అథ - ఘర్మదుఃస్థః - తావత్ - వ్రజతి - అహ్ని - న - శబ్దపాన్థః.

అర్థము: శబ్దపాన్థః = శబ్దమనెడి బాటసారి, నిశాయాం = రాత్రియందు, యావత్ = ఎంతదూరము, వ్రజతి = పోవునో, తావత్ = అంత దూరము, అహ్ని = పగటియందు, న వ్రజతి = పోజాలదు, యస్మాత్ = ఏలయనగా. ఘర్మదుఃస్థః ఘర్మ = (పగటియందు) వేడిమిచే, దుఃస్థః = సంతాపము జెందినవాడు కాన, పగటియందు కొంచెమే నడుచును. సుధాంశోః = చంద్రునియొక్క, రుచిభిః = అమృతరూపములగు కాంతులచే, ఆప్యాయనాద్వా = ఉజ్జీవింపజేయుట వలననో, తమఃకానన జన్మనః, తమః = చీకటియనెడి, కానన = అరణ్యమునుండి, జన్మనః = ఉత్పత్తిగలిగిన, శైత్యాద్వా = చల్లదనముచేతగాని, (బహు = ఎక్కువగా, గచ్ఛతి = పోవుచున్నది). శబ్దము రాత్రియందు స్వాభావిక

ముగా చాలాదూరము వినబడును. పగటియందు ప్రపంచకోలాహలము వలన చాలదూరము వినబడదు.

**సమాసములు :**

తమఃకాననజన్మనః : తమ ఇతి కాననం = తమఃకాననం, తమఃకాననాత్ జన్మ యస్య తత్ = తమఃకాననజన్మ, తస్మాత్ = తమఃకానన జన్మనః.

శబ్దపాన్థః : పథిగచ్ఛతీతి = పాన్థః, శబ్ద ఏవ పాన్థః = శబ్దపాన్థః.

**భావము :**

శబ్దమనెడి బాటసారి చంద్రునియొక్క యమృతమయపు కాంతులతో నాప్యాయనము బొందుటవలననో లేదా చీకటియను నడవియందు గల్గిన చల్లదనమువలననో రాత్రియందు నడిచినంతదూరమును పగటియందు సూర్యుని వేడిమిచే సంతాపమునొందినవాడై నడుచుటలేదు. రాత్రియందు చల్లదనమువలన నెక్కువదూరమును నడుచును. పగటియందు నెండవలన తక్కువదూరమును నడుచును. బాటసారియు రాత్రి చల్లదనముచే, నెక్కువదూరమును, పగలు ఎండచే తక్కువదూరమును నడుచును గదా!

శ్లో. దూరేఽపి తత్తావకగానపానా
ల్లబ్ధావధిః స్వాదురసోపభోగే ।
అవజ్ఞయైవ క్షిపతి క్షపాయాః
పతిః ఖలు స్వాన్యమృతాని భాసః ॥ 109

ప. వి. దూరే - అపి - తత్తావకగానపానాత్ - లబ్ధావధిః - స్వాదురసోపభోగేః - అవజ్ఞయా - ఏవ - క్షిపతి - క్షపాయాః - పతిః - ఖలు - స్వాని - అమృతాని - భాసః.

**అర్థము:** హే ప్రియే! = ఓప్రియురాలా!, ఖలు = నిశ్చయముగా, క్షపాయాః = రాత్రికి. పతిః = భర్తయగు చంద్రుడు. భాసః = కాంతులనెడి

స్వాని = తనకు సంబంధించిన, అమృతములకు, దూరేఽపి = మిక్కిలి దూరమునందున్నను, తత్తావకగానపానాత్, తత్ = ప్రసిద్ధమును మిక్కిలి మధురమునగు, తావక = నీకుసంబంధించిన, గాన = గానమును, పానాత్ = ఆదరముతో వినుటవలన, స్వాదురసోపభోగే స్వాదురస = మధురరసమును, ఉపభోగే = అనుభవించెడి విషయమున లబ్ధావధిః. లబ్ధ = పొందబడిన, అవధిః = ఎల్లగల్గినవాడై, అవజ్ఞయైవ = అనుభవింపబడిన నీహృదయందలి మాధుర్యముకంటెను నల్ప మాధుర్యము కలిగియుండుటవలన యనాదరముచేతనో యనునట్లు, క్షిపతి = దిగువకు వదలివేయుచున్నాడు.

సమాసములు :

తత్తావకగానపానాత్ : తవ ఇదం = తావకం, తచ్చ తత్ తావకం చ = తత్తావకం. తత్తావకం చ గానం చ = తత్తావకగానం, తత్తావకగానస్య పానం = తత్తావకగానపానం. తస్మాత్ = తత్తావక గానపానాత్.

లబ్ధావధిః : లబ్ధః అవధిః యేన సః = లబ్ధావధిః.

స్వాదురసోపభోగే : స్వాదు శ్చాసౌ రసశ్చ = స్వాదురసః, స్వాదురసస్య ఉపభోగః = స్వాదురసోపభోగః, తస్మిన్ = స్వాదురసోపభోగే.

భావము :

ఓ ప్రియురాలా? రాత్రికి భర్తయగు చంద్రుడు దూరమందున్నను మధురమగు నీగానము నాదరముతో వినుటవన మాధుర్యాతిశయవిషయమున కడపటి యవధిని బొందినవాడై నీగానామృతముకంటెను నల్పమాదుర్యము కలిగి, యుండుటవలన తన వెన్నెలలనెడి యమృతములను ననాదరముచేతనో యనునట్లు దిగువకు వదలుచున్నాడు.

శ్లో. అస్మిన్న విస్మాపయతేఽయ మస్మాం
శ్చక్షుర్బభూ వై ష యదాదిపుంసః ।
తదత్రినేత్రా దుదితస్య తన్వి!
కులానురూపం కిల రూప మస్య ॥ 110

ప. వి. అస్మిన్ - న - విస్మాపయతే - అయం - అస్మాన్ - చక్షుః - బభూవ - ఏషః - యత్ - ఆదిపుంసః - తత్ - అత్రినేత్రాత్ - ఉదితస్య - తన్వి - కులానురూపం - కిల - రూపం - అస్య.

అర్థము. హే తన్వి! = ఓసుందరీ!. ఏషః = ఈచంద్రుడు, ఆదిపుంసః = ఆదిపురుషుడగు విష్ణువునకు, చక్షుః = ఎడమకన్నుగా, బభూవేతి యత్ = ఉండెననుట యేదిగలదో, అస్మిన్ = నేత్రముగానుండు విషయమున, అయం = ఈచంద్రుడు, అస్మాన్ = మనలను, న విస్మాపయతే = ఆశ్చర్యపరచుటలేదు. కిల = ఏలయనగా?, అత్రి నేత్రాత్ = అత్రిమహర్షియొక్క కంటినుండి, ఉదితస్య = పుట్టిన, అస్య = ఈచంద్రునికి, తత్ = ఆనేత్రముగానుండుట, కులాను రూపం = వంశమునకు తగినది. నేత్రమునుండి పుట్టినవాడు, నేత్ర మగుట తగినదని యర్థము. కాని నీచంద్రుడు ఆదిపురుషుడగు విష్ణువునకు కన్నగుటలో మాకు వింతలేదు.

సమాసములు :

ఆదిపుంసః : ఆదౌ పుమాన్ = ఆదిపుమాన్, తస్య = ఆదిపుంసః.
అత్రినేత్రాత్ : అత్రేః నేత్రం = అత్రినేత్రం, తస్మాత్ = అత్రి నేత్రాత్.
కులానురూపం : కులస్య అనురూపం = కులానురూపం.

భావము :

ఈచంద్రుడు ఆదిపురుషుడగు శ్రీమహావిష్ణువునకు ఎడమకన్నుగా నుండుటలో నతడు మనకాశ్చర్యమును గల్గించుటలేదు. ఏలయనగా? అత్రిమహర్షి

నేత్రమునుండి యుద్భవించెనుగదా! అట్టునేత్రమునుండి పుట్టినవాడు విష్ణువునకు నేత్రమగుట తగినదే! అది యతని కులోచితమైన ధర్మము.

శ్లో. అభిర్మృగేన్ద్రోదరి। కౌముదీభిః
క్షీరస్య ధారాభి రివ క్షణేన ।
అక్షాలి నీలీ రుచి రమ్బరస్థా
తమోమయీయం రజనీరజక్యా ॥ 111

ప. వి. అభిః - మృగేన్ద్రోదరి! కౌముదీభిః - క్షీరస్య - ధారాభిః - ఇవ - క్షణేన - అక్షాలి - నీలీ - రుచిః - అమ్బరస్థా - తమోమయీ - ఇయం - రజనీ రజక్యా.

అర్థము: హే మృగేన్ద్రోదరి! = సింహమువంటి పలుచని యుదరముగల యో దోషయస్త్రీ! రజనీరజక్యా, రజనీ = రాత్రియనెడి, రజక్యా = చాకలి దానిచే, క్షీరస్య = పాలయొక్క, ధారాభిరివ = ధారలో యనునట్లు కనబడునట్టి, అభిః = ఈ, కౌముదీభిః = వెన్నెలలచే, అమ్బరస్థా = ఆకసమునందున్నట్టి, (వస్త్రమునందున్నట్టి) తమోమయీ = చీకటి యొక్క రూపమును గలిగిన, ఇయం = ఈ, నీలీ = కాటుకవంటి నల్లని, రుచిః = కాన్తి, క్షణేన = క్షణకాలముచే, అక్షాలి = కడిగి వేయబడినది.

కలాకోశమందు___

"తైలం ఘృతేన తచ్చోష్ణజలై ర్దుగ్ధేన కజ్జలం
నాశయే దమ్బరస్థం తు మలం క్షారేణ సోష్మణా"

అని తైలమును నేయిచేతను, నేతిని వేడినీళ్ళచేతను, కాటుకను పాలచేతను, వస్త్రమందున్న మాలిన్యమును వేడితోగూడిన చవుడు మున్నగు క్షారపదార్థము చేతను దొలగింపవలయునని చెప్పబడినది.

సమాసములు :

హే మృగేన్ద్రోదరి : మృగేన్ద్రస్య ఉదర మివ ఉదరం యస్యాః సా = మృగేన్ద్రోదరీ, తస్యా స్సంబుద్ధిః = హే మృగేన్ద్రోదరి!
అమ్బరస్థా : అమ్బరే తిష్ఠతీతి = అమ్బరస్థా.

తమోమయీ : తమసః వికారః = తమోమయీ.

రజనీరజక్యా : రజన్యేవ రజకీ = రజనీరజకీ, తయా = రజనీరజక్యా.

**భావము :**

సింహమువంటి పలుచని యుదరముగల యోదమయస్త్రీ! రాత్రియనెడి చాకలిది క్షీరధారలవలె గనబడు వెన్నెలచే గగనమందున్నదియును (వస్త్రము నందున్నదియు) నగు చీకటియనెడి కాటుక రంగును క్షణమాత్రమున దొలగించినది. పైనచెప్పిన కలాకోశవచనము ననుసరించి కాటుకవన్నెను పాలచే దొలగింపవలయునట. కాన వెన్నెలలనెడి పాలచే నాకసమందలి చీకటియనెడి కాటుకవన్నెను రాత్రియనెడి చాకలిది శుభ్రపరచినదని యర్థము. అనగా వెన్నెల చక్కగా వ్యాపించుటచే గగనము శుభ్రమైనదని యాశయము.

శ్లో. పయోముచాం మేచకిమానముచ్చై-
రుచ్చాటయామాస ఋతు శ్శరద్యా ।
అపారి వామోరు! తథాఽపి కిఞ్చి
న్న ప్రోఞ్ఛితుం లాఞ్ఛనకాలిమాఽస్య॥ 112

ప. వి. పయోముచాం - మేచకిమానం - ఉచ్చైః - ఉచ్చాటయామాస - ఋతుః - శరత్ - యా - అపారి - వామోరు! - తథా - అపి - కించిత్ - న - ప్రోఞ్ఛితుం - లాఞ్ఛనకాలిమా - అస్య.

అర్థము: హే వామోరు! = అందమైన తొడలుగల యోదమయస్త్రీ!, యా = ఏ, శరత్ = శరత్తనెడి, ఋతుః = ఋతువు, పయోముచాం = వర్షర్తుమేఘములయొక్క, ఉచ్చైః = అధికమైన, మేచకిమానం = నల్లదనమును, ఉచ్చాటయామాస = తొలగించినదో, తయాఽపి = (నల్లదనమును తొలగించుటయందు సామర్థ్యము గలిగిన) ఆ శరదృతువుచేతను, అస్య = ఈచంద్రునియొక్క, లాఞ్ఛనకాలిమా = కలఙ్కరూపమైన నల్లదనము, కించిత్ = కొంచెమైనను ప్రోఞ్ఛితుం = తుడిచివేయుటకు, నాపారి = శక్యము కాలేదు. శరదృతువుచే నిర్మలమగు చంద్రునియందు నల్లనికలఙ్కము మిక్కిలి శోభించుచున్నదని యర్థము.

**సమాసములు :**

పయోముచాం : పయాంసి ముఞ్చన్తీతి = పయోముచః, తేషాం = పయోముచామ్.

హేవామోరు : వామౌ ఊరూ యస్యా స్సా = వామోరూః, తస్యా స్సంబుద్ధిః = హేవామోరు.

లాఞ్ఛనకాలిమా : లాఞ్ఛనమేవ కాలిమా = లాఞ్ఛనకాలిమా.

**భావము :**

ఓ వామోరూ! శరదృతువు మేఘములయొక్క యతిశయించిన వర్షకాలపు నల్లదనమును తొలగించినది. కాని యిట్లు నల్లదనమును దొలగించుటయందు శక్తిగల యాశరత్తు ఈచంద్రునియొక్క కలఙ్కరూపమైన నల్లదనమును దొలగింపలేక పోయినది. అనగా శరదృతువుచే నిర్మలమగు చంద్రునియందు కలఙ్కము చక్కగా శోభించుచున్నదని యర్థము.

శ్లో. ఏకాదశైకాదశరుద్రమౌలీ
నస్తం యతో యాన్తి కలాః కిమస్య ।
ప్రవిశ్య శేషాస్తు భవన్తి పఞ్చ
పఞ్చేషు తూణీమిషవోఽర్ధచన్ద్రాః ॥ 113

ప. వి. ఏకాదశ - ఏకాదశరుద్రమౌలీన్ - అస్తం - యతః - యాన్తి - కలాః - కిం - అస్య. - ప్రవిశ్య - శేషాః - తు - భవన్తి - పఞ్చ - పఞ్చేషు తూణీం - ఇషవః - అర్ధచన్ద్రాః.

అర్థము; అస్తం = అస్తపర్వతమును, యతః = పొందుచున్న, అస్య = ఈ చంద్రునియొక్క, ఏకాదశ = పదునొకండగు, కలాః = కలలు, ఏకాదశ రుద్రమౌలీన్ = పదునొకండురుద్రుల శిరములనుగూర్చి, యాన్తి = పోవుచున్నవి. శేషాః = మిగిలిన, పఞ్చతు = ఐదుకలలలో, పఞ్చేషుతూణీం, పఞ్చేషు = మన్మథునియొక్క, తూణీం = అంబులపొదిని, ప్రవిశ్య = ప్రవేశించి, అర్ధచన్ద్రాః = అర్ధచంద్రాకారములైన, ఇషవః = బాణములుగా భవన్తి = అగుచున్నవి.

**సమాసములు :**

ఏకాదశరుద్రమౌలీన్ : ఏకాదశ చ తే రుద్రాశ్చ = ఏకాదశరుద్రాః, ఏకాదశరుద్రాణాం మౌలయః = ఏకాదశరుద్రమౌలయః, తాన్ = ఏకాదశ రుద్రమౌలీన్.

పఞ్చేషుతూణీం : పఞ్చ ఇషవః యస్య సః = పఞ్చేషుః, పఞ్చేషోః తూణీ = పఞ్చేషుతూణీ, తాం = పఞ్చేషుతూణీం.

**భావము :**

అస్తమించెడి యీచంద్రునియొక్క పదునొకండు కలలు, పదునొకండు రుద్రుల శిరములను బొందుచున్నవి. తక్కిన ఐదు కలలును నర్ధచంద్రాకారపు బాణములై పంచబాణునియొక్క యంబులపొదిని పొందుచున్నవి.

శ్లో. నిరంతరత్వేన విధాయ తన్వి
తారాసహస్రాణి యది క్రియేత ।
సుధాంశు రన్యః సకలఙ్కముక్త
స్తదాత్వదాస్యశ్రియ మాశ్రయేత ॥ 114

ప. వి. నిరంతరత్వేన - విధాయ - తన్వి - తారాసహస్రాణి - యది - క్రియేత - సుధాంశుః - అన్యః - సః - కలఙ్కముక్తః - తదా - త్వదాస్యశ్రియం - ఆశ్రయేత.

అర్థము: హేతన్వి! = ఓసుందరీ!, తారాసహస్రాణి = వేలకొలది నక్షత్రములను, నిరన్తరత్వేన విధాయ = ఒండొంటికి సందులేనట్లు చేర్చి,యొకటిగ జేసి, అన్యః = మరియొక, సుధాంశుః = చంద్రుడు,యది క్రియేత = చేయబడినచో, తదా = అవుడు, సః = ఆచంద్రుడు, కలఙ్కముక్తః = (నక్షత్రములకు కలఙ్కము లేనందువలన) కలఙ్కముచే విడువబడినవాడై, త్వదాస్యశ్రియం. త్వదాస్య = నీముఖముయొక్క, శ్రియం = శోభను. ఆశ్రయేత = ఆశ్రయించును.

**సమాసములు :**

నిరన్తరత్వేన : నిర్గతం అన్తరం యేభ్యః స్తాని = నిరన్తరాణి, నిరన్తరాణాం భావః = నిరన్తరత్వం, తేన = నిరన్తరత్వేన.

తారాసహస్రాణి : తారాణాం సహస్రాణి = తారాసహస్రాణి.
కలఙ్కముక్తః : కలఙ్కాత్ ముక్తః = కలఙ్కముక్తః.
త్వదాస్యశ్రియం: తవ ఆస్యం = త్వదాస్యం, త్వదాస్యస్య శ్రీః = త్వదాస్యశ్రీః, తాం = త్వదాస్యశ్రియం.

భావము :

ఓసుందరీ! వేలకొలది నక్షత్రములను సందులేకుండునట్లు గావించి యొక టిగగూర్చి, మరియొక చంద్రుడుగా గావించినచో నప్పుడు కలంకములేని యా చంద్రుడు నీముఖశోభను బొందగలడు. నక్షత్రములకు కలఙ్కములేనందున వానితో నిర్మింపబడిన చంద్రుడును కలఙ్కరహితుడే యగునుగదా!,

శ్లో. యత్పద్మమాదిత్సతవాఽఽననీయాం
కురఙ్గలక్ష్మాచమృగాక్షిలక్ష్మీం ।
ఏకార్థలిప్సాకృత ఏష శఙ్కే
శశాఙ్కపఙ్కేరుహయోర్విరోధః ॥ 115

ప. వి. యత్ - పద్మం - ఆదిత్సు - తవ - ఆననీయాం - కురఙ్గలక్ష్మా - చ - మృగాక్షి - లక్ష్మీం - ఏకార్థలిప్సాకృతః - ఏషః - శఙ్కే - శశాఙ్కపఙ్కేరుహయోః - విరోధః.

అర్థము: హేమృగాక్షి = లేడికన్నులువంటి కన్నులుగల యోదమయన్తీ, యత్ = ఏపద్మము, తవ = నీయొక్క, ఆననీయాం = ముఖమునకు సంబంధించిన లక్ష్మీం = శోభను, ఆదిత్సు = గ్రహింపగోరినదో, కురఙ్గలక్ష్మా = మృగాఙ్కుడగు చంద్రుడును, తవ = నీయొక్క, ఆననీయాం = ముఖమునకు సంబంధించిన, లక్ష్మీం = శోభను, ఆదిత్సుః = గ్రహింపగోరెనో, తత్ = అందువలన, తయోః = ఆ, శశాఙ్కపఙ్కేరుహయోః = చంద్ర పద్మములకు, ఏషః = ఈ, విరోధః = వైరము, ఏకార్థలిప్సాకృతః. ఏకార్థ = నీయొక్కముఖశోభయనెడి యొక అర్థమును, లిప్సా = పొంద గోరికచే, కృతః = చేయబడినది. (ఇతి = అని) శఙ్కే = సందేహింతును లోకమునం దొకవస్తువునే గోరువారికి వైరము ప్రసిద్ధము. చంద్రపద్మ

ములకును వైరము ప్రసిద్ధమే. చంద్రపద్మములు రెండును ముఖశోభను గ్రహింపగోరినందువలన నారెంటికంటెను ముఖము అధికమని యర్థము.

**సమాసములు:**

ఆదిత్సు : ఆదాతు మిచ్ఛు=ఆదిత్సు.

ఆననీయాం : ఆననస్య ఇయం=ఆననీయా, తాం=ఆననీయామ్.

కురఙ్గలక్ష్మా : కురఙ్గః లక్ష్మ యస్య సః=కురఙ్గలక్ష్మా.

హే మృగాక్షి! : మృగస్య అక్షిణీవ అక్షిణీ యస్యాస్సా = మృగాక్షీ, తస్యాస్సంబుద్ధిః = హే మృగాక్షి!.

ఏకార్థలిప్సాకృతః : ఏక శ్చాసౌ అర్థశ్చ=ఏకార్థః, లబ్ధు మిచ్ఛా= లిప్సా, ఏకార్థస్య లిప్సా=ఏకార్థలిప్సా. ఏకార్థలిప్సయా కృతః=ఏకార్థ లిప్సాకృతః.

శశాఙ్కపఙ్కేరుహయోః : శశాఙ్కశ్చ పఙ్కేరుహం చ=శశాఙ్క పఙ్కేరుహే, తయోః=శశాఙ్కపఙ్కేరుహయోః.

**భావము:**

ఓ మృగాక్షీ! పద్మము నీముఖశోభను గ్రహింపగోరుచున్నది. అట్లే చంద్రుడును నీముఖశోభను గ్రహింపగోరుచున్నాడు. కాన పద్మచంద్రులకు వైరము ఒక్కవస్తువును గ్రహింపవలయుననెడి కోరికచే నేర్పడినదని నేను తలంతును. ఒక్కవస్తువునే కోరువారికి వైరము ప్రసిద్ధముగదా! పద్మచంద్రు లకును వైరము ప్రసిద్ధమే. ఆవైరమున కిదియే కారణమని నాతలంపు. అనగా పద్మచంద్రులకంటెను నీముఖము అధికమని సారాంశము.

శ్లో. లబ్ధం న లేఖప్రభుణాఽపి పాతుం
పీత్వా ముఖేన్దోరధరామృతం తే।
నిపీయ దేవైర్విఘసీకృతాయాం
ఘృణాం విధోరస్య దధే సుధాయామ్॥ 116

ప. వి. లబ్ధం - న - లేఖప్రభుణా - అపి - పాతుం - పీత్వా - ముఖేన్దోః - అధరామృతం - తే - నిపీయ - దేవైః -విఘసీకృతాయాం-ఘృణాం- విధోః - అస్య - దధే - సుధాయాం.

అర్థము: హే ప్రియే! = ఓ ప్రియురాలా!, (అహం = నేను) దేవైః = దేవతలచేత, విఘసీకృతాయాం = నిశ్శేషముగా త్రాగి మిగిలింపబడినట్టి, అస్య = ఈచంద్రునియొక్క, సుధాయాం = ఉచ్ఛిష్టమైన అమృతము నందు. లేఖప్రభుణాపి = దేవతల ప్రభువగు నింద్రునిచేతను, పాతుం = పానము చేయుటకు, న లబ్ధం = లభించనటువంటి, తే = నీయొక్క, ముఖేన్దోః = ముఖచంద్రునియొక్క, అధరామృతం = పెదవియందలి యమృతమును, నిపీయ = పానము గావించి, ఘృణాం = జుగుప్సను, అనగా ఏవగింపును, దధే = వహింతును.

**సమాసములు ;**

లేఖప్రభుణా : లేఖానాం ప్రభుః = లేఖప్రభుః, తేన = లేఖప్రభుణా.
ముఖేన్దోః : ముఖమిందు రివ = ముఖేన్దుః, తస్య = ముఖేన్దోః.
అధరామృతం : అధరస్య అమృతం = అధరామృతం, తత్ = అధరామృతం.

విఘసీకృతాయాం : అవిఘసః విఘసః సమ్పద్యమానః కృతా, విఘసీకృతా, తస్యాం = విఘసీకృతాయామ్.

**భావము ;**

ఓ ప్రియురాలా! నీవు స్వయంవరకాలమందు వరించనందువలన ఇంద్రుని కినైతము నీ ముఖ చంద్రుని యధరామృతము దుర్లభమైనది. అట్టి నీ ముఖ చంద్రుని యధరామృతమును గ్రోలినట్టి నేను దేవతలందరు పానము గావించి మిగిల్చినట్టి యుచ్ఛిష్టమగు చంద్రుని పానముచేయుట ప్రసిద్ధము. అనగా చంద్రుని యమృతముకంటెను నీముఖచంద్రుని యధరామృతము శ్రేష్ఠ మన్ని యాశయము.

శ్లో. ఏనం స బిభ్ర ద్విధుముత్తమాంగే
గిరీన్ద్రపుత్రీపతి రోషధీశం।
అశ్నాతి ఘోరం విష మబ్ధిజన్మ
ధత్తే భుజఙ్గఞ్చ విముక్తశఙ్కః॥ 117

ప. వి. ఏనం - సః - బిభ్రత్ - విధుం - ఉత్తమాంగే - గిరీన్ద్రపుత్రీపతిః - ఓషధీశమ్ - అశ్నాతి - ఘోరం - విషం - అబ్ధిజన్మ - ధత్తే - భుజఙ్గం - చ - విముక్తశఙ్కః.

అర్థము: సః = ఆ. గిరీన్ద్రపుత్రీపతిః. గిరీన్ద్రపుత్రీ = పర్వతరాజ పుత్రికయగు పార్వతియొక్క, పతిః = భర్తయైన శివుడు, ఏనం = ఈ, ఓషధీశం = ఓషధులకు భర్తయగు. విధుం = చంద్రుని, ఉత్తమాఙ్గే = శిరమునందు, బిభ్రత్ = వహించుచు, అబ్ధిజన్మ = సముద్రమున బుట్టిన. ఘోరం = భయఙ్కరమైన, విషం = విషమును అనగా, హాలాహలమును, అశ్నాతి = తినుచున్నాడు, విముక్తశఙ్కః. విముక్త = విడువబడిన, శఙ్కః = భయము గల్గినవాడై, భుజఙ్గం చ = వాసుకిసర్పమును సైతము, ధత్తే = ధరించుచున్నాడు.

**సమాసములు :**

గిరీన్ద్రపుత్రీపతిః : గిరీణాం ఇన్ద్రః = గిరీన్ద్రః, గిరీన్ద్రస్య పుత్రీ = గిరీన్ద్రపుత్రీ. గిరీన్ద్రపుత్ర్యాః పతిః = గిరీన్ద్రపుత్రీపతిః.
ఓషధీశం : ఓషధీనా మీశః = ఓషధీశః, తం = ఓషధీశం.
అబ్ధిజన్మ : అబ్ధేః జన్మ యస్య తత్ = అబ్ధిజన్మ, తత్ = అబ్ధిజన్మ.
విముక్తశఙ్కః : విముక్తాశఙ్కాః యస్మాత్సః = విముక్తశఙ్కః.

**భావము :**

పర్వతరాజపుత్రికకు భర్తయగు శివుడు ఓషధులకు రాజగు నీచంద్రుని శిరమున దాల్చియు, సముద్రమం దుద్భవించిన ఘోరమగు హాలాహల విషమును దినుచున్నాడు. ఎట్టిభయములేక సర్పరాజగు వాసుకిని భూషణముగా ధరించి

యున్నాడు. ఓషధీశుని శిరమున ధరించుటవలననే యెట్టిభయములేక విషమును దినుచున్నాడనియు సర్పమును ధరించు చున్నాడనియు నుత్ప్రేక్ష.

శ్లో. నాఽస్య ద్విజేన్ద్రస్య బభూవ పశ్య
దారాన్ గురో ర్యాతవతోఽపి పాతః ।
ప్రవృత్తయోఽప్యాత్మమయప్రకాశాన్
న హ్యన్తి న హ్యన్తిమదేహమాప్తాన్ ॥ 118

ప. వి. న - అస్య - ద్విజేన్ద్రస్య - బభూవ - పశ్య - దారాన్ - గురోః - యాతవతః - అపి - పాతః - ప్రవృత్తయః - అపి - ఆత్మమయ ప్రకాశాన్ - నహ్యన్తి - న - హి - అన్తిమదేహం - ఆప్తాన్.

అర్థము: ద్విజేన్ద్రస్య=ద్విజరాజగు, అస్య=ఈచంద్రునికి, గురోః=గురువైన, బృహస్పతియొక్క, దారాన్=భార్యను, యాతవతోఽపి=పొందినను గురుతల్పమును బొందినను, పాతః=స్వర్గమునుండి పతనము, మరియు పాతిత్యము, న బభూవ = కలుగలేదు, పశ్య = చూడుము, ఇది ఆశ్చర్యము. లేదా యిది యుక్తమే. ప్రవృత్తయోఽపి=ధర్మాధర్మము లను మూలములుగా గల్గిన ప్రయత్నములు గూడ, ఆత్మమయప్రకాశాన్, ఆత్మమయ = ఆత్మస్వరూపమే, ప్రకాశాన్ = ప్రకాశముగా గలిగిన యనగా ఇతరప్రకాశముల నపేక్షింపని స్వప్రకాశరూపులను లేదా పరమాత్మయే ప్రకాశముగా గలిగినవారిని, అనగా పరమాత్మస్వరూప మున కంటె భిన్నమైన ప్రకాశము నరయని వారిని, అనగా స్వప్రకాశాత్మ వాదులగు బ్రహ్మజ్ఞానులను, అంతిమదేహం=తేజోరూపశరీరమును గాని, పూర్ణత్వమును గాని, ఆప్తాన్ = పొందినవారిని, మరియు వెంటనే లభ్యమగు మోక్షమును బట్టి, వెనుకటి శరీరప్రవాహములో చివరిశరీర మును బొందిన జీవన్ముక్తులగు పురుషులను, హి=ఎందువలన, శుభాశుభ ఫలము లనెడి బన్ధములతో, న నహ్యన్తి = బంధింపవు, కాన "తేషాం తేజోవిశేషేణ ప్రత్యవాయో న విద్యతే" యను ప్రమాణము ననుసరించి తేజోరూపుడైన చంద్రునకు పతనమేర్పడక పోవుట యుక్తమే. కాన నిట నాశ్చర్యము లేదు. చంద్రుడును నాత్మమయ ప్రకాశుడై యంతిమదేహ ప్రాప్తిచే బూర్ణత్వము నొందినవాడని యర్థము.

**సమాసములు :**

ద్విజేన్ద్రస్య : ద్విజానాం ఇన్ద్రః = ద్విజేన్ద్రః, తస్య = ద్విజేన్ద్రస్య.

ఆత్మమయప్రకాశాన్ : ఆత్మనః రూపం యస్య సః = ఆత్మమయః, ఆత్మమయః ప్రకాశః యేషాం తే = ఆత్మమయప్రకాశాః, తాన్ = ఆత్మమయప్రకాశాన్.

అన్తిమదేహం : అన్తిమ శ్చాసౌ దేహశ్చ = అన్తిమదేహః, తం = అన్తిమదేహం.

**భావము :**

ద్విజరాజగు చంద్రుడు గురుభార్యను పొందియు స్వర్గమునుండి పతనమును గాని, పాతిత్యమును గాని పొందలేదు. ఇది యాశ్చర్యకరమైన విషయము. "ద్విజేన్ద్రు" డనుటవలన ద్విజేన్ద్రు డట్టి నీచమైన పనిని జేయరాదను నర్థము సూచితము. లేదా యిది యుక్తమే. ప్రాణివర్గమునకు కలుగు ప్రయత్నములు వారి పుణ్యాపుణ్యములవలన నేర్పడుచుండును. అట్టి ప్రయత్నములవలన నేర్పడు శుభాశుభఫలములు ఆత్మమయప్రకాశము గల్గిన వారి ననగా నితరప్రకాశముల నపేక్షింపని ప్రకాశస్వరూపులైనవారై అనాదిశరీరప్రవాహములో చివరిశరీరమును బొందుటచే బూర్ణత్వమును బడసి జీవన్ముక్తులగు వారిని బంధింపనేరవు. చంద్రుడును నాత్మమయప్రకాశుడై యన్తిమ దేహమును బొంది పూర్ణత్వమును బడసినవాడు కాన వానిని గురుభార్యాగమనమువంటి యధర్మము బంధింపలేదని యాశయము.

శ్లో. స్వధాకృతం తత్తనయైః పితృభ్యః
శ్రద్ధాపవిత్రం తిలచిత్ర మమ్భః ।
చన్ద్రం పితృస్థానతయోపతస్థే
తదఙ్గరోచిః ఖచితా సుధేవ ॥ 119

ప. వి. స్వధాకృతం - తత్ - తనయైః - పితృభ్యః - శ్రద్ధాపవిత్రం - తిలచిత్రం - అమ్భః - చంద్రం-పితృస్థానతయా-ఉపతస్థే - తదఙ్గరోచిః ఖచితా - సుధా - ఇవ.

అర్థము: తనయైః = పుత్రులచే, శ్రద్ధాపవిత్రం, శ్రద్ధా = పరలోకముందనెడి యాస్తికబుద్ధిచే నిచ్చుటవలన, పవిత్రం = పవిత్రమైనదియును, తిల = నల్లనువ్వులచే, చిత్రం = మిశ్రితమైనదై, పితృభ్యః = పితృదేవతలకై, స్వధాకృతం = సమర్పితమైన. యత్ = ఏ, అమ్భం = ఉదకము, "చన్ద్రో వై పితృలోకః" యను శ్రుతి ననుసరించి, పితృస్థానతయా = పితృస్థానమగుటచే, చన్ద్రం = పితృలోకమైన చంద్రుని, ఉపతస్థే = చేరినదో, తత్ = అ నల్లనినువ్వులతో మిశితమైన యుదకమే, అఙ్కరోచిః ఖచితా, అఙ్క = కళంకము యొక్క, రోచిః = కాంతితో, ఖచితా = మిళితమైన, సుధేవ = అమృతమే (యైనది). నల్లనూవులే కలఙ్కము. వానితో గలిసిన యుదకమే యమృతము. కాన కలఙ్కము వేఱు కాదు, అమృతము వేఱు కాదని యర్థము.

**సమాసములు :**

స్వధాకృతం : స్వధా కృతం = స్వధాకృతం.

శ్రద్ధాపవిత్రం : శ్రద్ధయా పవిత్రం = శ్రద్ధాపవిత్రమ్.

తిలచిత్రం : తిలైః చిత్రం = తిలచిత్రం.

పితృస్థానతయా : పితుః స్థానం = పితృస్థానం, పితృస్థానస్య భావః = పితృస్థానతా, తయా = పితృస్థానతయా.

అఙ్కరోచిఃఖచితా : అఙ్కస్య రోచిః = అఙ్కరోచిః, అఙ్కరోచిషా ఖచితా = అఙ్కరోచిఃఖచితా.

**భావము :**

పుత్రులు పరలోకమున్నదనెడి యాస్తిక్యబుద్ధితో నొసంగుటచే పవిత్రమైనట్టి తిలోదకము పితృదేవతలకు సమర్పింపబడినదై, పితృలోకమైన చంద్రునితో గలియుచున్నది. ఆనల్లనువ్వులతో గూడిన యుదకమే కలఙ్కమై దానికాంతితో మిశ్రితమై యమృతమైనది. కాన నల్లనువ్వులే కలఙ్కము. వానితో గూడిన జలమే యమృతము. కాన కలఙ్కముగాని యమృతముగాని భిన్నములు కావు.

శ్లో. పశ్యోచ్చసౌధస్థితిసౌఖ్యలక్ష్యే
త్వత్కేలికుల్యామ్బుని బిమ్బమిన్దోః ।
చిరం నిమజ్జ్యేహ సతః ప్రియస్య
భ్రమేణ యచ్చుమ్బతి రాజహంసీ ॥ 120

ప. వి. పశ్య - ఉచ్చసౌధస్థితిసౌఖ్యలక్ష్యే - త్వత్కేలికుల్యామ్బుని - బిమ్బం - ఇన్దోః - చిరం - నిమజ్జ్య - ఇహ - సతః - ప్రియస్య - భ్రమేణ - యత్ - చుమ్బతి - రాజహంసీ.

అర్థము. హేప్రియే! = ఓప్రియురాలా!, త్వం = నీవు, ఉచ్చసౌధస్థితసౌఖ్య లక్ష్యే, ఉచ్చ = ఎత్తైన, సౌధ = మేడయందలి, స్థితి = ఉనికివలని, సౌఖ్య = సుఖముతో, లక్ష్యే = నిర్విఘ్నముగా చూడదగిన, త్వత్కేలికుల్యామ్బుని, త్వత్ = నీయొక్క, కేలి = క్రీడార్థమైన, కుల్యా = సరస్సుయొక్క, అమ్బుని = ఉదకమునందు, ఇందోః = చంద్రుని యొక్క, బిమ్బం = బింబమును పశ్య = చూడుము. రాజహంసీ = ఆడురాజహంస, ఇహ = ఈసరస్సునందలి జలమునందు, నిమజ్జ్య = మునిగి, చిరం = చాలాకాలము, సతః = లోపలనుంటున్న, ప్రియస్య = ప్రియుడైన రాజహంసయొక్క, భ్రమేణ = భ్రమతో, యత్ = ఏచంద్రబింబమును, చుమ్బతి = ముద్దిడుకొనుచున్నది.

సమాసములు :

ఉచ్చసౌధస్థితిసౌఖ్యలక్ష్యే : ఉచ్చ శ్చాసౌ సౌధశ్చ = ఉచ్చసౌధః, ఉచ్చసౌధే స్థితిః = ఉచ్చసౌధస్థితిః, ఉచ్చసౌధస్థిత్యా సౌఖ్యం = ఉచ్చసౌధస్థితిసౌఖ్యం, ఉచ్చసౌధస్థితిసౌఖ్యేన లక్ష్యం = ఉచ్చసౌధ స్థితసౌఖ్యలక్ష్యం, తస్మిన్ = ఉచ్చసౌధస్థితిసౌఖ్యలక్ష్యే.
త్వత్కేలికుల్యామ్బుని : కేలేః కుల్యా = కేలికుల్యా, తవ కేలి కుల్యా = త్వత్కేలికుల్యా, త్వత్కేలికుల్యాయాః అమ్బు = త్వత్కేలి కుల్యామ్బు, తస్మిన్ = త్వత్కేలికుల్యామ్బుని.
రాజహంసీ : హంసీనాం రాజ్ఞీ = రాజహంసీ.

**భావము :**

ఓ ప్రియురాలా! నీవు ఉన్నతమైన మేడపై నిలిచి సుఖముగా జూడదగినట్టి నీ క్రీడాసరోవరపు జలమునందు చన్ద్రబింబమును చూడుము. ఈ క్రీడా సరోవరమునందు మునిగి చాలాకాలము లోపలనున్న తన ప్రియుడగు రాజహంస యను భ్రమతో నాచన్ద్రబింబమును రాజహంసి ముద్దిడుకొనుచున్నది.

శ్లో. సౌవర్గవర్గై రమృతం నిపీయ
కృతేఽహ్ని తుచ్ఛః శశలాఞ్ఛనోఽయమ్।
పూర్ణేఽమృతానాం నిశి తేఽత్ర నద్యాం
మగ్నః పునః స్యాత్ప్రతిమాచ్ఛలేన ॥ 121

ప. వి. సౌవర్గవర్గైః - అమృతం - నిపీయ - కృతే - అహ్ని - తుచ్ఛః - శశలాఞ్ఛనః - అయం - పూర్ణే - అమృతానాం - నిశి - తే - అత్ర - నద్యాం - మగ్నః - పునః - స్యాత్ - ప్రతిమాచ్ఛలేన.

**అర్థము:** సౌవర్గవర్గైః, సౌవర్గ = స్వర్గమునందు దేవతలయొక్క, వర్గైః = సమూహముచే, అమృతం = అమృతమును, నిపీయ = త్రాగి, అహ్ని = పగటియందు, తుచ్ఛః = శూన్యుడుగా, కృతః = చేయబడిన, అయం = ఈ, శశలాఞ్ఛనః = శశాఙ్కుడగు చంద్రుడు, నిశి = రాత్రియందు, తే = నీయొక్క, అత్ర నద్యాం = ఈ క్రీడా నదియందు, ప్రతిమాచ్ఛలేన = ప్రతిబింబముయొక్క నెపముతో, మగ్నః = మునిగినవాడై, పునః = మరల, అమృతానాం = జలములచేతను, అమృతములచేతను, పూర్ణః = నిండినవాడుగను, స్యాత్ = అగును (అని నేను భావింతును). పగటియందు రిక్తుడుగా జేయబడినను మరల క్రమముగా నమృతముతో నిండినవాడై, రాత్రియందు నీ క్రీడానదియందు ప్రతిబింబపు వ్యాజముచే మునిగియుండును. అనగా మరల పానము చేయుదురనెడి భయముచేతనో యనునట్లు పరుగిడి దాగి యుండుననియు నేను భావింతునని యర్థము.

**సమాసములు :**

సౌవర్గవర్గైః : స్వర్గే భవాః = సౌవర్గాః, సౌవర్గాణాం వర్గాః = సౌవర్గవర్గాః, తైః = సౌవర్గవర్గైః.

ప్రతిమాచ్ఛలేన : ప్రతిమాయాః ఛలం = ప్రతిమాచ్ఛలం, తేన = ప్రతిమాచ్ఛలేన.

**భావము :**

దేవతల బృన్దములు, అమృతమును త్రాగుటచే తుచ్ఛుడుగా నవగా పిప్పిగా చేయబడిన యీచంద్రుడు క్రీడానదియందు ప్రతిబింబమనెడి వ్యాజముతో మునిగిన వాడై మరల నమృతముంచే పూర్ణుడై యుండునని నేను భావింతును. లేదా పగలు నిస్సారముగా జేయబడినను నీచంద్రుడు మరల క్రమముగా నమృతముచే నిండినవాడై రాత్రియందు నీక్రీడానదియందు ప్రతిబింబమను వ్యాజమున మునింగిన వాడై మరల యమృతమును పానము జేయుదురేమో యను భయముచే పరుగెత్తి పోయి దాగినవాడై యుండునని నేను భావింతును.

శ్లో. సమం సమేతే శశినః కరేణ
ప్రసూనపాణావిహ కైరవిణ్యాః ।
వివాహలీలా మనయో రివాహ
మధుచ్ఛలత్యాగజలాభిషేకః ॥ 122

స. వి. సమం - సమేతే - శశినః - కరేణ - ప్రసూనపాణౌ - ఇహ - కైరవిణ్యాః - వివాహలీలాం - అనయోః - ఇవ - ఆహ - మధుచ్ఛలత్యాగజలాభిషేకః.

అర్థము: ఇహ = ఈనీయొక్క క్రీడానదియందు, కైరవిణ్యాః = కలువయొక్క, ప్రసూనపాణౌ, ప్రసూన = పుష్పరూపమైన, పాణౌ = హస్తము, శశినః = చంద్రునియొక్క, కరేణ = కిరణముతో, (హస్తముతో) సమం = కూడ, సమేతే సతి = కలియగా, మధుచ్ఛలత్యాగజలాభిషేకః, మధు = తేనెయనెడి, లేదా పుష్పరసమనెడి ఛల = వ్యాజము

గలిగిన, త్యాగజం = కన్యాదానసంకల్పోదకముచే, అభిషేకః = అభిషేకము, అనయోః = చంద్రునికిని కలువతీగెకును, వివాహలీలాం = వివాహవిలాసమును, ఆహేవ = చెప్పుచున్నదో యనునట్లున్నది, చన్ద్రికిరణములు సోకినంతటనే కలువ వికసించినది. మకరందముతో నిండినది గూడనైనది, వివాహమునం దిరువురి చేతులను కలుపుట చేతు లందు దానజలాభిషేకము చేయుట జరుగును.

సమాసములు :

ప్రసూనపాణౌ : ప్రసూనం పాణౌ యస్యాః సః = ప్రసూనపాణిః, తస్మిన్ = ప్రసూనపాణౌ.

వివాహలీలాం : వివాహస్య లీలా = వివాహలీలా, తాం = వివాహలీలామ్.

మధుచ్ఛలత్యాగజలాభిషేకః : మధునః ఛలం యస్య తత్ = మధుచ్ఛలం, త్యాగస్య జలం = త్యాగజలం, మధుచ్ఛలం చ తత్ త్యాగజలం చ = మధుచ్ఛలత్యాగజలం, మధుచ్ఛలత్యాగజలస్య అభిషేకః = మధుచ్ఛలత్యాగజలాభిషేకః.

భావము :

ఈ క్రీడానదియందు కలువతీగెయొక్క పూవనెడి హస్తము చంద్రుని కిరణముచేతను (హస్తముచేతను) కలియగా పుష్పరసమునెడి నెపము గలిగిన కన్యాదానసంకల్పోదకముతో, నవి తడియుట యారెంటికిని, వివాహలీలను సూచించుచున్నదో యనునట్లున్నది. వివాహకాలమున కన్యాదానము జేయునపుడు త్యాగజలము విడువబడును. ప్రకృతము కలువతీగెకు చంద్రునితో జరుపు నీవివాహమునందు కలువపూపునందలి మకరందమే త్యాగజలముగా నున్నదని యాశయము.

శ్లో. వికాసినీలాయతపుష్పనేత్రా
మృగీయ మిన్దీవరిణీ వనస్థా
విలోకతే కాన్తమిహోపరిష్టా
న్మృగం తవైషాఽఽననచన్ద్రభాజమ్ ॥ 123

ప. వి. వికాసినీలాయతపుష్పనేత్రా - మృగీ - ఇయం - ఇన్దీవరిణీ - వనస్థా - విలోకతే - కాన్తం - ఇహ - ఉపరిష్టాత్ - మృగం - తవ - ఏషా - ఆననచన్ద్రభాజమ్.

అర్థము: హేప్రియే! = ఓ ప్రియురాలా!, ఇహ = ఈనీక్రీడానదియందు, వనస్థా = జలమందు నివసించునదియు, మరియు నడవియందు వసించునదియు, తథా = అట్లే, వికాసినీలాయతపుష్పనేత్రా, వికాసి = వికసించిన, నీల = నల్లని, ఆయత = విశాలమైన, పుష్ప = పూవులనెడి, నేత్రా = కన్నులు గలదియు,నట్టి పుష్పములవంటి కన్నులుగలదియునగు, ఇయం = ఈ ప్రత్యక్షదృశ్యమైన, ఇందీవరిణీ = నల్లకలువతీగె. యస్మాత్ = ఎందువలన, మృగీ = వనమందుండుటవలన వికాసినీలాయతపుష్పనేత్రములు గలిగియుండుటవలన నాడు జింకయైనచో, తత్ = అందువలన, నానల్లకలువ తీగెయొక్క రూపమునందున్న యాడుజింక, ఆననచన్ద్రభాజం, ఆనన = నీముఖమనెడి, చన్ద్ర = చంద్రుని, భాజం = పొందిన, కాన్తం = సున్దరమైన, మరియు తనకు సజాతీయమైనదియు. తనకు ప్రియమైనదియు నగు, మృగం = జింకను. ఉపరిష్టాత్ = పైన, విలోకతే = చూచుచున్నది. వికసితములగు కుసుమనేత్రములు పైకి ప్రసరింపబడినవిగా గానబడును. కాన తరచుగా చంద్రునియందున్న తనప్రియుడైన మృగమును నాడు జింక చూచుచున్నదని యర్థము. నీముఖమనెడి చంద్రునియం దున్నది యును సవి చంద్రుడగుటచే నచ్చట నూహింపదగినదియునగు మృగమును బై భాగమున జూచుచున్నదని యర్థము. నీవు మేడపైనున్నావు ఈ యాడుజింక దిగువనున్నది. "న స చన్ద్రభాజం" అని పదవిభాగము గావించుకొనినచో చంద్రునియందున్న తనప్రాణేశుడగు మృగమును పై ప్రదేశమున "న పశ్యతీతి న" చూడలేదనుటలేదు. అనగా తప్పక చూచు చున్నదని యర్థము. వనమందున్న యాడుజింక తననీలాయతనేత్రమును బఱచినదై, తనప్రియుడగు మృగమునకై ఇటునటు చూచుచున్నదనిగాని యర్థము.

**సమాసములు :**

వికాసినీలాయతపుష్పనేత్రా : నీలం చ తత్ ఆయతం చ = నీలాయతం. నీలాయతం చ తత్ పుష్పం చ = నీలాయతపుష్పః, వికాసి చ తత్ నీలాయత పుష్పం చ = వికాసినీలాయతపుష్పం. వికాసి నీలాయతపుష్ప మేవ నేత్రం యస్యాస్సా = వికాసినీలాయతపుష్పనేత్రా.

ఇన్దీవరిణీ : ఇన్దీవరం అస్యాః అస్తీతి = ఇందీవరిణీ.

వనస్థా : వనే తిష్ఠతీతి = వనస్థా.

ఆననచన్ద్రభాజం : ఆననమేవ చన్ద్రః = ఆననచన్ద్రః, ఆననచన్ద్రం భజతీతి = ఆననచన్ద్రభాక్, తం = ఆననచన్ద్రభాజం.

**భావము :**

ఓ ప్రియురాలా! నీ క్రీడానదియందు జలవాసినియును ఆరణ్యవాసినియును నట్లే వికసించినదియును నీలివర్ణముగలిగి వెడల్పైనపూవనెడి కన్నులుగలదియు నగు నీనల్లకలువతీగె వైధర్మ్యములననుసరించి యాడుజింకయై నీముఖముతో సమానుడైన చంద్రునియందున్నదియును సున్దరమైనదియును తనకు సజాతీయమైనదియును తనకుప్రియుడునగు మగజింకకై పైకిచూచుచున్నదని యాశయము.

శ్లో. తపస్యతా మమ్బుని కైరవాణాం
సమాధిభఙ్గే విబుధాఙ్గనాయాః ।
అవైమి రాత్రేరమృతాధరోష్ఠం
ముఖం మయూఖస్మితచారుచన్ద్రమ్ ॥ 124

ప. వి. తపస్యతామ్ - అమ్బుని - కైరవాణాం - సమాధిభఙ్గే - విబుధాఙ్గనాయాః - అవైమి - రాత్రేః - అమృతాధరోష్ఠం - ముఖం - మయూఖస్మిత చారుచన్ద్రమ్.

అర్థము: హే ప్రియే! = ఓ ప్రియురాలా, అమ్బుని = జలమునందు, (ఎల్లపుడు నివసించుటవలన) తపస్యతాం = తపస్సుచేయునట్టి, కైరవాణాం = కలువల యొక్క, సమాధేః = పగలు ముడుచుకొనిపోవుటయనెడి ధ్యానమునకు, భఙ్గే = భఙ్గమువిషయమున, విబుధాఙ్గనాయాః = అప్సరయొక్క రూపము

గల, రాత్రేః = రాత్రికి, చన్ద్రం = చన్ద్రుని, అమృతారోధష్ఠం, అమృత = అమృతముతో గూడిన, అధరోష్ఠం = క్రిందిపెదవిగల్గిన, మయూఖస్మితచారు, మయూఖ = కిరణములనెడి, స్మిత = చిరునగవుతో. చారు = రమ్యమైన, ముఖం = ముఖముగా, అవైమి = తెలుసుకొనుచున్నాను.

**సమాసములు :**

సమాధిభఙ్గే : సమాధేః భఙ్గః = సమాధిభఙ్గః. తస్మిన్ = సమాధిభఙ్గే.

విబుధాఙ్గనాయాః : విబుధానాం అఙ్గనా = విబుధాఙ్గనా, తస్యాః = విబుధాఙ్గనాయాః.

అమృతాధరోష్ఠం : అమృతమేవ అధరః ఓష్ఠః యస్య తత్ = అమృతాధరోష్ఠమ్, తత్ = అమృతాధరోష్ఠం.

**భావము :**

ఓ ప్రియురాలా! జలమం దెల్లప్పుడునుండుటవలన తపస్సు చేయుచున్నట్లున్న కలువలు వగలు ముడుచుకొనిపోవుటవలన ధ్యానము గావించువానివలె నున్నవి. అవి రాత్రులందు వికసించుటవలన ధ్యానభఙ్గమును బొందినవానివలె నున్నవి. అట్లు వానికి ధ్యానభఙ్గ మొనరించినది రాత్రియనెడి యప్సరస. అట్టి అప్సరసకు చంద్రుడు, అమృతంపుక్రిందిపెదవిని గలిగినదై యతని కిరణములనెడి చిరునగవుతో నందమైనట్టి ముఖముగా నున్నాడు. అని నేను భావింతును.

శ్లో. అల్పాఙ్కపఙ్కా విధుమణ్డలీయం
పీయూషనీరా సరసీ స్మరస్య।
పానా త్సుధానామజలేఽప్యమృత్యుం
చిహ్నం బిభర్త్యత్ర భవం స మీనమ్॥ 125

ప. వి. అల్పాఙ్కపఙ్కా - విధుమణ్డలీ - ఇయం - పీయూషనీరా - సరసీ - స్మరస్య - పానాత్ - సుధానాం - అజలే - అపి - అమృత్యుం - చిహ్నం - బిభర్తి - అత్ర - భవం - సః - మీనమ్.

అర్థము: అల్పాఙ్కపఙ్కా, అల్ప = కొద్దియైన, అఙ్క = కలఙ్కమే, పఙ్కా = బురదగా గలిగినదియు, పీయూషనీరా, పీయూష = అమృతమనెడి,

నీరా = ఉదకము కలిగినదియునగు. ఇయం = ఈ, విధుమణ్డలీ = చన్ద్రమణ్డలము, స్మరస్య = మన్మథునకు, సరసీ = విశాలమైనకొలను, (కావుననే) సః = ఆ స్మరుడు, అత్ర = ఈచంద్రుడనెడిమడుగునందు, భవం = ఉత్పన్నమైన, సుధానాం = ఈచంద్రునికి సంబంధించిన యమృతములను, పానాత్ = త్రాగుటవలన, అజలేఽపి = జలములేనట్టి ప్రదేశమునందును, అమృత్యుం = మరణరహితమైన, మీనం = మీనమనెడి, చిహ్నం = చిహ్నమును, బిభర్తి = ధరించుచున్నది. చేపలు జలములులేనిచోట చచ్చుచున్నవి. కానిమన్మథుని ధ్వజమైన చేప చనిపోవుటలేదు. అది చంద్రామృత సరస్సున బుట్టుటవలనను నెల్లప్పుడు నమృతపానము గావించుటవలన నుదకములేక పోయినను మరణములేక యున్నదని యర్థము.

సమాసములు :

అల్పాఙ్కపఙ్కా : అల్పశ్చాసౌ అఙ్కశ్చ = అల్పాఙ్కః, అల్పాఙ్క ఏవపఙ్కః యస్యాంసా = అల్పాఙ్కపఙ్కా.

విధుమణ్డలీ : విధోః మణ్డలీ = విధుమణ్డలీ.

పీయూషనీరా : పీయూషమేవ నీరం యస్యాస్సా = పీయూషనీరా.

అజలే : అవిద్యమానం జలం యస్మిత్ తత్ = అజలం, తస్మిన్ = అజలే.

భావము ;

కొలనిపాటి కలంకమనెడి యడుసుగలదియు యమృతమనెడి యుదకము గలదియునగు నీచంద్రమండలము మన్మథునకు కొలను కావుననే యామన్మథుడు ఈకొలనులో జన్మించి యమృతపానముచే నుదకములేనట్టి ప్రదేశమందును మరణమునొందక మీనమనెడి ధ్వజమును ధరించుచున్నాడు. సాధారణముగా చేప నీరులేనిచోట మరణించును. కాని యిట చంద్రామృతపానముచే నాచేప మరణించలేదని యర్థము.

శ్లో. తారాస్థిభూషాశశిజహ్నుజాభృ
చ్ఛంద్రాంశుపాంసుచ్ఛురితద్యుతిర్ద్యౌః ।
ఛాయాపథచ్ఛద్మఫణీన్ద్రహారం
స్వంమూర్తిమాహస్ఫుటమష్టమూర్తేః ॥ 126

ప. వి. తారాస్థిభూషా - శశిజహ్నుజాభృత్ - చంద్రాంశుపాంసుచ్ఛురితద్యుతిః - ద్యౌః - ఛాయాపథచ్ఛద్మఫణీన్ద్రహారా - స్వాం - మూర్తిమ్ - ఆహ - స్ఫుటమ్ - అష్టమూర్తేః.

అర్థము తారాస్థిభూషా, తారా = నక్షత్రములనెడి. అస్థి = ఎముకలను, భూషా = భూషణముగా గలదియు, శశిజహ్నుజాభృత్, శశి = చంద్రుడనెడి, జహ్నుజాభృత్ = గంగగలదియు, (చంద్రుని గంగను గలదియు) చంద్రాంశుపాంశుచ్ఛురితద్యుతిః, చంద్రాంశు = చన్ద్రకిరణములనెడి. పాంశు = భస్మవుధూళితో, ఛురిత = వ్యాప్తమైన, ద్యుతిః = కాంతిగలది యును, ఛాయాపదచ్ఛద్మపణీన్ద్రహారా, ఛాయావథ = ఆకసమందు, దక్షిణమునుండి యుత్తరమునకు వ్యాపించిన దేవమార్గమనియు. పాలవెల్లి యనియు బిలువబడు తెల్లనిరేఖయను, ఛద్మ = నెపముగల్గిన, ఫణీన్ద్ర = వాసుకినే, హారా = హారముగాగల్గినదియువగు, ద్యౌః = ఆకసము, స్వాం = తన్ను, అష్టమూర్తేః(పైవిశేషణములచే నేర్పడిన) శివునియొక్క, మూర్తిం = శరీరమునుగా, ఆహ = చెప్పుచున్నది, స్ఫుటం = స్పష్టము.

**సమాసములు :**

తారాస్థిభూషా : తారాఏవఅస్థీని = తారాస్థీని, తారాస్థీని భూషాః యస్యాః స్సా = తారాస్థిభూషా.

శశిజహ్నుజాభృత్ : జహ్నోః జాయతఇతి = జహ్నుజా, శశ్యేవ జహ్నుజా = శశిజహ్నుజా, శశిజహ్నుజాంబిభర్తీతి = శశిజహ్నుజాభృత్, (లేదా) శశీచజహ్నుజాచ = శశిజహ్నుజే, శశిజహ్నుజేబిభర్తీతి = శశిజహ్నుజాభృత్.

చంద్రాంశుపాంసుచ్ఛురితద్యుతిః : చన్ద్రస్యఅంశవః = చంద్రాంశవః, చంద్రాంశ ఏవ పాంసవః = చంద్రాంశుపాంసవః, చంద్రాంశుపాంసుభిః ఛురితాద్యుతిఃయస్యాసః = చంద్రాంశుపాంసుచ్ఛురితద్యుతిః.

ఛాయాపథచ్ఛద్మఫణీన్ద్రహారా : ఛాయాయాః పన్థాః = ఛాయాపథః ఛాయాపథస్యఛద్మ యస్య సః = ఛాయాపథచ్ఛద్మా, ఫణినామిన్ద్రః = ఫణీన్ద్రః, ఛాయాపథచ్ఛద్మాచాసౌఫణీన్ద్రశ్చ = ఛాయాపథచ్ఛద్మపణీన్ద్రః, ఛాయాపథచ్ఛద్మపణీన్ద్రఃహారః యస్యాస్సా = ఛాయాపథచ్ఛద్మపణీన్ద్రహారా.

అష్టమూర్తేః : అష్టౌమూర్తయః యస్యసః = అష్టమూర్తిః, తస్య = అష్టమూర్తేః.

భావము :

ఇచ్చట నాకసమును నష్టమూర్తియగు శివుని శరీరముగా వర్ణించు చున్నాడు. ఆకసము తారలనెడి యస్థులను భూషణముగా గలది. చంద్రుడనెడి గంగనుధరించినది, చంద్రుని గంగనుధరించినది. చంద్రకిరణములనెడి భస్మ ధూళితో వ్యాప్తమైనది. తెల్లని దేవమార్గమనెడి వాసుకిని హారముగాగలది. శివుడు అస్థిభూషణుడు. చంద్రుని గంగను ధరించినవాడు. భస్మమునలదుకొనిన వాడు. వాసుకిని హారముగా గలవాడు. కాన నాకసమష్టమూర్తియగు శివుని శరీరముగా తన్ను జెప్పుకొనుటయుక్తమని యాశయము.

శ్లో. ఏకైవతారామునిలోచనస్య
జాతాకిలైతజ్జనకస్యతస్య ।
తాతాధికాసమ్పదభూదియంతు
సప్తాన్వితావింశతిరస్యయత్తాః ॥ 127

ప. వి. ఏకా - ఏవ - తారా - మునిలోచనస్య - జాతా - కిల - ఏతజ్జనకస్య - తస్య - తాతాధికా - సమ్పత్ - అభూత్ - ఇయం - తు - సప్తాన్వితాః - వింశతిః - అస్య - యత్ - తాః.

అర్థము: ఏతజ్జనకస్య, ఏతత్ = ఈ చంద్రునికి, జనకస్య = తండ్రియగుననగా నుత్పాదకమగు, మునిలోచనస్య, ముని = అత్రిమహర్షియొక్క, లోచనస్య = నేత్రముయొక్క, తారాకిల = (కంటియందు) పాప, ఏకైవ = ఒక్కటిగనే, జాతా = ఏర్పడినది, అస్య = పుత్రుడైన యీ చంద్రునికి, ఇయం = ఈకానవచ్చెడి, సంపత్ = సంపద, తాతాధికా, తాత = తండ్రియగునత్రినేత్రము కంటెను, అధికా = అధికమైనది, యత్ = ఏలయనగా, అస్య = ఈ చంద్రునియొక్క, తాస్తాః = ఆ యా కంటిపాపలు, (తారలు) సప్తాన్వితాః, సప్త = ఏడుతో, అన్వితాః = కూడబడిన, వింశతిః = ఇరువది, (యగుచున్నవి). తండ్రియగు నత్రినేత్ర

మున కొకతార (కంటిపాప) యుండగా, కొడుకగు చంద్రునకు నిరువది యేడు తారలు (కంటిపాపలు) అనగా నశ్వినిమొదలు రేవతివరకుగల నిరువదియేడుతారలు ఉన్నవిగాన తండ్రికంటెను కుమారుడే ఎక్కువ సంపదగలవాడాయెను అని యర్థము. దక్షప్రజాపతి తనయిరువదియేడు పుత్రికలను చంద్రునకొసంగి వివాహము గావించెనని పురాణప్రసిద్ధి.

**సమాసములు ;**

మునిలోచనస్య : మునేః లోచనం మునిలోచనం, తస్య = మునిలోచనం.

ఏతజ్జనకస్య : ఏతస్య జనకః = ఏతజ్జనకః, తస్య = ఏతజ్జనకస్య.

తారాధికా : తాతాత్ అధికా = తారాధికా.

సప్తాన్వితాః : సప్తభిరన్వితాః = నప్తాన్వితాః.

**భావము :**

ఈ చంద్రునికి ప్రసిద్ధమగు నత్రిమహర్షియొక్క నేత్రము జనకమైనది. ఏలయనగా చంద్రుడత్రినేత్రము నుండి జన్మించినట్లు పురాణగాథ. కాని తండ్రి యగు నత్రినేత్రమునకొక్క తారయనగా నొక్కకంటిపాప యుండగా, కుమారుడైన చంద్రునకో ఇరువదియేడుతారలు. అనగా నశ్విని మొదలు రేవతివరకును గల నిరువదియేడుతారలు (కంటిపాపలు) ఉన్నవి. కాన తండ్రికంటెను కుమారునకే తారా సంపద యధికమని యాశయము.

శ్లో. మృగాక్షి! యన్మణ్డలమేతదిన్దోః
స్మరస్య తత్పాణ్డురమాతపత్రమ్ ।
యః పూర్ణిమానన్తరమస్య భఙ్గః
సచ్ఛత్రభఙ్గః ఖలు మన్మథస్య ॥ 128

ప. వి. మృగాక్షి - యత్ - మణ్డలం - ఏతత్ - ఇన్దోః - స్మరస్య - తత్ - పాణ్డురం - ఆతపత్రం - యః - పూర్ణిమానన్తరం - అస్య - భఙ్గః - సః - ఛత్రభఙ్గః - ఖలు - మన్మథస్య.

అర్థము: హే మృగాక్షి! = ఓ హరిణాక్షీ !, యత్ = ఏ, ఏతత్ = ఈ ప్రత్యక్షముగా గనబడు, ఇందోః = చంద్రునియొక్క, మణ్డలం = మండలము గలదో, తత్ = అది, స్మరస్య = మన్మథునకు, పాండురం = తెల్లనైన, ఆతపత్రం = సామ్రాజ్యసూచకమైనగొడుగు, పూర్ణమును ధవలమునగు చంద్రమండలమును చూచినచో నదికామోద్దీపకము గాన నందఱు కామవశ్యులయ్యెదరు. కాననది మన్మథునకు శ్వేతచ్ఛత్రమే కాదగినది. పూర్ణిమానన్తరం = పున్నమవిదప, అస్య = ఈ పూర్ణచంద్రుడనెడి ఛత్రమునకు, యః = ఏ, భఙ్గః = భంగముగలదో (కలాక్షయము గలదో) సః = అది, మన్మథస్య = మన్మథునకు. ఛత్రభఙ్గఃఖలు = ఛత్రమునకు భఙ్గమేగదా !, ఛత్రమునకు భంగము రాజక్షయమును సూచించును. కృష్ణపక్షమున నుద్దీపకుడగు చంద్రుడు క్షయింపగనే యతని మిత్రుడగు కామునకు క్షయమగునుగదా !

సమాసములు :

మృగాక్షి : మృగస్య అక్షిణీవ అక్షిణీ యస్యాస్సా = మృగాక్షీ. తస్యాః సంబుద్ధిః = హే మృగాక్షి !.

పూర్ణిమానన్తరం : పూర్ణిమాయాః అనన్తరం = పూర్ణిమానన్తరమ్.

ఛత్రభఙ్గః : ఛత్రస్య భఙ్గః = ఛత్రభఙ్గః.

భావము :

ఓ మృగాక్షీ ! ఈ ప్రత్యక్షదృశ్యమగు చంద్రమండలము మన్మథునకు సామ్రాజ్యసూచకమగు శ్వేతచ్ఛత్రము. పూర్ణచంద్రమండలము కామోద్దీపకము గాన దానిని చూచినచో నందఱును కామవశ్యులగుదురు. అందువలన నీ చంద్రమండలము కామునకు శ్వేతచ్ఛత్రమే కాదగినది. కాని పూర్ణిమానంతరము ఛత్రమైన ఈ చంద్రునకు భఙ్గము (కలాక్షయము) కలుగును. అది మన్మథునకు ఛత్రభఙ్గమే. రాజునకు ఛత్రభఙ్గము అది అతని క్షీణతను సూచించును. ఇచ్చట పూర్ణిమ విదప కృష్ణపక్షమగుట వలన మిత్రుడగు చంద్రునకు క్షయముకలుగుటచే మన్మథునకు గూడా క్షయమే యగుచున్నది.

శ్లో. దశాననేనాఽపి జగన్తి జిత్వా
యోఽయం పురాఽపారి నజాతుజేతుమ్ ।
గ్లానిర్విధోర్మానిని! సంగతేయం
తస్య త్వదేకానన నిర్జితస్య ॥ 129

ప. వి. దశాననేన - అపి-జగన్తి - జిత్వా - యః - అయం - పురా-అపారి-న - జాతు - జేతుమ్- గ్లానిః-విధోః - మానిని - సంగతా - ఇయం-తస్య - త్వదేకాననర్జితస్య.

అర్థము: దశాననేనాఽపి = (దిగ్విజయమునకై బయలుదేరిన) రావణాసురుని చేతను, జగన్తి = లోకములు, జిత్వా = జయింపబడి, యః = ఏ, అయం = ఈ చంద్రుడు, పురా = పూర్వము, జాతు = ఒకప్పుడును, జేతుం = జయించుటకు, నాపారి = శక్యుడుకాలేదు, హేమానిని ! = నీముఖముతో కొట్లాడెడి చంద్రుని సహింపలేని యోదమయన్తీ!, తస్య = ఆ చంద్రునకు, ఇయం = ఈ కనబడెడు కలఙ్కరూపమైన, గ్లానిః = లజ్జ, సంగతా = యేర్పడినది. (అదియుక్తమే). ఎవ్వడు పదిముఖములు గల రావణాసురునికి జయింపనశక్యుడో, త్వదేకాననిర్జితస్య = స్త్రీయగు నీయొక్క యొకముఖముచేతనే యోడింపబడిన, తస్య = వానికి, దాని వలన లజ్జచే మాలిన్యమేర్పడుట యుక్తమేయని యర్థము. నీముఖ మీచంద్రుని కంటె నధికమనియు నర్థము.

సమాసములు :

దశాననేన : దశ ఆననాని యస్య సః = దశాననః, తేన = దశాననేన.
మానిని: మానః అస్యాః అస్తీతి = మానినీ, తస్యాస్సంబుద్ధిః = హే మానిని!
త్వదేకాననర్జితస్య : ఏకం చతత్ ఆననం చ = ఏకాననం, తవ ఏకాననం = త్వదేకాననం, త్వదేకాననేన నిర్జితః = త్వదేకానన నిర్జితః. తస్య = త్వదేకానన నిర్జితస్య.

భావము :

దిగ్విజయమునకై బయలుదేరిన రావణాసురుడు, లోకములు జయించియు చంద్రుని జయింపలేకపోయెను. కాని అట్టి చంద్రుని అనగా పదిముఖములు గల

రావణునిచేత జయింప శక్యుడుకాని చంద్రుని, స్త్రీవైన నీవు ఒక్కముఖముచేతనే జయించితివి. దానివలన నతడు లజ్జపడి గ్లానిజెందెను.

గమనిక : రావణాసురుడు దిగ్విజయమునకు బయలుదేరినవాడై చంద్రుని జయింపబోగా నాచంద్రుని మంచుకిరణముల నిప్పుచే గాల్చబడినవాడై వణకుచు నతనిని జయింపకయే మరలివెళ్ళనని శ్రీరామాయణము యొక్క యుత్తరకాండయందు జెప్పబడినది.

శ్లో. దృష్టోనిజాంతావదియన్త్యహాని
జయన్నయం పూర్వదశాం శశాఙ్కః ।
పూర్ణత్వదాస్యేన తులాం గతశ్చే
దనన్తరం ద్రక్ష్యసి భఙ్గమస్య ॥ 180

ప. వి, దృష్టః - నిజాం - తావత్ - ఇయన్తి - అహాని - జయన్ - అయం - పూర్వదశాం - శశాఙ్కః - పూర్ణత్వదాస్యేన - తులాం - గతః - చేత్ - అనన్తరం - ద్రక్ష్యసి - భఙ్గం - అస్య.

అర్థము: అయం = ఈ, శశాఙ్కః = చంద్రుడు, ఇయన్తి = ఇన్ని, అహాని = శుక్లపక్షదినములను, తావత్ = అవధిగావించుకొని, పూర్వదశాం = పూర్వ పూర్వదినములలోనిక్షీణావస్థను, జయన్ = జయించుచు, ననగా మిక్కిలి యుత్తరోత్తర దినములయందు కలావృద్ధిచే నధికుడగుచు, దృష్టః = చూడబడెను. లేదా యిన్నిదినములు జయించుచునే చూడబడెను. (ఇవ్విధముగనే) పూర్ణః = పూర్ణత్వమును బొందినవాడై, త్వదాస్యేన = నీ ముఖముతో, తులాం = సామ్యమును, (త్రాసుకొయ్యను) గతశ్చేత్ = పొందినచో, అనన్తరం = తర్వాత సమీపకాలముననే, అస్య = ఇతనికి, భఙ్గం = పరాజయమును, కలాక్షయమును, ద్రక్ష్యసి = చూడగలవు. ఉత్తమునితో స్పర్థచేయువానికి భఙ్గము తప్పదుగదా!.

సమాసములు :

పూర్వదశాం : పూర్వాచ సా దశాచ = పూర్వదశా, తాం = పూర్వదశామ్.

త్వదాస్యేన : తవ ఆస్యం = త్వదాస్యం, తేన = త్వదాస్యేన.

**భావము :**

ఈ చంద్రుడిప్పు శుక్లపక్షపు దినముల నవధిగావించుకొని పూర్వ పూర్వ దినములకంటెను ఉత్తరోత్తర దినములయందు కళావృద్ధిని బొందుచు వర్ధిల్లుచున్నాడు. ఇవ్విధముగనే పూర్ణిమనాడు నిండుతనమును బొందినవాడై నీ ముఖముతో సామ్యమును బొందినచో తర్వాత వెంటనే కృష్ణపక్షప్రారంభమునుండి కళాక్షయ మేర్పడగా పరాజయమును గూడ బొందగలడు. ఉత్తములతో స్పర్ధ జేయువానికి పరాజయము దప్పదుగదా!.

శ్లో. క్షత్రాణి రామః పరిభూయ రామాత్
క్షత్రాత్ యథా భజ్యత స ద్విజేన్ద్రః ।
తథైవ పద్మానభిభూయ సర్వాం
స్త్వద్వక్త్రపద్మాత్ పరిభూతిమేతి ॥ 131

వ. వి. క్షత్రాణి - రామః - పరిభూయ - రామాత్ - క్షత్రాత్ - యథా - అభజ్యత - సః - ద్విజేన్ద్రః - తథా - ఏవ - పద్మాన్ - అభిభూయ - సర్వాన్ - త్వద్వక్త్రపద్మాత్ - పరిభూతిం - ఏతి.

అర్థము: సః ద్విజేన్ద్రః = జమదగ్నికొడుకగుటవలన మిక్కిలి ప్రసిద్ధమైన పరాక్రమముగలిగిన బ్రాహ్మణ శ్రేష్ఠుడగు, రామః = పరశురాముడు, క్షత్రాణి = సమస్తక్షత్రియులను, పరిభూయాఽపి = ఓడించియు, క్షత్రాదేవ = క్షత్రియుడేయైన, రామాత్ = శ్రీరామచంద్రునివలన, యథా = ఎట్లు, అభజ్యత = ఓడింపబడెనో, తథా = అట్లే, (అయం = ఈ, ద్విజరాజః = ద్విజరాజగుచంద్రుడు) సర్వాన్ = సమస్తములైన, పద్మాన్ = పద్మములను, అభిభూయ = తిరస్కరించి, త్వద్వక్త్రపద్మాత్, త్వత్ = నీయొక్క, వక్త్రపద్మాత్ = ముఖపద్మమువలన, పరిభూతిం = పరాభవమును, ఏతి = పొందుచున్నాడు. సకల క్షత్రియులకంటె శ్రీరామచంద్రునకెట్లు ఆధిక్యమో, అట్లే సకలపద్మములకంటెను నీముఖమునకు ఆధిక్యమని యర్థము.

**సమాసములు :**

ద్విజేన్ద్రః : ద్విజానాం ఇన్ద్రః = ద్విజేన్ద్రః.

**భావము :**

జమదగ్ని పుత్రుడగుటవలన మిక్కిలి ప్రఖ్యాతి వడసిన పరాక్రమము గల బ్రాహ్మణోత్తముడగు పరశురాముడెట్లు తొలుత క్షత్రియులనందరిని వధించి చివరన క్షత్రియుడగు శ్రీరామచంద్రునివలననే యోడిపోయెను. అట్లే ద్విజరాజగు చంద్రుడును పద్మములనన్నింటిని పరిభవించి చివరన నీముఖపద్మముచే పరాభవము పొందుచున్నాడు.

శ్లో. అన్తః సలక్ష్మీక్రియతే సుధాంశో
రూపేణ పశ్యే! హరిణేన పశ్య!
ఇత్యేషభైమీమదదర్శదస్య
కదాచిదన్తం స కదాచిదన్తః 132

ప. వి. అన్తః - సలక్ష్మీక్రియతే - సుధాంశోః - రూపేణ - పశ్యే - హరిణేన - పశ్య - ఇతి - ఏష - భైమీం - అదదర్శత్ - అస్య - కదాచిత్ - అన్తం - సః - కదాచిత్ - అన్తః.

అర్థము: హే పశ్యే = చంద్రదర్శనమునకు బూనుకొనిన ఓదమయన్తీ!, హరిణేన = పాండురవర్ణముచే, సుధాంశోః = చంద్రునియొక్క, అన్తః = అంచు, (ముందు శోభారహితమైనను నిప్పుడు) సలక్ష్మీక్రియతే = లక్ష్మివన్తము చేయబడుచున్నది. అనగా శోభావన్తము చేయబడుచున్నది. పశ్య = చూడుము. సుధాంశోః = ఆచంద్రునియొక్క, అంతః = మధ్యభాగము. హరిణేన = కళఙ్కమైనమృగముచే, సలక్ష్మీక్రియతే = సలక్ష్మముగా ననగా సకళఙ్కముగా చేయబడుచున్నది. పశ్య = చూడుము. ఏషః = ఈ, సః = ఆనలుడు, ఇతి = ఈవిధముగా, అస్య = ఈచంద్రునియొక్క, అంతం = అంచులను, కదాచిత్ = ఒకప్పుడు, అనగా క్షణకాలము, భైమీం = దమయన్తికి, అదదర్శత్ = చూపించెను. కదాచిత్ = మరియొక క్షణకాలమున, అంతః = మధ్యభాగమును, అద

దర్శత్ = చూపించెను. వ్రేళ్ళచే చంద్రునియందు తెల్లభాగములను నల్లని భాగములను చూపుచు ఆమెతో శ్లిష్టపదములతో నాటలాడెనని మధ్య కవి వచనము. "అంతః" అనునది అకారాన్తమైనపుడు అంచులను చెప్పును. అంతర్‌యని రేఫాన్తమైనపుడవ్యయమై మధ్యభాగమును చెప్పును.

**సమాసములు :**

స లక్ష్మీక్రియతే : అసలక్ష్మీః సలక్ష్మీః సమ్పద్యమానాక్రియతే = స లక్ష్మీక్రియతే. పశ్చాన్తరమున అసలక్ష్మ సలక్ష్మ సమ్పద్యమానంక్రియతే = సలక్ష్మీక్రియతే.

**భావము :**

చన్ద్రవర్ణనమునకు దొడంగిన యోదమయన్తీ! పూర్వము శోభారహితమైనను నిపుడు చంద్రునియంచు పాండురవర్ణముచే శోభావన్తము చేయబడుచున్నది. అట్లే చన్ద్రమధ్యభాగము పూర్వము కలఙ్కరహితమైనను నిపుడు మృగముచే నకలంకము చేయబడుచున్నది. అనగా సలక్ష్మీగా అనగా లక్ష్మముతో (కలంక ముతో) గూడినదిగా జేయబడుచున్నది. చూడుము. ఈవిధముగా నలుడు దమయన్తికి చంద్రునియంచును క్షణకాలము, చంద్రుని మధ్యభాగమును క్షణకాలము వ్రేలితో జూపుచు చంద్రుని తెలుపు నలుపు భాగములను చూపుచు శ్లిష్టపదములను ప్రయోగించి యామెతో నాటలాడెను అని కవియొక్క వచనము.

శ్లో. సాగరాన్మునివిలోచనోదరా
  ద్యద్ద్వయాదజని తేన కిం ద్విజః ।
ఏవమేవ చ భవన్నయం ద్విజః
  పర్యవస్యతి విధుః కిమత్రిజః ॥ 133

ప. వి. సాగరాత్ - మునివిలోచనోదరాత్ - యత్ - ద్వయాత్ - అజని - తేన - కిం - ద్విజః - ఏవం - ఏవ - చ - భవన్ - అయం-ద్విజః- పర్యవస్యతి - విధుః - కిం - అత్రిజః.

అర్థము; అయం = ఈచంద్రుడు, సాగరాత్ = సముద్రమునుండియు, మునివిలోచనోదరాత్, ముని = అత్రిమునియొక్క, విలోచన = కంటియొక్క,

ఉదరాత్ = మధ్యభాగమునుండియు, ద్వయాత్ = ఈరెంటినుండియు, అజని = ఉత్పన్నుడాయెను. తేన = ఆకారణముచే (రెంటివలన జన్మించుట వలన), ద్విజః కిం = ద్విజుడాయెనాయేమి?, ఏవమేవ = ఇట్లే, ద్విజః = ద్విజుడుగా, భవన్ = అగుచు, విధుః = చంద్రుడు, అత్రిజః = అత్రి నేత్రములయందు బుట్టినవాడుగా, కిం = ఎట్లు, పర్యవస్యతి = పర్యవసానమునొందును. మఱియు, ఎట్లు ఈవిధముగ నీతనికి ద్విజత్వమో అట్లే యితడు ద్విజుడైన అత్రిమునికి జన్మించుటవలన ద్విజుడుకాడా? మరియు నిద్దరికి జన్మించుటవలననే ముగ్గురికి జన్మించినవాడుకాడుగదా! "అత్రిజః" యనగా ముగ్గురికి జన్మించినవాడు కాదనియర్థము. ఇద్దరికి జన్మించినవాడు ముగ్గురికి జన్మించడుగదా! కాన నీతడు అత్రిజుడాయెను అని యర్థము.

సమాసములు :

మునివిలోచనాత్ : మునేః విలోచనం = మునివిలోచనం, మునివిలోచనస్య ఉదరం = మునివిలోచనోదరం, తస్మాత్ = మునివిలోచనోదరాత్న

ద్విజః : ద్విః ద్వాభ్యాంవా జాయత ఇతి = ద్విజః.

అత్రిజః : అత్రేః జాయత ఇతి = అత్రిజః. పక్షాన్తరమున, త్రిభిః జాయత ఇతిత్రిజః, నత్రిజః = అత్రిజః.

భావము :

ఈచంద్రుడు సముద్రము అత్రిమహర్షినేత్రము అను నీరెంటినుండి యుద్భవించినందువలన ద్విజుడాయెనాయేమి? ఇట్లిద్దరికి బుట్టుటవలన ద్విజుడయ్యు, నీ చంద్రుడు అత్రిమునికి బుట్టెననుట ఎట్లుతగును? లేదా పైవిధముగా ద్విజుడైనను ద్విజుడగు నత్రిమునికి బుట్టుటవలనగూడా ద్విజుడాయెనా? లేదా యిద్దరికి బుట్టుట వలన ద్విజుడాయెనా. ముగ్గురికి బుట్టనందువలన నత్రిజుడాయెనని చెప్పబడునా? కాన చంద్రునికి ద్విజత్వము అత్రిజత్వముపై వికల్పములతో గూడినదని యాశయము.

శ్లో. తారావిహారభువి చన్ద్రిమయీం చకార
యన్మణ్డలీం హిమభువం మృగనాభివాసాం ।
తేనైవ తన్వి; సుకృతేన మతే జినస్య
స్వర్లోకలోకతిలకత్వమవాపధాతా ॥ 134

ప. వి. తారావిహారభువి - చన్ద్రిమయీం - చకార - యత్ - మణ్డలీం- హిమభువం - మృగనాభివాసాం - తేన - ఏవ - తన్వి - సుకృతేన- మతే- జినస్య - స్వర్లోకలోకతిలకత్వం - అవాప - ధాతా.

అర్థము: హే తన్వి ! = ఓసున్దరి !, ధాతా = బ్రహ్మ, తారావిహారభువి, తారా = నక్షత్రములయొక్క, విహారభువి = విహారస్థానమైన యాకసమునందు, హిమభువం = మంచునకు స్థానమును, మృగనాభివాసాం, మృగ = జింకను, నాభి = మధ్య, వాసాం = స్థానముగల్గిన, చన్ద్రిమయీం = చన్ద్రిరూపమైన, మణ్డలీం = బిమ్బమును, జినస్య = శ్రీమహావిష్ణువుయొక్క, మతేసతి = అనుమతియేర్పడగా, యత్ = ఎందువలన, చకార = చేసెనో, తేనైవ = ఆ పుణ్యముచేతనే, స్వర్లోకలోకతిలకత్వం, స్వర్లోక = స్వర్గలోకమునందలి, లోక = జనులగు దేవతలకు, తిలకత్వం = శ్రేష్ఠత్వమును, అవావ = పొందెను. మఱియు, తారావిహారభువి, తారా = బుద్ధదేవికి, విహారభువి = పూజాస్థానమునందు, హిమభువం = చల్లగానుండుట వలన, హిమగిరిరూపమున, మృగనాభివాసం. మృగనాభి = కస్తూరియొక్క, వాసం = స్థితిగలదియు, చన్ద్రిమయీం = కర్పూరరూపమైన, మణ్డలీం = కాశిని, యత్ = ఎందువలన, చకార = చేసెనో, తేన = ఆ పుణ్యముచే, జినస్యమతే = బౌద్ధదర్శనమందు, ధాతా = బ్రహ్మ స్వర్లోకలోకతిలకత్వం, స్వర్లోక = స్వర్గలోకమందలి, లోక = లోకులైన దేవతలలో, తిలకత్వం = శ్రేష్ఠత్వమును, అవాప = పొందెను, బౌద్ధులు బుద్ధదేవుని ప్రాసాదమునందు వారిపూజకై కర్పూరకస్తూరి రాశినెవ్వడు చేయునో అతడు స్వర్గలోకములమధ్య శ్రేష్ఠుడగునని చెప్పిరి. బ్రహ్మ యీ విధముగా చేసి స్వర్గలోక శ్రేష్ఠత్వమును బొందెనట,

సమాసములు :

తారావిహారభువి : విహారస్య భూః = విహారభూః, తారాయాః విహారభూః = తారావిహారభూః, తస్యాం = తారావిహారభువి.

చంద్రమయీం : చన్ద్రస్య వికారః = చంద్రమయీ, తాం = చన్ద్రమయీం.

హిమభువం : హిమస్య భూః = హిమభూః, తాం = హిమభువం.

మృగనాభివాసాం : మృగస్య నాభౌ వాసః యస్యాస్సా = మృగనాభివాసా, తాం = మృగనాభివాసాం. పక్షాన్తరమున, మృగనాభేః వాసః యస్యాస్సా = మృగనాభివాసా, తాం = మృగనాభివాసాం.

స్వర్లోకలోకతిలకత్వం : స్వః లోకః = స్వర్లోకః, స్వర్లోకస్య లోకాః = స్వర్లోకలోకాః, తిలకస్య భావః = తిలకత్వం, స్వర్లోకలోకేషు తిలకత్వం = స్వర్లోకలోకతిలకత్వం, తత్ = స్వర్లోకలోకతిలకత్వం.

భావము :

ఓ సున్దరీ ! బ్రహ్మ, నక్షత్రములు సంచారముచేయు గగనమందు చంద్రమండలమును శ్రీమహావిష్ణువు యొక్క యాదేశము ననుసరించి నిర్మించెను. ఆ పుణ్యముచేతనే యా బ్రహ్మ స్వర్గలోకవానులలో శ్రేష్ఠుడాయెను. ఆ చంద్రమండలము మంచునకుస్థానమై మిక్కిలి శీతలమైనది. మరియు దానిమధ్య భాగము కళఙ్కమృగమునకు వాసమైనది. పశ్చాత్తరమున బ్రహ్మ బుద్ధదేవియగు తారయొక్క పూజాస్థానమునందు చల్లనైన మంచువేలను కస్తూరితో మిలితమును కర్పూరమయమునగు మందలిని నిర్మించెను. ఆ పుణ్యముచేతనే బ్రహ్మసురులలో శ్రేష్ఠుడైనట్లు బౌద్ధదర్శనమునందు జెప్పబడినది. బుద్ధభగవానుని ప్రాసాదమందు వారిపూజకై కర్పూరకస్తూరీరాశిని, జేయువాడు లోకములయందతట శ్రేష్ఠుడగునని బౌద్ధులు తమ దర్శనమందు జెప్పిరి. బ్రహ్మ యీ విధముగాజేసి సర్వశ్రేష్ఠత్వము బడసెనని యాశయము.

శ్లో. ఇందుంముఖాత్ బహుతృణం తవయ ద్గృణన్తి
నైనం మృగస్త్యజతి తన్మృగతృష్ణయేవ ।
అత్యేతి మోహ మహిమా న హిమాంశుబిమ్బ
లక్ష్మీవిడమ్బిముఖి! వి త్తిషు పాళవీషు ॥ 135

ప. వి. ఇందుం - ముఖాత్ - బహుతృణం - తవ - యత్ - గృణన్తి - స-
ఏనం - మృగః - త్యజతి - తత్ - మృగతృష్ణయా - ఇవ-అత్యేతి-
మోహమహిమా - న-హిమాంశుబిమ్బ లక్ష్మీవిడమ్బిముఖి - విత్తిషు-
పాశవీషు.

అర్థము: హే హిమాంశుబిమ్బ లక్ష్మీవిడమ్బిముఖి, హిమాంశుబిమ్బ = చంద్ర
బింబముయొక్క, లక్ష్మీ = శోభను, విడమ్బి = పరిహసించెడి, ముఖి =
ముఖముగల యో దమయన్తీ! (పండితాః = పండితులు) ఇందుం =
చంద్రుని, తవ = నీయొక్క, ముఖాత్ = ముఖమునకంటె, బహు
తృణం = గడ్డిపోచకంటెను కొంచెము తగ్గని లేదా గడ్డిపోచకంటెను
స్వల్పమైనదిగా, యత్ = ఎందువలన, గృణన్తి = చెప్పుచున్నారో,
తత్ = అందువలన. మృగః = మృగము, ఏనం = ఈచంద్రుని,
మృగతృష్ణయేవ, మృగ = మృగమునకు సంబంధించిన, తృష్ణయా
ఇవ = కోమలములగు గడ్డిపోచలను తినవలయునను యభిలాషచేతనో
యనునట్లు. లేదా, బహుతృణం, బహు = అధికమైన, తృణం = గడ్డిగల
వాడనను, మృగతృష్ణయాఇవ = భ్రాన్తిచేతనోయనునట్లు, నత్యజతి =
విడుచుటలేదు. మృగము మెండుగానున్న గడ్డినిగాని ఆ గడ్డిగల ప్రదేశమును
గాని విడువదు. అనుభవము ననుసరించి సంసారమున్నంతకాలము భ్రాన్తి
యెట్లుండునని శంకింపరాదు. ఏలయనగా ? పాశవీషు = పశుసంబంధము
గల్గిన. విత్తిషు = జ్ఞానముల విషయమున, మోహమహిమా = భ్రాన్తి
యొక్క ఆధిక్యము, నాత్యేతి = తొలగదు. పశువులెల్లపుడును మూఢములే
కాన నిప్పటికిని వానియొక్క భ్రాంతితొలగదు. కాన నీచంద్రునది విడచి
పెట్టదని యర్థము.

సమాసములు :

బహుతృణం : తృణాదీషదన్యూనం = బహుతృణం, పక్షాన్తరమున,
బహుతృణం యస్మాత్సః = బహుతృణః, తం = బహుతృణం, లేదా

బహూనితృణాని యస్మాత్సః = బహుతృణం, తం = బహుతృణం, లేదా బహుచ తత్ తృణంచ = బహుతృణం.

మృగతృష్ణయా : మృగస్యతృష్ణా = మృగతృష్ణా, తయా = మృగ తృష్ణయా.

మోహమహిమా : మోహస్య మహిమా = మోహమహిమా.

హే హిమాంశుబిమ్బలక్ష్మీవిడమ్బిముఖి : హిమాంశోః బిమ్బః = హిమాంశుబిమ్బః, హిమాంశుబిమ్బస్య లక్ష్మీః = హిమాంశుబిమ్బలక్ష్మీః, హిమాంశుబిమ్బలక్ష్మ్యాః విడమ్బి = హిమాంశుబిమ్బలక్ష్మీవిడమ్బి, హిమాంశుబిమ్బలక్ష్మీవిడమ్బిముఖం యస్యాస్సా = హిమాంశుబిమ్బ లక్ష్మీవిడమ్బిముఖీ, తస్యాః సంబుద్ధిః = హే హిమాంశుబిమ్బలక్ష్మీ విడమ్బిముఖి.

పాశవీషు : పశోరిమాః పాశవ్యః, తాసు = పాశవీషు.

భావము :

చంద్రబింబపుశోభను పరిహసించునట్టి మోముగల దమయన్తీ! పండితులు చంద్రుని నీముఖముకంటెను నిస్సారమైనగడ్డిపోచగను లేదా, లేదా గడ్డిపోచ కంటెను హీనమైనదానినిగను చెప్పుచున్నారు. కాన మృగము లేతగడ్డిని మేయ వలయుననెడి యభిలాషచేతనో లేదా చంద్రుడు మెండైనగడ్డిగల వాడను భ్రాంతి చేతనో ఈచంద్రుని విడువక యున్నది. మృగము మెండుగడ్డినికాని, ఆ గడ్డిగల ప్రదేశముసుకాని విడువదు. అనుభవమును బట్టిచో సంసారమున్నంతవరకు భ్రాన్తి యెట్లుండునని శంకింపరాదు. పశువులకు సంబంధించిన జ్ఞానముల విషయమున బహుకాలము గడిచినను భ్రాన్త్యతిశయము తొలగదు. అవి యెప్పుడును మూఢములేకాన నెప్పటికిని వాని భ్రాన్తితొలగదు కాన నీ మృగము చంద్రుని వదలిపెట్టదని యాశయము.

శ్లో. స్వర్భానునా ప్రసభపాన బిభీషికాభి
ర్దుఃఖాకృతైనమవధూయ ముధా సుధాంశుం ।
త్వం నిహ్నుతే సితిమచిహ్నమముష్యరాగై
స్తామ్బూలతామ్రమవలంబ్య తవాధరోష్ఠం ॥ 137

ప. వి. స్వర్భానునా - ప్రసభపానబిభీషికాభిః - దుఃఖాకృతా - ఏనమ్ - అవధూయ - సుధా- సుధాంశుం - త్వం - నిహ్నుతే - సితిమచిహ్నం - అముష్య - రాగైః - తామ్బూలతామ్రమ్ - అవలమ్బ్య - తవ - అధరోష్ఠమ్.

అర్థము: హేప్రియే! = ఓప్రియురాలా! సుధా = అమృతము, ఏవ = ఈ, సుధాంశుం = చంద్రుని, అవధూయ = తిరస్కరించి. అనగా వదలిబెట్టి, తవ = నీయొక్క, తామ్బూలతామ్రం = తామ్బూలముచేనెఱ్ఱని అధరోష్ఠం = క్రిందిపెదవిని, అవలమ్బ్య = ఆశ్రయించి, అముష్య = ఎఱ్ఱనియీపెదవియొక్క, రాగైః = రక్తవర్ణములచే, సితిమచిహ్నం, సితిమ = తెల్లదనమనెడి, చిహ్నం = గుర్తుగల్గిన, స్వం = తన్ను, నిహ్నుతే = దాచుకొనుచున్నది. రాహువు తన్ను పానముచేయుననెడి భయముతో నీపెదవియనెడి మఱియొక స్థలము నాశ్రయించి రూపాంతరముతో తన్ను దాచుకొనుచున్నదని యర్థము. ఎవడైనను భయము గల్గించెడి స్థలమునువీడి మఱియొక స్థలమునకు బోయియచ్చట మరియొక రూపమును ధరించి తన్ను మరుగుపరుచుకొనునుగదా! అమృతము రాహు భయముతో చంద్రునివదలి నీపెదవియనెడి స్థలాన్తరమును నాశ్రయించినది గాన నీముఖము చంద్రునికంటె నధికమని యర్థము.

సమాసములు :

ప్రసభపానబిభీషికాభిః : ప్రసభం పానం = ప్రసభపానం, ప్రసభపానేన బిభీషికాః = ప్రసభపానబిభీషికాః. తాభిః = ప్రసభపానబిభీషికాభిః.

దుఃఖాకృతా : దుఃఖం కృతం యస్యాస్సా = దుఃఖాకృతా.

సితిమచిహ్నం : సితస్యభావః = సితిమా, సితిమ్నః చిహ్నం = సితిమచిహ్నం.

తామ్బూలతామ్రం: తాంబూలేన తామ్రః = తాంబూలతామ్రః; తం = తాంబూలతామ్రం,

అధరోష్ఠం : అధరశ్చాసౌ ఓష్ఠశ్చ = అధరోష్ఠః, తం = అధరోష్ఠమ్.

భావము :

ఓ ప్రియురాలా! అమృతము ఈచంద్రుని వదలిపెట్టి, తామ్బూలమువలె నెఱ్ఱనైన నీక్రిందిపెదవిని ఆశ్రయించినదై, యీపెదవియొక్క యెఱ్ఱని వెన్నెలచే తెల్లదనమనెడి గుర్తులతో గూడిన తన్ను మఱుగుపరుచుకొనుచున్నది. ఏలయనగా మాటిమాటికి రాహువు తన్ను బలవంతముగా బానముచేయుననెడి భయముతో నది దుఃఖమునొందుచున్నది. ఆభయముతో నీపెదవియనెడి యింకొక స్థలము నాశ్రయించినదై మఱియొకరూపముతో ననగా తెల్లనిరూపమును విడిచిపెట్టి ఎఱ్ఱని రూపమును వహించినదై తన్ను దాచుకొనుచున్నదని యర్థము. ఎవడైనను భయముతో గూడిన స్థానమును వదలిపెట్టి మరియొకస్థలమునకుబోయి రూపమును మార్చుకొని, తన్ను గాపాడుకొనునుగదా! మఱియు నమృతము చంద్రునివదలి నీ ముఖము నాశ్రయించుటవలన నీముఖము చంద్రునికంటెను శ్రేష్ఠమైనదని యర్థము.

శ్లో. హర్యక్షీభవతః కురఙ్గముదరే
ప్రక్షిప్య యద్వా శశం ।
జాతస్ఫీతతనోరముష్య హరితా
సూతస్య పత్న్యా హరేః
భఙ్గస్త్వద్వదనామ్బుజాదజని య
త్పద్మాత్తదేకాకినః
స్యాదేకః పునరస్య సప్రతిభటో
యస్సింహికాయాస్సుతః॥ 137

ప. వి. హర్యక్షీభవతః - కురఙ్గమ్- ఉదరే - ప్రక్షిప్య - యత్ - వా-శశం- జాతస్ఫీతతనోః - అముష్య- హరితా - సూతస్య - పత్న్యా-హరేః- భఙ్గః - త్వద్వదనామ్బుజాత్ - అజని - యత్ - పద్మాత్ - తత్ - ఏకాకినః - స్యాత్ - ఏకః - పునః - అస్య - సః - ప్రతిభటః - యః - సింహికాయాః - సుతః

అర్థము: హే ప్రియే! = ఓ ప్రియురాలా!, కురఙ్గం = కలఙ్కరూపమైన జింకను, లేదా కుందేటిని, ఉదరే = మధ్యభాగమునందు, ప్రక్షిప్య = ఉంచుకొని, జాత స్ఫీతతనోః, జాత = ఏర్పడిన, స్ఫీత = బలిసిన, లేదా పూర్ణమైన, తనోః = శరీరము కలిగిన, హరేః = ఇంద్రుని యొక్క, పత్న్యై = భార్యయగు, హరిత్రా = తూర్పుదిక్కుచే, సూతస్య = కనబడిన, (కావుననే) హర్యక్షి భవతః, హరి = విష్ణువునకు, అక్షిభవతః = ఎడమకన్నుగా నేర్పడిన, లేదా కంటిపాపతో సమానమైన కళంకమును మధ్యధరించి యుదయించిన, అముష్య = ఈ చంద్రునకు, త్వద్వదనామ్బుజాత్, త్వత్ = నీయొక్క, వదనామ్బుజాత్ = ముఖమనెడి కమలమునుండి, యత్ = ఎందువలన, భఙ్గః = పరాజయము, అజని = ఏర్పడినదో, తత్ = అది, ఏకాకినః = అన్నిసమయములందు, ఒక్కటియై సహాయము లేనటువంటి, పద్మాత్ = పద్మమువలననే. (కాని మఱియొక పద్మమువలనకాని యితర పద్మములచేత గాని యేర్పడదు.) ఏలయనగా నితడే పద్మములను బరాభవించును. లేదా కమలముతో సమానముగా నుండుటవలన ముఖమనెడి పద్మమువలన మఱియు పద్మసంఖ్యకల్గిన నీముఖమనెడి పద్మమువలన ఈ చంద్రునకు భఙ్గమేర్పడుటయనునదేదిగలదో అదిఒంటరియై సహాయములేనివానికే యేర్పడును. పెక్కండ్రచే నొక్కడోడింపబడుట యుక్తమేకదా!, యః = ఏ, సింహికాయాః = సింహికయొక్క, సుతః = కుమారుడగు రాహువుగలడో, సః = అతడు, ఏకః = మరియొక, ప్రతిభటః = పరాభవముచేయునట్టివాడు, "స్మ్ప్రతి" అను పాఠము ననుసరించినచో, స్మ్ప్రతి = ఇపుడు, ఏకః = ఒక. ప్రతిభటః = శత్రువగురాహువున్నాడో, ఒంటరియగు నారాహువు ఏకాకియగు నీచంద్రునకు శత్రువు. కాని నీముఖపద్మము శత్రువు కాదు. ఏలయనగా పద్మసంఖ్యాకమగుటవలన నీముఖమసంఖ్యాకము. అది యొంటరియగు చంద్రునకెట్లు శత్రుత్వమును వహించును. ఏలయనగా నమానసంఖ్యలేదుగదా? "వివాహశ్చ వివాదశ్చ సమయోరేవ శోభతే" యను న్యాయముననుసరించి ముఖపద్మము పద్మసంఖ్యగల ముఖచంద్రునకు, ప్రతిద్వంద్వికానేరదని యర్థము. కాన నొంటరియగు చంద్రునకు నొంటరియైన రాహువే ప్రతిస్పర్థికాదగునని యర్థము.

మరియు, హరితా = పచ్చనివన్నెగలిగిన, హరేః = సింహము యొక్క, పత్న్యా = భార్యయగు నాడుసింహముచే, సూతస్య = కనబడిన, మృగం = కుందేటినికాని మరియొకమృగమునుకాని. ఉదరే = కడుపు నందు, ప్రక్షిప్య = ఉంచుకొని, యనగా భక్షించి(కావుననే)జాతస్ఫీతతనోః జాత = ఏర్పడిన, స్ఫీత = బలిసిన, తనోః = శరీరముకలిగిన (కావున), హర్యక్షీభవతః = సింహముగా నగుచున్న, అస్య = ఇతనికి, త్వద్వదనాత్ = నీముఖమువలన, భఙ్గః = పరాజయము, అజని = ఏర్పడినచో, సః = అది, ఏకాకినః = ఒక్కటేయైన, పద్మాత్ = గజమువలననే ఏర్పడిన పరాజయమగుచున్నది. సింహమునకునేనుగువలన పరాజయమెట్టిదో యట్టిదే యిదియని గొప్పయాశ్చర్యము. మఱియు, పద్మాత్ = శరభమృగము నుండి, భఙ్గః = సింహమునకు పరాజయ మనియు నర్థము. పద్మచంద్రుల కంటెను నీముఖమతిశయించినదని యర్థము.

**సమాసములు :**

హర్యక్షీభవతః: హరేః అక్షి = హర్యక్షి, అహర్యక్షి హర్యక్షి సమ్పద్య మానః, భవన్ = హర్యక్షీభవన్, తస్య = హర్యక్షీభవతః, పక్షాన్తరము న అహర్యక్షః హర్యక్షస్సమ్పద్యమానః భవన్ = హర్యక్షీభవన్, తస్య = హర్యక్షీభవతః

జాతస్ఫీతతనోః: స్ఫీతాచసాతనుశ్చ = స్ఫీతతనుః, జాతా స్ఫీతతనుః, యస్య సః = జాతస్ఫీతతనుః, తస్య = జాతస్ఫీతతనోః.

త్వద్వదనామ్బుజాత్ : తవవదనం = త్వద్వదనం. త్వద్వదనమేవ అమ్బుజం = త్వద్వదనామ్బుజం, తస్మాత్ = త్వద్వదనామ్బుజాత్.

**భావము :**

ఓ ప్రియురాలా! కలఙ్కమనెడి జింకనుగాని కుందేలునుగాని మధ్యభాగ మునందుంచుకొని పూర్ణశరీరము గలవాడును, నింద్రుని భార్యయగు తూర్పుదెసచే నుత్పత్తిజేయబడిన వాడును శ్రీమహావిష్ణువునకు నెడమకన్నుగనుండెడి వాడును, లేదా కంటిపాపతో సమానమగు కలఙ్కమనెడి మృగమును వహించినవాడుననగు

ఈచంద్రునకు నీముఖపద్మము వలన భఙ్గమేర్పడుట యుక్తమే. ఏలయనగా నా భఙ్గము లేదా పరాజయము ఆ చంద్రునకొక్కటియేయగు నీముఖపద్మమువలననే యగును. కాని మతియొక పద్మముచేగాని పద్మములచేగాని యాపరాజయము సంభవింవదు. ఏలయనగా నా చంద్రుడే యట్టి పద్మములను పరాభవింపగలడు. చంద్రుని కాంతులతో పద్మములు ముకుళించునుగదా! కాని దమయన్తివైన నీయొక్క ముఖపద్మమో చన్ద్రకాంతిచే భఙ్గమునొందదు. పైగా నాచంద్రుడే నీముఖకాంతితో భఙ్గమునొందును. చంద్రునికంటెను నీముఖపద్మమధికముగదా! లేదా పద్మమనెడి సంఖ్యగల నీముఖపద్మమువలన నొంటరియగు చంద్రునకు పరాజయము సంభవించుట సముచితమే. కాని సింహికయొక్క కుమారుడగు రాహువు ఒంటరియై యుండినవాడై యితనికి ప్రతిస్పర్ధిగా నున్నాడు. ఏకాకియగు చంద్రునకు నేకాకియగు రాహువు ప్రతిస్పర్ధియగుట యుచితమే. మరియు తనకు శత్రువగు నీరాహువు వలన నితనికి మరియొక పరాభవముండుటవలన నిది కష్టమైన విషయము.

పశ్చాన్తరమున - పచ్చని వన్నెగలిగిన సింహముయొక్క భార్యయగు సింహికచే ప్రసవింపబడి జింకను కాని కుందేలునుకాని పొట్టబెట్టుకొని పుష్టినొందిన శరీరము గలిగి సింహమైన యితనికి (ఈ చంద్రునకు) నీ ముఖమునుండి పరాజయమనునది కేవలము పద్మమునుండియే యనగా గజమునుండియే యగుచున్నది. సింహమునకు గజమునుండి పరాజయమెట్టిదో నీముఖమునుండి చంద్రునకేర్పడిన పరాజయముగూడ నట్టిదేయగుచున్నది. మరియు పద్మసంఖ్య గల్గినవానినుండి యొంటరియగు దానికి పరాజయము సహజమే. కాననొక్క సింహము పెక్కింటిచే నోడింపబడుట యుక్తమని యర్థము. మరియు పద్మమునుండి యనగా నెనిమిది పాదములు గల్గిన శరభమను మృగమునుండియే సింహమునకు పరాజయము. పద్మమునకంటెను చంద్రునికంటెను నీముఖ మతిశయించినదని సారాంశము.

శ్లో. యత్ప్రాజాం నయనద్వయోత్పలమయీం
వేధావ్యధాత్ పద్మభూః ।
వాక్పారీణరుచిః సచేన్ముఖమయం
పద్మః ప్రియే! తావకమ్

కశ్శీతాంశురసౌ తదా? మఖమృగ
వ్యాధోత్త మాఙ్గస్థల
స్థాణ్నుస్వ స్త్రటినీ తటావనివనీ
వానీర వాసీ బకః ॥ 138

ప. వి. యత్పూజాం - నయనద్వయోత్పల మయీం - వేధాః - వ్యధాత్ - పద్మభూః - వాక్పారీణరుచిః - సః - చేత్ - ముఖం - అయం - పద్మః - ప్రియే - తావకం - కః - శీతాంశుః - అసౌ - తదా-మఖ మృగవ్యాధోత్త మాఙ్గస్థలస్థాణ్ను స్వస్త్రటినీ తటావని వనీవానీరవాసీ-బకః.

అర్థము: హేప్రియే! = ఓప్రియురాలా!, పద్మభూః = పద్మజుడగు, వేధాః = బ్రహ్మ, నయనద్వయోత్పలమయీం, నయనద్వయ = తనరెండు కన్నులనెడి, ఉత్పలమయీం = కలువలరూపముగల్గిన, యత్పూజాం, యత్ = ఏపద్మముయొక్క, పూజాం = పూజను, వ్యధాత్ = చేసెనో, (శ్రీ మహా విష్ణువుయొక్క పొక్కిలియందుండుటవలన పద్మభవుడగుచున్నాడు. కాన నా పద్మమునం దుద్భవించుటవలన పద్మము బ్రహ్మకు తండ్రి. కాన తండ్రియగు పద్మమునకు పితృభక్తిచే కనుగవ యనెడి కలువల జంటచే గొప్ప పూజనుగావించెను.) వాక్పారీణరుచిః, వాక్ = వాక్కునకు, పారీణ = ఆవలిగట్టునందున్న యనగా వర్ణింప సాధ్యముగాని, రుచిః = కాంతి గల్గిన, సః = ఆ, అయం = ఈ పద్మము, తావకం = నీదైన, ముఖం = ముఖముగానేర్పడినది. తర్వాత బ్రహ్మ యీపద్మమును తనకు తండ్రి యని తన కన్నులనెడి నల్లని కలువలచే బూజించుటవలన నీ యీముఖము నందలి కనుగవయనెడి నల్లకలువలు ఏర్పడినవి. ఇట్లు ఆపద్మము నీ ముఖమగుచో, తదా = అవుడు, అసౌ = ఈ, శీతాంశుః = చంద్రుడు, కః = ఎవ్వడు? ఎవ్వడునుకాడని యర్థము. నీముఖమునకు సమీపము నందు ఈ చంద్రుడు స్మరించుటకుగూడా నర్హుడుకాడు. అయిన నితడు, మఖమృగవ్యాధోత్త మాఙ్గ స్థలస్థాణ్ను స్వస్త్రటినీ తటావనివనీవానీరవాసీ, మఖ = దక్షయజ్ఞమనెడి, మృగ = జింకకు, వ్యాధ = బోయవాడగు శివునియొక్క, ఉత్తమాఙ్గ = శిరమనెడి. స్థల = స్థలమునందు, స్థాణ్ను =

నెంకొను స్వభావముగల, స్వస్తటినీ = ఆకాశగంగయొక్క, తట = గట్టనెడి, అవని = భూమియందలి, వనీ = గొప్పవనమందలి, వానీర = ప్రబ్బలిచెట్లయందు, వాసీ = నివసించునట్టి, బకః = కొక్కెర, "వాక్పారీణరుచిః" యనునది పద్మభవునకు విశేషణముగా గూడా నన్వయింప వచ్చును, బ్రహ్మసౌందర్యమే వాక్కునకు అతీతమైనపుడు ఆతని తండ్రి యగు పద్మముయొక్క సౌందర్యము మనస్సునకును గోచరము కాదని యర్థము. నీముఖమునకును చంద్రునకును చాల భేదము. కాన నారెంటికి సాదృశ్యమును దలంచుటగూడ యుక్తముకాదని యర్థము. చంద్రుడు మున్నగు సున్దరపదార్థములను బ్రహ్మ సృజించెను. నీముఖపద్మమో యట్టి బ్రహ్మనే సృజించెను. కాననిది దానికంటె నధికమని యర్థము. "మఖ మృగ" ఇత్యాదిచే చంద్రునకు మిక్కిలి దైన్యము సూచింపబడినది. నీ ముఖముతోడి సామ్యము బొందుటకై యతడు తపముచేయుట సూచింప బడినది. ఉత్తమస్థానమును బడయుటకై శివసన్నిధిగల్గిన నదీతీరమందలి ప్రబ్బలి చెట్లమధ్య వసించుచు నెవ్వడైనను తపము గావించును.

సమాసములు :

యత్పూజాం : యస్మైపూజా = యత్పూజా, తాం = యత్పూజాం.

నయనద్వయోత్పలమయీం : నయనయోః ద్వయం = నయనద్వయం, నయనద్వయమేవ ఉత్పలం = నయనద్వయోత్పలం, నయనద్వయోత్పలస్య వికారః = నయనద్వయోత్పలమయీ, తాం = నయనద్వయోత్పలమయీమ్.

పద్మభూః : పద్మాత్ భవతీతి = పద్మభూః.

వాక్పారీణరుచిః : వాచఃపారం = వాక్పారం, వాక్పారేభవా = వాక్పారీణా వాక్పారీణారుచిః యస్యసః = వాక్పారీణారుచిః.

తావకం : తవ ఇదం తావకం.

మఖమృగ వ్యాధోత్తమాఙ్గస్థలస్థాస్ను స్వస్తటినీ తటావనివనీవానీర వాసీ : మఖఏవమృగః = మఖమృగః, మఖమృగస్యవ్యాధః = మఖ మృగవ్యాధః, మఖమృగవ్యాధస్య ఉత్తమాఙ్గం = మఖమృగవ్యాధోత్త

మాజ్గః, మఖమృగవ్యాధోత్త మాజ్గమేవస్థలం = మఖమృగవాధోత్త మాజ్గస్థలం, స్థాతుంశీలంయస్యాస్సా = స్థాస్నుః, మఖమృగవ్యాధోత్త మాజ్గస్థలస్థాస్నుః, స్వఃతటినీ = స్వస్తటినీ, మఖమృగవ్యాధోత్త మాజ్గస్థలస్థాస్నుశ్చాసౌ స్వస్తటినీ చ = మఖమృగవ్యాధోత్త మాజ్గస్థలస్థాస్ను స్వస్తటినీ, మఖమృగవ్యాధోత్త మాజ్గస్థలస్థాస్ను స్వస్తటిన్యాఃతటం = మఖమృగవ్యాధోత్తమాజ్గస్థలస్థాస్ను స్వస్తటినీతటం, మఖమృగవ్యాధోత్త మాజ్గస్థలస్థాస్ను స్వస్తటినీ తటమేవ అవనిః = మఖమృగవ్యాధోత్త మాజ్గస్థలస్థాస్ను స్వస్తటినీతటావనిః, మఖమృగవాధోత్తమాజ్గస్థలస్థాస్ను స్వస్తటినీతటావనౌవనీ = మఖమృగవ్యాధోత్తమాజ్గస్థలస్థాస్ను స్వస్తటినీ తటావనివనీ. మఖమృగవ్యాధోత్త మాజ్గ స్థలస్థాస్ను స్వస్తటినీ తటావనివన్యాం వానీరాః = మఖమృగవ్యాధోత్త మాజ్గస్థలస్థాస్ను స్వస్తటినీ తటావని వనీవానీరాః, మఖమృగవ్యాధోత్త మాజ్గస్థలస్థాస్ను స్వస్తటినీ తటావని వనీవానీరేషు వసతీతి = మఖమృగవ్యాధోత్తమాజ్గస్థలస్థాస్ను స్వస్తటినీ తటావని వనీవానీరవాసీ.

**భావము :**

ఓ ప్రియురాలా! పద్మము నందుద్భవించిన బ్రహ్మ తన కనుగవయనెడి కలువలరూపము గలిగిన పూలతో పూజను తనతండ్రియగు పద్మమునకు సలిపెను. బ్రహ్మ శ్రీమహావిష్ణువుయొక్క పొక్కిలియనెడి తమ్మియందు జన్మించెను కాని నాపద్మము బ్రహ్మకు జనకమైనందువలన దండ్రియైనది. ఆబ్రహ్మయు నా పద్మమును వాక్కునకతీతమగు కాంతిగలవారు. అట్టి పద్మము నీముఖముగా నేర్పడినది తరువాత బ్రహ్మ యాపద్మమును తన తండ్రియనెడు బుద్ధితో తనకనుగవయనెడి నల్లకలువలచే పూజింపటవలన నానల్లకలువలు నీముఖమునందలి నేత్రములనెడి నల్లకలువలుగా నేర్పడినవి. అట్లు పద్మము నీముఖముగను కలువపూలు నీకన్నులుగనునైనచో నీచంద్రుడెవ్వడు?. ఇతడెవ్వడునుకాడు. నీముఖమునకెదుట నీచంద్రుడు స్మరించుటకును గూడ నర్హుడుకాడని యర్థము. అయినను ఇతడు యాగమనెడి జింకను తలుముకొని పోయిన బోయవాడగు శివుని శిరమునందు నెలకొనిన యాకాశగంగయొక్క గట్టునందలి మహారణ్యములోని ప్రబ్బలి

చెట్లమధ్య ఏసించుచు తపము చేయునట్టి కొంగ. ఆనగా నీముఖముతో సామ్యము బొందుటకితడు శివుని జటాజూటమను మహారణ్యపు ప్రబ్బలి చెట్లయందు తపము గావించుచున్నాడు. చంద్రుడు శివుని తలపైననుండును గాన నిది సరిపడుచున్నది. చంద్రుడు మున్నగు సుందరవస్తువులను బ్రహ్మ సృజించెను. అట్టి బ్రహ్మకు జనకమైన పద్మమే నీముఖమైనచో వాని సౌందర్యమెంతటిదో చెప్పసాధ్యము కాదని యాశయము.

శ్లో. జాతాం శాతక్రతవ్యాం హరితి విహరతః
కాకతాలీయమస్యామ్
అశ్యామత్త్వైక మత్యస్థిత సకలకలా
నిర్మితేర్నిర్మలస్య
ఇన్దోరిన్దీవరాభం బలవిజయిగజ
గ్రామణీ గణ్డపిణ్డ
ద్వన్ద్వాఽఽపాదాన దానద్రవల వలగనా
నఙ్కమఙ్కే విశఙ్కే ॥ 139

ప. వి. జాతాం - శాతక్రతవ్యాం - హరితి - విహరతః-కాకతాలీయం-అస్యామ్ అశ్యామత్త్వైకమత్య స్థితసకలకలానిర్మితేః - నిర్మలస్య - ఇన్దోః - ఇన్దీవరాభం - బలవిజయి గజగ్రామణీ గణ్డపిణ్డ ద్వంద్వాఽఽపాదాన దానద్రవలవలగనాత్ - అఙ్కం - అఙ్కే - విశఙ్కే.

అర్థము: అస్యాం=వ్రేలితో జూపదగిన యీముందు గనబడు, శాతక్రతవ్యాం=శతక్రతువగు ఇంద్రునికి సంబంధించిన, హరితి=దిక్కునందు, విహరతః=ఉదయించుచున్న, అశ్యామత్త్వైకమత్యస్థిత సకల కలా నిర్మితేః, అశ్యామత్వ=నల్లదనములేదను విషయమున, ఐకమత్య=అందరికి సంవాదమను విషయమున, స్థిత=ఉన్న, సకలకలా=సకలములైన పదునైదు కళలచే, నిర్మితేః=నిర్మాణము గలిగిన, నిర్మలస్య=తెల్లనైన, ఇందోః=చంద్రునియొక్క, అఙ్కే=కలఙ్కము నందు: బలవిజయి గజగ్రామణీ గణ్డపిణ్డ ద్వంద్వాఽఽపాదాన దానద్రవ

లవలగనాత్, బలవిజయి = బలాసురుని జయించిన యింద్రునియొక్క, గజగ్రామణీ = గజశ్రేష్ఠమగు నైరావతముయొక్క, గణ్డ = కపోలములనెడి పిణ్డ = కుమ్భస్థలముయొక్క, ద్వంద్వ = జంటయనగా గణ్డముల జతయనెడి, అపాదాన = వెలువడు స్థానములుగల్గిన, దానద్రవ = మదజలములయొక్క, లవ = బిన్దువులయొక్క. లగనాత్ = సంపర్కమువలన, కాకతాలీయం = ఆకస్మికమైన. ఇందీవరాభం = నల్లకలువతో సమానముగా, జాతం = ఏర్పడిన, అఙ్కం = కలఙ్కముగా, విశఙ్కే = సందేహింతును.

**సమాసములు ;**

శాతక్రతవ్యాం : శతక్రతోః ఇయం = శాతక్రతవీ, తస్యాం = శాతక్రతవ్యాం.

కాకతాలీయం : కాకగమనమివ తాలపతనమివ = కాకతాలం, కాకతాలమివ = కాకతాలీయం.

అశ్యామత్వైకమత్యస్థితసకలాకలానిర్మితేః : నశ్యామం = అశ్యామం, అశ్యామస్యభావః = అశ్యామత్వం, అశ్యామత్వైకమత్యం = అశ్యామత్వైకమత్యం, అశ్యామత్వైకమత్యేస్థితాః = అశ్యామత్వైకమత్యస్థితాః, సకలాశ్చతాః కలాశ్చ = సకలకలాః, అశ్యామత్వైకమత్యస్థితాశ్చతాః సకలకలాశ్చ = అశ్యామత్వైకమత్యస్థితసకలకలాః. అశ్యామత్వైకమత్యస్థితసకల కలానాం నిర్మితిః = అశ్యామత్వైకమత్యస్థితసకలకలానిర్మితిః, తస్యాః = అశ్యామత్వైకమత్యస్థిత సకలకలానిర్మితేః.

ఇన్దీవరాభం : ఇందీవరస్య ఆభేవ ఆభా యస్య తత్ = ఇన్దీవరాభం.

బలవిజయిగజగ్రామణీ గణ్డ పిణ్డద్వంద్వాపాదానదానద్రవ లవలగనాత్ : బలస్యవిజయీ = బలవిజయీ, గజానాం గ్రామణీః = గజగ్రామణీః, బలవిజయినః గజగ్రామణీః = బలవిజయిగజగ్రామణీః, గణ్డౌపిణ్డౌచ = గణ్డపిణ్డాః, బలవిజయిగజగ్రామణ్యాః గణ్డపిణ్డాః = బలవిజయిగజగ్రామణీ గణ్డపిణ్డాః, బలవిజయిగజగ్రామణీ గణ్డపిణ్డానాం ద్వంద్వే = బలవిజయిగజగ్రామణీ గణ్డపిణ్డద్వంద్వే. బలవిజయిగజ

గ్రామణీగణ్డవిణ్డ ద్వంద్వేఏవ అపాదానే యేషాంతే = బలవిజయిగజ గ్రామణీ గణ్డవిణ్డద్వంద్వాఽపాదానాః, దానస్యద్రవః = దానద్రవః, దాన ద్రవస్యలవాః = దానద్రవలవాః, బలవిజయిగజగ్రామణీ గణ్డవిణ్డద్వన్ద్వాఽ పాదానాశ్చతే దానద్రవలవాశ్చ = బలవిజయిగజగ్రామణీ గణ్డవిణ్డద్వంద్వా ఽపాదానదానద్రవలవః, బలవిజయిగజగ్రామణీ గణ్డవిణ్డద్వంద్వాఽపాదాన దాన ద్రవలవానాం లగనం = బలవిజయిగజగ్రామణీ గణ్డవిణ్డద్వంద్వాఽ పాదానదానద్రవలవ లగనం, తస్మాత్ = బలవిజయిగజగ్రామణీ గణ్డవిణ్డద్వంద్వాఽపాదాన దానద్రవ లవంగనాత్.

భావము :

ఈ తూర్పుదెసయం దుదయించుచున్నవాడును నల్లదనములేదను విషయ మున సకలసమ్మతిగలిగిన సకలములగు పదునైదు కలలచే నిర్మాణము గలిగిన వాడును అగు తెల్లని చంద్రునియొక్క యఙ్కమందు నింద్రుని గజములలో ప్రధానమగు నైరావతముయొక్క మదజల బిందువులు తగులుటచే నాకస్మిక ముగా నేర్పడినట్టి నల్లకలువవన్నె గల్గినదిగా నేర్పడిన మరకగా కళంకమును శంకింతును. తూర్పుదెసయందు చంద్రుడుదయించును. ఆ దెసయందే యింద్రుని గజమగు నైరావతము విహరించును. కాన నానైరావతముయొక్క మదజల బిందువులు తగులుటచే దైవికముగా నాచంద్రుని యందు మరక ఏర్పడినది. అదియే చన్ద్రకలఙ్కమని నేను శంకింతును.

శ్లో. అంశం షోడశమామనన్తి రజనీ
భర్తుః కలాంవృత్తయ।
నైృనం పఞ్చదశైవ తాః ప్రతిపదా
ద్యారాకవర్ధిష్ణవః
యాశేషా పునరుద్ధృతా తిథిమ్యతే
సా కిం హరాలఙ్కృతిః
తస్యాస్థానబిలం కలఙ్కమిహకిం
పశ్యామి సశ్యామికం॥ 140

ప. వి. అంశం - షోడశమ్ - ఆమనన్తి-రజనీభర్తుః - కలాం - వృత్తయన్తి - ఏనం - పఞ్చదశ - ఏవ - తాః - ప్రతిపదాద్యారాకవర్తిష్ణవః - యా - శేషా - పునః - ఉద్ధృతా - తిథిం - ఋతే - సా - కిం - హరాలఙ్కృతిః - తస్యాః - స్థానబిలం - కలఙ్కం-ఇహ - కిం-పశ్యామి - సశ్యామికం.

అర్థము: హే ప్రియే ! = ఓ ప్రియురాలా !, లోకాః = జనులు, రజనీభర్తుః = రాత్రికి భర్తయగు చంద్రునియొక్క, షోడశం = పదునాఱవదైన, అంశం = భాగమును, కలాం = కలగా, ఆమనన్తి = సత్యముగా చెప్పెదరు, తాశ్చ = పదునాఱవ భాగములుగానున్న, ప్రతిపదాద్యారాకవర్తిష్ణవః, ప్రతిపదాది = పాడ్యమి మొదలుగా, ఆరాక = పూర్ణిమవరకును, వర్తిష్ణవః = వర్తిల్లుచున్నటువంటి పదునైదు సంఖ్యలుగల కలలే, ఏనం = ఈ చంద్రుని, వృత్తయన్తి = గుండ్రమైన యాకారముగల వానినిగా జేయుచున్నవి, యాపునః = ఏపదునాఱవకలయో, తిథిమృతే = పదునాఱవతిథి లేనందువలన ప్రయోజనములేనిదై, శేషా = మిగిలినదో, సా = అది ప్రయోజనము లేనందువలన, ఉద్ధృతా = చంద్రునుండి వెలుపలికి దీయబడినదై, హరాలఙ్కృతిః, హర = శివునకు, అలఙ్కృతిః = శిరోభూషణముగా, జాతా కిం = ఏర్పడినదాయేమి ? అహం = నేను, తస్యాః = వెలుపలికి దీయబడిన పదునాఱవకలకు, సశ్యామికం = నల్లదనముతోకూడిన, నభః = ఆకసమును, స్థానబిలం = పూర్వమాకల యుండిన స్థలముయొక్క బిలమును, ఇహ = ఈ చంద్రమండలమందలి, కలఙ్కం = కలఙ్కముగా, పశ్యామి = చూచుచున్నానాయేమి ?

**సమాసములు :**

రజనీభర్తుః : రజన్యాః భర్తా = రజనీభర్తా, తస్య = రజనీభర్తుః.

వృత్తయన్తి : వృత్తం కుర్వన్తీతి = వృత్తయన్తి.

పఞ్చదశ : పఞ్చసహితా దశ = పఞ్చదశ.

ప్రతిపదాద్యారాకవర్తిష్ణవః : ప్రతిపత్ ఆదిః యస్మిన్కర్మణి తత్ = ప్రతిపదాది, రాకామభివ్యాప్య = ఆరాకం, ప్రతిపదాదిచ తత్ ఆరాకం

చ = ప్రతిపదాద్యారాకం. ప్రతిపదాద్యారాకం వర్ధిష్ణవః = ప్రతిపదాద్యా రాకవర్ధిష్ణవః.

హరాలఙ్కృతిః : హరస్య అలఙ్కృతిః = హరాలఙ్కృతిః.

స్థానబిలం : స్థానే బిలః = స్థానబిలః, తం = స్థానబిలం.

సశ్యామికం : శ్యామికయా సహితః = సశ్యామికః, తం = సశ్యామికం.

**భావము :**

ఓ ప్రియురాలా ! చంద్రుని పదునాఱవ భాగమును కళయని చెప్పుచున్నారు. ఆ కళలు పదునాఱు భాగములుగా నున్నవై పాడ్యమి మొదలు పూర్ణిమవఱకును నొక్కొక్క తిథియందు నొక్కొక్కకల వర్ధిల్లుటచే పెరుగుచున్నవై పదునైదుకలచే ఈ చంద్రుని వర్తులాకృతి కలవానినిగా ననగా పూర్ణమండలము గలవానినిగా జేయుచున్నవి. అందు పదునాఱవకల పదునాఱవ తిథి లేనందువలన ప్రయోజనములేక మిగిలిపోయినదై చంద్రుని నుండి వెలుపలికి దీయబడి, శివునికి శిరోభూషణముగా జేయబడినది. ఆ పదునాఱవకలను చంద్రుని నుండి తొలగించుటచే దానివలన చంద్రుని యందు రన్ధ్రమేర్పడినదై దానివెనుక నున్న యాకసమే యారన్ధ్రమున నల్లగ గనపడుటచే నదియే చంద్రుని యందు కలఙ్కమైనదనినేను భావింతును.

శ్లో. జ్యోత్స్నామాదయతే చకోరశిశునా
ద్రాఘీయసీలోచనే ।
లిప్సుర్మూలమివోపజీవితు మితః
స న్తర్పణాత్మకృతాత్
ఆజ్యేరజ్యామయం కరోతిచ పరి
స్పృష్టం తదేవాదృతః
త్వద్వక్త్రం నయన శ్రియాప్యనధికం
ముగ్ధే! విధిత్సుర్విధుః ॥

ప. వి. జ్యోత్స్నాం - ఆదయతే - చకోరశిశునా - ద్రాఘీయసీ - లోచనే - లిప్సుః - మూలం - ఇవ - ఉపజీవితుమ్ - ఇతః - సన్తర్పణాత్మీకృతాత్ - అఙ్కే - రఙ్కుం - అయం - కరోతి - చ - పరిస్పృష్టుం - తత్ - ఏవ - ఆదృతః - త్వద్వక్త్రం - నయనశ్రియా - అపి - అనధికం - ముగ్ధే - విధిత్సుః - విధుః.

అర్థము: హేముగ్ధే. = ఓసున్దరీ! త్వద్వక్త్రం = నీముఖము గుంద్రని తనము మున్నగు గుణములచే సమానముగానున్నను, నయనశ్రియాఽపి, నయన = నేత్రములయందలి. శ్రియాఽపి = శోభచేతను, అనధికం = అధికము కాకుండునట్లు, అనగా సమానమైనదిగా నుండునట్లు, విధిత్సుః = చేయ గోరినవాడై. ద్రాఘీయసీ = మిక్కిలి దీర్ఘములైన, లోచనే = కన్నులను, లిప్సుః = పొందగోరినవాడై, విధుః = చంద్రుడు, సన్తర్పణాత్మీకృతాత్, సన్తర్పణ = చంద్రికయను నమృతమును చక్కగా ద్రాగించుటచే, ఆత్మీకృతాత్ = వశముగావించుకొనబడిన, ఇతః = ఈచకోరబాలకుల నుండి, మూలం = తనవెన్నెలను ద్రాగించుట హేతువైన యితనికి సంబంధించిన దీర్ఘములగు రెండుకన్నులను, ఉపజీవితుమివ = తీసుకొనుటకోయనునట్లు. లేదా ఏదియో కొంచెము తనకు సంబంధించినవెన్నెలను ద్రాగించి దానినుండి నేత్రద్వయలక్ష్మిని ఐదని మూలమగు వెన్నెలయను ధనమును పెంచుకొనుటకోయనునట్లు, అయం = ఈచంద్రుడు, ఆదృతస్సన్ = ఆదరముతోగూడిన వాడగుచు, అఙ్కే = మధ్య లేదా ఒడియందు, రఙ్కుం = జింకను, కరోతిచ = ఉంచు కొనుచున్నాడు. అనగా నొడియందుంచుకొని బుజ్జగించుచున్నాడు. జ్యోత్స్నాం = వెన్నెలను, ఆదయతే = తినిపించుచున్నాడు. ఎందు కనగా, తత్ = మూలమైన. మిక్కిలివిశాలమైన దానికనులజంటను, పరిస్పృష్టుమివ = తనయందులగ్నము కావించుకొనుటకో యనునట్లు, అయం = ఈచంద్రుడు చకోరమును హరిణమును వంచించుచున్నాడని యర్థము. చంద్రునికంటె నీముఖము శ్రేష్ఠమని యర్థము. "పరిప్రష్టుం" యను పాఠమున—దీని నేత్రముల సౌందర్యమును బొందుటకు

ఉపాయము నడుగుటకో యనునట్లని యర్థము. "చకోరశిశునా" యని శిశు శబ్దమును ప్రయోగించుటచే సులభముగా వంచింపదగినదను నర్థము సూచితము.

సమాసములు :

చకోరశిశునా : చకోరస్యశిశుః = చకోరశిశుః, తేన = చకోరశిశునా.
ద్రాఘీయసీ : అత్యంతం దీర్ఘే, ద్రాఘీయసీ, తే = ద్రాఘీయసీ.
లిప్సుః : లబ్ధుం ఇచ్ఛుః = లిప్సుః.
సన్తర్పణాత్మీకృతాత్ : అనాత్మాఆత్మా నమ్పద్యమానః కృతః = ఆత్మీకృతః. సన్తర్పణేన ఆత్మీకృతః = సన్తర్పణాత్మీకృతః, తస్మాత్ = సన్తర్పణాత్మీకృతాత్.
త్వద్వక్త్రం : తవ వక్త్రం త్వద్వక్త్రం.
నయనశ్రియా : నయనయోఃశ్రీః = నయన శ్రీః, తయా = నయన శ్రియా.
అనధికం : న అధికం = అనధికం.
విధిత్సుః : విధాతుమిచ్ఛుం = విధిత్సుః.

భావము :

ఓసున్దరీ! నీముఖము వర్తులత్వము మున్నగు గుణములచే చంద్రునకు సమానముగా నున్నను నయనలక్ష్మితోడను దానికి సమానముగావించుటకై తనకు మిక్కిలి దీర్ఘములగు నేత్రములను సంపాదింపగోరినవాడై యాచంద్రుడు చకోర శిశువునకు చన్ద్రికామృతమును త్రాగించి దానిని వశపరచుకొనుచున్నాడు. లేదా యేదియొకొంచెము తనవెన్నెలను ద్రాగించి దానివలన దాని నేత్రముల లక్ష్మిని బొంది తనకు మూలమైన వెన్నెలయను ధనమును వర్ధిల్లజేసికొనగోరుచున్నాడు. మరియు నీచంద్రుడు ఆదరముతో గూడినవాడై తనమధ్యభాగమున లేదా ఒడి యందు జింకను ఆదరించుచున్నాడు. వెన్నెలను దినిపించుచున్నాడు. ఈవిధముగా చకోరమును జింకను వంచించుచున్నాడని యర్థము. చంద్రునికంటెను నీముఖము మిక్కిలి శ్రేష్ఠమని భావము.

41)

శ్లో. లావణ్యేన తవాస్యమేవబహునా
తత్పాత్రమాత్రస్పృశా
చంద్రః ప్రోఞ్ఛన లబ్ధతార్ధమలినే
నారమ్భి శేషేణతు ।
నిర్మాయ ద్వయమేతదప్సువిధినా
పాణీఖలుక్షాలితౌ
తల్లేశైరధునాఽపి నీరనిలయై
రమ్భోజమారభ్యతే ॥ 142

ప. వి. లావణ్యేన - తవ - ఆస్యమ్ - ఏవ - బహునా - తత్పాత్రమాత్రస్పృశా - చంద్రః - ప్రోఞ్ఛనలబ్ధతార్ధమలినేన - ఆరమ్భి - శేషేణ - తు - నిర్మాయ - ద్వయం - ఏతత్ - అప్సు - విధినా - పాణీ - ఖలు - క్షాలితౌ - తల్లేశైః - అధునా - అపి - నీరనిలయైః - అమ్భోజం - ఆరభ్యతే.

అర్థము: హేప్రియే! = ఓప్రియురాలా! బహునా = ఒకపాత్రమందు అధికముగాజేర్చిపెట్టబడిన, లావణ్యేన = అందముచే, తవ = నీయొక్క, ఆస్యమేవ = ముఖమే, ఆరమ్భి = నిర్మింపబడినది. చంద్రస్తు = చంద్రుడో, తత్పాత్రమాత్రస్పృశా, తత్ = ఆ యందముయొక్క, పాత్ర = ఆధారమగుపాత్రను, స్పృశా = తాకినయనగా నంటుకొనిన, ప్రోఞ్ఛనలబ్ధతార్ధమలినేన, ప్రోఞ్ఛన = పాత్రనుతుడుచుటచే, లబ్ధతా = ప్రాప్తియొక్క, అర్థ = సగపాలైన, మలినేన = మాలిన్యముగల, శేషేణ = (నీముఖమునిర్మింపగా) మిగిలినభాగముచే, ఆరమ్భి = నిర్మింపబడెను. కావుననే యితడు వివిధవర్ణములతో గూడిన మండలము గలిగి శోభించుచున్నాడని యర్థము. విధినా = బ్రహ్మచే, ఏతత్ = ఈ, ద్వయం = రెండు, నిర్మాయ = నిర్మింపబడి, అప్సు = ఉదకములయందు, పాణీ = హస్తములురెండును, క్షాలితౌ ఖలు = కడుగబడినవో యనునట్లున్నవి.అనగా బైరెండు నిర్మించిన పిదప చేతుల కంటుకొనియున్న సౌందర్యలేపములు తొలగుటకై చేతులనుగడిగెనని యర్థము. తల్లేశైః, తత్ = ఆకడుగబడిన సౌందర్యలేపములయొక్క,

లేశైః = స్వల్పముచే, అధునాఽపి = ఇప్పటికిని, నీరనిలయైః = ఉదకములయందున్నటువంటివానిచే, అమ్భోజం = పద్మము, ఆరభ్యతే = నిర్మింపబడుచున్నది. బ్రహ్మకు పద్మమును నిర్మించుటకు బ్రయాసలేదని యర్థము. పద్మమునకంటెను చంద్రుడధికము. ఆ చంద్రునికంటెను సకలసౌందర్యములతో నిర్మింపబడుటవలన నీముఖ మధికమని భావము.

**సమాసములు :**

తత్పాత్ర మాత్రస్పృశా : తస్య పాత్రం=తత్పాత్రం, తత్పాత్రమేవ తత్పాత్ర మాత్రం, తత్పాత్రమాత్రం స్పృశతీతి = తత్పాత్ర మాత్ర స్పృక్, తేన=తత్పాత్రమాత్రస్పృశా.
ప్రోఞ్ఛనలబ్ధతార్ధమలినేన : ప్రోఞ్ఛనేన లబ్ధతా = ప్రోఞ్ఛనలబ్ధతా, ప్రోఞ్ఛనలబతాయాః అర్ధం మలినం యస్యసః = ప్రోఞ్ఛనలబ్ధతార్ధ మలినః, తేన=ప్రోఞ్ఛన లబ్ధతార్ధ మలినేన,
తల్లేశైః : తస్య లేశాః=తల్లేశాః, తైః=తల్లేశైః.
నీరనిలయైః : నీరం నిలయః యేషాం తే = నీరనిలయాః, తైః = నీరనిలయైః.

**భావము :**

బ్రహ్మ యొక పాత్రయందు సౌందర్యమంతటిని జేర్చిపెట్టి, దానితో నీ ముఖమును నిర్మించెను. చంద్రుడో ఆ సౌందర్యముంచిన పాత్రను తోముటచే లభించిన కొలది పాటి మాలిన్యము గల్గి మిగిలి నట్టి సౌందర్యముచే నిర్మించెను. అట్టి మలినపు సౌందర్యముచే నిర్మించినందువలననే చంద్రుడు నలుపు తెలుపు వన్నెలతో గూడి చిత్రమైన మండలము గల్గియున్నాడు. బ్రహ్మ యీవిధముగా నీముఖమును చంద్రుని సృజించి యా సౌందర్య లేపములు తొలగిపోవుటకై యుదకములయిందు చేతులు గడుగు కొనెను. అట్లు కడుగుటచే నుదకముల యందు నిలిచి పోయిన సౌందర్య లేపమునకు సంబంధించి యిప్పటికిని జలముల యందు నెలకొనిన స్వల్పభాగముల చేతనే యమ్భోజము అనగా పద్మమును సృజించెను. కాన నాపద్మమును సృజించుటలో బ్రహ్మ కెట్టి శ్రమయు లేదని యాశయము.

శ్లో. లావణ్యేన తవాఖిలేన వదనం తత్పాత్ర మాత్రస్పృశా
చన్ద్రః ప్రోఞ్ఛనలబ్ధతార్ధ మలినేనారమ్భి శేషేణయః
తల్లేఖాఽపి శిఖామణిః సుషమ యాఽహఙ్కృత్య శమ్భోరభూ
దబ్జం తస్య పదం యదస్పృశదతః పద్మఞ్చ సద్మ శ్రియః

ప. వి. లావణ్యేన - తవ - అఖిలేన-వదనం - తత్పాత్రమాత్రస్పృశా-చన్ద్రః - ప్రోఞ్ఛనలబ్ధతార్ధమలినేన - ఆరమ్భి-శేషేణ - యః - తల్లేఖా - అపి-శిఖామణిః - సుషమయా - అహఙ్కృత్య - శమ్భోః - అభూత్ - అబ్జం - తస్య - పదం - యత్ - అస్పృశత్ - అతః - పద్మం-చ-సద్మ - శ్రియః.

అర్థము: అఖిలేన = సమస్తమైన, లావణ్యేన = సౌందర్యముచే, తవ = నీయొక్క వదనం = ముఖము, ఆరమ్భి = నిర్మింపబడినది. ఇక నీముఖ సౌందర్యమును వర్ణించుట యశక్యము గాన నదియుండనిమ్ము. తత్పాత్రమాత్రస్పృశా = ముందుచెప్పినట్టు ఆసౌందర్యముంచిన పాత్రకేయంటినట్టి, ప్రోఞ్ఛనలబ్ధతార్థమలినేన. ప్రోఞ్ఛన = తోముటచే, లబ్ధతా = ప్రాప్తిగల్గిన అర్ధమలినేన = సగపాలు మాలిన్యముగల్గిన, శేషేణ = మిగిలిన భాగముచే, యః = ఏ, చంద్రః = చంద్రుడు, ఆరంభి = నిర్మింపబడెనో, తల్లేఖాపి, తత్ = అచంద్రునియొక్క, లేఖాఽపి = పదునాఱవ భాగమైన కలయు, (కలయనుటచే కళంకము లేనందువలన) సుషమయా = పరమ శోభచే, అహంకృత్య = ఆచంద్రునికంటె నేనే రమణీయమైన దానినని గర్వముజెంది, శంభోః = శివునికి, శిఖామణిః = శిరోభూషణముగా, అభూత్ = ఆయెను, అబ్జం = కలువ, యత్ = ఎందువలన, తస్య = ఆ చంద్రునియొక్క, పదం = స్థానమైన జలమును, అస్పృశత్ = తాకెనో, అతః = ఇందువలన, శ్రియః = శోభకు, సద్మ = స్థానముగా, అభూత్ = ఆయెను, పద్మంచ = పద్మమును, శ్రియః = లక్ష్మికి, సద్మ = స్థానముగా, అభూత్ = ఆయెను. చంద్రకిరణ స్పర్శమువలన కలువ శోభాస్పదముగను, పద్మము లక్ష్మికి నెలవుగనైనవి. లేదా యా = ఏ, తల్లేఖాపి = ఆచంద్రకలయు, శంభోః = శివునికి, శిఖామణిః = శిరోభూషణ

ముగా, అభూత్ = అయెనో, తస్య = ఆశిరోభూషణమగు చంద్రుని యొక్క, పదం = స్థానమైన శివుని శిరము (పూజాసమయమునందు) యత్ = ఎందువలన, అబ్జం = కలువను, పద్మ ఇవ = పద్మమును, అస్పృశత్ = తాకెనో, అతః = ఇందువలన, తత్ = ఆరెండును, శ్రియః = లక్ష్మికి, సద్మ = గృహముగా, అభూత్ = అయినవి, లేదా, తస్య = ఆ శివునియొక్క, పదం = పాదమును, యత్ = ఎందువలన, పూజాసమయమునందు కుముదము, పద్మము తాకినచో అందువలన నారెండును లక్ష్మికి స్థానములైనవి. నీముఖసౌందర్యలేశ పరంపరను స్పృశించుట చేతనే చంద్రుడు మున్నగునవి శోభనుం బొందినవి. కాన నీముఖసౌందర్యము వర్ణింపనలవికానిది.

**సమాసములు :**

తత్పాత్రమాత్రస్పృశా : తస్య పాత్రం = తత్పాత్రం, తత్పాత్ర మేవ = తత్పాత్రమాత్రం, తత్పాత్రమాత్రం స్పృశతీతి = తత్పాత్ర మాత్రస్పృక్, తేన = తత్పాత్రమాత్రస్పృశా.

ప్రోఞ్ఛనలబ్ధతార్ధమలినేన : ప్రోఞ్ఛనేన లబ్ధతా = ప్రోఞ్ఛనలబ్ధతా, ప్రోఞ్ఛనలబ్ధతాయాః అర్ధం మలినం యస్య సః = ప్రోఞ్ఛనలబ్ధతార్ధ మలినః, తేన = ప్రోఞ్ఛనలబ్ధతార్ధమలినేన.

**భావము :**

ఓ ప్రియురాలా ! సమస్త సౌందర్యముచే నీముఖము సృజింపబడినది. కాన నీముఖసౌందర్యము వర్ణింపనలవికానిది. ఆ సౌందర్యముంచిన పాత్రనుం దోమగా దానికంటిన సౌందర్యలేపముచే చంద్రుడు సృజింపంబడెను. అట్టు సౌందర్యలేశముచే నిర్మింపబడిన యా చంద్రుని పదునారవ కల, కళంకము లేని దగుటవలన, కళంకముగల యీ చంద్రునికంటెను నేనే రమణీయమైనదాననని యహంకరించి, శివునికి శిరోభూషణమైనది. కలువయో చంద్రుని ప్రతిబింబస్థానమగు జలమును స్పృశించుటవలన శోభతోగూడినదాయెను. అట్లే పద్మమోలక్ష్మికి నెలవైనది.

శ్లో. సపీతేః సంప్రీతే రజని రజనీశః పరిషదా
పరీతస్తారాణాం దినమణిమణి గ్రావమణికః ।
ప్రియే! పశ్యోత్ప్రేక్షా కవిభి రభిధానాయ సుకరః
సుధా మభ్యుద్ధర్తుం ధృతశశక నీలాశ్మచషకః ॥ 144

ప. వి. సపీతేః - సంప్రీతేః - అజని - రజనీశః - పరిషదా - పరీతః - తారాణాం - దినమణిమణి గ్రావమణికః - ప్రియే - పశ్య - ఉత్ప్రేక్షా కవిభిః - అభిధానాయ - సుకరః - సుధామ్ - అభ్యుద్ధర్తుం - ధృత శశకనీలాశ్మచషకః.

అర్థము: హే ప్రియే = ఓ ప్రియురాలా! సంప్రీతేః = నక్షత్రములకు పరస్పర మేర్పడిన ప్రీతివలన, సపీతేః = కలసిపానము జేయుటవలన (మిత్రులు కలసిపానము చేయుదురుకదా), తారాణాం = నక్షత్రములయొక్క, పరిషదా = సంఘముచే, పరీతః = చుట్టబడిన, అయం = ఈ, రజనీశః = చంద్రుడు, దినమణి మణిగ్రావమణికః, దినమణిమణి = సూర్యకాంత మణియొక్క, గ్రావ = శిలతో చేయబడిన, మణికః = కలశమై, ఉత్ప్రేక్షాకవిభిః, ఉత్ప్రేక్షా = సామ్యముచే వస్త్వంతరమును భావించుట యను నుత్ప్రేక్షయొక్క విషయమున చతురులగు, కవిభిః = శ్రీహర్షాది మహాకవులనెడి, తారాపరిషదైవ = నక్షత్రసంఘముచేతనే, సుధాం = అమృతమును, అభ్యుద్ధర్తుం = ఎత్తుకొనుటకు, ధృతశశకనీలాశ్మచషకః, ధృత = ధరించబడిన, శశక = కుందేలనెడి, నీలాశ్మ = నీలమణిచే జేయబడిన, లేదా నీలమణిమయమైన, చషకఇవ = గిన్నెగల్గినవాడో యనునట్లు, అభిధానాయ = వర్ణించుటకై, సుకరః = సుఖముగా సాధ్యమైనవాడు. పశ్య = చూడుము.

సమాసములు :

సపీతేః : సమానా చ సా పీతిశ్చ = సపీతిః = తస్యాః సపీతేః.
రజనీశః : రజన్యాః ఈశః = రజనీశః.

దినమణిమణిగ్రావమణికః : దినమణేః మణిః = దినమణిమణిః, దిన మణిమణేః గ్రావా = దినమణి మణిగ్రావా, దినమణిమణిగ్రాణ్ణో మణికః = దినమణిమణిగ్రావమణికః.

ఉత్ప్రేక్షాకవిభిః : ఉత్ప్రేక్షాయాం కవయః = ఉత్ప్రేక్షా కవయః, తైః = ఉత్ప్రేక్షాకవిభిః.

ధృతశశకనీలాశ్మచషకః : అల్పః శశః = శశకః, నీలశ్చాసౌ అశ్మాచ = నీలాశ్మా, నీలాశ్మనః చషకః = నీలాశ్మచషకః, ధృతః నీలాశ్మచషకః యేన సః - ధృతశశకనీలాశ్మచషకః.

**భావము :**

ఓ ప్రియురాలా ! నక్షత్రములకు పరస్పరమైత్రి వలన మిత్రులుగానవి గావించెడి సహపానముననుసరించి యానక్షత్రములతో జుట్టును పరివేష్టింపబడిన యీ చంద్రుడు సూర్యకాంతిమణి నిర్మితమగు స్వచ్ఛమగు పాత్రముగా నిర్మింప బడెను. సామ్యముననుసరించి యొకవస్తువును మరియొకవస్తువుగా సంభావనజేయు శ్రీహర్షాదిమహాకవులచే నానక్షత్ర సంఘముచేతనే యమృతమును జైచంద్రు డనెడి పెద్దపాత్రమున ముంచుకొని యెత్తుకొనుటకై కుందేలనెడి యింద్రనీలపు గిన్నెనీతడు వహించెనో యని వర్ణించుటకై యీ చంద్రుడున్నాడు. అనగా నాచంద్రుడు అమృత పూర్ణమగు పాత్రము. దానినుండి తారలు అమృతమును ముంచి యెత్తుకొనుట కుపయోగపడు నీలమణిమయమగు గిన్నెగా నా చంద్రు నందలి కుందేలనెడి అంకమగుపడుచున్నదని యాశయము.

శ్లో. **ఆస్యం శీతమయూఖ మణ్డల గుణానాకృష్య తే నిర్మితం**
**శఙ్కే సున్దరి। శర్వరీపరివృఢ స్తే నైష దోషాకరః ।**
**ఆదాయేన్దుమృగాదపీహ నిహితే పశ్యామి సారం దృశౌ**
**త్వద్వక్త్రేఽసతి వా విధౌ ధృతిమయం దధ్యాదనంధః కుతః॥**

వ. వి. ఆస్యం - శీతమయూఖమణ్డలగుణాన్ - ఆకృష్య - తే - నిర్మితం - శఙ్కే - సుందరి! - శర్వరీపరివృఢః - తేన - ఏషః - దోషాకరః - ఆదాయ - ఇందుమృగాత్ - అపి - ఇహ - నిహితే - పశ్యామి -

సారం - దృశౌ - త్వద్వక్త్రే - సతి - వా - విధౌ - ధృతిం - అయం - దధ్యాత్ - అనంధః - కుతః.

అర్థము: హేసుందరీ! ఓసుందరీ, విధినా = బ్రహ్మచే, శీతమయూఖమణ్డలగుణాన్, శీతమయూఖ = చంద్రునియొక్క, మణ్డల = మణ్డలముయొక్క, గుణాన్ = గుణములను, ఆకృష్య = గ్రహించి, తే = నీయొక్క, ఆస్యం = ముఖము, యతః = ఎందువలన, నిర్మితం = నిర్మించబడినదో, తేన = ఆగుణముల యాధిక్యముచేత, శర్వరీ పరివృఢః, శర్వరీ = రాత్రికి, పరివృఢః = ప్రభువైన చంద్రుడు, దోషాకరః = దోష = దోషములకు, ఆకరః = ఉత్పత్తిస్థానము, కాని, దోషాకరః, దోషా, రాత్రిని, కరః = చేయునట్టివాడుగా, న = కానేరడు, ఇతి = అని, అహం = నేను, శఙ్కే = సందేహింతును. తథా = అట్లే, ఇందు మృగాత్ = చంద్రునిజింకనుండి, సారం = సారమైన, దృశౌ = కన్నులు, ఆదాయ = తీసుకొనబడి, ఇహ = నీముఖమునందు, నిహితే = ఉంచబడినవని (అహం = నేను) పశ్యామి = చూచుచున్నాను. త్వద్వక్త్రే = సుందరమగునీముఖము, సతి = ఉండగా, అనంధః = కన్నుగలిగిన యనగా రెంటియొక్క తారతమ్యమును విచారించుటలో నేర్పరితనము గలిగిన, అయం = ఈమృగము, విధౌ = చంద్రునియందు, ధృతిం = స్థితిని మఱియు మంచియాధారము దొరికినదను సంతోషమును, కుతోవా = ఎట్లు, దధ్యాత్ = ధరించును? కాని ధరింపదు. కాన కన్నులను పెరికివేయుటవలన గుడ్డితనము కలుగుటవలననే నీముఖసౌందర్యమును జూడనందువలనను మఱియొకచోటికి వెడలజాలక పోయినందువలనను నీముఖమును వదలియిచ్చుటనే యుండిపోయినదని యర్థము. నీముఖము చంద్రునికంటె నధికము, నీనేత్రములు జింక కన్నులకంటె నధికములని యర్థము.

## సమాసములు :

శీతమయూఖమణ్డలగుణాన్ : శీతామయూఖాఃయస్య సః = శీతామయూఖః, శీతమయూఖస్య మణ్డలం = శీతమయూఖమణ్డలం, శీతమయూఖ

మణ్డలస్య గుణాః = శీతమయూఖమణ్డలగుణాః, తాన్ = శీతమయూఖ మణ్డలగుణాన్.

శర్వరీపరివృఢః : శర్వర్యాః పరివృఢః = శర్వరీపరివృఢః.

దోషాకరః : దోషాణాం ఆకరః = దోషాకరః, పక్షాన్తరమున, దోషాం కరోతీతి దోషాకరః.

ఇందుమృగాత్: ఇందోః మృగః = ఇందుమృగః, తస్మాత్ = ఇందు మృగాత్.

త్వద్వక్త్రే : తవ వక్త్రం = త్వద్వక్త్రం, తస్మిన్ = త్వద్వక్త్రే.

అనన్ధః : న అన్ధః = అనన్ధః.

**భావము :**

ఓ సుందరీ! బ్రహ్మ చంద్రమండలమందలి గుండ్రనితనమును, ఆహ్లాదకత్వమును తదితరములగు గుణములను గ్రహించి నీముఖమును సృజించెను. ఇట్లు గుణములను గ్రహించి దోషముల నాచంద్రునియందే విడుచుటవలన నతడు దోషాకరుడాయెను. అనగా దోషములకు ఉత్పత్తిస్థానమాయెను. కాని, దోషా = రాత్రిని, కరః = చేయువాడను వ్యుత్పత్తిచే రాత్రినిచేయుటవలన దోషాకరుడు కాలేదు. అని నేను శంకింతును. అట్లే చంద్రునిలోని జింకయందలి శ్రేష్ఠములగు కన్నులను గ్రహించి నీముఖమునందుంచెననియు నేను తలంతును. ఏలయనగా మిక్కిలి సుందరమగు నీముఖము వెలయుచుండగా కన్నులు గల్గినదై యీచంద్రునకు నీముఖమునకును దారతమ్యమునరయుట యందు చాతుర్యముగల యీజింక చంద్రునియందు నునికిని మరియు మంచి స్థలము దొరికినదను సంతోషమునెట్లు వహించును? కావున కన్నులను బెరికివేయుటవలన గ్రుడ్డితనముగలిగి నీముఖ సౌందర్యమును జూడజాలనందువలనను మరియొక ప్రదేశమునకు బోజాలనందు వలనను నామృగమీచంద్రునియందే యుండిపోయినదని భావము.

శ్లో. శుచిరుచిముడు గణమగణనమమమతి
కలయసి కృశతను నగగనతటమను ।
ప్రతినిశ శశితల విగలదమృతభృత
రవిరథ హయచయ ఖురబిల కులమివ ॥ 146

ప. వి. శుచిరుచిమ్ - ఉడుగణం - అగణనం - అముం - అతికలయసి - కృశతను - న - గగనతటం - అను - ప్రతిని శశితల విగలదమృత భృత రవిరథహయచయ ఖురబిలకులం - ఇవ

అర్థము: - హేకృశతను! = ఓకృశించిన శరీరముగల దమయన్తీ!, త్వం = నీవు, గగనతటమను = ఆకసపుస్థలమును గుఱివెట్టుకొని, శుచిరుచిం = స్వచ్ఛమగుకాంతిగలిగిన, తథా = అట్లే, అగణనం = వెక్కులుగా నుండుటవలన లెక్కింపశక్యముకాని, అముం = వ్రేలితో జూపదగినదై ప్రత్యక్షగోచరమగు, ఉడుగణం = నక్షత్ర సమూహమును, ప్రతినిశ శశితలవిగలదమృత భృత రవిరథ హయచయ ఖురబిలకులమివ, ప్రతినిశ = ప్రతిరాత్రియందును, శశితల = చంద్రునిదిగువభాగమునుండి, విగలత్ = స్రవించుచున్న, అమృత = అమృతముచే, భృత = నిండిన, రవిరథ = సూర్యరథముయొక్క, హయ = గుఱ్ఱములయొక్క, చయ = సమూహముయొక్క, ఖుర = గిట్టలయొక్క, బిల = రంధ్రముల యొక్క, కులమివ = సమూహమోయనునట్లు, నాతికలయసి = ఎక్కువగా లెక్కింపవా? కాని తప్పక యతిశయించినదానినిగా లెక్కింతువు. ప్రతి రాత్రియు చంద్రునినుండి పడునట్టి తెల్లని యమృతముచే నిండిన సూర్యాశ్వములకు సంబంధించిన గిట్టలరంధ్రములవలె నక్షత్రములు శోభించు చున్నవని యర్థము.

సమాసములు :

శుచిరుచిం : శుచిః రుచిః యస్య సః = శుచిరుచిః, తం = శుచిరుచిం.

ఉడుగణం : ఉడూనాం గణః = ఉడుగణః, తం = ఉడుగణం.

అగణనం: అవిద్యమానాగణనా యస్య సః = అగణనః, తం = అగణనం.

హే కృశతను! : కృశాతనుః యస్యాస్సా = కృశతనుః, తస్యాః సంబుద్ధిః = హే కృశతను.

గగనతటం : గగనస్యతటం = గగనతటం, తత్ = గగన తటమ్.

ప్రతినిశ శశితల విగలదమృతభృతరవిరథ హయచయ ఖురబిలకులమ్:

నిశాయాం నిశాయాం = ప్రతినిశం, శశినః తలం = శశితలం, శశితలాత్

విగలత్ = శశితలవిగలత్, ప్రతినిశం శశితల విగలత్ = ప్రతినిశ శశితల విగలత్, ప్రతినిశ శశితల విగలచ్చ్యుతత్ అమృతంచ = ప్రతినిశ శశితల విగలదమృతం, ప్రతినిశ శశితల విగలదమృతేన భృతాని = ప్రతినిశ శశితల విగలదమృత భృతాని, రవేఃరథః = రవిరథః, రవిరథస్యహయాః = రవిరథహయాః, రవిరథహయానాం చయః = రవిరథహయచయః, రవిరథహయచయస్యఖురాః = రవిరథహయచయఖురాః, రవిరథహయచయఖురాణాం బిలాని = రవిరథహయ చయ ఖురబిలాని, ప్రతినిశశశితల విగలదమృతభృతాని చ తాని రవిరథహయచయ ఖుర బిలానిచ = ప్రతినిశ శశితల విగలదమృతభృత రవిరథహయ చయ ఖుర బిలాని, ప్రతినిశ శశితల విగలదమృత భృత రవిరథహయ చయఖుర బిలానాంకులం = ప్రతినిశశశితలవిగలదమృత భృతరవిరథహయచయ ఖురబిలకులం, తత్ = ప్రతినిశ శశితల విగలదమృతభృతరవిరథహయ చయ ఖురబిలకులం.

భావము :

ఓ కృశాంగీ! ఆకసపు ప్రదేశమున తెల్లనికాంతి గల్గినదై మెండుగా నుండుటవలన లెక్కింప సాధ్యముకానిదై కేవలము వ్రేలితో జూపదగి ప్రత్యక్ష గమ్యమైయుండు నక్షత్రగణమును ప్రతిరాత్రియు చంద్రుని దిగువ భాగమునుండి స్రవించు తెల్లని యమృతముచే నిండిన సూర్యాశ్వముల గిట్టల రంధ్రముల యొక్క సమూహముగా భావింపుము. ప్రతిరాత్రియు చంద్రునినుండి స్రవించెడి తెల్లని యమృతముతోనిండిన సూర్యుని గుఱ్ఱము గిట్టల రంధ్రములు నక్షత్రముల వలె శోభించుచున్నవని భావము.

శ్లో. ఉపనతముదు పుష్పజాతమాస్తే

భవతుజనః పరిచార కస్తవాఽయం।

తిలతిలకిత పర్వటాభమిన్దుం

వితర నివేద్య ముపాస్వ పఞ్చబాణమ్ ॥ 147

ప. వి. ఉపనతమ్-ఉరుపుష్పజాతమ్ - ఆస్తే - భవతు - జనః- పరిచారకః - తవ - అయమ్- తిలతిలకిత పర్వటాభిరామమ్ - ఇన్దుం - వితర - నివేద్యం - ఉపాస్వ - పఞ్చబాణం.

అర్థము: హే ప్రియే! = ఓ ప్రియురాలా!, "రక్తో భౌమశ్శనిః కృష్ణః గురుః పీతః సితః కవిః" యను జ్యోతిశ్శాస్త్రవచనము ననుసరించి పెక్కువర్ణములు గలిగిన, ఉడుపుష్పజాతం, ఉడు = నక్షత్రములనెడు, పుష్పజాతం = పుష్పసమూహము, ఉపనతం = తనంతటలభ్యమై, ఆస్తే = ఉన్నది, అయం = ఈనేననెడి, జనః = జనము, తవ = కామదేవుని బూజను ప్రారంభించిన నీకు, పరిచారకః = పూజకు వలయు చందనాదులును సమకూర్చు సేవకుడుగా, భవతు = ఉండునుగాత, మరియు సంభోగకారిగను నుండుగాత. త్వం = నీవు, తిలతిలకిత పర్పటాభం, తిల = నువ్వులతో, తిలకిత = తిలకముగలదిగా జేయబడిన, పర్పట = బియ్యపుపిండితో చేయబడిన యాహార విశేషముయొక్క, ఆభం = కాంతివంటి కాంతి గలిగిన, ఇన్దుమేవ = కళంకముతోగూడిన చంద్రునే, నివేద్యం = నివేద్యముగా, వితర = కామదేవున కొసంగుము. పఞ్చబాణం = ఆకామదేవుని ఉపాస్స్వ = పూజింపుము.

సమాసములు :

ఉడుపుష్పజాతం : ఉడూన్యేవ పుష్పాణి = ఉడుపుష్పాణి, ఉడుపుష్పాణాం జాతమ్ = ఉడుపుష్పజాతమ్, తత్ = ఉడుపుష్పజాతమ్.

తిలతిలకిత పర్పటాభమ్ : తిలైః తిలకితః = తిలతిలకితః, తిలతిలకితశ్చాసౌ పర్పటశ్చ = తిలతిలకితపర్పటః, తిలతిలకిత పర్పటస్యఆభేవ ఆభా యస్య తత్ = తిలతిలకిత పర్పటాభమ్, తత్ = తిలతిలకిత పర్పటాభమ్.

భావము :

ఓ ప్రియురాలా! "రక్తో భౌమః శనిః కృష్ణః గురుః పీతః సితః కవిః" యని యంగారకాది గ్రహములు ఎఱుపు నలుపు పసుపు తెలుపు వన్నెలు గలిగియుండుటవలన నానక్షత్రములనెడి పూలసమూహము తనయంతట నీకు లభించినది. కామదేవుని పూజను ప్రారంభించెడి నీకు చందనాది పూజాసామగ్రిని సమకూర్చెడి పరిచారకుడనై యుందును. (సంభోగకారిగను నుందును.) మధ్య నువ్వులతో కూడిన బియ్యపుపిండితో చేయబడిన ముద్దవంటి కాంతిగలిగిన యాచంద్రుని అనగా నువ్వులవలె మధ్య కళంకముతో కూడిన యాచంద్రుని కామదేవునికి నివే

అనగా నక్షత్రములన్నియు సమకూడినవి. ... సంభోగమునకు నిషిద్ధమైన ... వృము. నాకు సంభోగేచ్ఛ ...

శ్లో. స్వర్భానుప్రతివాసపాదన మిలద్వస్త్రౌఘ యన్త్రోద్భవ
శ్వభ్రాలిపతయాలు దీధితిసుధాసార స్తుషారద్యుతిః
పుష్పేష్వాసన తత్ప్రియా పరిణయానందాభిషేకోత్సవే
దేవః ప్రాప్త సహస్రధారకలశ శ్రీరస్తు వస్తుష్టయే॥ 148

ప. వి. స్వర్భాను ... యన్త్రోద్భవశ్వభ్రాలిప తయాలు ... పుష్పేష్వాసన తత్ప్రియా పరిణయానందాభిషేకోత్సవే ... దేవః ... ప్రాప్తసహస్రధారకలశశ్రీః ... అస్తు ... వస్తుష్టయే.

అ. ... ప్రియే! ... ప్రియురాలా! ... ప్రవహించుచున్న, తుషార ... చంద్రుడు, మరియు చంద్రు ... దేవుడు, స్వర్భాను ... మిలద్వస్త్రౌఘ యన్త్రోద్భవశ్వ భ్రాలి ... సుధాసారః, స్వర్భాను ... రాహువునకు, ప్రతి వార ... పాదన ... చంద్రుని ... నెడి క్రియయందు, మిల ... వస్త్రములు సమూహమునెడి, యన్త్రి ... ఉద్భవ ... ఉత్పత్తి గలిగిన, శ్వభ్రాలి ... వస్త్రములతో ... నేర్పడిన ... పరుసల ... పతయాలు ... వసున్నట్టి, దీధితిసుధా ... యనెడి యమృతము ... ధారాసంపాతము ... గలవాడై, పుష్పేష్వాసన తత్ప్రియా పరిణయానందాభిషేకోత్సవే. పుష్పేష్వాసన = పుష్పమే ధను స్సుగా గలిగిన, మన్మథుని ... తత్ప్రియా = అతని ప్రియురా లైన రతిదేవి ... సంగమరూపమగు, పరిణయ = వివాహమనెడు, ఆనన్ద = సంతోషమునకు సంబంధించిన, "సమ్రాజ్యేష్ఠా" ఇత్యాది శ్రౌతాభిషేకమనెడి యుత్సవమునందు, ప్రాప్తసహస్రధారకలశ

శ్రీః, ప్రాప్త = పొందబడిన, సహస్రధార = వేయిధారలు కలిగిన, లోహపు కమ్ములకే నిర్మింపబడిన జలప్రవాహ మార్గములు గలిగిన, కలశ = కలశముయొక్క, శ్రీః = శోభగలవాడై ః నః = సురతమునకు ప్రక్రమింపబోవు మనకు, (ఉద్దీపకుడై) సంతుష్టయే = పరమానందము కొఱకు, అస్తు = ఉండునుగాత, మహోత్సవములయందు వేయిరంధ్ర ములుగల సువర్ణ కలశమున కమర్చబడిన గొట్టములనుండి ప్రవహించు జలములతో మహాభిషేకము చేయబడును. చంద్రుడనెడు సువర్ణకలశ మందు రాహువుయొక్క దంతములతో పెక్కురంధ్రములు వేయబడి యున్నవి. కాగ నాచంద్రుడు ఆరంధ్రములనుండి యమృతధారలను విడుచునట్టి సువర్ణకలశముగా శోభించుచున్నాడు.

**సమాసములు :**

స్వర్భానుప్రతివారపారణమిలద్దన్తౌఘ యన్త్రోద్భవ శ్వభ్రాలీ పత యాలు దీధితి సుధాసారః : వారేవారే = ప్రతివారం, ప్రతివారం పారణం = ప్రతివారపారణం, స్వర్భానోః ప్రతివారపారణం = స్వర్భాను ప్రతివారపారణం, స్వర్భానుప్రతివారపారణే మిలన్ = స్వర్భానుప్రతి వారపారణమిలన్, దన్తానాం ఓఘః = దన్తౌఘః, దన్తౌఘఏవయన్త్రః = దన్తౌఘయన్త్రః. స్వర్భానుప్రతివారపారణమిలంశ్చాసౌ దన్తౌఘయన్త్ర శ్చ = స్వర్భానుప్రతివారపారణమిలద్దన్తౌఘయన్త్రః, స్వర్భాను ప్రతివార పారణ మిలద్దన్తౌఘయన్త్రాత్ ఉద్భవః యేషాం తాని = స్వర్భాను ప్రతివారపారణ మిలద్దన్తౌఘ యన్త్రోద్భవాని, స్వర్భాను ప్రతివారపారణ మిలద్దన్తౌఘ యన్త్రోద్భవాని చ తాని శ్వభ్రాణిచ = స్వర్భాను ప్రతివార పారణమిలద్దన్తౌఘయన్త్రోద్భవశ్వభ్రాణి, స్వర్భానుప్రతివారపారణ మిల ద్దన్తౌఘ యన్త్రోద్భవశ్వభ్రాణాం అలీ = స్వర్భాను ప్రతివారపారణ మిల ద్దన్తౌఘ యన్త్రోద్భవశ్వభ్రాలీ, స్వర్భానుప్రతివారపారణమిలద్దన్తౌఘ యన్త్రోద్భవశ్వభ్రాల్యాం పతయాలవః = స్వర్భాను ప్రతిపారపారణ మిల ద్దన్తౌఘయన్త్రోద్భవశ్వభ్రాలీ పతయాలవః. దీధతయ ఏవసుధాః = దీధితి సుధాః, దీధితిసుధానాం ఆసారాః = దీధితిసుధాసారాః, స్వర్భాను ప్రతి

వారపారణ మిలద్దన్తౌఘ యన్త్రోద్భవ శ్వభ్రాళీ పతయాలవః దీధితిసుధాసారాః యస్యసః = స్వర్భాను ప్రతివార పారణ మిలద్దన్తౌఘ యన్త్రోద్భవ శ్వభ్రాళీపతయాలు దీధితి సుధాసారః.

పుష్పేష్వాసనతత్ప్రియాపరిణయానన్దాభిషేకోత్సవే : ఇషూణాం ఆసనం = ఇష్వాసనం, పుష్పమేవ ఇష్వాసనం యస్య సః = పుష్పేష్వాసనః, తస్యప్రియా = తత్ప్రియా, పుష్పేష్వాసనశ్చ తత్ప్రియాచ = పుష్పేష్వాసనతత్ప్రియే, పుష్పేష్వాసనతత్ప్రియయోః పరిణయః = పుష్పేష్వాసనతత్ప్రియాపరిణయః, పుష్పేష్వానతత్ప్రియాపరిణయే ఆనన్దః = పుష్పేష్వాసనతత్ప్రియాపరిణయానన్దః, పుష్పేష్వాసనతత్ప్రియాపరిణయానన్దస్య అభిషేకః = పుష్పేష్వాసనతత్ప్రియాపరిణయానన్దాభిషేకః, పుష్పేష్వానన తత్ప్రియాతరిణయానన్దాభిషేక ఏవ ఉత్సవః = పుష్పేష్వాసన తత్ప్రియా పరిణయానన్దాభిషేకోత్సవః, తస్మిన్ = పుష్పేష్వాసనతత్ప్రియాపరిణయానన్దాభిపేకోత్సవే.

ప్రాప్తసహస్రధారకలశశ్రీః : సహస్రంధారాః యస్య సః = సహస్రధారః, సహస్రధారశ్చాసౌ కలశశ్చ = సహస్రధారకలశః, సహస్రధారకలశస్య శ్రీః = సహస్రధారకలశశ్రీః, ప్రాప్తాసహస్రధారకలశ శ్రీః యేన సః = ప్రాప్తసహస్రధారకలశశ్రీః.

భావము :

ఓ ప్రియురాలా ! ప్రకాశశీలుడగు చంద్రభగవానుడు రాహువు పలుమారులు మ్రింగుటచే నతని దంతసమూహమనెడి యంత్రసాధనముచే నతనిపై వేయబడిన సహస్ర సంఖ్యాకములగు బెజ్జములయందు పడెడి యతని కాంతులనెడు యమృతసారము గలవాడై రతిమన్మథుల వివాహమువలని యానందమునకై జరువునట్టి మహాభిషేకోత్సవమునందు వేయిబెజ్జములు వేయబడివానినుండి యుదక ధారలు వెల్వడుట కమర్పబడిన వేయిగొట్టములతో శోభించునట్టి మహాకలశము యొక్క శోభను బొంది తన్నుపాసించెడి వారికి పరమానందము గూర్చుగాత. అట్లు పూజింపబడిన చంద్రభగవానుడు సురతమునకై యుపక్రమించు మన యిరువురికిని (నలదమయన్తులకు) పరమానందము నొసంగుగాత. "ఆనందాభిషే

కోత్సవే" యని యానందపదముచేతను "తుష్టయేఽస్తు" యను నాశీస్సుచేతను గ్రన్థపరిసమాప్తి సూచితము. మహాభారతమందు వర్ణింపబడిన యుత్తరనల చరిత్రము నీరసముగా నుండుటచేతను నాయకాభ్యుదయమును జెప్పనందువలనను సహృదయాహ్లాదనమే కార్యఫలమగుట వలనను శ్రీహర్షుడు ఉత్తర నల చరిత్ర మును వర్ణింపలేదని కొందరి యాశయము,

శ్లో. శ్రీహర్షం కవిరాజరాజి మకుటాలఙ్కార హీర స్సుతం
శ్రీహీరస్సుషువే జితేన్ద్రియచయం మామల్లదేవీ చ యమ్।
ద్వావింశో నవసాహసాఙ్క చరితే చమ్పూకృతోఽయం మహా
కావ్యే తస్య కృతౌ నలీయచరితే సర్గో నిసర్గోజ్జ్వలః ॥149

ప. వి. శ్రీహర్షం - కవిరాజరాజిమకుటాలఙ్కారహీరః - సుతం - శ్రీహీరః - సుషువే - జితేన్ద్రియచయం - మామల్లదేవీ-చ - యం - ద్వావింశః - నవసాహసాఙ్కచరితే - చమ్పూకృతః-అయం - మహాకావ్యే - తస్య - కృతౌ - నలీయచరితే - సర్గః - నిసర్గోజ్జ్వలః.

అర్థము: కవిరాజ రాజిమకుటాలఙ్కారహీరః, కవిరాజ = కవిశ్రేష్ఠులయొక్క, రాజి = పంక్తిలో, మకుట = శ్రేష్ఠమైనవారికి, అలఙ్కార = భూషణ మైన, హీరః = వజ్రమణియగు, శ్రీహీరః = శ్రీహీరుడు, జితేన్ద్రియ చయం, జిత = జయింపబడిన, ఇన్ద్రియచయం = ఇంద్రియసమూహము గల్గిన, శ్రీహర్షం = శ్రీహర్షుడను పేరుగల, యం సుతం = ఏ కుమారుని, సుషువే = ఉత్పత్తిగావించెనో, మామల్లదేవీ చ = మామల్లదేవియను తల్లియు, యం = ఏ పుత్రుని, సుషువే = కనెనో, నవసాహసాఙ్క చరితే = నవసాహసాంక చరిత్రమందు, చంపూకృతః = గద్యపద్య మయముగావించిన, తస్య = ఆ శ్రీహర్షునియొక్క, కృతౌ = కృతియైన, నలీయచరితే = నైషధీయ చరితమను, మహాకావ్యే = మహాకావ్యమందు, నిసర్గోజ్జ్వలః = స్వభావభాసురమగు, ద్వావింశః = ఇరువదిరెండవ, సర్గః = సర్గ (నడిచినది).

**సమాసములు :**

ద్వావింశః : ద్వావింశతేః పూరణః = ద్వావింశః.
చంపూకృతః : చమ్పూం కరోతీతి = చమ్పుకృత్, తస్య = చమ్పూకృతః.

తక్కిన సమాసములు భావములు పూర్వశ్లోకములకువలె గ్రహించునది.

శ్రీమదాత్రేయగోత్ర శ్రీ మదుదాలినృసింహశాస్త్రితనూజ
విక్రమ సింహపురీ వేదసంస్కృత కళాశాలా
భూతపూర్వ ప్రధానోపాధ్యాయ
శ్రీ సుబ్బరామశాస్త్రి విరచితమగు
నైషధాంధ్ర వ్యాఖ్యకు
ద్వావింశ సర్గ
సమాప్తము

# అథ కవిప్రశస్తిః

శ్లో. యథా యూనస్తద్వత్ పరమరమణీయాఽపి రమణీ
కుమారాణామన్తఃకరణ హరణం నైవకురుతే
మదుక్తిశ్చేదన్తర్మదయతి సుధీభూయ సుధియః
కిమస్యా నామస్యాదరస పురుషానాదరభరైః 1

ప. వి. యథా - యూనః - తద్వత్ - పరమరమణీయా - అపి - రమణీ
కుమారాణాః - అన్తఃకరణహరణం - న - ఏవ - కురుతే - మదుక్తిః -
చేత్ - అన్తః - మదయతి - సుధీభూయ - సుధియః - కిం - అస్యాః -
నామ - స్యాత్ - అరసపురుషానాదరభరైః -

అర్థము: యథా = ఎట్లు, పరమరమణీయాఽపి = మిక్కిలియందగత్తెయైనను, రమణీ = యువతి, యూనః = యువకుడగు కాముకునియొక్క, అంతఃకరణహరణం, అంతఃకరణ = హృదయముయొక్క, హరణం = ఆకర్షణను, కురుతే = చేయుచున్నదో, తద్వత్ = అట్లే, కుమారాణాం = పాలుత్రాగుటచే తృప్తినొందిన బాలురయొక్క, అంతఃకరణహరణం = హృదయముయొక్క హరణమును, (ఆకర్షణను) నైవకురుతే = చేయజాలదు, తథా = అట్లే, ఇయం = ఈ కావ్యరచనా రూపముగలిగిన, పరమరమణీయా = మిక్కిలి రసవంతమగు, మదుక్తిః = నారచనమైన నైషధీయ చరితము, సుధీభూయ = అమృతముగానేర్పడి, సుధియః = సకల ధర్మరహస్యముల నరసిన మిక్కిలి సరసుడగు పండితునియొక్క, చేతః = మనస్సును, మదయతిచేత్ = సంతోషపరిచినచో, (తర్హి = అప్పుడు) అస్యాః = పండితునిచే మిక్కిలి యాదరింపబడిన నా రచన రూపమగు నైషధీయ చరితకృతికి, అరసపురుషానాదరభరైః, అరస = రసజ్ఞులుకాని, పురుష = పురుషులయొక్క, అనాదరభరైః = తిరస్కార

సమూహములచే, కింనామస్యాత్ = ఏమియేర్పడును? ఏమియునేర్పడదు. అనియర్థము. "సుధియః" యనునెడ సుధీశబ్దము జాత్యేకవచము. ఒక్క పండితుడాదరించినను గొప్ప గౌరవమే. పెక్కండ్రు అజ్ఞులు తిరస్కరించినను హాని ఏమియులేదు.

సమాసములు :

పరమరమణీయా : పరమాచ సా రమణీయాచ = పరమరమణీయా.

అన్తఃకరణ హరణం : అన్తః కరణం = అన్తః కరణం, అన్తః కరణస్య హరణం = అన్తఃకరణ హరణం, తత్ = అన్తఃకరణహరణం.

మదుక్తిః: మమ ఉక్తిః = మదుక్తిః.

సుధీభూయ : అసుధా సుధా సమ్పద్యమానా భూత్వా = సుధీభూయ

అరసపురుషానాదరభరైః : అవిద్యమానః రసః యేషాం తే = అరసాః, అరసాశ్చ తే పురుషాశ్చ = అరసపురుషాః, అరసపురుషాణాం అనాదరాః = అరసపురుషానాదరాః, అరసపురుషానాదరాణాం భరాః = అరసపురుషానాదరభరాః, తైః = అరసపురుషానాదరభరైః.

భావము :

అతిసౌందర్యవతియైన యువతి కాముకుడగు యువకుని చిత్తమెట్లాకర్షించునో అట్లు పాలుత్రాగుటచేతనే తృప్తిచెంెడి బాలుర హృదయము నాకర్షించజాలదు. అట్లే నావచనమైన యీనైషధీయచరితము అమృతత్వము నొంది సకలదర్శనరహస్యముల నరసిన నరసుడైనయొక పండితుని హృదయము నందానందవరచినచో నట్టి నానైషధీయచరిత కృతికి రసజ్ఞులుగాని పురుషులు గావించెడి తిరస్కారపరంపరచే నేమి హాని ఏర్పడును? ఏమియు నేర్పడదని యర్థము. ఒక్కపండితుడాదరించినచో గొప్ప గౌరవమేర్పడును. పెక్కండ్రు జ్ఞానశూన్యులు గావించునట్టి తిరస్కారములు కించిత్కరములని యర్థము. కేవలము లోతునకు దిగక పైపైన నాకావ్యమును జూచువారికిందలి రసము గ్రాహ్యముగాదు. లోతునకుదిగి కావ్యమును చక్కగా పరిశీలించు పండితులకిది యమృతమగును. తదితరులకిదికాదని "సుధీభూయ" యని "చ్వి" ప్రత్యయ ప్రయోగము

శ్లో. దిశి దిశి గిరిగ్రావాణః స్వాం వమన్తు సరస్వతీం
తులయతు మిథస్తామాపాత స్ఫురద్ధ్వని డమ్బరామ్ ।
స పరమ పరః క్షీరోదన్వాన్ యదీయ ముదీర్యతే
మథితు రమృతం ఖేదచ్ఛేది ప్రమోదన మోదనమ్ ॥2

ప. వి. దిశి - దిశి - గిరిగ్రావాణః - స్వాం - వమన్తు - సరస్వతీం - తులయతు - మిథః - తామ్ - ఆపాతస్ఫురద్ధ్వనిడమ్బరామ్ - సః - పరమ్ - అపరః - క్షీరోదన్వాన్ - యదీయమ్ - ఉదీర్యతే - మథితుః - అమృతం - ఖేదచ్ఛేదిప్రమోదనం - ఓదనమ్.

అర్థము: గిరిగ్రావాణః = పర్వతశిలలు, దిశిదిశి = ప్రతిదిక్కునందును, స్వాం = తమకుసంబంధించిన, సరస్వతీం = అంతర్వాహినియగునదిని. వమన్తు = విడుచునుగాత. ఆపాతస్ఫురద్ధ్వనిడమ్బరాం, ఆపాత = సమగ్రముగాబడుటచే, స్ఫురత్ = ప్రకాశించు, ధ్వనిడమ్బరాం = శబ్దాడమ్బరముగలిగిన, తాం = ఆనదిని, మిథః = పరస్పరము, తులయతు = పోల్చుకొని సమానము గావించుకొనుగాత. మఱియు - ఆపాత స్ఫురద్ధ్వనిడమ్బరాం, ఆపాత = తొలుత ప్రారంభమునందే, స్ఫురత్ = ప్రకాశించు, ధ్వని = నదీఘోషముయొక్క, డమ్బరాం = ఆడమ్బరముగల్గిన, తాం = దానిని, తులయతు = జనము సరిపోల్చుకొనుగాత, సః = అది. పరం = కేవలము, అపరః = మరియొక లేదా సాటిలేని, క్షీరోదన్వాన్ = పాలకడలి, యదీయం = ఏపాలకడలికి సంబంధించిన, అమృతం = అమృతము, ఉదీర్యతే = ఈవిధముగా చెప్పబడుచున్నది. లేదా, ఉదీయతే = పుట్టుచున్నది. ఎట్లనగా - మథితుః = ఆపాలకడలిని చిలికినట్టి దేవాదిసమూహమునకు, ఖేదచ్ఛేది = చిలుకుటవలని కష్టమును తొలగించునది. తథా = అట్లే. ప్రమోదనం = మిక్కిలి యానందము నొసంగినది. తథా = అట్లే, ఓదనం = సిద్ధాన్నము.

మరియు, దిశిదిశి = అన్నిదిక్కులయందును లేదా అన్నిదేశముల యందును, గిరి = వాక్కునందు, అనగా వాగ్విషయమునందు, గ్రావాణః = బండలతో సమానులైన, జడులైన యితరకవులు, స్వాం = తమదియైనవాణిని. వమన్తు = వెడలగ్రక్కుదురుగాత. ఆపాత స్ఫురద్ధ్వని డమ్బరాం, ఆపాత = ప్రతిభచే, స్ఫురత్ = ప్రకాశించు, ధ్వని = ధ్వనియనుకావ్య విశేషముయొక్క, డమ్బరాం = ఆడమ్బరము గలిగిన, లేదా, ఆపాత = తొట్టతొలుతనే, స్ఫురత్ = ప్రకాశించు, ధ్వని = అనుప్రాసాదులు గలిగిన వాక్కునకు. మిథ = పరస్పరము, జనః = జనము, తులయతు = సరిపోల్చుకొనుగాత, అనగా నాకవిశక్తి యితనిశక్తివంటిది. ఇతనిశక్తి అతనిశక్తివంటిదియని సరిపోల్చుకొనునుగాత. ఇటువంటి కావ్యామృత మెవ్వనిదో వాడు పాలకడలి వంటివాడు. అతడు శ్రీహర్షకవి. అతనికి సాటియైనవాడు మరియొకడు లేడు. ఇతరకవులు పర్వతపాషాణతుల్యులు. శ్రీహర్షుడనగు నేనో పాలకడలివంటివాడను. పాలకడలి తనయందుండి నీటినిగోరిన వారికిని పాలనే యిచ్చును. మరియు లక్ష్మీకౌస్తుభసుధలచే కృతార్థపరచును. అట్లే నా కావ్యమును విచారించు వానికే చెమటను దొలగించి యానందమునొసంగెడి వచనామృతమిందు ఉద్భవించునని యర్థము.

**సమాసములు :**

గిరిగ్రావాణః : గిరేః గ్రావాణః = గిరిగ్రావాణః.

ఆపాతస్ఫురద్ధ్వనిడంబరాం : ఆపాతేన స్ఫురన్ ధ్వనిడమ్బరః యస్యాః సా = ఆపాతస్ఫురత్ధ్వనిడమ్బరా, తాం = ఆపాతస్ఫురత్ధ్వనిడమ్బరాం.

క్షీరోదన్వాన్ : క్షీరస్య ఉదన్వాన్ = క్షీరోదన్వాన్

యదీయం : యస్య ఇదం = యదీయమ్.

ఖేదచేది : ఖేదం ఛినత్తీతి = ఖేదచ్ఛేది.

**భావము :**

పర్వతముల యందలి బండలు అన్నిదిక్కుల యందలి తమయందున్న శ్రావ్యహీని యగునదిని విడిచిపెట్టును గాత. భూమికి వరుసప్పుడేర్పడు

శబ్దాడమ్బరము గలిగిన యానదిని మరియొకనదితో జనము సరిపోల్చునుగాత. మరియు నారంభము నందే గొప్పఘోషగల్గిన యానదిని జనము సరిపోల్చుకొను గాత. రెండు పక్షముల యందును నారంభముననే యది నది. ఆరంభమునందే దానికి శబ్దాడమ్బరము. చివరనది నదిగాదు. ఆ శబ్దాడంబరము ఉండదు. ఆ శ్రీహర్షకడలి సాటిలేని పాలకడలి. ఆ పాలకడలి నుండియే యీ నైషధీయచరిత మను నమృతముద్భవించినది. ఇది పాలకడలిని జిలికిన దేవతలు మున్నగువారికి శ్రమకు దొలగించును. సంతోషమును గలిగించును. సిద్ధాన్నమై యుండును.

మఱియు నన్నిదిక్కుల యందును వాగ్విషయమునందు బండలతో సమాను లైన జడులగు నితరకవులు తమవాణిని వెడల గక్కుదురు గాత. ప్రతిభామాత్ర ముచే స్ఫురించెడి ధ్వని యను కావ్య విశేషముయొక్కయు లేదా అనుప్రాసాదుల యొక్కయు శబ్దాడమ్బరముతో గూడినవాణిని జనము సరిపోల్చుకొనుదురుగాత. ఈ శ్రీహర్షమహాకవి పాలకడలివంటివాడు. తక్కిన కవులు కొండలయందలి బండలవలె జడప్రాయులు. పాలకడలి గట్టుననుండి నీటిని గోరిను వారినాకడలి పాలతో సంతోషపఱచును. పరమానందము నొసంగెడు లక్ష్మీకౌస్తుభ పీయూషములతో సఫలురగావించును. అట్లే శ్రీహర్షుడనైన నాకావ్యమును విచారించువానికి వాని శ్రమ జలమును పోగొట్టి యానందమొసంగెడి యమృత మిందుద్భవించునని యాశయము.

శ్లో. గ్రన్థగ్రన్థిరిహ క్వచిత్ క్వచిదపి న్యాసి ప్రయత్నాన్మయా
ప్రాజ్ఞమ్మన్యమనా హఠేన పఠితీ మాఽస్మిన్ ఖలః ఖేలతు।
శ్రద్ధారాద్ధగురుశ్లథీకృత దృఢగ్రన్థిః సమాసాదయ
త్వేతత్కావ్యరసోర్మిమజ్జన సుఖవ్యాసజ్జనం సజ్జనః॥3

ప. వి. గ్రన్థగ్రన్థిః - ఇహ-క్వచిత్-క్వచిత్ - అపి - న్యాసి - ప్రయత్నాత్ - మయా - ప్రాజ్ఞమ్మన్యమనాః - హఠేన - పఠితీ - మా-అస్మిన్-ఖలః- ఖేలతు - శ్రద్ధారాద్ధగురుశ్లథీకృత దృఢగ్రన్థిః - సమాసాదయతు - ఏత త్కావ్యరసోర్మి మజ్జన సుధావ్యాసజ్జనం - సజ్జనః.

అర్థము: ప్రాజ్ఞమ్మన్యమనాః, ప్రాజ్ఞమ్మన్య = తన్ను ప్రాజ్ఞునిగా దలంచెడి, మనాః = మనస్సుగల్గినవాడు, అస్మిన్ = ఈ కావ్యమందు, హఠేన = తనకు ప్రజ్ఞయెక్కువగా నున్నదను మొండితనముతో, పఠితీ = ఈకావ్యమును పఠించునట్టి; ఖలః = దుష్టుడు, మాఖేలతు = "దీనియందేమున్నది. దీనిని వ్యాకరింపవచ్చును" అని గర్వప్రదర్శనము చేయరాదని, ఇహ = ఈకావ్యమందు, క్వచిత్ క్వచిదపి = అక్కడక్కడ, మయా = నాచే, ప్రయత్నాత్ = బుద్ధిపూర్వకముగా, గ్రన్థగ్రన్థిః = గ్రన్థములో నర్థము కాని ముడివంటి క్లిష్టకల్పన, న్యాసి = (ఖలముఖభంగమునకై) ఉంచబడినది. "క్వచిత్ క్వచిదపి"యని చెప్పుటవలన నచ్చటచ్చట ప్రసన్నత యున్నదనియు, దానివలన దీనికి కావ్యత్వహాని లేదనియు సూచితము. శ్రద్ధారాద్ధగురుశ్లథీకృత దృఢగ్రన్థిః. శ్రద్ధా = శ్రద్ధతో, ఆరాద్ధ = దైవబుద్ధిచే బూజింపబడిన, గురు = గురువుచే, శ్లథీకృత = వదిలింపబడిన, దృఢగ్రన్థిః = గట్టిముడులు గల్గిన, యనగా సుబోధముగావింపబడిన, కఠినభాగములు గలవాడై యనగా గురుసంప్రదాయముతో దెలియబడు నర్థములు గలవాడై కావుననే గర్వముడిగిన, సజ్జనః = సాధువు, ఏతత్కావ్యరసోర్మిమజ్జనసుఖవ్యాసజ్జనం, ఏతత్ = ఈకావ్యముయొక్క, రసోర్మి = అమృతతరంగములయందు, మజ్జనం = మునుగుటవలని. సుఖ = సుఖమందలి, వ్యాసజ్జనం = విశేషమగు నాసక్తిని, సమాసాదయతు = పొందునుగాక. గురుపరంపరలేక యొకపద్యమునకు నర్థము నవగతముగాదు. కావున గురుపరంపర ననుసరించి ఈ కావ్యము పఠింపదగినదని యర్థము. ఎవడు దీనిని గురుపరంపరతో జదువునో యతడే సుఖవంతుడగునని యీ శ్రీహర్షమహాకవి యతనిని దీవించుచున్నాడు.

**సమాసములు :**

గ్రన్థగ్రన్థిః : గ్రన్థే గ్రన్థిః = గ్రన్థగ్రన్థిః.

ప్రాజ్ఞమ్మన్యమనాః : ఆత్మానం ప్రాజ్ఞం మన్యత ఇతి, ప్రాజ్ఞంమన్యం, ప్రాజ్ఞం మన్యం మనః యస్య సః = ప్రాజ్ఞమ్మన్యమనాః.

పఠితీ : పఠితమస్య అస్తీతి = పఠితీ.

శ్రద్ధారాద్ధగురుశ్లథీకృతదృఢగ్రన్థిః : శ్రద్ధయాఆరాద్ధః = శ్రద్ధారాద్ధః,

శ్రద్ధారాద్ధశ్చాసౌ గురుశ్చ=శ్రద్ధారాద్ధగురుః, అశ్లథాః శ్లథా సమ్పద్యమానాః కృతాః=శ్లథీకృతాః, దృఢాశ్చతే గ్రన్థయశ్చ=దృఢగ్రన్థయః శ్రద్ధారాద్ధగురుణా శ్లథీకృతాః దృఢగ్రన్థయః యస్మైనః = శ్రద్ధారాద్ధ గురుశ్లథీకృత దృఢగ్రన్థిః.

ఏతత్కావ్య రసోర్మిమజ్జన సుఖవ్యాసజ్జనం : ఏతచ్చ తత్ కావ్యం= ఏతత్కావ్యం, ఏతత్కావ్యస్యరసః = ఏతత్కావ్యరసః, ఏతత్కావ్య రసస్య ఊర్మయః = ఏతత్కావ్యరసోర్మయః, ఏతత్కావ్యరసోర్మిషు మజ్జనం = ఏతత్కావ్యరసోర్మిమజ్జనం, ఏతత్కావ్యరసోర్మిమజ్జనమేవ సుఖం=ఏతత్కావ్యరసోర్మిమజ్జనసుఖం. ఏతత్కావ్య రసోర్మిమజ్జన సుఖే విశేషేణ ఆసజ్జనం=ఏతత్కావ్య రసోర్మిమజ్జన సుఖవ్యాసజ్జనం, తత్ =ఏతత్కావ్యరసోర్మి మజ్జన సుఖవ్యాసజ్జనం.

భావము :

దుష్టుడు తానుమేధావంతుడనని భావనఁజేయుచు గురుసేవచేయక మొండితనముగా నీ కావ్యమును చదువుచు నిందేమున్నదని నిర్లక్ష్యవైఖరితో వ్యాఖ్యానింప దొడగుచు గర్వమును ప్రకటింపకుండుటకై యీ కావ్యమునందు అచ్చటచ్చట బుద్ధిపూర్వకముగానే ఎవ్వరికిని యవగాహనము జేయసాధ్యముగాని గ్రంథ గ్రంథుల నుంచినాను. శ్రద్ధతో గురువునుబూజించి యాతనిచే నీగ్రంథగ్రంథులను సడలింపజేయుటచే యట్టి దుర్బోధములగు భాగములను సుబోధములు గావించుకొనిన సజ్జనుడు, ఈ కావ్యమందలి రసతరంగములందు మునిగి ఆ రసానుభూతి సుఖమును పొందుసుగాత. గురుపరంపరచేత శిక్షణ లేకుండ ఈ కావ్యమునందు ఒక్క పద్యమునకుగూడ అర్థమవగతము కాదు. కాన గురు పరంపరవలననే ఈకావ్యము పఠింపదగినదని గ్రహించి, ఆరీతిగ ఈకావ్యార్థమును గ్రహించి పాఠకుడు సుఖమును పొందుగాక యని కవి ఆశీర్వదించుచున్నాడు. ఇవ్విధముగా కవి చెప్పుటచేతను, నీ కావ్యమందు ప్రసాదరూప గుణములేకుండు వలనను అతిదుర్బోధముగా ఉండుటవలనను ఇది కావ్యముగాదని. శంకించెడి వారికి సమాధానమొసంగ బడినది. ప్రాజ్ఞమ్మన్యుల దర్పదలనము గావించుటకును, గురు సంప్రదాయములేక అధ్యయనముచేయువారికి దీనిని దుర్బోధము చేయుటకును

దీనికి అతిగాంభీర్యమును ప్రతిపాదించి, "క్వచిత్ క్వచిత్" అని చెప్పుటచే, కొన్ని ప్రదేశములందు మాత్రమే అట్టి గ్రంథగ్రంథులను చేర్చి తక్కిన గ్రంథము నందు అంతటను ప్రసాదగుణమునే కూర్చుటవలన దీని కావ్యత్వమునకు ఎట్టి భంగమును రాలేదని కవి అభిప్రాయము.

శ్లో॰ తామ్బూలద్వయ మాసనంచ లభతే
యః కాన్యకుబ్జేశ్వరాత్
యస్సాక్షాత్ కురుతే సమాధిషు పరం
బ్రహ్మ ప్రమోదార్ణవమ్
యత్కావ్యం మధువర్షి ధర్షిత పరా
స్తర్కేషు యస్యోక్తయః
శ్రీ శ్రీహర్షకవేః కృతిః కృతిముదే
తస్యాభ్యుదీయా దియమ్॥ 4

ప. వి. తామ్బూలద్వయమ్ - ఆసనం - చ - లభతే - యః - కాన్య కుబ్జేశ్వరాత్ - యః - సాక్షాత్ - కురుతే - సమాధిషు - పరం - బ్రహ్మ - ప్రమోదార్ణవమ్ - యత్కావ్యం - మధువర్షిధర్షిత పరాః - తర్కేషు - యస్య - ఉక్తయః - శ్రీ శ్రీహర్షకవేః - కృతిః - కృతిముదే - తస్య - అభ్యుదీయాత్ - ఇయమ్ -

అర్థము: యః = శ్రీహర్షమహాకవి, కాన్యకుబ్జేశ్వరాత్ = కాన్యకుబ్జప్రభువునుండి సకలపండితులలో నాధిక్యమును సూచించు, తామ్బూలద్వయమ్ = రెండు తాంబూలములను, ఆసనం చ = విద్వాంసులకు యోగ్యమైన ఆసనమును. లభతే = పొందుచున్నాడు, (కేవలము ఈకవి రాజపూజ్యుడేగాదు (మరేమనగా,) కింతు = కాని, యః = ఎవ్వడు, సమాధిషు = అష్టాంగ యోగములయందుకాని, ధ్యానములయందుగాని. ప్రమోదార్ణవం, ప్రమోద = పరమానందమునకు, అర్ణవం = సాగరమైన. లేదా పరమానన్ద స్వరూపమైన, పరం = వాక్కులకును మనస్సునకును గోచరముకాని, బ్రహ్మ = బ్రహ్మమును, సాక్షాత్కురుతే = ప్రత్యక్షము గావించుకొనును. (ఇతడు కేవలము బ్రహ్మజ్ఞానియేకాదు మరేమనగా,) యత్కావ్యం, యత్ = ఎవనియొక్క, కావ్యం = కావ్యము, మధువర్షి = (అతిసరసముగా

నుండుటవలన) అమృతమును వర్షించునది కాన నితడు మిక్కిలి సరసుడైన మహాకవి.(అంతియకాదు. మరేమనగా,)తర్కేషు = తర్కశాస్త్రములందు, యస్య = ఎవనియొక్క, ఉక్తయః = మాటలు, ధర్షితపరాః, ధర్షిత = తిరస్కరింపబడిన. పరాః = ప్రతివాదులు గలిగినవి. తస్య = అవిద్వన్మండలచూడామణియగు, శ్రీ శ్రీహర్షకవేః, శ్రీ = సంపద్యుక్తుడైన. శ్రీహర్షకవేః = శ్రీహర్షకవియొక్క, ఇయం = ఈ, కృతిః = గ్రంథమైన నైషధీయ చరితము, కృతిముదే, కృతి = పండితులయొక్క, ముదే = సంతోషమునకై, అభ్యుదీయాత్ = కల్పాంతమువరకును అభ్యుదయముతో కూడియుండునుగాత.

**సమానములు :**

తాంబూలద్వయం : తాంబూలస్సద్వయం = తాంబూలద్వయం, తత్ = తాంబూలద్వయం.

కాన్యకుబ్జేశ్వరాత్ : కన్యాకుబ్జమేవ = కాన్యకుబ్జం, కాన్యకుబ్జస్య ఈశ్వరః = కాన్యకుబ్జేశ్వరః, తస్మాత్ = కాన్యకుబ్జేశ్వరాత్.

ప్రమోదార్ణవం : ప్రమోదస్య అర్ణవః = ప్రమోదార్ణవః, తం = ప్రమోదార్ణవమ్.

యత్కావ్యం : యస్య కావ్యం = యత్కావ్యమ్.

మధువర్షి : మధువర్షతీతి = మధువర్షి.

ధర్షితపరాః : ధర్షితాః పరాః యాభిస్తాః = ధర్షితపరాః.

శ్రీ శ్రీహర్షకవేః : శ్రీయుక్తశ్చాసౌ శ్రీహర్షశ్చ = శ్రీ శ్రీహర్షః, శ్రీ శ్రీహర్ష ఇతికవిః = శ్రీ శ్రీహర్షకవిః, తస్య = శ్రీ శ్రీహర్షకవేః.

కృతిముదే : కృతినాం ముత్ = కృతిముత్, తస్యై = కృతిముదే.

**భావము :**

ఈ శ్రీహర్షమహాకవి విశిష్టపండితునకర్హమైన రెండుతాంబూలములను ఆసనమును కన్యాకుబ్జప్రభువును డి పొందును. అంతియుగాక యష్టాంగయోగములయందు నానన్దస్వరూపుడగు పరబ్రహ్మను సాక్షాత్కరించును. మఱియు నతని కావ్యము అమృతమునే వర్షించును. అంతియగాక, తర్కశాస్త్రములయందాతని వచనములు ఇతరపండితులను దిరస్కరించునవి. అట్టి శ్రీహర్షమహాకవియొక్క గ్రంథమైన ఈనైషధీయచరితము ఆకల్పము వర్ధిల్లుగాత.

* సమాప్తమ్ *